సూక్తిప్రపంచం



ఎమ్.ఆర్.కె.మూర్తి



మాచర్ల రాధాకృష్ణమూర్తి

జననం	: ది 24-11-1940 పెదగొట్టిపాడు (గుంటూరు జిల్లా)
తల్లిదండ్రులు	: వెంకటరత్నం, వెంకటసుబ్బయ్య గార్లు
విద్య	: ఎం.ఏ., ఎం.డి.పి.ఎ., ఎం.ఫిల్.
నిర్వహించిన పదవులు	: ప్రిన్సిపాల్, ఎస్. ఎస్. & ఎన్. కళాశాల నరసరావుపేట
ఎడిటరు	: ఫిలాటిన్
రోటరీ డిస్ట్రిక్ట్ సెక్రటరి	: ఆర్. ఐ. డిస్ట్రిక్ట్ 3150 (1994-95)
జిల్లా మేనేజరు	: వార్త దినపత్రిక (1999)
వ్యవస్థాపక కార్యదర్శి	: జాతియ స్టాంపుల సేకరణ సంఘం (1990)
రచనలు ప్రభుత్వపాలనాశాస్త్ర	: డిగ్రీ, పి. జి., రాజనీతి శాస్త్రం, గ్రంథాలు, స్టాంపుల సరదా
అభిరుచులు	: స్టాంపుల సేకరణ, కలం స్నేహం, సమాజసేవ, పలు అంశాలపై ప్రసంగాలు చేయడం.
ప్రస్తుతం	: ఎడిటర్, వాసవీ స్రవంతి.

" ఇది ప్రపంచ మేధావుల ప్రవచనాల ఖజానా. తెలుగు ప్రజలకు నిలువెత్తు నజరానా. దీనిని ఆలోచనాత్మకంగా అధ్యయనం చేస్తే, అధునాతన జీవిత సంక్లిష్ట సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చు" - డా॥ చేరెడ్డి మస్తాన్ రెడ్డి,

డా॥ యం. భానుప్రసాద్.

అంకితం

అమృతమూర్తులైన

అమ్మ, నాన్నలకు

మాచర్ల వెంకట సుబ్బయ్య, వెంకటరత్నం గార్లకు

మీ

కృష్ణమూర్తి



సూక్తి ప్రపంచం

సంకలనం:

ఎం.ఆర్.కె. మూర్తి, ఎం.ఎ. ఎం.డి.పి.ఎ., ఎం.ఫిల్.

ప్రిన్సిపాల్ (రిటైర్డు)

సూక్తి ప్రపంచం

ప్రథమ ముద్రణ : మార్చి, 2003

ద్వితీయ ముద్రణ – మార్చి 2022.

ప్రతులు : 1000

వెల : రూ. 200 / -

ప్రతులకు:

రొ || ఎం.ఆర్.కె.మూర్తి,

ప్రకాష్‌నగర్, నరసరావుపేట - 522 601,

ఫోన్: 08647 - 230150

నవోదయ పబ్లిషర్సు :

కారల్ మార్క్స్ రోడ్, విజయవాడ - 2.

ముద్రణ : భాష్యం పబ్లిషర్సు,

4వ లైను, లక్ష్మీపురం, గుంటూరు - 522 007,

ఫోన్ : 2353771.

అంకితం

అమృతమూర్తులైన

అమ్మ, నాన్నలు

మాచర్ల వెంకట సుబ్బయ్య, వెంకటరత్నం గార్లకు

మీ

కృష్ణమూర్తి

విషయ సూచిక

సూక్తి దర్శనం

భాషాభివృద్ధికీ, సమాజాభివృద్ధికీ అవినాభావ సంబంధం ఉంది. ఒకజాతి తన తరంలో సంపాదించిన విజ్ఞానాన్ని తరువాతి తరానికి అందించడం భాషా ప్రయోజనం. ఈ ప్రయోజనాన్ని ప్రతి భాషలోని సూక్తులు నెరవేరుస్తుంటాయి. సూక్తులు జాతిజనులు నిత్యం మననం చేసుకునే మంత్రాలు. ఇవి లోకుల రచనలు ఆకులుగా నిలిచేవి.

ప్రతివారు తమ అభిప్రాయాలను వివరించేటప్పుడు సూక్తులను జోడించి సౌష్ఠవాన్ని, సౌందర్యాన్ని సమకూరుస్తుంటారు. అయితే ఈ తత్త్వం కొందరిలో మరీ ఎక్కువగా కన్పిస్తుంది. వారు ప్రవృత్తిగానూ, సరదాగాను సూక్తులను కుమ్మరిస్తుంటారు.

సూక్తులలో అపారమైన లోకానుభవం గర్భితమై ఉంటుంది. భాషాభివృద్ధికి సూక్తులు ఎంతో ఉపకరిస్తాయి. ఇవి విజ్ఞానాన్ని స్పటికాల రూపంలో అందిస్తాయి. మనో వికాసాన్ని, అచ్చమైన ఆనందాన్ని అందిస్తాయి. కొన్ని సూక్తులు సాలంకారంగా, కొన్ని నిరలంకారంగా ఉంటాయి. ఎలా ఉన్నా వాటికి ఆయుధాలకు ఉండే పదును, వేగం ఉంటుంది. అలాగే పుష్పాలకుండే పరిమళం కూడా ఉంటుంది.

సూక్తులకే సుభాషితాలు అని కూడా వ్యవహారం. సూక్తి అన్నా సుభాషితమన్నా మంచి మాట అని అర్థం. తెలుగులో సుద్దులు అని కూడా అంటారు.

పృథివ్యాం త్రీణి రత్నాని జల మన్నం సుభాషితం
మూడైః పాషాణ ఖండేషు రత్న సంజ్ఞాభిధీయతే

ఈ భూమిలో అసలైన రత్నాలు మూడే - జలం, అన్నం, సుభాషితం. మనం అనుకునే నవరత్నాలు రత్నాలు కావు. అవి రాళ్లే. పామరత్వం వల్ల మనం పొరపాటు పడుతుంటాం. దీన్నిబట్టి సూక్తుల విలువ, వాటి ఆవశ్యకత మనకు ప్రస్ఫుటమవుతున్నది. అవి అన్నపానీయాల్లాగా ప్రాణాన్ని నిలబెట్టేవి కనుక ఈ సూక్తులను ఎక్కువ తక్కువ లెన్నకుండా ఎవరి దగ్గరనుంచైనా పరిగ్రహించవచ్చు. 'బాలాదపి సుభాషితం' అంటే ఇదే. పిల్లల దగ్గర నుంచి కూడా స్వీకరించవచ్చు. తెలిసినవారి మధ్య మాత్సర్యం కారణంగా ఏకోన్ముఖంగా కృషిచేసే తత్త్వం లోపించడం వల్ల, ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంవల్ల, సామాన్యులు విద్యావంతులు కాకపోవడంవల్ల సుభాషితాలు - సూక్తులు - కనుమరుగవుతాయి. 'జీర్ణమంగే సుభాషితమ్' అన్నాడు భర్తృహరి. అందువల్ల అందరూ సూక్తి రక్షణ కోసం, తద్వ్యాప్తి కోసం అప్రమత్తతతో, దీక్షతో కృషి చేయాలి.

కాదంబరీకర బాణుడు కాళిదాసు సూక్తి వైచిత్రిని
నిసర్గ సూరి వంశస్య కాళిదాసస్య సూక్తిషు
ప్రీతిర్మధు రసార్ద్రాసు మంజరీష్వివ జాయతే||

రసార్ద్రాలైన కాళిదాస సూక్తులు పూలగుత్తుల వలె ఆనందాన్ని కలిగిస్తాయని కవితా దృక్పథంతో ప్రశంసించాడు . సాధారణంగా కాళిదాస సూక్తులలో ఉపదేశం, ఆనందం రెండూ సమ్మిళితమై ఉంటాయి.

మన ప్రాచీనాంధ్ర మహాకవులు సూక్తులను గురించి వెలువరించిన అభిప్రాయాలను గమనిద్దాం. నన్నయ తన భారతావతారికలో 'నానారుచిరార్థ సూక్తి నిధి' అనే మాటను తనకు విశేషణంగా ప్రయోగించుకున్నాడు. ఇక్కడ సూక్తి శబ్దానికి, వైస్తృత్య వైవిధ్యభరితాలైన అనేక మనోహరార్థాలను అన్యూనాతిరిక్తంగా అభివ్యక్తీకరించగల శబ్దాలని అర్థం. నన్నెచోడుడు తన కుమార సంభవంలో సూక్తి శబ్దాన్ని ఇలా ప్రయోగించాడు.

1. అక్షరములు సూక్తులార్యులకు గర్ల రసాయన లీలఁగ్రాలఁగాన్

2. మృదురీతి సూక్తు లింపొదవింప

3. అక్కజమై మహార్థ నివహంబు సదుక్తులు మెచ్చఁజూచినన్

4. చతురోక్తుల నుతపద బహు
గతుల నలంకార భావ కాంతి రసార్ద్రో
న్నతిఁగృతి నతి రసికులు వర
సతిగతి నెఱిఁగింపవలదె సౌభాగ్యమునన్

5. జంగమ మల్లికార్జును నిసర్గ కవిస్తవనీయ సూక్తియుక్తిం గొనియాడి

ఈ ప్రయోగాలు ఆధారంగా సూక్తులపట్ల నన్నెచోడుని దృక్పథమిది: సూక్తులు చెవికి ఇంపుగా ఉండాలి. మృదుమధురంగా ఉండాలి. మహార్థభరితాలుగా ఉండాలి. చతురంగా ఉండాలి. అంటే చమత్కారభరితంగా ఉండాలి. సహజంగా ఉదాత్తంగాఉండాలి.

ఎఱ్ఱన తన నృసింహ పురాణ పీఠికలో చతురోక్తి, మధురోక్తి శబ్దాలను ప్రయోగించాడు. ఇందులోని ఈ చాతుర్య మాధుర్యాలు నన్నెచోడ ప్రోక్తాలే.

శ్రీనాథుడు తన కాశీఖండ పీఠికలో

పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని రేవ
సూక్తి వైచిత్రి నొక్కొక్కమాటు

అని సూక్తి ప్రస్తావన చేశాడు - ఎర్రన గారి సూక్తికి వైచిత్రీ లక్షణాన్ని జోడించాడు.

ఈ సందర్భంగా మన ప్రాచీనాలంకారిక దృక్పథాన్ని కూడా పరిశీలిద్దాం. దండి సేతుబంధ కావ్యాన్ని ప్రశంసిస్తూ 'సాగరః సూక్తి రత్నానాం సేతుబంధాది యన్మయమ్' అన్నాడు. ఇక్కడ 'సూక్తి రత్నానాం' అనే మాటకు 'చమత్కార పూర్ణ వచనానామ్' అని వ్యాఖ్య. చమత్కార భరిత వచనమే సూక్తి అని దీని అర్థం. రాజశేఖరుడు ఉక్తి విశేషమే కావ్యమని నిర్వచించాడు. ఈ ఉక్తి విశేషమే సూక్తి.

అర్థ విశేషాస్త ఏవ శబ్దాస్త ఏవ పరిణమంతో2పి .

ఉక్తి విశేషః కావ్యం భాషా యా భవతు సా భవతు

అని ఉక్తి విశేషాన్ని వివరించాడు. ఉక్తి విశేషమంటే శబ్దం కానీ అర్థంకానీ కాదు, భావాన్ని పదజాలంలో పొదిగేరీతి.

రాజశేఖరుడు కావ్యమీమాంస తృతీయాధ్యాయంలో సూక్తి శబ్దాన్ని కూడా ప్రయోగించాడు:

యా దుగ్ధాపి నదుద్ధేవ
కవి దోగ్ధృభి రన్వహం
హృది నః సన్నిదత్తాం సా
సూక్తిధేనుః సరస్వతీ

కవులనే దోగ్ధలు ప్రతిరోజూ పాలు పిండుతున్నా, ఏది పితకనట్లే ఉందో, ఆ సూక్తి కామధేనువైన సరస్వతి మా హృదయంలో నివసించుగాక! ఇక్కడి సూక్తి కూడా కవితా పరమైనదే!

రాజశేఖరుడు తన బాల రామాయణ నాటక ప్రస్తావనలో

పాతుం కర్ణరసాయనం రచయితుం వాచః సతాం సమ్మతాం,
వ్యుత్పత్తిం పరమామవాప్తు మవధిం లబ్ధుం రసస్రోతసః
భోక్తుం స్వాదు ఫలం చ జీవిత తరోర్యద్యస్తి తే కౌతుకం
తద్భ్రాతః శ్రుణు రాజశేఖర కవే: సూక్తేః సుధాస్యందినీ!

ఇక్కడ సూక్తి శబ్దం కవితా పరంగానే ప్రయుక్తం. తిరుపతి వేంకట కవులు ఈ స్వారస్యాన్ని గ్రహించే చేయుడీ జతనము రాజశేఖరుని సత్కవితల్ విన నార్య సోదరుల్' అని ఆంధ్రీకరించారు. రాజశేఖరుడు ప్రయోగించిన సూక్తీ: సుధాస్యందినీ శబ్దాలవల్ల సూక్తిలో ఉండవలసిన రసప్రాధాన్యం తెలుస్తుంది.

జయదేవుడు తన ప్రసన్న రాఘవ నాటకంలో,

స్వసూక్తేనాం పాత్రం రఘుకుల తిలక మేకం కలయతాం
కవీనాం కో దోషః సతు గుణగణానా మవగుణః

కవులు తమ సూక్తులకు శ్రీరాముణ్ని ఒక్కడినే పాత్రుడిగా ఎన్నుకోవటం వారిదోషం కాదు. ఒక్క రాముడిలోనే రాశీభూతమై ఉండటం సద్గుణ గణాల దోషం. ఇక్కడ కూడ సూక్తి శబ్దం కవితాపరంగా ముఖ్యంగా నాయక స్వీకార పరంగా ప్రయుక్తం.

భామహుడు దీన్నే వక్రోక్తి అన్నాడు. భట్టనాయకుడు వ్యాపారమన్నాడు.

భోజుడు ఉక్తిని గుణంగా, అలంకారంగా గ్రహించి అతి మనోహర కావ్య ప్రకటన విధానంగా సంభావించాడు. అతడు శృంగార ప్రకాశలో "త్రివిధః ఖ ల్వలంకార వర్గ: వక్రోక్తిః స్వభావోక్తి: రసోక్తి రితి. తత్ర ఉపమాద్యలంకార ప్రాధాన్యే వక్రోక్తి: నో2పి గుణప్రాధాన్యే స్వభావోక్తి: విభావానుభావ వ్యభిచారీ సంయోగా ద్రసనిష్పత్తౌ రసోక్తి రితి" అని మూడు ఉక్తి భేదాలను - వక్రోక్తి, స్వభావోక్తి, రసోక్తులను ఉగ్గడించాడు. ఇతడు సరస్వతీ కంఠాభరణంలోనూ ఇదే విషయాన్ని

వక్రోక్తిశ్చ రసోక్తిశ్చ స్వభావోక్తిశ్చ వాఙ్మయమ్
సర్వాసు గ్రాహిణీం తాసు రసోక్తిం ప్రతిజానతే - అని ఉద్ఘాటించాడు.

కనుక మన సూక్తులు వక్రోక్తులుగానూ, స్వభావోక్తులుగానూ, రసోక్తులుగానూ ఉండవచ్చు.

భోజుడు చంపూరామాయణంలోని బాలకాండలో

గద్యానుబంధ రసమిశ్రిత పద్యసూక్తిః
హృద్యాహి వాద్యకలయా కలితేవగీతిః

అని సూక్తి పదం చుట్టూ అద్భుతమైన రమణీయమైన సాహిత్య సంగీత తేజః పరివేషాన్ని పరికల్పించాడు - ఇందులో రసోక్తి ప్రాధాన్యం సూచింపబడింది.

బహురూప మిశ్రుడు కూడ దశరూపక వ్యాఖ్యానంలో ఉక్తిని సూక్తి అని వ్యవహరించడం గమనార్హం.

కేచిత్ శోభాకరత్వా విశేషాత్ రసగుణయో
రలంకారం మన్యంతే తన్మతే త్రివిధా సూక్తిః

భోజాదుల ఉక్తినే బహురూప మిశ్రుడు సూక్తి అన్నాడు.

శ్రీనాథుడికి సమకాలికుడైన వాత్స్యవరదాచార్యుడు తన వసంత తిలక భాణంలోని ప్రస్తావనలో 'అలంకారవతీ సూక్తి:' అని యౌగికార్థంలో ప్రయోగించాడు. సమాసోక్తి, విశేషోక్తి, వ్యాజోక్తి, స్వభావోక్తి, అతిశయోక్తి మొదలైన ఉక్తి విశేషాలంకారాలు, అర్థాంతర న్యాసాదులు గ్రహింపదగ్గవి. పెద్దన ప్రయోగించిన 'చతుర వచోనిధివి' అనే ప్రయోగంలోని ఆంతర్యమూ, తెనాలి రామకృష్ణుడు పాండురంగ మాహాత్మ్యం (1-22)లో తనను'కవిజన సహకారావళీ వసంతోత్సవ సూక్తి నిధి'గా అభివర్ణించుకున్న ప్రయోగంలోని అంతరార్థం, సూక్తికిగల అలంకార ప్రాధాన్యాన్ని చాటి చెప్పటమే.

వేమన పద్యాలలో దృష్టాంతాలంకార సంకలిత సూక్తులు దృగ్గోచరమౌతాయి. చిన్న చిన్న పదాలు, పదబంధాలు, సమాసాలు, వాక్యాలుగా కూడా సూక్తులుంటాయి.

ఎర్రనగారి కవితా లక్షణంగా శ్రీనాథుడు పేర్కొన్న సూక్తి వైచిత్రి కవి ప్రతిభా సర్వస్వమైన విశిష్టత. కుంతకుని వక్రోక్తి కిది సన్నిహితం. 'విచిత్ర గుణాలంకార సంపదాం పరస్పర స్పర్ధాధిరోహః' అని వక్రోక్తి నిర్వచనం. కుంతకుని దృష్టిలో వక్రోక్తి కేవలం శబ్ద చమత్కృతి కాదు. అర్థ వైచిత్రి కూడా. అంతేకాదు, విచిత్ర గుణాలు, అలంకారాలు అహమహమికతో వ్యక్తం కావడం కూడా సూక్తి లక్షణమని కుంతకాభిప్రాయం. ఈ వక్రోక్తి హరచూడా హరిణాంక సదృశంగా ఉండాలని పేర్కొని కుంతకాభిప్రాయానికి మెరుగులు దిద్దాడు శ్రీనాథుడు.

ఈ పరిశీలన వలన మన ప్రాచీనులు సూక్తి శబ్దాన్ని కావ్యపరంగా ఉపయోగించారని నిగ్గుతేలుతున్నది. రసాలంకార గుణ రీతి ధ్వని వక్రోక్తి ఔచిత్యభరితంగా ఉండాలని తెలుస్తుంది. ఆధునిక కాలంలో మాత్రం సూక్తి అంటే ఆర్యోక్తి, సుభాషితం అనే అర్థంలో రూఢం అయింది. బ్రౌన్ దొర Quotable quote, అనే అర్థం ఇచ్చాడు. ఆప్టే నిఘంటువు కూడ సూక్తికి A good or friendly speech, A good or clever saying అని అర్థాలిచ్చింది. హిందీ నిఘంటువు జ్ఞాన శబ్ద కోశం సుందర ఉక్తి, చమత్కార పూర్ణ వాక్యం అని వివరించింది. శబ్దకల్పద్రుమం శోభనా ఉక్తీ సూక్తి, అని పేర్కొంది. నేటి సూక్తులలో (సుభాషితాలలో) కూడ మన ప్రాచీనులు పేర్కొన్న కావ్య లక్షణాలు కొన్నైనా రేఖా మాత్రంగానైనా ఉంటేనే వాటికి శాశ్వతత్వం లభిస్తుంది.

మనం సూక్తుల్ని ఇలా వర్గీకరించవచ్చు. లౌకిక సూక్తులు, ఆధ్యాత్మిక సూక్తులు, రాజనీతి సూక్తులు, లోకనీతి సూక్తులు, శాస్త్ర సూక్తులు, వైద్య, వాస్తు, సంగీతాది సూక్తులు.

ఇక ఆధ్యాత్మిక సూక్తుల్ని వేద సూక్తులు, ఉపనిషత్ సూక్తులు, కావ్య సూక్తులు అని విభజించవచ్చు. కవుల పేర్లతో, పాత్రల పేర్లతో, మహనీయుల పేర్లతో సూక్తులు కొన్ని కన్పిస్తుంటాయి. బుద్ధుడు, జీసస్, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణ మహర్షి, గాంధీ మొదలైనవారు ఎన్నో సూక్తుల్ని అందించారు.

భాషాపరంగా చూచినప్పుడు గ్రాంథిక సూక్తులు, గ్రామ్య సూక్తులు అని విభజించ వచ్చు. పండితులు సంస్కృతంలోను, సాధారణ విద్యావంతులు ఆంధ్ర సంస్కృతాలను కలిపి, గ్రామీణులు దేశీయంగాను, రసరమ్య సూక్తులను ఆవిష్కరిస్తారు.

రసపరంగానూ సూక్తుల్ని వింగడించవచ్చు. ప్రధానంగా శృంగార సూక్తులు, వీర సూక్తులు, హాస్య సూక్తులు, బీభత్స సూక్తులు, శాంత సూక్తులు మొదలగునవి.

ఈ సూక్తులు కొన్ని ఛందస్సహితంగానూ, కొన్ని లయాత్మకంగానూ, కొన్ని దళాలుగానూ, కొన్ని ఛందో విరహితంగానూ ఉంటాయి. ఇవి పద్యాలుగా, పద్యపాదాలుగా, శ్లోకాలుగా శ్లోక పాదాలుగా, వచన శకలాలుగా గూఢంగా వివరణాత్మకంగా కూడా

గోచరిస్తాయి. కొన్ని అనుకరణ అనుసరణ సూక్తులుంటాయి. అవి వక్తల చిత్త సంస్కారాన్ని బట్టి అనుకూలంగానో ప్రతికూలంగానో ఉండవచ్చు.

కొన్ని సూక్తులు కథా ప్రధానంగా ఉంటాయి. భారతంలో ముఖ్యంగా శాంతిపర్వంలో చిన్న చిన్న కథలతో సూక్తులు కలసిమెలసి ఉంటాయి. పంచతంత్రంలోని కథలన్నీ అటువంటివే. తెలుగులో చిన్నయసూరి నీతి చంద్రిక ఈ విషయంలో సుప్రసిద్ధమైనది.

సూక్తులకు సమాజమే ఆధారం కాబట్టి సమాజంలోని వృత్తులను బట్టి కూడా వీటిని విభజించవచ్చు. వ్యవసాయం, వేట, చేపలు పట్టడం, నౌకాయానం, వాణిజ్యం మొదలైన భేదాలతో సూక్తులను వర్గీకరించవచ్చు. ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సంసార జీవితం మొదలైనవి కూడా ఈ వర్గీకరణంలో ప్రముఖపాత్ర వహిస్తాయి. వ్యక్తి సంబంధాలు కూడా సూక్తులలో ప్రధానపాత్ర వహిస్తాయి. తండ్రీ కొడుకుల సంబంధం, అత్తాకోడళ్ల సంబంధం, మామా అల్లుళ్ల సంబంధం మొదలైన సంబంధాలతో వర్గీకరణం చెయ్యవచ్చు.

సూక్తుల ప్రయోజనాలు సర్వజన విదితాలే! జన వ్యవహారంలో వినిపించే మణిపూసల వంటి సూక్తులలో వ్యక్తి జీవితంలోను సంఘ జీవితంలోను ఉండే అనుభవగోచర సత్యాలు ఆవిష్కృతాలవుతాయి. అన్నానికి వ్యంజనాలు లాగా ఇవి ప్రసంగానికి రుచిని కలిగిస్తాయి. వీటివల్ల చెప్పదలచుకొన్న విషయాన్ని అసందిగ్ధంగా అవిస్తరంగా చమత్కార భరితంగా మనస్సుకు హత్తుకొనేటట్లు చెప్పవచ్చు. సూక్తులు అర్థావబోధనకు దోహదం చేయడమేకాక సంభాషణకు పుష్టినిస్తాయి.

సూక్తులు నిత్య వ్యవహారంలో ఉండడంవల్ల సామెతలలాగా ప్రజల నాలుకల మీద నాట్యమాడుతుంటాయి. ప్రజల వాక్శక్తికే కాక క్రియాశక్తికి కూడా ఆలంబనంగా ఉంటాయి. జీవననౌకకు చుక్కాని పడతాయి.

సూక్తులకు స్పందించనివాడు మారనివాడు సాధారణంగా ఉండడు -

సుభాషితేన గీతేన యువతీనాంచ లీలయా

చేతో నభిద్యతే యస్య సవై ముక్తో 2 థవా పశుః

సుభాషితాల చేతగాని, మధురగీతాల చేతగాని, మగువల విలాసాల చేతగాని మనసు మారనివాడు ముక్తపురుషుడైనా కావాలి లేదా పశువైనా కావాలన్నది ఒక సూక్తి ప్రియంభావుకుని అభియుక్తోక్తి.

అన్నీ కాకపోయినా కొన్ని సూక్తుల కాలాన్ని మనం నిర్ణయించవచ్చు. సూక్తులు అత్యంత ప్రాచీనమైనవి కూడా అత్యంత నవీనంగా అలరారుతుంటాయి. ప్రతి తరంలోనూ

కొన్ని కొత్తవి ప్రవేశిస్తాయి. అలాగే పాతవి కొన్ని కాలదోషం పట్టి కనుమరు గవుతుంటాయి. మొత్తంమీద ఈ సూక్తులు కొత్త పాతల మేలుకలయికగా రాణిస్తాయి.

సూక్తులు ప్రధానంగా నీతి ధర్మోపదేశకాలు. ఇవి విశ్వజనీనాలు. ఇతర భాషా సూక్తులను సహితం మనం మూలరూపంలోనో అందమైన అనువాద రూపంలోనే ప్రయోగిస్తుంటాం. మన 'సూక్తి ప్రపంచం'లో అనువాద సూక్తులు అధికం. సూక్తులు జాతి జీవలక్షణాన్ని, భాషా జీవలక్షణాన్ని, భాషాస్వత్వాన్ని, భాషాసత్యాన్ని, భాషారహస్యాన్ని తెలుసుకోవడానికి కరదీపికలౌతాయి.

సూక్తులన్నింటినీ సంకలనం చేయడం ఏక వ్యక్తి సాధ్యం కాదు. పండితులు నిత్య జాగ్రదవస్థాభూతులై ఏండ్ల కొద్ది పరిశ్రమించాలి. అనవరతం ఆలోచన చేయాలి. వాళ్లలో ఆ ప్రవృత్తి ఉండాలి, తగిన పోషణ ఎటూ ఉండాలి.

సూక్తులు జాతి సమష్టి సంపద. వీటి విషయంలో కుల స్థల వర్గ మతాది భేదాలు పనికిరావు. ఏ సూక్తి ఎవరికీ ఆధిక్యాన్ని ఆపాదించదు. ఎవరికీ నైచ్యాన్ని అంటగట్టదు. ఆ విషయాన్ని గుర్తించని వాళ్లు స్వాదు పరాఙ్ముఖులు. వాళ్లకొక నమస్కారం!

సామాన్యుడు సమాజానికి ఇచ్చిన ఆమెత సామెత. ధీమాన్యుడు ఇచ్చిన కానుక సూక్తి. ఇది ప్రాధాన్య వివక్ష మాత్రమే. అందువల్ల సూక్తులు జ్ఞానకోశాలు, శాబ్దబోధలు, పాండిత్య నిధానాలు. జాతి ఆత్మకు అద్దంపట్టే ఈ ఉమ్మడి ఆస్తిని అందరం సంరక్షించుకోవాలి. సద్వినియోగం చేసుకోవాలి. నరనరానా జీర్ణించుకోవాలి, హృదయ వికాసాన్ని పొందాలి. ఆనందాన్ని అనుభవించాలి. జవజీవాలతో కూడిన భాషావ్యవహార దక్షతను స్వాయత్తం చేసుకోవాలి. శాస్త్రాలలో దుర్గమంగా ఉండే విషయం కూడ కవుల సూక్తులలో స్పష్టంగా ఆస్వాదయోగ్యంగా ఉంటుంది.

శాస్త్రేషు దుర్గహో2ప్యర్థః స్వదతే కవిసూక్తిషు
దృశ్యం కరగతం రత్నం దారుణం ఫణిమూర్ధని

అని నీలకంఠ దీక్షితుల వారు సభారంజన శతకంలో ఉద్ఘాటించిన విషయం సత్యసమీచీనం. ఇలా పర్యాలోచిస్తే సూక్తి లేని ప్రపంచం సూర్యుడు లేని ప్రపంచం. జ్ఞానేంద్రియాలు లేని శరీరం.

సంస్కృత సాహిత్య చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే అందులో రెండు విధాలైన సూక్తి సంకలన గ్రంథాలు కన్పిస్తాయి. అందులో వివిధ విషయ భరితాలు కొన్నైతే, కేవల నీతి సమేతాలు మరికొన్ని.

వివిధ విషయ భరితాలైన సూక్తి సంకలన గ్రంథాల్లో జయవల్లభుడనే శ్వేతాంబర జైనకవి కూర్చిన వజ్జాలగ్గం అనే మహారాష్ట్రీ ప్రాకృత గ్రంథం ప్రథమగణ్యమైంది. దీనికే

జవల్లహం అనే నామాంతరం వుంది. ఈ గ్రంథంలో ఒక వంతు నీతి సంబంధులు కాగా రెండు వంతులు శృంగార సంబంధమైనవి.

లభ్యమైన సంస్కృత సూక్తి సంకలన గ్రంథాల్లో కవీంద్ర వచన సముచ్చయం అతి ప్రాచీనమైనది. ఇది నేపాల్ దేశంలో లభించింది. ఇందులో 525 శ్లోకాలు ఉన్నాయి. రాజశేఖరుడు దీన్ని ఉద్ధరించటం వల్ల ఇది దశమ శతాబ్దికి పూర్వమే కూర్చబడిందనవచ్చు. చాళుక్య భూపాలుడు సోమేశ్వరుడు కూర్చిన అభిలషితార్థ చింతామణి ఆ తరువాతది. దీనికే మానసోల్లా సమని కూడ పేరు. వేదాంత దేశికులవారి సుభాషిత గ్రంథం సుమనోహరమైంది. ఆ పిమ్మట 1257లో భగదత్త జల్హణుడు సూక్తి ముక్తావళిని కూర్చాడు - దీన్ని జర్హణుడు పేరుతో వైద్య భాను పండితుడు రచించాడని కొందరంటారు. 1363లో శారంగధరుడు సంకలనం చేసిన శారంగధర పద్ధతి, 15వ శతాబ్ది ఉత్తరార్థంలో పోతరాయడు పొందుపరచిన ప్రసంగరత్నావళి, 16వ శతాబ్దిలో వల్లభదేవుడు కూర్చిన సుభాషితావళి గణనీయాలు, విశ్వగుణాదర్శ కర్త అయిన వేంకటాధ్వరి సుభాషిత కౌస్తుభం అయిదు పద్ధతుల కావ్యం. ఏలేశ్వరానికి చెందిన పెద్దిభట్టు 13 పద్ధతులున్న సూక్తి వారధిని రచించాడు.

19వ శతాబ్దంలో ఓటోబ్యోటీ లింక్ అనే జర్మన్ పండితుడు 8000 సూక్తి శ్లోకాలను సంగ్రహించి జర్మన్ భాషానువాదంతో Indische Sprusche అనే పేరుతో ప్రకటించాడు. ఇందులోని చాలా శ్లోకాలు నీతి బోధకాలు.

కేవల నీతిసమేతాలైన సూక్తి గ్రంథాలలో 12వ శతాబ్దికి చెందిన సుభాషిత రత్నకోశం ముఖ్యమైంది. రాజశేఖరుడు సూక్తి ముక్తావళిని రచించినట్లు తెలుస్తున్నది. 13వ శతాబ్దివాడైన లక్ష్మణ సేనుని ఆస్థానకవి శ్రీధరదాసు సదుక్తి కర్ణామృతం, 14వ శతాబ్దపు కళింగరాయ సూర్యుడి సూక్తి రత్నహారం, విజయనగర రాజుల అమాత్యుడూ వేదభాష్యకారుడూ అయిన సాయణుడి సుభాషిత సుధానిధి సుప్రశస్తమైనవి. 15వ శతాబ్ది ఉత్తరార్థంలోని జైన పండితుడు శ్రీమదాచార్య సకలకీర్తి సుభాషితావళిని సంకలనం చేశాడు. అదే పేరుతో శ్రీవరుడుకూడ మరో సంకలనాన్ని వెలువరించాడు. సోమప్రభాచార్యుడు కూర్చిన సిందూరప్రకరమనే సూక్తి ముక్తావళి సురుచిరమైంది. అగ్బరు చక్రవర్తి ఆస్థాన కవి అగ్బరీయ కాళిదాస బిరుదాంకితుడైన హరిహరకవి తన పేరుతో హరిహర సుభాషితాన్ని కూర్చాడు. దీనికే హరిహర తారావళి అని కూడ వ్యవహారం. ఇతడిదే మరోకూర్పు సూక్తి ముక్తావళి. ఇవేకాక సుమతి రచించిన సుభాషితావళి సుప్రశస్తమైంది. 19వ శతాబ్దిలో సుభాషిత రత్నకర్మాగారం, 20వ శతాబ్ది తొలినాళ్లలో శివదత్తుడి సుభాషిత రత్న భాండాగారం వెలువడ్డాయి. ఇటువంటి ఈ సూక్తి గ్రంథాలవల్ల ఆనాటి కవుల భాషాసౌందర్య

కవితా కమనీయతలతోపాటు, సామాజికస్పృహ, నైతిక జీవన విలువలు ముఖ్యంగా మనకు అవగతమౌతాయి. అవి తరాలకు జీవన పథనిర్దేశం చేస్తాయి. ఇలా సుభాషిత సూక్తి పదాలతో కూడిన పేర్లతో ఇంకా ఎన్నో సంకలన గ్రంథాలు వచ్చాయి. ఇటువంటి సూక్తి నిధినిక్షేపాలెన్నో మరి మన కంటబడకుండా కాలగర్భంలో కలసిపోయినవి కూడ ఉండవచ్చు.

1877వ సంవత్సరంలో Dictionary of Thoughts అనే గ్రంథాన్ని TRYON EDWARDS మహాశయుడు అర్థశతాబ్ది పాటు అహరహం పరిశ్రమించి ప్రకటించాడు. ఆ తరువాత వివిధ భాషల్లో ఎన్నెన్నో సూక్తి కోశాలు ఉద్భవించాయి.

మన తెలుగులో ఎందరో విద్వత్కవులు ఇంతకు పూర్వం సూక్తులను సేకరించి గ్రంథాలను వెలయించారు. అటువంటి మహనీయులలో నోరి నరసింహశాస్త్రి, మిన్నకంటి గురునాథశర్మ, మహీధర జగన్మోహనరావు, వసంతరావు వేంకటరావు, ఆచార్య జి.నాగయ్య, డా||ఓగేటి అచ్యుతరామశాస్త్రి ప్రభృతులు పేర్కొనదగినవారు. మన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు 'సూక్తి సుధాకరము'ను ప్రచురించి మన భాషాభివృద్ధికి ఎంతో దోహదం చేశారు. 404 గ్రంథాల నుండి సేకరించిన పద్య సూక్తులను 700 పైచిలుకు శీర్షికల క్రింద పొందుపరిచారు.

మా గురువర్యులు శ్రీ మాచర్ల రాధాకృష్ణమూర్తి ఆధునిక విజ్ఞాన చైతన్య స్ఫూర్తి. వారు ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఈ సూక్తి ప్రపంచ సంకలనం సంకల్పం చేశారు. ఇది ప్రపంచ మేధావుల ప్రవచనాల ఖజానా. తెలుగు ప్రజలకు విలువైన నజరానా. ఇందులో 405 శీర్షికలున్నాయి. ఒక్కొక్క శీర్షిక ఒక్కొక్క రోజు ఆలోచనాత్మకంగా అధ్యయనం చేస్తే ఓ సంవత్సరం అయ్యేసరికి ఎంతో జీవితానుభవాన్ని సంతరించు కోవచ్చు. అధునాతన జీవిత సంక్లిష్ట సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చు. భావిభారత పౌరులకు మార్గదర్శకులం కావచ్చు. లేదా సమస్య ఉత్పన్నమైనప్పుడు సంబంధిత శీర్షికను అవలోకించి తత్సంబంధిత సూత్రాలతో ఆ సమస్యను పరిష్కరిం చుకుని సద్యః ఫలితాన్ని పొందవచ్చు.

మా గురువుగారు మాచర్ల రాధాకృష్ణమూర్తి గారు రాజనీతిశాస్త్ర కోవిదులు. పాఠ ప్రవచన ప్రవణులు, సంఘ సేవా పరాయణులు, రోటరీ క్లబ్ కార్యనిర్వహణ దీక్షాదక్షులు. రెండు దశాబ్దాల క్రిందట చారిత్రక సాంస్కృతిక ప్రీతితో వీరు రకరకాల నాణాలను, స్టాంపులను సరదాగా సేకరించారు. 'స్టాంపుల సరదా' అనే గ్రంథాన్ని కూడా ప్రకటించారు. వాసవీ స్రవంతి ద్వారా వీరు జగమెరిగిన సంపాదకులు. సభలూ సమావేశాలు, మేధావుల సాంగత్యాలు వీరి నిత్యకృత్యాలు. వీరు 1998లో నరసరావుపేట ఎస్.ఎన్.&ఎన్ కళాశాల ప్రాచార్యులుగా పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి అవిశ్రాంతంగా అటు సాంఘిక

కార్యక్రమాల్లోను, ఇటు సాహిత్య సాంస్కృతిక కళారంగాల్లోనూ విశేష కృషి చేస్తున్నారు. వారి నిర్విరామ నిశిత పరిశీలన పటిమకు ఈ సూక్తి ప్రపంచం నిలువెత్తు నిదర్శనం. మా గురువుగారు - శ్రీ రాధాకృష్ణమూర్తి గారు అద్యతన భావిలో మరికొన్ని గ్రంథాలు ప్రచురించడానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకొన్నారు. వీరి సాహిత్య కృషి సఫలం కావాలని ఆకాంక్షిస్తున్నాం.

మాపట్లగల శిష్య వాత్సల్యంతో ఈ బృహత్ వ్యాసంగంలో పాల్గొనే అవకాశం మాకు కల్పించిన మా మాష్టారు ఎమ్మార్కేమూర్తి గారికి మా కృతజ్ఞతాపూర్వక నమస్సు మనస్సులు,

ది. 03.03.2003

చేరెడ్డి మస్తాన్ రెడ్డి
మేళ్లచెర్వు భానుప్రసాదరావు
డా. మేళ్లచెర్వు భానుప్రసాదరావు
రీడరు, తెలుగు విభాగం
ఎస్.ఎస్. & ఎన్. కళాశాల,
నరసరావుపేట.

డా.చేరెడ్డి మస్తాన్ రెడ్డి
రీడరు, తెలుగు విభాగం,
ఎస్.కె.ఆర్.బి.ఆర్.కళాశాల,
నరసరావుపేట.

“సూక్తి ప్రపంచం’-కథా కమామిషు

“నాకు సూక్తి అంటే పరమ అసహ్యం" అని ఎమర్సన్ ఉద్ఘాటిస్తే, "సూక్తి అంత నిరుపయోగమైనది ఏదీ ఉండ"దని మెకాలే మహాశయుడు ఘోషించాడు. “మానవ మేధస్సు రూపొందించిన సూక్తులకు, ఆయుధాలకు ఉండేంత అద్భుతశక్తి ఉంటుం”దని జాన్.జె.చాప్మన్ భావించగా, “ప్రపంచ వ్యాప్తంగా రచయితలకు తాత్కాలిక విమోచనంగా ఉపయోగపడేది సూక్తి” అని శామ్యూల్ జాన్సన్ కొనియాడారు. అందువల్లనే కాబోలు ఈనాడు ప్రతి వక్తకు, రచయితకు ఏదైనా సూక్తిని ఉదహరిస్తూ ఉపన్యసించడం లేదా, రచన గావించడం ఒక అలవాటుగా మారింది. ఇది నిజంగా ఆనందదాయకమైన పరిణామం.

డి.ఇ.డాక్టొనెల్ 'బుక్ ఆఫ్ కొటేషన్స్' (1799) ప్రచురణతో ప్రపంచంలోకి ప్రప్రథమంగా సూక్తులు ఒక పుస్తక రూపంలో వెలుగులోకి వచ్చాయి. 1877లో 'డిక్షనరీ ఆఫ్ థాట్స్' అనే గ్రంథాన్ని ట్రిమాన్ ఎడ్వర్డ్స్ ఓ అర్థ శతాబ్దకాలం కృషి చేసి ప్రచురించడం మరో విశేషం. అయితే 1941లో బెర్నార్ డార్విన్ నేతృత్వంలో 'ఆక్స్ఫర్ డిక్షనరీ ఆఫ్ కొటేషన్స్' అనే గ్రంథం సుమారు 40 వేల సూక్తులతో, వెయ్యి పేజీలతో ప్రచురితం కావడంతో సూక్తుల చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభం అయిందని చెప్పవచ్చు. అలానే 'బ్లూమ్స్ బరి డిక్షనరీ ఆఫ్ కొటేషన్స్' (1990) పుస్తకాన్ని నలుగురు సంపాదకులు, 20 మంది ఉపసంపాదకుల సాయంతో ప్రచురించడం, ఇటీవల కాలంలో సూక్తులు సంతరించుకున్న ప్రాచుర్యానికి, పొందిన ఆదరణకు సజీవ సాక్షులు గా నిలుస్తాయి.

సూక్తి అంటే ఏమిటి? “ఒక పుస్తకం, గేయం, నాటిక మొదలైన వాటి నుండి తీసుకున్న పద బంధాలను లేదా కొన్ని వాక్యాలను స్మృతిపథం నుండి ఉదహరించడాన్ని గాని, లేదా ఏదైనా చర్చలో ఒక అంశాన్ని బలపరచడానికి ఉపయోగించడాన్ని గాని సూక్తి అంటారు” (బ్లూమ్స్బరి డిక్షనరీ ఆఫ్ కొటేషన్స్). వేలాది సంవత్సరాల మానవ చరిత్రలో వందలాది వదాన్యులు మానవాళికి అందించిన అద్భుత విజ్ఞాన గుళికలు, అపూర్వ అనుభవపూర్వక సందేశాలే సూక్తులు. ప్రజ్ఞాశాలురు కొందరు అందమైన భాషలో, సంక్షిప్త రూపంలో ఒక హితునిగా, సన్నిహితునిగా, మార్గదర్శిగా జనావళికి అందజేసిన సందేశం, సలహా, సూచన, అభిప్రాయమే సూక్తి. ఈ విధంగా ఒక మేధావి అపార విజ్ఞతకు, అద్భుత లోకజ్ఞానానికి సూక్తి నిలువుటద్దంగా నిలుస్తుంది. విద్య, వేదాంతం, కవిత్వం, తత్త్వం, హాస్యం, లలితకళలు - ఇలా భిన్న రంగాలలో నిష్ణాతులు, భిన్న కాలాలలో, భిన్న వాతావరణాలలో నివసిస్తూ, మనకు అందించిన అపూర్వ సంపద ఇది.

సూక్తులు విశ్వజనీనమైనవి. అవి జాతి, మత కాలాలకు అతీతమైనవి. అందుకే ప్రపంచ ప్రజలందరూ వాటిని ఆదరిస్తారు, అధ్యయనం చేస్తారు, ఆచరిస్తారు. వాటి మధ్య అద్భుత సహనభావం ద్యోతకమవుతుంది. భగవద్గీత ప్రక్కనే బైబిలు, సోక్రటీసు ప్రక్కనే హిట్లర్ సూక్తులు ఉల్లాసంగా చోటుచేసుకుంటాయి. మానవాళిలోని భిన్నత్వంలో ఏకత్వానికి అవి ప్రతీకలు. అవి మానవజాతి ప్రగతికి, మానవ ఔన్నత్యం కోసం తపిస్తాయి. కనుకనే అవి అందరకు సన్నిహితం అయ్యాయి. వేలాది సంవత్సారాల తర్వాత కూడా భిన్న దేశాలకు చెందిన ప్రముఖుల ప్రవచనాలను ఈనాటికీ మనం చదివి ఆనందిస్తున్నామంటే కొన్ని నైతికవిలువలు, ధర్మాలు, సత్యాలు, బాధ్యతలు మానవాళిని సన్నిహితం చేస్తున్నాయని, బంధిస్తున్నాయని అర్థం అవుతుంది.

కొన్ని సూక్తుల వెనుక దాగిన అద్భుత అనుభవం, విజ్ఞానం మనపై నూతన కాంతులు ప్రసరింపజేస్తాయి. అవి వినూత్న అనుభూతుల్ని, అనుభవాల్ని అందజేస్తాయి. మన ఆలోచనా సరళిని మార్చివేస్తాయి; రసానుభూతిని కలిగిస్తాయి. దానితో మన వ్యక్తిత్వమే వినూత్న శోభతో, ఉత్సాహంతో వికసించవచ్చు. ఆవిధంగా సూక్తులకు గొప్ప విద్యా విలువ ఉంది.

మరో విషయం. భిన్న రచయితలు, భిన్న కాలాలలో చెప్పిన మాటల మధ్యగల సామీప్యతను చూస్తుంటే మానవ స్వభావం అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఒక్కటేనేమో అనిపిస్తుంది. “పంచ మహాపాతకాల తర్వాత దరిద్రం ఆరవ పాతకం” అని శూద్రకుడు, " పేదరికమే పాపం” అని జార్జి బెర్నార్డ్ షా, “పంచ దరిద్రాలలో దారిద్ర్యం ఒకటి అన్న” నెపోలియన్ భావాల మధ్య అదే ఏకత్వం, సామీప్యత ద్యోతకమవుతుంది! రోమన్లు మెసాన ఇన్ కార్పొసానొ అని చెప్పేది, గ్రీసు, ఆంగ్లం, తెలుగులో చెప్పుకునే ఆరోగ్యమైన శరీరంలో ఆరోగ్యమైన మనస్సు అన్న సూక్తి ఒక్కటే కదా! అతి సర్వత్రా వర్జయేత్ అన్న సంస్కృత సూక్తి గ్రీకు భాషలోని మదన అగన (ఏదీ అతిగా ఉండకూడదు) అన్న భావనకు ఎంత దగ్గరగా ఉంది!

మానవ అనుభవ సర్వస్వాన్ని నిష్పాక్షిక పద్ధతిలో పరికించడం లేదా, విశ్వజీవన నేపథ్యంలో తిలకించడమే ఈ సూక్తుల సర్వస్వానికి మూలం. ఈ విధంగా భిన్న రచయితల సూక్తులు పరిశీలించినప్పుడు దేశ, కాలాలతో సంబంధం లేకుండా దైవం మానవులందరికి విజ్ఞానాన్ని ఒకే రీతిలో పంచి పెట్టాడని అనిపిస్తుంది.

సూక్తులలో భావపటిమ ఎంతగా కన్పిస్తుందో (కెరటం నా ఆదర్శం. లేచి పడినందుకు కాదు, పడినా లేచినందుకు. -వినోబాభావే). భాషా వైశిష్ట్యం, పదాల పొందిక అంతగా ద్యోతకమవుతుంది (తలపు తీరులోనే ఉంది అందం - చల్లా రాధాకృష్ణ శర్మ;

అందం లోతు చర్మం వరకే - ఆంగ్ల సూక్తి; చచ్చినవారి కేడ్చెదరు చావనివారల భంగి - భాగవతం). కొన్నింటిలో అందం, ఆనందం సమ్మిళితమై దర్శనమిస్తే, మరి కొన్నింటిలో గిలిగింతలు పెట్టే హాస్యం (మనం నవ్వొచ్చే సంగతి ఏదైనా చెప్పి మనమే నవ్వడానికి ప్రారంభిస్తే పొడుం డబ్బీ దానంతటదే తుమ్మడానికి ప్రారంభిస్తుంది- ప్రెస్టన్), అసాధారణ వ్యంగ్యం (ఐర్లాండ్ వాసులు చాలా మంచివారు. తోటివారిని గురించి ఎప్పుడూ నాలుగు మంచిమాటలు చెప్పరు - శామ్యూల్ జాన్సన్) ద్యోతకమవుతుంది.

సూక్తుల ప్రపంచం ఒక అద్భుత ప్రపంచం. అయితే ప్రతి సూక్తి అపార సంపద లాంటిది కాకపోవచ్చు. కొన్ని సూక్తులు గంభీరంగా, హుందాగా నడవగా, కొన్ని సాదాసీదాగా నడవవచ్చు.

అన్ని సూక్తులు అందరకు సంపూర్ణంగా అవగాహన కాకపోవచ్చు, ఉపయోగపడక పోవచ్చు. కొన్ని అస్పష్టంగా, మన భావాలకు విరుద్ధంగా, పరుషంగా ఉండవచ్చు. ఎవరి అనుభవం వారిది అయినట్లు, ఎవరి అభిప్రాయాలు వారివి. మన భావాలకు పూర్తిగా భిన్నంగా, వ్యతిరేకంగా ఉన్న అభిప్రాయాలను తెలుసుకోవడంలో కూడా ఒక ఆనందం ఉంది. అయితే, ఆ అభిప్రాయాలతో ఏకీభవించాలా లేదా అనే విషయం లో పాఠకుడు ఎల్లప్పుడూ సర్వ స్వతంత్రుడే కదా!

ఐ.టి. యుగంలో నివసించే మనకు అతి త్వరలో ఇంటర్నెట్ ప్రతి ఇంటిలో సాక్షాత్కరించనున్నది. ఉపన్యాసాలు, పోటీ పరీక్షలు, వ్యాసరచన పోటీలు, జనరల్ నాలెడ్జి టెస్టులు సర్వసాధారణం అయిన ఈ కాలంలో ప్రతి వ్యక్తి తన భావాలను మరింత అందంగా, మరింత ఆలంకారికంగా అభివ్యక్తం చేయాలని ఆశించడం, మక్కువ చూపడం సహజం. విద్యార్థినీ విద్యార్థులు, పత్రికా విలేకరులు, రచయితలు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, మేధావులకు ఇదొక రెడీ రెకన లాగా ఉపయోగపడుతుందని మా ఆలోచన. తెలియని విషయాలను తెలుసుకోవడానికి, సగం మరచిన వాటిని పూర్తిగా జప్తికి తెచ్చుకోవడానికి, తెలిసిన విషయాన్ని మరింత అందంగా వివరించడానికి, పది నిమిషాలు తీరిక సమయం దొరికినప్పుడు సరదాగా ఏదో ఒక పేజీ తీసి క్రొత్త విషయాలను తెలుసుకోడానికి ఈ పుస్తకం సాయపడుతుంది.

ఆంగ్లంలో సూక్తులకు సంబంధించిన పుస్తకాలు అనేకం ఉన్నప్పటికీ, తెలుగులో విస్తృత స్థాయిలో ఈ విభాగంలో కృషి జరగలేదనే చెప్పవచ్చు. అందుకే రచనా వ్యాసంగంలో ఆసక్తి గల కొందరు ఔత్సాహికుల సాయంతో తెలుగు సాహిత్యంలోని ప్రముఖ రచయితల మేధా సంపత్తిని (సూక్తులను) ఒక పెద్ద పుస్తకంగా ప్రచురించాలన్న ఆలోచన తపన-నాలో ఉంది. దీనికి పాఠకుల సాయాన్ని కోరుతున్నాము. ఈ పుస్తకంలోలేని సూక్తులు, ముఖ్యంగా

తెలుగు రచయితలవి, మాకు పంపితే అలా చేయూత నిచ్చినవారికి కృతజ్ఞతలు తెలుపుతూ రెండవ ముద్రణలో వాటిని ప్రచురిస్తాము. సుమారు పదివేల సూక్తులతో కూడిన ఈ సంకలనాన్ని తొలి ప్రయత్నంగా పాఠకులకు అందించడం ఆనందదాయకంగా ఉంది. ఒకప్పుడు గ్రీకు, లాటిన్ సూక్తులు బహుళ ప్రజాదరణ పొందితే, ఈనాడు ఆంగ్ల సూక్తులు ఆ స్థానాన్ని ఆక్రమించుకున్నాయి. తెలుగులో కూడా సూక్తుల సంకలనం మరింత విస్తృత స్థాయిలో జరిగితే, అందమైన ఆంధ్ర సూక్తులు కూడా మరింత వ్యాప్తిలోకి వస్తాయని మా విశ్వాసం. దీనికై మేధావులైన పాఠకుల సహాయాన్ని అర్థిస్తున్నాం.

ఈ సంకలనంలో పాటించిన పద్ధతి: ఈ గ్రంథంలో రచయిత ఆధారంగా గాక, శీర్షిక ఆధారంగా సూక్తులు అందజేశాము. కొన్ని సూక్తులు - ముఖ్యంగా హాస్యం, జీవితం, మరణం, విద్య, కాలం, ప్రేమ, హృదయం మొదలైన శీర్షికలపైన - అధిక సంఖ్యలో ఉండగా, అభిప్రాయం, ఆశ్చర్యం, కారాగారం, గాలి, పేరు వంటి శీర్షికల పైన ఒకటి, రెండు సూక్తులే చోటుచేసుకున్నాయి. ఇది సామెతల పుస్తకం కాదు గనుక, 'సామెత' శీర్షిక క్రింద ఉదాహరణగా మూడు, నాలుగు సామెతలు మాత్రమే ఇచ్చాము. ఒకే సూక్తి ఇద్దరు, ముగ్గురు రచయితల పేర్ల క్రింద కూడా ప్రచురింపబడిన ఉదాహరణలు కన్పిస్తాయి. భావ సారూప్యతకు ఇవి కొన్ని నిదర్శనలు కావచ్చు. సూక్తి సంక్షిప్తంగా ఉంటే బాగుంటుంది కనుక, వీలైనంత వరకు ఒకటి, రెండు వాక్యాల సూక్తులనే ఉదహరించాము. అలానే, అది గేయం, పద్యం రూపంలో ఉన్నప్పుడు కూడా వాటి నిడివిని మూడు లేక నాలుగు పంక్తులకు మించనివ్వలేదు. కొన్ని చోట్ల పద్యాలలోని కొన్ని కష్టమైన భాగాలను గద్యరూపంలోకి తెచ్చినప్పటికీ, మరికొన్నింటిని యథాతథంగా ఇవ్వడం జరిగింది.

మరొక విషయం. మిల్టన్, షేక్స్‌పియర్, కీట్స్ మొదలైన మహారచయితల భావాలు ఎంత గొప్పగా ఉంటాయో, వారి భాష కూడా అంతకన్నా మధురంగా ఉంటుంది. అలాంటి మహనీయుల వాక్యాలను ఆంగ్లంలో అంత అందంగా తెలుగులోకి అనువదించడం అంత సులభం కాకపోయినప్పటికి ఆ దిశలో ప్రయత్నం మాత్రం జరిగింది.

తర్జుమా చేసేటప్పుడు కొన్ని వింత అనుభవాలు, విచిత్ర పరిణామాలు సంభవించ వచ్చు. ఉదాహరణకు, కోకకోలాను ప్రథమంగా చైనాలో ప్రవేశ పెట్టినపుడు కెకౌకెల అని పిలిచారు. చైనా భాషలో ఆ పదానికి మైనంతో నింపబడిన 'ఆడ గుఱ్ఱం' అని ఒక అర్థం వచ్చింది. దానితో ఆ కం పెనీవారు గాబరాపడి అదే ఉచ్చారణ వచ్చే 40 వేల శబ్దాల పై పరిశోధన చేసి చివరకు కొకాకొలె (గొంతులో ఆహ్లాదం అని అర్థం) అని నామకరణం చేశారట! అలాగే పార్కర్ కంపెనీవారు మెక్సికోలో బాల్ పెన్నులను ప్రవేశపెడుతూ “ఈ కలం లీక్ కాదు. నిన్ను ఇబ్బంది పెట్టదు” అని ప్రకటన ఇవ్వదలచారు. అయితే “ఎంబరాస్"

స్థానంలో "ఎంబరాజర్" అనే పదాన్ని ఉపయోగించడంతో దాని అర్థం "ఈ కాలం లీక్ కాదు. నీకు కడుపురాదు" అని మారింది! ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడడానికి ప్రముఖుల వాక్యాలను తెలుగు సేతగావించేటప్పుడు భాషా సౌందర్యానికన్నా భావ సౌందర్యానికే అధిక ప్రాధాన్య మిచ్చాము.

మహాత్మా గాంధి, షేక్స్పియర్, వివేకానంద, అలెగ్జాండర్ పోప్ మొదలైన ప్రముఖుల సూక్తులు రాశిలోనే కాక వాసిలో కూడా ప్రముఖంగా కన్పిస్తాయి. అయితే కేవలం ఒకటి, రెండు చోట్ల కన్పించే రచయితలు కూడా అద్భుత సత్యాలను అందించినవారూ లేకపోలేదు.

తమకు తెలిసిన సూక్తిని చూడడంతోనే కొందరు సంతోషిస్తే, మరి కొందరు తమకు తెలియని వాటిని అధ్యయనం చేస్తూ ఆనందంలో విహరిస్తారు. "నాకు తెలియనిది విజ్ఞానమే కాద"ని ఒక రచయిత చెబితే, బడాయి కొరకే కష్టమైన పదాలను ప్రయోగిస్తుంటారని మరొకాయన దులిపేశాడు. "క్రొత్త విషయాలను తెలుసుకోవడం విజ్ఞానదాయకంగా ఉంటుందిగాని, తెలిసిన వాటినే చదవడంలో ప్రత్యేకత ఏమి ఉంటుందన్న" జాన్ రస్కిన్ అభిప్రాయాన్ని అధిక సంఖ్యాకులు ఆమోదిస్తారనడం సత్యదూరం కాకపోవచ్చు.

ఎందరో మహానుభావులు: ఈ పుస్తక ప్రచురణకు స్ఫూర్తి లెప్రసీ విభాగంలో నాన్ మెడికల్ సూపర్‌వైజరుగా పనిచేస్తున్న మిత్రుడు పి.సాంబశివరావుగారు. ప్రతినెలా 'వాసవీ స్రవంతి' సంపాదకునిగా నేను ప్రచురిస్తున్న సూక్తులను చూచి ముగ్ధుడై, వాటిని ప్రత్యేక గ్రంథంగా ప్రచురించాలని ప్రోత్సహించాడు. ఆ తరువాత ఆయన కూడా కొన్ని సూక్తులు సేకరించి ఇచ్చారు. అప్పటి నుండి ఒకటి, రెండు నెలలు ఆ కార్యక్రమం పైనే మనస్సు లగ్నం చేసినప్పటికీ, కొన్ని కారణాల వలన సుమారు ఎనిమిది మాసాలు ఆ పని మూల పడింది. మరలా ఆయనే సూక్తుల ప్రస్తావన తీసుకురావడం, ఆవిధంగా ఆ కార్యక్రమం పునఃప్రారంభం అయి ఓ సంవత్సరం తర్వాత పుస్తక రూపం ధరించింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర, ఆంగ్ల భాషలలో ఎన్నో పుస్తకాలను తిరగవేశాము. గత 30 సం||లుగా వ్రాసుకున్న నోట్సుల దుమ్ము దులిపాము. దిన పత్రికలలో, ముఖ్యంగా 'వార్త'లో ప్రచురింపబడే సూక్తులను, ఆధ్యాత్మిక రంగంలోని, సంస్కృత భాషలోని సూక్తులను సేకరించడం, వాటిని శీర్షికల క్రింద విభజించడం మాకొక నిత్యకృత్యం అయింది. మాకు అంటే మా ఇంటిల్లపాదికి అనిలేండి. మా హోంశాఖా మాత్యులు శ్రీమతి రామలక్ష్మి ఓ సంవత్సర కాలం జీతభత్యాలులేని ఉద్యోగి అయ్యింది. ఇంటిపని పూర్తి కావడంతో పాపం! విశ్రాంతి సంగతి కూడా మరచిపోయి, ఆ సూక్తులను చదవడం, శీర్షికల విభజనలో సాయం అందించడం, తన అసాధారణ లోకజ్ఞానంతో

విమర్శనా దృష్టితో కొన్నింటిని పరికించి చక్కని సలహాలు ఇవ్వడం, ఆ తరువాత కంప్యూటర్ వద్ద కూర్చుని మా కుమారుడు చి||అనిల్ కుమార్ ఎం.ఏ., ఎం.ఫిల్.,కు ఎంతో సాయం అందించడం - ఇలా ఎంతో శ్రమకోర్చి సేవలందించింది. కార్యేషు దాసి, కరణేషు మంత్రి అన్నట్లు చక్కని సలహాదారునిగా, సహృదయ విమర్శకునిగా, లేఖకునిగా - ఇలా భిన్న పాత్రల పోషణగావిస్తూ ఈ పుస్తకం వెలుగు చూడడంలో ఎంతో సాయపడింది. కంప్యూటర్ కేగాక తమకు కూడా విశ్రాంతి లేకుండా మా కుమారుడు, కోడలు శ్రీవిద్య పనిచేసి, ఈ పుస్తకాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సూక్తులు వ్రాయడం, ప్రూఫులు దిద్దడంలాంటి పేపరు వర్కునంతా ఎంతో ఓపికగా చేసిన వి.రాధా కుమారి, కె.రజనీల సేవలు ప్రశంసనీయాలు.

'సూక్తి దర్శనం' శీర్షికతో ఎంతో శ్రమకోర్చి పరిశోధనాత్మకమైన ఉపోద్ఘాతం వ్రాయడమేగాక, అనేక విషయాలలో చక్కని సలహాలనిస్తూ, ప్రతి సూక్తిని నింపాదిగా చదివి, ఉత్తమ పరిష్కర్తలుగా సేవలందించిన డా||చేరెడ్డి మస్తాన్ రెడ్డి, డా||మేళ్లచెర్వు భానుప్రసాదరావులు అందించిన సాయం అసామాన్యం. అలానే, పెదనందిపాడు కళాశాలలో తెలుగు శాఖలో రీడర్‌గా పనిచేస్తున్న డా॥ గుంటుపల్లి రామారావు ఈ పుస్తకాన్ని ఆసాంతం చదివి ఎన్నో విలువైన సూచనలు, సలహాలు ఇవ్వడమే గాక పుస్తక ప్రచురణలో ఎంతో ఆసక్తి చూపి నన్ను ఎంతగానో ఉత్సాహపరచిన ఉత్తమ వ్యక్తి సేవలు చిరస్మరణీయము.

ఆఖరుగా పేర్కొంటున్నప్పటికీ, ప్రధానంగా, ప్రముఖంగా చెప్పవలసింది మరొక టున్నది. ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక, హార్దిక సహాయం అందించిన హితులు, సన్నిహితుల పేర్లను చెప్పనిదే ఇది పూర్తి కాబోదు. అఖిల భారత వైశ్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వాధ్యక్షులు శ్రీ గంజి రాజమౌళి గుప్త, గొప్పదాత, మంచి కార్యకర్త శ్రీ కోట సత్యనారాయణ, 'యువరత్న', శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం, నందికొట్కూరు, అధ్యక్షులు శ్రీ ఈపూరు సుధాకర్, అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్టు, బెంగుళూరు, కన్‌స్ట్రక్షన్ చైర్మన్ శ్రీ బొండాడ రామమోహనరావు (రాంపండు), వాసవీ సత్ర సముదాయం (శ్రీశైలం, తిరుమల, తిరుపతి, పుట్టపర్తి) అధ్యక్షులు శ్రీ చలువాది వెంకట సుబ్బారావు, కార్యదర్శి శ్రీ ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావుల సాయం మరువలేనిది, మరపురానిది.

సూక్తి ప్రపంచం' ఓ వినూత్న ప్రపంచం. అదొక అపూర్వ ప్రపంచం. సమత, మమత, మానవతలకు నిలయం. విజ్ఞానానికి ఆలయం; సహనానికి నిలయం; ఆనందానుభూతులకు వలయం. అలాంటి అద్భుతమైన సూక్తి ప్రపంచం'లో పాఠకులు విహరిస్తూ ప్రపంచ మేధావులు అందించిన విజ్ఞాన గుళికల్ని చవిచూస్తారని, వినోదభరితమైన

వాటిని చదువుతూ ఉల్లాసం పొందుతారని ఆకాంక్షిస్తూ, సమగ్రమైన తెలుగు సూక్తుల ప్రచురణకు అవసరమయిన సలహాలు, సూచనలు, ప్రోత్సాహం అందిస్తారని ఆశిస్తూ....ఇంక సెలవు.

ఎం.ఆర్.కె.మూర్తి

ప్రముఖుల అభిప్రాయాలు

అభినందన

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

డాక్టర్ సి.నారాయణరెడ్డి, ఎం.పి.

ఎం.ఎ., పిహెచ్.డి., డి.లిట్.

అధ్యక్షులు :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళాభవన్, హైదరాబాదు - 500004.

సూక్తి అంటే మంచిమాట. చాటూక్తి అంటే సరదాగా చెప్పినమాట. ఛలోక్తి అంటే చమత్కారాన్ని రంగరించి చిలికినమాట.

'వాసవీ స్రవంతి' పత్రిక సంపాదకుడు శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి సంకలనం చేసిన సూక్తుల సంపుటం ఈ 'సూక్తి ప్రపంచం'.

ఈ సంపుటిలో పొందుపరిచిన సూక్తులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విభిన్న సందర్భాల్లో పలికినవి ఉన్నాయి. కొన్నిటిలో కవితాత్మకత, మరికొన్నిటిలో యదార్థ చిత్రణ కనిపిస్తాయి. ఇన్నిన్ని సూక్తులను ఏరి ఒక పుస్తకంగా ప్రచురించడం మూర్తి గారి సూక్తి ప్రియత్వానికి నిదర్శనం. అందుకు వారికి నా హార్ధికాభినందన.

డా|| సి.నారాయణరెడ్డి

జీవన మార్గదర్శి

పద్మశ్రీ', 'కళాప్రపూర్ణ'

The First 'Padma Shri' Awardee - Journalist in Andhra Pradesh

డా || తుర్లపాటి కుటుంబరావు

లబ్బీ పేట, విజయవాడ.

Recipient of :
"INTERNATIONAL MAN OF THE YEAR"
Award (England)
"GUINNESS BOOK" Felicitation
(Highest number of Public Speeches)
"WORLD LIFETIME ACHIEVEMENT AWARD"
(America)
"NATIONAL CITIZEN AWARD" (Delhi)
(in journalism, arts, culture and literature from Prime Minister of India)

"మనం జీవించడానికే తింటున్నాము కాని తినడానికే జీవించడం లేదు"

ఇది ఎంతటి మహత్తర జీవిత సత్యం! జీవిత సత్యాన్ని ఎంత మహత్తరంగా జ్ఞాపకం చేస్తున్నది! ఔను! తినడానికే జీవిస్తున్నామని భావిస్తే, అలాంటి మానవుడికి, జంతువుకు తేడా ఏమున్నది?

"నాకు కోపం రాదని అనను. వచ్చిన కోపాన్ని అణచుకోడానికి ప్రయత్నిస్తాను. మొత్తం పై ఆ ప్రయత్నంలో నేనే విజయం పొందుతాను".

ఈ సూక్తి ఎవరిదో కాదు - సాక్షాత్తు శాంత్యహింసామూర్తి మహాత్మా గాంధీది!

తనకు కూడా కోపం వస్తుందని, అయినా దాన్ని అణచుకోడానికి ప్రయత్నిస్తానని, ఆ ప్రయత్నంలో తానే విజయం పొందుతానని ముక్కోపులకు, కోపధారులకు గాంధీజీ ఎంత చక్కని సందేశమిచ్చారు!

"ప్రేమ గ్రుడ్డిది!"

ఇది రెండు మాటల వాక్యమే. (ఇంగ్లీషులో అయితే, మూడు మాటల వాక్యం Love is blind.)

ఇంత చిన్న వాక్యం ఎంతటి విస్తృతమైన నిత్య సత్యాన్ని అందించింది!

ఇలాంటి మహత్సూక్తులు ప్రపంచంలో ఎందరో మహనీయులు, మేధావుల కలాలు, గళాల నుండి అసంఖ్యాకంగా వెలువడ్డాయి.

వాటిని చదవగలిగితే, చదివి హృద్గతం చేసుకోగలిగితే, ప్రతి మానవుడు మహితాత్ము డవుతాడు!

ఇలాంటి వాటిని సేకరించడం చాలా కష్టం; క్లిష్టమైన ఆ సేకరణను గ్రంథస్తం చేయడం మరింత కష్టం.

కాని, శ్రీ మాచర్ల రాధాకృష్ణమూర్తి గారు మేధావి మాత్రమే కాక, ఆదర్శ జీవి. సౌజన్యమూర్తి. సాహితీ ప్రియులు. మంచి రచయిత.

ఆయన ఈ బృహత్కార్యాన్ని చేపట్టి, ఈ 'సూక్తి ప్రపంచాన్ని' కష్టాలతో, కడగండ్లతో, ఆశానిరాశలతో, విద్వేషమాత్సర్యాలతో - ఒక్కటేమిటి? ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతూన్న ఈ నాటి కల్లోల ప్రపంచానికి, ముఖ్యంగా కల్లోల ఆంధ్రావనికి ఒక జీవన మార్గదర్శిగా అందించారు.

అకారాది వర్ణ సమామ్నాయం ప్రకారం ఆయా విషయాల పై ప్రపంచ ప్రఖ్యాత మేధావులు, అనుభవజ్ఞులు వెలువరించిన 'సూక్తి ముక్తావళి'ని సమకూర్చారు.

600కు పైబడిన పేజీలలో, 405 సబ్జెక్టుల పై ఏర్చికూర్చిన ఈ మహత్సూక్తి ప్రపంచం -భగవద్గీత ఆత్మ, పరమాత్మల అనుబంధాన్ని నిర్వచించినట్లు - నీతి సూక్తుల సర్వస్వం.

“ఇది ప్రపంచ మేధావుల ప్రవచనాల ఖజానా; తెలుగు ప్రజలకు నిలువెత్తు నజరానా” అన్నది ఈ 'సూక్తి ప్రపంచా'నికి చక్కని చిరునామా!

అనితర సాధ్యమైన ఈ నీతి నజరానాను తెలుగువారికి అందించినందుకు శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారు మన కృతజ్ఞతలకు ఎంతైనా పాత్రులు. ఇది ప్రతి ఇంటిలోను ఉండవలసిన గ్రంథం.

- తుర్లపాటి కుటుంబరావు

ఉపద

'విద్యావాచస్పతి' 'లలితకళానిధి', 'మహావ్రతయాజి'
కొల్లిపర పాండురంగారావు
స్వర్ణరోడ్, చీరాల.

ఆత్మీయులు, సాహితీమిత్రులు శ్రీ మాచర్ల రాధాకృష్ణమూర్తిగారు అనురాగ పూర్వకంగా అందజేసిన సూక్తి ప్రపంచమనే బృహత్తర గ్రంథాన్ని చదివి ఎంతగానో ఆనందించాను. ఇది సూక్తులకు సంబంధించిన ఒక సామాన్య గ్రంథంగా ఎంచదగినది కాదు. పలువిధ క్షేత్రాలకు చెందిన ప్రపంచ మేధావులందరి సూక్తులు పదివేలకు పైగా ఈ గ్రంథంలో పొందుపరచబడటం వలన ఈ గ్రంథ నామం సార్థక్యాన్ని సంతరించుకొన్నది. వేదాలలోని సూక్తాలకెటువంటి మహత్వం కలదో, సాహిత్యంలోని సూక్తులకు కూడా అటువంటి మహత్యమున్నది. 'సూక్తి' శబ్దానికి 'శ్రుతి' అనే అర్థం కూడా నిఘంటువులలో ఇవ్వబడ్డది. కనుకనే సూక్తులు విశ్వజనులు నిరంతరం మననం చేసుకొనే మంత్రాలవంటివన్నారు పెద్దలు. "మననాత్ త్రాయతేతి మంత్రః"నిరంతర మననం చేత రక్షించు ఉపాయమే మంత్రమనబడ్డది. సూక్తులు కూడా నిరంతర మననం వలన జన జీవనంలో కలిగే సమస్యల నుండి రక్షించే ఉపాయాలను అందించగలవు.

రత్నాకరంలో ప్రవేశించగల ధృతిశాలివలె భాషార్ణవంలో ప్రవేశించగల సమర్థుడే సూక్త్యర్థ రహస్యాలను తెలుసుకొని, వానిలోని గంభీర తత్త్వాన్ని హృదయంగమం చేసుకోగలడన్నారు విజ్ఞులు. అంతేగాక ప్రపంచ జీవనంలోని వివిధ విషయాలను అధ్యయనం చేసి, అనుభవంలోకి తెచ్చుకొన్నవారికే ఇటువంటి 'సూక్తి ప్రపంచం' నిర్మాణం సాధ్యమౌతుందనటం అతిశయోక్తి కాదు. ఈ మహా గ్రంథ కారణంగా శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారు అమర్త్య కీర్తి సంపదనందుకోగలరనుటకు సందేహం లేదు. ఈ గ్రంథంలోని సూక్తులు గంభీర లోకాంబుధిని మథించటం వల్ల వెలువడిన అమృత బిందువులవలె అలరారుతున్నవి. సుజ్ఞాన సింధువులై విరాజిల్లుతున్నవి. కనుక ఈ గ్రంథం విజ్ఞాన సర్వస్వంవలె వెలుగొందగలదు. ఇంతవరకు ఆంధ్రభాషలో ఎన్నో సూక్తి గ్రంథాలు ప్రకటితాలైనవి. ఆ సూక్తి గ్రంథ రత్నమాలలో ఇది మణి మేఖలయై ప్రకాశించగలదు. ఆధునిక విజ్ఞాన దీప్తితో వెలుగొందుతున్న శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారు వెలయించిన ఈ సూక్తి గ్రంథ కల్పవృక్షం సువిశాల మానవ సమాజంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, ఉపదేశకులైన గురువులు, వివిధ వృత్తి, వ్యాపార వ్యవహారాలకు చెందిన వ్యక్తులు మొదలైన వారందరికి,

వారి వారి సంభాషణలను, ప్రసంగాలను, ప్రబోధాలను హిత, విత, ప్రియ భాషణా చాతుర్యంతో నింపుకొని ప్రభావోత్పాదకాలుగా తయారుచేసుకొనేందుకు తగిన సుమధుర సూక్తిఫలాలను అంది స్తుంది. అంతేగాక వారికి తమ తమ జీవిత గమనాలలో ఎదురయ్యే సమస్త సంక్లిష్ట సమస్యల పరిష్కారాలకవసరమైన సదుపాయ సూక్తి ఫలాలను కూడా సమకూరుస్తుంది. ఇటువంటి అద్భుత గ్రంథాన్ని అందించి - సమాజంలోని వివిధ క్షేత్రాలవారి కృతజ్ఞతలకు శ్రీ మూర్తి గారు పాత్రులైనారు.

ఈ వేలాది సూక్తులను సంకలనం చేసి అపూర్వమైన రీతిలో వాటిని వర్గీకరించి, ఆయా వర్గాలకు తగిన శీర్షికలను రూపొందించి ఈ గ్రంథ రాజాన్ని ముద్రింపజేయటంలో మూర్తి గారు సకుటుంబంగా గావించిన నిర్విరామ కృషి అత్యంత శ్లాఘనీయం, మరియు చిరస్మరణీయం. ఈ గ్రంథాన్ని తీర్చిదిద్దిన తీరు మిక్కిలి విశిష్టమైనది. విశ్వవిఖ్యాతులైన మహాత్ముల మరియు దివ్యాత్ముల అమూల్య సూక్తులతో పాటుగా యుక్తియుక్తాలైన సామాన్యుల సూక్తులను కూడా ఇందులో పొందుపరచి శ్రీ మూర్తి తమ గుణ గ్రహణ పారీణత్వ వైశిష్ట్యాన్ని ప్రదర్శించారు. ఈ 'సూక్తి ప్రపంచం' దేశంలోని అన్ని రకాల గ్రంథాలయాలలోనేగాక, అంతో ఇంతో చదువుకున్న ప్రతి తెలుగువారి ఇంటిలోను తప్పక ఉండవలసిన విలువైన గ్రంథం.

నరసరావుపేటలోని ఎస్. ఎస్. & ఎన్. కళాశాల ప్రాచార్యులుగా విద్యా రంగంలోనూ, రోటరీ క్లబ్ లో గణనీయ కార్యనిర్వహణ సమర్థులుగా సేవారంగంలోనూ, వాసవీ స్రవంతి' సంపాదకవర్యులుగా మరియు పలు గ్రంథ రచయితగా సాహిత్య రంగంలోనూ, అంతే గాక బహువిధ సాంస్కృతిక కళారంగాల్లో కూడా పేరెన్నికగన్నవారై సుప్రసిద్ధులైన శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి పరమ కరుణా ప్రభావ లబ్ది నంది, ముందు ముందు శాశ్వత విలువలతో విలసిల్లు మహత్తర గ్రంథ రాజాలను రచించి, ఆచంద్రతారార్కమౌ కీర్తినార్జించవలెననీ, సర్వతోముఖ వికాస సంపత్సం శోభితులై వర్థిల్లవలెననీ మనసారా ఆకాంక్షిస్తూ, ఈ అక్షరోపహారాన్ని సమర్పిస్తున్నాను.

- కొల్లిపర పాండురంగారావు

మనస్సుని బంధించే పుస్తకం

గాలి సుబ్బారావు
ప్రిన్సిపాల్,
పి.యస్.సి., & కె.ఆర్. కళాశాల, నరసరావుపేట.
పాలకమండలి సభ్యులు,
నాగార్జున విశ్వవిద్యాలయం

ప్రపంచంలో ప్రతి శతాబ్దంలోనూ ఎందరో మేధావులు జీవించి వివిధ రంగాలలో ఖ్యాతి గడించి, వారి జీవిత సారాన్ని ప్రపంచానికందించారు, అందిస్తున్నారు. అనేక అంశాలపై వారు వ్యక్తం చేసిన భావాలను ఒక గ్రంథంగా సంకలనం చేయటమనేది అతి కష్టంతో కూడుకున్న పని. మా గురువుగారైన శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారు సంకలనం చేసిన 'సూక్తి ప్రపంచం' అనే పుస్తకం ఒక నిఘంటువులాంటిది. నిఘంటువులు అన్ని పుస్తకాల షాపులలో లభ్యమవుతాయి. కాని, ఈ నిఘంటువు అంతటా లభ్యమయ్యేది కాదు. అయితే, అన్ని పుస్తకాల షాపులలో ఈ నిఘంటువు లభ్యం కావాలని నా ఆకాంక్ష, సూక్తులు అనేవి మనిషి అనుభవంలో నుండి పుడతాయి. మనిషి జీవితానికి మార్గదర్శకత్వం చూపుతాయి. అక్షర క్రమంలో ఒక్కొక్క అంశం పై ఎందరో మహాను భావుల అభిప్రాయాలను సేకరించటమనేది సాధారణ విషయం కాదు. అది అందరికీ సాధ్యపడే విషయం కూడా కాదు.

పదవీ విరమణ చేసిన తరువాత తన ప్రసంగాల ద్వారా, రచనల ద్వారా, చర్చా వేదికల ద్వారా సంఘానికి మేలు చేయాలని తనవంతు కృషిని వివిధ ప్రక్రియల ద్వారా అందిస్తున్న శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారిని సమాజం తప్పక అభినందించాలి. ఈ పుస్తకంలో ఎవరికి ఏ అంశం మీద అభిప్రాయాలు, సూక్తులు కావాలన్నా రెడీగా లభ్యమయ్యే రచన చేసిన శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి గారికి భావితరాల వాళ్ళు ఖచ్చితంగా ఋణపడి ఉంటారని నా నమ్మకం.

ఈ సూక్తులలో అధిక భాగం ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువదించబడ్డాయి. ఇంగ్లీషు నుండి తెలుగు భాషలోకి అనువదించటం అంత సులభమైన పని కాదు. ఒక భాష నుండి మరొక భాషలోకి అనువదించేటప్పుడు మాతృక యొక్క అందం, భావపరంపర వచ్చేటట్లు చేయటం చాలా కష్టమైన పని. రచయితగా ఈ కష్టాలు నాకూ అనుభవమే.

లోకంలో చాలామంది హక్కుల కోసం పోరాడుతుంటారు వారికి బాధ్యతలు మాత్రం గుర్తుకురావు. “హక్కులలో బాధ్యతలు ఇమిడి ఉన్నాయి” అని మనం రాజనీతి

శాస్త్రంలో నేర్చుకున్నా, ఆచరణకు వచ్చేసరికి మరో విధంగా ఆలోచిస్తారు ఎక్కువ మంది. పేజీ 377లో బాధ్యతల మీద వెలిబుచ్చిన వివిధ రకాల అనుభవాలను మనం సదా గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు "బాధ్యత దైవ హక్కు". అది వెలుగుకు మార్గ దర్శి. తప్పు చేసిన వారిని శిక్షిస్తూ, “సరిదిద్దడానికి ఉపయోగపడే సాధనం" అంటారు ప్రముఖ ఆంగ్లకవి వర్డ్స్‌వర్త్. అలాగే 252వ పేజీలో 'దేశభక్తి' అనే అంశంపై ముద్రితమైన సూక్తులు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఉదాహరణకు “కష్టాలు వచ్చినప్పుడు మాత్రమే దేశాన్ని, జాతిని గుర్తుచేసుకోవడం ఉత్తమ దేశభక్తుని లక్షణం కాదు” అంటారు దీనదయాళ్ ఉపాధ్యాయ. 142వ పేజీలో కృషి, పట్టుదల అనే అంశం పై ముద్రితమైన వివిధ వ్యక్తుల అభిప్రాయాలు చాలా విలువైనవి. ఉదాహరణకు “ఫలితం కాదు, కృషి సంతృప్తినిస్తుంది. పరిపూర్ణమైన కృషియే పరిపూర్ణమైన విజయం” అన్నారు గాంధీజీ.

మతకలహాలు మధ్యయుగంలో మానవాళిని కలవర పెట్టాయి. ప్రస్తుతం కూడా 'మతం' మానవాళి మధ్య చిచ్చు పెట్టే మారణాయుధంగా మారింది. 'మతం' అనే అంశంపై 407 నుండి 412వ పేజీ వరకు ముద్రితమైన పలువురి అభిప్రాయాలు అమూల్యమైనవి. ఉదాహరణకు “మతం కేవలం ఒక ఆరాధనా విధానానికి పరిమితమైనది కాదు. ప్రేమ, సేవలతో కూడిన జీవనమే నిజమైన మతం” అన్నారు గురుతేజ బహదూర్. 'ఆరోగ్యం' అనే అంశం మీద విలువైన అనేక అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఉదాహరణకు "ఆరోగ్యాన్ని మించిన మిత్రుడు, అనారోగ్యాన్ని మించిన శత్రువు లేరు” అన్నది పంచతంత్ర. ఈ విధంగా చెప్పుకుంటూపోతే అనేకానేక అంశాలతో మన మనస్సుని బంధిస్తుంది ఈ 'సూక్తి ప్రపంచం'. శ్రద్ధలేనిదే ఏ కార్యాన్ని సాధించలేము. ప్రపంచంలో ఏమీ తెలుసుకోలేము. శ్రద్ధ అనేది మన పురోభివృద్ధికి పనికివచ్చే మన దగ్గర ఉన్న పెద్ద ఆయుధం. ఈ ఆయుధానికి పదును పెట్టి ఈ పుస్తకంలోని అనేకానేక అంశాలను పాఠకులు తమ వశం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

- గాలి సుబ్బారావు

అంతఃకరణ

అంతఃకరణ! అంతఃకరణ! మానవుని అత్యంత విశ్వసనీయ మిత్రుడు. -క్రాబె
స్పష్టమైన అంతఃకరణ అంత మెత్తని దిండు మరెక్కడా కన్పించదు. -ఫ్రెంచి సూక్తి
దైవం ప్రతి మనిషిలో అమర్చే గొప్ప సంకేత దీపం అంతఃకరణ. -బ్రౌనింగ్
అంతఃకరణ వాక్కు అతి మృదువుగ వుండడంతో దానిని ఉక్కిరి బిక్కిరి చేయడం సులభమే కానీ, అది స్పష్టంగ ఉండడం దానిని విస్మరించడం అసాధ్యం. -మెడమ్ డిస్టాల్
అంతఃకరణం వెయ్యి మంది సాక్షుల పెట్టు.

అందం

అందం నడవడికలో ఉంటుంది కాని, ఆడంబరాలలో కాదు -గాంధీజీ
అందం పిలిస్తే, కీర్తి దారి చూపుతుంది. -నథానియల్ లీ
అందం లోతు చర్మం వరకే. ఆంగ్ల సామెత
అందం ఆధారంగా పెంచుకున్న ప్రేమ అందంతో పాటే అంతరించి పోతుంది. -జాన్ డాన్
అందం అత్యున్నతమైనది. ప్రకృతి రహస్యానికి అది సంకేతం. -రాబర్ట్ బ్రిడ్జెస్
అందం భగవంతుని దస్తూరి. -ఎమర్సన్
అందం కంటిని ఆకట్టుకుంటుంది. సౌశీల్యం హృదయాన్ని దోచుకుంటుంది. -రామకృష్ణ పరమహంస
అందం ఆనందాన్ని ఇస్తుంది. అనురాగం అమృతాన్ని కురిపిస్తుంది.మంచి మనసు నిన్ను మనుషుల్లో మహాత్ముణ్ణి చేస్తుంది. -మాస్టో
ఆకర్షణ శక్తి వుంటే అతనికి మరేమి అవసరం లేదు. అదే లేనప్పుడు ఇతరాలు ఏమి ఉన్నా ప్రయోజనం లేదు. -జేమ్స్ మాథ్యూ బరి
అందం చూచే వాని కళ్ళలో ఉంటుంది. -మార్గరెట్ ఉల్ఫ్
బలప్రయోగం చేయని రాజు వంటిది అందం. -చల్లా రాధాకృష్ణశర్మ
ఆలోచించే మనసు పైన అందం ఆధారపడి ఉంటుంది. -డేవిడ్ హ్యూమ్
అందమే అధికారం. నవ్వు దాని ఆయుధం. ప్రపంచంలో అతి సుందరమైనవన్నీ అత్యంత నిష్ప్రయోజనమైనడానికి ఉదాహరణ నెమళ్ళు, లిల్లీ పూలు. - జాన్ రస్కిన్
అందమైన ముఖం రికమండేషన్ లెటర్ లాంటిది. -జోసఫ్ ఎడిసన్
అందమైన దుస్తులు అన్ని తలుపుల్ని తెరుస్తాయి – థామస్ పుల్లర్

ప్రతి వస్తువులోనూ ప్రత్యేక సౌందర్యం ఉంటుంది. అయితే అందరూ దానిని చూడలేరు. -కన్ఫూషియస్

ఒక చిత్రం వ్యక్త పరచలేనిదే నిజమైన అందం. -ఫ్రాన్సిస్ బేకన్

బాగా అందంగా కనిపించటానికి మనుషులు ప్రయత్నించకూడదు. నిర్లక్ష్య సౌందర్యం ఉత్తమమైంది - వోవిడ్

అందము, అందవిహీనము రెండూ కూడా వయసుతో పాటు వచ్చిన ముడతల మాటున కనపడకుండా పోతాయి. ఒకటి పోతుంది, రెండోది దాచి పెట్టబడుతుంది. - పెటిట్ సిన్

అందమైన వస్తువు నిరంతరం ఆనందం చిందిస్తుంది. దాని మనోహరత్వం దినదినాభివృద్ధి చెందుతుంది. అది ఎన్నటికీ అభావంగా మారదు. - జాన్ కీట్స్

అందమైనవేవీ సమృద్ధిగా లభించవు. -ఎమర్సన్

ప్రతి అందమూ తాత్కాలికమే - క్షణ కాలం కనపడి కనుమరుగయ్యేదే. -లూయిస్ సెర్నుడా

నలుపు తెలుపులలోన లేదు అందం, తలపు తీరులోనే ఉంది అందం. -చల్లా రాధాకృష్ణశర్మ

సౌందర్యం స్పష్టంగా కనిపిస్తే ఆనందించాలి, దాక్కుని ఉంటే దాని ముసుగు తీయాలి, శిధిలమై ఉంటే పునరుద్ధరించాలి. అసలు సౌందర్యమే లేకపోతే మనం దానిని సృష్టించాలి. -ఆర్.యం.బ్రౌన్

అందానికి కొలబద్ద దృష్టి -ఉమాపతి పద్మనాభశర్మ

అన్ని వస్తువులు శబ్దత: గొప్పగా, మనోహరంగా, ప్రేమ పూర్వకంగా ఉంటాయి. -జాన్ రస్కిన్

అందమైన బాహ్యరూపం ప్రళయానికి ఒకప్పుడు హేతువవుతుంది. అందమైన అంతరంగం ప్రణయానికి సేతువవుతుంది ఎప్పుడూ. చల్లా రాధాకృష్ణశర్మ

తల నెరిస్తే యువతులు మన్మధుడినైనా అసహ్యించుకుంటారు. -మహాభారతం

మంచిగా ఉండటం కన్నా, అందంగా ఉండటం మంచిది. అనాకారిగా ఉండేకన్నా, మంచిగా ఉండటం మంచిది. -ఆస్కార్ వైల్డ్

వయస్సు, ప్రమాదాలు శారీరక సౌందర్యాన్ని హరిస్తాయి కాని, ఆత్మసౌందర్యాన్ని అవేమీ చేయలేవు. -బార్బడోస్ అడ్వకేట్

అందరూ అంధులైతే రంభలు కాని రమణులుంటారా? - కట్టమంచి రామలింగారెడ్డి

ఉపన్యాసకునితో పనిలేకుండానే మనుషులను ఆకర్షించేది అందం. – షేక్స్పియర్

స్త్రీ అందంలో ఎంతో విజ్ఞత ఉన్నది. - డాంటే గాబ్రియెల్ రోసెట్టి

కాంత యొక్క కుంతలాలు లాగినంత బలంగా పది జతల ఎడ్లు కూడా లాగలేవు.-లాంగ్ ఫెలో

ఏ అందమూ మానసిక అందంతో సరితూగదు. -జోషువకుక్
అఖిల ప్రపంచంలో అసలైన అందం మనిషి హృదయంలో పరిమళించే పవిత్రతలోనే ఉంటుంది. - గాంధీజీ
శరీరం తగ్గే కొద్దీ సౌందర్యం పెరుగుతుంది. - షేక్ స్పియర్
అందమైన యువతులు ఎంతోమంది వున్నా, కాలం అతి తక్కువగా వుండడమే జీవితానికి ఒక పెద్ద సమస్య అయింది. -జాన్ బరిమోర్
అందంగ ఉండేవన్నీ మంచివే. మంచిగా ఉండేవి త్వరలో అందంగ అవుతాయి. -సాఫో
అందం పాలన అతి తక్కువ కాలమే. -సోక్రటీస్

అజ్ఞానం

అజ్ఞానం అనేది విజ్ఞానం వైపుకు పయనించే అవకాశం ఉంది కానీ, మూఢత్వం మాత్రం పతనం వైపుకే దారి తీస్తుంది. -రవీంద్రనాద్ టాగూర్
మేఘాలు తొలగిపోగానే సూర్యుణ్ణి ఏ విధంగా చూడగలమో, అజ్ఞానపు పొరలు తొలగిస్తే ఆత్మానందాన్ని అదేవిధంగా అనుభవించగలము.-బ్రహ్మశ్రీ సుభాష్ ప్రతి
ఒకే కుక్కచేత రెండు పర్యాయాలు కరిపించుకున్నవాడు ఆ పనికే పనికివస్తాడు కాని, మరే పనికీ పనికిరాడు. -జోసఫ్ బిల్లింగ్స్
విజ్ఞానంతో అపరాధిగా జీవించటం కంటే అజ్ఞానంతో నిరపరాధిగా జీవించటమే శ్రేయస్కరం. -కొల్లిపర పాండురంగారావు
అజ్ఞానం అమాయకత్వం కాదు, అదొక పాపం. -రాబర్ట్ బ్రౌనింగ్
మనకు ఉన్నదానితో సంతృప్తి పడటం ఉత్తమమే కానీ, మనకున్న జ్ఞానం చాలనుకోవడం అజ్ఞానం.- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
అజ్ఞానమిచ్చిన ధైర్యాన్ని విజ్ఞానమివ్వదు. -పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి
అతని అజ్ఞానమే అతని శత్రువు, హాస్యమే అతని ఆయుధం. -ఆంథోని హోప్
తెలివైన వాళ్ళతోను, తెలివిలేని వాళ్ళతోను ప్రమాదం లేదు. ప్రమాదమంతా సగం తెలిసీ తెలియని వాళ్లతోనే. -గోథే
అజ్ఞానం పాలించేచోట వివేకంతో ప్రవర్తించడం ప్రమాదకరం. - గ్రే
అజ్ఞానం ఎప్పుడూ మార్పుకు భయపడుతుంది. -నెహ్రూ
తెలివితక్కువ వాళ్ళే అశక్తులమని, అపరిశుద్ధులమని ఆక్రందనలు చేస్తారు. -స్వామి వివేకానంద
అజ్ఞానం కన్నా నిర్లక్ష్యం ఎక్కువ కీడు చేస్తుంది. -ఫ్రాంక్లిన్

అజ్ఞానులు స్త్రీ పురుషుల మధ్య తేడా చూస్తారు. ఉత్తములు ఇద్దరినీ సమానంగా గౌరవిస్తారు. -కాళిదాసు

మనిషి అజ్ఞానం మూడు దశలలో ఉంటుంది. అమాయక అజ్ఞానం, అజ్ఞానం లేదన్న భ్రమ, బహుశా తెలియదు అని తెలుసుకోవడం. -టి.లీరి.

అజ్ఞానానికి రాబందు రెక్కలు, గుడ్లగూబ కళ్ళు ఉంటాయి.- జార్జి హెర్బర్ట్

అయస్కాంతపు ముల్లును బలవంతంగా మార్చి, ఉత్తర దిక్కు మారిందనుకోవడం అవివేకం. బలప్రయోగంతో అభిప్రాయాలు మారతాయనుకోవడం మూర్ఖత్వం. - డి.సి.ఫిషర్

అల్పజ్ఞానం అనర్ధదాయకం అనుకుంటే, ఈ అనర్ధాల నుంచి బయట పడేటంత అనల్పజ్ఞాని ఈ ప్రపంచంలో ఎవరున్నారు? -టి.హెచ్.హక్స్ లీ

కొందరు పుట్టుకతోనే బుద్ధిహీనులు కాగా, కొందరు బుద్ధిహీనతను సంపాదించుకుంటారు. మరి కొందరికి బుద్ధిహీనత అంటగట్ట బడుతుంది. -జోసెఫ్ హెలర్

తెలివైన వారికి సేవలందించడానికే దేవుడు అజ్ఞానులను సృష్టించాడు. -జె.పొలొవో.వోజోడె

నీ అజ్ఞానం వలన మన సంభాషణ దెబ్బ తింటుంది. వీలైనప్పుడు పద్య కవిత్వం చదవమని నా సలహా. -ఆంథోని హోప్

చీకటిని కాంతి మింగినట్లే, అజ్ఞానాన్ని జ్ఞానం మింగుతుంది. -బైబిల్

తాను కక్కిన దాని వద్దకు కుక్క తానే వచ్చినట్లుగా, అజ్ఞాని తాను చేసిన తప్పు వద్దకు మరలా తానే వస్తాడు. – బైబిల్ బిల్

నా అజ్ఞానం తప్ప ఇతరులకు ఇవ్వడానికి నా వద్ద ఏమీ లేదు. -జాక్ కిరోయిక్

ప్రతి ఒక్కరూ అజ్ఞానే! కాకపోతే వేర్వేరు విషయాల్లో. -విల్ రోగర్స్

ప్రజలు అజ్ఞానంలో ఉంటూ తామే జ్ఞానులం అనుకోవడం అది ఒక అంధుడు మరొక అంధునికి దారి చూపినట్లుంటుంది. -కఠోపనిషత్

తనను గూర్చి తనకే తెలియనివాడు నిజమైన అజ్ఞాని. -సోక్రటీస్

మన అజ్ఞానం పెరిగే కొద్దీ భయం కూడా పెరుగుతుంది. -లివి

ఇల్లు అమ్ముకోదలచుకున్నవాడు ఒక ఇటుకను తీసుకుపోయి తన ఇంటిని గూర్చి చెప్పాడట. - జొనాథన్ స్విఫ్ట్

తమ అజ్ఞానాన్ని గూర్చి తెలియకపోవడమే అజ్ఞానుల అదృష్టం.-బ్రాన్సన్ ఆల్కాట్

భయం, అజ్ఞానం మనిషికి రెండు మహా శత్రువులు - అవి ఒకదానినొకటి సృష్టిస్తాయి. -విల్ రోగర్స్

'సోదర మానవులు', అంటే సోదరులు మాత్రమే మానవులు అనుకునే దశలోనే మనమింకా ఉన్నాం.-రాచకొండ విశ్వనాధశాస్త్రి

అజ్ఞానపు సంతతే అపోహలు. -డబ్ల్యుహాజ్లిట్
సున్నాల మధ్య హీరో కావాలనుకునేవాడు జీరోగా మిగులుతాడు. -ఫ్రాన్సిస్ బేకన్
అర్థంలేని నిలకడ కలిగి ఉండటం అజ్ఞానుల లక్షణం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
వెర్రివాడు అజ్ఞాని తాను చేసే పిచ్చి పనులను అలానే కొనసాగిస్తుంటే, క్రమంగా అతనే మేధావి అవుతాడు. – విలియం బ్లేక్
విశ్వంలో శక్తులన్నీ మన అధీనాలు. నీ చేతులతో నీ కళ్ళు మూసుకొని చీకటి అని వాపోతున్నావు. -స్వామి వివేకానంద
ఒక వర్గం చెప్పేది మాత్రమే వినేవాళ్ళకు తెలిసేది సగం మాత్రమే. - ఎఛిలస్
చేతిలో చేపను నూతిలో త్రోసి గాలం వేసే బేల వుంటాడా? -కొసరాజు
పులులు లేని చోట అడవి పిల్లులే పులులుగా చలామణి అవుతాయి. -కొరియన్ సామెత
అవిద్యను ఉపాసించేవారు గాడాంధకారంలో ప్రవేశిస్తారు. - ఈశావాసోపనిషత్తు
చీకటి అంటే భయం అయినప్పుడు కళ్ళు మూసుకోవడంలో అర్థంలేదు. -బార్బడోస్ అడ్వకేట్
కొందరు వ్యక్తులు జీవిత కాలంలో నేర్చుకున్నది ఏమీ ఉండదు, మరచిపోయినది అంతకన్నా ఉండదు.-టాలిరండ్
పక్షులు పంటనంతా తినేసిన తర్వాత తీగవేసి ప్రయోజనం ఏమిటి? -కబీరు
అజ్ఞానమనేది మసక రాత్రి వంటిది. రాత్రిలో తారకలు, చంద్రుడు కూడా ఉందరు. -కన్ఫ్యూషియస్
సూర్యుని దగ్గర కొవ్వొత్తి వెలిగించవలసిన పనిలేదు. -ఎ.సిడ్నీ
అజ్ఞానం నుండి మనకు సౌఖ్యాలు దొర్లుతాయి. విజ్ఞులే నిజంగా దురదృష్టవంతులు. -మాథ్యూ ప్రియర్
ఈ గొలుసులను తెగ గొట్టడానికి వీలు లేకుండా జాగ్రత్తగా తయారుచేశాను. పూర్తి అయ్యాక చూస్తే అవి నన్నే బంధించి వున్నాయి. -రవీంద్రనాద్ టాగూర్
తన అజ్ఞానాన్ని గురించి అజ్ఞానంగా వుండడమే అజ్ఞాని యొక్క జబ్బు. -ఎ.బి.ఆల్ కోట్
సంపద సహచర్యంలో చూచినప్పుడే అజ్ఞానం అవమానకరంగా కన్పిస్తుంది. -షోపెన్‌హోర్
మన తెలివితక్కువ పనులు మనకు మనమే శత్రువులం అయ్యేలా చేస్తాయి. -లియో క్రిష్టి

అతి

తప్పంతా తినడం, త్రాగడంలో కాదు, 'అతి' లోనే ఉంది. -జాన్ సెల్డన్
ఎంత మాత్రమూ తెలుసుకోనవసరంలేని అంశాలన్నింటిని గురించి అతిగా అధ్యయనం చేశాను. -సర్ నోయల్ కావర్డ్

అతి నమ్రత, దాతృత్వాలను తమ తమ పరిధులలో వుంచనప్పుడు అవి వాటి యజమానిని నాశనం చేస్తాయి. -టాసిటస్
అతిగా ఉండటం మూలంగా అమితంగా ఉన్నవారమవుతాము. సమృద్ధియే మనల్ని పెద్దలుగా మారుస్తుంది. - డ్రేటన్
మితి తప్పి అతిగా తినే వారికి పొట్ట పెరగడం, జీవితం తరగడం తథ్యం. - డా||ఎన్.ఎస్.దాస్
అతిలో కూడా మితం ఉన్నది. -బెంజమిన్ డిజ్రాయలీ
అతి దానం వల్ల కర్ణుడు, అతి ద్వేషం వల్ల దుర్యోధనుడు, అతి కాముకత్వం వల్ల రావణుడు నశించిపోయారు. -సుభాషిత రత్నావళి
ఏదీ అతిగా ఉండకూడదన్నదే జీవిత ప్రధాన సూత్రంగా భావిస్తాను. –టెరెన్స్
అతిగా ఆలోచించేవాడు అతి తక్కువగా పనులు చేస్తాడు.- షిల్లర్
చిన్న మంటను క్షణాలలో ఆర్పివేయవచ్చు. అది దావానలమైతే నదులుకూడా దాని దాహాన్ని తీర్చలేవు. - షేక్ స్పియర్

అతి తెలివి

అతను వేలాది రచయితల పుస్తకాలు చదివి, అందులోని సూక్తులను తన ఖాళీ మనసు నిండా నింపుకొని అరిస్టాటిల్ సూత్రాలు లేనిదే హేతువు గుడ్డిదని, లోకజ్ఞానం అవివేకి అని ఆలోచించసాగాడు! –బాయ్‌లు
అతితెలివి, అమాయకత్వం మధ్య హేతువు నలిగి పోతుంది. -ఎడ్మండ్ బర్క్
అతితెలివి అసంతృప్తికి, అచేతనత్వం నేరానికి దారి తీస్తాయి. -టాలిరండ్
అవసరమైనంత కంటే తెలివిగా ప్రవర్తించడం తెలివైనది కాదు. -క్వినాల్ట్
తెలివితేటలు అవసరమే, చావు తెలివితేటలు సమాజ శ్రేయస్సుకు చేటు. -ఎ.బి.కె.ప్రసాద్
ముందు నిజాలను సేకరించి, తర్వాత వాటిని ఇష్టానుసారం వక్రీకరించు.-మార్క్ ట్వైన్

అతిథి

వేళకు ఆకలిగొని వచ్చిన ఏ ప్రాణి అయినా సరే - పక్షి అయినా, పురుగు అయినా – అతిథే షిర్డీ సాయిబాబా
అతిథి పరాన్నభోజీ, పరచేల ధారీ. -పుచ్చా పూర్ణానందం
అతిథులు వేరైనా బుద్ధులొకటే. ఎదుటివారి సొమ్ములెల్ల వారికి తీపి అనేదే మూలసూత్రం. - పుచ్చా పూర్ణానందం

మానవజాతిని రెండు వర్గాలుగా విభజింపవచ్చు: గృహస్తులు, అతిథులు. -సర్ మాక్స్ బీర్బమ్

అతిథిని రెండు రోజులు గౌరవంగా, అతిథిగా చూడు. మూడవరోజున అతనికి ఏదైనా పని అప్పచెప్పు. -స్వాహిలీ సామెత

రెండిళ్ళ చుట్టం ఆకలితో చస్తాడు. -ఒరియా సామెత

మొదటి రోజున అతిథి ; రెండవ రోజున అదొక బరువు ; మూడవ రోజున అదొక క్రిమిసంహారిణిగా మారుతుంది. -లబౌలయే

ఇతరుల ఇంట్లో ఒక వారం గడిపిన వ్యక్తి తనకు తానే ఏడు రోజులు బానిస అవుతాడు.- శామ్యూల్ జాన్సన్

చేపలు, అతిథులు మూడు రోజులకు మించి ఉంటే కంపు కొడుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

అతిథి వచ్చేటప్పుడు ఆహ్వానం పలుకు, వీడ్కోలు చెప్పడానికి తొందరపడు. - పోప్

అత్యాశ

అత్యాశ సారాంశం కల యొక్క నీడ వంటిది. - షేక్ స్పియర్

అత్యాశ అధిక శ్రమను పురికొల్పుతుంది. -డేవిడ్ హ్యూమ్

పేదవానికి అత్యాశ దుర్గుణం కాగా, రాకుమారుడికి అది సుగుణం అవుతుంది. -మాసింజర్

అత్యాశ అంతమైనప్పుడు శాంతి ప్రారంభమవుతుంది. – ఎడ్వర్డ్యంగ్

బానిసకు యజమాని ఒక్కడే. అత్యాశాపరునికి యజమానులు అనేకులు. తన ఉన్నతికి సాయపడతారనుకున్న వారంతా అతనికి యజమానులే. -లా బ్రూయెరీ

పేరాశ, కపటం హింసకు సంతానం, తల్లిదండ్రులు కూడా. -గాంధీజీ

ఇతరులను బాధించటానికి, మోసగించటానికి ఉపయోగపడేది తప్ప, ఏ అత్యాశ. అయినా చట్టబద్ధమైనదే. -జోసఫ్ కన్రాడ్

అత్యాశ అంతమైనప్పుడు ఆనందం ప్రారంభమవుతుంది. -హంగరీ సూక్తి

అదృష్టం

కూర్చున్నవాడి అదృష్టం కూలబడే ఉంటుంది. నిలుచున్న వాడి అదృష్టం లేచి నిలుచుంటుంది. కనుక నడు....ముందుకు నడు.-ఉపనిషద్వాక్యం

నాకు అదృష్టంలో అత్యధిక విశ్వాసం ఉంది. ఎంత ఎక్కువగా కృషి చేస్తే దానిని అంత అధిక మొత్తంలో పొందగలనని తెలుసుకున్నాను. -స్టీఫెన్ లీకాక్

మార్పు చెందటం అన్నది అదృష్టం యొక్క ఏకైక నిజం -విల్సన్ మిజనర్

అదృష్టం వరించినంత కాలం మన చురుకుదనమే దానికి కారణం అని చెబుతాము. దురదృష్టం వెంటాడినప్పుడు ఆ భారాన్ని దేవుని పైన వేస్తాము. -జోష్ బిల్లింగ్స్

అదృష్టం అంటే మరింత పట్టుదల, మరింత కృషి, మరింత పని మాత్రమే. –ది ఫ్రెటర్నల్ మానిటర్

ఒక పౌను ధైర్యం ఒక టన్ను అదృష్టంతో సమానం. -జేమ్స్ ఏ గార్ఫీల్డ్

ప్రాజ్ఞుని పక్షమే అదృష్టం పోరాడుతుంది. -యురిపిడస్

మంచివిగాని, చెడువిగాని, మన లక్ష్యాలన్నీ నిలకడ లేనివి, అయోమయమైనవే. మనమందరం అదృష్ట దేవత దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన వాళ్లమే.-రోష్ ఫోకాల్డ్

సంతకం చెయ్యడానికి ఇష్టపడని దేవుని మారు పేరు అదృష్టం. -అనటోల్ ఫ్రాన్స్

అదృష్టం, ప్రేమ ధైర్యవంతులకు చేరువవుతాయి. -వోవిడ్

తాను కరుణించని వారి పట్ల కూడా అదృష్టం అంత గుడ్డిగా ఉండదు. - రోష్ ఫోకాల్డ్

విచక్షణాజ్ఞానం గల వాళ్లకే అదృష్టం సాయం చేస్తుంది. -యురిపిడస్

మానవ జీవితం హేతువుతో గాక, అదృష్టంతో పాలింపబడుతుంది. -హ్యూమ్

అదృష్టం మోసగించని వారిని దురదృష్టం అణచివెయ్యదు. -బెన్ జాన్సన్

వివేకం చేత పాలింపబడే అదృష్టం స్వతస్సిద్ధంగా అరుదైనది కనుక సంఘటనలన్నింటికీ దానిని యజమానురాలిని చేయడం మూర్ఖత్వం అవుతుంది. -డ్రైడెన్

మానవ జీవితాన్ని పాలించేది అదృష్టమే కాని విజ్ఞానం కాదు. -సిసిరో

అదృష్టంకన్నా దురదృష్టాన్ని సమర్థించడానికి గొప్ప సుగుణాలు కావాలి.. -రోష్ ఫోకాల్డ్

కలలోనైనా ఊహించని రీతిలో హఠాత్తుగా అదృష్టదేవత అందలం ఎక్కిస్తే ఆ స్థానంలో స్థిరంగా, యోగ్యమైన రీతిలో నిలబడడం అసాధ్యం. -రోష్ ఫోకాల్డ్

అదృష్టదేవత చంచల మనస్కురాలు. ఎప్పుడూ గుడ్డిగా ఉంటూ, అప్పుడప్పుడు మత్తులో ఉంటుంది. -డబ్ల్యు .ఎం.ప్రామెడ్

అదృష్టవంతుణ్ణి సముద్రంలో పారవేస్తే నోట చేపను కరుచుకొని పైకి వస్తాడు. -అరబ్బీ సామెత

అదృష్టం ఏ మనిషినీ మేధావిని చెయ్యలేదు. -సెనెకా

అదృష్టం పై ఎప్పుడూ ఆధారపడవద్దు.-సోక్రటీస్

అదృష్టం కలిసి రావాలంటే సాహసం బాటగా, అవకాశం నీడగా ఉండాలి. - హెన్రీ

అదృష్టం మనుషుల్ని మార్చదు, వారి ముసుగుల్ని తొలగిస్తుంది. -రికొబాని

అదృష్టంలో నాకు నమ్మకం లేదు. పనిలోనే నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. -నెహ్రూ

అదృష్టాన్ని మీరు నమ్ముకుంటే అదృష్టవంతులలో మీరు వెనుకబడతారు.-స్వామి వివేకానంద
దుర్బలుడు అదృష్టాన్ని నమ్ముకుంటే. తెలివైనవాడు చేతలతో అదృష్టాన్ని తన దగ్గరకు రప్పించుకుంటాడు. -ఎమర్సన్
ఒక అవకాశాన్ని స్వీకరించడానికి సకాలంలో, సరియైన స్థలంలో ఉండడమే అదృష్టం. -ఫీల్డ్ మార్షల్ వైకాంట్ స్లిమ్
ధైర్యవంతునికే అదృష్టం అండగా నిలుస్తుంది. -టెరెన్స్
తన అదృష్టానికి శిల్పి తానే. -రిచర్డ్ స్టీలే
అల్పబుద్ధులు అదృష్టాన్ని విశ్వసిస్తే, విజ్ఞులు, బలవంతులు కార్యకారణ సంబంధాలను విశ్వసిస్తారు. -ఎమర్సన్
శ్రద్ధాతత్పరత మంచి అదృష్టానికి మాతృమూర్తి. - బెంజమిన్ ఫ్రాంక్లిన్
అదృష్టం, సాహసం అక్క చెల్లెళ్ళు. అడుగు కలిసి నడిచిన అద్భుతమేయగు. -యార్లగడ్డ రంగనాయకులు
పేకాటలో మంచి కార్డులను పట్టుకోవడంలో లేదు అదృష్టం. ఆట నుంచి ఎప్పుడు లేచి ఇంటికి పోవాలో తెలిసినవాడే అదృష్టవంతుడు. –జాన్‌గే
తాకి వెళ్ళిపోయే కెరటం ఎప్పుడూ తనతో ఉండాలనుకోవటం ఎంత తప్పో, అదృష్టం ఎప్పుడూ మన వెంట ఉంటుందనుకోవడమూ అంతే తప్పు. -లీవిల్
తలరాతలో వుంటే శ్మశానం లోనైనా ధనం లభిస్తుంది. కాబట్టి ధైర్యంగా వుండు. ధనవంతుల వద్ద దీనంగా యాచన చేయకు. - భర్తృహరి
అదృష్టం అమాయకులనే వరిస్తుంది. -బెన్ జాన్సన్
అదృష్ట నిర్మాతలం మనమే. -సాలస్ట్
అదృష్టాన్ని వెతుక్కుంటూ కూర్చునేకన్నా, అదృష్టం నీ వెంట వచ్చేలా కృషి చెయ్యి.-మోసిన్
మన అదృష్టం మన నొసటన లేదు. మన చేతిలో వుంది. -నెహ్రూ
మనకు లభించిన ఏ అదృష్టమైనా, అవకాశమైనా అన్ని విధాలా ఆనందమైనది కాదు. -హొరేస్
తెలివితేటలు, ముందుచూపు ఉంటే అదృష్టానికి దైవత్వాన్ని అంటగట్టి, దానినొక దేవతగా మార్చి, స్వర్గంలో సింహాసనం వేయవచ్చు. –జువెబ్‌స్టర్
నీకెవరూ శత్రువులు లేరా? అయితే అదృష్ట దేవత నిన్ను మరచిపోయినట్లే. -థామస్ ఫుల్లర్

అదృష్టం పట్టినప్పుడు దానిని సద్వినియోగం చేసుకోడానికి ఎంతో ధైర్యం, జాగ్రత్త కావాలి. అలాగే, అనుకోని అదృష్టం వరించినప్పుడు దానిని కాపాడుకోవడానికి మరింత బలం, శక్తి కావాలి. - రోల్స్ చైల్డ్

తెలివిగలవాడిగా ఉండడం కన్నా, అదృష్టవంతుడిగా ఉండడమే మంచిది. -జాన్ వెబ్‌స్టర్

తమకు విచారాన్ని కాక, సంతోషాన్నిచ్చే పిల్లలున్న తల్లిదండ్రులు అదృష్టవంతులు. –యురిపిడస్

మానవుడు ఒకటి తలిస్తే, దైవం మరొకటి తలుస్తుంది. -థామస్ కెంపిస్

సంసిద్ధంగా ఉన్న మనస్సునే అదృష్టం వరిస్తుంది. గురు-లూయీ పాశ్చర్

అద్వైతం

అద్వైతాన్ని తాత్కాలికంగా మరచి, ద్వైతివిగా మారడానికి ప్రయత్నించు. మరల నీ యిచ్చవచ్చినప్పుడు దాన్ని పాటింపగలిగి వుండు.- స్వామి వివేకానంద

అంతా ఒక్కటే. రెండు అనేది లేదని మనసుకు నిశ్చయం కల్గితే రాగం లేదు,ద్వేషం లేదు. ఒక్కటి అనేది సత్యం, రెండు అనేది మాయ. -కంచికామకోటి జగద్గురువులు

అన్నిటిలోను ఒక్కటే చూడటం అద్వైతం. -మాతృశ్రీ అనసూయాదేవి

ప్రపంచంలోని ప్రతి పదార్థంలోను, ప్రతి దేశంలోను భగవత్కళ నిండి వున్నదనే యెరుకే అద్వైతం.-సత్య సాయిబాబా

అధముడు

నీచుడు తాను సురక్షితంగా ఉన్నప్పుడే బెదరింపులకు పాల్పడతాడు. -గోథే

దుష్టుల చేతికి నీతి శాస్త్రం అనే ఆయుధం చిక్కిందంటే, ఇక వారు పిశాచాలయినట్లే. -గాంధీజీ

ఖాళీ కుండ అనవసర ధ్వనులు చేస్తుంది. - షేక్ స్పియర్

ధూర్తుడు ఎన్నటికీ సుఖపడలేడు. అతని కుట్రలే అతన్ని బంధిస్తాయి. -బార్బడోస్ అడ్వకేట్

తనకన్నా బుద్ధిహీనుడిని దెబ్బ తీయాలనుకోవడం నీచత్వం.-నెహ్రూ

దుర్జనులపట్ల ఏమరుపాటు ఎప్పుడూ తగదు. -మహాభారతం

ఎవ్వరూ వెంబడించక పోయినప్పటికీ దుష్టుడు పరుగెడతాడు. -బైబిల్

ప్రకృతిని, కళని ఆరాధించని వాడు,అమ్మని ప్రేమించని వాడు ఈ ప్రపంచంలో అందరికన్నా అధముడు. –బోర్టిన్

నీచుడి హోదా పెరిగితే నిక్కు ఎక్కువ కావటం నిజం. బంటు మంత్రి అయితే వక్రించదే అతని నడక! -రహీమ్
గొర్రెకు ముందు నుండి, గుర్రానికి వెనుక నుండి, దుష్టునికి ఏ వైపు నుండీ నడువ వద్దు.- యూదుల సామెత
వంద సంవత్సరాలలో వందమంది తాత్వికులు నిర్మించిన దానిని ఒక గాడిద ఒకగంటలో తన్ని వేయగలదు. -జాన్సన్
ఉపకారం పొంది, తిరిగి ప్రత్యుపకారం చేయటానికి నిరాకరించే వాడు పురుషాధముడు - రామాయణము
దుర్జనుడు విద్యలో శోభించినా, వాడి దుష్టత్వం వల్ల వాడిని త్యజించాలి. భర్తృహరి.
చెప్పు తినే కుక్కకు చెఱకు తీపి తెలుస్తుందా? -వేమన
కొన్ని సందర్భాలలో భూతాలు కూడా పెద్ద మనుషులే. - షెల్లీ
తన చేతలను బట్టే వ్యక్తి ఉన్నతుడు లేదా, అధముడు అవుతాడు. -చిన్మయానంద
హీనుడిలాగా మహోన్నతుడు ప్రవర్తించడు కదా! -వేమన
దుష్టులకు మంచి చేయడం సముద్రంలో మంచి నీరు పోయడం లాంటిదే. -సెర్వాంటెస్
నేను నీచుడను, బలహీనుడను, పాపిని అని అనుకుంటూ ఉండటమే మహాపాపం – కొల్లిపర పాండురంగారావు

అధికారం

అధ్యక్షునిగా ఉండే కన్నా నిక్కచ్చిగా ఉండటమే నాకు ఇష్టం. - హెన్రీ క్లే
మధువు మైకం తెచ్చు వధువు లాహిరి నిచ్చు మధువు వధువులకన్నా పదవి కైపే హెచ్చు. - కొల్లిపర పాండురంగారావు
బధిరాంధులను చేస్తుంది. అది దేన్నీ విననివ్వదు, చూడనివ్వదు. – వేదం
అధికారంలో వున్న మిత్రుడు అక్కరకు రాడు. - హెన్రీ ఆడమ్స్
స్వార్థానికి పరిమితులుంటాయి కాని, అధికారానికి అవధులుండవు. –హాన్స్‌జె.మార్గెంథో
అధికారం అనే పదానికి అసలు అర్థం బాధ్యత. -జాన్ పాస్టర్
ఇతరుల మనస్సుల మీద, చర్యల మీద ఆధిపత్యం కలిగి వుండడమే అధికారం. - హాన్స్‌జె.మార్గెంథో
అధికారం మనిషిని చెడగొడుతుంది. హద్దులేని అధికారం అతనిని మరింత చెడగొడుతుంది. -లార్డు ఆక్టన్

అధికారం పై వ్యామోహం పెరిగినప్పుడు వ్యక్తి ప్రవర్తనలో కుళ్ళు చేరుతుంది. -థామస్ జఫర్సన్

తుపాకులతో సింహాసనాన్ని నిర్మించవచ్చు కాని, దాని పైన ఎవ్వరూ ఆసీనులు కాలేరు. -విలియం రాల్స్ ఇంగే

ఆయుధాలు ధరించిన ప్రవక్తలు విజయాలు సాధించారు, లేనివారు నశించి పోయారు -మాకియవల్లి

అధికారం ఎన్నడూ అడుగు వెనక్కు వేయదు, అంతకంటే గొప్ప అధికారం ముందు తప్ప -మాల్కమ్

అధికారాన్ని ఎదుర్కొన్నంత కాలం మేధస్సు పూర్తి శక్తివంతం కాదు. మేడం డిస్టేల్

పదవి పోయిన మంత్రి, పంచరైన టైరు ఒక్కటే. -నార్ల వెంకటేశ్వరరావు

నియంతలు పులుల మీద స్వారీ చేస్తుంటారు కానీ, వాటి మీద నుంచి దిగడానికి మాత్రం సాహసించరు, కారణం? పులులకు ఆకలి పెరుగుతుంటుంది. -చర్చిల్

అధికారం కొరకు అర్రులు చాస్తూ, స్వేచ్ఛను పోగొట్టుకోవడం విచిత్రమైన కోరిక. -ఫ్రాన్సిస్ బేకన్

బెత్తం వాడని వాడు తన కుమారునికి విరోధి. కుమారుని ప్రేమించేవాడు వాడిని శిక్షిస్తాడు. -బైబిల్

అధికారాన్ని చలాయించబోయే ముందు విధేయతతో ఉండటం నేర్చుకో. - సోలన్

అధికారం అవినీతికి ఆలయం. అధికార రాహిత్యం అంతకన్నా అన్యాయం. -ఏ.ఇ.స్టీవెన్సన్

అధికారాన్ని కైవసం చేసుకోవాలన్నా, నిలబెట్టుకోవాలన్నా ముందుగా దానిని ప్రేమించగలగాలి. -లియో టాల్‌స్టాయ్

ఒక వ్యక్తి గుణగణాలను పరిశీలించాలనుకుంటే అతనికి ఒకసారి అధికారం ఇస్తే చాలు.-అబ్రహం లింకన్

అధికారం పెరిగే కొద్దీ దానిని దుర్వినియోగం చేసే ప్రమాదాలు అధికమవుతాయి. -ఎడ్మండ్ బర్క్

పరిపాలించాలనుకోవడం మంచి కోరికే. స్వర్గంలో సేవకుడిగా ఉండేకంటే నరకంలో పాలకుడిగా వుండడం మేలు. -మిల్టన్

తిరుగులేని అధికారం ముందు సత్యాన్వేషణ కొరకు జరిగే కృషి తల వంచుతుంది. -పాలిటిలిక్

తాను తాకిన చోటునంతటినీ కలుషితం చేసే తెగులు వంటిది అధికారం. -పి.బి. షెల్లీ

తుపాకీ గొట్టం ద్వారా మాత్రమే రాజకీయ అధికారం సాధ్యం. -నెపోలియన్

అతను కీర్తికి బదులు అధికారం కావాలని ఆశించాడు. ఫలితంగా రెంటినీ పోగొట్టుకున్నాడు.-ఏ.జె.పి.టేలర్

అధికారంపై గల నమ్మకమే సామ్రాజ్యానికి పునాది. -జాన్ డ్రైడెన్

వస్తువులన్నీ అధికారంలో ఉన్నాయి. మానవులందరిచే అవి స్వారీ చేయిస్తుంటాయి. –రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

ఎక్కడ జీవజలం కనిపిస్తుందో, అక్కడల్లా అధికారవాంఛ కనిపిస్తుంది. -నిషే

సున్నితంగా ఆజ్ఞలు జారీ చేసేవారే విధేయతను ఎక్కువగా పొందుతారు. - సెనెకా

నీవు యజమానివయితే అప్పుడప్పుడు కళ్ళు మూసుకో, సేవకుడవయితే అప్పుడప్పుడు చెవులు మూసుకో. –థామస్ పుల్లర్

రాజ్యభ్రష్టుడైన రాజు - పాతబడిన వస్త్రం, నలిగి పోయిన పూల దండలాగ సమర్థుడైనా నిరర్ధకుడే.-రామాయణం

పై అధికారులు నిప్పుతో సమానం. వారికి మరీ దగ్గరగా వుంటే వేడి తగులుతుంది, దూరంగా వుంటే చలి వేస్తుంది. -డయోజినెస్

కిరీటం అంటే వర్షపు నీటిని లోనికి రానిచ్చే టోపీ. -ఫ్రెడరిక్ ది గ్రేట్

ఇతరుల మీద పెత్తనం చేయాలనుకునేవాడు ముందుగా తనను తాను నియంత్రించుకోవాలి.- ఫిలిప్ మాసింగెర్

ఉన్నతాధికారంలో ఉన్న వ్యక్తులు సేవకులవుతారు రాజ్యానికి, కీర్తికి, వ్యాపారులకు. -ఫ్రాన్సిస్ బేకన్

అధికారసౌధాలను మించి ఆనంద సౌధాలు జీవిస్తాయి. -ఫ్రాన్సిస్ బేకన్

అధికారానికి విస్తరించుకునే దుర్లక్షణం ఉంది. అది ఎన్ని అవరోధాలనైనా దాటుకుపోతుంది. దానికంటే ఉన్నతమైన శక్తి ప్రతిబంధకమైనప్పుడు మాత్రమే అది ఆగుతుంది. -జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా

పదవి, అధికారం పోయిన తర్వాత ఎవరూ, ఎవరికీ, ఏమీకారు. -వసంత నాగేశ్వరరావు

అధికారం ధనం వెంటపడుతుంది. -ఆంగ్ల సామెత

అనుమానాస్పదమైన సింహాసనం ఎండాకాలంలో సముద్రం పైన ఉన్న మంచు వంటిది. –టెనిసన్

మరణిస్తున్న రాజును గురించి అధికారం మరచిపోతుంది. -టెనిసన్

అధికార వాంఛ బలం నుండి గాక, బలహీనత నుండి ఉద్భవిస్తుంది. -ఎరిక్ ఫ్రామ్

కోరికలన్నింటిలో అధికార వ్యా మోహమన్నది అత్యంత భయంకరమైనది.-టాసిటస్

అధికారం మంచి హృదయాలను కూడా మత్తెక్కిస్తుంది. అపరిమిత అధికారం గల ఏ వ్యక్తిని విశ్వసించడం విజ్ఞత కాదు, మంచిది కాదు. -కాల్టన్

అధికారాన్ని కోల్పోతామన్న భయం అవినీతిపరుల్ని గావిస్తుందే కాని, అధికారం అవినీతిపరుల్ని గావించదు. -జాన్ స్టెయిన్ బేగ్

శిక్షించే అధికారం మాట్లాడకుండా చేయడానికే కాని, ఆక్షేపించటానికి కాదు.- శామ్యూల్ జాన్సన్

అవధులు లేని అధికారం, ఆ అధికారంగల అధికారినే అవినీతిపరుణ్ణి చేస్తుంది. -విలియం పిట్

ఏ వ్యక్తికి కూడా దేశ సరిహద్దుల వ్యాప్తిని నిర్ణయించే అధికారం లేదు. -పార్నెల్

అనుకరణ

ఇతరులలో ఉన్న మంచిని గ్రహించు. అయితే దాన్ని నీ పద్ధతిలో సొంతం చేసుకో. అంతేకానీ, నీవే పరాయివాడవు కావద్దు. వేష భాషలలో, ఆహార విహారాలలో వేరే ఏ జాతివారి వలెనో వ్యవహరించడం ఉత్తమమని తలపోయవద్దు. – స్వామి వేకానంద

ఒకరిని అనుకరించడం ద్వారా మనిషి ఎప్పుడూ గొప్పవాడు కాలేడు. -శామ్యూల్ జాన్సన్

అత్యధిక ప్రజానీకం ఇతరుల వంటివారే. ఇతరుల ఆలోచనలే వారి అభిప్రాయాలు. వారి జీవితం ఓ అనుకరణ; వారి ఆవేశాలు ఉదాహరణలు మాత్రమే. -ఆస్కార్ వైల్డ్

నీవు నీవుగానే ఉండు. ఇతరులను అనుకరించకు. -ఎమర్సన్

ఇతరుల మాటలను, నిర్ణయాలను, చేష్టలను, ఆకృతిని, ఆవిష్కరణలను అనుకరించడం, అనుకరిస్తూ జీవించడం చెడ్డ చమత్కారం అవుతుంది. -లవటర్

స్వతస్సిద్ధమైనది అంటే నిజానికి న్యాయబద్ధంగా అనుకరించడమే. -వాల్తేర్

నువ్వు ఇతరులను చూచి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.-బార్బడోస్ అడ్వకేట్

ఒక కుక్క దేన్నో చూచి అరిస్తే, మిగతా కుక్కలు దాన్ని చూచి అరవడం ప్రారంభిస్తాయి.-చైనా సామెత

పాశ్చాత్యులను మనం అనుకరిస్తే, మనం వాళ్ళ నీడ అన్నమాట. నీడకు నామ రూపాలు లేవు. నీడను ఎవరూ గౌరవించరు. -విశ్వనాధ సత్యనారాయణ

మనుషులు గొర్రెలమంద వంటివాళ్ళు. ఒకటి గోతిలో దూకితే అన్నీ అలాగే దూకుతాయి.-కబీర్

యూదుల సంఖ్యను బట్టి చూస్తే వాళ్ళు ప్రపంచానికి చేసింది చాలా ఎక్కువ. వాళ్ళు ప్రపంచానికి ఏసుక్రీస్తు, కారల్ మార్క్స్ వంటి మహోన్నత వ్యక్తుల్ని అందించారు. కాని ఆ ఇద్దరిలో వారు ఎవరినీ అనుసరించరు. -సర్ పీటర్ ఉస్తినోవ్

జనం దారి మార్చారంటే వాళ్ళు ఎక్కడకు వెళ్ళి ఆగుతారో వారికే తెలియదు. -మూడవ జార్జి

చిలుకకు రామనామాన్ని నేర్పితే చక్కగా వల్లిస్తుంది. వినేవారికి అది వింతగానే వుంటుంది కాని, చిలుక మాత్రం అజ్ఞానిగానే ఉంటుంది. -కబీర్

ఇతరుల దారిలో నడిచే వాళ్ళు తమ పాదముద్రలను వదలలేరు. -జె.ఎల్.బి.

అంధుణ్ణి అంధుడు అనుసరిస్తే చివరకు ఇద్దరూ గోతిలో పడతారు. -చైనీస్ సామెత

అనుకరణ ఆత్మహత్యా సదృశ్యం. -ఎమర్సన్

అనుకరణ నిష్కపటమైన పొగడ్త వంటిది. - సి.సి.కాల్టన్

అనుభవం

ఇద్దరు పంపిన ఒకే కథ యొక్క కథనాలు విశేషంగా భిన్నంగా వుంటే, ఆ రెండింటిలో తక్కువ ఉత్సాహభరితంగా వుండే దానిని విశ్వసించాలని అనుభవపూర్వకంగా నేర్చుకున్నాను. -ఎల్మర్ డేవిస్

అనుమానంతో అనుమానం పెరుగుతుంది. నమ్మకంతో నమ్మకం హెచ్చుతుంది. ఇది మనిషికి అనుభవం నేర్పే అసలైన విద్య. -వినోబాభావే

అన్నీ మొదట్లో కష్టంగానే అనిపిస్తాయి, క్రమంగా సులభసాధ్యం అవుతాయి. -థామస్ ఫుల్లర్

అనుభవం అనేది మనిషికి సంభవించేది కాదు, తనకు సంభవించిన దానితో మనిషి చేసేదే అనుభవం.-ఆల్డస్ హక్స్లీ

ఇతరుల అనుభవాల ద్వారా నేర్చుకోగలిగినంత తెలివైన వారు ఎవరైనా ఉంటారా? -వాల్తేర్

అనుభవాన్ని బదిలీ చేయడానికి వీలుకాక పోవడమే జీవితం యొక్క దురదృష్టం. మనిషి తనకు తానుగా బాధపడాల్సిందేకాని, ఇతరుల బాధల ద్వారా అతను నేర్చుకోలేడు - కోలరిడ్జ్

అధిక మూల్యం చెల్లించనవసరం లేనంత వరకు అనుభవం మంచిదే. -కెల్లి

దైనందిన జీవిత అనుభవాలే అత్యుత్తమ ఉపదేశాలు. ఈ రోజు అనుభవం ఆధారంగా ప్రతి వ్యక్తి నిన్న, మొన్న కూడా తాను అవివేకిలా వ్యవహరించాననుకుంటాడు. రేపు కూడా ఆయన తప్పనిసరిగా అలానే భావించవచ్చు. -మాకే

అనుభవాల ఆధారంగా గాక, అనుభవాల సామర్థ్యం యొక్క నిష్పత్తి ప్రకారం ఈ మనుషులు విజ్ఞులౌతారు. -జార్జి బెర్నార్డ్ షా

రెండు దశాబ్దాల క్రితం మనం చేసిన దాని ఆధారంగా ఈనాడు మనం క్షేమం అని నిర్ణయించుకోవడం ప్రమాదకరమైనదే గాక, ప్రాణాంతకమైనది కూడా. -స్పర్జియన్

అనుభవమే గురువు. -స్వామి వివేకానంద

వాక్కులను పొదుపుగా వాడుతూ కాపాడుకోవాలి. అనుభవాలను విరివిగా పంచి పెట్టాలి. –కొల్లిపర పాండురంగారావు

అనుభవం గొప్పగురువు. కాని ఆయనకు చెల్లించవలసిన జీతం చాలా ఎక్కువ. -ఆంట్రిమ్ మిన్నా

పడినవాడి కంటే పడి లేచినవాడు గొప్పవాడు. ఎందుకంటే వాడు గోతులు చూశాడు. -ఎమర్సన్

అనుభవంలోకి వస్తేకాని భ్రమలు తొలగవు. - ఫినోడ్

అనుభవానికి పరిమితి లేదు. అది ఏనాడు సంపూర్ణం కాదు. - హెన్రీ జేమ్స్

అనుభవాన్ని లోకజ్ఞానంతో జోడించటమే సామాన్యులకు దైవ సంకల్పం వంటిది. -మాథ్యూ గ్రీన్

మొదటిసారి కల్గిన అనుభూతులు ఎప్పుడూ సహజంగా వుంటాయి. -లూయీస్

అనుభవం జీవితానికి ఉపాధ్యాయుని వంటిది. -ఎలిన్ వెలింగ్టన్ రోలిన్స్

అనుభవంలోకి వస్తేకాని ఏదైనా నిజం కాదు. అనుభవ పూర్వకంగా ఉదహరించని సూక్తి, సూక్తి కాదు. -జాన్ కీట్స్

తన అనుభవాన్ని దాటి, ఏ ఒక్కరి విజ్ఞానం ముందుకు పోలేదు. -జాన్ లాక్

అనుభవం ఒక అద్దం. ప్రతిబింబాన్ని చూస్తూ సవరించుకోవాల్సింది ఎవరికి వారే.-కాంచనపల్లి రాజేందర్ రాజు

అనుభవం జ్ఞానానికి జనకుడు. -ఆంగ్ల సామెత

వృద్ధులు తెలివితక్కువ వాళ్ళని యువకులు అనుకుంటారు కాని, యువకులు తెలివితక్కువ వాళ్ళని వృద్ధులకు తెలుసు. -జార్జి ఛాప్ మన్

వృద్ధులు ప్రతి దానిని విశ్వసిస్తే, మధ్య వయస్కులు ప్రతి దానినీ సందేహిస్తారు.యువకులకు అన్నీ తెలుసు.-ఆస్కార్ వైల్డ్

అనుభవం కొందరి విషయంలో బట్టతలకు దువ్వెన వంటిది. ఒక జీవిత కాలపు అనుభవం కన్న, ఒక్క క్షణం అంతర్ దృష్టి మిన్న. -ఆలివర్ వెండెల్ హోమ్స్

అనుభవం బాధలో నుంచి పుట్టుకొస్తుంది. -ఎఖిలస్

పుస్తకంబులోని మాటలు విస్తరించుచు, అనుభవమ్ముల తత్త్వమెరుగ, శుకములగుదురు వొట్టి శాస్త్రజ్ఞుల్ -గురజాడ అప్పారావు

తోటి ప్రజలు లక్షలమంది చనిపోతే కలిగే బాధకంటే, మన చిటికెన వ్రేలుకు చిన్న దెబ్బ వల్ల కల్గిన బాధనే మనం ఎక్కువగా పట్టించుకుంటాము. -హార్లెట్

తరులు, గిరులు, ఝురులు కాల తరంగాల తాకిడితో మారునట్లు, మనిషి అనుభవాల రాపిడితో మారుతాడు. -ఖలీల్ జిబ్రాన్

చిన్నవాడి చదువుకన్న పెద్దవాడి అనుభవం గొప్పది. -ఉమాపతి పద్మనాభశర్మ

మనం తప్పు చేసినప్పుడు అనుభవం వల్లనే, దానిని తప్పుగా గుర్తించగల్గుతాం. -ఎర్ల్ విల్సన్

నీటిలో దిగితేగాని లోతు తెలీదు. -వేమన

రుచి కల్పించే ఉప్పు ఇతరులకు ఆహారం ఎలా అవుతుందో, ఇతరులు నిచ్చెన ఎక్కి దిగడం ఎంత బాధాకరం అవుతుందో అనుభవపూర్వకంగా నేర్చుకుంటావు. -డాంటే

అనుభవం మంచి పాఠశాలను నెలకొల్పుతుంది. అయినా మందబుద్ధులు ఎక్కడా నేర్చుకోరు.-ఫ్రాంక్లిన్

ఉపసంహరించరాని గతం అంతా వ్యర్థమయిందని, వృథా అయిందని భావించకు. దాని శిధిలాల పైన లేచి చివరకు ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు. -లాంగ్ ఫెలో

ప్రతి ఒక్కరూ తాము చేసే పొరపాట్లకు పెట్టే పేరు అనుభవం. -ఆస్కార్ వైల్డ్

జాలరి తుఫానులను గురించి చెబితే, వ్యవసాయదారుడు మొక్కలను గురించి సిపాయి గాయాలను గురించి, గొర్రెల కాపరి తన గొర్రెల కథలను గురించి వివరిస్తుంటారు.-కారన్ వాల్

ఈత గొట్టెడువాడె లోతు గుర్తించు, బరువు మోసెడివాడె భారమ్మెరుంగు. -కొసరాజు

సంఘటన జరిగిన తర్వాత మూర్ఖుడైనా విజ్ఞాని అవుతాడు. -హోమర్

అనుమానం

ప్రతిదీ బాగున్నదనే వ్యక్తిని కాని, క్రూరంగా కన్పించే వ్యక్తిని కాని నమ్మకు. అన్నింటి యెడల అనాసక్తంగా వుండే వ్యక్తిని అస్సలు విశ్వసించకు. -లవటర్

ప్రేమించక ముందు అతివలు అనుమానించే వ్యక్తిని అసహ్యించుకుంటారు. తాము ప్రేమించిన వ్యక్తి సంశయగ్రస్తుడయితే మాత్రం వాళ్ళు కోపగించుకుంటారు. –లాఎన్‌క్లాస్

తన భక్తిని గురించి ప్రమాణం చేసే వానిని విశ్వసించకు. - శ్రీమతి లూజికోలర్

ఇతరులను విశ్వసించవద్దని చెప్పే వానిని విశ్వసించకు. -ఎల్. డబ్ల్యు.విల్ కాక్స్

జీవరాసులలో ముగ్గురు - రాయబారులు, స్త్రీలు, పీతలు - వచ్చేటట్లు కన్పిస్తూ పోతాయి; పోయేటట్లు కన్పిస్తూ వస్తాయి. -జాన్ గే

కార్డులన్నింటిని బల్ల పైన పెడుతున్నానని చెప్పే వ్యక్తి యొక్క చేతుల్ని విధిగా చూస్తాను.- లెస్లీహార్ - బెలిష

వివేకంగల అర్థవంతమైన అనుమానం బోళాతనం తెచ్చి పెట్టే అనేక అనర్ధాలను తొలగిస్తుంది. -సి.సిమ్మన్స్

శంక సామాన్యంగా తప్పు అవుతుందే కాని యధార్థం కాదు; అన్యాయం అవుతుందే కాని న్యాయం కాదు; అది సుగుణానికి మిత్రుడు కాదు, ఆనందానికి ఎప్పుడూ శత్రువే. - హెచ్.బులౌ

అనుమాన పిశాచి దెయ్యపు బిడ్డ. -టెనిసన్

నిత్య శంకితుని మనసును అనుమానం ఎప్పుడూ వెంటాడుతూనే ఉంటుంది. - షేక్ స్పియర్

పదివేల ఇబ్బందులైనా ఒక అనుమానంతో సమానంకాదు. -జాన్ హెన్రీ

ఏ పనిలోనైనా తాను విజయం సాధించలేనని ముందుగానే నిర్ణయానికి వచ్చే వ్యక్తి విజేత కాలేడు. -సర్ ఆర్థర్ కాటన్

మన అనుమానాలు దేశ ద్రోహులవంటివి. అవి మన గమ్యాన్ని చేరకుండా చేస్తాయి.- షేక్‌స్పియర్

మనిషికి సందేహాలే అసలైన అభివృద్ధి నిరోధకాలు. – షేక్‌స్పియర్

నీ అపోహలను వదలడానికి ముహూర్తం అనవసరం శుభస్య శీఘ్రం. -థోరో

అవతలి వారిని అనుమానించటం తప్పనిసరి అయితే తప్పు కాదేమోగాని, మనల్ని మనమే అనుమానించుకోవడం ఆత్మహత్య కన్నా ఘోరం. -సి.బోవీ

అన్నిటినీ వివరిస్తుందనుకునే మనస్తత్వశాస్త్రం చివరకు సందేహాన్నే మిగులుస్తుంది. -మెరైన్ మూర్

ఎప్పుడూ అందరినీ అనుమానిస్తూనే ఉండు అన్నది నీ జీవన సూత్రం కావాలి. -చార్లెస్ డికెన్స్

చాలామంది నిజాలుగా విశ్వసించే వాటి కన్నా అతడి అనుమానాలే గొప్పవి. - ఫిలిప్ మోర్కే

ఎక్కడ సందేహం ఉంటుందో, అక్కడ సత్యం ఉంటుంది. -బెయిలీ

అనుమానం అనేది విలువైన పూతమందు. అది కాస్త మంట పుట్టినా, గాయాన్ని బాగా మాన్పుతుంది. -జిడ్డు కృష్ణమూర్తి

ఎక్కువ తెలుసుకునే కొద్దీ ఎక్కువగా అనుమానాలు వస్తుంటాయి. -గోథే

నేనే అనుమానాన్ని అనుమానించే వాడిని. నేనే బ్రాహ్మణుని గీతాన్ని. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఓ దేవా! నీవు అనేవాడివి ఉంటే నా ఆత్మను రక్షించు - నాకు ఆత్మ అనేది ఉంటే. -ఎర్నెస్ట్ రేనాన్

మధురమైన అనుమానాలతో, భయాలతో నేను బంధించబడ్డాను, హద్దులలో ఉంచబడ్డాను. —షేక్స్పియర్

ప్రపంచంలోని మతాలలో కనీసం సగానికైనా నిజాయితీగల అనుమానంలో నిజమైన విశ్వాసం వుంది.-టెనిసన్

ఉల్లాసమైన అనుమానాలతో నన్ను నింపు. నన్నొక తిరుగుబాటుదారునిగా మార్చు భక్తుడిగా గాక, సాహసిగా పెంచు, మెరిసే తృప్తికి దూరంగా వుంచు. -లూయి అంటర్ మేయర్

అన్యాయం

అవసరం అన్న సాకుతో ఏ ఒక్కరూ మరొకరికి అన్యాయం తల పెట్టకూడదు.- థియోడర్ రూజ్వెల్ట్

అన్యాయార్జిత విత్తం హాని కలిగిస్తుంది. - దాశరధి రంగాచార్య

అన్యాయాన్ని భరించడం కన్నా అన్యాయం చేయడం మరింత అవమానకరమైనది. - ప్లేటో

విత్తునాటేదొకరైతే, పంట కోసుకొనేది మరొకరు. ఆస్తిని సృష్టించేది ఒకరైతే, దానిని దోచుకునేది మరొకరు. బట్టలు నేసేది ఒకరైతే, వాటిని ధరించేది మరొకరు. ఆయుధాలు తయారుచేసేది ఒకరైతే వాటిని ఉపయోగించేది మరొకరు. - పెల్లి

అన్యాయాన్ని సహించకు - న్యాయాన్ని అతిక్రమించకు. -వినోబాభావే

ఒక వ్యక్తికి చేసిన అన్యాయం కొన్ని సమయాల్లో సమాజానికి న్యాయం చేసినట్లవుతుంది. -జూలియస్

అపజయం

ఒక గొప్ప ఆశయ సాధనకై మరణించిన వారు ఎన్నటికీ పరాజితులు కారు. -బైరన్

తాను పరాజితుడవుతానని భయపడే వ్యక్తి తప్పనిసరిగా అపజయం పాలవుతాడు. -నెపోలియన్

ఓటమిని అంగీకరించడంలో ఏమాత్రం తప్పులేదు. అలా అంగీకరించడాన్నే గెలుపుతో సమానంగా భావించాలి. - గాంధీజీ

అపజయాలు వాస్తవాలను వెల్లడి చేస్తాయి. విజయాలు వాటిని దాచి వుంచుతాయి.-హొరేస్

అప్పు

అప్పులేని గంజి యమృత రసమె. -పల్నాటి సోదరకవులు

అప్పు ఇవ్వకు, తీసుకోకు. విధిగా ఏదో ఒకటి చేయాల్సి వస్తే అప్పు ఇవ్వు. -జోష్ బిల్లింగ్స్

చికాకు పెట్టే సందర్శకుణ్ణి వదిలించుకోవటానికి ఉత్తమ మార్గం అతనికి అప్పు ఇవ్వటమే.-బెంజమిన్ ఫ్రాంక్లిన్

అప్పు ఇచ్చే కన్నా దానంగా ఇవ్వటమే మంచిది. ఆ రెండింటి ఖరీదు ఒక్కటే. - ఫిలిప్ గిబ్స్

వంద రూపాయలు అప్పు ఇచ్చే కన్నా, పది రూపాయలు అప్పు ఇవ్వటం మంచిది. -జేమ్స్ హోవెల్

అరువు జీవిత కాలాన్ని తగ్గిస్తుంది. -జోసఫ్ జాబర్ట్

అరువు నీచమైన పేదరికం వంటిది. -ఎం.జి.లిక్ట్ వర్

అరువు తెచ్చుకోవడం అడుక్కోవడానికన్నా గొప్పది కాదు. -లెస్సింగ్

పొగబట్టిన ఇళ్లు, తిట్టే భార్యకన్నా పేదరికం బాధాకరమైనది, అరువు భయంకరమైనది. –స్పర్జియన్

మానవుని ప్రథమ దుర్గుణం అప్పులు చేయడం అయితే, రెండవది అబద్ధాలాడడం. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

కొందరు వారి మేధస్సులో సగాన్ని అప్పులు చేయడానికి, మిగిలిన సగాన్ని వాటిని ఎగగొట్టడానికి ఉపయోగిస్తారు. -జార్జి డి.ప్రెంటిస్

అరువు తెచ్చుకున్న భావాలు అరువు తెచ్చుకున్న డబ్బువలె, అరువు తెచ్చుకున్న వాని పేదరికాన్ని చాటిచెబుతాయి. -బ్లెస్సింగ్ టన్

అరువు, అప్పులు ఆరంభమైనప్పుడు గృహజీవనం తన స్వేచ్ఛను, అందాన్ని పోగొట్టుకుంటుంది. -హెన్రిక్ ఇబ్సన్

అవసరం అయితే అప్పు చేసైనా సరే, నీ ఆదాయ పరిధిలోనే జీవించడం నేర్చుకో. -జోష్ బిల్లింగ్స్
పరిచయం అంటే అప్పు తీసుకోడానికి అవసరమైనంత బాగా తెలియడం, బాకీ ఇవ్వడానికి అవసరమైనంత పరిచయం లేకపోవడం. -ఆంబ్రూస్ బియర్స్
అప్పుచేసే వాడు స్వేచ్ఛను అమ్ముకుంటాడు. -జర్మన్ సామెత
అడిగిన తక్షణమే ఇచ్చేవాడు రెండింతలు ఇచ్చినట్లవుతుంది. - పి. సైరస్
అప్పు! అప్పు అనగానేమి? మన చేతిలోని డబ్బును కాసేపు మరొకణ్ణి పట్టుకోనివ్వడం అంతే.- ముళ్ళపూడి వెంకటరమణ
అప్పుకోసం పోయేవాడు ముప్పు తెచ్చుకుంటాడు. -టస్సర్
అప్పు ఇవ్వవద్దు, తీసుకోవద్దు. ఇస్తే అసలు పోవచ్చు, మిత్రుడూ పోవచ్చు. తీసుకుంటే అభిమానం దెబ్బతినవచ్చు. - షేక్ స్పియర్
పరిమితులలోవున్న జాతీయ ఋణం దేశానికి ఒక వరం వంటిది. -అలెగ్జాండర్ హేమిల్టన్
మానవ జాతిలో రెండే రెండు తెగలున్నాయి - అప్పు చేసేవాళ్ళు, అప్పు ఇచ్చేవాళ్ళు. -ఛార్లెస్ లాంబ్
మరణించిన వాడు రుణాలన్నీ తీర్చినట్లే. - షేక్ స్పియర్
అప్పుమీద ఆధారపడి నడిచే వ్యక్తికి స్వేచ్ఛలేదు. అలాంటి కుటుంబంలో సౌందర్యం లేదు. - షేక్ స్పియర్
ఋణం అనేది లోతు తెలియని సముద్రం వంటిది. -కార్లైల్
నీదగ్గర ఏమైనా ఉన్నంత వరకు ఏమీ లేని వారికి నీవు ఎంతో కొంత బాకీ పడినట్లే. - వినోబాభావే
అప్పు పరపతిని కొలిచే కొలబద్ద. - గోళ్ళమూడి గోపాల కృష్ణమూర్తి
ఆస్తి కలిగి తీర్చలేని అప్పే అప్పు. నూరుగొని వెయ్యి కోసం వ్రాసే నోటే నోటు. -కాళ్ళకూరి నారాయణరావు
అగ్నిని, ఋణాన్ని అదుపులో వుంచకపోతే అవి మనల్ని దహిస్తాయి. -టాల్ స్టాయ్
అప్పు చేసేవాడు అప్పిచ్చిన వాడికి దాసుడు. -బైబిల్
అప్పులేని వాడే అధిక సంపన్నుడు. -వేమన
సమర్థులైన వారు ఋణం తీసుకొని ఆదాయం పెంచుకుంటున్నారు. అసమర్థులు అప్పులు చేసి దివాలా తీస్తారు. లోపం మనిషిలో ఉంది కాని, అప్పులో లేదు. -ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకీయం

అప్పిచ్చినవాడు మాష్టరుకన్న చెడ్డవాడు. మాష్టరుకు శరీరం పైనే అధికారం వుంటే, అప్పిచ్చినవాడు నీ గౌరవానికి కూడా యజమానే. అవసరమైతే అతను దుడ్డు కర్రతో బాదుతాడు.-విక్టర్ హ్యూగో

సామాన్యంగా అప్పు ఇవ్వకు. ఒక వేళ ఇవ్వవలసి వస్తే, ఈ డబ్బు నాది కాదనుకొని ఇవ్వు. -మోపిదేవి కృష్ణస్వామి

సూర్యుడు సముద్రుడి దగ్గర అప్పు తీసుకుంటున్నాడు; ఆయన దగ్గర నుండి భూమి అప్పు తీసుకుంటుంది, దాన్ని సముద్రుడు వాడుకుంటాడు. మళ్ళీ పై వాడికి అప్పులిస్తుంటాడు. ఋణ భ్రమణం దారుణంగా సాగిపోతుంటుంది. -ముళ్ళపూడి వెంకటరమణ

లోకమందప్పులు తప్పులు న్నెరుగ నేరని వారెవరైన నుందురే? -ముళ్ళపూడి వెంకటరమణ

అప్పులు, పాపాలు మనం అనుకునే దానికంటే ఎక్కువగా ఉంటాయి. -ఆంగ్ల సామెత

అబద్ధాలు / అసత్యాలు

అబద్ధాలు సత్యాలతో ఏకీభవించక పోవడమే గాక, అవి తమలో తాము పోట్లాడుకుంటాయి. -డేనియల్ వెబ్స్టర్

సత్యం అంచుల వైపు జారుతూ వుండేవారు అబద్ధాలాడటంలో అత్యంత తుంటరులు. - హేర్

అధికంగా మాట్లాడేవారు పెద్ద అబద్ధాలకోరులు. -ఫ్రెంచి సామెత

సరైన సమయంలో ఆడిన అబద్దం తొమ్మిది మందిని రక్షిస్తుంది. -ఎడిసన్ మిజ్నర్

బాధించే సత్యం కన్నా, ఉపశాంతి కల్గించే అబద్ధమే మిన్న. -చకస్లోవేకియా సూక్తి

అబద్ధాలు చెప్పటం అన్నది బాల్యంలో ఒక తప్పు. ప్రేమికునికి ఒక కళ. బ్రహ్మచారులకు ఒక గొప్పతనం. వివాహితకు ద్వితీయ స్వభావం. -హెలెన్ రౌలెండ్

పుకార్లు వ్యాపించే కొద్దీ బలం పుంజుకుంటాయి. చెప్పేవాడు, వినేవాడు కూడా యథాశక్తి సహాయం చేయడంతో ప్రతి నాలుక, ప్రతి చెవి పుకార్లకు కొత్త జీవంపోసే నేస్తాలౌతాయి. -పోప్

ఎంతటి అవివేకి అయినా నిజం చెప్పగలడు కాని, గొప్ప తెలివైనవాడు మాత్రమే చక్కని అబద్ధాలను ఎలా చెప్పాలో తెలుసుకుంటాడు. - శామ్యూల్ బట్లర్

తనకు గొప్ప జ్ఞాపకశక్తి ఉన్నదని విశ్వసించినప్పుడే మనిషి అబద్ధాలాడటం ఆరంభించాలి.-మాంటేగ్

పుకార్లను మోసుకుపోయేవారిని, వినేవారిని కలిపి ఉరితీయాలి. -సౌత్

నిజాయితీపరుడు తన జీవితాన్ని కాపాడుకోడానికి, గో బ్రాహ్మణ, స్త్రీల విషయం లోనూ అబద్ధాలు చెప్పవచ్చు. -మనుస్మృతి

అంకెలు అబద్దాలు చెప్పవుకాని, అబద్ధాలు చెప్పేవారు కీర్తి గడిస్తారు. -గ్రొవెనర్

పాపానికి ఎన్నో పరికరాలుంటాయి కాని, అబద్ధం అనే చేతిపిడిలో అన్నీ ఇమిడిపోతాయి. -ఓ.డబ్ల్యు.హోమ్స్

పిల్లికి, అబద్ధానికి మధ్య ముఖ్యమైన తేడా ఏమంటే పిల్లికి తొమ్మిది జీవితాలే ఉంటాయి.-మార్క్ ట్వైన్

అబద్దాల రాయుడికి శిక్ష ఇదే. అతను నిజంగా నిజం చెప్పినా ఎవ్వరూ విశ్వసించరు.-బాబిలోనియన్ టాల్మడ్

అబద్ధాలు చెప్పినప్పుడు మనస్సుకు, వాక్కుకు వైరుధ్యం ఏర్పడి వ్యక్తిత్వం చనిపోతుంది.-తపోవన్ మహారాజ్

అసత్య భాషణయే పాపం. –బృహదోపనిషత్

వ్యక్తపరచిన అభిప్రాయం యొక్క శక్తి, ఎంపిక చేయబడిన పదాల సరళత్వం మూలంగా అబద్ధాలై పోవచ్చు. -రాజేష్ కొచ్చర్

ఈ రోజు నీవు అబద్ధం ఆడితే, అది నిన్ను రేపు కూడా అబద్ధం ఆడవలసిన దుస్థితికి తెస్తుంది.-బార్బడోస్ అడ్వకేట్

ప్రమాదకరమైన అబద్ధాలు తరచుగా నిశ్శబ్దంలోనే చెప్పబడతాయి.-రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

అబద్దాలు సృష్టించేవారు ఎంత చెడ్డవారో, వాటిని మోసుకుపోయేవారు కూడా అంతే చెడ్డవారు.-ఆర్బీ షెరిడాన్

సభకు వచ్చి ధర్మ సందేహం అడిగితే తెలిసి కూడా చెప్పని సభ్యులకు అనృత దోషంలో సగభాగం సంక్రమిస్తుంది. -మహాభారతం

నింద వేయడం, అబద్ధం చెప్పడం కంటే ఘోరం. అది అబద్ధాన్ని దాచే ముసుగు. -పోప్

సగం సత్యం పూర్తి అబద్ధం. -ఇడ్డీష్ సామెత

అతిశయోక్తి, అసత్యం అన్నదమ్ముల లాంటివి. రెండూ నిందింపదగినవే. - హెచ్.బేలన్

అసత్యం చెప్పేవాడు అందరి విశ్వాసాన్ని పోగొట్టుకుంటాడు. అందువల్ల అసత్యమాడటం మంచిది కాదు.-వర్ధమాన మహావీరుడు

అబద్ధమాడటానికి వెనుకాడను కాని, అస్పష్టతను అసహ్యించుకుంటాను.-శామ్యూల్ బట్లర్

ప్రకృతి అబద్ధాన్ని, అసత్యాన్ని అంగీకరించదు. - థామస్ కార్లయిల్

ఆపత్కాలంలో మనకు సహాయం చేసి, ఆ తర్వాత తనకు బానిసగా చేసుకొనే మాట అసత్యం. - గోళ్ళమూడి గోపాలకృష్ణ మూర్తి

ముత్యపుచిప్పల్లో వెండి, ఎండమావుల్లో నీరు వుండడం పచ్చి అబద్ధం. - గాంధీజీ

కొన్ని కథలకు రెక్కలు తొడిగి, పుకార్లను రాబందుల్లాగా గాలిలోకి ఎగరేసే రాక్షసులు కొందరున్నారు.-అలెగ్జాండర్ డ్యూమస్

నిజం ప్రయాణం ప్రారంభించేలోగా, అబద్దం ప్రపంచమంతా తిరిగ్గా సంచారం చేసి వస్తుంది.- బేకన్

పురుషుడు అబద్ధాన్ని ఆఖరు అస్త్రంగా ఉపయోగిస్తే, స్త్రీ దానిని ప్రథమ చికిత్సగా వాడుతుంది.-జి.బర్గెస్

కల్లలాడే వాడు గ్రామకర్తకు తెలుసు, సత్యమాడే వాడు స్వామికి తెలుసు. - వేమన

చెడ్డ కథ చక్రాల మీద పరుగెడుతుంది. దాని చక్రాలు త్వరగా దొర్లటానికి ప్రతి వాళ్ళూ కాస్త నూనె వేస్తారు. -ఒయిడా

అబద్ధాలు చెప్పేవాడికి అధిక జ్ఞాపకశక్తి అవసరం. -క్వింటిలియాన్

అభిప్రాయం

సాధారణ అభిప్రాయాలు సాధారణంగా తప్పుగానే ఉంటాయి. -మాంటెగో

నూరుపూలు వికసించనీ, వేయి భావాలు సంఘర్షించనీ. -మావో

అభిప్రాయ తీవ్రత, మొండితనం మూర్ఖత్వపు చిహ్నాలు. –బైరన్

మన అభీష్టాల కనుగుణంగానే మన అభిప్రాయాలు ఉంటాయి. –గోథే

నీతో ఏకీభవించని వ్యక్తిని పడగొట్టాలని ఆలోచించకు. హేతుబద్ధంగా ఆలోచిస్తే, దశాబ్దం క్రితం వున్న నీ అభిప్రాయంతో ఈనాడు నీవే ఏకీభవించడం లేదు. కనుక నిజానికి నిన్ను నీవే పడగొట్టుకోవాలి. -హొరేస్మాన్

ప్రపంచం తనను గురించి ఏమనుకుంటున్నదో పట్టించుకోకపోవడం అహంకారానికే గాక నీతి బాహ్యతకు కూడా చిహ్నం. –సిసిరో

మొండి అభిప్రాయం అంటే తప్పుడు అభిప్రాయమే. -డ్రైడెన్

మన జీవితాలు, అలవాట్లు మన అభిప్రాయాల పై ఆధారపడి ఉన్నాయనడం కన్నా, మన అభిప్రాయాలే మన జీవితాలు, అలవాట్ల పైన ఆధారపడి ఉన్నాయనడం సబబు. -ఎఫ్.డబ్ల్యు .రాబర్ట్ సన్

అవివేకులు, మృతజీవులు మాత్రమే తమ అభిప్రాయాలను ఎన్నటికీ మార్చుకోరు. -జేమ్స్ రస్సెల్ లోవెల్

ఎప్పుడూ తమ అభిప్రాయాలను మార్చుకోని వారికి సత్యం మీదకన్నా స్వాభిమానం మీద ప్రేమ ఎక్కువ. -జోసఫ్ జాబర్ట్

ఎప్పుడూ తమ అభిప్రాయాలను మార్చుకోని వారు తమ తప్పుల్ని ఎన్నడూ సరిదిద్దుకోలేరు. కనుక నేటికన్నా రేపు అలాంటి వ్యక్తులు విజ్ఞులు కాబోరు. -ట్రియాన్ ఎడ్వర్డ్స్

వ్యక్తిగత అభిప్రాయాలు బలహీనమైనవి. సామూహిక అభిప్రాయం శక్తివంతమైనది. -హెచ్.డబ్ల్యు .బీచర్

అదృష్టం, దురదృష్టం అని రెండు లేవు. అలా వున్నాయని మనం అభిప్రాయ పడతాం అంతే. -జి.వి.దేశాని

కొత్త అభిప్రాయాలను ఎప్పుడూ అనుమానిస్తారు, వ్యతిరేకిస్తారు. అవి అంతకు ముందే ప్రచారంలో లేకపోవడం తప్ప దానికి మరో కారణం ఏదీ లేదు. -జాన్ లాక్

నిన్న నేను చెప్పిన దానితో విభేదించినప్పటికీ, ఈ రోజు నేను నమ్ముతున్న అభిప్రాయాన్ని ధైర్యంగా వెల్లడిస్తాను. -వెండెల్ ఫిలిప్స్

మానవాళి మొత్తం - ఒక వ్యక్తి మినహా, ఒక్క అభిప్రాయం కలిగి ఉన్నప్పుడు, అందరూ కలసి అతని అభిప్రాయాన్ని బలప్రయోగంతో మార్చడం ఎలా న్యాయ సమ్మతం కాదో, ఆ వ్యక్తికి శక్తి ఉంటే అతను అందరి నోరు మూయించడం కూడా అలానే న్యాయసమ్మతం కాదు. -జె.ఎస్.మిల్

ఒక అభిప్రాయాన్ని అణగదొక్కటానికి అది ప్రమాదకరమైన అభిప్రాయం అని చెప్పడం ఎలా మంచిది కాదో, అలానే ఆ ఆలోచన యదార్థమైనప్పుడు కూడా ఆ అభిప్రాయాన్ని అణచి పెట్టడం పాపమే అవుతుంది. -జె.ఎస్.మిల్

నేను ఎవరి అభిప్రాయంతోనూ ఏకీభవించను. నాకు కొన్ని సొంత భావాలు వున్నాయి. -ఇవాన్ టుర్గెనెన్

ఇతరుల అభిప్రాయాలు మనకు సుఖాన్నిస్తాయని భ్రమపడడం మానవ మనస్తత్వంలో ఒక లోపం. – బర్టన్

అన్ని అభిప్రాయాల మీద పట్టు సాధించినవాడు ఏ అభిప్రాయానికి లొంగిపోడు. -డబ్ల్యు .ఆర్.ఆల్గర్

ఎన్నటికీ తన అభిప్రాయాల్ని మార్చుకోని మనిషి నిలబడ్డ నీరు లాంటివాడు. అది మనస్సులో వానపాములు పొదగడానికి సాయపడుతుంది. –బ్లేక్

అభిప్రాయం శుంఠ వంటిది. అది బహిర్గతమైన అలవాటును అంతర్గతమైన మనిషి చేత పరిశోధింపజేస్తుంది. - షేక్స్ పియర్

మనిషి చేసే వాదనకన్నా అతడి అభిప్రాయాలే మిన్న. -బి.డబ్ల్యు.హోమ్స్

ఇతరుల కళ్ళతో చూసి మన అభిప్రాయాలను మార్చుకుంటే మనం దెబ్బతింటాము. –ఫ్రాంక్లిన్

అమరత్వం

అమరత్వం జననమరణాల గురించి క్రుంగుపొంగులు లేకపోవడం అమృతత్వం. మనలో ఖచ్చితంగా దైవత్వపు అంశ వుంది. -సర్ థామస్ బ్రౌన్

సూర్యుడు ఉదయించవచ్చు; అస్తమించవచ్చు. క్షణభంగురమైన దినం ముగియడంతోనే మనం అంతులేని రాత్రిలో నిద్రించాల్సిందే. -బ్రౌనింగ్

అమరత్వాన్ని ఆశించడం అంటే ఒక గొప్ప పొరపాటు శాశ్వతంగా కొనసాగాలని కోరుకోవడమే. -షోపెన్ హోవర్

ఎలాంటి మినహాయింపు లేకుండా ప్రతిదానికి శాశ్వతమైన ఆత్మ ఉంటుందని నేను ప్రమాణం చేస్తున్నాను. -వాల్ట్ విట్మన్

అమాయకత్వం

పదిమంది దోషులు పారిపోయినా ఫర్వాలేదు కానీ, ఒక్క అమాయకుడు కూడా శిక్షింపబడకూడదు. -విలియం బ్లాక్ స్టోన్

అమాయకులే విద్య వద్దనేది. - సైరస్

అమాయకుడు ఎప్పుడూ తనకు అర్థంకాని దాన్ని అభిమానిస్తుంటాడు. -లొంబ్రొసా

దేనిని చూసి కూడా సిగ్గుపడనిది అమాయకత్వం. -జీన్ జాక్విస్ రూసో

సరళ మనస్కులు ఇతరుల వంచనను తెలుసుకోలేరు. -శాస్త్ర సూక్తి

అమాయకుడి కంటే పరిశుద్ధుడు కాని జ్ఞాని ప్రమాదకారి. -అయతుల్లా ఖోమేనీ

అమాయకుని తొందరపాటు ప్రపంచంలో అతి నెమ్మదైనది. - థామస్ షద్వెల్

దేవతలు కాలు పెట్టడానికి భయపడే చోటికి అమాయకులు దూసుకుపోతారు.-పోప్

ఈ ప్రపంచంలోని ప్రజలకు తాము ఏమి కోరుకుంటున్నది తెలియకపోయినప్పటికీ దానిని సాధించడానికి మాత్రం దేనికైనా సిద్ధపడతారు. - డాన్ మార్క్విస్

అవగాహన

నన్ను అర్థం చేసుకునే వాళ్ళు నా బలహీనతలను కూడా అర్థం చేసుకుంటారు. నేనంటే ఇష్టం లేని వాళ్ళు నా మంచితనాన్ని కూడా ద్వేషిస్తారు. - శ్రీశ్రీ

వ్యక్తిగా ప్రతి వారినీ గౌరవించు కానీ, పూజించకు. -ఐన్ స్టీన్

మానవుల పనులను చూసి పరిహసించడానికి కాదు; వాటిని చూసి విలపించడానికి కాదు; జ్ఞానాన్ని ఇతరులకు అందించేందుకు సాధ్యమయ్యేటట్లు చూడడానికి, వాటిని అవగాహన చేసుకోవడానికే నా ప్రయత్నాలన్నీ. -బెనెడిక్ట్ స్పినోజా

ఎదుటివారు మనల్ని అర్థం చేసుకోలేక పోవటం మనకు అంతగా సంబంధంలేని విషయం. మనం ఎదుటివారిని అర్థం చేసుకోలేక పోవటం పూర్తిగా మనకు సంబంధించిన విషయం. -కన్ఫ్యూషియస్ ఆర్పడానికి వీలుకాని అవగాహన అనే జ్యోతిని నీ హృదయంలో వెలిగిస్తాను. -అపోక్రిఫ్

పరస్పర అవగాహన లేకపోవడమే అనేక అనర్థాలకు, అపార్థాలకు కారణమౌతుంది. -ఛార్లెస్ డికెన్స్

అర్థంలేని ఆవేదన మోహ రహితమైంది. -ఎలిజబత్ బారెట్ బ్రౌని

ఫలానా విషయంలో మన సొంతం కూడా కొంత ఉన్నదని గ్రహించగలగటమే అవగాహన. -స్వామి చిన్మయానంద

సామరస్యమే విభేదం. -హొరేస్

సరైన అవగాహనకు క్రోధం,అసహనం జంట శత్రువులు.- గాంధీజీ

భేదాభిప్రాయాన్ని మనం నిర్లక్ష్యం చేస్తే అది మరింత పెరుగుతుంది. -నెహ్రూ

మనం ఎక్కడ ఉన్నామో, ఎటు పోతున్నామో తెలుసుకోగల్గితే, ఏం చేయాలో, ఎలా చేయాలో తెలుసుకోవడం సులభం. -అబ్రహం లింకన్

సమాజంలో జీవించడంలోనే కాదు. పరస్పరం రాయితీలు ఇచ్చుకోవడంలోనే జీవితం ఉంది. -శామ్యూల్ జాన్సన్

మనలో లేనిదాన్ని మనం బైట చూడలేము. -స్వామి వివేకానంద

అర్థం చేసుకోనందుకు ఆందోళన చెందు గాని, నిన్ను అపార్థం చేసుకున్నందుకు ఆందోళన చెందకు. -చైనా సూక్తి

నీ మౌనాన్ని అర్థం చేసుకోని వ్యక్తి బహుశా నీ మాటల్ని కూడా అర్థం చేసుకోవచ్చు - ఎల్బర్ట్ హబ్బర్ట్

అర్హత

యోగ్యత విశ్రాంతిగా అభివృద్ధి చెందగా, దైనందిన ప్రపంచం వత్తిడిలో రూపొందుతుంది ప్రవర్తన.- గోథె

ఎన్నుకొనబడటానికి ఏ ప్రత్యేక అర్హతలు అవసరం లేనివారు ఎన్నికై చట్టాలు చేస్తారు. అవి అమలు పరచేవాడికి మాత్రం అన్ని అర్హతలు పూర్తిగా వుండాలి. -విమలానంద భారతి

సన్మానాలు పొందడంలో గొప్పతనం లేదు కాని, వాటిని పొందగల అర్హత కలిగి ఉండడంలోనే గొప్పతనం ఉంది. -అరిస్టాటిల్

అర్హత వలన విశ్వాసం పెరుగుతుంది. విశ్వాసం వలన ఉత్సాహం కల్గుతుంది. ఉత్సాహంతో ప్రపంచాన్నే జయించవచ్చు. -వాల్టర్ కేటింగ్ హౌస్

అర్హతలను బట్టిగాక, వాటిని వినియోగించుకునే తీరును బట్టి వ్యక్తి ప్రతిభను అంచనా వేయాలి. –చెరాన్

అర్హత అంటే ఏమిటి? ఒక వ్యక్తి మరొక వ్యక్తి గురించి చెప్పే అభిప్రాయమే అర్హత. -విలియం పాలే

హోదా లేకుండా అర్హత జీవించగలదు కాని, ఏదో కొంత అర్హత లేనిదే హోదా ఉండదు. -రోష్ ఫోకాల్డ్

నిజమైన అర్హత నది లాగానే లోతు పెరిగే కొద్దీ గోల చేయడం తగ్గుతుంది. -హాలీఫాక్స్

యోగ్యత అల్పుల మనస్సులలో అసూయకు, ఉన్నత హృదయాలలో అనుకరణకు దోహదం చేస్తుంది. -ఫీల్డింగ్

మనం దేనికి అర్హులమో అదే మనకు లభిస్తుంది. -వివేకానంద

నీ అర్హత రాణించాలంటే ఇతరుల గొప్పతనాన్ని గుర్తించు. -సామెత

అలంకరణ

25 మతం కూడా ప్రసాదించలేని అంతర్గత ప్రశాంతతను మంచి వేషధారణ ఇవ్వగలదు.-రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

సిగ్గు, సింగారంతో స్త్రీలు తమ అందాన్ని ఇబ్బడిముబ్బడి చేసుకుంటారు. -రోష్ ఫోకాల్డ్

శోభలన్నీ అల్పత్వానికి చిహ్నాలే. -లవటర్

అలంకారం ప్రధానం కాదు. వాస్తవాలే విజ్ఞులను పాలిస్తాయి. –పెన్

అలవాట్లు

అలవాటు అలవాటే. ఎవరూ దాన్ని ఒక్కసారి డాబామీద నుంచి క్రిందకి విసిరి వేయలేరు. దానిని మెట్ల మీద నుంచి మెల్లగా క్రిందకు దించాలి. -మార్క్ ట్వెయిన్

మీ ప్రమాణ పత్రాలను ఒక పర్యాయం ధృవపరుచుకోవడం మంచి అలవాటు. -రూత్

అలవాటును ప్రతిఘటించకపోతే అది త్వరలో అత్యవసరంగా మారుతుంది. -సెయింట్ ఆగస్టిన్

అలవాట్లు సర్వశక్తివంతమైనవి. - వోవిడ్

ఆలోచనా రహితమైన మందను అలవాట్లు పాలిస్తాయి. -విలియం వర్డ్స్ వర్త్

అలవాట్లు మానవుణ్ణి కబళిస్తాయి. కనుక ఆలోచించి చెడ్డ అలవాట్ల నుండి మనం తప్పించుకోవాలి. - గాంధీజీ

మన అలవాట్లే మన సత్ప్రవర్తనకు ప్రతిబింబాలు. -సిడ్నీస్మిత్

అలవాటు తాడులాంటిది. ప్రతిరోజు ఒక దారం పోగుతో దాన్ని కలిపి నేస్తే అది తెంచటానికి వీలుకానంత బలంగా మారుతుంది. -హోరేస్ మాన్

మానలేని అలవాటు అది ఏదైనా - మత్తుమందు కానీ, మద్యం కానీ, ఆదర్శవాదం కానీ చెడ్డదే. -కార్ల్ జంగ్

అలవాటు అనేది మానవ స్వభావాన్ని నియంత్రించే చట్టం లాంటిది. -కార్టెల్

పొగత్రాగే అలవాటు మానుకోగల్గడం నాకు చాలా సులభం. దాన్ని నేను కొన్ని వేలసార్లు మానుకున్నాను.-మార్క్ ట్వైన్

అనిశ్చిత స్థితినే అలవాటుగా జీవించే వాడిని మించిన అభాగ్యుడు లేడు. -డబ్ల్యు .జేమ్స్

అలవాటు ఒక ఇనుప చొక్కా వంటిది. -చైనీస్ సూక్తి

అలవాటు ఓ సత్య పరీక్షలాంటిది. చిన్నప్పటి నుండి అదే చేస్తున్నాను కనుక అది యదార్థమే. -జార్జికాబి

అలవాటు సమాజం యొక్క పరిభ్రమించే పెద్ద చక్రం లాంటిది. అది దాని యొక్క అత్యంత విలువైన సంప్రదాయక ప్రతినిధి. -విలియం జేమ్స్

సేవకులలో ఉత్తముడు లేదా యజమానులలో అధముడు వంటిది అలవాటు.-ఎమాన్స్

మనిషి తత్వం ఎప్పుడూ ఒకటే; అలవాట్ల కారణంగానే అతడు ఇతరులకు దూరమవుతాడు. -కన్ఫ్యూషియస్

ఒక వ్యక్తికి ఏ అలవాట్లూ లేవంటే అతనికి ఏ ప్రత్యేకతలూ లేవనే అర్థం. అనామిక

అన్నీ అలవాట్ల ఫలితాలే; ప్రేమకూడా. –వాలెనార్గ్స్

అల్పత్వం

అల్ప విషయాలు అల్ప మనస్సులను ఆకర్షిస్తాయి. -డొరిస్ లెస్సింగ్

అల్ప మనస్సులు అల్ప విషయాలకే గాయపడతాయి. -రోష్ ఫోకాల్డ్

చిన్న చిన్నగా తప్ప దేనినీ సాధించలేము. -బోడేలైర్

సామాన్యులు అతి చిన్ని విషయాలకే వ్యధచెందగా, గొప్పవారు అలాంటి విషయాలను చూచినా అంతగా పట్టించుకోరు. - రోష్ ఫోకాల్డ్

అల్ప విషయాలే పరిపూర్ణత్వానికి దోహదం చేస్తాయి కాని, పరిపూర్ణత్వం మాత్రం అల్ప విషయం కాదు. -మైకెలాంజలో

అల్ప విషయాలే మానవునికి మార్గదర్శకం అవుతాయి. -నెపోలియన్

గొప్ప యోగ్యత లేదా ఘోరపరాజయం నీకు కీర్తిని లేదా అపఖ్యాతిని తెస్తాయి. అయితే, శ్రద్ధ వహించినా వహించకపోయినా అత్యల్పమైన చిన్న విషయాలు, చిన్ని గౌరవాలు ప్రజాబాహుళ్యం నిన్ను గౌరవించేట్లు లేదా అసహ్యించుకునేట్లు చేస్తాయి. -చెస్టర్ ఫీల్డ్

సామాన్య విషయాల నుండి అసామాన్య ఫలితాలు లభిస్తాయి. యాదృచ్ఛికంగా పలికిన పలుకు, భుజాన్ని తట్టడం, ఒక పైసా విసరడం మొదలైనవి నా దృష్టిలో సామాన్య విషయాలే. -బ్రౌస్ బార్టన్

అల్ప విషయాలను గురించి అతిగా యోచించేవారు గొప్పవారుగా ఎదగలేరు. - రోష్ ఫోకాల్డ్

గొప్పవ్యక్తి ఉన్నతిని గుర్తించలేక పోవడమే అల్పబుద్ధికి సంకేతం. -థామస్ కార్లైల్

అల్పులను సంతృప్తి పరచడమంత నికృష్టమైన ఆనందం మరొకటి ఉండదు. -ఆర్థర్ హ్యూబ్ క్లైబ్

అల్పుడు తన మనసులోనిదంతా వెళ్ళగక్కుతాడు. -బైబిల్

అల్పమైన విషయాలను అల్పంగా అభిమానించేవాడే అల్పుడు. -విలియం యం.థాకరే

అల్పుడికి అధికారమిస్తే, మంచివాళ్ల నందరినీ వెళ్లగొడతాడు. -వేమన

ఉన్నత లక్ష్యాలు లేని వాళ్లు అల్ప విజయాలకే ఆనందపడతారు. -లాంగ్ ఫెలో

ఉదయ కాలపు ఎండలో మన నీడ చాలా పెద్దదిగా వుంటుంది. రాను రాను మధ్యాహ్నానికి చిన్నదై పోతుంది. అల్పబుద్ధి గల వాళ్ల సంస్కారం కూడా అంతే. -భర్తృహరి

గొప్పవారు తక్కువ మాటలలో ఎక్కువ విషయాల్ని చెబితే, అల్పులు ఎక్కువ మాటలు వాడినా ఏ విషయాన్ని చెప్పరు.

అల్లుడు

అల్లుడు జామాతా దశమో గ్రహః. -సంస్కృత సూక్తి

అల్లుని మంచి తనంబును, తెల్లని కాకులును లేవు తెలియర సుమతీ. -సుమతీ శతకం

అవకాశం

ఒక అవకాశాన్ని ఎలా చేజిక్కించు కోవాలో తెలుసుకున్న తర్వాత ఒక ప్రయోజనాన్ని ఎప్పుడు పోగొట్టుకోవాలో తెలుసుకోవడం జీవితంలో తెలుసుకోవలసిన విషయం. -డిజ్రాయలి

అవకాశం లేని సామర్థ్యం నిరుపయోగం -నెపోలియన్

సంకోచం మూలంగా తరచు అవకాశం జారిపోతుంది. -లాటిన్ సామెత

ఈ భూమి మీద రక్షణ లేదు. అవకాశం మాత్రమే ఉన్నది. -జనరల్ డౌగ్లాస్

అవకాశాలన్నింటినీ ఉపయోగించుకున్నవారే గొప్పవారవుతారు. -రోష్ ఫోకాల్డ్

అవకాశం వచ్చినప్పుడు సర్వసన్నద్ధంగా ఉండటంలోనే విజయరహస్యం ఇమిడి ఉంది.- డిజ్రామలీ

అవకాశాల కనుగుణంగా జీవిస్తూ, వనరులను పెంచుకోవడమే మానవ ఆత్మయొక్క అద్భుత విజయం. – వాలెనార్గ్స

అవకాశానికి ముందు జుట్టు, వెనుక బట్టతల ఉంటుంది. జుట్టు పట్టుకొని ఆమెను నిలబెట్టవచ్చు కాని, దురదృష్టవశాత్తు ఆమె తప్పించుకుంటే మాత్రం ఇంక దేవునికి కూడా చిక్కదు. -లాటిన్ నానుడి

మనం ప్రతీక్షించకపోతే మన అవకాశాలను కోల్పోతాము. త్వరపడకపోతే వెనుకబడి పోతాము. –సెనెకా

మనతో కుస్తీ పట్టేవాడు మన శక్తిని, యుక్తిని పెంచుతాడు. మన ప్రత్యర్థినే మన నిజమైన సహాయకుడు.-ఎడ్మండ్ బర్క్

మంచి జరగడానికి అసాధారణ అవకాశాల కొరకు వేచి ఉండక, సాధారణ సంఘటనలను వినియోగించడం మంచిది. -జీన్ పాల్ రిక్టర్

రాని గొప్ప అవకాశం వస్తుందని ఎదురుచూస్తూ సోమరిగా ఉండే కన్నా, మనకు లభించే చిన్న చిన్న అవకాశాలను ఉపయోగించుకుని చేయగలిగిన పనిని బాగా చేయడం మంచిది. -హిల్ హౌస్

స్త్రీ ప్రేమను పొందడానికి ప్రథమ, ప్రధాన విషయం అవకాశమే. -థామస్ మూర్

ముఖ్య విషయాలకు సంబంధించినంత వరకు అవకాశాలను సృష్టించడం పైన గాక, వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందడం పై కేంద్రీకరించాలి. -రోష్ ఫోకాల్డ్

అవకాశాన్ని ఉపయోగించుకోగలవాడు అవకాశాన్ని సృష్టించుకోగలడు. -కొల్లిపర పాండురంగారావు

ఎన్నోపూలు వికసిస్తాయి ఎవ్వరూ చూడనిచోట, వాటి మాధుర్యం ఎడారి గాల్పుల్లో వృధా అవుతుంది.-థామస్ గ్రే

నేను సంఘటనలను నియంత్రించానని ఎప్పుడూ చెప్పుకోను. సంఘటనలే నన్ను నియంత్రించాయని ధైర్యంగా అంగీకరిస్తాను. -లింకన్

సామాన్యుడు అవకాశం కోసం ఎదురు చూస్తే, ఉత్సాహవంతుడు అవకాశాన్ని కల్పించుకుంటాడు.-స్వామి సచ్చిదానంద

నేను మారినప్పుడల్లా తనూ మారేవాడు,నేను తలూపితే తనూ తలూ పేవాడు నాకు మిత్రుడిగా అవసరం లేదు. ఆ పనులు నా నీడైనా ఇంకా బాగా చేస్తుంది. -ఫ్లూటార్క్

అవకాశాలు అరుదుగా అందుతాయి. ఒకసారి చేజార్చుకుంటే మళ్ళీ దొరకటం కష్టం. –హెన్రీసింగర్
అవకాశం దొంగని చేస్తుంది. -ఫ్రాన్సిస్ బేకన్
జీవితంలో అరుదుగా వచ్చే అవకాశం లభించినపుడు, మనిషి మీనమేషాలు లెక్కించుకుంటూ వెనుకాడకూడదు. -డేల్ కార్నిగే
వృద్ధ సింహం చచ్చిపోతే, ప్రతి గాడిదా వచ్చి దాన్ని తన్నాలనుకుంటుంది. -శామ్యూల్ పార్
ఉన్న అవకాశాలను వాడుకోలేని వారు ఎన్ని అవకాశాలు ఇచ్చినా ఏమీ చేయలేరు. -డా||అంబేడ్కర్
బలహీనులు అవకాశం కోసం ఎదురు చూస్తే బలవంతులు అవకాశాలను సృష్టించు కుంటారు. -మార్టిన్
మానవుని అత్యాపదయే దేవునికి అవకాశం. -జాన్ ఫ్లావెల్
నేను మీ ఇంటి తలుపు తట్టినప్పుడు మీరు లేకుంటే, మరొక్క మారు నేను మీ ఇంటికిరాను అని చెప్పినవారు తప్పుచేసినట్లే. నిజానికి ప్రతిరోజూ మీ ఇంటి బయట నిలబడి నిద్రలేపి, పోరాడి విజయలక్ష్మిని చేపట్టమని మిమ్మల్ని ప్రోత్సహిస్తుంటాను. -వాల్టర్ మలోన్
ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కమారైనా అదృష్ట దేవత తలుపు తడుతుంది. వివేకి బుద్ధి పూర్వకంగా అతిథిని ఆహ్వానించి, ఎప్పటికీ కొరత లేకుండా చూసుకొంటాడు. -ఎల్.జె.బేట్స్
ఓ కొమ్మమీదో, ఓ గూటిలోనో ఎక్కువ సేపు ఉండని పక్షిలాంటిది అవకాశం. -క్లాడ్ మాక్ డొనాల్డ్
ఒక అవకాశం చేజారిపోతే కన్నీళ్ళు పెట్టుకొని విచారించకు. మరొక అవకాశం చేజారిపోకుండా జాగ్రత్తపడు. - బార్బడోస్ అడ్వకేట్
అవకాశం వచ్చి రెండు సార్లు తలుపు తడుతుందని ఎన్నడూ ఆశించకు. –కాంఫర్డ్

అవమానం

అవమానం కన్నా గాయం త్వరగా మానిపోతుంది. –ఫిలిప్ డార్మెర్
శారీరక గాయాన్ని త్వరగా మరచిపోతాము గాని, అవమానాన్ని అంత తేలికగా మరచిపోలేము. -లార్డ్ చెస్టర్ ఫీల్డ్
అవమానంతో జీవించడం కంటే యశస్సుతో మరణించడం మేలు.- షోతారుస్థ్ వెల్టీ
ఒక వ్యక్తిని అవమానించడం అంటే దైవసృష్టి మొత్తాన్ని అవమానించడమే. - గాంధీజీ
అవమానాన్ని భరించి, సర్దుకొని పోయేవాడిలో ఎంతో గొప్పతనం దాగి ఉంది. -బార్బడోస్ అడ్వకేట్

అవమానం అనేది చెల్లని నాణెం వంటిది. అది మన చేతికి రాకుండా చేయలేము కనుక, దానిని స్వీకరించకుండా ఉండటమే మేలు. -స్పర్జియన్

అవమానాలకు తలవంచటమే వాటికి గురికావడానికి కారణం. తాను నిర్బంధంగా రాబట్టుకోదలచిన గౌరవాన్ని ఏ మనిషీ పొందలేడు. -హాజ్లెట్

అవమానించబడటానికి అవకాశం కల్పించే వ్యక్తి దానికి అర్హుడే. – కార్నిల్

అవసరం

నీ శారీరక అవసరాలచే శిక్షింపబడడం గాక, వాటిని శిక్షించడం నేర్చుకో. -టిరియస్ మాక్సియస్

అవసరం ఉత్తముణ్ణి టక్కరి వాణ్ణి చేస్తుంది. -డేనియల్ డీఫో

అపారంగా ఇవ్వటం కాదు, అవసరాన్ని కని పెట్టి ఇవ్వటమే ఔదార్యం. - కొల్లిపర పాండురంగారావు

అవసరమే సృష్టికి మాతృక. -లాటిన్ సూక్తి

అవసరానికి చట్టాలు తెలియవు. -సెయింట్ ఆగస్టిన్

అవసరమే అసలైన సృష్టికర్త. ఆవిష్కరణకు అదే మాతృక. -ప్లేటో

నీ ప్రక్క వాని ఇల్లు తగులబడుతుంటే, నీ అవసరానికి ముప్పు వాటిల్లిందని గుర్తుంచుకో. -హోరేస్

అవసరం పిరికివాడిని ధైర్యవంతుడిగా మారుస్తుంది. -శామ్యూల్ బట్లర్

నువ్వు కోరింది నీకు అందకపోతే అది నీకు అంతగా అవసరం లేదన్నమాట.-బార్బడోస్ అడ్వకేట్

అవివేకి

నదిని దాటుతూ గుజ్జాలను మార్చటం అవివేకి లక్షణం. -అబ్రహం లింకన్

బుద్ధి హీనుడైతే గాని ఒకే గోతిలో రెండుసార్లు పడడు. -టర్కీ సామెత

వివేక హీనునికి శాస్త్ర జ్ఞానం, గ్రుడ్డివానికి స్వహస్త దీపం లాగా నిష్ఫలం. - నీతి చంద్రిక

తమ అవివేకాల నుండి ప్రజల్ని కాపాడటం అంటే ప్రపంచాన్ని మూర్ఖులతో నింపడమే అవుతుంది. - హెర్బర్ట్ స్పెన్సర్

రథచక్రం మీద కూర్చున్న ఈగ “అబ్బ! నేను ఎంత దుమ్ము లేపుతున్నాను” అనుకుంటుంది.-లా ఫౌంటేన్

వివేకి ఎన్ని శోక భయావహ స్థితులు ఎదురైనా అవివేకిలాగా విచారించడు. -మహాభారతం

అవివేకిని అతని అవివేకాని కనుగుణంగా ఉపయుక్తంగా మార్చుకుందాం. -జోసఫ్ కన్ రాడ్

మనం పిచ్చివారిగా నటిస్తే నాటక స్థలం ఎంత పెద్దదిగా విస్తరిస్తుంది! ప్రేక్షకులు ఎంత సేపు ఉత్సాహంగా కూర్చుని వంతపాడుతూ, చప్పట్లు కొడుతూ వుంటారు! –లాండర్

కాంతి చీకటిని అధిగమించినట్లు, విజ్ఞానం అవివేకాన్ని అధిగమిస్తుంది. విజ్ఞుని కళ్ళు అతని తలలో వుంటే, అవివేకి చీకట్లో నడుస్తుంటాడు. -బైబిల్

ఈ మానవమాత్రులు ఎంత అవివేకులు- షేక్ స్పియర్

మానవులు కపటికి కిరీటం ఇచ్చి, అతని పరికరంలా పని చేసిన బంట్రోతును శిక్షిస్తారు. కనుక దేవా! అవివేకినైన నన్ను రక్షించు. -ఇ.ఆర్.సిల్

పట్టణంలోని అవివేకులంతా మన వైపే వున్నారు కదా? మరి ప్రతి పట్టణంలోను అంతకన్నా పెద్ద మెజారిటీ ఏముంటుంది? -మార్క్ ట్వైన్

మనిషి తన 30వ ఏట తాను అవివేకినని అనుమానిస్తాడు. 40వ ఏట అది నిజమని తెలుసుకొని, పథకాన్ని రూపొందిస్తాడు. 50వ ఏట ఆలస్యం చేసినందుకు నిందించుకొని తన లక్ష్యసాధనకు నిర్ణయించుకుంటాడు. అలా నిర్ణయించుకుంటూ .... అలానే మరణిస్తాడు. -ఎడ్వర్డ్ యంగ్

తన కూత వినడానికి సూర్యుడు ఉదయించాడనుకునే కోడిపుంజు వంటివాడు అవివేకి. -జార్జి ఇలియట్

తెలివైన వారు అవివేకుల నుండి నేర్చుకున్నంతగా అవివేకులు తెలివైన వారి నుండి నేర్చుకోలేరు. -కాటో

అవివేకిని చూడకుండా ఉండాలంటే ముందుగా మీ ఇంట్లోని అద్దాన్ని పగులగొట్టు. -రబెలాస్

అవివేకి మిత్రునితో స్నేహాన్ని పెంచుకోవడమంటే రేజర్‌తో నిద్రించడమే అవుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

అమాయకుడైన అవివేకి కన్నా తెలివైన అవివేకి పెద్ద అవివేకి. -మోలియర్

అన్నీ చదివి కేవలం గుర్తుంచుకునే వాడు తెలివైన అవివేకి. -జోష్ బిల్లింగ్స్

తాను విన్నదంతా విశ్వసించేవాడు నిజమైన అవివేకి. - ఆస్టిన్ వోమాలే

అవివేకులకు ఆయాసం ఉండదు. అది తీక్షణ బుద్ధి గల వారి లక్షణం. - గోథే

అసంతృప్తి

వక్రబుద్ధి, అసంతృప్తితో చిరచిరలాడే స్వభావం ఎక్కడ వుంటాయో అక్కడ ఎలాంటి జీవితమైనా అసంతృప్తి చెందుతుంది. -సిసిరో

మొత్తాన్ని అపార్థం చేసుకోవడం కన్నా, స్వల్పంగానైనా అర్థం చేసుకోవడం మిన్న. -సిసిరో

అసంతృప్తులైన అల్ప మనస్కులు తుఫానులో చిక్కుకున్న ఎలుగుబంటి పిల్లలాగా ఎప్పుడూ చిటపటలాడుతుంటారు. -జాన్ రాండల్స్

అన్నీ తెలుసుకొని, అన్నింటినీ బోధిస్తూ కూడా అసంతృప్తి చెందే వ్యక్తి అజ్ఞానితో సమానుడే. -కురల్

ఏ దేశానికైనా, ఏ మనిషికైనా ప్రగతిపథంలో పయనించడానికి అసంతృప్తి తొలిమెట్టు అవుతుంది. -ఆస్కార్ విల్డ్

పెరుగుతున్న సౌకర్యాల మధ్య తరుగుతున్న సంతృప్తిలోనే మానవజాతి విషాదం దాగి ఉన్నది.- కొల్లిపర పాండురంగారావు

అసమానత

అసమానతలు లేని సమాజం అసంభవం. నీతి నియమాలు లేని అసమానత దుర్లభం. –నెపోలియన్

అసాధ్యం

కష్టం అంటే వెంటనే చేయగలిగింది, అసాధ్యం అంటే సాధించడానికి కొంత సమయం పట్టేది అని అర్థం. - జార్జి శాంతాయన

అసాధ్యం - ఇలాంటి పనికిమాలిన పదాన్ని మరల వినకుండా చెయ్యి. -మిరాబు

అసాధ్యం? ఇది మంచి ఫ్రెంచిపదం కాదు. -నెపోలియన్

ఏదీ అసాధ్యం కాదు. కొన్ని సందర్భాలలో ఒక సాకుగా మాత్రమే 'అసాధ్యం' అని చెబుతుంటాము. -రోష్ ఫోకాల్డ్

సాధ్యానికి చేరువవడానికి గాను అసాధ్యానికి గురి పెట్టాలి. -థామస్మన్

అది అసాధ్యం కనుక దానిని నమ్ముతాను. -టెర్ టూలియన్

మూఢుల నిఘంటువులో మాత్రమే కన్పించే మాట-అసాధ్యం. -నెపోలియన్

అసాధ్యాలను సుసాధ్యం చేసుకునే వారంటే ప్రపంచంలో అందరూ అమితంగా ఇష్టపడతారు. -గోథె

కాస్త ప్రయత్నిస్తే 'అసాధ్యము'ను 'ఆ! సాధ్యమే' చేయవచ్చు. - శామ్యూల్ గోల్డ్ విన్

'అసాధ్యం ' అన్న పదమే అర్థరహితమైనది. -మిరాబే

నా నిఘంటువులో 'అసాధ్యం ' అనే పదానికి చోటు లేదు. -నెపోలియన్

ఏ పనైనా సాధ్యం అనుకొనే వ్యక్తికి మాత్రమే ఏదీ అసాధ్యం కాదని గ్రహించాలి. -ఐన్ స్టీన్

అసూయ

ఇతరుల పైన నమ్మకం లేకకాదు, ఆత్మవిశ్వాసం నశించడం వల్లనే అసూయ ఆవిర్భవిస్తుంది. -మూబిన్ క్లాషర్

అతిశయం నుండి అసూయ జనిస్తుంది. -రూసో

అసూయ అనే రాక్షసి మనసును పట్టిన పిశాచం లాంటిది. -జాన్ డ్రైడెన్

ఇతరులను చూచి మనం అసూయ పడుతున్నామంటే,మన అల్పత్వాన్ని అంగీకరిస్తూ బాధపడుతున్నామని అర్థం. -జూలీ జెన్నీ ఎలియనోర్

అమాయకులను చూచి ఆగ్రహిస్తామే కానీ, వారిని చూచి అసూయ చెందం.-జాన్ గే

అన్ని దుర్గుణాలలో అసూయ దుష్టమైనది. దాని శక్తిగూడా అపారమైనది. -జి.యం.బారి

అసూయ అంధురాలు. -లారెన్స్ డ్యూరెల్

అసూయ, కోపాలు జీవిత కాలాన్ని తగ్గిస్తాయి. -బైబిల్

ఇతరుల ధనానికి,బలానికి,విద్యకు,తేజస్సుకు మనస్సులో తపించి అసహ్యపడే నరుడు రోగం లేకుండగనే వేదన పడతాడు. -భారతం విదురనీతి

అహంకారానికి పుట్టిన అజ్ఞానపు శిశువు అసూయ. - పియరీ ఆగస్టిన్

అసూయ మనసు నావరించిన కామెర్ల వ్యాధి. -స్వామి సుందర చైతన్యానంద

లోకుల సుఖాలను చూచి పొర్లి పొర్లి యేడ్చే పాపికి సుఖం లేదు. పరులమేలే తన మేలనుకొనే నేర్పరికి సుఖాలు కోకొల్లలు. -గురజాడ అప్పారావు

ఈర్ష్యలేని వాడు ఇహపరాల్లో కూడా పూజ్యుడే. -శ్రీ మహావిష్ణువు

ఆకుపచ్చని కళ్ళ రాకాసి - అసూయ. -షేక్స్పి యర్

అసూయకు సెలవుదినం లేదు. -ఫ్రాన్సిస్ బేకన్

స్వచ్ఛమైన పోటీ ఆరోగ్యకరమైనదైతే, అసూయ, ద్వేషాలతో కూడిన పోటీ ప్రాణాలు తీసే రోగం లాంటిది. -బార్బడోస్ అడ్వకేట్

నన్ను మెచ్చుకోలేదని కాదురా నా ఏడుపు.
వాణ్ణి - మనవాణ్ణి మెచ్చుకుంటున్నారనే నా ఏడుపు. -భమిడిపాటి కామేశ్వరరావు

అసూయ భూతద్దంలో,అల్ప విషయాలను పెద్దవిగా, మరుగుజ్జులను మహాకాయులుగా, నిజాలను అనుమానాస్పదాలుగా చూపుతుంది. -సర్వాంటెస్

అభినందించటం తప్ప అసూయ ఎరుగనివాడు ఎంతో అదృష్టవంతుడు. -బార్బడోస్ అడ్వకేట్

అసూయాపరులు తమ విందును విషంగా మార్చుకుని భుజిస్తారు. -లా ఎన్ క్లాస్

నీచులు ఉన్నతులకు సమర్పించే వికృత శ్రద్ధాంజలి అసూయ.- డి.పుల్సే
ద్వేషంకన్నా రాజీపడనిది అసూయ. - రోష్ ఫోకాల్డ్
అసూయ యొక్క క్షుద్రత్వమే అన్నింటికన్నా బాధాకరమైనది. బోనులోని ఎలుక లాగా ద్వేషం అనే చిక్కని వలయంలో అది చిక్కుకుపోతుంది. -కార్ల్ ఆల్స్ ఫర్
గొప్పవానిగా జన్మించడం అంటే అసూయ లేనివానిగా వుండడమే. -రోష్ ఫోకాల్డ్
పురుగు దుస్తుల్ని పిప్పిచేసినట్లు, అసూయ మానవుణ్ణి హరించివేస్తుంది. -సైంట్ క్రిసోస్టమ్
అసూయ, భయం అనే గుణాలకు మాత్రమే ఆనందం అతకదు. -కొలియన్స్
మానవులు దేనిని చూచి అసూయ చెందుతారో దానినే అతిగా అసహ్యించుకుంటారు. -హెచ్.ఎల్.మెన్ కెన్
సాత్వికుణ్ణి చేతగాని వానిగా, శాంతచిత్తుని పిరికివాని గాను, సద్వక్తను వాచాలుని గాను, మునిని మూగవానిగాను అసూయాపరులు అభివర్ణిస్తారు. - కొల్లిపర పాండురంగారావు

అస్పృశ్యత

పాషాణపు చుక్క పాలను విషం చేసినట్లు అస్పృశ్యత హిందూ మతాన్ని కలుషితం చేస్తున్నది.- గాంధీజీ
అస్పృశ్యులంటూ మనం అందరిని దూరంగా నెడుతుంటే, మనల్ని అవతలికి నెట్టి ప్రపంచం ముందుకు పోతుంది. -నార్ల వెంకటేశ్వరరావు.
కులం పేరడిగి తక్కువ చేస్తే బాకుతో క్రుమ్మినట్లుంటుంది, చెప్పటానికి సిగ్గౌతుంది.-గుర్రం జాషువా
నన్ను తాకకు అనేది ఓ మానసికమైన జబ్బు. గుర్తుంచుకోండి. వ్యాప్తియే జీవనం, సంకుచితమంతా మరణం. ప్రేమ ద్వారా అందరినీ నీలో ఇముడ్చుకోవచ్చు. -స్వామి వివేకానంద
బానిసత్వంతో పోలిస్తే అస్రృశ్యత మరింత క్రూరమైనది. -అంబేద్కర్
అస్రృశ్యత అస్పృశ్యులను, హిందువులనే కాక, చివరకు దేశాన్నే నాశనం చేసింది.-అంబేద్కర్

అహం

'నేను చెబుతున్నాను' అనడం ఎప్పుడూ అనుమతించదగింది కాదు.-శ్రీమతి నెకర్
అందానికి రంగు పూయడం ఎలాంటిదో, ప్రకృతికి అహం అలాంటిది. అది అనవసరమే గాక, అభివృద్ధి పరచాల్సిన దానిని బలహీనపరుస్తుంది.- పోప్
'మేము అనివార్యం' అని భావించిన అసంఖ్యాక వ్యక్తులతో ప్రపంచంలోని ఈ సమాధులు నిండిపోయాయి. -చార్లెస్ డిగాల్

నీవు తక్కువ, నేను ఎక్కువ అనే భావంకంటే ప్రమాదకరమైన వ్యాధి మరొకట లేదు. - బి.ఆర్.అంబేద్కర్

అహంలో అంతా వుంది. సంస్కృతంలో 'అ' మొదటి అక్షరం అయితే, 'హ' చివరిది. అందుకే అహాన్ని తెలుసుకుంటే అంతా తెలుసుకున్నట్లే. -రమణ మహర్షి

అహం ఎక్కువ ఉన్న వ్యక్తి అందరి ద్వేషానికి పాత్రుడవుతాడు. -వర్ధమాన మహావీరుడు

అహం అంతరించటమే ధ్యాని యొక్క గుప్త మరణము. -స్వామి చిన్మయానంద

అహింస

జీవహింస చేయకుండా జీవించే వాడిని కాలయముడు కూడా కనికరిస్తాడు. -తిరుక్కురల్

అహింస సర్వప్రాణులకు మాతృమూర్తి వంటిది. -గాంధీజీ

అహింస ఎదుట హింసవలెనే, సత్యము ఎదుట అసత్యం శాంతించాలి. -గాంధీజీ

అహింస నా నమ్మకంలో మొదటి అధ్యాయం. - గాంధీజీ

ఆందోళన

పనికంటే వ్యాకులపాటు వల్లనే ఎక్కువమంది చనిపోతుంటారు. అందుకు కారణం ఎక్కువమంది పనిచేయకుండా వ్యాకులం చెందడమే. - అనామిక

ఆంధ్రుడు

ఆంధ్రుడు అనంత వాది. -భమిడిపాటి కామేశ్వరరావు

మంచి మనసెదురైన మాల లిచ్చేవాడు, చిక్కు లెరగని వాడు చిత్తాన పసివాడు, భాయి భాయి అన్న చేయి కలిపేవాడు, తిక్క రేగిందంటే డొక్క చించేవాడు, , ఎవడయ్యా ఎవడువాడంటే, ఇంకెవడయ్యా తెలుగువాడు! - సి.నారాయణ రెడ్డి

అచ్చు తప్పులేని ఆంధ్ర భాషా గ్రంథం, అతిశయోక్తి లేని ఆంధ్ర కవిత, అదిరిపాటులేని ఆంధ్రత్వం లేవు. -బండ్లమూడి సత్యనారాయణ

ఆధ్యాత్మికత

ఆధ్యాత్మిక జ్ఞానం కాని, అనుభవాలు కాని ఏ కొద్దిమందికో పరిమితం కాకూడదు. శాస్త్ర ఫలితాలవలె అవి అందరి చేరువలోకి రావాలి. –ఆర్థర్ ఆర్న్

ఆకలి / ఆహారం

ఆకలితో నకనకలాడే వ్యక్తి దేవుడిని పూజించలేడు; పొరుగు వారిని ప్రేమించలేడు. -ఉడ్రో విల్సన్

ఆకలితోవున్న కడుపుకు చెవులుండవు. -లా ఫొంటేన్

కొంచెం ఆకలితో భోజనం వద్దనుండి లేస్తే ఆకలి లేకుండా మరెప్పుడూ భోజనానికి కూర్చోవు. -పెన్

ప్రపంచంలో అత్యంత బలవర్ధక ఆహారం "ఇంక వద్దు", "థాంక్యు" అన్న పదాలలో వుంది. -కాడెస్మిత్

వడ్డించిన ఆహారం కన్నా అతిథుల ఆనందమే నిజమైన విందుకు చిహ్నం. -క్లారెండన్

విందులు, పసందైన భోజనాలతో శరీరాన్ని పోషిస్తూ, ఆధ్యాత్మిక ఆహారం ఇవ్వకుండా ఆత్మను క్షోభ పెట్టేవాడు బానిసకు భోజనం పెట్టి, భార్య కడుపు మాడ్చేవాని వంటివాడు. -ఎడిసన్

ప్రతిరోజూ విందు భోజనాలు చేసేవానికి ఏరోజూ విందు చేయనట్లే. -సిమ్మన్స్.సి

అతను తీసుకునే ఆహారాన్ని బట్టి ఆ వ్యక్తిని గురించి చెప్పవచ్చు. - లుడ్విక్ ఫ్యూర్బా

ఆలోచన ఖచ్చితంగా పొట్ట పైన ఆధారపడి ఉంటుంది. అలాగని మంచి పొట్టలు గల వారంతా మంచి ఆలోచనాపరులని అర్థంకాదు. -వాల్తేర్

నువ్వు ఏమి భుజిస్తావో నాకు చెబితే నువ్వు ఎలాంటి వాడివో నేను చెబుతాను. -బ్రిలాట్

ఆకలితో వున్న మనిషి స్వేచ్ఛాజీవి కాదు. –అజ్లాయ్ స్టీవెన్సన్

కరువు, భోజన ప్రియత్వం కలసి ప్రకృతిని మానవ హృదయం నుండి గెంటివేస్తాయి. -థియోడర్ పార్కర్

నీవు భుజించే వాటి ద్వారానే తిలకిస్తుంటావు. –కార్లటిన్ ఫ్రెడరిక్

మొలకెత్తిన విత్తనాలు జీవితానికి జీవశక్తినిస్తాయి. -ముల్క్ రాజ్ ఆనంద్

తాజా కూరలను, పండ్లను పచ్చివి అనడం పెద్ద పొరపాటు. సూర్యరశ్మి చేత పచనం చేయబడి, తినడానికి తయారుగా ఉన్న ఆహారం అది. -ముల్క్ రాజ్ ఆనంద్

విందులో తక్కువగా, భోజన సమయంలో స్వల్పంగా భుజించు. - సర్వాంటెస్

రేపు మనం మరణిస్తాం కనుక ఈ రోజు హాయిగా తిని త్రాగుదాం. -బైబిల్

ఇతరులు తినడానికి జీవిస్తే, నేను జీవించడానికి తింటాను. -సోక్రటీస్

ఆకలితో ఉన్న వానికి అన్నమే దేవుడు. -గాంధీజీ

ఆకలికి, కోపానికి మధ్య ఉన్న గీత బహు పల్చనిది. -జాన్ స్టెయిన్ బెక్

ఆహారానికి మంచి రుచిని తెచ్చేది ఆకలి. - సోక్రటీస్

ఆయువును పెంచుకోదలిస్తే ఆహారాన్ని తగ్గించుకో. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

తన ఆకలిని సహించుకునే తపోధనుడి శక్తికన్నా, ఇతరుల ఆకలిని తీర్చే దానశీలి శక్తి మిన్న. -తిరువళ్ళువార్

ఆకలిని నీవు ఒక పచ్చడిగా, ఆరోగ్యానికి చికిత్సగా మార్చుకో. -థామస్ టస్సర్

చిక్కినదే తిండి! దాని మంచి చెడ్డల మదిలోన నెంచబోకు. -స్వామి వివేకానంద
తినడానికి తియ్యగా ఉండేవి, అరగడానికి ముందు చేదుగా ఉంటాయి. - షేక్ స్పియర్
కంటినిండా ఆకలి గల మానవునితో మతాన్ని గురించి చర్చించలేను. -జార్జి బెర్నార్డ్ షా
చద్ది అన్నం లేకుంటే కనీసం పరమాన్నమైనా పెట్టండి. - తమవంతు పని చేయకుండానే పూట పూట భోజనం పొందేవారు దొంగలు.- గాంధీజీ
కడుపు నిండడానికి అవసరమైన ఆహారానికి మించి కలిగివుండే హక్కు ఎవ్వరికీ లేదు. మిగిలింది అందరకు చెందాలి. -భాగవతం
ఆహారాన్ని దొంగిలించరాదని, బ్రిడ్జిల క్రింద పరుండరాదని రాజసంతో కూడిన నిష్పాక్షికతతో చట్టం సంపన్నులను, నిరు పేదలను ఒకేరీతిలో శాసిస్తుంది. -అనటోల్ ఫ్రాన్స్
ప్రపంచంలోని అత్యున్నత మేధావులలో ఒకరైన షేక్‌స్పియర్ రుచిగల ఆహారం కోరుకున్నారు. -హొరేస్ వాల్పోల్
రాళ్ళు రప్పలు తిని హరించుకోగల రోజున మరమరాలు కూడా దొరకవు. తీరా వజ్రాలు, వైఢూర్యాలు పోగేసుకున్నాక మరమరాలు కూడా అరగవు. -రేలంగి వెంకటరామయ్య
పని చేయకుండా సులభంగా సంపాదించగలిగేది ఒకటున్నది - అదే ఆకలి. - గోళ్ళమూడి గోపాలకృష్ణ మూర్తి
ఆకలితో వున్న వాళ్ళను అంకెల వివరాలతో తృప్తి పరచలేవు. -లాయిడ్ జార్జి
ఆహారాన్ని తగ్గించుకుంటే మానవ స్వభావాన్ని జయించినట్లే. -చార్లెస్ డికెన్స్
ప్రపంచంలో అత్యుత్తమమైన పచ్చడి ఆకలి. -ఎం.డి. సర్వాంటెస్
చెరసాలవలె, శత్రువువలె ఆకలి కూడా ఉత్తమ బోధకుడు. -బెనిటో ముస్సోలిని
పొట్టను గురించి ఆలోచించలేనివాడు బహుశా దీనిని గురించీ ఆలోచించలేడు. - శామ్యూల్ జాన్సన్
విజ్ఞానం అంటే దుఃఖం, ఆశ అంటే మోసం, మోహం అంటే వ్యసనం-ఇవేవీ లేకుండా జీవించవచ్చు కానీ, భుజించకుండా జీవించ గలిగేదెవరు? -ఓవెన్ మెరిడిత్
పరిమితులు లేని జనాభా జాతీయ నిష్పత్తిలో పెరిగితే, ఆహార ధాన్యాలు మాత్రం గణాంక నిష్పత్తిలో పెరుగుతాయి. -మాద్రూస్
మంచి మాటలు కాదు, మంచి ఆహారమే నన్ను జీవింపచేస్తుంది. -మోలియర్
జీవించటానికి భుజించాలే కాని, భుజించటానికి జీవించకూడదు. –మోలియర్
దైవం మనకు మంచి ఆహారాన్ని పంపుతాడు కాని, దెయ్యం వంట వాళ్ళను పంపుతుంది. - డేవిడ్ గారిక్

కవిత్వం, సంగీతం, కళ లేకుండా బ్రతకవచ్చు. మానవత్వం లేకుండా, హృదయం లేకుండా జీవించవచ్చు. స్నేహితులు లేకుండా, పుస్తకాలు లేకుండా బ్రతకవచ్చు కానీ, నాగరిక మానవుడు వంటవాళ్ళు లేకుండా జీవించలేడు. -ఓవెన్ మెరిడిత్

మితిమీరిన తిండి మెదడును, ఆత్మను చంపివేస్తుంది. చాలీచాలని కూడు శరీరాన్ని నశింపచేస్తుంది.-బైబిల్

ఉల్లాసపు చూపుతో కలిపి వడ్డిస్తే మామూలు వంటకమే విందు అవుతుంది. -హెర్బర్ట్

ఆచరణ

ఇతరులకు నీవు బోధించేదే ఆచరణలో పెట్టు. - ఎడ్వర్డ్ యంగ్

మంచి అభిప్రాయాలు, ఆలోచనలు ఉండగానే సరిపోదు. వాటిని తు.చ.తప్పక ఆచరణలో పెట్టాలి. -స్వామి వివేకానంద

మందీ మార్బలం గాని, అధికారం గాని, సంపద గాని, పాండిత్యం గాని, వాగ్ధాటి గాని, మరేమైనా గాని శాశ్వతం కావు. శాశ్వతంగా నిలిచేది పవిత్రత, ఆచరణ - ఒక్క మాటలో అనుభూతి, సాక్షాత్కారం. -స్వామి వివేకానంద

కోటి రూపాయల వ్యర్థ వాగ్దానం కంటే, గోరంత సత్వర సహాయం విలువైనది.- కొల్లిపర పాండురంగారావు

మన పూర్వ ప్రముఖులను మాటలతో కీర్తించడం కంటే, చేతల ద్వారా వారిని అనుసరించడం అత్యంత గౌరవంగా ఉంటుంది. -హారేస్మాన్

కలలు కనటం తప్పుకాదు. అయితే మంచి కలలు కని వాటికి జీవం పోయాలి. -పాల్ హారిస్

మన గురించి తీర్పు చెప్పేటప్పుడు / విచారణ జరిగేటప్పుడు మనం ఏ ఏ గ్రంథాలు చదివామో అడగరు, ఏమేమి చేశామో అడుగుతారు. -స్వామి చిన్మయానంద

మహర్షుల మార్గం ఆచరించడమే కాని, పోటీపడటం కాదు.-లావోజు

ఆశయాలను ఆచరణలో పెడితే, మనిషి మహనీయుడవుతాడు. - డా||అంబేద్కర్

ఆచరణగా పరిణమించకపోతే ఆలోచనకు పరిపూర్ణత్వం సిద్ధించదు. ఆచరణ మానవుని ఆలోచనలకు హద్దు లేర్పరుస్తుంది. -గాంధీజీ

నీ కలం నాగలిగా వుండి నీవు పొలానికి వెయ్యి మైళ్ళ దూరంగా ఉన్నపుడు వ్యవసాయం చాలా సులువు అనిపిస్తుంది. -డ్వైట్ ఐసన హోవర్

మానవుడు తన గమ్యాన్ని ఆచరణ ద్వారానేగాని, ఆకాంక్ష వల్ల మాత్రం మార్చుకోలేడు. -స్వామి చిన్మయానంద

సామర్థ్యంకన్నా ఉత్సాహం మిన్న. ఉత్సాహం కన్నా ఆచరణ మిన్న. -స్వామి వివేకానంద

అన్నీ ఆచరించే వాడికి ఏదీ అవసరం లేదు కానీ ఏదీ ఆచరించ లేని మనకు అన్నీ అవసరమే. ఏముందిలే అని తీసివేయకూడదు. ప్రతిదీ చేయాల్సిందే. -అమ్మసూక్తి

నేర్చుకోవడం సులభం,నేర్పడం మరీ సులభం. కాని ఆచరించడమే అతి కష్టం. -రోస్ పాల్

ఒకటి సిద్ధాంతపరంగా బాగా ఉన్నప్పటికీ, ఆచరణలో వినాశకరం కావచ్చు. మరొకటి సిద్ధాంతపరంగా బాగా లేనప్పటికీ ఆచరణలో అద్భుతమైనది కావచ్చు. -ఎడ్మండ్ బర్క్

బకెట్ల కొద్దీ సలహాలిస్తాం కాని, ఒక్క చెంచాడు కూడా ఆచరించం. –ఆల్జర్

ఆలోచించి మరీ నిర్ణయం తీసుకోవాలి - ఆ తరువాత ఆచరణకు ఆలస్యం చేయగూడదు. - తిరువళ్ళువార్

మాటలకంటే చేతలు, ప్రగల్భాలకంటే పనులు శ్రేష్టమని తరతరాలుగా హితవు చెబుతూనే ఉన్నారు. -లాంగ్ ఫెలో

మూలసూత్రాలు ఆచరణలో కష్టంగా ఉంటాయి. అలాగని వాటిని విడిచి పెట్టగూడదు. ఓర్పుతో ఆచరించాలి. -గాంధీజీ

ఆజ్ఞాపించే ముందుగా నీవు ఆచరించు. -గాంధీజీ

ఆచారం

ఆచారం మన పైన ఎంతో ప్రభావం చూపుతుంది. అది మంచు అంత దట్టంగా, జీవితం అంత గాఢంగా ఉంటుంది. -విలియం వర్డ్స్‌వర్త్

ఆచారం అన్నింటితోను మనల్ని సమన్వయ పరుస్తుంది. -ఎడ్మండ్ బర్క్

మానవ జీవితానికి గొప్ప మార్గదర్శి ఆచారం. - డేవిడ్ హ్యూమ్

ఆచారం అవివేకుల చట్టం. -వాన్బర్గ్

పాడుబడినా గుడ్లగూబ గుడిని వదలి పోనట్లే, మాన్యాలను పూజారి వదలడు. –బాపిరాజు

ఆట

శరీరం ఏమి చెయ్యాలో చెప్పేది పని. శరీరం ఏమి చేయనవసరం లేదో చెప్పేది ఆట. -మార్క్ ట్వైన్

ఏడాది పొడవునా ఆటలు ఆడుతుంటే, ఆటలు కూడా పని అంత శ్రమగానే అనిపిస్తాయి. - షేక్ స్పియర్

ఆటలో విజయం సాధించిందాక ఓటమి ఉండదు. - జార్జ్ కాబే

ఇది నీకు ఆటగా ఉండొచ్చు, మాకు మాత్రం మరణంలాగా మారుతుంది. -సర్.రోగర్స్

ఆడంబరాలు

భోగ జీవితాన్ని అవలంబిస్తూ, ఆత్మ దర్శనం చేయగోరువాడు మొసలిని కొయ్యమొద్దుగా స్వీకరించి, నదిని దాటదలచే మూఢుని వంటివాడు.- కొల్లిపర పాండురంగారావు
ఆడంబరాలు వంచనకు, కపటానికి సంకేతాలు. -ఇ.హెచ్.ఛాపిన్
అందమైన గదులను, చక్కని పరికరాలను ఆలోచనారహితులకు వదిలి పెట్టడం శ్రేయస్కరం. మన ప్రవర్తనలోని కొన్ని లోపాలను చక్కగా ప్రదర్శిస్తే అవి మన సుగుణాల కన్నా ఎక్కువగా ప్రకాశిస్తాయి. -రోషఫోకాల్డ్
ఆడంబరాలతో ఉండే ఆకర్షణ కొంతసేపే పనిచేస్తుంది. శాశ్వతంగా హృదయాలలో నిలిచేది సత్ప్రవర్తన. -వివేకానంద
భోగాల కోసం పరితపించటం రోగలక్షణం. -సాయిబాబా
కారులో కూర్చున్నంత మాత్రాన ఎవరూ గొప్పవారు కారు. దాని మీద కాకి కూడా కూర్చోవచ్చు. -నెహ్రూ
అతను మేకను చంపేటప్పుడు కూడా ఆ పనిని చాలా ఆడంబరంగా పూర్తిచేసి, చక్కని ప్రసంగం చేస్తాడు. -జాన్ ఆబ్రే
ప్రజలు పొగడుతున్నారా, తిడుతున్నారా అన్నది ముఖ్యం కాదు. నీ గురించి చర్చిస్తున్నారా లేదా అన్నదే ముఖ్యం. -విన్స్టన్ చర్చిల్
విలాసాలకు చెల్లించే పన్నులే వ్యాధులు. – జాన్‌గే
మెరిసేదంతా మేలిమి కాదు. -షేక్ స్పియర్

ఆత్మ, అంతరాత్మ

ఆత్మ యొక్క అంతర్గత ప్రశాంతతకు బహిర్గత ప్రకటనమే మనోహరత్వం. హాజ్లిట్
అందరిలోను ఆత్మ ఒక్కటే కనుక, ఒకరిని ద్వేషించడం అంటే తనను తాను నిందించుకున్నట్లే అవుతుంది. -భగవద్గీత
లేనిదానికి ఉనికి లేదు ; ఉన్నదానికి లేమిలేదు. -భగవద్గీత
శరీరం మరణించినా ఆత్మ మరణించదు. -భగవద్గీత
ఆత్మ ఛేదింపబడ జాలదు, దహింపబడజాలదు, తడుపబడ జాలదు, క్రొత్తగా వచ్చువాడు కాదు; ఉండి మరల లేకుండువాడు కాదు. అతడు పుట్టుక లేనివాడు, నాశరహితుడు, శాశ్వతుడు, అనాదియైనవాడు; శరీరము చంపబడినను అతడు చంపబడడు. - భగవద్గీత
ఆత్మ ఛేదింపబడ జాలదు, దహింపబడజాలదు, తడుపబడ జాలదు, ఎండింపబడ జాలదు. ఇతడు నిత్యుడు, సర్వవ్యాపి, స్థిర స్వరూపుడు,నిశ్చలుడు, పురాతనుడు. -భగవద్గీత

ఆత్మ యొక్క ధ్రువీకరణలను ఆమోదించడమే విశ్వాసం. వాటిని తృణీకరించడమే అవిశ్వాసం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నా ఆత్మ కాదు, నా నాలుక మాత్రమే ప్రయాణం చేస్తుంది.- యురిపిడస్
విధానం అంతరాత్మను శాసిస్తుంది. -షేక్స్ పియర్
గతంలో వ్రాసిన రచనలన్నీ తప్పని నిరూపిస్తూ, ఆత్మను గురించి మూడు పుస్తకాలు వ్రాశాను. అయినా దానిని గురించి మనం అంతా అజ్ఞానంలోనే ఉన్నాం. -రాబర్ట్ బ్రౌనింగ్
నిద్ర మనస్సుకే గాని ఆత్మకు ఎలాకాదో, చావు దేహానికే గాని ఆత్మకు అంటదు. -స్వామి సుందర చైతన్యానంద
ఆత్మను తృప్తి పరచడమే సాహిత్య ప్రయోజనం అనడం అబద్ధం. ఆత్మను మేలుకొల్పి ఉద్దేశింప చేయడమే సాహిత్యం చేయదగింది. - గోర్కీ
వ్యర్థమైన జీవితం కంటె మృత్యువు మంచిది గనుక మనిషి శరీరంకంటే ముందుగా ఆత్మను శుద్ధి చేయడం ఎంతైనా అవసరం. -ఎపిక్టేటస్
పువ్వులో సువాసన, నువ్వులలో నూనె, వంట చెరకులో అగ్ని, పాలలో నెయ్యి, చెరకులో బెల్లం దాగి ఉందని వివేకంతో తెలుసుకున్నట్లే దేహంలో ఉన్న ఆత్మను భావించాలి. -సంస్కృత సూక్తి
ఈ ప్రపంచంలో మిమ్మల్ని మీరు సరిదిద్దుకోడానికి ఒకే ఒక మార్గం ఉంది అదే అంతరాత్మ. -ఆల్డస్ హక్స్లీ
మన తప్పును ఒప్పుకోవడమే ఆత్మశుద్ధికి ప్రధమ సోపానం. - గాంధీజీ
అంతరాత్మ ఒక స్నేహితునిలా ముందు హెచ్చరిస్తుంది. ఆ పై ఒక న్యాయమూర్తిలా శిక్షిస్తుంది. -కింగ్ శ్టానిస్లాన్
ఒకే సూర్యుడు ప్రపంచానికంతా వెలుగునిస్తున్నట్లు, ఒకే ఆత్మ అందరిలోను ప్రకాశిస్తుంది.- భగవద్గీత
ఎవరైనా చూస్తున్నారేమోనని హెచ్చరించే నీ కంఠస్వరమే అంతరాత్మ. - హెన్రీ లూయిస్ మెన్ కెన్
శరీరం మరణించినా ఆత్మ నిర్విరామంగా ఉంటుంది. -స్వామి వివేకానంద
ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన ఆత్మ నివసిస్తుంది. - గాంధీజీ
శరీరం యొక్క అతిథి ఆత్మ. -సర్ వాల్టర్ రాలీ
హేతువు శుభప్రదమయినపుడు ఆత్మ కలుషితం కాదు. -గాంధీజీ
నేత్రాలు ఆత్మకు కిటికీల వంటివి. -బార్బడోస్ అడ్వకేట్

ఆత్మ కంటికి కనపడదు. ఆత్మకన్నా సముద్రమే చిన్నది అని అంటారు కానీ, రెండూ అసలైన నిజాలే! -స్వామి వివేకానంద

మనుజుడు పాత బట్టలను విడిచి కొత్త బట్టలు ఎలా ధరిస్తున్నాడో, అలాగే ఆత్మ పాత శరీరాన్ని వదిలి కొత్త శరీరాన్ని ధరిస్తున్నది.-భగవద్గీత

భయంకరమైన తుఫానులో నట్టనడి సముద్రంలో పోయే పడవలా నాకు తెలియని దూరతీరాలకు నా ఆత్మ కొట్టుకుపోతుంది. -జాన్ వెబ్‌స్టర్

అంతరాత్మ అంటే ఏమిటో తెలుసుకోగల వయస్సు ప్రేమకు లేదు. అయితే అంతరాత్మ ప్రేమకు జన్మించిందని ఎవరికీ తెలియదు. -షేక్ స్పియర్

ఆత్మ ఒక్కటే సత్యం. మిగతావన్నీ కేవలం మాటలు, విధానాలు, పేర్లు మాత్రమే. -చాందోగ్యోపనిషత్

అడవులలో ఆత్మ దాగి ఉంటుంది. -విలియం వర్డ్ వర్త్

ప్రపంచం మొత్తానికి అధిపతి అయిన వ్యక్తి తన ఆత్మను పోగొట్టుకోవచ్చు. -రమణ మహర్షి

అంతరాత్మకు రాజకీయాలతో ఎలా సంబంధం లేదో, అలానే వీరత్వంతో కూడా సంబంధం లేదు.- ఆర్బీషెరిడాన్

మనుషుల వద్ద లేనిది ఆత్మబలమే కాని, శరీర బలం మాత్రం కాదు. -విక్టర్ హ్యూగో

నాశనం లేని ఆత్మకు మరణశీలమైన శరీరం నివాసస్థానం. –భగవద్గీత

ఆత్మగౌరవం

ఇతరుల స్వీయ అభిమానానికి అతి తక్కువ నొప్పి కలిగించేవారే స్నేహపూర్వక మైన ప్రజలుగా రాణిస్తారు. -బ్రూయరే

స్వీయ ప్రేమ అన్నది తనను తాను అశ్రద్ధ చేసుకోవటం అంత చెడ్డది కాదు. - షేక్స్ స్పియర్

ఆత్మగౌరవం అన్ని సుగుణాలకు పునాది. -జాన్ హెర్షల్

స్వయం సమృద్ధిని ఎలా సాధించాలో తెలుసుకోవడం ఈ ప్రపంచంలో గొప్ప విషయం.- మాంటేగ్

ఆత్మగౌరవం, ఆత్మజ్ఞానం, ఆత్మనిగ్రహం అనే ఈ మూడు సూత్రాలే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి. -టెనిసన్

నన్ను గురించిన నా భావాలు ముఖ్యం కానీ, ఇతరుల భావాలు నాకు ముఖ్యం కాదు. అరువు తీసుకోకుండానే నాకుగా నేను సంపన్నుడిని అవుతాను. - మాంటేగ్

నీవు నీ మీదనే ఆధారపడు అన్నది సామాన్య సూక్తి. -లా ఫౌంటెన్

ఆత్మగౌరవం కాపాడుకోవడమే అహంకారమైతే, దానిని వ్యతిరేకించేదంతా దురహంకార మవుతుంది.-తిలక్

తన పైన తాను ఆధారపడటాన్ని మించిన ఆశ్రితం మరొకటి లేదు. జాన్‌గే

మానవునికి ఆత్మగౌరవం కంటే విలువైనది మరొకటి లేదు. ఆత్మగౌరవం లేనివాడు బండి సున్నాతో సమానం. -అంబేద్కర్

ఏ జాతికైనా సుఖజీవనం కంటే ఆత్మగౌరవమే ప్రియమైనది. –విల్సన్

ఆత్మజ్ఞానం

ఆత్మశుద్ధి మార్గాన్ని అనుసరించడం అంత సులువు కాదు. పరిపూర్ణ ఆత్మశుద్ధి స్థితికి చేరుకోవాలంటే మనసు, మాట, చేతలలో నిర్మలం, నిరుద్రేకం కావాలి. రాగద్వేషాలకు అతీతులం కావాలి. ఆత్మశుద్ధి ప్రతి ఒక్కరి జీవితంలోని అన్ని పార్శ్వాలకు సంబంధించింది కావాలి. -గాంధీజీ

నీ విధిని నీవు నిర్వహిస్తుంటే అతి త్వరలో నీ గొప్పతనం నీకే తెలిసివస్తుంది. -గోథే

అనంతంలో కలిగి, అనంతంలో మెలిగి, అనంతంలో కరిగిపోయే నీకు అంతం లేదని తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం.-కొల్లిపర పాండురంగారావు

నిన్ను నీవు విశ్వసించకు, నీలోని బలహీనతలను తెలుసుకోవటానికి నీ యొక్క ప్రతి మిత్రుని, ప్రతి శత్రువుని ఉపయోగించుకో...-పోప్

ఓ దేవా! తుచ్ఛమైన ధనాన్ని ఇప్పించమని కోరి నన్ను నేను నిరుత్సాహపరచుకోను. –థోరో

నిన్ను నీవు తెలుసుకో. -తేల్స్

ఒక దేశపు చిత్రపటం చూచిన దానికి,అసలు ఆ దేశాన్నే చూడటానికి మధ్య ఎంత తేడాఉందో, మత గ్రంథాలు పఠించడానికి, ఆత్మ సాక్షాత్కారం కలగడానికి మధ్య అంతే వ్యత్యాసం ఉంది. -స్వామి వివేకానంద

పేదవారిలోకెల్ల పేదవారితో ఐక్యభావం అలవరచుకొని, వారికి సేవ చేయటం ద్వారా తప్ప ఆత్మజ్ఞానం సిద్ధించదని నా నమ్మకం. -గాంధీజీ

అతనికి ప్రపంచం మొత్తాన్ని గురించి తెలుసు కాని, పాపం తనను గురించే తెలియదు. -జీన్ డాలా ఫొంటేన్

పొగచే నిప్పు, దుమ్ముచే అద్దం, మావిచే గర్భమందలి శిశువు ఎలా కప్పబడి వుంటుందో, ఆలాగే కామంచేత ఆత్మజ్ఞానం కప్పబడి ఉన్నది. -భగవద్గీత

ఆత్మజ్ఞాని జనన, మరణ, దుఃఖాలను దాటిపోగలడు. -చాందోగ్యోపనిషత్తు

ఉన్నతికి మూల మంత్రం ఆత్మ సమర్పణం. ఉన్నతికి అర్థం ఆత్మజ్ఞానం. – గాంధీజీ

ఆత్మనిగ్రహం

పరిస్థితులను శాంతియుతంగా ఎదుర్కోవడంవల్ల మనోబలం పెరుగుతుంది. -చైతన్య మహాప్రభు

ఆత్మశక్తిని కోల్పోయిన మనిషి అభీష్టసిద్ధిని పొందలేడు. -శ్రీ భూమానంద

తనను తాను అదుపులో పెట్టుకోలేని వ్యక్తి స్వేచ్ఛాజీవి కాలేడు. - పైథాగరస్

ప్రశాంతంగా, మనసైర్యంతో ఉంటూ తన ముఖాన్ని, మాటల్ని, కళ్లను, శరీరంలోని ప్రతి భాగాన్ని అదుపులో పెట్టగలిగిన వాడు ఇతరులందరిని ప్రభావితం చేయగలడు. -డిడేరాట్

నాలుకను అదుపులో పెట్టడం గొప్ప సుగుణం. తాను చెప్పేది యదార్థం అని తెలిసినప్పటికీ నిశ్శబ్దంగా ఉండటం నేర్చుకున్నవాడు దేవునికి దగ్గరవుతాడు. -కాటో

సరైన దానిని బాగా నిర్వహించు, ప్రపంచం మునిగిపోయినా పట్టించుకోకు. – హెర్బర్ట్

మిమ్మల్ని క్రిందకు దించినవుడు సవినయంగా ఉండడం గొప్పకాదు. మిమ్మల్ని ఆకాశానికి ఎత్తుతున్నప్పుడు సవినయంగా ఉండడమే గొప్ప అరుదైన సాధన అవుతుంది. - సెయింట్ బెర్నార్డ్

లొంగని ఇంద్రియాలు వివేకవంతుని బుద్ధిని కూడా మార్చివేస్తాయి. -భగవద్గీత

పరులను జయించినవాడు బలవంతుడు. తననుతాను జయించినవాడు శక్తివంతుడు. -లావొట్సే

నిగ్రహంలో నిజమైన శక్తి దాగుంది. -అరిస్టాటిల్

అద్భుతమైన సుఖసౌఖ్యాలను ఆశించేవాడు అనంతమైన కష్ట నష్టాలను భరించే శక్తి గలవాడై ఉండాలి. -గెలియా

సారధి సమర్థుడైతే ఇంద్రియాలనే గుర్రాలు అదుపులో ఉండే ఉత్తమాశ్వాలు. ఆత్మనిగ్రహం వల్ల ఎనలేని నియంత్రణశక్తి లభిస్తుంది. -రామకృష్ణ పరమహంస

ఎవ్వరినైనా జయిస్తాను అని అనకు, ముందు నీలోని ఇంద్రియాలను జయించు చాలు. - శ్రీ సత్యసాయి బాబా.

పర్వత సమానమైన మహా విఘ్నాలు అడ్డు తగిలినా ధృడ సంకల్పం కలిగి వుంటే వాటిని సులభంగా దాటవచ్చు. -స్వామి వివేకానంద

సహనానికి, మొండితనానికి తేడా ఎక్కడంటే, ఒకటి సంకల్పబలం వల్ల వస్తే, రెండోది అది లేకపోవడంవల్ల ఏర్పడుతుంది. -రాబర్ట్

మనకు అపకారం చేసిన వాడి మార్గాన్ని మనం అనుసరించకుండా నిగ్రహంతో ఉండటమే ఉత్తమ ప్రతీకారం అవుతుంది. -డేనీ పోర్టర్

ఆత్మనిగ్రహం స్వర్గానికి నడిపిస్తుంది. సంకల్పబల రాహిత్యం గాఢాంధకారంలోకి నెట్టేస్తుంది. -తిరుక్కురళ్

శీతోష్ణాలు, సుఖ దుఃఖాలు ఆద్యంతాలు అన్నీ కల, అనిత్యాలు. వాటిని ధైర్యంతో సహించు. -భగవద్గీత

సుఖదుఃఖాలను, లాభనష్టాలను, జయాపజయాలను సమంగా తలచి యుద్ధం చేసినప్పుడు పాపం రాదు.-భగవద్గీత

సుఖదుఃఖాలను సమానంగా తలచి బాధకు గురికాని వివేకి మోక్షాన్ని పొందుతాడు. –భగవద్గీత

ఆత్మపరిశీలన

నిన్ను గురించి నీవు చెప్పుకోకు. ఎందుకంటే మంచి చెప్పుకుంటే ఎవరూ నమ్మరు, చెడు చెప్పుకుంటే ఇంకెంత వున్నదోననుకుంటారు. -ఆంగ్ల సామెత

వ్యక్తిగా కాని, జాతిగా కాని నిరంతర ఆత్మపరిశీలనతో మాత్రమే మనం సరైన మార్గంలో నడవగలం. -నెహ్రూ

అద్దంలో మనల్ని మనం చూచుకున్నంత స్పష్టంగా మానసికంగా మనల్ని మనం దర్శించుకోగలగాలి. - జిడ్డు కృష్ణమూర్తి

అతిగా అంతర్ముఖత్వాన్ని కలిగి ఉండటమే పిచ్చికి మార్గం అవుతుంది. -డాన్ ఈస్టన్

ఒక గొప్ప శత్రువు వలె ఆత్మపరిశీలన చేసుకుంటే నీకు నువ్వు గొప్ప మిత్రుడనవుతావు. -జెరిమి టేలర్

ప్రతి పర్యాయం ఆత్మవిమర్శ చేసుకోవటం కన్నా, మనల్ని మనం అనుమానించు కోవడం ఎల్లప్పుడూ క్షేమదాయకం. -రిచర్డ్ వాట్లి

ఆత్మపరిశీలన ప్రమాదకరమైనది. అదొక అలవాటుగా మారితే మన విశ్వాసాన్ని కోల్పోవడమే కాక మన నిర్ణయాలను మనమే సందేహిస్తుంటాము. దానితో మనలో వణుకు ప్రారంభమై సమస్య పైన పట్టును కోల్పోతాము. ఫలితంగ ముందుకు సాగడమే కష్టమవుతుంది. -రస్కిన్

మానవునిలోని దైవ ఉనికియే మనస్సాక్షి. -స్వీడన్ బర్గ్

మరణించేవారి మనస్సాక్షి జీవితాలను మోసగిస్తుంది. - వావెనర్ గూస్

ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను కూడా చూసుకోగలిగితే, ఈ ప్రపంచంలో చెడు అనేది లేకుండా పోతుంది. -తిరుక్కురళ్

నీ ముఖాన్ని సూర్యుని వైపు త్రిప్పినప్పుడు నీ నీడలు నీకు కనపడవు.- హెలెన్ కెల్లర్

ఆత్మాభిమానం అనే అద్దంలో మోసపోతున్న వ్యక్తిగా భావించుకో. -మాసింజర్

నిన్ను నీవుగానే ఉంచుకో. -చార్లెస్ డికెన్స్

ఇతరులను గురించి తెలుసుకొనడం విజ్ఞానం. నిన్ను గురించి నీవు తెలుసుకోవడం జ్ఞానోదయం. -లావొబ్బే

నీ నమ్మకాలన్నీ ముఖ్యంగా నీవు ఎటువంటివాడివన్న దాని పైనే ఆధారపడి ఉంటాయి. -నోహ్ పోర్టర్

ఆత్మానుభవం గలవాని వద్ద వాచాలత వుండదు. -గాంధీజీ

నిద్రపోయే ముందు మనం చేసిన పనులను గురించి ఒకసారి ఆలోచించుకున్నట్లయితే, మరునాడు మరలా అవే పొరపాట్లు చేయకుండా వుంటాము. -నెహ్రూ

తన హృదయంలోకి చూసుకుని అక్కడ కనిపించిన దాన్ని యధాతథంగా వ్రాసే రచయితకు ఎక్కువమంది పాఠకులు ఉంటారు. - హెన్రిక్ ఇబ్సన్

మన మీద మనకు గట్టి నమ్మకం లేకపోవడమే మన వైఫల్యాల్లో చాలా వాటికి కారణం. -జె.హాస్

వేసవి తర్వాత పడే తొలకరి జల్లుల వంటివి ఆత్మకు కన్నీళ్ళు. -ఆల్ ఫ్రెడ్ ఆస్టిన్

మరణించిన జీవించి ఉన్న ఎంతో మంది కృషి ఫలితంగా నా అంతర్గత జీవితం, బహిర్గత జీవితం నిర్మించబడిందో అని, వారందరి రుణం తీర్చుకోవాలంటే ఏం చెయ్యాలి అని రోజూ చాలాసార్లు గుర్తుచేసుకుంటాను. -ఆల్బర్ట్ ఐన్ స్టీన్

పరీక్షించుకొనని జీవితం నిరర్థకం. -సోక్రటీస్

నిన్ను నీవు తెలుసుకుంటే భగవంతుని తెలుసుకున్నట్లే. -రామకృష్ణ పరమహంస

'నిన్ను నీవు తెలుసుకో' అని చెప్పిన మహర్షి 'నిన్ను నీవు తెలుసుకో కానీ ఎవరికీ చెప్పకు' అని మరొక వాక్యం కూడా కలిపితే బాగుండేది. -విన్సెంట్ వాన్ గోగ్

ప్రపంచంలో ఒకే ఒక మూల నీవు అభివృద్ధి చెందటానికి వీలుగా ఉంది. అది నీవే. -ఆల్డస్ హక్స్లీ

సోది చెపుతూ ఎవరో నన్ను విసిగిస్తున్నట్లున్నది నెమ్మదిగా తెలిసింది - నేనే అలా విసిగిస్తున్నదని. -థామస్ డైలాన్

ఒకరివల్ల దుఃఖం కలిగిందనుకోవడం అజ్ఞానం,నీ దుఃఖానికి నీవే కారణం. - శ్రీ సత్యసాయి

ప్రతి మనిషి ఆత్మశోధన, స్వయసమీక్ష చేసుకుంటూ, నిబద్ధతతో ఆశావాదిగా, జీవితాంతం కొనసాగటం గొప్ప విషయం. -భగత్ సింగ్

ఆత్మవంచన

ఆత్మవంచన అన్నింటికన్నా అధమాధమం. మనది సంపన్న దేశమని చెప్పుకుంటాం. అయినా లైబ్రరీలో నుండి ఒకరి పుస్తకాల వ్యాప్తిని మరొకరు అడ్డుకోవడం మన మురికి ఆలోచనలకు, అవివేకపు పద్ధతులకు తార్కాణం. - జాన్ రస్కిన్

ఏ మనిషీ గాయపడడు, తన మూలంగా తప్ప. -డయోజినెస్

తనను నమ్మనిదానిని నమ్ముతున్నానని బుకాయించడమే వంచనకు మొదటిమెట్టు. -థామస్ పెయిన్

ఆత్మవిశ్వాసం

ఆత్మవిశ్వాసం అద్భుతమైన ప్రేరణను ఇస్తుంది .- జాన్ మిల్టన్

ఆత్మవిశ్వాసం వున్నచోట అసంతృప్తికి చోటుండదు. అది సంకల్పం యొక్క దుర్బలత.- ఎమర్సన్

ఉన్నత శిఖరాలనధిరోహించటానికి ఆత్మవిశ్వాసమే ప్రథమ సోపానం. -శామ్యూల్ జాన్సన్

సంపదను కోల్పోయినవాడు అధికంగా కోల్పోతే, స్నేహితుల్ని కోల్పోయినవాడు మరెంతగానో కోల్పోతాడు. అయితే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయినవాడు సర్వస్వాన్ని కోల్పోతాడు. -స్పానిష్ సూక్తి

ఆత్మవిశ్వాసం కోల్పోకపోతే, నీకీ లోకంలో అసాధ్యమేదీ లేదు. -స్వామి వివేకానంద

స్త్రీలైనా, పురుషులైనా వారిలో వున్న చోదనాత్మకశక్తి ఒక దానికన్నా మరొకటి అధికంగా వున్నదంటే, అది వారి ఆత్మవిశ్వాసంలోని శక్తే. -స్వామి వివేకానంద

భవిష్యత్తులోని విపత్తును ఊహించలేము, అలాగే వరించనున్న విజయాన్ని గ్రహించలేము. అందుకే ఆత్మవిశ్వాసమే తిరుగులేని ఆయుధం. -కీన్స్

నువ్వు తల పెట్టిన కార్యంలో ఆత్మవిశ్వాసం ఎప్పుడైతే సన్నగిల్లుతుందో, అప్పటినుంచే నీ ఓటమి ప్రారంభమయినట్లు లెక్క. - స్వామి వివేకానంద

నిరాశ, నిస్పృహలతో క్రుంగిపోకు, విజయం నీ చేరువలో ఉందని మరచిపోకు.-హార్డీ

కాలు జారిపడ్డవాణ్ణి లేవదీయడెవ్వడూ పైకిలేచి వచ్చినోడి పల్లకీని మోతురు నిన్ను నువ్వు నమ్ముకుంటె నీకు సాటిలేదురా పరుల కాళ్ళ మీద నీవు పరుగులెత్తలేవురా! -కొసరాజు

స్వశక్తి మీది ప్రగాఢ విశ్వాసం వల్ల ఏర్పడిన మానసిక ప్రశాంతతే అనంత శక్తికి మూలం కానీ, మనం ఆత్మవిశ్వాసం పేరిట అహంకారానికి లోనుకాకూడదు; వినయం పేరిట ఆత్మవిశ్వాస హీనులం కాకూడదు. -గురూజీ గోల్వాల్కర్

ఆత్మవిశ్వాసం మూలంగా హాస్యం పుట్టుకొస్తుంది. -రీటా.మే.బ్రౌన్

ఎంతటి ఆపద వచ్చినప్పటికీ ఎవరి వద్దా దైన్యంతో వ్యవహరించకూడదు. -స్వామి వివేకానంద

సూర్యుడు నీ నెత్తిమీద ఉన్నపుడు నీడ ఉండదు. అలాగే నీవు దృఢ చిత్తంతో ఉంటే సందేహం అనే నీడ ఉండదు. -సత్య సాయిబాబా

దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి ప్రపంచాన్ని తనకు నచ్చిన విధంగా మలచుకోగలడు. – గోథె

ఆత్మవిశ్వాసంతో ఒక పనిని నీవు చేయగలవని విశ్వసిస్తే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా చేస్తావు. అలాకాకుండా, నేనేమీ చేయలేనని భయపడితే చీమలపుట్టలే మహాపర్వతాలంత భయంకరంగా కనిపిస్తాయి. -ఎమిలీ కోన్

ఆత్మవిశ్వాసం లేకపోవడానికి కారణం కష్టం కాదు కానీ, కష్టం ఆత్మవిశ్వాసం లేని కారణంగానే వస్తుంది. - ఓవిడ్

ఆత్మవిశ్వాసం కోల్పోయిననాడు వేయి ఏనుగుల బలమున్నా చిన్న చీమకన్నా హీనమే. -కార్లిన్

దేశ ప్రజలందరికీ ఆత్మవిశ్వాసం, క్రియాశూరత్వం కావాలి. -స్వామి వివేకానంద

ప్రపంచంలోకెల్లా అందరికంటే అవసరమైన మనిషివి నీవేనన్న ఆత్మవిశ్వాసంతో ఉండాలి. – గోర్కి ఆత్మవిశ్వాసంతో కృషిచేస్తే మనిషి అధిరోహించ లేని ఎత్తులు లేవు; అందుకోలేని శిఖరాలు లేవు. -అలెగ్జాండర్ పోప్

ఆత్మవిశ్వాసపూరితులైన కొందరి మానవుల చరిత్రే ప్రపంచ చరిత్ర. అట్టి, విశ్వాసమే, శ్రద్ధే, మీలోని దివ్యత్వాన్ని ప్రకాశింపచేస్తుంది. శ్రద్ధాసక్తులు ఉంటే, సమస్తం సుసాధ్యమే. అపజయం అంటే ఏమిటి? అంతర్నిహితమైన అనంత శక్తిని వ్యక్తం చేయడానికి శక్తి కొద్దీ ప్రయత్నించకపోవడమే; ఆత్మవిశ్వాసం లేకుండుటయే మరణం. -స్వామి వివేకానంద

ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే నీవనుకున్న ప్రతి ఒక్కటీ సాధించవచ్చు. -హెన్రీ

ఆత్మవిశ్వాసం లేనంతవరకు ఏ పనినీ ప్రారంభించకు. ఇతరులకు నీపై నమ్మకం లేనంత మాత్రాన ఏ పనినీ విడిచి పెట్టకు. -స్టివార్డ్ ఎవైట్

నాకు తెలివి తక్కువ వాళ్ళపట్ల చాలా నమ్మకం వుంది అయితే, మిత్రులు దాన్ని ఆత్మవిశ్వాసం అని ఎగతాళి చేస్తారు. -ఎడ్గర్ ఆలన్ పో

నీ అంగీకారం లేకుండా ఎవరూ నిన్ను తక్కువవాడుగా అనుకునేలా చేయలేరు. -ఎలినార్ రూజ్‌వెల్ట్

మనిషి నమ్మాల్సింది తన శక్తి సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్నే కాని, విధిని, ప్రారబ్ధాన్ని కాదు. - అంబేద్కర్

సముచిత సలహాను సమ్మతించటం అంటే స్వయం సమర్థతను పెంచుకోవడమే.-గోథె

ఆత్మాభిమానం అంత త్వరగా అంతరించదు. కొన్ని సందర్భాలలో మనిషి మరణించినా అది పోదు. -ఆర్.యల్.స్టీవెన్సన్

ఆత్మస్తుతి / పొగడ్త

ఆత్మస్తుతి ఆగినచోట, గౌరవం ఆరంభం అవుతుంది. -ఎడ్వర్డ్ యంగ్

నిన్ను నీవే పొగుడుకోవటం చిక్కి శల్యమవుతున్న నీ కీర్తికి తార్కాణం. -మాథ్యూ హేల్

సున్నితత్వం, ఆత్మస్తుతి సన్నిహిత సంబంధం కలిగి వుంటాయి. అతిగా కన్పించే సున్నితత్వం అనారోగ్యమైన అచేతనత్వాదికి మారుపేరు. మనకు గాక, మన లక్ష్యాలకు ప్రాధాన్యమివ్వడమే దీనికి నివారణోపాయం. -బోవి

ఆత్మస్తుతి చేసుకునే వారిని దైవం ద్వేషిస్తాడు. - సెయింట్ క్లిమెంట్

ఆత్మస్తుతి ఎంత చెడ్డదో, ఆత్మ న్యూనతాభావం కూడా అంతే చెడ్డది. - గోథే

మన భార్యలను గురించి మనం మాట్లాడకూడదని అంగీకరిస్తాం కానీ, మనల్ని గురించి మనం అతి తక్కువగా మాట్లాడాలని మాత్రం తెలుసుకోలేకపోతున్నాం. -రోష్ ఫోకార్డ్

తనను గురించి తాను గొప్పలు చెప్పుకునేవాడు ఎన్నటికీ ఎదగలేడు. -రవీంద్రనాథ్ టాగూర్

ఆత్మస్తుతి వినాశానికి, ఆత్మవిమర్శ వికాసానికి దారితీస్తాయి. -విలియం హెన్రీస్మిత్

తమ పూర్వీకుల ఘనతనే చెప్పుకునే వారు తమకు తాముగా ఏమీ సాధించలేరు. -మెకాలే

నిన్ను గురించి ప్రజలకు మంచి అభిప్రాయం ఉండాలంటే, మంచి గురించి నీవు చెప్పుకోకూడదు. - బ్లైసెపాస్కల్

లేని గొప్పదనం ఉందని చెబితే, ఉన్న గొప్పదనంకాస్తా ఊడిపోతుంది. -గాంధీజీ

తనను తానే ప్రేమించుకునే వానికి శత్రువులు వుండరు. -ఫ్రాంక్లిన్

స్వీయప్రేమ పొగడ్త రాయుళ్ళందరిలో గొప్పది. -రోష్ ఫోకాల్డ్

తనను తాను ప్రేమించుకోవడం అంటే జీవితకాలపు ప్రేమాయణాన్ని ప్రారంభించడం అన్నమాట. -ఆస్కార్ వైల్డ్

ఇంద్రుడైనా తనను తాను స్తోత్రం చేసుకుంటే గడ్డిపరకకన్నా తేలిక అవుతాడు. -చాణక్యుడు

మనిషిని చులకన చేసేది తన గొప్ప తానే చెప్పుకోవటం. - ఉమాపతి పద్మనాభశర్మ

ఆత్మహత్య

ఆత్మహత్య అన్నది ఒక నిజమైన, ముఖ్యమైన తాత్విక సమస్య. జీవితంలో విలువైనదా, కాదా అనేదే ఇక్కడి ప్రశ్న. -కామూ

తాను పరిష్కరించలేని గణిత సమస్యను విద్యార్థి పలకమీద లేకుండా చెరిపివేస్తే సమస్య పరిష్కారమౌతుందా? అలానే, ఆత్మహత్య జీవిత సమస్యను పరిష్కరించ లేదు. -స్వామి రామతీర్థ

ఆత్మహత్య చేసుకోబోయే వాణ్ణి ఎప్పుడూ హత్య చేయడానికి ప్రయత్నించకు. - ఉడ్రోవిల్సన్

అసహ్యం అనేది దీర్ఘకాలిక ఆత్మహత్యతో సమానం. -డగ్లస్ స్టీరే

ఆదర్శం

కెరటం నా ఆదర్శం. లేచి పడినందుకు కాదు, పడినా లేచినందుకు. -ఆచార్య వినోబాభావే

ప్రజలు నన్ను ఆదర్శవాది అని పిలుస్తుంటారు. నిజమే నేను అమెరికా వాసిని. ఈ ప్రపంచంలో ఆదర్శప్రాయమైన జాతి అదొక్కటే. –ఉడ్రోవిల్సన్

ఆదర్శాలు గొప్పవైనంత మాత్రాన ప్రయోజనం లేదు. వాటిని ఆచరణలో చిత్తశుద్ధితో అమలుచేస్తే తప్ప సార్థకత లేదు. -భగత్ సింగ్

స్వార్థపరత్వాన్ని అదుపులో ఉంచడానికి మార్గం ఒకటే. వ్యక్తి పనిచేయడానికి, జీవించడానికి, మరణించడానికి అతని ముందు ఒక ఆదర్శాన్ని ఉంచాలి. ఆదర్శంపై గల శ్రద్ధ ద్వారా అతడు తన స్వార్థ ప్రవృత్తులను అదుపులో పెట్టుకోగలుగుతాడు. -గురూజీ గోల్వాల్కర్

అత్యున్నత ఆనందాన్ని అత్యధిక ప్రజానీకానికి, అత్యధిక కాలానికి అందచేయని గలగటమే మన ఆదర్శం అయిఉండాలి. -స్వామి చిన్మయానంద

ఒక ఆదర్శాన్ని నమ్మిన వ్యక్తి వెయ్యి తప్పులు చేస్తే, ఏ ఆదర్శమూ లేని మనిషి యాభై వేల తప్పులు చేస్తాడు. - వివేకానంద

ఆదర్శం అంటే రేపటి వాస్తవం. -నెహ్రూ

ఒక మంచి వ్యక్తి ఎదురైనపుడు ఆయనను ఆదర్శంగా తీసుకో. ఒక చెడ్డవ్యక్తి తారసిల్లినప్పుడు నీ హృదయాన్ని రక్షించుకో.- గాంధీజీ

ఆదర్శమంటూ లేని మనిషి తెడ్డులేని పడవ వంటివాడు. - తోరుదత్

ఉన్నత లక్ష్యాలు లేనివారు అల్పమైన విజయాలతోనే తృప్తిపడతారు. -లాంగ్ ఫెలో

మహోన్నతమైన ఆదర్శాన్ని ఎంచుకుని ఆ ప్రకారం నీ జీవితాన్ని మలుచుకో. -స్వామి వివేకానంద

ఇతరులు సంపన్నులు అవడానికి సాయం చేసేవాడే ఆదర్శవాది. - హెన్రీ ఫోర్డు

ఆదర్శం కంటే ధర్మం గొప్పది. ఆయుధాల కంటే ఆత్మశక్తి గొప్పది. రాక్షసత్వం కంటే మానవత్వం గొప్పది. - గోపాలకృష్ణ గోఖలే

ఆనందం

ఆనందాన్ని మించిన సౌందర్య సాధనం మరొకటి లేదు. - లేడి బ్లెస్సింగ్

ఒక్క మానవునికి తప్ప జంతుజాలాదులన్నింటికీ జీవిత ధ్యేయం ఆనందం అని తెలుసు. - శామ్యూల్ బట్లర్

వైవిధ్యమే ఆనందానికి మాతృక. - డిజ్రాయలి

ఆనందమే అత్యుత్తమం ఆనంద సమయం ఇప్పుడే ఆనంద మార్గం ఇతరుల్ని ఆనంద ప్రదేశం ఇదే ఆనందపరచడమే. -రాబర్ట్ జి.ఇంగర్ సాల్

ఆనందంగా ఉండాలంటే మూడు విషయాలు అవసరం - మంచి బ్యాంకు అకౌంట్, మంచి వంటవాడు, మంచి జీర్ణశక్తి. -రూసో

ఆనందాన్ని పొందాలంటే నిన్ను నీవు మరచిపోవాలి, దాతృత్వాన్ని నేర్చుకోవాలి. అనారోగ్య స్వభావానికి అదొక్కటే చికిత్స. -బుల్వర్

ఆనందాన్ని రానివ్వు, పోనివ్వు. అది లేకుండా జీవించడానికి నువ్వు సిద్ధం కావాలి. -జార్జి ఇలియట్

తన పిల్లలలో ఆనందాన్ని చూడగలవాడే నిజమైన సౌఖ్యవంతుడు. -ఫుల్లర్

ఉత్సాహకరమైన ఆలోచనలతో నిండిన వాడే నిజమైన ఆనందాన్ని పొందగలడు. - టిమోతిడ్వైట్

ప్రపంచంలో ఆనందాన్ని పొందడానికి సూత్రం ఒక్కటే -స్పష్టమైన, అంతరాత్మను కలిగి ఉండు లేదా అలాంటిదేదీ లేకుండా జీవించు. -ఆబ్జెన్ నాష్

నిజమైన ఆనందాన్ని పొందడానికి ఒక లక్ష్య సాధనకై మనం నిమగ్నమవ్వాలి. -జె.ఎం. బ్రౌన్

పరిత్యాగంలోనే ఆనంద రహస్యం ఇమిడి ఉంది. -ఆండ్రూ కార్నిగే

కేవలం ఆనందం కొరకే గడిపే జీవితం జీవించడానికే తగని నిరుపయోగమైన, నిరు పేద జీవితం అవుతుంది. అదెప్పుడూ అసంతృప్తికరమైన మార్గాల గుండా నడుస్తూ, బాధాకరమైన ముగింపు కలిగి ఉంటుంది. -థియోడర్ పార్కర్

భౌతిక ఆనందానికి భిన్నంగా మానసిక ఆనందం ఎప్పుడూ వెగటు కలిగించదు. అది పునరావృతమవుతూ అధికమవుతుంది. ఆలోచన మూలంగా పెరుగుతూ, ఆనందం మూలంగా బలపడుతుంది. - కార్టన్

గొప్ప కార్యాన్ని గోప్యంగా నిర్వహించి, దానిని యాదృచ్ఛికంగా తెలుసుకోవడంలోనే నాకు అత్యధిక ఆనందం కలుగుతుంది. - చార్లెస్ లాంబ్

జీవిత ప్రశాంతతకు, ఏకాగ్రతకు భంగం కలిగించే ఆనందాలు నిజమైన ఆనందాలు కావు. - జెరిమి టేలర్

అమూల్యమైన ఆనందాలు కలవాడే అత్యంత సంపన్నుడు. - హెన్రీ డేవిడ్ థోరో

వ్యాపారాన్ని ఆనందంగా, ఆనందాన్ని వ్యాపారంగా మార్చుకోవడమే నా జీవన నియమం.- అరాయ్ బర్ట్

ఇతరుల ఆనందాల కొరకు పరితపించడమే ఆనందాలన్నింటిలో అత్యంత కోమలమైన, వివేకవంతమైన ఆనందం. -లా బ్రూయెరీ

ఆనందం కొందరిని చుట్టుకొని సంచరిస్తుంటుంది. ముఖ్యంగా అది చిన్నపిల్లల చుట్టూ, వంటగదులలోను, గ్రామాలలోను కన్పిస్తుంది. -సిడ్నీస్మిత్

ఆడంబరాలకు ఆశపడకుండా, నిత్యావసరాలను కోరకుండా ఉండగలిగినప్పుడే మానవ జీవితం ఆనందదాయకమవుతుంది. -ప్లూటార్క్

హేతువు యొక్క పరిపూర్ణ ఆనందము వివేకం యొక్క సంతోషాలు, ఆరోగ్యం , శాంతి, సామర్థ్యం అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. -పోప్

అత్యాశతో ఆనందం కొరకు ఎగబ్రాకకు, దుఃఖాన్ని గురించి భయపడకు.-లావోట్సే

ఆనందం, కృషి కలిసినప్పుడు కాలం కుదించుకుపోతుంది. -షేక్ స్పియర్

బాధల్ని దాచుకునే వాడికన్నా ఆనందాన్ని అణుచుకొనేవాడే గొప్పవాడు. –లవటర్

ఆనందం అనేది మన పెరట్లో పెరిగేదే కాని, అపరిచయస్తుని తోట నుండి కోసుకువచ్చేది కాదు. -డగ్లాస్ జెరాల్డ్

ఆనందం అనేది వస్తువుల పైన కాక, వాటి యొక్క రుచి పైన ఆధారపడుతుంది. ఇతరులు మంచిదని భావించిన దానిని గాక, మనకు నచ్చిన దానిని పొందడమే నిజమైన ఆనందం. - రోష్ ఫోకాల్డ్

సంతోషము, శ్రమ ప్రేమతో బంధించబడ్డాయి. చేయదగిన పని చేస్తున్నానని భావించనంతకాలం ఎవ్వరికీ నిజమైన ఆనందం కలగదు. -జవహర్‌లాల్ నెహ్రూ

మనకు ఎంత ఉన్నది అన్నదికాక, ఎంత అనుభవిస్తున్నాము అన్నదే ఆనందానికి మూలం. – స్పర్జియన్

క్రియా శీలతయే ఆనందం. మన శరీరధర్మం ప్రవహించే జలపాతం లాంటిదే కాని, కుంటలోని నీటి లాంటిది కాదు. -జె.ఎం.గుడ్

ఒక వ్యక్తిగా నిలబడటానికి విధేయత ప్రకటించడం కాని, ఆజ్ఞాపించడం కాని అవసరం లేని వ్యక్తియే నిజమైన ఆనందాన్ని పొందగలిగిన గొప్ప వ్యక్తి. -గోథే
ప్రయాణ సమయంలో స్వేచ్ఛ స్నేహితుణ్ణి పొందడమే ఆనందాన్వేషణలో ప్రముఖపాత్ర వహిస్తుంది. -అడ్రియాన్ యాండర్సన్
మన ఆనందం జీవిత సంఘటనలను ఎదుర్కొనే పద్ధతి పై ఆధారపడుతుందే కాని, ఆ సంఘటనల స్వభావం పై ఆధారపడదు. – అంబుల్
ఈ రోజు నాది అని చెప్పేవాడు, ఈ రోజు నేను జీవించాను, రేపు ఏమి జరిగినా ఫర్వాలేదు అని అంతరంగ భద్రతాభావంతో చెప్పేవాడొక్కడే నిజమైన సౌఖ్యవంతుడు.- డ్రైడెన్
విజ్ఞుని ఆనందపరచడానికి కొన్ని విషయాలు సాయపడతాయి కాని, అవివేకిని ఏవీ సంతృప్తి పరచలేవు. అందువల్లనే అత్యధిక ప్రజానీకం బాధలు అనుభవిస్తున్నారు. -రోష్ ఫోకాల్డ్
ఆనందం మనలోనే ఉంది కాని, వస్తువులలో లేదు. -మోర్గాన్
ఆనందానికి అవసరమైన కార్యాలన్నింటిని నిర్వహిస్తూ, ఇతరుల పైన గాక తన పైన తాను ఆధారపడే వ్యక్తి మాత్రమే ఆనందమయ జీవితానికి ఉత్తమ మార్గాన్ని కనుగొన్న వ్యక్తి. – ప్లేటో
మనకు జీవితంలో ఎదురయ్యే సంఘటనలు ఎలాంటివనే దానిమీదకాక, వాటిని మనం ఎలా ఎదుర్కొంటాము అనే దాని మీద మన సంతోషం ఆధారపడి వుంది. -హాంబోల్డ్
మన జీవిత లక్ష్యం ఆనందం కాదు. దానికి తగిన అర్హత సంపాదించుకోవడం. –బైబిల్
సంతోషంగా వున్న మనిషి జీవితం సుదీర్ఘం అవుతుంది. నీ ఉల్లాసాన్ని నీ వ్యాపారానికి బానిసగా మార్చు. లేకుంటే నీవే నీ ఉల్లాసానికి బానిస కావచ్చు. -ఫ్రాన్సిస్ క్వార్లెస్
ఆనందం ముఖానికి అందం ఇస్తుంది. విషాదంతో కూడిన ముఖం వికృత రూపం అవుతుంది. -బ్రహ్మకుమారీస్
ఆనందంగా నవ్వుతూ సమస్యలను ఎదుర్కోగలిగిన వాడే నిజంగా గొప్పవాడు. -బ్రహ్మకుమారీస్
అన్ని పరిస్థితులలోను సమతుల్యాన్ని పాటించడమే ఆనంద రహస్యం. -బ్రహ్మకుమారీస్
మానవ ఆనందమంతా మతంలోని భాగమే. -స్వామి వివేకానంద
దుఃఖం రాత్రిని పట్టుకు జీరాడుతుంది. సంతోషం ఉదయాన్నే వికసిస్తుంది. -బైబిల్
ఆనందం పాపం అయితే, కొన్ని సందర్భాలలో పాపమే ఆనందం అవుతుంది. -బైరన్
తాను ఇష్టపడే పనులను చేయడంలో కాక, తాను చేపట్టవలసిన పనులను ఇష్టపడడంలోనే ఆనంద రహస్యం దాగుంది. -జేమ్స్ ఎం. బార్రీ

ఆనందం అనేది మతంలాగా అంతు దొరకని రహస్యం. ఎప్పుడూ దాన్ని హేతుబద్ధం చేయలేము. -చెస్టర్టన్
మనుషులను ఆనందపరచడం, వాళ్ళను ఆనందంగా వుంచటమే నాకు తెలిసిన కళ. -అలెగ్జాండర్ పోప్
వచ్చే ఆనందాలను గురించి గాక, పోయే వాటిని గురించి ఆలోచించు.- జార్జ్ హెర్బర్ట్
ఆనందం వస్తువులలో లేదు, అది మనలోనే ఉంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
జీవించినంత కాలం ఆనందంగా ఉండు. మరణానంతరం కలకాలం ఆనందంగా ఉండు. -స్కాట్లాండ్ సూక్తి
మానసికంగా నీవు ఎంత వరకు సిద్ధపడితే అంత ఆనందాన్ని పొందగలవు. -అబ్రహం లింకన్
గొప్ప ఆనందాలు బాధలలాగ నిశ్శబ్దమైనవి. -మార్మియన్
సంపన్నులకు భోగాలు ఉంటే, సామాన్యులకు ఆనందం ఉంటుంది. -చార్లెస్ డి సెకండా
ప్రతిచోటా మానవ జీవితంలో అనుభవించేది తక్కువగాను, భరించాల్సింది ఎక్కువగాను కన్పిస్తుంది. -శామ్యూల్ జాన్సన్
ఆనందంగా వున్నాం కనుక మనం నవ్వటం లేదు. నవ్వుతున్నాం కనుకనే ఆనందంగా ఉంటున్నాం. -విలియం జేమ్స్
సంతోషాన్ని పంచుకుంటే అది రెండింతలు పెరుగుతుంది. -వివేకానంద
ఆత్మలోని అంతర్గతశక్తి కారణంగానే సంతోషంగా జీవించగలం. -మార్కస్ అరిలియస్
మన సంతోషం తెలివితేటలపై ఆధారపడుతుంది. -సోఫోక్లిస్
జీవితాన్ని సులభతరంచేసేది సంతోషమే. అది లేనప్పుడు అస్తిత్వం విషాదానుభవం అవుతుంది. -బెర్నార్డ్ షా
'ప్రపంచం కఠినమైనది, కఠినమైనది, కఠినమైనది' అనే వాస్తవాన్ని ఎదుర్కోవడం లోనే సంతోష రహస్యం ఇమిడి ఉంది. -బెట్రాండ్ రస్సెల్
ఆనంద భాండాగారపు తాళపు చెవిని ఎవరి జేబులోనో పెట్టవద్దు. -చిన్మయానంద
సంతోషం ఎంతో మధురమైనది, అయితే ఆ మాధుర్యం ఎంతో వేదన తరువాతగాని లభించదు. - డ్రైడెన్
వెయ్యి కోరికలను తీర్చుకోవడంకంటే ఒక కోరికను జయించడంలో ఎక్కువ ఆనందం ఉంది. -బుద్ధుడు
అక్కడ, ఇక్కడ, అన్నింటిలో ఆనందం ఉన్నది. - డా||స్యూస్

ఆనందాన్ని పంచుకుంటే అది ఇబ్బడి ముబ్బడి అవుతుంది. బాధలను పంచుకుంటే అవి సగానికి సగమౌతాయి. -కాథరిన్ ఫెరారి

సమదృష్టి ఆనందమయ జీవితానికి మూలాధారం. దీనిని గుర్తుంచుకుంటే నీకు వర్తమానం, భవిష్యత్తు ఉజ్వలంగా వుంటాయి. -బ్రహ్మ కుమారీస్

ఆనందమయ సమయానికి మించింది మరొకటి లేదు. -ఆలియర్ హెర్ఫోర్డ్

పెరుగుతున్న భోగాల మధ్య తరుగుతున్న ఆనందం ఉండటమే మానవ చరిత్ర యొక్క దౌర్భాగ్యం. -స్వామి చిన్మయానంద

చిగిర్చే చెట్టుకి ఎగిరే పిట్ట ఆదర్శం. ఓదార్చే అమ్మ ఒడిలో ఏడుస్తూ ముడుచుకు పడుకొని నిద్దట్లోకి జారడం కన్న పెద్ద హాయి ఏముంది? -ఇస్మాయల్

సంతోషంగా ఉన్నపుడు ఎవరూ కపటులుగా ఉండరు. -జాన్సన్

తాను అత్యంత ఆనందంగా ఉన్న వ్యక్తిని అనుకునే వాళ్ళు నిజంగా ఆనందంగా ఉన్నట్లే. -సి.సి.కోలన్

ఈ రక్త మాంసాలలో సంతోషానికి చోటులేదు. మరణంతోనే మన ఆనందోత్సాహం ప్రారంభమవుతుంది. - సర్ థామస్ బ్రౌన్

ఒక వస్తువు విలువ అది తెచ్చే ఆనందం పై ఆధారపడి వుంటుంది. - రిచర్డ్ ఓవెన్ కేమ్ బ్రిడ్జ్

జీవిత కాలమంతా ఆనందమా! బ్రతికి ఉన్న వాడెవడూ దాన్ని భరించలేడు. అదే భూలోకం మీద నరకం. -బెర్నార్డ్ షా

వేలాది సమస్యల నుండి రక్షిస్తూ, జీవితాన్ని పొడిగించడానికి నీ మనసును అందం, ఆనందాలతో నింపుకో. -విలియం షేక్ స్పియర్

నీలోని నిశ్శబ్దాన్ని వినగలగడమే ఆనందానుభూతికి రాచబాట. -ఎలిన్ బూస్లర్

ఈ ప్రపంచంలో అన్నింటికన్నా విప్లవాత్మకమైన చర్య ఏమంటే ఆనందంగా ఉండటమే. -పాచ్ ఆడమ్స్

భయం నుండి దూరం చేయబడిన ఆశ, కోరికే నిజమైన ఆనందం. -బ్రూక్

ఏదీ శాశ్వతం కాదని గ్రహించడమే ఒక ప్రముఖ విషయం. అప్పుడు మనసు స్వేచ్ఛగా వుంటుంది. అందులో గొప్ప ఆనందం వుంది. -జిడ్డు కృష్ణమూర్తి

ఫలానిది కావాలని కోరకపోవడమే ఆనందం. -మాతృశ్రీ అనసూయదేవి

ఆనందాన్ని ఇతరుల కళ్ళద్వారా చూడాలనుకోవడమే అవివేకం. - షేక్ స్పియర్

తెలివి తక్కువవాడు ఆనందం ఎక్కడో దూరాన వుందని అందుకోవడానికి అర్రులు చాస్తుంటాడు. విజ్ఞుడు తన పాదాలముందే ఆనందాన్ని పెంచుకుంటాడు. -జేమ్స్ ఓపెన్ హామ్

మీకంటే తక్కువ అదృష్టవంతుల వద్ద మీ ఆనందాన్ని గురించి మాట్లాడకండి. -ప్లూటార్క్
సంతోషం కావాలంటే నువ్వు సంతోషంగా ఉండాలి. -టాల్ స్టాయ్
నా కోరికలన్నిటినీ తీర్చుకొని ఆనందాన్ని పొందటం కంటే, నా కోరికలను తగ్గించుకొని ఆనందం పొందడం అలవరచుకున్నాను. -జె.యస్.మిల్
ముళ్ళు గుచ్చుకుంటాయి. కాలవలు బురదగా ఉంటాయి. పోలీసులు జులుం ప్రదర్శిస్తారు. మందులు వాసన కొడతాయి. అయినా నీవు ఆనందంగా జీవించవచ్చు. - డొరోథి పార్కర్
ఏ సుఖాలైనా పరిమితంగా అనుభవించినప్పుడే ఆనందం. అవి విపరీతం అయితే దారుణ ఫలితాలను ఇస్తాయి. -ఫ్రాంక్లిన్
'చాలా తక్కువ, చాలా ఎక్కువ'ల మధ్యగల గమ్యం ఆనందం. ఆ ఆనందం అందు కోవడానికి అజ్ఞాని ఎక్కడో దూరంగా వెదుకుతుంటాడు. జ్ఞాని తన పాదాల ముందే వుందని గ్రహిస్తాడు. -జార్జి సాంతాయన
ఇతరుల ఆనందంలో నిండు మనస్సుతో పాలుపంచుకో. వారు బాధలలో ఉంటే హృదయపూర్వకంగా సానుభూతి చూపు. -స్వామి చిన్మయానంద
లాభం కొరకో, వేతనం కొరకో పనిచేస్తే ఆ పనిలో శ్రమే మిగులుతుంది కాని, ఆనందం లభించదు. -స్వామి చిన్మయానంద
నీ ఆనందం నీవు ఇచ్చే వాటిమీద ఆధారపడి వుంటుందదే కాని నీవు అందుకునే వాటి మీదకాదు. -స్వామి చిన్మయానంద
ఖాళీ సమయం లేనివాడే ప్రపంచంలో అత్యధిక సంతోషి -జాన్ ఇ.గిబ్బన్
ఇతరులను సంతోష పెట్టడంలోనే మనకు నిజమైన సంతోషం లభిస్తుంది. -మెహర్ బాబా
ఆలోచనలకు, ఆచరణకు మధ్య సమన్వయం కలవాడే ఆనందంగా ఉంటాడు.-కె.యస్. నారాయణన్
దానంతో వృద్ధిచెందే అపూర్వ వస్తువు ఆనందం.-డిస్టేల్
తీవ్రమైన సంతోషాలకు తీవ్రమైన ముగింపులే ఉంటాయి. - షేక్ స్పియర్
వేదనలకు క్రుంగిపోక, చేతినిండా పని కల్పించుకుంటే, ఆనందసుమం దానంతట అదే వికసిస్తుంది.-మాతర్లింక్
ఆనందాన్ని అందుకోవడానికి అర్రులు చాచితే అది తప్పించుకు పోతుంది. అలాకాక ఇతరులకు నీవు ఆనందాన్ని ఇవ్వడం ప్రారంభిస్తే అది నీకు ఉత్పాదనగా లభిస్తుంది. -వి.జోవిట్
ఇతరుల దురదృష్టంలో నీ సంతోషాన్ని వెతుక్కోవద్దు. - సైరస్
పాట పాడుతూ కులాసాగా పనిచేసే తేనెటీగలాగ బతకటం నేర్చుకో. - గోల్డ్ స్మిత్

రెండు బాధల నడుమ విరామమే సంతోషం. - సత్యసాయి బాబా

తర్కమే ఏకైక దీపం, న్యాయమే ఏకైక పూజార్హం, మానవతే ఏకైక మతం, ప్రేమయే ఏకైక బోధకుడు. -ఇంగర్సాల్

నిజంగా మీరు ఆనందం పొందాలనుకుంటే, ప్రేమధనాన్ని పెంచుకోండి, హృదయం అను బ్యాంకులో డిపాజిట్ చేసుకోండి. -సత్యసాయి బాబా

ఆనందం అనేది వ్యక్తి యొక్క సహజస్థితి; అది అతని జన్మహక్కు, అది మరెక్కడో లేదు,అతనిలోనే ఉంది. -రమణ మహర్షి

ఆనందాన్ని అనుభవించాలంటే ప్రాపంచిక విషయాలలో తృప్తి, ఆధ్యాత్మిక జీవితంలో అసంతృప్తి ఉండాలి. -అనుభవానంద స్వాములు

ప్రతిరోజు ఒక్కరినైనా ఆనందపరచు - అతను నీవైనా ఫర్వాలేదు. -టోనీ పెటిటో

ఆనందం పూర్తిగా ఆంతరంగికమైనది. - డా||మాథ్యూ

ఆనందమయ జీవితాన్ని గడిపే ప్రజలు ఎప్పటికీ దుర్మార్గులు కాలేరు. -డచ్ సూక్తి

ఆనందంగా ఉండటానికి మించిన బాధ్యత మరొకటిలేదు. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

సంతోషం అనాకారితనాన్ని సమాధి చేస్తుంది. అందానికి మరింత మెరుగు దిద్దుతుంది. - అమియల్ అన్నివిధాల సంతోషంగా ఉండే మనిషి అందరికన్నా అసలైన ధనవంతుడు. - బైబిల్

మంచివారందరూ తెలివిగలవారైనప్పుడు, తెలివిగల వాళ్ళందరూ మంచి వాళ్ళైనప్పుడు, ఈ ప్రపంచం ఆనందధామం అవుతుంది. –వర్డ్స్‌వర్త్

ఏ వస్తువు చోటులో ఆ వస్తువు ఉంటేనే అందం, ఆనందం. - శామ్యూల్ స్మైల్స్

సంతోషాన్ని మించిన సర్వోత్తమ పౌష్టికాహారం మరొకటి లేదు. -బార్బడోస్ అడ్వకేట్

ఆనందాన్ని పంచడమే మహదానందం. -బార్బడోస్ అడ్వకేట్

సంతోషంగా ఉండేవాడు ఇతరులను కూడా సంతోషపెడతాడు. -బార్బడోస్ అడ్వకేట్

నిత్య సంతోషులు సోమరులు కాలేరు. - సిడ్నీ

ఆనందం అనేది హాస్యపూరితమైన విషయం కాదు. -రిచర్డ్ వాట్లే

వస్తువులకు గల కారణాలను గురించి తెలుసుకున్నవాడే నిజమైన సంతోషి -వర్జిల్

ఆనందానికి అత్యద్భుత ప్రకటన నిశ్శబ్దం. - షేక్ స్పియర్

విశ్రాంతి లేని పగటి వంటిది ఆనందం. ప్రశాంతమైన రాత్రి వంటిది శాంతి.- క్రోక్టర్

నేనుకూడా ఏడ్చానన్న జ్ఞాపకం మిగిలినందుకు ఎంతో ఆనందంగా ఉంది. -ఆల్ ఫ్రెడ్

వ్యక్తి ఆనందంగా ఉన్నపుడు బహుమతి ఇవ్వనవసరం లేదు. అతను బాధలో ఉన్నప్పుడు అది ఎంతైనా అవసరం. -లిండన్ బి.జాన్సన్

అత్యధికులకు అత్యధిక ఆనందం కలిగించేదే నిజమైన చర్య. -ఫ్రాన్సిస్ హట్సన్

ఇప్పుడు హృదయం అంతా నిండిపోవడంతో ఇంక ఒక్క చుక్క కలిసినా అది పొంగి పొరలుతుంది. దైవం సంకల్పించాడు కనుక మేము ఆనందంగా వున్నాం. -జె.ఆర్.లోవెల్

మమ్మల్ని ఆనందపరచు, మంచివారిగా మార్చు. -ఆర్.బ్రౌనింగ్

ఆనందం వస్తే దుఃఖం పోతుంది. అది ఎలా జరుగుతుందో మనకు తెలియదు. -జె.ఆర్.లో వెల్

మత్తుగా ఈనాడు ఆనందాన్ని సేవించాను. ఈ రాత్రి మరే మద్యాన్ని రుచిచూడను. – షెల్లీ

మీరు ఆనందంలో పొందేదానికన్నా నేను బాధల్లో ఎక్కువ ఆనందం పొందాను. -సార టెస్‌డేల్

సంతోషం స్వీడన్లో సూర్యాస్తమయం లాంటిది. అది అక్కడే ఉంటే ఎక్కువ మంది వేరే వైపు చూస్తూ దాన్ని పోగొట్టుకుంటున్నారు. మార్క్ ట్వైన్

ఆరోగ్యం

శుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, సాత్విక భోజనం, పరిశుద్ధ భావన అనగా పరమేశ్వరుడితో నిజమైన ఐక్యతానుభూతి - ఈ నాలుగూ మానవుడికి అవసరమైన ముఖ్య నియమాలు. – గాంధీజీ

ఆరోగ్యాన్ని మించిన మిత్రుడు, అనారోగ్యాన్ని మించిన శత్రువు లేరు. -పంచతంత్రం

మనుషులందరూ అనారోగ్యంతో కాక, మందులతో మరణిస్తారు. -మౌలియన్

ఆరోగ్యం విలువ అనారోగ్యంలోనే తెలుస్తుంది. -శంకరాచార్య

చికిత్స అనారోగ్యంకన్నా హీనమైనది. -బేకన్

సంపన్నుడు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పుడూ వ్యాయామం, ఉపవాసాలు చేస్తూ పేదవాని వలె జీవించాలి. -డబ్ల్యు. టెంపుల్

ఆరోగ్యవంతునికే ఆశ ఉంటుంది. ఆశ గల వానికే సర్వస్వం ఉంటాయి. -అరేబియా సామెత

ఆరోగ్యం లేని జీవితం జీవితమే కాదు; అదొక ఆయాసం, బాధామయ స్థితి, మరణానికి ప్రతీక. -రబెలస్

ఆరోగ్య పరిరక్షణ అన్నది ఒక బాధ్యత. భౌతిక నైతికత అనేది ఉన్నదని చాలా మందికి తెలియదు.-స్పెన్సర్

సైనిక పటాలంలాగా అతి జాగ్రత్తతో, ఆరోగ్య పరిరక్షణ గావించుకోవడం నిజంగా విసుగు పుట్టించే జబ్బు లాంటిది. - రోష్ ఫోకాల్

తమ ఆరోగ్యాన్ని గురించి ప్రతి నిత్యం శ్రద్ధ తీసుకునేవారు ఎప్పుడూ అనుభవించాలన్న ఉత్సాహమే లేకుండా, తమ సంపదనంతా దాచుకొనే పిసినారుల వంటివారు.-స్టెర్నే

ఆనందమయ జీవితాన్ని గడిపేవారి మానసిక ఆరోగ్య చిహ్నాలు రెండు - హృదయానికి విశ్రాంతి, ఆనంద నిలయమైన గృహం. -ఎడ్వర్డ్ యంగ్

తన ఆరోగ్యాన్ని గురించి చింతించే ఆరోగ్యవంతుణ్ణి కాని, తన ఆత్మను గురించి చింతించే మంచి వ్యక్తిని కాని నేనెప్పుడూ కలవలేదు. -హాల్డెన్

తమ పాదాలను ఎప్పుడూ తడిగా ఉంచుకునేవారు ఆత్మహత్య చేసుకున్న వారితో సమానం. -అబర్నెతి

సంపూర్ణ జీవనాన్ని గడుపుతూ ఒక వ్యక్తి ఏ స్థాయికి చేరగలడో ఆ స్థాయికి చేరుకోవడమే నిజమైన ఆరోగ్యానికి అర్థం. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

నీ చెప్పులు అరిగి పోయినప్పుడు దాని తోలుయొక్క బలం నీ కాలులోకి ప్రవేశిస్తుంది. నువ్వు ధరించిన చెప్పుల సంఖ్యను బట్టి నీ ఆరోగ్యాన్ని నేను కొలుస్తాను. -ఆర్.డబ్ల్యు.ఎమర్సన్

పొగ త్రాగడం, మద్యాన్ని సేవించడం, ప్రేమించడం మానివేయాలని తీర్మానించు కుంటే నిజానికి ఎక్కువ కాలం జీవిస్తావు. అయితే బ్రతుకే భారం అనిపిస్తుంది. -సర్ క్లిమెంట్ ఫ్రాయిడ్

ఒక వ్యాధిని గురించి ఆలోచించేటప్పుడు దానికి మందు గురించి గాక, ఆ వ్యాధి రాకుండా చేయటమెలాగా అని ఆలోచిస్తాను. -లూయీ పాశ్చర్

ఆరోగ్యమైన శరీరంలో ఆరోగ్యమైన మనస్సు కావాలని ప్రార్థించండి. - జువెనల్

గాలిలో మేడకట్టేవాడు నరాల ఉద్రేకానికి లోనయితే, ఆ మేడలో నివసించేవాడు ఉన్మాది అవుతాడు. అందుకు అద్దె వసూలు చేస్తాడు మానసిక వైద్యుడు. -జెరోమ్ లారెన్స్

డాక్టర్లు, లాయర్లు సమానులే. అయితే వారి మధ్య ఒక్క తేడా ఉంది. లాయర్లు నిన్ను దోచుకొని వదిలి పెడితే, డాక్టర్లు నిన్ను చంపి వదులుతారు. -చెకోవ్

ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి ప్రయత్నించు కాని, ఈ విషయంలో నీవు వైద్యులకు ఎంత దూరంగా వుంటే అంతగా సఫలమౌతావు. -లియోనార్డో డావిన్సీ

ఆరోగ్యానికి ఆరంభం నిద్రా సౌఖ్యం. -ఐరిష్ సామెత

మానసికంగా మంచి స్థితిలో ఉండాలంటే, శారీరకంగా మంచి స్థితిలో వుండాలి. అందుకు అవసరమైన శిక్షణ అవసరం. -నెహ్రూ

ఎయిడ్స్ ప్రళయం మానవాళికి వ్యతిరేకంగా మానవాళి చేసిన గోలే అనవచ్చు. -ఆనీ ప్రిన్సెస్ రాయల్

వ్యాధి నయం కావాలని కోరుకోవడం వ్యాధి నయం కావడంలో భాగమే. - సెనెకా

ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్? -గురజాడ

ఆసుపత్రులలో రోగులకు హాని కలగకుండా చూడటం ప్రథమ కర్తవ్యం. -ఫ్లారెన్స్ నైటింగేల్

అస్వస్థుడిగా ఉండటానికి నిరాకరించు. నీ ఆరోగ్యం బాగాలేదని ఎవరితోనూ చెప్పవద్దు. -బుల్ వర్ లిట్టన్

నీ అనారోగ్యం ఏదైనా సరే పనిచెయ్యి. నమ్మకంగా పనిచెయ్యి. నమ్మకంతో పని చెయ్యి. శారీరక, మానసిక వ్యాధులన్నింటికీ అందుబాటులోనున్న సిద్ధౌషధం పని ఒక్కటే. -జేమ్స్ యం.కావన్

ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధ వహించవలసి రావడమే జీవితంలో పెద్ద అవరోధం.-ప్లేటో

త్వరగా నిద్రించడం, త్వరగా లేవడం మనిషిని ఆరోగ్యవంతుడిగా, భాగ్యవంతుడిగా, వివేకవంతుడిగా చేస్తాయి. -ఫ్రాంక్లిన్

తక్కువ భుజించు, ఎక్కువకాలం జీవించు అనేది మంచి ఆరోగ్య సూత్రం. -డా|| పి.దక్షిణామూర్తి

కాస్త చీకటి ఉండగానే లేచి, ప్రాణాయామం చేస్తే ఏ జబ్బులూ ఉండవు. -కొడవటిగంటి కుటుంబరావు

అనిత్యులమైన మనకు రెండవ వరం లాంటిది ఆరోగ్యం. డబ్బుతో కొనలేని వస్తువు అది. –వాల్టన్

ఆరోగ్యం గలవాడే యౌవనవంతుడు, ఋణంలేనివాడే ధనవంతుడు.-ఆంగ్ల సామెత

ఘన పదార్థాలను త్రాగు, ద్రవ పదార్థాలను నములు అనేది ఆరోగ్య సూత్రం. - జంధ్యాల విశ్వనాథ్

ప్రతి రోజూ, ప్రతి మార్గంలోను, నేను ఆరోగ్యవంతుడిని అవుతున్నాను, మరింత ఆరోగ్యవంతుడిని అవుతున్నా అని తరచూ అనుకోవడమే ఆరోగ్య మంత్రం. –ఎమిలి

ఓ ఆరోగ్యమా! నువ్వు సంపన్నుల దీవెనవి. పేదల సంపదవు! నీవు లేనిదే ప్రపంచంలో ఆనందం లేదన్నది వాస్తవమే కాని, మరి అంత ఖరీదు పెట్టి నిన్నెవరు కొనగలరు? -బెన్ జాన్సన్

ఆరోగ్యం భౌతికమైనది కాదు, మానసికమైనది. -మేరి బేకర్ ఎడ్డి

ఆర్థికవ్యవస్థ

రాజకీయాలను రాజకీయవేత్తలకు ఎలా వదిలివేయకూడదో, అలాగే ఆర్థికశాస్త్రాన్ని కళాశాల ఆచార్యులకు వదలకూడదు. - హెన్రీ జార్జ్

ఆలోచనలు

వెండిని గురించే ఆలోచించేవాడు బంగారాన్ని పొందలేడు. - హెన్రీ జి.వీవర్

మంచి ఆలోచనలు కలిగి ఉండడమే మనిషికి సహజమైన సిరిసంపదలు. -స్వామి రామతీర్థ

ప్రతి మనిషీ, ప్రతి క్షణం కోరుకోవలసింది "నా మనసులోని సంకల్పాలు సదా శుభ సంకల్పాలు కావాలి. వాటితో అందరికీ శుభాలు జరగాలి" అని. -యజుర్వేదం

రకరకాల చెడు ఆలోచనలే మనిషి శాంతి సుఖాలకు, విజయానికి ఘోరమైన శత్రువులు. - స్వెట్ మార్టెన్

కన్నీళ్ళకు అందనంత లోతైన ఆలోచనలను గాలికి ఎగిరిపోయే చిన్న గరికపూవు ఇస్తుంది. - వర్డ్స్ వర్త్

మేధానురక్తి సున్నితత్వాన్ని తరిమేస్తుంది.-లియొనార్డో డావిన్సి

మన ఆలోచనలే మన జీవితాన్ని తీర్చిదిద్దుతాయి. -మార్కస్ అరిలియస్

ఆలోచన మనిషికి దేవుడిచ్చిన వరం. -సోఫోక్లిస్

ఆలోచన యుద్ధం చేస్తుంది, భయాన్ని పారద్రోలుతుంది. -యురిపిడస్

దైవం మనిషికి మాటనిచ్చాడు. మాట ఆలోచనను సృష్టించింది. ఆలోచనే విశ్వాసానికి కొలబద్ద.- షెల్లి

మానవుడు ఆలోచించే జంతువు. -అరిస్టాటిల్

జీవితంలో ప్రతిదాన్నీ నీ మనస్సుతో నువ్వెలా చూస్తావన్నదే ప్రశ్న. -ఇందిరాగాంధి

నింపాదిగా వచ్చిన రెండవ ఆలోచన సామాన్యంగా తప్పుకాదు. అది ఎప్పుడూ గొప్పదిగా ఉంటుంది. -మార్టిన్ వాన్ బరెన్

సుదూర భవిష్యత్తు గురించి ఆలోచించని, పథక రచన గావించని వాని ఇంటి ముంగిటే సమస్యలు ప్రత్యక్షమవుతాయి. -కన్ఫూషియస్

ఆలోచనాశక్తి నిజమైన శక్తి. దాని సాయంతో బలమైన జంతువులకన్నా మహా బలవంతులం కాగలం. – నెహ్రూ

ఆలోచనే ప్రపంచాన్ని అంతిమంగా పాలిస్తుంది. -జె.మెక్ కాష్

ఆలోచిస్తేనే అస్తిత్వంలో వున్నట్లు. -జీన్ దుబు ఫెట్

ఆలోచన ఒక నక్షత్రం లాంటిది. అది చీకటిలో ప్రకాశిస్తూ మీదారిని కాంతిమంతం చేస్తూ, మిమ్మల్ని ముందుకు తీసుకువెళ్తుంది. -వాస్వాని

ఆలోచనకు తగిన నిష్పత్తిలో చదవాలి. చదువుకు తగిన నిష్పత్తిలో ఆలోచించాలి. -ఎమాన్స్

ఆలోచించలేని వారే వదరుబోతులుగా ఉంటారు. - మెరిడాన్

ఆలోచన నుంచి క్రమంగా ఆచారం స్థిరపడుతుంది. తర్వాత ఆచారంలో ఆలోచన, ఇంగితం అంతర్ధానమై అర్థం లేనిదిగా మారుతోంది. -నాగసూరి వేణుగోపాల్

ఊహను, ఊహతో తర్కించటం తగవును తెస్తుంది.-స్వామి వివేకానంద

కొందరు జీవితకాలం అధ్యయనం చేస్తారు కాని ఆలోచించడం తప్ప అన్నీ నేర్చుకున్నామని మరణ సమయంలోనే తెలుసుకుంటారు. -డొమెర్గ్

యోచన అన్నది పనులన్నింటిలో కఠినమైనది కనుకనే దాని పైన చాలామంది దృష్టి సారించరు. -జాన్ఫోర్డ్

చక్కని ఆత్మ పరిశోధకుడు కానిదే గొప్ప యోచనాపరుడు కావడం ఈ ప్రపంచంలో అత్యంత కష్టమైనది. -షాఫ్ట్ బరి

కార్యాచరణకు ఆత్మ ఆలోచన. -బ్రౌనింగ్

వివేకవంతమైన ప్రామాణిక యోచనలన్నింటిని గురించి ఇప్పటికే అనేకమంది వేలాది పర్యాయాలు యోచించారు. వాటిని నిజంగా మన స్వంతం చేసుకోవాలంటే అవి మన వ్యక్తిగత అనుభవాలతో వేళ్లూనే వరకు నిజాయితీగా వాటిని గురించి మరొక్కమారు ఆలోచించాలి. - గోథె

సంవత్సరానికి ఒకటి రెండు పర్యాయాలు మించి చాలామంది ఆలోచించరు. అందువల్లనే వారానికి ఒకటి, రెండు పర్యాయాలు ఆలోచించే నాకు అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. -జార్జి బెర్నార్డ్ షా

అత్యధిక సంఖ్యాకుల సమస్య ఏమంటే వారు మనస్సులతో గాక ఆశలు, భయాలు, ఊహలతో ఆలోచిస్తారు. -వాల్టర్ దురంటి

ఈ రోజు ఆలోచించు; రేపు మాట్లాడు. -బోన్

బెదిరింపులు, తిరస్కార చేష్టలు వివేక లక్షణాలు కావు. వాటి మూలంగా శత్రువు బలహీనపడకపోగా, మొదటిది అతనికి హెచ్చరికగా సాయపడితే, రెండవది అతనిలో ద్వేషాన్ని పెంచి, ప్రతీకారానికి పురికొల్పుతుంది.-జాన్ఫోర్డ్

నాతో ఏకీభవిస్తున్నానని చెప్పకు. ప్రజలు నాతో ఏకీభవించనప్పుడల్లా నేను తప్పు చేస్తున్నాననిపిస్తుంది. -ఆస్కార్ వైల్డ్

ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన పని ఆలోచించడం. -ఎమర్సన్

ప్రపంచంలో అన్ని పనుల కంటే అలసట కలిగించేది ఆలోచన. -సర్ జాన్ వాన్బర్గ్

లోతైన ఆలోచన, కఠోర శ్రమ లేకుండా గణనీయమైన ఏ కార్యమూ ఎప్పుడూ సాధించబడలేదు. -జె.ఆర్.డి.టాటా

ఆలోచన లేకుండా అధ్యయనం చేయడం పరమ దండగ, అధ్యయనం చేయకుండా ఊరకే ఆలోచించడం శుద్ధ దండగ. -కన్ఫ్యూషియస్

తమను గురించి మంచిగా ఆలోచించుకునే ప్రజలు మంచి ఫలితాలు సాధిస్తారు.- కెన్ బ్లాంకర్డ్.

చక్రవర్తిలా ఆలోచించడం నేర్చుకో. -జోసఫ్ చాంబర్లిన్

మంచి రుచి,మంచి ఆలోచన మధ్య కార్యకారణాల మధ్య ఉన్నంత వ్యత్యాసం ఉంది. -బ్రూయరే

మన ఆలోచనలను అదుపుచేసి తీరాలని గుర్తించడమే నైతిక సంస్కారంలో పరమోత్కృష్ట దశ. -ఛార్లెస్ డార్విన్

తార్కికంగా ఆలోచించని వాడు మూర్ఖుడు; ఆలోచించలేని వాడు అవివేకి; ఆలోచించ సాహసించని వాడు బానిస. -విల్ డూరాంట్

ఆలోచనకు అలంకారం లాంటిది భాష -శామ్యూల్ జాన్సన్

ప్రియమైన వారిని గూర్చిన ఆలోచనలు నా ఆలోచనలకు వన్నె ఇచ్చాయి కాని, ఆ కలల, ఆలోచనల తళుకులన్నీ ఎక్కడికి ఎగిరిపోయాయో తెలియదు. - గాలిబ్

ఏది ఆలోచిస్తామో దానినే చెప్పాలి. ఏది చెబుతామో దానినే ఆచరించాలి. -శాస్త్ర సూక్తి

సాధారణ జీవితం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించడం మంచిది. -విలియం వర్డ్సవర్త్

ఆలోచనలను సంకల్పం వల్లకాక, మరికొన్ని ఆలోచనల ద్వారా మార్చుకోవచ్చు. –మాక్స్వెల్మాట్జ్

నరుడి హృదయంలోని ఆలోచన లోతు నీళ్ళ వంటిది. జీవితం -బైబిల్

ఉన్నతమైన ఆలోచనలతోపాటు ఉదాత్తమైన ఆశయాలు వున్నప్పుడే మంచి నడవడి అలవడుతుంది.-మాస్కింటా

ప్రసంగం కంటే లోతైనది ఆలోచన. అంతకంటే లోతైనది అనుభూతి. -క్రిస్టఫర్ పి.కౌబ్

ఆలోచనలేని బలప్రయోగం తన బరువుతో తానే క్రుంగిపోతుంది. - హోరేస్

ఆలోచనను మానివేయటానికి ఉపయోగపడే తెలివైన ప్రక్రియ చదవటం. -ఆర్థర్ హెల్ప్స్

మాట్లాడేటప్పుడు ప్రజల భాషలో మాట్లాడాలి కానీ, ఆలోచిస్తున్నప్పుడు మాత్రం మేధావుల ఒరవడిని అనుసరించాలి. -అరిస్టాటిల్

మానవుడు జీవితంలో రెండు పర్యాయాలు - భరించలేనపుడు, భరించగలిగినపుడు - అతిగా యోచించకూడదు. -మార్క్ ట్వైన్
మనకొక అభిప్రాయం ఏర్పడబోయే ముందుగా, మనసులో చిన్న ప్రకంపన కల్గుతుంది. మూర్ఖులు దాన్ని పట్టించుకోరు. తెలివైనవాళ్ళు మంచి, చెడు ఆలోచిస్తారు. నిపుణులు దాన్ని నిర్దేశిస్తారు. -మేడమ్ రోలండ్
ఆలోచనలు అంతరంగాన్ని ప్రతిబింబిస్తాయి. -సెమర్
ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే,ఆలాపన దానికి అంకురం, ఆచరణ దాని ఫలం. -ఎమర్సన్
ఉన్న జ్ఞానానికన్నా ఊహ గొప్పది. -ఐన్ స్టీన్
మనకు సమస్య ఉత్పన్నమైనప్పుడే ఆలోచించడం ప్రారంభిస్తాం. -జాన్ డ్యూయీ
మంచి, చెడు అంటూ ప్రత్యేకించి లేవు. మనిషి ఆలోచనే వాటికి మూలం. - షేక్ స్పియర్
మన జయాపజయాలకు, మానాభిమానాలకు మన ఆలోచనలూ, మన పనులే కారణాలు – ఎపిక్టేటస్
ప్రముఖులు కాచి వడగట్టిన మంచి ఆలోచనలను మనం పుస్తకాలలో చూడగల్గుతాం.– ఐకిన్
ఆలోచన, హృదయ స్పందన లేకపోతే అరిష్టాలు సంభవిస్తాయి. -థామస్ హుడ్
ఆలోచనల పరిణామమే మనిషి. అతను ఎలా ఆలోచిస్తే అలా తయారవుతాడు. -గాంధీజీ
వర్తమానం గురించి మనం ఆలోచిస్తే చాలు, భవిష్యత్తును గూర్చి భగవంతుడే చూచుకుంటాడు. -గాంధీజీ
నేను ఆలోచిస్తున్నాను కనుకనే, నేను ఉన్నాను. -రీనె డెస్కార్టెస్
మంచి ఆలోచన ఒక రాజ్యానికి రాజు లాంటిది. -సెనెకా
నా ఆలోచనే నేను. ఆలోచించని రోజున నేను లేను. ఆలోచనా శక్తిమీదనే నేను జీవిస్తున్నాను. అదే నా జీవశక్తి. అందువల్లనే నేను ఎప్పుడు ఆలోచించడం మానుకోలేను. - జీన్ పాల్ సార్త్రే
మనిషి కాళ్లలో కండరాలు ఉన్నది నడకకోసం. అలాగే మెదడులో కండరాలున్నది ఆలోచన కోసం. -జూలియన్ ఒఫ్రాయ్ డిలామెట్రీ
మనిషి గడ్డిపరక లాంటివాడు. ప్రకృతి మొత్తంలో బలహీనుడే కాని, ఆలోచనాశక్తి గల గడ్డిపరక అతడు. -పాస్కల్
నీ ఆలోచన తప్పుగాని, ఒప్పుగాని, నీ బుర్రతో నువ్వు ఆలోచించడం ముఖ్యం. -లెస్సింగ్
ప్రతి ఆలోచన, ప్రతి క్రియ భావిజీవితాన్ని తీర్చిదిద్దుతుంది. -స్వామి వివేకానంద
క్రొత్త దేశాలను కనుగొన్నందుకు కాక తన ఆలోచనను అంతగా నమ్మి వెదకటానికి వెళ్ళినందుకే కొలంబస్‌ను నన్ను నేను అభిమానిస్తాను. - ఏ.ఆర్జె. టర్గాట్

గొప్ప ఆలోచనలను ఆచరణలోకి తీసుకువస్తే మహా కార్యాలవుతాయి. –హాజ్లిట్
మనం ఎప్పుడూ మనం ఊహించుకునేటంత ఆనందంగా కాని, దుఃఖంగా కాని ఉండం. -రోష్ ఫోకాల్డ్
హేతుబద్ధంగా ఆలోచించే మనిషి పరిసరాలకు అనుకూలంగా సర్దుకుపోతాడు. తార్కికత లేని మనిషి ప్రపంచమే తనకు అనుకూలంగా సర్దుకుపోవాలని పట్టుబడతాడు. -బెర్నార్డ్ షా
ఆలోచనల స్థాయిలోనే ఆగిపోయిన మహా కార్యాలకంటే, ఆచరించిన అతి చిన్నపనులు మేలు. -పీటర్ మార్షల్
ఆలోచనలను బిగ్గరగా వ్యక్తం చేసేవే ఆచరణలు. -స్వామి చిన్మయానంద
ఆలోచనలు పక్షుల వంటివి. సందేహాలు గబ్బిలాల వంటివి. అవి సంధ్యవేళ మసక వెలుతురులోనే ఎగురుతాయి. -బేకన్
ఉత్తమ వ్యక్తి ఆలోచనలు ఎప్పుడూ వృధాకావు. -గాంధీజీ
ఆలోచనా దారిద్ర్యం నుంచి పాపచింతన ప్రారంభమౌతుంది. -హుడ్
చెడ్డ ఆలోచనలు, మాటలు, ప్రవర్తనల ద్వారా మానవుడు ప్రకృతి శాసనాలను భంగపరుస్తున్నాడు. -మహర్షి మహేష్ యోగి
మనం సంవత్సరాలలో కాదు, పనులలో జీవిస్తాం. ఊపిరి పీల్చటం ద్వారా కాదు, ఊహలలో జీవిస్తాం. అంకెలలో కాదు, భావనలతో జీవిస్తాం. ఉన్నతంగా ఆలోచించే వ్యక్తి మాత్రమే నిజంగా జీవిస్తాడు.- ఫిలిప్స్ జేమ్స్ బెయిలీ
తప్పుడు ఆలోచనలు ఆలస్యంగానైనా దుష్ఫలితాలనిస్తాయి. -జూలియస్ హక్స్లీ
మనం చిత్రించినంత భయంకరంగా, వికృతంగా దెయ్యాలు ఉండవు. -థామస్ లాడ్జ్
ఎక్కువ ఆలోచనలు ఉన్నవారు వాటి వ్యక్తీకరణకు తక్కువ మాటలు ఉపయోగిస్తారు. -అంకుల్ ఎసేక్
సంకల్పం మంచిదయితే, శక్తి దానంతట అదే వస్తుంది. -ఎమర్సన్
మనిషి తనకు తానే శత్రువు, తనకుతానే మిత్రుడు. -భగవద్గీత
నిరపేక్ష అధికారానికి నిజమైన పేరు ఆలోచన. అది స్పష్టమైన అంతర్ దృష్టికి, హృదయ వైశాల్యానికి, అత్యున్నత స్థితికి చేరిన హేతువుకు దర్పణం. -విలియం వర్డ్స్వర్త్
పిచ్చివాడు, ప్రేమికుడు, కవి అందరూ సంఘటితంగా ఆలోచనాపరులే. – షేక్స్పియర్
ఉన్నతంగా ఆలోచించే వారికి ఎన్నడూ ఒంటరితనం ఉండదు. వారికి ఆలోచనలే మిత్రులు. - షేక్ స్పియర్
మనిషికి భాషాపరమైన కామాలు, ఫుల్ స్టాప్లు తెలుసు కాని, వెర్రి ఆలోచనలకు ఫుల్ స్టాప్ పెట్టడం మాత్రం తెలియదు. - బార్బడోస్ అడ్వకేట్

సరైన సమయానికి సరైన ఆలోచన, సరైన నిర్ణయం లేకుంటే ప్రగతి శూన్యం. -వల్లభభాయ్ పటేల్

ఆలోచన అన్నది కేవలం ఒక భౌతిక ప్రక్రియ. -జిడ్డు కృష్ణమూర్తి

పట్టుదల, ఆలోచనల మధ్య ఘర్షణ ఏర్పడినప్పుడు, చివరకు ఆలోచననే విజయలక్ష్మి వరిస్తుంది. –మాక్స్‌వెల్‌మాట్జ్

ఒక ఆలోచనకు మరో ఆలోచనకు మధ్య ఉన్న అంతరాన్ని కాలం అంటారు. ఆలోచనలను నిలిపివేసినపుడు కాలం అంతరించినట్లే; కాల సర్పాన్ని అదుపులోకి తెచ్చుకొని అలంకరించుకున్నట్లే. -తపోవన్ మహారాజ్

మానవుడు సాధించింది అంతా కూడా అతని ఆలోచనల యొక్క ప్రత్యక్ష ఫలితమే. -జేమ్స్ ఎలెన్

కాలం, కొలత, సంఖ్య అనేవి మన ఆలోచనా విధానంలోను, ఊహల్లోను ఉన్నవే తప్ప విడిగాలేవు. - స్పినోజా

ఆలోచించడం అనేది అన్నిట్లోకి కష్టమైన పని. అందుకే కావచ్చు, చాలా కొద్దిమందే ఆ పనిలో నిమగ్నమై ఉంటారు. -హెన్రీఫోర్డ్

గొప్ప ఆలోచనలు హృదయం నుండి ఉద్భవిస్తాయి. -క్లేపియర్

ఆలోచించే వారికి ఈ ప్రపంచం ఆనందాల హరివిల్లు. బాధపడే వారికి ఇదొక సమస్యల నిలయం. -హొరేస్ వాల్పోల్

విలువైన ఆలోచనలు ఉన్నవారు జీవితంలో ఎన్నటికి ఒంటరివారు కారు. -రూసో

నీ మనసును ఆహ్లాదకరమైన ఆలోచనలతో నింపివేయి. ఇలాంటి ఆలోచనలు నీ జీవితాన్ని సుఖమయం చేస్తాయి. - విల్కిన్స్

చాలామంది తమ గొప్ప ఆలోచనలను నిర్లక్ష్యం చేస్తారు కానీ, ఆ ఆలోచనలనే ఎదుటివారిలో చూసి తమకు అంత గొప్ప ఆలోచనలు కలిగినందుకు ఆశ్చర్యపోతారు. -సోమర్ సెట్ మామ్

నీ ఊహ, నీ ఆలోచనలే కళలో ప్రత్యేకతను చేకూరుస్తాయి. -డాంటే గాబ్రియెల్ రోసెట్టి

ఎందుకోగాని అనంతమైన అన్న భావన నన్ను అమితంగా బాధిస్తుంది. -ఆల్ ఫ్రెడ్

నిరాడంబర జీవనం, ఉదాత్త ఆలోచనలు గతంలోలాగా ఈనాడెక్కడా కన్పించవు. -విలియం వర్డ్స్ వర్త్

ఇతరులు ఆవిధంగా ఆలోచిస్తున్నారని మనం కూడా అలానే ఆలోచిస్తాము లేదా అలా ఆలోచిస్తున్నారని మనం అనుకుంటూనో, ఎవరో చెబితేనో, గతంలో అలా ఊహించినందువల్లనో అలా ఆలోచిస్తుంటాము.-హెన్రీ సిడ్జివిక్

నీవు కళ్ళు మూసుకుంటే ఖచ్చితంగా అంతా అంధకారమే. -స్వామి చిన్మయానంద

మానవుని ఆలోచనలకన్నా అనంతమైన విసుగును పుట్టించేవి ఏవీలేవు. -జాన్ వెస్టర్

ఆలోచనలే అన్ని కర్మలకు బీజాలు, మంచి బీజాలు నాటితే మంచి ఫలాలు వస్తాయి. కనుక, మంచి ఆలోచనలే చేయాలి. -బార్బడోస్ అడ్వకేట్

తాత్విక పరిశీలనకు ప్రాధమికావసరం నిర్భయమైన స్వతంత్రబుద్ధి. కారల్ మార్క్స

'అవును', 'కాదు' అనే అతి ప్రాచీనమైన ఈ చిన్న మాటలు సరిగా వాడటానికి ఎంతో ఆలోచన కావాలి.- పైథాగరస్

నేను ఆలోచిస్తున్నాను కనుకనే నేనున్నాను. -డెస్కార్టెస్

సమాజానికి నేనేదైనా సేవ చేశానంటే ఓపికగ ఆలోచించడం వల్లనే. -ఐజాక్ న్యూటన్

మనం చేస్తున్న పనిలో కాదు - మనం ఆలోచిస్తున్న దానిలో, మనం అర్థం చేసుకున్న దానిలో మన హుందాతనం వుంటుంది. -జార్జి శాంతాయన

నీ ఆలోచనలు నావి ఎలాకావో, నీ పద్ధతులు కూడా నావికావు. -బైబిల్

ఆవేశం

యంత్రాలు మన ఆవేశాలను నాశనం చేస్తాయా లేక, మన ఆవేశాలే యంత్రాలను నాశనం చేస్తాయా? -శామ్యూల్ బట్లర్

ఆవేశం చెడ్డ నియంత్రకుడైనప్పటికీ బలమైన స్ప్రింగు లాంటిది. - -ఎమర్సన్

ఆవేశం తరచు అవివేకుల్ని సమర్థులుగా, సమర్థుల్ని అవివేకులుగా మారుస్తుంది. -రోష్ ఫోకాల్డ్

ఉద్రేకాలు వరదల వంటివి. లోతులేని చోట శబ్దాలు చేస్తూ, లోతైనచోట మూగ ప్రశాంతతతో ఉంటాయి. -సర్ వాల్టర్ రాలీ

ఆవేశం మత్తెక్కిన మనస్సు వంటిది. -సౌత్

ఆవేశాలు స్పృశించేటట్లు చేస్తాయి కాని, స్పష్టంగా చూడనివ్వవు. -మాంటెస్కో

నిప్పు, నీరువలె ఆవేశం కూడా మంచి సేవకుడే కాని, చెడ్డ యజమాని. -లా ఎస్ట్రేంజ్

భావోద్రేకాలు నిన్ను శిక్షించే ముందుగా, వాటిని నువ్వే శిక్షించు. డబ్బును, ఆనందాన్ని, కీర్తిని ప్రేమించేవాడు మానవాళిని ప్రేమించలేడు. -ఎపిక్టేటస్

ఆవేశాలు విలవిల లాడించే మూర్ఛల వంటివి. క్షణికంగా అవి మనకు శక్తినిచ్చినప్పటికీ క్రమంగా మనల్ని బలహీనుల్ని చేసి వదలివేస్తాయి. -స్విఫ్ట్

మన భావోద్వేగాలకు స్పందిస్తూనే వాటిని నియంత్రించాలి. -జీన్ పాల్ రిక్టార్

ఆవేశంచేత పాలింపబడేవాడు బానిసలలో అధముని వంటివాడు. -బ్రూక్

ఆవేశం సింహాసనాన్ని అధిష్టించినప్పుడు హేతువు దొడ్డిదారి గుండా నిష్క్రమిస్తుంది. - ఎమ్.హెన్రీ చేతనత్వము, సజీవత్వము లోపించినవారే ఉద్రేకాన్ని జీవానికి చిహ్నంగా భావిస్తారు. -టి.ఎస్.ఇలియట్

ఆవేశం మనల్ని తప్పుదారి పట్టిస్తుంది. -ఆస్కార్ వైల్డ్

ఉద్రేకాలకు లొంగినవారు శీర్షాసనం వేసినవారిలా అన్నింటిని తలక్రిందులుగానే చూస్తారు. – ప్లేటో

ఆశ

ఆశ ఎక్కడ ఉంటే జీవితం అక్కడే ఉంటుంది. -జాన్ గే

ప్రతి విషయంలోను మంచిని చూసే స్వభావం అక్షర లక్షలు చేస్తుంది. - శామ్యూల్ జాన్సన్

తాత్కాలిక ప్రయోజనం కోసం కృత్రిమ ఆశలు చిగురింపజేయడం నిరాశకు, అసంతృప్తికి దారితీస్తుంది. -శామ్యూల్ జాన్సన్

మేల్కొంటున్న స్వప్నం ఆశ. -అరిస్టాటిల్

అసలు ఆశలే లేకపోతే గుండె బద్దలవుతుంది.-థామస్ ఫుల్లర్

దురవస్థ నుంచే దురాశ పుడుతుంది. -బెట్రాండ్ రస్సెల్

ఆశలు, కోరికలు వున్న వ్యక్తి స్వేచ్ఛా జీవి కాడు. -ఇ.ఆర్.నెఫ్ రీలాబు

ఆశల్ని తీర్చటం ద్వారా కాదు తగ్గించుకోవటం ద్వారా శాంతి లభిస్తుంది. -వెబర్

మన ఆశలన్నీ మనకు తెలియకపోవటం మంచిది. -రోష్ ఫోకాల్డ్

తన ఆశలకు, తన శక్తి సామర్థ్యాలకు మధ్యనున్న అగాధాన్ని అర్థం చేసుకున్నవాడు నిజమైన ఆనందం పొందుతాడు. – గోథె

నెరవేర్చలేని ఆశలను మనం చిగురింప నివ్వకూడదు. మంట పొగలా కుదించుకు పోవడానికన్నా పొగమంటగా రాచుకోవడాన్ని తిలకించడమే బాగుంటుంది. -శామ్యూల్ జాన్సన్

ఆశయే మానవ జీవిత గమనానికి మూలాధారం. ఆశ అంతరిస్తే జీవితం అంతరించినట్లే. - కొల్లిపర పాండురంగారావు

తన జన్మస్థలంలో విశేషంగా కన్పించాలని ప్రతివ్యక్తి ఆశపడతాడు. - శామ్యూల్ జాన్సన్

అంగుళాల ప్రయత్నంతో అడుగు లాభం పొందాలనుకునే వారు గజాల దూరానికి నెట్టివేయబడతారు. -విల్ఫర్డ్

ఆశలేని ప్రాణి అణగారిపోతుంది. ఆశ చంపుకోవటం ఆత్మహత్యే. ఆశ వుండాలి కాని అత్యాశ మాత్రం పనికిరాదు. -నార్ల వెంకటేశ్వరరావు

ఆశ లోపించినచోట కృషి కూడా లోపిస్తుంది. —జాన్సన్

విధవ అయిన తర్వాత హాయిగా జీవితాన్ని గడపవచ్చునన్న ఆశ భార్యను ఉత్సాహంగా ఉంచుతుంది. — జాన్‌గె

కష్టాల్లో ఉన్నవారికి ఆశ ఔషధం. - షేక్ స్పియర్

నక్షత్రాలను అందుకునేందుకు అర్రులు చాచే వ్యక్తి తన పాదాల చెంతగల పుష్పాలను గమనించడు.-జరిమి బెంథామ్

ఆశలేని వారికి అగచాట్లు ఉండవు. -విశ్వనాధ సత్యనారాయణ

ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఆకాంక్ష లేనప్పుడు నీతి బోధనలో ఏమాత్రం ఆసక్తి ఉండదు. -వైట్ హెడ్

ఆశ అనేది మంచి అల్పాహారమే కాని, చాలా చెడ్డ ఆహారం. -ఫ్రాన్సిస్ బేకన్

మన ఆశల ప్రకారం ప్రతిజ్ఞలు చేస్తాం. భయాల ప్రకారం పనులు చేస్తాం. -ఫ్రాన్సిస్

నీలో ఆశ అంతరించిపోయాక ఇంకొకరి గురించి ఫిర్యాదు చేయడమెందుకు? -గాలిబ్

జీవితంలో రెండు విషయాలున్నాయి: ఒకటి నీ ఆశలు నెరవేరక పోవడం, రెండు అవి నెరవేరడం. -జార్జి బెర్నార్డ్ షా

ఆశతో జీవించేవాడు ఉపవాసాలతో మరణిస్తాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్

రాత్రివేళ సూర్యుడు కనిపించలేదని నిరాశచే కన్నీరు కారుస్తుంటే, ఆఖరికి నక్షత్రాలు కూడా కనిపించవు. -రవీంద్రనాద్ టాగూర్

ఆశ దుఃఖానికి కారణం. -బుద్ధుడు.

ఆశ పాపజాతి యన్నింటి కంటెను, ఆశ చేత యతులు మోసపోరె? -వేమన

చెట్టు తొర్రలోని అగ్ని చెట్టును దహించినట్లు, హృదయమందలి ఆశ సర్వ అనర్ధాలకు మూలం. ఇట్టి ఆశను విడనాడే మానవుడు కృతార్థుడు. - ధర్మరాజు (మహాభారతం)

ఎప్పుడూ ఆశపడనివాడు ఎప్పుడూ నిరాశకు లోనుకాడు. జార్జి బెర్నార్డ్ షా

నిజం చెప్పాలంటే మనిషి ఆశను నమ్ముకునే జీవిస్తుంటాడు, ఆశ ఒక్కటే అతనికి ఎప్పుడూ అందుబాటులో ఉండే ఆస్తి. —కార్లైల్

ఆశని ఎప్పుడూ విడనాడకు. జీవితంలో నిన్ను లాలించేది ఆశ ఒక్కటే. -బార్బడోస్ అడ్వకేట్

ఆశ కంటే దుఃఖ మతిశయింపగలేదు. -వేమన

గొప్ప వ్యక్తులు ఆశయాల కొరకు జీవిస్తే, దుర్బలులు ఆశల కొరకు జీవిస్తారు. -చైనా సామెత

ప్రాణం ఉంది కాబట్టి ఆశ వుంది అంటూ అరచాడు. మరి అంత తొందర ఎందుకు? అంటూ మూల్గుతూ మరణించాడు.- జాన్‌గే

మానవ హృదయంలో ఆశ అనంతంగా గెంతుతుంది. మానవున్ని ఎప్పుడూ దీవించాల్సిందే! -పోప్

మనలో ఏదో మరణించింది- అదే ఆశ. -ఆస్కార్ వైల్డ్

ఆశయం

మనిషి జీవితంలో మహదాశయాలు శిశువుల్లా అవతరిస్తుంటాయి. -రవీంద్రనాథ్ టాగూర్

ఆశయ సాధన కోసం మనిషి తనకు అనువైన మార్గం వెతకాలి. అది సాధ్యపడనపుడు తానే దానిని సృష్టించుకోవాలి. -హనిబల్

ఆశయం స్పష్టంగా వుంచుకో, విజయం అదే వస్తుంది. -నెపోలియన్

ప్రజల కష్టాలను నిచ్చెనగా చేసుకొని ఎక్కనంతవరకు మీ ఆశయసౌధం ఎంత ఎత్తున ఉన్నప్పటికీ సమర్థనీయమే. -కడ్

పట్టుదలకు తోడు మంచి ఆశయం ఉంటే నిన్ను మించిన వారుండరు. -లీకాక్

నీ ఆశయ సాధనలో వెయ్యిసార్లు విఫలమైనా ఫరవాలేదు,మరోసారి ప్రయత్నించు. -స్వామి వివేకానంద

ఆశయాల కోసం జీవించు, ఆశల కోసం కాదు. -సత్యసాయి బాబా

ఆశయం కోసం అసువులు వదలడం కష్టం కాదు. ఆ పని చాలా మంది చేస్తారు. ఆశయం కోసం జీవించడమే కష్టం. -విలియం యం. థాకరే

ఆనాడు ఆశయం కొరకు పోరాటం, ఈనాడు ఆర్జన కొరకు ఆరాటం. - వావిలాల గోపాలకృష్ణయ్య

ఆశావాది / నిరాశావాది

నిరాశావాదం పిరికితనానికి వేసే ముసుగు. -హిట్లర్

వ్యక్తిగత, జాతీయ జీవనంలో గురువు యొక్క విశిష్టత ఆర్థిక, రాజకీయ అధికారాలను కూడా నియంత్రించగల నైతికశక్తి కలిగివుండడమే. - శ్రీ మాధవ్ రావ్ జీమూలే

ప్రతి వ్యక్తి తనలాంటి నీచుడేనని భావిస్తూ, ఆ కారణంగా ఇతరులను ద్వేషించే వానిని నిరాశావాది అంటారు. -జార్జి బెర్నార్డ్ షా

స్వచ్ఛంగా బతకలేకపోతే ఈ భూమ్మీద జీవితానికి అర్థం లేదనడం నిరాశావాదం- ఎస్.రాధాకృష్ణన్

అనేకమంది ఆశావాదుల మాటలు విని నిరాశావాదులు తయారవుతారు. -డాన్ మార్విన్

నిరాశావాది ఎవరో తెలుసా నీకు? ప్రతివాడూ తనలాగానే పనికిమాలిన వాడని - అనుకుంటూ,అందుకు వాళ్ళను అసహ్యించుకునేవాడు. - జార్జి బెర్నార్డ్ షా

ఆశావాది దీవెనలను కూడితే, నిరాశావాది వాటిని తీసివేస్తాడు. -ఇమోజినీ ఫే

ఆశావాది ప్రతిచోట పచ్చలైటును చూస్తే, నిరాశావాదికి ఎప్పుడూ ఎర్రలైటే కన్పిస్తుంది. నిజంగా తెలివైన వ్యక్తి వర్ణాంధుడు. - ష్వైజర్

దేవుడు స్వర్గంలో వున్నాడు. ప్రపంచం సవ్యంగా సాగుతోంది. -రాబర్ట్ బ్రౌనింగ్

పెద్ద అనుభవం లేని వ్యక్తి ఆశావాదిగా వుంటాడు. -డాన్ మార్విన్

సంతోషంగా వుండు, ముందున్నది మొసళ్ళ పండుగ. -ఫిలాండర్ జాన్సన్

ఆశావాదికి ప్రపంచాలన్నింటిలో ఈ ప్రపంచమే ఉత్తమమైనది. ఈ ప్రపంచంలో ఉన్న ప్రతిదీ అవసరమైన చెడుయే. ఆ ఆశావాదికి ఆపదలోనైనా ఆశ కనిపిస్తుంది. నిరాశావాదికి వచ్చే ప్రతి అవకాశంలోనూ ఆపద కనిపిస్తుంది.-కాంప్ బెల్

ఇద్దరు వ్యక్తులు ఒకే కిటికీ నుంచి బయటకు చూశారు. ఒకరికి నక్షత్రాలు కనిపించగా, మరొకరికి బురదగుంట కనిపించింది. -ఫ్రెడరిక్ లాంగ్ బ్రిడ్జ్

సమాజానికి ఆశావాదులు, నిరాశావాదులు కూడా అవసరమే. ఆశావాది విమానాన్ని కనిపెడితే, నిరాశావాది పేరాచూట్‌ను కనిపెడతాడు. -జి.యస్.

మనందరం మురికి కూపంలో కూరుకుపోయే ఉన్నాం. కాని మనలో కొందరు మాత్రం నక్షత్రాలవైపు చూస్తున్నారు. -ఆస్కార్ వైల్డ్

ఆశావాది ముళ్ళనుకాక గులాబీనే చూస్తుంటే, నిరాశావాది గులాబిని కాక ముళ్ళనే చూస్తుంటాడు. -ఖలీల్ జిబ్రాన్

ఎందుకూ పనికిమాలిన వాడనుకున్న వానికి గూడా మంచిరోజు ఒకటి వస్తుంది. –స్విఫ్ట్

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది. ప్రతి అవకాశంలోను కష్టాన్నే చూస్తాడు నిరాశావాది. -యం.సి.చాగ్లా

నిల్చుండటానికి స్థిరమైన స్థలం ఇవ్వండి, నేను ఈ భూమినే కదుపుతాను. –ఆర్కిమెడిస్

పతనం తర్వాత పైకిలేవడం ఉంటుందని తెలిసిన వాళ్ళకు నిస్పృహ ఉండదు. -స్వామి చిన్మయానంద

ఆశాజనకమైన వ్యక్తిత్వం ఆకర్షిస్తుంది. నిరాశాజనకమైన వ్యక్తిత్వం తిప్పికొడుతుంది. -ఎస్.ఎన్. బ్రెమర్.

జిత్తులమారి తనంకన్నా ఆశావాదమే ఎక్కువ మందిని మోసం చేసింది. -మార్విన్ వావినర్ గూస్

ఆశావాది తన మానసిక ప్రశాంతతను ఎవరూ చెరపలేరని దృఢంగా వుంటాడు. -టెర్రిల్ డి. లిట్రెల్

ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం గురించే ఆశావాది మాట్లాడతాడు.-టెర్రిల్ డి. లిట్రెల్

ఆశావాది ప్రతి అంశంలోనూ వెలుగు రేఖలనే చూస్తాడు. -టెర్రిల్ డి. లిట్రెల్
ఆశావాదం అత్యంత ప్రముఖంగా వర్ధిల్లేది పిచ్చాసుపత్రిలోనే. -హేవలక్ ఎల్లిస్
ప్రపంచంలో అత్యున్నతంగా జీవిస్తున్నానని ఆశావాది ఉద్ఘాటిస్తే, అది నిజమేమోనని నిరాశావాది భయపడతాడు. -బ్రాంచ్ కాంప్ బెల్
ఆశావాది నిరాశావాదుల మధ్య ఉండేది హాస్యగాడే. -ఎం.విల్సన్
పనితప్ప మరేమీలేదు. తినడానికి ఆహారం మినహా ఇంకేమీ దొరకదు. దిగంబరిగా ఉండకుండా ధరించడానికి దుస్తులు తప్పిస్తే ఏమీ కన్పించవు. -బెన్ ఎఫ్.కింగ్
ఆశావాది మరచిపోయేందుకు నవ్వితే, నిరాశావాది నవ్వటమే మరచిపోతాడు. టామ్ నాన్స్‌బరి

ఆశ్చర్యం

ప్రపంచంలో నాలుగు అద్భుతాలు ఉన్నాయి - గాలిలో ప్రయాణించే డేగ మార్గం; రాతిపై నడిచే పాము పద్ధతి; నట్టనడి సముద్రంలో పడవ దారి; స్త్రీతో పురుషుడు మెలిగే సరళి.- బైబిల్

ఇంటిగుట్టు

ఆభరణాలను గురించి మాట్లాడుకోండి. అయితే ఆభరణాలు అందమైన యువతిని చేయలేవు. -ఆర్చీ షెరిడాన్
ఇంటిలోని గుట్టు నితరులకుంజెప్పి కాపురంబు మంటగల్పుకొనకు. -కొసరాజు
ఒక ఊరి కరణం మరొక ఊరికి వెట్టి. -వేమన

ఇరుగు పొరుగు

మొత్తం మానవాళిని ప్రేమించడం సులభమే కాని, పొరుగింటి వారంటే ఇష్టపడటమే కష్టం. -ఇ.హోపర్
పొరుగువానిని ప్రేమించు కాని, మధ్య వున్న కంచెను మాత్రం తొలగించకు. - జార్జి హెర్బర్ట్
స్నేహితులు లేకుండా జీవించగలం కాని, పొరుగువారు లేకుండా జీవించలేము. -థామస్ ఫుల్లర్

ఇల్లు / కుటుంబం

చెట్టు కుటుంబ యజమాని. దాన్ని ఆశ్రయించిన పక్షులు కుటుంబ సభ్యులు. యజమాని లేకుంటే చెట్టులేని పక్షుల్లా కుటుంబ సభ్యులు దిక్కులేని వారవుతారు. -వేదం

పరాయివారి దివ్య భవనాల్లో నివసించడం కన్నా, సొంత కుటీరంలో ఉండటం ఎంతో మేలు. -జవహర్ లాల్ నెహ్రూ

గృహాన్ని ప్రేమించడమే గృహ సంబంధమైన ఆనందానికి ప్రథమ సంకేతం. - మాంట్లోస్టర్

నీ ప్రవర్తనకు బలమైన పరీక్ష నీ ఇల్లు. నీ ఇంట్లో నీవు ఎలా ఉంటావో అన్ని చోట్లా అలానే ఉంటావు. -టి.డి.తల్మాడ్జ్

రాజు కాని, కర్షకుడు కాని గృహంలో శాంతిని పొందినప్పుడే నిజమైన ఆనందం పొందగలడు.-గోధె

ప్రతి వ్యక్తికి ఆయన గృహమే ఆయన కోట. -సర్ ఎడ్వర్డ్ కోక్

ఇల్లు, ఇల్లాలు నా ఎంపిక ప్రకారమే జరగాలి. -హోరేస్

నీతిమంతుని ఇల్లు గొప్ప ధననిధి. చీకట్లో ఇంటికి వెళ్ళటం నాకు నచ్చదు. కనుక లైట్లు వేయండి. –ఓ.హెన్రీ

నీ కుటుంబం అస్తిపంజరం నుంచి తప్పించుకోవటం అసంభవమైతే, కనీసం దానిని నీ కనుగుణంగా వర్తింపజేయవచ్చు. -జార్జి బెర్నార్డ్ షా

ఆదర్శకుటుంబ వాతావరణంలో పిల్లల అవసరాలు తీరతాయి, విలువలు అందించబడతాయి,మంచి దృక్పధాలు పెంచబడతాయి, సామాజిక, వ్యక్తిగత నైపుణ్యాలు ప్రోత్సహించబడతాయి. -మీరా ఎన్.మహలే

మనిషి ఇంటికి దగ్గరగా ఉన్నప్పుడు మంచికి దగ్గరగా, దూరంగా ఉన్నప్పుడు మంచికి దూరంగా ఉంటాడు. -జె.జి.హాలెండ్

నువ్వు ఎప్పుడూ ఇంట్లో ఉండనప్పుడు ఆ ఇల్లు ఎలా వుంటే నీకేమి? -జార్జి గ్రాస్ మిత్

పగలంతా సూర్యుడు ప్రకాశించినా, రాత్రంతా దీపం వెలిగినా తల్లిలేని ఇల్లు అంధకారమయమే. -అరబ్ సూక్తి

ఇల్లు గృహంగా మారడానికి అందులో కొందరు జీవిస్తూవుండాలి. -థామస్ హుడ్

మనం సుఖ సంతోషాలతో రాజభవనాలలో తిరగవచ్చు కాని, ఎంత చిన్నదిగా ఉన్నా గృహాన్ని మించిన ప్రదేశం లేదు.- జాన్ హోవర్డ్ పేనె

ఆనందమయమైన కుటుంబాలన్నీ ఒక్కలాగే ఉంటాయి కాని, బాధలకు నిలయమైన కుటుంబాలు ఒక్కొక్కటీ ఒక్కొక్క విధంగా ఉంటాయి. -లియో టాల్ స్టాయ్

నీ గృహం ప్రేమకు స్థానం కావాలి కానీ, ప్రేమను బంధించే సరిహద్దు ఆవరణ కాకూడదు. -స్వామి రామతీర్థ

ఏడంతస్తుల రత్న సౌధమైనా బిడ్డలు తిరగనిదే గృహమని పిలువబడదు. - చాణక్యుడు

ఇష్టం

ఇష్టానుసారంగా ప్రవర్తించే వ్యక్తుల వల్ల సమాజానికి చెడు కలుగుతుంది. – గాంధీజీ
ఏ పని అల్పంకాదు. ఇష్టమైన పని లభిస్తే పరమ మూర్ఖుడు కూడా చెయ్యగలడు. అన్ని పనులూ తనకిష్టమయ్యేలా చేసుకోగలవాడే నిజంగా తెలివైనవాడు. -స్వామి వివేకానంద
ఇష్టపడటానికి నేనెంతో ఇష్టపడతాను. మరి ఇష్టపడటానికి నేనేమి చేయాలి. -చార్లెస్ లాంబ్
నీకిష్టమైన పని లభించకపోతే, లభించిన పనినే ఇష్టమైనదిగా చేసుకో. -ఆంగ్ల సూక్తి

ఉత్తముడు

గొప్పమనిషి తాను నడచివచ్చిన బాటను శుభ్రంగా ఉంచుతాడు. అందుకే చెత్తా చెదారం ఊడ్వడానికి ఎవ్వరూ అవసరం ఉండరు. - ఇ.బి.బ్రౌనింగ్
గొప్పతనాన్ని చూచి భయపడకు. కొందరు గొప్పవారిగా జన్మించగా, మరి కొందరు గొప్పతనం సాధిస్తారు, ఇంకొందరిపై గొప్పతనం ఆపాదించబడుతుంది. - షేక్ స్పియర్
సహృదయత, కారుణ్యాలు గల వ్యక్తి ఎలాంటి సమాజాన్ని అయినా సరే జయిస్తాడు. - ఎమర్సన్
చిన్నవాడిగా ఉండటానికి ఎప్పుడూ ఇష్టపడే వాడే గొప్పవాడు. -ఎమర్సన్
గొప్ప వ్యక్తులు లేకుండా ప్రపంచం ఉండలేదు కాని, గొప్ప వ్యక్తులు మాత్రం ప్రపంచానికి చాలా సమస్యలు సృష్టిస్తారు. -గోథే
అవకాశం ద్వారానో, అదృష్టం ద్వారానో తన మిత్రుని విజ్ఞానం లేదా శత్రువు పొరపాటు ద్వారానో గొప్ప వ్యక్తి గ్రహించిన వాటిని అతని నుండి తీసి వేస్తే ఆ వీరుడు మరగుజ్జుగా మారతాడు. -కాల్టన్
జీవితంలో మనం చాలామంది గొప్ప వారిని, బహు కొద్దిమంది మంచి వారిని చూస్తాము కాని, గొప్పవారు, మంచివారు అయిన వారిని మాత్రం అరుదుగా చూస్తాము. -అల్టన్
గొప్ప వ్యక్తులందరూ మధ్యతరగతి నుండే వస్తారు. -ఎమర్సన్
గొప్ప వ్యక్తులు అవకాశాలను సద్వినియోగపరచుకోవడమే కాక, వాటిని, సృష్టించడానికి కూడా సన్నద్ధులుగా ఉండాలి. -కాల్టన్
గొప్ప వ్యక్తి మూడు విషయాల ద్వారా తెలుస్తాడు - రూపకల్పనలో దాతృత్వం, అమలుపరచడంలో మానవత్వం, విజయంలో సంయమన పాటించడం. -బిస్మార్క్
సామాన్యులు కష్టాలకు లొంగిపోయి కృంగిపోతే, గొప్పవారు మాత్రం వాటికి అతీతంగా ఉంటారు. -వాషింగ్టన్ ఇర్వింగ్
ఉత్తముడు అని తరచు పిలువబడే వ్యక్తి సాధారణంగా ఉత్తముడు కాదు. - ఆర్.ఎస్.సూర్తీస్

ఉత్తముడు అవ్వాలంటే చాలా వ్యాపారాలు నేర్చుకొని ఉండాలి. ముఖ్యంగా క్షుర కర్మ తెలిసి ఉండాలి. - గోల్డ్ స్మిత్

ఆనందం, ప్రశాంతత అనేవి ఉత్తముని సంకేతాలు. -ఎమర్సన్

పద్ధతులలో ఔచిత్యం, ఇతరుల యెడల అభిమానం - ఈ రెండూ ఉత్తముని ఉన్నత లక్షణాలు.-డిజ్రాయలి

భేదాభిప్రాయం ఏర్పడినప్పుడు దానినొక సమస్యగా చిత్రించడానికి వ్యతిరేకించేవాడే ఉత్తముడు. -ఆర్నోల్డ్, హెచ్.గ్లాసో

అయిష్టంగా కన్పించకుండా మనతో విభేదించగలవాడే సజ్జనుడు. -అనామిక

తెలుసుకోదగిన వ్యక్తిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి. - -అలెగ్జాండర్ స్మిత్

ఉత్తమ యువకునిగా రూపొందటానికి నియమాలు - తక్కువగా మాట్లాడటం, ఎక్కువగా వినటం, పదిమందిలో జరిగిన సంభాషణ గురించి ఏకాంతంగా సమీక్షించటం, స్వీయ అభిప్రాయాలకు ప్రాధాన్యమివ్వక విలువైన ఇతరుల అభిప్రాయాలను మన్నించటం. -సర్ డబ్ల్యు. టెంపుల్

సవిత స్వర్ణరథం మీద ఆసీనుడు అవుతాడు. సమస్త ప్రాణులను అవలోకిస్తూ ఎత్తు పల్లాల్లో పయనిస్తాడు. అంతరిక్షంలో సవిత మార్గం ధూళిరహితం - సునిర్మితం. -డా|| దాశరధి రంగాచార్య

ఉన్నతుని లక్షణాలు మూడు: ధర్మశీలత మూలంగా ఆందోళన చెందకుండుట; వివేకం మూలంగా కలవరం లేకపోవుట; ధైర్యం మూలంగా భయం లేకపోవుట. -కన్ఫూషియస్

ప్రయత్నం చేయనివాడికంటే, పాటు పడేవాడు ఉత్తముడు. -స్వామి వివేకానంద

సజ్జనులు ఇతరులకు హాని తల పెట్టరు. మధ్యములు, ఉత్తములు అయిన వ్యక్తులు దుర్జన సాంగత్యాన్ని వీడాలి. దుష్టునికి దూరంగా ఉండకపోతే అతను సజ్జనులను ఏడిపిస్తాడు. -గాధా సప్తశతి

పట్టుదలతో సాధించాలనుకోవడం ఉత్తముని లక్షణం. సాధించాలనుకున్న దానికై సాధన చేయడం ఉత్తమోత్తమ లక్షణం. -విలియం

మంచితనంతో, వ్యక్తిత్వంతో, ఉదారగుణంతో ఉన్నతునిగా పేరు సంపాదించవచ్చు. -స్వామి వివేకానంద

కన్న కలల్ని నిజం చేసుకోవడానికి ప్రయత్నించిన వారే ప్రపంచంలో పైకి వస్తారు. -ఒ.యస్.మార్చెన్

మనం మనంగా ఉండటమే ఉన్నదానికన్నా ఉన్నతులం కావడానికి, మనం చేయవలసిన కృషికి తొలిమెట్టు. -అగస్టస్ హేర్

విజ్ఞులతో నవ్వులు చిందిస్తూ, సంపన్నులతో భుజించాలి. - శామ్యూల్ జాన్సన్

తన నడవడితో తండ్రిని గౌరవించేవాడే కుమారుడు. భర్త శ్రేయస్సు కోరేదే భార్య. కష్టసుఖాల్లో భాగం పంచుకునేవాడే నిజమైన స్నేహితుడు. ఈ ముగ్గురూ పుణ్యాత్ములకు మాత్రమే లభిస్తారు. - భర్తృహరి.

ఉదారంగా ఉంటూ క్రొత్తవారిని కూడా మర్యాదగా చూడగల వ్యక్తి ప్రపంచ పౌరుడు అనిపించుకుంటాడు. -ఫ్రాన్సిస్ బేకన్

కక్ష సాధింపు ద్వారా శత్రువుతో సమానమౌతాడు మనిషి. దాన్ని వదిలేస్తే అతను శత్రువుకన్నా అధికుడు అవుతాడు. -ఫ్రాన్సిస్ బేకన్

చెడును విస్మరించి, మంచిని సంస్కరించి, సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం. -స్వామి వివేకానంద

రాజఠీవి గల అశ్వాన్ని ఒక కందిరీగ కుట్టి కొద్దిగా బాధించవచ్చు. అయినా గుర్రం గుర్రమే, కీటకం కీటకమే. - శామ్యూల్ జాన్సన్

అతను చాలా సౌమ్యుడు. గోండ్రు కప్ప పై పన్నీరు చల్లడానికి పనిగట్టుకు కూర్చుంటాడు. - జెరాల్డ్

కొద్దిమంది ఉత్తములు ఎన్నో అంకెలకన్న గొప్పవారు. -ఆలివర్ కాంప్ బెల్

తనను తాను విమర్శించుకునేవాడు సర్వోత్తముడు. -అంబేద్కర్

న్యాయవర్తన, ప్రాణంపోయే పరిస్థితుల్లోనూ చెడ్డపనులు చేయకపోవడం, కష్ట సమయంలోనైనా నీచులను యాచించకపోవడం, ధైర్యంగా వుండటం, ఉత్తములకు అనుకూలమైన పనులే చేయడం, అన్నవి సజ్జనులకు సహజసిద్ధంగా అలవడతాయి. – భర్తృహరి

అసూయ, అత్యాశ, ఆగ్రహం, పరుష వాక్యాలను వదిలిన వాడే సజ్జనుడు. -తిరుక్కురళ్

ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థికన్న నిశ్చల భక్తిగల జ్ఞాని శ్రేష్టుడు, నాకు ప్రియుడు. –భగవద్గీత

ఉత్తములు సింహంలాగా నిలబడతారు. నా దృష్టిలో మంచి వ్యక్తి అంటే నాతో ఏకీభవించే వ్యక్తి. -బెంజమిన్ డిజ్రాయలి

ఉన్నత గుణాలుగల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించాలి అనే దానికంటే, ఎంతటి ఉన్నత విలువలను పాటిస్తున్నామనే విషయానికి ప్రాధాన్యమిస్తాడు. -సెనెకా

నాకు రాజ్యమూ వద్దు, స్వర్గసుఖాలు అవసరంలేదు, మోక్షం వద్దు. జీవితంలో కష్టాలు పడుతున్న జీవులందరి బాధలను నిర్మూలించమని కోరుకుంటాను. -రంతిదేవుడు

గొప్పవారికి వ్రతమే సుఖం, తుచ్ఛులకు సుఖమే వ్రతం- కట్టమంచి రామలింగారెడ్డి
అతితక్కువ మందికి కష్టం కల్గించేవాడే గొప్ప వ్యక్తి. - జొనాథన్ స్విఫ్ట్
అన్యులకు వచ్చే ఆపద తనదిగా నెన్నువాడే భువిని వున్నవాడు. - వేమన
నిజంగా సుగుణాలుగల వ్యక్తి మంచి లోహం వంటివాడు. ఎంతగా కాలిస్తే అతను అంతగా శుద్ధమౌతాడు. ఎంతగా వ్యతిరేకిస్తే అంతగా ఆమోదం సంపాదిస్తాడు. తప్పిదాలు, పొరపాట్లు అతన్ని పరీక్షించవచ్చు కాని, వాటి ముద్ర అతని మీద పడదు. -ఆర్మండ్ జీన్
ఉత్తముడు న్యాయాన్ని ఆశిస్తే, అల్పుడు ఆదాయాన్ని గురించి ఆలోచిస్తాడు. -కన్ఫూషియస్
జరిగిన దానికోసం బాధ, జరగనున్న దానికోసం భయం లేకుండా జరుగుతున్న ఈ పనిపై భక్తి ఉన్నవాడే ఉత్తముడు. -లాల్ బహదూర్ శాస్త్రి
సామాన్యులను సైతం గొప్పగా పరిగణించేవారే గొప్ప వ్యక్తులు. -కార్లైల్
వంగినప్పుడే మానవుడు ఉత్తముడు. -పోప్ పయస్
సజ్జనుడు ఎల్లప్పుడు ప్రియవచనాలే పలుకుతాడు.- భాస్కర శతకం
బంగారాన్ని గాని, గంధాన్ని గాని ఏమిచేసినా వాటి గుణం మారదు. అదేవిధంగా, ఉత్తముడికి ఎన్ని కష్టాలు వచ్చినా అతని ఉత్తమ గుణం మారదు. -నెహ్రూ
చెట్లు రసఫల భారంచేత, మేఘాలు జల భారంచేత వంగి వుంటాయి. సజ్జనులు సర్వసంపదలతో గూడిన వారైనా వంగి ఉంటారు. -భర్తృహరి
ఇతరుల మనస్సును బాధించకుండా వారితో విభేదించ గలవాడే ఉత్తముడు. -అనామిక
తన చెవులను అరువిచ్చి, నాలుకను అణచిన వ్యక్తి ప్రాజ్ఞుడు. –తిరువళ్ళువార్
అందరూ తననే చూడాలని మూర్ఖుడు అనుకుంటే, విజ్ఞుడు సభాంగణంలో కూడా వినయంగానే ఉంటాడు. -బార్బడోస్ అడ్వకేట్
మాట మీద నిలబడే దృఢమైన మనసున్న వారినీ, కొండల పైనుండి క్రిందకి జాలువారే నీటి ప్రవాహాన్నీ ఎవరూ ఆపలేరు. -కాళిదాసు
భూరి గుణోన్నతులనదగిన వారికి, ధీరులకు, ధరణి పతులకు వాక్పారుష్యం పనికిరాదు. విషంకంటే, అగ్నికంటె వాక్పారుష్యం మహాదారుణమైంది. -మహాభారతం
నీటిలోని అల్పమైన జలచరాలు ఆ నీటిలోనే అంతరించినట్లు, హీనమైన కామంవల్ల మనిషికి హాని కలుగుతుంది. కనుక ఉత్తముడు ధర్మార్థ కామాలపట్ల వివేకంతో ప్రవర్తించాలి. -మహాభారతం
ఉత్తముల చరిత్రలను చదువుకుంటూ సజ్జనుల గోష్టిలో ధర్మాన్ని తెలుసుకుంటూ, మంచిగా వాటిని ఆచరించటం సమంజసం. -మహాభారతం

అరుగుకొలది సురభియగును చందన యష్టి ఘనులు తరుగుకొలది రసము గురియు చెరకు ప్రవృత్తి వీడరు కష్టాలలో కూడ. -కరుణశ్రీ

క్లుప్తంగా మాట్లాడేవాళ్ళు ఉత్తములు. - షేక్ స్పియర్

ఇతరులను బాధించని వ్యక్తిని గౌరవనీయమైన వ్యక్తికి నిర్వచనంగా పేర్కొనవచ్చు. -జాన్ హెన్రీ

గతంలో ఉన్న మంచిని ఆధారం చేసుకొని, చెడును విసర్జిస్తూ ముందుకు సాగిపోవడం ఉత్తమ మానవుని లక్షణం. -కారల్ మార్క్స్

ఒక యంత్రం యాభైమంది మామూలు మనుషులు చేసే పనిని చేయగలదు కాని, ఒక అసాధారణ వ్యక్తి చేసే పనిని ఏ యంత్రమూ చేయలేదు. - ఎల్బర్ట్ హబ్బర్డ్

గొప్ప ఆశయం కొరకు పోరాడుతూ, పొగడ్తలకు, పారితోషికాలకు లొంగక, తెలుసుకోవడంతో తృప్తి చెంది, అనామకునిగా జీవించే వ్యక్తియే నిజంగా ఉన్నతుడు -ఓవెన్ మెరిడిత్

హృదయమే ఉత్తమ బోధకుడు, కాలమే ఉత్తమ గురువు, ప్రపంచమే ఉత్తమ గ్రంథము, భగవంతుడే ఉత్తమ స్నేహితుడు. -టాల్ మండ్

ఉత్తముడు ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటాడు. వివేకవంతుడు ఎన్నడూ చిక్కుల్లో చిక్కు కోడు. సాహసవంతుడు ఎన్నడూ భయపడడు. -కన్ఫూషియస్

తేలికైన పదార్థాలను, పనికిమాలిన పొట్టును విడిచి పెట్టి ఘనమైన ఉపయోగపడే పదార్థాలను చేట తనలో నిలుపుకొంటుంది. ఉత్తములైనవారి స్వభావమిట్లుండును. -రామకృష్ణ పరమహంస

ఎవరికీ, ఎప్పుడూ హాని చేయనివాడే సజ్జనుడు. - కార్డినల్ న్యూమన్

తమ కార్యంబు పరిత్యజించియు పరార్థ ప్రాపకుల్ సజ్జనుల్. -భర్తృహరి

ఉత్తముడు మాటల్లో పరిమితంగా, చేతల్లో చురుకుగా వుంటాడు. -కన్ఫూషియస్

పురుషులందు పుణ్యపురుషులు వేఱయా. -వేమన

ఉన్నత మనస్కుడు ఒకరిని అవమానించడు, అవమానాన్ని సహించడు. -హ్యూమ్

ఉత్తమ మనస్కుడికి కసి ఉండదు. ఉత్తములు గాయాలను గుర్తుంచుకోరు. -అరిస్టాటిల్

ఒక గడ్డిపరక మొలిచేచోట రెండు పరకలను, ఒక కంకి పండేచోట రెండు కంకులను పండించేవాడే ప్రశంసనీయుడు. రాజకీయవేత్తలందరి కృషికంటే అతని సేవలు దేశానికి అవశ్యం. -జొనాథన్ స్విఫ్ట్

ఇతరులుచేసే మంచి పనులను పెద్దజేసి, చెడ్డ పనులను తగ్గించి చెప్పాలి. - గాంధీజీ

గొప్పవాని గొప్పతనం అతను తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది. -కార్లయిల్
బలమైన బురుజులు శిథిలమైపోతాయి కాని, గొప్ప వ్యక్తులు ఎన్నటికీ అంతరించరు. -పార్క్ బెంజమిన్
గొప్ప వ్యక్తులు అందించే సందేశాలు ఏదో ఒక ప్రత్యేక దేశానికి మాత్రమే కాక, అవి సువిశాల ప్రపంచానికంతా వర్తిస్తాయి. -నెహ్రూ
నీవు గొప్పవాడవని అనిపించుకోడానికి మంచి కార్యాలు చేయకు. ఇతరుల మేలు ఆశించి మంచి కార్యాలు చెయ్యి. అప్పుడే నీవు చేసిన కార్యానికి సార్థకత చేకూరుతుంది. -స్వామి వివేకానంద.

ఉత్సాహం

ఉత్సుకత అనేది విజ్ఞాన సముపార్జనకు దివిటీ లాంటిది. ఆసక్తి, పట్టుదల ఉంటే కొండల్ని కూడా కదిలించవచ్చు. –లిట్టన్
ఎవరైతే నెట్టుకుపోగలరో వారే లాగగలరు. -థామస్ రాబర్ట్ దివార్
ఉత్సాహమే ముఖానికి అందం, దుఃఖాన్ని మించిన కురూపితనం లేదు. - స్టేయిస్టన్
అగ్నిపర్వతం లాంటిది ఉత్సాహం. మొలవదు దాని పై ఏ సందేహం.-ఖలీల్ జిబ్రాన్
నీవు నీ పిల్లలకు ఒక్క బహుమతినే ఇవ్వగలిగితే ఉల్లాసాన్నే ఇవ్వు. -బ్రూస్ బార్టన్
హుషారు అనేది అగ్నిహోత్రం లాంటిది.దాన్ని ఎప్పుడూ ఎగతోస్తూ, ఒక కంట కనిపెడుతూ ఉండాలి. -ఆంగ్ల సామెత
ఉత్సాహం అణగారిన మనస్సును మించిన పేదరికం ప్రపంచంలో మరొకటిలేదు. -హెచ్.డబ్ల్యు.ఆర్నాల్డ్
ఉత్సాహం లేకుండా ఏ గొప్ప కార్యాన్ని సాధించలేము. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
ఉత్సాహంతో, చిత్తశుద్ధితో పనిచెయ్యి. ఉత్సాహం, ఉత్సాహాన్ని ఆహ్వానిస్తుంది. -రస్సెల్ కాన్వెల్
తన విధులను ఆసక్తిగా, అంకిత భావంతో నిర్వహించే వాడెప్పుడూ జీవితం నుంచి పారిపోడు. -శామ్యూల్ గోల్డ్విన్
మనస్సు, హృదయం నిశ్చలంగా వుంటే ఉత్సాహం లభిస్తుంది. -జిడ్డు కృష్ణమూర్తి
ఉత్సాహంతో చేస్తే ఎంతటి శ్రమ అయినా చాకిరి అనిపించదు. -మెరిడిత్
ఉత్సాహం, సంతోషం, ఆత్మస్థైర్యం - ఇవి లేనివాడు ఇరవై ఏళ్ళ యువకుడైనా అరవై ఏళ్ళ వృద్ధుడే. –డాన్

శ్రద్ధ ఎవరి సలహా కోసం ఎదురు చూడదు. -గాంధీజీ
స్పందన కోల్పోయిన హృదయాన్ని మించిన జైలులేదు. -పి.వెంకటరత్నం.

ఉదయం

ఉదయం పూట వినోదం సారాయిలాగా విషం అవుతుంది. -థామస్ ఫుల్లర్
ఉషోదయపు గంట నోటిలో బంగారం ఉంటుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
ఉషస్సు నోట్లో స్వర్ణం ఉంటుంది. -వెల్లింగ్టన్

ఉపకారం

మనం ఉపకారం చేసిన వారి కన్న, మనకు ఉపకారం చేసిన వారికి కృతజ్ఞత చూపుతాం. -రోష్ ఫోకాల్డ్
ఇతరులకు ఎంతగా నువ్వు ఉపకరిస్తే, వారంతగా నీకు సహకరిస్తారు. -బార్బడోస్ అడ్వకేట్
మంచివారికి స్వల్పమైన మేలు చేసినా ఉత్తమమైన ఫలితం వస్తుంది. -సంస్కృత సూక్తి
మానవులకు సహాయం చెయ్యి కాని, వారి స్వీయశక్తిని నశింపజేయకు. -అరవింద ఘోష్
ఏ సహాయం చేయలేనివాడు కూడా చేయగల గొప్ప ఉపకారం అపకారం చేయకపోవడమే. -ఉమాపతి పద్మనాభశర్మ
అపకారికైనా నెపమెంచకుండా ఉపకారం చేసినవాడే నేర్పరి. -సుమతీ శతకం
నీకెలాంటి ఉపకారం చెయ్యడానికి నీ అధీనులకు అవకాశం ఇవ్వకు. దాని మూల్యం అధికంగా ఉంటుంది. - హెచ్.ఎల్.మెన్ కెన్

ఉపాధ్యాయుడు

వ్యక్తిగత, జాతీయ జీవనంలో గురువు యొక్క విశిష్టత ఆర్థిక, రాజకీయ అధికారాలను కూడా నియంత్రించగల నైతికశక్తి కలిగివుండడమే. - శ్రీ మాధవ్ రావ్ జీమూలే
మనిషి జీవన వికాసానికి గురువు అన్నింటికంటే ఎక్కువ మహత్మ్యం కలిగినవాడు. -ఆబాజీ
నీకు ఆధ్యాత్మికానుభూతిని కొనితెచ్చే వాహనం గురువు. -స్వామి వివేకానంద
గురువులు జాతికి పరువులు కావలెను గాని, బరువులు కారాదు. -కొల్లిపర పాండురంగారావు
శత్రువుల గుణములైనా శ్లాఘింపదగినవే. దోషాలు గురువుకు సంబంధించినవైనా పొగడతగినవి కావు. -చాణక్యుడు
యుక్తాయుక్తమైన మాటలనే గ్రహించాలి గాని, గురువుపట్ల గౌరవంతో మాత్రం కాదు. -చాణక్యుడు

ఒక ఉపాధ్యాయుడు వెయ్యిమంది పూజారులకన్న మిన్న. -రాబర్ట్ ఓ ఇంగర్సల్

అధ్యాపకుడు నిత్య విద్యార్థి. -రవీంద్రనాద్ టాగూర్

జ్యోతులు గలవారు వాటిని ఇతరులకు అందజేస్తారు. ప్రతిరోజూ ఏదో ఒక విషయాన్ని నేర్చుకోగలవాడే అధ్యాపక వృత్తికి అర్హుడు. -ఆర్నాల్డ్

ఆయన ఆనందంగా నేర్చుకుంటాడు, ఆనందంగా బోధిస్తాడు. ఛాసర్

ఒక సగటు స్కూలు మాష్టారు గాడిద అయివుండాలి. లేకుంటే అంత తెలివైన వ్యక్తి అంతకుర్రతనపు వృత్తిని ఎలా స్వీకరిస్తాడు? - హెచ్.ఎల్.మెన్ కెన్

అధ్యాపకుడు ఎటువంటివాడైతే విద్యార్థి అలాగే తయారవుతాడు. -టాగూర్

బుద్ధి చెప్పువాడు గ్రుద్దితే నేమయా? -వేమన

ఒక మంచితల్లి వందమంది ఉపాధ్యాయులతో సమానం. -మాక్స్ ఓరెల్

ఎవరైతే చేయగలరో వారు చేస్తారు. చేయలేనివారు బోధిస్తారు. -జార్జి బెర్నార్డ్ షా

గురు కార్య నిరతులైన సత్పురుషులకు అధిక పూజ్యఫలం కల్గటంలో ఆశ్చర్యమేముంది? -మహాభారతం

ఉపాధ్యాయుని ప్రభావం అనంతమైనది. అది ఎక్కడ ముగుస్తుందో చెప్పలేము. -హెన్రీ ఆడమ్స్

సృష్టి అనే విశ్వవిద్యాలయంలో ప్రతివాడూ ఒక ఉపాధ్యాయుడే. సర్వేపల్లి రాధాకృష్ణ

ఉపాధ్యాయుడే నిజమైన చరిత్రకారుడు. -హెచ్.జి.వెల్స్

ఉపాధ్యాయుడు ఇస్తాడు, విద్యార్థి స్వీకరిస్తాడు. ఇవ్వడానికంటూ అతనివద్ద కొంత ఉండాలి, స్వీకరించడానికి ఇతడు సిద్ధంగా ఉండాలి. -స్వామి వివేకానంద

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఋణపడ్డాం. ఆ జన్మ సార్థకతకు దారిచూపిన గురువులకు మరింత ఋణపడ్డాం. - అలెగ్జాండర్

మంచి ఉపాధ్యాయుడు కావాలనుకున్నవారు తమ అభిప్రాయాలను విద్యార్థుల పై రుద్దకుండా, వారి మెదళ్ళను ప్రేరేపించాలి. -ఎఫ్.డబ్ల్యు. రాబర్టన్

విద్యార్థులకు ప్రశ్నలు వేయడం నేర్పిన గురువే నిజమైన గురువు. తరగతికి, జీవితానికి వారధి కట్టేవాడే ఉత్తమ గురువు. -కొండముది శ్రీరామచంద్రమూర్తి

ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలకు దీపంలోని చమురు లాంటివారు. -జార్జి

నీవు ఏ మనిషికీ ఏమీ నేర్పలేవు. తనలోవున్న దానిని తెలుసుకునేలాగ చేయగలవు. -గెలీలియో

ఒక విద్యార్థి చెడిపోతే అతడే పాడౌతాడు. ఒక ఉపాధ్యాయుడు క్రమశిక్షణ తప్పితే వేలమంది విద్యార్థులు చెడిపోతారు. -సత్యసాయి బాబా

తనకు తాను గురువు అయిన వ్యక్తి జగద్గురువు అవుతాడు. -జిడ్డు కృష్ణమూర్తి
నేర్చుకోవడానికి శక్తి లేనివాళ్ళు నేర్పడాన్ని వృత్తిగా తీసుకున్నారు. -ఆస్కార్ వైల్డ్
తత్వజ్ఞాన శోభితుడే సద్గురువు. అతడే బోధ గురువు. - గాంధీజీ
నీతిమంతులయిన తల్లిదండ్రులకు మించిన అధ్యాపకులు లేరు. - గాంధీజీ
ఉపాధ్యాయుల తృప్తికే ఉపదేశాలను ప్రేమిస్తాము. -జార్జి ఫర్కుహార్
పాఠాలు చెప్పాలనుకునేది ఒక్కరయితే, పాఠాలు వద్దనుకునేది ముప్పైమంది.- సెల్లార్ వాల్టర్
బడిపంతులుగా బ్రతికేకంటే మరణించడం మంచిది. -థామస్ కార్టెల్
గురువును గౌరవించిన ప్రతి విద్యార్థి, జీవితాన్ని జయించగల సమర్థుడు. -టాగూర్
నేను ఉపాధ్యాయురాలనైతే బోధించేదానికన్నా, నేర్చుకునేందుకే ఎక్కువ కాలం ప్రాధాన్యమిస్తాను. -మేడమ్ డెల్యూ
గుడ్లగూబలు తెలివైనవి కావు. అవి ఎప్పుడూ అలాగే చూస్తుంటాయి. అవి ఒక రకమైన కాలేజి ప్రొఫెసర్లు. -ఎల్బర్ట్ హబ్బర్డ్
ఉపాధ్యాయుడే విద్యార్థికి విలువైన పాఠ్య గ్రంథం. - గాంధీజీ
నేర్చుకోవాలన్న కోరికను రేకెత్తించేందుకు ప్రయత్నించకుండా, చదువు చెప్పే ఉపాధ్యాయుడు చల్లటి ఇనుమును సమ్మెటతో కొట్టేవాడితో సమానం. - హెచ్.మిల్టన్
ధనంలో, విద్యలో, అధికారంలో ఎంత గొప్పవాడైనా గురువువద్ద బాలుడిలాగా సంచరించినప్పుడే గురుబోధ సార్థకమవుతుంది. - సద్గురు మళయాళస్వామి
గురువుకు పూర్తిగా విధేయుడై ఉండే శిష్యుడు తప్పక విజయం సాధిస్తాడు. -స్వామి వివేకానంద
'అవధి' చూసేవాడు గురువైతే, 'అవరోధము' చూసేవాడు శిష్యుడు. -శ్రీ సత్యసాయి బాబా
వెలుగుతున్న దీపమే ఇతర దీపాలను వెలిగించగలదు. నేర్చుకున్నవారే ఇతరులకు నేర్పగలుగుతారు. -విశ్వకవి రవీంద్రుడు
విద్యార్థి తన గురువు వద్దనుండి 25శాతం జ్ఞానాన్ని,తన తెలివితేటల ద్వారా మరో 25శాతం జ్ఞానాన్ని, తోటి విద్యార్థుల ద్వారా 25శాతం జ్ఞానాన్ని,తన అనుభవం వలన మరో 25శాతం జ్ఞానాన్ని నేర్చుకుంటాడు. –మహాభారతం

ఉపాయం

యుక్తి అవసరం అయితే శక్తితో అంతగా పని ఉండదు. -బార్బడోస్ అడ్వకేట్

ఎగతాళి / వ్యంగ్యం

పరిహసించడం అనేది అల్ప బుద్దుల ప్రేలాపన. -టెనిసన్

నిన్ను చూచి ఎవరైనా హేళనచేస్తే కలత చెందకు. వారిని ఆ విధంగానైనా ఉండి సంతోషపెట్టగలిగానని తృప్తి చెందు. - బార్బడోస్ అడ్వకేట్

నీ ఇంటి ముందున్న మెట్లు అపరిశుభ్రంగా వున్నప్పుడు నీ పొరుగింటివారి ఇంటి కప్పు పై మంచు ఉన్నదని ఫిర్యాదు చేయవద్దు. - కన్ఫూషియస్

వ్యంగ్యం హాస్యం యొక్క తొలిమెట్టు. అది భవన నిర్మాణానికి ఉపయోగించే పునాదిరాయి వంటిది. -మైక్ టేలర్

వ్యంగ్యం యొక్క ప్రధాన కార్యక్రమం భయ పెట్టడం, విభ్రాంతి పరచడం, విశద పరచడం, -రిచర్డ్ కాండన్

వ్యంగ్యం అంటే కొత్త బ్లేడులాగా కనబడకుండా, తెలియకుండా గాయపరచాలి. -లేడీ మేరీ మాంటేగ్

వారు నర్మగర్భితంగా నవ్వితే నన్ను గురించే మాట్లాడుతున్నారనుకున్నా. - జార్జి ఫర్కుహార్

కుండ గిన్నెతో అన్నదట: 'పోవే నల్ల ముఖమా' అని. - సర్వాంటెస్

పేదవారిని వెక్కిరిస్తే దైవం నిన్ను నిర్భాగ్యుణ్ణి చేస్తుంది. -బెన్ జాన్సన్

ఒకవేళ క్రీస్తుగనుక ఇప్పుడు వస్తే ప్రజలు ఆయనను శిలువవేయరు. విందుకు రమ్మని ఆహ్వానించి, ఆయన చెప్పింది విని, ఎగతాళి చేస్తారు. – కార్లైల్

ఒకరిని మారు పేరుతో పిలవడం అంటే బలమైన రాతిని దయ్యంలాగా అతని పై విసరటమే. -విలియం హేజ్లిట్

సినిమాలలో దుఃఖాలకు ఏడ్చి, జీవితంలో బాధపడే వాళ్లను చూచి వెక్కిరించటం మానవుల చాపల్యం.- సత్యసాయి బాబా

వందమంది చేయలేని పని ఒక్క హేళన కార్యం చేస్తుంది. – శ్రీ శ్రీ

ఏకాంతం / ఒంటరితనం

ఎవరికీ నచ్చని వ్యక్తులు, ఎవరితోనూ సరిపడని వ్యక్తులు ఏకాంతానికి సరిగ్గా సరిపోతారు. – జిమ్మర్మన్

ఏకాంతంలో మనం ఒంటరివాళ్ళం కాదు. -బైరన్

కవులు, ఋషులు ఏకాంతాన్ని కోరుకుంటారు. -ఎమర్సన్

ఏకాంతాన్ని మించిన సహచరిని నేనెక్కడా చూడలేదు. -థోరో

వ్యక్తిత్వాన్ని మలచుకునేందుకు సమాజం ఎంత అవసరమో, ఊహాశక్తిని పరిపుష్టం చేసుకునేందుకు ఏకాంతం అంత అవసరం. -లోవెల్

మనం ఎలా మరణించాలో మనకు నేర్పేది ఒంటరితనమే. -బైరన్

ఒంటరితనంలో గర్వం మోసులు వేస్తుంది. -సెయింట్ జెరోమ్

నేను ప్రేమించనంతవరకూ నిజంగా ఒంటరినే. - శ్రీమతి నార్టన్

వీలైనప్పుడల్లా గుంపు నుండి దూరంగా వెళ్లు. కనీసం కొన్ని గంటలైనా నిన్ను నీలోనే దాచుకో. -ఆర్థర్ బ్రిస్ బేన్

నీవు ఏకాంతంగా వుండలేవంటే, ఇతరులను నస పెడుతున్నావన్నమాట. –దక్సబరి

లంగరు తెంచుకొని నిన్ను నీవు కనుక్కోవడానికి ఏకాంతం ఒక అవకాశం కల్పిస్తుంది. - ఆనిషనాన్ మన్రో

ఉన్నత మనసుకు ఏకాంతం వుండదు. -పి.సిడ్నీ

నా ఇంట్లో మూడు కుర్చీలు వున్నాయి. ఒకటి ఏకాంతానికి, రెండవది స్నేహానికి, మూడవది తోడుకు.- థోరో

ఏకాంతంగా పయనించేవాడు వేగంగా పయనిస్తాడు. -కిప్లింగ్

ఏకాంతం ఒక మానసిక స్థితి. కోరికలు లేకపోవడమే ఏకాంతం. -రమణ మహర్షి

ఒంటరిగా ఉన్నప్పుడే మన స్వప్నాలకు అనుగుణంగా జీవించగలం.- జోసఫ్ కన్‌రాడ్

ఒంటరితనం సైతాన్ సామ్రాజ్యం వంటిది. -వ్లాదిమర్ నొబొకోవ్

పట్టుపరుపు మీద పదిమంది మూగినచోట కూర్చునేకంటే, గుమ్మడి పండుమీద ఒంటరిగా కూర్చొని భుజించడమే నాకు ఇష్టం. - హెన్రీ డేవిడ్ థోరో

ఏకాంతంలో గర్వం త్వరగా లోనికి పాకుతుంది. -సెయింట్ జెరోమ్

మనిషిని ఒంటరిగా వెలివేయడన్ని మించిన శిక్ష మరొకటి లేదు. – క్వెస్‌నెల్

మనిషి ఏకాంతంగా వుండడం మంచిది కాదని సూత్రబద్దంగా చెబుతారు కాని, కొన్నిసార్లు ఏకాంతమే చల్లని ఓదార్పు. -జాన్ బారీమోర్

ఒంటరిగా బ్రతకగలిగిన వాడు అందరికన్నా శక్తిమంతుడు. - హెన్రిక్ ఇబ్సన్

రద్దీగా ఉంటే ఒంటరితనమే సుఖమైన జీవితం. –వాల్తేర్

నాగరిక మానవుని విలువైన హక్కు ఏకాంతం. - జస్టిస్ లూయిస్ డి బ్రాండీస్

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది, మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.-సెసిల్

ఏకాగ్రత

ఏకాగ్రత నా నినాదం. ప్రథమంగా సచ్ఛీలత, ఆ తరువాత పరిశ్రమ, అనంతరం ఏకాగ్రత. -ఆండ్రూ కార్నిగె
రాజకీయాలలో విజయరహస్యం ఏకాగ్రత. వ్యాపారంలోను, యుద్ధంలోను-నిజానికి మానవ కార్యకలాపాలన్నింటిలోను -అదే ముఖ్యం. -ఎమర్సన్
ఏకాగ్రతయే వివేకానికి జీవం. అది లోపించటమే అన్ని అనర్థాలకు మూలం. - -ఎమర్సన్
ఏకాగ్రతతోనే జ్ఞాన సముపార్జన సాధ్యమవుతుంది. -స్వామి వివేకానంద
జీవితంలో అన్నింటికంటే మంచి లక్షణం ఏకాగ్రత. -ఎమర్సన్
పక్షం రోజులలో తనను ఉరితీయబోతున్నారని తెలుసుకున్న వ్యక్తికి అద్భుత రీతిలో ఏకాగ్రత అలవడుతుంది. -శామ్యూల్ జాన్సన్
మనసు లగ్నంచేసి చదవాలి కాని, మొక్కుబడిగా చదివితే ఏ ప్రయోజనం ఉండదు. -శామ్యూల్ జాన్సన్
కార్యసాధకులు దృఢ నిశ్చయంతో, ఏకాగ్రతతో పనిచేస్తే అనుకున్నది అనుకున్న రీతిలో సాధిస్తారు. -తిరువళ్ళువార్
అతిబలహీనమైన ప్రాణి కూడా ఏకాగ్రతవల్ల శక్తులను కేంద్రీకరించడం ద్వారా కొంత సాధించగలుగుతుంది. -థామస్ కార్లైల్
ఎంత బలమైన ప్రాణి అయినా పలు అంశాలపై దృష్టిసారిస్తే ఏమీ సాధించలేదు. -థామస్ కార్లైల్
పెద్ద ప్రవాహం వేగంగా వెళితే రాతిమీద గుర్తుకూడా మిగలదు. -థామస్ కార్లైల్
మనసును భగవంతునిపై లగ్నంచేసి నీ విధులను నీవు పాటించు. -రామకృష్ణ పరమహంస
ఏకాగ్రతతో ఎల్లవేళలా నన్నారాధించువారి యోగక్షేమాలకు నేనే బాధ్యత వహిస్తాను. -భగవద్గీత
పరిపూర్ణమైన ఏకాగ్రత లేనిదే ఏ పనిలోనూ విజయం సాధించలేము. –వివేకానంద
నీటిచుక్క నిరంతరంగా పడుతూ కఠిన శిలను కూడా కరిగిస్తుంది. – లూక్రేషియన్

ఐకమత్యం

ఐకమత్యం లేని గుంపు అయోమయ పరిస్థితిని సృష్టిస్తుంది. -పాస్కల్
భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శించు. -ఋగ్వేదం
దుర్మార్గులు దగ్గరైతే సన్మార్గులు ఐక్యం కావాలి. -ఎడ్మండ్ బర్క్
ఐక్యత శక్తినిస్తుంది. -ఏసప్

నాతో లేనివాడు నాకు వ్యతిరేకంగా వున్నట్లే లెక్క.-బైబిల్

అతను పనికిమాలిన వాని కుమారుడే కావచ్చు కాని, అతను పనికిమాలిన వానికి పుట్టిన మనవాడు. -ఫ్రాంక్లిన్ డి.రూజ్ వెల్ట్

అందరు ఒక్కని కొరకు, ప్రతి ఒక్కడు అందరి కొరకు. - పెరీ డూమాస్

ఐక్యత, స్వేచ్ఛ - ఇప్పుడూ, ఎల్లప్పుడూ ఒక్కటే. అవి అవిభాజ్యమైనవి. - డేనియల్ వెబ్స్టర్

సమైక్యతతో సాధించలేనిది లేదు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే కదా మహా సముద్రం అయ్యేది. -ప్రకాశం పంతులు

ఐకమత్యమే మీ బలమంతా - వేర్పాటే మీ ప్రమాదమంతా. -లాంగ్ ఫెలో

కష్టసాధ్యమైన పనిని ఐకమత్యంతో సాధించవచ్చు. పావురాలన్నీ కలిసి వలనెత్తుకు పోలేదా! –కరుణశ్రీ

ఐకమత్యం లేకపోతే చిన్న శత్రువునైనా అణచలేం. భూతద్దంలో పడకపోతే మిడిసిపడే ఎండైనా దూదిని దహించలేదు. -ఆదిభట్ల నారాయణదాసు

పదికట్టెలొకటైన పట్టి విరువగలేరు. - కొసరాజు

ఐక్యత సాధించడం మానవ ప్రయత్నాలకు చివరి మెట్టు. -యజుర్వేదం

సమైక్యం చేయగలదాన్ని ఎన్నడూ ముక్కలు చేయవద్దు. -జోసఫ్ ఔబర్ట్

జలధి నుండి వేఱుపడిన జలకణం ఇంకిపోతున్నది. అది జలధిలో భాగమైనపుడు తన రొమ్ముమీద భారమైన ఓడలను తీసుకొని పోతూ కీర్తినార్జిస్తుంది. -గాంధీజీ

బలవంతమైన సర్పం కూడా చలిచీమల చేతజిక్కి చస్తుంది. -సుమతీ శతకం

కళ్ళు పోయినవాడు, కాళ్ళు పోయినవాడు కలసి వున్నట్లు, పేదలిద్దరు కలసి వుంటారు. -వేమన

కలసివుంటే సాధిస్తాం, విడిపోతే చెడిపోతాం. –ఏసప్

ఐశ్వర్యం

నేను నిజంగా ఐశ్వర్యవంతుడినే. ఎందుకంటే నా ఆదాయం కన్నా ఖర్చు తక్కువ. నా ఖర్చు నా కోరికలకు సరిసమానంగా ఉంటుంది. -ఎడ్వర్డ్ గిబ్బన్

ఒక వ్యక్తి ఎన్ని వస్తువులను కోల్పోవడానికి ఇష్టపడతాడో, ఆ నిష్పత్తిలో అతను అంత ధనవంతునిగా పరిగణింపబడతాడు. -థోరో

అధిక సంపద అనవసర వస్తువులను కొనడానికి ఉపయోగపడుతుంది. ఆత్మకు అవసరమైన దానిని కొనడానికి డబ్బుతో పనిలేదు. -థోరో

శ్రద్ధ గలవారు ఐశ్వర్యవంతులౌతారు. బద్ధకస్తులు దరిద్రులౌతారు. -బైబిల్

ఐశ్వర్యం అనేది వాడుకోవలసిన ఒక పరికరమేగాని, ఆరాధించవలసిన దేవతామూర్తి కాదు. -కాల్విన్ కూలిడ్జ్

ఓటు

సీటు సంత సరుకైతే ఓటుకు బూతు మరుగెందుకు? -కాళోజి నారాయణరావు

నోటున్న ఓటునమ్ముకొని, నోటికి తాళము వేసికొన్న మాబోటి దరిద్ర మానవుల పొట్టన పెట్టుకొనంగవచ్చు. -దాశరధి

బ్రూటుకేసిన ఓటు బురదలో గిరవాటు. కడకు తెచ్చును చేటు. -ఆరుద్ర

బుల్లెట్ కన్నా బాలెట్ సూటిగా పోతుంది -అబ్రహం లింకన్

ఓర్పు సహనం

సంఘ సంస్కర్తల అసహనాన్ని మించి దెయ్యం మరి దేనినీ ప్రేమించలేదు. -జె.ఆర్.లోవెల్

సహనానికి తొలి పాఠం క్షమాగుణం. ఆ సుగుణం నరోత్తముల కాభరణం. -సి.నారాయణ రెడ్డి

సహనం సుగుణంగా ఉండడానికి కూడా ఒక హద్దు ఉన్నది. -ఎడ్మండ్ బర్క్

సహనం కలిగి ఉండటం అంటే కర్మను జయించడమే. – కాప్‌బెల్

అద్భుతాలను సాధించాలనుకునే వ్యక్తికి అనంతమైన సహనం అవసరం. -గాంధీజీ

నేనేమైనా అమూల్య పరిశోధనలు చేసినట్లైతే అవి ప్రతిభ వల్లకాక, ఓర్పుతో కూడిన శ్రద్ధవల్లనే అవి జరిగాయి. -న్యూటన్

సహనం కలవాడు తన సంకల్పానుసారం ఏదైనా సాధించగలడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

సహనంలో కూడా ఎంతో శక్తి, ఎంతో ఘనత యిమిడి ఉంటాయి. -హొరేస్ బుషన్

అన్ని వస్తువుల వంకరలు కాలక్రమంలో సరిఅవుతాయి. కాకపోతే మనకు సహనం, నమ్మకం, ఆత్మార్పణ కావాలి. -స్వామి చిన్మయానంద

శిలను ఛేదించే జలబిందువుకు బలం సహనమే కాని, స్వశక్తి కాదు. మానవుడు సహనం వల్లనే మహాపండితుడు అవుతాడు కాని, బలం వల్ల కాదు. -లెనిన్

సహనం సమస్త విజయాలకు సాధనం. -హర్షధర్మం

సహనమనే దేవతనారాధించాలంటే బాధలనే పూజాద్రవ్యాలు కావాలి. అమ్మ శిల్పానికి అందం రావాలంటే ఉలి దెబ్బలు తప్పవు. -అమ్మ

సహన, సాధు స్వభావాలే శక్తి. -లీ హంట్

అన్ని సమస్యలకూ ఒకే మందు - ఓర్పు, సహనం. -ప్లాటస్

అద్భుతమైన సుఖ సౌఖ్యాలను ఆశించేవారు అనంతమైన కష్టనష్టాలను భరించే శక్తిగలవారై ఉండాలి. - గెలీలియో

సహనం కలవాడు తన సంకల్పానుసారం ఏదైనా సాధించగలడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

సుగుణాలన్నింటికీ సహనం కిరీటం లాంటిది. -జె.ఆర్.లోవెల్

ఓర్పు ధైర్యం వంటిది. అది దాని చెల్లిగానో, కుమార్తెగానో కన్పిస్తుంది. -అరిస్టాటిల్

గొప్పవానికి ఉండవలసిన శక్తులు రెండు : సమర్థత, ఓర్పు -ఎపిక్టేటస్

బలం, కోపావేశం కన్నా ఓర్పు, కాలగమనం ఎక్కువగా సాయపడతాయి. -లా ఫౌంటేన్

ఓర్పు పురుషునికి అలంకారమైతే, నమ్రత స్త్రీకి భూషణం. -హితోపదేశం

అవివేకి కానిది, జ్ఞానం పెరిగినా క్షీణించనిది అయిన ఒక రూపంగల ఆశ ఉన్నది. ఆ రూపంలో అది తన పేరును మార్చుకొని 'ఓర్పు'గా పిలువబడుతుంది. -బుల్వర్

సహనాన్ని కోల్పోయినవాడు ఆత్మను కోల్పోయినవానితో సమానం. -బేకన్

సహనం పెను పర్వతాలను దాటించగలదు, సంయమనం భవసాగరాన్ని దాటించగలదు.- కొల్లిపర పాండురంగారావు

సహనం మంచిదే కాని, అసహనపరుణ్ణి సహనంతో చూడడం కష్టం; సహించరాని దానిని సహించడం అసాధ్యం. -జార్జి డి.ప్రెంటిస్

కేవలం ఓర్చుకొని వుండవద్దు, అనాసక్తుడవై వుండు. -స్వామి వివేకానంద

సహనం లేకపోవడమే ప్రతి కాలాన్నీ, ప్రతి దేశాన్ని పీడించే శాపం. -ఎస్.డేవీస్

సహనం చేదుగా వుండవచ్చు కాని, దాని ఫలాలు మాత్రం మధురంగా వుంటాయి. -రాళీసిన్

ఓర్పు లేని మనిషి నూనెలేని దీపం లాంటివాడు. -ఆంగ్రెస్ పెగోనియా

ఓర్పుగల మానవుని ఆగ్రహం గురించి జాగ్రత్త పడాలి. -జాన్ డ్రైడెన్

ఓర్పు, పట్టుదల ఉంటే మహా పర్వతాలనయినా అధిగమించవచ్చు. - గాంధీజీ

యాచకుని సుగుణం ఓర్పు. -మాసింజర్

ఓర్పు అన్నిటికీ మూలం. గుడ్డు పొదిగినప్పుడే కోడిపిల్ల వస్తుంది కాని, బద్దలు చేయడం వల్ల కాదు. -ఆర్నాల్డ్ గ్లాసో

ఓర్పు యొక్క అద్భుత ప్రతిరూపమే మేధస్సు.-బఫన్

మన శక్తి కన్న మన సహనమే అద్భుత విజయాలు సాధిస్తుంది. -ఎడ్మండ్ బర్క్

చేతనయినపుడు ఆనందించు, తప్పని సరయినపుడు సహించు. - గోథే

అల్పులలో మనం సహనం అని పిలిచేది, సంపన్నులలో నిస్సారమైన పిరికితనం అవుతుంది.- షేక్ స్పియర్

సహనం గాడిద సుగుణం. -జార్జి గ్రాన్విల్
సహనంతో మెలగడం నేర్చుకోవడంలోనే సగం విజయం ఇమిడివుంది. -హాలండ్
ఎగుడు దిగుడు మార్గాల్లో క్రిందపడి, మీదపడి, ఎదురు దెబ్బలకు వెరవకుండా సహనంతో ప్రయాణం చేసినవారే ఉన్నతస్థాయికి చేరుకోగలుగుతారు. -థామస్ అల్వా ఎడిసన్
నేర్పు కలిగినవాడు ఓర్పు వహిస్తే విజయాలు వాటంతట అవే సిద్ధించడం తథ్యం. -జాన్.ఎఫ్.కెన్నడి
అన్ని వేళలా ఓర్పు మంచిది కాదు. అలాగే పరాక్రమం కూడా. -మహాభారతం
కోరుకోవోయ్ మనిషి కోట గోడ సహనాన్ని, తన ఒళ్ళు చిల్లులు పడుతున్నా తనవారిని బ్రతికించాలి. - సి.నారాయణరెడ్డి
ఓర్పుతో నిరీక్షించగలిగిన వారికే కోరినవి సమకూరుతాయి. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఔన్నత్యం

మంచి అంతా ఒకే క్షణంలో చేద్దాం అని నిరీక్షించేవాడు ఎప్పుడూ ఏమీ చెయ్యలేడు. -జాన్సన్
జీవితం స్వల్ప సంఘటనల నిలయం. కనుక చిన్న విషయాలలో ఉన్నతంగా వుండడంలోనే ఔన్నత్యం కన్పిస్తుంది. - సి.సిమన్స్
ప్రత్యర్థి పరాజయానికి విజయ దుందుభి మోగించకుండ వుండగలగడం హృదయానికి అగ్నిపరీక్ష లాంటిదే. -ఐకెన్

కథ / నవల

నేను వ్రాసిన కథలను ఎంతవరకు విశ్వసించాలో, కొన్ని పర్యాయాలు నాకే అర్థం కాదు. -ఇర్వింగ్
మంచి నవల దాని కథానాయకుడిలోని నిజాన్ని ఆవిష్కరిస్తుంది. చెడ్డ నవల దాని రచయితలోని నిజాన్ని వెలికితీస్తుంది. –చెస్టర్‌టన్
సాహిత్యంలో ఏ ప్రక్రియా చేయలేని సేవ కథ చేసింది. -త్రిపురనేని గోపీచంద్
ఒక క్రొత్త కథను చదవటమంటే ఒక క్రొత్త వ్యక్తిని పరిచయం చేసుకున్నట్లే. - కొడవటిగంటి కుటుంబరావు
ప్రధాన రహదారి పైన నడచి వెళ్తున్న అద్దం వంటిది నవల. -స్టెంథాల్
నేనొక నవల చదువదలచినపుడు వెంటనే ఒక దానిని వ్రాస్తాను. -బెంజమిన్ డిజ్రాయిల్
నవల అన్నది జీవిత రహస్యాలను విప్పి చెప్పేందుకు మంచి సాధనం.- ప్రేమ్ చంద్
నవల స్థిరంగా వుండే వస్తువు, దానిలోగుండా మనం కదలిపోతాం. నాటకం చలించేది, మనం నిలుచుంటే అది మనను దాటిపోతుంది. కెన్నెత్ టైనన్

కథ కేవలం కల్పనైతే దేవకన్యల కథ మాత్రమే అవుతుంది. వాస్తవికమైతే వార్తా పత్రికలోని వార్త మాత్రమే అవుతుంది. రెండింటి సమ్మేళనమే ఉత్తమ కథా శిల్పం. -ఎస్.సంజీవదేవ్

కన్నీరు

కన్నీళ్ళతో తడిసిన కళ్ళే స్పష్టంగా చూడగలుగుతాయి. - డా||లూయీస్ ఎల్మాన్

కన్నీటితో తడిసింది మధురంగా వుంటుంది. ప్రపంచంలో మరే శబ్దమూ అంతకంటే మధురంగా ఉండదు. - డబ్ల్యు. హెచ్.డేవీస్

జంతు జాలాదులను మింగుతూ కన్నీరు కార్చడంలో మొసలి విజ్ఞత కన్పిస్తుంది. -ఫ్రాన్సిస్ బేకన్

ప్రతి ఒక్క కంటి నుండి వచ్చే ప్రతి చుక్క అనంతంలో ఓ చంటి బిడ్డ అవుతాడు. -బ్లేక్

ఏడ్పువల్లనే ఆమె కళ్లు ప్రకాశవంతంగా, సౌకుమార్యంగా తయారై ఆమె ఘనమైన భార్య అయింది. -ఓహెన్రీ

కపటం / మోసం

ప్రార్థన చేస్తున్న వారెవరూ కపటులు కాలేరు. -బైబిల్

కపటిగా వుంటే గొప్ప సుఖాలొస్తాయ్!-మోలియర్

కపటి అంటే... అయినా కపటి కానిదెవరు? -డాన్ మార్విన్

తనను తాను మోసగించుకోవడం అధమాతి అధమమైన మోసం. -జీబెయిలే

కపట మతాచార్యులు వుంటారు జాగ్రత్త! వారు అంతర్గతంగా తోడేళ్ళు అయినప్పటికీ గొర్రె వేషంలో మీ దగ్గరకొస్తారు. -బైబిల్

ప్రతి మానవుడు నయవంచకుడే. -ఫ్రెడరిక్

ప్రపంచం నుండి కపటాన్ని తొలగిస్తే, వ్యాపారాన్ని కొనసాగించడానికి ఇంకేమీ మిగలదు. -జోష్ బిల్లింగ్స్

నిజాయితీగల వ్యక్తిని, చక్కని అవగాహనను టక్కరి వాడు ఇట్టే మోసగించవచ్చు. -జూనియస్

కపటిగా వుండదలిస్తే వుండు కాని, ఎప్పుడూ ఒకే రకంగా మాత్రం మాట్లాడకు. -డెనిస్ డైడెరాట్

గొప్ప కార్యాల వెనుక ఉన్న అంతరార్థాన్ని ప్రపంచం గ్రహించినప్పుడు, మనం నిర్వహించిన ఉత్తమ కార్యాలను గురించి యోచించడానికే సిగ్గుపడతాము. -రోష్ ఫోకాల్డ్

తన షాపు కిటికీల పైన అతిగా మతాన్ని ప్రదర్శించే వ్యక్తి తన లోపల దానిని అతి తక్కువగా ఉంచుకుంటాడని తెలుసుకోవాలి. -స్పర్జియన్

నటనలన్నీ బాధలకు మూలం. వాటిని విడనాడినప్పుడే నిజమైన ఆనందం ప్రారంభమవుతుంది. -నికోలస్ కాంఫర్ట్

తెలియకపోయినా తెలిసినట్లు నటించే వారికి, నిజంగా తెలిసిన విషయాలు కూడా తెలియవని ప్రజలు భావిస్తారు.-కురల్

దగాలు, ముసుగులు తీసేసి, నిజంగా మీరు వాంఛించే వాటిని పొందడానికి ప్రయత్నించండి. -చలం

కొన్ని సమయాలలో మనం అనేక రకాల ముసుగులు వేసుకుంటాం. కాని ఆ ముసుగే మనల్ని మనం చూసుకోవటానికి కూడా వీలుకానంత కష్టంగా తయారవుతుంది. -బార్బడోస్ అడ్వకేట్

నాలుక మీద తేనె చూసి మోసపోకు, హృదయంలో ఉన్న విషాన్ని గుర్తించు. -చాణక్యుడు

అందరినీ కొంతకాలం మోసం చేయవచ్చు; కొందరిని కలకాలం మోసగించవచ్చు; కాని, అందరినీ అన్నికాలాలలో మోసగించలేము. -అబ్రహం లింకన్

కుట్రదారులు మేధావులుగా చలామణి అవడం కన్నా దురదృష్టకరమైనది రాజ్యా నికి మరొకటి లేదు. -ఫ్రాన్సిస్ బేకన్

పురుషుని మోసగించడం చాలా సులభం. ఒక స్త్రీని మోసగించడానికి మరొక స్త్రీకి ప్రత్యేక చతురత ఉండాలి.-జాన్‌గె

అనంతమైన మోసాన్ని తెలుసుకోవటానికి మన చిన్న జీవితం చాలదు.-హిపోక్రటెస్

మోసాలు పశువుల్లాగా మేసి, కొవ్వెక్కి, చివరకు రక్తం కక్కుతాయి. -బెన్ జాన్సన్

వంచకుణ్ణి వంచించడంలో అద్భుతమైన ఆనందం ఉంటుంది. -జీన్ డాలా ఫౌంటేన్

దయ్యం తన అవసరాల కొరకు వేదాలను వల్లించవచ్చు. - షేక్ స్పియర్

దుర్గుణం సుగుణానికి ఘటించే శ్రద్ధాంజలియే కపటం. - రోష్ ఫోకాల్డ్

మొదట నీ కంట్లోని దూలాన్ని తీసేస్తే, ఆ తరువాత నీ సోదరుని కంట్లోని నలుసును తీసివేయవచ్చు. -బైబిల్

ప్రపంచమంతా పాలిష్‌మయం . ఇది పాలిష్ యుగం. - కొసరాజు

పథకం ప్రకారం దోపిడీలో భాగస్వామి అయి కూడా ఆయన వారిని నిందించాడు. నిరసన తెల్పాడు. ప్రత్యర్థి పై జాలిపడ్డాడు. - కూపర్

తన ఆనందం విషయంలో ఏ మానవుడూ కపటి కాదు. -జాన్సన్

చిరునవ్వు చిందించే దుర్మార్గుడు వేదాలు వల్లించే దయ్యం వంటివాడు, హృదయం కుళ్ళిపోయిన అందమైన యాపిల్ పండు వంటివాడు. - షేక్ స్పియర్

కప్పుల్ని, ప్లేట్లని పైన శుభ్రం చేసి, లోపల మాత్రం దుర్మార్గాన్ని, బలాత్కారాలను దాచే ఓ కపటీ, నీకు శోకం కలుగుగాక. -బైబిల్

మోసం చేయడానికి ప్రయత్నిస్తూ మొదట మనం ఎన్ని చిక్కు ముళ్ళను అల్లుతామో? -వాల్టర్ స్కాట్

మోసం చాలీచాలని దుప్పటి లాంటిది. ముఖం కప్పుకుందామంటే కాళ్ళు కనబడతాయి. -వాల్టర్ స్కాట్

తాను చేస్తే లౌక్యం, మరొకడు చేస్తే మోసం. -గురజాడ అప్పారావు.

సద్వాక్యాలు చెబుతు, దుర్మార్గంతో బ్రతకడం ఎప్పటికైనా హానికరం. ప్రపంచాన్ని నేర్పుగా మోసగిస్తున్నామన్న భ్రమలో ఉంటామే గాని, చివరకు మోసపోయేది మనమే. -స్మిత్

హృదయంలో మాలిన్యం వున్న మనిషి ఆరోగ్యవంతుడుగా వుండలేడు. –నెహ్రూ

మోసగాడిని మోసం చేయడంలో రెట్టింపు ఆనందం కలుగుతుంది. - షేక్స్పియర్

కంటికి కనిపించకుండా కాపురం చేసే భూతం వంటిది కపటం. -మిల్టన్

వికృత రూపం దాల్చిన తెలివే వంచన. -లాక్

హృదయపు లోపలి పొరలలో ఒకటి వుంచుకొని, మరొకటి మాట్లాడే మనిషిని నేను అసహ్యించుకుంటాను. -హోమర్

ఒకడు నిన్నొకమారు మోసగిస్తే అది అతని తప్పు. రెండు సార్లు మోసగిస్తే అది నీ తప్పు. -రుమేనియా సామెత

కర్తవ్యం

తక్షణం నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని నిర్వర్తించండి. తర్వాత కర్తవ్యం ఏమిటో అప్పుడే స్పష్టం అవుతుంది. -థామస్ కార్లైల్

కర్తవ్యమే హక్కులకు నిజమైన ఆధారం. హక్కుని వాడుకోవటం, నీ ధర్మాన్ని నీవు నిర్వహించడంలోనే అది ఉంటుంది. –గాంధీజీ

కొత్త సందర్భాలు కొత్త కర్తవ్యాలను బోధిస్తాయి. - జేమ్స్ రస్సెల్ లోవెల్

ప్రేమ నేల పై కనబడే పచ్చిక బయలులాగా మెత్తటిది. కాని కర్తవ్యం దాని అడుగున దాగిన కఠిన శిలలాగా కఠినమైనది. -రవీంద్రనాథ్ టాగూర్

ముందు నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు, అందులోనే వుంది నీ యశస్సు. -పోప్

కర్తవ్యాన్ని వాయిదా వేయడం బలహీనతే కాదు, పెద్ద నేరం కూడా. -లవటర్

ప్రజాభిప్రాయంతో ముడిపడకుండా కర్తవ్య నిర్వహణ స్వతంత్రంగా సాగాలి. -గాంధీజీ

ఎదురుచూస్తూ కూర్చోవడం కాదు, ఎదురు నడుస్తూ పోవడమే కర్తవ్యం.- కె.వి.ఆర్.

ఎంత తెలియనిది అయినా భవిష్యత్తును నమ్మకు, గతించిన భూతకాలాన్నే అంటి పెట్టుకొని ఉండకు, వర్తమానంలో నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు. -లాంగ్ ఫెలో
నీ పని కేవలం రైలు క్రాసింగును ఊడ్చడం మాత్రమే కావచ్చు కాని, ప్రపంచంలో మరెవరూ ఏ రైలు క్రాసింగును ఉంచలేనంత పరిశుభ్రంగా ఉంచడం నీ కర్తవ్యం. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

కర్మ / విధి

కర్మ తీరు వరకు కల్ల నిజమెరుగవు. కర్మ తీరినపుడె కలదు ముదము. -బాల సాయిబాబా
ప్రారబ్దం మంచివానికి మిత్రుడు, విజ్ఞుడికి మార్గదర్శి, అజ్ఞానులకు నియంత, చెడ్డవారికి శత్రువు. -డబ్ల్యు .ఆర్.ఆల్గర్
ప్రారబ్దాన్ని వ్యతిరేకించగల కవచం లేదు. -జేమ్స్ షిర్లే
మనిషి వ్యక్తిత్వమే అతని విధిరాత - హెరాక్లిటస్
మనిషి తన విధికి తానే అధిపతి. -టెనిసన్
ప్రారబ్దానికి మానవుడు కట్టుబడి ఉండవలసిందే. గాలిని, అలలను ఎదిరించి ప్రయోజనం లేదు. - షేక్ స్పియర్
ప్రారబ్దాన్ని, అవసరాన్ని జయించలేము. -లాండర్
కర్మాచరణ చిత్తశుద్ధిని కలిగిస్తుంది, విద్యను ప్రాప్తింపజేస్తుంది. స్వామి వివేకానంద
చండశాసనమైన 'విధి' అనే భావన కాలకూట విషం వంటిది. అది ఈ ప్రపంచాన్ని నశింపజేస్తుంది. -స్వామి వివేకానంద
కర్మ చేస్తూనే వంద సంవత్సరాలు జీవించు. -ఈశోపనిషత్తు
ఏ వ్యక్తి అయినా తన జీవితాన్ని సమీక్షించుకుంటే, తన ప్రవర్తనా ధోరణి అంతా స్పష్టంకాని యాదృచ్ఛిక సంఘటనలతో నిర్దేశింపబడినట్లు తెలుసుకుంటాడు. -శామ్యూల్ జాన్సన్
జడపదార్థం యొక్క బంధం నుండి విముక్తుని చేసే కర్మ నైతికకర్మ. బద్ధుణ్ణి చేసేది నైతికకర్మ కాదు. -స్వామి వివేకానంద
నేను సంఘటనలను నియంత్రించలేదు. సంఘటనలే నన్ను నియంత్రించాయి. -అబ్రహం లింకన్
నా విధికి నేనే యజమానిని. నా ఆత్మకు నేనే నాయకుణ్ణి. -హెస్లే
కాలం అనే గోడల మధ్య పనిచేసే అందరూ విధి యొక్క శిల్పులే. గొప్ప కార్యాలు నిర్వహించి, కొందరు అంత్యప్రాసాలంకారాలతో మరికొందరు పెద్దవారవుతారు. --లాంగ్ ఫెలో

ప్రేమించడం, ద్వేషించడం మన చేతులలో లేదు. అది మనలోని ఇచ్ఛ, విధి ఆధీనంలో ఉంటుంది. నేను విధిచేతిలో కీలుబొమ్మను. – షేక్స్పియర్

విధివ్రాతను నాస్వరంలో ముట్టడిస్తాను. -బీథోవెన్

విధి వర్షంలాంటిది. అది కొందరికి అనుకూలంగా, కొందరికి ప్రతికూలంగా ఉంటుంది. -అమ్మసూక్తి

విధి రాజును బిచ్చగానిగా, బిచ్చగాడిని రాజుగా, ధనికుని పేదగా, పేదను ధనికునిగా చేస్తుంది.-చాణక్యుడు

తిధులు విధిని మార్చలేవు. -అమ్మసూక్తి

పుణ్యం వస్తుందని చేయమన్న పనులన్నీ చేయగలవా? నరకం వచ్చినా ఫర్వాలేదని చంపమంటే చంపగలవా? అది నీచేత కాదు. అన్నీ ఆ కర్మే చేయిస్తుంది. -అమ్మసూక్తి

విధి నిర్వహణయే ఘనతకు దగ్గర మార్గం. -బైబిల్

కర్మాచరణం మీదే మనకు అధికారం కానీ, దాని ఫలితం మీద మాత్రం కాదు. -భగవద్గీత

కర్మఫలాన్ని అనుభవించడానికి వేచిఉండే సహనశక్తి లేకపోతే, పక్యంకాని ఫలాన్ని తినాలని తొందరపడినట్లే. -బార్బడోస్ అడ్వకేట్

విధి యాదృచ్ఛికం కాదు. ఈ జీవన ఉద్యానవనంలో ప్రతిచెట్టుకు ప్రాధాన్యత ఉన్నది. -బార్బడోస్ అడ్వకేట్

కలలు

విత్తు కంటికి వేయి నిలువుల వృక్షమొక స్వప్నం. స్వప్న వాసన లేని శాశ్వత త్యముంటుందా? -సి.నారాయణ రెడ్డి

కలలుకంటూ కూర్చోవటంకన్నా మేలు పనులు చేయటం మిన్న. -చార్లెస్ కింగ్ స్లే

కలలు కనలేనివారు విప్లవకారులు కాలేరు. -చారు మజుందార్

అనుభూతుల అలలు నాలో కదులుతాయి. నేను స్వప్నిస్తాను. -శస్త్రివ్రత

స్వప్నాలు వాస్తవమైతే, వాస్తవాలు కూడా స్వప్నాలవుతాయి. -ఎస్.రాధాకృష్ణన్

కలలుకనే మనుషులు వెంటాడబడుతున్న మనుషులు. -స్టీవెన్ విన్సెంట్ బెనెట్

మనం బద్ధులమై వున్నామనుకొనటం కలగనటమే. మేల్కొని కలను కరగి పోనివ్వు. -స్వామి వివేకానంద

అమ్మకానికి హుషారైనవి, విచారకరమైనవి కలలు వుంటే, నీవు వేటిని కొంటావు? -థామస్ లోవెల్ బెడోస్

మొదట కలలు కననిదే ఏదీ సంభవించదు. -కారల్ శాండ్ బర్గ్

మనం చూచేది, చూడబడేది అంతా కలలోని కలయే. -పోప్
కల నీడ వంటిదే. - షేక్ స్పియర్

కవిత్వం

పంచపు అద్భుత కవిత్వంలో 90 శాతం 30సం||లలోపు వయస్సు వాళ్ళు వ్రాసిందే. అందులోనూ సగభాగం 25సం||లలోపు వాళ్ళు వ్రాసిందే. - హెచ్.యల్.మెన్ కెన్
వచనం అంటే మాటలను అత్యంత మంచి క్రమంలో వ్రాయటం. కవిత్వం అంటే అతి మంచి మాటలను అత్యంత మంచి క్రమంలో కూర్చడం. -కోలరిడ్జ్
చిన్న వ్యాసంలో పెద్ద పెద్ద వాక్యాలు చిన్న ఇంట్లో పెద్ద గదులులాగా ఉంటాయి. - షెన్ స్టోన్
వంద మాటలు ఒక వ్రాతకు సరిరావు. కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత. ఒకే రచయిత నుండి దొంగిలిస్తే అది గ్రంథ చౌర్యం. పలు రచయితల నుండి దొంగిలిస్తే అది పరిశోధన అవుతుంది. ధూళి వృక్షాలు రాల్చిన అక్షర సుమాలను. అలంకారాలుగా ధరిస్తాను. నా అక్షర సముద్రం అదే. -అజంతా
క్రమక్రమంగా మన ఆయస్సు తరుగుతూ వుంటుంది. పద్యాల ఆయుస్సు పెరుగుతూ వుంటుంది. - కె.శివారెడ్డి
షఢ్రుచుల సమ్మేళనమే సాహిత్యం, కనిపించే సత్యాన్ని దృశ్యంలా మలిచి జీవితాన్ని ఉన్నతీకరించడమే నిజమైన కవిత్వం. -డా|| బీరం సుందరరావు
మనిషి అంతరాంతరాలలో అగ్ని వర్షిస్తున్న కంఠనాదం అదే. -అజంతా
నిర్దేసించిన భావాలను వాక్యాలు బట్వాడా చెయ్యవు. -ఆరుద్ర
కావ్యం ఏదైనా సరే కనీసం ఒక రిక్వైరుమెంటు కారాదు ఏనాడు మెదడుకి పనిష్మెంటు. -ఆరుద్ర
వనిత గావిస్తుంది సర్వేంద్రియార్పణం, కవిత గావిస్తుంది సర్వేంద్రియ తర్పణం. –కొల్లిపర పాండురంగారావు
కావ్యం హృదయాన్ని కదిలిస్తే, వ్యాసం మేధను మేల్కొల్పుతుంది. -ఎస్.సంజీవదేవ్
గద్యం కన్నా తక్కువ పదాలతో ఎక్కువ విషయాలు చెప్పేదే పద్యం. -వాల్తేర్
అస్పష్టతకు దారితీసేంతగా సంక్షిప్తతను ఎంచుకోకు. -ట్రియాన్ ఎడ్వర్డ్స్
సంక్షిప్తతలోనే సౌందర్యం వుంది. తక్కువ పదాలను ఓ క్రమ పద్ధతిలో, ఓర్పుతో వివరించడంలోనే నిజమైన అభిరుచి కన్పిస్తుంది. - ఫెనిలాన్
మరణానంతరం కూడా నువ్వు గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. -ఫ్రాంక్లిన్

రచనా సామర్థ్యం భగవంతుడిచ్చిన వరం. -ఎమర్సన్
చదవదగని రచన చేసినవాడు ఏమీ వ్రాయనట్టే లెక్క. – మార్షియల్
రచనలో నిజమైన సాఫీదనం నైపుణ్యం ద్వారా వస్తుంది. -అలెగ్జాండర్ పోప్
అన్ని రచనలలోకి తన రక్తంతో వ్రాసిన వ్యక్తి రచనలనే నేను ప్రేమిస్తాను. -నీషే
తనను తాను రచనా వ్యాసాంగానికి అంకితం చేయకుండా మనిషి ఎప్పుడైనా రాయగలడు. -శామ్యూల్ జాన్సన్
కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిల్ల... కాదేదీ కవితకనర్హం. - శ్రీశ్రీ
దర్శించగల సౌందర్య దృష్టి వుంటే, అభివ్యక్తం చేయగల నైపుణ్యం వుంటే, ప్రతి వస్తువులో కళాత్మకత దాగివుంటుంది. -ఎస్.రామచంద్రాచార్య
చక్కగా రచన గావించడం ప్రకృతి యొక్క ఉత్తమ కావ్యం. -పోప్
కావ్యం శ్రావ్యంగా, నవ్యంగా, భవ్యంగా, దివ్యంగా ఉండాలి. - కొసరాజు
కవితా న్యాయం నిన్నమొన్నటిలాగా ఈనాడు లేదు. మానవ జీవితాన్ని నేను చిత్రించి కళతో ఆదర్శపూరితమే చేస్తాననుకో,కవితా కళకు నేను లొంగి ఉండవలసిన వాడనే అయినా, నాకు మానవ సమాజంపట్ల మహత్తర బాధ్యత అనేది ఒకటి ఉన్నది. -గురజాడ
గొప్ప కవిత్వం ప్రధాన లక్షణం ఏమిటంటే ఎవరి తాహతునుబట్టి వారికి ఎంతో కొంత అనుభూతిని అందించగలగడం. -చలం
ఉత్తమ కవిత్వం అంటే ఆవిధంగా తప్ప మరోవిధంగా వ్రాయలేనిది. -ఎమర్సన్
ఆవేశం అప్రయత్నంగా మూర్తీభవించి వుండే పదాలు, భావాలు గాక కవిత్వమంటే ఇంకేమిటి? - జాన్ స్టువర్ట్ మిల్
అరిస్టాటిల్ రచనలలో జీవించు, ఆ రచనలలోనే మరణించు. –మార్లో
ఒక ఆవిష్కరణ మరొక ఆవిష్కరణకు దారితీస్తుంది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నేను చెప్పవలసింది ఏమీలేదు, అదే చెబుతున్నాను. అదే కవిత్వం. -జాన్ కేజ్
సంక్షిప్తంగా ఉండటానికి కష్టపడటం వలన నేను అగమ్యగోచరంగా మారాను. -హొరేస్
చక్కని వాక్యనిర్మాణం కోసం, అలాగే సంక్షిప్తత కోసం నిర్దుష్టతను బలి చేయవలసి వస్తుంది. - శామ్యూల్ జాన్సన్
వేపకాయంత వెఱ్ఱి లేనివాడు కవిత్వం వ్రాయలేడు,దానిని ఆస్వాదించలేడు. -మెకాలే
తప్పులు వ్రాసినందుకు కొందరు మంచి వారైతే, పద్యాలు వ్రాసినందుకు మరి కొందరు మంచి వారౌతారు. -జాన్ లాక్
గద్యం కానిదంతా పద్యమే. పద్యం కానిదంతా గద్యమే. -మోలియర్
ఛందస్సు కాదు ఛందో బద్ధమైన వాదన పద్యాన్ని తయారుచేస్తుంది. -రాల్ఫ్ వాల్డో 'ఎమర్సన్

పద్యం ఒక మందు వంటిది. -జార్జి ఫర్కుహార్

కవిత్వాన్ని ప్రేమించినందుకు, ప్రేమిస్తున్నానని అలా చెప్పినందుకు నాలో ఇద్దరు వెధవాయిలున్నారని నాకు తెలుసు. – జాన్ డోనె

ఆక్స్ ఫర్డ్ లో ఒక కళగా ఉద్భవించిన కవిత్వం, లండన్ లో వ్యాపారంలా మారుతుంది. - జాన్ డ్రైడెన్

మనమెప్పటికీ పాటల్ని తయారుచేయలేము. పాటలే మనల్ని తయారుచేస్తాయి. –గోథె

అత్యంత ఆనందకరమైన ఉత్తమ మనసుల యొక్క ఉత్తమ, ఆనందకర క్షణాల నమోదే కవిత్వం. -పి.బి. షెల్లీ

కొదో గొప్పో మానసిక అస్థిమితం లేకుండా ఎవరూ కవిత్వం వ్రాయలేరు; ఆస్వాదించలేరు. - టి.ఒ.బేరన్ మెకాలే

పట్టువస్త్రం కురుపును కనబడకుండా దాచినట్లుగా, శైలి విషయాన్ని దాస్తుంది. - కేమస్

ఉన్నతంగా గడిపిన జీవితంలాగానే ఉన్నతంగా రాసిన రచన అరుదైనది. -థామస్ కార్లైల్

గన్ను పేలితే నీవు నిర్వీర్యం కానీ, నా పెన్ను ప్రేరణ నీలో చైతన్యం. -జింకా సుబ్రమణ్యం

కవిత్వం వ్రాసేవాడికి, చదివే వాడికే. - జి.వి.ఎన్.కామేశ్వరరావు

కప్పి చెప్పేది కవిత్వం, విప్పి చెప్పేది విమర్శ. - సి.నారాయణ రెడ్డి

కవిత్వం చాలా సహజంగా, చెట్టు కొమ్మకు ఆకులు వచ్చినంతగా రావాలి. అలా కాకపోతే ఆ కవిత్వం రాకపోవడమే మేలు. -జాన్ కీట్స్

ఒక విషయాన్ని చెప్పడానికి అత్యంత అందమైనది కవిత్వం. ఆకర్షించేది, విస్తృతంగా సమర్థమైనది అది. అందుకే దానికి అంత ప్రాముఖ్యం. - మాథ్యూ ఆర్నాల్డ్

కవితకు అర్థం అది కావచ్చు అనకూడదు,అర్థం అదే అనేలా వుండాలి. - ఏ.మాకిష్

మహాగ్రంథాన్ని వ్రాయాలంటే మహా ఇతివృత్తాన్ని ఎంచుకోవాలి. - హెర్మన్ మెల్ లిలే

పాల రాతివి గాని, బంగారు నీరు తీసినవి గాని, ఏ రాజుల స్మృతి చిహ్నాలయినా శక్తివంతమైన ఈ కవితా ప్రాసకంటే ఎక్కువ కాలం మనలేవు. - షేక్ స్పియర్

శైలి అంటే ఆలోచనలకు వేసిన దుస్తులు. -చెస్టర్‌ఫీల్డ్

పద్యం కొన్ని సమయాలలో తత్వశాస్త్రంలా ఉంటుంది. చరిత్రకన్నా గంభీరంగా ఉంటుంది. – అరిస్టాటిల్

అత్యుత్తమ విషాదాంత రచన మానవజీవితంలోనే అత్యున్నత రచన అవుతుంది. - జోసఫ్ ఎడిసన్

ఉత్తమ క్రమంలో ఉన్న పదాలే వచనం. అత్యుత్తమ పదాలే గద్యం. -శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్

జీవితాన్ని అనుభవించడం కాని, దానిని భరించగలగడం కాని ఒక రచన మనకు నేర్పాలి - శామ్యూల్ జాన్సన్

అందంగా అవధులను దాటి ఆశ్చర్యపరచ గలిగేదే కవిత్వం. ఏకత్వంతో నిండి ఉన్నది కవిత్వం కాబోదు. -జాన్ కీట్స్

గేయం మధురానుభూతులను కలిగిస్తే, పాట దాన్ని ఇతోధికం చేస్తుంది. -జాన్ కీట్స్

మేధావుల రచనలే ఈ విశాల విశ్వంలో అద్భుతమైనవి. -జాన్ కీట్స్

ఆలోచనా సంగీతమే కవిత్వం. దాన్ని మనకు భాషా సంగీతం అందిస్తుంది. -చాట్ ఫీల్డ్

అక్షరరూపం దాల్చిన ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు మెరుపుల కదలిక. -కాళోజి నారాయణరావు

పుస్తకం మొత్తాన్ని పేజీలోకి, పేజీ మొత్తాన్ని వాక్యంలోకి, వాక్యాన్ని పదంలోకి కుదించాలన్న తపనగల శాస్త్రజ్ఞుడు ప్రపంచంలో ఎవరైనా ఉంటే అది నేనే. - ఔబర్ట్

ఎప్పుడూ కవిత్వం జ్ఞాపకానికి నిలవాలి. కాగితం చూచి చదవకుండా నోటితో చెప్పగలగాలి. ఒక మాటల గుంపు కవిత్వం కావడానికి అత్యవసరమైన లక్షణాల్లో ఇది ప్రధానమైనది. - గుంటూరు శేషేంద్రశర్మ

మనిషి తనకు తెలిసిన వాటి గురించి కవిత్వం వ్రాయడు, తెలియని వాటి గురించే వ్రాస్తాడు. - రాబిన్ స్కెల్టన్

సరిగ్గా వ్రాయగలిగిన రచన సంభాషణకు మరో పేరు అవుతుంది. -లారెన్స్ స్టెర్న్

పద్యాన్ని నృత్యం అనుకుంటే, గద్యాన్ని నడక అనుకోవచ్చు -జాన్ వెయిన్

కవిత్వమంటే రక్తాన్ని సిరాగా మార్చే బాధ. -టి.యస్.ఇలియట్

భూమితల్లి కవిత్వం అమరం. - జాన్ కీట్స్

ఆకులందున అణిగి మణిగి కవిత కోకిల పలుకవలెనోయ్. -గురజాడ

జీవితం వ్యక్తిలో పెంచే కాలుష్యాన్ని మంచి రచనలు ప్రక్షాళన చేస్తాయి. - కొడవటిగంటి కుటుంబరావు

శ్రావ్యమైన శబ్దం ద్వారా రమ్యమైన అర్థాన్ని, హృద్యమైన అనుభూతిగా పరిణమింప చేసేదే కవిత్వం. -డా|| యస్వీ జోగారావు

నగ్నసత్యం వేదాంతం. అలంకృత సత్యం కవిత్వం. -బోయి భీమన్న

కవిత్వం రంగు రంగుల కలలకు రమణీయాక్షర కలాపం. -మిరియాల రామకృష్ణ

కవిత్వం సైన్సు కారాదు. -ఆరుద్ర

కవి రచన కఠినమైన థీసెస్. --ఆరుద్ర

కవిత్వం ఎడారిలో ఒయాసిస్సు, అనుభవాల తేట సరస్సు. -ఆరుద్ర
బాధకు పర్యాయ పదం కవిత్వం.-శ్రీశ్రీ
సమస్తలోక మంగళకరమైన సత్యాన్ని, కమ్మని వాక్కులను నిర్భయంగా పలికేదే కవిత్వం. -గుఱ్ఱం జాషువా
కవిత్వం వ్రాయడంలో ఎంత గౌరవం వున్నదో, నాగలి దున్నడంలోనూ అంతే గౌరవం వుంటుంది. -బూకర్ టి.వాషింగ్టన్
మనసు మల్లెపొదల్లోంచి పసందైన వాసనలు వీచి, అవి పద్యాల సీసాల్లో అనంత కాలం నిలిస్తే అది కవిత్వం. -దాశరధి
అక్షరాలు ఆకులవంటివి. అవి దట్టంగా ఉండి అడుగున అర్థాలు (కాయలు) అరుదుగా ఉంటాయి. -అలెగ్జాండర్ పోప్
శ్రమ లేకుండా వ్రాయబడింది, ఆనందం లేకుండా చదువబడుతుంది. -శామ్యూల్ జాన్సన్
పద్యం శబ్ద, అర్థ, ఛందస్సుల త్రివేణీ అయితే, పాట సంగీత, సాహిత్య, రాగ, లయ, తాళముల పంచకళ్యాణి. హృదయంలో నుంచి కదలటం, హృదయాలను కదిలించడం ఈ రెండింటికీ సమాన ధర్మం. -కరుణశ్రీ
స్థూలంగా చెప్పదలిస్తే ఉత్కంఠ రేపి, హృదయాన్ని స్పందింపజేసి, తన్మయత్వం కలిగించి, కళాత్మకమైన మరపురాని ఒక శాశ్వత ముద్రను వేయగలిగే భావ సౌందర్యమే కవిత్వం. -ఉమాపతి పద్మనాభశర్మ
ఒక కవితా సంకలనాన్ని ప్రచురించి, స్పందన కోసం చూడటమంటే ఫిరంగి నుంచి గులాబీ పూవును బయటకు పంపి, ప్రతిధ్వని కోసం వేచి చూడటంతో సమానం. -డాన్ మార్క్విస్
మరణించకుండా ఉండటం ద్వారా అమరత్వం పొందడం నాకు ఇష్టం లేదు. ఈ రచనల ద్వారా దానిని సాధించాలనుకుంటున్నాను. -ఊడి ఎలన్
కవిత్వం ఒక మెరుపు. కాదది పొడిమాటల కూర్పు. -ఖలీల్ జిబ్రాన్
అంధ విశ్వాసమే జీవన కవిత్వం. - గోయత్
అలసట కలిగించేవి మినహా అన్ని శైలులూ మంచివే. -వాల్తేర్
ఏది కవిత్వమో చెప్పడం కంటే, ఏది కాదో చెప్పడం తేలిక. - శామ్యూల్ జాన్సన్
కవుల కవిత్వంలో కేవలం జ్ఞానమూలకమైన బ్రహ్మవిద్య గాని, రాజ్య వికారం కాని తులతూగవు. -జయదేవుడు
అగ్ని జల్లినా, అమృతం కురిసినా కవిత్వం పరమావధి అందం, ఆనందం.- దేవరకొండ బాలగంగాధర తిలక్
సరైన ప్రదేశంలో సరైన పదాలను అమర్చటమే శైలికి సరైన నిర్వచనం. -జొనథాన్ స్విఫ్ట్

మనం దూరమయ్యే కొద్దీ మధుర గేయాలు మరింత మధురంగా మారతాయి. -విలియం వర్డ్వర్త్
గద్యం ఉత్తమ ఆధారాలతో, ఉత్తమ భావావేశం కొరకు గావించిన ఊహాత్మక సంకేతం. -జాన్ రస్కిన్
ప్రజల నాలుకలపై నిత్యం నాట్యం చేసేవే కవితలు గాని, తాటాకు కట్టలలో పడివుండేవి కవితలు కావు. -సంకుపాల నృసింహకవి
కవిత్వానికి పద్యం శరీరం మాత్రమే. జీవకళ భావం. - కట్టమంచి రామలింగారెడ్డి
బాధ నుంచి కవిత ప్రభవించు - అందుకే అక్షరమ్ము రాక ఐతి కవిని. -ఆత్రేయ
అన్యభాషల్లోకి అనువదించడం సాధ్యం కానిది గొప్ప కవిత. -బేకన్
కలను నిజం చేయడం కాదు కవిత్వం. నిజాన్ని కలగనడమే దాని తత్వం. –ఆరుద్ర
భావనకొక విధమైన భ్రాంతిని కలిగించునట్లు, పదాల నుపయోగించు కళయే కవిత్వం. -గోల్డ్ స్మిత్
కవిత్వం అబద్దానికి పుట్టిన ఆడపిల్ల. - అజ్ఞాత ఆంగ్లకవి
చాలామంది పనికిమాలినవారు పొరపాటున పద్యరచనకు పూనుకున్నారు. పద్యంలో బోధించినది బాధలతో నేర్చుకున్నారు. - పి.బి. షెల్లి
విజ్ఞానం మొత్తానికి ఆత్మ, ఊపిరి – పద్యం. అన్ని శాస్త్రాల అభిమానంతో నిండిన నిష్పాక్షికమైన మాటతీరు అది. -విలియం వర్డ్సవర్త్
బలమైన భావాలు సహజ సిద్ధంగా పొంగి పొర్లడమే పద్యం. ఉద్రేకాలను ప్రశాంతంగా పునస్మరణ గావించినప్పుడు అది ఆవిర్భవిస్తుంది. -విలియం వర్డ్సవర్త్
సొంత అనుభవం సాహిత్యా నికి పునాది. -దాశరథి
దేవతలే వ్రాయడం జరిగితే చాలా తక్కువ పుస్తకాలు ఉండేవని నా భావన. -జాన్ నోరిస్
ఒక రచనను అధ్యయనం చేసేటప్పుడు, ఆ రచయిత అభిప్రాయాలు తెలుసుకోడానికి ప్రయత్నించాలే కాని, నీ అభిప్రాయాలను చూడడానికి ప్రయత్నించకూడదు. -జాన్ రస్కిన్
అతిక్లుప్తంగా, అత్యంత మధురమైన పదాలతో విషయాన్ని వివరించగల శక్తి నాకు ఇవ్వండి దేవా! –పేమోత్
శైలి ఆలోచనకు దుస్తులవంటిది. అది నిరాడంబరమైనది, పరిశుభ్రమైనదే కానీ, తళుకు బెళుకులతో కూడింది కాదు.-శామ్యూల్ వెస్లే
విసుగు పుట్టించేది తప్ప అన్ని రచనా శైలులూ మంచివే. -వాల్తేర్

ఒక గొప్ప రచన, ఒక నిర్దిష్టమైన కాలంలో, పరిస్థితులలో మాత్రమే గొప్పది. -గుర్దయాల్ సింగ్ సృజనాత్మక రచన అది సృష్టించబడిన సమాజం యొక్క ఫలం కావాలి -గుర్దయాల్ సింగ్

తన ముఖం తప్ప అందరి ముఖాలు కన్పించే అద్దం వంటిది వ్యంగ్య కావ్యం. -జొనథాన్ స్విఫ్ట్

కవితలేని నోళ్ళు, రుచిలేని కూళ్ళు. -పెద్దబాలశిక్ష

ప్రతి మేధావి రచనలోను మనం తోసివేసిన మన ఆలోచనలు కూడా కన్పిస్తాయి. -ఎమర్సన్

గేయాల శైలిని బట్టి షేక్ స్పియర్ ఒక యుగం యొక్క ఔన్నత్యాన్ని కొలిచాడు. -బెట్రాండ్ రస్సెల్

తన తరానికి చెందిన యువత కోసం, రాబోయే తరానికి చెందిన విమర్శకుల కోసం, అనంతరకాలపు అధ్యాపకుల కోసం రచనలు రావాలి. కలాలు ప్రమాదకరమైన పరికరాలు. అవి కత్తికన్నా పదునైనవి. -జాన్ టేలర్

కష్టాలు

కష్టాలను ఎదుర్కోకుండా ఉండడంలోకాక, వాటి నుండి బయటపడడంలోనే మన గొప్పతనం ఉంది. -కన్ఫూషియస్

విపత్తు మనిషికి నిజమైన గీటురాయి వంటిది. -బ్యూమాంట్ & ప్లెట్జర్

కష్టాలు మనిషి ఎదగడానికే కాని, నిరాశ చెందడానికి కాదు. -విలియం ఎల్లరీ ఛానింగ్

విపత్తుల మూలంగా సర్వం కోల్పోయినప్పటికి, అద్భుతమైన విజ్ఞానం సంపాదించాడని యితరులు చెప్పుకోవడం మనకు గొప్ప ఊరటనివ్వవచ్చు. -లా ఎస్ట్రేంజి

సులభమైనదానిని కష్టంగా భావిస్తూ, కష్టమైన దానిని సులభంగా భావిస్తూ చెయ్యి. -బొల్టసార్ గ్రేషియన్

సులభం కావడానికి ముందు ప్రతిదీ కష్టంగానే అనిపిస్తుంది. -థామస్ ఫుల్లర్

అపరిమిత దాతృత్వం, అపరిమిత తపస్సు, సత్యానికి గుడ్డిగా కట్టుబడి వుండడం విపత్తుకు దారితీస్తాయి. -శుక్రనీతి

కష్టాలు జీవితాన్ని రసవంతం చేయడానికి ఉద్దేశించినవే కాని, రసహీనం చేయడానికి కాదు. - జార్జి గ్రిట్టర్

సుఖాలు ఒక్కుమ్మడిగా రావు, కష్టాలు ఒంటరిగా రావు.-చైనా సామెత

బాధల నుండి బయటపడటం కాక, సంపదల ఊబినుండి వెలికి రావటమే కష్టం. –చైనా సామెత

కష్టాలు, అవరోధాలు ఆత్మవిమర్శ చేసుకునే అవకాశం కలిగిస్తాయి. -నెహ్రూ

మనల్ని గురించి మనం చక్కగా తెలుసుకోడానికి, చూడడానికి ఘోరవిపత్తు చక్కని అద్దంలా పనిచేస్తుంది. -దవెనంట్

కష్టాలను తప్పించుకునేవారు కాక, వాటిని అధిగమించేవాళ్ళే ఉన్నతులు. -రూజ్వెల్ట్

మునిగిపోయే వ్యక్తి రక్షించడానికి ప్రయత్నించే వాణ్ణి బలవంతాన అట్టడుగుకు తీసుకుపోయినట్లే, మంచికై పాటుబడే వారికి విధిగా కష్టాలు ఎదురౌతాయి. -గురూజీ గోల్వాల్కర్

మెరుగు పెట్టని రత్నము, కష్టాలు ఎదుర్కోని మనిషి రాణించరు. -కాటో

మనకు కష్టాలు వచ్చినప్పుడు హిమాలయంలా స్థిరంగా నిలబడాలి, ఇతరుల కష్టాలకు గంగలా కరిగి ప్రవహించాలి. -నెహ్రూ

నీవు కష్టాల్లో వుంటే, ప్రమాదంలో చిక్కుకుంటే, అవసరంలో వుంటే - వెంటనే పేదవారి వద్దకు వెళ్ళు. వాళ్ళు మాత్రమే నీకు సహాయపడతారు.-జాన్ స్టెయిన్ బెక్

కష్టాలను కూడా గుర్తుకు తెచ్చుకొని ఆనందించే రోజు రావచ్చు. -వర్జిల్

అభిమానంగల మనిషి ఎన్ని కష్టాలు వచ్చినా చెడ్డపనులు చేయడు. - భర్తృహరి

కష్టాలు మనిషిని అణగదొక్కవు. అతనిని తయారుచేస్తాయి.-జెరోమ్

కష్టాలకోర్చుకుంటేనే సుఖాలు దక్కుతాయి. -కొసరాజు

ఇష్టం లేనిదే కష్టం. -అమ్మ

కష్టాలు బలహీనుణ్ణి పడగొడతాయి; బలవంతుణ్ణి అభివృద్ధి చేస్తాయి. -ఫోరేబ్స్

ఇతరుల బోధనద్వారాగాక, తన కష్టం ద్వారానే మనిషి ఎక్కువగా నేర్చుకుంటాడు. -రవీంద్రనాద్ టాగూర్

జీవిత ప్రారంభదశలో కొన్ని వైఫల్యాలు ఎదురవడం వల్ల కొంత ప్రత్యేక ప్రయోజనం ఉంటుంది. -టి.హెచ్.హక్స్ లీ

కష్టాలను తట్టుకునే అనంతమైన శక్తి కలవాడే మేధావి. -జేన్ హాఫ్ కిన్స్

కష్టాలు అనే పక్షులను మీ తల పై ఎగురకుండా ఆపలేరు కానీ, మీ తల వెంట్రుకలలో అవి గూడు కట్టుకోకుండా మాత్రం ఆపగలరు. -మదర్ థెరిస్సా

క్రొవ్వొత్తి రాత్రంతా రంగు రంగులతో కాలుతునే వుంటుంది. - గాలిబ్

అగ్నిని తలక్రిందులుగా పట్టుకున్నప్పటికీ మంట పైకే వస్తుంది. అలాగే కష్టాలు ఎదురైనా ధీరుని ధైర్యం సడలిపోదు. - భర్తృహరి

ఉక్కుమనిషి ఎవడో ఊకమూట ఎవడో కష్టకాల మందే స్పష్టపడును ఉత్త వేళలందు ఉత్తములందరు. -నార్ల

కష్టాలను పరిశీలించడం, దాని ఆధారంగా నడవడమే నా పద్ధతి. -కానన్ డాయల్

కష్టాలలో వున్నప్పుడు సుఖాల రోజులు గుర్తు తెచ్చుకోవడాన్ని మించిన విషాదం లేదు. -డాంటే
లోకంలో ప్రతిదీ తేలిక అనుకునేవాడు అనేక కష్టాలు ఎదుర్కొనవలసి వస్తుంది. -లావోట్సే
అనంత కాలచక్రంలో కష్ట సుఖాలు అనేవి పగలు, రాత్రి వంటివి. -భగవద్గీత
మానవుడు కష్టాల కొరకే జన్మిస్తాడు.-బైబిల్
కష్టానికి తగిన ఫలం లభించిన, కష్టం తెలియదు.-కాళిదాసు కష్టాలు ఒంటరిగా రావు, అవి అవకాశాలను వెంట తీసుకొస్తాయి. -దాదారావ్ పరమార్ధే
ప్రతి వ్యక్తికి ఎల్లప్పుడూ కొన్ని బాధలు, కష్టాలు అవసరం. ఓడలో అడుగున కొంత బరువు వెయ్యనిదే అది తిన్నగా, నిలకడగా ప్రయాణం చేయలేదు. -షోపెన్ హోవర్
కష్టతరమైన ప్రారంభం సుఖమైన ముగింపుకు దారి తీస్తుంది. - జాన్ హేవుడ్
కష్టం నుండి బయటపడే ఏకైక మార్గం కష్టమే. -ఆంగ్ల సామెత
కొంతకాలం కష్టాలు రావడం ఒకందుకు మంచిదే. మేలుకోరే వారెవరో, కీడు తల పెట్టే వారెవరో తెలుసుకోగల్గుతాం. -కవి రహీమ్ ఖాన్
తాలు ధాన్యమేదో, మేలు ధాన్యంబేదో పంట కల్లం యెరుకపరచు భంగి ఎవడు హితజనుండొ యిబ్బంది బోధించు. -బండ్లమూడి సత్యనారాయణ
మన కష్టాలు మనకు ఉన్నంత బాధగా అవతలి నుంచి చూసేవాళ్ళకి ఉండవు. -ఇచ్చాపురపు జగన్నాధరావు
కాలిన లోహం కలిసిపోయినట్లు కష్ట సమయంలో మనుషుల మనసులు ఒక్కటవుతాయి. -కార్టన్
కష్టాలను తప్పించుకొనే వారికంటే వాటిని అధిగమించే వాళ్ళే విజయం సాధించగలరు. -గాంధీజీ
కష్టాల కడలిని దాటనిదే కిరీట భోగాలు దక్కవు. -విలియం పెన్
తెలిసి చేసిన దుబారా, తెలియని కష్టాలను తెస్తుంది. -థామస్ ఫుల్లర్
విజయవేళకన్నా విపత్తులోనే మనిషి గొప్పతనం బయటపడుతుంది. -బార్బడోస్ అడ్వకేట్
కారుమబ్బు తెరలు కరిగినంత, కష్టమోర్చు పిదప కాంతి వర్షించురా! అటు -బండ్లమూడి సత్యనారాయణ
గడిచిపోయిన కష్టాలను స్మరించుకుంటే, అనుభవిస్తున్న సుఖాల తీయదనం పెరుగుతుంది. -కాల్టన్
కష్టాలను జయించడానికి నిస్పృహకంటే చిరునవ్వు చాలా బలమైనది. -మదర్ థెరిస్సా

కళలు

కళ అందరికీ అర్థమయిందంటే అది కళ కానే కాదు. అర్సెన్ హౌసాయ్

కళ ఒక విశ్వజనీనమైన భాష. -టాల్ స్టాయ్

కళలో ఆకస్మికాలు లేవు. అక్కడ నిర్విరామ కృషి యొక్క ఫలాలు మాత్రమే ఉన్నాయి. -స్టానిన విస్కీ

కిటికీలు ఉన్న గదికి, లేని గదికి ఎంత వ్యత్యాసం వుంటుందో, చిత్రాలు ఉన్న గదికి, లేని గదికి మధ్య అంతే వ్యత్యాసం ఉంటుంది. -జాన్ గిల్బర్ట్

నాట్యం అన్నింటికన్నా అందమైన కళ. అది జీవితాన్ని అనువదించదు; అనిర్ధిష్టం చేయదు. స్వయంగా అదే జీవితం. - హేవలాక్ ఎల్లిస్

పురాతన కాలంలో నాట్యం దేవుని ముందు చేసే మత సేవ. ఈ రోజుల్లో అది దయ్యాలకు వినోదం కలిగించే కాలక్షేపం. -బుల్వర్

నృత్యమంటే ఆవిష్కరణ, ఆవిష్కరణ, ఆవిష్కరణ. -ముర్థాగ్రాహాం

నాట్యం ఆత్మల యొక్క అంతర్గత భాష –మూర్థాగ్రాహాం

అనుభూతిని ఆలోచనలతో ఘనీభవింపజేసి ఒక రూపంలో పొదగడమే కళయొక్క లక్ష్యం. -డెల్ సార్తె

మహాసౌందర్యపు మహావ్యక్తీకరణ కళలోనే సాధ్యం. -అనామిక

అజ్ఞానం కళకు శత్రువు. -బెన్ జాన్సన్

అన్ని కళలూ ప్రకృతికి అనుకరణలే. - సెనెకా

కళలన్నీ నిరుపయోగమైనవి. -ఆస్కార్ వైల్డ్

అన్ని కళలను చప్పరించేవాడు దేనినీ ఆస్వాదించలేడు. -ఫుల్లర్

కళలను వికసింపచేయడమే చట్టం యొక్క ఉద్దేశ్యం కాని, వాటిని క్షీణింపచేయడం కాదు. -పెరిక్లీన్

నాట్యం చేయగలవారు ఎంతో సులువుగా కదులుతారు. రచనా వ్యాసంగం కూడా అలాంటి కళయే. అది యాదృచ్ఛికంగా రాదు. -పోప్

అంతా గతిస్తుంది. కళ ఒక్కటే అజరామరంగా మనతో నిలుస్తుంది. ఆస్టన్ డాబ్సన్

కళ కలకాలం జీవిస్తుంది కాని, కాలం అనిత్యమైంది. -లాంగ్ ఫెలో

కళను గుప్తపరచడంలోనే కళ వుంది. -ఓవిడ్

కళ అంటే వ్యక్తంలో నుంచి అవ్యక్తంలోకి వేసే ఒక అడుగు. - ఖలీల్ జిబ్రాన్

కళ పరమావధి జీవితానికి ఒక రూపం కల్పించడం. -జీన్ అనౌల్

నా పద్నాలుగో ఏట చిత్రకళా కోవిదులు చిత్రించినంత పరిపూర్ణంగా చిత్రించాను. కాని, పిల్లలవలె చిత్రించడానికి ము ప్పై ఏళ్ళు పట్టింది. -పాబ్లో పికాసో

ఒకవ్యక్తి తాను అనుభవించిన ఆనందాన్ని ఇంకొకరిలో కలిగించడానికి చేసే ప్రయత్నమే కళ. -టాల్ స్టాయ్

కళ మొదట ప్రాంతీయతత్వంతో ప్రారంభించబడి, చివరకు విశ్వజనీనతను పొందుతుంది. -జార్జ్ మూర్

ఎలా బ్రతకాలో నేర్చుకోవడమే ఒక కళ. -మాంటేగ్

మామూలు కంటికి కనబడని వస్తువులను చూడడమే కళాత్మక దృష్టి -జొనథాన్ స్విఫ్ట్

కళలవల్ల సమాజంలో కలిగే చైతన్యం ఎంత ముఖ్యమైనదో, జీవితగతి ప్రభావంచేత కళల్లో కలగవలసిన చైతన్యం కూడా అంతే ముఖ్యమైనది. - కొడవటిగంటి

కళ అసూయతో నిండిన భార్యవంటిది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

చెప్పుకోదగిన ఏ కళాఖండమైనా కళాకారునికి, ప్రేక్షకులకు మధ్య చర్చకు నాంది కావాలి. -డి.ఆర్.వెస్ట్

కళ ప్రజలకు సంబంధించింది. ప్రజల జీవితపు లోతుల్లోకి దానివేళ్లు విస్తరింప చేయాలి. ప్రజల మనోభావాలకు, ఆవేశాలకు, ఆవేదనలకు, కాంక్షలకు సమన్వయాన్ని సాధించి, సమైక్యపరచి వారిని సముద్ధరించాలి, చైతన్యవంతులను చేయాలి. అదే కళ యొక్క ప్రయోజనం, పరమార్థం. -లెనిన్

కళారంగంలో మితమే సౌందర్యం. - హెన్రీ జేమ్స్

కళాసృష్టి హృదయం నుంచి జనిస్తుంది. అది మేధోజనితమైన హేతువాదానికి అతీతం. -ఆలో రాంక్

కళ ప్రపంచాన్ని ప్రతిబింబించే అద్దం కాదు, ప్రపంచ రూపం మార్చగలిగే పెద్ద సుత్తి. -మాయా కోవ్ స్కై

కళలమీద ఆధారపడి జీవిస్తున్న వారి వద్దనుంచే కళను నేర్చుకోగలం. - శామ్యూల్ బట్లర్

కనిపించే దానికి, కనిపించని దానికి నడుమగల వంతెనే కళ. -బందా కనకలింగేశ్వరరావు

లలిత కళలలో ఏవిధమైన ప్రవేశంగాని, కనీసం ఆసక్తిగాని లేని వాళ్ళు మనుషులైనా, తోకలు, కొమ్ములులేని జంతువులే. -అరవిందఘోష్

కళయొక్క చరిత్ర పునరుజ్జీవన చరిత్రయే. -శామ్యూల్ బట్లర్

కళ సుదీర్ఘం, కాలం వేగవంతం. -లాంగ్ ఫెలో

సూత్రాలు, పద్ధతులు-మేధస్సును, కళను నాశనం చేస్తాయి. -విలియం బాజ్లిట్

కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, ఉపన్యాసాలలో ఒక మాదిరి వాటిని సమర్థించలేము. -లా బ్రూయెరీ

పరుగెత్తే జీవితాన్ని అద్దంలో చూపించేది కళ. -మాలతీ చందూర్

నా కళ్ళు చిత్రాలను తయారుచేస్తాయి వాటిని మూసుకున్నప్పుడు. - శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్

గొప్ప చిత్రకారుడు చిన్న కాగితంమీద గొప్ప చిత్రాన్ని వేయగల్గుతాడు.-సి.డి.వార్నర్

వెయ్యి పదాలకంటే ఒక చిత్రం మేలు. వెయ్యి మాటలకంటే ఒక బొమ్మ మేలు.-చైనా సామెత

ఒక కళాఖండం పూర్తయిన తర్వాత కలిగిన స్వల్ప అసంతృప్తి కారణంగానే మరో మహా కళాఖండానికి బీజం పడుతుంది. -బెర్ట్ హోల్డ్ ఆర్బచ్

చిత్రాలతో అలంకరించిన గది, భావాలతో నిండిన మదిలాంటిది. -జాషువా రేనాల్డ్

రాక్షసికి ఎల్లప్పుడూ మంచి శ్రుతులు ఎలా వస్తాయో అతనికి తెలియదు. - రౌలాండ్ హిల్

నటన కళైతే, కళలన్నింటిలో అది అధమమైనది. -జార్జ్ మూర్

ఎరుకను కలుగజేసేది విద్య. అందంగా ఉండేది కళ. అర్థంలో విద్యలు మానవుడికి జ్ఞాన ప్రదాలు కాగా, కళలు అతని జీవితాన్ని సుందరవంతం చేస్తాయి. -పింగళి లక్ష్మీకాంతం.

విద్య, స్వాతంత్ర్యం ఏ కొందరికో లభిస్తే చాలదు. అలాగే కళలు కూడా అందరికీ చేరాలి. - విలియం మారిస్

అమాయకులు నా ఇతివృత్తం, వ్యంగ్యం నా పాట కావాలి. -లార్డ్ బైరన్

ఊహలేని నైపుణ్యం హస్తకళ. దీనివల్ల అందరకూ పనికివచ్చే వస్తువులు తయారవుతాయి. నైపుణ్యం లేని ఊహవల్ల ఆధునిక కళాఖండాలు లభిస్తాయి. -టాయ్ స్టాపర్డ్

నృత్యం అంటే గమనాన్ని కొలవడం. గేయం అంటే ఉపన్యాసాన్ని కొలవడం. -ఫ్రాన్సిస్ బేకన్

భావన రూపం దాలిస్తే కళ అవుతుంది. -ఎస్.సంజీవదేవ్

కళ తననుగాక దేనినీ వ్యక్తపరచలేదు. -ఆస్కార్ వైల్డ్

సహజత్వానికి అతి దగ్గరగానూ, అసహజత్వానికి అతి దూరంగానూ ఉండేదే నిజమైన కళ. - అక్కినేని నాగేశ్వరరావు

భగవంతుడు ప్రకృతిలో భాసిస్తే, మనిషి కళలో భాసిస్తాడు. -లాంగ్ ఫెలో

ప్రతి కళయును కొన్ని భావములను జూపి మరి కొన్నింటిని మీరే ఊహించు కొనుడని తనకు చేతకాక మనకు వదిలి పెట్టును. - -రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

భయంకర యుద్ధాలు విశ్వసనీయమైన ప్రేమ పాటలకు నైతికతను అందిస్తాయి. -ఎడ్మండ్ స్పెన్సర్

కవిత్వం లాగానే చేపలు పట్టడం అనేది ఒక కళ. దాని కొరకే కొందరు సృష్టించబడతారు. – వాల్టన్

ఏ ఒక్కరూ కళాకారులుగా జన్మించనట్లుగానే, ఏ ఒక్కరూ కూడా చేపలు పట్టే వారుగా జన్మించరు. -వాల్టన్

కళలో విజయం సాధించాలంటే మార్గం ఒక్కటే- కోటు తీసి పెయింట్ డబ్బాలు మోసి, గుంటలు త్రవ్వేవాడిలాగా రైలు రోడ్డు ప్రక్కన రాత్రింబవళ్ళు శ్రమించు. - రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

కళకు అనుకరణ, సాధనం, సాధ్యము, ఏకాగ్రత కావాలి. -రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

ప్రతి వస్తువు యొక్క బాహ్య రూపాన్నికాక, దానిలో అణిగివుండే సూక్ష్మ రూపాన్ని చూపడం నైరూప్య చిత్రణ యొక్క కార్యం. అతి రసవంతమైన కవి హృదయం లేనిదే ఈ చిత్రణ సులభం కాదు. -అసిత్ కుమార్ హాల్దార్

తక్కువ కళతో ఎక్కువ విషయాన్ని చెప్పాలి. - షేక్ స్పియర్

కళ్ళలో కళ, వ్యక్తీకరణలో అందం, అక్షరాల్లో కాంతి, జీవితంలో ఔన్నత్యం నిరాడంబరత నుంచే వస్తాయి. -వాల్ట్ విట్మన్

ఉత్తమ కళాఖండంలో మానవుని యొక్క చెయ్యి, తల, హృదయం కలసి పనిచేస్తాయి. -జాన్ రస్కిన్

పాట అనేది క్షణికమైన భవంతి వంటిది; నిత్య సత్యమైన ఆత్మకు స్మారక చిహ్నం వంటిది. -డాంటే గాబ్రియల్ రోసెట్టి

నీకు తెలియని కళ వంటిదే ఈ ప్రకృతి అంతా. ఒక్కటి మాత్రం స్పష్టం. ఏదైతే ఉన్నదో అదే నిజం. -పోప్

నాకు తెలిసిన కళ అంతా ఒక్కటే. ఇతరులను పొగడకుండటం, అందరినీ ఆనందంగా ఉంచడం.- పోప్

కళయొక్క పని, ప్రకృతికి అద్దం పట్టడం కాదు ప్రకృతి పునాదిపై నిర్మితమైన సౌందర్య భావసౌధంలో వున్నది కళ యొక్క వైభవం. - డా|| యస్వీ జోగారావు

కళాకారుడు

తన జీవితంలో కళను సృజించేవాడే నిజమైన కళాకారుడు. - స్వామి సుందర చైతన్యానంద

కళాకారులకు ఖండాంతర భేదాలుండవు. -ఆల్ ఫ్రెడ్ డిమసెట్

తన మనస్సుకు స్వేచ్ఛనివ్వడం కోసమే కళాకారుడు సృష్టికర్త అవుతున్నాడు. కళాకారుడు ఒక్కడే ప్రపంచంలో స్వేచ్ఛాజీవి. -సోమర్ సెట్ మామ్

కళాకారుడు ఎక్కువ భాగం తన ఆనందం కొరకే మాట్లాడుతుంటాడు.-జోస్క్‌కారీ

భగవంతుడు ఒక గొప్ప కళాకారుడుగా ఈ ప్రపంచాన్ని నిర్మించాడు. అందుచేత కళాకారుల నుంచి ప్రపంచం ఎంతైనా నేర్చుకోవలసి వుంది. - జార్జి బెర్నార్డ్ షా

నిజమైన కళాకారుడు భార్యను ఆకలితో అల్లాడిస్తూ, కన్న బిడ్డల్ని గాలికి వదిలేసి తాను మాత్రం ఎల్లప్పుడూ కళారాధనలో వుంటాడు. -జార్జి బెర్నార్డ్ షా

క్లుప్తీకరించగలిగినవాడే గొప్ప కళాకారుడు. -హెన్రీ ఫ్రెడరిక్

నిజాయితీ పేరుతో కళాకారుడు తనను తాను మోసం చేసుకుంటాడు. - చెస్టటన్

ప్రతి కళాకారుడు తన స్వీయచరిత్రను వ్రాసుకుంటాడు. - హెన్రీ హేవలాక్ ఎల్లిస్

ప్రతి గొప్ప కళాకారుడు మొదట ప్రారంభకుడే. వెయ్యిమందిలో తొమ్మిది వందలమంది పనిచేసేవాళ్ళు. తొంభై మంది బాగా చేసే వాళ్ళు. తొమ్మిది మంది ఇంకాస్త మెరుగ్గా చేసేవాళ్ళు. మిగిలినవాడే అదృష్టవంతుడైన కళాకారుడు. -టాయ్ స్టాపర్డ్

కారాగారం

మనకు జైళ్ళంటూవున్న తర్వాత దాంట్లో ఎవరుంటారన్నది అంత ముఖ్యం కాదు. - జార్జి బెర్నార్డ్ షా

జీవితం ఒక్కటే; జైళ్ళు అనేకం. -శివసాగర్

కారాగారాలు చట్టాలనే శిలలతోను, వేశ్యాగృహాలు మతం అనే ఇటుకలతోను నిర్మింపబడ్డాయి.- బ్లేక్

రాతి గోడలు కారాగారాన్ని ఎలా తయారు చేయలేవో, అలానే ఇనుప ఊచలు పంజరాన్ని చేయలేవు. -లౌవెలాస్ రిచర్డ్

విషపు మొక్కల్లా క్షుద్రకార్యాలన్నీ చెరసాల వాతావరణంలో వికసిస్తాయి. మనిషిలోని మంచి మాత్రమే అక్కడ వృధాఅయి, వడిలిపోతుంది. -ఆస్కార్ వైల్డ్

మనిషి అత్యంత భద్రంగా ఉండగలిగింది సెంట్రల్ జైలులోనే. అక్కడ ఒక్కటే - భయం - ఎప్పుడు బయటకు వదులుతారోనని. - జర్మైన్ గ్రీన్

కార్యసాధకుడు

కార్యసాధకులు తెలిసో తెలియకో మేధావుల పనిముట్లు అవుతారు. –హీన్

ఈ గది చీకటిగా ఉంది. ఒక కిటికీ తెరుద్దామని మామూలుగా చెబితే మనుషులు ఒప్పుకోక ప్రతిఘటిస్తారు. గదిమీద కప్పు ఊడపీకేస్తామని హెచ్చరిస్తే రాజీ బేరానికి వచ్చి కిటికీ తెరవడానికి అంగీకరిస్తారు. -రూసిన్

అనాసక్తుడు, గర్వోక్తిరహితుడు, ధైర్యోత్సాహ సమన్వితుడు, లాభనష్టాలచే హర్షవిషాదాలకు చెందనివాడు అగు కర్త సాత్వికుడు. -భగవద్గీత

కార్యసాధకుడు తన పనిని సాధించుకోవడంలో అల్పుల సహకారం పొందడం తప్పుకాదు. కృష్ణుడు జన్మించినప్పుడు వసుదేవుడు ఓండ్ర పెట్టవద్దని గాడిద కాళ్ళు పట్టుకోలేదా? -భాస్కరశతకం

కార్యసాధకుడైనవాడు శరీర సుఖముల కొరకు ప్రాకులాడడు, కష్ట సుఖాలను లక్ష్య పెట్టడు. -భర్తృహరి

చేతనగువాడు కార్యము

కై తగ్గును వంగుగాక యల్పుండగునా? -పూర్వకవి

పుష్పమాలలు కట్టేవాడు పువ్వుల్ని కోసే విధంగా, తుమ్మెదలు పువ్వులలోని మకరందాన్ని గ్రహించునట్లుగా ఎదుటివానికి బాధలేకుండా పనులు సాధించాలి. బొగ్గుల కొరకు చెట్టును నరికినట్లు మొదలంట నరకడం మంచిది కాదు. -మహా భారతం

మనిషి తనను తాను ఎంతగా మరచిపోతే, అతనిలోని శక్తులు అంతగా వెలువడతాయి. -ఏకనాథరనడే

నిజంగా విలువైన పని ఏది చేయాలన్నా మనం హేతువును మాత్రమే సంతృప్తిపరిస్తే చాలదు. హృదయాన్ని కూడా కదిలించాలి. - గాంధీజీ

కాలం

కాలం మండే కొవ్వొత్తిలా కరిగిపోతుంది. మండిన కొవ్వొత్తి మనది కానట్లే గతించిన కాలం కూడా తిరిగిరాదు. -అంబేద్కర్

ఏ పని చేయడానికి మనవద్ద ఎప్పుడూ సమయం ఉండదు. మనకు సమయం కావాలంటే దాన్ని మనం సమకూర్చుకోవాలి. -చార్లెస్ బక్సటన్

కాలం అనేది న్యాయనిర్ణేత వంటిది. కొన్ని సమస్యలను కాలమే పరిష్కరిస్తుంది. - హెన్రీ ఎల్.మెన్ కెన్

సకాలంలో సరైన చర్య తీసుకుంటే దాని ఫలితం పదికాలాలపాటు కన్పిస్తుంది. –వాల్తేర్

తాను చెప్పిన కాలానికి అలవాటు ప్రకారం ఆలస్యంగా వచ్చే వ్యక్తి యొక్క విజ్ఞత, నైతిక ప్రవర్తనను గురించి మంచిగా యోచించను. -ఎమ్మాన్స్

మరణం, జననం, పన్నులు - వీటికి ఒక అనుకూలమైన సమయం అంటూ లేదు. -మార్గరేట్ మిచెల్

మాట్లాడటానికి సమయం, మౌనంగా వుండటానికి సమయం వేరుగా ఉంటాయి. -విలియమ్ కాక్స్టన్

ఒక రోజును వృథా చేసేవాడు భయంకరమైన వ్యర్థ జీవి అయితే, దానిని దుర్వినియోగం చేసేవాడు అతి సాహసి. -జోసఫ్ హాల్

దుర్వ్యయం చేసిన రోజు పోగొట్టుకున్న రోజు అవుతుందే కాని, జీవించిన రోజు కాబోదు. -థామస్ ఫుల్లర్

చక్కగా సర్దుబాటు చేసిన కాలం, చక్కగా సిద్ధం చేయబడిన మనస్సుకు సరియైన సంకేతం. -ఫిట్మన్

ప్రతిరోజు ఆ క్రితం రోజుకు శిష్యుని వంటిది. -పబ్లియస్ సైరస్

దుర్వినియోగం చేసిన కాలాన్ని గతంగా మార్చుకో. ఈ రోజే ఆఖరు రోజు అన్నట్లుగా జీవించడం నేర్చుకో. -బిషప్ థామస్ కెన్

రేపు అతి దూరం గనుక ఈ రోజే జీవించు. -మార్షల్

టక్కుటమార విద్యలు నేర్చిన పెద్ద మోసకారి కాలం. దాని నుండి మనం హాస్యం, మాయ నేర్చుకోకూడదు. -బెన్ జాన్సన్

కాలం నడుస్తుందని చెప్తారు కదా. నిజానికి కాలం కదలదు. మనమే కదుల్తాము. - హెన్రీ ఆస్టిన్ డాబ్సన్

మనకు అందుబాటులో ఉన్న సమయం సంకోచ వ్యాకోచ స్వభావం కలది. మన ఆశలు, కోర్కెలు దాన్ని సాగదీస్తాయి. మన అభిమానులు అందించే ప్రశ్నలు కుంచింపజేస్తాయి. మిగిలిన దానిని అలవాట్లు నింపేస్తాయి. -మార్సెల్ ప్రౌస్ట్

మనిషి మంచిపని చేయడానికి ఏ సమయమైనా మంచి సమయమే. -మార్టిన్ లూథర్ కింగ్

పరిపూర్ణత కాలం యొక్క శిశువు. -వి.జె.హాల్

మన పూర్వీకుల కాలంకన్నా మనకాలం చెడ్డది. వారి సంతతికన్నా మన సంతతి పనికిమాలింది. అదేవిధంగా వారి సంతతి భవిష్యత్తులో మరింత పనికిమాలింది అవుతుంది. -హొరేస్

కాలము, అంతరిక్షము నన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేసినంతగా మరేమీ చేయలేదు. వాటిని గురించి నేను ఆలోచించకపోవటం నాకు మరింత బాధ కల్గిస్తుంది. - చార్లెస్ లాంబ్

కాలం ప్రవహించే నది. అదే మన సున్నితపు పడవలన్నిటినీ పగులగొట్టేది. -సర్ నోయల్ కొవర్డ్

జరిగిపోయిన నిన్న, జరుగవలసిన రేపుకన్నా, ఈ రోజు ఎంతో విలువైనదని గ్రహించు. -గాంధీజీ

కాలం ప్రవాహం వంటిది. వినియోగించని నీరు సముద్రంలో కలసిపోయినట్లుగా, వినియోగించని కాలం కాలగర్భంలో కలసిపోతుంది. స్వామి చిన్మయానంద
ప్రతిదీ ప్రవహిస్తుంది. ఏదీ స్థిరంగా నిలచివుండదు. అందుకే ఒకే నదిలో . రెండుసార్లు దిగలేవు. - హెరాక్లిటస్
సమయపాలన సామ్రాట్టుల వినయానికి ప్రతీక. -18వ లూయిస్
కాలం గొప్ప గురువే కానీ, దురదృష్టం కొద్దీ అది తన శిష్యులందరినీ తానే కాటేస్తుంది. - హెక్టర్ బెర్లియోజ్
అలలను, కాలాన్ని ఎవరూ ఆపలేరు. -రాబర్ట్ బరన్స్
కాలం విలువ తెలుసుకో. ప్రతి క్షణాన్నీ లాగేసుకో, పట్టుకో, అనుభవించు. బద్ధకం, తాత్సారం, సోమరితనం వద్దు. -పి.డి.స్టార్ హోప్
కాలం ప్రతికూలించినపుడు కూడా ఆశను విడనాడకూడదు. ఎందుకంటే స్వచ్ఛమైన వర్షపు చినుకులు నల్లని మేఘాలనుంచే కురుస్తాయి. -నిజామి
కాలానికి ఒక రూపం లేదు. దానికి పాపం లేదు. కాలం అద్దం లాంటిది. అంధ యుగమైనా, స్వర్ణయుగమైనా అది మన ప్రతిబింబం. -దేవరకొండ బాలగంగాధర్ తిలక్
విషాదంతో కాలాన్ని కలిపితే సుఖాంతమవుతుంది. - కరోల్ బర్నెట్
మనిషి జీవితంలో ప్రతి పదేళ్ళకు కొత్త ఆశలు, కోరికలు, కలలు, అదృష్టాలు వస్తాయి.-గోథె
ఆయన కాలంతో కరచాలనం చేశాడు. -జాన్ ఫోర్డ్
గడియారాన్ని నేను నియంత్రించాలి. నన్ను అది శాసించగూడదు. - గోల్డ్ మీర్
గంటలను నింపు అదే ఆనందం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నేనెప్పుడూ చెప్పిన సమయం కంటే ఒక పావుగంట ముందుగానే నడుస్తాను. అదే నన్ను మనిషిగా తీర్చిదిద్దింది. -లార్డ్ నెల్సన్
కాలం గొప్ప వైద్యుడి వంటిది. -బెంజమిన్ డిజ్రాయలీ
కాలం చెఱసాలలో ప్రతివాడూ బందీ అయిన అస్వతంత్రుడు. - పేర్వారం జగన్నాధం
రోజులకు ఏమీ తెలియని విషయాలను సంవత్సరాలు చక్కగా బోధిస్తాయి. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ ఎంతవారైనా, ఏ హోదాలో ఉన్నవారైనా భవిష్యత్తును గంటకు అరవై నిమిషాల చొప్పున చేరుకోవాల్సిందే. -సి.యస్.లూయిస్
నిమిషాలను నీవు జాగ్రత్తచేస్తే, గంటలు వాటంతటవే జాగ్రత్త పడతాయి. - ఫిలిప్ డార్మెర్
పోయిన క్షణం ఎన్ని రత్నాలు ఇచ్చినా తిరిగిరాదు. - గాంధీజీ
ఆకాశం క్రింద ప్రతి పనికీ ఒక సీజను ఉన్నది జన్మించడానికి మరణించడానికీ కాలం ఉన్నది. -బైబిల్

సమయాన్ని బట్టి వస్తువుల విలువలలో మార్పులు వస్తుంటాయి.- భర్తృహరి
ప్రతి నిమిషాన్ని వ్యర్థం చేయకుండా చూడాలి. లేకుంటే నీవు వృధా చేసిన కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేస్తుంది. -నెపోలియన్
పాతకాలాన్ని గురించి ప్రశంసించే వాళ్ళను పట్టించుకోను. నేను మాత్రం ఈ కాలంలో పుట్టినందుకు సంతోషిస్తున్నాను. -వోవిడ్
గంట గంటకూ మనం మరింత పరిణితి చెందుతుంటాం. గంట గంటకూ మరింత శిధిలం అవుతుంటాం. - షేక్ స్పియర్
రాత్రి మూడు గంటల సమయం-ఏ పని చేయడానికైనా చాలా ఆలస్యమైనది, చాలా ముందైనది. -జీన్ పాల్ సార్త్రే
బంగారంలో ప్రతి సన్నని తీగకు విలువ వున్నట్లే జీవితంలో ప్రతిక్షణానికి విలువ ఉంది. -కౌటిల్య
పనిని వాయిదా వేసేవాడే కాలాన్ని దోచుకునే దొంగ. -ఎడ్వర్డ్ యంగ్
నీవు కాలాన్ని హరించడం లేదు. కాలమే నిన్ను హరిస్తుంది. భర్తృహరి
నేను కాలాన్ని వృధా చేశాను. ఇప్పుడది నన్ను వృధా చేస్తుంది. - షేక్ స్పియర్
ఆకు చివర మంచు బిందువులా కాలం అంచుల్లో మీ జీవితాన్ని నృత్యం చేయించండి. -రవీంద్రనాథ్ టాగూర్
మనిషిలో ఒక సర్పం ఉంది-కాలం. బయటవాడు జీవితంతో పోట్లాడుతూ ఉంటే, ఇది లోపల మృదువుగా కాటువేస్తూ ఉంటుంది. -గుంటూరు శేషేంద్రశర్మ
కాలం అత్యద్భుత ఉపాధ్యాయుడు. -ఎడ్మండ్ బర్క్
మానవుడు ఉదయంకాగానే ద్రవ్య సంపాదనకై, తిండి సౌఖ్యానికై ఆతురతపడతాడు. రాత్రికాగానే పడక సౌఖ్యానికి సంతోషిస్తాడు కాని, తన ఆయువులో ఒక పగలు, ఒకరాత్రి తగ్గుతున్నదని విచారించటంలేదు. --కబీరు
ఆరిన దీపం తిరిగి వెలగదు. గడచిన జీవితం మరలారాదు. -గాంధీజీ
'నిన్న'ను మూసివేయి, 'రేపు'ను మూసివేయి. ఎప్పుడూ 'నేడు'ను మాత్రం మూసివేయకు. ఇదే గొప్ప సూత్రం. -లెవిస్ కారల్
కాలాన్ని మనం ఎంతగానో కోరుకుంటాం. దురదృష్టం ఏమంటే దానిని అతి దారుణంగా వ్యక్తం చేస్తాం. -విలియం పెన్
మనం ఒక్కక్షణంలో కోల్పోయినదాన్ని తిరిగి ఒక దశాబ్దంలో కూడా పొందలేకపోవచ్చు. -దేవులపల్లి
మనం స్థిరమని భావించే ప్రతి వస్తువునూ కాలం హరిస్తుంది. -శంకరాచార్య

కాలానికి మంచి, చెడూ అని రెండు రకాలు లేవు. - షేక్ స్పియర్
సీతాకోకచిలుక నెలలు కాదు, క్షణాలు లెక్కిస్తుంది. అయినా దానికి చాలినంత సమయం వుంటుంది. -రవీంద్రనాద్ టాగూర్
కాలాన్ని అర్థం చేసుకున్న మనిషి జీవితాన్ని అపార్థం చేసుకోలేడు. -జాన్సన్
కాలం ఎంతవేగంగా దొర్లిపోతుంటే మనకు అంత ఆనందంగా ఉన్నట్లు. -ప్లినీ యంగర్
సూర్యోదయం, సూర్యాస్తమయాల మధ్య ఎప్పుడో-రెండు బంగారు గంటలను నిన్న పోగొట్టుకొన్నాను. ఒక్కొక్క దానికి 60 వజ్రాల నిమిషాలున్నాయి. అవి ఎలాగూ పోయాయి గనుక, ఆచూకీ తెలిపినా బహుమతిలేదు. -హొర్మే న్
కాలం రచయితలకు రచయిత వంటిది. -ఫ్రాన్సిస్ బేకన్
చిన్ననీటి బిందువులు, అతిచిన్న ఇసుక రేణువులు సముద్రాన్ని తయారుచేస్తాయి, అందమైన భూమిని రూపొందిస్తాయి. అలానే చిన్ని చిన్ని నిమిషాలు శక్తివంతమైన, శాశ్వతత్వంగల యుగాలను నిర్మిస్తాయి. -జూలియా కార్నిగే
కాలం నిరంతరం మారుతుంది. దానితో మనంకూడా మారుతుంటాము. -హారిసన్
కాలాన్ని చంపుతున్నామనుకుంటారు కాని, కాలమే ఆయుషును క్రమంగా హరిస్తుందని గ్రహించలేరు. -బౌసికాల్ట్ డయాన్
కాలం ఎగిరిపోతుంది కాని, దాని నీడను వెనుక వదలిపోతుంది. -నథానియేల్ హాతోర్న్
అన్నింటినీ హరించేది కాలం. -వోవిడ్
కాలమా! నీ పరుగు ప్రయాణంలో ఒక్కమారు వెనుదిరుగు, ఒక్కమారు నన్ను పసి బాలునిగా మార్చు. కనీసం ఈ ఒక్క రాత్రికి. -ఎ.ఎ.ఎలిజబెత్
కాలాన్ని ఎంపిక చేసుకోవడమంటే కాలాన్ని ఆదా చేయడమే. -ఫ్రాన్సిస్ బేకన్
తాను మరణించినా, సువాసనలు వెదజల్లేది గతించిన కాలం ఒక్కటే.. -థామస్ ఎడ్వర్డ్
నేను రాజ్యాలను కోల్పోవచ్చు కానీ, కాలాన్ని మాత్రం కోల్పోలేను. -నెపోలియన్
కాలం మన పాదాల క్రిందనుంచి జారిపోతుంది. పుట్టని రేపు, మరణించిన నిన్న గురించి విచారించకు. నేడు నీ ఎదురుగా మధురంగా వుంది. -ఉమర్ ఖయ్యాం
వర్తమాన, భూత కాలాలు రెండూ భవిష్యత్ కాలంలో కలసి ఉంటాయి. భవిష్యత్ కాలంలో భూతకాలం కలిసి ఉంటుంది. -టి.ఎస్.ఇలియట్
కాలాన్ని మించిన నియంత లేడు.- గోల్డ్ స్మిత్
కాలం లేకుండా మార్పుకు విలువలేదు. మార్పు లేనప్పుడు కాలం ఆగిపోతుంది. -ఆల్విన్ టోఫ్లర్
కాలానికి ఊహించనలవికాని స్పర్శ ఉన్నది. -విలియం వర్డ్స్ వర్త్

పసిడిరెక్కలు విసిరి కాలం పారిపోయిన జాడలేవి? ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములేవి తల్లీ. -శ్రీశ్రీ

కాలాన్ని మానవుడు నిరంతరం చంపటానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు కాని, చివరకు కాలమే అతనిని వధిస్తుంది. - హెర్బర్ట్ స్పెన్సర్

కాలమెప్పుడూ సత్య నిరూపణకు మారు పేరు. -మాలతీ చందూర్

నీకోసం కాలం ఆగదు అని తెలియజేసే సాధనం గడియారం.- గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

కాలం అనే చిత్రకారుడు ఋతుచిత్రాలు గీయడానికి అడవి ఒక కాన్వాసు. -గుంటూరు శేషేంద్రశర్మ

ఒక క్షణాన్ని సంతోషవంతం చేసుకుంటే ఆ తర్వాత క్షణం కూడా ఆనందప్రదం అయ్యే అవకాశాలే ఎక్కువ. -బార్బడోస్ అడ్వకేట్

కాలం గడిచేకొద్దీ భయపడే దానిని చూచి అసహ్యించుకోవడం ప్రారంభిస్తాం. - షేక్ స్పియర్

కాలాన్ని గురించి ఏనాడూ మనం ఆలోచించం - దానిని బాగా కోల్పోయినప్పుడు తప్ప.- ఎడ్వర్డ్ యంగ్

ఈ కాలం యొక్క అద్భుత అదృష్టం ఏమంటే, ప్రతి వ్యక్తి తనకు నచ్చిన రీతిలో ఆలోచించవచ్చు, తాను ఆలోచించింది అందరకూ స్వేచ్ఛగా చెప్పవచ్చు.-టాసిటస్

కాలం అనేది మట్టిని ప్రోగుచేసే పిచ్చివాని వంటిది కాగా, జీవితం మంటను విసిరే ఆగ్రహం వంటిది. -టెనిసన్

కాలానికి గొప్ప కేంద్రీకరణ శక్తిగా నీవు జీవించు. - షేక్ స్పియర్

కాలం యొక్క ఆత్మ నాకు వేగాన్ని నేర్పుతుంది.- షేక్ స్పియర్

ఈ శతాబ్దం (20వ శతాబ్దం) సామాన్య మానవుని శతాబ్దం. - హెన్రీ వాలెస్

కాలాన్ని బోలిన ఘనబోధకుడుండబోడు. -పర్షియన్ సామెత

ప్రతి యుగం అంతమయ్యే కల లాంటిది లేదా జన్మించబోయే జీవిలాంటిది. -ఆర్థర్ విలియం ఎడ్గార్

గంగానది మొదట ఒక దేవత, తర్వాత పడవల రాస్తా, పిదప మన పొలాల్లోకి పారే పంటకాలువ. కాలం చేతుల్లో దేవతల రూపాలు కూడా ఇలా మారుతాయి. -గుంటూరు శేషేంద్రశర్మ

ఒక గంట ప్రయోజనకరమైన పనిచేస్తే అది వేయిరెట్లు ఫలితాన్ని ఇస్తుంది. అలాకాక ఓ గంట వృధా చేస్తే వేయిరెట్ల నష్టం కలుగుతుంది. -బార్బడోస్ అడ్వకేట్

కీర్తి

ఈ జీవితంలోని అన్ని ఆస్తుల కంటే ఖ్యాతి గొప్పది. ఈ శరీరం నశించినా నిలిచేది అదే. -షిల్లర్

జనప్రియం కొరకు తాపత్రయపడకు. దానిలో ఎన్నో వలలు, ఉచ్చులు ఉంటాయే కాని ప్రయోజనం మాత్రం శూన్యం. - పెన్

సమాధి పై వ్రాసే నాలుగు మాటలు ఎంతవరకు సత్యాలు అని మాత్రం యోచించకు.- బొనీ

కీర్తి యోగ్యతకు నిజమైన పరీక్ష కాదు. అది యాదృచ్ఛికమే కాని, సంపద కాదు. -థామస్ కార్లైల్

కీర్తి గడించిన వారు అభిశంసన గురించి భయపడకూడదు. అభిశంసనకు బెంబేలెత్తడమంటే విజ్ఞానాన్ని వధించడమే అవుతుంది.-సిమ్స్

సంపన్నులైన మందబుద్ధులకు, విసిగించే వెధవలకు, మానవజాతిని విజయవంతంగా వధించిన హంతకులకు కీర్తి ఆలయంలో విధిగా ఒక గూడు వుంటుంది. -జిమ్మర్ మన్

అంటే నీకేమీ తెలియని, నువ్వేమీ లెక్కచేయని వ్యక్తులకు తెలిసివచ్చే అవకాశమే కీర్తి. -స్టానిస్లాస్

మనం ఎంత అప్రతిష్టను, అవమానాన్ని పొందినప్పటికీ కోల్పోయిన కీర్తిని తిరిగి పొందడమన్నది మన చేతుల్లోనే ఉంది. - రోష్ ఫోకాల్డ్

బహిరంగంగా దానం చేస్తూ, రహస్యంగా దొంగిలించడమే పేరు ప్రతిష్టలు గడించడానికి మంచి మార్గం. -జాన్ బిల్లింగ్స్

మంచి పనులు చేయడం ద్వారా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకొనే అర్హతను సంపాదించడానికి జాగ్రత్తపడాలి. ఆజాగ్రత్త తీసుకున్న తర్వాత విజయాన్ని గురించి అతి శ్రద్ధ వహించకూడదు.-రోచెస్టర్

నీవు ఎలా కన్పించాలని అభిలషిస్తున్నావో ఆ విధంగా ఉండటానికి ప్రయత్నించడం పైననే నీ కీర్తి ఆధారపడి ఉంటుంది. –సోక్రటీస్

తిరిగే మెట్ల ద్వారానే ఉన్నత స్థానాలకు చేరగలము. -బేకన్

మనిషి కీర్తి అతని నీడ వంటిది. అతనిని అనుసరించినంత వరకు అదొక మరగుజ్జుగాను, ముందుగా పోతున్నప్పుడు అతి పెద్దగాను ఉంటుంది. -టాలిరండ్

పట్టుబట్టి సాధించుకోవలసింది కీర్తి. పదిలంగా సంరక్షించుకోవలసింది గౌరవం. –గాంధీజీ

ఉత్సాహానికి ప్రోత్సాహమిస్తుంది కీర్తి. ఉత్తముని చివరి దుర్బలత్వం కీర్తి. -మిల్టన్

కీర్తికొరకు కష్టిస్తాం, ఎండు రొట్టెలతో జీవిస్తాం. -ఎల్.ఎస్.హార్బిన్స్

కీర్తి ఒక ఋతువులో పచ్చగా ఉంటే, ప్రేమ ఒక రోజు తియ్యగా వుంటుంది. – స్విస్‌బర్న్
నా కీర్తిని తస్కరించువాడు సంపన్నుడు కాలేడు కాని, నన్ను మాత్రం పేదవానిగా మారుస్తాడు. -షేక్ స్పియర్.
అతను తుపాకీ గొట్టంలో కూడా కీర్తి బుడగను వెదుకుతాడు. -షేక్ స్పియర్.
గుర్తింపు లేకుండా జీవించిన ఒక యుగం కంటే, పేరు ప్రఖ్యాతులతో జీవించిన ఒక్క క్షణం గొప్పది. -మొరడాంట్.
పొడుగైన వాడికి అందే పండ్లను కోసుకోబోయిన పొట్టివాడిలాగా, కవులకు అందిన కీర్తిని పొందగోరే నేను ఎగతాళి పాలౌతానేమో. -కాళిదాసు
కీర్తి నదిలాంటిది. సులువుగా ఉన్నవాటిని తెలుస్తూ, బరువుగా ఉన్నవాటిని ముంచుతూ ఉంటుంది. -ఫ్రాన్సిస్ బేకన్
కీర్తిని నిలుపుకోవటమే నరుడికి జన్మఫలం. -మహాభారతం
కీర్తిలేని జీవనం నిరర్థకం. -మహాభారతం
నిర్మలమైన కీర్తి నిత్యమైన ధనం, -మహాభారతం
తన అల్పత్వాన్ని గురించి తెలుసుకోలేని ఏ వ్యక్తి అత్యున్నత కీర్తి శిఖరాలను అధిరోహించలేడు. -బెర్ట్రాండ్ రస్సెల్
కీర్తి అనే మొక్క నశించే భూమి పైన మొలవనే మొలవదు. -జాన్ మిల్టన్
మనిషికి మంచితనం వల్ల లభించే కీర్తి ఏనాటికీ తరగదు. -ప్రాపర్టియన్
ఒక్కరు మాత్రమే పయనించడానికి వీలున్న ఇరుకైన వీధి వంటిది కీర్తి. - షేక్ స్పియర్
అహంభావం ప్రవేశించే మార్గం నుంచే, కీర్తి బయటకు వెళ్ళిపోతుంది. -స్పానిష్ సామెత
కీర్తి, విశ్రాంతి పరస్పర శత్రువులు. -రిచర్డ్ స్టీల్
గొప్పతనానికి తనను గురించి తనకు బాగా తెలుసు.- షేక్ స్పియర్
తనకన్నా అధికుడైన వాణ్ణి ఎదుర్కొని యుద్ధం చేసి గెలిస్తే పేరూ, పెంపూ కలుగు తుంది గాని, తన కన్నా తక్కువ వాడి మీద గెలిస్తే గొప్పతనం అనిపించుకోదు. -మహాభారతం
జీవితంలో కీర్తి పిచ్చి వంటిది. - షేక్ స్పియర్
తాత్వికులలోని కీర్తికాంక్ష వారి దుర్బలత్వానికి చివరి ఉదాహరణ. -టాసిటస్
పురుషుడు కీర్తిని గురించి కలలు కంటే, స్త్రీ ప్రేమతో మేల్కొంటుంది. -టెనిసన్
నా నినాదం ఇదే: కీర్తి కాదు, సమాజానికి ఉపయోగపడాలి. -టెనిసన్
కీర్తి, ప్రశాంతత కలసి జీవించలేవు. -మాంటెగో
కీర్తి కడుపునొప్పికి నష్టపరిహారం కాదు. -రుడియార్డ్ కిప్లింగ్
విలువైన లేపనం కన్నా మంచి పేరు మిన్న. -బైబిల్

విందు వద్దకు వెళ్ళేకన్నా సంతాపసభకు వెళ్ళడం మిన్న. -బైబిల్

ఖ్యాతి నదిలాంటిది. అది పుట్టినచోట సన్నగా ఉండి, పోనుపోను విస్తృతమౌతుంది. -సరోజినీ నాయుడు.

కీర్తి ప్రతిష్ఠలు క్షణభంగురాలు. -విలియం హాజ్లిట్

విజ్ఞులుకూడా చివరిదాకా విడవడానికి అంగీకరించనిది కీర్తి పైన మమకారం. -టబ్రార్ జోసఫ్

కీర్తి అనేది మృతులు తీసుకునే ఆహారం. అలాంటి ఆహారానికి నా ఉదరంలో స్థానం లేదు. -హెన్రీ ఆస్టిన్ డాబ్సన్

మనిషికి కీర్తి క్రమక్రమంగా వస్తుంది; అపకీర్తి మాత్రం ఉప్పెనలా వచ్చిపడుతుంది. -మధురాంతకం రాజారాం

రక్తపు తుంపరల పైనుంచి కనిపించే ఇంద్రధనుస్సే సైనిక కీర్తి. -అబ్రహం లింకన్

కొన్ని సందర్భాలలో కీర్తి వేళ్ళు లేకుండానే పెద్దగా పెరిగే పుట్టగొడుగులాగా విస్తరిస్తుంది. -థామస్ ఫుల్లర్

కీర్తి ఆవిరి వంటిది. –లింకన్

పేరుప్రతిష్టల కోసం అర్రులు చాచేవారు తమ నడతవైపు దృష్టి సారించలేరు. -ఎడిసన్

మానవుడు కాంతను, కనకాన్ని, పదవిని, సుఖాన్ని త్యజించగలడు కాని, కీర్తిని మాత్రం త్యజించలేడు. -సంజీవదేవ్

వీరోచితకార్యాల పరిమళమే కీర్తి. - సోక్రటీస్

కీర్తి అంటే ఓ నీటి బుడగ. -జేమ్స్ గ్రీన్‌గర్

పగిలిన సీసాను అతికించలేనట్లే, కోల్పోయిన పరపతిని తిరిగి పొందలేము. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

తన కీర్తిని గురించి అతను చాలా గొప్పగా, పెద్దగా చెప్పుకున్నంత సేపు మా చెంచాలను మేము త్వరత్వరగా లెక్కించసాగాము. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

కులం

కుల మత తత్వాలు ఏ రూపంలో ఉన్నా ప్రాణాంతకాలే. అవి దేశ ఐక్యతకే గొడ్డలి పెట్టు. అవి ఉన్నంత కాలం ప్రేమ, అహింసలు వర్ధిల్లజాలవు. -ఇందిరా గాంధి

కుల వ్యవస్థ మానవుని స్వతంత్ర్య భావ ప్రకటనను అసాధ్యం చేసింది. -అంబేద్కర్

బురదలో పుట్టిన కమలం భగవంతుని సన్నిధి చేరటం లేదా? అలాగే, ప్రతివానికి పుట్టుకతో నిమిత్తం లేకుండా ఉన్నత స్థితిని పొందే హక్కు ఉంది. -డా||ఎస్.రాధాకృష్ణన్

రాజకీయ దాస్యంకంటే సాంఘిక దాస్యం మరీ హీనమైనది, నీచమైనది. -బి.ఆర్.అంబేద్కర్

కులం చుట్టూ నిర్మితమైన గోడ అజేయమైంది. ఆ గోడకు ఉపయోగించిన పదార్థం హేతువాదానికి గాని, నైతిక శక్తికి గాని పోలనిది, కాలనిది. - ధర్మకీర్తి

కసరి బుసకొట్టు నాతని (పంచముడు) గాలిసోక నాల్గుపడగల హైందవ నాగరాజు. -గుర్రం జాషువా

స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం -ఈ మూడు ముఖ్య సూత్రాలను పవిత్ర సూత్రాలుగా ఆమోదించగల ఆధునిక సమాజంలో అభివృద్ధికి కులం అడ్డు గోడగా తయారయింది. -కె.మల్లిఖార్జున రెడ్డి

మతాన్ని ప్రాతిపదికగా తీసుకొని హిందూ సమాజం పునర్నిర్మించబడింది. - డా||అంబేద్కర్

కులం పునాదుల మీద మీరు దేనినీ- జాతినిగాని, నీతినిగాని నిర్మించలేరు. అలా నిర్మిస్తే అది పగిలి ముక్కలవడం తప్పదు. -బి.ఆర్.అంబేద్కర్

తెలివితేటలనూ, చెలిమినీ, కలిమినీ, బ్రతుకు విలువలనూ చంపి జాలిని దిగమ్రింగుతుంది కుల పిశాచి. -నార్ల వెంకటేశ్వరరావు

మంచి, చెడు అనేవి రెండే మనుషుల్లో ఉండే కులాలు. మంచి అన్నది మాల అయితే, నేను మాలనే అవుతా. -గురజాడ అప్పారావు

కులాలను బట్టి గుణాలు రావు. పాలసముద్రంలో పుట్టినంత మాత్రాన విషం మధురమైపోతుందా? -కరుణశ్రీ

గుణాన్ని బట్టేగాని కుల గోత్రాలను బట్టి తెలిసిన వాళ్ళెవరూ విలువనివ్వరు. మరి గాలిదీ, గంగదీ ఏకులం? -బండ్లమూడి సత్యనారాయణ

ఈ కాలం అలాంటిది. అనుమానాలు మెండు, ఎవరూ ఎవర్నీ నమ్మరు. కంట్లో చల్లుతాడని భయపడి, కొట్టువాడు యింకో కులానికి కారం అమ్మడు. -కుందుర్తి ఆంజనేయులు

గతంలోకన్నా ఈనాడు కులాలకు రాజకీయాలు, రాజకీయాలకు కులాలు ముఖ్యం అయ్యాయి. –మారిస్ జోన్స్

రాజకీయ సోపానాలు ఎక్కడానికి, అంతస్థుల మార్పిడికి నేటి భారతదేశంలో కులం బలమైన సాధనం అయింది. -ఎమ్మార్కె

ఆధునిక భారతంలో రాజకీయాలు కులమయమయ్యాయి అనడంలో ఎంత ఔచిత్యం ఉన్నదో, కులాలు రాజకీయమయ్యాయి అనడంలో కూడా అంతే ఔచిత్యం కన్పిస్తుంది. -రజని కొఠారి

జాతి నడుగరాదు సాటి మానవునెప్టు గరిమ నరయు మతని జ్ఞానమెరిగి యొరను గూర్చి మిగుల నరయ లాభం బేమి కత్తి గుణము దెలియ ఘనముకాదే. -కబీర్

కులం ఒక ముఖ్యమైన వృత్తి. అయితే పిల్లలను కనడం అనే ముఖ్య విషయంలో ఎలాంటి అర్హత విధించబడటం లేదు. -జార్జి బెర్నార్డ్ షా

ముసలివాడైన బ్రహ్మకు బుట్టినారు నలువురు కుమారులనుట విన్నాముగాని, పసరముకన్న హీనుడభాగ్యుడైన యైదవ కులస్థుడెవరమ్మా సవిత్రి! -గుర్రం జాషువా

కులంలోని వ్యక్తి ప్రతిభను కులం గుర్తించదు. -అంబేద్కర్

కృతఘ్నత

అనంత సృష్టిలో కృతఘ్నుడికి మించిన అసహ్యకరమైన వ్యక్తి మరొకడు లేడు. -అసోనియస్

దురాత్ములు తప్ప ఎవ్వరూ మనఃపూర్వకంగా కృతఘ్నులు కారు. -పోప్

ఒక మంచికి మరొక మంచి చేయకపోవడం అమానుషం. మంచికి ప్రతిఫలంగా కీడు చేయడం పైశాచికం. -సెనెకా

బాధ్యతా నిర్వహణలో అసాధారణమైన తొందరను చూపే వ్యక్తి ఒక విధంగా కృతఘ్నుడే. -రోష్ ఫోకాల్డ్

అబద్ధం కన్నా కృతఘ్నత అంటే నాకు పరమ అసహ్యం. - షేక్ స్పియర్

కృతజ్ఞత

కృతజ్ఞత అని భావించకపోయినా, దానిని అంతర్గతంగా ఉంచుకొని వ్యక్త పరచక పోవడం కన్నా బహిరంగంగా ప్రకటించడం ఎంతో మంచిది. -రోష్ ఫోకాల్డ్

ప్రయోజనాన్ని పొందినవారెప్పుడూ దానిని మరచిపోకూడదు, అందజేసిన వారెప్పుడూ దానిని గుర్తుంచుకోకూడదు. -చరణ్

సుగుణాలన్నింటికి తల్లి వంటిది, బాధ్యతలన్నింటికి రాజధాని లాంటిది కృతజ్ఞత. -బేట్

కృతజ్ఞత అనేది విధిగా చెల్లింపవలసినదే అయినప్పటికి, దాని కొరకు ఎదురుచూచే హక్కు మాత్రం ఎవ్వరికీ లేదు. -రూసో

కృతజ్ఞత లేని పిల్లలు నాగుపాము కాటుతో సమానం. - షేక్ స్పియర్

కృతజ్ఞత హృదయం యొక్క జ్ఞాపకం. -జె.బి.మసోద్

కృతజ్ఞతలు రెండు రకాలు: 1)మనం తీసుకున్న వాటిని గుర్తుంచుకోవడం. 2) మనం ఇచ్చిన వాటిని మరచిపోవడం. -ఇ.ఏ. రాబిన్సన్

కృతజ్ఞత పుణ్యప్రదం. ప్రత్యుపకారం చేయటం మధ్యమం. అంతకంటే అధికంగా చేయటం అత్యుత్తమం. -మహాభారతం

అత్యధిక సంఖ్యాకులలో కృతజ్ఞత అంటే భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు పొందాలన్న రహస్యపు ఆశ మాత్రమే. -రోష్ ఫోకాల్డ్

హే భగవాన్! మాకు సమస్తమూ సమకూర్చావు. కృతజ్ఞతగల హృదయం కూడా ప్రసాదించు. -హెర్బర్ట్

కృతజ్ఞత అనేది పనికిమాలిన మాట. అది నిఘంటువులలోనే గాని, నిజజీవితాలలో కనబడదెక్కడా. -రోష్ ఫోకాల్డ్

కృతజ్ఞతాభావం నిండు హృదయాల్లో పండేఫలం. దొరకదది మామూలు మనసుల్లో. -శామ్యూల్ జాన్సన్

ఈ మనిషి భగవంతుడికే విశ్వాసపాత్రుడు కాలేకపోతే, ఇంక మానవ మాత్రులకెలా కృతజ్ఞుడిగా ఉంటాడు. -థియోడరిక్

కృతజ్ఞత వ్యక్తీకరించవలసిందే కాని, అడిగిపుచ్చుకునేది కాదు. -రూసో

కృషి / పట్టుదల

వ్యక్తి తన ప్రయత్నంతో కష్టాలను సుఖాలుగా మలచుకోవచ్చు. -నెల్సన్ ఎడ్డీ

నొప్పి లేకుండా చికిత్స లేదు, ముళ్ళు లేకుండా సింహాసనం లేదు, దూషణ లేకుండా కీర్తి లేదు, శిలువ లేకుండా కిరీటం లేదు. -విలియం పెన్

సంకల్ప బలంతో నిరంతర ప్రయత్నం చేసేవారికి ఏదీ అసాధ్యం కాదు. విజయసాధనకు ఏకైక సూత్రం అదే. -గాంధీజీ

మనోవాంఛ నెరవేరాలంటే అన్నిటికన్నా అంతులేని శ్రద్ధ అవసరం. - స్వెట్ మార్టెన్

పట్టుదల గలవానికే కిరీటం దక్కుతుంది. -హెర్డర్

స్థిర నిశ్చయంతోను, నింపాదిగాను ముందుకు సాగే వానికి ఏ రోడ్డు కూడా పొడవైనది కాదు. పదవులు పొందడానికి సహనంతో సన్నద్ధమయ్యే వ్యక్తికి ఏ పదవులూ దూరంకావు.-బ్రూమర్

విజయసాధనకు అవిశ్రాంత కృషి అవసరం. విజయాన్ని గురించి నిస్పృహ చెందిన క్షణంలోనే కొన్ని సమయాలలో విజయసాధన సాధ్యమవుతుంది. -డి.మెయింట్ నాన్

మేల్కొన్నవానికే తెల్లవారుతుంది. -ఆగ్నస్ గల్ఫోలే

జీవిత కాలపు కృషి మూలంగానే ఒక రంగంలో శిఖరాగ్రానికి చేరగలం. స్వల్ప మూల్యంతో దానిని కొనుగోలు చేయడం అసాధ్యం. -శామ్యూల్ జాన్సన్

విధిరాతను మార్చలేమని నిరాశతో నిట్టూర్చేకన్నా దాన్ని పట్టుదల అనే ఆయుధంతో మార్చుకుని సంబరాల అంబరాన్ని అందుకో.- జార్జ్

నిరాశ చెందకుండా ప్రయత్నిస్తూ పోతే, ఏదో ఒక రోజున తప్పక సుఖాలూ అతనిని వరిస్తాయి. -థామస్ జె.వాట్సన్ (సీనియర్)

దృఢ సంకల్పం గలవాడు ప్రపంచాన్ని తనకనుగుణంగా తీర్చిదిద్దుతాడు. -గోథే

మనషుల్ని ఒప్పించగలమే గాని, వారి సంకల్పాలకు వ్యతిరేకంగా తృప్తిపరచలేము. -శామ్యూల్ జాన్సన్

ప్రజలలో శక్తి లోపం లేదు; సంకల్ప బలమే కరువయింది. -విక్టర్ హ్యూగో

వివేకులే ఉత్సుకతకు అర్హులయినప్పటికి, అది సామాన్యంగా అవివేకులలోనే కన్పిస్తుంది. -ప్రాచీన సూక్తి

ప్రయత్నించడం అంటే ప్రగతి పథంలో పయనించడం అన్నమాట. -ఎ.ఇ.లెయాన్స్

ఆశ అణగారినప్పుడు గుర్తుంచుకోవలసిన మాట ఒక్కటే - ముందుకు సాగు, మరింత ముందుకు సాగు. - జాక్విన్ మిల్లర్

ఫలితం కాదు కృషి సంతృప్తినిస్తుంది. పరిపూర్ణమైన కృషియే పరిపూర్ణమైన విజయం. -గాంధీజీ

పట్టుదల గలవారు శ్రమను లెక్కచేయరు. శ్రమించేవారు ఆటంకాలున్నా పురోగమించగలరు. - గాంధీజీ

ఒకసారి మునగగానే పగడాలు దొరకలేదని సముద్రాన్ని నిందించకు. - రామకృష్ణ పరమహంస

నిరంతర కృషి ఉంటే నీ కలలే నీ కళ్ళ ముందుంటాయి. -ఫ్రాన్సిస్

కష్టించి పని చేసే వాళ్ళెప్పుడూ నిజాయితీపరులై ఉంటారు. పరిశ్రమే వారిని అలా తీర్చిదిద్దుతుంది. -బోవి

ప్రతివాళ్ళు తమ పని తాము చేసుకుంటే ఈ ప్రపంచం ఇంతకన్నా వేగంగా ముందుకెళుతుంది.- లూయిస్ కారల్

ప్రయత్నించేవరకు మనం ఏం చేయగలమో మనకే తెలియదు. -పాస్కల్

సాధన ఉంటే పనులు అవే సాగిపోతాయి.- వేమన

తపాలా బిళ్ళలను గమనించండి. గమ్యం చేరేవరకు అవి ఒకే దానికి అతుక్కొని అలాగే వుండిపోతాయి. -జోష్ బిల్లింగ్స్

స్వశక్తితో పైకొచ్చిన వ్యక్తి ముందు అదృష్టం గురించి మాట్లాడి ప్రయోజనం లేదు. -ఇ.బి.వైట్

సాధించాలన్న గట్టి తలంపు చాలు; అది నిన్ను విజయం చివరి అంచుకు చేర్చుతుంది. -జాలిస్

అసమర్థుడు ఊహల్లో విహరిస్తే, సమర్థుడు వాటిని నిజం చేయటానికి కృషి చేస్తాడు. -టార్లిర

నీ కలలు నిజం కావాలంటే నీవు నిద్ర పోకూడదు. యూదుల సామెత నీ ప్రయత్నం ఆపనంతవరకు నీవు ఓడిపోనట్లే లెక్క. -నెహ్రూ

ప్రయత్నిస్తే కానీ ఎవరి అదృష్టం వారికి తెలియదు. -డెస్మండ్ బాగ్లీ

గొప్ప పనులు పట్టుదల వల్ల పూర్తి అవుతాయి కాని, బలంవల్ల కాదు. -శామ్యూల్ జాన్సన్
తేనెటీగలవలె మన కృషిని మనం వినోదంగా భావించుకోవాలి. -గోల్డ్ స్మిత్
దీపం వెలుగుతూ ఉండాలంటే మనం అందులో నూనె పోస్తుండాలి. మదర్ థెరిస్సా
ఎలా జీవించాలి అని తెలుసుకోవటమే నా కృషి, నా కళల సర్వస్వం. -మాంటెగో
గొప్పవాళ్ళు కావడానికి కొందరు విధి రాతని ఆశ్రయిస్తే, ఎక్కువమంది దృఢ చిత్తంతో కృషిని నమ్ముకుంటారు. -జిగ్ జిగ్లర్
మన నిర్ణయం వికటించి చేదు అనుభవం ఎదురైతే, దాన్ని సరిదిద్దుకొనే ప్రయత్నం చేయాలే కానీ వెంటనే క్రుంగి పోకూడదు.- హెడ్గెవార్
నీవు నేర్చుకోవలసిన పాఠం ఒక్కటే ప్రయత్నించు, మరొక్కమారు ప్రయత్నించు. మొదటి ప్రయత్నంలో విఫలమైతే మరొక్కమారు ప్రయత్నించు. -విలియం ఎడ్వర్డ్ హడ్సన్
ఎంత ఉన్నత శిఖరమైనప్పటికీ మానవ మాత్రులకు ఎక్కడం కష్టం కాబోదు. -హొరేస్
కృషి ద్వారానే కృప వస్తుంది. ఐతే అది ఇక్కడే, ఇప్పుడే ఉన్నట్లు కన్పిస్తుంది. -స్వామి చిన్మయానంద
చేయడానికి ఎన్నో పనులు, సాధనాలు ఉన్నా దృఢసంకల్పం లేకుంటే ఏ ప్రయోజనం ఉండదు. -జె.ఆర్.లోవెల్
దూరం అనేది లేదు. మొదటి అడుగే కష్టమైనది. -మార్కస్ లూడిఫాండ్
ప్రయత్నంలో నీకెంత ఆసక్తి వుందో, ఫలభరితమైన త్యాగంలో నీకంత పట్టుదల ఉండాలి. -పానుగంటి లక్ష్మీనరసింహారావు
ఊరక లభించిన క్షీరాన్నం కంటే కష్టార్జితమైన భిక్షాన్నం మేలు. – గాంధీజీ
ఒలింపిక్ క్రీడలలో గెలుపు కాదు, పాలుపంచుకోవడం ముఖ్యం. జీవితంలో అవసరమైనది గెలుపు కాదు, బాగా పోరాడటం. -బేరన్ కౌబర్టిన్
నిటారైన ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతి అడుగూ నిదానంగా వేయాలి. – షేక్స్పియర్
గొప్ప పనుల గురించి కలలు కనడం కాదు, వాటిని సాధించి చూపించాలి. -ఎమర్సన్
నడిచి నడిచి చీమ కొన్ని యోజనాలు పోతుంది. ఎగరని గద్ద ఎక్కడకు పోతుంది? కనుక సాధన వుంటేగాని పనులు సఫలం కావు. -కరుణశ్రీ
పట్టు పట్టనే వద్దు. పట్టు పట్టితే గట్టిగా బిగబట్టు. పట్టు విడవటం కంటే పడి చావటం మేలు. -వేమన
నిరాశ, నిస్పృహలను త్యజించి ప్రయత్నం చేస్తే సాధించలేంది ఏదీ లేదు. వివేకానంద
బలవంతులు కృషిని నమ్ముకుంటే, బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటారు. -ఎమర్సన్

ఫలితం లేకున్నా కష్టించి మంచి పనులు చేస్తూనే వుండు. ఆ పనులే ఏదో ఒక నాటికి ఎదుటివారిలో ఆలోచనలు రేకెత్తించి నీకు గుర్తింపు తెచ్చి పెడతాయి. -ఎమర్సన్

వెయ్యి మైళ్ళ ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. -జపాన్ సామెత

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం, ఎడారిలో మంచినీళ్ళ కోసం వెదకటం వంటిది. -ఎం.విశ్వేశ్వరయ్య

మానవ సమాజ ప్రగతికి కృషిచేయడమే అన్నిటికన్నా ఉత్తమమైనది. -స్వామి వివేకానంద

నిరంతర కృషి వల్లనే దేశాభ్యుదయం సాధ్యపడుతుంది కాని, నిష్క్రియాపరత్వం వల్లకాదు.-గాంధీజీ

నీలో గొప్ప శక్తులు వుంటే కృషి వాటికి మెరుగు పెడుతుంది. సాధారణ శక్తులు ఉంటే కృషి ఆ లోపాలను సరిచేస్తుంది.- రేనాల్డ్

అడుగు - అడిగితే ఇవ్వబడుతుంది. ప్రయత్నించు - ప్రయత్నిస్తే లభిస్తుంది. తలుపుతట్టు - తట్టితే తెరువబడుతుంది. –జీసస్

మానవ జీవన శాసనం కృషి అని, మానవ వివేచనపు ధర్మం దయ అని గుర్తుంచుకో. -జాన్ రస్కిన్

గమ్యం చేరడంకన్నా ఆశగా ప్రయాణం చేయడంలోనే ఆనందం ఉంది. కృషిలోనే విజయం ఉంది. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

లక్ష ముళ్ళ పొదలను భరించి ఒక్క తోటనైనా పెంచుదాం. లక్ష అపస్వరాలను సహించి ఒక్కసారైనా పాడుకుందాం. -బోయి భీమన్న

నిరంతర అప్రమత్తత, చురుకుదనమే సాధనకు అర్థం. -స్వామి చిన్మయానంద

సృజనాత్మక కృషి స్వయంసమృద్ధమైనది, అనంతమైనది. - గోర్కీ

మన బాగోగులు మన చేతుల్లోనే ఉన్నాయి కానీ, బ్రహ్మ రాతల్లో లేవు. -నెహ్రూ

తాను ఎక్కడికి పోతున్నాడో తెలిసిన మనిషికి ప్రపంచం దారి ఇస్తుంది. - ఎమర్సన్

పరాజయం పొందటం అంటే నీవు చేసే పనిని వదిలి పారిపొమ్మని కాదు. ఆ పనిని మరింత శ్రద్ధగా, పట్టుదలగా చేయమని అర్థం. -గాంధీజీ

మొగ్గ చేదుగా వుండవచ్చు. పుష్పం మాత్రం తీయగా వుంటుంది.- విలియం కౌపర్

వైఫల్యం ఎదురైందంటే విజయానికి అవసరమైన పట్టుదల మనలో లోపించిందని అర్థం . -టోనీ

ప్రయత్న శీలునికే పనులు నెరవేరుతాయి గాని, తీరికగా పగటి కలలు కనే వారికి మాత్రం కాదు. -హితోపదేశం

జీవితంలో ఒక లక్ష్యం ఏర్పరచుకోవాలి. దాన్ని సాధించడానికి సర్వ శక్తుల్ని వినియోగించుకోవాలి. కార్లైల్

రిస్కు తీసుకోండి. ముందుకు పోయే వ్యక్తికి ఆసక్తి వుందని, ధైర్యం వుందని, తెలుస్తుంది. ఒడ్డును దాటి పడవ పోదు అన్నది యదార్థం. -డేల్ కార్నిగే

ఆటంకం వస్తే పరితపించటం మానివేసి, ప్రయత్నం ప్రారంభించాలి. -బార్బడోస్ అడ్వకేట్

అడ్డంకులు లేని దారిని కనుగొన్నట్లయితే, బహుశా అది ఎక్కడికి తీసుకువెళ్ళలేదు. -ఫ్రాంక్ క్లార్క్

నీ సంగతి నీవు చూసుకో. నీలో వున్న శక్తుల్ని వినియోగించుకొని అత్యుత్తమ స్థాయికి ఎదుగు. - హెచ్.ఎమర్సన్ ఫాస్ డిక్

ముత్యాలను వెతికేవాడు సముద్రం లోతుకు పోవల్సిందే. –డ్రైడెన్

నిర్దుష్టతలో ఒకే లోపం ఉన్నది. అది నిరుత్సాహంగా ఉంటుంది.-సోమర్ సెట్ మామ్

కోపం

ఆగ్రహాన్ని చల్లార్చడానికి అత్యుత్తమ ఔషధం జాప్యం . తన కోపం మూలంగా మానవుడు తన క్రింది వారిని ఉన్నతులుగా మారుస్తాడు. -ఎమర్సన్

కోపాన్ని పాలించడం మంచిది. దాన్ని ఆపడం మరింత మంచిది.-ట్రైయాన్ ఎడ్వర్డ్స్

కోపంగా ఉన్నప్పుడు మాట్లాడటానికి ముందు 10 అంకెలు లెక్కించుకో. మరీ కోపంగా ఉంటే 100 లెక్కించు. -థామస్ జఫర్సన్

కోపాన్ని వదులుకోవడం వలన కోల్పోయేది ఏమీ లేకపోగా, దాని మూలంగా సాధించాలనుకున్న దానిని అతి సులువుగా సాధించవచ్చు. -రవీంద్రనాధ్ టాగూర్

కోపం కల్లు వంటిది. కోపం వచ్చినవాడు, కల్లు త్రాగినవాడు ఇరువురూ శరీరాన్ని మైమరచి ప్రవర్తిస్తారు. వారికి యుక్తాయుక్త జ్ఞానముండదు. కనుకనే వారి వలన లోకానికి గొప్ప అపకారాలు కలుగుతుంటాయి. -భగవద్గీత

న్యాయబద్ధమైన 'ధార్మిక ఆగ్రహ'మనేది లేదు. -స్వామి వివేకానంద

క్రోధంతో మనిషి ఒడలు మరచిపోతాడు. దానితో జ్ఞాపకశక్తి నశిస్తుంది. దాంతో అతడు బుద్ధిని కోల్పోతాడు. తుదకు అధోగతికి చేరుకుంటాడు. - భగవద్గీత

కోపం ఒక మానసిక తరంగం. అది మొదట ఒక చిన్న గాలివలె ఆవిర్భవించి, సుడిగాలిగా మారి, పెనుగాలిగా రూపొంది, క్రమంగా తుఫానుగాలిగా పరిణమించి జీవుడిని అధోగతికి నెడుతుంటుంది. -భగవద్గీత

ఆగ్రహంతో ఉన్న వ్యక్తి ఎప్పుడూ తన శక్తికి మించి సాధించగలనని భావిస్తాడు. -ఆల్బర్టినో

కోపగ్రస్తుడైన మనిషి నిండా విషం వుంటుంది. - కన్ఫూషియస్
కోపం ఆవహిస్తే వివేకం విడాకులిస్తుంది. -థామస్ ఫుల్లర్
కోపం పాపం. మహాత్ములు జ్ఞాన జలంతో క్రోధాగ్నిని చల్లారుస్తారు. కోపాన్ని త్యజించిన వాళ్లు దేశ కాల తత్వాన్ని తెలిసికొని, తేజస్సును పొందుతారు. –మహాభారతం
కోపాన్ని చాలామంది ఒక ఆయుధంగా ఉపయోగిస్తుంటారు కాని, వినయాన్ని ఆయుధంగా, అనుభవాన్ని కవచంగా ధరించడం మంచిది. -బార్బడోస్ అడ్వకేట్
కోపంవస్తే ఎంతో శక్తి వృధా అవుతుంది. అందువలన శక్తిని యుక్తిగా వినియోగించాలి.- బార్బడో స్ అడ్వకేట్
తానెప్పుడూ చూడని వ్యక్తి పైన కోపం రావటం కష్టం. - జాన్ హెన్రీ
కోపమున ఘనత కొంచెమైపోవును. -వేమన
బుద్ధిగల వాళ్ళకు కోపం కొనియాడదగింది కాదు. -మహాభారతం
క్రోధం తమోగుణ లక్షణం. క్రోధపరవశుడైన వ్యక్తి వివేకాన్ని కోల్పోతాడు. - రామకృష్ణ పరమహంస
కొన్ని సమయాలలో మనం క్రోధంతో పనిచేస్తూ, అదే పట్టుదల అనుకుంటాం. -థామస్ కెంపిస్
మందకొడిగా ఉండే మనుషులను కూడా కోపం చతురులుగా మారుస్తుంది కాని, నిరు పేదలుగా మిగుల్చుతుంది. -ఫ్రాన్సిస్ బేకన్
కోపిష్టివాడు బానిసలందరిలోనూ అధముడు. -ఎడ్మండ్ బర్క్
కోపం శాపానికి ధూపం. -సత్యసాయి బాబా
కోపిష్టి నోరు తెరచి, కళ్ళు మూసుకుంటాడు. -కాటో
కోపంవల్ల సుగుణాలన్నీ నిరర్థకాలవుతాయి. అందుకే దాన్ని వదలివేయి. కోపమే - మహా శత్రువైన యముడు. - శ్రీరాముడు
కోపప్రభావితుడైన మనిషి తల్లిని, తండ్రిని, సోదరుని, మిత్రులను, బంధువులను కూడా చంపుతాడు. -శ్రీరాముడు
కోపంలో చేసిన పనులకు తీరికగా పశ్చాత్తాపపడతాం. -శ్రీరాముడు
నా మిత్రుని మీద కోపంవస్తే అతనితో చెప్పాను, కోపం అంతరించిపోయింది. నా శత్రువు పై కోపంవస్తే చెప్పలేదు, నా కోపం పెరిగిపోయింది. –విలియం బ్లేక్
కోపం అవివేకానికి, అవివేకం విచక్షణారాహిత్యానికి దారితీస్తుంది. ఆ విచక్షణా రాహిత్యం నిన్ను అందరిలో అధముణ్ణి చేస్తుంది.- పాల్‌స్ట్రా
ఆగ్రహం అవివేకంతో ఆరంభమై, పశ్చాత్తాపంతో పరిసమాప్తి అవుతుంది. - పైథాగరస్

కోపం తాత్కాలిక ఉన్మాదం. కనుక కోపాన్ని అదుపుచేసుకో. లేకపోతే అదే నిన్ను అదుపుచేస్తుంది. -హొరేస్

పరుల తప్పులకు మనమీద ప్రతీకారం తీర్చుకోవడం లాంటిదే కోపం.-స్వామి చిన్మయానంద

కోపం మనందరినీ తెలివితక్కువ వాళ్ళని చేస్తుంది. -జొహన్నా స్పైరీ

ఆగ్రహంతో ఆరంభించింది అవమానంతో అంతమవుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

పిచ్చి సంక్షిప్త రూపం కోపం. -హొరేస్

క్రోధాన్ని అణచటమే మానవత్వం. -గాంధీజీ

సరైన అవగాహనకు క్రోధం, అసహనం జంట శత్రువులు. - గాంధీజీ

కోపం, కామం, విరోధం ఎంత మోసకారులో నాకు తెలిసింది. -లియో క్రిష్టి

చిరచిరలాడే ముఖంగల వ్యక్తి అంగడి తెరువకూడదు. -జపాన్ సామెత

కంఠస్వరం పెద్దదయ్యేకొద్దీ బుద్ధి చిన్నదవుతుంది. -ఎర్నెస్ట్ న్యూమన్

కోపం నీ బలహీనతలపై చూపాలి కాని, ఇతరుల మీద కాదు. -మెహర్ బాబా

ఎవరైనా కోప్పడవచ్చు అది చాలా సులభం. కాని సరైన వ్యక్తి మీద, తగుమాత్రంగా, సరైన సమయంలో, సరైన కారణంతో, సరైన విధానంలో కోప్పడటం సులభం కాదు. -అరిస్టాటిల్

కోపంతో ఉన్న వ్యక్తికి తోమడానికి పాత్రలు ఇవ్వవద్దు. ఆకలితో ఉన్న వారికి అన్నం వండమని బియ్యం ఇవ్వవద్దు. -చైనా సామెత

కోపంవల్ల తపోభంగం కలుగుతుంది. కోపంవల్ల అన్ని మంచి గుణాలు నశిస్తాయి. కోపం ధర్మకార్యాలకు ఆటంకమౌతుంది. -మహాభారతం

మనిషి ఆయుధం అందుకోవడానికి మూలకారణం ఆగ్రహం. -వల్

తన కోపమే తన శత్రువు. -సుమతీ శతకం

ఒక వస్తువుపట్లగల అనుబంధమే ఆగ్రహం. మనకూ దానికి అడ్డుగా ఉన్నదానిపై వ్యక్తం చేసేది కోపం. -చిన్మయానంద

నాకన్నా తనను తాను అధికంగా ప్రేమించుకునే వ్యక్తి పైన నాకు కోపం ఎందుకు రావాలి? -ఫ్రాన్సిస్ బేకన్

కారణం లేకుండా కోపం రాదు. కాని మంచి కారణం అరుదుగా ఉంటుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

దీర్ఘశాంతం కలవాడు మహా వివేకి. ముంగోపి పరమ మూఢుడు. –బైబిల్

క్రోధాన్ని అణగదొక్కిన నాడే ఆనందం ప్రాప్తిస్తుంది. -సత్యసాయి బాబా

మనందరమూ ఉడుకుతాము, కాకపోతే వేర్వేరు ఉష్ణోగ్రతల వద్ద. -ఎమర్సన్

సహృదయుల కోపం తెల్లని గుడ్డమీద పడిన నీటి బిందువులా ఉంటుంది. - గురూజీ గోల్వాల్కర్

కోరికలు

అత్యధిక కోరికలు అనర్థదాయకాలు. -థామస్ ఎ.కెంపిస్

కోరికలను త్యజిస్తూ అవసరాలను ఆదుకునే విరాగుల పధకాలు చెప్పులు అవసరమైనప్పుడు కాళ్లు నరుక్కున్న చందంలా ఉంటాయి.-స్విఫ్ట్

మన నిజమైన అవసరాలు ఎంత తక్కువో, ఊహాజనిత అవసరాలు అంత ఎక్కువ. -లవటర్

కోరికలే సర్వ దుఃఖ కారకాలు, సంసార బంధానికి హేతువులు. -కొల్లిపర పాండురంగారావు

మన కోరికలు తగ్గేకొద్దీ దేవునికి దగ్గర పోలికలు కలిగివుంటాము. -సోక్రటీస్

అధికంగా గాక, అల్పంగా కోరడానికి నిరంతరం కృషిచెయ్యి. -థామస్ ఎ.కెంపిస్

నేను తీర్చేది నీ అవసరాల్నే కాని, నీ కోర్కెల్ని కాదు. -మెహర్ బాబా

ప్రపంచంతో బాటు నీవు కూడా కళ్ళు తిరిగేటంతటి ఉన్నత శిఖరాల వెంటపడి పోవద్దు. అవన్నీ పతనమైపోయేవే. - గాలిబ్

జీవితం ఒక దీర్ఘ ప్రయాణం . కోరికలే లగేజీ. -సత్యసాయి బాబా

మనసులో పెద్ద పెద్ద కోర్కెలు ఉదయిస్తే, చిన్న చిన్న కోర్కెలు మొదట ఉపేక్షించబడి, తరువాత అణిగిపోతాయి. -స్వామి వివేకానంద

తక్కువ కోరికలు ఎక్కువ శాంతి. -థామస్ విల్సన్

కోరుకునే వస్తువులు పరిమితం, భయం మాత్రం అపరిమితంగా ఉండే మానసిక స్థితి దౌర్భాగ్యపుస్థితి. -ఫ్రాన్సిస్ బేకన్

అసలు అభిరుచే లేకపోవడం కంటే చెడ్డ అభిరుచే మేలు. చెడ్డ అభిరుచి కంటే మంచి అభిరుచి మేలు. -బెన్నెట్

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక - ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు. -బెట్రాండ్ రస్సెల్

ఎక్కువ కోరికలుండేవాడు పేదవాడు కానీ, తక్కువ ధనం ఉన్నవాడు కాదు. -డేనియల్

నీ వాంఛలపై నీవు సమరం సాగిస్తే దైవత్వం నిన్ను వరిస్తుంది. -మెహర్ బాబా

ధనార్జనలాగానే జ్ఞానార్జన కోరిక కూడా పొందేకొద్దీ పెరుగుతూ ఉంటుంది. -లారెన్స్ స్టెర్నె

మనం ఎంత కోరుకుంటున్నాం, మనకు ఎంత లభిస్తుంది - దీని మధ్యగల తేడానే ఆర్థిక సమస్యలన్నింటికి మూలం. -పాల్ హెయినీ

ఎల్లలుండవు కోరికల వెల్లువలకు. -ఆదిభట్ల నారాయణదాసు

మన అభిరుచులు వయస్సుకు అనుగుణంగా మారుతుంటాయి. బాలుడు శిశువు యొక్క గిలక్కాయను పట్టించుకోడు. యువకుని ప్రియురాలిని వృద్ధుడు లెక్కచెయ్యడు. -శామ్యూల్ జాన్సన్

నీ కోరికే నీకు శత్రువు, నీ రూపమే నీ కోరిక, నీకు నీవే శత్రువు. అద్దంలోని తన ప్రతిబింబంతో కలహించే పిచ్చుకలాగా నీ నీడతో నీవే పోరాడతావు. -ఆదిభట్ల నారాయణదాసు

కోరికలు లేకపోతే బాధలే లేవు. ఏదీ కోరనివాడే మహారాజు. -కబీర్

కోర్కెలను మనం తినడం లేదు. కోర్కెలే మనల్ని తింటున్నాయి. - భర్తృహరి

కోరిక లెవ్వారికైన గుర్రమ్ముల వంటివెపుడు, కోరికలను కళ్ళెమ్మును పట్టి లాగగల మొనగాళ్ళెంత మంది? -డా||ప్రసాదరాయ కులపతి

డబ్బు దాహము, కామేచ్ఛా సరైన తరుణంలో తీరకపోతే దయ్యాలల్లే పట్టుకు పీడిస్తాయి. -కొడవటిగంటి కుటుంబరావు

జగమునకు మేలు సలిపెడు కోర్కె చెలగుట తగు మానసిక మరియాద కోరిక చేతనే కోరికన్ గొట్టు వెరపున విసముచే విసమూడ్చ వలయు. -ఆదిభట్ల నారాయణదాసు

ఒక వ్యక్తికి ఒక వస్తువులో ఎంత గాఢమైన కోరిక వున్నదో, అంత లోతైన ఆనందమే లభిస్తుంది. -తపోవన్ మహరాజ్

తీరని కోరికల ఫలితం కసి. –ఫ్రాయిడ్

జీవితంలో ఉన్నతి పొందాలంటే కోరికలను పెంచుకోకు. -బార్బడోస్ అడ్వకేట్

పాలించాలన్న కోరిక హేతువును జయిస్తుంది. -పోప్

క్రమశిక్షణ

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అత్యావశ్యకమైన నిబంధన. - గాంధీజీ

ఎక్కడ ఉత్తమమైన క్రమశిక్షణ, వినమ్రత వుంటాయో అక్కడ స్వాతంత్ర్యం విరాజిల్లుతుంది. -గాంధీజీ

క్రమశిక్షణతో వ్యవహరించే మనసు కంటే విధేయులు ఎవరూ ఉండరు. -బుద్ధుడు

క్రమశిక్షణ మానవజీవన పవిత్రవరం. -చింతల శ్రీనివాస్

ఆహారంలో క్రమశిక్షణ లేకపోవడమే అనారోగ్యానికి మూలం. -సత్యసాయి బాబా

మంచి పనులకు పునాది మంచి క్రమశిక్షణే. -సర్దార్ వల్లభభాయ్ పటేల్

తమ ఆందోళనలను, మానసిక ఒత్తిళ్ళను అదుపులో ఉంచుకోగల్గిన తల్లిదండ్రులే పిల్లలను సక్రమంగా పెంచగలరు. -రాబర్ట్ ఎఫ్ స్టీన్

క్షీణదశ రాకుండా చేయాలంటే నీలో క్రమశిక్షణ అవసరం. -గాంధీజీ

క్రమశిక్షణ సరిగావుంటే ఇంకొకరి రక్షణ అవసరం లేదు. -సత్యసాయి బాబా

క్రమశిక్షణకు తలవంచేవాడే శిష్యుడు. -స్వామి చిన్మయానంద

జీవితం కంటే క్రమశిక్షణ విలువైనది. ఎందుకంటే క్రమశిక్షణ వల్లనే జీవితానికి విలువ వస్తుంది. -తిరువళ్ళువార్

నియమం అనేది లేకపోతే శ్రేయస్సు అనేది లేదు. జీవితమంతా నియమబద్ధంగా గడపాలని దృఢంగా సంకల్పించుకుని, పనులు ప్రారంభించిన నాటినుండే నిజమైన జీవితం ప్రారంభమవుతుంది. -సుభాషిత రత్నావళి

క్రమశిక్షణ అనేది సమాజానికి బైటనుండి వచ్చే ఒత్తిడి కాదు. అది అంతర్గతంగా ఉన్న సమతుల్యం మాత్రమే. - జె.వో.గ్యాసెట్

సహజంగా పుట్టి పెరిగే మొక్కలనైనా జాగ్రత్తగా అధ్యయనం చేసి కొమ్మలు కత్తిరించాలి. అలాగే సహజ సామర్థ్యాలను కూడా. -ఫ్రాన్సిస్ బేకన్

క్రమశిక్షణని మనంతట మనం నేర్చుకుంటే మంచిది. లేకుంటే ప్రపంచమే మనకు నేర్పి తీరుతుంది. -విలియం ఫెదర్

క్రమం తప్పకుండా నిజాయితీగా వుండు. ప్రతిరోజునూ మంచితనం, ప్రేమ, ఆనందాలతో నింపు. ప్రతిరోజు మంచి ఆలోచనలతో, పనులతో జీవించు. -స్వామి చిన్మయానంద

గణితశాస్త్రం

గణితశాస్త్రంలో సత్యమే కాదు, అత్యున్నత సౌందర్యం కూడా ఉంది. అది శిల్పంలో ఉండే చల్లని మిరుమిట్లు గొలిపే సౌందర్యం. -బెట్రాండ్ రస్సెల్

గణిత శాస్త్రవేత్తలు మానవ ఆలోచనా శిఖరాగ్రాన్ని చేరుకున్నారు. - హేవలాక్ ఎల్లిస్

సంఖ్యలు మేధకు సాక్ష్యాలు. అవి మానవజాతికి మాత్రమే పరిమితం. -బాల్జాక్

అంకెలతో ఏదైనా నిరూపించవచ్చని ఒక రాజనీతిజ్ఞుడు జోక్ చేశాడు. -కార్లైల్

గణితశాస్త్రంలో కళాకారుడి ఊహకు అపరిమిత అవకాశం ఉంది. - హేవలాక్ ఎల్లిస్

త్రాగుబోతు లాంతరు స్థంభాలను వెలుగుకొరకు గాక ఊతంగా ఉపయోగించుకున్నట్లే, ఆయన గణాంకాలను కూడా అలానే ఉపయోగించుకుంటాడు. -ఆండ్రూ లాంగ్

గణాంక శాస్త్రకారులు మానసిక సమస్యలపై న్యాయ సలహాదారుల వంటివారు. వారు ఇరుప్రక్కలా ధృవీకరించగలరు. -లా గార్డియా

ప్రపంచంలో మూడు రకాల అబద్ధాలు ఉన్నాయి: అబద్ధాలు, పచ్చి అబద్ధాలు, గణాంకాలు. - డిజ్రాయిల్

పూర్ణ సంఖ్యలు ఎప్పుడూ చెడ్డవే. - శామ్యూల్ జాన్సన్

రేఖా గణితానికి రాచబాటలేదు. -యూక్లిడ్

గణితశాస్త్రం అన్ని శాస్త్రాలకూ ద్వారం వంటిది, తాళంచెవి వంటిది. - రోగర్ బేకన్

"రేఖాగణితం తెలియని వాళ్ళెవరూ ఈ విద్యాసంస్థలోకి అడుగు పెట్టడానికి అనర్హులు."- ప్లేటో

ఆచరణలో విజ్ఞానానికి కొలమానం సంఖ్యాబలం. -జార్జి మెరిడిత్

గతం

గతమంతా ఒక ఆత్మావలోకనం. - షేక్ స్పియర్

గతంతో సంబంధాన్ని తెంచివేసే భవిష్యత్తు నాకు అవసరం లేదు. - జార్జి ఇలియట్

గతించిన గంటలను గడియారం కొట్టేటట్లుగా ఏ చెయ్యీ చెయ్యలేదు. - -బైరన్

గతం మనకొరకే అయినప్పటికీ, దానిని పూర్తిగా మనదానిగా లొంగదీయడానికి, వర్తమానానికి అధీనమయ్యేట్లు చేయడం ఒక్కటే మార్గం. -ఎమర్సన్

నివారణ లేని వస్తువులు గౌరవానికి అనర్హమైనవి. గతం గత:. - షేక్ స్పియర్

గతించినది, గతించిన సహాయం, గతించిన బాధల వంటివే. - షేక్ స్పియర్

గతంలో చేసిన పొరపాట్ల నుండి లేదా చేదు అనుభవాల నుండి విలువైన పాఠాలు నేర్చుకోవడానికి తప్ప వెనక్కు చూడకూడదు. -బూకర్ టి.వాషింగ్టన్

నువ్వు సంతోషంగా ఉన్నప్పుడు గతమే నిజమైనది. -యూజిన్ ఓ నీల్

గతమంతా ఓ బూడిద కుప్ప. -కార్ల్ శాండ్ బర్గ్

మన నుండి అన్నీ తీసుకోబడతాయి. అవన్నీ గతంలో భాగమవుతాయి. -టెనిసన్

గతమే వర్తమానం; భవిష్యత్తు కూడా అదే. -యూజిన్ ఓ నీల్

వెనక్కి తిరిగి చూడకు. -సెయిజ్

గతించిన కాలం యొక్క చీకటి అగాధం గతం. - షేక్ స్పియర్

గతించిన రోజు యొక్క సుతిమెత్తని సొగసు మరింక తిరిగిరాదు. -టెనిసన్

మార్చలేని గతాన్ని గురించి మాట్లాడటం నిరుపయోగం. -వ్యాస మహర్షి

స్వర్గానికి సైతం గతంపై అధికారం లేదు. గతించిన గతం తన గతాన్ని పూడ్చి వేయనీయండి. - లాంగ్ ఫెలో

గతం మీద మనకు గల ఆసక్తి ఏమంటే, అది భవిష్యత్తుకు మార్గదర్శిగా ఉంటుంది. -ఎడ్వర్డ్ హైడ్
ఆనందమయ గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడమే విచారానికి మకుటం వంటిది. -టెనిసన్
జీవిత మాధుర్యాన్ని చవిచూడాలంటే గతాన్ని మరచిపోవడం నేర్చుకోవాలి. -బార్బడోస్ అడ్వకేట్
గతం అనే వాహనం ఎక్కి ఎక్కడకూ ప్రయాణించలేము. -గోర్కీ
గతం ఆధారంగా భవిష్యత్తును సిద్ధం చేయలేవు. గతాన్ని చూచి గర్వించడం మంచిదే. కానీ, దానిని పట్టుకు వేలాడటం మరీతప్పు. - కుందుర్తి
భగవంతుడు కూడా గతాన్ని మార్చలేడు. -అగాధన్
గతాన్ని గుర్తుంచుకోని వాడి దురదృష్టం ఏమంటే, దానిని పునరావృతం గావిస్తుంటాడు. –జార్జి శాంతాయన
చేదు గతాన్ని తవ్వుకునేకన్నా, తీపి భవిష్యత్తుకు ప్రణాళిక వేసుకో. -మాస్కి
గతం నుంచి భస్మాన్ని కాదు, అగ్నిని గ్రహించు. -మల్ హెర్బ్
గతం నాస్తికాదు నేస్తం, అది అనుభవాల ఆస్తి. గతాన్ని స్వగతం చేసుకొని భావికి స్వాగతం పలకాలి. -వే.నరసింహారెడ్డి

గమ్యం -మార్గాలు

అన్ని విషయాలలోను గమ్యాన్ని గురించే యోచించాలి. -లా ఫొంటేన్
ప్రజలు ఎవరేమన్నాసరే నీ మార్గాన్నే నీవు అనుసరించు. -కారల్ మార్క్స్
అందరికి ఏ ఒక్క మార్గం సరిపోదు. -వివేకానంద
నీవు ఏ మార్గాన చేరగలవో, ఆ మార్గం ద్వారా భగవంతుని చేరుకో. మామూలుగా వచ్చిచేరు. అంతేకాని నువ్వు రావటంలో ఇతరుల నెవ్వరిని ప్రక్కకు నెట్టబోకు. –వివేకానంద
నేను మంచి మార్గాలను పాటించినప్పటికీ వాటితోనే తృప్తి పడను. -జోసఫ్ హాల్
గమ్యంపట్ల ఎంత శ్రద్ధ వహిస్తామో, ఆ గమ్యాన్ని చేరడానికి వెళ్ళే మార్గంపట్ల కూడా అంతే శ్రద్ధ వహించాలి. -స్వామి వివేకానంద
ధ్యేయాన్ని బట్టి ప్రతి పని దివ్యమౌతుంది.....సింధువును చేరి బిందువు సింధు వౌతుంది.-గాబిబ్
ఉత్సాహంతో ఏ పని చేసినా లక్ష్య సాధనలో మనం విఫలం కాలేము. -వాల్మీకి
మనం ఓ లక్ష్యం కోసం ప్రయత్నాలు చేయడం ప్రారంభించే వరకు, మనలో అంతర్లీనంగా దాగివున్న శక్తి సామర్థ్యాల గురించి మనకు తెలియదు. - హెన్రీ జేమ్స్

గొప్ప లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నించి విఫలమవడం నేరం కాదు. గొప్పలక్ష్యం లేకపోవడమే నేరం.-లోవెల్
ఈతరం వారి మార్గాలు స్పష్టమైనవే గాని,గమ్యాలు మాత్రం గజిబిజి. -ఐన్ స్టీన్
గమ్యమూ, గమనమూ రెండూ ఉత్తమమైనవై ఉండాలి. -గాంధీజీ
ఎక్కడికి, ఎందుకు వెళుతున్నాము అనేది ముఖ్యం. హడావుడి, ఆర్భాటాలవల్ల లక్ష్యం దగ్గరపడదు. –న్యూకుంబర్

గర్వం

దైవకృప, అదృష్టం నిన్ను వరించినా, గర్వాన్ని మాత్రం నీవు వరించకు. -కాళిదాసు
అహంకారం నిద్రిస్తే, ఆత్మ మేల్కొంటుంది. - కొల్లిపర పాండురంగారావు
గర్వపోతుకు సామాన్యంగా కృతజ్ఞత ఉండదు. తన అర్హతకు తగినవన్నీ తనకు దక్కాయని అతనెప్పుడూ అనుకోడు. - హెచ్.డబ్ల్యు.బీచర్
పెద్ద పొరపాట్లన్నింటికీ మూలం గర్వమే. మిగిలిన ఆవేశాలన్నీ తరచుగానైనా మంచి చేయవచ్చు కాని, గర్వం ప్రవేశించడంతో అన్నీ తప్పుదారి పడతాయి.- జాన్ రస్కిన్
తన సంపదను, గౌరవాన్ని గురించి గర్వించేవాడు పతనాన్ని కోరి తెచ్చుకుంటాడు. -లావోట్సే
ఘోర పాపాలైన అత్యాశ, అహంకారాల మూలంగా గాక, మూర్ఖత్వం, నీచత్వం, బడాయి వల్లనే గొప్ప హాని జరుగుతుంది. -ఎడ్మండ్ బర్క్
కోపంతో నిండిన అహంకారం సామాజిక జీవనంలో గొప్ప ఎడబాటు కల్గిస్తుంది. - ఏ. హెల్ప్
అభినందనలను ఆశ్రయించు లేదా వాటితో బలపడు; అహంకారం నుండి రక్షించుకో. - ఛాల్మర్స్
అర్హతకు మించి ఇతరులకు అధికంగా అందజేశానని ప్రతి ఒక్కరు భావిస్తే, ఆ ఇతరులు మాత్రం తమకు రావలసిన దానికన్నా తక్కువగా వచ్చిందని భావిస్తారు. -పోప్
అత్యంత హింసాపూరితమైన ఆవేశాలకు కూడా విరామం వుంటుంది కాని, అహంకారం ఒక్కటే మనకు విశ్రాంతి ఇవ్వదు. - రోష్ ఫోకాల్డ్
అహంకారం మనుషుల్ని అపహాస్యం పాలుచేస్తే, గర్వం అప్రియంగా, అత్యాస భయంకరంగా మారుస్తాయి. -సర్ ఆర్.స్టీలే
గర్వమే దేవతల్ని దయ్యాలుగా మార్చింది. వినయమే మనుషుల్ని దేవతలుగా , మారుస్తుంది. -ఆగస్టీన్

అహంకారం, ఆత్మాభిమానం వేరు. ఆత్మాభిమానం సర్వజీవులకు సహజం, అహంకారం ఇతరుల్ని చిన్నచూపు చూస్తుంది. - జార్జి శాంతాయన

అందం, డబ్బు, చదువు ఈ మూడింటిలో ఏ ఒక్కటి ఉన్నా చాలు అహంకారం వస్తుంది. ఈ మూడు ఉంటే ఇంక వేరే చెప్పాలా? –పంచతంత్రం

అహంకారం అవగుణాలకు పుట్టిల్లు. జీవునికి, దేవునికి నడుమనున్న తెరయే అహంకారం. - సత్యసాయి బాబా

ఇతరుల కంటే నేనెక్కువ అనేవాడు పతనాన్ని పొందుతాడు. నేనందరి కంటే తక్కువ అనుకొనేవాడు ఉన్నతిని పొందగలడు. -గాంధీజీ

నీ అహంకారాన్ని దూరంగా వదిలేయి. అందరిపట్ల దయతో వ్యవహరించు. -కబీర్

అహంభావం సమూలంగా నశించటమే నమ్రతకు అర్థం. -గాంధీజీ

మానవుని రోగాలలో చికిత్సకు లొంగని రోగం అహంభావం... -ఇర్షాద్

అహంకారం, మమకారం అంతరించిన చోటే పరమశాంతి వృద్ధి చెందుతుంది. -బుద్ధుడు

తాము గొప్పవారమని భావించేవారే ప్రపంచంలో సగం హానికి కారకులు. - టి.ఎస్.యిలియట్

కళ్ళకు మదం ఎగదన్ని గమనించరు గాని, గతంలో గతించిన వాళ్ళు తమకంటే తక్కువ వాళ్ళా? -వేమన

తలబిరుసుతనం వల్ల ఈ ప్రపంచంలో చెడ్డ పేరు తప్ప మరేమీ సంపాదించలేవు. - జె.యం.గ్రహం

ఐశ్వర్యానికి తమ్ముడు అహంకారం. -స్వామి వివేకానంద

వేదాధ్యయనం భగవల్లభానికి హేతువౌతుంది. కాబట్టి బ్రాహ్మణ్యం ఆచరణీయమౌతుంది కాని, ఈ బ్రాహ్మణ్యం 'నేను ఎక్కువవాడను' అనే అహంభావానికి హేతువైతే దాన్ని త్యజించవచ్చు. -కాశీనాధుని నాగేశ్వరరావు

గర్వం అనేది అందరిలోనూ సమానంగానే ఉంటుంది. అయితే దానిని పైకి కనపరచే పద్ధతిలో మాత్రమే తేడా వుంటుంది. -ఫ్రాంకాయిన్ డోలా రొష్

తెలివైనవ్యక్తి ఆఖరుగా మార్చవలసిన ఆహార్యం - అహంకారం. -మేరియానా

కాఠిన్యం నిన్ను కష్టాల కడలిలో ముంచుతుంది. గర్వం నిన్ను అక్కడే ఉంచుతుంది. -స్వామి చిన్మయానంద

అహంకారం అంధులను చేస్తుంది, అడ్డదారులు తొక్కిస్తుంది. -పోప్ జాన్‌పాల్

గర్వం ఎవరినైనా దహిస్తుంది. గర్వాన్ని విడిచినవాడే ఉత్తముడు. -మహాభారతం

పతనానికి ముందుగా అహంకారం నడుస్తుంది. - బైబిల్

అహంకారం ఆత్మను పతనం చేయటమేగాక అనామకునిగా కూడా చేస్తుంది. –బైబిల్
పనికిమాలిన వస్తువులను నీచమైన పద్ధతిలో పొగిడేవాడు గర్విష్టి -డబ్ల్యు.ఎం.థాకరే
అహంకారం గర్వానికి మూలకారణమైతే, భవబంధాలు ఆసక్తి ఫలం. -బార్బడోస్ అడ్వకేట్

గాలి

గాలిని నాటిన వారు సుడిగాలిని కోసుకుంటారు.-బైబిల్
కృతజ్ఞత లేని మానవుడంత దయలేనిది కాదు గాలి. - షేక్ స్పియర్

గుంపు

జనసమూహాలు లెక్కలోకిరావు. ఒక గుంపు ఒక శతాబ్దంలో చేయగలిగిన దానికంటే నిండు హృదయాలు, నిజాయితీపరులు, శక్తిపూరితులు అయిన కొద్దిమంది మాత్రమే ఒక సంవత్సరంలో ఎక్కువ పని చేయగలరు. -స్వామి వివేకానంద
జన సమూహాలే మన పాలకులు. -హోరేస్ వార్పోల్.

గుణం

చెప్పుతినే కుక్కకు చెరకు తీపి ఏం తెలుస్తుంది? -వేమన
ప్రియమైన వచనాలతో చేసే దానం, గర్వంలేని జ్ఞానం, క్షమాసహితమైన శౌర్యం, త్యాగయుక్తమైన విత్తం అనే నాలుగూ లోకంలో దొరకవు. -నీతిచంద్రిక
గణంకన్నా గుణం ప్రధానం. రాశికన్నా రమ్యత మిన్న. - సి.నారాయణరెడ్డి
సజ్జనులు, దుర్జనులు కలిసే జన్మిస్తారు. కాని తామర పువ్వుకూ జలగకీ తేడా ఉన్నట్లు వారి గుణాలు మాత్రం వేరుగా ఉంటాయి. -తులసీదాసు
గొప్పతనం సుందరిలాగా ఆకర్షిస్తుంది. మంచితనం తల్లిలాగా పోషిస్తుంది. -ఎక్కిరాల కృష్ణమాచార్య
గుణాన్ని మించిన బలం లేదు. -సత్యసాయి బాబా
గుణంలేని గుండె, వెలుతురులేని గుడిసె ఒక్కటే. -గుంటూరు శేషేంద్రశర్మ
ప్రేమతో క్రోధాన్ని, పవిత్రతతో మోహాన్ని, దాతృత్వంతో పేరాశను, వినయంతో గర్వాన్ని, ఆత్మార్పణతో అహంకారాన్ని జయించవచ్చు.- స్వామి శివానంద
అపనింద, సత్కీర్తి అనేవి రెండూ వస్తే పోవు. ఎప్పుడూ వస్తూపోతూ వుండేవి కలిమిలేములు. ఒకమారు నరుని వదిలి పెట్టి పోతే తిరిగిరానివి ప్రాణం, మానం. -రఘురామ శతకం
ఆవు నలుపైతే పాలు నలుపా? -కన్నడ సామెత
చెఱకు వంకరైతే తీపిపోతుందా? -కన్నడ సామెత

గుణవంతుడు

నీరు తాను ప్రవేశించిన పాత్ర యొక్క స్వరూపాన్ని పొందినట్లే, బుద్ధిమంతుడు పరిస్థితులకు అనుగుణంగా తనను తాను మలచుకుంటాడు. -చైనీస్ సామెత
మీ పేరు మలినం కాకుండా ఉండాలంటే, గుణవంతులతో తిరగండి. -జార్జి వాషింగ్టన్
ఉన్నత మనస్కుడు ఏ ఒక్కరినీ అవమానించడు, అవమానాన్ని సహించడు. -హ్యూమ్
తనను నమ్ముకొనియున్న సామాన్యుడినైనా గుణవంతుడు విడిచి పెట్టడు. -భాస్కర శతకం

గులాబీ

గులాబీలు వర్షించవు. ఎక్కువ గులాబీలు కావాలంటే ఎక్కువ మొక్కలు నాటాల్సిందే. -జార్జి ఇలియట్
నిన్న ఉదయం వాడిపోయిన గులాబి అంత మధురంగా ఇప్పుడే వికసించిన గులాబీ ఉంది. -మాంక్ హౌస్
ఇంత సువాసనలు వెదజల్లే గులాబీలను ఆఘ్రాణించడానికి నాకు ఒక్క ముక్కే, ఉండడం నిజంగా దురదృష్టకరం. -లారా రికార్డ్స్
గులాబీ గులాబీయే, గులాబీయే, గులాబీయే. -జెర్రూడ్ స్టైన్
గులాబీ పూవు వాసన దానిని ఇచ్చిన చేతికి అంటుకునే వుంటుంది. -హడా బేజర్

గౌరవం

అన్నింటికన్నా నీవు అధికంగా నీపై గౌరవం కలిగివుండు. – పైథాగరస్
అందరికీ మర్యాద ఇవ్వు; ఎక్కువ మందితో కలసి తిరుగు; కొందరితో పరిచయం పెంచుకో; ఒక్కరిని స్నేహితుణ్ణి చేసుకో; ఎవ్వరికీ శత్రువుగా మారకు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
మెత్తగా ఉన్నప్పుడు మనుషులు తుపాకీ గుండ్లవలె దూసుకుపోతారు. -జీన్పాల్ రిక్టర్
కృతజ్ఞత, అభినందనా భావంగల హృదయాలకు సామాజిక, రాజకీయ విషయాలలో అతి స్వల్పమైన మర్యాదలు, గౌరవాలు కూడా గాఢంగా హత్తుకుంటాయి. - హెన్రీక్లే
సభ్యతగా ఉండు. రాజనీతిజ్ఞతతో వ్రాయి. యుద్ధ ప్రకటన సమయంలో కూడా ఈ సభ్యతా సూత్రాలను పాటించు. -బిస్మార్క్
మర్యాదకు అన్ని తలుపులు తెరచి ఉంటాయి. -థామస్ ఫుల్లర్
అల్ప విషయాలలో కూడా దాతృత్వంతో వ్యవహరించడమే సభ్యత. -టి.బి.మెకాలే
తనకు సంపూర్ణంగా తెలిసిన విషయాన్ని గురించి ఏమీ తెలియని వ్యక్తి వివరిస్తుంటే, ఆసక్తిగా వినే వానిని నాగరికుడు అంటారు. -డి.మోర్నే

నిజమైన దయను దయతో వ్యక్తపరచడాన్నే సభ్యత అంటారు. -విదర్ స్పూన్

సభ్యతను చక్కగా అమలుపరిస్తే నీ ప్రవర్తనను చూచి అందరూ సమ్మోహితులవుతారు. -లిడియా హెచ్.సిగెర్నే

సభ్యత అనే విధానం లేదు. సత్ప్రవర్తన కలిగి ఉండటమే ప్రపంచంలో ఉత్తమమైనది. -బుల్వర్

చక్కని మాటలు పరాజయం చెందిన ప్రదేశంలో తరచు చక్కని పద్ధతులు విజయం సాధించవచ్చు. అందుకే సభ్యత అనే విధానం లేదు. -మగూన్

అతిగా సభ్యతతో ప్రవర్తించడం అసభ్యం, అనాగరికం కావచ్చు. -జపాన్ సామెత

కీర్తి కిరీటాలు కలిగివుండడంలో కన్నా, వాటికి మనం అర్హులం అన్న వివేకంలోనే గౌరవం వుంది. -అరిస్టాటిల్

సగటు నైతిక స్థాయి గల ప్రజలే గౌరవంగా నిలబడతారు. -ఆర్నోల్డ్ బెనెట్

గౌరవానికి పవిత్రత స్త్రీలింగం, సత్యం పుంలింగం. -జూలియస్ & ఆగస్టస్ హేర్

గౌరవం నిష్క్రమించినప్పుడు మరణం ఓ ఉపశమనం అవుతుంది. అగౌరవం నుండి తిరోగమించడానికి మరణం సురక్షితమైనది. -శామ్యూల్ గార్త్

విశ్వాసం కోల్పోయి, గౌరవం అంతమై, ఇంక మనిషి మరణించినట్లే. -విటియర్

చపలత్వం

చంచలమైన జ్ఞాపకశక్తి చెడ్డది. చంచలమైన ప్రవర్తన మరింత చెడ్డది. చంచలమైన హృదయం, లక్ష్యం అన్నింటికన్నా చెడ్డవి. -సి.సిమన్స్

మనస్సు గొప్ప లక్షణం చపలత్వం. - భగవద్గీత

చట్టం

ఉత్తమ వ్యక్తులు అన్ని వేళలా చట్టానికి లొంగి వుండకూడదు. -ఎమర్సన్

చట్టం పొద్దున వున్నట్లు రాత్రి వుండదు. -జార్జి హెర్బర్ట్

చట్టం తన మహోన్నత సమానత్వ దృష్టితో సంపన్నులతో బాటు నిరు పేదలను కూడా బ్రిడ్జిల క్రింద నిద్రించవద్దని, వీధుల్లో యాచన చేయవద్దని, ఆహారాన్ని దొంగిలించవద్దని శాసిస్తుంది. -అనటోల్ ఫ్రాన్స్

దేవుడు కాని, మానవుడు కాని- వాళ్ళ కొరకు వాళ్ళను చట్టాలను నిర్మించుకోనీయండి- నా కొరకు మాత్రం వద్దు. -ఏ.ఇ.హౌస్ మన్

ఎంత మంచి రాజ్యాంగ చట్టమైనా, దానిని అమలు చేసేవారు మంచివారు కాకపోతే అది చెడ్డదే అవుతుంది. -అంబేద్కర్

చట్టం పతనమైనచోట అరాచకం ఉద్భవిస్తుంది. -విలియం పిట్
మూర్తీభవించిన ప్రజల నైతిక విశ్వాసాలే చట్టాలు. -బ్లాక్ స్టోన్
చట్టం గాడిద వంటిది. -షేక్ స్పియర్
చట్టం యొక్క జీవనం తర్కంలో కాదు, అనుభవంలో వుంది. -వెండెల్ హోమ్స్
శాసనాలను నిర్మించేది వాటిని ఉల్లంఘించడానికే. -జాన్ విల్సన్
హేతుబద్ధత లేనిది ఏదీ చట్టం కాదు. -జాన్ పోవెల్
క్రమబద్ధత దైవం యొక్క ప్రథమ శాసనం. – పోప్
చట్టం తెలియక పోవడం క్షమార్హం కాదు. - జాన్ సెల్డన్
ఎంతోమంది మనుషులు, ఎన్నో అభిప్రాయాలు, ఎవరి అభిప్రాయం వారికి ఒక చట్టం వంటిది.- టెరెన్స్
నిష్ప్రయోజనమైన చట్టాలు ఉపయోగకరమైన చట్టాలను బలహీనం చేస్తాయి. -మార్టిన్ లూథర్ కింగ్
చట్టాలు స్థిరంగా ఉండాలి కాని నిలకడగా ఉండకూడదు. -రాస్కోషాండే
చట్టం నిరు పేదల పై సవారీ చేస్తే, సంపన్నులు చట్టాల పైన సవారీ చేస్తారు. - గోల్డ్ స్మిత్
చట్టాలు సాలెగూళ్ళ వంటివి. వాటిలో చిన్నచిన్న ఈగలు చిక్కుతాయి కాని, పెద్ద కందిరీగలు మాత్రం దూసుకుపోతాయి. -ఫ్రాన్సిస్ బేకన్
చట్టాలు దుస్తుల వంటివి. అవి ప్రజలకు సరిపోయే విధంగా ఉండాలి.-క్లారెన్స్ డారో
అది చట్టం అయినందువల్ల కాక,అందులో హక్కు ఇమిడి ఉన్నందువల్లనే దానికి విలువ వస్తుంది. -బీచర్
ప్రజాసంక్షేమమే ప్రముఖ చట్టం. -మార్కస్ టి.సిసిరో
చట్టం గురించి కొంచెమైనా తెలిసినవానికి చాలా విషయాల గురించి స్వల్పంగానైనా తెలుస్తుంది. -ఎమర్సన్
అవసరానికి చట్టాలు ఉండవు. చిత్రించిన, సృష్టించిన అవసరాలతో కొందరు దైవ శాసనాలను భగ్నంచేస్తారు. -ఆలివర్ కాంప్ బెల్
అన్యాయం ఏచోట జరిగినా అది ప్రతిచోటా చట్టానికి సవాలే. -మార్టిన్ లూథర్ కింగ్
తీవ్రమైన చట్టం అంటే తీవ్రమైన అన్యాయం. -టెరెన్స్
అత్యద్భుతమైన నియమం ఏమంటే ఎలాంటి అద్భుత నియమం లేకపోవడమే. -జార్జి బెర్నార్డ్ షా
చట్టాలను తయారు చేయడంకన్నా అమలు చేయడం ముఖ్యం. -థామస్ జఫర్సన్
ఆయుధాల మధ్య చట్టాలు మౌనం వహిస్తాయి. - సిసిరో

చట్టం ఒక గాడిద, ఒక వెధవ వంటిది. -చార్లెస్ డికెన్స్
విధేయత ప్రకటించడం మినహా ప్రజలకు చట్టాలతో మరెలాంటి సంబంధం లేదు. -శామ్యూల్ హోర్స్‌లీ
చట్టాలే లేకుంటే మనల్ని నిందించేవారే ఉండరు. మనం పాపం చేశామని తెలియకపోవడమే మన అమాయకత్వం. -సర్ విలియం డేవ్ నెంట్
బాగా ఉన్నప్పుడు అన్ని జంతువులలోనూ సాధువు మనిషి. అయితే చట్టం, న్యాయం నుంచి అతనిని వేరు చేస్తే అతడే అధమప్రాణి.- అరిస్టాటిల్
కాలగమనంలో మనుషులు మరణించవచ్చుగాని, నియమ నిబంధనలు మాత్రం అజేయంగా ఉంటాయి. - జాక్ జోన్స్
దేశంలో అవినీతి ఎక్కువైనకొద్దీ చట్టాలు, శాసనాలు, నీతి సూత్రాలు ఎక్కువవుతుంటాయి. -టాసిటస్
అవసరానికి చట్టాల గురించి తెలియదు. -పబ్లియస్ సైరస్
దుష్ట శాసనాలు నికృష్ట నియంతృత్వంకన్న చెడ్డవి. -ఎడ్మండ్ బర్క్
చట్టం అంతమైనచోట వేధింపు ఆరంభమౌతుంది. -జాన్ లాక్
దుర్మార్గులను రక్షించడానికే చట్టం ఉంటుంది. -జార్జి యిలియట్
గృహాలవలె చట్టాలు కూడా ఒకదాని పైన ఒకటి ఉండిపోతాయి. -ఎడ్మండ్ బర్క్
పనికిమాలిన, ప్రమాదకరమైన చట్టాలను కఠినంగా అమలుచేయటమే వాటిని తొలగించటానికి చక్కని మార్గం. -యు.ఎస్.గ్రాంట్
బాధ్యతలులేని హక్కులు ఉండవు, చట్టాలకు లోబడకపోతే స్వేచ్ఛ ఉండదు.-లైబర్
మరీ సులభంగా ఉన్న చట్టాలను ఆచరించవద్దు. మరీ కఠినమైన వాటిని అమలుపరచవద్దు. - బెంజమిన్ ఫ్రాంక్లిన్
మంచి చేయడానికి సులభంగానూ, చెడు చేయడానికి కష్టంగానూ ఉండేవే మంచి చట్టాలు. – గ్లాడ్‌స్టన్
చట్టాల సంఖ్య పెరిగే కొద్దీ నేరస్థుల సంఖ్య పెరుగుతూ వుంటుంది. -థామస్ ఫుల్లర్

చతురత

చతురోక్తుల మూలంగా స్నేహితుణ్ణి కోల్పోవచ్చు కాని శత్రువు మాత్రం తయారవ్వడు. -సి.సిమన్స్
ఎంతవరకు చాలా దూరం పోగలమో తెలుసుకోవడంలోనే చతురత ఇమిడివుంది. -జాన్ కార్టావ్

చతురత సమస్యల్ని తొలగించలేదు కాని, దానితో సమస్యలు కరిగిపోతాయి. -డిజ్రాయలి

సుగుణాలలో చతురత ఒకటి. ధీశక్తులన్నింటికి చోటు కల్పించే అది కరువైననాడు ప్రతిభకంతటికీ అది అశనిపాతంలా మారుతుంది. - సిమ్స్

సామర్థ్యం కొంత అయితే, చతురత అంతా అవుతుంది. అది తెరచిన కన్ను, క్షణాలలో వినగల చెవి వంటిది; రుచిని, వాసనను నిర్ణయించి, మనోహర స్పర్శనివ్వగలది; చిక్కు ప్రశ్నలన్నింటిని వివరించగలది, అవరోధాలన్నింటిని అధిగమించగలది. -డబ్ల్యు .పి.స్కార్ గిల్

చతురత లేనప్పుడు నేర్వగలిగింది పూజ్యం. -డిజ్రాయలి

చదువు

విద్య లక్ష్యం ధైర్యసాధన. -ఆల్ ఫ్రెడ్ అడ్లర్

విద్య సముపార్జనాలక్ష్యం మేధను వికసింపజేసేదిగా ఉండాలి. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు సత్వర నిర్ణయాలు తీసుకుని, చక్కని తీర్పులివ్వగలిగిన స్థితిలో నిలిపేదిగా ఉండాలి. -షెడ్ ఎండర్సన్

మనకుగా మనం ఆలోచించగలగడం నేర్పాలే కాని, ఇతరుల భావాలతో బుర్రను బరువెక్కించడం కాదు. 'ఏమి ఆలోచించాలి' అని గాక, 'ఎలా ఆలోచించాలి' అని నేర్పడమే విద్య లక్ష్యం. విద్య ఉద్యానవనం వంటిది. సాగు చేయనిదే పంట రాదు. -గాంధీజీ

విద్య అనే ఆరని దీపం మహానిధికి మార్గం చూపే అంజనం. ఎల్లప్పుడూ తోడుగా వుండే బంధువు, జాతులు కోరని సొమ్ము. -శేషము వెంకటపతి

మనుషుల్ని మాత్రమే అధ్యయనం చేసే వానికి విద్య యొక్క రూపమే గాని, దాని ఆత్మ చిక్కదు. పుస్తకాలు మాత్రమే చదివేవానికి రూపం కాక, ఆత్మ చిక్కుతుంది. చూచి, పరిశీలించి, చదివి, ఆలోచించే వ్యక్తి ఇతరుల హృదయాలను అవగాహన చేసుకుంటూ తన హృదయాన్ని అశ్రద్ధ చేయనంతకాలం విద్యాసముపార్జనలో సరైన మార్గంలో ఉంటాడు. -కాల్టన్

విద్య సమున్నత విజ్ఞానాన్ని అందిస్తుంది. ఆ విజ్ఞానం అవివేకిని సైతం వివేకవంతుణ్ణి చేస్తుంది.- ఫోర్డ్

విద్య ఉత్తమ వంశపారంపర్యపు ఆస్థి. దొంగిలించడానికి వీలుకానిది, నాశనం లేనిది, బలాత్కారంగా తీసుకోలేనిది. కనుక ప్రతి ఒక్కరు తమ పిల్లలకు - వారసత్వపు ఆస్థిలాగా అందించాల్సింది విద్య. మిగిలిందేదీ సంపద కాదు. -జైనుల సిద్ధాంతం

గడచిన ప్రతిరోజూ మనమేదైనా నేర్చుకునేదిగా ఉండాలి. -రవీంద్రనాథ్ టాగూర్

విద్య గరపడమంటే మనుషులకు తెలియనిదాన్ని తెలియజేయడమే కాదు. వారి ప్రవర్తనను తీర్చిదిద్దడమే విద్య పరమార్థమయితే, వాటికి ఆధారం పుస్తకాలేనన్న విషయం మరువరాదు. -రస్కిన్

విద్యను ఎలా వాడుకోవాలో తెలుసుకోవడమే వివేకం. -స్పర్జియన్

విద్య సామాజిక ఉత్పత్తికి తోడ్పడే శ్రమకు ఉపకరించే విధంగా ఉండాలి. -లెనిన్

విద్య జీవితానికే కాని జీవనానికి కాదు. -సత్యసాయి బాబా

మంచి విద్యకన్నా విలువైన ధనం లేదు. -మాక్స్ ఓరెల్

బాగా తినడం ద్వారా మానవుడు బలిష్ఠుడైనట్లే, బాగా చదవటం ద్వారా వివేకవంతుడవుతాడు. -జరిమి కోలెరిల్

నిజ జీవితంలో కుందేళ్ళే పందాలు గెలుస్తాయి. ప్రతిసారీ కుందేళ్ళకు చదువుకునే తీరిక లేదు. పందెంకోసం పరుగు తీయడమే వాటి పని. -బ్రూక్నర్ అనితా.

విద్య ఉంటే మరో ధనం అవసరం లేదు. శీలం ఉంటే మరో ఆభరణం, పాండిత్యం ఉంటే రాజ్యం అవసరం లేదు. -భర్తృహరి

విద్య లేకపోతే విభవం రోత, వినయం లేకపోతే విద్య రోత. -జానపద సూక్తి

విద్య సమాజానికి ఆస్థి వంటిది. అది ఒక తరం నుంచి మరొక తరానికి సంక్రమిస్తుంది. –చస్టర్‌టన్

గురుశుశ్రూష చేసి శ్రమించి నేర్చిన విద్య ఫలిస్తుంది కాని, గురు ముఖతః నేర్వని విద్య రాణించదు. -మహాభారతం

విద్య మనిషిలో పరిపూర్ణతను నింపుతుంది. -జేమ్స్ కాథార్న్

చెకుముకి రాయిలో నిప్పు దాగిఉన్నట్లే, విద్య మనసులో దాగుంటుంది. సలహా అనే రాపిడి దానిని వెలుగుకు తెస్తుంది. -స్వామి వివేకానంద

పాఠశాలలో చెప్పింది మరచిపోయినా, నిరంతరం మనలో మెదిలేదే అసలైన విద్య. –ఐన్‌స్టీన్

మీ బిడ్డలను నీతివర్తనులుగా చేయగల సామర్థ్యం గలది విద్యాబోధన.-జాన్ రస్కిన్

ఒక మనిషి ఎడతెరిపి లేకుండా ప్రశ్నించగలిగే స్థితిలో ఉండటమే విద్య యొక్క ఏకైక వాస్తవిక లక్ష్యం. -బిషప్ మాండల్ క్రెగ్టన్

కేవలం సమాచారం ఇచ్చేది ఉన్నత విద్యకాదు, అందరితో కలసి సామరస్యంగా జీవించేలాగా చేసేదే ఉన్నత విద్య. -రవీంద్రనాద్ టాగూర్

విద్య మనిషికి చూపే మార్గాన్ని అనుసరించి అతని భవిష్యత్ నిర్ణయించబడుతుంది.-ప్లేటో

సహనమే విద్య పరమార్థం. -హెలన్ కెల్లర్

విద్యాసాధన అనుభవాల ద్వారా లభించాలి; మనుషులద్వారా కాదు. - ఏ.బి.ఆల్కాట్

నీది ఏడాది ప్రణాళిక అయితే వరినాటు వేయి పదేళ్ళ ప్రణాళిక అయితే చెట్లు నాటు, వందేళ్ళ పథకం అయితే మానవాళికి విద్య నేర్పు. -కువాన్ ఇజు

సజీవులు నిర్జీవులకంటే ఎంత అధికులో, విద్యావంతులు నిరక్షరాస్యులకంటే అంత అధికులు. -అరిస్టాటిల్

వచ్చేంత వరకు వల్లించు, చచ్చేంత వరకు చదువు. -తెలుగు సామెత

విద్యాసముపార్జన లక్ష్యం మేథను వికసింప చేయగలగడం, సమస్యలు ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకొని, తగిన తీర్పులు ఇవ్వగలగడం. - షెర్ వుడ్ యాండర్సన్

ఎన్నటికీ తరిగిపోని ఉత్పత్తి సాధనమే విద్య. - హెచ్.యం. క్లార్క్

ఆస్థానకవి కుమారుడికైనా విద్యాభ్యాసం అక్షరాలతోనే ఆరంభించాలి. -ఆంగ్ల సామెత

చాలామంది విద్య కావాలనుకోవడం విద్యకోసం కాదు, విద్యవల్ల లభించే ఆధిక్యత కోసం. -సిడ్నీస్మిత్

తానేమి చేయాలో, ఎలా చేయాలో తనకు, ఇతరులకు సంబంధమేమిటో తెలప గలదే విద్య. -ఎక్కిరాల కృష్ణమాచార్య

జీవితాన్ని తెలియజెప్పలేని చదువు స్మశానంలో నక్కల అరుపు వంటిది. -పూర్వకవి

దురదృష్టానికి మూలహేతువు అజ్ఞానం కనుక, చదువుకోకపోవడంకంటే, అసలు జన్మించకపోవడమే మంచిది. - ప్లేటో

మననం చేయని చదువు జీర్ణం కాని ఆహారం వంటిది. -స్వామి వివేకానంద

బోధన బడితో ఆఖరు, విద్యార్జన జీవితంతోనే ఆఖరు. -పి.ఇ.రాబర్ట్స

విద్యార్థిని ఆలోచింపచేసేదే ఉత్తమ విద్య. -జాన్ ద్యులే

చదవడం, ఆలోచించడం, వ్రాయటం అన్నీ కళలే. -బెంజమిన్ డిజ్రాయలి

మతబోధ లేకుండా విద్యగరపితే, విద్యార్థులు తెలివిగల దయ్యాలుగా తయారవుతారు. -డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్

విద్యను దాచుకోక దానిని పదిమందికీ పంచితే అది మరింత రాణిస్తుంది. గాంధీజీ

శాంతి, యుద్ధ సమయాలలో ప్రభుత్వ, ప్రైవేటు విధులను న్యాయబద్ధంగా, నేర్పరి తనంతో, హుందాగా నిర్వహించగల శక్తినిచ్చేది సంపూర్ణ విద్య. -జాన్ మిల్టన్

విద్య మనిషికి అందాన్నిస్తుంది. అది రహస్యంగా దాచిన ధనం వంటిది. సుఖ భోగా లను, కీర్తిని ఇస్తుంది. అది గురువులకు గురువు. విదేశాలలో బంధువులాగా సహాయపడుతుంది. అది పరమాత్మ. గౌరవాన్నిస్తుంది. -భర్తృహరి

వ్యక్తి సమగ్రవికాసానికి తోడ్పడకుండా, కేవలం విజ్ఞానాన్ని పెంచడమే విద్య లక్ష్యమైతే, ఇక మానవ భవిష్యత్తు మృగ్యం. -మరియా మాంటిసోరి

అక్షరాలు ప్రపంచాన్ని పాలిస్తాయి. -సర్ ఎడ్వర్డ్ కోక్

ప్రజలందరూ అక్షరాస్యులైననాడు అసమానత దానంతట అదే తొలగిపోతుంది. -అంబేద్కర్

విద్య ద్వారా స్వేచ్ఛ, సంఘటితం కావడం ద్వారా శక్తి, పరిశ్రమించడం ద్వారా ప్రగతి సాధ్యపడతాయి. - నారాయణగురు

విద్య ఎల్లప్పుడూ వికసించే పుష్పం వంటిది. -రవీంద్రనాథ్ టాగూర్

విద్యలందే స్పర్థను వహించు. -గురజాడ అప్పారావు

యువకులకు ప్రయాణం విద్యలో ఒకభాగం అయితే, వృద్ధులకు అదొక అనుభవం. -ఫ్రాన్సిస్ బేకన్

మనలో చాలామందికి విద్య ఉంటే వినయం ఉండదు. ఈ రెండూ ఉంటే రూపం ఉండదు. ఈ మూడూ ఉంటే సంపద ఉండదు. -సత్యసాయి బాబా

అసలు ఏమీ తెలుసుకోకుండా ఉండేకంటే కొన్ని పనికిరాని విషయాలైనా తెలుసు కోవడం మేలు. -సెనెకా

సామాన్య ప్రజానీకం తమ జీవన పోరాటం సాగించడంలో సాయపడలేని దానిని, శీలాన్ని పెంచని దానిని, దయాగుణాన్ని, సింహంవంటి ధైర్యాన్ని ఇవ్వలేని దానిని విద్య అనగలమా? -స్వామి వివేకానంద

ఆహారాన్ని జీర్ణం చేసుకున్నట్లే, చదివినది, తెలుసుకున్నది జీర్ణం చేసుకుంటేనే దానికి ప్రయోజనం చేకూరుతుంది. -ట్రయాన్

చీకటిలో ఉన్న మేధను విద్య తేజోవంతం చేస్తుంది. -బెంటిక్

విద్య యొక్క లక్ష్యం కార్యశీలతయేగాని విషయ సేకరణగాదు. – హక్స్‌లీ

విద్య బాల్యానికే పరిమితం కాదు. నాకున్న కొద్ది శక్తితో ఇంకా నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉన్నాయి. -స్వామి వివేకానంద

శీలసంపదను పెంపొందించలేని విద్య పరిమళం లేని పువ్వు వంటిది. ఆ విద్య నిరర్థకం, అనర్థకం. -గాంధీజీ

స్వభావసిద్ధంగా మానవుడు ఒక జంతువు. పరిసరాల వలన, విద్య వలన అతడు మనిషి అవుతాడు. -ప్రొ॥లాండిస్

వ్యక్తిని స్వతంత్రంగా జీవించేలా చేసేదే నిజమైన విద్య. -స్వామి వివేకానంద

స్వతంత్రంగా ఆలోచించడాన్ని, స్వతంత్రంగా బ్రతకడాన్ని నేర్పేదే విద్య. -లాలా లజపతిరాయ్

వ్యక్తికి సంస్కారాన్ని కల్గించి, అతని శక్తిని మెరుగుపరచడానికి విద్య ఉన్నది. -బెట్రాండ్ రస్సెల్

ప్రవర్తనను తీర్చిదిద్దడమే విద్య యొక్క లక్ష్యం. - హెర్బర్ట్ స్పెన్సర్

మరచిపోలేనివారికి మరచిపోయే విద్యను నేర్పు. -డాంటే గాబ్రియల్ రోసెట్టి
అధ్యయనం ఆకాశంలోని అద్భుతమైన సూర్యుని వంటిది. - షేక్ స్పియర్
విద్య శక్తి అయితే, వివేకం స్వేచ్ఛ అవుతుంది. -విల్ డ్యూరాంట్
విద్య చదవగలిగిన వ్యక్తులను ఎందరినో తయారుచేసిందే కాని, ఏది చదవాలో వారికది నేర్పలేకపోయింది. -జి.ఎం.ట్రవెలిన్
విద్య యొసగును వినయంబు, వినయమును బడయు పాత్రత, పాత్రత వలన ధనము ధనము వలనను ధర్మంబు, దానివలన నైహికాముష్మిక సుఖము లందునరుడు. -భర్తృహరి
'విద్' అనే మాటకు 'య' చేర్చిన విద్య అనే పదం ఏర్పడుతుంది. విద్ అనగా వెలుగు, య అనగా ఏది. ఏది వెలుగును, ప్రకాశాన్ని అందిస్తుందో అది విద్య. అంతే కాని అజ్ఞానాన్ని, అధకారాన్ని అందించేది విద్యకాదు. -సత్యసాయి బాబా
అగ్నిగాలదు, రాజుల కలవిగాదు నీళ్ళ నానదు, చోరుల పాలుగాదు సోదరులచేత నెప్ప బంచుకొనరాక చెలగు విద్యా ధనమునకు జేటులేదు.. -దూబగుంట నారాయణకవి
విద్య కామధేనువువలె కాలముకాని కాలమందున ఫలమొసంగును, పరిచయములేని పరదేశమందున తల్లివలె పోషించు, నిల్వ జేసిన ధనమువలె అవసర సమయమునందు సహాయమొనర్చును. -చాణక్యుడు
విద్య అక్షరాభ్యాసంతో కాదు, తల్లి మధుర వీక్షణతో, తండ్రి ఆమోదముద్రతో, చెల్లెలి మెత్తని చే సైగలతో, సోదరుని అభిమాన వాక్కులతో మొదలవుతుంది. -ఒక ఆంగ్లకవి
అతడు మనిషి కనుక. అతణ్ణి విద్యావంతుణ్ణి చేయాలి. -ఛాన్నింగ్
ఒక్కొక్క నీటిబొట్టే క్రమక్రమంగా పడుతుంటే కుండ నిండుతుంది. అట్లే విద్య, ధనం, ధర్మం కూడా క్షణక్షణమూ, కణకణమూ చొప్పున సాధించుకోవాలి. - హితోపదేశము
విద్య అనేది మంచి చెలికాడు. దానిని ఎట్టి దురదృష్టం అణచజాలదు. ఎట్టి నేరమూ నాశనము చేయలేదు. ఏశత్రువు దూరము చేయలేదు. ఏనిరంకుశత్వమూ బానిసగా మార్చలేదు. – వర్లే
ఈ మనిషికి తెలుసుకోవాలనే జిజ్ఞాస సహజంగా ఉన్నది- అందులో సగం కుతూహలం కోసం, మిగతాది ప్రదర్శన కోసం. -ఎస్.బట్లర్
మంచి విద్యకంటే ధనం లేదు, అపకీర్తికంటే చావు లేదు. -సంస్కృత సూక్తి
సంపదలవలె విద్యకూడా దేనికొరకు వినియోగించటానికి ఉద్దేశింపబడుతుందో దానినిబట్టి కీడు గాని, మేలుగాని కలిగిస్తుంది. -జోసఫ్ మాజినీ

సంశయాలనన్నింటిని తొలగించేది, చూడని విషయాలనెన్నింటినో స్పష్టంగా తెలిపేది, లోకానికంతటికి లోచనం వంటిది శాస్త్రజ్ఞానం. అది లేనివాడు నిజంగా గ్రుడ్డివాడు. -హితోపదేశం

ఇమ్ముగ చదువని నోరు కుమ్మరి మనుత్రవ్వునట్టి గుంట. -సుమతీ శతకం

విద్యలో రాజకీయాలు ఎక్కువైనాయి, రాజకీయాలతో విద్య తగ్గిపోయింది. -డా||వి.వి.జాన్

సుఖం కోరువాడు విద్యను, విద్యను కోరువాడు సుఖాన్ని త్యజించవలసిందే. -పూర్వకవి

సరస్వతీదేవి సాక్షాత్కారం తపస్వికి లభిస్తుంది కాని, విలాసినికి కాదు. -ఉస్తాద్ బడే గులాం ఆలీఖాన్

అల్ప విద్య హానికరం. -పోప్

అనగ అనగ రాగ మతిశయించిన రీతి, చదువుతున్న కొద్దీ విద్య రాణిస్తుంది. -యూర్కి

విద్యార్థులకు కేవలం జ్ఞానం ఇవ్వడమే కాక, జ్ఞానోదయం కలిగించేలా మన ప్రాచీన విద్య రూపొందింది. -ఎం.ఇ.వి.ప్రసాద్ రెడ్డి

అ విద్య అస్థిరమైనది. విద్య స్థిరమైనది. -శ్వేతాశ్వతరోపనిషత్తు

జరామృత్యువు లేని వ్యక్తిలాగా ఉత్తముడు ధనాన్ని, విద్యను సంపాదించాలి.-ఆర్యోక్తి

ఉత్తమ వ్యక్తిని రూపొందించడమే విద్య ప్రధాన లక్ష్యం. -సర్వేపల్లి రాధాకృష్ణన్

సర్వతోముఖమైన వ్యక్తి వికాసమే విద్యకు పరమలక్ష్యం.- ఇందిరాగాంధీ

విద్యకు సరైన అర్థం తనను గురించి తాను తెలుసుకోవడమే. తనను తాను తెలుసుకుంటే విశ్వాన్నంతా తెలుసుకున్నట్లే.- జిడ్డు కృష్ణమూర్తి

విద్య నిన్ను ఎన్నడూ ఆరని దీపంలా చేస్తుంది. ఆ వెలుగు నలుగురికీ పంచావంటే, నీకు అంతకు మించిన ఆనందం ఏముంటుంది? -లాస్కీ

తెలిసినదానితో ఆరంభించి, తెలియనిది క్రమక్రమంగా నేర్పటమే విద్యాబోధనలో ప్రధాన సూత్రం. -గాడిచర్ల హరిసర్వోత్తమరావు

అక్షర కిరణానికి ఉన్నంత శక్తి ఆటంబాంబుకు కూడా ఉండదు. -ఇందిరాగాంధీ

విద్య రానివాడు తెడ్డు లేని పడవలాంటివాడు. -సర్వేపల్లి రాధాకృష్ణన్

పని లేని విద్యావంతుడు వర్షించని మేఘం వంటివాడు. -డానిష్ సామెత

మెదడులో అనేక విషయాలను కూర్చి గందరగోళపరచేది విద్య కాదు. శీలాన్ని పెంపొందించి, వ్యక్తిని నిర్మించేది విద్య. జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేది విద్య. -స్వామి వివేకానంద

ఆత్మోన్నతికి తోడ్పడేదే విద్య. -గాంధీజీ

విజ్ఞానాన్ని, గుణపాఠాల్ని నేర్చుకోవడమే విద్య యొక్క ప్రయోజనం. - గాంధీజీ

శబ్దాలకు అర్థాలను వివరించడమే విద్యాబోధన లక్ష్యం కాదు. మనస్సు తలుపులు తెరిపించడమే దాని ప్రయోజనం. -రవీంద్రనాద్ టాగూర్

అరవై ఏళ్ళ క్రితం నాకు అంతా తెలుసు, ఇప్పుడు ఏమీ తెలియదు. మన అజ్ఞానాన్ని మనకు తెలియజెప్పేదే విద్య. -విల్ డ్యూరాంట్

చలువరాయి నుంచి శిల్పం ఉద్భవించినట్లే, విద్య ద్వారా ఆత్మ ఉద్దీపన చెందుతుంది. -అడిసన్

దొరలు దోచలేరు, దొంగలెత్తుకుపోరు, భ్రాతృజనము వచ్చి పంచుకోరు, విశ్వవర్ధనంబు విద్యాధనంబురా. -కరుణశ్రీ

నేర్పుతో పదును పెట్టబడిన విద్య వివేకమవుతుంది. -లార్డ్ రిట్చీ కాల్డర్

నేర్చుకున్నదంతా మరచిపోయాక మిగిలేదే విద్య.. -బి.ఎఫ్.స్కిన్నర్

విద్యయే స్వాతంత్ర్యం. -ఆంద్రి గిడె

విద్యావంతులు మాత్రమే స్వతంత్రులు. -ఎపిక్టేటస్

విద్యకు ప్రధాన లక్ష్యం చిత్త సంస్కారం. -సత్యసాయి బాబా

నీతిలేని చదువు జీతాలచేటురా. -కరుణశ్రీ

సమాజానికి ఉపకరించని విద్య నిరర్థకం. - సత్యసాయి బాబా

ఏ దేశానికైనా పునాది ఆ దేశంలోని యువత సాధించిన విద్యాభివృద్ధి మాత్రమే. -డయోజినిస్

మనలోని సర్వోత్తమ తత్వాన్ని వెలికి తేగలిగేదే నిజమైన విద్య. - గాంధీజీ

విద్య అనే వృక్షానికి గల వ్రేళ్ళు చేదుగా వుంటాయి కాని, పండ్లు మధురంగా ఉంటాయి. -అరిస్టాటిల్

చదివిన పుస్తకాల నుండి జ్ఞానాన్ని పొంది, పాఠాలను నేర్చుకోవడమే విద్య ఉద్దేశ్యం. -గాంధీజీ

వినయం లేని విద్య తావి లేని పూవు.-శ్రీశ్రీ

ఖ్యాతి నిచ్చు విద్య కల్పవృక్షంబురా. -కరుణశ్రీ

నీ గొప్పతనాన్ని నీ దయార్ధ హృదయం ద్వారా కొలుస్తారు. నీ తెలివితేటలను నీ విద్య, నీ వినయం ద్వారా అంచనా వేస్తారు. -జె.హెచ్.బొటేకర్

నోట్సు వ్రాయడం కొన్ని సందర్భాలలో అవసరమే కావచ్చు కాని, అదొక అవసరమైన చెడు. -శామ్యూల్ జాన్సన్

తన దేశం ఉజ్వల భవితవ్యాన్ని గురించి కలలు కనేవారు యువకులకు విద్య, శిక్షణ అనేవి ఇప్పించటం రాజ్యం యొక్క రాజీలేని బాధ్యతగా గుర్తించాలి. -ఫాదర్ రాకి ఎవాంజలిష్ట్

అన్ని దానాలలో విద్యాదానం గొప్పది. -మనువు

పుర్రెకెక్కని చదువులు వల్లెవేసేవాడు పుస్తకాలను మోసే గాడిదకు సరితోడు -ఖలీల్ జిబ్రాన్

విద్య గణనీయ సంఖ్యలో ప్రజలకు చదువునిచ్చింది కాని, మామూలు చదువుకు, విలువైన విద్యకు మధ్య గల తేడా చూపలేకపోయింది. - జార్జి మెకాలే ట్రెవెలిన్

కొడితే, వాతలు పెడితే చదువులొస్తాయనుకోవడం తల్లిదండ్రుల మూఢవిశ్వాసం. అదే నిజమైతే ఈ దేశానికి బళ్లు, పంతుళ్లు అవసరం లేదు. కాన్ సెన్ ట్రేషన్ క్యాంపులు, జైళ్లు చాలు. - గిజూబాయి.

సమస్త సృష్టికి ఆది, సర్వ విద్యలకు పునాది, అజ్ఞానానికి సమాధి అయినదే అక్షరం. -కొల్లిపర పాండురంగారావు

అసలు నా చదువంతా పాఠశాలలోను, కళాశాలలోనుగాక, గ్రంథాలయాల్లోనే జరిగింది. -మహాకవి ఆరుద్ర

ప్రతిరోజూ ఇతరులెవ్వరూ చదువని దానిని చదువు. ఇతరులెవ్వరూ ఆలోచించని రీతిలో ఆలోచించు. ఎప్పుడూ మందతో కలసి పోవడం మనసుకు మంచిది కాదు. -క్రిస్టఫర్ మార్లే

నేను చదవడానికి జీవిస్తాను కాని, జీవించడానికి చదవను. -ఫ్రాన్సిస్ బేకన్

చదువు ఐశ్వర్యంలో ఆభరణం! దారిద్ర్యంలో ఆశయం. -అరిస్టాటిల్

ఖండించడానికి లేదా తప్పులెన్నడానికి, విశ్వసించడానికి లేదా సమ్మతించడానికి, చర్చలకు, సంభాషణకు గాక, ఆలోచించడానికి, అభ్యాసం చేయడానికి చదువు. –బేకన్

ప్రపంచంలోని గొప్ప వ్యక్తులు సామాన్యంగా పండితులు కానట్లే, పండితులు కూడా గొప్ప వ్యక్తులు కారు. -ఓ.డబ్ల్యు.హోమ్స్

పై పై చదువుల్ని పెన్సిలు వ్రాతల్లాగా మనసు నుండి సులభంగా చెరిపివేయవచ్చు కాని, వర్గీకృత అధ్యయనాలన్నీ మన్నికగల సిరాలా నిలచిపోతాయి. - కూపర్

ఉపాధ్యాయుల ద్వారా గాక తమ సహచరులు, సమానుల ద్వారా యువకులు ప్రాపంచిక విషయాలు నేర్చుకుంటారు. -గోల్డ్ స్మిత్

చదవడానికి తీరికలేదనే వ్యక్తి వాస్తవానికి మానసిక ఆత్మహత్య చేసుకుంటున్నాడని చెప్పవచ్చు. -థామస్ డ్రెఫర్

సాన పెట్టిన కొద్దీ రాయి రత్నంవలె ప్రకాశిస్తుంది. అలాగే, చదివే కొద్దీ మనిషి కూడా వివేకవంతుడవుతాడు. -జాన్ రస్కిన్

పర్యావలోకనం చేయకుండా చదవడం జీర్ణించుకోకుండా తినడంతో సమానం. -ఎడ్మండ్ బర్క్

అసలేమీ చదవని వ్యక్తి, వార్తా పత్రికలు తప్ప మరేమీ చదవని వ్యక్తి కన్నా విద్యావంతుడు. -థామస్ జఫర్సన్

చదువు రావటానికి అభ్యాసంతో పాటు, సహజమైన తెలివితేటలు ఉండాలి. -నవీన్

చదవడమంటే, తన బుర్రతో ఆలోచించే బదులు మరొకరి బుర్రతో ఆలోచించడం అన్నమాట. -స్కొ పెన్‌హార్

సమన్వయ శక్తి ఉన్నవారికే గ్రంథావలోకనం ఉపయోగిస్తుంది. అది లేనివారిని సందేహాలతో నిరర్థకులను చేస్తుంది. -అనుభవానంద స్వామి

అచేతన యదార్థాల రూపంలో అది ప్రోగు చేసే అజ్ఞానం అంత ఆశ్చర్యకరమైనది విద్యలో ఏదీలేదు. - హెన్రీ ఆడమ్స్

తెలివిగా పేజీలను తిప్పడంలోనే చదివేకళ ఇమిడి వుంది. - హేమర్టన్

అతిగా చదువుతూ, ఎన్నడూ యోచించని వ్యక్తులు తిండిబోతుల వంటివారు. -జోషువ సిల్వెస్టర్

ఎప్పుడూ చదువుతూ, ఏ పనీ చెయ్యనివారు తాము మాత్రం గుడిలోకి పోకుండా, అందరినీ లోనికి పిలిచే గుడి గంటల వంటివారు. -థామస్ నార్త్

మనో ధైర్యాభివృద్ధితో బుద్ధి వికాసం పొంది మానవుడు తన కాళ్ళపై నిలువగల శీలాన్ని నిర్మించుకోగల విద్య మనకు అవసరం. -స్వామి వివేకానంద

చదువు మనిషికి పరిపూర్ణత నిస్తుంది; చర్చ సమయస్ఫూర్తినిస్తుంది; వ్రాయడం ఖచ్చితమైన వానిగా తయారుచేస్తుంది. -బేకన్

అధ్యయనానికి ఆచరణాత్మక సూత్రాలు - ఒక సంవత్సరం పాతది కాని పుస్తకాన్ని చదవకు. ఖ్యాతి గడించిన పుస్తకాలనే చదువు. నీకు నచ్చిన పుస్తకాలనే చదువు. -ఎమర్సన్

బాగా వ్రాయడం నేర్చుకో. చేతకాకుంటే వ్రాయనే వ్రాయకు. -జాన్ డ్రైడెన్

అర్థం, పర్థం తెలియకుండా అతిగా చదవడంవల్ల అనారోగ్యమే మిగులుతుంది. -మాంటెనీ

చదివిన దానిని మననం చేయాలి, జీర్ణించుకోవాలి, అనంతరం ఆచరణలో పెట్టి మన జీవితానికి అంగంగా తయారుచేసుకోవాలి. - గాంధీజీ

విమర్శించడానికి, గ్రుడ్డిగా విశ్వసించడానికి, సంభాషించడానికి చదవకు. పరిశీలించడానికి, లోతుపాతులను తెలుసుకోవడానికి చదువు. -ఫ్రాన్సిస్ బేకన్

ప్రజలు చదవడం మానేస్తే క్రమంగా వక్రమార్గానపడి ఎదగడం మానేస్తారు. -నెహ్రూ

వెన్నెలలోని హాయిని, కోయిల పాటలోని కమ్మదనాన్ని, అమ్మ లాలనలోని తీయదనాన్ని రుచి చూపిస్తుంది చదువు. -అబ్రహం

శరీరానికి వ్యాయామం ఎలాంటిదో, మనస్సుకు చదువు అలాంటిది. - రిచర్డ్ లే

చదవడంలో ఎంత ఆనందం ఉన్నదో, వ్రాయడంలో కూడా అంతే ఆనందం ఉండాలని కోరుకుంటున్నాను. -ఫ్రాన్సిస్ క్వార్లెస్

చదువు లేనివారు వింత పశువులని కొందరంటారు కాని, చదువుండీ, జ్ఞానం లేనివారు పశువులకన్నా కనిష్ఠులే. -సత్యసాయి బాబా

ఉత్సాహం కొద్దీ చదివేదే చదువుకాని, బాధగా చదివే చదువువలన కలిగే ప్రయోజనం తక్కువ. -శామ్యూల్ జాన్సన్

చదువు ఆనందానికి, అలంకారానికి, సామర్థ్యానికి ప్రతీక. -ఫ్రాన్సిస్ బేకన్

కష్టాన్ని మించిన చదువు లేదు. -డిజ్రేలి

శాస్త్రం అనంతం, కాలం స్వల్పం, విద్యలు అనేకం కనుక సారం గ్రహించడానికి ప్రయత్నించాలి. -శంకరాచార్యులు

ఎంతబాగా చదివి సిద్ధమైన వాళ్ళకైనా పరీక్షలు గడ్డుగానే వుంటాయి. ఎందుకంటే శుద్ధ వెధవ వేసిన ప్రశ్నకు మహామేధావి కూడా జవాబు చెప్పలేడు. -ఛార్లెస్ కాల్టన్

సంకుచిత మనస్కులు చేసే అధ్యయనం సంకుచిత నిశ్చయాలతోనే జరుగుతుంది. -జె.ఎస్.మిల్

చరిత్ర

తనదైన చరిత్ర లేని జాతికి ఈ ప్రపంచంలో ఏదీ మిగలదు. - వివేకానంద

చారిత్రక సంఘటనలు రెండుసార్లు జరుగుతాయి - మొదటిసారి విషాదకరంగా, రెండవసారి హాస్యాస్పదంగా. - కారల్ మార్క్స

చరిత్ర పిచ్చివాడి ఆత్మకథ. -అలెగ్జాండర్ హెర్జెన్

ఒక సంఘటన జరిగినట్లు రికార్డు కానంత వరకూ అది జరిగినట్లు కాదు. -వర్జీనియా వుల్ఫ్

మానవజాతి యొక్క నేరాలు, తప్పులు, దురదృష్టాల జాబితాయే చరిత్ర. - ఎడ్వర్డ్ గిబ్బన్

మనిషి చరిత్ర నిర్మాత. అతడు దాన్ని పునరావృతం చేయలేడు, అలాగని దాన్ని వదిలి పెట్టనూ లేడు. -డబ్ల్యు. హెచ్.ఆడెన్

మహామనిషి ఆత్మకథే ప్రపంచ చరిత్ర. చరిత్రలో మోసపూరిత పేరా గ్రాఫులు, మూసుకుపోయిన దారులు, పనికిమాలిన . సంఘటనలు ఉన్నాయి. -ఇలియట్

చరిత్ర ఒక పీడకల. దాని నుండి నేను మేల్కొన్నాను. -జేమ్స్ జాయిస్

చరిత్రను నులిపురుగులు, మధ్యే వాదులు సృష్టించలేరు. -హిట్లర్
గత చరిత్ర అంతా కేవలం ఓ తోలుబొమ్మలాట. -లాంగ్ ఫెలో
ప్రజలు చరిత్రను సృష్టిస్తారని నీవు విశ్వసిస్తే, ఆ విషయం వారికి సూటిగా చెప్పాలి. -జ్యోతిబసు
అభ్యుదయాన్ని సాధించాలంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు, నూతన చరిత్రను సృష్టించాలి. -గాంధీజీ
అన్నపానాదుల కొరకు మానవుడు సాగించిన అన్వేషణల చిట్టాయే ప్రపంచ చరిత్ర. -హెచ్.డబ్ల్యు .లూన్
చరిత్ర అంటే అందరూ ఆమోదించిన కట్టుకథయే కదా? -నెపోలియన్
మనం ఒకప్పుడు నివసించినట్లే, ఇప్పుడు కూడా నివసించాలనుకుంటాం కాని, చరిత్ర దాన్ని సాగనివ్వదు. -జాన్ ఎఫ్. కెన్నడి
వర్తమానానికి, గతానికి మధ్య జరిగే సంవాదమే చరిత్ర. -ఎడ్వర్డ్ హల్లెట్ కార్
చరిత్ర అనేది రాను రాను విద్యకు, వినాశనానికి మధ్య జరిగే పోటీగా మారింది. -హెచ్.జి.వెల్స్
చరిత్ర నుండి మనం ఏమీ నేర్చుకోలేదని చరిత్ర మనకు బోధిస్తుంది. - హెగెల్
చరిత్రను మనం గుర్తుంచుకోకపోతే అది పునరావృతమై పగ తీర్చుకుంటుంది. -జార్జి శాంతాయన
చరిత్ర అనేది ఒక విస్తృతమైన ముందు హెచ్చరిక వంటిది. -నార్మన్ కజిన్స్
హత్య ప్రపంచ చరిత్రను ఎప్పుడూ మార్చలేదు. -బెంజిమన్ డిజ్రాయలి
అన్ని ప్రత్యామ్నాయాలను ఉపయోగించిన తరువాత దేశాలు, మనుషులు విజ్ఞతతో మెలగుతారని చరిత్ర మనకు బోధిస్తుంది. -అబ్బా యిబాన్
చరిత్రను అభ్యసిస్తే అది మనుషులను వివేకవంతులుగా చేస్తుంది. -బేకన్
చరిత్ర కీర్తిశేషులైన వారి పురాణం కాదు. -రాజేష్ కొచ్చార్
కాలరాక్షసి విందులు కుడిచిన చిహ్నాలను భద్రంగా దాచి ఉంచే చోటే చరిత్ర. -ఉమాపతి పద్మనాభశర్మ
మనిషికి మనిషి చేసే అన్యాయమే మానవ చరిత్ర. -గుంటూరు శేషేంద్రశర్మ
చరిత్ర అంతరాత్మ సత్యం. -నండూరి రామకృష్ణమాచార్య
సంపదపోతే ఏమీ కోల్పోయినట్లు కాదు, ఆరోగ్యం కోల్పోతే కొంత కోల్పోయినట్లు, చరిత్ర కోల్పోతే సర్వమూ కోల్పోయినట్లే. -బార్బడోస్ అడ్వకేట్

మానవ చరిత్రను రూపుదిద్దడంలో ఆర్థిక శక్తులే అంతిమ నిర్ధారక శక్తులు. -ఆచార్య గాల్ బ్రెత్

రాజనీతి చరిత్ర రాజ్యానికి, సమాజానికి సంబంధించిన చరిత్ర మాత్రమే కాదు, అది మత చరిత్ర కూడా. -మహాభారతం

మానవుడు చేసిన పనులను, తయారు చేసిన వస్తువులను తెలిపేది చరిత్ర. -బెంజమిన్ సి.లీమింగ్

చరిత్ర ఒక చివరనుండి మరొక చివరకు కదిలే లోలకం వంటిది. -విల్ డ్యూరాంట్

ఊహించలేని కార్యాలను నిర్వహించిన నియంతల సముదాయమే చరిత్ర. -ఇన్ సెర్చ్ ఆఫ్ మాన్' నుండి ఉదాహరణల ద్వారా బోధించే తత్వశాస్త్రమే చరిత్ర. -డయనోసియస్

గత చరిత్ర మన చేతిలో ఓ మట్టిముద్ద. దానికి మనం ఏ రూపమైనా ఇవ్వవచ్చు. -వినోబాభావే

చరిత్ర అంతా చెత్త. - హెన్రీ ఫోర్డ్

చరిత్ర పుకారుల వడబోత. -థామస్ కార్లైల్

చరిత్రకారులు చెవిటివారి వంటివారు. ఎవరూ అడగని ప్రశ్నలకు వారు జవాబులు చెబుతుంటారు. - టాల్ స్టాయ్

చరిత్ర ఇటీవల కాలానికి చేరేకొలది చిక్కనవుతుంది. - ఏ.జె.పి.టేలర్

చరిత్ర పుస్తకాలలో ఎవరి వార్షిక సంఘటనలు లిఖించబడకుండా ఉంటాయో వారు నిజంగా అదృష్టవంతులు. -థామస్ కార్లయిల్

చరిత్రకారుడు తనకు అవసరం లేని పత్రాలు కూడా కావాలంటాడు. నాటక రచయిత తాను తీసుకోలేనంత స్వేచ్ఛ కావాలంటాడు. - హెన్రీ జేమ్స్

మన పురాతన చరిత్ర అంటే మనం ఆమోదించిన కల్పనా సాహిత్యం కాక మరేమీ కాదు. -వాల్తేర్

తగినన్ని ఆధారాలు లేవు కనుక ప్రాచీన చరిత్ర వ్రాయడం అసాధ్యం. మరీ ఎక్కువ ఆధారాలున్నాయి కాబట్టి ఆధునిక చరిత్ర వ్రాయలేము. –ఛార్లెస్ పియరీ

చరిత్ర గత కాలపు రాజకీయాలు. రాజకీయాలు వర్తమాన చరిత్ర. -సీలీ

గడిచిపోయిన చరిత్ర కంటే భావికాలపు కలలే నాకు ఇష్టం. -థామస్ జఫర్సన్

స్వతంత్ర దేశంలోనే చరిత్రను సరిగా వ్రాస్తారు. -వాల్తేర్

ఉత్తముల చరిత్ర తెలుసుకోవటం అల్పులకు సాధ్యమా? -మహాభారతం

చిన్న వాఙ్మయాన్ని తయారు చేయాలన్నా పెద్ద చరిత్ర కావాలి. - హెన్రీ జేమ్స్

క్లియో పాత్ర ముక్కు కొద్దిగా పొట్టిగా ఉన్నట్లయితే ప్రపంచ చరిత్ర మొత్తం భిన్నంగా ఉండేది. -బ్లెయిసే పాస్కల్
ఆత్మవిశ్వాస పూరితులైన కొందరు వ్యక్తుల చరిత్రయే ప్రపంచ చరిత్ర. -స్వామి వివేకానంద
ఏ జాతి చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం, నర జాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం. – శ్రీ శ్రీ
చరిత్రలోని ఖాళీ పుటలే మానవాళి సుఖమయ కాలం. -లియొపాల్ట్ వాన్ రాంక్
చరిత్రను సృష్టించిన గొప్ప వ్యక్తులకు దానిని వ్రాసే తీరిక లేదు. –మెటర్నిక్

ఛాదస్తం

అవిటివానికేల అభినయ శాస్త్రం? చెవిటివానికేల కవులగోష్టి? -నార్ల వెంకటేశ్వరరావు
తల కోసుకు పోతుంటే చెవిపోగుల కోసం ఏడు పెందుకు?-కాళోజి నారాయణరావు
గేదె ఉడాయించినాక దేనికింక పలుపు? -దేవీప్రియ

చూపు

అంతర్ దృష్టికి, దర్శనానికి తేడా ఉన్నది. సూక్ష్మ ప్రపంచాన్ని చూడటం అంతర్ దృష్టి, భగవంతుని అంతటా చూడటం దర్శనం. -మెహర్ బాబా
తెలివైన వ్యక్తి తను చూడగలిగినంతగా గాక, చూడవలసింది మాత్రమే చూస్తాడు. -మాంటేగ్
హృదయానికి కళ్ళుంటాయి కాని, మనసుకు వాటిని గురించే తెలియదు. - సి.హెచ్.పార్క్ హర్ట్స్
ఈ లోకాన్ని ఏ ఇద్దరూ ఒకే మాదిరిగా చూడరు. -స్వామి వివేకానంద
బంధువులు, మిత్రులు, చివరకు శత్రువులలో కూడా అనేక విషయాలను , చూచీచూడనట్లు వదిలివేయాలి. –బల్టసార్ గ్రేషియాన్
నేత్రాలు దేహానికి దీపాలు. -గాంధీజీ
అధ్యక్షునిగా నాకు కళ్ళు లేవు. నాకు రాజ్యాంగ చక్షువులే ఉన్నాయి. నేను నిన్ను చూడలేను. -అబ్రహం లింకన్
కళ్ళుండి చాలామంది గుడ్డితనం అనుభవిస్తుంటారు. -ఆల్బర్ట్ కామూ
నీ కళ్ళలోకి సూటిగా చూస్తూ గట్టిగా కరచాలనం చేసే వ్యక్తి ఏదో కొంత దాస్తున్నాడని అనుభవం ద్వారా తెలుసుకుంటావు. -క్లింటన్ ఫాడిమన్
స్త్రీ కంటిలో దాగివున్న ఆ మెరుపు నా హృదయాన్నే దోచివేసింది. - థామస్ మూర్

వికృతమైనదేదీ ఉండదు. నా జీవితంలో నేను ఎన్నడూ వికృతమైన దేనినీ చూడలేదు. వస్తువు ఆకారం ఏదైనా కావచ్చు. వెలుగు, నీడ, దృక్కోణం ప్రతి వస్తువునూ అందంగా చేస్తాయి. - జాన్ కాన్ స్టేబుల్

చూసేవారి దృష్టినిబట్టి గౌరవం వివిధ రూపాలుగా కనిపిస్తుంది. -బార్బరా టుష్మన్

నీవు చూసే తీరును బట్టి నీ చుట్టూ ప్రపంచంలోని వస్తువుల అందం ఆధారపడి ఉంది. - బార్బడోస్ అడ్వకేట్

ఇతరుల కళ్ళతో చూసి మన అభిప్రాయాలను మార్చుకుంటే మనం నాశనమౌతాం. - ఫ్రాంక్లిన్

నీ దృష్టిని ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచుకుంటే, నీ గౌరవం నీవు కాపాడుకున్నట్లే. -బార్బడోస్ అడ్వకేట్

మగవారికి చక్కని దృష్టి ఉంటే, ఆడవారికి అరుదైన దివ్యదృష్టి ఉంటుంది. -విక్టర్ హ్యూగో

చెడు

చెడుగా వుండడం చెడ్డదే కాని, బలమైన పశ్చాత్తాప ధోరణి కలిగి వుండడం క్షమించరానిది. -ఆగ్నెస్ రెప్లియర్

ప్రతిదీ చెడ్డదిగా ఉన్నప్పుడు అతి చెడ్డదానిని గురించి తెలుసుకోవడం మంచిది. - హెర్బర్ట్ బ్రాడ్లీ

వాననీరు వచ్చి వున్ననీటిని తీసుకుపోయినట్లు, కుత్సితుడు చేరితే గుణవంతుడు చెడతాడు. - వేమన

ఇతరులను గురించి చెడుగా మాట్లాడేవాడు, దానిని వినేవాడు ఇద్దరూ అపరాధులే. - జయప్రకాష్ నారాయణ్

చెడ్డతనం మూర్తీభవించిన మనిషి ప్రమాణాలు చెయ్యడానికి సర్వదా సిద్ధంగా ఉంటాడు. - హోరేస్

ఫలానాది 'అవసరమైన చెడు' అని మన అంతరాత్మకు సర్దిచెప్పుకున్నప్పుడు క్రమంగా అది మరింత అవసరమైందిగా, మరింత చెడుగా మారుతుంది. -సిడ్నీ హారిస్

గొప్ప మంచిని పొందడానికి కొన్ని సందర్భాలలో కొద్దిపాటి దుష్కర్మలు కూడా అవసరం అవుతాయి.-వాల్తేరు

చెడు తలచేవారు, కీడు తల పెట్టేవారు ప్రశాంతతను అంచెలంచెలుగా కోల్పోతారు. వాళ్ళు వెలుగు చూడరు. -స్వామి వివేకానంద

మనలో లేకపోతే, బైట చెడునెలా చూడగలం? -స్వామి వివేకానంద

చెడును నిరోధించడానికే శిక్ష విధింపబడుతుంది కాని, అది ఏనాడూ మంచికి ప్రేరణ కాబోదు. -హోరేస్ మాన్

చెడ్డవాళ్ళను చూసినందుకు నాకు ఆశ్చర్యం కలగదు. వారు తమ చెడును చూసి సిగ్గుపడకపోతేనే ఆశ్చర్యం కలుగుతుంది. -జొనథాన్ స్విఫ్ట్

సూర్యుని క్రింద వున్న ప్రతి చెడుకు ఒక నివారణ ఉంటుంది. నివారణ మార్గం వుంటే ప్రయత్నించండి; ఏ మార్గం లేకుంటే దానిని గురించి పట్టించుకోకండి. -డబ్ల్యు .సి.హాజ్లిట్

ఆలోచన లేనందువల్ల, హృదయం లేనందువల్ల చెడు జరుగుతుంది.-థామస్ హుడ్

చెడును గురించి ఆలోచించేవానికి చెడు జరుగుగాక!- గార్డెర్ సూక్తి

చెడును విడనాడు, మంచిని అంటి పెట్టుకో. -బైబిల్

'మంచి', 'చెడు' అన్నవి లేవు. నాకు మంచి ఫలితాన్ని ఇచ్చే కార్యాలను 'మంచి' అని, బాధ, హాని కలిగించే వాటిని, చెడ్డవి అని పిలుస్తాను. అంతే, -సర్ రిచర్డ్ బర్టన్

ఆలోచనా లోకంలో విహరిస్తుంటే స్వర్గంతో ఐక్యం అయినట్లు, చెడు నెమ్మదిగా నీరసిస్తూ, నిర్యాణం చెందినట్లు కనుగొన్నాను. -వాల్ట్ విట్మన్

తన మనుగడకు కారణమైన దానిని గూర్చి చెడు పలుకరాదు. -చాణక్యుడు

వితరణశీలి కాని పాలకుడు, అవినీతిపరుడైన సేవకుడు, మొండి వాడైన మిత్రుడు, వినయం లేని భార్య ఈ నలుగురు మనశ్శల్యాలు. -చాణక్యుడు

ఇతరులకంటే ఎక్కువ మంచిగా ఉండటానికి యత్నించే వ్యక్తి చెడ్డవాడు. - ఎఫ్. హెచ్.బ్రాడ్లీ

చెడును మరీ భూతద్దంలో చూపడం ద్వారా దానిని మనం ఎన్నటికీ నిర్మూలించలేం. -నార్మన్ థామస్

మంచిది కాని దారెప్పుడూ చాలా చక్కగా కన్పిస్తుంది. -జార్జి మూర్

చెడ్డవాడికన్నా, విచక్షణ లోపించినవాడే ఎక్కువ హాని చేస్తాడు.-ఎడిసన్

మనుషులు చేసిపోయిన 'చెడు' వాళ్ళ అనంతరం కూడా నిలుస్తుంది. వాళ్ళు చేసిన మంచి మాత్రం తరచుగా వాళ్ళ ఎముకలతోటే అంతరిస్తుంది. -షేక్ స్పియర్

ప్రపంచంలో రెండే రెండు విషయాలకు సిగ్గుపడాలి - ఒకటి వ్యసనం, రెండవది అజ్ఞానం. - ఎర్లే.ఆఫ్ స్టర్ ఫీల్డ్

చెడును ఉపేక్షించేవాడు మంచిని నిర్లక్ష్యం చేస్తున్నాడన్నమాట. -టాల్ స్టాయ్

పరిపూర్ణమైన, పూర్తి వికృతం అనేది అరుదుగా వుంటుంది. -జాన్ రస్కిన్

ఒకరితో ఒకరం కాదు; అందరం కలసి చెడుతో పోరాడాలి. -కార్లైల్

చెడు వ్యాధిలాగా నిదానంగా వస్తుంది. మంచి డాక్టరులాగా హడావిడిగా వస్తుంది. -చెస్టర్టన్

చెడుగా ప్రారంభించిన పనులు ఆ చెడ్డతనంతో మరింత బలపడతాయి - షేక్ స్పియర్

చెడు నుంచి మంచికి జరిగే ఏ మార్పు అసౌకర్యం లేకుండా జరగదు. - రిచర్డ్ హూకర్
కనీసం ఒక్క చెడ్డ గుణమైనా లేనిదే ఏ మనిషి మంచివాడు కాలేడు. -లింకన్
నిదానం, మితం ఎవరికీ, ఏవిధమైన కీడు చేయలేదు. -మదర్ థెరిస్సా
అందరినీ ప్రేమించు, కొందరినే నమ్ము, ఎవరికీ చెడు చేయకు. - షేక్ స్పియర్

జంతువులు

ఆకాశంలోకి ఎగరలేని పక్షులకని భగవంతుడు చెట్లకు కొమ్మలను కల్పించాడు. -టర్కిష్ సామెత
తనను తాను ప్రేమించుకునే దానికన్నా ప్రపంచంలో నిన్ను అధికంగా ప్రేమించే ఏకైక జంతువు కుక్క. -జోష్ బిల్లింగ్స్
ఒక దేశ ఔన్నత్యం జంతువులపట్ల అది వ్యవహరించే తీరు పై ఆధారపడి ఉంటుంది. - గాంధీజీ
జంతువులు ఉత్తమ మిత్రులు. అవి ఏ ప్రశ్నలూ వేయవు, ఏ విమర్శలూ చేయవు. -జార్జి యీలియట్
జంతువులన్నీ కేవలం మానవుని అవసరార్థమే సృష్టింపబడ్డాయన్నది వాస్తవం. -పీకాక్
జంతువులు కళ్ళతో భావ వ్యక్తీకరణ చేస్తాయి. -మారిటన్ బూచెర్
జంతువులకన్నా మనం మేధావులం, సమర్థులం. కనుకనే, వాటి క్షేమానికి మనం కర్తలం. - అనిబిసెంట్
కనకపు సింహాసనం పైన శునకాన్ని కూర్చోబెట్టినప్పటికీ దాని గుణం మారదు. -సుమతీ శతకం
యజమాని ఇంట్లో పస్తులుండే శునకం పతనమయ్యే రాజ్యానికి చిహ్నం. -బ్లేక్
మరణించిన సింహం కన్నా జీవించివున్న కుక్క మేలు. -బైబిల్
ఆకలిగొన్న శునకానికి అన్నం పెడితే అది ఎప్పుడూ కరవదు. మనిషికి, కుక్కకు మధ్య వున్న ముఖ్యమైన తేడా అదే. -మార్క్ ట్వైన్
చేసిన మేలు మరచిపోయే మనిషికంటే కలకాలం గుర్తుంచుకునే కుక్క మేలైనది. -సాదీ
మా వృద్ధ శునకాన్ని మించిన మంచి స్నేహితుణ్ణి నా జీవితంలో ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. -స్టీఫెన్ ఫాస్టర్
మధురంగా పాడే పక్షులను నా కళ్ల ఎదుటే మూర్ఖులు బజారులో మాంసంగ అమ్మడం చూచాను. -రాల్ఫ్ హడ్గ్‌సన్

తన తోకను పోగొట్టుకున్న నక్క ఇతర నక్కల తోకల్ని కూడా అలానే కత్తిరించాలనుకుంటుంది. -బర్టన్
నేను పిల్లితో ఆడుకునేటప్పుడు అది నాకు ఎక్కువ ఆనందం కలిగిస్తుందా లేక, నేనే దానికి ఎక్కువ ఆనందం కలిగిస్తున్నానా అని తేల్చి చెప్పేది ఎవరు?-మాంటేగ్
పిల్లి అంటే నాకు ఎంతో ఇష్టం. దాని కోటు వేడిగా వుంటుంది. దానికి బాధ కలిగించకుంటే, అది మనకేమీ హాని చెయ్యదు. -జాన్ టేలర్
జంతువులన్నీ సమానమే. కాని కొన్ని జంతువులు ఇతర వాటికన్నా మరింత సమానం. -జార్జి ఆర్వెల్

జననం

ఈ జన్మను సద్వినియోగం చేసుకోకుండా, లేని జన్మ గురించి ఆలోచించటం అజ్ఞానం. –శ్రీశ్రీ
మన జననం నిద్రలాంటిది, మరచిపోవడం లాంటిది. కీర్తి మేఘాల నుండి, మన గృహం అయిన భగవానుని నుండి మనం వస్తాము. -వర్డ్స్ వర్త్
తల్లి గర్భం నుండి దిగంబరిగా వచ్చాను. కనుక దిగంబరిగానే నిష్క్రమిస్తాను. -బైబిల్
జననం అంటే ఆనందం, మరణం అంటే ఏడ్పు ఎందుకు? -మార్క్ ట్వేన్
పుట్టుకకు కారణం కామం. -కంచి కామకోటి స్వామివారు

జన్మదినోత్సవం

తాను సుఖంగా ఉండాలని దీవించబడటానికి ఐరిష్ ప్రజలు అంగీకరించరు. తమ శత్రువులకు కీడు కలగాలన్న దీవెనయే వారికి ఇష్టం. - హెరాల్డ్ నికోల్సన్
శుభాకాంక్షలంటే కేవలం కాగితాల మీద అక్షరాలు కాదు. ఒక హృదయం మరో హృదయానికి,ఒక కుటుంబం మరో కుటుంబానికి అందించే సందేశాలు. -ఛార్లెస్ హాన్సన్ టౌనీ
జన్మదినోత్సవం మన జీవితంలో మరొక సంవత్సరాన్ని కోల్పోయామనే సంగతిని గుర్తు చేస్తుంది. -నెహ్రూ

జాగ్రత్త

అజాగ్రత్తపరుని భార్య విధవ వంటిదే. - హంగరీ సూక్తి
అజ్ఞానం కన్న అజాగ్రత్త అధిక హాని చేస్తుంది. నోరు విప్పేటప్పుడు, పర్సు తెరిచేటప్పుడు జాగ్రత్త వహిస్తే పరువు దక్కుతుంది, డబ్బు మిగులుతుంది. -జిమ్మర్మన్
నాలుకను నెమ్మదిగా, కంటిని వేగంగా పనిచెయ్యనివ్వాలి. -సర్వాంటెస్

అతి జాగ్రత్తపరుడు అతి స్వల్పంగా సాధిస్తాడు.-షిల్లర్
తెలివి లేకపోవడంకన్నా జాగరూకత లేకపోవడంవల్ల ఎక్కువ హాని కల్గుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

జాతి

జాతిని నిర్మించుకోవడానికి ప్రజలే నడుం బిగించాలి. -గాంధీజీ
జాతి ఎన్నడూ పతనమవ్వదు-ఆత్మహత్య ద్వారా తప్ప. -ఎమర్సన్
ఒక జాతి యొక్క విజయం అన్ని సుగుణాల మీదకన్నా ప్రధానంగా సాహసం మీదనే ఆధారపడి ఉంటుంది. -డి.జి.ఇ.హాల్
వ్యక్తి ఎంత గొప్పవాడైనా జాతికంటే గొప్పవాడు కాడు. -భండారు సదాశివరావు
వ్యక్తిగతంగా ఒక మనిషి గురించి తెలుసుకోవడం కన్నా, మొత్తం మానవజాతి గురించి తెలుసుకోవడం సులభం. - రోష్ ఫోకాల్డ్
తిట్టినా తిరగబడలేని తెలివి ఏ జాతికి ఉండదో, ఆ జాతిని దేవుడు కూడా రక్షించలేడు. -మహతి
ఒక జాతి యొక్క బలం తన శక్తితో తాను ఏమి చేయగలదన్న దానిలో కన్పిస్తుందే గాని, పరుల నుండి తీసుకొచ్చే అరువుల పైన ఆధారపడి ఉండదు. -ఇందిరా గాంధీ
భవిష్యత్తులో జాతి క్షేమాన్ని చూసే బాధ్యత విద్యావంతులు, యువకులదే. ఈ విషయాన్ని వారు మరచిపోకూడదు. -అంబేద్కర్

జాతీయత

హిందుత్వాన్ని త్యజిస్తే ఇంక భారత జాతీయత జీవించలేదు. -శ్రీ మాలవ్యా
జాతీయతే నేటి ధర్మం. -సోదరి నివేదిత
మతవాదం కన్నా జాతీయవాదం గొప్పది. -గాంధీజీ
భారతజాతి పునరుద్ధరణకే కాక, మానవజాతి పునర్ విద్యాబోధనకు కూడా భారతీయ విజ్ఞానం అవసరం. -సర్వేపల్లి రాధాకృష్ణన్
అన్ని అదృష్టాల, అన్ని భావాల అనుభవం ద్వారానే ఒక గొప్ప జాతీయగుణ స్వభావం సృష్టించబడుతుంది. -బెంజమిన్ డిజ్రాయలి
సనాతన ధర్మమే భారతదేశం యొక్క ఆత్మ. అదే జాతీయత. -శ్రీ అరవిందులు

జాప్యం

అనేక పొరపాట్లకు జాప్యమే కారణం. - థామస్ జఫర్సన్
జాప్యం కాలాన్ని దొంగిలిస్తుంది. -ఎడ్వర్డ్ యంగ్
రేపటికోసం, ఎల్లుండికోసం పనుల్ని వాయిదా వేయకు. - హిసాయిద్
రేపటిదాకా ఆపగలిగిన దానిని ఈ రోజు చేయకు. జాప్యం మూలంగా స్పష్టమైన అవగాహన ఏర్పడి దానిని ఎలా చేయాలో సులువుగా తెలుస్తుంది. -ఆరమ్ బర్
జాప్యం అప్పుడప్పుడూ రక్షిస్తుంది. -జేమ్స్ థర్బర్
ప్రతి జాప్యం ద్వేషించదగింది. అయితే దాని ద్వారా తెలివితేటలు పెరుగుతాయి. -సైరస్
ఒక నిమిషం ఆలస్యం కన్నా, మూడు గంటలు ముందే ఉండటం ఉత్తమం. -షేక్ స్పియర్
ఆలస్యంవల్ల ఫలితాలు ప్రమాదకరమైనవిగా ఉండవచ్చు. -షేక్ స్పియర్
కార్యహాని కలిగించే శక్తులలో ఆలస్యానిదే అగ్రస్థానం. -జాన్ పాస్టర్
విధిగా చేయాల్సిన పనిలో కూడా జాప్యం చేస్తే, కాలం ఆ పనిని నిస్సారంగా మార్చివేస్తుంది. -థామస్
జాప్యంతో మన శక్తులన్నీ బూడిదలో పోసిన పన్నీరులా, పగటిపూట వెలిగించిన దీపాల్లా అవుతాయి. జాప్యానికి ప్రమాదకరమైన ముగింపులుంటాయి. - షేక్ స్పియర్
జాప్యం హానికరమైనది. అది జాప్యం చేస్తున్న వారికి హాని కలిగిస్తుంది. -లూకన్
జాప్యం మూలంగా సులువైన పని కష్టతరమయితే, కష్టమైన పని అసాధ్యంగా మారుతుంది. -జార్జి క్లాడే

జీర్ణక్రియ

జీవితపు గొప్ప రహస్యం జీర్ణక్రియ. - సిడ్నీస్మిత్
నా దృష్టిలో ఆనందం అంటే మంచి జీర్ణక్రియనే. -లిన్ యుటాంగ్

మంచి జీర్ణక్రియ

ఆకలి పై ఆధారపడితే, ఆరోగ్యం ఆ రెండింటి పైనా ఆధార పడుతుంది. -షేక్స్ పియర్
జీవన సూత్రాలు మనం చెప్పే సిద్ధాంతాల కోసం పోరాడటం తేలిక. ఆ ప్రకారం బ్రతకటం కష్టం. -ఆడమ్
వెలుగు ఎక్కడ వుంటుందో, నీడ కూడా అక్కడే ఉంటుంది. -గాంధీజీ
ఈరోజే నీ చివరి రోజనుకొని ప్రతిదినం జీవించు.. ఒకేచోట కలకాలం నిలచిపోకు, నిరంతరం గమనశీలివిగా మారు. - రాహుల్ సాంకృత్యాయన్

దేవుడన మాతృదేశము, దేవతలన జల, యజ్ఞ దీక్షయనంగా సేవా వ్రత నిష్ఠయ, యివి జీవన సూత్రములుగా బ్రసిద్ధింగనుమా. -తుమ్మల సీతారామమూర్తి

తినడం కోసం జీవించగూడదు, జీవించడం కోసం తినాలి.- అనామిక

జీవితం

కొద్దిగా లోకజ్ఞానం, సహనం, హాస్యరసజ్ఞత ఉంటే నీవు హాయిగా జీవించగలవు. -సోమర్ సెట్ మామ్

పరీక్షించని జీవితం విలువైనది కాదు. - సోక్రటీసు

లాసభరిత జీవితం మానవ స్వభావానికి మత్తెక్కిస్తే, మానవ స్వభావానికి పిచ్చెక్కించే వాడు విరసుడు. ఇంక బైరాగి జీవనం అంటే నిరాశ చెందిన మానవ స్వభావం కలిగి ఉండటమే. -ఎస్.జె.విల్సన్

నిర్మలమైన పలుకుల కంటే నిర్మలమైన ఆలోచనలు మంచివి. నిర్మలంగా జీవించటం అన్నింటికంటే ఉత్తమం. -మెహర్ బాబా

జీవితం ఎంతో విలువైనది. ఆ విలువ తెలుసుకుని జీవితాన్ని ప్రేమించేవారు తమ సమయాన్ని పొరపాటున కూడా వృధాచేసుకోరు. -ఫ్రాంక్లిన్

జీవితానికి గొప్ప అర్థం భూతదయను కలిగి వుండటమే. -అబ్రహం లింకన్

జీవితం అంటే క్రియాశీలత, అది లేకపోవడం అంటే మరణమే. -లెవిస్ మారిస్

మంచి పేక ముక్కలను పట్టుకోవడంలో కన్నా, వాటిని చక్కగా ఆడుకోవటంలోనే జీవితం ఉన్నది. -జోష్ బిల్లింగ్స్

అదృష్టంతో పుష్కలంగా నిండిన గిన్నె వంటిది జీవితం. -బ్లాక్ లాక్

అనల్ప విషయాలతో కూడిన అద్భుత మూట వంటిది జీవితం. - ఓ.డబ్ల్యు.హోమ్స్

నీవు ఊహించిన దానికంటే జీవితం సులువైనది. నీవు చేయవలసిందల్లా అసాధ్యాన్ని ఆమోదించటం, అనివార్యాన్ని విడనాడటం, దుర్భరంతో సరిపెట్టుకోవడం. - కాథ్లిన్ నోరిస్

నేర్చుకోవడం, నేర్చుకోకపోవడం అన్న ప్రత్యామ్నాయాల మధ్య జీవితం వుంటుంది. అయితే, కొన్ని సమయాలలో నేర్చుకోవడం కన్నా, నేర్చుకోకపోవడమే ఉత్తమం. -బుల్వర్

జీవితం కన్నుల పండుగా కాదు, చక్కని విందూ కాదు. అదొక స్థితి. -జార్జి శాంతాయన

వంగు, విరగకు. -లా ఫొంటేన్

ఉత్తమ జీవితమే నిజమైన మతం. -థామస్ ఫుల్లర్

ఈ ప్రపంచం మనం క్రీడించే క్రీడాంగణం వంటిది. మన జీవితం ఒక శాశ్వతమైన శలవు దినం. -స్వామి వివేకానంద

జీవితం క్షణ భంగురం, భౌతిక సంపదలు నశ్వరాలు. పరులకై పాటుపడినవారే నిజానికి జీవించినవారు. మిగిలినవారు బ్రతికివున్నా చచ్చినవారితో సమానమే. -స్వామి వివేకానంద

చీకటి, వెలుగుల వలె బాధ, ఆనందం ఒక దాని తర్వాత మరొకటి వస్తాయి. ఎవరైతే వాటి ప్రభావాలకు సర్దుకుపోతూ, చెడు నుండి మంచిని పొందడం నేర్చుకుంటారో వారికే జీవనవిధానం తెలుస్తుంది.-స్టెర్నె

మన జీవితం అల్ప విషయాలతో ముక్కలు చెక్కలవుతుంది.-థోరిన్

చక్కగా క్రమబద్ధీకరించిన జీవితం శిఖరాన్ని ఎక్కడం వంటిదే. శిఖరం మొదటి కన్నా మధ్యలో కన్పించే దృశ్యం అందంగా ఉండగా, పైకి పోయే కొద్దీ అది మరింత మనోహరంగా ఉంటుంది. -విలియం లియాన్ ఫెల్ప్స

ప్రతి వ్యక్తి అప్పు పుచ్చుకునే వాడే, అనుకరించే వాడే. జీవితం ఒక నాటకం అయితే, వాఙ్మయం ఒక సూక్తి వంటిది. ఆ పాలరాయి, పాటిమట్టితో నిర్మించబడినది జీవితం. -నథానియల్ హాథోర్న్

మానవ జీవితంలో మూడు సంఘటనలు మాత్రమే ఉన్నాయి- జన్మించడం, జీవించడం, మరణించడం. అతని జననాన్ని గురించి అతనికి ఎరుకలేదు. బాధతో మరణిస్తాడు. కనుక జీవితాన్నే మరచిపోతాడు. -లా బ్రూయెరే

ఎలా జీవించాలన్నది నేర్చుకోవడమే నా వ్యాపారం, నా కల. -మాంటేగ్

వెనుదిరిగి గతాన్ని సంతృప్తిగా చూడగలగడం అంటే రెండు పర్యాయాలు జీవించడం వంటిదే. -మార్షల్

జీవితపు ప్రధాన వ్యాపారం జీవించటం, పనిచేయటం, ఏ పనీ లేకుండా ఉండటం, నిష్క్రమించటం. - జాన్ మార్లే

సంపన్నునిగా మరణించే కంటే, సంపన్నునిగా జీవించటమే మంచిది. -శామ్యూల్ జాన్సన్

ప్రతిదీ అస్తమిస్తుంది, ప్రతిదీ నాశనం అవుతుంది, ప్రతిదీ పతనం అవుతుంది. -ఫ్రెంచి సూక్తి

మన జీవితంలోని ముఖ్యమైన మూడు ఘట్టాలు - పుట్టుక, వివాహం, మరణం - సమంగా తర్కహీనమైనవే. -ఆస్కిన్ వో మాలే

మన జీవితంలో సగభాగం మన తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన అవివేకాన్ని వదిలించుకోటానికి సరిపోతే, మిగిలిన సగభాగం మన పిల్లలకు అజ్ఞానాన్ని నూరిపోయడానికి సరిపోతుంది. - ఐజాక్ గోల్డ్ బర్గ్

జీవితం ఒక కథ వంటిది. అదెంత సుదీర్ఘంగా వున్నదనే దాని కన్నా, అదెంత ప్రయోజనకరంగా ఉన్నది అన్నదే ముఖ్యం. -సెనెకా

గతం ఆధారంగానే మనం జీవితాన్ని అర్థం చేసుకోగలం. అయినా మనం జీవించాల్సింది మాత్రం భవిష్యత్తులోనే. - కియర్కే గార్డ్

క్షణ భంగురమైన ఈ జీవితంలో ఏమి చేయాలో మనకు తెలియక పోయినప్పటికీ, శాశ్వతమైన జీవితం కావాలని మాత్రం కోరుకుంటాము. -అనటోల్ ఫ్రాన్స్

ఎవరో ఒకరికి ఉపయోగపడేటట్లు నీ జీవితాన్ని మలచుకో.- ఎమర్సన్

మరణం కోసం చేసే ప్రయాణం జీవితం, జీవితం కోసం ఇచ్చే పాస్పోర్టు మరణం. -కాల్టన్

అసమగ్రమైన ప్రాతిపదికల ఆధారంగా సమగ్రమైన ముగింపు గల కళయే జీవితం. - శామ్యూల్ జాన్సన్

ఒక పని, ఒక నిద్ర, కొంచెం ప్రేమ - అంతే. అదే జీవితం. -మేరి రాబర్ట్స్ రైన్ హార్ట్

జీవితం అనేది బాధాకాదు, సంతోషమూ కాదు. అదొక ఉన్నతమైన అంశం. - సాహసంతోను, ఆలోచనతోను అందులోకి ప్రవేశించాలి. - డిటోక్విువెల్లి

జీవితం అనేది అందరి ముందు వయొలిన్ వాయించడం వంటిది. ఎవ్వరూ లేనప్పుడు వయొలిన్ నేర్చుకోవాలి. -శామ్యూల్ బట్లర్

జీవితం ఒక ఆస్పత్రి అయితే అందులోని ప్రతి రోగి తన మంచాన్ని మార్చుకోవాలని తాపత్రయపడుతుంటాడు. -చార్లెస్ బోదిలేర్

జీవితాన్ని మోసగించటం అసాధ్యం . జీవన సమస్యలకు పుస్తకం వెనుక సమాధానాలు ఉండవు. -కియర్క్ గార్డ్

నీ రోజువారీ జీవితమే నీకు దేవాలయం, మతం. -ఖలీల్ జిబ్రాన్

అస్పష్ట, అసంపూర్ణ ఉద్గ్రంథంలోని ఫుట్ నోట్సుల జాబితాల మొత్తాన్ని కలిపితే మానవ జీవితం అవుతుంది. – వ్లాదియర్ నొబొకోవ్.

మనం కోరుకున్నవి తరచుగా మనం ఊహించనివి ఎప్పుడూ జరుగుతాయి. -బెంజమిన్ డిజ్రాయలి

జీవితం ఒక అసాధారణ వ్యాపారం. -యూజిన్ అయినెస్కో

జీవితంలోని అన్ని రోజులూ జీవించు.-స్విఫ్ట్

మూర్ఖుల మహా నాటకరంగం మీదకు వచ్చినందుకు పుట్టగానే చింతిస్తూ, ఆక్రోశిస్తాం. - షేక్స్ పియర్

ఎక్కడ జీవితం ఉంటుందో, అక్కడ ఆశ ఉంటుంది. -టెరెన్స్

కళ జీవితాన్ని అనుకరించిన దానికన్నా ఎక్కువగా జీవితం కళను అనుకరిస్తుంది. -ఆస్కార్ వైల్డ్

ప్రాజ్ఞతతో గౌరవంగా, న్యాయబద్ధంగా జీవించనిదే ఆనందదాయకంగా జీవించటం అసాధ్యమౌతుంది. -ఎపిక్యురస్

నీటి బుడగ వంటి జీవితంలో ఇతరుల బాధల యెడ దయ, నీ విషయంలో ధైర్యం అన్న రెండు విషయాలు శిలలాగా దృఢంగా నిలుస్తాయి.-గార్డన్

నిరుపయోగమైన వ్యాకులతకు స్థానం లేని అతి సంక్షిప్త సమయమే జీవితం. -కింగ్ ప్లే

జీవితంలో అద్భుత ఫలితాల సాధనకు లోకజ్ఞానం, పట్టుదల అవసరం. - ఫెల్థాస్లే

నిండుగా నూరు సంవత్సరాలు జీవించాలని ఆశించు కాని, రేపే మరణించవచ్చు అన్న విషయాన్ని మరువక జీవించు. - హెండ్లీ

జీవితం అనే అరణ్యంలో సింహంలా సంచరించు.-వివేకానంద

జీవితం ఒక ప్రయాణం వంటిది. మంచి స్నేహితుల తోడుంటే ఆ ప్రయాణంలో మార్గాయాసమే ఉండదు. -ఐజాక్ మల్డిన్

చిన్న ఊరేగింపులాంటిది జీవితం. అదెంతో విచిత్రమైనది. - స్టీఫెన్ లీకాక్

అసంపూర్ణ ఆధారాల నుండి సంపూర్ణ నిర్ణయాలు గావించే కళయే జీవితం. -శామ్యూల్ బట్లర్

జీవితం శాశ్వతమైన అనుభూతి అనే ఏకైక సత్యాన్ని బోధిస్తుంది వేదాంతం. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

జీవితం మందకొడిగా ఉండడానికి కారణం తలంపు లేకపోవడమే. - జార్జి ఇలియట్

జీవితం యుద్ధమైతే పోరాడి గెలవాలి. నీ ప్రయత్నం ఆపనంత వరకు నీవు ఓడిపోనట్లే లెక్క. —నెహ్రూ

విశ్లేషణ పెరిగి సంశ్లేషణ తగ్గిపోవడంతో జీవిత సర్వస్వాన్ని గురించి సమీక్షించడానికి ఈనాడు ఏ ఒక్కరూ ధైర్యం చేయలేకపోతున్నారు. -విల్ డ్యూరాంట్

ఉత్తమమైన దానిని తప్ప మరి దేనినీ స్వీకరించనని పట్టుబడితే, మీరు దానిని తప్పక పొందగలుగుతారు. ఇదే జీవితపు అద్భుతం. -సోమర్ సెట్ మామ్

జీవితం ఒక మోసం; అదొక నకిలీ. -ఫ్రాంక్లిన్ పి.ఆడమ్స్

బక్కచిక్కిన జీవన రేఖను వడుకుటకు ఈ సంక్షోభం, కక్ష్యలు, కార్పణ్యాలు దేనికి? -బేకన్

భయభ్రాంతులను గొలిపే పోరాటాలు, పరుగులాటల మధ్య అమాయక సైనికులు ప్రాజ్ఞతతో గౌరవంగా, న్యాయబద్ధంగా జీవించనిదే ఆనందదాయకంగా జీవించటం అసాధ్యమౌతుంది. -ఎపిక్యురస్

నీటి బుడగ వంటి జీవితంలో ఇతరుల బాధల యెడ దయ, నీ విషయంలో ధైర్యం అన్న రెండు విషయాలు శిలలాగా దృఢంగా నిలుస్తాయి. నిరుపయోగమైన వ్యాకులతకు స్థానం లేని అతి సంక్షిప్త సమయమే జీవితం. -కింగ్ ప్లే

జీవితంలో అద్భుత ఫలితాల సాధనకు లోకజ్ఞానం, పట్టుదల అవసరం. - ఫెల్థాన్

నిండుగా నూరు సంవత్సరాలు జీవించాలని ఆశించు కాని, రేపే మరణించవచ్చు అన్న విషయాన్ని మరువక జీవించు. -హెండ్లీ

జీవితం ఒక ప్రయాణం వంటిది. మంచి స్నేహితుల తోడుంటే ఆ ప్రయాణంలో మార్గాయాసమే ఉండదు. -ఐజాక్ మర్డిన్

జీవితమనే అరణ్యంలో సింహంలా సంచరించు. వివేకానంద చిన్న ఊరేగింపులాంటిది జీవితం. అదేఎంతో విచిత్రమైనది. -స్టీఫెన్ లీకాక్

అసంపూర్ణ ఆధారాల నుండి సంపూర్ణ నిర్ణయాలు గావించే కళయే జీవితం. - శామ్యూల్ బట్లర్

జీవితం శాశ్వతమైన అనుభూతి అనే ఏకైక సత్యాన్ని బోధిస్తుంది వేదాంతం. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

జీవితం మందకొడిగా ఉండడానికి కారణం తలంపు లేకపోవడమే. - జార్జి ఇలియట్

జీవితం యుద్ధమైతే పోరాడి గెలవాలి. నీ ప్రయత్నం ఆపనంత వరకు నీవు ఓడిపోనట్లే లెక్క.

విశ్లేషణ పెరిగి సంశ్లేషణ తగ్గిపోవడంతో జీవిత సర్వస్వాన్ని గురించి సమీక్షించడానికి ఈనాడు ఏ ఒక్కరూ ధైర్యం చేయలేకపోతున్నారు. -విల్ డ్యూరాంట్

ఉత్తమమైన దానిని తప్ప మరి దేనినీ స్వీకరించనని పట్టుబడితే, మీరు దానిని తప్పక పొందగలుగుతారు. ఇదే జీవితపు అద్భుతం. -సోమర్ సెట్ మామ్

జీవితం ఒక మోసం; అదొక నకిలీ. -ఫ్రాంక్లిన్ పి.ఆడమ్స్

బక్కచిక్కిన జీవన రేఖను వడుకుటకు ఈ సంక్షోభం, కక్ష్యలు, కార్పణ్యాలు దేనికి? -బేకన్

భయభ్రాంతులను గొలిపే పోరాటాలు, పరుగులాటల మధ్య, అమాయక సైనికులు ఆరాటంతో పోరాటాలు జరిపే రాత్రుల్లలో మనం చిరుచీకటి కమ్ముకున్న మైదానంలో ఉన్నాం. -మాథ్యూ ఆర్నాల్డ్

జీవితం అంటే వంచన. ఆశతో మనిషి అవివేకి అవుతాడు. మనుషులు మోసగాళ్లనే నమ్ముతారు. అలా కొండంత ఆశతో 'రేపు'ను విశ్వసిస్తారు. కాని, ఆ 'రేపు' 'నిన్న' కన్నా ద్రోహిగా మారుతుంది. – డ్రైడెన్

ఎండిన రొట్టె, పరుండటానికి ఓ మూల ఇంత జాగా, నవ్వడానికి ఓ నిమిషం, ఏడ్వడానికి ఓ గంట, పీక్కుతినే బాధలలో ఓ పైసా ఎత్తు ఆనందం, ఇబ్బడి ముబ్బడిగా మూల్గులు, మచ్చుకైనా కానరాని మందహాసం - ఇదే జీవితం అంటే! -పాల్ లారెన్స్ డన్బ

నిరుపేదకు, స్త్రీకి, ఒంటరివానికి జీవితం భయంకరమైన చేదుగా వుంటుంది. -జాన్ మాస్ ఫీల్డు

జీవితాన్ని ప్రేమించడానికి ఓ జీవితకాలం కావాలి. -కె.ఎల్.మాస్టర్స్

ఎన్ని విషయాలను గురించి మానవుడు సిగ్గుపడతాడో, అతడంత గౌరవారువాడవుతాడు. -జార్జి బెర్నార్డ్ షా

నీవు జీవించు, ఇతరులను జీవించనిమ్ము. -జాన్ పుడ్నీ

ఉత్తమ జీవితానికి మార్గం విజ్ఞానం, ప్రేరణ, ప్రేమ. -బెర్ట్రాండ్ రస్సెల్

జీవితమనేది సుదీర్ఘ వ్యాధి వంటిది. -పోప్

జీవితం ఒక గొప్ప విద్యాలయం. అందులో నేర్చుకోగలిగినంత నేర్చుకోవచ్చు. -నెహ్రూ

గతించిపోయిన రోజులు జీవితం కాదు, గుర్తుంచుకోదగిన రోజులే జీవితం. -పాల్ లెంకో

మీ జీవితాలు స్వచ్ఛంగా, సన్మార్గంలో ఉంటేనే ఈ ప్రపంచం కూడా స్వచ్ఛంగా, సన్మార్గంలో ఉంటుంది. -స్వామి వివేకానంద

జీవిత వృక్షాన్ని ఆకళింపు చేసుకొన్నావా? లేక దాని కొమ్మల నీడన నిలబడి సంతృప్తి పడుతున్నావా? -బార్బడోస్ అడ్వకేట్

ఈ జీవితంలో ఎంత అనుభవమున్నా చాలదు. ప్రతి పొరపాటూ జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసే అవకాశం వస్తుంది. ఆ అనుభవం జీవితంలో మరెన్నటికీ అక్కరకు రాదు. -కొడవటిగంటి కుటుంబరావు

జీవితం అంటే ఏమిటో తెలుసుకునే సరికి సగం జీవితం అయిపోతుంది. -ఆంగ్ల సామెత

లైఫ్ కి గొప్ప థ్రిల్ నిస్తుంది మార్పు. - దాసరి ఝాన్సీరాణి

జీవితం మీద ప్రేమకంటే, ప్రేమమయ జీవితం మంచిది. -ఆంగ్ల సామెత

జీవితం మిధ్య; కొంచెం ప్రేమ, కొంచెం ద్వేషం - శుభోదయం. జీవితం క్షణభంగురం; కొంచెం ఆశ, కొంచెం కలలు గనడం - తరువాత శుభరాత్రి. -లియోడ మాంటెనెక్

జీవితం అంటే ఆవిరి - క్షణకాలం కన్పించి ఇట్టే మాయమవుతుంది. -బైబిల్

అనుభవంలో సాహసకృత్యం వంటిది జీవితం. చివరి క్షణం దాకా దానిని పట్టుకు వేలాడకుండా వుంటే ఏ క్షణాన్నైనా నిష్క్రమించడానికి నీవు సర్వసన్నద్ధుడవైనావన్న మాట. -డొనాల్డ్ సి.పిట్టీ

నడిచే నీడ లాంటిది, తల్లడిల్లుతూ, గర్వాతిశయంతో ఊగిపోతూ, తెరపై ఇలా కన్పించి, అలా కనుమరుగయ్యే నిస్సార నటుని వంటిది జీవితం. ఆగ్రహంతో, అరుపులతో మూర్ఖుడు చెప్పే అర్థం పర్థం లేని కథ అది. - షేక్ స్పియర్

పెక్కు రంగులు గల డోమ్ లాంటి జీవితం శాశ్వతత్వం యొక్క దేదీప్యమానమైన వెలుగుకు మాలిన్యం కల్గిస్తుంది. ఆత్మ గౌరవాన్ని, దేశంపట్ల ప్రేమను కోల్పోయి జీవించే జీవితం కంటే, అవమానకరమైన జీవితం సాహసికి వేరొకటి ఉండదు. - అంబేద్కర్

జీవితం అంటే ఏదో కాసేపు మండి ఆరిపోయే వెలుగు కాదు అదొక జీవనజ్యోతి, అఖండ జ్యోతి. -జార్జి బెర్నార్డ్ షా

అసంఖ్యాకమైన క్లిష్టమైన ఎత్తులు వేయడానికి వీలుగల చదరంగం వంటిది జీవితం. నీకు నచ్చిన ఎత్తుగడ వేసే స్వేచ్ఛ నీకు వున్నప్పటికీ, ఆ ఎత్తుగడలోనే భవిష్యత్ ఎత్తుగడలన్నీ దాగివుంటాయి. -షెల్లీ స్మిత్

జీవితం ఎక్కడుంది? జీవించడంలో దాన్ని పోగొట్టుకున్నాం. విజ్ఞానం ఎక్కడుంది? తెలివితేటల్లో దానిని కోల్పోయాం. తెలివితేటలు ఎక్కడున్నాయి? సమాచారంలో దానిని గుర్తించలేకపోయాం. -జార్జి ఇలియట్

జీవితం ఒక ఎడారి, అదొక ఏకాంతం. అత్యధిక సంఖ్యాకులతో మరణం మనల్ని కలుపుతుంది. -ఎడ్వర్డ్ యంగ్

జీవితంలో పెద్ద ప్రశ్న మృత్యువు. మృత్యువుకు సమాధానం జీవితం. -బార్బడోస్ అడ్వకేట్

నియమాలు లేని జీవనం చెల్లని నాణెం వంటిది. -శ్రీనాథుడు

జీవితాన్ని అనుభవించు, ఆనందించు కాని, అది నీ ఆంతరంగిక జీవితాన్ని సుసంపన్నం చేస్తుందో లేదో పరీక్షించుకో. -బార్బడోస్ అడ్వకేట్

సమదృష్టి ఆనందమయ జీవితానికి మూలాధారం. దానిని గుర్తుంచుకుంటే వర్తమానం, భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటాయి. -బార్బడోస్ అడ్వకేట్

ఉల్లాసంగా గడపడం ద్వారా జీవితపు కాలపరిమితి పెంచవచ్చు. -పాట్రిక్ మ్యాక్ గ్రేడీ

జీవితం ఎంత విలువైనదో, అంత చిన్నది. - డొరాధ స్ట్రేంజి

ఇతరుల పేరు ప్రఖ్యాతులను ఆధారం చేసుకుని జీవించే మనిషి జీవితం ఒక ఓటికుండ. –జువెకల్

మనిషి ఎల్లవేళలా సకల సుఖాలతో జీవించగలగడం దుర్లభం. -వాల్మీకి

యౌవనం పొంగే ఝరి, వార్ధక్యం ముసిరే నిశి, కాక మరేమిటి జీవితం? -పురాణపండ రంగనాథ్

పరస్పర సంబంధాల కొరకు ఉద్యమించడమే జీవితం. - జిడ్డు కృష్ణమూర్తి

మన జీవిత విలువను జీవించిన కాలాన్ని బట్టి కాక మనం చేసిన పనులనుబట్టి అంచనా వేస్తారు. - పెరిటన్
ఇజంలో ఇంప్రిజన్ అయితే, ఇంగిత జ్ఞానం నశిస్తుంది. ప్రిజం లాంటిది జీవితం, అది వేర్వేరు కోణాలు ప్రదర్శిస్తుంది. -దేవరకొండ బాలగంగాధర్ తిలక్
జనారణ్య సమాజంలో అర్ధనగ్న నృత్యం చేసే మత్తేభాలూ శార్దూలాలూ, ఆటవికంగా ఆడుకునే, ఆటవెలది జీవితం. -ముదిగొండ ఈశ్వరచరణ్
జీవితంలో దెబ్బలు తిన్న కొద్దీ నిశ్చలత పెరుగుతుంది. శిల్పానికి అందం రావాలంటే ఉలిదెబ్బలవసరం. -మాతృశ్రీ అనసూయాదేవి
జీవితంలో ప్రతి నిమిషం భగవదత్తం, మానవ సేవ కొరకది ఇవ్వబడింది. – గాంధీజీ
జీవితం సబ్బునీళ్ళ వంటిది. అట్టడుగున మురికి, దాని ఎగువగా నీరు, ఇంకా ఎగువ బుడగలు. -కొడవటిగంటి కుటుంబరావు
జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్ళిపోతూ ఉంటుంది. -త్రిపురనేని గోపీచంద్
మానవుని మనుగడ కడలి పై తేలియాడే నురగవంటిది. గాలి వస్తే అది గల్లంతే, మృత్యువు వస్తే అందరూ అంతే. -ఖలీల్ జిబ్రాన్
వ్యష్టిలో నుండి సమిష్టిలోనికి, స్వం' నుండి 'సోహం'లోనికి పరిణమించడమే ఈ జీవితం. - పురాణపండ రంగనాథ్
నీ దైనందిన జీవితంలో పగలు, రాత్రి రెండూ ఉన్నవి. దుఃఖం అనే ప్రతి పగటిని సుఖం అనే ఒక రాత్రి అనుసరించినట్లుగా, సుఖం అనే ఒక రాత్రిని దుఃఖమనే ఒక పగలు అనుసరిస్తుంది. -స్వామి రామతీర్థ
జీవితం కరిగిపోయే మంచు, ఉన్నదాంట్లోనే నలుగురికీ పంచు. - గోపాల చక్రవర్తి
జీవితం అశాశ్వతమైనది. అందుచేత పశ్చాత్తాపమవసరం లేకుండా పనులు పూర్తిచేసుకోవాలి. -విదురనీతి
తీపి కొంత, కొంత తిక్తము, పులుపింత, కొంతయుప్పు, గార, మింత వగరు, బ్రతుకు వేపపువ్వు పచ్చడి యగునోయి. -బండ్లమూడి సత్యనారాయణ చీకటి వెలుగుల రంగేళి జీవితమే ఒక దీపావళి. -సి.నారాయణరెడ్డి
జీవితం ఉల్లిపాయ. పొర పైని పొర వొలిచేస్తూ పోతే, నీకుగా చివరకు మిగిలేది ఏమీ ఉండదు. దాని ఘాటు తాలూకు కన్నీళ్ళు తప్ప. -ఇంద్రాకరరెడ్డి
ఏ సూత్రంలోకీ జీవితం ఇమడదు. -త్రిపురనేని గోపీచంద్
బ్రతుకు ఒక మొసళ్ళ మడుగులో ఈత! వాటి నోటిలో పడకుండా ఈదుకుంటూ పోతే దొరికిన కలువలు పోగుచేసుకోవడం ఒక పెద్ద కసరత్తు. -గుంటూరు శేషేంద్రశర్మ

చిక్కుపడిన దారపుండ జీవితం. ఒకటి విడదీసి చూడ వేరొకటిపడును. ఆత్రేయ కాంతి మనల్ని మోసగించినప్పుడు, జీవితం మాత్రం ఎందుకు మోసగించదు? -జె.బి.వైట్

జీవించడానికి అర్హులైన వారెవరూ భయపడకూడదు.-పుల్లర్

స్వాభిమానం, స్వీయ జ్ఞానం, స్వీయ నియంత్రణలు జీవితాన్ని స్వర్గధామం చేస్తాయి – సూక్తి

జీవితం అనే పందెంలో బాగా పరుగెత్తాను, ఆ జీవితపు పనిని చక్కగా చేశాను, జీవితంలో అన్ని విజయాలు పొందాను, చివరకు వచ్చింది విశ్రాంతి దశ. -ఎడ్వర్డ్ హేజెన్ పార్కర్

అనిశ్చితమైన యాత్ర వంటిది జీవితం. - షేక్స్పియర్

నా జీవితంలో ఏదైనా ఒక మంచి పని చేసి ఉంటే, నా ఆత్మసాక్షిగా పశ్చాత్తాపాన్ని తెలుపుతున్నాను. - షేక్ స్పియర్

సంపద ఎక్కడాలేదు. ఉన్నది జీవితం మాత్రమే. -జాన్ రస్కిన్

జీవితం క్షణ భంగురమైనది. ఇంద్రియాలు కాంతిహీనమైనవి. వృత్తి నిరుపయోగమైనది. మనకు తెలిసిందే తక్కువ. ఆ తెలిసింది కూడా మతిమరపు అనే ద్రోహి మూలంగా కృశించిపోతుంది. -జాన్ ఆఫ్ శాలిస్బరి

పదేపదే చెప్పి విసిగించే కథ వంటిది జీవితం. నిద్రతో తూలే మనిషి చెవిని బాధించేది అది. -షేక్ స్పియర్

ఏ ఒక్కడూ తన ఒక్కడి కొరకే జన్మించడు, తనతోనే జీవించడు.-ఫ్రాన్సిస్ క్వార్లెస్

జీవితం మార్పు చెందవచ్చు కాని అది ఎగిరిపోదు. ఆశ అంతర్ధానం కావచ్చుకాని, అది మరణించదు. సత్యానికి ముసుగు వేసినప్పటికీ అది ప్రకాశిస్తూనే ఉంటుంది. -పి.బి.షెల్లి

పుట్టడం, పెరగడం, కోరినది లభించకపోవడం, మరణించడం -ఇవన్నీ బాధలే. బాధ లేకుంటే జీవితమే లేదు. -శంకరాచార్య

మీ జీవితాలకు సంవత్సరాలు జతచేయడం కాదు, మీరు జీవించే సంవత్సరాలకు ప్రాణం పోయడమే ముఖ్యం. -అలెక్సిస్ కావెల్

అతి దగ్గరగా చూచినప్పుడు జీవితం విషాదంగా, దూరం నుండి చూచినప్పుడు సుఖాంతంగా కనిపిస్తుంది. -ఛార్లీ చాప్లిన్

చివరకు ఎవరి జీవితాన్ని వాళ్ళు తమ చేతులలోకి తీసుకోక తప్పదు.-ఆర్థర్ మిల్లర్

జీవితం అంటే జీవించడం కాదు, ఆరోగ్యంగా జీవించడమే జీవితం. -మార్షల్

నేర్పరితనం నెమ్మదిగా అబ్బుతుంది. జీవితం వేగంగా పరుగెడుతుంది. మనం నేర్చుకునేది స్వల్పం, మరచిపోయేది అధికం. -సర్ జాన్ డేవిస్

ఎన్ని భోగభాగ్యాలు కలవారైనా గడచిపోయిన తమ జీవితకాలాన్ని తిరిగి సంపాదించుకోలేరు. -ఆస్కార్ వైల్డ్

జీవిత చట్టం తర్కం.- సర్ ఎడ్వర్డ్ కోక్.
ఎన్ని రోజులు జీవించామన్న దానికన్నా, దానిని ఏ విధంగా ఉపయోగించుకున్నాము అన్నదాని పైన జీవితం విలువ ఆధారపడి ఉంటుంది. -మాంటేగ్
జీవితం ఒక కల వంటిది. మనం మేల్కొనే నిద్రించవచ్చు, నిద్రిస్తూనే మేల్కొనవచ్చు. -మాంటేగ్
ఆనందాలతో, బాధలతో గాట్లు వేయబడినదే జీవితం. -థామస్ మూర్
ఈ జీవితం ఒక సత్రం వంటిది. మనందరం బాటసారులం. -జేమ్స్ హోవెల్
ఈ పనికిమాలిన జీవితం ముందుగా వచ్చిన మరణం వంటిది. -గోథే
ఇప్పుడే ప్రారంభించిన జోక్ వంటిది జీవితం. -సర్ విలియం ఎస్. గిల్బర్ట్
కాఫీ చెంచాలతో నా జీవితాన్ని నేను కొలిచాను. -టి.ఎస్.ఇలియట్
ఒక ఘాతుకం తర్వాత మరొక ఘాతుకం వంటిది జీవితం. -ఎల్బర్ట్ హబ్బర్డ్
క్షణభంగురమైన ఈ జీవితానికి దీర్ఘకాలిక ఆశలు కలిగి ఉండటం సాధ్యపడదు. -హొరేస్
జీవితమంటే ఏడ్పు, కన్నీరు, చిరునవ్వులు. ఎటొచ్చి ఏడ్పుల భాగమే అధికంగా ఉంటుంది. -ఓ. హెన్రీ
మనం ఎప్పుడూ జీవించడానికి సిద్ధమవుతున్నామే కాని, నిజంగా జీవించడం లేదు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నా ప్రారంభంలోనే నా అంతం ఉన్నది. -టి.ఎస్.ఇలియట్
మానవ జీవితం నిరంతర రూపకం లాంటిది. -జాన్ కీట్స్
నేడు అమావాస్య వచ్చిందని బాధపడేకంటే, రేపు పున్నమి వస్తుందని సంతోషపడడమే జీవితం. -లాల్‌బహుదూర్ శాస్త్రి
జీవితమనేది నయం కాని జబ్బు వంటిది. -అబ్రహాం కోలే
ప్రతిరోజూ క్రొత్తజన్మ, ప్రతి రాత్రి క్రొత్త మరణం-అదే జీవితం. - డా|| ఓం ప్రకాష్ శర్మ
కన్పించనిది ఏదైనా జీవించనట్లేనని భావించబడుతుంది. -లా మాగ్జిమ్
జీవితం ఓ నాటకం వంటిది. ఇందులో చెడ్డవారికే మంచి పాత్రలు దొరకవచ్చు. -విలియం ఇంగే
జీవితం యదార్థం. దానికి చిత్తశుద్ధి వుంది. స్మశానం దాని లక్ష్యం కాదు, మట్టిలో నుండి వచ్చిన నీవు మట్టిలో కలవాలన్నమాట ఆత్మకు వర్తించదు. -లాంగ్ ఫెలో
జీవితం నిశ్చలం కాదు, నిత్య చలనం. ఒక పని తరువాత మరోపని చేస్తూ వెళ్ళు.- గోథె

జీవితం అనల్పమైనదని ఒక వైపు మధనపడుతూనే, మరోవైపు అశ్రద్ధతో కాలయాపన చేస్తూ మానవుడు తన అల్పజీవితాన్ని మరింత అల్పంగా కుదించుకుంటాడు. -విక్టర్ హ్యూగో

తాను తొలగి త్రోవ ఎవడిస్తాడు? దారిచేసుకొని పోవాలి. బతుకు ఒక పోరాటం. దానికోసం ఆరాటం పనికిరాదు. -కాళోజి నారాయణరావు

అలసిపోవడం అనే సుదీర్ఘ ప్రక్రియే జీవితం. - శామ్యూల్ బట్లర్

పుట్టడం నిజం, పోవటం కూడా నిజం. నట్టనడుమ పని నాటకం. - అన్నమాచార్య

జీవితంలో నీవు అలవరచుకోవలసినవి క్రమంగా ఆలోచించడం, సక్రమంగా, అమలుపరచడం, అప్రమత్తంగా ఉండటం. -నెహ్రూ

జీవితంలో కావలసింది అమాయకత్వం, ఆత్మవిశ్వాసం. ఇక నీకు విజయానికి తిరుగు లేదు. -మార్క్ ట్వైన్

సౌందర్య సత్యాల సమ్మేళనమే జీవితం. -రవీంద్రనాద్ టాగూర్

కలకాలం నిలిచిపోయే పనిని ఏదైనా చేయడంలోనే జీవితపు పరమార్థం ఉంది. -విలియమ్ జేమ్స్

సాధారణ జీవితం దానంతటదే ఒక బహుమతి. -శాంతాయన

కాళ్ళు తడవకుండా సముద్రాన్ని దాటగల మేధావి అయినా, కళ్ళు తడవకుండా జీవితాన్ని దాటలేడు. -కవి వసీరా

ఆటుపోట్లమయం జీవితం. సుఖ దుఃఖాలు, లాభ నష్టాలు, గెలుపు ఓటములు జీవితంలో ఇవన్నీ సహజం. -చిన్మయానంద

ఈ జీవితంలో భద్రత లేదు, ఉన్నదంతా అవకాశం మాత్రమే. -డగ్లస్ మెకార్డర్

ఒక విషయం వెంట మరొకటిగాసాగే పనికిమాలిన క్రమమే జీవితం. - శామ్యూల్ బట్లర్

బ్రతకాలనే లోభం విడనాడి బ్రతికిన వాడి బ్రతుకే బ్రతుకు. - గాంధీజీ

నిరర్థకమైన జీవితం మృత్యు సమానం.- గోధె

జీవితలక్ష్యాలు రెండు: కోరుకున్నవి సాధించడం; సాధించుకున్న వాటిని అనుభవించడం, జ్ఞానులకు మాత్రమే రెండవదాన్ని ఆచరించడం తెలుసు. -యల్.పి.స్మిత్

అనంతాలైన రెండు కాలాల మధ్య తళుక్కున మెరిసే కాంతి కిరణమే జీవితం.-కార్లైల్

ఏమీచేయకుండా గడిపిన జీవితంకన్నా, తప్పులతడకలతో గడిపిన జీవితం గౌరవనీయమైనది. -జార్జి బెర్నార్డ్ షా

ఆటలో మనకు ఏ పేకముక్కలు వస్తాయో ముందుగా తెలియదు. వచ్చిన ముక్కలతోనే ఆడాలి. జీవితం కూడా అలాంటిదే. -యూజినిలేర్

మనిషి ఎలా చనిపోయాడన్నది కాక, అతను ఎలా జీవించాడన్నది ముఖ్యం. -శామ్యూల్ జాన్సన్
జీవితంలో ఒక లక్ష్యం కల్గివుండటమే గొప్ప సంపదతో సమానం. -ఆర్.యల్.స్టీవెన్సన్
జీవితాన్ని పొడిగించడం కాదు, బాధను తగ్గించడమే ప్రధానలక్ష్యం. నా చికిత్స ద్వారా బాధనుంచి ఉపశమనం కలగకపోతే చికిత్స ఆపేయాలి. -క్రిస్టియన్ బెర్నార్డ్
పరీక్షించని జీవితం జీవించడానికి పనికిరాదు. -సోక్రటీస్
ఇష్టమైనది చేయడం కాక, చేయవలసి వచ్చిన దానిని ఇష్టపడడానికి ప్రయత్నించడమే జీవితరహస్యం. -డి.యం.క్రేక్
జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదన్నదే జీవితానికి ప్రధాన సూత్రం. -టెరెన్స్
నీ జీవితం నీ చేతిలో ఉంచుకొని ఇంకొకరిపై ఆధారపడాలనుకోవడం దండగ.-జార్జి
జీవించే ప్రతి ఒక్కటి ఒంటరిగా జీవించదు, తనకొరకు జీవించదు.- విలియం బ్రేక్
ఈ జీవితంలో నిజంగా నేర్చుకోదగినది ఏదీకూడా పాఠాలద్వారా అలవడదు. -ఆస్కార్ వైల్డ్
మరణానికి నీడవంటిది జీవితం. -సర్ థామస్ బ్రౌన్
బుద్ధి, అనుభూతుల సమన్వయ ఫలితమే జీవనసాఫల్యం. -జిడ్డు కృష్ణమూర్తి
జననమరణాలను మనం శాసించలేం కనుక మధ్యలోగల జీవితాన్ని గడపటం ఒక్కటే మార్గం. -శాంతాయన
జీవితాన్ని ప్రేమిస్తున్నావా? అయితే కాలాన్ని వృధా చేయకు. కాలమే జీవితం. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
జీవితంలో కొన్ని విషయాలున్నాయని, అవి జీవితంకంటే గొప్పవని నేను నమ్ముతాను. -ఎలియాస్ లైబర్మన్
చెట్టు పడిపోవటానికి ముందు వంగి, వడలిపోతుంది. -లార్డ్ బైరన్
గ్రహరాశులన్నీ ఒకదానితో మరొకటి గుద్దుకున్నప్పటికీ నిన్ను ఒక్కసారి మాత్రమే చంపగలవు.- కార్లైల్
మన జీవితాలలో మొదటి సగభాగం మన పెద్దలచే చెడగొట్టబడుతుంది, మిగతా సగాన్ని మన పిల్లలు చెడగొడతారు. -క్లారెన్స్.యస్.డారో
జీవితం క్షణికమని బాధపడుతున్నాం కాని, జీవితంలో ఎన్ని క్షణాలు వ్యర్థం చేస్తున్నాం? -సెనెకా
ఈ జీవితం ఒక నాటక రంగం. మనమంతా పాత్రధారులం. - షేక్ స్పియర్
జీవితాన్ని సార్థకం చేసుకున్నవాడు రెండు జన్మలు, రెండు జీవితాలు జీవిస్తాడు. - హెర్రిక్

ఏ పనైనా చేపట్టి తీవ్రంగా కొనసాగించాలంటే జీవితాన్ని ప్రేమించడం అవసరం. -శామ్యూల్ జాన్సన్

ప్రేమ నిమిత్తం ఆరాటం, జ్ఞానం నిమిత్తం అన్వేషణ, మానవజాతి పడే బాధపట్ల. భరించలేని జాలి- ఈ మూడు తపనలు నా జీవితాన్ని నడిపాయి. -బె ట్రాండ్ రస్సెల్

రేపటి జీవితం చాలా దూరం. నేడే జీవించు. -మార్షల్

జీవితం ప్రతిరోజూ నూతన కానుకలను అందిస్తుందిం. -మార్షల్

జీవితపు రంగులను గుర్తుంచుకోవాలి. అయితే చిన్నచిన్న వివరాలు వికృతంగా వుంటాయి కనుక వాటిని గుర్తుంచుకోకూడదు. -ఆస్కార్ వైల్డ్

జీవితం అంటే 'నేను' నుండి 'మనం' లోకి ప్రయాణించటమే. -సత్యసాయి బాబా

జీవితం మామూలు కొవ్వొత్తి కాదు, అదొక బ్రహ్మాండమైన టార్చిలైట్. దీన్ని భవిష్యత్ తరాలకు అందించే ముందు వీలైనంత గొప్పగా ప్రకాశింపజేయాలి. -జార్జి బెర్నార్డ్ షా

జీవితాన్ని జీవించడమే ప్రధానమైన విలువ. అందుకు అనుబంధమైన విలువలు - మారటం, ముందుకు పోవటం, రిస్క్ తీసుకోవడం. -త్రిపురనేని గోపీచంద్

జీవితపుదారులు చిక్కు పడిన దారాలు. నీ వాళ్ళెవరుకారో నీకు తెలియనీయదు. నీవు నిలబడ్డ భూమికూడా రేపు నీ కాళ్ళను వంచించదని చెప్పలేవు. -గుంటూరు శేషేంద్రశర్మ

మనం నిత్యం ఎదురయ్యే ఆటంకాలను అధిగమించి గెలవడం అనేది లేకపోతే, జీవితం చప్పగా, నిర్వికారంగా వుంటుంది. -నెహ్రూ

జీవితం కప్పులో నీళ్లవంటిది. ఏ అనుభవంలో పోస్తే ఆ ఆకృతి వస్తుంది. -ఎర్రంశెట్టి సాయి

గెంతుతున్న గుఱ్ఱాన్ని లాగటానికి ప్రయత్నించటం వల్లనే జీవితంలో సగం తప్పులు దొర్లుతుంటాయి. -ఆగస్టస్ విలియం హేగ్

నిద్రలో కలలుగని జీవితమంటే సౌందర్యమనుకున్నాను. మేల్కొని జీవితమంటే కర్తవ్యమని గ్రహించాను. -ఎలెన్.యస్.హూపర్

అనుకున్నది జరుగదు, తనకున్నది తప్పదు. -అమ్మ

ఆశ, అసంతృప్తుల కలయికయే జీవితం. -మాతృశ్రీ అనసూయాదేవి

జీవితంలో ముందుకు పోయే కొద్దీ క్రొత్త క్రొత్త పరిచయాలు ఏర్పరచుకోనివాడు ఏకాకిగా మిగిలిపోతాడు. -శామ్యూల్ జాన్సన్

మానవజీవితంలో మూడు ముఖ్య సంఘటనలు-ఎలా పుట్టాడో వాడికి తెలియదు, ఏ బాధతో పోతాడో తెలియదు. ఇక మిగిలిన జీవితంలో జీవించడమే మరచిపోతాడు. -సెనెకా

జీవితంలో అర్థంలేని పెద్ద ఆశయాలకంటే అర్థంగల చిన్నవిమేలు. -కార్ల్ జంగ్

జాగ్రత్తగా సరిచేస్తే మన శీలంలోగల గరుకులను జీవితం నునుపుగా చేయగల్గుతుంది. -స్వామి చిన్మయానంద

ఉదాత్త స్థితినుండి, పరిహాసస్థితికి చేరడానికి మధ్యలో ఒకే ఒక మెట్టు ఉంటుంది. -నెపోలియన్

కొద్దిగా లోకజ్ఞానం, సహనం, హాస్యరసజ్ఞత వుంటే నీవు ఎంతహాయిగా జీవించగలవో నీకే తెలుస్తుంది. -సోమర్ సెట్ మామ్

సుఖం వెంట దుఃఖం, దుఃఖం వెంట సుఖం ఉండి తీరుతుంది. ఎండవుంటే నీడ, వెలుతురుంటే చీకటి, జననముంటే మరణం తప్పవు. ఈ ద్వంద్వాలనుండి విడివడుటయే అనాసక్తి.- గాంధీజీ

మీ మరణం తరువాత కాటికాపరి కూడా దుఃఖించే విధంగా మీ జీవితాన్ని జీవించండి. -మార్క్ ట్వైన్

జీవిత చరిత్ర

మానవ జీవితంలోని ఒక్క ఉదంతం పెద్ద ఆత్మకథతో సమానం. -డబ్ల్యు.ఇ.ఛానింగ్

అధ్యయనాలన్నింటిలో జీవితచరిత్ర విశ్వవ్యాప్తంగా ఆనందదాయకమైన, లాభదాయకమైన అధ్యయనం. -థామస్ కార్లైల్

అసంఖ్యాక జీవిత చరిత్రల సమాహారమే చరిత్ర. -థామస్ కార్లైల్

నిజానికి చరిత్ర అన్నదిలేదు. ఉన్నవన్నీ జీవిత చరిత్రలే.- ఎమర్సన్

బాగా గడిపిన జీవితంలాగానే బాగా రచించిన జీవిత చరిత్ర కూడా అరుదు.-కార్టైల్

జీవిత చరిత్రలు తప్ప చరిత్ర చదవకు. సిద్ధాంతంలేని జీవితం అది. -బెంజమిన్ డిజ్రాయలి

జూదం

జూదాలు, వాదాలు వేదనను కలిగిస్తాయి. –అవ్వయ్యార్

జూదం దురాశకు బిడ్డ, అన్యాయానికి సోదరుడు, అనర్థానికి తల్లిలాంటిది. -బూకర్ వాషింగ్టన్

ఒకటి, రెండు పర్యాయాలు పావులు వేయడం గౌరవనీయుల ఆట అయితే, అవమానం అనే రహస్యగృహంలో పాపంతో ఆడేవాడు విజయం సాధించలేడు. -ఆస్కార్ వైల్డ్

జ్ఞానం

జ్ఞానంతో వ్యవహరించే మనిషి దర్జీ ఒక్కడే, ప్రతి పర్యాయం నా కొలతలు తీసుకున్న తర్వాతనే అతను దుస్తులు తయారుచేస్తాడు. ఇతరులందరూ పాత కొలమానాలతో చూస్తూ దానిలోనే నేను ఇమడాలని భావిస్తారు. -జార్జి బెర్నార్డ్ షా

జ్ఞానం లేని నైతిక నిష్ఠ లేక చిత్తశుద్ధి బలహీనమైంది, నిరుపయోగమైంది; చిత్తశుద్ధి లేని జ్ఞానం ప్రమాదకరమైంది, భయానకమైంది.-శామ్యూల్ జాన్సన్

గాజు ఇళ్ళలో నివసించేవారు కర్టెన్లు వేసుకోవడం నేర్చుకోవాలి. -ఆలివర్ హర్ఫోర్డ్

బల్ల పైన ఉన్నది అంత ముఖ్యమైనది కాదు. కుర్చీల పైన ఉన్నవే ప్రధానమైనవి. -డబ్ల్యు .ఎస్.గిల్బర్ట్

సమ దృష్టిని, సమన్వయ దృష్టిని, సమగ్ర దృష్టిని అలవరచగలిగినదే సరైన విజ్ఞానమవుతుంది.- నెహ్రూ

తెలివైన మనిషి ఎప్పుడూ గద్దించడు. ఎవరినీ అవమానించడు. -వావెనార్ గ్రూప్

వెలుతురు మనందరకు తెలుసు కాని, వెలుతురు అంటే ఏమిటో చెప్పడం సులువు కాదు. -శామ్యూల్ జాన్సన్

వినడం మూలంగా విజ్ఞానం, మాట్లాడటం మూలంగా పశ్చాత్తాపం కలుగుతాయి. -ఇటలీ సామెత

విజ్ఞాన సాధనకు ఏది అవసరం, ఏది ఉపయోగం, ఏది అలంకారప్రాయం అనే క్రమంవుంది. ఆ క్రమాన్ని మార్చడం అంటే భవంతిని పైనుండి కట్టడమే అవుతుంది. -లిడియ హెచ్.సిగార్నే

జ్ఞానాన్ని మించిన మహాశక్తి ప్రపంచంలో మరొకటి లేదు. - హాబ్స్

గుడిలో దేవుణ్ణి దర్శించేవారు భక్తులు. గుండెలో దేవుణ్ణి దర్శించేవారు జ్ఞానులు. -కొల్లిపర పాండురంగారావు

అంతరాత్మ లేకపోవడమే మేధస్సు యొక్క ఏకైక లోపం. నెపోలియన్ కు గల తెలివికి ధీటుగా హృదయం కూడా ఉన్నట్లయితే, ప్రపంచ చరిత్రలోని మహోన్నత వ్యక్తులలో అతడు ఒకడై ఉండేవాడు. -జె.ఆర్.లోవెల్

మిడిమిడి జ్ఞానంకన్నా అజ్ఞానమే మిన్న. -నైట్కీ

పుస్తక విజ్ఞానం పనికిమాలిన విజ్ఞానం. అదొక అలంకారంగా పనికి వస్తుందే కాని, పునాదిలా ఉపయోగపడదు. -మాంటేగ్

ఇతరులు విజ్ఞానులని తెలుసుకున్నవాడు, తనను గురించి తెలుసుకున్నవాడు విజ్ఞుడు. -లావోట్సే

ప్రతి చిన్న విషయం నుండి జ్ఞానాన్ని పొందగలవాడే విజ్ఞుడు. పాదరక్షలు, కుండ, అవివేకి, త్రాగుబోతు, మంచుకు తడిసిన కంబళి-మరి దేని నుండైనా విజ్ఞానాన్ని పొందవచ్చు. -రెబలైస్

వసారా కట్టకముందు విజ్ఞానాన్ని కాని, కలపను కొని ఉపయోగించకూడదు. -ఓ.డబ్ల్యు.హోమ్స్

లోకజ్ఞానం లేని విజ్ఞానం అజ్ఞానమే. క్రమం లేనప్పుడు అది వ్యర్థం. దయలేనప్పుడు మూర్ఖత్వము. మతం లేనప్పుడు అది మరణం. అయితే లోకజ్ఞానంతో కలసి విజ్ఞానం, క్రమ పద్ధతితో కలసి శక్తి, దాతృత్వంతో కలసి ఉపకారం, మతంతో కలసి సుగుణం ఉంటే జీవితం శాంతి అవుతుంది.- ఫర్రర్

మనం సంపాదించిన విజ్ఞానం క్రమ పద్ధతిలో అమర్చని, వస్తువుల వివరాల పట్టీలేని షాపులాగా ఉండకూడదు. మనకు ఉన్నదేదో మనం తెలుసుకోవడమే గాక, అవసరమైనప్పుడు దానిని ఉపయోగించుకోగలిగి ఉండాలి. -లైబ్ నిడ్జ్

తన భార్యకు అన్ని విషయాలు చెప్పే భర్తకు అతి స్వల్ప జ్ఞానం ఉంటుంది. -ఫుల్లర్

శ్రమ రూపము దాల్చనట్టి జ్ఞానంబంతయు మిధ్య. -కాళోజి

విజ్ఞానాన్ని సంపాదించి కూడా దానిని ఉపయోగించుకోనివాడు బరువుల్ని మోసే గాడిద వంటివాడు. తన వీపుమీద ఉన్నది పుస్తకాలైనది, కట్టెల మోపై నది గాడిదకు ఏం తెలుసు?-సాధి

చిన్న చిన్నగా, ఒక్కటొక్కటిగా నేర్చుకోవటమే విజ్ఞాన సముపార్జనకు ఉపయోగపడే కళ. -జాన్ లాక్

విజ్ఞానాన్ని పెంచుకోలేనప్పుడు క్రమంగా అది క్షీణిస్తుంది. -మది టాల్ముడ్

ఎక్కువగా నేర్చుకున్నదెవరు అనే ప్రశ్న కన్నా, చక్కగా నేర్చుకున్నదెవరు అన్నదే ముఖ్యం. -మాంటేగ్

నిశ్చితమైన పట్టుదలయే నిజమైన జ్ఞానం. -నెపోలియన్

శక్తి, క్రియాశీలతలకు మించిన జ్ఞానం లేదు. - డి.జి.మిథేల్

తాత్విక పరిశీలనకు ప్రాధమికావసరం నిర్భయమైన స్వతంత్ర బుద్ధి. -కారల్ మార్క్స్

క్లుప్తంగా చెబితే చక్కగా చదువుతారు. స్పష్టంగా వుంటే అభినందిస్తారు. అలంకారికంగా వుంటే గుర్తుంచుకుంటారు. నిర్దిష్టంగా ఉంటే దాని తేజస్సుతో ప్రభావితులౌతారు. -బ్రూస్ బర్టన్

విజ్ఞానం కాని, మూర్ఖత్వం కాని అవధులు దాటినప్పుడు హద్దులలో ఉంచవలసి వుంటుంది. -మాంటేగ్

జ్ఞానాన్ని మించిన మహాశక్తి ప్రపంచంలో మరొకటి లేదు.-హాబ్స్

ఉత్తమ ఆధ్యాత్మిక సత్యాలు నీవు ఆరంభంలోనే బోధించనేరవు. –స్వామి వివేకానంద

ప్రత్యేకమైన విధానాలతో ఆగిపోక, ఏకమైవున్న మూల సిద్ధాంతం వద్దకు వెళ్ళు. -స్వామి వివేకానంద

అగాధత్వంతో కూడిన విశాలత్వాన్ని సాధించు కాని, అగాధత్వాన్ని విస్మరించి కాదు. -స్వామి వివేకానంద

సృష్టికర్త సృష్టించిన దాన్ని గాక, సృష్టికర్తలోని విజ్ఞానాన్ని అన్వేషించు. -వివేకానంద

ఏ కర్మాచరణా నీకు ముక్తిని ఇవ్వలేదు. కేవలం జ్ఞానమే నిన్ను విముక్తుణ్ణి చేస్తుంది. -స్వామి వివేకానంద

అసామాన్యరీతిలో ఉన్న సామాన్య జ్ఞానాన్నే ప్రపంచం జ్ఞానం అని పిలుస్తుంది. -కోలరిడ్జ్

జ్ఞానం యొక్క మూలాధారం తెలిసినవాడు వివేకి. - ఏ.ఏ.హాడ్జి

వేరువేరుగా వుండే సమస్త వస్తువులలో పరమాత్మ ఏకమై ఉన్నదని తెలుసుకొనడం సాత్విక జ్ఞానం. -భగవద్గీత

తెలివి లైబ్రరీలలో నిద్రిస్తూ గురక పెడుతుంటే, జ్ఞానం అన్ని ప్రదేశాలలో జాగరూకతతో మేల్కొనే వుంటుంది. -జోష్ బిల్లింగ్స్

మండే అగ్ని ఏ విధంగా కట్టెల్ని భస్మం చేస్తుందో, అదే విధంగా జ్ఞానం అనే అగ్ని సమస్త కర్మలను భస్మం చేస్తుంది. -భగవద్గీత

సమస్త కర్మయు జ్ఞానమందు పరిసమాప్తిని బొందుచున్నది. -భగవద్గీత

జ్ఞానం అధికంగా వున్నచోట మాటలు తక్కువగా వుంటాయి. -సోఫోక్లిస్

సకాలంలో తెలివిగా వుండడంలోనే జ్ఞానం ఇమిడివుంది. - థియోడర్ రూజ్వెల్ట్

తన అజ్ఞానం గురించి తెలుసుకోవడమే మానవుని విజ్ఞానానికి బలమైన సంకేతం. -రోష్ ఫోకాల్డ్

వివేకికి ఏదీ నిరుపయోగమైనది కాదు. అతడు ప్రతి దానికి విలువ చేకూరుస్తాడు. -లా ఫౌంటేన్

ఎంత ఉపయోగించినా తరగని, అరగని ఉత్పత్తి సాధనం విజ్ఞానం ఒక్కటే. -జె.యం. క్లార్క్

జ్ఞాన పరాక్రమాల వల్ల బాలురైనా పూజింప బడతారు. -మహాభారతం

జ్ఞానాన్ని ప్రేమించు. అది నీకు ఘనత తెచ్చి పెడుతుంది. -సాల్మన్

జ్ఞానం అత్యంత విలువైన ఆభరణం. దానిని సంపాదిస్తే నీకు అవగాహన ఏర్పడుతుంది.- బైబిల్

మన విజ్ఞానమంతా మనల్ని గురించి మనం తెలుసుకోవడంలోనే ఉంది. -పోప్

విజ్ఞానాభిలాష కోల్పోయిన వారు వృద్ధులు విజ్ఞానాభిలాషులు సర్వదా యువకులు గానే ఉండిపోతారు. -హార్వే హుల్ మన్

నీవు విజ్ఞానవంతుడివి అయితే దానిని ఇతరులకు కూడా పంచు. -ఫుల్లర్

ఈ విశాల విశ్వంలో నాకొక్కటే తెలుసు. అదేమంటే నాకేమీ తెలియదని.-సోక్రటీస్

నేను ఎక్కువగా తెలుసుకునే కొద్దీ, నేను తెలుసుకోవాల్సిన విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయని తెలిసింది. -విల్ డ్యూరాంట్

మనకు ఏమి తెలుసునో అది తెలుసు అని తెలియడం, ఏది తెలియదో అది తెలియదని తెలియడమే నిజమైన విజ్ఞానం. -కన్ఫూషియస్

వేదాంతం నుండి న్యాయ, వైద్యశాస్త్రాలదాకా ఆద్యంతం చదివాను. ఇంత చదివినా గతంలో కన్నా నేను జ్ఞానిగా నిలబడలేకపోతున్నాను.-గోథె

క్షీణ ప్రతిఫల సూత్రం వర్తించని ఏకైక ఉత్పత్తి సాధనం విజ్ఞానం. -జె.యం. క్లార్క్

రాజ్యాలు, సింహాసనాల కంటే జ్ఞానానికే ప్రాధాన్యం ఇవ్వాలి. జ్ఞానం ముందు సంపదలు నిష్ప్రయోజనమైనవి. జ్ఞానం మానవులకు తరగని సంపద. -బుక్ ఆఫ్ విస్డమ్

తెలివైనవాడు పుస్తకాలనే కాదు, జీవితాన్ని కూడా చదువుతాడు. -లిన్ యుటాంగ్

తెలివైన వ్యక్తి తనకు కనిపించే వాటికన్నా అధికంగా అవకాశాలను సృష్టించుకుంటాడు. -ఫ్రాన్సిస్ బేకన్

మానవుని విజ్ఞాన సముపార్జన ముగిసినప్పుడు అతని జీవితం కూడా ముగిసినట్లే. -ఇ.ఎ.ఫిల్నే

విజ్ఞానం ఆత్మ సంబంధమైనది; సాక్ష్యానికి అందకుండా, దానికి అదే ఒక సాక్ష్యంగా నిలుస్తుంది. -వాల్ట్ విట్మన్

విజ్ఞానపు విలువ కాసులకు అతీతమైనది. -బైబిల్

కనిపించని వాటిని చూడగలిగినవాడే ద్రష్ట. - జొనథాన్ స్విఫ్ట్

మీ సమాధానం గరుత్మంతునివలె వేగంగాను, సూది మొనంత పదునుగాను ఉండాలి. -పట్టాభి సీతారామయ్య

దాహం కలవాడు నీటిని వెదికి పట్టుకుంటాడు. దాహం, ఆర్తి, ఆరాటం, ఆవేదన కావాలి. అపుడు జ్ఞానం అవతరిస్తుంది. -దాశరధి రంగాచార్య

జ్ఞానం ప్రధానమే గాని, కర్మహీనమైన జ్ఞానం నిరుపయోగం. -పులస్త్యస్మృతి

'నేను' ఎక్కడ పుడుతుందో చూడు, మనస్సు అక్కడే లయిస్తుంది. ఇదే జ్ఞానం. -రమణ మహర్షి

విజ్ఞానం ద్వారా బలమైన తాత్వికత, నిజాయితీ, బుద్ధికుశలత లభిస్తాయి. శ్రమపట్ల గౌరవం ఏర్పడుతుంది.-గోర్కీ

తెలివిగా ఉండు, యువకునిగా ఉండు కాని, ఎక్కువకాలం జీవించకు.- షేక్ స్పియర్

కొంతకాలానికి ఉపయోగపడే పడవ వంటిది విజ్ఞానం. అది తలపై మోయలేని బరువు కాదు. -బుద్ధుడు

విజ్ఞాన తృష్ణలేని మనిషి జీవితం ఎండిన నదివలె నిరర్థకం. -సి.వి.రామన్

నీ గడియారం లాగానే నీ విజ్ఞానాన్ని కూడా ఎప్పుడూ గుప్తంగా ఉంచుకో. ప్రదర్శన కొరకు బహిర్గతం చేయకు. - ఫిలిప్ డార్మెర్

తెలివితేటల ఔన్నత్యం వాటిని దాచిపెట్టుకోవడంలోనే ఉంది. -రోష్ ఫోకాల్డ్

ఒక రూపాయి జ్ఞానాన్ని ఉపయోగించడానికి పది రూపాయల వివేకం అవసరం అవుతుంది. -పర్షియన్ సామెత

అన్నం శరీరానికి ఆహారమయినట్లు, జ్ఞానం, చింతన ఆత్మకు ఆహారం. -గాంధీజీ

మనిషి తనమెదడు సారవంతం కావడానికి పర్సునంతా ఖాళీ చేసినా ఫరవాలేదు. విజ్ఞానం పైన పెట్టిన పెట్టుబడికి మంచి వడ్డీ దొరుకుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

తెలివైనవాళ్ళు దేనినీ నిరుపయోగమైన దానిగా పరిగణించరు. -జేమ్స్ ఎల్లిస్

జ్ఞానం ఎక్కువైన కొద్దీ ఆశ్చర్యం కూడా ఎక్కువవుతుంది. -ఛార్లెస్ మొయిగాన్

అనుభవించడం జరిగిన తర్వాత అది అనుభూతి అవుతుంది. అంటే గతానికి సంబంధించినది అయిపోతుంది. అది జ్ఞానం క్రింద చలామణి అవుతుంది. - జిడ్డు కృష్ణమూర్తి

కార్యాన్ని సాధించలేని జ్ఞానం నిష్ప్రయోజనం. జ్ఞాన రహితమైన కార్యం నిరుపయోగం. - నెహ్రూ

విజ్ఞానపు విత్తనాలను ఏకాంతంలో నాటవచ్చు కాని, సాగుచేయటం మాత్రం బహిరంగంగా చేయాలి. - శామ్యూల్ జాన్సన్

నీ సంపాదన అంతా ఇచ్చిఅయినా బుద్ధిని సంపాదించుకో. -బైబిల్

అన్ని ఐశ్వర్యాల కంటే, జ్ఞానైశ్వర్యం మేలైంది. -సత్యసాయి బాబా

విజ్ఞానం రెండురకాలు - విషయం మనకు తెలిసి ఉండటం, దానికి సంబంధించిన సమాచారం ఎక్కడ దొరుకుతుందో తెలిసి ఉండటం. -శామ్యూల్ జాన్సన్

అతనికి తెలుసు. తనకు తెలుసని కూడా తెలుసు. అతను విజ్ఞాని. అతనిని అనుసరించు. -లేడీ బర్టన్
చీకటికంటే వెలుగు ఎంత ప్రయోజనకరమో, బుద్ధిహీనత కంటే జ్ఞానం అంత ప్రయోజనకరం.-బైబిల్
గాలి, నీరు, వెలుతురు లాగా జ్ఞానం ప్రతివారికీ స్వాధీనం కావాలి. -చిలకమర్తి
అతను మనిషా, దేవుడా అన్నది నాకు ముఖ్యం కాదు. అతను విజ్ఞుడా, వెధవా అన్నదే నాకు ముఖ్యం.-విలియం బ్లేక్
చరిత్ర విజ్ఞానాన్ని, కవిత్వం హాస్యోక్తిని, గణాంక శాస్త్రం చతురతను, తత్వ శాస్త్రం నిగూఢతను, తర్కం పోరాట పటిమను పెంపొందిస్తాయి. -ఫ్రాన్సిస్ బేకన్
విజ్ఞానం ఒక్కటే ఆరోగ్యప్రదం. అదొక్కటే మానసికంగా నిన్ను బలవంతుణ్ణి, నిజాయితీపరుణ్ణి, బుద్ధిమంతుణ్ణి చేయగలదు. - గోర్కీ
జ్ఞానాన్ని పెంచుకునే వ్యక్తి బాధను కూడా పెంచుకుంటాడు. -బైబిల్
విజ్ఞానంలోను, ఆశ్చర్యంలోను నిజమైన ఆనందం వుంది. -ఫ్రాన్సిస్ బేకన్
మనిషికి విజ్ఞతను మించిన మిత్రుడు లేడు. అజ్ఞానాన్ని మించిన శత్రువు లేడు. -గురజాడ
మానవ విజ్ఞానం నీరులాంటిది. అది పైనుండి క్రిందకు రావచ్చు, క్రిందనుండి పైకి ఎగదన్నవచ్చు. ఒకటి ప్రకృతి సిద్ధంగా వచ్చేది రెండవది దైవ ప్రేరితం. -ఫ్రాన్సిస్ బేకన్
ప్రపంచంలో కత్తి, మెదడు అనే రెండే రెండు శక్తులున్నాయి. కాలక్రమేణా మెదడు పదునే కత్తి పదునును తగ్గిస్తుంది. -నెపోలియన్ బోనపార్టీ
విజ్ఞానం ఏమిచేయాలో అది చేస్తుంది. సామర్ధ్యం ఏమి చేయగలదో అది చేస్తుంది. - ఓవెన్ మెరిడిత్
నేర్చుకోవాలన్న బలీయమైన కోరిక ఉన్నచోట, తప్పనిసరిగా మంచి వాద ప్రతివాదాలు, మంచి రచనలు, మంచి అభిప్రాయాలు ఏర్పడతాయి. మంచివారి అభిప్రాయాలంటే అభివృద్ధి చెందుతున్న విజ్ఞానం అని అర్థం. -జాన్ మిల్టన్
మనం అనుకున్న దానికన్నా మనం తెలివైన వాళ్లం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
జ్ఞానం అధికమవడంతో మేధావులు పిచ్చివారవుతారు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
మీ అనంత విజ్ఞానానికి అవధులు లేని శక్తి ఉన్నది. - ఫ్రెడరిక్ విలియం ఫేబర్
నీకు నీవుగా ఉండటం అన్నదే ఈ ప్రపంచంలో తెలుసుకోవాల్సిన అత్యంత ముఖ్యవిషయం.-మాంటేగ్
విజ్ఞానమనేది ఏ ఒక్క దేశం సొత్తుకాదు. - ఛార్లెస్ చర్చిల్

విజ్ఞానం అంటే ఒక శాతం ప్రేరణ, తొంభైతొమ్మిది శాతం శ్రమించడం. -థామస్ ఆల్వా ఎడిసన్

స్వేచ్ఛ ఉన్నప్పటికీ అంకితమవ్వటమే జ్ఞాని లక్షణం. -స్వామి చిన్మయానంద

గ్రంథాలయాలలోని జ్ఞానమంతా నీమస్తిష్కంలో వుంది. దానిని దర్శించుకోగలగాలి. -స్వామి వివేకానంద

విజ్ఞానం ఒక అందమైన వస్తువు. -మోలియర్

విజ్ఞానానికి బరువు ఉంటే, విజయానికి వెలుగు ఉంటుంది. - ఫిలిప్ డార్మెర్

జ్ఞానం వున్నచోట శక్తి వుంటుంది. తెలివి వున్నచోట వెలుగు వుంటుంది. -బేకన్

మంచికీ చెడుకూ మధ్యగల తేడాను గుర్తించడమే జ్ఞానం చేసేపని. -సిసిరో

క్రమబద్ధమైన విజ్ఞానం లేనివ్యక్తిలో జ్ఞానం పెరిగే కొద్దీ అయోమయం మరింతగా పెరుగుతుంది. - హెర్బర్ట్ స్పెన్సర్

ప్రాపంచిక విషయాల నదిని దాటించేది జ్ఞానం అనే నావ తప్ప మరేదీ కాదు. -స్వామి చిన్మయానంద

విజ్ఞానాన్ని పంచవచ్చు కాని, తెలివిని పంచలేము. - హెర్మన్ హెస్సీ

భిన్నత్వంలో ఏకత్వాన్ని అన్వేషించడమే విజ్ఞానం. -స్వామి వివేకానంద

మన విజ్ఞానం పరిమితం; అజ్ఞానం అపరిమితం. -సర్ కార్ల్ పాపర్

మతాలన్నీ మాసిపోతాయి, జ్ఞానమొక్కటే నిలచి వెలుగుతుంది. -గురజాడ

సమస్త ప్రాణుల సుఖదుఃఖాలను తనవిగా తలచే జ్ఞాని మాత్రమే ఉత్తముడు.-భగవద్గీత

ఓ భగవాన్! "మార్చలేని అంశాలను అంగీకరించడానికి అవసరమైన ప్రశాంతతను, మార్చగలిగిన వాటిని మార్చే ధైర్యాన్ని, ఈ రెండింటికీ మధ్యగల తేడాను తెలుసుకోగల జ్ఞానాన్ని మాకు దయచేయి''. -రైన్ హోల్డ్ నైభర్

విజ్ఞానం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుంది గాని, గంతులు పెడుతూ పెరగదు. - టి.బి.బ్యారన్ మెకాలే

గొప్ప మేధస్సు నలిగిన దారిలో నడవదు. ఇంతవరకూ ఆవిష్కరించని దారుల్ని వెతుక్కుంటుంది.-అబ్రహం లింకన్

భ్రమలు విడిపోయే కొద్దీ జానం పెరుగుతుంది. -జార్జి శాంతాయన

ఏ తోటలో పూసిందైనా సరే గులాబీ అందంగా ఉన్నట్లే, ఏ దివ్వెనుండి వెలువడినా సరే కాంతి దివ్యంగా ఉంటుంది. -డా||సర్వేపల్లి రాధాకృష్ణన్

జ్ఞానమే శక్తి, అజ్ఞానమే నిర్బలత్వం. -చాందోగ్యోపనిషత్

విజ్ఞానం ద్వారా బలమైన తాత్వికత, నిజాయితీ, బుద్ధి కుశలత లభిస్తాయి; శ్రమపట్ల గౌరవం ఏర్పడుతుంది.- గోర్కీ

అసంఖ్యాక మేధావుల భావాలు, అనుభవాల క్రోడీకరణే మన విజ్ఞానం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

కృప దైవప్రాప్తి, విజ్ఞానం అంగడిలో దొరికే సరుకు. -ఆర్థర్ హ్యూబ్ కౌబ్

తెలివితక్కువవాడు ఒక గంటలో అడిగిన ప్రశ్నలకు, తెలివైనవాడు జవాబులు చెప్పడానికి ఏడేళ్ళు చాలకపోవచ్చు. -ఆంగ్ల సామెత

సొంత తెలివితేటలు కాని, నైతికబలం గాని లేని వ్యక్తి గొప్ప లోకజ్ఞానం కలవానిగా, మంచి అభిరుచులు కలవానిగా కీర్తించబడతాడు. -జార్జి బెర్నార్డ్ షా

చిన్న చిన్న మనసులకు కావలసింది అసాధారణ అంశాలు. పెద్ద మనసులు కోరుకునేది సాధారణ అంశాలు. -ఎల్బర్ట్ హబ్బర్డ్

విజ్ఞాన సముపార్జనకన్నా వినోదంపై ప్రజలు అధిక మొత్తాలు ఖర్చు పెడతారు. -జానీ కార్సన్

విజ్ఞానంతో కూడని నిజాయితీ బలహీనం, నిరుపయోగం కాగా, నిజాయితీ లేని విజ్ఞానం ప్రమాదభరితం, భయంకరం అవుతుంది.- శామ్యూల్ జాన్సన్

లోతులేని ఏరులో ప్రవహించే నీరు అతిగా గొణగగా, లోతైన నదిలో ప్రవహించే నీరు ప్రశాంతంగా పోతుంది. - ఫిలిప్ సిడ్నీ

ప్రాపంచిక విషయాలతో కూడిన తెలివితేటలు కలిగి ఉండు కానీ, ప్రాపంచిక తెలివితేటలు కలిగి ఉండవద్దు. -ఫ్రాన్సిస్ క్వార్లెస్

భౌతిక జ్ఞానమేమిటో తెలియనివాడు ఆధ్యాత్మిక జ్ఞానం సంపాదించలేడు. -బంకించంద్ర చటర్జీ

నన్ను నేను వ్యతిరేకిస్తాను. నేను చాలా పెద్దవాణ్ణి. నాలో అనంతాలు నిండి ఉన్నాయి. -వాల్ట్ విట్మన్

ఆచరణలేని విజ్ఞానం దీపం ముందు కూర్చుని కళ్ళు మూసుకోవడం వంటిది. -ఆర్యోక్తి

జీవితంబెల్ల బహుశాస్త్ర సేవలందు గడిపితి రహస్యములు చాల గ్రాహ్యంబులయ్యె, నిప్పుడు వివేక నేత్రంబు విప్పి జూడ తెలుసుకొంటిని నాకేమి దెలియదంచు. -దువ్వూరు రామిరెడ్డి

జ్ఞానం ఆలోచనామయమైంది. సేకరింపబడి జ్ఞాపకరూపంలో నిలువ వున్నదే జ్ఞానం. అది భౌతికాభివృద్ధిని ఇవ్వగలదే గాని, అంతరంగాన్ని రక్షించలేదు. - జిడ్డు కృష్ణమూర్తి

శ్రద్ధ గలవాడే జ్ఞానాన్ని పొందుతాడు. -భగవద్గీత

శీల రహితమైన విజ్ఞానం అపకారం కలిగించే శక్తి మాత్రమే. -గాంధీజీ

జ్ఞానం ఓడిపోయినచోట అద్భుతాలు వెల్లివిరుస్తాయి. -టాసిటస్

విజ్ఞత యొక్క లక్షణం అసాధ్యమైన విషయాలను నిర్వహించక పోవడంలోనే ఉన్నది. -థోరో
గింజ పట్టిన కంకి వంగునట్లు, జ్ఞానం కలిగిన వ్యక్తి నమ్రత కలిగి వుంటాడు. -స్వామి సుందర చైతన్యానంద
పండ్ల భారంచేత చెట్లు వంగి వుంటాయి. వినయ సంపన్నుడైన జ్ఞానికూడా అలాగే వుంటాడు. -రామకృష్ణ పరమహంస
అన్ని సంపదల కంటే జ్ఞాన సంపదమిన్న. -సోఫోక్లిస్
పెద్దల జ్ఞానాన్ని గురించి నాకు చెప్పకండి. వారి వెర్రిని గూర్చి, భయాన్ని గూర్చి, ద్వేషాన్ని గూర్చి చెప్పండి. మహాకాయుని పైన కూర్చున్న మరుగుజ్జు, మహాకాయునికన్నా దూరంగా చూడగలడు. -శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్
జడప్రాయంగా ఉన్న అమిత జ్ఞానంకన్నా చైతన్య రూపంలో ఉన్న పరిమిత జ్ఞానం మిన్నం. -ఖలీల్ జిబ్రాన్
నీటితో శరీరం శుభ్ర పడుతుంది. సత్యంతో మనసు ప్రకాశిస్తుంది. జీవుడు, తపస్సుతో తరిస్తాడు. జ్ఞానంతో బుద్ధి వికసిస్తుంది. - స్వామి సుందర చైతన్యానంద
జీవితంలో ప్రతిక్షణమూ ఏకత్వాన్ని దర్శించడమే జ్ఞానం. - హెర్మన్ హెస్
ఏమిటి, ఎందుకు, ఎప్పుడు, ఎట్లు, ఎచట, ఎవరు అనే ఆరుగురు నిజాయితీతో పనిచేసే సేవకులు నాకున్నారు. -రుడియార్డ్ కిప్లింగ్
విజ్ఞానం ఒక శక్తి అన్నాడు బేకన్. నిజానికి క్రియాశీలతయే శక్తి. అది జ్ఞానంవల్ల నడిపించ బడినపుడు దాని అత్యున్నత రూపం కనిపిస్తుంది. -టి.డబ్ల్యు.పామర్
తెలివి లేని వాళ్ళు బల్లగుద్ది చెబుతారు. తెలివైనవారేమో నోరు మెదపరు. ఇదే ప్రపంచానికి అరిష్టం. -బెర్ట్రాండ్ రస్సెల్
తెలివిగా ఉండు. దానికి భిన్నంగా ఆలోచించడం పిచ్చితనమౌతుంది. -ఎడ్వర్డ్ యంగ్
దేవుని రాజ్యం అయిన స్వర్గంలో మనిషి ప్రవేశించాలంటే అతడు మొదట అమాయకమైన పసిపాపగా మారాలనడం ఎంత సత్యమో, మానవ రాజ్యమైన విజ్ఞాన పరిధిలో ప్రవేశించడానికి కూడా అతడు ఆ విధంగా మారాలనడం అంతే సత్యం. -బేకన్
చక్కగా ఆలోచించడం తెలివైన పని. చక్కగా ప్లాన్ చేయడం మరింత తెలివైనది కాగా, చక్కగా నిర్వహించడం అన్నింటికన్నా విజ్ఞానదాయకమైనది. -పర్షియన్ సామెత
అత్యధికం అన్నది అత్యవసరం. -వాల్తేర్
జ్ఞానంతో సమానమైన పవిత్ర వస్తువు మరొకటిలేదు. -భగవద్గీత
తెలివైనవాడి బుర్రలో కూడా ఏదో ఒకమూల తెలివితక్కువతనం ఉంటుంది. -అరిస్టాటిల్
రికార్డు చేయబడిన అనుభవాలు, చరిత్ర ఉత్పత్తి చేసిన వస్తువే విజ్ఞానం. -థామస్ కార్లైల్

జ్ఞాపకం

జ్ఞానానికంతకూ తల్లివంటిది జ్ఞాపకశక్తి. -ఎఖిలస్
జ్ఞాపకశక్తి అనే కళ అంటే శ్రద్ధ అనే కళయే. -శామ్యూల్ జాన్సన్
గొప్ప జ్ఞాపకశక్తి రహస్యం శ్రద్ధ. ఒక పాఠ్యాంశంపై శ్రద్ధ ఉండాలంటే దానిపై మనకు ఆసక్తి ఉండాలి. మన మనస్సుకు హత్తుకున్న దానిని ఎప్పుడూ మరువలేము. -ట్రియాన్ ఎడ్వర్డ్స్
జ్ఞాపకశక్తి స్పష్టత, నియమము, ఆలోచనా క్రమం, క్రమపద్ధతి పై ఆధారపడి ఉంటుంది. లోపాన్ని తమ వివేచనలో ఉంచుకొని చాలామంది తమ జ్ఞాపకశక్తి క్షీణించిందని బాధపడతారు. కొందరు అన్నింటినీ అవగాహన చేసుకుంటారు కాని, దేనినీ నిలుపుకోలేరు. -ఫుల్లర్
గుండెల్లోని బరువు దించుకున్నాక, జ్ఞాపకాల పైన వాటి బరువు మోపకుంటే మంచిది.-షేక్ స్పియర్
ఒక వ్యాపారికి అత్యంత అవసరమైనది గొప్ప జ్ఞాపకశక్తి. -ఇ.బి.గోవింద్
మతిమరుపు మహా ప్రమాదకరం. ఏ వృత్తిలో పనిచేసే వ్యక్తికైనా గొప్ప జ్ఞాపకశక్తి ఒక వరంవంటిది. -సాటర్డ్ ఈవినింగ్ పోస్ట్
గుర్తు తెచ్చుకొని బాధపడేకన్నా, మరచిపోయి చిరునవ్వు చిందించడం మిన్న.-క్రిష్టియానా రోసెట్టి
మరచిపోయిన జీవిత పాఠాలే జ్ఞాపకాలు. -బార్బడోస్ అడ్వకేట్

డబ్బు / సంపద

మనం అసలు గురించి మాట్లాడతాం కాని, ఆసక్తి అంతా వడ్డీ మీదనే. -లాండర్
అధిక సంపదతో నిరు పేదగా జీవించడం నాకు ఇష్టం. -పాబ్లో పికాసో.
ప్రతి ఒక్కరికీ వారి శక్తి సామర్థ్యాలనుబట్టి, ప్రతి ఒక్కరికీ వారి అవసరాలను బట్టి సంపద అందించాలి. -కారల్ మార్క్స
భౌతిక సంపద సౌఖ్యాలను సమకూరుస్తుందే కాని, ఆనందాన్ని ఇవ్వలేదు. ఆధునిక మానవుడు ఎదుర్కొనే సమస్యలకు, అతని సంపదకు మధ్య యధోచిత సంబంధం ఉంది. -యోగిరామ్
నీ వద్ద డబ్బు వున్నంత కాలం నీవు పేదవైనా, భాగ్యవంతుడివైనా పట్టింపు లేదు. -జో.ఇ.లెవీస్
నీ సంపద దేవునికి చెందినది. కాబట్టి దాన్ని ఓ సంరక్షకుడిలా పరిరక్షించు. -వివేకానంద
మంచి భార్య, చక్కని ఆరోగ్యం - మనిషికి ఉత్తమ సంపదలు. -ఫుల్లర్

సంపద సాపేక్షమైనది. తక్కువ సంపద వున్నప్పటికి, అతి తక్కువ కోర్కెలు గలవాడు సంపన్నుడు కాగా, అధిక సంపద వున్నప్పటికీ అత్యధిక కోర్కెలు గలవాడు నిరు పేద అవుతాడు.-కాల్టన్

మార్కెట్‌కు రహదారి తెలుసుకోవడం అంత సులువైనది ధనార్జన. అది ప్రధానంగా కఠోర పరిశ్రమ, మితవ్యయం అనే రెండు ముఖ్య విషయాల మీద ఆధారపడి వుంటుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

సంపద యొక్క యోగ్యత దానిని సంపాదించడంలోను, ఆడంబరంగా ఖర్చుచేయడంలోను గాక, దానిని సద్వినియోగ పరచుకోవడంలో వుంటుంది. -సెర్వాంటెస్

డబ్బు ఏమైనా చెయ్యగలదు అన్నది ఈ ప్రపంచంలో ఓ పెద్ద మోసం. దానితో ఇతరులకు మంచి చెయ్యడం నేర్చుకున్న తర్వాతనే నాకు నిజమైన తృప్తి లభించింది. -సి.ప్రాట్

నిష్ప్రయోజనమైన పెద్ద మొత్తాలను దాచడం వలన మనకేమీ కీర్తి దక్కదు. - హెన్రీ ఫోర్డ్

సంపద దాని యజమానిని సేవిస్తుంది లేదా పాలిస్తుంది. -హోరేస్

అవివేకి జేబులోని బరువైన పర్సు భయంకరమైన ప్రమాదం వంటిది. -కంబర్లాండ్

నీవు సంపన్నుడవు కాదలిస్తే దాచుకోవడం, తీసుకోవడం గురించి యోచించు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

సంపాదించడం కన్నా దానిని నిలబెట్టుకోవడమే పెద్ద కష్టం. మొదటి దానికి అదృష్టం చేయూతనిస్తే, రెండవ దానికి తెలివితేటలు కావాలి. అందువల్లనే అవివేకులు కూడా సంపన్నులవడం, తెలివితక్కువతో పతనమవడం తరచూ చూస్తుంటాం.-దాసిల్

ఆత్మ సంబంధమైన అవసరాల్లో ఏ ఒక్క దానినీ డబ్బు తీర్చలేదు. -థోరో

తన అవసరాలకు మించి అధికంగా కలిగినవాడు సుదీర్ఘ ఆందోళనలకు గురవుతాడు. -జార్జి బెర్నార్డ్ షా

పేదరికం అన్న ఒకే ఒక అసౌకర్యాన్ని మాత్రమే సంపద తొలగించగలదు. -శామ్యూల్ జాన్సన్

అతి చౌకైన ఆనందాలు కలవాడు అత్యధిక సంపన్నుడు. - హెన్రీ డేవిడ్ థోరో

హడావుడిగా కూడబెట్టిన సంపద త్వరగా క్షీణించగా, అంచెలంచెలుగా ఎదిగింది ఇబ్బడిముబ్బడి అవుతుంది. ఈ సంపద కూడబెట్టినంత మాత్రాన ప్రవర్తన అభివృద్ధి చెందకపోవచ్చు కాని, ఆస్తి లేనిదే ప్రవర్తన అభివృద్ధి చెందడం అసాధ్యం. -డబ్ల్యు.జి.సమ్నర్

ఈ రోజుల్లో మనం రెండు విషయాలు తెలుసుకోవాలి. ఒకటి, పేదలు ఎలా జీవిస్తున్నారో సంపన్నులు తెలుసుకోవాలి; రెండు, సంపన్నులు ఎలా కృషి చేస్తున్నారో నిరు పేదలు అర్థం చేసుకోవాలి. -అట్కిన్సన్

కోరిన దానిని పొందగలగడం సంపద అయితే, అది లేకుండానే సాధించగలగడం అధికారం అవుతుంది. -జి.మేకొనాల్డ్
సంపన్నమైన హృదయం లేనప్పుడు సంపద వికారియైన బికారి అవుతుంది. -ఎమర్సన్
దాతృత్వానికి సరిపడిన సంపద గలవాడు అధిక సంపన్నుడు. -టి. బ్రౌన్
తన సంపదను ఎలా వినియోగిస్తున్నాడో తెలుసుకున్న తర్వాతనే, ఆ సంపదను గురించి గర్వపడే వ్యక్తిని అభినందించాలి. -సోక్రటీస్
ఒక వ్యక్తి యొక్క కోరికలకు, ఆయన ఆనందాలకు మధ్య గల సంబంధాన్ని బట్టి అతని సంపద లేక పేదరికం ఆధారపడి ఉంటుంది. -శామ్యూల్ జాన్సన్
పెద్ద విషయాలను వదిలి స్వల్ప విషయాలకై అతి జాగ్రత్తపడకు. సంపదకు రెక్కలుంటాయి. కొన్ని సమయాలలో అది దానంతట అదే ఎగిరిపోగా, మరికొన్ని సమయాలలో మరింత ధనాన్ని తీసుకురావడానికి దానిని ఎగిరేటట్లు చేయాలి. -బేకన్
సంపద చేకూరినప్పుడు అహం, గర్వం, నింద దరిచేరకుండా చూడు. -సిసిరో
సిరులను సంపాదించేది మనం, చెప్పేదేమో అదృష్టం అని. -డిజ్రాయలి
డబ్బు కాదు, ఆ డబ్బును స్వార్థంతో, దురాశతో అపరిమితంగా ప్రేమించడమే అన్ని అనర్థాలకు మూలం. -ఆర్టేమస్ వార్డ్
చేయగలిగినదంతా చెయ్యి, పొదుపు చేయగలిగినంత చెయ్యి, ఇవ్వగలిగినంత ఇవ్వు. -జె.వెస్లే
డబ్బుకు విలువ లేనప్పుడు అది ఉన్నవానికి కూడా విలువ ఉండదు. - ఎల్.స్టాంఫర్డ్
సంపదను సక్రమంగా వినియోగించగలిగినప్పుడు సేవకురాలిగా, ఆ నేర్పు లేనప్పుడు అది యజమానురాలిగా అవుతుంది. -హొరేస్
సిద్ధంగా ఉన్న సంపద అల్లాఉద్దీన్ అద్భుత దీపం లాంటిది. -బైరన్
చేతనైతే సన్మార్గాల ద్వారా, వీలు కాకుంటే ఏ మార్గం ద్వారానైనా డబ్బును సంపాదించు. -హొరేస్
శబ్ద చాతుర్యం గల ప్రేమ సంవత్సరాల తరబడి చెప్పగల విషయాలను మించి డబ్బు ఒక్క క్షణంలో చెబుతుంది. - హెన్రీ ఫీల్డింగ్
డబ్బుతో గాని, స్త్రీలతో గాని ముద్దులాడకు. ధనార్జన ఒక్కటే మానవ జీవిత లక్ష్యం కాదు. దయను పంచడమే మానవ జీవన ధ్యేయం అవ్వాలి. -శామ్యూల్ జాన్సన్
పైసల విషయంలో మనం జాగ్రత్త తీసుకుంటే, రూపాయలు తమ జాగ్రత్తను తామే తీసుకుంటాయి. -విలియం లౌండెస్
డబ్బును ప్రేమించడమే కాదు, దానిని కోరడం కూడా అనర్ధాలన్నింటికి మూలం. - శామ్యూల్ బట్లర్

డబ్బును పొదుపు చేస్తూ, ఖర్చు చేసే వ్యక్తి రెండు విధాలా ఆనందాన్ని. పొందుతాడు కనుక, అతడు అధిక సంతోషి అవుతాడు. - శామ్యూల్ జాన్సన్

మేధావి తన సంపదను హృదయంలో కాక, మెదడులో వుంచుకోవాలి. -స్విఫ్ట్

డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునే వాళ్ళు డబ్బు కోసం ఏమైనా చెయ్యగలరు. -లార్డ్ హాలిఫాక్స్

నా మీద ఖర్చు పెట్టిన డబ్బు నా మెడకొక గుదిబండ అవుతుంది. ఇతరుల కోసం నేను ఖర్చు చేస్తే దేవతల్లాగా నాకు రెక్కలొస్తాయి. -ఆర్.డి.హిచ్. కాక్

కొద్ది సంపదతో జీవించడం చేతకానివారు జీవితాంతం బానిసగానే జీవించవలసి వస్తుంది. -హొరేస్

అన్ని ప్రేమల్లోనూ గుడ్డితనం వుంటుంది కానీ, డబ్బు మీద గల ప్రేమ మరింత గుడ్డిది. -సౌత్

ఒక దేశం యొక్క రక్తమాంసాలే డబ్బు.-స్విఫ్ట్

సంపద మాయలా అదృశ్యమవుతుంది. -అరబ్ సామెత

సంపద అంత శక్తిమంతమైన ఆయుధం గాని, శత్రువు యొక్క గర్వాన్ని, విశ్వాసాన్ని తునాతునకలు చేయగల పదునైన కత్తి గాని మరొకటి లేదు. కనుక సంపాదించగలిగినంత సంపాదించు.- కురల్

ఇతరులతో పంచుకోని సంపద యౌవనాన్ని వృధా చేసుకున్న స్త్రీ వలె నిరుపయోగమైనది. – కురల్

సంపద అంత శక్తిమంతమైనది మరొకటి లేదు. పెద్ద మూర్ఖుణ్ణి కూడా అది గొప్పవానిగా తీర్చిదిద్దగలదు.-కురల్

ఆత్మ ఐశ్వర్యమే అసలైన ఐశ్వర్యం. -లూషియన్

ప్రేమించే తల్లిదండ్రులు, ఇంటినిండా పుస్తకాలు ఉన్న పిల్లలు ఎంతో ధనవంతులు. – శామ్‌లెవెన్సన్

మనఃశాంతిని మించిన సంపద లేదు. అది లేకుండా ఎన్ని సంపదలు ఉన్నా వృధా. - నెపోలియన్ హిల్

నేను కూడబెట్టిన ధనమే చెఱసాలలాగా నన్ను బంధించింది. నా ఖజానాయే నా కారాగృహం అయింది.-రవీంద్రనాద్ టాగూర్

ఆస్తి పెరిగిన కొద్దీ దానిని భక్షించేవారు కూడా ఎక్కువ అవుతారు. -బైబిల్

నీ నమ్మకాన్ని డబ్బులో ఉంచవద్దు. నీ డబ్బును నమ్మకమైన దగ్గర ఉంచు. -ఓ.డబ్ల్యు.హోమ్స్

డబ్బు మిక్కిలి సమభావనగల శక్తి. అది ఎవరి చేతుల్లో ఉన్నా ఆ వ్యక్తికి అధికారం ఇస్తుంది. -రోగర్‌స్టార్

మనిషి డబ్బుకోసమే పనులు చేయాలనుకోవడం జీవితంలో అన్నింటికన్నా పెద్ద పొరబాటు అవుతుంది. -సర్ విలియం రూట్స్

ఎండమావుల్లాగా సంసారం చంచలమైంది; సంపదలన్నీ క్షణభంగురాలు. -మహాభారతం

అధిక సంపద నిరు పేదను చేస్తుంది. -వోవిడ్

డబ్బు సంపాదన పైన నా కాలాన్ని వృధా చేయదలచ లేదు. -అగసిజ్

డబ్బును గురించి దైవం ఏమనుకుంటాడో అని తెలుసుకోదలిస్తే, ఆయన డబ్బు బాగా ఇచ్చిన వారిని చూడు. -ఆంగ్ల సూక్తి

పైకి, క్రిందకు, లోనికి, బయటకు - డబ్బు పోయే మార్గం అదే! -మండాలె

మేధావులు చెప్పగలిగిందంతా తీరికగా చెప్పనివ్వండి. అయితే మనిషికి డబ్బే ప్రధానమన్న యదార్థాన్ని మాత్రం మరచిపోకండి. -విలియం సోమర్ విల్లె

డబ్బు విషయంలో మనుషులందరిది ఒకే మతం.- వాల్తేర్

సంపన్నుడిగా స్వర్గస్థుడయిన వాడు సిగ్గుతో మరణిస్తాడు. -ఆండ్రూ కార్నిగే

సూది బెజ్జం గుండా ఒంటె సులభంగా పోగలదేమో కాని, సంపన్నుడు దైవసన్నిధిని చేరడం మాత్రం అసాధ్యం. -బైబిల్

ధనం వలన ధర్మం, ఆచరణ వలన విద్య, ఔదార్యంచేత రాజు, సుశీలురైన స్త్రీల వలన గృహం రక్షింపబడుతున్నాయి. -చాణక్యుడు

ఆపత్కాలం కొరకు ధనాన్ని నిల్వచేయాలి. -చాణక్యుడు

మనిషి ఈ నాటిలాగా ఏకాకిగా, సంకుచితంగా మునుపెన్నడూ లేడు. ఇది రాక్షస ఉత్పత్తి యుగం. ఇందులో డబ్బు తప్ప మనిషి, మానవత్వం కనీసం మచ్చుకైనా ఉండవు. -దాశరధి రంగాచార్య

విద్యచేత విఱ్ఱవీగువారు కులము గలుగువారు గోత్రము గలవారు పసిడిగల్గు వాని బానిస కొడుకులు. -వేమన

డబ్బులేని గౌరవం రుగ్మత వంటిది. -జీన్ రేసిన్

యజమాని శ్రమించకుండా అతని ఆస్తి పెరుగుతున్నట్లయితే, ఆ ఆస్తి అతనికి చెందకూడదు. - జాన్ స్టువర్ట్ మిల్

సంపద అంతా దొంగతనమే. -ప్రాథాన్

సంపదను స్వర్గం విలువైనదిగా భావించి ఉన్నట్లయితే, పనికిమాలిన వారికి దానిని ఇచ్చి ఉండేది కాదు. -జొనథాన్

ధనికుల సంపద పై పేదలకు అధికారం లేనివిధంగానే, సంపన్నులకు, నిరు పేదల శ్రమశక్తి పై ఏమాత్రం అధికారం ఉండకూడదు. -జాన్ రస్కిన్

సంపదను సృష్టించకుండా అనుభవించే హక్కు మనకు ఎలా లేదో, అలానే ఆనందాన్ని సృష్టించకుండా దానిని అనుభవించే హక్కు లేదు. -జార్జి బెర్నార్డ్ షా

ధనం ఆహారాన్నిస్తుంది కానీ, ఆకలినివ్వదు; మందుల నిస్తుంది కానీ, ఆరోగ్యాన్నివ్వదు పరిచయస్తులనిస్తుంది కానీ స్నేహితులనివ్వదు. –కాల్టన్

ధనం అన్ని అనర్థాలకు మూలం. అది మాయామోహాల్ని ఆవరింపచేస్తుంది. ధన సంపాదన వలన దుఃఖంతో మనిషి వ్యర్థుడౌతాడు. -మహాభారతం

నీ టోపీ క్రింద నీ సంపద అంతా వున్నది. -జాన్ ఓల్డ్ దామ్

డబ్బు సమకూరినట్లుగానే విజయం ద్వారా విజయం సిద్ధిస్తుంది. -సెబాస్టియన్ ఛామ్ ఫోర్డ్

నేను నీరు త్రాగే ఈ గ్లాసు పెద్దది కానప్పటికీ, కనీసం అది నా సొంతం అయ్యింది. -ఆల్ ఫ్రెడ్ సంపదకోసం సుగుణాన్ని, అధికారం కోసం స్వేచ్ఛను అమ్ముకోకు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

తనకంటూ సొంతంగా ఏమీలేనివాడే ఈ ప్రపంచంలో అత్యంత ధనవంతుడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

తన ధనం విలువ ఎంత అల్పమైనదో రోగ గ్రస్తుడైన ధనవంతునికి తెలిసివస్తుంది.-ఛార్లెస్ సి. కాల్టన్

అసలు పై నాకు అసలు నమ్మకం లేదు. వడ్డీ పైనే మోజు ఎక్కువ. -లోవెల్

డబ్బు ఎరువు లాంటిది. చుట్టూ వెదజల్లితే ఎంతో మేలు కలిగిస్తుంది. ఒకచోట పేరబెట్టి వుంచితే భరించరాని కంపు కొడుతుంది. -క్లింట్ మన్చిసన్

డబ్బు తేనెలాంటిది. ధనవంతుడు జోక్ వేస్తే ఎప్పుడూ నవ్వు వస్తుంది. -టి.ఇ.బ్రౌన్

చేయి, కాలువంటిది డబ్బు. ఉపయోగించకపోతే అది పనికిరాకుండా పోతుంది.- హెన్రీ ఫోర్డ్

డబ్బు స్నేహితులను కొనలేదు కాని, మంచిరకం శత్రువులను అందిస్తుంది. -మిలిగాన్ స్పైక్

భోగాలు అతిథిలా వచ్చి అతిధేయిగా మారడానికి ఆరాటపడి, మనల్ని బానిసగా మార్చటానికి ప్రయత్నిస్తాయి. -స్వామి చిన్మయానంద

డబ్బు చేయలేనిదేదీ లేదు. అది ఇస్తుంది, తీసుకుంటుంది. మూర్ఖుల్ని, వివేకవంతుల్ని కూడా అదే సృష్టిస్తుంది. -ఎల్.ఎ స్ట్రేంజ్

మన సంపద తరచూ మనకు ఉచ్చులా మారడమే కాకుండా, ఎప్పుడూ ఇతరుల్ని మన పైకి రెచ్చగొడుతూ ఉంటుంది. – కాల్టన్

సంపదలు రెక్కలు వచ్చి ఎగిరిపోవచ్చు. కలకాలం నిలిచేది సత్ప్రవర్తన మాత్రమే. -అబ్రహాం లింకన్

డబ్బు ఆరవ ఇంద్రియం లాంటిది. అది లేనిదే మిగతా ఇంద్రియాలను పూర్తిగా వాడుకోలేము. -సోమర్ సెట్ మామ్

డబ్బు మనస్తత్వం విచిత్రమైనది. కొంత డబ్బు నీ వద్దకు చేరితే అంతకంటే ఎక్కువ ఉన్నవాళ్ళను చూసి అసూయపడతావు. అలానే నిన్ను చూసి నీ కంటే పేదలు అసూయపడతారు. -స్వామి చిన్మయానంద

డబ్బు జడత్వాన్ని పెంచుతుంది. -ఆల్డస్ హక్స్ లి

తర్కంకన్నా డబ్బుతో మనుషుల్ని త్వరగా ఒప్పించగలం. -యురిపిడస్

ఎన్ని మంచి లక్షణాలున్నప్పటికీ డబ్బుపై వ్యామోహం అన్న కోరికతో సరితూగలేవు. -జిమ్మర్ మన్

స్థిరత్వం లేని సంపదను స్థిరంగా ఉండే పనులకోసం ఉపయోగించు. -తిరుక్కురళ్

నైతికంగా దిగజార్చటంలో డబ్బును మించింది మరొకటి లేదు. -సోఫోక్లిస్

ధనవంతుడికి చీమకుట్టినా నగరం అంతా తెలుస్తుంది. పేదవాడిని పాము కాటేసినా ఎవరికీ తెలియదు.-లెబనీస్ సామెత

చాలా లోపాలను డబ్బు కప్పిపుచ్చగల్గుతుంది. -సర్వాంటెస్

మన ధనాన్ని అదుపు చేసుకున్నంత కాలమే మనం ధనవంతులం. అలా కాకమన ధనం మనల్ని అదుపు చేయడం ప్రారంభించిన రోజున మనం నిజంగా పేదవాళ్ళం. -ఎడ్మండ్ బర్క్

ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన గానీ, ఆదాయం గానీ కాదు. అతని ఆదాయానికి, ఖర్చులకు మధ్య ఉన్న వ్యత్యాసం మాత్రమే. - హెచ్.డబ్ల్యు .బీచర్

డబ్బుతో కొనే వస్తువులను కొనడం మంచిదే కాని, డబ్బుతో కొనలేని వస్తువులను పోగొట్టుకోవడం మాత్రం మంచిది కాదు. - షేక్ స్పియర్

ప్రేమకులాగానే యుద్ధానికి కూడా ప్రేరకం డబ్బు. -జార్జి ఫర్కుహార్

శ్రమపడకుండా వచ్చిన సంపద చెరుస్తుంది, బలహీన పరుస్తుంది. -గిరిలాల్ జైన్

గవ్వలేకపోతే గడియ గడవదు. గవ్వలేకపోతే నవ్వులపాలవుతాం. గవ్వలుంటేనే గమ్మత్తులెన్నైనా. -బండ్లమూడి సత్యనారాయణ

మనుషులు నకిలీ నోట్లు తయారుచేస్తారు. అలాగే, నోట్లు నకిలీ మనుషుల్ని తయారుచేస్తాయి. -సిడ్నీ హారిస్

తనతో మరీ ఎక్కువ అవసరం ఉన్నవారి వద్దకు లక్ష్మి ఆఖరుకు వస్తుంది. -కొడవటిగంటి కుటుంబరావు

డబ్బు, కాలం- ఈ రెండూ మనిషి జీవితంలో అతి బరువైన సమస్యలు. ఆ రెండింటిలో ఏదో ఒకటి అవసరానికి మించి ఉండి, దాని ఉపయోగం తెలియకపోతే అంతకన్నా దురదృష్టం మరొకటి ఉండదు. -జాన్సన్

వచ్చినపుడు పాపాలను తోడుతెచ్చి ఒంటరిగనె వెళ్ళునంట ధనము. -ఆత్రేయ

కలియు కానలేడు కదిలింప డానోరు వినియు వినగలేడు విస్మయమున సంపద గలవాని సన్నిపాతంబిది. -వేమన

డబ్బుగలవాడు దానిని భద్రపరచు కోవడంలో దిగులుపడతాడు. లేనివాడు అదిలేనందుకు దిగులుపడతాడు. -హబ్బర్డ్

ప్రపంచ దేశాలన్నింటికీ అర్థమయ్యే భాషలో డబ్బు మాట్లాడ గలుగుతుంది. -ఆఫ్రాటెన్

డబ్బు అడుగులేని సముద్రం. దానిలో నీతి, నిజాయితీ, గౌరవం, సత్యం అన్నీ మునిగిపోతాయి. -థోరో

ధనానికెవడు దాసుడుకాడో, ధనమెవరికి దాస్యం చేస్తుందో వాడే నిజమైన మానవుడు. -రామకృష్ణ పరమహంస

డబ్బు ఒక మంచి నౌకరు కాని, చెడ్డ యజమాని. -జిడ్డు కృష్ణమూర్తి

డబ్బు విలువ మరిదేనికీ లేదు. ఏ మాత్రం విలువలేని వ్యక్తికి కూడా కొండంత విలువ కలిగించేది ఆ డబ్బే. - గాండేకర్

ఒక జాతికి, ఒక వ్యక్తికి కూడా నైతిక ఆరోగ్యమే నిజమైన సంపద. -స్వామి చిన్మయానంద

ధనం చెప్పులాంటిది. తక్కువైతే చాలదు, ఎక్కువైతే పడతాము.-సత్యసాయిబాబా

సంపదపై మనకు గల వ్యా మోహమే సమస్యలన్నింటికీ మూలం. -బైబిల్

చెడ్డ అభిరుచి అంటే ఏమిటో తెలుసుకోవాలంటే ఐశ్వర్యవంతుల ఇళ్ళకు, వెళ్ళి చూడు. -లీ కార్చు సైర్

పైసాలో పరమేశ్వరుడిని చూడటం, పరమేశ్వరుని విస్మరించడం వంటిదే. - గాంధీజీ

డబ్బు అచ్చం శృంగారం వంటిదే. అది లేనప్పుడు దానిని గురించే ఆలోచిస్తాము ఉంటే ఇతర సంగతుల గురించి యోచిస్తాము. -జేమ్స్ బాడ్విన్

డబ్బు దండిగా వున్నపుడే మిత్రులు మెండుగా వస్తారు. -బైబిల్

డబ్బుకాదు, దాని పై గల ప్రేమ, మోహం, దురాశయే అన్ని అనర్థాలకు హేతువులు. -హాథోర్న్

మనిషి డబ్బుకోసం అర్రులు చాచి పరుగులు తీస్తే డబ్బు పిచ్చివాడు. నిల్వచేస్తే పెట్టుబడిదారు. ఖర్చుచేస్తే విలాసపురుషుడు. సంపాదించకపోతే . దురదృష్టవంతుడు. సంపాదనకు

ప్రయత్నించకపోతే ఆశయం లేనివాడు. శ్రమించకుండా సంపాదిస్తే పరాన్నభుక్కు. జీవితమంతా శ్రమించి దాచుకుంటే తెలివితక్కువవాడు అని అంటారు. -విక్ ఆలివర్

డాబు / బడాయి

బడాయి కొట్టకు. విజిల్ రైలును లాగదు. -హారీ థామ్సన్

ప్రపంచం లేకుండా తాను జీవించగలనని ఊహించేవాడు ఆత్మద్రోహం చేసుకుంటే, తాను లేకుండా ప్రపంచమే ఉండదని భ్రమించేవాడు ఘోరతప్పిదాన్ని చేసినవాడవుతాడు. -రోష్ ఫోకాల్డ్

ప్రగల్భాలు అంతమైన చోట హుందాతనం ప్రారంభమవుతుంది. -ఎడ్వర్డ్ యంగ్

ముడి బంగారం కంటే మెరుగు పెట్టిన ఇత్తడినే ఎక్కువమంది కోరుకుంటారు. -ఛెస్టర్ ఫీల్డ్

డంబం అసత్యానికి పై తొడుగు. -గాంధీజీ

సొంత గొప్పతనం లేనివారు వారి పెద్దలను గురించి చెప్పుకుని గర్విస్తారు. అలాంటివారు భూమిలోని బంగాళదుంపలా అంధకారంలో ఉంటారు. -సైరస్

తగాదాలు

తగాదా మూలంగా సమస్య పరిష్కారమైతే, ఆ తగాదా మంచిదే. -చాణక్యుడు

తగాదాలలో తలదూర్చే ముందు జాగ్రత్తపడు. తలదూర్చిన తర్వాత ప్రత్యర్థి గుండెల్లో నిద్రపో. -షేక్స్పియర్

పోట్లాట ప్రారంభం కాగానే యదార్థం దాదాపు అంతర్ధానమైపోతుంది. - సైరస్

ఇతరుల కలహాల మధ్య కాలు పెట్టే వాళ్ళు తరచుగా తమ ముక్కు వెంటకారే రక్తాన్ని తుడుచుకోవాల్సివస్తుంది.-జానగే

తత్వశాస్త్రం

ఎన్ని విషయాలను వివరించింది అన్నది ఏమతానికైనా, తత్వశాస్త్రానికైనా పరీక్ష, -ఎమర్సన్

ప్రతి దానిలోనూ మనం తెలుసుకోవలసిన గూడార్థం వుంది గనుక తత్వశాస్త్రం లేకుండా నీవేమీ చేయలేవు.-మాక్సిం గోర్కీ

ఆత్మస్తుతిని వదులుకోవడమే తత్వశాస్త్రజ్ఞుని ప్రథమ విధి. -ఎపిక్టేటస్

క్లిష్టమైన భావాలు కలిగి ఉండటమే కాక, వివేకాన్ని ప్రేమిస్తూ దాని ఆదేశాల మేరకు జీవించే వాడే తాత్వికుడు. -హెన్రీ డేవిడ్ థోరో

వివేకం పై గల వ్యామోహమే తత్వశాస్త్రం.- సిసిరో

తత్వశాస్త్రం అంటే విచక్షణా జ్ఞానమే. -జాన్ సెల్డన్

తత్వశాస్త్రం మనసును అజేయమైనదిగా మార్చి, అదృష్టానికి ఆమడదూరంలో ఉంచడంతో అది వదిలే బాణాలన్నీ గురి తప్పుతాయి. -సెనెకా

తత్వ శాస్త్రజ్ఞులుగా వ్రాయడం, మాట్లాడటం సులభమే కాని, వివేకంతో వ్యవహరించవలసి వచ్చినప్పుడు మాత్రం సమస్యలు ప్రారంభమవుతాయి. - కామ్టే డి.రివరోల్

పరిష్కరించనలవికాని సమస్యలకు అస్పష్ట సమాధానాలు ఇచ్చే దానిని తత్వ శాస్త్రం అంటారు. -హెన్రీ ఆడమ్స్

గతం, భవిష్యత్తులలోని దురదృష్టాలన్నింటి పైన తత్వశాస్త్రం సులువుగా విజయం సాధించగా, వర్తమాన దురదృష్టాలు మాత్రం తత్వశాస్త్రం పై విజయం సాధిస్తాయి. -రోష్ ఫోకాల్డ్

భరించడం, వదులుకోవడం అను రెండు పదాలలో తత్వశాస్త్రం అంతా ఇమిడి ఉంది. -ఎపిక్టేటస్

పంటి నొప్పిని ఓర్పుగా సహించగల తత్వవేత్త లేడు. - షేక్ స్పియర్

అవకాశాల గురించి మాత్రమే విశ్వసించడం విశ్వాసం అనిపించుకోదు. అది తత్వశాస్త్రం అవుతుంది. -సర్ థామస్ బ్రౌన్

చీకటి గదిలో అక్కడ లేనటువంటి నల్లటోపీ కొరకు వెదికే గుడ్డివాని వంటిది తత్వజ్ఞానం.-బీబీ ఛార్లెస్

ఆశ్చర్యపడటం తత్వవేత్తల లక్షణం. తత్వశాస్త్రం ఆశ్చర్యంతోనే ప్రారంభమవుతుంది. -గాంధీజీ

తత్వశాస్త్ర మంటే సత్య పరిశీలనా శాస్త్రం. -అరిస్టాటిల్

తప్పు

ఇతరుల దోషాలను ఎన్నడం చాలా తేలిక. తనలోని దోషాలను కనుగొనడం చాలా కష్టం. -బుద్ధుడు

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు.-వేమన

ఎదుటి వారిలో మార్పు తెచ్చేందుకు వారిని తప్పుబట్టకూడదు.

మన తప్పుల్ని గురించి చెప్పుకోవడం ద్వారా వారిలో పరివర్తన తీసుకురాగలుగుతాము. -కార్నీ

తప్పులు చేసినా శిక్ష పడనీయడు లాయరు, శిక్షలు పడకుండా తప్పు చేస్తాడు లీడరు. -కొల్లిపర పాండురంగారావు

బానిసత్వం తప్పు కాకపోతే ప్రపంచంలో మరేదీ తప్పు కాదు. -అబ్రహం లింకన్

జాగ్రత్త: సామాన్యంగా తప్పు చెయ్యకు.-కన్ఫూషిమస్
తన తప్పులకు గాను ప్రతి వ్యక్తి వెనుక ఒక జోలె (సంచి), ఇతరుల తప్పులకై ముందు ఒక జోలె వుంటాయి. -లా ఫౌంటేన్
తప్పు చెయ్యనివాడు అజ్ఞాని అయినా కావాలి లేదా, మోసకారైనా అయివుండాలి. -జౌసఫ్ జాబర్ట్
తప్పులు లేకుండా ఎవ్వరూ జన్మించరు. అతి తక్కువ తప్పులు చేసేవాడే ఉత్తముడు. -హొరేస్
తప్పుల్ని సమూలంగా తొలగించడం కన్నా సుగుణాలను పెంచుకుంటూ, తప్పుల్ని ఉక్కిరిబిక్కిరి చెయ్యడం సులభం. -రస్కిన్
సరిదిద్దుకోవడానికి వీలు కాని తప్పుల్ని పెద్ద సుగుణాలుగా చిత్రిస్తాం. -రోష్ ఫోకాల్డ్
తప్పులు చేయడంలో విజ్ఞుడు, అవివేకి ఒక్కటే. తేడా ఏమంటే, అవివేకి తప్పులు ప్రపంచానికి తెలుస్తాయి కాని, అతనికి తెలియవు. విజ్ఞుని తప్పులు అతనికి, తెలుస్తాయి కాని, ప్రపంచానికి తెలియవు. – కాల్టన్
నేను తప్పులు చేశాను కాని, నేనెప్పుడూ తప్పులు చేయలేదన్న తప్పుడు ప్రకటనను మాత్రం చెయ్యలేదు. -జేమ్స్ గోర్డాన్ బెనెట్
భవిష్యత్తులో తప్పులు చేయకుండా వుండడానికి గతంలో చేసిన తప్పులనుండి నేర్చుకో. రోగిని కాపాడడానికి రోగాన్ని బాడుగకు తీసుకో. -మావ్ సేటుంగ్
తప్పు చేసి శిక్ష పొందక పోవడంకంటే, న్యాయమైన పనిచేసి కృతజ్ఞతలు పొందకపోవడమే మంచిది. -మార్కస్ కాటో
తప్పు చేసిన మనిషి తాను పట్టుబడతాననే భయంలేకుండా, స్వేచ్ఛగా సంచరించలేడు. -రామాయణం
తప్పు చేసినట్లు గుర్తించడమంటే దాని నుంచి విముక్తి పొందటం మొదలయినట్లే. -లూథర్
తప్పు చేసి సిగ్గు పడని వ్యక్తిని సంస్కరించడం ఎవరి వల్లాకాదు. -సిమ్స్
తప్పు మనుషుల్ని దగ్గరకు తెస్తుంది. సత్కార్యాల ద్వారానే మానవాళికి సత్యం అందజేయబడుతుంది. -టాల్ స్టాయ్
బెండు మాదిరిగా తప్పులు నీటి పైన తేలుతుంటాయి. మణులు, మాణిక్యాలు, కావలసిన వారు సముద్రంలోకి పోవలసిందే.-డ్రైడెన్
భూమిమీదకు అణగదొక్కబడిన సత్యం తప్పక తలెత్తుతుంది. అజరామరమైన దైవకాలం అంతా దానిదే. అయితే, తప్పు గాయపడి బాధతో మూల్గుతూ తన భక్తుల మధ్య మరణిస్తుంది. -విలియం సి.బైరంట్
తప్పులు ఎంచటం మొదలు పెడితే, చుట్టాలంటూ ఎవరుంటారు? -అవ్వయార్

తప్పులు ఎవరైనా చేస్తారు. మూర్ఖులు మాత్రమే వాటిని సరిదిద్దుకోకుండా గడుపుతారు. –సిసిరో
వెలుతురుకు నీడ ఎలాంటిదో, జీవితానికి తప్పులు అలాంటివి. -ఎర్నెస్ట్ జాన్‌జర్
పొరపాటువల్ల చేసే తప్పును క్షమించాలి. తెలిసి చేసే తప్పును శిక్షించాలి. -నెహ్రూ
మన దోషాలు గుర్తించిన తరువాత పరుల దోషాలను వెతకాలి.-సత్యసాయి బాబా
తప్పు చేయటం పాపమే కాని, దానిని మరుగుపరచటం మహా పాపం. -గాంధీజీ
తప్పులు చేయని మానవుడు సాధారణంగా ఏ పనినీ సాధించలేడు. -జాన్ ఫిలిప్స్
ప్రపంచంలోని పురాణాలన్నీ సమర్థించినా తప్పు తప్పే.-గాంధీజీ
తప్పులు చేయడానికి అలవాటుపడిన వారికి మొదట ఆలోచన లోపిస్తుంది. ఆ తరువాత సిగ్గుకూడా పోతుంది.- టిల్లాట్సన్
సరిదిద్దకుండా వదిలేసిన తప్పును మించిన ఆపద ఇంకొకటి లేదు. -చాస్సా
తన చెవులను తాను చూడలేనట్లుగానే, మూర్ఖుడు తన తప్పులను తాను తెలుసుకోలేడు. -థాకరే
తప్పు చేయడానికి భయపడనివాడు కూడా సిగ్గుపడతాడు. -ఛార్లెస్ చర్చిల్
ఒక తప్పు సరిదిద్దుకోవటానికి రెండవ తప్పుచేస్తే రెండింటికీ బాధ్యత వహించ వలసి ఉంటుంది. -జాన్ సావంత్
మనుషులను గాయపరచడం ఎంత తప్పో మనసులను గాయపరచడం కూడా అంతే తప్పు. -సోక్రటీస్
కళ్ళు పోయిన వాడంధుడు కాదు, తప్పును కప్పి పెట్టుకొన్నవాడే అంధుడు. -గాంధీజీ
బైబిలు చదువుతూ అందులో తప్పులు వెదుకుతూ నేను చాలా కాలం గడిపాను. -డబ్ల్యు.సి.ఫీల్డ్స్
నిన్నటి తప్పుల గురించి గాని, రేపటి కష్టాల గురించి గాని దిగులుపడటమే అతి పెద్ద తప్పు. -గాంధీజీ
మనం ఎందువల్ల తప్పు చేశామో సుదీర్ఘంగా చెప్పుకోవడం కంటే, సక్రమంగా, పనిచేయడం తేలికైన మార్గం. -లాంగ్ ఫెలో
మీ తప్పులను యితరులు అతిశయోక్తిగా చెప్పకముందే మీరే వాటిని ఒప్పుకోండి. -నెహ్రూ
మృత్యువును తప్పించుకోవటం గొప్ప విషయం కాదు, తప్పు చేయకుండా తప్పించుకోవడమే గొప్ప విషయం. -సోక్రటీస్
ఈనాడు నవ్వుతూ తప్పు చేస్తే, రేపు ఏడుస్తూ అనుభవించాలి. -సత్యసాయి బాబా

తప్పు ఒప్పుకోవడానికి సిగ్గుపడకూడదు. అలా ఒప్పుకోవడం అంటే నిన్నటికన్నా ఈ రోజు మనం తెలివిగా ప్రవర్తించినట్లు అవుతుంది. -పోప్

పారిస్ లో ముందు మనిషిని ఉరితీసి, ఆ తర్వాత తీరికగా అతని తప్పు గురించి ఆలోచిస్తారు. -మోలియర్

రెండు తప్పులను కలిపినా ఒప్పుగా మార్చలేవు. -ఆంగ్ల సామెత

కాస్త దారితప్పితే చాలు, అధఃపాతాళం కాచుకొని ఉంటుంది.- బైరన్

ప్రతి ఒక్కనిది తప్పు అయినప్పుడు, ప్రతి ఒక్కడూ రైటే. -నివిల్లేడిలా చాసే

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు. -వేమన

తాను తప్పు చేసినట్లు ఎప్పుడూ అనుమానించేవాడు ఎప్పుడూ ఒప్పులే చేస్తాడు. -స్పానిష్ సూక్తి

ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను చూడగలిగితే ఈ ప్రపంచం నుండి దుర్మార్గం తొలగిపోవడం తథ్యం. -తిరుక్కురళ్

విజయం అసంఖ్యాకమైన తప్పులను దాచివేస్తుంది. -జార్జి బెర్నార్డ్ షా

చేసిన తప్పును సమర్థించుకోవడం రెండవ తప్పు అవుతుంది.- రవీంద్రనా టాగూర్

నీవు తప్పు చేసి కూడా దానిని నిజమని ఋజువు చేయడానికి ప్రయత్నిస్తే, కాలం నీ అవివేకాన్ని చూచి నవ్వుతుంది. -బార్బడోస్ అడ్వకేట్

ఎదుటివారి కంటిలో నలుసును చూస్తున్నావా? జాగ్రత్త. అది నీ కంటిలోని పెద్ద దూలపు నీడ కావచ్చు. -బైబిల్

సమర్థించుకోవడం వల్ల తప్పులు రెట్టింపు అవుతాయి. -ఫ్రెంచి సామెత

తరాలు

భావితరాలకు మనము ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూనే ఉంటాము. మరి భావితరాలు మనకేమి చేస్తాయో అర్థం కాదు. -జోసఫ్ ఎడిసన్

మనం నిర్మాణం గావించేటప్పుడు దానిని భావితరాల కొరకు చేసే కృషిగా గుర్తుంచుకోవాలి. -జాన్ రస్కిన్

ప్రతి తరం వాళ్ళు తమ తండ్రుల మీద తిరగబడి, తాతలతో చెలిమి చేసేవాళ్ళే. -లూయిస్ మమ్ ఫోర్డ్

తండ్రి పిల్లలకిచ్చే ఉపదేశాన్ని ప్రపంచం కాదు, రాబోయే తరాలు వింటాయి. ఒక తరం వెళ్ళిపోతుంది. మరో తరం వస్తుంది. భూమి మాత్రం అనంతంగా తిరుగుతూనే ఉంటుంది. -బైబిల్

చీకటి గదిలో అనుక్షణం ఒక మనిషి మరణిస్తున్నాడు; అనుక్షణం మరో మనిషి జన్మిస్తున్నాడు. -టెన్నిసన్

మన తరానికి ఎన్నటికీ అవకాశం రాదు. మనం యువకులుగా ఉన్నప్పుడు పెద్దలను గౌరవించమని చెబుతారు. పెద్దయ్యాక యువకులు చెప్పేది వినమంటారు. -మారిస్ సైత్తర్

తల్లిదండ్రులు

'అమ్మ' అంటే ఓర్పా? ఓదార్పా? నేర్పా? లేక వీటన్నిటి కూర్పా? -ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి

దైవం తర్వాత తల్లిదండ్రులు వస్తారు. తండ్రి హృదయాన్ని క్షోభ పెట్టే తనయునికి, ప్రతీకారం తీర్చుకునే కుమారుడు జన్మిస్తాడు. -జాన్ రాండోల్ఫ్

అమ్మాయిలందరూ తమ తల్లుల్లాగే అవుతారు. అదే వారి విశేషం. అబ్బాయిలేవ్వరూ అలా కారు. అదే వారి విషాదం.-ఆస్కార్ వైల్డ్

తమ పిల్లల్ని తామెంతగా విసిగిస్తున్నామో తల్లిదండ్రులకు అర్థమైతే ఎంత బాగుంటుందో! -జార్జి బెర్నార్డ్ షా

పుట్టుకనుంచి మరణం వరకు అన్ని సుఖ దుఃఖాలలోను మొదటగా తలచుకునేది తల్లినే. అయితే ఏవిధమైన ప్రేరణ లేకుండానే ఈ చర్య జరిగిపోతుంది. -జాన్ సావంత్

పిల్లలు తమ తల్లిదండ్రుల్ని ప్రేమించడంతో ప్రారంభిస్తారు. కొంతకాలంపోయాక వారిని అంచనా వేస్తారు. అరుదుగా వారిని క్షమిస్తారు. -ఆస్కార్ వైల్డ్

చిన్నారులు పెదవులతో, హృదయాలతో దేవుణ్ణి పిలిచేది "అమ్మా" అనే. -థాకరే

ఊయల ఊపిన చేతులే దేశాన్ని పాలిస్తాయి. -రోజ్ వాలెస్

సృష్టిలో తీయనైనది అమ్మ, తర్వాత స్నేహం మాత్రమే. -రస్కిన్

జీవితంలో సర్దుబాట్లు చేసుకోవడమెలాగో తల్లిదండ్రులు తమ పిల్లలద్వారా చాలా నేర్చుకుంటారు. -మురైల్ స్పార్క్

తల్లి మేలుకోరని చెడ్డ కుమారుడు ఉండవచ్చుగాని, కుమారుని మేలుకోరని చెడ్డ తల్లి ఉండదు. - శంకరాచార్య

బిడ్డ తనతో కలహించినా తల్లి సేవ చేయడం ఆపదు. సేవ అందుకుంటూ కూడా బిడ్డ పోట్లాడటం మానడు. - జిల్లెళ్ళమూడి అమ్మ

మన తండ్రులు మనం ఎలా వుండాలో చెబితే, మన తల్లులు మనం ఎలా వున్నామో చెబుతారు. -పీటర్ డేవిసన్

అసలైన అమ్మకు ఎవరిని చూచినా బిడ్డే అనిపిస్తుంది. –అమ్మ

భూప్రదక్షిణలు, కాశీ యాత్రలు, సముద్ర స్నానాలు చేయడంవల్ల లభించే పుణ్యం తల్లికి నమస్కరిస్తే వస్తుంది. –రుషి ప్రోక్తము

ప్రేమించే స్త్రీని మించిన బానిస ఏ స్వర్గంలోనూ లేదు. ప్రేమించే స్త్రీలందరిలోనూ తల్లిని మించిన బానిస లేదు.- హెన్రీ వార్డ్ బీచర్

ఉయ్యాలనాడు తల్లి పాడిన పాట సమాధి వరకు కొనసాగుతుంది. -బీచర్

కన్న తల్లి ఘనత కలనైన మరువకు. -చిరంజీవి

అమ్మ ఒడి ఒక బడి, ఒక గుడి. -తెలుగుసూక్తి

నిన్ను కన్న అమ్మను వదిలి రాతిబొమ్మలోని అమ్మను కొలవడం వృధా. -మీరావలి బాబా

తెలివైన తండ్రికి తన కుమారుని గురించి బాగా తెలుస్తుంది. - షేక్ స్పియర్

తన తండ్రి మార్గమే సరైనదని ఒక వ్యక్తి తెలుసుకునే నాటికి, అతని మార్గం తప్పని భావించే కొడుకు ఉంటాడు. -ఛార్లెస్ వర్డ్స్‌వర్త్

తండ్రిగా కావడానికి పెద్ద తెలివితేటలు అవసరం లేదు కాని, తండ్రిగా వుండడానికి ఎంతో వివేకం కావాలి. -చింగ్ చౌ

చట్టవిరుద్ధమైన తల్లిదండ్రులుంటారు కాని, చట్టవిరుద్ధమైన సంతానం ఉండదు. -లియాన్ యాంక్ విచ్

తల్లిదండ్రులు తమనెంతగా ప్రేమిస్తారో పిల్లలకు తెలియదు. తల్లిదండ్రులు చనిపోయాక లేదా, తాము తల్లిదండ్రులయ్యాక మాత్రమే దానిని తెలుసుకోగలుగుతారు. - ఫిలిప్ పి.కుక్

తన తండ్రినైనా, తల్లినైనా దూషించేవాడి దీపం కారుచీకటిలో ఆరిపోతుంది.- బైబిల్

అలు పెరుగని యంత్రం అమ్మ. -సరోజిని

అమ్మంటే జన్మకే తొలి పలుకు. -శేషగిరిరావు

పోగులుగా విడిపోతున్న స్మృతి ముద్రను మనసు చట్రంలో పొదుగుకొని, అమ్మరూపం నిలుపుకుంటాను, జన్మమూలం పదిల పరచుకుంటాను. - డా||సి.నారాయణరెడ్డి

శతాబ్దాల మానవ చరిత్రలో అజరామరం అమ్మ. -వార్త దినపత్రిక

ఉత్తములైన తల్లులనివ్వండి, మీకు ఉత్తమ జాతిని యిస్తాను. -నెపోలియన్

దేవుడికీ తల్లికి ముఖ్యమైన భేదం ఒక్కటే -దేవుడు పాపిని క్షమించడు, తల్లి పాపిని కూడా క్షమిస్తుంది. -ఉమాపతి పద్మనాభశర్మ

తల్లిదండ్రుల ప్రవర్తనే పిల్లలకు విలువైన విద్యాబోధన. -బార్బడోస్ అడ్వకేట్

తల్లిదండ్రుల ఆనందాలు, రహస్యాలు, వాళ్ళ భయాలు, దు:ఖాలు కూడా అంతే. ఒకటి చెప్పుకోలేరు, మరొకటి చెప్పరు.-ఫ్రాన్సిస్ బేకన్

అబ్బ లేని బిడ్డ మబ్బు లేని ఎండ. -పెద్దబాలశిక్ష
తల్లిదండ్రులు ధనుస్సులు. ఆ ధనుస్సులు సారించే బాణాలు పిల్లలు. -ఖలీల్ జి బ్రాన్
తన తల్లిని గాఢంగా ప్రేమించే వ్యక్తి జీవితాంతం విజేత మనస్తత్వంతో ఉంటాడు. -ఫ్రాయిడ్

తిండిపోతు

కత్తి వల్ల గాక తిండిబోతుతనం వల్ల, త్రాగుడు వల్ల ఎక్కువ మంది మరణించారు.-సర్ విలియం ఆస్లర్
తిట్లు వెలుపలికి, తిండి లోపలికి. బంతికి ముందు, బారుకు వెనుక. దున్నబోతే దూడల్లోకి, మేయబోతే ఎద్దుల్లోకి. గుఱ్ఱం గుడ్డిదైనా దాణాకు లోటులేదు. తీర్మానం గొప్ప గొప్ప తీర్మానాలెప్పుడూ కార్యాలు కాబోవు. -శామ్యూల్ బట్లర్
స్థిరమైన, నిశ్చయమైన మనోబలం గల వ్యక్తి ప్రపంచాన్ని తనకనుగుణంగా తీర్చిదిద్దుకుంటాడు.- గోథే
నీ తీర్మానాలను గురించి ముందుగానే ప్రకటించకు. -జాన్ సెల్డన్
నీవు ఏ విధంగా తీర్మానించుకుంటే అదేవిధంగా జరుగుతుంది. ప్రపంచంలో నీకొక స్థానం కావాలని నిశ్చయించుకుంటే అలానే దానిని పొందగలవు. 'నేనేమీ చేయలేను' అన్నది ఏదీ సాధించలేదు కాని, 'నేను సాధిస్తాను' అన్న సంకల్పం అద్భుతాలను సాధిస్తుంది. -జె. హోవెస్
మంచి తీర్మానాలు చేయడం అంటే ఖాతాలేని బ్యాంకుల నుండి చెక్కు ద్వారా డబ్బు తీసుకోవడం వంటిదే. -ఆస్కార్ వైల్డ్
మనం నిర్వహించగలం అని విశ్వసిస్తే అలానే ఎదుగుతాము. లక్ష్యసిద్ధికై నిశ్చయించుకోవడమే విజయ సాధనలో ప్రథమ సోపానం. చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకోవడమే ఉన్నత విజయ రహస్యం. -స్మైల్స్

తృప్తి

అతి తక్కువతో సంతృప్తి చెందేవాడే అధిక సంపన్నుడు. తృప్తి అన్నది ప్రాకృతిక సంపద. –సోక్రటీస్
బంగారు పూత పూయబడిన 'లేదు' అను పదం, నిస్సారమైన 'అవును' కన్న ఎక్కువ తృప్తి ఇస్తుంది. -బల్టసార్
సంతృప్తి చెందడంలోనే సంతృప్తి పరచే కళ ఇమిడి ఉంది. -విలియం హాజ్లిట్
మనం ఏమిటి అనే దానికన్నా, మనకున్నదానితో సంతృప్తి చెందడం ఉత్తమం. –మకిన్‌టో
సంతృప్తిని మించిన సుఖం లేదు. - అరిస్టాటిల్

ఉన్నదానితో సంతృప్తి చెందేవాడు గొప్ప సంపన్నుడుగా ఆనందిస్తాడు. -బ్రహ్మకుమారీస్

మన పెదవులలో, నయనాలలో శాశ్వతత్వం, వంగిన మన కనుబొమలలో తృప్తి ఉన్నాయి. -షేక్ స్పియర్

సంతృప్తి లేని జీవితానికి శాంతి లేదు. అసంతృప్తి లేని జీవితానికి వృద్ధి లేదు. -నార్ల వెంకటేశ్వరరావు

తృప్తితో నిన్ను నీవు బలపరచుకో, అది ఎవరూ జయించలేని కోట. - ఎపిక్టేటస్

ప్రియమైన తృప్తి! మీ నౌకాశ్రయం ఎక్కడో కన్పించదే. -బార్న్ బే బార్నెస్

సంతృప్తి సహజ సంపద. ఆడంబరం కృత్రిమ దారిద్ర్యం. -సోక్రటీస్

తృప్తి మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తుంది, రోగికి ఔషధంలా పనిచేస్తుంది. -సెక్కర్

తనకు తాను తృప్తిపడే మానవుడు ఎదగడు, అట్లని దురాశ పనికిరాదు. -గాంధీజీ

మనం కోరుకున్నవి, మనకు ఇష్టమైనవి దొరకనప్పుడు, దొరికిన వాటినే ఇష్టపడాలి. -బుస్సీ రాబుటిన్

రాజు, పేద, సన్యాసి- అందరూ అసంతృప్తితో అల్లాడేవారే. తన మనసుకు కళ్ళెం వేయగలిగిన వాడే సంతృప్త హృదయుడు.
-కబీర్

మనిషి ఎన్నడూ తనకున్న విజ్ఞానంతో కాక, తనకున్న సంపదతో తృప్తిపడాలి. -మెంకింటోష్

సంతృప్తి మిమ్మల్నేప్పుడూ ఆరోగ్యవంతునిగా ఉంచుతుంది. -కేథరిన్

స్వర్గాన్ని లెక్క చేయకుండా సంతృప్తితో ఉన్నవాడు స్వర్గంలో ఉన్నట్లే. -హెచ్.పి.బ్లావట్ స్కీ

మూర్ఖుడు ఎన్నడూ సంతృప్తి చెందదు. విజ్ఞుడు సంతృప్తిలోనే సంపద ఉన్నదని గ్రహిస్తాడు. -బార్బడోస్ అడ్వకేట్

బజారులోని యిద్దరు మనుషులకు ఇంట్లో ఉన్న ఒక్క మనిషి సమానం. -మే వెస్ట్

సంపత్తి ద్వారా మానవుణ్ణి సంతృప్తి పరచజాలము. -కఠోపనిషత్తు

సుదూరంలో మసక మసకగా కన్పించేవాటిని చూడటంకన్నా, చేతి దగ్గర స్పష్టంగా కన్పించేవాటిని పరికించడమే మంచిపని.-కార్లైల్

మనసులో తృప్తి కలవారికి ప్రతిరోజూ విందు భోజనం ఉన్నట్లే. -ఐజాక్ బికర్ స్టాఫ్

ప్రపంచంలో సంతృప్తి చెందని విషయాలు నాలుగున్నాయి- సమాధి, గొడ్రాలు, బీడు, నిప్పు.-బైబిల్

అపరాధం చేయడానికి భయపడేవారు తృప్తిపరచగలగడంలో సమర్థులు. -సిబ్బర్

తొందరపాటు / దూకుడు

ఆత్రుత పెరిగే కొద్దీ ఆలస్యం పెరుగుతుంది. -థియోనిస్
ఎక్కువ సమయం తీసుకోవడానికి మనకు సమయం లేదు.-యూజిన్ అయినెస్కో
తొందరపడకు; విచారించకు. -ఇ.బి.వైట్
సత్ప్రవర్తనకు సమయం పడుతుంది. ఆత్రుతకు మించిన పనికిమాలినది లేదు. -ఎమర్సన్
అన్ని విషయాలకు కొంతకాలం తీసుకో. మరీ తొందరపాటు మూలంగా మరింత నష్టం జరుగుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
అర్థం లేని తొందర పొరపాటుకు రహదారి. -మోలియర్
హడావుడి చేసే వ్యక్తి నిర్వహించే పని అతని స్థాయికి మించిందని తెలుస్తుంది. హడావుడి, శీఘ్రతరం చెయ్యడం వేర్వేరు విషయాలు.-చెస్టర్ ఫీల్
తొందరపాటుతనం, హడావుడి అన్నింటినీ అస్థిమితం చేస్తాయి. -డెన్‌హామ్
త్వరపడటం మూలంగా నష్టం జరుగుతుంది. నేనెప్పుడూ హడావుడిగా ఉన్నప్పటికీ తొందరపడను. -విన్స్టన్ చర్చిల్
ఆత్రుత పెరిగే కొద్ది వేగం తగ్గుతుంది. - జాన్ హేవుడ్
తొందరపాటుకన్నా ఆలస్యమైంది లేదు.-చర్చిల్
గమ్యాన్ని త్వరగా చేరుకోవడానికి కాస్త ఆగు.-పాలెట్
దృఢత్వంతో పనులు నెరవేర్చగల్గినప్పుడు దుడుకుతనం అనవసరం. -నెపోలియన్
దోషులను పట్టుకోవటానికి తప్ప తొందరపాటు దేనికీ పనికిరాదు. -రష్యన్ సామెత
తొందరపాటు ఎప్పుడూ దురదృష్టానికి తల్లి. -ఫుల్లర్
తామసంతో చేసిన పని తప్పేతుంది. వేగిరంగా చేస్తే విషమౌతుంది. -వేమన
ఆరాటపు కదురు ఏ రాట్నాన పెట్టినా బరబరలే. -ఆంగ్ల సామెత
తొందరపడి ఏ పనీ చెయ్యద్దు, ఈగల్ని పట్టుకోవటం తప్ప. -ఆంగ్ల సామెత
దురుసుతనం మేధస్సును నిరుపయోగం చేస్తుంది. -ఆర్థర్ స్కోపెన్ హోవర్
హడావుడిగా వున్న వ్యక్తి పూర్తిగా నాగరికుడు కాదు. –విల్ డ్యూరాంట్
గుడ్లు పొదగడం పూర్తికాక ముందే కోడిపిల్లల్ని లెక్కించవద్దు. - ఏసప్
నెమ్మదిగా తొందరపడు. -ఆగస్టస్ రాజు
ఆధునిక కాలంలో ఆదుర్దా ప్లేగు వ్యాధి వంటిది. - డా॥స్మైలె బ్లాంటన్
త్వరత్వరగా పనులు చేస్తున్నా నేనెప్పుడూ తొందరపడను. - జాన్ వెస్లీ

దొర్లే రాతికి మన్ను అంటదు. యజమాని, సేవకులు తరచూ మారడం యిద్దరకూ నష్టమే. -థామస్ టస్సర్

జ్ఞానార్జన, ధనార్జన, పర్వతారోహణ, కోరికలు నెరవేర్చుకోవడం, ధర్మపరిపాలన - ఈ అయిదింటిలో తొందరపాటు పనికిరాదు. -గరుడ పురాణం

తోట

దైవాన్ని గాంచడానికి ఉత్తమ ప్రదేశం తోట. ఆయన కొరకు అక్కడ తవ్వవచ్చు. -బెర్నార్డ్ షా

నల్ల గబ్బిలం లాంటి రాత్రి వెళ్ళి పోయింది. ఇంక తోటలోకి రా. -టెనిసన్

సర్వాంతర్యామి అయిన భగవానుడు తోటను నాటాడు. నిజానికి మానవ ఆనందాలన్నింటిలో అది స్వచ్ఛమైనది. -ఫ్రాన్సిస్ బేకన్

క్షమాపణకై సూర్యుడు ఇచ్చే ముద్దు, ఆనందం కోసం పక్షులు పాడే పాటలు, భూమిమీద ఎక్కడా లేని దానికన్నా దైవ హృదయంలో వున్న తోటకు చేరువలో వుంటాయి. - డొరోతి ఎఫ్.గరే

త్యాగం

మనం స్వీకరించడం వలన కాదు, త్యాగం వల్లనే సంపన్నులమవుతాము. -హెచ్.డబ్ల్యు .బీచర్

ఏ దేశంలోనైనా జీవితాన్ని అర్పించడానికి కొందరు ప్రజలు ఉండాలి. శాంతి, భద్రతల పరిరక్షణకు వారు చేయగల త్యాగం అదే.- ఇడి అయన్

తప్పులు అందరూ చేయగలిగితే, త్యాగాలు కొందరే చేయగలుగుతారు. -రాచకొండ విశ్వనాధశాస్త్రి

తన జీవిత సర్వస్వాన్నీ ఓ మంచి లక్ష్యం కోసం అర్పించగలిగేవాడే నిజమైన త్యాగి. -వినోబాభావే

వ్యక్తులు కుటుంబం కొరకు, కుటుంబాలు సమాజం కోసం, సమాజాలు దేశం కోసం త్యాగాలు చేసి తరించాలి. -వేదవాక్కు

నిజంగా సత్యదర్శనం చేయదలచిన వారు సుఖాన్ని అంటి పెట్టుకోరాదు, త్యాగం చేయాలి. -స్వామి వివేకానంద

కర్మ ఫలితాన్ని ఈశ్వరార్పణం చేయటమే త్యాగం. -భగవద్గీత

న్యాయసూత్రం స్వార్థ త్యాగంగాని, స్వార్థపరత్వం కాదు. - స్వామి వివేకానంద

త్యాగం చేయడంవల్ల కలిగే సుఖశాంతులు, సంతృప్తి, సంతోషాలు మరి దేనివల్లా లభ్యం కావు.- నెహ్రూ

తనకొరకు చేసేది స్వార్థం. ఇతరుల కొరకు చేసేది త్యాగం.- అమ్మ

ఇతరులు సంకోచించకుండా త్యాగం చేయడానికి ఆత్మత్యాగం దోహదం చేస్తుంది. -జార్జి బెర్నార్డ్ షా

ఏ దేశంలో త్యాగమనే గుణం అపారంగా ఉంటుందో, ఆ దేశం ఉన్నత లక్ష్యాలను అందుకోవడం ఖాయం. త్యాగం ఎంత నిస్వార్థంగా ఉంటే అభివృద్ధి అంత ఎక్కువగా ఉంటుంది. - గాంధీజీ

మీ హృదయాలను ప్రపంచమంత విస్తృతం చేసుకోండి. అప్పుడు మహాశక్తి మీ వెనుక వుంటుంది. ఇతరుల కోసం చేసే అతిస్వల్ప కార్యం కూడా మీలోని శక్తిని మేల్కొల్పుతుంది. - స్వామి వివేకానంద

దేశాన్ని ప్రేమించటమే దేశభక్తి అయితే, దానికి పరీక్ష త్యాగమే. -బిపిన్ చంద్ర

స్వర్గ ద్వారాన్ని తెరిచే బంగారు తాళపు చెవి త్యాగం. - -ఆంగ్ల సామెత

త్యాగం కొరకు త్యాగం చేయటం కష్టమే కాని, సేవకొరకు త్యాగం చేయటం సులభమే. - గాంధీజీ

పరహింసాప్రయత్నంలో మరణానికి పాల్పడిన లక్షలాది వ్యక్తుల బలిదానం కంటే ఒక్క నిష్కపట వ్యక్తి చేసే ఆత్మార్పణం లక్షరెట్లు శక్తివంతమైనది. - గాంధీజీ

త్యాగానికి పట్టం కడితేనే ప్రేమకు స్వాగతం పలకటానికి వీలవుతుంది. -శ్రీ సత్యసాయి బాబా

ఏదో రూపంలో త్యాగం చేయకుండా ప్రపంచంలో ఎవరైనా, ఎన్నడైనా శాశ్వత ఫలితాలు సాధించలేరు. -ఆర్థర్ హెల్ప్స్

నా ప్రాణం, నా శరీరం, ఆంధ్రరాష్ట్ర ప్రజలకోసమే అర్పిస్తాను. -పొట్టి శ్రీరాములు

బ్రతికినన్నినాళ్ళు ఫలము
లిచ్చుటెగాదు చచ్చిగూడ చీల్చియిచ్చు తనువు
త్యాగ భావమునకు తరువులే గురువులు. -కరుణశ్రీ

చిన్న చిన్న త్యాగాల ద్వారానే మనిషికి మంచితనం అబ్బుతుంది. -ఎమర్సన్

త్యాగధనులకు ఆదర్శాలుంటాయి. ఇతరులకు కోరికలుంటాయి. -జార్జి వాషింగ్టన్

ఒక విషయం కొరకు ఒక వ్యక్తి ఆత్మార్పణ చేసినంత మాత్రాన, ఆ విషయం వాస్తవం కాకపోవచ్చు. -ఆస్కార్ వైల్డ్

గొప్ప కార్యాలెప్పుడూ గొప్ప త్యాగాలవల్లనే సాధించబడతాయి. -స్వామి వివేకానంద

త్యాగం వలన శాంతి కలుగుతుంది. - భగవద్గీత

ఏదైనా పొందాలని వాంఛిస్తే అర్పించాలని నేర్చుకో. ఈ సనాతన ధర్మాన్ని గుర్తుంచుకో. - సుభాష్ చంద్రబోస్

త్రాగుబోతుతనం

ఈ ప్రపంచంలో సముద్రం కంటే, సారాయి ఎక్కువమంది మనుషులను ముంచేస్తుంది. - పబ్లియస్ సైరస్

త్రాగుడు పెరిగే కొద్దీ ఆలోచన తగ్గుతుందన్న నానుడి యదార్ధమైనది. -జొనథాన్ స్విఫ్ట్

అన్ని పాపాలకు మూలం మద్యపానం. ఆ వ్యసనానికి మరొక కొమ్మ ధూమపానం. -మొదటి జేమ్స్

త్రాగుబోతు విస్కీ సీసాలాంటివాడు. దానికి అంతా మెడ, పొట్ట మాత్రమే కానీ తలకాయే ఉండదు.-ఆస్టిన్ ఓమాలె

ప్రపంచంలో ఘోరమైన యుద్ధాలన్నింటివల్ల జరిగిన నష్టాల కంటే, ఎక్కువ నష్టం మత్తు పానీయాలవల్ల కల్గుతుంది. -విలియం గ్లాడ్‌స్టన్

ఎక్కడ నుండి వచ్చావో, ఎందుకు వచ్చావో నీకు తెలియదు గనుక హాయిగా మద్యం త్రాగు. ఎక్కడకు వెళ్తావో, ఎందుకు వెళ్తావో కూడా నీకు తెలియదు గనుక త్రాగు, హాయిగా త్రాగు. - ఉమర్ ఖయ్యాం

తమ మనస్సులను దొంగిలించడానికి ఆనందం, అరుపులు, వినోదాలతో పశువులు గా మారడానికి మనుషులు తమ నోళ్లలో శత్రువును పెట్టుకుంటారు. - షేక్ స్పియర్

సారాయిలోనే సత్యం ఉంది.-ప్లిని

త్రాగుడు తప్పు కాదు. అతిగా త్రాగడమే తప్పు. - జాన్ సెల్డన్

ఎప్పుడూ త్రాగే వారికి రుచి తెలియదు. ఎప్పుడూ మాట్లాడేవారు ఆలోచించరు. -మాథ్యూ ప్రియర్

పగలు ఎప్పుడూ త్రాగవద్దని, చీకటి పడ్డాక త్రాగడాన్ని ఎప్పుడూ నిరాకరించనని శపథం పూనాను. -హెచ్.ఎల్.మెన్‌కెన్

త్రాగుడు తాత్కాలిక ఆత్మహత్య వంటిది. -బెట్రాండ్ రస్సెల్

ఇతరుల ఆనందం కొరకు మనం త్రాగి మన ఆరోగ్యం పోగొట్టుకుంటాం. -జెరోమ్ కె.జెరోమ్

త్రాగడం అంటే ఐచ్చిక పిచ్చితనమే. - సెనెకా

మాటలను ఆలోచనలుగా భ్రమింపజేయడం సురాపాన నష్టాలలో ఒకటి. - శామ్యూల్ జాన్సన్

మద్యాన్ని మానుకోవడం వలన నాలుగు ప్రయోజనాలు చేకూరాయి తల పరిశుభ్రమైంది, ఆరోగ్యం మెరుగైంది, హృదయం ఉల్లాసమైంది, పర్సు బరువైంది.-జిత్రి

మద్యం ఒక ఫిరాయింపుదారుడు; మొదట అది మిత్రుడు; ఆ తరువాత ఓ మోసకారి; అనంతరం ఒక శత్రువు. -ప్రాచీన సామెత

కోపంలాగానే సారాయి కూడా మనిషిని శక్తివంతునిగా, అంధునిగా, అసహనవాదిగా మార్చి తప్పులు చేయిస్తుంది. దాని శక్తి మాత్రం త్వరగా అంతరించి, తప్పుల గురించి చాలాకాలం బాధపడేటట్లు చేస్తుంది.-క్రాబ్

మద్యం దేనినీ సృష్టించదు. అది పేలుతుంది; రహస్యాలన్నింటినీ బహిర్గతం చేస్తుంది.-షిల్లర్

మొదటి గ్లాసు నా కోసం; రెండవది స్నేహితుల కోసం; మూడవది హుషారు కోసం, నాలుగవది నా శత్రువుల కోసం. -సర్ డబ్ల్యు. టెంపుల్

సారాయి మానవ హృదయాన్ని ఆనందమయం చేస్తుంది. -బైబిల్

అది సారాయిలో కలవనంతకాలం నీళ్లు ఎక్కడికి పోయినా నాకు అనవసరం. -జి.కె.చెస్టర్టన్

మగువలను, మద్యాన్ని, మధురగీతాలను ఎవరైతే ప్రేమించరో, వారు జీవితాంతం చవటలుగా ఉంటారు. -జోహన్ హైన్రిక్

మద్యం కోరికను పుట్టిస్తుంది కాని, క్రియాశక్తిని తగ్గిస్తుంది. -షేక్ స్పియర్

కాస్త మద్యం తీసుకో. తరువాత ఆ మద్యం మరికాస్త మద్యాన్ని సేవిస్తుంది. చివరకు మద్యమే నిన్ను సేవిస్తుంది. -ఫిడ్జెరాల్డ్

మృత్యువు తన ప్రతినిధిగా మద్యపానాన్ని నియమించుకున్నది. -యంగ్

త్రాగుబోతులకు పని ఒకశాపం. -ఆస్కార్ వైల్డ్

సారాలో నిల్వ ఉంచడానికి వీలుకానిది ఆత్మాభిమానం.-అనామిక

ఎన్నో విశ్వాసాలు, ఎందరో దేవుళ్ళు, ఎన్నో మార్గాలు. కాని విషాద ప్రపంచానికి కావలసింది కాస్త జాలి చూపడం అనే కళ. -డబ్ల్యు.ఎలావీలర్

దయగల మాట విలువైన వస్తువు కన్నా విలువైనది. దయకు ధర లేదు. -ఎన్. శ్రీరామ్

దయను ఎలా తిరస్కరించాలో నేర్చుకో. అదొక గొప్పదైన, ఉపయోగకరమైన కళ. -థామస్ ఫుల్లర్

దయగా పొందాల్సిన దానిని ఎప్పుడూ హక్కుగా కోరకు. -కోలిన్స్

కరుణ కన్నా గొప్పతనం లేదు. స్వాతంత్ర్యాన్ని మించిన సంపాదన లేదు. మనిషికి, మనిషికి మధ్య మమత ఉండడం కన్నా కావలసింది ఏముంది? -బాలగంగాధర తిలక్

అతని మంచి చెడ్డలను గురించి పరిశోధించకు. ఆయన చూపిన దయతో దాతృత్వం ప్రారంభం అయింది. - గోల్డ్ స్మిత

ఎక్కడ హృదయంలో దయ నివాసం వుంటుందో, అక్కడ దైవశాంతి వుంటుంది. -వైటియర్

సహృదయం, కరుణ వున్న వ్యక్తి సమాజాన్ని జయించగలడు. -ఎమర్సన్

భూతదయ, పరోపకార బుద్ధిలేని హృదయం హృదయమే కాదు, ఆ మనిషి మనిషేకాదు. -స్వామి దేవానంద

దయను ఎంత వేగంగా రెట్టిస్తే, అది అంత మంచి ఫలితాలనిస్తుంది.-హోప్ సాయర్

సర్వభూతాల పట్ల దయగలవాడు దేవుని కృపకు పాత్రుడవుతాడు. -ఏసుక్రీస్తు

ఎందరో దేవుళ్ళు, ఎన్నో మతాలు, ఎన్నో మార్గాలు, ఎన్నో దారులు. నిజానికి ఈ బాధాతప్త ప్రపంచానికి కావలసింది దయామృతమే. -ఇ.డబ్ల్యు.విల్ కాక్స్

ఒక వ్యక్తి అపరిచితులపట్ల దయతోను, విధేయతతోను వ్యవహరిస్తే, అతను ప్రపంచ పౌరుడని అది విదితం చేస్తుంది.-ఫ్రాన్సిస్ బేకన్

మానవుణ్ణి దానవుడిగా మార్చేది కార్పణ్యం. మానవుణ్ణి మాధవుడిగా మార్చేది కరుణ. -గాంధీజీ

మరింత తెలివిగలవాడివి కావటానికి ప్రయత్నించి ఫలితం లేదు. ఇక్కడ అందరమూ తెలివైనవాళ్ళమే. మరికాస్త దయార్ధహృదయునిగా కావడానికి యత్నించు. -ఆండ్రూ జాక్సన్

నిరుపేదకు ఒక నాణెం దానం చేసిన వారికి ఆరు ఆశీస్సులు లభిస్తాయి. అతనితో దయతో ఒక మాట మాట్లాడిన వారికి పదకొండు ఆశీస్సులు అందుతాయి. -టాల్ ముడ్

నీ గొప్పతనం నీ దయాగుణం ఆధారంగా కొలవబడుతుంది. -జె.హెచ్.బొటేకర్

గర్వంతో నిండిన బుద్ధిమంతునిగా ఉండడం కంటే, దయగల మూర్ఖుడిగా ఉండడం మంచిది. -ఆంగ్ల సామెత

దయను ఎదిరించగల ఖడ్గం లేదు. -జపాన్ సామెత

దర్జా

తనను తాను అలక్ష్యం చేసుకోవడంలోనే బహుశా మనిషి యొక్క నిజమైన దర్జా కనిపిస్తుంది. -జార్జి శాంతాయన

పొగడాలంటే సిగ్గు, సేవించాలంటే టెక్కు, ఆకలితో అలమటించాల్సిన ఆనందంలేని దర్జా అది. -బొబియస్ స్మోలెట్

దానం

దానబుద్ధి కలవానికి, సత్యబుద్ధి లేనిచో మాట నిలకడ ఉండదు. కొందరు దాతృత్వాన్ని అర్థం లేకుండా ఆదరిస్తారు. వారు అప్పులు చెల్లించడంలో కన్నా బహుమతులు ఇవ్వడంలోనే ఆసక్తి చూపుతారు. - పి.సిడ్నీ

దాతలు సామాన్యంగా మానసిక రోగులు కారు. -కారల్ మెమింజర్

ఇచ్చే బహుమతి కన్నా దానిని అందజేసే పద్ధతిలో దాత స్వభావం తెలుస్తుంది. -లవటర్

స్నేహితుడు అడిగినప్పుడు రేపు అనేది ఉండదు. - హెర్బర్ట్

తాను అనుభవించక, ఇతరులకు దానం చెయ్యని సంపన్నుడు సమాజానికి పట్టిన పీడ అవుతాడు. -కురల్

తాను మోసగించబడతానని నిరంతరం భయపడే వ్యక్తి దాత కాలేడు. -హెచ్.ఎఫ్.అమియల్

ధారాళంగా ఇవ్వటంలో కన్నా అవసర కాలంలో అందజేయటమే నిజమైన దాతృత్వం. -లా బ్రూయేరే

కొలను ఎంత చిన్నదైనా, దరిచేరిన వారి దాహం తీరుస్తుంది. సముద్రం ఎంత పెద్దదైనా ఎవరి దాహమూ తీర్చలేదు. -కొల్లిపర పాండురంగారావు

దానం చేసే అవకాశం దక్కటం మన భాగ్యం. అది తెలుసుకోవడం వల్లనే మనం పురోభివృద్ధి చెందుతున్నాం. -స్వామి వివేకానంద

గులాబి పువ్వు తన పరిమళాన్ని గుబాళించేటట్లు నీవు దానం చెయ్యి. ఇస్తున్నాననే స్పృహ లేకుండా ఇవ్వడం ధర్మం. -స్వామి వివేకానంద

ఈ లోకంలో ఎల్లప్పుడూ ఇచ్చేవాని స్థితిలోనే వుండు. సాయం చేయి, సేవ చేయి. ఎంత స్వల్పంగానైనా ఇవ్వు కాని బేరమాడవద్దు. -స్వామి వివేకానంద

అడగకుండా ఇచ్చేది అసలైన దానం. పాపపు పనులనుండి మళ్లించేవాడే స్నేహితుడు. మంచి స్వభావమే మనిషికి అలంకారం. -సుభాషిత రత్నావళి

మనం ఇచ్చినంత సేపు ధనవంతులమౌతాం. ఇవ్వకుండా దాచి పెట్టుకున్నంత సేపు పేదలమవుతాం. - గాంధీజీ

ఇతరులను సంతోషపరచడమే గొప్ప దాతృత్వం.- బ్రహ్మ కుమారీస్

యోగ్యులైన వారికి సువర్ణం, ఆకలిగొన్న వానికి అన్నదానం చేయాలి. -సత్యసాయి బాబా

ధనం ఎంత ఉన్నా, అది సఫలమయ్యేది మాత్రం దానాల ద్వారానే.-వేద వ్యాసుడు.

పెట్టిన దినముల లోపల నట్టడవుల కైన వచ్చు నానార్థములున్
పెట్టని దినముల కనకవు గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ. -సుమతీ శతకం

ఇతరులను ప్రేమించడం, దయగా చూడడం కూడా ఒక రకమైన దానమే. -బార్బడోస్ అడ్వకేట్

ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేకపోతినే అనే భావంతో దానం చెయ్యాలి. -తైత్తిరీయ ఉపనిషత్తు

విశ్వాసం, ఆశ, దాతృత్వం-ఈ మూడింటిలో అత్యున్నతమైనది దాతృత్వం. -బైబిల్

నవ్వుతూ దానంచేసే వాడంటే దైవానికి ప్రీతి. తీసుకోవడం కన్నా, ఇవ్వడం ధన్యమైనది. -బైబిల్

నేను ఉపన్యాసాలు ఇవ్వను, చిన్న దానాలు చేయను, ఇచ్చేటప్పుడు నన్ను నేనే సమర్పించుకుంటాను. -వాల్ట్ విట్మన్
నీకున్నది అమ్మి పేదలకు పంచితే,స్వర్గంలో నీకు సిరిసంపదలు లభిస్తాయి. -బైబిల్
ఏమి ఇచ్చాం అన్నది కాదు, ఎలా పంచుకున్నాం అన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇచ్చేవాడు లేని బహుమానం వెలతెల బోతుంది. -జె.ఆర్.లోవెల్
కూడబెట్టడమే స్వభావంగాగల సముద్రుడు అట్టడుగునే వుంటాడు. దానగుణం గల మేఘుడు ఉన్నత ఆకాశంలో ఠీవిగా గర్జిస్తుంటాడు. -భోజ చరిత్ర
దానగుణం లేకుండా చేసే పనులన్నీ పనికిమాలినవే. -బైబిల్
పాపాలన్నింటికీ పరిహారం దాతృత్వం.-బైబిల్
దాతృత్వం ఇంటివద్దనే ప్రారంభమవుతుంది. అయితే, అది అక్కడే ఆగిపోకూడదు.-సర్ థామస్ బ్రౌన్
ఇచ్చునది ధనము పాత్రున కచ్చుగ నొరువేడ కుండునది, యభిముఖులై వచ్చిన యాశార్థుల వృథ పుచ్చక చేయునది సర్వభూత ప్రీతిన్. -మహాభారతం
మనం అనేక పర్యాయాలు ప్రేమ లేకుండానే దానం చేయవచ్చు కాని, దానం చేయనిదే ప్రేమించలేము. -స్వామి చిన్మయానంద

దిగులు

మరణించిన వారి గురించి వ్యధ చెందడం నిజంగా పిచ్చితనమే. మరణించిన వారికి తెలియని బాధలను అది జీవించిన వారికి సృష్టిస్తుంది. -జెనోఫన్
ప్రతి వ్యధ వెనుక కనీసం ఇరవై నీడలు ఉంటాయి. విచిత్రమేమంటే ఆ నీడలన్నీ నీవు సృష్టించినవే. - సిడ్నీ స్మిత్
రెండు రోజులు - నిన్న, రేపు - గురించి ఏ ఒక్కరూ ఆందోళన చెందకూడదు. - రాబర్ట్ జోన్స్ బర్ డెట్టె
చిన్న చిన్న చింతలు చిన్న ఈగల వంటివి. చిన్న కదలిక లేదా అతి చిన్న కార్యం వాటిని చెదరగొడతాయి. -జె.గస్టావ్ వైట్
దాట శక్యం కాని అవరోధం 'విచారం'. -స్వామి వివేకానంద
దిగులుపడటం వల్ల రేపటి వేదనా భారం అణువంతైనా తగ్గకపోగా, ఈనాటి మనోబలం ఎంతో సన్నగిల్లుతుంది. -ఎ.జె.కోనిన్
దిగులుతో నమిలిందంతా చొప్ప, మింగిందంతా చేదు దిగులుతోటి బ్రతుకు బ్రతుకే కాదు. -కాళోజి నారాయణరావు

మనిషిని అతను చేసే పని చంపదు. అతని మనసులోని దిగులే అతని చావుకు కారణమౌతుంది. - హెన్రీ వార్డ్ బీచర్

స్వర్గం తీర్చలేని దిగులు భూమిమీద లేదు. - థామస్ మూర్

దిగులు ఉయ్యాల కుర్చీవంటిది. అది కదిలిస్తుంటుంది కాని, ఎక్కడకూ తీసుకుపోదు. - జోయల్ గుడ్ మన్

దిగులును నీ వెంట పడక గదిలోకి తీసుకుపోకు. అది నీ వీపు మీద మూటలా బాధిస్తుంది. - హాలీ బర్టన్

చింతవల్ల అతి చిన్న వస్తువుకు కూడా పెద్ద నీడ ఉన్నట్లుగా కన్పిస్తుంది. - స్వీడన్ సామెత

నేను చాలా పని ఒత్తిడిలో ఉన్నాను. చింతించడానికి కూడా నాకు తీరిక లేదు. -చర్చిల్

దీపాలు

సూర్యుడు అస్తమిస్తూ అనుకుంటాడు: "అయ్యో! నేను వెళ్ళిపోతున్నానే! ఇంక లోకానికి దిక్కెవరు" అని. అప్పుడు ప్రమిదలో మిణుకు మిణుకుమనే తైల దీపం అంటుంది: "నాకు చేతనైనంతగా నేను సాయపడతాను ప్రభూ" అని. -రవీంద్రనాథ్ టాగూర్

నా చేతిలో ఉన్న దీపాన్ని నేను వెలిగించలేదు. కాబట్టే నా నీడ నాకు అడ్డమౌతుంది. - రవీంద్రనాద్ టాగూర్

చుట్టూ అంధకారం అలముకున్న ఈ ప్రదేశంలో ఓ జ్యోతీ! నాకు వెలుగుచూపి నన్ను నడిపించు. -జాన్ హెన్రీ న్యూమన్

గుడిలో దీపం వెలిగించే ముందు చీకటితో నిండిన నీ ఇంట్లో ఒక దీపం వెలిగించు. - హిందీ సామెత

ఒక దీపంతో మరొక దీపం వెలిగించిన మొదటి దీపం కాంతి ఏమీ తగ్గదు. -రావినూతల శ్రీరాములు

దీపం జ్యోతిః పరంబ్రహ్మ, దీపం సర్వతమోహరం, దీపేన సాధ్యతే సర్వం, సంధ్యా దీపం నమోస్తుతే. -ప్రార్థన

సంధ్యా దీపం సరస్వతి. అర్ధరాత్రి దీపం ఆత్మజ్యోతి. వేకువ దీపం జ్ఞానజ్యోతి. ఇలా దీపాలకు చాలా ప్రాముఖ్యం ఉంది. - రావూరు సత్యనారాయణ

భౌతిక దుఃఖం యొక్క పరిణామమే భౌతిక ఆనందం. -స్వామి వివేకానంద

ఎవరి గదిలో వారు నివసించకపోవటమే మానవుని దుఃఖానికి ప్రధాన కారణం.-బ్లైసె పాస్కల్

దుఃఖాన్ని మరపించగల దివ్యమైన ఔషధం పనిలో నిమగ్నమవడమే. -యంగ్

సుఖాలు కూడా దుఃఖ హేతువే అవుతున్నాయి. అందువలన దుఃఖమే సంభవిస్తుంది. - శంకరాచార్య
చేసిన పనికి ప్రతిఫలాన్ని అపేక్షించటం చేతనే దుఃఖం కలుగుతుంది. - పానుగంటి లక్ష్మీనరసింహరావు
దుఃఖాన్ని దిగమింగుకోవడానికి ఒంటరితనం సరిపోతుంది కాని, ఆనందం అనుభవించాలంటే మరొకరి తోడు అవసరం. - ఎల్బర్ట్ హబ్బర్ట్
పనికిమాలిన, నిరర్థకమైన దుఃఖంలో విజ్ఞత కన్పించదు. - శామ్యూల్ జాన్సన్
దుఃఖం సోమరితనం యొక్క ప్రతిరూపం. - శామ్యూల్ జాన్సన్
ఎవరి దుఃఖం వారి హృదయానికే తెలుస్తుంది. -బైబిల్
ఆనందంవల్ల శరీరానికి ప్రయోజనకరం. కాని, దుఃఖమే మానసిక శక్తిని పెంచుతుంది.- మార్సెల్ ప్రౌస్ట్
అవిద్య, రాగం, ద్వేషం, భ్రాంతి, మోహం- ఈ ఐదు దుఃఖ కారకాలు. -నెహ్రూ
దుఃఖ సమయాల్లో బాధపడకుండా వుండటమే ఉత్తమ లక్షణం. -మహాభారతం
నేను కర్తను అనే తలంపే మానవునకు దుఃఖ కారణం. -సత్యసాయి బాబా
దుఃఖం మనల్ని విజ్ఞులుగా మారుస్తుంది.- టెనిసన్
ఈ దుఃఖం విచిత్రమైన వ్యక్తులను పరిచయం చేస్తుంది. - షేక్ స్పియర్
దుఃఖం సహచరుల్ని ప్రేమిస్తే, దానికి కావలసినంతమంది సహచరులు ఉంటారు.- థోరో
ప్రేమ జీవించి, ఆశ మరణించినప్పుడు తల దుఃఖ భారంతో వంగిపోతుంది.- గిల్బర్ట్
దుఃఖానికి కారణం పేదరికం. అయితే, పేదరిక నిర్మూలన ద్వారానే సంతోషం లభించదు. అత్యున్నత జీవన పద్ధతి వల్ల గాక, అత్యున్నత సాంస్కృతిక విధానం వల్లనే సంతోషం లభిస్తుంది. -అంబేద్కర్
ఓ దుఃఖమా! ఉంపుడుగత్తెలా గాక, భార్యలా నాతో జీవించగలవా? -టెనిసన్
దుఃఖాలకు కలత చెందక, సుఖాలకు ఆశపడక, రాగం, భయం, క్రోధం లేనివాడు స్థితప్రజ్ఞుడు. - భగవద్గీత
దుఃఖానికి కారణం అవినీతి, దోష దృష్టి.-అనామిక
తనకు దుఃఖాన్ని లేకుండా చేసుకునే ప్రయత్నంలో యితరులకు దుఃఖాన్ని కలిగించకూడదు. —అనామిక
దుఃఖానికి చరమదశ సంతోషం; సంతోషానికి చరమదశ దుఃఖం.-అనామిక

దుబారా

బిచ్చమెత్తుకొనే భక్తుని కన్నా దానాలు ఇస్తూ ఖర్చు చేసే పాపి మిన్న. -సాది

దుబారా మనిషికి దారిద్ర్యం తప్పదు. దారిద్ర్యం మనిషిని నేరస్థునిగా మార్చవచ్చు. -సి.వి.రామన్

దుబారా చేసేవాడు క్రమంగా నిరుపేద అవుతాడు. దాని మూలంగా పరాధీనుడై, అవినీతిపరుడౌతాడు. -శామ్యూల్ జాన్సన్

పొదుపు చేయనివాడు వ్యధకు గురికావలసిందే. దుబారా కలిగించే గాయం అదే. -కన్ఫూషియస్

ఆదాయాన్ని మించి ఖర్చు చేసేవాడే నిజమైన పేదవాడు. -బ్రూయెరే

కాలాన్ని గాని, చిత్తు కాగితాలను గాని, దేనినైనా గాని దుబారా చేయరాదు అన్నది మౌళిక సూత్రం. -జి.సి.లైక్ టెన్ బ్బెర్గ్

రాబడిని మించి ఖర్చు చేసేవాడు, ఆశ్రయం లేనివాడు, తగవులమారి, వ్యాధిగ్రస్తుడు, సర్వభక్షకుడైన నరుడు శీఘ్రంగా నశిస్తాడు. - చాణక్యుడు

దురదృష్టం

తన దురదృష్టాన్ని గురించి ఏడ్చే వ్యక్తికి సరైన మందు కష్టించి పనిచేయడమే. - రోజ్ ఛాట్కఫ్

అవివేకులు కలలు కనే దురదృష్టం యొక్క ఆటుపోట్లకు సత్ప్రవర్తన, మంచి అలవాట్లు, కఠోర పరిశ్రమలు అభేద్యంగా నిలుస్తాయి. -ఎడిసన్

నిద్రించే దురదృష్ట దేవతను లేపకు. -బల్కసార్ గ్రేషియన్

దురదృష్టపు గీటురాయి పైన మనిషి తన బంధువులు, భార్య, సేవకుల యొక్క అవగాహనను గురించి, స్ఫూర్తిని గురించి తెలుసుకుంటాడు. - హితోపదేశం

అత్యంత దురదృష్టకరమైన సంఘటనలు అనేవి ఎప్పుడూ సంభవించనివే. కనుక మనం ఆనందంగా ఉందాం. -జేమ్స్ రస్సెల్ లోవెల్

నేను ఆనందంగా ఉన్నప్పుడు మనుషులను గురించి నాకు బాగా తెలుసు అనుకున్నాను. అయితే, దురదృష్టాలలోనే వారిని గురించి తెలుసుకోవాలని అదృష్టవశాత్తు తెలుసుకున్నాను. -నెపోలియన్

దురదృష్టాలతో పోరాడటం వలన కొన్ని గాయాలు ఏర్పడవచ్చు. అయితే, వాటి నుండి పారిపోవడమే విజయసాధనకు ఏకైక మార్గం. - గోల్డ్ స్మిత్

జీవితంలో రెండు దురదృష్టాలున్నాయి-ఒకటి, నీవు కోరినవి పొందలేకపోవడం, రెండవది, దానిని పొందగలగడం. -జార్జి బెర్నార్డ్ షా

కొందరికి దురదృష్టం అంటే మరీ మోజు ఎక్కువ. వారు కావాలని దానిని వెతుక్కుంటూ పోతారు. -డౌగ్లాస్ జెరాల్డ్

ఈ ప్రపంచంలో అప్పుడప్పుడు కొందరు దురదృష్టవంతులు పుడతారు. ఇతరులకు జరగాల్సిన ప్రమాదాలన్నీ వారికే జరుగుతుంటాయి. - డాన్ మార్కిలిస్

దురదృష్టాలు సాధారణంగా ఒంటరిగా రావు. -జాన్ డ్రైడెన్

చెడ్డవాళ్ళు దుఃఖంతో అంతమయితే మంచివాళ్ళు దురదృష్టంవల్ల మరణిస్తారు. అదే విషాదాంత నాటకం. -టామ్ స్టాపర్డ్

దురదృష్టాలు రెక్కలతో ఎగురుకుంటూ వచ్చి, కాళ్ళతో నడుచుకుంటూ పోతాయి. -ఆంగ్ల సామెత

దురదృష్టానికి అల్పబుద్ధులు లోబడతాయి కాని, గొప్పబుద్ధులు తిరగబడి తలెత్తుతాయి. -వాషింగ్టన్ ఇర్వింగ్

మానవజాతి సమైక్యం కాకముందే అణువిభజన తెలుసుకోవడం మన దురదృష్టం. -రాబీ జూలియస్ మార్క్

అదృష్టం అడ్డం తిరిగితే పండు తిన్నా పన్ను విరిగిపోతుంది. -పర్షియన్ సామెత

దురదృష్టవంతుణ్ణి బాగుచేయలేము. అదృష్టవంతుణ్ణి చెడగొట్టలేము. -అరబ్ సామెత

దురదృష్టాలు మిత్రులను పరీక్షిస్తాయి, శత్రువులను పసిగడతాయి. - ఎపిక్టేటస్

మనకు సంభవించేవి రెండు రకాల ఆపత్తులు - ఒకటి మనకు పట్టిన దురదృష్టం, రెండవది మరొకరికి పట్టిన అదృష్టం. -లా బ్రూయెరే

తనను లెక్కచేయని వాడిని దురదృష్టం ఏమీ చేయలేదు. -ఆబ్రాంటెస్

దురభిమానం

సత్యానికి దురభిమానం కన్నా అజ్ఞానం చేరువలో ఉంటుంది. -డిడేరాట్

దురభిమానపు చూపు వంకరగాను, దాని పలుకులన్నీ అసత్యాలతోను నిండి ఉంటాయి.-ఆబ్రాంటెస్ అధికారి

మన దురభిమానాలే మన యజమానులు అయితే, హేతువు భార్య వంటిది. హేతువు ఎక్కువగా ఉపయోగపడినప్పటికీ సామాన్యంగా దానికి మనసు ఉండదు. -చెస్టర్ ఫీల్డ్

దురభిమానం అంటే ఎలాంటి ఆధారాలు లేని పోకిరి అభిప్రాయం. -ఆంబ్రూస్ బియర్స్

అజ్ఞానపు శిశువు వంటిది దురభిమానం. –విలియం హాజ్లిట్

దురభిమానాన్ని మార్చుకోవడానికి ఎప్పుడూ లేటు కాకు. -థోరో
దురాకర్షణ దురాకర్షణ పెద్దదా, చిన్నదా అన్నది మనిషిని బట్టి ఉంటుంది. -జెరిమి టేలర్
"కాదు" అని చెప్పడం నేర్చుకుంటే లాటిన్ భాషను చదవగలిగిన దానికన్నా అధిక ప్రయోజనం పొందవచ్చు.-స్పర్జియన్
వలలో చిక్కుకునే కన్నా ఎరను వదిలెయ్యడం ఉత్తమం. -డ్రైడెన్
దురాకర్షణను నేనెప్పుడూ వ్యతిరేకించకపోవడానికి కారణం చెడ్డ వస్తువులు నన్నెప్పుడూ ఆకర్షించకపోవడమే. -జార్జి బెర్నార్డ్ షా
దురాకర్షణను అధిగమించడానికి ఒకే ఒక్క మార్గం - దానికి లొంగిపోవడమే. -ఆస్కార్ వైల్డ్

దురాశ

మోహాన్ని మించిన అగ్ని, అసూయను మించిన మోసకారి, అవివేకాన్ని మించిన వల, దురాశ వంటి ప్రవాహం ఎక్కడా కన్పించదు. -దమ్మపద
మానవుడు దురాశ, పేరాశలకు అతీతుడవ్వాలి. - గాంధీజీ
దురాశాపరునితో సంపద కూడియుండదు. - చాణక్యుడు
అభద్రతా భావన దురాశకు తల్లి అయితే, క్రూరత్వం భయం యొక్క శిశువు వంటిది. -విల్ డ్యూరాంట్

దుర్భలత్వం

నిర్దయులు తప్ప మరెవ్వరూ వికలాంగులు కారు. -షేక్ స్పియర్
చెవుడు నాకెంతో మేలు చేస్తున్నది. దాని మూలంగా పనికిమాలిన చెత్త సంభాషణలు వినకుండా నా అంతరాత్మ చెప్పేది బాగా వినగల్గుతున్నాను. -థామస్ ఆల్వా ఎడిసన్
మా తల్లికి పెద్దగా చెవుడు లేదు. రెండు, మూడు పర్యాయాలు గట్టిగా చెబితే ఆమెకు సులభంగా వినిపిస్తుంది. -జీన్ ఆస్టిన్
కన్నులు లేనివాడు అంధుడు కాడు, విద్యా విహీనుడే అంధుడు. -క్షేమేంద్రుడు
చదువుకు పట్టుదల, జిజ్ఞాస వుంటే ఏ అవయవ లోపం ఆటంకం కాదు. -గురజాడ
మాట వినని వాడు కాదు, మంచి మాట వినిపించుకోని వాడే నిజమైన చెవిటివాడు. -శంకరాచార్య

దుర్మార్గం

నాది నీదేనని, నీది నీదేనని చెప్పేవాడు ఋషి. నీది నాదేనని, నాది నాదేనని చెప్పేవాడు దుర్మార్గుడు. -బాబిలోనియన్ సూక్తి

వ్యసనాలకు బానిస అయితే, పసిడిని కోల్పోతాడు నరుడు. పగటిపూట చంద్రునిలాగా కళలు తరిగి పాలిపోతాడు. -హిందీకవి రహీం

మత్తుమందు లోనికి ప్రవేశిస్తే, చతురోక్తులు బయటకు వస్తాయి. -థామస్ బేకన్

ఒక దురలవాటుకయ్యే ఖర్చుతో ఇద్దరు పిల్లలను పెంచవచ్చు. -ఫ్రాంక్లిన్

దుర్మార్గానికి అవధులుంటాయి కాని, మందబుద్ధికి ఏవీ వుండవు. -నెపోలియన్

పెద్దఎత్తున మంచిని సంపాదించాలంటే, స్వల్పంగా దుర్మార్గం కూడా అవసరమే. - వాల్తేర్

ఇతరుల దుఃఖాన్ని చూచి ద్రవించి, సానుభూతి కురిపించలేని కఠోర పాషాణ హృదయాలు సృష్టికే కళంకం తెచ్చి పెడుతుంటాయి. -ఎ.హిల్

మనిషి పుట్టుకతో దుర్మార్గుడు కాడు కాని, అనారోగ్యం అతనిని అలా చేస్తుంది. -వాల్తేర్

సామ్రాజ్యాలను సృష్టించడానికి, చక్రవర్తులను హతమార్చడానికి సత్యాలైనా, అసత్యాలైనా కుట్రలు అవసరమే. -జాన్ డ్రైడెన్

వంచన అంటే దుర్మార్గం, సుగుణానికి ఘటించే శ్రద్ధాంజలి. -రోష్ ఫోకాల్డ్

దుర్మార్గులకు ఎప్పుడూ ప్రశాంతత ఉండదు. -బైబిల్

దుర్మార్గాన్ని సహిస్తే అది వ్యవస్థనే విషపూరితం చేస్తుంది. మనుషులు దుర్మార్గులుగా జీవిస్తున్నందుకు ఆశ్చర్యం కలగలేదు కాని, సిగ్గు లేని వారుగా జీవిస్తున్నందుకు నాకు ఆశ్చర్యం వేస్తుంది. -జొనథాన్ స్విఫ్ట్

దుష్టుల చరిత్రలను వినగోరువాడే నిజమైన కుష్టురోగి. -గాంధీజీ

విజ్ఞులు అభిమానం కొద్దీ వినయంగా వ్యవహరిస్తే దుర్బుద్ధులు భయంతో వినయం నటిస్తారు. -అరిస్టాటిల్

నేను దుర్మార్గుణ్ణి అని ఒకడు చెబితే, అతను సమాధానం కొరకు ఎదురు చూస్తున్నాడని అర్థం. -ఛార్లెస్ డికెన్స్

వినాశనానికి వెళ్ళేదారి విశాలం, దాని ద్వారం బహు పెద్దది. -బైబిల్

దుర్మార్గుల నుండి దుర్మార్గం బయలుదేరుతుంది.- బైబిల్

ముందుకుపోవటం మంచిదే కాని, పరులను పడదోసి మాత్రం పోకూడదు.-నెహ్రూ

దుర్మార్గులతో ఎవ్వరూ ఎప్పుడూ పోటీ పడకూడదు. వారిపట్ల కృతజ్ఞతతో ఉండటమే చాలు. -మార్క్ ట్వెయిన్

వినాశహేతువులైన విత్తనాలు మనలోనే ఉన్నాయి. -మాథ్యూ ఆర్నాల్డ్

దురాలోచనలు, ద్వేష భావాలతో నిండిన వారి జీవితాలు వాటి ద్వారానే గాయపడతాయి. -నెపోలియన్ హిల్

దుర్మార్గుల పై నాకు దయ లేదు. ఎందుకంటే వారు తమ ఆనందాన్ని హాయిగా తీసుకుపోతారు. -జార్జి ఇలియట్

బలప్రయోగం పరిహారం కాదు. -జాన్ బ్రైట్

క్రూరత్వం ఎప్పుడైనా, ఎక్కడైనా దౌర్బల్యం నుండే పుడుతుంది. -ఆర్యోక్తి

దుర్గుణం

నా దుర్గుణాలకు నా యజమాని సహచరుడైనప్పటికీ, అవి మాత్రం నాకు బంట్రోతు వంటివే.- గోధే

ధూమపానంతో దృష్టికి దోషం,మెదడుకు మోసం,శ్వాసకు నాశం,ముక్కుకు కోపం వస్తాయి. -మొదటి జేమ్స్

ఆత్మ సంతృప్తి అన్నది పంచ దుర్గుణాలలో అధమమైనది. -చంగ్ సే

తన మొరటుతనాన్ని వదిలిన దుర్గుణం సగం దుర్మార్గాన్ని పోగొట్టుకుంటుంది. దుర్గుణాలు మనల్ని వదిలి పెట్టిన తర్వాత వాటిని మేమే వదిలిశామని గొప్పలు చెప్పుకుంటాము. -లా రోష్ ఫోకాల్డ్

మనం చేసిన ప్రతి సిగ్గుమాలిన పనికీ ఒక్కొక్క పాదం వేస్తూ పోతే, అదొక నిచ్చెనలా తయారవుతుంది.-లాంగ్ ఫెలో

దుర్గుణం అనేది వికృత రూపంతో, అసహ్యం పుట్టించే భయంకర రాక్షసి వంటిది. అయితే, తరచు ఆ ముఖం పరిచయం ఉన్నదానిలా కన్పించడంతో మొదట దానిని ఓర్చుకుంటాం, తరువాత దాని పై దయ తలుస్తాం, చివరకు దానిని కౌగిలించుకుంటాం.-పోప్

వికృతంగా ఉపయోగించిన సుగుణం దుర్గుణంగా మారుతుంది. అలానే దుర్గుణం కూడా క్రియాపూర్వకంగా హుందాగా కన్పిస్తుంది. - షేక్ స్పియర్

నీరు పల్లానికి ప్రవహించినట్లే, దుర్గుణం మానవుణ్ణి అధోగతిపాలుచేస్తుంది. -గాంధీజీ

క్రూర మనస్కులైన వారిని సేవించే మంచివారికి కూడా దుర్గుణాలే అలవడతాయి. -భాస్కర శతకం

మొండి సుగుణం కంటే, సర్దుబాటు చేసుకోగల దుర్గుణం మేలు. -మోలియర్

కరుణ లేకపోవడం, అకారణ కలహం, పర ధనం, పర స్త్రీలపట్ల వ్యామోహం, ఉత్తములపట్ల ఓర్పు చూపకపోవడం దుర్జనులకు సహజగుణాలు. - భర్తృహరి

తోటలోని కలుపు మొక్కలను ఎవరూ ఒక్కమారు తీసివేయలేరు. క్రమంగా ఒక్కొక్క మొక్కను తొలగించాలి. అలాగే, మనలోని దుర్గుణాలను కూడా. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

కుండకు ఒక్క రంధ్రముంటే చాలు. నీళ్ళు అన్నీ కారిపోతాయి. అలాగే మనిషి ఒక్క ఇంద్రియాన్ని అదుపు చేయలేకపోయినా అతని పతనం తథ్యం. -మనువు
కామాతురుడు మనసులో మరొకటి ఆలోచింపగలడా? -మహా భారతం

దుస్తులు

అతిగా దుస్తులు ధరించడం ఓ పిచ్చి వంటిది. ఈ అహంకార ప్రపంచాన్ని చక్కదిద్దితే, దిగంబరులందరకు చక్కని దుస్తులు ఇవ్వవచ్చు. - పెన్
అందమైన దుస్తులు అన్ని తలుపుల్ని తెరుస్తాయి. -థామస్ ఫుల్లర్
నా దుస్తులు బయటకు వెళ్ళాలనుకున్నప్పుడు నన్ను తొడుక్కుని వెళతాయి. -ప్లాబో నెరూడా
సుఖం, చౌక, నాగరికం అను మూడు లక్షణాల సమ్మేళనంలోనే దుస్తుల పరిపూర్ణత ఆధారపడుతుంది.-బోని
అతని దుస్తులలోనే అతని ఆత్మ ఉంది. - షేక్స్పియర్
అందంగా బట్టలు వేసుకున్నామన్న సంతృప్తి అంతర్గతంగా గొప్ప ప్రశాంతతను చేకూరుస్తుంది. నిజానికి మతం కూడా అంత ప్రశాంతతను యివ్వలేదు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
వేషధారణలో జరిగిన మధురమైన క్రమభంగం దుస్తులలో కొంటెతనాన్ని ప్రేరేపిస్తుంది. -హెరిక్
దుస్తులు కొన్ని సందర్భాలలో మనిషి ప్రత్యేకతను చాటుతాయి. -షేక్ స్పియర్
ఇతరులను ఉద్రేక పరచే వస్త్రాలను ధరించవద్దు. -చాణక్యుడు
నీ తృప్తి కోసం భుజించు కాని, ఇతరుల తృప్తి కోసం దుస్తులు ధరించు. -ఫ్రాంక్లిన్
మంచి దుస్తులు ధరించి ఎప్పుడు కూడా స్వేచ్ఛ, సత్యం కొరకు జరిగే పోరాటానికి పోకూడదు. -హెన్రీ హిబ్సన్
గౌరవాన్ని సంపాదించి పెట్టే సాధనాలుగా మంచి దుస్తులు ఉపయోగపడటం మంచిదే. -శామ్యూల్ జాన్సన్
వేషధారణలో సాదాగా ఉండు, ఆహారం విషయంలో నిగ్రహంగా ఉండు. -లేడీ మేరీ మాంటేగ్
తమ దుస్తులే తమ సర్వస్వంగా భావించేవారి విలువ ఏనాడూ వారి దుస్తులను మించదు. -విలియం హాజ్లిట్

దూషణ

ఆడిన మాటలు దప్పిన గాడిద కొడుకంచు దిట్టగా విని అయ్యో వీడా నాకొక కొడుకని గాడిద యేడ్చెంగదన్న. - కవి చౌడప్ప
కత్తి చేసిన గాయం కంటే నాలుక చేసే గాయమే మిక్కిలి చెడ్డది. మొదటిది శరీరాన్ని బాధిస్తే, రెండవది స్ఫూర్తిని, ఉత్సాహాన్ని ప్రభావితం చేస్తుంది. -పైథాగరస్
దూషణలకు సరియైన సమాధానం నిశ్శబ్దం. –బెన్ జాన్సన్
దూషణ ఆకాశంవైపు విసిరిన రాయి వంటిది. అది విసిరినవారి నెత్తిమీదే పడటం తథ్యం. -వాల్టర్ స్కాట్
కత్తి దెబ్బకంటే అధికంగా నొప్పించేది కఠినమైన మాట. - రాబర్ట్ బర్టన్
మహాత్ముల దూషణ జరిగే చోట క్షణమైనా ఉండకూడదు. -సత్యసాయి బాబా

దృక్పథం

ప్రతి విషయాన్నీ తీవ్రమైన దానిగా పరిగణించవచ్చు కాని, విషాదకరమైన దానిగా మాత్రం చూడకు. -లూయీస్ అడాల్ఫ్ థెయిర్స్
వైఖరి సవరించుకోవటం ద్వారా జీవితాన్ని మెరుగు పరచుకోవచ్చు. -స్వామి వివేకానంద
భ్రమలు లేకపోవడంకన్నా విచారకరమైంది మరొకటి లేదు. – ఆర్థర్ కోస్టలర్
ప్రతి మనిషి నిత్యం పరిశీలించేది ఎదుటివారి పొరపాట్లనే.- డ్రైడెన్
వ్యక్తిగా ప్రతివారినీ గౌరవించు కాని, పూజించకు.- ఐన్‌స్టీన్
నీకు ఇష్టం లేని వాళ్ళు మంచిపని చేస్తున్నా అది చెడ్డగానే కన్పిస్తుంది.-స్వామి చిన్మయానంద
చేపట్టిన పనిలో జయాపజయాలు మానసిక సామర్థ్యం పై కాక, మానసిక వైఖరిపై ఆధారపడి ఉంటాయి. –బ్రెండాన్ ఫ్రాన్సిస్
ఆసక్తి లేని మనుషులు తప్ప ఆసక్తికరం కాని అంశమేదీ ఈ ప్రపంచంలో లేదు. -జి.కె.ఛెస్టర్‌టన్
మనం ఎవరిని హీనులుగా, నీచులుగా చూస్తామో వాళ్ళే మనల్ని క్రమంగా, హేయంగా, దీనంగా చూస్తారు. -రవీంద్రనాథ్ టాగూర్
మనుషులకులాగానే దేశాలకు కూడా బాల్యావస్థ ఉంటుంది. - హెన్రీ సెయింట్ జాన్
తమ మనుగడకై ఇతరుల పై ఆధారపడే దేశాలు పతనంగాక తప్పదు. -స్వామి వివేకానంద
నా దేశం పావనగంగ. నా దేశం కరుణాంతరంగ. - సి.నారాయణరెడ్డి
దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి. - గాంధీజీ

దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్. -గురజాడ అప్పారావు

వ్యక్తికి దేహం ఎంత ముఖ్యమో, సమిష్టికి దేశం అంత ముఖ్యం. రక్షణ దాని లక్షణంగా వుండాలి. -సత్యసాయి బాబా

ఒక ఊళ్ళో గ్రంథాలయాన్ని ప్రారంభించాలని ఒక కార్యకర్త బయలుదేరితే, దేశం కోసం పరితపించే వ్యక్తి ఒకడున్నాడని అర్థం. -వావిలాల

మన దేశానికి న్యాయమైనా, కాకపోయినా సరే. విదేశ సంబంధాలలో మన దేశం ఎల్లప్పుడూ న్యాయంగా ఉండాలి. - స్టీఫెన్ డెకాలుబ్

మన లక్ష్యం మనదేశం కావాలి; దేశం మొత్తం అవ్వాలి; దేశం తప్ప మరేది కాకూడదు. -డేనియల్

మనందరం ప్రేమించడానికి దైవం భూమినంతా ఇచ్చాడు. అయితే మన హృదయాలు సంకుచితమైనవి కనుక ఒక్కొక్కరికి ఒక్కొక్క భాగం ప్రియమైనదిగా ఉండాలని నిర్దేశించాడు. -కిప్లింగ్

దైవం న్యాయమైనవాడు అని నేను భావించినప్పుడు నా దేశం కొరకు నేను కంపించుతాను. -థామస్ జఫర్సన్

ఎవరైతే తన దేశాన్ని ప్రేమించలేడో అతను దేనినీ ప్రేమించలేడు. -బైరన్

మన దేశాన్ని మనం ప్రేమించాలంటే మన దేశం తప్పనిసరిగా ఆకర్షణీయంగా ఉండాలి. -ఎడ్మండ్ బర్క్

మీరు మీ దేహాన్ని, మనసుని, వాక్కుని విశ్వ సంక్షేమం కోసం ధారపోయాలి. -స్వామి వివేకానంద

విదేశీయులను నేనెంతగా గౌరవిస్తానో, నా దేశాన్ని అంతకు రెండింతలు గౌరవిస్తాను. -సి.ఎల్.డి.బెల్లాయ్

ప్రతి దేశం నా మాతృ భూమియే, ప్రతి వ్యక్తి నా బంధువే.- సంగం కవి

ఏ దేశమేగినా

ఎందుకాలిడిన

ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురయిన

పొగడరా నీతల్లి భూమి -భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము. -రాయప్రోలు సుబ్బారావు

ఆంధ్రుడవై జన్మించితి వాంధ్రుడవై యనుభవింపు మీ యుర్విభవం బాంధ్రుడవై మరణింపుము ఆంధ్రత్వములేని బ్రతుకు నాశింపకుమీ. ల తుమ్మల సీతారామమూర్తి మన దేశమే ప్రపంచం-మన దేశస్థులే మానవాళి అంతా. -విలియం లాయిడ్ గారిజన్

మొఘల్ కాలం నాటి సలీం చిస్తీ అనే సూఫీ తన సందేశాన్ని ఏ నేల పై వినిపించాడో, నానక్ ఎక్కడ మైత్రీ గీతాలు ఆలపించాడో,ఏది గౌతమ బుద్ధుని స్వదేశమో, ఇస్లాంకు ఏది ఉద్యానవనమో, క్రైస్తవులకు ఏది జెరూసలెం అంతటి పవిత్ర స్థలమో అదే నా దేశం! అదే నా దేశం!! -ఉర్దూకవి బ్రిజ్ నారాయణ్ చక్ బస్త్

దేశం నాకేమి చేసిందని ప్రశ్నించే ముందు, దేశానికి నేనేమి చేయగలిగానని ఆలోచించు. -జాన్ ఎఫ్. కెనడీ

దేశం మీద ప్రేమ సత్ప్రవర్తనను పెంచితే, సత్ప్రవర్తన దేశంమీద ప్రేమను కలిగిస్తుంది. -మాంటెస్క్యూ

నా దేశం కోసం అర్పించడానికి నాకు ఒక్క ప్రాణం మాత్రమే ఉన్నందుకు చింతిస్తున్నాను. -నతాన్ హేల్

మనిషి ఇతర దేశాలకు పోబోయేముందు తన దేశాన్ని గురించి కొంతైనా తెలుసుకోవాలి. -లారెన్స్ స్టెర్నె

దేశం కోసం నా ప్రాణాలు పోయినా లెక్కచేయను. నేను ఈ రోజు మరణిస్తే నాలోని ప్రతి రక్తబిందువు దేశాన్ని పునరుజ్జీవనం చేస్తుంది. -ఇందిరా గాంధీ

దేశసేవను మించిన దేవతార్చనలేదు. -కరుణశ్రీ

దేశాన్ని అభిమానించే వాళ్ళు మాత్రమే దేశాన్ని అభివృద్ధి చెయ్యగలరు. - గాంధీజీ

తన దేశాన్ని చూసి గర్వించే మనిషంటే నాకిష్టం, తన దేశానికి గర్వకారణంగా జీవించే మనిషంటే మరీ ఇష్టం. -అబ్రహం లింకన్

సంస్కరణ లేని దేశం జీవించే సాధనలు లేని దేశం అవుతుంది. -ఎడ్మండ్ బర్క్

విదేశీ సంస్కృతిని వదిలి దేశ సంస్కృతిని అలవరచుకో. -గాంధీజీ

ఒక రాజ్యం యొక్క విలువ ఆ రాజ్యంలో నివసించే వ్యక్తుల విలువకు సమానం. -జె.యస్.మిల్

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ. -సంస్కృత సూక్తి

చిన్న దేశాల యుగం అంతరించి, సామ్రాజ్యాల యుగం ప్రారంభమయింది. -జోసఫ్ చాంబర్లిన్

ఒక దేశం వ్యధ చెందేకన్నా ఒక వ్యక్తి బాధపడటం మంచిది. - జాన్ డ్రైడెన్

అంతర్జాతీయ సంబంధాలలో మంచి ఇరుగు, పొరుగు దేశాలుండాలన్నది నా ఆశయం. -ఎఫ్.డి.రూజ్ వెల్ట్

దేశభక్తి

దేశభక్తి ఒక రకమైన మతం, అదొక పిండం. అందులోనుంచే యుద్ధాలు పుడతాయి. -గైడీ మపాసా

మతంలో విశ్వాసం ఎలాంటిదో, రాజకీయ జీవితంలో దేశభక్తి అలాంటిది. -లార్డ్ ఆక్టన్

దేశ విస్తీర్ణాన్ని, ప్రాముఖ్యతను చూసి ఎవ్వరూ తన దేశాన్ని ప్రేమించరు. అది తన దేశం కాబట్టి దాన్ని ప్రేమిస్తారు. -సెనెకా

మానవ జాతి నుండి 'దేశభక్తి' అన్న భావనను తన్ని తరిమి వేయందే నీవు ప్రశాంతమైన ప్రపంచానికి నోచుకోవు. -జార్జి బెర్నార్డ్ షా

అనల్ప కారణాలతో చంపడానికి, చంపబడటానికి ఇష్టపడటమే దేశభక్తి. -బెట్రాండ్ రస్సెల్

అవసరమైతే అసువులు అర్పించి అయినా జాతి పతాక గౌరవం కాపాడాలి. -విట్టియర్

దుష్టుని యొక్క ఆఖరు ఆశ్రయం దేశభక్తి. -జాన్సన్

దేశభక్తి అనేది నీ నమ్మకం. అన్ని దేశాలలోనూ నీ దేశమే గొప్ప అనుకోవడం ఎందుకంటే నీవు ఆ దేశంలో జన్మించావు కనుక. -జార్జి బెర్నార్డ్ షా

దేశభక్తి అంటే కేవలం మాతృదేశాన్ని ప్రేమించడమే కాదు, తోటి మానవులకు సాయం అందించడం కూడా. -స్వామి వివేకానంద

దేశభక్తి ఒక్కటే చాలదు. ఎవ్వరి ఎడల ద్వేషం, కోపం లేకపోవడమే నిజమైన దేశభక్తి. -ఎడిత్ కావెల్

ప్రజలను ప్రేమించలేనివాడు దేశభక్తుడు కాడు, కాలేడు. -టంగుటూరి ప్రకాశంపంతులు

పనికిమాలినవానికి పనికిమాలిన వస్తువు దేశభక్తి. -శామ్యూల్ జాన్సన్

ఏది లేకుండా నేను లేనో అటువంటి నాదేశం నాకంటే ముఖ్యమైనది అనే భావనయే దేశభక్తి. -మన్నవ గిరిధరరావు

కష్టాలు వచ్చినప్పుడు మాత్రమే దేశాన్ని, జాతిని గుర్తుచేసుకోవడం ఉత్తమ దేశభక్తుని లక్షణం కాదు. –దీనదయాళ్ ఉపాధ్యాయ

దేశభక్తుని రక్తమే స్వాతంత్ర్య వృక్షానికి విత్తనం అవుతుంది. -థామస్ కాంప్ బెల్

సూర్యుని వెలుతురు సోకునందాక ఓడల జెండాలు ఆడునందాక,
నరుడు ప్రాణాలతో నడుచునందాక పాడరా నీ వీర భావ భారతము! -రాయప్రోలు సుబ్బారావు

తల్లీ భారతి వందనం, మేమంతా

నీ పిల్లలము, కులమత భేదం మరచెదము, కలతలు మాని మెలగెదము. -దాశరథి కృష్ణమాచార్యులు

దొంగతనం

నా పర్సు దొంగిలించినవానికి దొరికేది పనికిమాలిన చెత్తమాత్రమే.-షేక్ స్పియర్

ఇతరుల ఇళ్లలోని వెండి పాత్రలను దొంగిలించే అధికారం మనకు ఎలా లేదో, అలానే వారి దగ్గరకు చేరి మన వ్యధలను, బాధలను గురించి చెప్పి, వారి ఆనందమయ కాలాన్ని దొంగిలించకూడదు. - జూలియ సెటన్

పని చేయనివాడు దొంగ. -వేదం

దైవమిచ్చిన సంపదను దైవానికి ఏ మాత్రమూ సమర్పించకుండా అనుభవించే వాడే నిజమైన దొంగ. - కొల్లిపర పాండురంగారావు

దొంగను పట్టుకోడానికి దొంగనే ఉపయోగించు. దొంగిలించిన తీపి వస్తువులు అమృతప్రాయంగా ఉంటాయి. -పాలీ సిబ్బర్

ఆస్తి అంతా దొంగతనమే. -ప్రౌధాన్

తెరచివున్న ద్వారం సన్యాసిని కూడా ప్రలోభ పెట్టవచ్చు. -ఆంగ్ల సామెత

దొంగకు దొంగకు పరిచయం లేకపోయినా వారు స్నేహితులే. -కన్నడ సామెత

దేహధారణకు కావలసిన వస్తువుకంటే అధికంగా మనం గ్రహిస్తే అది దొంగతనంతో సమానం. -కంచి కామకోటి జగద్గురువు

దొంగవానికి ముక్తి త్రోవ జెప్పటంకన్నా పిల్లికి నామాలు పెట్టటం మేలు.-అనామిక

ద్వేషం

ఆత్మీయుల ద్వేషం అత్యంత దీర్ఘమైనది. -టాసిటస్

విద్వేషం బలంగా వున్నపుడు విజ్ఞత లోపిస్తుంది.-సిసిరో

తాను తయారుచేసిన విషంలో తానే సగం తీసుకుంటుంది ద్వేషం. -మాంటేగ్

ద్వేషాన్ని నెత్తిన పెట్టుకోకు. అది నీవు వూహించిన దానికన్నా భారమైనది. - మేడమ్ డినెవిస్

మోహాన్ని మించిన అగ్ని, ద్వేషాన్ని మించిన ప్రమాదకారి, అసూయను మించిన ప్రవాహం, మూఢత్వాన్ని మించిన ఉచ్చు మరొకటి లేదు. -దమ్మపద

శత్రుమిత్రాదుల పట్ల సమభావాన్ని ప్రదర్శించాలి. సర్వజీవులలోను తానే భాసిస్తుంటే ఇక ఒకరిపై ద్వేషమెలా కలుగుతుంది? - భగవద్గీత

అవివేకుల ప్రేమకన్న ద్వేషం, నివారణ లేని జబ్బుకన్న మరణం, నీచంగా చూడబడేకన్న చంపబడడం, ముఖస్తుతి రాయుళ్ల మెప్పుకన్న నింద మంచివి. -నలదియార్

సకారణంగా ద్వేషించేవాడు అకారణంగా ద్వేషించడు. -సూక్తి

అవమానాలకు గురైన పిరికివాడు తీర్చుకునే ప్రతీకారమే ద్వేషం. - జార్జి బెర్నార్డ్ షా

సర్వాన్ని దహించే అగ్ని వంటిది ద్వేషం. -జార్జి ఇలియట్

ద్వేషం నిన్ను ఎప్పుడూ దహిస్తూనే ఉంటుంది. భయం లేకుండా ఉండటమే అత్యున్నత విషయం. -కారిల్ చెస్మాన్

నేను రాగద్వేషాల పుట్టను. అభిమానాలకు, దురభిమానాలకు కేంద్రాన్ని. -చార్లెస్ లాంబ్

ఇతరులను ద్వేషించడం అంటే ఎలుకను చంపడానికి ఇల్లు తగులబెట్టుకోవడమే అవుతుంది. -హెన్రీ ఎమర్సన్

అవివేకులతో ద్వేషింపబడ్డాను, ద్వేషించడానికి అవివేకులున్నారు. అదే నా నినాదం; అదే నా విధి.-స్విఫ్ట్

అకారణంగా ప్రేమించినట్లుగానే, ప్రజలు రాజును ద్వేషిస్తారు. -థాకరే

నటుణ్ణి కాక, నటునిలోని తప్పును ద్వేషించు. - షేక్ స్పియర్

పగ కలహాన్ని రేపుతుంది. ప్రేమ దోషాలన్నింటిని కప్పివేస్తుంది. -బైబిల్

మనకు బాగా తెలిసినవారిని అరుదుగా ద్వేషిస్తాం. -విలియం హాబ్లిట్

ద్వేషం కాటు వేయడానికి ఎవరో ఒకరిని వెతుక్కుంటుంది. నిప్పులు చిమ్మటానికి నెపాన్ని సృష్టించుకుంటుంది. -సి.సిమ్మన్స్

ద్వేషాన్ని ద్వేషంతో కాక, ప్రేమాభిమానాలతో చల్లబరచవచ్చు. -సర్వేపల్లి రాధాకృష్ణన్

మనల్ని మనం ద్వేషించుకోవడంతో మన జీవితం పూర్తవుతుంది. ఇతరులను ద్వేషించడానికి మరో జీవితం కావాలి.- కామూ

ద్వేషించిన వారిని ప్రేమించడమే అహింస. -గాంధీజీ

దేన్ని ద్వేషిస్తున్నాం అన్నది ముఖ్యం కాదు. దేన్నో ఒక దాన్ని ద్వేషిస్తూ ఉంటే సరి. -శామ్యూల్ బట్లర్

ఎవరినో ఒకరిని ద్వేషిస్తూ ఉంటే కాని మానవుడు సుఖంగా ఉండలేడు. -బెట్రాండ్ రస్సెల్

వ్యక్తిని గాయపరచి, అతనిని ద్వేషించడం మానవ నైజం. -టాసిటస్

ఎరుగున్న వాణ్ణి నేనెలా ద్వేషిస్తానయ్యా? -ఛార్లెస్ లాంబ్

ద్వేషాలు మానవ సంబంధమైనవి. మానవత్వం మహోన్నతమైనది, శాశ్వతమైనది. - జాన్ విల్సన్

బలహీనత నుంచి ద్వేషం, ద్వేషం నుంచి హింస పుడుతుంది. -సెనెకా

పాతవిద్వేషాలను విస్మరించాలంటే కొత్త వెలుగు అవసరం. -డి స్టేల్

ధర్మం

మన ధర్మం, సంస్కృతి ఎంత గొప్పవైనా, వాటిని రక్షించుకునే శక్తి మనకు లేనప్పుడు ప్రపంచం వాటిని గౌరవించదు. – డాక్టర్‌జీ

భరతభూమిలో తొలి నుంచి ధర్మం వేరు, రాజరికం వేరు. ధర్మం రాజును, రాజ్యాన్ని ఏర్పరచింది. కాని రాజ్యాధికారాన్ని ఆశించలేదు. - దాశరధి రంగాచార్య

వేదశాస్త్ర సారం రెండు మాటలే- పరులకు పకారం చేస్తే పుణ్యం, పరులను బాధిస్తే పాపం. - వ్యాసుడు

అజ్ఞాని 'ధనమూల మిదం జగత్' అని అనుకుంటాడు. జ్ఞాని 'ధర్మమూల మిదం జగత్' అని తెలుసుకుంటాడు. -కొల్లిపర పాండురంగారావు

ధర్మం అద్దం వంటిది. అది మన కర్తవ్యాన్ని మనకు ప్రబోధిస్తుంది. అది మన ప్రవర్తనను మనకు చూపిస్తుంది. -ఎక్కిరాల కృష్ణమాచార్య

ధర్మాన్ని అనుసరించకపోవడం, దానిని ద్వేషించడం మానవుడు పతన మయ్యేందుకు కారణాలు. -బుద్ధుడు

స్త్రీలకు పతి భక్తి, మంత్రులకు ద్రోహచింతన లేకుండుట, రాజులకు ప్రజారక్షణ, మహాత్ములకు మంచి నడవడి విద్యుక్త ధర్మాలు. -చాణక్యుడు

స్వధర్మ నిర్వహణలో మరణం సిద్ధించినా మంచిదే! పరధర్మ నిర్వహణకు మాత్రం వ్యా మోహపడవద్దు. -డా||మోపిదేవి

ధర్మాన్ని మన్నించనంతకాలం ఈ ప్రపంచంలో శాంతి లేదు. బౌద్ధధర్మం ఒక్కటే ఈ ప్రపంచాన్ని రక్షించగలదు. -అంబేద్కర్

ధర్మతత్పరులు సత్యవచనమే ధర్మాలన్నింటిలో గొప్పదంటారు. -మహాభారతం

ధర్మంలేని రాజనీతి ఉరిత్రాడని గ్రహించాలి. అది ఆత్మ నాశనం చేస్తుంది. గాంధీజీ

ఎవరికి ఇవ్వవలసింది వారికి ఇవ్వడమే ధర్మం. -కెఫాలస్

తన విధిని తాను నిర్వహిస్తూ, ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండటమే ధర్మం.- ప్లేటో

ఆ త్రివర్గాల మధ్య (పాలకులు, సిపాయిలు, ఉత్పత్తిదారులు), త్రిగుణాల మధ్య , (ధీరత్వము, హేతువు, ఇచ్ఛ) సమన్వయ సాధనయే ధర్మం. అందులో - ప్లేటో

అధర్మానికి శిక్ష ధర్మమే. -సెయింట్ ఆగస్టీన్

చక్కగా ఆచరించిన పరధర్మంకంటే సరిగా ఆచరించని స్వధర్మం మేలు.-భగవద్గీత

సర్వభూత దయకు, సత్యవాక్యానికి ధర్మమే బలం. -మహాభారతం

ప్రతిదానికీ ఒక కొలమానం ఉంటుంది. ధర్మంకూడా అధిగమించడానికి అవకాశం లేని నిర్దిష్ట పరిమితులుంటాయి. -హొరేస్

నీకు ఇతరులు ఏది చేయాలని కోరుకుంటావో, అదే నీవు ఇతరులకు చెయ్యడం ధర్మం. -న్యూ టెస్ట్ మెంట్

నేను ఈ మహా సామ్రాజ్యానికి రాజునే కాని, ధర్మానికి మాత్రం దాసుణ్ణి. - శ్రీరాముడు

అసంఖ్యాకులకు అందరాని కలిమిని, సుఖాన్ని నీవు అనుభవించవద్దు. దానిని పట్టుదలతో నిరాకరించడమే ధర్మం. -గాంధీజీ

రాజు తన విధులను, ధర్మాన్ని నిర్వహించడాన్ని రాజధర్మం అంటారు. అన్ని ధర్మాలు, త్యాగాలు, అన్ని రకాల విజ్ఞానం రాజధర్మంలోనే ఇమిడివుంది. - భీష్ముడు

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అనేవి నాలుగు సనాతన ధర్మానికి మూలాధార స్తంభాలు. -సత్యసాయి బాబా

దంభరహితంగా సలుపునది మాత్రమే ధర్మం. -చాణక్యుడు

చేప కదలికకు నీరు ఎలా తోడ్పడుతుందో, జీవుల కదలికకు ధర్మం అలా సహాయపడుతుంది. -జైనధర్మము

తానేది కోరునో ఇతరులకదే కోరవలెను. –మహమ్మద్ ప్రవక్త

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబున కగుదా నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్. -భారతంలో విదురనీతి

అవసరం ఉన్నవానికి సాయం అందించటం దానం కాదు, ధర్మం అవుతుంది. -పోప్ పయస్

మన ఆత్మోన్నతికి తోడ్పడేది ధర్మం. అధోగతికి తీసుకుపోయేది అధర్మం.-స్వామి వివేకానంద

ధార్మికులైన వారికి ఆత్మరక్షణకన్నా ధర్మ రక్షణయే మిన్న. మహాభారతం

ధర్మం కొంచెమైనా భయం నుంచి కాపాడుతుంది. - భగవద్గీత

ధైర్యం

నిర్భయమే విజయానికి నిజమైన నిర్వచనం. -నెహ్రూ

నిర్భయత్వం నుండి శక్తి మొత్తం ఆవిర్భవిస్తుంది. స్వామి రామతీర్థ

అంచనాల ప్రకారం సాహసించు. దానికి, దూకుడుకు మధ్య చాలా వ్యత్యాసం వుంది. – జార్జి మస్. పాటిస్

కారణం అనే వెలుగులో మనం ముందడుగు వేస్తే మన మనసులు ధైర్యంగా ముందుకు సాగుతాయి. -లూయిస్ డి బ్రాండెయిన్

నైతిక ధైర్యం అత్యవసరమైన సుగుణం. ఇతర సుగుణాలన్నింటికి అది కవచం వంటిది. - జాన్ లాక్

ధైర్యం అంటే భయాన్ని జయించడమే కాని, భయం లేకపోవడం కాదు. -జేమ్స్ మాథ్యూ బేరీ

ధైర్యశాలి ఒక్కడే మెజారిటీ సంపాదిస్తాడు. -ఆండ్రూ జాక్సన్

ధైర్యం లేనప్పుడు చెయ్యాల్సిన సాహస కార్యం ఏమంటే ధైర్యాన్ని ప్రకటిస్తూ పనికి ఉపక్రమించడమే.- కొర్ర హోరిస్

పరాక్రమశాలురు వున్నంతవరకు దేశం స్వతంత్రంగా వుంటుంది. -ఇ.డేవిస్

తుఫానులకు జడిసేవాళ్ళు జీవన్మృతులు, తుఫానులతో నడిచేవాళ్లు. చైతన్యవంతులు. -ఖలీల్ జిబ్రాన్

ఏదీ తనంత తానై నీ దరికి రాదు శోధించి సాధించాలి. అదియే ధీరగుణం. - శ్రీశ్రీ

ధైర్యం అనే సంపదను కోల్పోతే అన్నింటినీ కోల్పోయినట్లే. -సర్ జేమ్స్ మాథ్యూ బేరీ

సాహసం అనేది మనిషి జీవితంలో అన్నింటికన్నా అతి ముఖ్యమైన, అవసరమైన లక్షణం. దీని నాణ్యతే అన్ని గుణాలను ఆర్జించి పెడుతుంది. -విన్స్టన్ చర్చిల్

నీతిమంతులు ఎప్పుడూ ధైర్యంగానే వుంటారు. నీతిని నిలబెట్టడానికి వారు ఎన్ని కష్టాలు వచ్చినా లెక్కచేయరు. -భర్తృహరి

చెట్లు నరికినా మళ్లీ చిగురిస్తాయి. చంద్రుడు కృష్ణపక్షంలో కృశించినా శుక్లపక్షంలో మళ్లీ వృద్ధి పొందుతాడు. అలాగే, ధైర్యవంతులు ఆపదలను నిబ్బరంతో ఎదుర్కొని మరల సుఖం పొందుతారు. -భర్తృహరి

పరిచయం మూలంగా ధైర్యం జనిస్తుంది. -మార్మియన్

సాహసమే ఊపిరిగా సాగిపోతున్న మనిషి జీవన మార్గంలో అందరికన్నా ముందుంటాడు. -డేల్ కార్నిగె

సైర్యం కోల్పోకుండా కుదుటపడటం నేర్చుకో. -మే వెస్ట్

తమ ప్రతిభకు రాణింపు తెచ్చుకొనే బహు కొద్దిమందికే ఉండే అర్హత సాహసం. -సిడ్నీ స్మిత్

సాహసికే సాహసకృత్యం.- బెంజిమన్ డిజాయిలి

సాహసం శారీరకమైనది కాదని, అది ఆత్మకు సంబంధించినదని గ్రహిస్తే. విజయం సాధిస్తాం.- గాంధీజీ

సాధారణంగా ధైర్యం గురించి ఎక్కువగా మాట్లాడే వాళ్ళు పిరికివాళ్ళుగాను, గౌరవం గురించి మాట్లాడే వాళ్ళు దుర్మార్గులుగాను ఉంటారు. -ఏ.యన్.టాల్ స్టాయ్

ధైర్యం అంటే చావడానికి సిద్ధపడడం కాదు, కష్టాలను దిగమింగి బతకడం నేర్చుకోవడం. -ఆల్ఫియర్

బాధను ధైర్యంతో ఎదుర్కోవడం తెలిసిన మనిషిని మనం అభిమానించాలి.- సెనెకా
ఆపదల్ని ఎదుర్కోలేని మనిషికి ధైర్యం ఎన్నటికీ అలవడదు. -లా రోష్ ఫోకాల్డ్
మగతనానికి ముఖ్య లక్షణం ధైర్యం. -డేనియల్ వెబ్స్టర్
ధైర్యానికి అదృష్టం తోడవ్వాలి. -వర్జిల్
లోకం దాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడనీ. నేను ధర్మమార్గాన్ని అనుసరిస్తాను. ఇది ధీరుని విధానం అని తెలుసుకో. లేకపోతే వీడు ఏమన్నాడో, వాడు ఏమి వ్రాశాడో అని చూస్తుంటే ఈ లోకంలో ఏ మహత్కార్యం సాధ్యం కాదు. -స్వామి వివేకానంద
సందర్భాన్ని బట్టి ధైర్యం శిఖరారోహణం గావిస్తుంది. - షేక్ స్పియర్
సాహసంలోనే ప్రతిభ, ప్రజ్ఞ వెల్లడవుతాయి.- గోథె
ధైర్యాన్ని, విశ్వాసాన్ని ఉంచుకో. నిరాశ కెన్నడు మనసులో తావీయకు. - గాంధీజీ
ఒక టన్ను బరువైన నిరాశను, ఒక ఔన్సు ధైర్యం తొలగిస్తుంది. -బార్బడోస్ అడ్వకేట్
పరాక్రమవంతుడిని మేల్కొల్పడానికి ఏ రణభేరీ అవసరం లేదు. సాహసంలేని వాని కత్తి సరిగ్గా తెగదు. ధీరత్వాన్ని కూడా గుత్తకు తెచ్చుకుంటే ధీరుడవెలా ఔతావు?

ధ్యానం

ధ్యానం మానవునికి పవిత్రమైన ప్రవృత్తిగా మారాలి. అతని పరిమిత బుద్ధి, మనసులను అధిగమించి ఉన్నతిని సాధించడానికి అదొక్కటే మార్గం. -స్వామి వివేకానంద
బుద్ధికి కమ్మిన పొరలు తొలగించుకొని జీవితాన్ని అమృతమయం చేసుకునే మార్గమే ధ్యానం. -సుభాష్పత్రి
విషయ పరంపరలను ఆలోచించేది ధ్యానం, ఒక్క విషయాన్ని గూర్చి చేసేది ఏకాగ్రత. -స్వామి వివేకానంద
మాటలలో నీ శక్తిని వ్యయపరచవద్దు. నిశ్శబ్దంగా ధ్యానం చేయి. -స్వామి వివేకానంద
ధ్యానం ఒక లక్ష్యానికి మార్గం కాదు. అదే మార్గం, అదే గమ్యం. - జిడ్డు కృష్ణమూర్తి
ధ్యానాన్ని ఒక పనిగా చేయకు. ప్రతి పనినీ ఒక ధ్యానంగా చెయ్యి. -నెహ్రూ
నేనే నిశ్శబ్దానికి ప్రతీకను అని మనస్సును అభినందించగలగటమే ధ్యానం. -స్వామి చిన్మయానంద

నడక

వ్యాయామం నడక దివ్యౌషధం వంటిది. -హిప్పోక్రటిస్
వయస్సులో వచ్చే శారీరక మార్పులను వ్యాయామం ద్వారా తిరిగి పొందవచ్చు. -డా||స్మిత్

ప్రతి రోజూ నడక సాగించే వారికి జీవితం ఆరోగ్యప్రదంగా, ఆసక్తిదాయకంగా, ఉత్సాహభరితంగా ఉంటుంది. -డా||ఎన్.ఎస్. దాస్

చక్కని ఆరోగ్యానికి ఎంచక్కని నడక అత్యవసరం. -డా||బసవ పున్నయ్య

వస్తువులను సేకరించడం మంచిది, నడకసాగించడం మరింత మంచిది. -అనటోల్ ఫ్రాన్స్

తాత్విక చింతనలో మార్పు యోచించే కన్నా, రోజుకు ఆరు మైళ్ళు నడవడం ద్వారా అసంతృప్తి పరులైన వ్యాపారులంతా సంతృప్తి చెందగలరు. -బె ట్రాండ్ రస్సెల్

వ్యాయామ ప్రక్రియలన్నింటిలో అందరికీ అందుబాటులో ఉండేది, అత్యుత్తమం అయిందీ, నిత్యం పాటించదగిందీ నడక. -డా||ఎన్.ఎస్.దాస్

వాహనాన్ని నిర్మించిన ఆధునిక మానవుడు కాళ్ళ యొక్క ప్రాధాన్యతను క్రమంగా విస్మరించాడు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

నడక నా జీవిత సర్వస్వం. నాకు అదే ఆనందం. -జాన్ హిల్లరీ

ఈ రోజు నేను చెట్లతో కలసి నడవడం ద్వారా ఎత్తు పెరిగాను. -కార్లే విల్సన్ బేకర్

నడుస్తూ ఉంటే అన్ని సమస్యలు నెమ్మదిగా అవే సర్దుకు పోతాయి. -సోరెన్ కియర్ కెగార్డ్

నడక కష్టమైనపుడు చురుకైనవారు నవ్వడం ప్రారంభిస్తారు. -జోయల్ గుడ్ మెన్

నవ్వు

నవ్వు తక్షణ సెలవు వంటిది. -మిల్టన్ బెర్లే

మనిషి ఆలోచిస్తాడు. దేవుడు నవ్వుతాడు. -యూదుల సామెత

నేలబారు నవ్వుకన్నా నేలబారు విషయం మరేదీ లేదు. -కాటుల్లస్

త్రాగడానికి పాలు ఇచ్చేవాని కన్నా, చిరునవ్వులు చిందించే వాని ముఖం మిన్న. -టాల్ మడ్

మనిషి వ్యక్తిత్వంలోని కొంత భాగాన్ని అతను నవ్వే తీరుని బట్టి తెలుసుకోవచ్చు. కొందరికి ఇకిలించడమే తప్ప చిరునవ్వే తెలియదు. -బొవీ

మనుషులు నవ్వే విషయాలను బట్టి వారి ప్రవర్తనను స్పష్టంగా తెలుసుకోవచ్చు. –గోథె

ఆనందంగా ఉండటానికి ముందు నవ్వడం నేర్చుకోకపోతే, ఎప్పుడూ నవ్వకుండానే అతను మరణించవచ్చు. -లా బ్రూయెరే

నవ్వుతూ ఉండే వ్యక్తి తన చుట్టూ ఉండేవారిని నిరుత్సాహపరచడు. -అలక్సిస్ డిస్కోల్

ఇద్దరు వ్యక్తుల మధ్య దూరాన్ని అతి తక్కువ చేసేది చిరునవ్వు. -విక్టర్ బోర్గ్

ముఖానికి వెలుగునిచ్చే మందహాసం హృదయానికి ఉత్సాహాన్నిస్తుంది. కనుక చిరునవ్వులు చిందిస్తూ ఉండు. - పీటర్బగ్స్

హాయిగా నవ్వుకోవడాన్ని మించిన ఆటవిడుపు లేదు. -మిల్టన్ బెర్లె

నవ్వటం ఒక భోగం, నవ్వలేకపోవడం ఒక రోగం. -జంధ్యాల
నీవు నవ్వితే ప్రపంచం నీతో నవ్వుతుంది. ఏడిస్తే ఒంటరిగా ఏడ్వవలసిందే. -విల్ కాక్స్
ఒక్క చిరునవ్వు అసాధ్యమైన కార్యాన్ని సుసాధ్యం చేస్తుంది. -బార్బడోస్ అడ్వకేట్
ఇతరులు నిన్ను చూచి నవ్వే ముందుగా నీవే నవ్వడం నేర్చుకో. - ఎల్సా మాక్స్‌వెల్
చిన్నగా నవ్వే వాడు దొంగ, మాయకుడు. కడుపార నవ్వగలవాడే రసజ్ఞుడు.-ముని మాణిక్యం
మన మిత్రుల దురదృష్టాన్ని చూచి మనం నవ్వుకుంటాం. - ప్లేటో
చివరగా నవ్వినవాడే చక్కగా నవ్వినవాడు. -సర్ వాన్ బ్రూక్
కష్టాలలో మిత్రుని వంటిది నవ్వు. -వివేకానంద కేంద్రపత్రిక
హృదయ మనోవేదనను వినిపించకుండా చేసే కళ నవ్వు. -కోలరిడ్జ్
అవివేకి నవ్వు కుండక్రింద వుంచిన ముండ్లు చిటపటలాడినట్లుంటుంది. -బైబిల్
చిన్నారుల నవ్వును అసహ్యంచుకునే వాడిపట్ల జాగ్రత్తగా వ్యవహరించు. -లవటర్
చక్కిలిగింతలతో చిక్కిన ఊపిరితిత్తులు కలవారిని నవ్వించడానికి ప్రయత్నించు.-షేక్ స్పియర్
కొన్ని సమయాలలో చిరునవ్వు ఎడారిలో వాన చినుకులా పనిచేస్తుంది. -బార్బడోస్ అడ్వకేట్
నవ్వు పోయిందంటే, రోగం వచ్చిందన్నమాటే. -వెండేర్
నవ్వవు జంతువుల్, నరుడు నవ్వును, నవ్వులు చిత్త వృత్తికిన్ దివ్వెలు. -గుఱ్ఱం జాషువా
నవ్వు సహచరులను ప్రేమిస్తుంది. సహచరులు నవ్వును ప్రేమిస్తారు. -జోయల్ గుడ్ మెన్
అలసిన ఎముకలకు దివ్య ఔషదం నవ్వు. -కారల్ శాండ్బర్గ్
సంతోషంగా నవ్వుతూ ఉంటే, ప్రార్థనచేసే వానికంటే పరమాత్మునికి ఎక్కువ చేరువగా ఉంటాము. -స్వామి వివేకానంద
జీవన సంగీతపు మధుర రాగాలు రెండు -కన్నీళ్ళు, చిరునవ్వులు. -సర్వేపల్లి రాధాకృష్ణన్
రాత్రింబవళ్ళు నన్ను వేధించే ఒత్తిళ్ళ మధ్య నేను కనీసం నవ్వలేకపోతే మరణించవలసిందే. -అబ్రహం లింకన్
నవ్వించ దలచుకున్నవాడు నవ్వితే, నలుగురూ నవ్విపోతారు గాని నవ్వరు. -భమిడిపాటి కామేశ్వరరావు
మనం నవ్వొచ్చే సంగతి ఏదైనా చెప్పి, మనమే నవ్వటానికి ప్రారంభిస్తే, పొడుం డబ్బీ దానంతటదే తుమ్మడానికి ప్రారంభిస్తుంది. -ప్రెస్టన్
నవ్వు ఒక టానిక్. అది బాధలనుంచి ఉపశమనం కల్గిస్తుంది. -చార్లీ చాప్లిన్
చిరునవ్వు చిందించే ముఖమే ఉత్తమమైన సిఫారసు పత్రం. -షేక్ స్పియర్
అవమానాన్ని, క్రోధాన్ని ఎదుర్కొగల ఒకే ఒక ఆయుధం చిరునవ్వు. -గాంధీజీ

ఇంటి మొత్తాన్ని ప్రకాశవంతం చేసే సాధనం ఒక మంచి నవ్వు. -చార్లీ చాప్లిన్

మనస్సులను, హృదయాలను తెరవడానికి ఉపయోగపడే శక్తిమంతమైన, ఆనందదాయకమైన మార్గం నవ్వు. -జోయల్ గుడ్ మెన్

కష్టాల్లోను, సుఖాల్లోను ఎదుటివారిని నవ్వించగలవాడే ధీరుడు. -చార్లీ చాప్లిన్

మీ గంభీరమైన పథకాలలో కొద్దిగా వెర్రితనాన్ని కలపండి. సరియైన సమయాలలో చిలిపిగా ఉండడం మంచిదే. -హోరేస్

ఒక పవిత్రమైన రోజును పసిబిడ్డ దరహాసం మరింత పవిత్రం చేస్తుంది. -ఇంగర్సాల్

చిరునవ్వుకు ఖర్చులేదు. పైగా దానితో ఎంతో సృష్టించవచ్చు. -డేల్ కార్నిగే

నవ్వు బంధనాలను తొలగించి నూతన స్వేచ్ఛను సృష్టిస్తుంది. -అనిస్ నిన్

నవ్వెరుగనివారు లోకంలో పగలు కూడా చీకటినే చూస్తారు. -తిరువళ్ళువార్

చిరునవ్వు లేకుండా ఎవరైనా నీకెదురువస్తే నీ నవ్వులలో ఒక దానిని వానికివ్వు. -వాయిస్ ఆఫ్ అమెరికా

మనం నవ్వని రోజులన్నీ ఊరికే వృధా అయినట్లే. -ఆర్.ఎన్.ఛామ్ ఫోర్ట్

ఒకరి ముఖం మీదికి నవ్వు తెప్పించేదే మంచి పని. -మహమ్మద్ ప్రవక్త

మంచి నవ్వు ఇంటిలో సూర్యరశ్మి లాంటిది. -విలియం హేకరీ

మనకై మనం కొన్ని విషయాలలో హఠాత్తుగా గొప్పతనాన్ని ఆపాదించుకోవటం ద్వారా గాని, ఇతరులలోని అమాయకత్వాన్ని లేదా పనికిమాలినతనాన్ని చూడటం ద్వారా వచ్చేదే నవ్వు. -థామస్ హాబ్స్

నీ ముఖం పై వచ్చిన ముడతలే నీ చిరునవ్వు ఎక్కడ ఉన్నదో తెలియజేస్తుంది. -మార్క్ ట్వైన్

నవ్వును అణచివేయటం మంచిది కాదు. అది క్రిందకి పోయి నీ పెదాలపై వ్యాపిస్తుంది. -ఫ్రెడ్ ఎలెన్

ఒక అందమైన చిరునవ్వు ముఖానికి చక్కటి అలంకారమై వన్నె తేవడమే కాక, హృదయానికి సైతం నులివెచ్చని ఆహ్లాదాన్ని అందిస్తుంది. -ఫ్రెంచి సామెత

బలవంతుడే జీవించాలి అనేదానికన్నా, హాస్యచతురుడే జీవించాలి అని విశ్వసిస్తే మనందరం నవ్వుతూ, హాయిగా మరణించవచ్చు. -లిల్లీ టామ్లిన్

నవ్వడానికి నీకు ఎపుడైతే సమయమే లేదో, నిజంగా నవ్వవలసిన సమయం అదే. -ఆర్గస్ పోస్టర్

ఇతరులను ఆహ్వానించడానికి అంతర్జాతీయ సంకేతం చిరునవ్వు. -సుసాన్ ఐజక్

నీ పరిస్థితులు నిజంగా దయనీయంగా ఉన్నప్పుడే నిజమైన హాస్యం ఉద్భవిస్తుంది. నిరర్థకత నుండే నవ్వు పుట్టుకొస్తుంది. –ఫాట్‌మాక్ మనస్

గౌరవంకన్నా తృప్తినిచ్చేది నవ్వు. అది డబ్బుకన్నా విలువైనది, ప్రార్థనకన్నా పవిత్రమైనది. -హేరియట్ రోష్లిన్
మంచి నవ్వు మహాశక్తి వంతమైనది. అతి అరుదుగా కన్పించే అత్యున్నత వస్తువు అది. -హెర్మన్ మెల్ విల్లే
నవ్వు ద్వారా అందరినీ ఏకం చేయాలన్నది నా ఉద్యమం. -ఆర్సెనీ హాల్
స్నేహితులను నవ్వించగలవాడే స్వర్గం చేరడానికి అర్హుడు. -ఖురాన్
వ్యవసాయదారునికి మంచి ఎరువు వంటిది నవ్వు. దానిని వెదజల్లినప్పుడే ఫలితం మనకు తెలిసివస్తుంది. -మైకేల్ క్విట్ చార్ద్
ప్రజలకు నిజం చెప్పడానికి ముందు వారిని నవ్వించు. లేకుంటే వారు నిన్ను చంపేస్తారు. -జార్జి బెర్నార్డ్ షా
నిన్ను చూసి నీవు మనసారా నవ్వగలిగిన రోజున నీ అభివృద్ధి ప్రారంభమౌతుంది. -ఈటెల్ బారీమోర్
చిరునవ్వులన్నింటిని తిప్పిపంపుతాం అన్నది మన విధానం కావాలి. -జోయల్ గుడ్ మెన్
చిరునవ్వులు చిందించడం నీవు ఊహించిన దానికన్నా సులువైనది. -జోయల్ గుడ్ మెన్
బాధలలో వున్నప్పుడు నవ్వడం నేర్చుకోకపోతే, వృద్ధాప్యం వచ్చిన తర్వాత నవ్వడానికి నీకేమి మిగలదు. -ఎడ్ హోవే
మానవ స్ఫూర్తి యొక్క ఉత్సవమే నవ్వు. -సబీనావైట్
ఏడ్వగలిగినవాడే నవ్వగలడు. -టామీడి పవోలా
నవ్వు, ఏడుపులు మనకు ఉన్న రెండు ఉత్తమ ఉపశమనాలు. -పీటర్ మాక్ విలియమ్స్
మనకు లేనిదానిని పొందడానికి ఆలోచన ఉండగా, మనకు ఉన్నదానితో ఓదార్చడానికి నవ్వు ఉన్నది. -మేక్ మాగినీస్
తనలో అంతర్గతంగా దాగివున్న పిశాచాలను శుద్ధి చేయటానికి సమాజం ఉపయోగించే భేది నవ్వు. –క్లిఫ్టిన్ జోలి
మంచి నవ్వు ఉత్తమ క్రిమిసంహారిణి వంటిది. -వ్లాదిమర్ నొబొకొవ్
ఒక విషయాన్ని పరిశీలించి, రెండు వైపుల నుండి అది నవ్వగలిగిన అంశమేనని తెలుసుకున్న వ్యక్తి సంపూర్ణ వ్యక్తి అనిపించుకుంటాడు. - హెర్బర్ట్ ప్రొక్నవ్
నవ్వు కొరకు నువ్వు వెదకనవసరం లేదు. మొదట సహజసిద్ధంగా ఆ ఆటను ప్రారంభిస్తే, ఆ తర్వాత హాస్యాన్ని జోడించవచ్చు. -బిల్ కోస్‌బి
మాట తర్వాత సమాజాన్ని బంధించి ఉంచగల శక్తిగలది నవ్వు ఒక్కటే. -మాక్స్ ఈస్ట్ మన్
ఎంత ఎక్కువగా అభ్యాసం చేస్తే, అంత త్వరగా చేరువయ్యేది నవ్వు. –మార్గ్ ఇన్ గ్రామ్

పెద్ద నవ్వు వెనుక పెద్ద భయాలు, పెద్ద నిస్పృహలు దాగిఉంటాయి.-కర్ట్ ఓంనేగట్
నవ్వు అనేది ఒక నరం. దానిని ఉపయోగించకపోతే అది క్రమంగా క్షీణిస్తుంది. -జెలేనో
నవ్వు సమస్య యొక్క గంభీరతను తగ్గిస్తుంది. అనేక సమయాలలో ఆ గంభీర భావమే సమస్యగా తయారవుతుంది. -బాబ్ బాసో
నవ్వును ఒక పరికరంగానే గాని, అస్త్రంగా మాత్రం ఉపయోగించవద్దు. -జోయల్ గుడ్ మెన్
నవ్వుకు ప్రతిధ్వని అంటే పరమానందం. ఏకాంతంగా నవ్వడంలో ఆనందం అనుభవించలేవు. -హెన్రీ బెర్గినన్
నవ్వుకు వున్న పరిమాణపు నిష్పత్తినిబట్టి సమాజంలోగల స్వేచ్ఛ మారుతుంది. -జీరో మాస్టల్
నవ్వుకు వయస్సు లేదు. దానిని పంచుకోగలిగితే తరాల మధ్య అంతరాన్ని తొలగించగలదు. -బాబ్ టాల్బర్ట్
నవ్వును చులకనగా, బానిసగా చూచే వ్యవస్థ నుండి దానినొక విలువైన బహుమతిగా పరిగణించే దశకు మనం ఎదగాలి. - డాక్టర్ గుడిమెన్
ప్రతి ఉదయాన్ని చిరునవ్వుతో ప్రారంభించి, రోజంతా చిద్విలాసంగా గడుపు. -డబ్ల్యు.సి.ఫీల్డ్స్
మనస్సుకు చక్కిలిగిలి పెట్టేది హాస్యం. దానిని రుద్దటానికే నవ్వు సృష్టించబడింది. -హూగ్ ఫుట్
మనస్ఫూర్తిగా ఏడవలేని వారిని చూస్తుంటే నాకెంతో బాధగా ఉంటుంది. ఎందుకంటే ఎవరికైతే ఏడ్వటం చేతకాదో, వారికి నవ్వడం కూడా తెలియదు. - గోల్డామేయర్
అన్నింటిని అభివృద్ధిపరచేది నవ్వు. దేనినుండీ దానిని బలాత్కారంగా తీసుకోనవసరం లేదు. -జేమ్స్ తర్బర్
నేను ఎవరిని చూచైనా నవ్వేది ఏడవలేకనే. -లార్డ్ బైరన్
నాకు ఏడవాలంటే భయం కనుక ప్రతిదాన్ని చూచి నవ్వడం నేర్చుకున్నాను. - పియర్రే ఆగస్టీన్
పెద్దగా నవ్వడం అంత అనాగరిక, అర్థరహిత చర్య మరొకటి లేదు. - ఫిలిప్ డార్మెర్
వినపడేలాగా నవ్వడం నా దృష్టిలో సంస్కారహీనం. -ఎర్ల్ ఆఫ్ చెస్టర్ ఫీల్డ్
వెకిలి (కొంటె)నవ్వును మించిన వెకిలి పని మరొకటి లేదు. -కాటుల్లస్
నేను మరణించినవుడు ఒక్క క్షణం ప్రశాంతంగా శ్రద్ధాంజలి ఘటించేకన్నా, ఒక్కమారు మనసారా నవ్వడం మిన్న అంటాను. -బాబ్ టాల్బెన్
ఈ దేశంలో తిరుగుబాటు చేయటానికి మిగిలిన ఒకే ఒక్క రూపం నవ్వు. -లేరీ క్లీన్

నవ్వు అందరకూ ఉపయోగించదని నేను గ్రహించాను. ఆనందించాలనుకుని వారికి, ఉత్సాహంగా ఉండాలనుకునే వారికి, జీవితాన్ని అనుభవించాలనుకునే వారికి మాత్రమే అది ఉపయోగపడుతుందని చెప్పదలచాను. -ఆనీ విల్సన్ స్కాఫ్

నవ్వు విశ్వాంతరాళాలలో ఉపయోగపడే దివ్యౌషధం. అది అమూల్యమూ, అప్రతిహతమూ అయిన ఔషధం. -బెట్రాండ్ రస్సెల్

అయిష్టత వ్యక్తంచేయాలంటే నీ ముఖంలో 43 కండరాలు పనిచేస్తాయి. కాని నవ్వడానికి 17 కండరాలే చాలు. మరెందుకు అధిక శ్రమ? నవ్వుతూ ఉండు. -లియో క్రిష్టి

విరగబడి నవ్విన వ్యక్తి కూడా దుర్మార్గుడు కావచ్చు. - షేక్ స్పియర్

నవ్వకుమీ సభలోపల, నవ్వకుమీ తల్లిదండ్రి నాధులతోడన్, నవ్వకుమీ పరసతితో, నవ్వకుమీ విప్రవరులతో... -సుమతీ శతకం

నష్టం

కొన్ని సమయాలలో నష్టపోవడమే గొప్ప లాభం. - హెర్బర్ట్

ఆనందంగా నష్టపోయిన వాడు విజేతయే. -ఎల్బర్ట్ హబ్బర్డ్

నీవు నష్టపోతున్నప్పుడు పాపులను అనుకరించు. -మెరిడీత్

నష్టం జరిగిపోయిన తర్వాత సలహా ఇవ్వడం మరణానంతరం మందు ఇవ్వడంతో సమానం. -డేనిష్ సూక్తి

ఓడిపోయినా పోయేదేమీలేని వారితో పోరాడితే మనకే నష్టం.

నస

నస అంటే వినవలసిన వ్యక్తి మాట్లాడుతూ ఉండడం. -ఆంబ్రూస్ బియర్స్

వాచాలత, అబద్దాలాడటం సోదరుల వంటివి. -జర్మన్ సామెత

అతిగా మాట్లాడటం వంచనకు చిహ్నం. మాటలు ఎక్కువగా చెప్పేవాడు పనులు తక్కువగా చేస్తాడు. -సర్ డబ్ల్యు. రాలీ

అతి తక్కువ పనులు గలవారు గొప్ప ఉపన్యాసకులవుతారు. తక్కువగా ఆలోచించేవారే ఎక్కువగా మాట్లాడతారు. -మాంటెస్కో

ప్రతి విషయాన్ని విడమరచి వివరించడమే నసగాని రహస్యం. -వాల్తేర్

మిత్రునిలోని సుగుణాల కన్నా అతని దుర్గుణాలను గురించి అతిగా చెప్పడమే మనిషి బలహీనత. -గ్రెవిల్లే

గులాబీలకు ముళ్ళున్నాయని కొందరు ఎప్పుడూ సణుగుతూ ఉంటారు. ముళ్ళకు గులాబీలు ఉండటమే నాకు ఆనందమయమైన విషయం. -ఆల్ఫోన్స్ కార్

తప్పులను వెతకడం కన్నా సులువైనది మరొకటి లేదు. సామర్థ్యంతో కాని, తెలివితేటలతో కాని అవసరం లేకుండా గొణుగుడు వ్యాపారం సాగించవచ్చు. -రాబర్ట్ వెస్ట్

శబ్దాడంబరం పరిశీలనకు సంకేతం కావచ్చు కాని, ఆలోచనకు కాదు. -వాషింగ్టన్ ఇర్వింగ్

బాగా తెలిసిన వ్యక్తి ఈ భూప్రపంచంలో పెద్ద నసగాడు.-వైట్ హెడ్

నాగరికత

ఏకాంతంగా వుండే సమాజం వైపు జరిగే అభివృద్దే నాగరికత. -అయిన్ రాండ్

మన దైనందిన జీవన వ్యవహార సరళి సారం మొత్తం వనవాసుల ప్రాకృతిక జీవిత పునాదికి ప్రతీక మాత్రమే. -డెస్మండ్ మోరిస్

జడంలో చైతన్యాన్ని క్రమంగా అధ్యయనం చేయటమే నాగరికత యొక్క చరిత్ర. -స్వామి వివేకానంద

అనాసక్తమైన, మేధో సంబంధమైన ఆసక్తి, నిజమైన నాగరికతకు జీవం వంటిది. -జి.ఎం.ట్రవెలిన్

నాగరికతను వ్యాప్తి చేసే ప్రక్రియే విద్య. -ఎన్.ఏ.ఫాల్కివాలా

నాగరికత ప్రబలిన కొద్దీ కవిత్వం సన్నగిల్లుతుంది. -మెకాలే

అనిశ్చయమైన, అసంబద్ధమైన సజాతీయం నుండి నిశ్చయమైన, సంబద్ధమైన సంకర విధానం వైపు జరిగిన ప్రగతియే నాగరికత. - హెర్బర్ట్ స్పెన్సర్

నాగరికత అంటే నాగరికుల అభిప్రాయాల ఆధారంగా కొనసాగే సమాజం. సైనిక పాలన, నియంతృత్వం, దౌర్జన్యానికి చోటులేని పార్లమెంటు, స్వతంత్ర న్యాయస్థానాలతో పాలింపబడే సమాజం అది. –విన్‌స్టన్ చర్చిల్

దూరాలోచన, విజ్ఞతలతో కూడిన జీవన విధానమే నాగరికత. -బెట్రాండ్ రస్సెల్

నిజమైన నాగరికత కోరికలను అదుపులో పెట్టుకోవడంలోనే ఉన్నది కాని, వాటిని పెంచుకోవటంలో లేదు. -గాంధీజీ

అధిక వనరులు, అధిక విశ్రాంతి నాగరికత లక్షణాలు. -బెంజమిన్ డిజ్రాయలి

పేదలకు సరైన తిండీతిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క. -శామ్యూల్ జాన్సన్

మగజాతిలో సత్యం, మగువలో పాతివ్రత్యాన్ని తీసివైచిన ఇక నిజాయితీ ఎక్కడిది? అది లేనపుడు నాగరికత యేది? -పానుగంటి లక్ష్మీనరసింహారావు

నాగరికత దేశంతో మొదలై, స్వేచ్ఛతో వర్థిల్లి, అస్తవ్యస్థతతో అంతరిస్తుంది.-విల్ డ్యూరాంట్

ఖాళీ సమయాన్ని సమర్ధవంతంగా వినియోగించగలగటం నాగరికత ప్రధాన లక్షణం. - బెట్రాండ్ రస్సెల్

నాగరికత అనేది ఒకరినుంచి మరొకరికి వ్యాపించే జ్ఞానం. -మార్గరెట్

ఉన్నవారికి, లేనివారికి మధ్య అగాధాన్ని పెంచే ఈ నాగరికత ద్వారా సాధించిన ప్రగతి నిత్యం కాదు, శాశ్వతం కాదు. - హెన్రీ జార్జ్

నాగరికత పురోగమించే కొద్దీ గమ్యం క్షీణిస్తుంది.-మెకాలె

అవధులు దాటిన నాగరికత అనాగరికతగా మారిపోతుంది. -కొల్లిపర పాండురంగారావు

మన ప్రవర్తనను బాహ్యంలో నిగ్రహించుకోవటమే నాగరికత. ఆంతర్యంలో నిగ్రహించుకోవటమే సంస్కృతి. - కొల్లిపర పాండురంగారావు

నాటకం

లేనిది ఉన్నట్లుగా నటించబూనడం ఈ ప్రపంచంలో అత్యంత ఖరీదైనది. - ఏ.సి.బెన్సన్

మొసలి కన్నీరుకు వెక్కిళ్ళు,నిట్టూర్పులు,బాధాకరమైన ముఖం తోడయితే నాటకం బాగా రక్తి కడుతుంది. - రాబర్ట్ బర్టన్

రంగస్థలానికి జీవితం, జీవితానికి రంగస్థలం చేరువవ్వాలి. విభిన్న మానవ ప్రవృత్తుల సంఘర్షణా కేంద్రమే నాటకం. -పి.వి.రమణ

ప్రేక్షకులందరూ ఆనందం కోరతారు. గుంపు నేత్రానందాన్ని, స్త్రీలు హృదయా నందాన్ని, ఆలోచనాపరులు బుద్ధిగతమైన ఆనందాన్ని కోరతారు. -విక్టర్ హ్యూగో

నాటకం మొత్తం ఎంత హృద్యమంగా ఉన్నప్పటికీ చివరి అంకం మాత్రం రక్తసిక్తమై ఉంటుంది. -బ్లైసే పాస్కల్

ప్రపంచమొక రంగస్థలం. పురుషులు, స్త్రీలు అందరూ నటీనటులు. వారి ప్రవేశాలు, నిష్క్రమణలు వారికున్నాయి. ఏడు అంకాల నాటకంలో ప్రతి మనిషి అతని జీవితకాలంలో అనేక పాత్రలు ధరిస్తాడు. - షేక్ స్పియర్

అతను రంగస్థలం మీద సహజంగా, సాదాగా, అందరిని ఆకట్టుకునేలా ఉంటాడు. తరువాతనే నటిస్తాడు. -ఆలివర్ గోల్డ్ స్మిత్

నటుడిని పశువుల కాపరిచేయటం సులభమే కాని, పశువుల కాపరిని నటుడిగా చేయడం కష్టం. -జాన్ ఫోర్డ్

నాణ్యత

అన్ని విషయాలు పరీక్షించి వాటిలో మేలైనదాన్ని దృఢంగా పట్టుకోవాలి. -సెయింట్ పాల్

మేలుజాతి గుర్రానికి జీను మంచిది కాకపోయినా అవమానం లేదు. -అరబ్ సామెత

గంగిగోవుపాలు గరిటెడైనను చాలు, కడివెడైననేమి ఖరముపాలు. -వేమన
శ్రేష్టమైన వ్యక్తుల్ని తయారుచేయడమే శ్రేష్టమైన జాతిని నిర్మించేందుకు మార్గం.-ప్లేటో
నాయకత్వం ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదలలతో అనేకమంది నాయకులయ్యారు. -గాంధీజీ
ప్రజాభిమానాన్ని నియంత్రించడమే నాయకత్వానికి గీటురాయి. -డాక్టర్ జీ
ప్రవాహంలో పడి కొట్టుకుపోవడం నాయకుని లక్షణం కాదు, అది అనుచరుని లక్షణం. -డా|| హెడ్గే వార్
పెద్దవారు దొరికారని చిన్న వారిని విడువకూడదు. కత్తి ఎంత పెద్దదైనా సూది చేసే పనులను చేయలేదు. -కొల్లిపర పాండురంగారావు
అనుచరులను శక్తివంతుల్ని చేస్తే తాను మరింత బలమైన నాయకునిగా ఎదగ గలనని గొప్ప నాయకునికి తెలుసు. -జేమ్స్ ఎఫ్.లింకన్
ఒక సమస్య క్లిష్టతరము, అత్యవసరము కాకముందే దానిని గుర్తించగలవాడే గొప్ప నాయకుడు. -ఆర్నోల్డ్ హెచ్.గ్లాసో
నీవు చేయాలనుకున్న పనిని వేరొకరి ద్వారా చేయించగలగడంలోనే నాయకత్వ పటిమ ఇమిడి ఉంది. -ఐసన్ హోవర్
కార్యనిర్వాహకుని సామర్థ్యం సత్వర నిర్ణయాలు తీసుకోవడం పైన, ఇతరులచేత ఆ పనిని పూర్తి చేయించడంపైన ఆధారపడి ఉంటుంది. -జె.జి.పొలార్డ్
తనను తాను పరిపాలించుకోవడానికి చేతకాని వ్యక్తి, నాయకునిగా ఇతరులను పరిపాలించబూనడం విచిత్రంగా కనిపిస్తుంది. -రమణ మహర్షి
అసలు సిసలైన గొప్పవారిలో అద్భుతమైన శక్తి ఒకటుంటుంది. అది తమని కలసిన వారందరిలోనూ చెరగని ముద్రలు వేస్తుంది.-చర్చిల్
ప్రజల్ని తోలడం తేలిక, నడిపించడం కష్టం. -రవీంద్రనాద్ టాగూర్
ఇతరులను పాలించదలిచే వ్యక్తి ముందుగా తనను తాను పాలించుకోగలగాలి. -మాసింజర్
మనం నడిపిస్తున్నామని ఎంత గట్టిగా నమ్మితే అంత ఎక్కువగా నడిపించ బడుతున్నామన్నమాట. -లార్డ్ బైరన్
ప్రజల తరఫున ధర్మకర్తృత్వం నెరిపే వ్యక్తి, తనను తాను ప్రజల సొత్తుగా భావించుకోవాలి. -థామస్ జెఫర్సన్
హీరోలను దూరం నుంచే ఆరాధించాలి. వారి దగ్గరకు వెళితే దూరమవుతాం. -మేడమ్ నెకర్
సమర్థులు నాయకత్వం వహిస్తారు. ఇతరులకు మార్గదర్శకులౌతారు. -డా||ఎస్.రాధాకృష్ణన్

ఎవరో ఫలానా నాయకుడు-అతడు ఎంత గొప్పవాడైనా సరే-లేనిదే దేశానికి దిక్కులేదని ఏ కాలంలోనూ, ఏ చోటా అనుకోకూడదు. ఆవిధంగా దేశ భవిష్యత్తునంతా గుప్పెట్లో పెట్టుకోగలిగిన నాయకుడు ఎక్కడా ఉండడు. ఒకవేళ ఉంటే ఇంక ఆ దేశానికి అధోగతి తప్పదు. -ఒవెన్ డి.యంగ్

ఒకర్ని ఖూనీ చేస్తే అతను విలన్, లక్షలాది మందిని హతమారిస్తే అతను హీరో. -హోర్టెస్

అందరూ రెండవ స్థానం ఇచ్చి గౌరవించే వ్యక్తి నిజంగా ప్రధమ స్థానానికి చెంది వుంటాడన్నది ఆర్యోక్తి. -జొనథాన్ స్విఫ్ట్

మెత్తగా మాట్లాడుతూ పెద్ద కర్రను చేపట్టి నడువు. -థియోడర్ రూజ్ వెల్ట్

ప్రతి హీరో కొంత కాలానికి జీరోగా మారతాడు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

నవ్వు లేని నాయకుడు స్మశానవాటిక వద్ద వున్న గడ్డికోసే యంత్రం వంటివాడు. దాని క్రింద ఎంతోమంది మనుషులు వున్నప్పటికి ఎవ్వరూ వాళ్ల గురించి పట్టించుకోరు.-బాబ్ రోస్

తన నౌకరుకు ఎవ్వరూ హీరో కాలేడు. - శ్రీమతి కార్న్రుయల్

నియంతలు సాకుల కొరకు ఎదురు చూడరు. -ఎడ్మండ్ బర్క్

కొందరు పాపాలు చేసి, మరికొందరు శీలాన్ని పోగొట్టుకొని పెద్దవారవుతారు. -షేక్ స్పియర్

జనాన్ని సమీకరిస్తూనే ధనాన్ని సంగ్రహిస్తాడు. మూలధనం లేకుండానే నాయకుడౌతాడు. -ముక్కామల వెంకటేశ్వరరావు

కష్టాలు ఎక్కువగా ఎదురయ్యేకొద్దీ మరింత ఉత్సాహంగా ఉండగల నాయకులే నిజమైన విజేతలు. -స్వామి చిన్మయానంద

సింహాల గుంపుకు ముందు గొర్రెను ఉంచే కంటే, గొర్రెల మందకు ముందు సింహాన్ని ఉంచడం మంచిది. -డిఫో

పదవికి వన్నె తెచ్చేవి దానిని అధిష్టించిన వారి చర్యలే. - షేక్ స్పియర్

కసితో స్వార్థం శిరస్సు గండ్ర గొడ్డలితో -విచెల్లె

నరక గల్గినవాడే నేటి హీరో ప్రజల గుండెల కొండల్లో మాటుకొని ట్రిగ్గర్ నొక్కగలిగినవాడే ద్రష్ట. -శివసాగర్

నాశనం

విచ్ఛేదనం క్రింద నుండి పై పైకి ఎగబ్రాకుతుంది. -విలియం వర్డ్స్ వర్త్

నిగ్రహం / నిశ్చలత్వం,

నిగ్రహం, కఠోర పరిశ్రమలు ఉత్తమ వైద్యులు. ఒకరు కోర్కెలను స్పష్టం చేస్తే, మరొకరు అతిలాలసత్వాన్ని అదుపులో వుంచుతారు. -రూసో

సచ్ఛీలతకు ఉపచారిక నిగ్రహం.- విచర్లె
మనసు అదుపులో వుంటే తాను ఎటు పోతే ఏమిటి? నీడ నీళ్ళలో పడితే తనువు తడిసిపోదుకదా?-రహీం
ప్రమాదాలలో చిక్కుకున్నవాడు, దుఃఖసముద్రంలో మునిగివున్నవాడు, ధన, కనక, వస్తు వాహనాదులలో మునిగి తేలేవాడు తనమీద తాను అదుపు తప్పకూడదు. -వాల్మీకి
నిలకడ లేనప్పుడు నైతిక బలమూ ఉండదు. -ఓవెన్
స్థిరత్వం ప్రకృతి స్వభావానికి విరుద్ధం, జీవితానికి వ్యతిరేకం. పూర్తిగా స్థిరంగా వుండే మనుషులు మృతులతో సమానులు. -ఆల్డస్ హక్స్‌లీ
మనిషి తను ఎంత సక్రమమైన మార్గంలో ఉన్నా కదలకుండా, మెదలకుండా ఉంటే ప్రమాదాలు తప్పనిసరి. -విల్ రోగర్స్
ఈ ప్రపంచంలో స్థిరమైనది అస్థిరత్వం ఒక్కటే. -జొనథాన్ స్విఫ్ట్

నిజాయితి

గుర్తుంచుకో ఓ ప్రపంచమా గుర్తుంచుకో. నిర్మొఖమాటంగా, నిజాయితీగా జీవించడం క్షేమదాయకం కాదు.- షేక్ స్పియర్
మనకు తెలియని విషయాలు నిజంగా తెలియవని, చదవని పుస్తకాలను నిజంగా చదవలేదని జీవతపు చివరి దశలోనే అంగీరిస్తాము. అలా చెప్పడానికి, అంగీ కరించడంతో ఎంత ఉపశమనం కలుగుతుందో! -యాంద్రూ మారోయిస్
నీ నిజాయితీ ఒక మతం మీదకాని, విధానం మీదకాని ఆధారపడి ఉండకూడదు. అది సూర్యునివలె పగలు, రాత్రి ప్రకాశించే కాంతివలె దేవుని పైన ఆధారపడి ఉండాలి. -జాన్ రస్కిన్
నిజాయితీ శ్లాఘించబడుతుంది కాని, ఆకలితో మాడిపోతుంది. -జూవెనల్
దీక్షా దక్షతలతోపాటు ఎప్పుడూ కావలసింది నిజాయితీగా ఉండటం. అవిశ్రాంతంగా పరిశ్రమించడం ఇవే మానవ జీవితంలో అతి ముఖ్యమైనవి. -ఆంద్రూ కార్నిగే
నీ వరకు నీవు నిజాయితీ పరుడవైతే ఈ లోకంలోని దుర్మార్గుల్లో కనీసం ఒక్కరైనా తగ్గిపోతారు గదా! –కార్లైల్
నిజాయితీతో చేసిన తప్పును దయదలచాలే గాని, హేళన చేయకూడదు. -లార్డ్ చెస్టర్ ఫీల్డ్
క్లిష్ట పరిస్థితులలోనే మన నిజాయితీ ఎటువంటిదో అర్థమవుతుంది. - హెన్రీ ఫీల్డింగ్
మానవుడు సాధించిన అత్యుత్తమ విజయం నిజాయితీగల దేవుణ్ణి సృష్టించడమే. –ఇంగర్‌సాల్

నిజాయితీపరుడు కొందరికి శత్రువు అవుతాడు. -జె.మార్టిన్
నేను పేదవాడిని అయినా నిజాయితీపరుణ్ణి. -థామస్ మిడిల్టన్
నిజాయితీగా ఉండడంలోనే ప్రభుత్వ నైపుణ్యం మొత్తం ఆధారపడి ఉంటుంది. -థామస్ జఫర్సన్
నిజాయితీ తక్కువైతే ప్రమాదం, మరీ ఎక్కువైతే మరణ సదృశ్యం. -ఆస్కార్ వైల్డ్
నేను నడిపిన వ్యాపారాన్ని ఎంచుకోవడంలో పొరబడి ఉండవచ్చు కాని, దానిని, మాత్రం నిజాయితీగా నడిపాను. -సిడ్నీ బిడెల్ బారోస్
ఈ ప్రపంచంలో నిజాయితీపరులు కావాలంటే పదివేలమందిలో ఒక్కడుంటాడు. - షేక్ స్పియర్
నిజాయితీ లోపించిన విజ్ఞానం ప్రమాదకరమైనది, భయంకరమైనది. -శామ్యూల్ జాన్సన్
నేను స్వభావరీత్యా నిజాయితీపరుడిని కాకపోయినా, యాదృచ్ఛికంగా కొన్నిసార్లు అయివుండవచ్చు. - షేక్ స్పియర్
నిజాయితీ మంచి సిద్ధాంతమే. కాని కేవలం దానికి కట్టుబడి వున్నవాడు మాత్రం నిజాయితీపరుడు కాదు. - రిచర్డ్ వాట్లే
అతని నుదురు నిజాయితీ అనే చెమటతో తడిసి వుంటుంది. తాను ఎవరికీ బాకీ లేడు గనుక తన కళ్ళతో ప్రపంచాన్ని సూటిగా చూడగలడు. -హెచ్.డబ్ల్యు.లాంగ్ ఫెలో
స్వాతంత్ర్యం రాకముందు కూటికి, గుడ్డకు కరువు వుండేది, స్వాతంత్ర్యం వచ్చాక నీతికి, నిజాయితీకి కరువు వచ్చింది. -కొల్లిపర పాండురంగారావు

నిద్ర

గొప్ప కార్యాలు సాధించదలచినవారు పెందలకడనే మేల్కోవాలి. నిద్రను ప్రేమిస్తే, పేదరికం వెంటాడుతుంది. -ఎన్.హెన్రీ
పెందలకడనే లేవడం ఆరోగ్యానికి, ఆనందానికి ఉత్తమ సాధనం. -ఫ్లింట్
నిద్రాదేవికి తనదైన ప్రత్యేక ప్రపంచం వుంది. విశాలమైన భయంగొలిపే యదార్థం వుంది.- బైబిల్
నిద్రలో మనం చౌకబారుగా వ్యవహరిస్తాం. -హాజ్లిట్
తన ప్రేమాస్పదమైన నిద్రను అతడు త్యాగం చేశాడు. - బైబిల్
అర్ధరాత్రికి ముందు ఒక గంట నిద్ర ఆ తర్వాత రెండుగంటలతో సమానం. - హెన్రీ ఫీల్డింగ్
నిద్రపోవడం మూలంగా దాదాపు సగం జబ్బులు నివారణ అయితే, సకాలంలో నిద్రలేవడం ద్వారా మిగిలిన సగం నయం అవుతాయి. రాబర్ట్ షాఫర్

నిద్రాదేవత సుఖసంతోషాన్ని కల్గించే పక్షిలాంటిది. దానికి మంత్రవిద్య తెలుసు. సంక్షోభంలో వున్న మనస్సుకు ప్రశాంతతను చేకూర్చగల దివ్యౌషధాన్ని అది అందిస్తుంది. -జాన్ కీట్స్

మరణము, నిద్ర కవలలు. -హోమర్

ఉపశమనం కల్గించే ఔషధం నిద్ర ఒక్కటే. నిద్రించే వానికి పంటినొప్పి తెలియదు.-షేక్ స్పియర్

అతినిద్ర, అకాల నిద్ర నుంచి నన్ను రక్షించు. - శామ్యూల్ జాన్సన్

ప్రకృతి ప్రసాదించిన సుతిమెత్తని పరిచారిక నిద్ర. - షేక్ స్పియర్

ప్రథమంగా నిద్రను కనుగొన్న వానికి ఆశీస్సులు. -సర్వాంటెస్

మీ ఆయుస్సు పెరగాలనుకుంటే, వృద్ధాప్యం దరిచేరకూడదనుకుంటే, మీ శరీరం సంపూర్ణ ఆరోగ్యంతో వుండాలనుకుంటే ప్రాత:కాలంలోనే మేల్కొనండి. - స్వెట్ మార్టెన్

ప్రాతఃకాలంలో గాలి నిర్దోషంగా వుంటుంది గనుక తెల్లవారు ఝామునమేల్కొనాలి. దానివలన ఆరోగ్యం స్థిరంగా వుంటుంది, ధనప్రాప్తి కలుగుతుంది. -వేద ప్రవచనం

ప్రాతఃకాలంలో మెదడు చురుకుగా, తాజాగా వుంటుంది. అక్కడ సృజనాత్మకతకు అనుకూలమైన నిశ్శబ్ద వాతావరణం అంతటా నిండి వుంటుంది. మెదడు, బుద్ధి, జ్ఞానగ్రహణానికి జాగృతమై వుంటుంది. కనుక తెల్లవారు ఝామునే లేవాలి. -సంత్ వినోబాజీ

బాగా గుర్తుంచుకోదలచిన వాటిని మనిషి నిద్రపోయే ముందు మననం చేసుకోవాలి. -జాన్ లాడ్జ్

బలవంతులతో విరోధం పెట్టుకొన్న దుర్బలులకు రాత్రివేళ నిద్రపట్టదు. ఇతరుల సంపదలు హరించిన వారికీ, కాముకునికీ, చోరునికీ కూడ నిద్ర రాదు. -విదురనీతి

నీకు నిద్రపట్టని రోజున దాని విలువ తెలుస్తుంది. -కె.ఉషారాణి

లేమికి భయపడి నిద్రయందాసక్తి విడిచి పెట్టు.-బైబిల్

నియంతృత్వం

నియంత పాలించే దేశం తిరగబడిన కిరీటం లాంటిది. -శామ్యూల్ జాన్సన్

భయోత్పాతంతో పరిపాలించేవాడు భయానకమైన తప్పులు చేస్తాడు. -టెనిసన్

భయంకరమైన పీడలాగా తాను తాకిందంతా కలుషితం చేసేది అధికారం. -షెల్లి

సిద్ధాంతం కొరకు పాలితులు విప్లవించినపుడు పాలకులు నియంతలుకాక మానరు. -ఎడ్మండ్ బర్క్

ప్రజాస్వామ్యపు తాత్కాలిక పరాజయం కంటే, నియంతృత్వపు పరాజయం మానవాళికి ఎంతో హాని కలిగిస్తుంది. -ఎఫ్.డి.రూజ్వెల్ట్
ఒక వ్యక్తిని పిచ్చిగా ఆరాధించే వ్యవస్థ నియంతృత్వం. -చర్చిల్

నిరక్షరాశ్యత

నిరక్షరాస్యత మన దేశానికి తలవంపులు తెస్తున్న కళంకం. దానిని నిర్మూలించాలి. -గాంధీజీ
భవిష్యత్తులో నిరక్ష్యరాస్యులు ఎవరంటే చదవడం, వ్రాయడం చేతకానివారు కాదు. క్రొత్త విషయాలను నేర్చుకోవటానికి ఎవరు యిష్టపడరో వారే నిరక్ష్యరాస్యులు. -ఆల్విన్ టోఫ్లర్

నిరాడంబరత

నిరాడంబరం కన్నా గొప్పది మరొకటి లేదు. గొప్పదనం ఎప్పుడూ నిరాడంబరంగానే వుంటుంది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నిరాడంబరంగా వుండు. నిరాడంబరంగా వుండు. వ్యక్తిత్వంలో నిరాడంబరత్వం ఉదాత్త ఆలోచనల సహజ ఫలితం. -హాజ్లిట్
నేటి యుగంలో నిరాడంబరత అరుదైన వస్తువు అయింది.-ఓవిడ్
అసత్య నిరాడంబరత శుద్ధి చేయబడిన ఆడంబరం లాంటిది. అదొక అబద్ధం. -బ్రూయెరే
తన శ్రేణిని తేలికగా తీసుకునే వ్యక్తి హోదా పెరుగుతుంది. -హిబ్రూ సామెత
ధనం, అధికారం, ఆడంబరాల పట్ల గురుత్వం చూపనారంభించిన నాటినుండి మంచితనం, గొప్పతనం అన్నవి సంపదలో కాదు, నిరాడంబరతలోనే ఉన్నాయని అర్థం అయింది. -గాంధీజీ
కళ్ళల్లో కళ, వ్యక్తీకరణలో అందం, అక్షరాల్లో కాంతి, జీవితంలో ఔన్నత్యం నిరాడంబరత నుంచే వస్తాయి. - వాల్ట్ విట్మన్
శీలం, నడవడి, శైలి-ఒకటేమిటి, అన్ని విషయాల్లో ఉత్కృష్టమైంది నిరాడంబరత. -హెచ్.డబ్ల్యు.లాంగ్ ఫెలో
నిరాడంబర జీవితాన్ని మించిన గొప్పతనం లేదు. -ఆర్.డబ్ల్యు.ఎమర్సన్
నదులు, సముద్రాలు, వందలాది సెలయేరుల శ్రద్ధాంజలి పొందటానికి కారణం అవి క్రింద ఉండటమే. అలాగే, ఋషులు కూడా జనావళికన్నా పైన ఉండాలని అనుకున్నప్పటికీ క్రిందనే నిలుస్తారు. ముందు ఉండాలని అనుకున్నప్పటికీ వెనుకనే నిలబడతారు. -లావోట్సే
మనుషులలో ధర్మం, సంస్కృతుల పతనం ప్రారంభమౌతుంది. వాటి సముద్ధరణకు నిరాడంబరత, సాధు జీవనమే చక్కని సాధనమవుతుంది. -కొల్లిపర పాండురంగారావు

నిరాశ

ఎప్పుడూ నిరాశ చెందకు. ఒకవేళ నిరాశ చెందితే నిరాశ పైనే పరిశోధన చెయ్యి. -ఎడ్మండ్ బర్క్

ఒక విషయాన్ని అది కన్పించే దాని కన్నా నికృష్టమైనదిగా చిత్రీకరించడమే దానిని బహు చెడ్డదిగా సృష్టించడానికి రూఢి అయిన మార్గం. -లార్డ్ హేలిషన్

నిరాశ చెందకుండా పరాజయాన్ని భరించడం ధైర్యానికి సునిశితమైన పరీక్ష. –ఇంగర్ సాల్

నిరాశకు చోటివ్వకు, ప్రగతి పథంలో నిరాశను మించిన శత్రువు లేదు. -రామకృష్ణ పరమహంస

అతి దారిద్ర్యం గాని, అతి సౌభాగ్య స్థితిగాని హేతువాదాన్ని వినవు. - ఫీల్డింగ్

నిరాశ పరిస్థితుల్లో ఉండదు. అది మనిషి మనసులోంచి పుడుతుంది. నిజానికి నిరాశ అనేది మనిషి దౌర్బల్యానికి చిహ్నం. -స్వామి రామతీర్థ

నిరాశని మించిన చీకటి ప్రపంచంలో మరేమీ ఉండదు. -ప్రేమ్ చంద్

ఎంత ఎక్కువమంది మీద ఆధారపడితే అంత ఎక్కువగా నిరాశ చెందవలసి ఉంటుంది. -బార్బడోస్ అడ్వకేట్

నిరీశ్వరవాదం

భౌతికవాద దృక్కోణంలోనుంచే జీవితాన్ని చూడటం ప్రారంభిస్తే, నైతికపరమైన జీవనానికి సరైన పునాదులు ఏర్పరచుకోగలం. -జయప్రకాష్ నారాయన్

రక్షించావు దేవుడా, నేనిప్పటికీ హేతువాదినే. -లూయీ బున్వెల్

ఆలోచనలు రావడం మెదడు స్వభావం అనుకుంటాడు నాస్తికుడు. ఆ స్వభావాన్నే నేను భగవంతుడనుకుంటాను. -అమ్మ

స్వర్గం, మోక్షం, మరో ప్రపంచంలో ఆత్మ, నాలుగు వర్ణాల ధర్మాలు అన్నీ వట్టివే. -చార్వాక

అవివేకి తన హృదయంలో చెప్పుకున్నాడు - దేవుడు లేడని. -బైబిల్

హేతువాదం అంటే విశ్వం యెడల నిజమైన దయ కలిగి వుండడం. సనాతన పద్ధతిలో మానవుడు తన రూపంలో నిర్మించుకున్న మానవ అవసరాలను తీర్చే సేవకుల లాంటి దేవుళ్లపై దానికి విశ్వాసం లేదు. -జార్జి శాంతాయన

విగ్రహాన్ని దేవుడిగా చూచేవారు ఆస్తికులు. దేవుడిని విగ్రహంగా చూచేవారు నాస్తికులు. -కొల్లిపర పాండురంగారావు

నిరీక్షణ

నిరీక్షించడం నేర్చుకోవడమే గొప్ప విజయరహస్యం. -డి.మెయిస్త్రీ
నిరీక్షించేవాని వద్దకు అన్నీ వస్తాయి. -లాంగ్ ఫెలో
నిల్చుండి నిరీక్షించేవారు కూడా సేవచేస్తారు. -మిల్టన్
ఇతరుల కొరకు నిరీక్షించే అలవాటుంటే నీవు వెనకబడిపోతావు. - బార్బడోస్ అడ్వకేట్

నిర్ణయాలు

క్రూరమైన బాణం మెత్తగా నిటారుగా వుండగా, వంకరలుగల వీణ మనోహర సంగీతాన్ని ఇస్తుంది కదా? మన నిర్ణయాలు ప్రవర్తన పైన ఆధారపడాలే కాని, రూపం పైన కాదు. -దాశరథి రంగాచార్య
ఆత్రుతగా తీసుకునే వేయి నిర్ణయాలకన్నా, ప్రశాంత సమాలోచనతో తీసుకునే ఒక నిర్ణయం గొప్పది. అలాంటి చోట అవసరమైంది వెలుగే కాని, వేడికాదు. -ఉడ్రోవిల్సన్
తరచుగా అవకాశాలు కోల్పోవడానికి ముఖ్యకారణం సత్వర నిర్ణయాలు తీసుకోకపోవడమే. -ఫ్రాంక్లిన్

నిశ్శబ్దం

అన్ని పాటల కన్నా హృద్యమైన సంగీతం నిశ్శబ్దం.- రోసెట్టి
నిశ్శబ్దంగా ఉండే వారిని మరచిపోతాము. ముందుకు నడవని వాడు వెనకపడి పోతాడు. నిస్తబ్ధతయే పతనానికి ప్రారంభం. - హెన్రీ ఫ్రెడరిక్ అమియల్
కొండను ఎక్కేటప్పుడు మాట్లాడకు. అధిరోహించటానికి నిశ్శబ్దం అవకాశం కల్పిస్తుంది. -రాబర్ట్ జేమ్స్ బుర్డెట్టే
దేవుడు అవసరంలేని ఆలయం నిశ్శబ్దం. -రాబర్ట్ జువరొజ్
నిశ్శబ్దంగా వుండటం లేదా దానికి మించిన విలువగల దానిని చెప్పటం గొప్ప విషయం. పనికిమాలిన మాటను విసిరే కన్నా, ఆ విపత్తుపై ఒక ముత్యం విసరడం మంచిది. స్వల్ప విషయాలను ఎక్కువ మాటలలో చెప్పే కన్నా, ఎక్కువ విషయాన్ని తక్కువ మాటలలో చెప్పటం నేర్చుకో. - పైథాగరస్
సకాలంలో నిశ్శబ్దాన్ని పాటించడం ఉపన్యాసం కన్నా గొప్ప ప్రసంగం అవుతుంది. - ఎమ్. డబ్ల్యు. టప్పర్
నిన్ను గురించి నీకు అనుమానం ఉన్నప్పుడు నిశ్శబ్దంగా ఉండటమే క్షేమమైన మార్గం. -రోష్ ఫోకాల్డ్

ప్రమాదకర పరిస్థితులలో విజ్ఞులు ఏమీ చెప్పరు. - జాన్ సెల్డన్

చెప్పడానికి ఏమీ లేనప్పుడు ఆ వాస్తవాన్ని మాటల సాక్ష్యం ద్వారా చూపనివాడు అదృష్టశాలి. జార్జి ఇలియట్

విచక్షణ యొక్క ప్రసంగమే నిశ్శబ్దం. -బొవీ

ప్రసంగం గొప్పదే కాని, నిశ్శబ్దం దాని కన్నా గొప్పది. -థామస్ కార్లైల్

అజ్ఞానికి నిశ్శబ్దాన్ని మించిన వరంలేదు. ఈ యదార్థాన్ని తెలుసుకున్న ఏ వ్యక్తి అజ్ఞాని కాడు.-సాధి

చెప్పటానికి ఏమీ లేనివారు, ఏమైనా చెప్పించటానికి ప్రయత్నించినా వినిపించుకోని వారు అదృష్టవంతులు. -జె.ఆర్.లో వెల్

వివేకవంతమైన మౌనం అలవర్చుకోవడం కష్టమైనప్పటికీ, మన జీవితంలోని గొప్ప పాఠాలలో అదొకటి. -చెస్టర్ ఫీల్డ్

కృప యొక్క అత్యున్నత రూపం నిశ్శబ్దం. -స్వామి చిన్మయానంద

మాట్లాడడానికి, నోరు మెదపకుండా ఉండటానికి ఒక సమయం ఉంది. -విలియం కాక్స్టన్

మాట్లాడకూడని సమయమేదో నిక్కచ్చిగ మనస్తత్వ శాస్త్రరీత్యా ఆయనకు తెలుసు. -ఆస్కార్ వైల్డ్

ప్రపంచంలో మూడు నిశ్శబ్ద వస్తువులు ఉన్నాయి- కురిసే మంచు, సూర్యో దయానికి ముందు ఓ గంట కాలం, అప్పుడే మరణించినవాడి నోరు. -అడలైడ్ క్రాప్సి

తరచు అతను నిశ్శబ్దపు వెలుగులు చిమ్మడంతో ఆతని ప్రసంగాలు ఉత్సాహ భరితంగా ఉంటాయి. -సిడ్నీస్మిత్

నిశ్శబ్దం అనే మూల పదార్థం నుండి గొప్ప వస్తువులు స్వయంసిద్ధంగా, నాగరికంగా తీర్చిదిద్దబడతాయి.- కార్లైల్

వేరులో నుండి కొమ్మలు వెలిసినట్లు, అన్ని శబ్దాలూ నిశ్శబ్దం నుండే పుట్టాయి. - గాలిబ్

నిశ్శబ్దం శాశ్వతత్వంవలె నిగూఢమైంది, మాట కాలంవలె లోతులేనిది. -థామస్ కార్లైల్

నిస్వార్థం

కానుక యొక్క గొప్పతనం అది మళ్ళీ తిరిగి రావాలని ఎదురుచూడక పోవడంలోనే ఉన్నది. -లాంగ్ ఫెలో

పనులు చేయండి కాని, ఫలితాలను మాత్రం ఆశించవద్దు. -భగవద్గీత

నీరు

నీరు త్రాగడం మనిషిని రోగిగా మార్చదు; అప్పులలో పడెయ్యదు; అతని భార్యను విధవను చెయ్యదు. -జాన్ నీలే
సముద్ర జీవితాన్ని కోరుకునే వ్యక్తులు భూమి మీద జీవించటానికి తగరు.-శామ్యూల్ జాన్సన్
పోయిన నీళ్ళతో సాన బట్టడం అసాధ్యం. -సారా డౌడన్
లోతుగా ఉన్న జలాశయంలో నీళ్ళు నిలకడగా కనిపిస్తాయి. - షేక్ స్పియర్
నీళ్ళు రాళ్ళను ధరించాయి. -బైబిల్
బావి ఇంకిపోతే కానీ నీటి విలువ తెలియదు. -థామస్ ఫుల్లర్

నూతనత్వం

నూతనత్వం అనేది గుర్తింపబడని, పట్టుకొనబడని గ్రంథ చౌర్యం. - డీన్ డబ్ల్యు.ఆర్.ఇంగే
విజ్ఞానం కన్నా సృజనాత్మకత గొప్పది. సృజనాత్మకతయే నిజమైన జీవిత సారాంశం. - బి.జి.నైబర్
తెలివైన అనుకరణయే నూతనత్వం. -వాల్తేర్

నెపం / నింద

నిందించేవాడు గాక, ఆ నిందను గురించిన నీ భావనయే నీకు అవమానం అనిపిస్తుంది. కనుక ఇతరులు నిన్ను రెచ్చగొట్టడం కన్నా, నీ ఆలోచనే నిన్ను నిజంగా రెచ్చగొడుతుంది.-ఎపిక్టెటస్
నిందను పట్టించుకోకుంటే నెమ్మదిగా అదే క్షీణిస్తుంది. దానిని కోపగించుకుంటే ఆ నిందకు నీవు అర్హుడవే అన్న భావనను నీకే కల్గిస్తుంది. -టాసిటస్
పరనింద అంతా మనల్ని నిజానికి నిందితులను చేస్తుంది. -స్వామి వివేకానంద
ఇతరులను నిందించడకపోవడం, నిన్ను ప్రేమించే వారిని అభిమానించడం అత్యున్నతమైనవి. -వాల్తేర్
జీవితంలో ఎవరినీ నిందించకూడదు. చీమకు దోమతో కూడా అవసరముంటుంది.-మాదిరెడ్డి సులోచన
నిలువదగని చోట నిలువ నిందలు వచ్చు. -వేమన
నీ మీద వేసిన నింద నిజమైతే తప్పు సరిదిద్దుకో; అబద్ధమైతే నవ్వేసి ఊరుకో. - షేక్ స్పియర్

నేరం

అన్యాయంతోను, అక్రమంతోను రాజీపడటమే అన్నింటిని మించిన నేరం. -నేతాజీ

అనుమానం ప్రతి నేరస్థుణ్ణి వెంటాడుతుంది. దొంగకు ప్రతి పొదలోను పోలీసు కనిపిస్తాడు. -షేక్స్పియర్

దోషిగా నిర్ధారణ కానంతవరకు నిన్ను నీవు సమర్థించుకోకు, క్షమాపణలు కోరకు. -చార్లెస్

సిగ్గు పడవలసింది నేరం చేసేటప్పుడే కాని, అనుభవించేటపుడు కాదు. - వాల్తేర్

నేరం చేసే వ్యక్తి ఎక్కడో ఒకచోట తప్పటడుగు వేస్తాడు. -జోలెఫ్ ఫారెర్

నేరాన్ని అంగీకరించడం దానిని సగం క్షమించటం వంటిదే. -మాథ్యూ ప్రియర్

నేరానికి తల్లి దారిద్ర్యం అయితే, మూర్ఖత్వం తండ్రి. -లా బ్రూయెరే

మనం సాధించాలనుకున్న విషయాన్ని మరచిపోవటమే మనం చేసే అతి పెద్ద నేరం.-పాల్

నేర చరితలో ఆయన నెపోలియన్ అంతటివాడు. -సర్ ఆర్డర్ కొనాన్ డోలీ

నేరం చేసిన వాణ్ణి భయం వెంటాడుతుంది. నిజానికి అదే సగం శిక్ష. -వాల్తేర్

అన్ని నేరాలను ఒకేసారి చేసెయ్యాలి. -మాకియవెల్లి

చిన్న చిన్న నేరాలను ఉపేక్షిస్తే అవి పెద్ద ఘోరాలకు దారితీస్తాయి. - రస్కిన్

నేరస్తులు ఎవరు? మారణాయుధాలను ఉత్పత్తి చేసి విక్రయించేవారా? లేక వాటిని ఉపయోగించేవారా? -రాబర్ట్ షెర్ఉడ్

నైతిక విలువలు

నైతికత కొరకై చింపిగుడ్డలు ధరించినా అవి రాజ దుస్తులుగానే మెరుస్తాయి. అది స్వయం బహుమతి వంటిది.-సిసిరో

చిన్నచిన్న నీతి వాక్యాలే మనిషికి ప్రవర్తనా పద్ధతులు నేర్పుతాయి. -ప్యాలే

స్వార్థరహితంగా ఉండడమే అన్ని నీతులలోకెల్లా గొప్ప నీతి.- చాణక్యుడు

నీతిగురించి బోధించడం సులభమే కాని, దానికొక మంచి పునాదిని కనుక్కోవడమే కష్టం.-స్కోపెన్ హోవర్

నిజానికి నీతి రెండు రకాలు- మనం ఆచరించకుండా ఇతరులకు చెప్పేది; మనం ఆచరించి ఇతరులకు చెప్పనిది. -బెట్రాండ్ రస్సెల్

లావుగలవానికన్న నీతిగలవాడే బలవంతుడు. -సుమతీ శతకం

దూరదృష్టికి సంబంధించిన విషయాలలో చిట్టచివరి ఆలోచనలు ఉత్తమమైనవి కాగా, నైతిక విషయాలలో మొదటి ఆలోచనలు గొప్పవి. -రాబర్ట్ హాల్

నీతి అంటే ఏమిటి? ఓ సంఘటన తర్వాత నీవు ఆనందంగా, హాయిగా భావిస్తే అది నైతికత. బాధగా, చెడ్డగా భావిస్తే అదే అవినీతి. -ఎర్నెస్ట్ హెమింగ్ వే
నీతి బోధన, నీతి నియమాలు అన్నవి ప్రత్యేక అంశాలు. అవి ప్రత్యేకంగా విభిన్న వ్యక్తులలో కన్పిస్తాయి. -డాన్ హెరాల్డ్
పరుల రహస్యాలను పెడచెవిని పెట్టేవానికి, పొరుగింటి వాని భార్యను కన్నెత్తి కూడా చూడని వానికి, పరోక్షంగా విమర్శలు చేయనివానికి తన వ్యక్తిత్వానికి తగిన విషయాలను తెలుసుకొని వాటికి బద్ధుడై వుండేవానికి ఎలాంటి నీతి బోధలు అవసరంలేదు. -జాన్ బిలీఫ్
తినటంలోను, వస్త్ర ధారణలోను, పరుండటంలోను, ఆటల పాటలలోను, సుఖ దుః ఖాలలోను - అన్ని వేళలలోను మహోన్నతమైన నైతిక బలాన్ని ప్రకటించు. -స్వామి వివేకానంద
మనల్ని ఉన్నతులుగా చేసేది నైతికతే గాని, జన్మ కాదు. గొప్ప కార్యాలు గొప్ప మనస్సులను గురించి చెబుతాయి. - జాన్ ఫ్లెట్చర్
పుత్ర పౌత్రాదులను గురించి యోచించేటప్పుడు నైతికత వంశపారంపర్యమైనది కాదని గుర్తుంచుకోవాలి. -థామస్ పైనే
నైతికత స్వకీయమైన, ఖరీదైన భోగం. - హెన్రీ ఆడమ్స్
ఆజ్ఞలకు గుడ్డిగా విధేయత ప్రకటించడమే నైతికత. - హేవలక్ ఎల్లిస్
నైతిక విలువలను కోల్పోయిన సమాజం తన సర్వస్వం కోల్పోయినట్లే. -బార్బడోస్ అడ్వకేట్
బలవంతులను బంధించడానికి బలహీనులు కనుగొన్న సాధనం నైతికత. - ప్లేటో
డబ్బుపోతే ఫర్వాలేదు, ఆరోగ్యంపోతే ఇబ్బంది కానీ, నైతిక విలువలు కోల్పోతే సర్వం కోల్పోయినట్లే.- కార్లైల్
నైతిక విలువల ప్రమాణాన్ని బట్టి ఆ సమాజం ఎలాంటిదో చెప్పవచ్చు. -జె.మార్టినీమ్
అసౌకర్యం కలిగినప్పుడే ఆంగ్లేయుడు నైతికతను గురించి మాట్లాడుతాడు. -జార్జి బెర్నార్డ్ షా
ప్రతి దానిలోనూ నీతి ఉన్నది. ఎటొచ్చీ దానిని గ్రహించగలగాలి. -లెవిస్ కారల్
సంఖ్య పెరిగే కొద్దీ నైతిక విలువల స్థాయి దిగజారుతుంది. ఆల్డస్ హక్స్లీ
అంతరాత్మకు విరుద్ధంగా వ్యవహరించేందుకు నీతిమంతుడు ఎన్నడూ అంగీకరించడు. - హెన్రీ హోమ్

నైపుణ్యం

అన్నింటికీ సమాధానాలు తెలియకపోయినా, తగిన నిధుల్ని సమకూరిస్తే వాటిని తెలుసుకోగలనన్న విశ్వాసం వున్నవారే నిపుణులు. -రెక్స్ ఫ్లెచర్

చెడ్డ పనివానికి మంచి పరికరం దొరకదు. -థామస్ ఫుల్లర్
నిద్రలో గడిపే సంవత్సరాలకన్నా, అతి నేర్పుతో గడిపే ఒక గంట మిన్న. - హెన్రీ బీచర్
చాలా తక్కువ గురించి చాలా ఎక్కువ తెలిసినవాడే నిపుణుడు. -నికోలస్ ముర్రే బట్లర్
నిపుణతకు రూపం కల్పించటమే సామర్థ్యం. -స్వామి చిన్మయానంద
అందరూ కష్టపడి చేసే పనిని సులువుగా చేయడం నైపుణ్యం. అసాధ్యమనుకున్న దానిని సులభంగా చేయటం ప్రజ్ఞ.-స్మిత్
మేధావి చేసి తీరవలసిన దాన్ని చేస్తాడు. నిపుణుడు చేయగలిగిన దాన్ని చేస్తాడు. -మెరిడిత్ ఓవెన్
నైపుణ్యం, విశ్వాసం జయించలేని సైన్యం వంటివి. -జార్జి హెర్బర్ట్
చిన్న రంగంలో చేయడానికి వీలైన పొరపాట్లనన్నింటిని చేసినవాడే నిపుణుడు. -హెన్రీ డేవిడ్ థోరో
తనకు తెలిసిన విషయంతో చేయడానికి వీలున్న అధమాధమమైన పొరపాట్లను కొన్నింటిని తెలుసుకొని, ఆ పొరపాట్లు దొర్లకుండా చూడగలిగినవాడే నిపుణుడు. -వెర్నర్ హైసన్ బర్గ్

న్యాయం

న్యాయం గ్రుడ్డిది. దానికెవ్వరూ తెలియరు.-డ్రైడెన్
ఎక్కడ న్యాయం ఆగి, ధర్మం ప్రారంభమవుతుందో చెప్పడం అసాధ్యం. –ఆర్థర్ బాయెర్
పేపరు చేతి రుమాళ్ళు లాండ్రీ నుండి తిరిగి రానట్లే, న్యాయస్థానాల నుండి ప్రేమ తిరిగి రాదు. -జాన్ బారీమోర్
ప్రపంచం నాశనమైనప్పటికీ న్యాయం జరగాల్సిందే. -మొదటి ఫెర్దినాండ్ చక్రవర్తి
నేను న్యాయాన్ని ప్రేమిస్తూ, అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ జీవించాను. ఫలితం దేశ బహిష్కృతుడుగా మరణించాను. –గ్రేరి సెవెన్
న్యాయం అనే యంత్రాన్ని ఎవరైనా కదిపితే ఇంక దానంతట అదే తిరుగుతూ వుంటుంది.-గాల్స్‌వర్ది
ఆకాశం ఊడిపడినా సరే న్యాయం జరుగ నివ్వండి. -లార్డ్ మాన్స్ ఫీల్డ్
న్యాయపాలన ప్రభుత్వం యొక్క పటిష్టమైన స్థంభం. -జార్జి వాషింగ్టన్
ఒక ప్రభుత్వ ఔన్నత్యం ఆ దేశపు న్యాయవ్యవస్థ సామర్థ్యం పై ఆధారపడి వుంటుంది. -లార్డ్ బ్రైస్
న్యాయమా! రాబోవు ప్రపంచంలో అది నీకు అందుతుంది. ఈ ప్రపంచంలో నీకున్నది చట్టమే. -విలియం గడ్డీస్

క్రియాశీలమైన సత్యమే న్యాయం. -బెంజమిన్ డిజ్రాయలి
శబ్దాలు చేసే మనిషి ఎప్పుడూ న్యాయంగానే ఉంటాడు. -విలియం కౌపర్
న్యాయంకోసం కోర్టుకు వెళ్ళడమంటే, పిల్లికోసం ఆవును వదులుకోవడం వంటిది. -సర్ వాల్టర్ స్కాట్
న్యాయం అనేది ఎక్కడాలేదు- కోర్టు బయట, లోపల కూడా. -క్లారెన్స్ డారో
న్యాయం కోరి వెళ్ళినపుడు ఖర్చులు తప్ప మిగతావన్నీ సందేహాస్పదాలే. - ఎస్.బట్లర్
న్యాయసమ్మతంకాని ప్రతి పనిని సమర్థించేవాడు ఒకడు తప్పక ఉంటాడు.-ఆలివర్ గోల్డ్ స్మిత్
న్యాయస్థానం లావాదేవీ యంత్రం వంటిది. అందులోకి వెళ్ళిన బలిష్టమైన ఏనుగు కూడా బయటకు వచ్చేటప్పటికి ద్రవపదార్థంగా మారుతుంది. -ఆంబ్రూస్ బియర్స్
న్యాయం గెలుస్తుందన్నమాట నిజమే కాని, గెలిచేదంతా న్యాయం కాదు. -శ్రీశ్రీ
మన గడియారాల మాదిరిగానే మన న్యాయస్థానాల తీర్పులు కూడా ఏ రెండూ ఒకేమాదిరిగా ఉండవు. -అలెగ్జాండర్ పోప్
ప్రతి న్యాయస్థానం తానిచ్చిన తీర్పును తానే నమ్ముతుంది. -అలెగ్జాండర్ పోప్
భూమి మీద పదిమంది పలికే మాటే న్యాయం. ఒక్కడి మాట ఎవ్వరూ నమ్మరు. -వేమన
శక్తికన్నా న్యాయమే ఉన్నతమైనదని విశ్వసిద్దాం. అదే లక్ష్యంతో పయనిస్తూ ధైర్యంగా మన విధి నిర్వహిద్దాం. -అబ్రహం లింకన్
మైనారిటీలది ఎల్లప్పుడూ న్యాయమే. -హెన్రీ హిబ్సన్
ఇతరుల కష్టాలను, దౌర్భాగ్యాలను ఆసరాగా తీసుకొని పైకి పోవాలనుకోవడం తప్ప మిగతా ఆశలు, ఆకాంక్షలు అన్నీ కూడా న్యాయమైనవే. -జోసఫ్ కన్‌రాడ్
తుది తీర్పు కోసం ఎదురుచూడవద్దు. అది ప్రతి రోజూ జరుగుతుంటుంది. -ఆల్బర్ట్ కామస్
పోయిన గొర్రె కోసం న్యాయస్థానానికి పోతే ఉన్న ఆవుకూడా పోతుంది. -జర్మన్ సామెత
అది బంగారమా, సీసమా అనే తారతమ్యం త్రాసుకు లేదు. -ఆంగ్లసామెత
హేతువు న్యాయానికి ప్రాణం. -సర్ ఎడ్వర్డ్ కోక్

న్యాయ నిర్ణయం

నువ్వు జీవించినంతకాలం రూపాన్ని బట్టి మనుష్యులను గురించి న్యాయనిర్ణయం చేయటానికి జాగ్రత్తపడు. -ఆండ్రూ మార్వెల్
ఒకరు చెప్పిన మాట ఏ ఒక్కని మాట కాదు. ప్రశాంతంగా ఇరుపక్షాలను వినడం అవసరం.-గోథె

చక్కగా సంభాషించడానికి అవసరమైన చతురోక్తి గాని, ప్రశాంతంగా ఉండటానికి కావలసిన సమాలోచన కాని లేకపోవడం గొప్ప దురదృష్టం. - లాబ్రూయెరే

నిర్ణయాన్ని చెప్పు కాని, కారణాన్ని మాత్రం చెప్పకు. నీ నిర్ణయాలు సరైనవే అయినప్పటికీ, నీ కారణాలు సామన్యంగా తప్పుకావచ్చు. -లార్డ్ మెన్స్ ఫీల్డ్

విజయం సాధించాలన్న పట్టుదలతో నీ మిత్రులిద్దరూ పోటీ పడినప్పుడు న్యాయనిర్ణేతగా ఉండకు. అపరిచితుల మధ్య వివాదాన్ని పరిష్కరించినప్పుడు విధిగా ఒకరు నీకు మిత్రుడవుతాడు కాని, మిత్రుల మధ్య వివాద పరిష్కారం మూలంగా నీవొక మిత్రుణ్ణి కోల్పోతావు. -జరిమి టేలర్

నాటకం పూర్తి కాకముందే ఆ నాటకాన్ని గురించిన న్యాయనిర్ణయం చేయకు. -సర్ జాన్ డేవిస్

ఓ న్యాయ నిర్ణయమా! నీవు పశువుల వద్దకు పారిపోవడంతో మానవులు తమ జ్ఞానాన్ని కోల్పోయారు. -షేక్ స్పియర్

బాతును విచారించేటప్పుడు నక్క న్యాయనిర్ణేతగా ఉండకూడదు. -థామస్ ఫుల్లర్

న్యాయమూర్తి

న్యాయాని కన్నా న్యాయమూర్తి గొప్పవాడైతే అది ప్రజాస్వామ్యానికే అరిష్టం. -న్యాయమూర్తి దేశాయ్

తన ప్రశ్నాపత్రాలను తానే తయారు చేసుకునే న్యాయశాస్త్ర విద్యార్థి న్యాయమూర్తి. -హెచ్.ఎల్.మెన్ కెన్

నిందితుడు విడుదల చేయబడినప్పుడు న్యాయమూర్తి గర్జించబడతాడు. -పి. సైరస్

అన్నింటికంటే పైనున్న పరలోకంలో న్యాయమూర్తి ఒకడున్నాడు. అతనిని ఏ రాజూ లొంగదీసుకోలేదు. – షేక్స్పియర్

న్యాయమూర్తికి కావలసినవి నాలుగు లక్షణాలు-మర్యాదగా వినడం, వివేకంతో సమాధానమివ్వడం, ప్రశాంతంగా ఆలోచించడం, నిష్పాక్షికంగా నిర్ణయించటం, - సోక్రటీస్

న్యాయమూర్తికి నిజాయితీ అత్యున్నత సుగుణం. -బేకన్

గీటురాయి బంగారాన్ని పరీక్షిస్తుంది కాని, బంగారం గీటురాయిని పరీక్షించలేదు. నిజమైన న్యాయమూర్తి గీటురాయి వంటివాడు. -ఎపిక్టేటస్

న్యాయవాది

గతంలో ఓ న్యాయవాది వుండే ఈ ఇంట్లో ఈనాడు స్వర్ణకారుడు వుంటున్నాడు. ఓహో! ఇత్తడి యుగం నుండి ఇనుప యుగం ఎంత త్వరగా వచ్చింది. -విలియం రస్కిన్

అవసరానికి ఏ చట్టం తెలియదు. అలాంటి న్యాయవాదులు నాకు తెలుసు. -ఫ్రాంక్లిన్
మీ వేళ్లకు బాధల్ని తాకనీయకుండా, జనం పైన మోపడానికి మాత్రం కావలసినన్ని బాధల్ని వేసే మీకు దుఃఖం కలుగుగాక. -బైబిల్
నీవు నిజాయితీ పరుడవు అయింది, దొంగ అయింది మీ న్యాయవాది చేసే బోధన పై ఆధారపడి వుంటుంది. -డబ్ల్యు .ఎస్.గిల్ బర్ట్
న్యాయవాది మరణించినప్పుడు గోప్యంగా పాడదారెందుకు? శవాల బండిలో న్యాయవాదిని తీసుకుపోయే గుఱ్ఱం కూడా సకిలిస్తుందెందుకు? -కారల్ శాండ్ బర్గ్
ప్రథమంగా మనం చేయవలసిన పని న్యాయవాదులందరినీ వధించడమే. . –షేక్సిపియర్
న్యాయస్థానంలో ప్రత్యర్ధి న్యాయవాదులు వ్యవహరించినట్లుగా ఉండాలి. శక్తివంతంగా పోరాడినప్పటికీ మిత్రులుగా కలసి భుజించాలి. - షేక్ స్పియర్
న్యాయవాది పాటించవలసిన సూత్రాలు రెండు: న్యాయస్థానంలో ఎప్పుడూ ముఖాన్ని చూపడం, ఎప్పుడూ మాట నిలబెట్టుకోక పోవడం. -స్విఫ్ట్
న్యాయవాది అనగా కోపాన్ని, మాటలను అద్దెకిచ్చే మాంత్రికుడు. -గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి
నీ శత్రువుల బారినుండి నీ ఆస్థిని కాపాడి, తానుంచుకొనే పెద్దమనిషే న్యాయవాది. -ఆంగ్ల సామెత
న్యాయవాదులకు తెలిసిన న్యాయం ఆస్తి, భూమి గురించి మాత్రమే. చెట్ల కొమ్మలకు ఆకులు ఎలా వున్నాయని, సముద్రాలపై తుఫానులు ఎందుకని, తేనెటీగల ఆహారం తేనె అని, ఎంతటి జబ్బునైనా ఆశ తగ్గిస్తుందని, అన్నిటినీ మించినది దాతృత్వమని వారికి తెలియదు. -డగ్లస్ పెప్లర్
చీకటిలోంచి వెలుగు తేవడానికి న్యాయవాదులు నల్లకోటు వేసుకుంటారు. -సినీ సూక్తి

పడటం

లేవడానికే పడతాము; చక్కగా పోరాడడానికే భంగపడతాము; మేల్కొనడానికే నిద్రిస్తాము. - ఆర్.బ్రౌనింగ్
క్రింద ఉన్నవాడు పడటాన్ని గురించి భయపడనవసరం లేదు, వంగి ఉన్న వానికి గర్వం ఉండదు. -బునియన్

పద్ధతి / నడత

ప్రాతినిధ్యం లేకుండా పన్నులు విధించడం అంటే నియంతృత్వం అవుతుంది. - జేమ్స్ వోటిస్

జీవితంలో నేను మూడు నియమాలను పాటిస్తాను- అక్రమ పద్ధతులకు పాల్పడకుండటం, పాదాలను తడిగా ఉంచకుండటం, పదిగంటలకు నిద్రించడం. -బిషప్ విలియం స్టబ్స్

మనం సంభాషించే వ్యక్తులను సుఖంగా ఉంచడంలోనే మంచి నడత అనే కళ ఇమిడి ఉంటుంది. అతి తక్కువ మందిని అసంతృప్తికి గురిచేసే వారే ఉత్తమ సభ్యత గలవారని చెప్పవచ్చు.-స్విఫ్ట్

సభ్యత అంటే కాంతి, శాంతి, అంతర్గత స్వేచ్ఛ, స్వేచ్ఛాయుతంగా స్వీయ నియంత్రణ. -అమియల్

క్రీడాకారుడు తయారయినట్లే ప్రతి ఒక్కడూ తయారవ్వాలి. మంచి శిక్షణతో మనసుకు, నడతకు మెరుగులు దిద్ది మృదువుగా, సరళంగా మార్చుకోవాలి. శక్తి ఒక్కటే చాలదని గ్రహించాలి. -చెస్టర్ ఫీల్డ్

ఎప్పుడూ నీ నడతను గురించే ఆలోచిస్తున్నంత మాత్రాన అది మెరుగుపడదు. అది మెరుగుపడాలంటే నిన్ను గురించి ఆలోచించడమే మానెయ్యి. -వాల్టే గ్రీషియన్

ప్రకృతిలో, జీవితంలో, కవిత్వంలో ఒకే నియమం- లయ ఒప్పితే ప్రణయం, లయ తప్పితే ప్రళయం. -కొల్లిపర పాండురంగారావు

ప్రతి వస్తువును దేని స్థానంలో దానిని ఉంచితే క్రమం యొక్క మనోహరత్వం స్పష్టమవుతుంది. -డ్రైడెన్

మన జీవితంలో నడత మూడు వంతుల భాగం ఆక్రమిస్తూ జీవితం యొక్క ప్రముఖ అంశం అవుతుంది. -మాథ్యూ ఆర్నాల్డ్

పద్ధతి అనేది వ్యాపారానికి కీలు వంటిది. సకాలం అన్నది లోపించినప్పుడు పద్ధతి కన్పించదు. - సెసిల్

పని / శ్రమ

పనిలో వుండే కష్టం తప్పకుండా సుఖాన్నిస్తుంది. -విశ్వేశ్వరయ్య

నీవు వున్నచోటే, నీదగ్గరున్న దానితో, నీవు చేయగలిగింది చెయ్యి. - రూజ్వెల్ట్

నా చర్య లేమిటో నాకే అర్థం కావు? - సెయింట్ పాల్

పట్టుదలకు, నిరంతర శ్రమకు, మొండితనానికి మధ్య ఉన్న తేడా ఒక్కటే. మొదటిది బలమైన సంకల్పంతో లభించగా, రెండవది బలమైన అభ్యాసంతో సిద్ధిస్తుంది. - హెచ్.డబ్ల్యు.బీచర్

అన్ని పనులు చేయలేకపోవడం అవమానకరం కాదు. నీకు అలవికానిది, శక్తి లేనిది చేయబూనడం బాధాకరమైనది, అవమానకరమైనదే కాక, విసుగు పుట్టిస్తుంది కూడా. - ప్లూటార్క్
గుడ్డలు లేనివాడికి గుడ్డలిచ్చి అవమానించడం ఎందుకు? పని ఇవ్వండి. పని ద్వారా తన గుడ్డలకు కావలసిన డబ్బును తానే సంపాదించుకుంటాడు. - గాంధీజీ
ఆశలు, ఆశయాలు అందరికీ ఉంటాయి. కానీ వాటిని కొందరు మాత్రమే తీర్చుకో గలుగుతారు. వారెవరో కాదు, దానికోసం నిత్యం శ్రమించేవారే. -జార్జి వాషింగ్టన్
నవ్వుతూ చేయని ఏ పనిలోనూ సామాన్యంగా విజయం సాధించలేము. –జాన్ నాస్
ఒక పర్యాయం ఒక్కపనినే నిర్వహించడం అనేక పనులు నిర్వహించడానికి సులువైన మార్గం.- సెసిల్
మనం చేసే ప్రతి పనిలోనూ ఆనందం లేకపోవచ్చు కాని, ఏ పనీ చెయ్యకుండా మాత్రం మనం ఆనందం పొందలేము. -బెంజమిన్ డిజ్రాయిల్
కష్టపడి పని చేయని మనుషులకు దేవతలు దగ్గర కారు. -ఋగ్వేదం
కష్టించి పని చేసేవారి ముఖం ఎంతో మనోహరంగా ఉంటుంది. -డెకర్
ఆనందాన్ని పెంచుకోడానికి 'చింత' స్థానంలో 'పని'ని మార్పిడి చేయడాన్ని మించిన సాధనం లేదు. -మెటర్ లింక్
నెరవేర్చాల్సిన వాగ్దానాలు అనేకం ఉన్నాయి కనుక నిద్రించడానికి ముందు మైళ్ళ దూరం నడవాలి. అడవులు అందంగా, అంధకారంగా, దట్టంగా వున్నాయి. -రాబర్ట్ ఫ్రాస్ట్
మానవాళి బాధలకు, రుగ్మతలకు పని ఒక్కటే దివ్యౌషధం. -థామస్ కార్లైల్
నా కార్యాచరణ విధానం నిర్మాణాత్మకమే కాని, వినాశం కాదు. -స్వామి వివేకానంద
సాధ్యంలోనే చూపవలసినంత శ్రద్ధ సాధనా విధానాలపట్ల కూడ చూపటంలోనే ఉంది కార్యసిద్ధి. -స్వామి వివేకానంద
కలకాలం జీవిస్తా అన్నట్లుగా పనిచెయ్యి, ఈ రోజునే మరణిస్తానన్నట్లు జీవించు. ఏ పనినీ సగంలో ఆపకు. -సామెత
ఏమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి? అని అర్థమయ్యేవరకూ చేస్తూనే ఉండాలి. -గోథే
పని చేసేవాడే నేర్చుకుంటాడు.- నీషె
అన్నీ చేయదలచుకున్నవారు ఏమీ చేయలేరు. -ఆంద్రే మారాయిష్
క్రమబద్ధంగా, యాంత్రికంగా విధుల నిర్వహణలోనే ఆనందం ఇమిడి ఉంది. -షిల్లర్
ఇతరుల మాటలు కాక అతని కార్యకలాపాలే అతనిని అభినందించాలి. -లా ఎస్ట్రేంజ్

ఒక పనిని ఒక మారు, పనులన్నింటినీ పరంపరగా, పట్టుదలగా నిర్వహించాలి. క్రమంగా ఎదిగేదే స్థిరంగా నిలబడుతుంది.-జె.జి.హాలండ్

శ్రమలోనే ఆనందం ఉంది. శ్రమయే ఆనందానికి రాజమార్గం. - వెండెల్ ఫిలిప్స్

ప్రతి ఒక్కరూ తమపని తాము చేసుకుంటే ఈ ప్రపంచం మరింత వేగంగా ముందుకు పోతుంది. -లూయిస్ కారల్

చెప్పడం వేరు, చెయ్యడం వేరు. -మాంటెన్

ప్రయత్నించేవరకూ ఎవరేమి చేస్తారో ఎవరికీ తెలియదు. - సైరస్

పని చేస్తూనే పనిని గురించి తెలుసుకోవాలి. ప్రారంభించనంత వరకు నిర్దిష్టంగా ఏదీ తెలియదు. - సోఫోక్లిస్

మాటలు కోటలు దాటుతాయి కాని, చేతలు గడప దాటవు. - తెలుగు సామెత

ఎంతటి అద్భుత శక్తిసామర్థ్యాలయినా కఠోర శ్రమ, ఉత్తమ కార్యాచరణ లేనిదే విజయాన్ని సాధించలేవు. - ఏ.టి.స్టీవార్ట్

సంకల్పంతోను, ఆసక్తితోను పనిచేసే వ్యక్తికి ఏదీ అసాధ్యం కాదు. అదొక్కటే విజయ సూత్రం. -మిరాబు

మనుషులకు కావలసింది లక్ష్యమే కాని, సామర్థ్యం కాదు. శ్రమించాలన్న ప్రయత్నమే కాని, సాధించడానికి అవసరమైన శక్తి కాదు. అవిశ్రాంతంగా, క్రమబద్ధంగా చేసిన కృషియే మేధస్సు అవుతుంది. –బుల్వర్

సూక్ష్మ బుద్ధివల్ల గాక, అకుంఠిత దీక్ష వల్లనే గొప్పవారు విజయాలు సాధిస్తారు. -బ్రూస్ బార్టన్

పనిలో మునిగిన వారికి ఏబాధలుండవు. -ఎల్.ఇ.లాండన్

కష్టమైన కార్యనిర్వహణ ద్వారానే నిజమైన ఆనందం దొరుకుతుంది. - డేవిడ్ గ్రేసన్

పరిపూర్ణత చెంది, ప్రచురింపబడిన భావనయే కార్యము. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

జాగ్రత్త పడటం కన్నా కార్యనిర్వహణ అధిక సంపదను తెస్తుంది. –వావేనార్ గూస్

పని దైవం ప్రసాదించిన మందు. అధిక శ్రమకు ఇష్టపడేవాడు, శక్తిగలవాడే గొప్ప మేధావి. -ఆర్.ఎస్.నికార్తర్

ఉద్యోగం ప్రకృతి యొక్క వైద్యుడు. అది మానవుని ఆనందానికి అవసరం. -గలెన్

జీవితాన్ని ఆనందించడమే గాక, దానికి పని చెప్పడమే మన లక్ష్యం కావాలి. అదే మనకు ఉత్తేజం ఇస్తుంది. -మాక్ డఫ్

ఏ ఉద్యోగంలోనూ భవిష్యత్తు లేదు. ఆ ఉద్యోగం నిర్వహించే వానిలోనే అది వుంది. -జి.డబ్ల్యు .కానె

మాటల కన్నా చేతలు మంచివి. ప్రగల్భాల కన్నా కార్యాలు శక్తివంతమైనవి. -లాంగ్ ఫెలో
జీవిత లక్ష్యం విజ్ఞానం కాదు, ఉన్నత క్రియ మాత్రమే. -థామస్ హెన్రీ హక్స్ లీ
నిర్వహించే విధి ఆహ్లాదాన్నిస్తే జీవితం ఆనందమయమవుతుంది. అది కేవలం విధి నిర్వహణ మాత్రమే అయితే బ్రతుకు బానిసత్వంగా మారుతుంది. -బ్రూస్ బార్బర్
చేతుల నిండుగా పని, హృదయం నిండుగా ప్రార్థన మానవుణ్ణి దైవత్వానికి దగ్గర చేస్తాయి. -ముల్క్ రాజ్ ఆనంద్
జాగ్రత్తగా ఆలోచించు. సకాలంలో, చక్కగా, నిర్ణయాత్మకంగా నిర్వహించు. -చెస్టర్ ఫీల్డ్
ఈ భూమి మీద నీవొక పరాయివాడివన్నట్లుగా, నివాసివి కానట్లుగా పనిచెయ్యి. అవిశ్రాంతగా పనిచెయ్యి కాని, ఇతరులకు బద్ధుడవు కాకు, బానిసత్వం భయంకరమైనది. -స్వామి వివేకానంద
పొద్దస్తమానం గానుగెద్దులా, నిష్ప్రయోజనంగా పని చేయవద్దు. -స్వామి వివేకానంద
నింపాదిగా, జాగ్రత్తగా నిర్వహించవలసిన దానిని ఆత్రుతతోను, త్వరగా చేయ వలసిన దానిని నింపాదిగాను చేసేవాడు బాధలకు గురౌతాడు. -కురల్
అనుమానంతో అనేకమంది మరణించారే కాని, అధిక శ్రమ మూలంగా మరణించిన వ్యక్తిని నేనెరుగను. -డా||చార్లెస్ మామొ
తనకు నచ్చిన పని, తాను మెచ్చిన భార్యగల వ్యక్తి రుణాలు చెల్లించవచ్చు, తీసుకోవచ్చు. -హెగెల్
పనిలో, గంటల కొద్దీ చేసే కఠోర శ్రమలో నాకు నమ్మకం వుంది; పని భారం వలన గాక, చింత, దుర్వ్యయాల మూలంగా మనుషులు క్రుంగిపోతున్నారు. -చార్లెస్ ఇ.హూగ్స్
పనులన్నింటిని యజ్ఞం వలె భగవదర్పణ గావించు. -స్వామి వివేకానంద
చేయదగిన ఏ పనిని నేను యాదృచ్ఛికంగ చెయ్యలేదు. అలానే, నేను గావించిన ఏ ఆవిష్కరణలు యాదృచ్ఛికంగ జరగలేదు. -థామస్ ఆల్వా ఎడిసన్
ప్రేమను, పనిని రెండే రెండింటిని నాకిమ్ము. -విలియం మోరిస్
వ్యాపారం వున్నవానికి గొప్ప భూసంపత్తి, పని వున్న వానికి సంపద, గౌరవం వుంటాయి. తన కాళ్లపైన నాగలితో నిలచిన రైతు మోకాళ్ళ పైన నిలుచుకున్న పెద్ద మనిషి కన్నా యోగ్యుడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
ఎవరికైతే పని దొరికిందో అతను అదృష్టశాలి. అతనికి మరే దీవెనలు అవసరం లేదు.-కార్లైల్

మనస్సు ఈదడం ప్రారంభించేంత వరకు పనిచెయ్యి, కళ్ళు మూతలు పడేవరకు కృషిచెయ్యి. -థామస్ హుడ్

నేను పని చేస్తే దేవుడు గౌరవిస్తాడు, పాట పాడితే ఆనందిస్తాడు. - రవీంద్రనాద్ టాగూర్

శ్రమించడం అంటే ప్రార్థించడమే. -బెనెడిక్లిన్

విశ్రాంతి అనే తియ్యదనం, శ్రమ అనే చేదు నుండి లభిస్తుంది. -అల్గేరియా సూక్తి

మీ పని సక్రమంగా జరగాలనుకుంటే తీరిక లేని మనిషిని ఎంచుకోండి. ఇతర రకాల వారికి తీరిక ఉండదు. -ఎల్బర్ట్ హబ్బర్డ్

నీ నుదుట స్వేదం చిందించిన తరువాతనే నీవు ఆహారం తీసుకోవాలి. -బైబిల్

యాభైమంది శ్రమకోర్చి, తమ శ్రమ శక్తినంతా ఐదుగురికి అందజేస్తే, ఆ ఐదుగురు పాలకులు, ఆ యాభై మంది వెట్టిబాగులు అవుతారు. –చార్లొటె గిల్మన్

శ్రమించడం, బాధలకు, వ్యధలకు లోనవడం అత్యధికుల విధివ్రాత. -హోమర్

పని చేయడానికిగాక, తినడానికే దైవం కొందరిని సృష్టించి వుంటే, అలాంటి వారికి చేతులు లేకుండా నోళ్ళను మాత్రమే ఉంచేవాడు. అలాగాక, కొందరు పని మాత్రం చెయ్యాలి, తిండి మాత్రం తినకూడదని ఆయన భావించి వుంటే వాళ్లకు చేతులే ఉంచి నోళ్లు లేకుండా చేసేవాడు. -అబ్రహం లింకన్

శ్రమ అన్నింటినీ జయిస్తుంది. -వర్జిల్

స్వార్థపూరితమైన ప్రతి పని, గమ్యానికి అంతరాయం కలిగిస్తుంది. -స్వామి వివేకానంద

మహాశ్రమ నుండి మహాద్భుత విజయాలు ఉద్భవిస్తాయి. -బైబిల్

ప్రాణం పోయినా సరే, సరైన పని చేయడమే సరైన మార్గం. -గాంధీజీ

మానవులు, పర్వతాలు కలసినప్పుడే గొప్ప కార్యాలు సిద్ధిస్తాయి కాని, బజారులో భుజాలు రాసుకుంటూ తిరగడం వలన ఏమీ జరగదు. -విలియం బ్లైక్

పని చేయని వాడి పైన భగవంతునికి దయ ఉండదు. -సోఫోక్లిస్

నిన్ను నీవు పూర్తిగా మరచిపోయి పని చేస్తే నీవు విజయం పొందడం తథ్యం. -స్వామి రామతీర్థ

శారీరక శ్రమ, మానసిక శ్రమ పరస్పర పోషకాలు. దేనికీ పెద్దపీట వెయ్యరాదు. -డా||మోపిదేవి

కష్టపడి పని చేసే వారికి కాస్త ముందు వెనుకలుగా అయినా అవకాశాలు వెదుక్కుంటూ వస్తాయి.- లార్డ్ స్టాన్లీ

చిన్న కొవ్వొత్తి వెలుగు ఎంతవరకు ప్రసరిస్తుందో, అంతవరకు ఈ ప్రపంచంలో మంచిపని యొక్క ఫలితం వ్యాపిస్తుంది. - షేక్ స్పియర్
నాకు క్రియాపరత్వం అంటే చింత లేదు. నిష్క్రియాపరత్వం అంటేనే దిగులు. -విన్స్టన్ చర్చిల్
పని ఆహారాన్ని ఉత్పత్తి చేస్తే, ఆహారం పనికి దోహదం చేస్తుంది. -రస్కిన్
ప్రతిఫలాపేక్ష లేకుండా గావించిన కరుణామృత కార్యం ఏ భాషలోనైనా ఉత్తమ కార్యమే అవుతుంది. -ఫ్రాన్సిస్ గ్రే
పనిలో నేను నిమగ్నమవ్వాలి. లేకుంటే వ్యధతో అంతరించి పోతాను. -టెనిసన్
నీవు చేయవలసిన పని సులువైనదని భావిస్తే, అది సులభతరం అవుతుంది. -ఎమిలికోన్
పరిశ్రమించే కృషి జీవనునికి పని బరువంటూ ఉంటుందా? ఇన్ని కొమ్మలే, ఎలా మోయనని ఏ చెట్టయినా అంటుందా? - డా|| సి.నారాయణరెడ్డి
ఎంతటి పండితుడైనా, ఎన్ని శాస్త్రాలలో నిపుణుడైనా పని చేయడం నేర్వనివాడు దేశానికి బరువుచేటు. -ఎక్కిరాల కృష్ణమాచార్య
సన్యాసివలె జీవించు, ఎద్దువలె కష్టపడు. -తేజ బహుదూర్ సప్రూ
చీమకంటే ఘనబోధకుడు లేడు, చీమ ఏమీ చెప్పదు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
కష్టించేవాడే స్వామి, శ్రమశక్తికి నమామి. -జె.బి.రెడ్డి
చింతల నుండి దూరం కావడానికి విస్కీని మించిన దివ్యౌషధం పని. -థామస్ ఎ ఎడిసన్
ఏదైనా ఒక పనిని గురించి ఆ పని చెయ్యనివాళ్ళే ఆదర్శప్రాయంగా మాట్లాడుతారు. -భమిడిపాటి కామేశ్వరరావు
శ్రద్ధగా పని చేసేవారు ఏలుబడి చేస్తే, సోమరులు వెట్టి పనులు చేయాల్సి వస్తుంది. -బైబిల్
యువకులకు నేను మూడే మూడు సలహాలిస్తాను - శ్రమించండి, శ్రమించండి, శ్రమించండి. -బిస్మార్క్
సింహం చర్మం చౌకగా దొరకదు. -ఆంగ్ల సామెత
మూడు లోకాలలో నేను చేయవలసిన కర్తవ్యమేమీ లేదు. నేను పొందదగినది, పొందబడనిది లేదు. అయినా నేను కర్మను ఆచరిస్తూనే వున్నా! -భగవద్గీత
కదలని నీరు క్రిములకు స్థావరం. కదలని పక్షులను కొట్టడం సులభం ఎగిరే పక్షి అందరు. -స్వామి రాజేశ్వరానంద
హృదయంలో దేవుని ప్రతిష్టించుకొని చేతులతో పనులు చేయాలి. -విశ్వయోగి విశ్వంజీ
సముద్రకెరటాలు, గాలులు ఎల్లప్పుడూ సమర్థత గల నావికుని వైపునే ఉంటాయి.- గిబ్బన్

కొండ గుండెల నుండే సెలయేరు పుడుతుంది. హాలాహలం తర్వాతనే అమృతం అందుతుంది. -ఎస్.మునిరత్నం

శాంతి కాలంలో ఎక్కువ చెమట కారిస్తే, యుద్ధకాలంలో తక్కువ రక్తం కార్చవచ్చు. -సైనికుల సామెత

ఒకనికి నీవు చేపను ఇస్తే అతడు దాన్ని ఒకమారు భుజిస్తాడు. నీవతనికి చేపలు పట్టడం నేర్పితే జీవితాంతం భుజిస్తాడు. -కాయిన్-ఇజు

ఎముకలు అరిగేటట్లు పని చేస్తే, దంతాలు అరిగేటట్లు తినవచ్చు. -మళయాళ సామెత

పెద్ద పెద్ద పనుల తాలూకు ప్రణాళికలు తయారుచేస్తూ కూర్చోవడం కంటే, చిన్న చిన్న పనులు పూర్తి చేసుకోవడం ఉత్తమమైన పని. - పీటర్ మార్షల్

పనికిమాలిన పనులు నిన్ను శ్రమ పెడతాయి, అలసట కలిగిస్తాయి. సత్కార్యాలు నీకు ఆనందాన్నిస్తాయి, మనస్సును తేలికపరచి ఆహ్లాదాన్నిస్తాయి. -బార్బడోస్ అడ్వకేట్

మనిషి చేతులు శక్తి వంచన లేకుండా పని చేస్తే, హృదయంలో అంతులేని ప్రశాంతత నిండిపోతుంది. -అకిరా యోషిజావా

చక్కగా చెప్పిన దానికన్నా, చక్కగా చేసింది మిన్న. - బెంజమిన్ ఫ్రాంక్లిన్

కాంతి కావాలంటే, దివిటీ వెలిగించాలి. -జలాలుద్దీన్ రుమీ

పని లేకుండా నీవు బ్రతుకదలిస్తే, తిండి లేకుండా బ్రతుకు. -ఆంగ్ల రచయిత

'రేపు' నేటి పని ఒత్తిడిని తగ్గించే సులభ సాధనం. -గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

ఇప్పుడు చిన్న పనులను చక్కగా నిర్వహిస్తే, మున్ముందు పెద్ద పనులు చేయవలసిందిగా కోరుతూ వాటంతటవే వస్తాయి. -పర్షియన్ సామెత

పని చేయనివాడే కాదు, పని బాగా చేయనివాడు కూడా సోమరిపోతే. -సోక్రటీస్

ఏ పనీ చేయకుండా జీవితాన్ని వృథా చేసుకోవడం కంటే, పనులు చేస్తూ పొరపాట్లు చేయడమే మంచిది. -జార్జి బెర్నార్డ్ షా

పని చేయనివానికి జీవించే హక్కు లేదు. -కారల్ మార్క్స

ఏ దేశ సంపద అయినా ఆ దేశపు శ్రామికులే. -థియోడర్ హెర్జ్

మంచి పనులు చేయడంలో కాంపిటీషన్లు తక్కువ. ప్రపంచానికి ఒక్కడే గాంధీ. -బీనాదేవి

ఎంతటి గొప్ప నిర్ణయమైనా కార్యరూపం దాల్చకపోతే తన మహత్తుని కోల్పోతుంది. -డబ్ల్యు.స్టోన్

మీరు బంధనాలను తప్ప కోల్పోయేది ఏదీలేదు. మీరు జయించవలసిన ఒక పెద్ద ప్రపంచం ఉంది. ప్రపంచ కార్మికులారా ఏకంకండి. -కారల్ మార్క్స

ఇతరులు విశ్రాంతి తీసుకునే సమయంలో కూడా మీరు శ్రమించాలి. అప్పుడే మీకు ఇతరులకంటే మంచి భవిష్యత్తు ఉంటుంది. -నెహ్రూ

చిన్నగా ప్రారంభించిన పనుల నుండి అతి పెద్ద విజయాలు పుట్టుకొస్తాయి. -నేతాజీ

వేలమంది జనం తమ బుద్ధి కుశలతను, తెలివితేటలను అసహనం, తొందరపాటు, దిగులుతో వృధా చేస్తున్నారే తప్ప నిజమైన పనులలో ఉపయోగించడం లేదు. -ఒరిసన్ ఎస్. మార్డెన్

మనం మన పనుల్ని నిర్దేశించినట్లే మనం చేసే పనులు మనల్ని నిర్దేశిస్తాయి. -జార్జి ఇలియట్

ఒక పని చేయకపోవడం వలన పరస్పరం హత్యలు చేసుకోడానికి జనం సిద్ధపడనంత వరకు ఈ ప్రపంచంలో ఏ పనీ జరగదు. -జార్జి బెర్నార్డ్ షా

ప్రయత్నం చేయని వారికి సంపదలు సమకూరవు. ఎంత తక్కువ వాడైనా బాగా శ్రమించే వాడైతే, శ్రమించని ఎంత పెద్దవారినైనా గెలుస్తాడు. -మహాభారతం

శ్రమను తగ్గించే యంత్రాలను తయారుచేయడం ద్వారా ఆధునిక మానవుడు విసుగు అనే నరకాన్ని సృష్టించాడు. -లెవిస్ మమ్ ఫోర్డ్

మనంతట మనం పని చెయ్యం , పని చేసేవారిని చేయనివ్వం, వారిని విమర్శించి, తప్పులెన్ని అవహేళన చేస్తాం. మన జాతి పతనానికిదే ముఖ్య కారణం. -వివేకానంద

నిరంతరం ప్రవహించే నదివలె మనిషి నిరంతరం శ్రమిస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయి. -యోషి

సరదాను మించిన సరదా- పని. -సర్ నోయల్ కౌవర్డ్

ఒక పనిని చేయడంలోనే కాదు, దానిని చూడటంలో కూడా ఒక పద్ధతి ఉన్నది. ఆ వస్తువు మొత్తాన్ని గురించి చూడటమే ఆ పద్ధతి. -జాన్ రస్కిన్

ఆనందం లేకుండా చాకిరి చేయడం ఎంత నీచమైనదో, బాధ పడకుండా శ్రమ చేయడం కూడా అంతే. అలానే, శ్రమ చేయకుండా బాధ పడటం లేక ఆనందాన్ని పొందడం కూడా నీచమైనవి. -జాన్ రస్కిన్

చేసింది చాలా తక్కువ, చేయవలసింది చాలా ఎక్కువ. -జాన్ రోడ్స్

అందరికీ నచ్చేపని చేయడం ఎవరికైనా అసాధ్యమే. -జాన్ ఎఫ్. కెనడి

ఒక పనిని ఎలా నిర్వహించాలి అని ఆలోచించడం మానేసిన తరువాతనే, ఆ పనిని చక్కగా చేయగలం. -విలియం హాజ్లిట్

ఏదీ తనకై తాను భవిష్యత్తుకు బాటవేయదు. మానవుడు చిత్తశుద్ధితో పని చేసినప్పుడే భవిష్యత్తు ఆశాజనకంగా మారుతుంది. -జి.లుక్రేన్

మనిషిని తీర్చిదిద్దేది విశ్రాంతి కాదు, కృషి: సౌకర్యం కాదు, కష్టం -ఎస్. స్మైల్

పట్టువిడవకుండా పని చేసేవాడికే భగవంతుడు సహాయం చేస్తాడు. -ఖురాన్

నీవు చేయదలచుకున్న పనిని అది చిన్నదైనా, పెద్దదైనా, ప్రముఖమైనదైనా, కాకున్నా శ్రద్ధతో, జాగ్రత్తతో చేయటం ముఖ్యం. - గాంధీజీ

చేతలు చేతులలో లేవు. -అమ్మ

మనం చేస్తున్న పనిలోనే కాదు, మనం ఆలోచిస్తున్న దానిలో, మనం అర్థం చేసుకున్న దానిలో మన హుందాతనం వుంటుంది. -జార్జి శాంతాయన

ఎన్ని పుణ్యాలు చేసి జన్మించినావో! ఈ ధరాభూమినీ మధురాధరాన అమృత మొలికించినావు నీ హలముతోడ హాలికా! వేనవేల దండాలు నీకు. - దాశరథి

వాగ్దానాల ప్రకారం మనుషులందరూ ఒక్కటే. చేసే పనుల్లోనే తేడాలొస్తాయి. -మోలియర్

చీకటి నిండిన గర్భగుడిలో దేవుడు లేడు. నడిరోడ్డుపై రాళ్ళుకొట్టే ప్రతి శ్రమ జీవి చెంత ఆయన ఉన్నాడు. -రవీంద్రనాథ్ టాగూర్

చేయదగిన పని ఏదైనా బాగా చేయదగిందే. -చెస్టర్ ఫీల్డ్

తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక్క క్షణం కూడా సోమరిగా ఉండలేడు. -గాంధీజీ

నేను ఏ పనీ చేయకుండా ఉండవలసి వచ్చినప్పుడు చాలా బాధ చెందుతాను. పనిలోనే నాకు ఆనందం, పనిలోనే నాకు తీరిక. -నికొలస్ రోరిక్

బింబ, ప్రతిబింబాలు ఎన్ని ఉన్నా అవి వస్తువుకు సరి రావు. కోరికలు ఎన్ని ఉన్నా సాధించనిదే పని నెరవేరదు. -రాజాజీ

కృషి చేస్తూ కృశించడం, తుప్పు పట్టి నశించడం కంటే మేలు. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఎక్కడ కాయకష్టం హీనంగా చూడబడుతుందో అక్కడ స్థబ్దత, క్షీణత తప్పవు. -స్వామి రామతీర్థ

విజ్ఞానం పొందాలనుకుంటే శ్రమించక తప్పదు. శ్రమ పడటం అనేది జీవన సూత్రం. -రస్కిన్

పనితో జతకూడని విశ్వాసం ప్రాణం లేని శరీరం వంటిది. -బైబిల్

శ్రమ సంతోషాన్ని కలిగించినప్పుడు జీవితం ఆనందమయమవుతుంది. మొక్కుబడి అయినప్పుడు జీవితం బానిసత్వం అవుతుంది. -మాక్సిమ్ గోర్కి

బాగా ప్రారంభించిన పని సగం పూర్తయినట్లే అంటారు కాని, సగం పూర్తి కానిదే ఏ పనీ ప్రారంభించినట్లు కాదు. -జాన్ కీట్స్

ప్రతి మంచి పనీ మొదట అసాధ్యంగానే ఉంటుంది. -కార్లైల్

శ్రమ నీ ఆయుధమైతే, విజయం నీ బానిస అవుతుంది. -గాంధీజీ

పని చేయడానికి జీవించాలి. జీవించడానికి పని చేయాలి. జీవితం, పని అవిభాజ్యంగా కలసి వుంటాయి. -రవీంద్రనాద్ టాగూర్

నేను చేసే పని నాకు నచ్చనప్పుడు ఇంక అందులో ఆసక్తి ఎలా చూపగలను? -బేకన్

లక్ష్యం గొప్పదిగా వుండి, సాధనాలు స్వల్పంగా ఉన్నప్పటికీ పనిచేయి. కేవలం పని చేయడం ద్వారానే అవి మిమ్మల్ని అభివృద్ధి చేస్తాయి. - శ్రీఅరవింద

పెద్ద పనిలో విఫలం కావడం నేరం కాదు, చిన్న ఆశయం పెట్టుకోవడమే నేరం. దూరం ఎంత అనేది సమస్యకాదు, మొదటి అడుగే కష్టమైనది. -డిఫాండ్ మార్క్వెస్

పనిలో కటువుగా ఉండడం మంచిది. మాటలో కఠినంగా ఉండడం చెడ్డది.-నెహ్రూ

శ్రమించేవాడికే విశ్రాంతిలోని ఆనందం తెలుస్తుంది. -జె.కె.జెరోమ్

ప్రతి మనిషీ చెమటోడ్చి ఆహారాన్ని సంపాదించుకోవాలని భగవంతుడి ఆదేశం. -గాంధీజీ

పని భయం, పనిలో దిగితే పోతుంది. -యార్లగడ్డ రంగనాయకుల చౌదరి

మనం ప్రారంభం అనుకునేది కొన్ని సమయాల్లో ముగింపు అవుతుంది. ముగింపు తీసుకురావడం అంటే దానిని ప్రారంభించడమే. -టి.యస్.ఇలియట్

ఎక్కువ చేతులు కలిస్తే పని తేలిక అవుతుంది. -విలియం పాటెన్

భాగ్యవంతులయ్యేందుకు ఆరాటపడడం కాదు, శ్రమించాలి. -విలియం పెన్

అన్నిటికంటే కష్టమైన పనులు మూడు-రహస్యాన్ని దాచడం, కష్టాలను మరచిపోవడం, అవకాశాన్ని ఉపయోగించుకోవడం.- మంచిని చేయడమనే శ్రమను నేర్చుకో. ఆటంకాలెన్ని ఉన్నప్పటికీ పనిచేసేవారే అభివృద్ధి చెందుతారు. -రవీంద్రనాద్ టాగూర్

ఉద్రేకంతో పని చేసినప్పుడే మనిషి నిజంగా గొప్ప వాడవుతాడు. -బెంజమిన్ డిజ్రాయలి

ఇతరులకు నీపై నమ్మకం లేనంత మాత్రాన ఏ పనినీ విడిచి పెట్టకు. -స్టివార్ట్ ఎనైట్

పెట్టేటప్పుడు నెయ్యి కారేటట్లు పెట్టాలి, పని చేయించేటప్పుడు చెమట కారేటట్లు చేయించాలి. -తెల్లాకుల జాలయ్య

పని చేయదలచినపుడు నవ్వు వచ్చినా, ఆ పనిని నవ్వులాటగా చేయకు. -చార్లీ చాప్లిన్

పుష్పించిన చెట్టు ఏవిధంగా పరిమళాలు వెదజల్లుతుందో, ఒక మంచిపని, ఒక ఘనకార్యపు పరిమళాలు కూడా అంత నిశ్చయంగానే వ్యాపిస్తాయి. - స్వామి వివేకానంద

ఎంత గొప్ప నిర్ణయమైనా కార్యరూపం దాల్చకపోతే, అది తన గొప్పతనాన్ని కోల్పోతుంది. - డబ్ల్యు .సి.స్టోన్

ఒకేసారి అనేక పనులపై తమ దృష్టిని మళ్ళించేవారు ఏ ఒక్క పనిపైనా తమ దృష్టిని కేంద్రీకరించలేరు. -పి.టి.బర్నమ్

నాకు పని అంటే వల్లమాలిన ప్రేమ. అది నాకు ఉత్సాహాన్నిస్తుంది. పని లేకపోవడం అంటే నా హృదయం వక్కలవుతుంది. -జెరోమ్

శ్రమ లేని జీవితం నేరం, కళ లేని శ్రమ కఠోరం. - జాన్ రస్కిన్

ఆశ్రమంలోనో, చెట్టు క్రిందనో ధ్యానం చేయాలన్న కోరిక నాకు లేదు. పని చేయడానికి తప్ప మరి దేనికీ నేను పనికిరాను. -జె.ఆర్.డి.టాటా

ఏరోజు పని ఆరోజు చేయడమే మంచి సిద్ధాతం. అందుకు –ఆర్థర్ వెలస్లీ

శ్రమలో తియ్యదనం దాగి వుంటుంది. వేడిలో చల్లదనం చొరబడుతుంది. అన్ని బాధలలో మనశ్శాంతినిచ్చేది అదే.- ఎడ్వర్డ్ కాస్వెల్

తన ఆహారం సంపాదించుకోవడానికి అవసరమైన పని చేయడానికి మనిషిని దేవుడు సృష్టించాడు. -గాంధీజీ

మంచిగా ఆలోచిస్తే సరిపోదు, మంచి పనులు చేయాలి. - థోరో

ఒక పనిని బాగా చేయాలనుకుంటే దాన్ని నీవే చెయ్యి. -నెపోలియన్

మనం చేసేదానిలో గొప్పతనం ఉండదు. ఎలా చేస్తున్నామనే దానిలోనే గొప్పతనం ఉంటుంది. -స్వామి చిన్మయానంద

పనికిరాని పని వాయిదా వేయి. మంచిపని ఇప్పుడే చేయి. -సత్యసాయి బాబా

ఉరుము మంచిదే, మనసుమీద ముద్ర వేసేదే. కానీ అసలు పని చేసేది మెరుపే. -మార్క్ ట్వేన్

చక్కగా వివరించటం అంటే చేసి చూపడమే. -లెవిస్ కారల్

మనమంతా సోమరితనాన్ని వదలి, కష్టించి పని చేయడం అలవరచుకోవాలి. -స్వామి వివేకానంద

పనిలో ఉండే కష్టం తప్పకుండా సుఖాన్నిస్తుంది. -విశ్వేశ్వరయ్య

మనుషులు అరుదుగా అవకాశాన్ని గుర్తిస్తారు. కారణం ఏమంటే శ్రమ అనే మారువేషంతో అది వస్తుంది. -సోఫోక్లిస్

ఒక పనిని చక్కగా చేసినందుకు నిజమైన బహుమతి ఆ పనిని చేయగలిగామన్న తృప్తియే. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

నేను నిజంగా చేయడానికి ఇష్టపడే పనులన్నీ అవినీతికరమైనవో, చట్టవ్యతిరేకమైనవో లేదా శరీరానికి క్రొవ్వు పట్టించేవో అయివుంటాయి. -అలెగ్జాండర్ ఊల్ కాట్

వేదనలకు కుంగిపోక, చేతినిండా పనిచేస్తే ఆనందసుమం వికసిస్తుంది. -మాతర్లింక్

కష్టపడి పని చేయడం భగవంతున్ని పూజించడం వంటిది. -రవీంద్రనాథ్ టాగూర్

ఎవరి పని వారు చేయకపోవడం వల్లనే ఏదేశమైనా వెనుకబడుతుంది. - గాంధీజీ

పని చేస్తుంటే విసుగు, వ్యసనం, అవసరం అనే మూడు అరిష్టాలు మన దరిచేరవు. -వాల్తేర్

లక్ష్యం చేరిందాక ప్రశ్నించడం నీ పని కాదు. జీవించడం, శ్రమించడం నీ విధి. - గార్డన్
ఆత్రుత, విశ్రాంతి లేకుండా పని చేయాలి. -గోథే
ఈ రోజు నాకు ఏ పని లేదు. ఏ పనిలో మునిగిపోకుండా ఉండటమే నా పని. -సర్ ఆర్థర్ కొనాన్ డోలీ
కార్యం ముఖ్యం. అది తెచ్చే కీర్తి కాదు.- గోథె
అనేక పనులు ప్రారంభించిన వాడు దేనినీ పూర్తిగా చేయలేడు. -ఛార్లెస్ సిమ్మన్స్
రోజూ కొద్ది కొద్దిగానైనా చేసిన పని నిజంగా రోజూ చేస్తే హెర్కులెస్ లాగా అప్పుడప్పుడు చేసిన దానికంటే ఎక్కువ చేయవచ్చు. -ఆంథోని ట్రోలోప్
పనిని ప్రారంభించటమంటే దానిని సగం పూర్తి చేసినట్లే. విజ్ఞుడిగా ఉండటానికి ధైర్యాన్ని పుంజుకో. -హోరేస్

పన్నులు

పన్నులు నిజంగా భారంగానే వుంటాయి. అయితే మనకు సోమరితనం మూలంగా రెండు రెట్లు, అహం మూలంగా మూడు రెట్లు, అజ్ఞానం మూలంగా నాలుగు రెట్లు పన్ను విధించబడుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
పన్నులన్నీ చిట్టచివరకు వ్యవసాయం పైన ఆధారపడవలసిందే. - ఎడ్వర్డ్ గిబ్బన్

పరాజయం

వైఫల్యం చవిచూడకుండా విజయం చేకూరదు. - కన్ఫూషియస్
గుఱ్ఱం గెంతేటప్పుడు దానిని వెనక్కు లాగడమే సగం పరాజయాలకు కారణం. - జూలియస్ & ఆగస్టస్ హేర్
ఓడిన వాడెప్పుడూ అనుమానిస్తాడు.-సైరస్
అపజయం పాలైనవాడే అపహాస్యం పాలౌతాడు. -జర్మన్ సామెత
అంతిమంగా పరాజయం పొందే అంశం పై విజయం సాధించే కన్నా, విజయం సాధించే అంశంలో పరాజయాన్ని చవిచూడటాన్నే కోరుకుంటాను. -ఉడ్రోవిల్సన్
మనలో విజయకాంక్ష పటిష్టంగా లేదని మన పరాజయాలు నిరూపిస్తాయి. -బొవీ
పరాజయం విజ్ఞానదాయిని. ఆలోచనా పరుడైనవాడు తన విజయాల ద్వారా ఎన్ని నేర్చుకుంటాడో, తన పరాజయాల ద్వారా కూడా అన్నే నేర్చుకుంటాడు. -జాన్ డూఏ
గెలవాలన్న తపన నీలో సడలిన తక్షణమే ఓటమి నిన్ను ఆశ్రయిస్తుంది. -లాస్కీ
మనం దేనినైనా మన పరాజయం ద్వారానే నేర్చుకోగలం. విజయం మన మూఢనమ్మకాలను రూఢి చేస్తుంది. అంతే. -కెవెత్ బౌల్డింగ్

పరాజయం అసాధ్యమని భావిస్తూ పనిచెయ్యి. - డొరత బ్రాండె
పరాజయం విజయానికి ఎదురురాయి కాదు, పరాజయం అంటే పతనం అని అర్థం కాదు. అంతిమ విజయానికి అదొక మెట్టు వంటిది. -దుర్గాబాయ్ దేశ్ ముఖ్
ఓటమి తర్వాత నిలుపుకునే నిబ్బరమే మరలా విజయం వైపు మరలిస్తుంది. -మాస్కో
వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు,అది నూతన ప్రేరణకు పునాది కావాలి.-సాధి
ప్రతి ఒక్కరూ చిట్టచివరకు పరాజయం పాలవాల్సిందే. -వెండెల్ ఫిలిప్స్
కొన్ని సందర్భాలలో విజయంకంటే యుద్ధరంగంనుంచి క్రమశిక్షణతో ఉపసంహరించుకోవడమే మేలు. -నెపోలియన్

పరిచయం

హఠాత్తుగా ఏర్పడిన పరిచయాలు పశ్చాత్తాపాన్ని మిగుల్చుతాయి. - థామస్ ఫుల్లర్
సేవకులతో అతిగా పరిచయం పెంచుకోకు. మొదట అది ప్రేమగా కన్పించినప్పటికీ, క్రమంగా ద్వేషంగా మారుతుంది.-ఫుల్లర్
పరిచయం ద్వేషాన్ని పెంచి పోషించకపోయినా, అది ప్రశంస యొక్క అంచులను తొలగిస్తుంది.-హాజ్లిట్
పరిచయానికి కొలమానం ఒక్కటే. అవతల వ్యక్తి సంపన్నుడైతే గొప్ప పరిచయముందని, నిరు పేదగాని, సామాన్యుడుగాని అయితే సామాన్య పరిచయమని చెప్పుకుంటాం. -ఆంబ్రూస్ బియర్స్
నీవు పైకి వెళ్ళేటప్పుడు కలుసుకున్న వాళ్ళతో మంచిగా వుండు. ఎందుకంటే దిగివచ్చేటప్పుడు మరలా వాళ్ళను కలుసుకోవలసి వుంటుంది. -మిజ్ నర్ విల్సన్

పరిపూర్ణత

ఎల్లప్పుడూ చాలా గంభీరంగా ఉండే మనిషి, నిరంతరం ఆనందంగా ఉండే మనిషి పరిపూర్ణ మానవుడు కాలేడు. -లీహంట్
మనిషి పరిపూర్ణత్వాన్ని పొందడానికి నమ్మకమైన స్నేహితులు కాని, మొండి శత్రువులు కాని ఉండాలి. అతనిలోని మంచిని లేదా చెడును గురించి గట్టిగా చెప్పడానికి కాని లేదా, బుద్ధి చెప్పడానికి కాని వారు అవసరం. -డయోజనిస్
మాణిక్యానికి మెరుగు పెట్టాలంటే ఘర్షణ కావాలి. మానవుడికి పరిపూర్ణత కల్గించడానికి సంఘర్షణ కావాలి. -చైనా సామెత
పరిపూర్ణత్వం అనేది అసాధారణ కార్యాలను నిర్వహించడంలోకాక, సాధారణ, కార్యాలను అసాధారణ పద్ధతిలో నిర్వహించడంలో ఉంది. -యాంగెలిక్ ఆర్నోల్డ్

పరిపూర్ణత్వాన్ని చిన్న పరిమాణాలలో సాధించాలి. దానికి కాలం యొక్క సాయం అవసరం.- వాల్తేర్

స్వతస్సిద్ధంగా ప్రతివాడూ పరిపూర్ణుడే. ప్రవక్తలు ఈ పరిపూర్ణత్వాన్ని అభివ్యక్త మొనర్చారు కాని, అది మనలో అంతర్గతమై వున్నది. -స్వామి వివేకానంద

పరిపూర్ణం ఎన్నడూ అపరిపూర్ణం కాదు. -వివేకానంద

పరిపూర్ణమైన నిస్సహాయ స్థితే మహోన్నత స్థితి. -స్వామి వివేకానంద

ఏదో అపరిపూర్ణత వున్నదని తలంచటం వల్లనే, అపరిపూర్ణత సృష్టింపబడుతుంది. -స్వామి వివేకానంద

మానవుడి పరిపూర్ణత అతని సంపదలో కాదు, స్వభావంలో వుంటుంది. -ఆస్కార్ వైల్డ్

గంటలు లెక్కించటంకంటే గంటల ప్రకారం జీవించటంలో పరిపూర్ణత ఉంది. పరిసరాలతో పరిపూర్ణమైన సర్దుబాటు చేసుకోగల్గడమే పరిపూర్ణత. అయితే, పరిసరాలు నిరంతరం మారుతుంటాయి కనుక పరిపూర్ణత తాత్కాలికమే అవుతుంది.- సోమర్ సెట్ మామ్

పరిశీలన

సముద్రాన్ని గమనించు, 'అలను' కాదు. -స్వామి వివేకానంద

ప్రతి చిన్న విషయాన్ని పరిశీలించడంలోనే వ్యాపారం, కళలు, శాస్త్రం, అన్ని రంగాలలో విజయ రహస్యం ఇమిడి ఉంది. -ఎస్. స్మైల్స్

తాను పరిశీలింపబడకుండా ఇతరులను నిశితంగా పరిశీలించేవాడే గొప్ప పరిశీలకుడు. -లవటర్

పరిశుభ్రత

పరిశుభ్రతే పరమాత్మకు ప్రతిరూపం.!!-బైబిల్

ప్రతివాడూ తన ఇంటిముందు శుభ్రం చేసుకుంటే, ఊరంతా శుభ్రమై పోతుంది. -గోథె

ఆత్మశుద్ధి లేని ఆచారం భాండశుద్ధిలేని పాకము వ్యర్థము. -వేమన

స్నానంతో దేహశుద్ధి, ధ్యానంతో ఆత్మశుద్ధి, గానంతో గాత్రశుద్ధి, దానంతో ధనశుద్ధి జరుగుతాయి. -సత్యసాయి బాబా

పరిశోధన

తీవ్రంగా పరిశోధన చేస్తే అంతకుమునుపు ఒక ప్రశ్న వేయడానికి వీలున్నచోట రెండు ప్రశ్నలు వేయగల్గుతారు.-వెబ్ లెన్

పరిశోధనల పరమ ప్రయోజనం మానవ ప్రయోజనమే కావాలి. అంతేగాని, ఒక విషయాన్ని ఎవరు కనుగొన్నారన్నది ముఖ్యం కాదు. -యల్లాప్రగడ సుబ్బారావు

తల్లిపాలు మంచివి అనడానికి పరిశోధనెందుకు? అది పందికి, కుక్కకు, కోతికి కూడా తెలిసిన విషయం. -దాశరధి రంగాచార్య

నీవు ఒక రచయిత నుంచి తీసుకుంటే దానిని తస్కరించడం అంటారు. అనేకమంది నుంచి తీసుకుంటే దానిని పరిశోధన అని పిలుస్తారు. -విల్సన్ మిజ్నం

పరిస్థితులు

ఏ వ్యక్తి అయినా తన స్వభావానికి తగిన పరిస్థితులుంటే ఆనందంగా వుండగలుగు తారు. అయితే, పరిస్థితులకు సరిపడే స్వభావాన్ని అలవరచుకోగల వ్యక్తి ఎంతో అదృష్టవంతుడు. -హ్యూమ్

సొంతమైన దానిని వదలుకోవడం, ఇతరుల ఆదర్శాలను, ఆచారాలను ఆచరించటానికి వ్యర్ధ ప్రయాస పడటం వలన మనకేదీ మిగలని దురదృష్టకర పరిస్థితి దాపురించింది. -స్వామి వివేకానంద

ఏపనీ చేయలేని మనుషులు పరిస్థితులు అనుకూలంగా లేవని నిందను వాటిమీదకు నెడతారు. - జగదీష్ చంద్రబోస్

పధకాలను ముందుగా తయారు చేసినప్పుడు ఖచ్చితంగా వాటి కనుగుణమైన , పరిస్థితులు ఏర్పడటం నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. -సర్ విలియం వోస్లర్

పరిస్థితులా! వాటిని నేనే సృష్టిస్తా. -నెపోలియన్

పరిస్తితులే మనిషికి బానిసలు కావాలి కానీ, పరిస్థితులకు మనిషి బానిస కాకూడదు. -డిజ్రాయలి

పరిస్థితులు ఎదురు తిరిగినప్పుడు సానబట్టిన కొద్దీ కత్తికి పదును వస్తుందన్న ఒక్క విషయం గుర్తుంచుకో.. –వాషింగ్టన్ ఇర్వింగ్

పరిస్థితులు మనిషిని తయారు చెయ్యలేవు. అతనెలాంటివాడో అవి నిరూపిస్తాయి. పరిస్థితుల మీద నెపం వేసి తప్పుడు పనులు చేయడం అందంగా లేమని అద్దాన్ని నిందించడం వంటిదే. -మైకేల్

పుట్టుకతోనే ఏ వ్యక్తి మంచివాడుగాని, చెడ్డవాడుగాని కాదు. పరిస్థితులే అతణ్ణి ఒక సన్మార్గునిగానో, దుర్మార్గునిగానో తయారు చేస్తాయి. -నెహ్రూ

మేల్కొని తాము అభిలషిస్తున్న పరిస్థితుల కోసం ఎదురు చూసే మనుషులే ఈ ప్రపంచంలో నెగ్గుకు రాగలరు. అటువంటి పరిస్థితులు లేని పక్షంలో అటువంటి పరిస్థితులను వారు సృష్టించుకుంటారు. -జార్జ్ బెర్నార్డ్ షా

పరిస్థితులను మించిన గురువు లేడు. -అమ్మ

పరిస్థితులు మనిషి అదుపులో వుండవు కాని, అతని ప్రవర్తన అతని ఆధీనంలోనే వుంటుంది. -స్వామి వివేకానంద

పరిస్థితులను నేను నిర్దేశించానని చెప్పలేను కాని, పరిస్థితులే నన్ను నిర్దేశించాయని అంగీకరిస్తాను. -అబ్రహం లింకన్

మానసిక అభివృద్ధికి సాయపడిన పరికరాలు, పరిసరాలు మారడంతో నిరుపయోగంగా మిగులుతాయి. - హెన్రీ బెర్గ్ సన్

పర్యటన

ప్రయాణం ప్రయాణం మూర్ఖుల స్వర్గం కాదు. -ఎమర్సన్

మనం పుట్టి, పెరిగి, విద్యనార్జించిన ప్రదేశాలలో గాక, ఇతర పట్టణాలు, నగరాలు, దేశాలలో జరిపిన పర్యటన మూలంగా కలిగినంత విశాల దృక్పథం మరే మార్గంలోనూ రాదు. -వాట్

నీకన్నా ఉన్నతులు లేదా, సమానులతోనే పర్యటన చెయ్యి. అలా ఎవ్వరూ లేకుంటే ఒంటరిగానే పయనించు. - హెచ్.ఎల్.మెన్‌కెన్

ఇంటి నుండి కదలని వారు ఈ ప్రపంచం అనే గొప్ప పుస్తకంలో ఒకే ఒక్క పేజి చదువుతారు. - అగస్టిన్

మనం ప్రేమించే వారితో ప్రయాణం చేయడం కదిలే గృహంలా వుంటుంది. -లీహంట్

మనుషులిప్పుడు వేగంగా ప్రయాణిస్తున్నారు. అయితే వాళ్ళు ఉత్తమ గమ్యాలవైపు వెళతారో లేదో తెలియటం లేదు. -విల్లాకాతర్

ఎక్కడికైనా వెళ్ళాలని ప్రయాణించకూడదు. ప్రయాణం కోసమే ప్రయాణించాలి. కదలటమే అసలు గొప్ప విషయం. -స్టీవెన్సన్

పర్యటన యువకులకు విజ్ఞానదాయకం. పెద్దలకు అనుభవంలో భాగం. -బేకన్

అది చూడదగిందే కాని, చూడటం కోసమే వెళ్ళదగినదికాదు. -శామ్యూల్ జాన్సన్

నీ పాస్పోర్టు ఫోటోలా నీవు కన్పిస్తే, నీవు ప్రయాణం చెయ్యవలసిన పరిస్థితులు వచ్చాయని గుర్తన్నమాట. -ఎరల్ విల్సన్

పలుకుబడి

మంచి లక్షణాలు గల వ్యక్తులతో కలసి ఉంటే నీ పలుకుబడికి ఎప్పుడూ ముప్పు రాదు. చెడ్డ స్నేహితులతో కలసి తిరిగే కన్నా, ఏకాంతంగా జీవించడం మంచిది. -బూకర్ టి.వాషింగ్టన్
వ్యక్తిత్వపు గుబాళింపే పలుకుబడి. -డబ్ల్యు .ఎమ్.టేలర్
పలుకుబడి సేవింగ్స్ ఖాతా వంటిది. మనం దానిని ఎంత తక్కువగా వాడుకుంటే అంత ఎక్కువగా పొందగలుగుతాం. -ఆండ్రూ ఎంగ్.

పల్లె / పట్టణం

గొప్పవారైన స్త్రీ పురుషులు ఉన్నదే గొప్ప నగరం. - వాల్ట్ విట్మన్
ఇతరులకు తెలియకుండా, నీవు నేర్చుకోవాలంటే పట్టణాల్లో జీవించు. -కాల్టన్
పొలాలు, చెట్లు నాకేమీ బోధించలేకపోయినప్పటికీ పట్టణవాసులు మాత్రం ఆ పని చెయ్యగలరు. -సోక్రటీస్
నగరాలు మనిషి ఎదుగుదలకు దోహదపడతాయి, వారిని సంభాషణాచతురులుగా మార్చి వినోదాన్ని కలిగిస్తాయి. కాని, కృత్రిమంగా మారుస్తాయి. - ఎమర్సన్
నగరమంటే ప్రజలుగాక మరేమిటి? - షేక్ స్పియర్
గ్రామాలు సజీవంగానే గాక, బలిష్టంగాను, సమృద్ధిగానూ ఉండాలంటే గ్రామీణ దృష్టి దేశానికి సబబైనది. -గాంధీజీ
పల్లెలలో దైవ కార్యాలు కన్పిస్తాయి. కనుక వాటికి మనం ప్రాధాన్యం ఇవ్వాలి. పట్టణాలలో కన్పించేదంతా మానవసృష్టియే. -విలియం పెన్
పల్లె తల్లి వంటిది, పట్నం ప్రియురాలి వంటిది. పల్లె రమ్మంటుంది, పట్నం తెమ్మంటుంది. –కృష్ణశాస్త్రి
పల్లెను దైవం సృష్టిస్తే, పట్టణాన్ని మానవుడు నిర్మించాడు. -విలియం కౌపర్
పల్లె గేయం కాగా, పట్టణం నాటకీయమైనది. ఆ రెండు కలసినప్పుడు అద్భుత సంగీత నాటకం రూపొందుతుంది. -లాంగ్ ఫెలో

పశ్చాత్తాపం

పశ్చాత్తాపం దుర్బలుల సుగుణం. - జాన్ డ్రైడెన్
పశ్చాత్తాపం చెందకు. నీ శక్తినంతా సమకూర్చుకొని ఈ పర్యాయం మంచి పనులు చెయ్యి. -సెకర్

కొందరు వ్యక్తులు ముందు పని చేసి, ఆ తర్వాత ఆలోచించి, అనంతరం శాశ్వతంగా పశ్చాత్తాపం చెందుతారు. -సెకర్

ఆలస్యంగా పశ్చాత్తాపపడటం అరుదు. కాని పశ్చాత్తాపపడడానికి ఆలస్యమనేది లేదు. -వెన్నింగ్

పశ్చాత్తాపాన్ని మించిన పరమౌషధం లేదు. బైబిల్

పాండిత్యం

పండితులంతా పిచ్చివారే. -రాబర్ట్ బర్టన్

విద్వాంసుల వద్ద ధనం లేకపోయినా వారు పూజనీయులే. -భర్తృహరి

రాజా! విద్వాంసులను అవమానించకు. గడ్డిపోచలాంటి నీ సంపద విద్వాంసులను ఏమీ చేయలేదు. -భర్తృహరి

సత్యాన్వేషి అయిన పండితుడు తన సామాన్య దుస్తులను, ఆహారాన్ని గురించి సిగ్గుపడితే, సంభాషించడానికి అతను అర్హుడు కాడు. -కన్ఫూషియస్

పాండిత్యాన్ని అకస్మాత్తుగా కాక, తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే సాధించగలం. -అబిగైల్ ఆడమ్స్

క్రోధం, లజ్జ, గర్వం, హర్షం, ఆత్మస్తుతి ఎవనిని వంచించవో వాడే విద్వాంసుడు. -విదురనీతి

పాండిత్యం, అధికారం సమాన విలువలు గలవి కావు, రాజు స్వదేశంలో మాత్రమే గౌరవింపబడగా, విద్వాంసుడు సర్వత్రా పూజింపబడతాడు. -పూర్వకవి

సన్మానానికి ఉబ్బి, అవమానానికి క్రుంగిపోక గంగానది వలె ఎవడు నిశ్చలుడుగా వుంటాడో, అతనే పండితునిగా పరిగణింపదగినవాడు. -చాణక్యుడు

శాలువ గప్పినంత మాత్రాన ధీశాలిత్వం రాదనడానికి ఒక ఉదాహరణ గంగిరెద్దు. -ఉమాపతి పద్మనాభశర్మ

పాండిత్యం కన్న వ్యక్తిత్వం మిన్న. -జాన్ మిల్టన్

అహంకారే పండితుడనుకుంటాడు ఆరంభ దశలో. కొంతకాలం సాగేసరికి అహమే పాండిత్వం అనుకుంటాడు. మరికొంత కాలం సాగేసరికి అహం లేకపోవటమే పాండిత్యం అనుకుంటాడు. -పుచ్చా పుర్ణానందం

పాఠశాల

మనుషులకు కారాగారాలు, ఉరిమానులు నిర్మించడం కన్నా, పిల్లలకు పాఠశాలలు నిర్మించడం మిన్న. -ఎలిజాకుక్

భారతదేశ భవిష్యత్తు తరగతి గదులలో తీర్చిదిద్దబడుతుంది. -కొఠారి కమీషన్

నివేదిక పాఠశాలలోని ఒక తరగతికి నాయకుడు అయిన విద్యార్థి పొందిన ఆనందాన్ని అదే వయసులో మహా సైన్యానికి ఆధిపత్యం వహించిన అలెగ్జాండర్ పొందలేకపోయాడు. - హోరేస్ వాల్పోల్

ప్రధమంగా దేవుడు మూర్ఖులను సృష్టించాడు. ఆ తరువాత స్కూలు కమిటీలను సృష్టించాడు. -మార్క్ ట్వైన్

విద్యా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన విజ్ఞానాన్ని అందించడంతోనే తృప్తి పడకుండా, వారి నూతన జీవితాలకు కావలసిన ఆశలను, కోరికలను చిగురింపజేయాలి. - మీరా యన్.మహలే

విశ్వవిద్యాలయం వెలుగుకు, స్వేచ్ఛకు, విజ్ఞానానికి నిలయం. - బెంజమిన్ డిజ్రాయలి

పాపం

దురాలోచన పాపాచరణ వంటిది. -స్వామి వివేకానంద

ఇతరులను పాపి అనటం కంటే, నీవు చేయగలిగిన ఘోరపాపం మరొకొకటి లేదు. -స్వామి వివేకానంద

మానవుని పాపాలు అతని పతన సంకేతాలు కావు, ఆతని అభివృద్ధి యొక్క అవశేషాలు. - విల్ డ్యూరాంట్

స్పినోజా చెప్పినట్లు అంతా దైవసంకల్పం ప్రకారమే జరిగితే, యింక పాపం ఎక్కడుంది? - బెట్రాండ్ రస్సెల్

కావలసిన దానికంటే ఎక్కువ ప్రోగుచేసుకొని దాచి పెట్టుకోవడం మహా పాపం. -బైబిల్

సిద్ధాంతాలు లేని రాజకీయాలు, శ్రమచేయకుండా సంపద పొందడం, సహృదయత లేని సుఖం, శీల రహితమైన విద్య, నీతిలేని వాణిజ్యం, మానవత్వం లేని విజ్ఞాన శాస్త్రం, త్యాగరహితమైన దైవపూజ -ఈ ఏడూ మహాపాపాలు. -గాంధీజీ

మనం పాపం చేసిన తర్వాత మనల్ని శిక్షించేది మరెవరో కాదు ఆపాపమే. -ఎల్బర్ట్ హబ్బర్డ్

ఒక్కచోట రంధ్రం ఉంటే పడవే మునుగుతుంది. ఒక్కపాపం పాపిని నాశనం చేస్తుంది. - జాన్ బనియన్

పాపాన్ని అసహ్యించుకోవడం సబబే కాని, పాపం చేసినవారిని ఈసడించుకోరాదు. - గియెవానీ గ్వాయెర్చీ

త్రాగుబోతులు చేసే పాపమే పాపాలన్నింటికీ మూలం. -మొదటి జేమ్స్

భార్య పాపానికి భర్త, శిష్యుని పాపానికి గురువు, ప్రజల పాపాలకు పాలకులు బాధ్యులు. - చాణక్యుడు

ద్వయాలుగా నీవు చేసే పాపాలకు ఒక్కటొక్కటిగా మూల్యం చెల్లించాల్సిందే. -కిప్లింగ్
నేను మనిషిని. పాపం కన్నా ఎక్కువ పాపం చేశాను. -షేక్ స్పియర్
మానవుడు పాపకార్యాన్ని ఆచరించినపుడు, విత్తనం వలె అది కొంత కాలానికి తన విష ఫలితాల్ని అతనికిస్తుంది. -భగవద్గీత
ఏ పాపము చేయనివాడు ఏ ప్రమాదాన్ని గురించి భయపడడు. -జాన్ డ్రైడెన్
అజ్ఞానంతో అయినా పరపీడనం పాపమే అవుతుంది. - తిరుక్కురళ్
పాపం దాగి వుండదు. అది మనిషి ముఖం మీద తాండవిస్తుంది.- గాంధీజీ
తాను పాపాత్ముడిని అనే స్పృహలేకపోవడం ఘోరమైన పాపం.- కార్లైల్
పాపకర్మలకు అంధకారం అవసరం. -గాంధీజీ
ఒక పాపి నావ నంతటిని ముంచివేస్తాడు. -గాంధీజీ
మలిన పాత్రలో పోసిన శుద్ధ జలం మలినమైనట్లు, మలినమైన మనసులోని సద్భావాలు కూడా మలినమౌతాయి.- గాంధీజీ
పాపానికి చెల్లించవలసిన రుసుం మరణం. –బైబిల్
చర్యలో పాపం లేదు. ప్రతిచర్యలోనే అది కన్పిస్తుంది. -స్వామి చిన్మయానంద
కొన్ని సమయాల్లో పాపమే ఆనందమవుతుంది. -లార్డ్ బైరన్
పాపిష్టి వాళ్ల పనులకు అర్థముండదు. -మహాభారతం
పాపపు సముద్రం మొత్తం కూడా నా దాహాన్ని తీర్చలేదు. నా పెదవులైనా తడవక ముందే అదంతా ఆవిరైపోయింది.-గాలిబ్

పార్టీలు

ఒక రాజకీయ పార్టీకి చెందిన వీరాభిమానిని యదార్థాలతో, తర్కంతో ఒప్పించడానికి ప్రయత్నించేవారికి బహుశా మానవాళి గురించి అతి స్వల్పంగా తెలిసి ఉండాలి. -లవటర్
గెలుపే పరమావధిగా పోరాడేవి రాజకీయ పార్టీలు. -జార్జి వాషింగ్టన్
సుఖంగా ఉంటుందనే ఆశతో మంచంలోని రోగి ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు మారుతుంటాడు. అలాగే ప్రజలు ఆశతో ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి మారుతుంటారు.-గోథె
పార్టీపట్ల విధేయత గొప్ప వ్యక్తులను గూడా సామాన్యుల స్థాయికి జార్చుతుంది. -లా బ్రూయెరీ
ప్రతిపక్ష పార్టీ పని విమర్శించడం మాత్రమే. -లార్డ్ రాండోల్

వ్యవస్థీకృతమైన అభిప్రాయమే రాజకీయ పార్టీ. దేనినీ ఆఖరు అభిప్రాయంగా అంగీకరించకు. -బెంజమిన్ డిజ్రాయలి

కొందరి లాభం కొరకు అందరికీ పిచ్చి పట్టించేది రాజకీయ పార్టీ. -పోప్

మానవుడు రాజకీయ జీవి. -అరిస్టాటిల్

తాము చెప్పిన అబద్దాలను తామే మ్రింగుతూ, చివరకు రాజకీయ పార్టీలన్నీ అంతమౌతాయి. -డాక్టర్ ఆర్బుధ్ నాట్

నేను ఆలోచించడమే మానివేశాను. పార్టీ చెప్పి నట్లే చేశాను. దానికి బహుమతిగా నన్ను నౌకాదళాధిపతిని చేశారు. -డబ్ల్యు.ఎస్.గిల్ బర్ట్

ఆయన పార్టీని అమితంగా ప్రేమిస్తాడు సరే! మరి దేశాన్ని ఎవరు ప్రేమిస్తారు? -రూథర్ ఫోర్డ్

పిచ్చిపట్టి పరుగెత్తే సన్యాసి, పిచ్చి పిచ్చి హీనుడు.- పోప్

పిచ్చిలో గొప్ప ఆనందం ఉంది. ఆ ఆనందం పిచ్చి వాళ్లకే తెలుసు. –జార్జి ఫర్మ్ హార్

పిచ్చంటే సామాన్యం కాదు. దానిలో ఒక పద్ధతి కనిపిస్తుంది. –షేక్స్‌పియర్

పిచ్చిని నయం చేయడానికి అనేక మార్గాలున్నాయి కానీ, ఏ ఒక్కటి చెడ్డ మనసును మంచిదానిగా మార్చలేదు. -రోష్ ఫోకాల్డ్

మనుషులు ఏమిచేయాలో చెప్పి, అదే చెయ్యాలని కోరడం పిచ్చితనమే.-రిచర్డ్ వాట్లే

తాను నాశనం చేయదలచిన వ్యక్తిని దైవం ముందుగా పిచ్చివాళ్ళుగా చేస్తాడు. -యురిపిడస్

మనమంతా పిచ్చి వాళ్ళగానే పుడతాము. కొందరు అలాగే మిగిలిపోతారు. -శామ్యూల్ బెకెట్

నా దృష్టిలో ఈ దేశంలో సగం మంది పిచ్చివారు కాగా, మిగిలినవారు అస్థిమిత మనస్కులు. -టి.జి.స్మోలెట్

మనందరం ఒకప్పుడు పిచ్చివాళ్ళమే. -మాంటనస్

నేనొక పిచ్చాసుపత్రిని. అన్యులకి ప్రవేశం లేదు. ప్రవేశం కోసం దైవం అప్లికేషన్ పెడితే ఆలోచిస్తాను వీలునుబట్టి. -బుచ్చిబాబు

పిసినారి

నిద్ర మంచిది. మరణం మరింత మంచిది. అసలు జన్మించకపోవడమే అన్నింటికన్నా మంచిది.-హైంద్రిక్

పిసినారితనం పిచ్చితనం వంటిది. సంపన్నుడుగా మరణించాలన్న కాంక్షతో . దౌర్భాగ్యుడిగా జీవించడం పిసినారితనం. -బర్టన్

లోభివాని జంప లోకంబు లోపల

మందు వలదు వేరుమతము గలదు
పైక మడిగినంత భగ్గున పడిచచ్చు. -వేమన
మేక కుతిక బట్టి మెడచన్ను కుడిస్తే, అది పండ్లు రాల తన్నుతుందే గాని, పాలను మాత్రం ఇవ్వదు. అలానే లోభివాని నడిగితే లాభం ఉండదు. -వేమన
ఏరెంత పారినా కుక్కకు గతుకుడు నీళ్లే. ధనమెంతవున్నా పిసినారికి అర్ధకూడే. -భాస్కరశతకం
వర్షము కురియని వేసవి మేఘం వంటివాడు లోభి. -అరబ్బీ సామెత
పిసినారితనం కంటే నిందించ దగినది మరొకటి లేదు. -భర్తృహరి
లోభి ధనికుడై భోగ విరహంచేత దరిద్రుడితో సమానుడే. -నీతిచంద్రిక

పుణ్యం

తాను మహారణ్యంలో వున్నా, శత్రువుల మధ్యలో వున్నా, యుద్ధరంగంలో వున్నా, మహాసముద్రంలో వున్నా, పర్వత శిఖరం మీద వున్నా, నిద్రిస్తున్నా, జాగ్రదవస్థలో వున్నా, ఏ విపత్తులో ఉన్నా, అతడు చేసుకున్న సత్కర్మే, పుణ్యమే అతడిని కాపాడుతుంది. –సంస్కృత సూక్తి
చేతికి గాయం లేనివాడు ఎలాంటి విషాన్ని ముట్టుకున్నా అది అతనిని ఏమీ చేయదు. అలాగే, ఏ పాపం చేయని వారికి ఏ రకమైన హానీ జరగదు. - ధర్మపదం
శరణాగతులైన వారిని రక్షించటం కంటే పుణ్యం లేదు. -మహాభారతం

పురుషులు

పురుషులు సారాయి వంటివారు. వెగటైన కల్మషాలన్నీ స్థిరపడనంతవరకు వారు మంచివారు కాదు. -ఫెల్తాన్
సహజంగా కన్పిస్తే సగటు వ్యక్తులుగా కన్పిస్తామన్న భ్రమతో, పురుషులు, సహజంగా కన్పించడానికే భయపడతారు.-జెఫ్రీ
పురుషులు వింత జంతువులు. సంవత్సరాల తరబడి వాళ్లు తమ భార్యలను ముద్దాడరు కాని, ఎవరైనా ఆ పని చేస్తే మాత్రం కాల్చిపారేస్తారు. -తెల్మా కార్పెంటర్
పురుషుల్ని వారి చూపులు, అలవాట్లు, అలంకారాలను బట్టి కాక, వారి ప్రవర్తన, సంభాషణ, పనులను బట్టి నిర్ణయించాలి. -లా ఎస్ట్రేంజ్
తానుగా తాను ఉండటమే పురుషుని యొక్క ప్రధమ కర్తవ్యం. - హెన్రిక్ ఇబ్సన్
ఎవరిచేతనో నిలబెట్టబడడం కన్నా, పురుషుడు నిటారుగా నిలబడటం నేర్చుకోవాలి. –మార్కస్ అరోయస్

పుస్తకాలు పుస్తకాలన్నీ వంటబట్టించుకున్నాడే కాని, పిచ్చివాని గానే మిగిలిపోయాడు. - మిల్టన్
పుస్తకాలు చదవకపోతే పుడమి పురుగు అవుతాడు. చదవడమే పరమావధిగా పెట్టు కుంటే పుస్తకాల పురుగు అవుతాడు. - గొర్రెపాటి వెంకట సుబ్బయ్య
చదువుమీద ప్రేమను బోధించగలమే కాని, గొప్ప రచనలను మనం బోధించలేము. -సియర్ సర్ స్మిత్
నేటికైనా, రేపటికైనా పుస్తకం మంచి నేస్తం. -మార్టిన్ ఎఫ్.టప్పర్
పుస్తకాలు స్వతస్సిద్ధంగా మంచివే. అయితే అవి జీవితానికి రక్తరహిత ప్రత్యామ్నాయం. - స్టీవెన్సన్
నేను నడవనప్పుడు చదువుతుంటాను. నేను కూర్చొని ఆలోచించను, పుస్తకాలు నాకోసం ఆలోచించి పెడతాయి. -ఛార్లెస్ లాంబ్
పుస్తకం ఒక్కటే శాశ్వతం. -రూఫస్ చొయాత్
ఆలోచనతో ప్రారంభించి, కొంచెం తెలుసుకున్నామన్న తృప్తితో ముగించే పుస్తకం ఉత్తమమైనది. -ఎ.బి.ఆల్కాట్
పుస్తకాలు అనంతమైన కాలసముద్రం ఒడ్డున నిర్మించిన లైట్ హౌస్ లు. -ఇ.పి.విప్పిల్
ఉత్తేజం కలిగించటానికే పుస్తకాలు ఉన్నాయి. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
జీవితం కోసం క్రమబద్ధంగా చదువు. -ఫ్లాబర్ట్
తీసుకున్న పుస్తకాన్ని ఎవ్వరూ తిరిగి ఇవ్వరు కనుక, ఎప్పుడూ పుస్తకాలు అరువు ఇవ్వకు. నిజానికి నా లైబ్రరీలోని పుస్తకాలన్నీ ఇతరులు నాకు అలా అరువు ఇచ్చినవే. -అనటోల్ ఫ్రాన్స్
లాక్షణిక గ్రంథాలను ప్రతి ఒక్కరు చదవాలంటారే కాని, ఏ ఒక్కరూ చదవరు. -మార్క్ ట్వైన్
పుస్తకం వనంవంటిది. అదొక పళ్లతోట, గిడ్డంగి, విందు, సలహాదారుడు- అనేకమంది సలహాదారులవంటిది. -హెచ్.డబ్ల్యు. బీచర్
పెద్ద పుస్తక భాండాగారం పాఠకుల్ని కలవర పెడుతుందే కాని, అతనికి కావలసిన బోధన నివ్వలేదు. లైబ్రరీలలో అసంఖ్యాక రచయితల పుస్తకాలు పొందుపరచే కన్నా, కొద్ది మంది రచయితల పుస్తకాలతో దానిని పరిమితం చేయటం మంచిది. -సెనెకా
పుస్తకాలపై నీవు అధికారం చలయించాలే కాని, వాటిని నీపై అధికారం కలాయించనివ్వకూడదు. జీవించడానికి చదవాలే కాని, చదవడానికే జీవించకూడదు. - బుల్వర్

చెడ్డపుస్తకాలు మాదకద్రవ్యాల వంటివి. అవి పోషణ ఇవ్వలేవు, ఔషధంగా పనిచెయ్యలేవు. -ట్రయాన్ ఎడ్వర్డ్స్

గొప్ప ఆలోచనలు, ఉత్తమ అభిప్రాయాలు గల వ్యక్తి పుస్తక ప్రియుడు. -డాసన్

మానవుని చర్యలు పుస్తకానికి విషయ సూచిక వంటివి. వారిలోని అతి ముఖ్య విషయాలను గూర్చి మాత్రమే అవి చెబుతాయి. -థామస్

ఉత్తమ పుస్తకాలను మొదట అధ్యయనం చేయి. లేకుంటే వాటిని చదివే ఇవకాశమే మీకు ఉండకపోవచ్చు. -థోరో

తెలివైన వ్యక్తి పుస్తకాలతో బాటు జీవితాన్ని కూడా అధ్యయనం చేస్తాడు. -లిన్ యుటాంగ్

అన్ని పుస్తకాలు ఒకేసారి చదవాలని ప్రయత్నించే వ్యక్తి ఈగల్లాగా గెంతవలసిందే. -శామ్యూల్ రోగర్స్

పది సుగంధపు పూతలు పూసినా దాచలేనంత దుర్మార్గపు ముఖాలుంటాయి. మగువ, మధువు తరుచుగా రాజ్యపతనానికి కారకులయ్యాయి. అయితే, పుస్తకాల మూలంగా చెడిపోయిన వారినెవరినైనా చూచారా? -చైనా కథనుండి

ఆత్మగ్రంథం తెరచుకొనేటంతవరకు బాహ్య గ్రంథాలు మనకు నిరుపయోగాలు. -స్వామి వివేకానంద

విభిన్న సంస్కృతుల మధ్య వారధులు నిర్మించడానికి సాధనాలు మంచి పుస్తకాలు. -ఎస్. రాధాకృష్ణన్

పుస్తకాలు దీపాల వంటివి. వాటి వెలుతురు మనోమాలిన్యమనే చీకటిని తొలగిస్తుంది. -అంబేద్కర్

తల్లి శరీరాన్ని పోషించి పెంచుతుంది ఉత్తమ గ్రంథం హృదయాన్ని పోషించి పెంచుతుంది. -రావూరు సత్యనారాయణరావు

పొత్తమున కాక ప్రకృతిలో పుటలు విప్పి
పదములను కాక భావముల్ పట్టి తరచి,
చదివితిని తల్లి తాత్పర్య మొసగదేమేలయ - శివభారతం

ప్రారంభంలో ఆసక్తిని, ముగింపులో తృప్తిని ఇచ్చే పుస్తకమే నిజంగా మంచి పుస్తకం. -లాంగ్మన్

గొప్ప గ్రంథ రచనకు గొప్ప విషయాన్ని ఎంపిక చేసుకోవాలి. - హెర్మన్ మెల్ విల్లె

మిత్రమా! ఇది కేవలం ఒక పుస్తకం కాదు, దీనిని పట్టుకుంటే మనిషిని ముట్టుకున్నట్లే. -వాల్ట్ విట్మన్

పుస్తకాలను ఎవరు కనుగొన్నారో వారికి - అభినందనలు.- కార్లైల్

దూరతీరాలు చేర్చేందుకు పుస్తకాన్ని మించిన నౌకలేదు. - డికిన్సన్
పుస్తకమనేది నోరు తెరువని ఉపన్యాసకుడు, మౌనం వహించిన మహాకవి, ఒంటరితనాన్ని పోగొట్టే స్నేహితుడు. మరో ప్రపంచానికి తీసుకుపోయే ఇంద్రజాలికుడు. -మన్నవ గిరిధరరావు
నాతోసహా ఆ పుస్తకాన్ని ఎవరూ చదువలేరు. నేను తప్ప మరెవ్వరూ దాని పైన విమర్శను చదువలేరు. -టెనిసన్
మనిషి పాతబట్టలు ధరించినా ఫర్వాలేదు గాని, కొత్త పుస్తకాలు మాత్రం కొంటూ ఉండాలి. -జార్జ్ బెర్నార్డ్ షా
పుస్తకాలు మనతో ఉంటే, మనం నరకంలోనైనా ఉండగలం. -తిలక్
జీవితాన్ని సమగ్రంగా దర్శింపజేసే వెలుగుదారులను చూపే ఉత్తమ సాధనాలు పుస్తకాలు. -స్వామి వివేకానంద
ఒక మంచి పుస్తకాన్ని చదివినప్పుడు ఒక క్రొత్త స్నేహితుణ్ణి సంపాదించుకున్నట్లుగా ఉంటుంది. దానిని రెండవసారి చదివితే పాత స్నేహితుణ్ణి కలిసినంత ఆనందంగా ఉంటుంది. –గ్లాడ్ స్టన్
పుస్తకాలు రెండురకాలు-ఆ గంటకు పనికివచ్చేవి, అన్ని కాలాలకు పనికి వచ్చేవి. -జాన్ రస్కిన్
ఒక పుస్తకాన్ని రచించడానికి సగం పుస్తకభాండాగారాన్ని చదవాలి. -శామ్యూల్ జాన్సన్
పుస్తకాలను మించిన అందమైన ఫర్నిచర్ మరొకటి లేదు. -సిడ్నీ స్మిత్
క్రొత్త పుస్తకం ప్రచురించబడిన తర్వాత పాత పుస్తకాన్ని చదువు. -శామ్యూల్ రోగర్స్
పుస్తకాలు ఏ విధంగానూ నిరుపయోగమైన వస్తువులు కావు. వాటికి జన్మనిచ్చిన ఆ సజీవ మేధావి నుండి సంగ్రహించిన పవిత్ర శక్తిని అవి భద్రపరుస్తాయి. -మిల్టన్
నేను పుస్తకాలను చదవను. వాటిని వ్రాస్తాను. -పంచ్
పుస్తకాలు లేకుండా పొందే విశ్రాంతి మరణంతో సమానం, సజీవ సమాధి కావడం. -సెనెకా
ఒక పుస్తకం రచించిందాకా, ఒక వ్యక్తి మరొక వ్యక్తివలె మంచివాడే. -జోవెట్
ఎక్కువ ఆలోచింపచేసే గ్రంథాలే ఎక్కువ సహాయపడతాయి. -థియోడర్ పార్కర్
ఎన్నో తప్పులున్నప్పటికీ ఒక పుస్తకం వినోదం కల్పించవచ్చు లేదా అర్థంలేని విషయం ఒక్కటి ఉన్నప్పటికీ అది మందకొడిగా కన్పించవచ్చు. - గోల్డ్ స్మిత్
మంచి పాఠకుడు పుస్తకానికి మంచితనం తెస్తాడు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
ఒక సంవత్సరం పాతది కాని పుస్తకాన్ని చదవకు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ముద్రణాధిపతులకు అధిక నష్టం కలిగించిన పుస్తకాల ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందింది. -థామస్ ఫుల్లర్

మంచి పుస్తకం ఎంతో విలువైన రచయిత యొక్క జీవనాడి వంటిది. అది భావి తరాలకు అందించాల్సిన నిధి వంటిది. - జాన్ మిల్టన్

గొప్పగొప్ప వాళ్ళందరకూ నేస్తాలు పుస్తకాలే.- కర్లి

మంచి పుస్తకం మంచి మనసుకు మరో పేరు. సొంత పుస్తకం మంచి మనిషికి మరోతోడు. - ఇరివెంటి కృష్ణమూర్తి

పుస్తకాల మీద ప్రేమలేని మహదైశ్వర్యవంతుడు కూడా పరమ దరిద్రుడే. పుస్తక ప్రియత్వాన్ని కలిగియున్న నిరు పేద కూడా మహా ధనవంతుడే. -లాంగ్ ఫర్డ్

ఒక మనిషిని చంపితే దేవుని ప్రతిబింబమైన సహేతుక ప్రాణిని చంపినట్లే కాని, ఒక పుస్తకాన్ని నాశనం చేస్తే సహేతుకతనే సంహరించినట్లు. -మిల్టన్

మంచి పుస్తకాలు చదవటం అంటే గత శతాబ్దాలకు చెందిన గొప్ప వ్యక్తులతో సంభాషించినట్లే. -రీన్ డెస్కార్టస్

తాము చదవకుండానే చదివామని చెప్పబడే పుస్తకం విజయవంతమైనట్టు. -జె.మెక్ కాధి

మంచి పుస్తకాలు, చెడ్డ పుస్తకాలు అనేవి లేవు. మంచిగా వ్రాసినవి, చెడ్డగా వ్రాసినవి మాత్రమే ఉన్నాయి. -ఆస్కార్ వైల్డ్

పుస్తకం చదివిన తర్వాత తమ జీవితంలో కొత్త దశను ప్రారంభించిన మనుషులు ఎందరున్నారు?- థోరో

మనసులో ఉన్న గడ్డకట్టిన సముద్రాన్ని ఛేదించే గొడ్డలి వలె, గ్రంథం మనకు ఉపయోగపడాలి. -ఫ్రాంజ్ కాఫ్కా

హడావిడిగా గ్రంథాన్నంతా చదివే కంటే అర్థం చేసుకుంటూ అరపేజీ చదవడం మేలు. - మెకాలే

పుస్తకప్రియుడు కానివాడు ఎప్పటికీ బుద్ధిమంతుడు కాలేడు. - శామ్యూల్ జాన్సన్

ఉత్తమ గ్రంథాల సేకరణే నిజమైన విశ్వవిద్యాలయం.- కార్లైల్

పుస్తకాలు మాత్రమే చదవకు, మనుషులను కూడా చదువు, ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో. -క్వార్లెస్

ఒక మంచి పుస్తకం అంటే ఒక మానవ ఆత్మ యొక్క నిర్మలమైనసారం. - కార్లైల్

పుస్తకాలకి మహత్తరమైన శక్తి ఉంది. ఒక్కసారి ముద్రిస్తే అవి ప్రజల సొమ్ము అవుతాయి. – లెనిన్ కాగ్రత్త

పుస్తకాలలో మునిగిపోకు. పౌను విజ్ఞానానికి అందులో పదహారో వంతు ప్రేమ సమానమవుతుంది.-జాన్ వెస్లీ
మానవాళిని సరిగా అధ్యయనం చేయడానికి సహకరించేవి పుస్తకాలు. -ఆల్డస్ హక్స్ లీ
పుస్తకం చెడ్డదయినా దాన్ని వ్రాయడానికి రచయిత పడేశ్రమ అధికమే. -ఆల్డస్ హక్స్లీ
కొన్ని పుస్తకాలను రుచి చూడాలి, కొన్నింటిని మ్రింగాలి, మరికొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి. -ఫ్రాన్సిస్ బేకన్
మంచి పుస్తకాలు మనచెంత ఉంటే మంచి మిత్రుడు దగ్గరలేని లోపం తీరుతుంది. -గాంధీజీ
పుస్తకం యొక్క ముఖచిత్రాన్ని బట్టి దాని విలువ నిర్ణయించకు. -యల్.ఫ్రాన్
మంచి పుస్తకంలాగా మంచివాని స్నేహం కలకాలం తాజాగా ఉంటూ రోజూ ఆనందం ఇస్తుంది. -అరిస్టాటిల్
అందులో ఏమీ లేకపోయినా పుస్తకం పుస్తకమే. -బైరన్
పుస్తకాలు చదివినంత మాత్రాన జ్ఞానికావడం అన్నది, రాజుగారి ఖజానాలోని వనాన్ని లెక్క పెట్టేవాడు ధనవంతుడు కావడం వంటిది.-స్వామి తపోవన్ మహరాజ్
పుస్తకాల నుంచి మనం పొందే వివేకాన్ని వినియోగించుకోకపోతే పుస్తకాలు చిత్తుకాగితాలవుతాయి. - బుల్వర్
అలసిపోయి ఏదో ఒక పుస్తకం చదవాలనుకున్నవాడికి, ఉత్సాహంతో ఒక పుస్తకం చదవాలనుకున్నవాడికి మధ్య ఎంతో తేడా ఉంది. -జి.కె.చెస్టర్టన్
ప్రతి మంచి పుస్తకం చదివినప్పుడు మీ మానసిక ఔన్నత్యం కనీసం ఒక మిల్లీ మీటరు పెరుగుతుండి -హర్దయాళ్
ఎన్ని గ్రంథాలు చదివావు అన్నది ముఖ్యం కాదు. ఎలాంటి గ్రంథాలు చదివావు అన్నదే ముఖ్యం. స్నేహితుల్ని ఎన్నుకున్నట్లే మంచి గ్రంథాలను కూడా ఎన్నువాలి. -కాల్టన్
ప్రపంచాన్ని బంగారం కటే సీసం ఎక్కువగా మార్చింది. అది కూడా తుపాకి గుండ్లలోని సీసం కంటే ముద్రణకు వాడే అక్షరాలలోని సీసమే ఇంకా ఎక్కువగా మార్చింది. -జి.సి.లిచ్ టన్బర్గ్
ఉత్తమ గ్రంథ పఠనోద్దేశ్యాలు రెండు-మొదటిది ఆనందాన్ని పొందటం, రెండవది దాన్ని గురించి గొప్పగా చెప్పుకోవటం. -బెట్రాండ్ రస్సెల్
ఏ పుస్తకాన్ని నిషేధించకూడదు. అది శిశుహత్యతో సమానం. - డి.ఆర్.వెస్ట్
నేను మరణించినప్పుడు ఇలా చెప్తారని ఆశిస్తాను: “ఆయన పాపాలు అధికమే అయినా, ఆయన పుస్తకాలు మాత్రం చదువుతాడు. -కిలారే బేలాక్
చదవదగిన ప్రతి పుస్తకం కొనదగినదే. - జాన్ రస్కిన్

నిషేధించిన ప్రతి పుస్తకంలోను ప్రపంచానికి కావలసిన విజ్ఞానం ఏదో ఉందన్నమాట. -ఎమర్సన్

అధికారయుతమైన సెన్సార్ షిప్ ద్వారా పుస్తకాలను నిషేధించడం అవివేకం, అహేతుకం. ప్రజలు ఏం చదవాలో, ఏం చదవకూడదో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉండడం ప్రమాదకరం. -నెహ్రూ

పుస్తకాల కంటే పరిశీలన ముఖ్యమైనది. -ఏ.బి.ఆల్కాట్

సమీక్షచేయడానికి ముందు ఎప్పుడూ నేను పుస్తకాన్ని చదవను. అది పక్షపాత బుద్ధిని కలిగిస్తుంది. -సిడ్నీ స్మిత్

అతిగా పుస్తకాలు చదవడం హానికరం. -మావోసేటుంగ్

నాకేమైనా కొద్దిగా డబ్బు లభిస్తే ముందుగా పుస్తకాలు కొంటాను. ఆ తర్వాత రొట్టె, బట్టల విషయం ఆలోచిస్తాను. -ఎమర్సన్

జ్ఞానసాగరంలో ఉండి కూడా ఒక చుక్క కూడా గ్రహించలేని వ్యక్తి గ్రంథాలయ అధికారి. -హెచ్.డి.శర్మ

పుస్తకాల ఖ్యాతి పాఠకుని సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. -మారస్

విద్యార్థి చదివే నిజమైన పాఠ్యపుస్తకం అతని ఉపాధ్యాయుడే. -గాంధీజీ

సిరాతో భద్రపరచబడిన మెదడు పుస్తకం. -ఆంగ్ల సామెత

చాలా పుస్తకాలు వాటి రచయితల వలెనే కాలగర్భంలో కలిసిపోతాయి కాని, కొన్ని పుస్తకాలు మాత్రం మన మీద శాశ్వత ప్రభావాన్ని కలిగి ఉంటాయి. -స్పార్క్

పుస్తకాలే నీ నేస్తాలైన వేళ నీకెవరూ లేరనుకోవడమెందుకు నేస్తం. అప్పుడు నీకందరూ దగ్గరేనని మరువకు. ఇది సత్యం. -కెల్లి

పుస్తకాలయం విజ్ఞానానికి నిలయం, సుందర వాఙ్మయి వలయం, సరస్వతికి నిలయం. -కొల్లిపర పాండురంగారావు

అందరకూ తెలిసిన గ్రంథాన్ని, గ్రంథకర్తను తెలుపటానికి పూనుకొనడం నిరర్థకం. -కాశీనాథుని నాగేశ్వరరావు

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు. -రవీంద్రనాథ్ టాగుర్

పేదరికం

సోమరితనం, అతి వ్యామోహం, దుబారా, మూర్ఖత్వాల ఫలితంగా వచ్చిన పేదరికం అగౌరవనీయమైనదే కాని, స్వతస్సిద్ధంగా అగౌరవనీయమైనది కాదు. -ప్లూటార్క్

పేదరికాన్ని చూచి భయపడితే అది నిన్ను సతాయిస్తూ, లోబరుచుకుంటుంది. మనిషిగా దానిని కలిస్తే సహృదయతతో వ్యవహరిస్తుంది. -థాకరే

పేదరికం హైరానా పెడుతుందే కాని, అది అగౌరవనీయమైనది కాదు. -విలియం పిట్

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది కాని, ఇంట్లోను, నిజ జీవితంలోను అది నిజంగా చాలా చెడ్డది. -హెన్రీవార్డ్ బీచర్

పంచమహాపాతకాల తర్వాత దరిద్రం ఆరవ పాతకం. -శూద్రకుడు

సంపద పెరిగే కొద్దీ పేదరికం పెరుగుతున్నట్లన్పిస్తుంది. - హెన్రీ జార్జ్

పేదరికం మనుషుల్ని నీతి బాహ్యులుగా చేస్తుంది. -ఎమర్సన్

ఆకలికి ఆకలి తీర్చేవాడే అసలైన మిత్రుడు. -అరిస్టోఫేన్స్

పెద్దోళ్ళకు తిన్నది అరగదు. పేదోళ్ళకు తినేందుకుండదు. -చల్లా రామకృష్ణారావు

కొందరు పేదరికంతో, మరికొందరు ఆడంబరాలతో బాధపడడం మతానికి, ప్రభుత్వానికి కూడా గర్హనీయం. -విలియం పెన్

నేరాలన్నింటిలో గొప్పది, పాపాలన్నింటిలో హీనమైనది పేదరికం. -జార్జి బెర్నార్డ్ షా

పేదరికం అవమానకరమైనది కానప్పటికీ, అది ఎంతో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. -సిడ్నీ స్మిత్

పేదరికం అతి కటువైనది. అది మనుషులను హేళనకు గురిచేసి వేదన కలిగిస్తుంది. -జూవెనల్

దుర్భర దారిద్ర్యం నుంచే ఉన్నతమైన ఆశలు జనిస్తాయి. -బెట్రాండ్ రస్సెల్

మనకు కొన్ని విజయాలు ఉన్నాయి. పేదరికాన్ని అందరి మధ్య సమానంగా పంచగలిగాము. -ఎన్ని.పాక్స్

పేదల గుండెలు అశ్రువులు నిండిన కుండలు.- శ్రీ శ్రీ

పేదవానికి భగవంతుడు ఆహార రూపంలో గోచరిస్తాడు. -గాంధీజీ

ప్రపంచంలో రెండే రెండు కుటుంబాలున్నాయి- సంపన్నులు, నిరుపేదలు. -సెర్వాంటెస్

పేదవానిగాను, స్వతంత్రునిగాను ఉండడం దాదాపు అసాధ్యం. -విలియం కాబెట్

జబ్బులన్నింటిలోకి అత్యంత భయంకరమైన జబ్బు పేదరికం. -యూగే ఓనీలి

పేదరికంతో అణగారిన వ్యక్తి యోగ్యత క్రమంగా గుర్తింపబడుతుందన్న బాధాకరమైన సత్యాన్ని అందరూ ఆమోదిస్తారు. - శామ్యూల్ జాన్సన్

పేదలు దీవించబడతారు, దైవసామ్రాజ్యం వారిదే. -బైబిల్

దారిద్ర్యం నిన్ను దిగులులో ముంచుతుంది, తెలివైన వాడిగా చేస్తుంది. -బెర్టాల్డ్ బ్రెష్ట్

కడుపార అన్నం తిననివాడు మనసారా ఆలోచించలేడు, ప్రేమించలేడు, నిద్రించలేడు. - వర్జీనియా ఉల్ఫ్

వస్తు దారిద్ర్యానికి సులువుగా చికిత్స చేయవచ్చు కాని, ఆత్మ దారిద్ర్యానికి చికిత్స అసాధ్యం - మైఖేల్ మాంటైన్

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే. -సెనెకా

మానసిక దారిద్ర్యమే మానసిక మరణం. -ఇంగర్సాల్

మేధో స్వేచ్ఛను వదులుకున్న వ్యక్తి మరణించిన ఆత్మకు జీవించిన పేటికగ ఆవుతాడు. - ఇంగర్సాల్

పేదరికంలో ఉండగూడదని తీర్మానించుకో. దారిద్ర్యం స్వేచ్ఛను హరిస్తుంది. -శామ్యూల్ జాన్సన్

మానవ సంతోషానికి గొప్ప శత్రువు దారిద్ర్యం. -శామ్యూల్ జాన్సన్

పేదవానిగా పుట్టించినందుకు విధికి నేను ధన్యవాదాలు చెబుతాను. జీవితంలో ప్రయోజనకరమైన పారితోషికాల నిజమైన విలువను దారిద్ర్యమే నాకు నేర్పింది. -అనటోల్ ఫ్రాన్స్

అత్యంత నిరు పేదలే చరిత్రలో ఖ్యాతి గడించారు. -ఎమర్సన్

పేదవాని కోసం మనం ఏ సాయమైనా చేస్తాం కాని, అతని భుజాల మీదనుంచి మాత్రం దిగం. -టాల్ స్టాయ్

పేదరికాన్ని భరించలేకపోవటం సిగ్గుపడాల్సిన విషయం. కష్టపడి పేదరికాన్ని అధిగమించాలని తెలుసుకోలేకపోవడం మరీ సిగ్గుపడాల్సిన విషయం. - పెరిక్లిస్

ధనవంతులు తమ సంపదను సులభంగా దాచుకోగలరు కాని, పేదవారు మాత్రం ఎంత ప్రయత్నించినా తమ పేదరికాన్ని దాచుకోలేరు. -కాల్టన్

అరిష్టాలు అయిదు-దారిద్ర్యం , అజ్ఞానం, అవిద్య, నిరాశ, భయం. -నెపోలియన్

ఎవరూ, ఎప్పుడూ తాను ఊహించుకునేటంత అదృష్టవంతుడుకాదు, దురదృష్టవంతుడూ కాదు. –రేష్ ఫోకాలె

ధనవంతుడై ఉండి కూడా దుఃఖించే వానికంటే, నిరు పేదగా ఉంటూ దుఃఖించే వాడు మేలు. -జీన్ కేర్

డబ్బువస్తే ఆనందం కలుగుతుందనే ఆశ నిరు పేదకు ఉంటుంది. -జీన్ కేర్

ఖాళీ జేబులతోవున్న బాటసారి దొంగ ముఖంమీద ధైర్యంగా పాటలు పాడగలడు. -జూవెనల్

వానతో వచ్చిన వడగండ్లు వలె దరిద్రుడికి పరుసవేది దొరికినా అది నిలవదు. -వేమన

దారిద్ర్య విమోచనానికి దివ్యమంత్రాలు-దీర్ఘ దృష్టి, స్పష్టమైన లక్ష్యం, కఠోర పరిశ్రమ, వజ్రసంకల్పం, చక్కని క్రమశిక్షణ.-ఇందిరాగాంధీ

పేరు

పోతే తిరిగి సంపాదించడం కష్టం. జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే. -జె.హావెస్

మన పేర్లలోనే మన ఆత్మలున్నాయి.- జార్జి మెరిడిత్

అన్ని పదాల కంటే కూడా స్వీయనామమే నరునికి అతి మధురమైనది. కనుక ఇతరులను ఆప్యాయంగా పేరుతో పిలుస్తుండాలి. -కార్నిగే

ఏ పేరు పెట్టి పిలిచినా గులాబిపువ్వు తన సౌరభ, సౌందర్యాలనెన్నటికీ విడనాడదు. - షేక్స్పియర్

పొగడ్త

అందరిని పొగిడేవారిని తక్కువగా, అందరిని విమర్శించే వారిని అతి తక్కువగా, అనాసక్తంగా ఉండే వారిని మరింత తక్కువగా విశ్వసించు. -లవటర్

ఉత్ప్రేక్షలతో మాట్లాడితే సత్యాన్ని, వివేకాన్ని గాయపరుస్తావు. అది ఆలోచనాత్మకమైనది కాదు, తెలివైనది కాదు, క్షేమమైనదీ కాదు. -హ్యూమ్

పొగడడం అంటే బలహీన పరచడమే. -జీన్ ఫ్రాంకోయిస్ డిలహార్పె

తోడేళ్ళు కుక్కలంటే ఇష్టపడ్డట్లుగా, పొగడ్తరాయుళ్ళు స్నేహితులంటే ఇష్టపడతారు. -జార్జ్ ఛాప్ మన్

తోటివారిని పొగిడే వ్యక్తి, వారి కాళ్ళ చుట్టూ వలవేస్తాడు. -ఆంగ్ల సామెత

పొగడ్తను ప్రేమించడం మానసిక జాడ్యాలన్నింటిలో అత్యంత ప్రమాదకరమైన జాడ్యం. -సర్ ఆర్.స్టీలే

పొగడ్తరాయుళ్ళు నికృష్ట శత్రువుల వంటివారు. -టాసిటస్

తనను గురించి చెబుతుంటే గంటల కొద్దీ ఆనందంగా వింటాడు మానవుడు. -డిజ్రాయలి

తాను నిజంగా ప్రేమించే స్త్రీని ఏ పురుషుడూ పొగడడు. –టకర్మన్

ఒక వ్యక్తిని మాట్లాడనిస్తూ చక్కగా వింటూ ఉండటమే పొగడ్తలన్నింటిలో తెలివైనది. -ఎడిసన్

మనము ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించడమే పొగడ్త యొక్క ప్రయోజనం.-స్విఫ్ట్

సంపన్నుడు అతిగా పొగిడే వారిని అసహ్యించుకుంటూ, అసలు పొగడని వారిని ద్వేషిస్తాడు. -టాలిరండ్

గొప్ప వ్యక్తికి పనికిమాలిన సలహాదారుడు పొగడ్తలరాయుడు. -గెరాల్డ్ డబ్ల్యు జాన్సన్

పొగడ్తరాయుళ్ళు వారి మాటలను వినేవారి పైన జీవిస్తారని గుర్తుంచుకో. -లా ఫొంటేన్

కొన్ని సమయాలలో పొగడ్త అంటే మనకు అయిష్టం అని అనుకుంటాము కాని, నిజానికి పొగిడే పద్ధతి ఎడలనే మనం అయిష్టత చూపుతాము. -రోష్ ఫోకాల్డ్

పొగడ్త మూడుకాళ్ళ కుర్చీవంటిది. విర్రవీగి కూర్చుంటే వెనక్కి తూలే ప్రమాదం ఉంది. బంగారం, మణుల వలె అరుదుగా దొరికే వస్తువు కనుకనే పొగడ్తకు విలువ ఉంటుంది. -శామ్యూల్ జాన్సన్

ప్రశంస కొరకు మానవులు అత్యధిక కృషి గావిస్తారని, సుఖాల పైగల కోరిక మూలంగా మహా విపత్తులు సంభవించాయని తెలుస్తుంది. - జాన్ రస్కిన్

నీరసించిన అభినందన తిరస్కారం వంటిదే. -సామెత

దూషణ భూషణ తిరస్కారాలకు అతీతంగా ఉండే వ్యక్తి ప్రశాంతతకు చిహ్నం. -థామస్ ఎ.కెంపిస్

నీవు మరణించేంతవరకు అసూయలేని పొగడ్త ఉంటుందని ఆశించకు. సజీవులకు మృతుల పై దయ ఉంటుంది కనుక సంతాప సభలలో కురిపించే ప్రశంసలలో మాత్రం అసూయకు చోటుండదని విశ్వసించు. -కాల్టన్

చాలామందికి పొగడటం అంటే తెలుసు కాని, ప్రశంసించడం మాత్రం తెలియదు. -వెండెల్ ఫిలిప్స్

పొగడ్తలకు దూరంగా ఉండాలనుకునే వ్యక్తికి రెండు పర్యాయాలు పొగిడించుకోవాలన్న తపన ఉంటుంది.-స్టీలే

భార్యకు, సేవకునికి కన్పించని విశిష్టత జనసామాన్యంలో కొందరి ఎడల కనిపిస్తుంది. నిజానికి అతి తక్కువమంది మాత్రమే తమ సేవకుల అభిమానాన్ని చూరగొంటారు.-మాంటేగ్

నీ ప్రతి మాటను, ప్రతి చర్యను అభినందించే వారు విశ్వసనీయులని భావించకు నీ లోపాలను అభిమానంతో తెలియజెప్పే వారే నీ అభిమానులని తెలుసుకో. -సోక్రటీస్

అర్హత లేని వారే పొగడ్తలంటే అత్యాశ పడతారు. -ప్లూటార్క్

పొగడ్తకు విలువనివ్వని వారు పొగడ్తకు అర్హమైన పనులేవీ చేయరు.-థామస్ ఫుల్లర్

ప్రత్యక్షంలో ఉదారంగా స్తుతిస్తూ, పరోక్షంగా దారుణంగా విమర్శించకు. మొదటిది పొగడ్తకు, రెండవది ద్వేషానికి ప్రతీకలు కనుక ఆ రెండూ నిందార్హమైనవే. --ఫ్రాన్సిస్ క్వా ర్లెస్

భగవంతుడే స్తుతి ప్రియుడని భావిస్తున్నప్పుడు మనుషులు పొగడ్తలకు లొంగిపోవడంలో ఆశ్చర్యం ఏముంది? ఎటొచ్చీ మోతాదుకు మించకుండా పొగిడితే ఎంతటి మొనగాడైనా లొంగిపోతాడు. -కొల్లిపర పాండురంగారావు

పొగడ్తకు మించిన శ్రావ్యమైన సంగీతం మరేదీ లేదు. -క్సెనోఫోన్
ఎక్కడ పొగడ్తలు ఆగిపోతాయో అక్కడ గొప్పతనం మొదలవుతుంది. -యంగ్
ప్రతివారి గురించి స్తోత్ర పాఠాలు వల్లె వేసేవాడు ఎవరినీ పొగడనట్లే. -శామ్యూల్ జాన్సన్
పొగడ్తలు అందుకోవడానికే మనం ఇతరులను పొగుడుతుంటాం. -లారోష్ ఫోకాల్డ్
నీవు నన్ను తక్కువగా పొగడినట్లయితే, నిన్ను ఎక్కువగా పొగిడేవాడిని. -లూయిస్ 15
అందరినీ మెప్పించాలనుకునేవాడు ఎవరినీ మెప్పించలేడు. - జాన్ గే
మనల్ని పొగిడేవారు మనకిష్టమైన వారే కాని, మనం పొగిడేవారు తరచు మన కిష్టమైన వారు కాదు. -లారోష్ ఫోకాల్డ్
నాకు అర్థం కాకపోయినప్పటికీ అభినందించడమంటే నాకు ఇష్టమే. -ఆంథోని హోప్
సమర్పణకు అందరకూ తెలిసిన పద్ధతి పొగడ్త. దాని వృత్తి పొగడటమే. -శామ్యూల్ జాన్సన్
ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి. -శామ్యూల్ జాన్సన్
నిరంతరం ఎదుటివారి మెప్పు కోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు. పొగడడానికి నాలుక చల్లదనం ఒక్కటే చాలదు, హృదయపు చల్లదనం కూడా కావాలి. - గాండేకర్
పొగడ్త అల్పుల ఆహారం. -స్విఫ్ట్
పొగిడేవాడిని గురించి జాగ్రత్త సుమా! అతను ఖాళీ చెంచాలతో తినిపిస్తాడు. -కోసినా డిగ్రీయో
బెదిరింపుల మూలంగా భయభ్రాంతులై చెడు మార్గాలను విడనాడేవారికన్నా, పొగడ్తల మూలంగా సన్మార్గులయ్యే వారి సంఖ్య అధికంగా కన్పిస్తుంది. -ఆర్.ఎస్.సూర్తీస్
పొగడ్త సుగంధం వంటిది. దాన్ని పీల్చేందుకే ప్రయత్నించాలి కాని, మింగేందుకు కాదు. –శరత్
పొగడ్తలకు పొంగిపోయేవాడు అవమానాలకు సులభంగా కుంగిపోతాడు. -బార్బడోస్ అడ్వకేట్
పొగడ్తయే మనకు గొప్ప ఆహారం. -సిడ్నీ స్మిత్
పొగడ్తలను ఎవరు ప్రేమిస్తారో వారు పొగడ్తలకు అర్హులు. –షేక్స్పియర్
పోయేదానిని గురించి పొగుడుతూ ఉండడం జ్ఞాపకశక్తిని ప్రియాతి ప్రియమైన దానిగా మార్చుతుంది. – షేక్స్పియర్
తోడేలు నక్కను పోలిఉన్నట్లే, పొగిడేవాడు స్నేహితునివలె ఉంటాడు. -ఆంగ్ల సామెత
ఇతరులను అణగదొక్కడానికే వారిని పొగుడుతుంటారు. -బెట్రాండ్ రస్సెల్

అతను పొగడ్తకు అర్హుడని నీవు భావించడమే అతనిని ఉబ్బేస్తుంది, తబ్బిబ్బు చేస్తుంది. -జార్జి బెర్నార్డ్ షా

పొదుపు

పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు. -గాంధీజీ

మితవ్యయం మూలంగా ఒక్కొక్క పర్యాయం మానవుడు అమితంగా నష్టపోతాడు. -ఎమర్సన్

జీవన పోరాటంలో పొదుపు సగభాగం ఆక్రమిస్తుంది. సంపాదించడం కన్నా దానిని సక్రమంగా ఖర్చు చేయడమే కష్టమైన పని. –స్పర్గాన్

సరదాపడే ముందు, పర్సుతో సంప్రదించు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఉన్నదంతా చూపకు, తెలిసినదంతా చెప్పకు. - షేక్ స్పియర్

పొదుపు చెయ్యనివాడు వ్యధ చెందవలసిందే. -కన్ఫూషియస్

సంపాదించిన దానికన్నా తక్కువ ఖర్చు చేశావంటే నీవద్ద పరుసవేది ఉన్నట్లే. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొదుపును నాటితే, స్వేచ్ఛ అనే బంగారు పంటను పండించవచ్చు. -ఎజీసిలస్

పొదుపే పెద్ద సంపాదన. -సెనెకా

తన ఆర్థిక స్థితిని మించి జీవించేవాడు ఆటుపోట్లకు గురౌతాడు.- ఇటలీసూక్తి

చెప్పినట్లు 'ఆశతో జీవించేవాడు నిరాశతో మరణిస్తాడు'. -అడిసన్

పొదుపును ప్రోత్సహించనిదే ఐశ్వర్యం రాదు. -అబ్రహంలింకన్

కాసులు, పైసలు పొదుపుగా దాచిన వ్యక్తి అదృష్టానికి పునాదులు వేస్తాడు. - జేమ్స్ ఏ.గార్ఫీల్డ్

సామర్థ్యం లేని చోట పొదుపు ఉండదు. -బెంజమిన్ డిబ్రాయిల్

పొదుపు లేని జీవితాలు గాలిలో ఎగిరే కాగితాలు. -ఆర్కే

పొరపాటు

పొరపాటు కన్నా జాప్యం ఉత్తమం. -థామస్ జఫర్సన్

పురుషులు స్వార్థం మూలంగా, స్త్రీలు బలహీనత మూలంగా పొరపాట్లు చేస్తారు. - శ్రీమతి డిస్టాల్

ప్రయాసపడే కొద్దీ మనిషి పొరపాట్లు చేస్తూనే వుంటాడు.-గోథె

చెడ్డ సమయంలో చూపిన తెలివి కన్నా, మంచి సమయంలో చేసిన పొరపాటే. మంచిది. -కెరోలిన్ విల్స్

ఉదాహరణల నుండి కాక, పొరపాట్ల నుండి నేర్చుకోవటం నిజమైన మానవ లక్షణం. – ఫ్రైద్ హోయిల్

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు. -సిసిరో

పొరపాట్లకు పరిష్కార మార్గం వాటిని మరచిపోవడమే. -పబ్లియస్ సైరస్

ఉత్తమస్థాయి నుంచి అధమస్థాయికి చేరుకోడానికి ఒకే ఒక్క అడుగు చాలు.-నెపోలియన్ బోనపార్టీ

మోహంతో కాని, అవసరంకొద్ది కాని, దురాకర్షణవలన కాని ప్రతి ఒక్కరూ పొరపాట్లకు గురి అవుతూనే ఉంటారు. –జాన్‌లాక్

మనకు నచ్చినవాళ్ళు అన్నిట్లో మంచి వాళ్ళు అని, నచ్చని వాళ్ళు దేనిలోనూ మంచి వారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు. -హాలిఫాక్స్

ఈ రోజు పశ్చాత్తాపపడి పొరపాటును సరిదిద్దుకో. అది రేపటికి చాలా ఆలస్యం అవుతుంది. -జార్జి బెర్నార్డ్ షా

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య, వ్యాపారం, క్రీడలు -దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్లనుండే. –బెత్ డే

పొరపాటును సమర్థించుకోవడానికంటే, దానిని సరిదిద్దుకోవటానికి తక్కువ సమయం పడుతుంది. -లాంగ్ ఫెలో

ప్రపంచం లేకపోయినా తాను బ్రతకగలను అనుకునేవాడు పొరపాటుపడ్డట్లే. తాను లేనిదే ప్రపంచం లేదనుకునేవాడు మరీ పొరపాటుపడినట్లే. -లాష్ ఫోకాల్డ్

పొరపాటు ఒకరిదే అయితే తగాదాలు ఎక్కువసేపు కొనసాగవు. -ఫ్రాంకోయిస్ రోష్ ఫోకార్డ్

పోటీ

మంచిదారిలో పోటీ ఎప్పుడూ మంచిదే. భావ చౌర్యం చేసే పోటీ మాత్రం మంచిది కాదు. -జాన్ లాసెటర్

ఆశలో కాని, ప్రేమలో కాని విజేత తన ప్రత్యర్థుల ఎడల దయ చూపవచ్చు.-బోవీ

అందమైనదేనినీ పోటీ ద్వారా నిర్మించలేనట్లే, గర్వంతో ఉన్నతమైన పనులేవీ చేయలేము. -జాన్ రస్కిన్

వివేకి పోటీకి దిగడు కనుక అతనితో ఎవ్వరూ పోటీపడలేరు.- లావోట్సే

పోటీ ద్వారా సాధించే విజయానికన్నా అసలు పోటీలో ప్రవేశించకుండటమే ఉత్తమం అంటాడు వివేకి. -రోష్ ఫోకాల్డ్

ప్రత్యామ్నాయాలు అధికమయ్యేకొద్దీ ఎంపిక కష్టతరమవుతుంది. - అబీదలాన్ వాల్

పోలిక

పోలిక వలన మనిషికి సుఖదుఃఖాలు కలుగుతాయి. -ఆంగ్ల సామెత

ప్రపంచంలో ఇన్ని కోట్ల ముఖాలలో ఏ ఒక్కటీ మరొకదానిలా వుండదు. -టి.ఇ.బ్రౌన్

ప్రతి మాధుర్యంలోనూ కొంత పులుపు, ప్రతి చేదులోనూ కొంత తీపి వుంటాయి. -ఎమర్సన్

ఏ చెట్టూ లేనిచోట ఆముదపు చెట్టే మహావృక్షం. -నీతిచంద్రిక

సమాజంలో మనుషులు రెండురకాలు - విసిగించబడేవారు, విసిగించేవారు. -బైరన్

పోలికలు కంపు కొడుతుంటాయి. -షేక్ స్పియర్

కుపుత్రులు నూర్గురు కంటే సుపుత్రుడు ఒక్కడు చాలు. -గాంధీజీ

గుణానికి మనకంటే ఎక్కువ వాళ్ళతోనూ,ధనానికి మనకంటే తక్కువ వాళ్ళతోనూ పోల్చుకోవాలి. -మాతృశ్రీ అనసూయాదేవి

మనల్ని గాయపరచిన వారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరియైన ప్రతీకారం. -జేన్ పోర్టర్

కొంకణానికి పోతే కుక్క సింహమౌతుందా? కాశీకి పోతే పంది గజమౌతుందా? - వేమన

తలలు బోడులైనంత మాత్రాన తలపులు బోడులవుతాయా? -వేమన

పంది బురదమెచ్చుగాని పన్నీరు మెచ్చునా? -వేమన

కాల్చి విరగగొట్టి అరగదీసినందుకు బంగారం బాధపడదు. గురువిందతో తూచినందుకే అది కలత చెందుతుంది. -కొల్లిపర పాండురంగారావు

గ్రుడ్డివాళ్ళలోకెల్లా ఒంటి కంటివాడు మహారాజు, నీ జీవితాన్ని సుఖప్రదంగా ఉంచుకోవాలంటే వేరేవాళ్ళ జీవితంతో పోల్చుకోకు. పోలికలు అసమానతలను సృష్టిస్తే, అసమానతలు కోరికలకు దారితీస్తాయి. పోలీస్ పోలీసులకు నంబర్లు ఎందుకిస్తారు? వాళ్ళు తప్పిపోతే పట్టుకోగల్గడానికి. -మిలిగాన్ స్పైక్

పౌరులు

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారుచేయాలి. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

రాజకీయ క్రియాశీలత పౌరుని యొక్క అత్యున్నత బాధ్యత. -జాన్.ఎఫ్.కెనడీ

సంఘీభావంతో, ప్రేమానురాగాలతో అందరి ఉన్నతి కొరకు ప్రయత్నించడం ఉత్తమ పౌరుల లక్షణం. -నేతాజీ

ప్రకటనలు

ఎంతగా ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు. - గాంధీజీ

అతిశయోక్తి ప్రకటనలు చేసేవారు తమను తామే కించపరచుకుంటారు. -సి.సిమ్మన్స్

మనల్ని గురించి పదిమందీ చెప్పుకోవడం కన్నా పనికిమాలినది ఒకటి ఉంది. మనల్ని గురించి అసలేమీ చెప్పుకోకపోవడం. -ఆస్కార్ వైల్డ్

ప్రకటన విలువైన ఆర్థికాంశం, చౌకగా వస్తువులను అమ్మేందుకు మార్గం. -సింక్లెయిర్ లూయిస్

ప్రకటన అంటే 85 శాతం గందరగోళం, 15 శాతం కమీషను.- ఫ్రెడ్ ఆలన్

సగం సత్యాలను పూర్తి అబద్ధాలుగా మార్చే కళయే ప్రకటన. -ఎడ్గార్ ఎ.షరాఫ్

ప్రకటనను విశ్లేషించి చూస్తే అది వార్త కావాలి. అలా కాకపోతే అది నిరుపయోగం. -అడాల్ఫ్ సైమన్

ప్రకృతి

ఉషస్సు చుట్టం చూపులాగా వచ్చి కొద్దికాలం ఉండి పోయే దేవత వంటిది. ఇవ్వదలచిన సందేశాన్ని ఇచ్చిన తర్వాత క్షణం కూడా ఆమె నిలవదు. -అరవింద

గడ్డిపోచలోని గాంభీర్యాన్నిగాని, పుష్పంలోని సౌందర్యాన్ని గాని తిరిగి తీసుకు రాలేము. అందుకే ఆవేదన అనవసరం. –వర్డ్స్‌వర్త్

ప్రకృతి ఆదేశిస్తే, మనం అనుసరించాలి. -బేకన్

అజ్ఞానం జ్ఞానం కన్నా గొప్పది కాదు కనుక, ఆనందదాయకం కాకపోయినా ప్రకృతి యివ్వదలుచుకున్న దానిని మానవాళి సంతోషంగా స్వీకరించాలి. -ఎన్రికో ఫెర్మి

ప్రకృతి మన మాతృమూర్తి -లాటిన్ సామెత

అడవులు, మైదానాల నుంచి నేను ఆధ్యాత్మిక శాస్త్రాన్ని నేర్చుకున్నాను. -జార్జి బెర్నార్డ్ షా

పుస్తకాలకన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది. -జార్జి బెర్నార్డ్ షా

మనిషిని ప్రేమిస్తాను, ప్రకృతిని మరింతగా ప్రేమిస్తాను.- బైబిల్

ప్రకృతికి మానవహృదయం ఉండదు. -లాజు

ప్రకృతి అంటే దేవుడు కాక మరేమిటి? -సెనెకా

మన అమరత్వానికి ప్రకృతి బహుశా గొప్ప దాఖలా కావచ్చు. -రూజ్వెల్ట్

ప్రకృతిని అనుసరించేవాడు దారి తప్పడు. -బేకన్

ప్రకృతి, ప్రారబ్ధం అని మనం చెప్పేది కేవలం ఈశ్వరేచ్ఛ. -స్వామి వివేకానంద
ఏదీ కోరనివారే ప్రకృతిని జయించినవారు. -స్వామి వివేకానంద
తనను ప్రేమించే హృదయాన్ని ప్రకృతి ఎన్నడూ మోసగించదు. - వర్డ్‌స్‌వర్త్
ప్రకృతి గెంతుతూ ముందుకు పోదు. –లినాస్
ప్రకృతి నిన్ను వర్తమానంలో ఉంచుతుంది -అలక్సిస్ డిస్కోల్
ప్రకృతి ఒడిలో పూల హృదయం వికసిస్తుంది. -గ్రీన్ డివాల్
ప్రకృతి గావించిన ఏకైక తప్పిదం మానవుణ్ణి సృష్టించడమే. -సర్ విలియం ఎస్ గిల్బర్ట్
ప్రకృతి సౌందర్యానికి పర్వతాలే సర్వస్వం. - జాన్ రస్కిన్
ప్రకృతి ధర్మం మార్పుచెందడం కనుక స్థిరత్వం విచిత్రమైనది. -జాన్ విల్మాట్
ప్రకృతి గుణాలు మూడు. సత్వ, రజ, స్తమో గుణాలు. -భగవద్గీత
ప్రకృతి ఒక మంచి కార్యాన్ని నిర్వహించడానికి మేధావిని సృష్టిస్తుంది. -ఎమర్సన్
ప్రకృతి దృశ్యం అందంగా వుంటుంది. మానవ స్వభావం మరింత అందంగా వుంటుంది. - జాన్ కీట్స్
ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.- ఎడ్మండ్ బర్క్
ప్రకృతి యొక్క పుస్తకమే విజ్ఞాన గ్రంథం. -గోల్డ్ స్మిత్
ప్రకృతి హక్కులనివ్వదు, బాధ్యతలను గుర్తుచేస్తుంది. - గోల్డ్ స్మిత్
ప్రకృతి పుస్తకానికి రచయిత దేవుడే. -హార్వే
ప్రకృతి యొక్క అద్భుత స్పర్శ యావత్ ప్రపంచాన్ని బంధువర్గంగా మారుస్తుంది. - షేక్స్పియర్
ప్రకృతికి విధేయులమై ఉన్నప్పుడే దానిని మనం ఆజ్ఞాపించగలం. -ఫ్రాన్సిస్ బేకన్
ప్రకృతిలో బహుమతులుకాని, శిక్షలుకాని లేవు. అక్కడ ఫలితాలు మాత్రమే ఉంటాయి. –ఇంగర్ సాల్
ప్రకృతిని ప్రేమించు, అమ్మను ఆరాధించు. నీ మనసును నిర్మలంగా ఉంచు. -యూస్కినా
ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు. -స్వామి వివేకానంద
ప్రకృతిని అధ్యయనం చేయి. ప్రకృతి సత్యానికి స్నేహితురాలు. -కింగ్ ప్లే
ప్రకృతిని పరిశోధిస్తూ విజ్ఞుడు సంతోషిస్తాడు. తనకేమీ తెలియదంటూ వెర్రివాడు ఆనందిస్తాడు. -పోప్

అన్నీ ఆ మహాద్భుత వ్యక్తిలోని భాగాలే. ప్రకృతి ఆయన శరీరం అయితే, దైవం ఆతని ఆత్మ. –పోప్

వరదలు, అంటువ్యాధులు, తుఫానులు మొదలైన పురాతన ఆయుధాలతో గాక, వాత రోగంవంటి వింత వ్యాధిని వ్యాప్తి చేస్తూ ప్రకృతి ఈనాడు మానవునిపై ధ్వజమెత్తింది. అది ప్రపంచాన్ని మేధావుల నుండి స్వాధీనం చేసుకొని, మరలా కోతులకు అప్పగిస్తుంది. -రాబర్ట్

ప్రకృతి వికారమైన శరీరం అనే వృక్షం మీద జీవుడు మోహితుడై తన అశక్తత వలన దుఃఖపడుచున్నాడు. -శ్వేతాశ్వతరోపనిషత్తు

ప్రకృతి మాయ. దానికి అధిష్టాత పరమేశ్వరుడు. -శ్వేతాశ్వతరోపనిషత్తు

ప్రతి అంశంలోనూ ప్రకృతి విజ్ఞత వెల్లడి అవుతుంది. – తుర్లో

ప్రకృతి సామాన్యంగా తప్పు చెయ్యదు.-విజ్లర్

శాంతి, సౌఖ్యం, విశ్రాంతి ఇవ్వలేని మతం కంటే ప్రకృతి ఆరాధనే ఉత్తమం. -వర్డ్స వర్త్

సృష్టిలో ఉన్న అందాన్ని చూడగలిగినప్పుడు దేవునిలో ఉన్న అందాన్ని చూడడం తేలిక అవుతుంది. -బార్బడోస్ అడ్వకేట్

ప్రకృతి శక్తులు మినహా గ్రీకు దేశానికి సంబంధించినది ఏదీ ఈ ప్రపంచంలో చలించదు. -మైనీ

మంచి చిత్రకారులు ప్రకృతిని అనుకరిస్తారు. చెడ్డవారు దానిని వాంతి చేసుకుంటారు. -ఎం.డి. సర్వాంటస్

ప్రపంచం మనతో మరీ ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం, తొందర, సంపాదన, ఖర్చు -ఇలా మన శక్తుల్ని వృధా చేసుకుంటున్నాం. మనదైన ప్రకృతిలో మనమేమీ చూడటం లేదు. -వర్డ్స వర్త్

కొందరు ప్రకృతిని పరిపూర్ణం చేసి, ప్రకృతిచే పరిపూర్ణం చేయబడతారు. -ఫ్రాన్సిస్ బేకన్

మానవుడు మనల్ని పౌరులుగా చేయకముందే, ప్రకృతి మాత మనల్ని మనుషులుగా చేసింది. -లోవెల్

దేవుడు సృష్టించిన కళ ప్రకృతి. ఇక్కడ కన్పించేవన్నీ కృత్రిమాలే. -సర్ థామస్ బ్రౌన్

నీచ, నికృష్ట ఉపయోగాలకు ప్రకృతి అందమైన, అద్భుతమైన విషయాలను అందించదు -జాన్ లాక్

తెలిసిన దానిని ఆధారం చేసుకొని తెలియని దానిని తెలుసుకోవడమే జ్ఞానార్జనకు మూల సూత్రం. అలానే తెలిసిన ప్రకృతిని శోధించడం ద్వారానే తెలియని పరమాత్మను తెలుసుకోగలం. -కొల్లిపర పాండురంగారావు

ఈ సృష్టిని నిస్వార్ధంగా ప్రేమించి, సేవించటమే దైవాన్ని ప్రేమించి, సేవించటం అవుతుంది. - కొల్లిపర పాండురంగారావు

ప్రగతి

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట. - అబ్రహం లింకన్

అభివృద్ధి భవిష్యత్తుకు క్రొత్త అవకాశాలు కల్పించడమే కాక, క్రొత్త నిబంధనలు కూడా విధిస్తుంది. -నార్బర్ట్ యినర్

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు. - బెట్రాండ్ రస్సెల్

గతంలో నీవు పరిపూర్ణత సాధించిన కార్యాన్ని మించిన మరొక పెద్ద పనిని చేపట్టనిదే ఎదగలేవు. - రోనాల్డ్ ఇ.ఆస్బొరన్

ఒక న్యూసెన్స్ స్థానంలో మరో న్యూసెన్స్ ని మార్చుకోవడాన్నే మనం అభివృద్ధి అని పిలుస్తున్నాం. -హేవలాక్ ఎల్లిస్

స్వీయ ప్రగతికై అత్యధిక కాలాన్ని కేటాయించడానికి, ఇతరులను విమర్శించడాన్ని మానుకోవటానికి ప్రతినబూను.-క్రిష్టియన్ డి లార్సన్

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - గాంధీజీ

మనిషి పై పైకి ఎదుగుతూ ఉండాలేకాని ఎన్నటికీ కిందపడకూడదు. -అధర్వణవేదం

పదిమందికీ మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట. -గ్రెగరీలెక్

నాగరికతకు నిజమైన అర్థం అభివృద్ధి. -సి.రాజగోపాలాచారి

ప్రగతి అనేది యాదృచ్ఛికంగా జరిగేది కాదు. అదొక అవసరం. ప్రకృతిలో అదొక భాగం. - హెర్బర్ట్ స్పెన్సర్

ప్రగతికి నోచుకోని మానవయత్నాలన్నీ తిరోగమించాల్సిందే. - ఎడ్వర్డ్ గిబ్బన్

కలసి ఉంటేనే కలదు ప్రగతి, విడిపోవద్దని నా వినతి. -సుభాష్ చంద్రబోస్

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది. -మార్టిన్ లూధర్ కింగ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం. -శామ్యూల్ బట్లర్

మానవ ప్రగతి నమ్మకంగా కాదు, పొరపాటున జరుగుతుంది. - హెచ్.ఎల్.మెన్ కెన్

అభివృద్ధి జీవన చలన సూత్రం. - బ్రౌనిష్

జీవితానికి ఒకే ఒక గుర్తు ప్రగతి. -జాన్ హెన్రీ

యదార్థమైన విభేదాలు తరచుగా సక్రమమైన అభివృద్ధికి చిహ్నాలు. - గాంధీజీ

ఉన్నతికి మూల మంత్రం ఆత్మ సమర్పణం. ఉన్నతికి అర్థం ఆత్మజ్ఞానం. - గాంధీజీ

ప్రగతివాదులు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటారు. -ఆరుద్ర

పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ళ ద్వారానే సత్ఫలం ఏర్పడుతుంది. -విల్ డ్యూరాంట్

అభిమానం లోపలకు ప్రవేశిస్తే, అభివృద్ధి బయటకు పోతుంది. -దత్తో పంత్ దేంగీ

నిన్నటికంటే నేడు నీ వివేకం పెరగకపోతే మరోరోజు వ్యర్థమైందని తెలుసుకో. -కాల్టన్

మానవుని లేదా జాతి పురోభివృద్ధికి మొదటి మెట్టు అసంతృప్తి. -ఆస్కార్ వైల్డ్

నరమాంస భక్షకులు ఫోర్కులు వాడటం పురోభివృద్ధి అనగలమా?-స్టానిస్లా జే.లెక్

వృద్ధిలోకి పోయిన కొద్దీ ఇంకా జాగా ఉంటూనే ఉంటుంది. -వెబ్స్టర్

ఆశయసిద్ధి, ఆర్థికపుష్టి రెండూ సమకూరినప్పుడే వ్యక్తికి గాని, సమాజానికిగాని , శ్రేయస్సు కలుగుతుంది. –కొల్లిపర పాండురంగారావు

ప్రజలు

ప్రజలను మనం విశ్వసించకపోవడం అంటే వారు చేసే మోసాల్ని సమర్థించడమే అవుతుంది. - రోష్ ఫోకాల్డ్

దిక్కు మొక్కు లేని జనం.

ఒక్కొక్కరు అగ్ని కణం -సుబ్బారావు పాణిగ్రాహి

ప్రజల ద్వారా రూపొందిన సూత్రబద్ధమైన సంఘటనలోనే జాతి శక్తి దాగి ఉంది ఉంటుంది. -శ్రీ గురూజీ

నీచమైన, పనికిమాలిన, పిరికిబారిన, కనికరం లేని, అసూయ, స్వార్థాలతో కూడిన విశ్వాసరహితమైన జంతువులు ప్రజలు. తమను చూచి తామే భయపడే పెద్ద పిరికి పందలు వారు. -హాజ్జిట్

సంపదను బట్టి, స్నేహితులను బట్టి ఎక్కువ మంది ఇతరులను అంచనావేస్తారు. -రోష్ ఫోకాల్డ్

ప్రపంచ ప్రజానీకాన్ని నాలుగు వర్గాలుగా చదవగలవారు, వ్రాయగలవారు, ఆలోచించగలవారు, వేటనే పనిగా గలవారు -అని విభజించవచ్చు. —షెన్ స్టోన్

ప్రపంచంలో మూడురకాల ప్రజలున్నారు - ఆలోచించేవారు, ఏమీ చెయ్యనివారు, ఏమీ చేయలేనివారు. మొదటి వర్గం ప్రతిదీ సాధిస్తే, రెండవ వర్గం ప్రతిదానినీ వ్యతిరేకిస్తుంది. ఇక మూడవ వర్గం ప్రతి దానిలోనూ పరాజయాన్ని పొందుతుంది. -ఎక్లెక్టిక్ పత్రిక

ప్రజల హక్కులకు నిజమైన రక్షాకవచం ప్రజలే. -జఫర్సన్

మన చుట్టూ ఉన్న ప్రజానీకాన్ని ప్రేమించడం చాలా గొప్ప భక్తి. -స్వామి చిన్మయానంద

దేనిలోనైనా ప్రజలు దేనిని చూడాలనుకుంటారో దానినే చూస్తారు. -ఎమర్సన్

ప్రజావాక్కుయే దైవవాక్కు. -వాల్టర్ రేనాల్డ్

మనం గౌరవించే ఈ సింహాసనం నిజానికి ప్రజల ఎంపిక. -పి.బి.షెల్లి

కొందరు ప్రజలు తెలివైన వాళ్ళు. మరికొందరు మరో రకం. -జార్జి స్మాలెట్

ప్రజలకు వట్టి నినాదాలు మాత్రమే ఇస్తే ఈ రోజు వింటారు, రేపు వింటారు, ... ఎల్లుండి కూడా వింటారు. నాలుగోరోజు మాత్రం “మీ చావు మీరే చావండి" అంటారు. -నికిటా కృశ్చేవ్

కలియుగంలో ప్రజలు ప్లాస్టిక్ పూలైనారు.- బండ్లమూడి సత్యనారాయణ

ప్రజలు నిలకడగా ఉండాలని భావిస్తారు. నిలకడ లేనప్పుడే వారికి ఆశ ఉంటుంది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఒక రాజ్యం యొక్క అర్హత ఆ రాజ్యంలో నివసించే ప్రజల అర్హత పైనే ఆధారపడి ఉంటుంది. -జె.ఎస్.మిల్

ఒక జెండా ఉంటే చాలు. జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు. -థియోడర్ హెర్జల్

దేవునికి సామాన్య ప్రజానీకం అంటే ఎంతో ఇష్టం. అందుకే వారిని అంతమందిని సృష్టించాడు.- అబ్రహాం లింకన్

ప్రజాభిప్రాయం నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది. -క్యూమాన్

జనంతో కలసి జీవిస్తూ ప్రజాభిప్రాయంతోను, ఏకాంతంగా జీవిస్తూ స్వీయ అభిప్రాయంతోను నడువవచ్చు. అయితే, గుంపులో జీవిస్తూనే ఏకాంత జీవితంలోని స్వాతంత్ర్యాన్ని, దానిలోని పరిపూర్ణ మాధుర్యాన్ని ఆనందించేవారే గొప్పవారు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ప్రజాభిమానాన్ని నియంత్రించడమే నాయకత్వానికి గీటురాయి. -డాక్టర్జీ

ప్రజాభిప్రాయం ఎప్పుడూ చట్టానికన్నా ముందుంటుంది. -జాన్ గాల్స్‌వర్దీ

మంచి ప్రభుత్వం ఎప్పుడూ కుటుంబంలో ప్రారంభమవుతుంది. దుష్టుల కోసం ఉత్తమ చట్టాలు చేయటం అవసరం. చట్టంకన్నా ప్రజాభిప్రాయం బలమైనది. - హెచ్.ఆర్.హావీస్

ప్రజాభిప్రాయం రూపొందే విధానంపై పర్యవేక్షణ చేసే పూర్తి అధికారం రాజ్యానికి ఉన్నది. - జోసఫ్ గోబెల్స్

ప్రజాభిప్రాయం ఇదీ అని ఎవరైనా చెబితే అంతకంటే అబద్ధం ఈ ప్రపంచంలో మరొకటి లేదు. కార్లైల్

ప్రజాభిప్రాయం వాతావరణంలోని ఒత్తిడి వంటిది. అది కన్పించకపోయినా చ||అంగుళానికి 16 పౌండ్లు ఉంటుంది. -జె.ఆర్.లోవెల్

ప్రజాసేవ

ప్రజాసంక్షేమాన్ని మించిన ఉదాత్త ప్రేరణ మరొకటి లేదు. -వర్జిల్

ప్రజాశ్రేయస్సే ఉత్తమ భావన. - రిచర్డ్ స్టీలే

సంఘవిద్రోహి చిట్టచివర ధరించే ముసుగు ప్రజాసేవ.-సిసిరో

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతివ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.- థామస్ జఫర్సన్

ప్రతి అంశం ప్రతి వారికీ సంబంధించినదైనప్పుడే మానవాళికి మోక్షం.- సోల్ జనిట్సిన్

ప్రజాస్వామ్యం

ఒక గుడ్డివాడు మరో గుడ్డివాణ్ణి అనుసరించడమే ప్రజాస్వామ్య పద్ధతి. .- హెన్రీ మిల్లర్

ప్రజాస్వామ్యానికి ఒక వ్యవస్థ, కొన్ని నిబంధనలు ఉన్నప్పటికీ వ్యక్తి స్వేచ్ఛ దాని ప్రాణవాయువు. -చార్లెస్ ఇవాన్స్ హగ్స్

ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ అధికారానికి తగదని నిరూపించటానికి మరో పార్టీ శతవిధాల ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సాధారణంగా రెండూ విజయవంత మవుతాయి. - హెచ్.ఎల్.మెన్ కెన్

ప్రజాస్వామ్యానికి రెండుసార్లు జేజేలు చెబుతున్నాను. వైవిధ్యాన్ని అనుమతిస్తున్నందుకు ఒక పర్యాయం, విమర్శను ఆహ్వానిస్తున్నందుకు మరో పర్యాయం. -ఇ.ఎం.ఫాస్టర్

ప్రజాస్వామ్య ప్రగతి అనివార్యం . అది అతి ప్రాచీనమైన, శాశ్వతమైన, సమానత్వ భావన గల ఆలోచనా ధోరణి. చరిత్రలో దాని స్థానం పదిలం...-డి టోక్విల్లి

మొట్టమొదటి ప్రజాస్వామికవాది దెయ్యం. -బైరన్

రాజులకు చోటులేని ప్రజాస్వామ్యంలో నియంతలకన్నా ఎక్కువ ప్రమాదకరమైన అధికారాన్ని చెలాయిస్తూ, పీడించే పాలకులు ఈనాడు తయారయ్యారు. -ముస్సోలిని

గతంలో ఏనాడూ లేని విధంగా సామాన్య కార్మికునికి ప్రజాస్వామ్యం ఈనాడు ప్రత్యేక హోదానిచ్చింది. -సిన్ క్లెర్ లెవిస్

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువకాలం మనజాలదు. -నెహ్రూ

పిడివాదం శాంతికి శత్రువు, ప్రజాస్వామ్యానికి అభేద్యమైన అవరోధం. -బెట్రాండ్ రస్సెల్

నేను ఎలాగైతే బానిసగా ఉండగోరనో, అలాగే యజమానిగా కూడా ఉండబోను. -అబ్రహం లింకన్

యధా రాజా తథా ప్రజా అనడం కాదు, ఈ ప్రజాస్వామ్య యుగంలో యధాప్రజా తథా రాజా అనడం యోగ్యం. -గురూజీ గోల్వాల్కర్

రాజులను వదిలించుకోవడం కాదు, ప్రజలందరకూ రాజరికపు దుస్తులు ఎలా తొడగాలి అన్నదే ప్రజాస్వామ్యపు ప్రధాన సమస్య. -ఎన్.సి.మూర్ హౌస్

ఈ ప్రపంచాన్ని ప్రజాస్వామ్యానికి సురక్షితమైన ప్రదేశంగా మార్చాలి. -ఉడ్రోవిల్సన్

ప్రజల ప్రభుత్వం ప్రజల కొరకు, ప్రజలచేత నిర్వహించబడుతూ, ప్రజలకు సంజాయిషీ చెప్పుకుంటుంది. -డేనియల్ వెబ్స్టర్

ప్రజాస్వామ్యం గత ప్రభుత్వాలలోని కొన్ని మాలిన్యాల ప్రవాహాలను మూసివేసి, కొన్ని కొత్త వాటిని తెరిచింది. అయితే మాలిన్య ప్రవాహాల మట్టాన్ని అది పెంచలేదు.-డన్నింగ్

ప్రజాస్వామ్యానికి మనం గొప్ప ఆయుధాగారంగా ఉండాలి. -ఎఫ్.డి.రూజ్వెల్ట్

ప్రజా పరిపాలనకంటే విశేష ధర్మం ఉందా? -మహాభారతం

చౌకైన చెడ్డ పాలన అన్నది ప్రజాస్వామ్యంలో మనం గావిస్తున్న రాజకీయ ప్రయోగం. -జార్జి బెర్నార్డ్ షా

ప్రజాస్వామ్యం చిట్టచివరకు నియంతృత్వంలోకి అడుగు పెడుతుంది. - ప్లేటో

ప్రజాస్వామ్యం యొక్క అర్థం "నేను మీ అంత మంచివాణ్ణి" అనికాక, “మీరు నా అంతటి సజ్జనులు”అని. -రెవరెండర్ థియోడర్ పార్కర్

సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు. -అంబేద్కర్

ప్రజాస్వామ్యం అంటే చర్చ ద్వారా జరిగే ప్రభుత్వం. ప్రజలు మాట్లాడకుండా నీవు పరిపాలించినప్పుడు అది శక్తివంతమైన ప్రభుత్వం అవుతుంది. –అట్లీ

గతంలో ఏనాడూ లేనంత భయంకరంగా నేటి ప్రజాస్వామ్యం విషమ పరిస్థితులలో ఉంది. -ఛార్లెస్ ఫ్లెడ్ చర్ డోల్

విద్యలేని ప్రజాస్వామ్యం విచిత్రమైన వంచన. -అబ్రహం లింకన్

మన ప్రజాస్వామ్యం కులీన పాలన వంటిదికాగా, మన కులీన పాలన ప్రపంచంలోనే ఉత్తమ ప్రజాస్వామ్యం వంటిది. -మెకాలే

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కాని, దాని బరువును చూడలేకపోవటం దాని దౌర్బల్యం. -విలియం రాల్ఫ్ ఇంగే

ప్రజావాక్కు దైవవాక్కు. –ఆల్ సుయిన్

ఈ భూప్రపంచంలో పరిపూర్ణ ప్రజాస్వామ్య స్థాపన అసాధ్యం. -ఎడ్మండ్ బర్క్

చెవిటి ప్రభుత్వం, మూగ ప్రజలు ఉంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లలేదు. -రాజగోపాలాచారి

ప్రజాస్వామ్య యంత్రాంగంలో నడిచే నియంతృత్వం మహా ప్రమాదకరం. -జూనియస్

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కాని గమ్యాలు కావు. -నెహ్రూ

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజా ప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది. -బెంజమిన్ డిజ్రాయలి

ప్రజల యొక్క, ప్రజలచేత, ప్రజల కొరకు నిర్వహించబడే ప్రభుత్వం ప్రజాస్వామ్యం. -అబ్రహం లింకన్

ప్రజాస్వామ్యంలో మెజారిటీకి బలం ఉంటుంది కాని, మైనారిటీలకు హక్కు ఉండడం దయనీయం. - హెన్రిక్ ఇబ్సన్

ప్రతి మనిషిలోని అంతర్గత శక్తిని బయటకు తీసే ప్రజాస్వామ్యంలో నాకు విశ్వాసం ఉంది. -ఉడ్రోవిల్సన్

సాధారణ ప్రజలలో అసాధారణ లక్షణాలు ఉంటాయన్న నమ్మకం పైనే ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంటుంది. -హ్యారీ ఎమర్సన్ పోర్టిక్

ప్రజాస్వామ్యం అంటే చదువురాని వాళ్ళ ప్రభుత్వం. నియంతృత్వం అంటే మంచి చదువు నేర్వనివాళ్ళ పాలన. –చెస్టర్ టన్

మైనారిటీల హక్కులను పరిరక్షించలేని ఏ ప్రజాస్వామ్యమూ పదికాలాలపాటు మనుగడ సాగించలేదు. -రూజ్ వెల్ట్

ప్రజావాణి దివ్యవాణి. -గాంధీజీ

అవినీతిపరులైన కొందరిచే నియమించబడే పద్ధతిని తొలగించి, అసమర్థులైన అత్యధికులచే ఎన్నుకునే ప్రక్రియను ప్రవేశపెట్టేదే ప్రజాస్వామ్యం. -జార్జి బెర్నార్డ్ షా

ప్రతికూలత

ప్రతికూలత యొక్క ప్రయోజనాలు మధురంగా ఉంటాయి. - షేక్స్పియర్

చాలామంది ప్రతికూలతను సహించగలరు కాని, తిరస్కారాన్ని మాత్రం భరించలేరు.-ఫుల్లర్

ప్రతికూలతను మించిన విద్య లేదు. -డిజ్రాయలి

ప్రతిజ్ఞ

ప్రతిజ్ఞ చేయడం, పెద్ద ప్రతిజ్ఞ చేయడం ప్రచారానికి ఆయువు వంటిది. - శామ్యూల్ జాన్సన్
అది చేస్తాను, ఇది చేస్తాను అని ప్రతినలు చేయకు. అది నీ శక్తిని ప్రదర్శించకపోగా, నీ వెనుక నీవే పరుగెత్తేటట్లు చేస్తుంది. -ఫుల్లర్
మన ఆశల కనుగుణంగా ప్రతిజ్ఞ చేస్తాం; భయాల కనుగుణంగా పనులు చేస్తాం. -లా రోష్ ఫోకాల్డ్

ప్రతిభ

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడతాయి. -సిమ్మన్స్
ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది. -బ్లెస్సింగ్ టన్
అసూయతో అలమటిస్తున్నప్పటికీ, అభినందించడం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని కల్పించడమే అసాధారణ ప్రతిభకు చిహ్నం. -రోష్ ఫోకాల్డ్
ప్రతిభ పుట్టుకతో వస్తుందే కాని బోధన ద్వారా అలవడదు.-డ్రైడెన్
ప్రతిభ అంటే శ్రమ, శ్రద్ధ మాత్రమే. -హొగార్త్
సహనానికి నిర్వచనమే ప్రతిభ. -బఫన్
నీవు ప్రతిభాశాలివి అయితే తప్ప- అందరకూ అర్థమయ్యేటట్లు మాట్లాడటం ఉత్తమం.- ఆంథోని హోప్
ప్రతిభాశాలికి కొన్ని సమయాలలో ఉత్సాహపరచేవారు అవసరమైనప్పటికీ, సాధారణంగా అతనికి ప్రతిబంధకాలే అవసరమవుతాయి. -లాంగినస్
ఏది చేయాలో చేసేది ప్రతిభ; ఏది చేయగలదో చేసేది సామర్థ్యం . - బుల్వర్ లిట్టన్
అసాధారణ బాధల ఫలితమే ప్రతిభ. -లాంగ్ ఫెలో
ప్రతిభకొక్క దానికే పరిమితం అవడమే కాక, దానిని కూడా సరిగ్గా ఉపయోగించు కోకపోవడంలోనే జీవితపు దురదృష్టం ఉంది. –ఎడ్గార్ డబ్ల్యు. వర్క్
గురి వల్ల గొప్ప విలుకాడు అవుతాడే కానీ పొదిలో ఉన్న బాణాల వల్ల కాదు. -థామస్ ఫుల్లర్
ప్రతిభలు భేదించుతాయి. అడవులను నేను నా వీపుపై మోయలేనట్లే, నీవు బాదంకాయల్ని కొరకలేవు. -ఎమర్సన్
ఏకాంతంలో ప్రతిభ అభివృద్ధి చెందినట్లే. ప్రపంచపు రణగొణ ధ్వనుల మధ్య వ్యక్తిత్వం ఎదుగుతుంది.- గోధే
మనిషి మనసు కొత్త కొత్త చిగురులు తొడుగుతూ ఉండటమే ప్రతిభ. -వినోబాభావే

ప్రతిభకు గీటురాయి పరిపక్వత కాదు, కల్పనాశక్తి మాత్రమే. –ఆర్థర్ కోయిస్టలర్

ఏ కొందరో కాదు, మనలో ప్రతి మనిషీ తనలో ఉన్న ప్రతిభను, భగవంతుని తేజస్సును వ్యక్తం చేయడానికే పుట్టాడు. -నెల్సన్ మండేలా

క్లిష్టమైన దాన్ని సులభంగా మార్చడమే ప్రతిభ. -సి.డబ్ల్యు.సెరమ్

ప్రారంభించడానికి చేసే సాహసంలోనే ప్రతిభ అంతా నిండి ఉంది. -యూజిన్ వేర్

బలవంతులకు పుట్టుకతోనే ధైర్యం వస్తుంది. ప్రతిభకు వయసుతో పని లేదు. -భర్తృహరి

చక్కని ప్రతిభకు సరైన తోడ్పాటునివ్వటం.... ప్రతిభను సృష్టించినంత ప్రత్యేక విషయం. -ఎడ్గార్ డబ్ల్యు. వర్క్

ప్రతీకారం

ప్రతీకారం క్రూరమైన న్యాయం. -ఫ్రాన్సిస్ బేకన్

అశ్లీలమైన పాపాన్ని నీవు పరిశుభ్రపరచలేవు. భరించడంలో సాహసి లక్షణం కన్పిస్తుందే కాని, ప్రతీకారం తీర్చుకోవడంలో కాదు. - షేక్ స్పియర్

నీచమైన మనసు యొక్క నీచమైన ఆనందం ప్రతీకారం. -జువెనల్

నిన్ను గాయపరచిన వ్యక్తి నీకన్నా బలవంతుడు కావచ్చు లేదా బలహీనుడై ఉండ వచ్చు. అతను బలహీనుడైతే క్షమించు, బలవంతుడైతే ఆత్మ రక్షణ గావించుకో, - సెనెకా

ఉదాత్తంగా జీవించడమే ఉత్తమ ప్రతీకారం. - జార్జి హెర్బర్ట్

కార్మికులు పెట్టుబడిదారుల పై రకరకాల ప్రతీకారాల్ని తీర్చుకుంటారు. - చేగువేరా

ప్రతీకారం చెవిటిది. - షేక్ స్పియర్

ఎవరినైనా దెబ్బ తీయదలచినప్పుడు అవతల వ్యక్తి ప్రతీకారం తీర్చుకోవటానికి అవకాశం లేనంత గట్టిగా దెబ్బతీయాలి. - మాకియవెల్లి

ప్రతీకారం కన్నా ఖరీదైంది, పనికిమాలింది మరొకటి లేదు. -విన్స్టన్ చర్చిల్

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.-బేకన్

ప్రతీకారం తీయగా ఉంటుంది ముఖ్యంగా స్త్రీలకు. -లార్డ్ బైరన్

ప్రతీకారం సంకుచిత స్వభావానికి నిదర్శనం. -జువెనల్

ప్రతీకారం ఒక విధమైన ఆటవిక న్యాయం వంటిది. దాని వైపుకు మానవ ప్రకృతి ఎంత ఎక్కువగా పరుగిడుతుందో, దానిని తుడిచి పెట్టడానికి చట్టం అంత ఎక్కు వగా కృషి చేయాలి. -బేకన్

ప్రారంభంలో ప్రతీకారం తృప్తిగా, తీయగా ఉంటుంది. ముందుకెళ్ళే కొద్దీ అది వగరుగా, చేదుగా విషతుల్యమౌతుంది.-మిల్టన్

పగ సాధింపు చర్యలు ఆపితే నిన్నటి శత్రువులు రేపటి స్నేహితులు కాగలరు. -గాంధీజీ

ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి. -ఫ్రాన్సిస్ బేకన్

చెడుకు ప్రతీకారం చెడుద్వారానే తీర్చుకోవడం తమ హక్కు అనుకుంటారు మానవులు. అలా చేయలేకపోతే వాళ్ళ స్వేచ్ఛకు భంగం వాటిల్లినట్లు బాధపడతారు. -అరిస్టాటిల్

ప్రతీకారం అనే వంటకాన్ని బాగా చల్లారిన పిదపనే భుజించాలి. -ఆంగ్ల సామెత

ప్రతీకారం కాదు, పరివర్తన ముఖ్యం. -స్వామి గోపాల్

ప్రపంచం

ఈ మొత్తం విశ్వం ఒక పెద్ద మొత్తంలోని అణువు.– యజుర్వేదం

విశ్వం స్వయంశక్తి గలది. అది అనంతం. -నిరాద్ సి.చౌదరి

ఈ విశ్వం నాకు అర్థమైందని గొప్పలు చెప్పను. అది నా శక్తికి మించిన విషయం. ప్రజలు వినయంగా ఉండాలి. –కార్లైల్

విశ్వం దేవుళ్ళను తయారుచేసే యంత్రం. - హెన్రీ బెర్లిన్

ప్రపంచం ఒక అందమైన పుస్తకం. మనిషి ఓపికతో దాని పుటలు తిరగేసి నేర్చుకో వాలేగాని, అందులో అపూర్వమైన అనేక.- గోల్డోని

జ్ఞానసందేశాలు అందుకోవచ్చు. 'యద్దృశ్యం తన్నశ్యం' కన్పించేదంతా నశిస్తుంది. -భగవద్గీత

ఈ లోకాన్ని అందంగా, ఆనందంగా వుంచాలని ఎప్పుడూ తలచవద్దు. - స్వామి వివేకానంద

ఈ ప్రపంచంలో స్థిరపడడానికి స్థిరపడినట్లు కన్పించే ప్రయత్నాలన్నీ చెయ్యాలి. - రోష్ ఫోకాల్డ్

వింతైన ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోలేము. దానిని సరిదిద్దడానికి దేవుడు ప్రయత్నించడు, మనం ప్రయత్నించలేము అన్న దానితో మాత్రం మనందరం ఏకీభవిస్తాము. -ఆర్థర్ హూగ్ క్లా

ఈ ప్రపంచంలో జీవించే అర్హత పొందడానికి మనిషి తన ఉన్నత లక్షణాలను తొలగించుకోవాలి. -జాన్ కీట్స్

ప్రపంచాన్ని సరిదిద్దాలని కృషి చేయడాన్ని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదు. -మోలియర్

ఈ ప్రపంచానికి దూరంగా గాక, అందులో జీవించడమే నిజమైన క్రియాశీలక చర్య. -స్వెట్స్
ప్రపంచాన్ని మరచిపోయినవాడే ఈ ప్రపంచంలో ఆనందంగా ఉండగలడు.-అనటోల్ ఫ్రాన్స్
నీ పురోభివృద్ధికోసం ఈ ప్రపంచం అనే ఒక వ్యాయామశాలను సృష్టించినందుకు భగవంతుణ్ణి కొనియాడు. ఈ ప్రపంచానికి సహాయం చేయగలనని ఎన్నడూ అనుకోవద్దు. -స్వామి వివేకానంద
వదులుగా వున్న దుస్తుల్లా, నీకు వేలాడే ఈ ప్రపంచంలో నీవు జీవించు. -లార్డ్ హాలిఫాక్స్
ఈ ప్రపంచాన్ని గురించి చెప్పినదంతా విశ్వసించు. ఏదీ కూడా అసాధ్యమైనంత చెడ్డది కాదని గ్రహించు. -బాల్జాక్
విరిగిపడిన జాతికి వెన్నుచరుపులీ ప్రపంచపదులు
మరుగునపడిన నీతికి కనుమెరుపులీ ప్రపంచపదులు. -సి.నారాయణరెడ్డి
ఈ ప్రపంచమనే బృహద్గ్రంధాన్ని మీరు తీవ్రంగా అధ్యయనం చేయాలి. మళ్ళీ మళ్ళీ చదవాలి. దాన్ని ఆసాంతం కంఠస్థం చేయాలి. దాని శైలిని అర్థం చేసుకొని మీ సొంతం చేసుకోవాలి. అప్పుడే జీవితం మీ చేతుల్లో ఉంటుంది. -లార్డ్ చెస్టర్ ఫీల్డ్
మనుషులను తయారు చేసే భగవంతుని యంత్రాగారం ఈ ప్రపంచం. - హెచ్.డబ్ల్యు .బీచర్
ఈ సృష్టి భగవంతుడు రచించిన సుందర కావ్యం. దీనికి మృత్యువు, అనారోగ్యం ఉండవు.-అధ్వరణ వేదం
చక్కగా గ్రహించగలిగే వాళ్ళకు ఈ ప్రపంచం ప్రతిరోజూ క్రొత్తగానే కనిపిస్తుంది. -జేమ్స్ రస్సెల్ లోవెల్
అతి చెడ్డదైన, వంకలు తిరిగి తల్లక్రిందులుగ ఉన్న ఈ ప్రపంచంలో భారమైన తప్పులన్నీ ఉపరితలానికి చేరుతాయి. -ఇ.బి.బ్రౌనింగ్.
ఈ అద్భుత అనంతంలో దృగ్గోచర ప్రపంచమంతా అప్రధాన వచనం వంటిదే. -సర్ థామస్ బ్రౌనె
ప్రపంచం ఒక సత్రం కాదు, అదొక ఆస్పత్రి. మరణించడానికే గాని, జీవించడానికి పనికివచ్చే ప్రదేశం కాదది. -సర్ థామస్ బ్రౌనె.
అరణ్యం వంటి ఈ ప్రపంచంలో ప్రతి చెట్టు పైన కన్నీరు కారుతుంటుంది. -థామస్ హుడ్
ఈ ప్రపంచం దురదగొండి చెట్టు వంటిది. దానిని కదిపితే కంపరమెత్తిస్తుంది. బిగుతుగా పట్టుకుంటే, అదేమీ చెయ్యదు. -ఓవెన్ మెరిడిత్
సగం ప్రపంచానికి మిగతా సగం ఎలా జీవిస్తుందో తెలియదు. –రాబ్ లైస్
జ్ఞానం-పడవ నడిపే సరంగు, ధ్యానం-గాలి, ప్రవర్తన-పడవ. ఈ మూడింటి సమ్మేళనం ద్వారా జీవులు ప్రపంచ సాగరాన్ని దాటుతారు. -వర్ధమాన మహావీరుడు

ఒకే దేవుడు, ఒకే చట్టం, ఒకే ధాతువు, దూరంగా జరిగే ఏకైక దైవ సంఘటనల మూలంగా ఈ సృష్టి అంతా కదులుతుంది. -టెనిసన్

ఈ ప్రపంచమంతా గొప్ప వ్యక్తుల శవమందిరాలే. -తూసిడైట్స్

ఫ్రెంచివాళ్ళు చెప్పినట్లు ప్రపంచంలో మూడు లింగాలు ఉన్నాయి స్త్రీలు, పురుషులు, మతాధికారులు. - సిడ్నీస్మిత్

విరుద్ధమైన ప్రయోజనాల నడుమ జరిగే సంఘర్షణే ప్రపంచం. -హాన్స్ జె.మార్గెంథో

ఈ ప్రపంచమంతా ఒక చక్రం స్థితిలో ఉన్నది. -సీన్ వోకాసె

ఈ ప్రపంచం ఒక చదరంగం. దృగ్గోచరాలన్నీ పావులు, ప్రాకృతిక శాసనాలు ఆ క్రీడకు సూత్రాలు. -థామస్ హెన్రీ హక్స్‌లీ

విశ్వం గొప్ప యంత్రంలా కాక, గొప్ప ఆలోచనలా ఉంటుంది. -సర్ జేమ్స్ జీన్స్

విశ్వంలో అతిచిన్న రేణువునుంచీ అన్నీ మహాద్భుతాలే. -వాల్ట్ విట్మన్

ప్రపంచంలో చెడుకు, సంఘర్షణలకు కారణాలు రెండు - మనిషి స్వార్థ పరత్వం, అధికార దాహం. -హాన్స్.జె.మార్గెంథో

ఈ ప్రపంచం స్వభావం వింతగా ఉంటుంది. మంచి చేసిన వాళ్లనే అది ముంచుతుంది. -గాలిబ్

ఈ ప్రపంచం నీకు ఏమి యిచ్చిందనే విషయాన్ని వదిలివేసి, ఈ ప్రపంచానికి నీవు ఏమి యిస్తున్నావనే విషయాన్ని గురించి ఆలోచించు. అప్పుడు నీ జీవితానికి సార్థకత చేకూరుతుంది. -హెచ్.డబ్ల్యు.బీచర్

ఠీవి గల ప్రపంచమా ! నేను ఇంటికి పోతున్నాను. నీవు నా స్నేహితుడివి కాదు. అలానే నేనూ నీకు స్నేహితున్ని కాదు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ప్రపంచాన్ని మనం తయారుచెయ్యం, అప్పటికే నెలకొని ఉన్న వ్యవస్థలోకి వచ్చిపడతాం. మనం ప్రయోజకులు కావడానికి వాటికి అలవాటుపడాలి. అంతే. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఈ విశాల విశ్వం ఒక సత్రం. కులమతాల రభస వద్దక్కడ; మమత, సమత కలిగిన మనిషికే తావిక్కడ. -బండ్లమూడి సత్యనారాయణ

ప్రపంచానికి ఎప్పుడూ నీ ముందు భాగాన్నే చూపు. -మోలియర్

విషాదంలో విశాల విశ్వం ఇరుకుగా ఉంటుంది; ఆనందంలో అదే విశ్వం విశాలంగా ఉంటుంది. -దాశరథి

ఈ విశ్వం శత్రువు కాదు, మిత్రుడు కాదు. అదెప్పుడూ తటస్థంగా ఉంటుంది. -జాన్ హేనెస్ హోమ్స్

దైవం యొక్క మహాద్భుత శక్తితో ఈ విశ్వం నిండి వుంది. –హాప్‌కిన్స్

ప్రపంచంలో రెండే రెండు వర్గాలు - దోచుకునే వారు, దోపిడీకి గురయ్యేవారు - కారల్ మార్క్స్
నేను ఏథెన్స్ నగరవాసినీ కాదు, గ్రీకు దేశస్తుణ్ణి కాదు - ప్రపంచ పౌరుణ్ణి. -సోక్రటీస్
అందరూ సంతోషాన్ని కోరుకుంటారు కాని, ప్రపంచంలో అదెక్కడా కనిపించదు.-సెంట్ జాన్ క్రిసోస్టామ్
ఈ జగత్తుకు తల్లిని, తండ్రిని, తాతను, కర్మఫల దాతను, ఓంకారం, వేదాలు - శ్రీ కృష్ణుడు
ప్రపంచం మిధ్య అని తెలుసుకున్న రోజున కోరికలు అదృశ్యమైపోతాయి. -భగవద్గీత

ప్రభుత్వం

పరిపాలనను అతి కొద్దిమంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతులలోను ఉంచరాదు. -చార్లెస్ ఇ.హ్యూబ్స్
విభజించు - పాలించు. -లాటిన్ సామెత
అన్ని ప్రభుత్వాలూ చెడ్డవే. అతి తక్కువగా పాలించేదే ఉత్తమ ప్రభుత్వం. -జాన్.ఎల్.ఓ.సుల్లివాన్
మైనారిటీల హక్కుల్ని రక్షించేందుకు ప్రభుత్వం అస్తిత్వంలో ఉంటుంది. ధనవంతులకు రక్షణ అక్కరలేదు. వారికి శత్రువులు తక్కువ, స్నేహితులు ఎక్కువ. -వెండెల్ ఫిలిప్స్
ప్రభుత్వం అంటే ఉత్త సలహా కాదు. అదొక అధికారం. అది చట్టం సాయంతో బలవంతంగా అమలు అవుతుంది. -వాషింగ్టన్
నిజాయితీగా ఉండడం అనే కళలోనే ప్రభుత్వం అంతా నిండి ఉంటుంది. -థామస్ జఫర్సన్
అత్యుత్తమ స్థితిలో కూడా ప్రభుత్వం ఒక అవసరమైన చెడు వంటిదే. అధ్వాన్న స్థితిలో అది మరింత భరింపరానిదిగా మారుతుంది. -థామస్ పైనే
ఒకని సమ్మతి లేకుండా ఒకనిని పాలించడానికి ఏ వ్యక్తి అర్హుడుకాడు. -అబ్రహం లింకన్
వందలాది పద్ధతుల్లో సుదూరప్రాంతాలను నియంత్రించగల ఛంఘిస్ఖాన్ వంటిది ఆధునిక రాజ్యం. -కె.ఎం.పనిక్కర్
ఆదర్శప్రాయమైన ప్రభుత్వం క్రింద ఉన్న దేశంలో పేదరికం ఉండడం సిగ్గుచేటు. ప్రభుత్వం చెడ్డదైతే ధనవంతులవడం సిగ్గుచేటు. -చైనా సామెత
పరిపాలనలో పాల్గొనడానికి బుద్ధిమంతులు నిరాకరించి దూరంగా ఉంటే, దుష్పరిపాలన క్రింద జీవితం గడిపే శిక్షను వారు అనుభవించవలసి ఉంటుంది. - ప్లేటో
తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు. -నెపోలియన్

ప్రభుత్వ రూపాల కొరకు వెఱ్ఱివెంగలప్పలను పోట్లాడుకోనిమ్ము, ఏ ప్రభుత్వమైతే చక్కగా పరిపాలిస్తుందో అదే ఉత్తమ ప్రభుత్వం. -పోప్

అతి తక్కువగా అధికారం చలాయించేది ఉత్తమ ప్రభుత్వం. అతి ఎక్కువ వసతులు సమకూర్చేది అత్యుత్తమ ప్రభుత్వం. -వాల్ట్ విట్మన్

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో, అదే ఉత్తమ ప్రభుత్వం. -జరిమి బెంథామ్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ వుండేదే మంచి ప్రభుత్వం. –గ్లాడ్స్టన్

ప్రభుత్వం, సహకారం అన్ని విషయాలలోను జీవిత సూత్రాలు. అరాచకం, పోటీ మృత్యు సూత్రాలు. -జాన్ రస్కిన్

మనుషుల చేతనో, వార్తాపత్రికల చేతనో పరిపాలించబడే ప్రభుత్వం క్రింద మనం ఉన్నాం. -వెండెల్ ఫిలిప్స్

మనుషులకు ఉన్నట్లే రాజ్యాలకు కూడా శైశవ దశ, యౌవనం, వృద్ధాప్యం, మరణం ఉంటాయి. -లాండర్

ప్రజలు ఎలాంటి ప్రభుత్వానికి అర్హులో, అలాంటి ప్రభుత్వమే వారికి లభిస్తుంది. -జోసఫ్ డిమెయిస్త్రీ

సమాజ శ్రేయస్సు అన్న సాకుతో వ్యక్తులను విధేయులుగా మార్చటానికి రాజ్యం చేసే కృషి చిట్టచివరకు ఆ వ్యక్తులను నిరుపయోగ జీవులుగా మారుస్తుంది. -జె.ఎస్.మిల్

నీవు కోరుకున్న వాటినన్నిటినీ ఇవ్వగల్గినంత పెద్ద ప్రభుత్వం వస్తే నీకున్న వాటినన్నిటినీ తీసుకుపోగల్గుతుంది కూడా.-గోల్డ్ వాటర్

సంప్రదాయ ప్రభుత్వం అనడం వ్యవస్థీకృతమైన కపటం. -బెంజమిన్ డిజ్రాయలి

ఇపుడు ప్రపంచంలో రెండు రకాల దేశాలున్నాయి- కొన్నింట్లో ప్రజలంటే ప్రభుత్వాలు భయపడగా, మరి కొన్నింట్లో ప్రభుత్వాలంటే ప్రజలు భయపడతారు. -అమోస్.ఆర్.ఇ.పించో

ప్రజలే వేళ్ళు, ప్రభుత్వమే ఫలము. వేళ్ళు తియ్యగా ఉంటేనే ఫలము తియ్యగా ఉంటుంది. -గాంధీజీ

పరిపాలించడం చేతకాని వాళ్ళను విధేయులుగా ఉండనివ్వండి. - షేక్ స్పియర్

ప్రభుత్వ పెత్తనం ఎంత తక్కువ ఉంటే అంత మంచిది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ధర్మాన్ని ఎరుగని పాలకులు తమకు తోడుబోయిన వారికి పదవులిస్తారు. -తిరువళ్ళువార్

ప్రభుత్వ చర్యలు తాత్కాలికం. ప్రజల మధ్య సంబంధాలు శాశ్వతం. -సమ్మర్ వెల్స్

ప్రభుత్వాలకు గొర్రెల కాపరులు కావాలి, వాటిని వధించే కసాయి వాళ్ళూ కావాలి. -వాల్తేర్

పాలకులు ఎవరూ, ఎప్పుడూ గొప్ప రచయితలను ప్రేమించలేదు. చిన్న చిన్న వాళ్ళనే ప్రేమిస్తారు. -సోల్ జనిట్సిన్
ప్రభుత్వ అధికారాల పెంపును చూచి నేను భయపడుతుంటాను. అందరి అభ్యుదయానికి కారణభూతమైన వారి వ్యక్తిత్వాన్ని అది నాశనం చేసి, మానవాళికి తీరని అపకారం చేస్తుంది. - గాంధీజీ
బలహీనమైన, వివేక రహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలెయ్యాలి. -గాంధీజీ
ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం. -వివేకానంద
చట్టాలు లేకుండా ప్రభుత్వాలు ఉండగలవుకాని, ప్రభుత్వాలు లేకుండా చట్టాలు ఉండవు. -రస్సెల్
విధానం అమలు కోసం యంత్రాంగం ఉంటుంది కాని, యంత్రాంగం కోసం విధానం ఉండదు. –లెనిన్
పరిపాలించడం కన్నా పాలించబడటం మంచిది. -థామస్ ఎ.కెంపిస్
దుష్టుడైన రాజు పాలనలో ఉండడం కంటే పులి గుహలో నివసించడం మేలు. -కన్ఫ్యూషియస్
మనల్ని మనం పరిపాలించుకునే పద్ధతి నేర్పే ప్రభుత్వమే అన్నింటిలోకి ఉత్తమ ప్రభుత్వం.-గోథె
ప్రవర్తన భావం మారేది, స్వభావం మారనిది. -అమ్మ
మనిషి స్వభావం ఔషధ మొక్కలవైపు కాని, కలుపు మొక్కలవైపు గాని పయనించవచ్చు. అందుకే కొన్నింటిని నీరుపోసి పెంచి పోషించాలి, మిగతా వాటిని నాశనం చేస్తుండాలి. -బేకన్
అదృష్టం పైన గాక ప్రవర్తనపై ఆధారపడు. -పబ్లియస్ సైరస్
మానవుని ప్రవర్తన అతని వ్యక్తిత్వానికి ప్రతిబింబం వంటిది. అతనిని గురించి ఇతరుల అభిప్రాయమే ఆతని యశస్సు, ప్రవర్తన అతనిలో ఉండగా, కీర్తి ఇతరుల ద్వారా సంక్రమిస్తుంది. ప్రవర్తన వస్తువు అయితే, ఖ్యాతి నీడ వంటిది. -హెచ్.డబ్ల్యు . బీచర్
ప్రవర్తన పరిపూర్ణంగా విజ్ఞానవంతమైన మనశ్శక్తి. -నొవాలిస్
మానవునికి విద్య కన్నా ప్రవర్తన అత్యంత అవసరం. అది మానవునికి ఉత్తమ రక్షాకవచం. -స్పెన్సర్
ప్రవర్తన చెట్టు వంటిది కాగా, ఖ్యాతి నీడ వంటిది. నీడ మన ఊహ అయితే, చెట్టు యదార్థమైనది. -అబ్రహం లింకన్
ప్రవర్తనయే ప్రారబ్ధం. -నొవాలిస్

పర్వతం ప్రదేశాన్ని మార్చిందంటే నమ్మవచ్చునేమో కాని, మనిషి తన ప్రవర్తనను మార్చుకున్నాడంటే మాత్రం నమ్మశక్యం కాదు. -మహొమెట్

నీవు దృఢంగా నిలబడే విషయాల పై నీ ప్రవర్తన, జారిపోయే అంశాల పై నీ ఖ్యాతి నిలబడతాయి. -రాబర్ట్ క్విలన్

నీ సహచరుల స్వరాన్ని కూడా పరిగణనలోకి తీసుకో. -చెస్టర్ ఫీల్డ్

ఎక్కువ వివరణలు ఇవ్వకు. తనను తాను సమర్థించుకోలేని ప్రవర్తన సమర్థనీయం కాదు. -ఎఫ్.డబ్ల్యు.రాబర్ట్ సన్

తన స్వభావానికి అనుగుణమైన పరిస్థితులు ఉన్నవాడు అదృష్టవంతుడు; అయితే తన స్వభావాన్ని పరిస్థితులకనుగుణంగా తీర్చిదిద్దుకోగలవాడు ఉత్తమోత్తముడు. -హ్యూమ్

జీవితానికి గమ్యం ప్రవర్తనయే కాని, ఆనందం కాదు. -హెచ్.డబ్ల్యు.బీచర్

విజ్ఞులు హేతువు ద్వారాను, సామాన్యులు అనుభవం ద్వారాను, మందబుద్ధులు అవసరాల ఆధారంగాను, అల్పులు పశుబుద్ధితోను నడుస్తారు. -సిసిరో

సాధారణంగా ప్రతివ్యక్తి చాలా నియమాలకు, తనను మాత్రం మినహాయింపుగా భావిస్తాడు. -జాన్ కీట్స్

గొప్ప అతిథిని గౌరవిస్తున్నట్లే అందరినీ గౌరవించు. ఇతరుల నుంచి నీవు కోరుకునే మర్యాదను ఇతరులకు కూడా అందజేయి. -కన్ఫూషియస్

సంపద, సత్ప్రవర్తన, చిత్తవృత్తి మనుషుల్ని గొప్పవారిగా చేస్తాయి. -వోవిడ్

మానవుని ప్రవర్తన అతని దుస్తుల వలె మరీ పొడవుగా కాకుండా, మరీ బిగుతుగా కాకుండా, హాయిగా వ్యాయామం చేయడానికి, నడవడానికి వీలుగా ఉండాలి.-బేకన్

ప్రతి వ్యక్తికీ మూడు నడవడిక లుంటాయి. అవి: తాను ప్రదర్శించేవి, తాను కలిగి ఉండేవి, తాను కలిగి ఉన్నట్లుగా భావించేవి. -అల్ఫోన్స్కర్

సత్ప్రవర్తన ననుసరించుట చక్కని ఔషధం. - చాణక్యుడు

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు. -థామస్ ఫుల్లర్

ప్రవర్తన పనికిమాలింది కాదు. అది విధేయత యొక్క ఉన్నత మనస్సు ఫలం. -టెనిసన్

సంఘటనను బట్టి ప్రవర్తన నిర్ణయిస్తాం. ప్రవర్తన యొక్క వివరణయే సంఘటన. -హెన్రీ జేమ్స్

కీర్తి అనేది నీవు తీసుకునేది కాగా, ప్రవర్తన అనేది నీవు ఇచ్చేది. -బేయర్డ్ టేలర్

ఎలాంటి బాధా లేకుండా ఒకని ప్రవర్తనను నియంత్రణ చేయడమే ఉత్తమ నైతికత. - హెర్బర్ట్ స్పెన్సర్

సత్ప్రవర్తన అనే భవనానికి విశ్వాసం పునాది. ఆశ దానిని నిర్మిస్తే, ప్రేమ అలంకరిస్తుంది. -థామస్ కార్లైల్

నైతిక ప్రవర్తనలో నాణ్యత వ్యక్తుల సంఖ్యకు విలోమంగా ఉంటుంది.-ఆల్డస్ హాక్స్లీ

ప్రవర్తన ప్రారబ్ధం లాంటిది. -జార్జ్ ఇలియట్

లక్షల మైళ్ల దూరంలో ఉన్న సూర్యుడు, భూమి మీద ఉన్న పద్మాన్ని వికసింప చేసినట్లు, ఉత్తముడి ప్రవర్తన మనల్ని ప్రభావితం చేస్తుంది. -ఋషి ప్రోక్తం

ప్రవర్తన అనే అద్దంలో ప్రతి ఒక్కరి బింబం కనబడుతుంది. -గోథే

మనపట్ల ఎదుటివారు మంచిగా ప్రవర్తించేదీ లేనిదీ మనవైఖరి పై ఆధారపడి ఉంటుంది. -నెహ్రూ

మంచి నడవడిని మించిన అలంకారం మరొకటి లేదు. -భర్తృహరి.

మానవుని చౌరవను, స్వేచ్ఛను హరించడం ద్వారా అతని ప్రవర్తనను, నడవడిని తీర్చిదిద్దలేము. -అబ్రహం లింకన్

అహింస, సత్యం, అస్తేయం (దొంగిలించకుండుట), బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే అయిదు వ్రతాల ద్వారా సక్రమమైన నడవడి సిద్ధిస్తుంది.- జైన దర్శనము

ప్రవర్తనలోని ఆమోదయోగ్యమైన అంశం గౌరవించ బడుతుంది. గౌరవాన్ని అందుకున్నదే ఆమోదయోగ్యమవుతుంది. -సిసిరో

నీవు నిటారుగా నిలబడితే చాలు, నీ నీడ వంకరగా ఉన్నా దిగులు లేదు. -వైబ్ సిడ్జ్

చిన్న చిన్న గౌరవ మర్యాదలు, ఆదరాభిమానాలు సామాజిక జీవితంలో కనబరచడం ద్వారా మన స్వభావానికి నిండుదనం వస్తుంది. -కెల్లీ

మానవులంతా సమానులే, పుట్టుకతో గాక ప్రవర్తన వల్లే తేడా ఏర్పడుతుంది. -వాల్తేర్

ఎవ్వరూ చూడనప్పుడు ఎలా ప్రవర్తిస్తావో అదే నీ నిజమైన స్వభావం. -యూపీ

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది. -బెంజమిన్ డిజ్రాయలి

ప్రశంస

నీ అభినందనలు తెలిపిన ప్రతిపర్యాయం దానికి కారణాలను కూడా వివరించు. అప్పుడే వివేకి మెప్పుకు, పొగడ్త రాయుళ్ళ ఇచ్చకాలకు, అవివేకుల అభినందనలకు మధ్యగల వ్యత్యాసం తెలుస్తుంది.-స్టీలే

పురుషుణ్ణి పరోక్షంలోను, స్త్రీని ప్రత్యక్షంగాను అభినందించు. -సామెత

అందరూ శ్లాఘించిందాకా మాట్లాడని వ్యక్తి యొక్క ప్రశంసకు విలువ ఉండదు. చంటిబిడ్డల, చిన్నారుల ముద్దుమాటల ఆధారంగా ప్రశంసలకు పదును పెట్టారు. -బైబిల్

ప్రతి మనిషికీ కావలసింది ప్రశంసలే. -అబ్రహం లింకన్

అభినందించడం అనే ఏకైక కళ మాత్రమే నాకు తెలుసు. -లార్డ్ బైరన్

ఎవ్వరూ అభినందించని ప్రదేశంలో అధిగమించటానికి ఆరాటపడటం నిరుపయోగం. -జార్జ్ లైట్

ఆలోచించు, అభినందించు.- స్వామి గోపాల్

శబ్దాలన్నింటిలో మధురమైంది ప్రశంస. –క్సెనోఫాన్

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి. -ఫ్రాంక్లిన్

అర్థమైన వాళ్ళందరూ అభినందించారు. మిగిలిన వారందరూ వారిని అర్థం చేసుకున్నారు. -ఫ్రయడ్

అర్హతలేని వాడిని ప్రశంసించడం గాడిదకు సిల్కు జీను తొడగడమే.-కుర్దిష్ సామెత

తను చేసే ప్రతి పనికి పదిమంది నుంచి ప్రశంసలు అందుకోవాలని ఆరాటపడటమే మనిషి యొక్క గొప్ప బలహీనత. -విలియం జేమ్స్

ప్రశంస పన్నీరు లాంటిది, దాన్ని వాసన చూసి వదిలేయాలే కాని, తాగుతూ కూర్చోకూడదు. -జాన్ బిల్లింగ్స్

పెద్దగా ప్రశంసించి మెల్లగా నిందించాలి. - కేథరిన్ (రష్యా)

ఇతరులు నిన్ను విమర్శ చేయమంటారు కాని, నీ నుంచి వారు కోరుకునేది ప్రశంస మాత్రం -సోమర్ సెట్ మామ్

మూర్ఖుల నుండి ప్రశంసలు పొందేకన్న, బుద్ధిమంతుల చేత తిట్లు తినడం మిన్న.-షేక్స్పియర్

ప్రశంసవల్ల మంచివాళ్ళు మరింత మంచివాళ్ళుగా, చెడ్డవాళ్ళు మరింత చెడ్డగా మారతారు. -ఫుల్లర్

ప్రశాంతత

ప్రశాంతత చేతనే విజయం అంకురిస్తుంది. మండే ఇనుమును(కోపాన్ని) కోసే శక్తి చల్లటి ఇనుముకు ఉంది. -బార్బడోస్ అడ్వకేట్

ఎల్లప్పుడూ ప్రశాంతత లభించాలంటే అన్నివేళలా మనస్సును అదుపులో పెట్టుకో. -బార్బడోస్ అడ్వకేట్

ప్రశాంతత అంత ఆనందం మరొకటి లేదు. -టెనిసన్
ప్రశాంతమైన మనస్సే విలువైన మూలధనం. -స్వామి శివానంద
ఈ అనంత అంతరిక్షాల (స్వర్గాల) అద్భుత ప్రశాంతత నన్ను భయకంపితుణ్ణి చేస్తుంది. -బ్లెయిసే పాస్కల్
పర్వత శిఖరాల పైన ప్రశాంతత ఉంటుంది.-గోథె
ప్రశాంతత వలన గొప్ప ప్రయోజనం ఉంది. ఇతరులకు కోపం వచ్చినపుడు వారి కోపంతోనే వారిని జోకొట్టవచ్చు. -జార్జ్ హెర్బర్ట్
శాంతంగా, నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం. -స్వామి వివేకానంద
సంతోషాన్ని ఇచ్చేది సంపదకాదు. ప్రశాంతమైన మనస్సు మాత్రమే. -జె.కార్టిన్
ఆందోళనల మధ్య ఆరగించిన విందుకన్నా, ప్రశాంతంగా తీసుకున్న ఫలమే మంచిది. -ఏసప్
గాలిపటాలు గాలివాలుగా ఎగరవు; వ్యతిరేకంగా ఎగురుతాయి. ఏ మనిషి దారిలోనూ పూర్తి ప్రశాంతత ఉండదు. - జాన్ నీల్

ప్రశ్న

ప్రశ్నను ఇరువైపుల నుంచి చూసేవాడు ఏమీ చూడలేడు. -ఆస్కార్ వైల్డ్
ప్రశ్న ప్రగతికి మూలం. -నార్ల వెంకటేశ్వరరావు
ప్రశ్నలేని జగత్తు ప్రశ్నార్థకం. -నార్ల వెంకటేశ్వరరావు
ప్రశ్నించడం గౌరవనీయుల మధ్య జరిగే సంభాషణా పద్ధతి కాదు. -శామ్యూల్ జాన్సన్
పిరికి ప్రశ్నకు ఎప్పుడూ లభించేది ఆత్మవిశ్వాసం గల జవాబే. -డార్లింగ్ బేరన్
ప్రశ్న వేసినవాడు కొన్నిసార్లు అవివేకి అనిపించుకోవచ్చు. అసలు ప్రశ్నయే వేయనివాడు జీవితాంతమూ అవివేకిగానే మిగులుతాడు. -చైనా సామెత
వృద్ధులు, యువకులు ఏ విషయం అడిగినా జవాబు చెబుతారు. ఆ ఇరువురి మధ్యలోని వారికి ఎదురయ్యేది అన్నీ ప్రశ్నలే. . -జోష్ బిల్లింగ్స్
ప్రశ్న ఉదయిస్తే అక్కడ ఆలోచనా బీజం పడినట్లే. ఆ బీజం త్వరలో మహావృక్షం కాక మానదు.- గురూజీ ప్ర.జ.

ప్రసంగాలు

నీ జేబులో అతని చెయ్యి పెట్టుకొని, అతని నాలుకను నీ చెవిలోనూ అతని విశ్వాసాన్ని నీ సహనం పైన ఉంచేవాడు ఉపన్యాసకుడు. -ఆంబ్రూస్ బియర్స్
వక్తృత్వంలో కళను మరుగుపరచడమే గొప్ప కళ అవుతుంది.- స్విఫ్ట్

ఉపన్యాస కళలో ప్రధమ సూత్రం వక్త శ్రోతలకు నచ్చచెప్పినట్లు కన్పించాలి. అది అతని జీవశక్తితో మాత్రమే సాధ్యపడుతుంది. ఎక్కువ మాటలతో ఏమీ చెప్పకుండా ఉండగలవాడు అత్యంత గౌరవమైన, ఉపన్యాసకునిగా గుర్తింపబడతాడు. -శామ్యూల్ బట్లర్

ప్రతి వక్త సంక్షిప్తంగా ఉండటం నేర్చుకోవాలి. పెద్ద ఉపన్యాసాలు వక్తకు ఆనందం కలిగించినప్పటికీ, శ్రోతను చిత్రవధ చేస్తాయని తెలుసుకోకపోవడం అజ్ఞానం అవుతుంది. -ఫెల్థాన్

వక్త కాని, రచయిత కాని తన భావాల కన్నా, మాటలను క్లుప్తం చేయలేనంత కాలం విజయం సాధించలేరు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఒక వక్త 'ఇంక...దీర్ఘ ప్రసంగాన్ని క్లుప్తం చెయ్యాలి' అన్నాడంటే అప్పటికే బాగా జాప్యం జరిగిందన్న మాట. -డాన్ హెరాల్డ్

ఉపన్యాసకులు చెప్పే మాటల కన్నా, ఉపన్యాసకుని పైనే దృష్టి సారించేవారు ఎప్పుడూ నిరాశచెందరు. -లవటర్

ప్రసంగానికి ముఖ్య సూత్రాలు నాలుగు - స్పష్టంగా మాట్లాడటం, హృదయం లో నుండి మాట్లాడటం, చెప్పవలసింది చెప్పడం, అలా చెప్పిన తర్వాత ముగించడం. - ట్రైయా ఎడ్వర్డ్స్

చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది. -రోష్ ఫోకాల్డ్

ఉద్రిక్త క్లుప్తతయే వక్తృత్వం. - సెసిల్

మాటలలో ఎంతటి వాగ్ధాటి వున్నదో, శబ్దంలో, కళ్ళలో, కవళికలలో కూడా అంతే వాగ్ధాటి ఉన్నది. -రోష్ ఫోకాల్డ్

క్లుప్తతయే ప్రసంగానికి ఉత్తమ భూషణం.-సిసిరో

కళలన్నింటికి వాగ్ధాటి యజమానురాలు. -సెసిల్

స్త్రీలను ఆకర్షించడానికి చక్కని ప్రసంగాన్ని మించింది లేదు. -రవీంద్రనాద్ టాగూర్

ఏమీ చెప్పకుండా ఉండడానికి, కొన్ని విషయాలు చెప్పడానికి టైం ఉంటుంది గాని, అన్ని విషయాలు విధిగా చెప్పవడానికి టైం అంటూ ఉండదు. -లాటిన్ సామెత

చెప్పేదేమీ లేకున్నా ప్రసంగిస్తూనే ఉండే వ్యక్తి కన్నా భయపడాల్సిన క్రూరమృగాలు ఏవీ కన్పించవు.-స్విఫ్ట్

బూటకపు వైద్యుడు ఉపయోగించే చికిత్సా పద్ధతుల వలె, కౌశలం గల ఉపన్యాసకుడు పదాలను ఉపయోగించడం కన్నా హేయమైనది మరొకటి ఉండదు. -డి ఫెనోలాన్

వదరుబోతులతో వాదానికి దిగకు. వాగ్ధాటి అందరకూ ఉన్నప్పటికీ వివేకం కొందరికే ఉంటుంది. -కాటో

ప్రసంగం ప్రేమ వ్యవహారం వంటిది. అవివేకి కూడా దానిని ప్రారంభించవచ్చు. కాని, దానిని అందంగా ముగించడానికి అద్భుతమైన నేర్పరితనం అవసరం. -ఒక ఫ్రెంచి రచయిత

ఉన్నతమైన వ్యక్తి ప్రసంగాలలో నిరాడంబరంగా ఉన్నప్పటికీ, కార్యాచరణలో దానిని అధిగమిస్తాడు. -కన్ఫూషియస్

పదిమందిలో ప్రసంగించేటప్పుడు మూడు విషయాలు గుర్తుంచుకోవాలి: 1) అంశంలోకి పోవడం. 2) అంశాన్ని నీలోకి తెచ్చుకోవడం. 3) శ్రోతల హృదయాలలోకి అంశాన్ని ఎక్కించడం. -అలెగ్జాండర్ గ్రెగ్

చెప్పదలచిన దానిని గురించి పూర్తిగా ఆలోచించు గాని, ఆలోచించిందంతా చెప్పకు. ఆలోచనలన్నీ నీవే అయినా, నీ మాటలన్నీ నీవిగా మిగలవు. -డెలాని

పోట్లాటలు ముగుస్తాయి కాని, ఉపయోగించిన పదాలు మరణించవు. తన భావాలకు మారువేషం వేయడానికే మనిషికి మాటలు ఇవ్వబడ్డాయి. -టాలిరండ్

ప్రసంగంలో ప్రధానమైన అంశాలు మూడు: ఎవరు చెప్పారు, ఎలా చెప్పారు, ఏమి చెప్పారు. వీటిలో చివరిది అత్యంత ప్రధానమైనది. –జాన్ మార్లో

నాలుక ఉక్కు కాదు. అయినా అది కోస్తుంది. -జాన్ హేవుడ్

మూసుకున్న నోట్లోకి ఏ ఈగా దూరలేదు అన్న ఫిలిప్పైన్స్ సూక్తి అంటే నాకు మహా ఇష్టం. -థియోడర్ రూజ్వెల్ట్

సారవంతంగా చెప్పడం మంచి వక్త లక్షణం. -శ్రీహర్షుడు

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు. -తుకారాం

విషయం పై పూర్తి అధికారమున్న వ్యక్తి గొప్ప వక్తగా ఎదగటం సులభం. -లాయిడ్ జార్జ్

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ వ్రాతవల్ల సంభవించలేదు, నోటి మాట ద్వారానే అవి సాధ్యం.- హిట్లర్

పనులను నెరవేర్చగల్గినదే అతి గొప్ప ఉపన్యాసం. వాటిని ఆలస్యం చేసేది అతి చెడ్డ ఉపన్యాసం. -డి.యల్.జార్జ్

ఉపన్యాసాలివ్వడం బిడ్డల్ని కనడం వంటిది. సంకల్పించడం తేలిక, వెలువరించడం కష్టం. -ఆంగ్ల సామెత

ప్రసంగం యొక్క పరమావధి నచ్చచెప్పడమే గాని, సత్యాన్వేషణ కాదు. -మెకాలే

గురిచూసి చేసే ఉపన్యాసాల కన్నా, గురిచూసే తుపాకి గుండ్లు నయం. -ఓటోవాన్ బిస్మార్క్

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు, ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహించడమే మంచిదని భావిస్తాడు. -శామ్యూల్ జాన్సన్

నిశ్శబ్దానికి చిన్న మార్పు ప్రసంగం. -జార్జి మెరిడిత్

ఉపన్యాసంలోని విలువైన భాగాలు విరామాలే. -రాల్ఫ్ రిచర్డ్ సన్

మనిషి తన తప్పులను సమర్థించుకోడానికే ఆలోచనలను ఉపయోగిస్తాడు. తన ఆలోచనలను దాచి పెట్టుకోడానికే ప్రసంగాలు చేస్తాడు.- వాల్తేర్

ప్రసంగం అంటే నాగరికతయే. ప్రసంగం పరిచయాన్ని కాపాడుతుంది; నిశ్శబ్దం వేరుచేస్తుంది. -థామస్ మాన్

మాట్లాడటం, ఉపన్యాసాలివ్వడం ఒకటి కాదు. మాట్లాడటం, బాగా మాట్లాడటం అనేవి రెండు విషయాలు. -బెన్ జాన్సన్

నీవు చెప్పదలచుకున్నది ఇరవై నిమిషాల్లో చెప్పలేకపోతే, ఇంక సంగం ఆపేసి ఇంటికి వెళ్ళి ఒక పుస్తకం వ్రాయి. -బ్రాబజాన్ బేరన్

అద్భుతమైన ఉపన్యాస చక్రవర్తులను కలిగి ఉండటమే ఈ దేశం యొక్క దౌర్భాగ్యం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

నీవు నాతో మాట్లాడదలచుకుంటే ముందుగా నీ పదాలను నిర్వచించు. -వాల్తేర్

ఉపన్యాసం యొక్క ముఖ్య ప్రయోజనం మన భావాలను దాచుకోవటానికే గాని, బహిరంగం చేయటానికి కాదు. -గోల్డ్ స్మిత్

చక్కగా ప్రసంగించగలను అన్నది ఒక బహుమతి కాదు. అది ఆత్మవిశ్వాసం. -విలియం జెర్నింగ్స్ బ్రియాన్

నా ఉపన్యాసాలతో నేనే మత్తెక్కిపోయాను. -బెంజమిన్ డిజ్రాయలి

ఒక లక్ష్యంతో చేసే యాత్ర వంటిది ప్రసంగం. -డేల్ కార్నిగే

కార్యం అంటే వాగ్ధాటి. అజ్ఞానుల చెవులకన్నా, వాళ్ళ కళ్ళు చాలా విజ్ఞానవంతంగా ఉంటాయి. - షేక్స్పియర్

వివేకంతో కూడిన ప్రసంగం బ్రహ్మాండమైన వాగ్ధాటి కంటే విలువైనది. -బేకన్

తన ఉపన్యాసం ఎప్పుడు ఆపాలో తెలిస్తే ఉపన్యాస కళలో సగం కళ అబ్బినట్లే. -డేల్ కార్నిగే

టక్కరి ఉపన్యాసం పిచ్చివాని చెవిలో నిద్రిస్తుంది. - షేక్ స్పియర్

పదిమందికి ఆమోదయోగ్యంగా ప్రసంగించడం ఒక గొప్ప కళ, అదొక అద్భుత వరం, అది గుర్తింపు తెస్తుంది, సామర్థ్యాన్ని పెంచుతుంది, ఆత్మవిశ్వాసం కల్గిస్తుంది. -చాన్సే డెప్యు

మన ఖడ్గాలే మనకు ఉపన్యాస కేసరులు. – మార్లో

అధికంగా ఇమ్మని దేవుణ్ణి ప్రార్థించు. -అఖిలస్
ప్రార్థించాలన్న కోర్కె ప్రార్థన వంటిది. - జార్జస్ బెర్నవోస్
మన ప్రార్థనలలో భగవంతుడు మనకు తండ్రి అని చెబుతూ, మన నిత్యజీవితంలో ఇతరులను మన సోదరులుగా చూడకపోతే, ఆ ప్రార్థనల వలన ప్రయోజనం ఏముంది? -స్వామి వివేకానంద
దైవాన్ని భక్తితో ఆరాధించేవాళ్ల ప్రార్థనలు ఎన్నడూ నిష్ప్రయోజనం కావు. –బర్న్
దైవాన్ని ఆరాధించేవాళ్లు ఉపవాసాలు ఉంటూ పరిశుభ్రంగా ఉండాలి. ఆత్మను పటిష్టపరుస్తూ, శరీరాన్ని బక్క చిక్కనివ్వాలి.-చాసర్
దేవదూత పాపి కొరకు ప్రార్థిస్తే, పాపి తన కొరకే ప్రార్థిస్తాడు. -ఛార్లెస్ డికెన్సన్
కోరినవారందరు పొందుతారు; దర్శించదలచిన వారందరు దర్శిస్తారు. -బైబిల్
ఏది కావాలని ప్రార్థిస్తావో అది నిజంగా లభించినట్లుగానే విశ్వసించండి. అంతే. అది నీకు లభిస్తుంది. -బైబిల్
ఆలోచనలు లేని మాటలు స్వర్గం దరిచేరవు. -షేక్ స్పియర్
నా అంతరాత్మను అందంగా తీర్చిదిద్ది, బాహ్యమైన నా సంపదలన్నింటిని నా అంతరాత్మతో పొంతన పరచుము దేవా! -సోక్రటీస్
ప్రపంచం ఊహించలేని రీతిలో ప్రార్థన ద్వారా పెక్కు పనులు జరుగుతాయి. -టెనిసన్
మనల్ని శిక్షించదలచినపుడు దేవుళ్లు మన ప్రార్థనలకు బదులు చెబుతారు. -ఆస్కార్ వైల్డ్
ప్రేమించిన వ్యక్తితో పెండ్లి జరిపించమని కొందరు ప్రార్థిస్తారు. పెండ్లాడిన వ్యక్తిని ప్రేమించేట్లు చేయమని నేను ప్రార్థిస్తాను. -రోజ్ పాంటర్ స్టోక్స్
నిజాయితీతో కూడిన ప్రార్థన పర్వతాలను సైతం కదిలిస్తుంది. - గాంధీజీ
మధురమైన హృదయ స్పందన లేనిదే ప్రార్థనా సమయంలో పెదవులు విజయం సాధించలేవు. -హెరిక్
అహంకారాన్ని నిర్మూలించడంలో ప్రార్థన ఎంతగానో ఉపకరిస్తుంది. -వినోబాభావే
ధైర్యమే అన్నింటినీ మించిన ప్రార్థన. - గౌతమ బుద్ధుడు
ప్రార్థన అంటే యాచించడం కాదు, అది ఆత్మ అందించే పిలుపు. - గాంధీజీ
ప్రార్థనా గీతాల ఘోషతో స్వర్గ ద్వారాలను పటాపంచలు చేయవచ్చు. -టెనిసన్
ప్రార్థన చేసే సమయంలో హృదయం లేని పదాలు కాదు, పదాలు లేని హృదయం కావాలి. - బనియన్
తమలోని ఈశ్వర చైతన్యాన్ని మేల్కొల్పటానికి తపన పొందే ప్రతివారూ ప్రార్థన పై ఆధారపడక తప్పదు. - గాంధీజీ

తన బలహీనతలను, అనర్హతలను అంగీకరించడమే ప్రార్థన. - గాంధీజీ

సత్కార్యమే అత్యుత్తమ ప్రార్థన. - రాబర్ట్ ఇంగర్‌సాల్

ప్రార్థించడం అంటే పనిచేయడమే. పనిచేయడం అంటే ప్రార్థించడమే. - లాటిన్ సూక్తి

దుఃఖంలో ఉన్నప్పుడు, అవసరమొచ్చినప్పుడు నీవు ప్రార్థిస్తున్నావు. సంతోషంగా ఉన్నప్పుడు, అవసరం లేనప్పుడూ ప్రార్థించగలవా? -ఖలీల్ జిబ్రాన్

ప్రార్థన ఉదయం తలుపులు తీసే తాళం చెవి, సాయంత్రం తలుపులు మూసే గొళ్లెం. - గాంధీజీ

ధనాగారానికి తాళపు చెవి లాంటిది ప్రార్థన. - గాంధీజీ

ఆత్మకు ఆహారం ప్రార్థన. -గాంధీజీ

భగవంతునితో చేసే సంభాషణయే ప్రార్థన. -క్లిమెంట్ అలెగ్జాండ్రియా

భగవంతునితో నీవు మాట్లాడుతుంటే అది ప్రార్థన. భగవంతుడే నీతో మాట్లాడుతుంటే అది ఉన్మాదం. -థామస్ జాస్

అంతరాత్మ యొక్క వినమ్ర పూర్వకమైన కోరికయే ప్రార్థన. -మాంట్ గొమరీ

దీపమనే మాట పలికినంత మాత్రాన చీకటి తొలగుతుందా? ఏకాంతంలో భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తే ఈ (భగవత్) ఉపదేశాల మర్మం తెలుసుకుంటావు. -రామకృష్ణ

ప్రార్థన నుంచి ఒక మనిషి కొత్తగా జన్మించాడు అంటే, అతడి ప్రార్థనలు ఫలితాన్ని సాధించాయని అర్థం. -జార్జ్ మెరిడిత్

దేవుని పేరిట సొమ్ము గ్రహించే వారే ఎక్కువ. కొద్దిమంది మాత్రమే ఆత్మ సాక్షాత్కారానికి ప్రార్థిస్తారు. - పి.బి.రోజెస్

మనం పూర్తిగా ప్రార్థన పైనే ఏకాగ్రత చూపినప్పుడు, మనసు మన మాట వింటుంది. - ఏకనాథ్ ఈశ్వరన్

ప్రార్థన ఏ మాత్రం వ్యర్థం కాదు కాని, అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థం కాదు. -గాంధీజీ

మనుషుల్ని, పక్షుల్ని, జంతువుల్ని బాగా ప్రేమించే వాడే బాగా ప్రార్థన చేయగల్గుతాడు. - కోలరిడ్జ్

మంచి మనసుతో పనిచేసే వాడికి ప్రార్థనతో పనిలేదు. అది వ్యాపారాన్ని చెడగొడుతుంది. – థామస్ వొట్వే

నేను కావాలని ప్రార్థించింది భగవంతుడు నాకు ఇవ్వలేదు. అది నేను ఆశించినంత బాగాలేదు.- జొహన్నా స్పైరీ

మనుషుల ప్రార్థనలు వారి కోరికల జాడ్యానికి ప్రతీకలు కాగా, వారి మతాలు వారి విజ్ఞాన జాడ్యానికి సంకేతాలు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
దేవుని ప్రార్థిస్తూ మారణాయుధాలను అందించు. -హోవెల్ ఫోర్గి
నాలోని అంధకారాన్ని తొలగించి ప్రకాశవంతం చేయి. -మిల్టన్
ప్రభూ! నీకు ధన్యవాదాలు - నేను ఇతర మానవులవలె లేనందుకు. -బైబిల్
నాచుట్టూ ఉన్న వాళ్ల తప్పులు పట్టుకోలేనంత అంధునిగా, మరింత జాలిగలవానిగా చెయ్యి. -ఎడ్గార్.ఎ.గెస్ట్
కార్యశీలమైన యుగంలో గ్రుడ్డి ఆరాధన ఎంత మాత్రం విలువలేనిది. అది తరచు ఇబ్బందికరంగా, బాధాకరంగా ఉంటుంది. -గాంధీజీ
ఒక్క మొక్కను నాటడం సంవత్సరం పొడవునా చేసిన ప్రార్థనతో సమానం. -టర్కిష్ సామెత
ఓ భగవాన్! ఈ రోజు నేనెంత పని ఒత్తిడిలో ఉన్నానో నీకు తెలుసు. నేను నిన్ను మరచిపోయినా, నీవు మాత్రం నన్ను మరువవద్దు. -సర్ జాకోబ్ ఆస్ట్‌లే
సామాన్యులు ప్రార్థించరు, యాచిస్తారు. -జార్జి బెర్నార్డ్ షా
రోగి ఉన్న గది భక్తి శ్రద్ధలు నిండిన ప్రార్థనాలయం. -హెలెన్ కెల్లర్
ప్రార్థనకు ముఖ్యమైనది హృదయం కాని, కంఠం కాదు. – గాంధీజీ

ప్రేమ

కౌగిలిలో కనుమూసిన ప్రియురాలి పెదవి కలకాలం కోరదగ్గ దేవేంద్ర పదవి. -ఆరుద్ర
ప్రేమ సులభమైనది కాదు అదొక అగ్ని ప్రవాహం. దానిలో మునిగి ప్రవహించాలి. -జిగర్ మురాదాబాద్
ప్రేమ మీద మనకెటువంటి అధికారమూ లేదు. అదొక అగ్ని. అంటించాలనుకుంటే అంటుకోదు, ఆర్పేయాలనుకుంటే ఆరదు. - గాలిబ్
ప్రేమ ప్రారంభంలోనే ఏడుస్తావెందుకు? ముందు ముందు చూడు; ఇంకా ఏమవుతుందో. -మీర్ షేర్
ప్రేమించిన హృదయం నిత్యయౌవనవతి. -అనామిక
ప్రేమించి విజ్ఞతతో ఉండటం అసాధ్యం. -ఫ్రాన్సిస్ బేకన్
ప్రేమ జీవితంలో గొప్ప సుఖం. -సర్.డబ్ల్యు .టెంపుల్
మన ప్రేమే మనల్ని తీర్చిదిద్దుతుంది.- గోథె
ప్రేమ చందమామ వంటిది. అది పెరగకపోతే, తరుగుతుంది. - సెగర్
జీవితం పువ్వు వంటిది, ప్రేమ మకరందం వంటిది. -విక్టర్ హ్యూగో

ప్రేమను, దగ్గును దాచలేము. -హెర్బర్ట్
ప్రేమ విద్య వంటిది. ప్రేమించడాన్ని కష్టపడి నేర్చుకోవాలి. -డి. హెచ్.లారెన్స్
ప్రేమ ఒక పర్యాయం వంచించబడినప్పుడు హృదయం మరెప్పుడూ వికసించదు.-థామస్ మూర్
జీవితంలో ప్రధాన ఘట్టం ప్రేమ. -లిటల్టన్
ప్రేమికులు ఎప్పుడూ గడియారం వైపు పరుగెడతారు. - షేక్ స్పియర్
ప్రేమ దేవత శిలలా గ్రుడ్డిది. -ఛాసర్
అత్యాశకన్నా ప్రేమ తెలివైనది. -బేరీ కారన్వెల్
పురుషుడు తరచుగా, తక్కువగా ప్రేమిస్తే, స్త్రీ ఎక్కువగా, అరుదుగా ప్రేమిస్తుంది. -బాస్టా
ప్రేమ బంగారు బుడగలా కలలతో నిండి ఉంటుంది. మేల్కొంటే పగులుతూ, అమితత్వంతో మనల్ని నింపుతుంది.-చాప్ మన్
ప్రేమ ఎప్పుడూ నగరాలలో నివసించదు. గ్రామీణ గృహాలలోనే అది ఆనందం పొందుతుంది. -జాన్ గే
ఔదార్యం యొక్క ఆదర్శమే వివేకం యొక్క ఆదర్శం కూడా. అందరినీ సేవిస్తూ, ఒక్కరినే ప్రేమించు. -బాల్ జాక్
ప్రేమికులు ఎప్పుడూ కలసి ఉన్నప్పటికీ విసుగు చెందకుండడానికి కారణం వారెప్పుడూ తమను గురించి మాట్లాడుకోవడం వల్లనే. మ -రోష్ ఫోకాల్డ్
మొదటి చూపులోనే ప్రేమ అన్న సూక్తిలో నాకు నమ్మకం లేదు. రెండవ మారు చూడాలన్నది నా నమ్మకం. - హెచ్.విన్సెంట్
అందరితో ఒకేలా ఉండేవానిని అందరూ గొప్పగా ప్రేమిస్తారు. - ఎస్.డేనియల్
ప్రేమించటం అంటే హృదయంతో ప్రశంసించడం, ప్రశంసించడం అంటే మనస్సుతో ప్రేమించటం. - టి.గౌరియర్
ప్రేమ భోగయుక్తమైనప్పుడు రక్తిగా, త్యాగయుక్తమైనప్పుడు భక్తిగా, యోగయుక్తమైనప్పుడు ముక్తిగా మారుతుంది. ఆ ముక్తికై మన శక్తి, యుక్తి వెచ్చించాలి. -కొల్లిపర పాండురంగారావు
ఈ లోకంలో 'అనే కాన్ని' దర్శించటం అందరూ చేస్తున్న మహాపాపం. అందరిని 'ఆత్మ'గా దర్శించి ఎల్లరను ప్రేమించు. వేరు వేరు అనే భావాన్ని రూపుమాపు. -స్వామి వివేకానంద
కళ్ళలో తొణికిసలాడి, మాటలలో వ్యక్తమౌతూ, బాహ్యానికి ప్రకటించబడే ప్రేమలో ఎక్కడో ఒక మూల స్వార్థం, కామం దాగి ఉంటాయి. నిజమైన ప్రేమ హృదయంలో నిశ్శబ్దంగా పనిచేస్తుంది. -కొల్లిపర పాండురంగారావు

సంపదలుగాని, పేరు ప్రతిష్టలుగాని, గౌరవ మర్యాదలుగాని, పాండిత్యంగాని పనిచేయవు. ప్రేమ ఒక్కటే నిలిచి ఉంటుంది. కష్టాలు అనే అడ్డుగోడలను చీల్చుకొని పోగలిగేది మంచి నడవడికయే. -స్వామి వివేకానంద
ఇతరులు కూడా 'తానే' కాబట్టి మానవుడు అన్యులను ప్రేమించాలి. -వివేకానంద
పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా ప్రేమిస్తారని చెప్పలేము కాని, వారు బాగా ప్రేమిస్తారని మాత్రం చెప్పగలం.-దూబే
ప్రేమ అన్నింటినీ జయిస్తుంది. అది విశ్వవిజేతల హృదయాలనైనా శాశ్వతంగా బంధించి వేస్తుంది. -అశోక చక్రవర్తి
ప్రేమ తెలియని మనస్సు ప్రేతభూమి. -కబీరు
ప్రేమ ఎక్కడ వుంటుందో, త్యాగం అక్కడ వుంటుంది. -సత్యసాయి బాబా
ప్రేమ బిచ్చగాణ్ణి హింసించడం ప్రణయసౌందర్యానికి పాడి కాదు. -గాలిబ్
ప్రేమ నుండి క్షమాపణ చిగురిస్తుంది. -బైబిల్
ప్రేమ మనందరకూ నాయకుడు. మనందరం దానికి దాసులమే. -వర్జిల్
ప్రేమ మరణించినప్పుడు జీవనజ్యోతి ఆరిపోతుంది. -ఎఫ్.డబ్ల్యు.బౌర్ డిల్లాన్
ప్రేమ కావాలని ఆజ్ఞాపించకు. అది అలా దొరకదు. ప్రేమించడం ప్రారంభించు, నీవు ప్రేమించబడతావు. -రాజాజీ
ప్రేమ, ఆశ -ఈ రెండు వాస్తవాలే మనకు కావలసింది. - థామస్ ఏ.హారిస్
ప్రేమ ముగింపును కోరితే, వ్యాపారానికి తలవంచుతుంది.- వోవిడ్
ప్రేమ, నైపుణ్యం కలసి పనిచేస్తే ఓ కళాఖండం లభిస్తుందని ఆశించవచ్చు. -జాన్ రస్కిన్
ప్రేమ, సేవ, దాతృత్వం, వైరాగ్యం అనే పూసలను జీవనసూత్రంలో గుచ్చి మాలగా వేసుకున్నవానికి మరే జపమాలతో అవసరం లేదు.- కబీర్
ప్రేమ రథానికి త్యాగం, సేవ అనేవి రెండు చక్రాలు. -స్వామి సుందర చైతన్యానంద
ప్రేమ - ఏకభావన గల రెండు ఆత్మలు ఒకే దానిలా కొట్టుకునే రెండు హృదయాలు. –వాన్ముంక్
ప్రేమకు నాలుక కళ్ళల్లో ఉంటుంది. -ఫైనెస్ ఫ్లెట్చర్
ప్రేమ అమ్మ వంటిది. వృద్ధాప్యంలో వస్తే మరీబాధగా ఉంటుంది. -జెరాల్డ్
ప్రేమ గొప్ప ఫిరంగిదళం వంటిది. - రిచర్డ్ క్రాషా
ప్రేమ పలచబడినపుడు లోపాలు చిక్కబడతాయి. -స్వామి చిన్మయానంద
ప్రేమ చేసే పనిని శృంగారాన్ని, శృంగారం చేసే పనిని ప్రేమను చేయమని బలవంతం చేయకూడదు. -మేరి మెక్లార్తి

ప్రేమ అంటే నిట్టూర్పులు, కన్నీళ్ళు. - షేక్ స్పియర్
ప్రేమ కత్తి లేకుండా పరిపాలిస్తుంది, చట్టం లేకుండా బంధిస్తుంది. -సత్యసాయి బాబా
ప్రేమ ఉజ్వల దీపకళిక వంటిది. రెండు చేతులు అడ్డు పెట్టుకొని రక్షించుకుంటూ వస్తేనే అది నిలుస్తుంది. లేకపోతే ప్రమాదం తప్పదు.-లత
ప్రేమ ఫలితంగా వచ్చే బాధలన్నీ అన్ని ఆనందాలకన్నా తియ్యనైనవి. - జాన్ డ్రైడెన్
ప్రేమ అన్నది అజ్ఞానులకు గల జ్ఞానం, జ్ఞానులకు గల అజ్ఞానం. శామ్యూల్ జాన్సన్
ప్రేమ అవిశ్రాంతంగా తిరుగుతుంటుంది. అనంతమైన ప్రేమ మధురమైన వలయంలోనే తిరుగుతూ ఉంటుంది. -జార్జి హెర్బర్ట్
ప్రేమ కేవలం కల్పన, భావనాస్థితి కాదు. శారీరక ఆకర్షణకు అతీతమైన, చైతన్యమైన ఉత్కృష్ట స్థితి అది. -బార్బడోస్ అడ్వకేట్
ప్రేమ సోమరులకు వృత్తి; పని వత్తిడి ఉన్న వారికి కాలక్షేపం. -బుల్వర్ లిట్టన్
ప్రేమను తీసివేస్తే ఈ భూమి సమాధిలా తయారవుతుంది. -ఆర్. బ్రౌనింగ్
ప్రేమ ఆల్జీ బ్రా లెక్క వంటిది. ఎన్ని వరుసలు వేసినా సమీకరణంలో రెండు - వైపులా సమానంగా ఉంటుంది. -ఎమర్సన్
ప్రేమ హెచ్చరిక చేస్తే భయం ఎగిరిపోతుంది. -జాగే
ప్రేమను మించిన కీర్తి, ద్వేషాన్ని మించిన శిక్ష లేవు. -లోప్ డి వేగా
ప్రేమకు నమ్మకం, స్నేహానికి అవగాహన అవసరం. -ఆబెల్ బోనార్డ్
ప్రేమ గుడ్డిది. తాము చేసే తప్పిదాలను ప్రేమికులు చూడలేరు. - షేక్ స్పియర్
ప్రేమను పుస్తకాలలోనికి ఎక్కించడం బహుశా న్యాయమే కావచ్చు. బహుశా అది. మరెక్కడా జీవించలేకపోవచ్చు. -విలియం ఫాక్నర్
ప్రేమను గురించి విని ఉండకపోతే చాలామంది ప్రేమలోకి దిగేవారే కాదు. -లా రోష్ ఫోకాల్డ్
ప్రేమ త్యాగాన్ని కోరితే, స్వార్థం ప్రేమను కోరుతుంది. -వి.ఆర్
ప్రేమకు భయం అంటే ఏమిటో తెలియదు. ప్రేమయందు ఏవీ అడ్డురావు. భగవంతుడంటే ఎవరోకాదు, ప్రేమయే భగవంతుడు. -స్వామి వివేకానంద
అతడు ప్రేమను ద్వేషించి వేటను ప్రేమిస్తాడు. - షేక్ స్పియర్
ప్రేమలాగా బలంగా, వేగంగా ఏ తీగకూడా బంధించలేదు. -బర్టన్
ప్రేమకు జబ్బు పట్టినప్పుడు దాన్ని భయంకర మరణానికి ఆహుతి చేయడమే మంచిది. -జార్జి ఎథర్జ్
ప్రేమించు సుఖముకై ప్రేమించు ముక్తికై
ప్రేమించు ప్రేమకై ఏమింక వలెనురా! -బసవరాజు అప్పారావు

ప్రేమపూరితమైన చిన్న చిన్న చర్యలు, చిన్న చిన్న మాటలు భూమిని స్వర్గధామంలా ఆనందమయం చేస్తాయి. - జూలియా ఎ.ఎఫ్.కార్నె

ప్రేమ వచనాలచే సర్వప్రాణులు సంతసిస్తాయి. కనుక ప్రేమ భాషణయే మంచిది. అయినా మాట్లాడటానికి దారిద్ర్యమెందుకు. -చాణక్యుడు

ప్రేమ కళ్ళతో కాక, మనసుతో చూస్తుంది. అందుకే ప్రేమ దేవత గ్రుడ్డిదని వర్ణించారు. - షేక్ స్పియర్

ప్రేమతో పరిపాలించడం మానవత్వం, అన్యాయంతో పాలించడం అనాగరికం. - ప్రేమ్ చంద్

ప్రేమ అనే పాస్పోర్ట్ ఉంటే కానీ ముక్తి అనే వీసా దొరకదు. -మాతా అమృతానందమయి

ఒకరిని నిరసించటం తేలిక. కాని ప్రేమించటం ఆరోగ్యకరం. - రాధాకృష్ణన్

మన చుట్టూ ఉన్న ప్రజానీకాన్ని ప్రేమించటం చాలా గొప్ప భక్తి. -స్వామి చిన్మయానంద

మనమంతా ప్రేమ భావంతో, సోదర భావంతో నివసించగలిగితే ఈ ప్రపంచం యొక్క ఆకారాన్ని మార్చి, దానిని నూతన ప్రపంచంగా తీర్చిదిద్దవచ్చు. - గాంధీజీ

యదార్థమైన ప్రేమ భావం జంతువులతో స్నేహం వలననే కలుగుతుంది. -నెహ్రూ

అమర సౌందర్యానికి మానవుల ఆత్మ పొందే ఆకలియే ప్రేమ. -సోక్రటీస్

ఇంతవరకూ నేను ప్రేమించలేదు. అయినా ప్రేమ అంటే నాకు ప్రేమే. దేనిని , గురించి ప్రేమించాలో ప్రేమతోనే ఆలోచించాను. - సెయింట్ ఆగస్టీన్

కన్నీటికడలి పైన సంవత్సరాల పరుగులతో కొలవని జీవితమే ప్రేమ అవుతుంది - జేమ్స్ మాంట్ గోమరి

శృంగారంకన్నా అధికమైన విలువగలది, యింకా దుర్లభమైనది ప్రేమ. శృంగారాను భవానికి శరీరానుభవం ముఖ్యం. ప్రేమ వీటన్నింటినీ మించిన లయం, ఏకత్వం. -చలం

ప్రేమ గొప్పగా ఉన్నచోట భయం చిన్న అనుమానంగా ఉంటుంది. చిన్న భయాలు పెద్దగా ఎదిగినప్పుడు గొప్ప ప్రేమ జనిస్తుంది. - షేక్ స్పియర్

నిన్ను ఎవ్వరూ ప్రేమించకపోతే అది తప్పకుండా నీ తప్పే. -డాడ్రిడ్జ్

ప్రేమను గురించి నీవు మాట్లాడదలిస్తే నెమ్మదిగా మాట్లాడు. - షేక్ స్పియర్

జలాశయాలు నదులతో, నదులు సముద్రం కలుస్తాయి. ఈ ప్రపంచంలో ఏదీ ఒంటరిగా ఉండదు. ప్రతిదీ మరొకదానితో కలుస్తుంది. అలానే మనిద్దరం దేనికి కలవకూడదు? – పి.బి.షెలీ

కొంత సమయం ఒకదానిని, మరికొంత సమయం ఇంకొక దానిని ఎందుకు ప్రేమిస్తానో నాకు తెలియదు కాని, ఎప్పుడూ నేను ఏదో ఒకదానిని ప్రేమిస్తూనే ఉంటాను. -జార్జి హెర్బర్ట్

ప్రేమకు తీవ్రత, ధైర్యం ఉన్నాయి. అది దూరంగావున్నా గాయపరచగలదు. వాడి, వేడి బాణాలు వేయగలదు. -జార్జి హెర్బర్ట్

తెలివిగా ప్రేమించడం అన్నది ఆ భగవంతునికే తెలియాలి. - ఎడ్మండ్ స్పెన్సర్

నేను నిన్ను ప్రేమించలేదు; నిజంగా ప్రేమించలేదు. అయినా నీవు కన్పించకపోతే నాకెంతో బాధగా ఉంటుంది. -నార్టన్

అనిత్య వస్తువైన ప్రేమకు అజరామరమైన విలువ ఉన్నది. – పేట్‌మోర్

అన్నింటికీ అధినాయకుడు ప్రేమ. -సర్ వాల్టర్ స్కాట్

ప్రేమికుల కళ్ళు చాలా శక్తివంతమైనవి. అలానే వారి చెవులు కూడా. -సర్ వాల్టర్ స్కాట్

ప్రేమికులు దూరమయిన కొద్దీ పెరిగేది, దగ్గరయిన కొద్దీ తరిగేదీ ప్రేమే. - గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

ప్రేమించటం, ప్రేమను పొందటం మానవ జీవితపు పరనూవధి. -చిన్మయానంద

ఈ జగత్తులో ప్రేమకు తప్ప ప్రతిదానికి పరిమితి ఉంది. -సత్యసాయి బాబా

ప్రాణానికి ప్రేమే జీవం. అది లేనివారి దేహం అస్థిపంజరం. తిరుక్కురళ్

ఏకత్వం యొక్క వెల్లడింపే ప్రేమ. -స్వామి అభేదానంద

మగువను, మద్యాన్ని, మధురగీతాన్ని ప్రేమించలేనివాడు తన జీవితకాలం పిచ్చి వాడిగా జీవిస్తాడు. -మార్టిన్ లూథర్

గోప్యంగా ఉండలేనప్పుడు ప్రేమ తన ఆనందాన్ని కోల్పోతుంది. -ఆస్ట్రాబెన్

తెరమీదగాక, మానవుడు మరెక్కడా ప్రేమకొరకు మరణించని ఈ యుగంలో నివసిస్తున్నందుకు ఆ భగవంతునికి ధన్యవాదాలర్పిస్తున్నాను. -జాన్ డ్రైడెన్

నా శరీరంలో ఏదో నన్ను ప్రేమించమని నెడుతుంది. నేను ప్రేమిస్తున్నానని నాకు తెలుసు. ఎందుకు ప్రేమిస్తున్నానో, ఎలా ప్రేమిస్తున్నానో మాత్రం నాకు తెలియదు. -అలెగ్జాండర్ బ్రోమ్

మనము ఎప్పుడూ ప్రేమించబడకపోతే ఇతరులను ఎన్నడూ ప్రేమించలేము. - థామస్ హారిస్

పురుషునికి ప్రేమ జీవితంలో ఓ భాగమైతే, స్త్రీకి ప్రేమే జీవితం. -లార్డ్ బైరన్

అన్నిటినీ నేను ప్రేమించాను గనుకనే అర్థం చేసుకోగలిగాను. -టాల్ స్టాయ్

ప్రేమ అనేక బాధలతో కూడిన జబ్బు వంటిది. -శామ్యూల్ డేనియల్

దేవుడు ప్రేమ అన్నది నిజమే. మరి పిశాచి ప్రేమ ఎంత భయంకరంగా ఉంటుంది? -శామ్యూల్ బట్లర్

మనం ప్రేమించిన వ్యక్తి దగ్గర లేనప్పుడు ప్రేమ అధికమౌతుంది. -టి.యం.బేలీ

చమురు దీపానికి ప్రాణం పోస్తుంది. ప్రేమ జీవితానికి వెలుగునిస్తుంది. ప్రేమించడం, ప్రేమించబడటం రెండూ జీవితానికి ఓ వరం. -అధరావురపు తేజోవతి

జీవితంలోని బాధ నుంచి, భారం నుంచి విముక్తి కలిగించే ఒక్క మాట..... ప్రేమ. -సోఫోక్లిస్
అంతరంగంలో ప్రేమ లేనప్పుడు మాటల ఆడంబరం దండగ. -కురళ్
పరులకు పెడుతూ, ఇతరుల తప్పులను, పాపాలను క్షమించడం వలన ప్రేమ పెరుగుతుంది. -సత్యసాయి బాబా
ప్రేమతో కూడిన పని ఎంతటిదైనా తూలికలాగా తేలికౌతుంది. -గాంధీజీ
పరిమితమైన మమకారం మానవత్వాన్ని సూచిస్తే సర్వత్రా ఉండే మమకారం మాధవత్వాన్ని గుర్తింపజేస్తుంది.- అమ్మ
అణువులను లెక్కించడం సులభమే కాని, ప్రేమికుని ప్రతిపాదనలను పరిష్కరించడం కష్టం. -షేక్ స్పియర్
మనం ఇతరులకోసం ఏమిచేస్తామో అది మన శక్తికి, మనం ఇతరులకోసం ఏ బాధలను అనుభవిస్తామో అది మన ప్రేమకు నిదర్శనం. -బి.బి.ఎన్.డబ్ల్యు .కాట్
మనస్సు యొక్క అత్యున్నత బలహీనత ప్రేమ. అది చికిత్సలేని జబ్బు వంటిది. -జాన్ డ్రైడెన్
పరిపూర్ణమైన ప్రేమ ఉన్నచోట భయానికి చోటు ఉండదు. -అపోజల్ జాన్
ప్రేమనిస్తే ప్రేమ వస్తుంది. ప్రేమనావేస్తే అది నిలిచిపోతుంది.-గురజాడ అప్పారావు
నేడు ప్రపంచంలో అన్నింటికంటే దుర్భరమైన ఆకలి అన్నం కోసం మాత్రమే కాదు; ప్రేమ కోసం కూడా! -మదర్ థెరిస్సా
మనిషికి ప్రేమరాహిత్యాన్ని మించిన శాపం మరొకటి లేదు. -మదర్ థెరిస్సా
ప్రజలు మానవత్వాన్ని మరచిపోవడం, తోటి మానవుల పై ప్రేమను విస్మరించడం అత్యంత బాధాకరమైన విషయాలు. -మదర్ థెరిస్సా
మనుషులు దూరమయ్యేకొద్దీ హృదయాలు దగ్గరవుతాయి. - డావిసన్
తేనీటిని తీపిపరిచే వస్తువులు ప్రేమ, అపవాదులు. - హెన్రీ ఫీల్డింగ్
ఒక మనిషి ప్రేమ గురించి మాట్లాడితే కొంతమేరకు అతనిని విశ్వసించవచ్చు. ప్రమాణం చేసి చెబితే మాత్రం అతను నిన్ను మోసం చేస్తాడు. –థామస్ ఆట్‌వే
గౌరవించబడటం కంటే ప్రేమించబడటం గొప్పది. -ఆంగ్లసామెత
ప్రేమించడానికి ధైర్యం కలవారికి, బాధపడటానికి కూడా ధైర్యం కావాలి. -ట్రోలోపి
నీ మనసును ప్రేమతో నింపి, ఎదుటివ్యక్తి కళ్ళలోకి సూటిగా చూడు. నీవు అసహ్యించుకున్న వ్యక్తిని ఆలింగనం చేసుకో. -స్వామి చిన్మయానంద
మనసుకుగల సంపద తర్కం. హృదయపు పరిమళం ప్రేమ. ఈ రెండూ ఒకే పదార్థంతో పోతపోసినప్పటికీ అచ్చులు మాత్రం వేరు. -జిడ్డు కృష్ణమూర్తి
దేవుని మీదకాక, అన్నిచోట్ల మనం ప్రేమను వృధా చేస్తాం. - విలియం డన్బర్

ఖడ్గ బలంతోగాక, ప్రేమ బలంతో శాంతిని నెలకొల్పాలి. ప్రేమను మించి , హృదయాలను జోడించగల శక్తి ప్రపంచంలో మరేదీ లేదు. -గాంధీజీ
పురుషులు ఆత్రంగా ప్రేమించి, విశ్రాంతిగా బాధపడతారు.-లార్డ్ బైరన్
ప్రేమికుణ్ణి మానవాళి మొత్తం ప్రేమిస్తుంది. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
జీవితం చిన్నది, ప్రేమ పెద్దది. -టెన్నిసన్
'నన్ను ఎవరూ ప్రేమించరు' అని జనం ఫిర్యాదు చేయడం తరచుగా వింటుంటాం. ప్రపంచం ప్రేమమయం. అయితే మన హృదయాలు ప్రేమను చొరవబడనీయవు. దాని ద్వారం ఎప్పుడూ మూసి వుంటుంది. దాని తాళం లోపలివైపున వుంది కనుక ఆ ద్వారాన్ని నీవు తప్ప మరెవ్వరూ తెరువలేరు. -స్వామి చిన్మయానంద
కోరుకుంటే లభించే ప్రేమ మంచిదయితే, కోరకుండానే లభించేది మరింత మంచిది. -షేక్స్పియర్
ప్రేమను పంచి ఇవ్వడమే నిజమైన స్వేచ్ఛ; ప్రేమను కోరడమే నిఖార్సయిన బానిసత్వం. -స్వామి చిన్మయానంద
సమానుల మధ్య నిరాసక్త వ్యాపారం వాణిజ్యం. నియంతలకు, బానిసలకు మధ్య జరిగే నికృష్ట సమాగమం ప్రేమ. - గోల్డ్ స్మిత్
ప్రేమించడం నేర్చుకుంటే మనం యజమానులమవుతాం. ద్వేషించడం మొదలు పెడితే బానిసలమవుతాం. - డాగోబర్ట్ డి. రూనెస్
స్వర్ణంకన్నా, సంపదలకన్నా ప్రేమ గొప్పది. -జాన్ లిడ్ గేట్
ఈడెన్ తోటలో చెట్లకు యాపిల్ పండ్లలా ప్రేమ దానంతట అదే పెరగదు. దాన్ని మనమే పెంచుకోవాలి. అందుకు మన ఊహాశక్తిని వినియోగించాలి. మిగిలిన వాటిలాగే అది కూడా క్లిష్టమైనపని. - జాయిస్ క్యారీ
భూమికి సూర్యుడు ఎంత అవసరమో, జీవితానికి ప్రేమ అంత అవసరం. -టాల్ స్టాయ్
రెండు అద్భుతాలను ఇచ్చిపుచ్చుకొని, రెండు శరీరాలను ఒక్కటి చేయడాన్నే ఈ సమాజం ప్రేమ అంటుంది. -ఆర్.ఎన్.ఛామ్ ఫోర్డ్
ఆంతర్యంలో ప్రేమదీపం లేనప్పుడు బయటి ఆర్భాటం ప్రయోజన రహితం. -తిరుక్కురళ్
ప్రేమ అంధురాలు కావచ్చు కాని, వివాహంవల్ల దృష్టి తిరిగివస్తుంది. -లిట్సెన్బర్గ్
మనం ప్రేమించేవాళ్ళకు దూరమవటం మరణంకంటే బాధాకరం. -విలియం కూపర్
మనల్ని మెచ్చుకునే వారిని ప్రేమిస్తాం కాని, ప్రేమించేవారిని మెచ్చుకోము. -రోషి
తెలివైనవాళ్ళు ప్రేమను కోరుకుంటే, ప్రేమించే వాళ్ళు తెలివిని కోరుకుంటారు. -షెల్లీ

మనుషుల ప్రేమకే గాదు, వారి అసహ్యానికి కూడా తార్కిక కారణం ఉండదు. -శామ్యూల్ జాన్సన్
బాహ్యంగా ప్రదర్శింపబడే ప్రేమ కాక అంతర్గతంగా వుండే ప్రేమాభిమానాలే మనకు అవసరం. -తిరుక్కురళ్
మహాశక్తిగల అస్త్రం ప్రేమ -స్వామి చిన్మయానంద
ఎన్నడూ ప్రేమించని వ్యక్తి ఎన్నడూ జీవించనట్లే లెక్క. —జాన్ గే
వేగంగా పారే సెలయేరు మహాపర్వతపు గర్భాన్ని చీల్చుకొని పుట్టినట్లుగా, నా హృదయపు బాధామయ లోతులనుంచి ప్రపంచ సుగంధం-ఆనందమయమైన ప్రేమ వెలువడింది. -జిడ్డు కృష్ణమూర్తి
శత్రువునెడగల మిత్రభావమే ప్రేమ. -గాంధీజీ
విశ్వగమనాన్ని ఎదిరించగల శక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉంది. -అరవింద
అంతా ఒకటే అనుకునే వారికి రాగద్వేషాలు లేవు. -స్వామి చంద్రశేఖర సరస్వతి
ఎల్లప్పుడూ ప్రేమించు, నదిలా ప్రవహించు.- లార్డ్ బైరన్
పన్నులు విధించి కూడా ప్రేమను పొందడం; ప్రేమిస్తూ తెలివిగా ఉండటం ఎవ్వరికీ సాధ్యపడదు. -ఎడ్మండ్ బర్క్
తెలివైన వాళ్ళను, తెలివితక్కువ వాళ్ళను అందరినీ సమంగా అంధుల్ని చేసేది ప్రేమ.-మినాండెర్
నేను వ్యామోహాన్ని తప్ప దేనినైనా నిగ్రహించుకోగలను. -ఆస్కార్ వైల్డ్
వల పెరుంగక బ్రతికి కులికి మురిసే కంటె
వలచి విఫలమ్మొంది విలపింప మేలురా! -బసవరాజు అప్పారావు
తమ ప్రేమను ఇతరులకు తెలియపరచేవారు చాలా తక్కువగా ప్రేమిస్తారు. - షేక్ స్పియర్
నిన్ను నీవు ప్రేమించుకోవడం నేర్చుకుంటే ఇతరులు నిన్ను ద్వేషించడం మానివేస్తారు.-బార్బడోస్ అడ్వకేట్
తొలి ప్రేమతో స్త్రీ తన ప్రియుణ్ణే ప్రేమిస్తుంది, ఆ తరువాత ఆమె ప్రేమనే ప్రేమిస్తుంది.-బైరన్
కాలక్షేపంగానైనా సరే, తొలిసారిగా ప్రేమించేవాడు దైవంవంటివాడు.
కాలక్షేపంగానైనా సరే, మరొకమారు ప్రేమించేవాడు పెద్ద శుంఠ. - హేని
నీ జీవితకాలం అంతా ఒకే కొవ్వొత్తి వెలుగుతూ ఉంటుంది అనటం ఎంత నిజమో, నీ జీవితం మొత్తంలో ఒక్కరినే ప్రేమించగలవనడం కూడా అంతే నిజం. -టాల్‌స్టాయ్
ఈ ప్రపంచం చుట్టూ తిరిగేటట్లు చేస్తుంది ప్రేమ. -డబ్ల్యు .ఎస్.గిల్బర్ట్

ఓ ఆనందమయమైన మానవులారా! స్వర్గాన్ని పాలించే ప్రేమ మీ మనస్సులను పాలిస్తుంది. -బోథెస్

ప్రేమ ఇస్తుందే కానీ ఇమ్మని కోరదు. బాధలను సహిస్తుందే కానీ ప్రతీకారం తల పెట్టదు. -గాంధీజీ

తోటివారిచేత నిండు మనస్సుతో ప్రేమించబడేవారే నిజమైన భాగ్యవంతులు. -వినోబాభావే

నిజమైన ప్రేమలో మనిషి తనను తాను మరచిపోతుంటాడు. -స్వామి రామతీర్థ

మనల్ని కష్టపెట్టిన వారిని సైతం ప్రేమించడం మన కర్తవ్యం. -మార్కస్ ఆంటోనియో

ఏ దేశపు రాజకీయాలనైనా నడపడానికి కావలసింది ప్రేమ మీద శక్తి కాని, శక్తి మీద ప్రేమ కాదు. -రామ్ మనోహర్ లోహియా

ఎవరినైనా ఒకరిని ప్రేమించడం మనస్వభావానికి ఉండే అందమైన అవసరం.-జెరాల్డ్

తన శరీరంలో భాగమైన కాళ్ళను, చేతులను మనిషి ఎలా ప్రేమిస్తున్నాడో, సృష్టిలో భాగమైన ప్రతి జీవరాశి మన ప్రేమను పొందే హక్కు కలిగి ఉన్నది. -శాంతిదేవ

ప్రేమమయం కాని మనిషి శ్రమలన్నీ వృధా. -కాళోజి నారాయణరావు

ద్వారం నుంచి దారిద్ర్యం ప్రవేశించినప్పుడు, ప్రేమ కిటికీలో నుంచి పారిపోతుంది. -ఆంగ్ల సామెత

ప్రేమికుల తగాదాలు ప్రేమయొక్క పునఃప్రారంభానికి చిహ్నాలు. -టెరెన్స్

ప్రేమిస్తూ ఉండటాన్ని మనం ప్రేమిస్తాం. -డబ్ల్యు .ఎం.థాకరే

ప్రేమలో పడినప్పుడు ఒకని భావాలను క్షణకాలమైనా విహరింపజేయడం ప్రమాదకరమైన విషయం. - కీట్స్

మనము ఆశ్చర్యంతో, ఆశతో, ప్రేమతో జీవిస్తాము. -విలియం వర్డ్స్‌వర్త్

కారాగారంలో స్నేహితులకు గల మోహమే ప్రేమ. - జార్జ్ సావిల్

ప్రేమతోబాటు అసూయ పుడుతుంది కాని, ప్రేమతో బాటు అది ఎప్పుడూ మరణించదు.-లారోష్ ఫోకాల్డ్

నీ శత్రువులను సైతం ప్రేమించు. -జీసస్

నా ప్రేక్షకులను నేను ప్రేమిస్తాను. - థర్స్ టంప్

మన తొలి ప్రేమ, చివరి ప్రేమ కూడా స్వార్థ ప్రేమే. -బొవీ

ప్రేమ లేనిచోట శాంతి ఉండదు, పవిత్రత లేనిచోట ప్రేమ ఉండదు.-బార్బడోస్ అడ్వకేట్

ప్రేమతో, చిత్తశుద్ధితో ఆర్తునికి పిడికెడు అన్నం పెడితే పొందే ఆనందం పేరు ప్రఖ్యాతుల కోసం కోటి రూపాయలు దానం చేసినా పొందలేవు. -బార్బడోస్ అడ్వకేట్

ఒక్క ప్రేమ వదనం ఎందరో దుఃఖర్తుల హృదయాలకు ఊరటనిస్తుంది. -బార్బడోస్ అడ్వకేట్

తనను కన్నవారి మీదకంటే, తాను కన్నవారి మీద ప్రేమ ఎక్కువ. -మాతృశ్రీ అనసూయాదేవి
రెండు గుండెలు ఏకమైతే రాగం ద్విగుణీకృతమవుతుంది పసుపు సున్నాలు కలిస్తే రక్తవర్ణం పుడుతుంది. -రహీమ్
ప్రేమ యొక్క సంతానం - విరహం, నింద, ఆత్మహత్య, యుద్ధం. -ఉమాపతి పద్మనాభశర్మ
బాధించే ప్రేమ ప్రేమ కాదు. - బార్బడోస్ అడ్వకేట్
ప్రేమ టెలిస్కోప్ ద్వారా చూస్తే, అసూయ మైక్రోస్కోప్ ద్వారా చూస్తుంది.-జోష్ బిల్లింగ్స్

ప్రేరణ

మానవ మనస్సును నడిపించే శక్తులు రెండు -సమాజ సేవ, పాపభీతి. -శామ్యూల్ జాన్సన్
ఒక కార్యం యొక్క నైతికత అది నిర్వహించబడిన ఉద్దేశ్యం పై ఆధారపడి ఉంటుంది. -శామ్యూల్ జాన్సన్
ప్రథమ ప్రేరకాలను విశ్వసించకు; అవెప్పుడూ మంచివే. -టాలిరండ్
మన ప్రథమ ప్రేరకం మంచిది, ధీరోదాత్తమైనది, ఉదారమైనది. అయితే మన ఆలోచనలే దానిని బలహీనపరచి నాశనం చేస్తాయి. -ఎల్.ఎ.మార్టిన్
ప్రేరణ అనేది దానంతటది ఎవరి వద్దకూ నడచిరాదు. -నికొలస్ రోరిక్
ప్రేరణలే మనిషికి జీవితమంతా చీకటే. -కాళోజి నారాయణరావు

ఫలితం

ప్రపంచం ఫలితాలను గూర్చి ఆలోచిస్తుంది కనుక, ప్రసవవేదనను గురించి వర్ణించక శిశువును చూపించు. -ఆర్నాల్డ్ హెచ్.గ్లాసో
అతి చెడ్డ ఫలితానికి సిద్ధమైనప్పుడు నిజమైన మానసికశాంతి లభిస్తుంది. అప్పుడు మనస్తత్వ శాస్త్రరీత్యా శక్తి బహిర్గతం అవుతుంది. -లిన్ యుటాంగ్
సులభంగా వచ్చే ఫలితాల వ్యయం అధికంగా ఉంటుంది. -ఫ్రాన్సిస్ బేకన్
కార్యం దూషించినప్పటికీ ఫలితం క్షమిస్తుంది. –మాకియవెల్లి

ఫాషన్

అనేది ఏమాత్రం భరించలేనిది, అనాకారితనానికి అది ఒక రూపం. అది చాలదన్నట్లు ప్రతి ఆరు నెలలకు ఒకసారి మారుస్తూ ఉండాలి. -ఆస్కార్ వైల్డ్
విచిత్రాన్ని వదిలెయ్యి. పాత పద్ధతులను అనుసరించడంలో కన్నా నూతన పద్ధతులను పాటించడంలోనే తక్కువ ఆడంబరం కన్పించవచ్చు. -జోసఫ్ జాబర్ట్
ఫ్యాషన్ కి దూరంగా ఉండటమంటే ప్రపంచానికి దూరంగా ఉండటమే. -కోలేగా గిబ్బర్

అత్యధిక సంఖ్యాకుల పద్ధతులకనుగుణంగా మనం నడుచుకోవాలే కాని, అందరి దృష్టి మన పై పడేటట్లుగా ప్రవర్తించకూడదు. -మోలియర్

బంగారం

బంగారం దగ్గరుంటే భయం. మరింత బంగారం ఉంటే మరింత భయం. -జాన్ గే

బంగారం వల్లనే సోదరుల మధ్య అసహనం, కుటుంబాలలో వివాదాలు, స్నేహితుల మధ్య వేర్పాట్లు, దేశాల మధ్య యుద్ధాలు కలుగుతాయి. -అబ్రహం లింకన్

బంగారం పై మోజు నీతిమాలిన వ్యభిచారం వంటిది. -ఎడ్వర్డ్ యంగ్

నిలకడ లేకుండా మెరిసే సమస్య బంగారం. -జేమ్స్ గ్రీన్ గర్

బంధువులు

మన ఆత్మీయులెవరో తెలుసుకోవటానికే ఆపదలు కలుగుతూ వుంటాయి. అపోహలు, అపనిందలు జీవన శిల్పానికి తుది మెరుగులు దిద్దే కళాకాంతులు.-కొల్లిపర పాండురంగారావు

అక్కర సమయంలో బంధువులు ఒకరినొకరు ఆదుకోవడం సహజం. -భాస్కరశతకం

ప్రయాణీకునికి వర్తక సమూహం, రోగికి వైద్యుడు, సంసారికి చక్కని భార్య, మరణించినవానికి పుణ్యం చుట్టాలు. -ధర్మరాజు

ఆత్మీయులకు దూరంగా ఉండటం మరణంకన్నా బాధాకరం. -విలియం కూపర్

మనల్ని కావాలనుకున్నవాడే బంధువు. -అమ్మ

ఒరనుంచి తీసిన కత్తివంటి శత్రువుకంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి. -తిరుక్కురళ్

బలహీనత

పెద్దగా బెదిరించేవారు వాటిని అమలుపరచడంలో ఎంతగానో బలహీనంగా ఉంటారు. -కాల్టన్

మూడు విషయాలు మనల్ని బలహీనపరుస్తాయి: ఒకటి పాపం, రెండు భయం, మూడు ప్రయాణం. –టాల్‌మడ్

నాలుగు అంశాలు బాధాకరంగా, ఖాళీగా వుంటాయి: బుర్ర లేని తల, ధర్మం తెలియని హాస్యం, నిజాయితీ లేని హృదయం, డబ్బు లేని పర్సు. -ఎర్లె

కామాతురమైన కోర్కెలతో భోగలాలసునిగా జీవించేవాడు, మితిమీరిన ఆహారం, బద్ధక బ్రహ్మ జీవనం, బలహీన మనస్సు గలవానిని ప్రచండమైన గాలులు దుర్బలమైన చెట్టును పెకలించినట్లు దైవం పడవేస్తాడు. -దమ్మపద

నీవు బలహీనుడవని తలచటం మహాపాపం. -స్వామి వివేకానంద

శారీరకంగా గాని, మానసికంగా గాని, నైతికంగా లేక ఆధ్యాత్మికంగా గాని బలహీనుడవు కాబోకు. -స్వామి వివేకానంద

ఒక వ్యక్తి బలహీనత అందరి బలాన్ని పెంచుతుంది. -పోప్

బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే. -స్వామి వివేకానంద

బలహీనతే అన్ని బాధలకు, మరణానికి కూడా దారితీస్తుంది. -స్వామి వివేకానంద

అశక్తుణ్ణి ఏడ్పించడం అందరికీ సరదా. -చక్రవర్తి రంగస్వామి

బాధలు

మరణం తప్ప మరేదీ మాన్పలేదు జీవిత బాధలను.-గాలిబ్

బాధ నా ముఖచిత్రం.

బాధాగ్నిలో పునీతుడైన మనిషి పాదధూళిలో

మరణానం తరం నేను పాడే స్వేచ్ఛాగీతాన్ని రచిస్తాను. -అజంతా

అవకాశంవున్న సమయంలో తాను నిర్వహించిన తెలివితక్కువ పనుల గురించి మనిషి తన జీవితంలో ఎంతో వ్యధ చెందుతాడు. - హెలెన్ రౌలండ్

మంచివ్యక్తి బాధపడటం అపవిత్రమైనది. -ఎడ్వర్డ్ యంగ్

విచారాన్ని త్రాగుడు ద్వారా తప్ప మిగిలిన అన్ని మార్గాల ద్వారా పారద్రోలాలి.-శామ్యూల్ జాన్సన్

బాధ తీవ్రమయ్యే కొద్దీ, భాష పలచబడుతుంది. -టాల్ మడ్

మరణించేకన్నా బాధపడు అన్నది మానవ ధర్మసూత్రం. -లా ఫౌంటేన్

బాధను ఒక్కడే భరించగలడు కాని, ఆనందించడానికి మాత్రం ఇద్దరు కావాలి. -ఎల్బర్ట్ హబ్బర్డ్

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు. -విలియం బ్లేక్

పునాది లోతుగా త్రవ్వబడితే భవనం ఎత్తుగా తయారవుతుంది. బ్రతుకులో బాధలు అధికంగా ఉంటే జీవితం ఉన్నతంగా తీర్చబడుతుంది. - కొల్లిపర పాండురంగారావు

అరువు తెచ్చుకున్న బాధ అతి త్వరలో నీ స్వంతం అవుతుంది. బాధ నిన్ను బాధ పెట్టేదాకా బాధను బాధ పెట్టకు. -అమెరికా సూక్తి
తన బాధల గురించి యోచించినందువల్ల ఏదైనా ప్రయోజనం వుందని భావించి నప్పుడే వివేకి వాటిని గురించి ఆలోచిస్తాడు కాని, ఇతర సమయాలలో మాత్రం ఇతర విషయాల గురించి ఆలోచిస్తాడు. -బెట్రాండ్ రస్సెల్
నీ బాధలకు కారణం ఏదైనా కావచ్చు, ఎవరైనా కావచ్చు. కాని నీ బాధానివృత్తి కోసం ఇతరులకు హాని తలపెట్టకు. - బుద్ధుడు
ఈ ప్రపంచం బాధలమయమైన రహదారి. బాటసారులులాగా మనం అటు ఇటు సంచరిస్తుంటాము. ఈ ప్రాపంచిక బాధలన్నింటికీ మరణమే ముగింపు. -చాసర్.
మానవాళి పొందే సుఖం ఆనందంలో కాదు, బాధల్లో వుంది. -డ్రైడెన్
ఒక మంట మరొక దానిని కాలిస్తే, ఒక బాధ మరొక ఆవేదనతో ఉపశమనం పొందుతుంది. - షేక్ స్పియర్
బాధాకరమైన ఆనందం క్రమంగా ఆనందాన్నిచ్చే బాధగా మారుతుంది. -ఎడ్మండ్ స్పెన్సర్
బాధలన్నింటి వెనుక నిక్షిప్తంగా ఆధ్యాత్మిక ఆశీస్సులు అణిగి ఉంటాయి. -స్వామి చిన్మయానంద
బాధ లేని బ్రతుకుకంటే చావు నయం. బాధంటే చైతన్యమే. -అమ్మ
బాధలకు గురి అయిన వారే జాలి చూపగలరు. –జాన్ గే
బాధ పడటమన్నదే ఒక మందు. -విలియం కౌపర్
గూఢచారిలాగా బాధలు ఒంటరిగా రావు. సైన్యంలాగా అవి గుంపులుగా వస్తాయి. - షేక్ స్పియర్
శిశువు బాధపట్ల తల్లికి ఆసక్తి, యువకుని బాధపట్ల యువతికి ఆసక్తి, వృద్ధుని బాధ ఎవరికీ పట్టదు. -విక్టర్ హ్యూగో
బాధ నుండి విశ్రాంతి కల్పించడమే ఆనందం. - జాన్ సెల్డన్
బాధలలో ఉన్నప్పుడు దేవుణ్ణి, వైద్యుణ్ణి ఒకేలా ఆరాధిస్తాము. బాధలు తప్పిన తర్వాత దేవుణ్ణి మరచిపోతాము, వైద్యుణ్ణి అలక్ష్యం చేస్తాము. -జాన్ వోవెన్
ఇతరుల బాధలను చూచి చలించటం, వారి లోపాలను దాచి పెట్టడం నాకు నేర్పు. నేను ఇతరుల పై చూపే ప్రేమను నాయెడల కూడా చూపెట్టు. -పోప్
మనందరి బాధలు ఒక్కటే కనుక, ఒకరినొకరు ప్రేమించుకోగలుగుతున్నాము. -జోనథాన్ స్విఫ్ట్
బాధపడటం, బలపడటం ఎంత ఉదాత్త విషయమో తెలుసుకోవాలి. -లాంగ్ ఫెలో

నాకు కన్నీళ్ళు తెప్పించాలని నీవు భావిస్తే ముందుగా నీవు బాధను అనుభవించు. మెరుపు తరువాత పొగను తీసుకురావటం అతని ఆలోచన కాదు. పొగనుండి మెరుపు తీసుకురావాలన్నదే అతని సంకల్పం. -హొరేస్

బాధానివృత్తికి అందరం నిరంతరం కృషి చేస్తుంటాం. కాని అన్ని జబ్బులకు చక్కని మందు మరణం ఒక్కటే. -సర్ థామస్ బ్రౌన్

చింతించటం వల్ల లాభమేమిటి? నీ బాధలన్నింటినీ పాత సంచిలో సర్దుకొని హాయిగా, ఆనందంగా నవ్వడం నేర్చుకో. -జార్జ్ హెచ్.పోవెల్

బాధలలో ఉన్నవారిని బాధించడంవల్ల వారి బాధలు రెట్టింపు అవుతాయి. -డేనియల్ డీఫో

జీవితంలో బాధ తప్పదు. అయితే బాధ అనేది ఐచ్ఛికమైనది. - హెడీ ష్లెఫర్

బాధలన్నీ ఒక్కటే. ఆనందాలే మారుతుంటాయి. ఆనందాలన్నీ బాధలవంటివే. -సర్ విలియం ఎస్. గిల్బర్ట్

బాధ వలన మనిషి గడ్డిపరక కంటే అల్పుడౌతాడు. -మహాభారతం

లోపల ఏడ్వడం కన్నా బయటికి ఏడిస్తే కొంత భారం తగ్గుతుంది. –బార్బడోస్ ఆడ్వొకేట్

మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం. -అంబేద్కర్

మూల్గుతూ, మూల్యం చెల్లించకుండా ఏదీ ప్రారంభం కాదు, ఏదీ అంతం కాదు. - ఇతరుల బాధలలో మనం జన్మిస్తాం, మన బాధలతో మనం మరణిస్తాం. -థామ్సన్

నేను కలసిన ప్రతి ముఖంలో ఒక గుర్తు - బలహీనత గుర్తు, బాధల గుర్తు , కన్పిస్తుంది. -విలియం బ్లేక్

బాధ్యతలు

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి అట్టే ఇబ్బంది ఉండదు. -సర్దార్ వల్లభభాయ్ పటేల్

ఆస్తిగలవానికి బాధ్యతలు, పేదవానికి హక్కులు ఉన్నాయి. -థామస్ ఆక్వినాస్

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది. -గాంధీజీ

నా బాధ్యతను నేను నిర్వహించాను. దేవునికి వందనాలు. - హైరాషియో

ప్రతి ఒక్కరు తన విధిని చక్కగా నిర్వహించాలని ఇంగ్లాండు భావిస్తుంది. -హోరాషియో

నూతన సందర్భాలు నూతన బాధ్యతలను సృష్టిస్తాయి. కాలం ఉత్తమ ప్రాచీనతను మోటుగా మారుస్తుంది. -లోవెల్

బాధ్యత దైవవాక్కు. అది వెలుగుకు మార్గదర్శి; తప్పు చేసేవారిని శిక్షిస్తూ సరిదిద్దడానికి ఉపయోగపడే సాధనం. –వర్డ్స్‌వర్త్
పౌరసత్వం - అదొక విధి, అదొక వృత్తి.- ప్రాచీన గ్రీకులు
బాధ్యత అనేది వదిలించుకోగల బరువు వంటిది. దాన్ని తేలికగా భగవంతుడి భుజాలమీదకో, అదృష్టం పైనో, విధి మీదకో లేదా పొరుగువాని మీదకో నెట్టవచ్చు. జ్యోతిష్యాన్ని నమ్మే రోజుల్లో దానిని నక్షత్రాల మీదకు నెట్టివేయడం ఆచారం అయింది. -అంబ్రూస్ బియర్స్
ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తే చాలు, దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది. -అరిస్టాటిల్
మనిషి ప్రథమ విధి తన ప్రత్యేకతను నిలుపుకోవడమే. - హెన్రిక్ ఇబ్సన్
నా ప్రారంభంలోనే నా ముగింపు ఉంది. -టి.ఎస్.ఇలియట్
బానిసకు బాధలు ఎక్కువ. స్వతంత్రునికి బాధ్యతలు ఎక్కువ. -మాతృశ్రీ అనసూయాదేవి
ఒక నిర్ణయం తీసుకుని అమలుజరపటం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితం పై నిమగ్నమవటమే నాయకుని లక్షణం. -విలియం జేమ్స్
బాధ్యతాయుతంగా ఉండటమే మనిషిగా ఉండటం. -ఆంటయిన్ డిసెయింట్

బాల్యం / పిల్లలు

రారమ్మ రారమ్మ రాగాల సోనలారా!
రండోయి రండోయి రత్నాల తొనలార ఆడుతూ అంతటా అందాలు చిందగా
పాడుతూ రాగాల వేడుకలు పొంగగా - రాయప్రోలు సుబ్బారావు.
పసి ఆలోచనలను పెంచి, అవి ఎలా ఎదగాలో పసివాళ్ళకు నేర్పడం గొప్ప పని. -థామ్సన్
ప్రపంచంలో పుట్టిన ప్రతి శిశువూ అంతకుముందు పుట్టిన దానికన్నా గొప్పగా ఉంటుంది.-డికెన్స్
బాల్యంలో ఒకానొక ప్రత్యేక క్షణం ఉంటుంది. ఆ క్షణం తలుపులు తెరుచుకుని భవిష్యత్తు లోపలికి అడుగు పెడుతుంది. -డికెన్స్
బాల్యం అనే సామ్రాజ్యంలో మరణాలు ఉండవు. -లాంగ్ ఫెలో
పుట్టుకతోనే పిల్లల విద్యాభ్యాసం ప్రారంభమవుతుంది. -గాంధీజీ
పిల్లల కళ్లల్లో ఏడు కాదు, ఏడు లక్షల వింతలున్నాయి.- వాల్ట్ స్ట్రెయిటిఫ్
బాల్యానికి, యౌవనానికి ఉండే లక్ష్యాలే మానవజాతి లక్ష్యాలు. -జీన్స్
వికసించిన మానవత్వం వికసించని పసిపాపలలో విరియబూయడం -ఇది ఒక విచిత్రం. -పాండురంగారావు

ఎలా ఉన్నారు అని చూసి బాలికలను, ఎలా ఎదగనున్నారో అని యోచించి బాలురను ప్రేమిస్తాము. - గోథే

తల్లిదండ్రులందు దయలేని పుత్రుండు, పుట్టనేమి వాడు గిట్టనేమి. -వేమన

మీ పిల్లలు ఏమి కోరుకుంటారో తెలుసుకొని, ఆ పనే చేయమని వారికి సలహా ఇవ్వండి. -హరీ.ఎస్.ట్రూమన్

ఉదయం రాబోయే మధ్యాహ్నాన్ని సూచించినట్లే, బాల్యం భావితరాన్ని సూచిస్తుంది. -జాన్ మిల్టన్

పసిహృదయం ఫ్లవర్ వేజ్ కాదు, అదొక వెలిగించవలసిన కొవ్వొత్తి. -రెబెలె

అన్నిటిని ఆమోదించే వయస్సు బాల్యం. -ముల్క్ రాజ్ ఆనంద్

చిన్నారుల చెవినపడిన ప్రతిమాటా వారి శీలాన్ని ప్రభావితం చేస్తుంది. కనుక వారు వినతగనివి పెద్దలు మాట్లాడకూడదు. -హోసోబెల్లావ్

నేను శిశువుగా ఉన్నప్పుడు శిశువులా మాట్లాడాను, అలానే అర్థం చేసుకున్నాను, ఆలోచించాను, అయితే పెద్దవాడినయ్యాక పిల్లచేష్టలు మానివేశాను. -బైబిల్

అవిధేయుడైన బిడ్డను కలిగి ఉండడం పాముపళ్ళ కంటే పదునైనది. - షేక్ స్పియర్

అతడు మా చిన్నారి అని ప్రేమిస్తున్నానే కాని మంచివాడని మాత్రం ప్రేమించడం లేదు. -రవీంద్రనాద్ టాగూర్

తెలివైన కుమారుడు ఆనందదాయకమైన తండ్రి అవుతాడు. -బైబిల్

నేటి పిల్లలే రేపటి ఆశలు. వాళ్ళ గొప్పతనాన్ని గుర్తించు. వాళ్ళకన్నా గొప్పవాడినని అనుకోకు. నిజానికి నువ్వు అంత గొప్పవాడివి కావుకూడా. -రాబర్ట్ హెన్రీ

మీ పిల్లలను నిజాయితీపరులుగా చేయగలగడం నిజమైన విద్యకు ప్రారంభం అవుతుంది. -జాన్ రస్కిన్

చిన్న పిల్లల్ని బహుమతులతో, పెద్దవాళ్ళను ప్రమాణాలతో మోసగించడం మన నైజం. -ఫ్రాన్సిస్ బేకన్

ఆయన కొరడాను దాచి పెట్టి పిల్లవాడిని చెడగొట్టాడు. కొరడాను చెడగొట్టిన ఈ పిల్లవాడిని మాత్రం విడిచి పెట్టాడు. -థామస్ హుడ్

బాల్యంలో ఉన్నంతటి స్వచ్ఛమైన సంతోషం, తాత్కాలికమైన విచారం మరెక్కడైనా ఉంటాయా?- ముల్క్ రాజ్ ఆనంద్

ఉత్తమ జీవితానికి ఒక సాహసకృత్యం వంటివాడు పసివాడు. పాత పద్ధతికి , నూతన రూపాన్ని ఇచ్చేది పసివాడు. -హ్యూబర్ట్ హెచ్. హంఫ్రీ

పిల్లల్లో మంచిని పెంచాలంటే ముందు వారు హాయిగా ఉండేలా చూడాలి. -ఆస్కార్ వైల్డ్

చిన్నారి బాలుని మేధ తోట వంటిది. అక్కడ నీవు నాటేవి కలుపు మొక్కలైనా, పూలమొక్కలైనా బాగా పెరుగుతాయి కాని, త్రవ్వి తీయడానికి రెండూ కష్టమైనవే. -జోసఫ్ హెచ్.పెక్

పిల్లలు సమాజ వాతావరణానికి అలవాటుపడే ప్రక్రియలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిస్తారు. -మీరా యన్.మహలే

చిన్న పిల్లలను చూడాలేకాని వినకూడదు. -థామస్ హారిస్

పాపాయి ఆనుకోవడానికి ఒక ఆధారం, ఏడ్వడానికొక భుజం, నేర్చుకోవడానికొక నమూనా అవసరం. -హ్యూబర్ట్ హెచ్.హంఫ్రీ

పిల్లలు చిన్నవయసులో తల్లినుంచి, పెద్దయ్యాక తండ్రి నుంచి నేర్చుకుంటారు. -జాన్ గే

చిన్నపిల్లల్ని గురించి తెలుసుకుంటే అన్నీ తెలుసుకున్నట్లే. -కోకో ఛానల్

పిల్లలకు చూపడానికి అవసరమైన జీవిత విలువలు తల్లిదండ్రుల వద్ద లేకపోవడం పెద్ద దురదృష్టం. నక్షత్రరాశి వున్నా నక్షత్రం లేదు. సామాగ్రి వున్నా ప్రణాళిక లేదు. మార్గాలున్నా గమ్యాలు లేవు. - పుల్టన్ జే.షీన్

మనిషి వ్యక్తిత్వానికి బాల్యమే పునాది. -రూజ్వెల్ట్

పిల్లలకు కాస్త ప్రేమ ఇవ్వండి. అదెన్నోరెట్లుగా తిరిగి వస్తుంది. -జాన్ రస్కిన్

పిల్లలు అసంతుష్టులై ఉన్నంతకాలం ప్రపంచం ప్రగతికి నోచుకోదు. -ఆల్బర్ట్ ఐన్ స్టీన్

మనం శ్రమపడుతున్నపుడు పిల్లలు తీపిని, ఇబ్బందులలో ఉన్నప్పుడు చేదును అందిస్తారు. -బేకన్

ఒకప్రక్క గోల, మరో ప్రక్క బాధ్యతారాహిత్యం . అదే పసిపాప అంటే. - రోనాల్డ్ నాక్స్

ప్రతి దశలోనూ పిల్లలు నిజమైన జీవిత అనుభవాలు గ్రహించేటట్లు చూడండి. వాళ్ళ గులాబీల నుంచి ముళ్ళను తొలగించకండి. -ఎల్లెన్ కే

పిల్లలు పెరిగి పెద్దవారై మనల్ని కించపరచినా వారిని మనలో భాగంగానే చూస్తాం. -లార్డ్ హాలిఫాక్స్

ఇంటిలో పాప ఆనందాల ఊట; శాంతి, ప్రేమలదూత; అమాయకత్వానికి ఆలంబన; మనుషులకు, దేవతలకు మధ్య అనుసంధాత. -మార్టిన్ ఎఫ్ టప్పర్

ఏ సమాజంలోనైనా పిల్లలకు పాలుపోయడాన్ని కంటే మించిన పెట్టుబడి లేదు. –విన్ స్టన్ చర్చిల్

పెళ్ళి అయ్యేంతవరకే కొడుకు కాని, కూతుళ్ళు ఎప్పటికీ కూతుళ్ళే. -దీనా ములాక్ క్రేక్

బాలుడు మనిషి యొక్క తండ్రి. -విలియం వర్డ్స్ వర్త్

ప్రతి తండ్రి తన బిడ్డలను సభల్లో, సమావేశాల్లో మొదటి వరుసలో కూర్చునే అర్హత కలవారిలా తయారు చేయాలి. -తిరువళ్ళువార్
పసిపిల్లలే నిజమైన ప్రజాస్వామిక వాదులు. -బీచర్ స్టోప్

బోధన

చందమామ కొరకు గాని, విరిగిన పాలకొరకు గాని వ్యధ చెందవద్దని నాకు బోధించు. -జార్జి ప్రభువు
ఏదో ఒకటి చెప్పటానికిగాను ప్రబోధం చేయవద్దు. ఏదైనా ముఖ్యంగా చెప్పవలసింది ఉంటేనే బోధించు. - రిచర్డ్ వాట్లే
ప్రవక్తల బోధనకన్నా ప్రశాంతమైన చర్చి అంటేనే నాకు మక్కువ ఎక్కువ. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
ఉపదేశం కన్నా ఉదాహరణ గొప్ప ప్రతిభాశాలిగా కన్పిస్తుంది. -శామ్యూల్ జాన్సన్
బోధిస్తున్నామని తెలియకుండానే ప్రజలకు బోధించాలి. తెలియని విషయాలను మరచిపోయిన విషయాలన్నట్లుగా నేర్పాలి. -పోప్
మంచిగా ఉండడం ఉత్తమం. మంచిగా వుండటాన్ని యితరులకు బోధించడం మరింత ఉత్తమం. -మార్క్ ట్వైన్
మానవులు బోధిస్తూ నేర్చుకుంటారు. - సెనెకా
నేర్చుకోవడం మానివేసినవాళ్ళు బోధించడం ఆరంభించడం ఈ శతాబ్దపు దురదృష్టం. -జార్జ్ బెర్నార్డ్ షా
స్త్రీలబోధన వెనుక కాళ్ళపై నడిచే కుక్కలాంటిది. అది ఎప్పుడూ సరిగా జరగదు. అసలు అది జరగడం చూస్తుంటేనే ఆశ్చర్యం కలుగుతుంది. -శామ్యూల్ జాన్సన్
బోధకులు ఎప్పుడూ తాము చెప్పింది చేయమంటారే కాని, తాము చేసినట్లుగా చేయమని చెప్పరు. -జాన్ సెల్డన్
బాగా జీవించే వారే బాగా బోధిస్తారు. -సర్వాంటెస్
బోధించేది అనుసరించు. -ప్లాటస్

బ్రహ్మచారి

ఏ ఒక్కరితో జంటకట్టకుండా తప్పించుకోడానికి గాను బ్రహ్మచారి పెక్కుమంది స్త్రీల వలలో చిక్కుకుంటాడు. -హెలెన్ రౌలండ్
బ్రహ్మచారి జీవితం అద్భుతమైన అల్పాహారం, రుచిలేకున్నా సహించదగిన ఆహారం, దౌర్భాగ్యమైన విందు వంటిది. -మెన్ కెన్

భార్యను ఏవిధంగా ఉంచాలో బ్రహ్మచారికి తప్ప మరెవ్వరికీ తెలియకపోవడం విచిత్రంగా కన్పిస్తుంది. -జార్జ్ కోల్‌మెన్

బ్రహ్మచర్యం ఆత్మజ్ఞానానికి ఉపకరణం మాత్రమే. ఇతర ఉపకరణాల కంటే ఇది ఉత్తమమైనది. -రమణ మహర్షి

భక్తి

కలుగును జీవారాధకుడే నిజానికి శివారాధకుడు. -స్వామి వివేకానంద

జపమంటే దివ్యనామోచ్చారణ భక్తుడు జపం ద్వారా అనంతత్వానికి ఎదుగుతాడు. -స్వామి వివేకానంద

భక్తిమార్గం సహజమూ, సంతోషదాయకమూ. -స్వామి వివేకానంద

నలిగిపోకుండా, స్వచ్ఛంగా, అనాఘూతంగా ఉన్న పుష్పమే పరమేశ్వరుని చరణ కమలాలపై సమర్పించబడుతుంది. -స్వామి వివేకానంద

చితికిపోయిన బ్రతుకు బొమ్మను అతికించుకునే ఒకానొక అవకాశమే భక్తి. -స్వామి సుందర చైతన్యానంద

ఆవగింజంత భక్తితో కొండలు కదల్చగలను. -ఏసుక్రీస్తు

భక్తి లేకపోతే జ్ఞానం కలుగదు. జ్ఞానం లేకపోతే భక్తి కుదరదు. -చిన్మయానంద

భక్తి, జ్ఞానం ఒకదాన్ని విడచి ఒకటి ఉండవు. -అమ్మ

హృదయాన్ని శుద్ధ పరచుకోవడానికి భక్తి ఒకటే మార్గం. -తపోవన్ మహరాజ్

మనుషులందరినీ ఒక్కటిగా చేయడానికి భగవత్‌భక్తిని మించిన సాధనం మరొకటి లేదు. -వినోబాభావే

భక్తి ఓ క్షుద్రజీవిని సైతం అమూల్యమైన రత్నంగా మార్చివేస్తుంది. -సత్యసాయి బాబా

భగవంతుడు

ఇతరులకు దైవత్వాన్ని ఆపాదించడానికి మనం శ్రద్ధ చూపుతామే కాని, మనల్ని మనం ఆ స్థాయికి చేర్చుకోడానికి ఇష్టపడం. -రోష్ ఫోకాల్డ్

సందేశం కొత్తది కాదు; సృష్టి మొత్తం చెబుతున్నది అదే; అందరికన్నా దేవుడే గొప్పవాడు. -ఖురాన్

నా పవిత్ర పుట్టుక గురించి, నా లక్ష్యం గురించి తెలిసిన వారికి పునర్జన్మ లేదు. వారు శరీరాన్ని విడిచి పెట్టగానే నాలో ఐక్యమవుతారు. -భగవద్గీత

అంతరాంతరాలలో దేవుని అస్తిత్వం, నిష్కల్మషమైన ప్రేమ రూపంలో ఉంటుంది. అది తనంతట తానే సర్వాంతర్యామిగా విస్తరిస్తుంది. -ఎస్.రాధాకృష్ణన్

భగవంతుడు నాకు 'క్రియ'లా కనిపిస్తాడు. -ఫుల్లర్
భగవంతుని ఆశీస్సుల మేరకు ప్రపంచం మారుతుంది. దేవుళ్ళు ఉన్నారు అనుకుంటే సుఖంగా ఉంటుంది కాబట్టి దేవుళ్ళు ఉన్నారు అనుకుందాం. - వోవిడ్
దేవుడు తనకు సహాయం చేయడు అని నిర్ణయించుకోవటానికి మనిషికి చాలా కాలం పడుతుంది. – మెన్‌కెన్
మనల్ని రక్షించటానికి దేవుడు ఉండాల్సిన అవసరం లేకపోవటమే అతడు లేడు అనటానికి కారణం. -పీటర్ డిరైస్
అంతరాంతరాల్లో మన తండ్రే మనకు దేవుడు.-ఫ్రాయిడ్
దేవునితో, మతంతో నా రాజీ పూర్తిగా వ్యక్తిగతమైనది, అసంబద్ధమైనది. - కుష్వంత్ సింగ్
దేవుని పదపరిమళ సముద్రంలో లీనమైనవాడు ముక్తిజీవి. - మీరా
మాయను స్వాధీనంలో ఉంచుకొన్న పరమాత్మ ఈశ్వరుడు! మాయయొక్క ఆధీనంలోవున్న పరమాత్మ జీవుడు. -స్వామి వివేకానంద
సర్వ ప్రయత్నాలు త్యజించిన వ్యక్తికి దైవం సాయపడుతుంది. -ఫ్రాయిడ్
''నిర్మల హృదయులు ధన్యాత్ములు. వారు భగవంతుణ్ణి దర్శిస్తారు". అన్ని గ్రంథాలు, అందరు ప్రవక్తలు నశించినా ఈ ఒక్క వాక్యమే మానవజాతిని కాపాడుతుంది. -స్వామి వివేకానంద
ప్రతి జీవి పరాత్పరుడి దేవాలయం. -స్వామి వివేకానంద
ఉత్తమమైనదాన్ని ఉత్తమమైనదే మెచ్చుకోగలదు. దేవుడే దేవుని తెలుసుకోగలడు. -స్వామి వివేకానంద
శరీరం ఉండి దానిని మనం గమనిస్తూన్నంతవరకు భగవత్సాక్షాత్కారం కలుగనట్లే. అది అంతరించినపుడు, చిన్న సుడిగుండం నిలిచి ఉంటుందా? -స్వామి వివేకానంద
వేదాలు బ్రహ్మాన్ని దర్శింపజేయలేవు. నీవు బ్రహ్మయే అయివున్నావు. ఎల్లవేళలా భగవంతుని తలచుకో. ఆ తలంపు నిన్ను పరిశుద్ధుణ్ణి చేస్తుంది. -స్వామి వివేకానంద
'ఉపకారాన్ని' గూర్చిన భావనలన్నింటి సమ్మేళనమే భగవంతుడు. -వివేకానంద
భగవంతునికి మనమేమి సమర్పింపలేం. సర్వం మనకాయన ప్రసాదించాడు. -స్వామి వివేకానంద
సాహసోపేతుడవుగాను, న్యాయవర్తనుడవుగాను ఉండు. అలా ఉండి భక్తితో మార్గం అనుసరించు, భగవంతుణ్ణి చేరి తీరుతావు. -స్వామి వివేకానంద
భగవంతుడు వివరణకు, వర్ణనకు అతీతమైన ప్రేమామృతసారం, అనుభవైకవేద్యం. ఆయన ఎన్నడూ నిర్వచించబడలేదు. - స్వామి వివేకానంద
భగవంతునికై లేచి నిలబడు. ప్రపంచమేమైనా కానివ్వు. రాజీపడవద్దు. -స్వామి వివేకానంద

భగవంతుడు పురుషుడు, స్త్రీ కూడా. ప్రకృతి, పురుషులిద్దరూ ఆయనే. -తపోవన్ మహరాజ్

విశ్వ సిద్ధాంతం అంతా ఎలాంటి అనుమానం లేకుండా ఒకే ఒక వ్యక్తి పైన నిర్దేశింపబడి ఉంది- అతను నీవే. -వాల్ట్ విట్మన్

భగవంతుని అస్తిత్వం మట్టిబొమ్మల్లో గాని, శిలావిగ్రహాల్లో గాని, కొయ్య ప్రతిమల్లో గాని లేదు. -చాణక్యుడు

నా రాజుని కొలిచిన శ్రద్ధలో సగం శ్రద్ధతోనైనా దైవాన్ని కొలిచి వుంటే, నన్ను శత్రువుల మధ్య ఇంత దారుణంగా వదలి పెట్టేవాడు కాదు. - షేక్ స్పియర్

భగవంతుణ్ణి దర్శించగల పవిత్ర మనస్కులు ధన్యులు. -బైబిల్

ధైర్య సాహసాలు, శక్తి పరాక్రమాలు, బుద్ధిబలం కలవారికి దైవ సహాయం లభిస్తుంది. -భర్తృహరి

భగవాన్! నీకోసం వెదికాను. వెదికాను. నీవు కనిపించలేదు. తీరానీవు కనిపించేసరికి నేను లేను. ఇదే అద్వైతం. -శంకరాచార్య

నిత్యమైన బ్రహ్మ అనిత్య పదార్థముల ద్వారా లభించదు. -కఠోపనిషత్తు

సర్వ మానవులకు ఆరాధ్య దైవం ఒక్కడే. ఆయనే సర్వ పదార్థములందూ, సమస్త ప్రాణులందూ గుప్త రూపంగా నివసిస్తున్నాడు. ఆయన సర్వ వ్యాపకుడు, సమస్త ప్రాణుల హృదయాలే ఆయనకు నివాస భూములు. -శ్వేతాశ్వతరోపనిషత్తు

శరీరమనే క్షేత్రంలో, మంచి పనులను విత్తనాలుగా చల్లి, భగవన్నామస్మరణమనే నాగలితో, హృదయమనే రైతు దున్నినట్లయితే, అంత:కరణలోనే భగవంతుడు ఉదయిస్తాడు. -గురునానక్

భగవంతుడు అనే వృత్తానికి కేంద్రం ప్రతిచోటా ఉంటుంది. పరిధి ఎక్కడా ఉండదు. -సెయింట్ అగస్టీన్

దేవుడు ఒక పదం, ఒక చిహ్నం, ఒక సిద్ధాంతం, చైతన్య నిర్మాణం, మానవ మనోసృష్టి, -జి.వి. దేశాని

మనిషిలో పశువు అంతరించినపుడు దేవుడు కనిపిస్తాడు. - స్వామి శివానంద

పైపైన చూసిన కొద్దీ సృష్టిలో ప్రతిదానికి, ఒకదాని నుంచి మరొకదానికి భిన్నత్వం ఎక్కువగా కనబడుతుంది. లోతుగా చూడగలిగిన కొద్దీ భిన్నం చెయ్యడానికి వీలులేని ఏకత్వం కనబడుతుంది. ఆ ఏకత్వమే ఈశ్వరుడు. -గుడిపాటి వెంకటచలం

భగవంతునికి నీవు ఎంత దూరంలో ఉన్నావో, భగవంతుడు నీకూ అంతే దూరంలో ఉంటాడు. -రమణ మహర్షి

మన పంచేంద్రియాలకు వశపడని శక్తి ఒకటున్నది. అదే దైవం.-అబ్బూరు నారాయణస్వామి

దేవుడనేవాడు లేకపోతే అతనిని సృష్టించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. -వాల్తేర్

దైవమా! నేను నిన్ను ఎల్లప్పుడూ ప్రేమిస్తాను - స్వర్గానికి తీసుకు వెళతావన్న ఆశతో మాత్రం కాదు. -ఎడ్వర్డ్ కాస్వెల్

స్వర్గవ్యాపి అయిన దేవుని కంటే పెద్ద వస్తువుగాని, చిన్న వస్తువుగాని మరొకటి లేదంటాయి వేదాలు. -తైత్తిరీయ అరణ్యకము

దేవుడు నీ హృదయంలోనే ఉంటాడు కాని, నీవు కనుక్కోలేవు. లోపలి దేవాలయాన్ని విస్మరించి రాతిని ఆరాధిస్తే ప్రయోజనం ఏముంటుంది? -కబీర్

ఆ పరతత్వానికి కాళ్ళులేవు, అయినా వేగంగా పోగలదు. చేతులు లేకనే పట్టుకోగలదు. కన్నులు లేకనే చూస్తుంది. వీనులు లేకనే వింటుంది. -ఉపనిషద్వాక్యం

దైవాన్ని చూచి భయపడటమే జ్ఞానోదయానికి ప్రారంభం. - కామన్ ప్రేయర్ నుండి

దేవుణ్ణి ప్రేమిస్తున్నానని చెప్పి, పొరుగున ఉన్న తన సోదరుని ద్వేషించేవాడు వట్టి అబద్ధాలకోరు. –బైబిల్

మనం ఒకరినొకరు ప్రేమించుకుందాం. ప్రేమే దైవం. -బైబిల్

సత్యానికి, విశ్రాంతికి మధ్య ఎంపిక చేసుకోడానికి ప్రతి ఒక్కరికి దేవుడు అవకాశం కల్పిస్తాడు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఏది కన్నులకు కనబడదో, దేనివలన కన్నులు చూస్తున్నవో అదే పరబ్రహ్మ.-కేనోపనిషత్తు

సర్వవేదాల ప్రారంభంలో చెప్పే ఓంకారం, ఉపనిషత్తుల్లో సుప్రతిష్ఠమై ఉంది. అది తన మూలమైన ఏ నిశ్శబ్దంలో లీనమౌతున్నదో, ఆ నిశ్శబ్ద సంకేతమే పరమాత్మ, పరమాత్మే శబ్దోత్పత్తికి పూర్వం ఉండి, శబ్దానికి ఆశ్రయంగా ఉండి, శబ్ద విలీనం కాకుండా ఉంటుంది. -మహా నారాయణోపనిషత్తు

సత్యమే దైవం. కాంతి ఆయన నీడ. అన్నీ తానే అనుకునే మనస్తత్వమే భగవంతుడు. -మాతృశ్రీ అనసూయాదేవి

భగవంతుడు ప్రతిఫలం ఇవ్వడానికి కాచుకొని ఉంటాడు. మంచి చేస్తే మంచి ఫలితం, చెడ్డపని చేస్తే చెడ్డ ఫలితం యిస్తాడు. అందుకనే భగవంతునికి కర్మఫలదాత అని పేరు వచ్చింది. -సత్యసాయి బాబా

భగవంతుడు నీ భక్తిని చూస్తాడే కాని, నీ శక్తిని చూడడు. నీ గుణాన్ని చూస్తాడే కాని, నీ కులాన్ని చూడడు. -సత్యసాయి బాబా

పాపభీతి, దైవ ప్రీతి ప్రతి ఒక్కరికీ ఉండాలి. -సత్యసాయి బాబా

సృష్టికర్త చేతినుండి వెలువడినప్పుడు ప్రతి వస్తువూ మంచిదే. మనిషి చేతిలోనే అది శిధిలమౌతుంది. -జె.జె. రూసో

దేవుడు నిన్ను రక్షిస్తాడు. అది అతని వృత్తి. - హెన్రిక్ హేనీ

భగవంతుని నామాన్ని స్మరించే వాళ్ళంతా నాదృష్టిలో సమానులే. మనకు ముఖ్యం పాత్ర కాదు, అందులోని పదార్థం.- కబీర్

మనం దైవాన్ని స్మరించినప్పుడే మన ఖాతాలో శాంతి, ఆనందాలు జమఅవుతాయి. - బార్బడోస్ అడ్వకేట్

భగవంతుడు సర్వోన్నతుడైన సహచరుడు అనే సత్యాన్ని మరచిపోతే ఒంటరివాడి వయ్యానని అనుకుంటావు. -బార్బడోస్ అడ్వకేట్

ఇతరులు నిన్ను గురించి ఏమనుకుంటున్నారోనని వ్యథ చెందడమాని, దేవుడు నీ గురించి ఏమనుకుంటున్నాడో అని ఆలోచించడం నేర్చుకో. -యునామునో

దేవతలు ఆత్మ నిగూఢతను అంగీకరిస్తారే కాని, దాని అల్లరిని ఆమోదించరు. -విలియం వర్డ్స్‌వర్త్

అంతా కరుణయే అయిన దేవుడు అన్యాయమైన దేవుడు. -ఎడ్వర్డ్ యంగ్

భగవంతునికి సామాన్య ప్రజలంటేనే ఎక్కువ ప్రేమ అయి ఉండాలి, అందుకే వాళ్ళని అధిక సంఖ్యలో సృష్టించాడు. -అబ్రహం లింకన్

బలీయమైన దుర్గం మన దైవం. పరాజయం లేని రక్షణ కవచం వంటివాడు మన దైవం. - మార్టిన్ లూథర్

భగవంతుడు చరమ స్థాయికి చెందిన అకారణము. -ఎ.ఎన్.వైట్ హెడ్

పరమేశ్వరుని మ్రోల యుక్తి, ధీశక్తి, పాండిత్యం ఇవేమియు కొరగావు. అచట మూగవాడు మాటలాడును, గ్రుడ్డివాడు చూచును, చెవిటివాడు వినును. -రామకృష్ణ పరమహంస

మానవుణ్ణి వెలివేస్తే భగవంతుణ్ణి వెలివేసినట్లే. - గాంధీజీ

అహంకార, అవిశ్వాస, ఆడంబరాలతో భగవన్నామం చేయకూడదు. -సత్యసాయి బాబా

పైనున్న దేవుని మీద, లోనున్న హృదయం మీద భారం వేసి బ్రతకటం నేర్చుకో.-లాంగ్ ఫెలో

దైవమా! నేను నిన్ను ధనం కోసం యాచించను. నా కొరకే కాని, యితరులెవ్వరి కొరకు ప్రార్థించను. - షేక్స్పియర్

సముద్రంలోకి నౌకలమీద వెళ్ళేవారు, అనంతమైన అలల్లో వ్యాపారం చేసేవారు దేవుని లీలలు చూడగలరు. సముద్రపు లోతుల్లో ఆయన అద్భుతాలు కనగలరు. -బైబిల్

దైవ సామ్రాజ్యం నీలోనే ఉన్నది. -బైబిల్

ఈ విశ్వంలో దైవ సంబంధిత వస్తువులు రెండు ఉన్నాయి - పచ్చని పల్లె, పసందైన పడతి.- జేమ్స్ హెన్రీ

నీవు భగవంతుని బిడ్డవు, నీవు చిన్నవాడిగా ఉండటం వల్ల ప్రపంచానికి మేలు జరగదు. -నెల్సన్ మండేలా

గోవింద నామం జపించు. గోవిందుని పూజించు - యమదూతలు నీ వద్దకు వచ్చినప్పుడు ఆ నామమే నిన్ను కాపాడుతుంది. -ఆదిశంకరాచార్య

పూవులోని పరిమళం వలె, అద్దంలోని ప్రతిబింబం వలె దేవుడు నీలోనే ఉన్నాడు. ఆయన కోసం బయట ఎందుకు వెతుకుతావు. -గురునానక్

గురువులేని బడి, దేవుడు లేని గుడి ఒక్కటే. -బాబా

తనను తాను సంపూర్ణంగా దేవునికి సమర్పించుకునే జీవుడికే దేవుడు తనను తాను సంపూర్ణంగా సమర్పించుకుంటాడు. -అరవింద ఘోష్

మీలో నేను దైవత్వం చూస్తాను, నాలో మీరు మానవత్వం చూస్తారు. -అమ్మ

పరిశుద్ధుడివిగా ఉండు. ఇతరులకు మేలు చెయ్యి. దేవాలయాలలో కాక నిరు పేదలలో, బలహీనులలో, రోగులలో భగవంతుని దర్శించే వారంటేనే దేవునికిష్టం. -స్వామి వివేకానంద

దేవుడు నైపుణ్యం ఇస్తాడు కాని, దానిని మానవుడు తన చేతుల ద్వారానే ఉపయోగించుకోవాలి. -జార్జి ఇలియట్

దైవం ఇచ్చే బహుమతుల ముందు మానవుడు కనే బంగారు కలలన్నీ సిగ్గుతో తలవంచుకుంటాయి. - ఇ.బి.బ్రౌనింగ్

తనను గురించి ఆలోచించేవాడు మనిషి. లోకాన్ని గురించి ఆలోచించేవాడు దైవం. -మాతృశ్రీ అనసూయాదేవి

ఏ ప్రాణియొక్క అందవికారాలను పట్టించుకోక, ఆ రూపం ధరించిన దైవాన్ని స్మరించాలి. -షిర్డీ సాయిబాబా

జీవితం, జీవనం రెండూ భగవంతుడిచ్చినవే. -అమ్మ

మనం అనుకున్నట్లు జరిగితే పురుష ప్రయత్నం, అనుకోనట్లు జరిగితే దైవయత్నం. -అమ్మ

దైవానికి సోమరియైన వరదగూడు అంటే ఎంత ప్రేమో, శ్రమించే సముద్రాలన్నా అంతే ప్రేమ. –రాల్ఫ్ హడ్గ్ సన్

భగవంతుడు కావాలా? అయితే, నీ మిత్రుల చిరునవ్వులలో వెదుకు, కోపంతో మెరిసే కళ్ళలో చూడు, ప్రేమావేశపు తుఫానులలో తిలకించు. ఆయన ప్రతిచోటా, ప్రతిదానిలో ఉంటాడు. -చిన్మయానంద

భగవద్భక్తిలేని కర్మ పునాది లేని గోడ. అది నిలువజాలదు. -సిసిరో

భగవంతుడు మన ఇంటికి తరచుగా వస్తుంటాడు. అయితే, అలాంటి సమయాల్లో చాలాసార్లు మనం యింట్లో ఉండం. -జోసఫ్ రో

మానవాత్మలో వెలిగే జ్యోతినే దేవుడు అంటున్నాం. –స్విన్ బర్న్
నీవే భగవంతుడివి అని ఉపనిషత్తులు గర్జిస్తున్నాయి. స్వామి చిన్మయానంద
దేవుడు ఉన్నాడు అనడం జ్ఞానం, నేనే దేవుణ్ణి అనడం అజ్ఞానం. -చిన్మయానంద
అసాధ్యమని దేనినీ వదిలివేయకూడదు. దైవ కృపను ఆహ్వానించాలి. దానికి అడ్డు, అసాధ్యం అనేవి ఉండవు. -అరవింద ఘోష్
నవ్వటానికి భయపడే ప్రేక్షకులను నవ్వించే హాస్యగాడు దేవుడు. - -వాల్తేర్
దేవుడు అధికంగా ప్రేమించేవాళ్ళు యువకులుగా మరణిస్తారు. -లార్డ్ బైరన్
దైవం ఫ్రెంచి వారికి భూభాగంతో కూడిన సామ్రాజ్యాన్ని, ఆంగ్లేయులకు సముద్రాన్ని, జర్మన్లకు వాయు మార్గాన్ని యిచ్చాడు. -పాల్ రిక్టర్
చర్చికి దగ్గరయ్యేకొద్దీ భగవంతుడికి దూరమౌతాం. -బిషప్ ఎల్ ఆండ్రూస్
అహాన్ని జయించనివాడు దేవుణ్ణి చూడలేడు. -స్వామి తపోవన్ మహరాజ్
ప్రతి మనిషీ అనుకుంటాడు భగవంతుడు తనవైపు ఉంటాడని. కాని ధనవంతులకు, బలవంతులకు తెలుసు దేవుడు తమవైపే ఉన్నాడని. -ఎనైల్ జీన్
దేవుని వలన మనకు మూడు గొప్ప వరాలు లభించాయి. వాక్ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం, పై రెండింటిని ఏనాడూ ఆచరించకపోయే వివేకం.. -మార్క్ ట్వైన్
భగవానుని ప్రేమించేవారు ఆసక్తి, ద్వేషాన్ని జయించి నీతిమంతులుగా ఉంటారు. -తులసీదాస్
దేహమే దేవాలయం. జీవుడే దేవుడు. - రామానుజ స్వామి
సముద్రానికి రాజులేడు, భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. -డాంటే గాబ్రియల్ రోసెట్టి
దైవం భూమికి ఎంతో ఎత్తున ఉన్నతంగా ఉంటాడు. అయితే, తనను చూచి భయపడే మనిషిని దేవుడు ఎంతగానో కరుణిస్తాడు. -కామన్ ప్రేయర్ నుండి
దేవుని విశ్వసించి మేలు చేస్తే నీవు పావన భూమిలో వశించి భద్రత ననుభవిస్తావు. -బైబిల్
దైవమే ప్రేమ. ప్రేమలో జీవించేవాడు దైవంలో జీవిస్తాడు, దైవం అతనిలో ఉంటాడు. – బైబిల్
వెతకడం ద్వారా దైవాన్ని కనుగొనలేవా? దైవం అంటే భయపడు. ఆయన ఆజ్ఞలు పాటించు. మానవుని బాధ్యత అదే. -బైబిల్
మన శాశ్వత గృహం దైవసాన్నిధ్యం. -ఐజాక్ వాట్స్
దైవం మనవైపు ఉంటే, మనకింక వ్యతిరేకం ఎవరు?-బైబిల్
మనకు కావలసిన పనుల్ని బటన్ నొక్కడం ద్వారా చేయించుకోవడానికి దైవం గంటకొట్టే విశ్వబాలుడు కాదు. -హారి ఎమర్సన్

దైవం సర్వోన్నతుడు, సర్వాధికారి, అనంతమైన మనస్సు, ఆత్మ సూత్రం, జీవం, సత్యం , ప్రేమ. -మేరి బేకర్ ఎడ్డి

దైవం అనూహ్య పద్ధతులలో తన అద్భుతాలను చూపెడతాడు. సముద్రంలో కాళ్ళు వుంచి తుఫానుల పై నడుస్తాడు. -కూపర్

ఇది పిచ్చివాళ్ళ ప్రపంచం కనుక భగవంతుడిని పిచ్చిగా ప్రేమించడం మంచిది. - బార్బడోస్ అడ్వకేట్

గొప్ప కార్యం చేసినా, చిన్న కార్యం చేసినా ఒక్కటే. నడిపించేది వేరొకడైనపుడు నీ గొప్పతనం, తక్కువతనం లేదు. -అమ్మ

భగవంతుని పై విశ్వాసంతో మనుషి తన జీవితాన్ని సఫలం చేసుకోవాలి. -విశ్వయోగి విశ్వంజీ

ఏకాంతంలో ఆనందం పొందేవాడు అడవి మృగమైనా అవ్వాలి, దేవుడైనా కావాలి. -బేకన్

అడుగు, దాన్ని నీకు ఇస్తాను. కోరుకో, అది నీకు లభిస్తుంది. తలుపు తట్టు, నీకోసం అది తెరుచుకుంటుంది. -బైబిల్

దేవుడు తన ప్రతిరూపంగా మనిషిని సృష్టించాడని వారంటారు. నేను మాత్రం నా ప్రతిరూపంగా దేవుణ్ణి సృష్టించాను. - కిషన్ చందర్

మనలోని వంకరలను పెకలించుకొని అసత్యం, భ్రమలను తొలగించుకుంటేనే బ్రహ్మలోకాన్ని చేరగల్గుతాం. -ప్రశ్నోపనిషత్

దేవుణ్ణి కనుగొన్నవాడు ఒక బుద్ధిహీనుడు. దేవుడున్నాడని ప్రచారం చేసేవాడొక దుర్మార్గుడు. దేవుణ్ణి పూజించేవాడొక అనాగరికుడు. - పెరియార్

ఒకరిని చంపితే హంతకుడు. లక్షలమందిని చంపితే యోధుడు. అందరినీ చంపితే దేవుడు. - జీన్ రోస్టాండ్

శూన్యం నుండి శూన్యం సృష్టించ వీలవుతుంది. –లుక్రేషియస్

దేవాలయంలో ద్వారపాలకుడిగానైనా ఉంటాను కాని, నిరీశ్వరవాదుల గుడారాలలో నిద్రించటానికి మాత్రం యిష్టపడను. -బైబిల్

నీకీ బాధలు ఎవరిచ్చారో వారే విముక్తి కల్గిస్తారు. దానికి సమయం రావాలి. -అమ్మ

దృగ్గోచరమైన ఈ విశ్వమంతా, అక్షర పరబ్రహ్మ విస్తృత వ్యాఖ్యానమే. -మండూక్య ఉపనిషత్తు

ఓంకారమే ఉత్తమ గీతం. అదే పరబ్రహ్మం. శ్వేతాశ్వతర ఉపనిషత్తు అంతరంగమందున్న ఆ పరమేశ్వరుని ధైర్యవంతులు, బుద్ధిమంతులే సాక్షాత్కరించుకోగలరు. -శ్వేతాశ్వతరోపనిషత్తు

పరమేశ్వరుడు తమ హృదయమందే ఉన్నాడని గుర్తించిన వారే ధీరులు. వారికి శాశ్వతమైన సుఖం లభిస్తుంది. -కఠోపనిషత్తు
ఈశ్వరునిలో నానాతత్వాన్ని దర్శించేవాడు, మాటిమాటికి మృత్యువును దర్శిస్తాడు. -బృహదారాణ్యకోపనిషత్తు

భగవద్గీత

విశాలార్థమూ, అగాధ భావమూ, సమత్వమూ గల గ్రంథం గీతకు సాటియైనది మరొకటి లేదు. -శ్రీ మహర్షి మళయాళస్వామి
చక్కని పుష్పమాలవలె, మనోహర కుసుమ సముదాయంవలె, క్రమబద్ధంగా, సుందరంగా కూర్చబడిన ధర్మముల సముదాయమే గీత. -స్వామి వివేకానంద
సంశయములు నన్నావరించినపుడు, సంకటములు సంప్రాప్తమైనపుడు, నిరాశా నిరుత్సాహములు జనించినపుడు నేను భగవద్గీతను తెరచి చూస్తాను. అందులో ఏదో ఒక శ్లోకం నన్నూరడిస్తుంది. మీరు కనివిని యెరుగని అమూల్య జ్ఞాన భండారం గీత. -గాంధీజీ
ప్రపంచంలో గల సాహిత్యమంతటిలోను గీతకు దీటురాగల పుస్తకము మరొకటి లేదు. -బాలగంగాధర తిలక్
మానవుడు తన మేధనంతను ధారబోసినా గీతా జ్ఞానంలో ఒకానొక అంశాన్ని మాత్రమే తెలిసికొని, తెలుపగలడు. -అరవింద యోగి
విశ్వ వాఙ్మయమంతటిలోను గీత వంటి మహోన్నత గ్రంథరాజము మరొకటి లేదు. అది జ్ఞాన భండారము, తరగని నిధి, ఆనందసాగరం. - శివానంద సరస్వతీ స్వామి
నాకు తెలిసినంత వరకు విశ్వ వాఙ్మయంలో భగవద్గీతను మించిన గ్రంథం ఇంకొకటి లేనేలేదు. అది హిందువులకే కాక సమస్త మానవకోటికీ ధర్మభాండాగారం. -మాలవ్యా
నా శరీర వృద్ధికి తల్లిపాలు ఎంతగా ఉపయోగపడ్డాయో, నా బుద్ధి వికాసానికి భగవద్గీత అంతకంటే ఎక్కువగా ఉపయోగపడింది. -వినోబాభావే
భారతదేశం యొక్క ఈ సర్వప్రియ కావ్యమయ దార్శనిక గ్రంథం లేకపోతే, ఆంగ్ల సాహిత్యం నిజంగా అపరిపూర్ణంగానే ఉంటుంది. -ఎడ్విన్ ఆర్నాల్డ్
గీత అనే కల్పవృక్షం భగవంతుడైన శ్రీకృష్ణ పరమాత్మచే నాటబడింది. వేదవ్యాస మహర్షిచే పెంచబడింది. ఉపనిషత్తులే దాని విత్తనం. ఆత్మ ప్రబోధం దాని , అంకురం. వివిధ శాస్త్రాల రహస్యాలు దాని కొమ్మలు, వైరాగ్య, సహనాలు దాని చిగురుటాకులు. అది జ్ఞానులకు మోక్షదాయకమైనది. -శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి

ఉన్నత శిఖరాల నధిరోహింప దలచు మానవులకు గీతోపదేశం అద్వితీయమైనది. -వారన్ హేస్టింగ్స్

భగవద్గీతలో వలె అపూర్వ ధర్మ సమన్వయము, అద్భుత వ్యాఖ్య ఏ దేశంలోను, ఏ కాలంలోను, ఎవరూ కని ఉండడు. విని ఉండడు. -బంకించంద్

గీతా శాస్త్రం సమస్త వేద వేదాంతాల సార సంగ్రహం. - ఆది శంకరాచార్యులు

గీత వివేక వృక్షాలకు తోట; సర్వ సుఖాలకు పునాది; పరమార్ధసిద్ధాంత రత్న ఖని; సర్వ శాస్త్రాలకు ఆశ్రయం; సర్వ ధర్మాలకు మాతృభూమి; వివేకమనే క్షీరసముద్రపు నవలక్ష్మి. -జ్ఞానేశ్వరుడు

గీతా సారమననేమి? కర్మ, భక్తి, జ్ఞానము- కర్మచే భక్తి, భక్తిచే జ్ఞానము, జ్ఞానముచే మోక్షము అని అర్థము. నిష్కామ కర్మాచరణం ద్వారా భక్తి జనిస్తున్నది. భక్తి వలన జ్ఞానం ప్రాదుర్భవిస్తుంది. జ్ఞానంచే మోక్షము లభిస్తున్నది. -భగవద్గీత

నా విజ్ఞానశాస్త్ర పరిశోధకులకు, నూతన సిద్ధాంతాలను రూపొందించడానికి నేను భగవద్గీతను ప్రధానమైన ఉత్సాహ కేంద్రంగా, మార్గదర్శకంగా స్వీకరించాను. -ఆల్బర్ట్ ఐన్ స్టీన్

మనుషులు మిక్కిలి భయావహమైన మృత్యువును తృణప్రాయంగా చూచేట్లు ఉపదేశించగల మహాగ్రంథం భగవద్గీత. -డా||ఎ.రాఘవరావు

భయం

నేను భయపడుతున్నానన్న భావమే భయంకరమైనది. - మాంటేగ్

భయం దూరదృష్టికి మాతృమూర్తి. - హెచ్.టేలర్

అన్ని జీవరాశులలో తనను, తనలో అన్ని జీవరాశులను చూడగల్గిన వ్యక్తి భయాన్ని అధిగమిస్తాడు. -ఉపనిషత్తులు

నడిచే మనుషులకు ఆసక్తి, భయం అనే రెండు మీటలుంటాయి. -నెపోలియన్

ముందుజాగ్రత్తతో కూడిన భయం రక్షణకు మాతృమూర్తి. -ఎడ్మండ్ బర్క్

క్షీణదశకు చేరిన మనస్సుకు సాక్షీభూతం భయం. -వర్జిల్

భయమే మౌఢ్యానికి మూలం; క్రూరత్వానికి ప్రధాన కారణం. భయాన్ని జయించడంలోనే వివేకం మేల్కొంటుంది. -బెట్రాండ్ రస్సెల్

ప్రత్యామ్నాయ మేదీ లేనప్పుడు భయపడకు. –ఇడ్డిష్ సూక్తి

అధముని యొక్క శాశ్వత భావావేశం భయం - తెలియని దానిని, క్లిష్టమైన, చిక్కు వీడని దానిని గురించిన భయం. -యల్.హెచ్.మెన్కిన్

పాపభూయిష్టమైన 'భయం' నుండే ప్రపంచమందున్న వ్యతిరేక భావాలు, తలపులు ఉత్పన్నమవుతున్నాయి. అందువల్లనే భయపడకు, భయపడకు అని ఉద్ఘాటిస్తున్నాను. -స్వామి వివేకానంద

భయం, ఆదుర్దాలు లేని జీవితం అత్యంత ఆనందదాయకం. మన భయాల్లో సగం ఆధారరహితాలు కాగా, మిగిలిన సగం పరువు తక్కువైనవి. -బొవీ

దేనిని గురించి నీవు అత్యధికంగా భయపడుతున్నావో ఆ పని చెయ్యి. అంతే. ఇంక భయం చచ్చిపోతుంది. -ఎమర్సన్

భయంవల్ల సంప్రదింపులు జరపవద్దు. అలాగని సంప్రదింపులు జరపడానికి భయపడవద్దు. -జాన్ ఎఫ్. కెనడి

నీ భయాలనుండి ఎప్పుడూ సలహాలు తీసుకోవద్దు. -జాక్సన్

భయం అజ్ఞానం నుండి తలెత్తుతుంది. -ఎమర్సన్

చేసిన నేరానికి ప్రతిఫలంగా ఆత్మ చెల్లించే సుంకం భయం. -న్యూవెల్

మనం భయపడవలసింది ఒక్క భయం గురించే. -ఫ్రాంక్లిన్ రూజె వెల్ట్

బలిష్టుల ముందు ఆయన పిరికిపంద. బలహీనుల ఎదుట ఆయనొక నియంత. –షెల్లీ

పిరికిపందలు తమ మరణానికి ముందు పెక్కు పర్యాయాలు మరణిస్తే, బలాఢ్యుడు ఒక్కమారే మరణాన్ని చవిచూస్తాడు. - షేక్ స్పియర్

సంప్రదాయవాదికి పోరాటమంటే భయం; పరుగెత్తాలంటే బద్దకం. -ఎల్బర్ట్ హబ్బర్ట్

భయం రాక్షసం, నిర్భయం దైవత్వం. -వేదం

దేవతలది అభయ హస్తం. అంటే అన్నీ ఇస్తామని కాదు, భయపడవద్దని. - దాశరధి రంగాచార్య

దేనికీ ఎన్నడూ భయపడవద్దు. అది నీ బలహీనతను సూచిస్తుంది. -నెహ్రూ

భయానికి బానిస, అపజయానికి వారసుడవు కావద్దు. -నెహ్రూ

మన అతి పెద్ద భయం మనం అసమర్థులం అని కాదు, మనం అతి సమర్ధులం అని. -నెల్సన్ మండేలా

భయం అనేది మనిషికి గొప్ప శత్రువు. దానికి మించిన బాధ, బంధన, అసంతృప్తి లేవు. -జిడ్డు కృష్ణమూర్తి

చావు, బ్రతుకుల గురించి భయపడడం జాలి కలిగిస్తుంది. -బైబిల్

భయపడుతూ ఉన్నవాడే నమ్మకాన్ని నిరంతరం నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తాడు. -జిడ్డు కృష్ణమూర్తి

భయానికి వెయ్యి కళ్ళుంటాయి. అవి పాతాళాన్ని కూడా పరిశీలిస్తాయి. -సెర్వాంటెస్

ఐశ్వర్యం, అధికారం మనశ్శాంతి నీయడం కల్ల. ఎందుకంటే భయం వాటిని అంటి పెట్టుకొని నీడలా ఉంటుంది. -మాలతీ చందూర్

విశ్వాసాన్ని, నమ్మకాన్ని గురించి పదేపదే చెప్పటం భయానికి సంకేతం. -జిడ్డు కృష్ణమూర్తి

భయంతో భవిష్యత్తులోకి తొంగిచూడడం క్షేమం కాదు. -యిహెచ్.హారియన్

పరాజితులను గురించి, బలహీనులను గురించి మాట్లాడటానికి భయపడేవారు బానిసలవంటివారే. -లోవెల్

బాధను అధిగమించగలను కాని, భయం ముందు పడిపోతాను. -సర్ వాల్టర్ రాలీ

ఒక వర్గం ప్రజల భయాలతో మరోవర్గం ప్రజల హక్కుల్ని కొలవలేము. -బ్రాంకాస్ట్

జనం ఎవరిని చూచి భయపడతారో వారిని ఎన్నటికీ ప్రేమించలేరు. -అరిస్టాటిల్

మనుషులను ఐక్యం చేసేవి రెండే రెండు - భయం, ప్రయోజనం. -నెపోలియన్

నిజాయితీపరుల పిరికితనం వల్లనే అనినీతిపరులకు విజయం లభిస్తుంది. –వాల్టైర్

సరైనదేదో తెలుసుకొని దాన్ని చేయలేకపోవడం పిరికితనమౌతుంది. -కన్ఫూషియస్

జీవితాన్ని చూచి భయపడేవారు మూడు వంతులు మరణించినట్లే లెక్క. -బెట్రాండ్ రస్సెల్

తన భయాలను, కోరికలను అదుపులో పెట్టుకోగల వ్యక్తి రాజుకన్నా గొప్పవాడు. -మిల్టన్

మతం, ఆధ్యాత్మికత, ప్రేమ, మృత్యువు, జీవితం వంటి భయాల నుంచి స్వతంత్రులై ఉండాలి. -జిడ్డు కృష్ణమూర్తి

పరుగెత్తలేనంత లావుగా ఉన్నవాడు, పోరాడలేనంత అధైర్యవంతుడు. -ఎల్బర్ట్ హబ్బర్డ్

పిరికివాడి తెలివి దూరదృష్టితో పనిచేయలేదు. - గాంధీజీ

ప్రతిచోట భయపడే వ్యక్తి ఎక్కడా సురక్షితంగా ఉండలేడు. - గాంధీజీ

భయంవలన పొందే 'ఆధిపత్యం' కన్నా, అభిమానంతో పొందే 'బానిసత్వం' మిన్న. - గాంధీజీ

మనం భయం నుంచి విముక్తులమైతే దానికదే ఇతరులను విముక్తులను చేస్తుంది. -నెల్సన్ మండేలా

మనల్ని ఎక్కువగా భయ పెడుతున్నది మన చీకటి కాదు, మన వెలుగు. -నెల్సన్ మండేలా

ఎప్పుడైనా నాలోకి నేను చూసుకుంటే భయవేస్తుంది. -సిరిల్ జోడ్

భయపడే దేవత కంటే, భయపడని తెలివితక్కువవాడే కొన్ని సందర్భాలలో తెలివిగా ప్రవర్తిస్తాడు. -నాన్సీ ఆస్టర్

జీవించటానికి అర్హులైన వారు ఎవరూ భయపడకూడదు. -ఫుల్లర్

మనుషుల్ని కరవడానికి ధైర్యం లేని పిరికివారు కుక్కలను పెంచుకుంటారు. –ఆగస్ట్ స్ట్రిండ్ బర్గ్

స్త్రీ భయపడినంతసేపే మగవాడి ధైర్యం. -మల్లాది
పిరికిపందల ఆయుధం విషం. - ఫైనెస్ ఫ్లెట్చర్
పిరికితనం మనిషిని నిర్వీర్యుణ్ణి చేస్తుంది. ఆత్మవిశ్వాసం మనిషిని విజయ పథం వైపు నడిపిస్తుంది. -స్వామి వివేకానంద
బలహీనుని రాయితీలు భయానికి యిచ్చే రాయితీలే. -ఎడ్మండ్ బర్క్
పిరికిపందలను తృప్తి పరచడానికి న్యాయస్థానాలు, పూజారులను తృప్తి పరచడానికి దేవస్థానాలు నెలకొల్పబడ్డాయి. -రాబర్ట్ బరన్స్
ఒకరిని చూచి మరొకరు భయపడినంత కాలం పరస్పరం దూషించు కోవడం మంచిది. -సిసిరో
బలహీనులైన శత్రువులను చెరచడమే మంచిది. -మహాభారతం
భయమనే వరదను అరికట్టడానికి ధైర్యమనే ఆనకట్టలను నిరంతరం నిర్మించుకోవాలి. -మార్టిన్
మీ భయాన్ని మీ దగ్గరే ఉంచుకోండి, ధైర్యాన్ని మాత్రం యితరులతో పంచుకోండి. -రాబర్ట్ లూయిస్ స్టీవెన్సన్
భయమున విషంబునైన భక్షింతురుగా నయమున బాలుంద్రావరు.-సుమతీశతకం
దేవుడు ప్రపంచంలో మొదట సృష్టించింది భయాన్నే. -స్టాటియస్
తమ కళ్ళలో నుండి నిరంతరం తొంగిచూసే భయాన్ని పారద్రోలడానికి, మానవుడు పథక రచన గావించలేకపోవడం నా హృదయాన్ని పిండివేస్తుంది. -జేమ్స్ నార్మన్ హోవెల్

భవిష్యత్తు

భవిష్యత్తును ఊహించడానికి గతాన్ని అధ్యయనం చెయ్యి. -కన్ఫ్యూషియస్
రేపటి కళ్ళతో నేటిని చూడనిమ్ము దేవా! -ఆల్ ఫ్రెడ్ మెర్సియర్
మన భవిష్యత్తు మన పుట్టుకమీద కాని, గత జన్మమీద కాని ఆధారపడి లేదు. అది కేవలం స్వశక్తి పై ఆధారపడుతుంది. -అంబేద్కర్
భవిష్యత్తులో రానున్న వాటికి దిగులుపడటమే నేడు క్రుంగిపోవడానికి కారణం. -మాక్డోనాల్డ్
భవిష్యత్తును గురించి ఆరాటపడే వారికి అసంతృప్తి మిగులుతుంది. -చిన్మయానంద
నేను పట్టించుకునేది భవిష్యత్తునే. ఎందుకంటే నా శేష జీవితాన్నంతా అక్కడే గడపబోతున్నాను. -సి.ఎఫ్.కేటింగ్
ఒక్క 'నేడు' రెండు 'రేపు'లకు సమానము. -ఫ్రాంక్లిన్

భవిష్యత్ గురించి భయపడేవారికి పండు వెన్నెలలో ఉన్నా అమావాస్యలో ఉన్నట్లే, ఉంటుంది. -ఎస్.మంజుల

'నేను భవిష్యత్కాలం గురించి ఎక్కువగా ఆలోచించను. ఎందుకంటే అది చాలా త్వరగానే వచ్చేస్తుంది. -ఐన్ స్టీన్

జీవితంలో సర్వస్వం కోల్పోయినా ఒకటి మాత్రం మిగిలి ఉంటుంది అదే భవిష్యత్తు. -క్రిష్టన్ బోలే

జోస్యం చెప్పడమనేది ప్రతిఫల రహితమైన పొరపాటు వంటిది. -జార్జ్ ఇలియట్

గతాన్ని గుర్తుంచుకొని, భవిష్యత్తును నిర్మించుకోవాలి. -సర్దార్ వల్లభభాయ్ పటేల్

భవిష్యత్తుతో ఒప్పందాలు చేసుకునే వారికే నిరాశ కల్గుతుంది. అందుకే వర్తమానంతో ఒప్పందం చేసుకోవాలి. -స్వామి చిన్మయానంద

భారతదేశం

భారతీయులు ఎంతో ఉన్నతమైనవారు. ముఖ్యంగా అలంకరణ, శుచి, శుభ్రతల విషయంలో ఎవ్వరూ వారికి సాటిరారు. -మెగస్తనీస్

శ్రీలు పొంగిన జీవగడ్డ
పాలు పారిన భాగ్యసీమయి
వ్రాలినది ఈ భరత ఖండము
భక్తి పాడర తమ్ముడా! -రాయప్రోలు సుబ్బారావు

భారతీయులే తోటి భారతీయులకు వ్యతిరేకంగా కుట్రపన్నుతూ ఉంటారు. లేకపోతే వారికి తోచదు. -రంజీ సహానీ

ఒకరి బాధ్యత మరొకరిపై త్రోయడమనే ప్రక్రియ భారతదేశంలో సర్వత్రా కనిపిస్తుంది. -డి.ఆర్.మంకేకర్

భారతదేశాన్ని ఆంగ్లేయులు జయించడం ప్రపంచంలోకెల్ల పెద్ద వింత. -కార్లైల్

ఉద్దేశపూర్వకంగా కాక, కేవలం కాకతాళీయంగా ఆంగ్లేయులు భారతదేశాన్ని జయించారు. వాళ్ళు చేసిన ఏ గొప్ప పనీ అంత యాదృచ్ఛికంగా జరిగింది కాదు. -సీలీ

నేటి భారతదేశం ఏవో కొన్ని భాగ్యవంతమైన చిన్న దీవులున్న దారిద్ర్య సాగరం. -చంద్రశేఖర్

భారతదేశంలో ఏదీ కదలడం లేదు- కాలం తప్ప. - హేమావతీ నందన బహుగుణ

పూర్వం హిందూదేశం ఇలా ఉండేది అనే ఆలోచనలతో కాలయాపన చేయబోకు. హిందూదేశం ఎలా ఉండాలి' అనే సమస్య పరిష్కరించడానికి ఆలోచించు. -స్వామి రామతీర్థ

భారతీయుడనగా అంధకారాన్ని, అజ్ఞానాన్ని వర్జించి కాంతిని, వెలుగును, జ్ఞానాన్ని స్వీకరించేవాడని అర్థం.అట్టి వ్యక్తులుగల దేశం భారతదేశం.-స్వామి చిన్మయానంద
మనం జనాభా మాత్రమే -సంఘం కాదు.- జి.కృష్ణ
భార్యాభర్తలు భార్య జీవన్ముక్తికి ఆధారం. -మహాభారతం
నీకు చక్కని భార్య కావాలంటే చక్కని కూతురుగా పేరు తెచ్చుకున్న అమ్మాయిని పెళ్ళి చేసుకో. —ఫుల్లర్
యుద్ధంలోను, భార్యను ఎంచుకోవటంలోను ఒక్కసారి తప్పుచేస్తే జీవితాంతం దాని ఫలితాన్ని అనుభవించాలి. -మిడిల్టన్
భార్య సంపదలో చక్కని మిత్రుడు; వ్యధలలో ఏకైక ఆప్తుడు; అత్యుత్తమ ఆరోగ్య సంరక్షకురాలు; అనారోగ్యంలో దయగల పరిచారిక; బాధలలో విశ్వసనీయ సలహాదారుడు; విపత్తులలో ఊరట కలిగిస్తూ, కుటుంబ వ్యవహారాలను వివేకంతో నిర్వహించే నిర్వహణాధికారి. -ఎల్.ఎమ్. స్ట్రెచ్
మనిషి ప్రవర్తనకు నిజమైన సూచిక ఆతని భార్య ఆరోగ్యం. -సిరిల్ కనోలి
భార్యాబిడ్డలను ప్రేమించనివాడు ఇంటివద్ద ఆడ సింహాన్ని మేపుతూ, బాధలను పొదుగుతూ వుంటాడు. -బిషప్ జెరిమి టేలర్
అన్నింటిని అదృష్ట హస్తాలు అందిస్తాయి. స్వర్గం అందించిన విచిత్ర బహుమతి భార్య. మిత్రుణ్ణి ఎంచుకోడానికి ఓ అడుగు పైకి, భార్యను ఎంచుకోడానికి ఓ అడుగు క్రిందకు వెయ్యి. —టాల్ మడ్
భార్య పూర్వపు ప్రియురాలు. - హెచ్.ఎల్.మెన్ కెన్
భార్యకు తప్పనిసరిగా తెలుస్తాయన్న విషయాలనన్నింటిని ఇతరులు చెప్పక ముందే భర్త ఆమెకు చెప్పాలి. -థామస్ దెవార్
పురుషుడు తన భార్య కన్నా పొడవుగా, వృద్ధుడుగా, బలిష్టుడుగా, అనాకారిగా, కర్కశంగా ఉండాలి. - ఇ.డబ్ల్యు.హోవే
స్వర్గంలో నా భార్యను నేను కలుసుకోకపోతే అది స్వర్గమే కాబోదు. -ఆండ్రూ జాన్సన్
తన మీద తాను ఆధిపత్యం సంపాదించుకున్న వ్యక్తి తన భార్యపై కూడా ఆధిపత్యాన్ని సంపాదించగలడు.-ఫుల్లర్
ఆమె సుఖసంతోషాలు ఆమె కుటుంబ సంతోషాల్లో ఇమిడి ఉంటాయి. -రూసో
ప్రేమికుని నుండి ఆత్మవిశ్వాసాన్ని పెకలించి వేసినప్పుడు మిగిలేవాడు భర్త. -హెలెన్ రౌలాండ్
ప్రేయసి ఓ సీసాసారా. భార్య సారాసీసా. -బౌడెలైర్

నలభై సంవత్సరాల వయసులో భార్య అంటే బ్యాంక్ నోటు వలె ఆమెను రెండు ఇరవైలకు మారకం చేసుకోగలగడం అన్నదే నా భావన. -జెరాల్డ్
తాను పోగొట్టుకున్న స్వర్గంతో సమన్వయపరచడానికి దైవం మానవునికి అందించిన బహుమతియే భార్య. -గోథే
ఈ ప్రపంచంలో కడదాకా సాహచర్యాన్ని నిర్వర్తించేది భర్తకి భార్య, భార్యకి భర్త మాత్రమే. -ప్రేమ్ చంద్
ఆత్మీయురాలైన భార్యతో పోల్చదగ్గ వస్తువు ఈ ప్రపంచంలో మరొకటి లేదు. – వెబ్స్టర్
భార్యను క్రూరంగా చూస్తూ లోకాన్నంతటిని దయతో చూసినా భగవంతుడు హర్షింపడు. -శ్రుతులు
నేను భోజనానికి ఆలస్యంగా వచ్చానా, లేదా అని జాగ్రత్తపడే స్త్రీ ఎక్కడైనా దొరికితే నా విజ్ఞానాన్ని, అన్ని పుస్తకాలను ఇచ్చివేస్తాను.-టరనోవ్
జీవితం అనే రేడియో సెట్టుకి భర్త ఏరియల్, భార్య ఎర్తు. -ఆరుద్ర
భార్యాభర్తలు కత్తెర యొక్క రెండు అంచుల వంటివారు. విడదీయబడనంతగా అతకబడి ఉంటారు. తరచు వ్యతిరేకదిశలలో సంచరిస్తున్నట్లు కన్పించినా, వారి నడుమకు వచ్చే ఎవరినైనా సరే శిక్షిస్తుంటారు. - సిడ్నీస్మిత్
తన భార్యని అపూర్వమైన మన్ననకి, మర్యాదలకి అధికారిణిగా చేసేవాడే యోగ్యుడైన భర్త అవుతాడు. -మనువు
భార్యతో పోట్లాడిన వ్యక్తిని అతని దేశానికి సంబంధించిన బాధ్యతలన్నింటి నుంచి తప్పించాలి. - పీకాక్
భార్యా సహితుడైన వాడికి ఏ ఆపదలు దరిచేరవు. - మహాభారతం
కొత్తగా వివాహమైన భార్యాభర్తలలో కనీసం ఒక్కరైనా పిచ్చివారు ఉంటారు. -హెన్రీ ఫీల్డింగ్
భార్య భర్తకు కట్టు బానిస కాదు. ఆమె చెలికత్తె, సహచారి, సహాయకారి, సుఖ దు:ఖాలలో సమాన భాగస్వామిని, పథనిర్దేశంలో భర్తవలెనే స్వేచ్ఛ గలది. - గాంధీజీ
పిరికివానికి భార్యగా ఉండే కంటే, ధైర్యవంతునికి వితంతువుగా ఉండడం మేలు. -ఐ.డొలోరెస్
తన ఇంట్లో తన పెత్తనమే చెల్లుతుందని చెప్పే మగవాడు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే. -సిడ్నీస్మిత్
నా జీవితానికి ఒకే ఒక్క ఆనందం ఏమంటే ఇంతవరకు నాకు భార్య లేకపోవడమే. - హెరిక్
రాజుగారి భార్య అనుమానాలకు అతీతంగా ఉండాలి. - షేక్స్పియర్

భార్యలు యువకులకు గృహిణులు, మధ్య వయస్కులకు స్నేహితులు, వృద్ధులకు నర్సులు. -ఫ్రాన్సిస్ బేకన్
బలహీనమైన పడవను కాపాడినట్లుగానే, భార్యను కూడా కాపాడాలి. –బైబిల్
స్వర్గం ప్రసాదించిన విచిత్ర బహుమతి భార్య. -పోప్
విధేయతగల భార్య భర్తను శాసిస్తుంది. -ఆంగ్ల సామెత
భావం తెలుసుకుని ప్రవర్తించేదే భార్య, బాధ్యత తీసుకొని భరించేవాడే భర్త. -మాతృశ్రీ అనసూయాదేవి
భార్యాభర్తలు రెండు ధ్రువాల వంటివారు. ఘర్షణ కొరకే వారు చేరువవుతారు.-ఛార్లెస్ చర్చిల్
చెవిటి భర్త, గుడ్డి భార్యల మధ్య వైవాహిక బంధం బలంగా ఉంటుంది. -మాంటేగ్
ఎంతటి సాధ్వికైనా పుట్టింట్లో ఎక్కువకాలం వుండటం తగదు. భర్త దగ్గరుండటమే ధర్మం. భర్తే భార్యకు సమస్తం. -మహాభారతం
భార్యకంటే యితరమేదీ భర్తకు ప్రియమైనది కాదు. -మహాభారతం
భార్య తోడుకున్న పెరుగులాంటిది. ప్రియురాలు పొంగుతున్న పాలలాంటిది. -డి.వి.యన్.కామేశ్వరరావు
స్త్రీ జీవితంలో ఒక విషాదం ఉంటుంది. గతమంతా ప్రేమికుడిది అయితే, భవిష్యత్తు అంతా విధిగా భర్తది అవుతుంది. -ఆస్కార్ వైల్డ్
కృతమెరిగెడు పతి మాత్రమే ప్రజలను పరిపాలించగలడు.- హెగెల్
భావాలు భావమే ప్రపంచాన్ని పాలిస్తుంది. నిరపేక్ష భావన పరిశుద్ధ భావన. అది పరిశుద్ధ భావనను గురించే ఆలోచిస్తుంది. -హెగెల్
తత్వం అంటే భావాల శాస్త్రం. మానవుని యొక్క వివేక ఫలితమే భావాలు. -గుర్ధమాల్ సింగ్
మంత్రమునందు, తీర్ధమునందు, దైవమునందు, గురువునందు, జ్యోతిష్కులయందు, ఔషధము నందు ఎట్టి భావము కలుగునో అట్టి సిద్ధియే కలుగును. -సంస్కృత సూక్తి
మేధతోకాక భావాల మూలంగా అభిప్రాయం నిర్ణయించబడుతుంది. - హెర్బర్ట్ స్పెన్సర్
భావానుబంధంతో నాకు పరిచయం లేదు. -మార్జొరి ఫ్లెమింగ్
భౌతిక శక్తి కన్నా ఆధ్యాత్మిక శక్తి పటిష్టమైందని, భావాలు ఈ ప్రపంచాన్ని పాలిస్తాయని విశ్వసించే వారంతా గొప్పవారే. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
మన భావాలు ఎక్కడ జీవిస్తున్నాయో, మనమక్కడ జీవిస్తాం. -స్వామి వివేకానంద
ఏ దేశంలోనైనా నూతన భావాలు బోధించడానికి ప్రయత్నించినప్పుడల్లా పూర్వాచార పరాయణులు ధ్వజమెత్తుతారు. ప్రబోధకులు అట్టి హింసకు, ప్రతిఘటనకు గురికానిదే సంఘంలో ఉన్నత భావాలు నెలకొనలేవు. -స్వామి వివేకానంద

భావానికి, యదార్థానికి మధ్య చలనానికి, క్రియకు మధ్య నీడ పడుతుంది. -టి.ఎస్.ఇలియట్
కొత్త భావాలను ఎప్పుడూ అనుమానిస్తాం. సామాన్యంగా వ్యతిరేకిస్తాం. అవి జన సామాన్యంలోకి చొచ్చుకుపోలేవన్న కారణాన్ని మాత్రమే ఉదాహరణగా చూపుతాం.-జాన్ లాక్
మీరందరూ భావిస్తున్నట్లుగా నేను కూడా భావిస్తున్నానని భావిస్తున్నాను. -జార్జి రిడ్డింగ్
అత్యంత అల్పమైన పుష్పం కూడా కొన్ని సమయాలలో కన్నీటిని దాచలేనంత నిగూఢ భావాలను నాలో రేకెత్తిస్తుంది. -వర్డ్స్ వర్త్
భద్రంగా కప్పబడిన కప్పును వాన ఛేదించుకుని రానట్లే, సుదృఢమైన సద్భావాలు ఉన్న మనిషి మనసును కామం, మోహం ఛేదించలేవు. -ధర్మపాద
తాబేలు తన అంగాలను దాచుకున్న విధంగా, పాలకుడు తన భావాలను దాచుకొని శత్రువుల ఉద్దేశ్యాలను తెలుసుకోవాలి. -చాణక్యుడు
మన భావాలు ఎలా ఉంటాయో మనం కూడా అలానే తయారవుతాం. ఒక వైదిక ఋషి చెప్పినట్లు "అన్ని వైపులనుండి మాకు మంచి భావాలు కలుగుగాక" -ఋగ్వేదము

భాష

మానవుడు మానవుడనిపించుకొన్నది భాషనుపయోగించటం యెరిగినప్పటి నుండి మాత్రమే. అప్పటి నుండే మానవునకు తక్కిన జీవరాసుల కంటె నొక విశిష్టత యేర్పడింది. -స్ఫూర్తి శ్రీ
అర్థం అనేది అంత ముఖ్యం కాదు. -సి.యస్. కాల్ వరి
నిర్వచనాలు నిరర్థకం. - బెంజమిన్ డిజ్రాయలీ
భాష సంస్కృతికి పునాది. అది లేనిదే ఏ విద్యను నేర్చడం, నేర్పటం కుదరదు. -సంజీవదేవ్
సమస్త కళలు, సకల శాస్త్రాలు భాష లేనిచో నిర్జీవాలు. -సంజీవదేవ్
మాతృభాష అభివృద్ధికై నేను జీవించిన వారితోను, మరణించిన వారితోను వ్యాపారం చేస్తాను. -జాన్ డ్రైడెన్
భాష ఒక అద్భుత పరికరం. అది మన మనోభావాలను వెలువరించ గల్గుతుంది, దాచగల్గుతుంది, వక్రీకరించగల్గుతుంది. -మార్టిన్
భావాలను వ్యక్తీకరించే సంకేతాల వ్యవస్థ భాష. -ఎస్.డి.సాస్యూర్
ఆలోచనకు ఆభరణం లాంటిది భాష...భాష మాంసంతో కూడిన ఆభరణం. భావానికి శరీరం లాంటిది. -థామస్ కార్లైల్
శబ్దార్థాల సమ్మేళనమే భాష. -పడాల రామకృష్ణారెడ్డి
ఏకైక ప్రపంచ భాష అంకెలతోనే సాధ్యం. -నాథనల్ నెస్ట్

నిశ్శబ్దమే ఆయన మాతృభాష. ప్రాచీన భాషలను గురించి తెలుసుకోవడం కేవలం ఆడంబరం వంటిదే. - జాన్ బ్రైట్
శిశువులకు సంబంధించిన విషయాలను వివరించగల శక్తి భాషలకు లేదు. -ఛార్లెస్ డికెన్స్
అన్నియ భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా? ఏ భాష నీది ఏమి వేషమురా? -కాళోజి నారాయణరావు
ఏదైతే అర్థం కాదో అది ఫ్రెంచి కాదు. -రివరోల్
శిలాజాల గద్యమే భాష. మనం సంకేతాలు మాత్రమే, సంకేతాలలోనే జీవిస్తాం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
భాష యోచనకు ఉపయోగపడే వాహనమే కాదు, అదొక గొప్ప శక్తివంతమైన ఆలోచనల సాధనం. - హెచ్.డావి

భిన్నత్వం

మానవులు వారి దృష్టిని, శక్తిని భిన్న కార్యాల పైన, లక్ష్యాల పైన మళ్ళించడం వల్లనే తరచూ పనికిమాలినవారు అవుతున్నారు. -ఎమాన్స్
విసుగుపుట్టించే ఏదో ఒక దానికన్నా, ఏమీలేని విభిన్నత మిన్న. -జీన్ పాల్ రిక్టర్
విభిన్నత లోపించినప్పుడు ఆకర్షణీయమైన ఆనందాలు కూడా అసహ్యం కలిగిస్తాయి. - పబ్లియస్ సైరస్
ఒక్కదానినే అంటి పెట్టుకొని ఉండకూడదన్నదే నా జీవిత ప్రధాన సూత్రం. - టెరెన్స్
నానావిధత్వం అన్న మసాలా లేనిదే మనోహరత్వం ఉండదు. -బేకన్
విభిన్నత ప్రసన్నం చేస్తుంది. -గ్రీకు సామెత
భిన్నత్వమే ఆనందానికి మూలం. -జాన్ గే

భూమి

మానవునికి అంతిమ స్వర్గం భూమి. అదే చలిస్తే దైవం పంపిన చెక్కులలో ఒకటి హఠాత్తుగా ఎగిరిపోయినట్లే. -గిల్బర్ట్ అడైర్
మనిషి నేలను తనదిగా భావిస్తే, నేల మనిషిని తనవాణ్ణి చేసుకుంటుంది. -ఎమర్సన్
భూమితో మాట్లాడు. అది జ్ఞానాన్ని ఇస్తుంది. -బైబిల్
వేయి గొంతుకలతో భూమి దేవుణ్ణి ప్రార్థిస్తుంది. - కోలరిడ్జ్

భౌతికశాస్త్రం

నిన్ను అన్నింటికన్నా ఎక్కువ ఆశ్చర్యపరిచేవి స్థల, కాలాలు నన్ను అన్నింటికన్నా తక్కువ ఇబ్బంది పెట్టేది కూడా అదే. ఎందుకంటే నేనెప్పుడూ వాటిని గురించి ఆలోచించను. -ఛార్లెస్ లాంబ్

సైన్సుకు సంబంధించినంత వరకు నేనొక సంపూర్ణ విజ్ఞాన సర్వస్వంగా మిగతా ప్రపంచం మొత్తానికి వెనుక ఉంటాను. -ఛార్లెస్ లాంబ్

సైన్స్ మనకు విజ్ఞానం కలిగిస్తే, తత్వ శాస్త్రం వివేకం వెలిగిస్తుంది. -విల్ డ్యూరాంట్

మంచితనం

చెడ్డవారివల్ల చెప్పు దెబ్బలు తినవచ్చుగాని, మంచివారివల్ల మాటకాయడం కష్టం. -గురజాడ అప్పారావు

మంచి కొరకు మంచి చేసేవాడు అభినందనలను కాని, పారితోషకాలను కాని కోరనప్పటికీ చివరలో ఆ రెండూ అతనికి దక్కుతాయి. -పెన్

ప్రపంచంలో పరిపూర్ణమైన మంచి మనుషులు ఇద్దరున్నారు- ఒకరు మరణించినవారు, మరొకరు జన్మించబోయేవారు. -చైనా సూక్తి

మంచి అనేదే అందం. -ప్లేటో

మంచితనం అన్నది బహిర్గతంగా మనం నిర్వహించే కార్యాల పైన గాక, మన ఆంతరంగిక ప్రవృత్తిపై ఆధారపడి ఉంటుంది. -ఇ. హెచ్.ఛాపిన్

ఎదుటి మనిషిలోని చెడును విడిచి, మంచిని గ్రహించటంలో ఒక వ్యక్తి మంచితనం తెలుస్తుంది. -టార్టన్

పంచిన కొద్దీ పెరిగేవి మంచితనం, విద్యాధనం. -కొల్లిపర పాండురంగారావు

మంచిగా ఉండు, మంచిని చెయ్యి. మంచినే చూడు. -సత్యసాయి బాబా

మనిషిలోని మంచితనం ఎన్నటికీ తరగని ధనం. -బెట్రాండ్ రస్సెల్

మంచి, చెడుల మధ్య నిరంతరం సాగే సంగ్రామానికి ప్రతీకలు రామరావణులు. - గాంధీజీ

మానవాళికి మంచితనం ఎవరిద్వారా లభిస్తుందో అతడే ఉత్తమ మానవుడు. -మహమ్మద్ ప్రవక్త

ఇతరులకు మంచి చేస్తే నీకు నీవు మంచి చేసుకున్నట్లే. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

అత్యుత్తమమైనది అన్నది మంచికి శత్రువు. -వాల్తేర్

మంచిగా జీవించు, మంచిని పెంచు, నీ మంచిని నలుగురికీ పంచు. భవిష్యత్తులో ఆ మంచితనమే నిన్ను కాపాడుతుంది. -టాల్ స్టాయ్

ప్రతి సంఘటనలోని మంచిని మాత్రమే చూసే అలవాటు గొప్ప ధనరాసులతో సమానం. -జాన్సన్
మంచితనం, వివేకాల మేలుకలయికయే చమత్కారం. -ఓవెన్ మెరిడిత్
మంచిగా ఉండటమే ఆనందంగా ఉండడం. -నికోలస్ రోవే
మంచి పనులు చేయడంలో కాంపిటీషన్లు తక్కువ, ప్రపంచానికి ఒక్కరే గాంధీ. -బీనాదేవి
ప్రపంచంలో మంచితనాన్ని మించిన బలంలేదు. బలాన్ని మించిన మంచితనమూ లేదు. -డీసెన్స్ ఫ్రాన్సిస్
నీవు మంచివాడవు కాదలిస్తే, మంచివారిలోని మంచిని ప్రేమించు. -ఆంగ్ల సామెత
చేతులు కలపడమే నమస్కారం కాదు, నమస్కారానికి సంస్కారం ఆస్కారం. -అమ్మ
ఇతరులకు మంచి చేయడం నీ ధర్మం. అలాచేస్తే నీకు సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం పెరుగుతాయి. -జొరాస్టర్
చెట్లకు నీళ్లు ఎలాంటివో, మన చర్యలకు సదుద్దేశ్యాలు అలాంటివి. -జెరిమి టేలర్
మంచి వాడవనిపించుకో, మనిషిగా ఎదిగిపోతావు. నిజాయితీగా మసలుకో, వృత్తిలో రాణిస్తావు. -జార్జి బెర్నార్డ్ షా
మహాసౌందర్యం, మహాబలం, మహాసంపదలు మొదలైన వాటన్నింటినీ మించింది సహృదయం. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
తనెంత చిన్నదైనా మిణుగురు పురుగు లోకానికి వెలుగు నివ్వాలనుకుంటుంది. అలాగే, మంచివారు తమ సహజత్వంతోనే సమాజానికి వన్నె తెస్తారు. -కూబ్లి
సర్వత్రా మంచిని చూడడమే మన మంచితనం. -అమ్మ
మంచిగా ఉండడంద్వారా ఇతరులకు మనం మరింత మంచి చేసినట్లు. -రోలాండ్ హిల్
ఇతరుల నోళ్ళు మూయించడానికి ప్రయత్నించేకన్నా మీ మంచితనాన్ని పెంచుకోవటానికి ప్రయత్నించడం మిన్న. -సోక్రటీస్
సంపద, వ్యాపారం, చట్టం, విజ్ఞానం అన్నీ పోతే పోనీయండి. మీ మంచితనాన్ని మాత్రం మిగలనివ్వండి. -జాన్ మేనర్స్
మంచితనం మల్లెపూల పరిమళంలా ఎప్పటికీ సువాసన వెదజల్లుతూనే వుంటుంది. -నెహ్రూ
మంచితనం ఒక్కటే మానవుల్ని ఆనందంగా ఉంచలేనట్లే, ఆనందం ఒక్కటే వారిని మంచివారిని చేయలేదు.-లాండర్
కెరటాలు కాళ్ళదగ్గరకు వచ్చిపడ్డాయని సముద్రాన్ని చులకనగా చూడడం ఎంత తప్పో, మంచితనాన్ని తక్కువగా అంచనా వేయటం కూడా అంతే తప్పు. -జార్జి బెర్నార్డ్ షా
మతం మత్తుమందు వంటిది. - కారల్ మార్క్స

మనం ఇవాళ వాస్తవం కాదు అనుకునే మతాలు ఒకప్పుడు వాస్తవాలే. -ఎమర్సన్

వితంతువు కన్నీళ్ళు తుడవలేని, అనాధ ఆకలి తీర్చలేని మతాన్ని, దేవుణ్ణి నేను నమ్మను. -స్వామి వివేకానంద

దైన్యాన్ని, దారిద్ర్యాన్ని తొలగించి జాతిని ఉద్ధరించేది నిజమైన మతం. -స్వామి వివేకానంద

ప్రతి మతం చెబుతుంది. 'తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు' అని. -స్వామి వివేకానంద

హిందూ మతానికి మానవ ప్రాణుల ఏకత్వంలోనే కాదు, అన్ని జీవుల ఏకత్వంలో విశ్వాసం ఉంది. - గాంధీజీ

ప్రతి ఆధ్యాత్మిక ధోరణి వెనుక రాజకీయ భావన దాగి ఉంటుంది. -థామస్ మాన్

ప్రతి ఒక్కరూ తనకు నచ్చిన దారిలో స్వర్గానికి చేరాలి కనుక అన్ని మతాలను సహన భావంతో చూడాల్సిందే. -ఫ్రెడరిక్ ది గ్రేట్

క్రైస్తవ మతాధికారులలో ఒక వర్గం యొక్క యాచకత్వం వారు చెప్పే అబద్ధాలతో మాత్రమే సరితూగగలదు. -ఆర్చిబిషప్ టెంపుల్

ప్రపంచంలో వైషమ్యాలకు మత ప్రచారకులే కారకులు. -జాన్ సావంత్

మతం స్పెయినను గిటారు స్థాయికి, ఇటలీని చేతి ఆర్గను స్థాయికి దిగజార్చింది. ఐర్లండ్ కు దేశ భ్రష్టత గావించింది. -ఆర్.జి. ఇంగర్సల్

మతిమరుపు

మతిమరుపు లేనిదే జీవితం కొనసాగలేదు. –బాల్జాక్

గుర్తుంచుకొని బాధపడే కంటే మరచిపోవడమే మేలు - లెటీషియా ల్యాండన్

నీకు తెలిసిన వాటిని మరచిపోవడమే కొన్నిసార్లు మేలు. -సైరస్

మరచిపోవడం అన్న గొప్ప జ్ఞాపకశక్తి నాకు ఉన్నది. -రాబర్ట్ లూయీ స్టీవెన్సన్

దేవుడు ఇచ్చి మరచిపోతాడు, మనిషి తీసుకొని మరచిపోతాడు. -స్వామి చిన్మయానంద

మనస్సు / హృదయం

అసంపూర్ణ సమాచారంతో నిండిన మనసుల నుండి మానసిక శక్తిని పొందలేము. - హెర్బర్ట్ స్పెన్సర్

స్వేచ్ఛాయుతమైన మనస్సు శరీరాన్ని స్వచ్ఛందంగా ఉంచుతుంది. ఈనాటి అభిప్రాయాలను తీసుకొని, నిన్నటి వాటినన్నింటినీ బైటకు నెట్టి వెయ్యి. 'రేపు' ఈ రోజు అయిన తర్వాత దానిని గురించి ఆలోచించడానికి అవసరమైన సమయం ఉంటుంది. -బుల్వర్

మనసు అనే రాక్షసుణ్ణి అదుపులోకి తెచ్చుకోగలిగిన వారే అందరిలోకి శ్రేష్టులు. -మీరాబాయి

హృదయం లేని మాటల కంటే, మాటలు లేని హృదయం మేలు.-సత్యసాయిబాబా
మనిషి తన హృదయంలో ఏమని యోచిస్తాడో జీవితంలో అలానే తయారవుతాడు. -ఎమలికోన్
మనస్సును చలింపచేసే అన్ని అవలక్షణాలను మనం ఎప్పుడు దూరం చేస్తామో, అప్పుడు సంతోషాన్ని సొంతం చేసుకోగలము. -అనుభవానంద స్వాములు
హృదయం విశాలంగాను, ఉదారంగాను ఉండడమే సుఖం. సంకీర్ణంలోను, అల్పత్వంలోను సుఖం లేదు. -చాందోగ్యోపనిషత్తు
భారంతో నిండిన హృదయానికి దయగల మాటలు ఎప్పుడు మధురమైన సంగీతంలా ఉంటాయి.- బైబిల్
దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే. -చాణక్యుడు
దైవమే మనస్సు. దైవం సర్వాంతర్యామి కనుక అంతా మనస్సే. -మేరి బేకర్ ఎడ్డి
హృదయం యొక్క మారు మనిషి తల -లారోష్ ఫోకాల్డ్
అతి విశాల హృదయం అతి త్వరగా ముక్కలవుతుంది. -లాండన్
సంపద ఎక్కడ ఉంటుందో, హృదయం కూడా అక్కడే ఉంటుంది. -బైబిల్
కపటం ఎరుగని హృదయాన్ని మించిన రొమ్ము కవచం లేదు. - షేక్ స్పియర్
బలహీనుడి మనస్సు మైక్రోస్కోప్ వంటిది. అది చిన్న వాటిని పెద్ద వాటిని చేస్తుంది కాని, పెద్దవి స్వీకరించలేదు. -వెస్టర్ ఫీల్డ్
బలహీనమైన మనస్సు ఎప్పుడూ మాట్లాడాలని ఉబలాటపడితే, దృఢమైన మనస్సు మాత్రం మౌనాన్ని కోరుకుంటుంది. -జెనో
హృదయం చిన్నదే అయినప్పటికీ అది అతి పెద్ద విషయాలను గురించి ఆలోచిస్తుంది. గ్రద్ద ఆహారానికి కూడా అది సరిపోకపోయినా ప్రపంచం మొత్తం దానికి చాలదు. -ఫ్రాన్సిస్ క్వార్లెస్
నోటి నిండా దుర్భాషలు వుంటే మనస్సు అంతా కలుషితం అవుతుంది. -బార్బడోస్ అడ్వకేట్
ఎవరికైనా హృదయాన్ని ఇస్తే వారు దానిని భగ్నం చేయవచ్చు. దానిని దైవానికే ఇస్తే అది బలపడుతుంది. -బార్బడోస్ అడ్వకేట్
మనుషుల్ని జయించడానికి శక్తియుక్తులు చాలవు. మహోదాత్తమైన మనస్సు, ప్రేమపాశం అవసరం. -స్పినోజా
పురుషుల హృదయాలు చాలా పరిమితమైనవి. నిస్వార్థభావంతో స్త్రీ ఎదగ గలిగిన శిఖరాలకు అతను ఎన్నటికీ ఎదగలేడు. -టెనిసన్

ప్రశాంతమైన మనసు పేదరికం కన్నా దౌర్భాగ్యమైనది. -థామస్ రహర్నే
మానవుడిని మానవుడు మానవుని మాదిరిగా మన్నించలేనంత మలినమైనది మానవ హృదయం. -కాళోజి నారాయణరావు
చెదిరిన మనసుకు సమస్యలే సంతానం. -స్వామి సుందర చైతన్యానంద
హృదయాంతర్యామియైన రామునితో, మనసనే సీత, అయోధ్య అనే హృదయంలో కలసిపోవడమే పట్టాభిషేకం. -స్వామి సుందర చైతన్యానంద
తెలివైన మనస్సు వయస్సు తీసుకుపోయిన దానిని గురించి కాక, అది వదిలి పెట్టిన దానిని గురించి విలపిస్తుంది. -విలియం వర్డ్స్‌వర్త్
మానవుని మనస్సు ఒక ఊటబావి. నిత్యనూతనంగా ఉండగల అంతర్ శక్తి దానికొక్కదానికే ఉంది. -జిడ్డు కృష్ణమూర్తి
మానవుని మనసు- ఇదే నా అన్వేషణ, నా రచనకు సారాంశం. -విలియం వర్డ్స్‌వర్త్
సంపన్నమైన హృదయం లేనపుడు, ఎంత సంపద వున్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది. -ఎమర్సన్
క్రియాశీలమైన మాయయే మనస్సు. -స్వామి చిన్మయానంద
అణువులో చెడు లేదు. మానవుల ఆత్మలలోనే చెడు వుంది. -ఏ.ఇ.స్టీవెన్సన్
నిశ్చలమైన, ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం. - సెయింట్ ఆగస్టీన్
ప్రతి మానవుని యొక్క మనస్సు మనిషి వంటిదే. -మార్కస్ టి.సిసిరో
ప్రపంచంలోని మేధావులందరి కన్నా, ఒక మంచి హృదయం గల వ్యక్తి ఎంతో గొప్పవాడు. -బుల్వర్ లిట్టన్
వ్యక్తి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు- హృదయం.-గాంధీజీ
అందమైన ఆనందాన్నిచ్చే మనసే నాకు సామ్రాజ్యం వంటిది. -సర్ ఎడ్వర్డ్ డయ్యర్
హృదయం నిన్ను వంచిస్తే ఇంక పైకి ఎక్కకు. -క్వీన్ ఎలిజబెత్
బాహ్య సౌందర్యం కంటే, హృదయ నైర్మల్యం ముఖ్యం. -సోదరి నివేదిత
ముఖం ముడతలు పడినా, హృదయం ముడతలు పడనీయకు. -తోరుదత్
ప్రార్థనకు ముఖ్యమైంది హృదయం కాని, కంఠం కాదు. -గాంధీజీ
వికారమైన మనస్సు కంటే, వికారమైన ముఖమే మంచిది. -జేమ్స్ ఎల్లిస్
మూర్ఖుని హృదయం అతని నోట్లో ఉంటుంది. వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు. -హెచ్.డబ్ల్యు.ఆర్నాల్డ్

మనసున్న మనిషి, ఆ మనసున్నదని తెలిసిన మనిషి, అలాంటి మనసులేని వారిని అలవోకగా పదిమందిని జయించగలడు. -జార్జ్ బెర్నార్డ్ షా

తల ఎటు ఉన్నప్పటికీ, హృదయం నిక్కచ్చిగానే ఉంటుంది. -సర్ వాల్టర్ రాలీ

హృదయానికి దాని కారణాలు దానికి ఉన్నప్పటికీ, కారణానికి మాత్రం ఏమీ తెలియదు. -బ్లెయిసే పాస్కల్

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు యొక్క నాణ్యత. -స్వామి చిన్మయానంద

నీతో నీవు వ్యవహరించేటప్పుడు నీ బుర్ర ఉపయోగించు. ఇతరులతో వ్యవహరించేటపుడు హృదయాన్ని ఉపయోగించు. -స్వామి చిన్మయానంద

మనసులో మాలిన్యం ఉన్నపుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం? -యూంగ్

మానవ హృదయానికి ఒక ప్రత్యేక లక్షణం వుంది. అది తన బలహీనతలను పెద్దవి చేసి చూస్తుంది. అదొక విధానాన్ని ఎంచుకొని దానికొక మంచి పేరు కూడా పెడుతుంది. -స్వామి చిన్మయానంద

దయగల హృదయం, దీవించే చేయి- అవే మనకు దైవభిక్ష. -ఛార్లెస్ చర్చిల్

మానవ చరిత్రను నిర్ణయించేది మానవ హృదయాలలో వచ్చే మార్పులే కాని, ఆకాశంలోని గ్రహాల చలనాలు కాదు. -సర్ ఆర్థర్ కీత్

మనస్సు అనే ఆరని జ్యోతి మనిషికి పెద్ద దివిటీ. -జిడ్డు కృష్ణమూర్తి

మనస్సు నిశ్చలంగా వున్నవానికి విరోధులే ఉండరు. -కబీర్

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణకన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు. -ఎడిసన్

భూమిమీద మనిషిని మించిన గొప్ప అంశం లేదు. అలానే మనిషిలో మెదడును మించింది లేదు. -విలియం హేమిల్టన్

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది వుంటుంది. -మిల్టన్

మంచి, చెడ్డలకు మనస్సే మూలకారణం. -సత్యసాయి బాబా

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తులవల్లే జాతికి ప్రమాదం. - డా||రాధాకృష్ణన్

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్ళపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే. - అవిలా సెయింట్ థెరిస్సా

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సు వల్ల జీవాత్మ, తత్వ విజ్ఞానం వల్ల బుద్ది పరిశుభ్రమవుతాయి. -మనువు
భూమిమీద నరకం అంటూ వుంటే అది విషాదంలో మునిగిన మనిషి హృదయంలోనే వుంటుంది. -రాబర్ట్ బర్టన్
మనస్సు స్వేచ్ఛా జీవి, బుద్ధి నియంత. -కొడవటిగంటి కుటుంబరావు
ఆయన మనస్సు విశాలమైనది. అందులోకి ప్రవేశించింది ఏదీ అక్కడ నిలవ లేనంత విశాలమైంది. -ఎఫ్. హెచ్.బ్రాడ్లీ
బంధించినా, బంధనాలు తెంపినా మనస్సే. -త్రైత్రేయోపనిషత్తు
మనస్సును ఏకాగ్రం చేయటానికి దీపం మీద దృష్టినిల్పటం అతి సులభమైన మార్గం.- రామకృష్ణ పరమహంస
ప్రాకారం లేకుండా పాడైన పురం ఎంతో, తన మనస్సును అణుచుకోలేని వాడూ అంతే - బైబిల్
స్వర్గాన్ని నరకంగానూ, నరకాన్ని స్వర్గంగానూ మార్చగలది మనస్సు ఒక్కటే. - జాన్ మిల్టన్
మనస్సుకు మనన శక్తి, జిజ్ఞాస, ఊహ అని మూడు గుణాలుంటాయి. -ఉషశ్రీ
ఇతరుల కన్నా మనం ఏవిధంగా భిన్నమో తెలిపేది మనస్సు. ఇతరులలోను, మనలోను సమానమైన లక్షణాలేవో తెలిపేది హృదయం. -ఎక్కిరాల కృష్ణమాచార్య
గొంతును సరిచేసుకునేందుకు దగ్గుతాము. హృదయాలను శుభ్రం చేసుకోవడానికి నిట్టూరుస్తాము. -టి.యస్. మాథ్యూస్
మానవుని మనస్సును కొత్త ఆలోచనలతో సాగదీస్తే అది మళ్లీ వెనక్కుపోదు.- ఓ.డబ్ల్యు.హోమ్స్
అన్నిటికంటే ముందుగా నీ మనస్సును అదుపులో ఉంచుకో. -రాధాకృష్ణన్
బుద్ధి హృదయానికి దాసిగా మెలగాలి. -గాంధీజీ
మనస్సు గాలి గొడుగు లాంటిది. తెరిచినపుడే అది పనిచేస్తుంది. - బెంజమిన్ డిజ్రాయలి
పరిశుద్ధ హృదయం నుండి వెలువడిన మాట ఎప్పటికీ నిష్ఫలం కాదు. - గాంధీజీ
యువ హృదయం తొందరగా స్పందిస్తుంది కాని, దాని నిర్ణయాలు బలహీనంగా ఉంటాయి. -హారిస్
పవిత్రమైన హృదయమే పవిత్రమైన యాత్రాస్థలం. - వేదవ్యాసుడు
మనస్సు చంచలమైనది, నిగ్రహింప శక్యం కానిది. ఐనా అభ్యాసము ద్వారా లో వశపరచుకోవచ్చు. -భగవద్గీత

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుగోగలగాలి. - గాంధీజీ

సైన్యానికంటే చక్కని రక్షణ ఇచ్చేది ఉత్తమ శిక్షణ పొంది, నియంత్రణలో ఉన్న మనస్సు – స్వామి చిన్మమానంద

హృదయానికి తెలిసిన కారణాలు వేరు. అవి తర్కానికి అందవు. -పాస్కల్

ఆనందమయమైన హృదయం దివ్య ఔషధం కన్నా గొప్పది. -బైబిల్

గురువులేని బడి, దేవుడులేని గుడి, మనసులేని మనిషి సమానం. -సత్యసాయి బాబా

మన వ్యవహారాల విషయంలో మనం మనస్సుతోనూ, ఇతరుల విషయంలో హృదయంతోను ఆలోచించాలి. -చార్లెస్ జి.రెయినర్

నీ హృదయంలోనికి వెళ్ళటానికి ద్వారాలు నీ కళ్ళు, చెవులు. బయటకు వెళ్ళే ద్వారాలు పెదవులు. వీటిపట్ల జాగ్రత్తగా వుండాలి. ఆదమరిస్తే అవి నిన్ను మోసగిస్తాయి. -బ్రోనోవ్ స్కీ జాకబ్

నా హృదయం నిర్మలం. అందుకే నాది పదిమంది బలం. -ఆల్ ఫ్రెడ్ టెనిసన్

మీ హృదయం క్షీరసాగరం కావాలిగాని, క్షారసాగరం కాకూడదు.-సత్యసాయిబాబా

అత్యంత నిర్మలమైన, అత్యంత ఆలోచనాత్మకమైన మనసులు రంగులను అతిగా ప్రేమిస్తాయి. -జాన్ రస్కిన్

శరీరమే రధం, ఆత్మయే రధికుడు, బుద్ధియే సారధి, ఇంద్రియాలే గుజ్జాలు, మనసే కళ్ళెం. -భగవద్గీత

మనసుకున్న శక్తిని మాటల్లో చెప్పడం అసాధ్యం. మానవుడు తన బాహ్యాంగాలతో ఎన్ని కార్యాలు నిర్వర్తించగలడో, అవసరమైతే ఇంకా ఎక్కువ కార్యాలు తన మనసుతో చేయగలడు. -మిసెస్ లూసియారైన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే, మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.- రహీమ్ ఖాన్

మౌనమె నీ భాష - ఓ మూగ మనసా. -ఆత్రేయ

అందానికి, ఆనందానికి మధ్య వారధి మనస్సు. -పోతుకూచి సాంబశివరావు

మానవుని మనస్సు సింహ ద్వారం వంటిది. దానికి ఒక వైపున ఆత్మ, మరొక వైపున దేహం ఉన్నాయి. మనసులోపలికి చూస్తే ఆత్మ, వెలుపలికి చూస్తే శరీరం కన్పిస్తాయి. -డా||జి.ఎల్.ఎన్.శాస్త్రి

మనిషికి మనసే తీరని శిక్ష. దేవుడిలా తీర్చుకున్నాడు కక్ష. -ఆత్రేయ

మనస్సే సర్వం. భార్యాబిడ్డలయందలి అనురాగాలు వేర్వేరు. వాని మనోభావాలు వేరు. -శ్రీ రామకృష్ణ పరమహంస
క్రౌనులు, పౌండ్లు, గినియాలు ఇవ్వు కాని, హృదయాన్ని మాత్రం ఇవ్వకు. –ఎ.ఇ. హీస్ మన్
ఆనందమయ హృదయానికి నిరంతరం విందులు లభిస్తాయి.-బైబిల్
అన్నింటికన్నా హృదయం మోసకారి, పరమ దుర్మార్గమైంది.-బైబిల్
కిరీటాలకన్నా, దయగల హృదయాలు మిన్న. –టెనిసన్
రక్తసిక్తాలైన హస్తాల కంటే హీనమైనది కఠిన హృదయం.- షెల్లీ
ఈ మనస్సు అలసిపోతే ప్రతి చిన్న పనికి ఎక్కువ శ్రమ పడవలసి వస్తుంది. - బార్బడోస్ అడ్వకేట్
మనిషి మనసులోనుండే యుద్ధాలు పుట్టాయని మనం గ్రహించినట్లయితే, మనశ్శాంతిని సాధించడానికి మనం ఎంతగానో ప్రయత్నిస్తాము. -బార్బడోస్ అడ్వకేట్
ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది. -లా ఎస్ట్రేంజ్
పాషాణ హృదయం కన్నా మెతక మనస్సు దుర్లక్షణంగా చెప్పవచ్చు. -థియోడర్ రూజ్వెల్ట్
ప్రపంచంలోని అన్ని తలకాయలకన్నా ఒకమంచి హృదయం మిన్న. -బుల్వర్ లిట్టన్
నిష్కల్మష హృదయం ప్రేమతో, స్వేచ్ఛగా కోరితే ప్రతిఫలం వుంటుంది. -విట్టియర్
మనిషి హృదయం మూగదైనపుడు స్వర్గం చెవిటిదవుతుంది. -క్వార్లెస్
మనస్సు యొక్క సంపన్నమైన లక్షణాలు మూడు- నిగ్రహం, వివేకం, మనసైర్యం. –వాల్తేరు
హృదయంలో చోటుంటే, ఇంట్లోనూ స్థానం ఉంటుంది. -మూర్
హృదయాలను జయిస్తే అందరి చేతులు, అందరి పర్సులు నీకు అందుబాటులో ఉంటాయి. -బర్లయ్
బలహీనమైన మనస్సు సంపద క్రిందనే గాక, పేదరికం క్రింద కూడా కృశించి పోతుంది. -హేర్
ఉన్నతమైన మనస్సు యొక్క పరిపూర్ణ వికాసానికి, వ్యాప్తికి కొద్దిపాటి ఏకాంతం అవసరం. -నోవాలిస్
పరికరాలు తుప్పు పట్టినట్లే మనసు కూడా తుప్పుపడుతుంది. అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది. –ఎథెల్ ఆర్ ఏజ్
కొన్ని మనసులు వదలిపోతే, మరికొన్ని తుప్పు పడతాయి.-బోవీ
పనిలేని మనస్సు ఆనందానికి నోచుకోదు.- బోవీ

మన మనసులు మన జీర్ణాశయాల వంటివి. ఆహారంలో మార్పు రావడంతో ఆకలి పెరిగి ఉత్సాహం అధికమవుతుంది. -క్వింటిలియన్

మనిషి మనసు గడియారం వంటిది. దానికి తరచూ కీ ఇవ్వనిదే అది బలహీన పడుతుంది. -హాజ్లిట్

నీ మనస్సును గొప్ప ఆలోచనలతో నింపు. వీరోచితంగా ఆలోచిస్తే వీరుడవవుతావు. -బెంజమిన్ డిజ్రాయలి

జీవిత మార్గం నిటారుగా ఉంటుంది. కనుక సమతుల్యమైన మనసును పెంపొందింపజేసుకోవడం అవసరం. - హరేస్

నీ మనస్సును నిష్కపటంగా ఉంచితే ప్రజలు దానిలో చెత్తాచెదారం వేస్తారు. -విలియం జోర్డాన్

అపరిపక్వ మనస్సు ఒక జీవి నుండి మరొక జీవి వద్దకు గెంతుతూ పోతుంటే, పరిణతి చెందిన మనస్సు నింపాదిగా నిలబడుతుంది. -హారీ ఏ ఓవర్ స్ట్రీట్

బలహీన హృదయం అరుదైన స్త్రీని గెలుచుకోలేదు. - సెర్వాంటెస్

మనస్సు స్వాధీనమైన ఘనునికి మరి మంత్ర తంత్రము లేల? -త్యాగరాజు

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం. -స్వామి వివేకానంద

ప్రశాంత మనస్కుడు సర్వాన్ని శాసించగలడు. - సెయింట్ జస్ట్

మనిషి

సగటు మనిషి ఎప్పుడూ తన పరిధిలో ఉన్నతంగా కన్పిస్తాడు. -సోమర్ సెట్ మామ్

మాట్లాడటం సగటు మనిషి పని అయితే, పరిశీలించడం మేధావి కార్యం. -బెంజమిన్ డిజ్రాయలి

పువ్వును గాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు గాని, మనిషి విషయంలో మాత్రం అలా చెయ్యకు. -రవీంద్రనాద్ టాగూర్

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు. –ఎసెబర్గ్

జీవనవ్యూహంలో మనిషి శిలావిగ్రహంగా మారుతున్న దృశ్యం చూడలేను, చూడలేను. -అజంతా

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం. -విల్ రోగర్స్

మానవాకృతి మహోన్నతం; మానవుడు మహోత్కృష్టుడు. ఆతనికి దివ్యత్వం బోధించు. -స్వామి వివేకానంద

కేంద్రం ఒకచోట వుండి, పరిధి ఎక్కడాలేని ఒక అనంతవృత్తం మానవుడు. కేంద్రం సర్వత్రా కలిగివుండి, పరిధి ఎక్కడాలేని ఒక అనంతవృత్తం భగవంతుడు. -స్వామి వివేకానంద

మంచి మనుషులలో నేను కూడా ఒకడినని ఊహించినప్పటికీ నేనెంత చెడ్డవాడినో నాకు బాగా తెలుసు. అందుకే మానవాళి అంటే నాకు పరమ అసహ్యం. -శామ్యూల్ జాన్సన్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు. -పింట్రో

పశువునీ, సూపర్ మాన్ ని కలిపే దారంవంటి వాడు మనిషి. లక్ష్యం కాకుండా అనుసంధానం కావడమే మనిషిలోని గొప్పతనం.-నీషే

అద్భుతాలలో అద్భుతం, దైవం సృష్టించిన మహాద్భుతం మనిషి - కార్లైల్

ఇతరుల సాయంతో కాక మనిషి తనంతట తానుగా నిటారుగా నిలవాలి. -మార్కస్ ఆరెలయిస్

మనిషి స్వేచ్ఛకు బానిస. -జీన్ పాల్ సార్త్రే

నవ్వడం, ఏడవడం తెలిసిన ఏకైక జంతువు మనిషే –హాజ్లిట్

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి. -జోసెఫ్ కన్రాడ్

ప్రతి మనిషీ ఒక గదిలో, చెదపురుగులు ప్రతి మదిలో,
ప్రతి మనిషీ ఒక నదిలో, సుడిగుండం ప్రతి ఎదలో

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు. - వర్డ్స్ వర్త్

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి. -డేనియల్ వెబ్స్టర్

నాకు అత్యంత ప్రీతిపాత్రమైనది, నిజానికి నేను చేసే ఒకే ఒక్క అధ్యయనం మానవుడు. -జార్జిబారో

మానవ శబ్దము 'మన్' ధాతువు నుండి ఉత్పన్నమైంది. ఈ యదార్థాన్ని బట్టి 'మానవుడు' అనగా ఆలోచనాపరుడని అర్థం. -స్ఫూర్తి శ్రీ

మానవుని చేతుల్లోనే మనిషి రూపొందాడు. మానవ చరిత్ర నిర్మాత మానవుడే. - గార్డెన్ చైల్డ్

మానవులు మూడు రకాలు - పని చేసేవారు, చేసినట్లు నటించేవారు, అది కూడా చేయనివారు. -పాల్ డిక్రూవ్

పశుత్వం+మానవత్వం+దైవత్వం=మానవుడు. -స్వామి వివేకానంద

దృఢమైన, బలశాలియైన, తీవ్ర మేధాశక్తి గల ఉత్సాహవంతుడైన మనిషి మాత్రమే, పరమేశ్వరుని చేరగలుగుతాడు. - స్వామి వివేకానంద

ఒక విచిత్ర సందర్భ గర్భశిశువు మానవుడు. -శివారెడ్డి

మూలాన్ని ముట్టుకోనివాడు మానవ సారాన్ని శుభ్రం చేయలేడు. - శివారెడ్డి

పుట్టే ప్రతిబిడ్డ "దేవుడు నరుణ్ణి చూచి ఇంకా నిరుత్సాహపడలేదు" అనే సందేశాన్ని తీసుకువస్తుంది. -రవీంద్రనాద్ టాగూర్

మనిషి బుద్ది జీవి. ఎంతకూ తెగని వైరుధ్యానికి ఆయనొక నిలయం. అతని ఆలోచనలు విశ్వాంతరాళాలను తాకుతున్నా, అతని ఇంద్రియానుభూతులు మాత్రం అతనిని వదలవు. -హాజ్లిట్

ప్రపంచంలో నాలుగు రకాల మనుషులు ఉన్నారు. 1) అతనికి తెలియదు, అతనికి తెలియదు అన్న సంగతి కూడా తెలియదు. అతనొక శుంఠ. 2) అతనికి తెలియదు, తనకు తెలియదని అతనికి తెలుసు. అతను సామాన్యుడు. బోధించు. 3) అతనికి తెలుసు కాని, తనకు తెలుసునన్న విషయం అతనికి తెలియదు. అతడు నిద్రిస్తున్నాడు కనుక మేల్కొలుపు. 4) అతనికి తెలుసు, తనకు తెలుసు అని అతనికి తెలుసు. అతడు విజ్ఞుడు. అతనిని అనుసరించు. -లేడి బర్టన్

మనిషి అంటే మనసు కలవాడని, మానవ శబ్దానికి మననం చేసేవాడు అని అర్థం.- ఉషశ్రీ

మానవుడు ఒక అద్భుత కళాఖండం. హేతువు ఉన్నతంగా ఉంటుంది. శక్తి యుక్తులు అనంతమైనవి. రూపంలో కాని, నడకలో కాని, భావనలో కాని ఆశ్చర్యకరంగా ఉంటుంది - చేతలలో దైవత్వం కన్పిస్తుంది. - షేక్ స్పియర్

అవ్యక్తాన్ని వ్యక్తపరుస్తాడు కనుక మనిషికి మరో పేరు వ్యక్తి. -ఎస్.సంజీవదేవ్

ప్రపంచంలో అనేక అద్భుతాలున్నాయి. కాని మనిషికన్నా అద్భుతమైనది ఏమీలేదు. –సొఫొక్లిస్

విధాత సృష్టిలో అద్భుతమైనది మానవుడు. -ఫ్రాన్సిస్ క్వార్లెస్

భూమిమీద మానవునిగా పుట్టడం కంటే అద్భుతమైనది ఏదీలేదు. - గోర్కీ

మానవుడు చిరునవ్వుకు, కన్నీటికి నడుమ తిరుగాడే లోలకం వంటివాడు. -బైరన్

సర్వ విషయాలకు మానవుడే ప్రమాణం. -పైథాగరస్

ఆలోచించని జగత్తులో ఆలోచించే జీవి మానవుడు. అజ్ఞాతం అనే సముద్రంలో ఒక దీవి. కొన్ని దైవ గుణాలుగల జంతువు. -అరవింద

మానవుడు అద్భుత జీవి. బూడిదలో మెరుస్తాడు, సమాధిలో రాజసం వెలగబెడతాడు. -సర్ థామస్ బ్రౌన్

తత్వశాస్త్రం కన్నా మనుషులు చాలా గొప్పవారు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం - ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు. -బాలగంగాధర్ తిలక్
మానవత్వమనగా అంతర్ దృష్టి కలది అని అర్థం. మానవాకారంలో ఉన్నా, అంతర్ దృష్టి లేకుంటే అతను పశువేగాని మానవుడు కాడు. -సత్యసాయి బాబా
మానవాధిక్యుడా! నీకొకటి నేర్పాలి. మానవుణ్ణి అధిగమించాలి. -నైట్కీ
పరికరాలను తయారుచేసే జంతువు మానవుడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
మానవుని నడక నవగ్రహాల మీద కాక, రాగద్వేషాలనే రెండు గ్రహాలమీద ఆధారపడి ఉంది. -మాతృశ్రీ అనసూయాదేవి
మృతి నెరుంగని మింటిదేవతల కన్న నలుగురికి మేలుచేసెడి నరుడు మిన్న. – గాలిబ్ బాబా
మానవదేహమొక వృక్షము. ఆ చెట్టు భూమి నుండీ, మానవ సంఘం నుండీ పోషక పదార్థాలను తీసుకుంటుంది. -సత్యసాయి బాబా
స్వీయ లోపమ్ము లెరుగుట పెద్ద విద్దె
లోపమెరిగిన వాడె పూర్ణుడగు నరుడు. -గాలిబ్
మానవునికి శారీరక అవసరాలే కాకుండా, మరికొన్ని అవసరాలు కూడా ఉంటాయి. మనిషినీ, మృగాన్నీ వేరుచేసేవి ఆ అవసరాలే. - జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా
మానవుడు మానవుడే, తన భవిష్యత్తు నిర్ధారకుడే. -టెనిసన్
మానవునికి నిజమైన అధ్యయనం మానవుడే. -పోప్
మానవుల యొక్క సారాంశం మానవుడే. -స్విన్ బర్న్
చదవడం చేతనయితే ప్రతి మనిషీ ఒక ఉద్గ్రంథమే. -విలియం ఎల్లరి ఛాన్నింగ్
మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్ళే. వారు పరస్పరం గౌరవ ప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. -అంబేద్కర్
మానవుడు గర్వం వీడితే అందరికీ ప్రీతిపాత్రుడౌతాడు, కోపాన్ని అణుచుకుంటే దు:ఖం లేనివాడౌతాడు, లోభాన్ని వీడితే ధనవంతుడౌతాడు, ఆశను వీడితే సుఖపడతాడు. -మహాభారతం
ఎడం ఎడంగా నాటిన మొక్కలు కూడా పెరిగే కొద్దీ దగ్గరపడి కలుసుకుంటాయి. మనుషులు పెరిగిన కొద్దీ దూరమవుతారు. -కొడవటిగంటి కుటుంబరావు
మానవుడు ఆనందం అనుభవించాలంటే అతనికి ప్రేమ, జ్ఞానం అనే రెండు విషయాలు కావాలి. -బెట్రాండ్ రస్సెల్

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది. -ఆలివర్ గోల్డ్ స్మిత్

మానవుడు సృజనశీలి లేక స్రష్ట. మానవుడు సృష్టిస్తాడు. -యస్.సంజీవదేవ్

ఒకప్పుడు మానవుడు జీవితంలో నటన వృత్తిగా తీసుకునేవాడు. ఇప్పుడు నటనే జీవితంగా జీవిస్తున్నాడు. -అక్కినేని నాగేశ్వరరావు

మనుషులు రావచ్చు, పోవచ్చు కాని, నేను మాత్రం నిరంతరం కొనసాగుతాను. -టెనిసన్

ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు- పని చేసేవాళ్ళు, గొప్పలు చెప్పుకునే వాళ్ళు. మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడ పోటీ తక్కువ. -మోతీలాల్ నెహ్రూ

కప్పలా బురదలోను, పురుగులా పేడలోను, పాములా చీకటి బిలములోను సుఖంగా జీవించవచ్చు గాని, మానవులమైయుండి యుక్తాయుక్త జ్ఞానం లేకుండా జీవించటం మహా దుఃఖకరం. -వశిష్టుడు

మనుషులు తమ తండ్రి మరణాన్ని మరచిపోయినంత తేలికగా తమ వారసత్వపు ఆస్తి కోల్పోవడాన్ని మరచిపోలేరు. -మాకియవెల్లి

మనుషులు తాము తప్ప, ఇతరులందరూ అనిత్యులనుకుంటారు. -ఎడ్వర్డ్ యంగ్

దున్నేటప్పుడు దూడలలోను, మేసేటప్పుడు ఎద్దుల్లోను అన్న లోకోక్తి మానవులపట్ల అక్షరాలా నిజం. -యార్లగడ్డ రంగనాయకులచౌదరి

మనుషుల క్షేమాన్ని మనస్ఫూర్తిగా ద్వేషించే మనుషులు డాక్టర్లు, లాయర్లు. -ఉమాపతి పద్మనాభశర్మ

మానవుడు మోసకారి. చిరునవ్వుతో సర్వనాశనం చేస్తాడు. -నథానియల్ లీ

నేనొక మనిషి భుజం పై కూర్చొని అతనిని అన్ని విధాల బాధిస్తూనే, అతని కొరకు చింతిస్తుంటాను. అతని బాధలన్నీ పోగొట్టాలని పరితపిస్తానే గాని, అతని భుజాల నుండి దిగటానికి మాత్రం ఇష్టపడను. -టాల్ స్టాయ్

మనుషులను ఎక్కువగా చూచే కొద్దీ కుక్కలను అధికంగా ప్రేమించడం మొదలు పెట్టాను. -రోలాండ్

నేనెప్పుడూ అన్ని దేశాలను, వృత్తులను, వర్గాలను ద్వేషిస్తూ, వ్యక్తులను ప్రేమిస్తుంటాను. అయితే ప్రధానంగా మానవుడు అనే జంతువు అంటే నాకు పరమ అసహ్యం. - జొనథాన్ స్విఫ్ట్

తన ప్రత్యర్థి కష్టాలలో ఉన్నప్పుడు నవ్వగల, సుఖాలలో ఉన్నప్పుడు ఏడ్వగల జంతువు మానవుడు. - గోళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

సాధారణంగా మనుషులు తమకు చేసిన మేలు మరుస్తారు, మనసులోని ఆంతర్యాన్ని బయట పెట్టరు. ప్రమాదం అనిపిస్తే ఇట్టే తప్పుకుపోతారు. తమదికాని దానిని సొంతం చేసుకోవాలనుకుంటారు.- మాకియవెల్లి

ఆదిమానవుడు ఆదాము కూడా ఒక మనిషే. యాపిల్ ఒక పండనికాక, అది నిషేధింపబడిన పండు కనుక అతను దానిని కోరుకున్నాడు. - మార్క్ ట్వైన్

మనుషులు అధికారం, ధనం, కీర్తి కొరకు ఆరాటపడుతుంటారు. -మిన్ హోజ్ మర్చంట్

దేవుడు అతనిని మానవునిగా సృష్టించాడు. కనుక అతనిని మనిషిగా జీవించనిమ్ము. - షేక్ స్పియర్

గోడలు, పడవలు నగరాన్ని తయారుచేయలేవు. మనుషులే నగరాన్ని తయారుచేస్తారు. - నికియాస్

మానవుడు మురళి వంటివాడు, ప్రకృతిలో అతి బలహీనుడు. అయితే అతను ఆలోచించగల మురళి. - బ్లైస్ పాస్కల్

ఈ ప్రపంచంలో మానవుడు పట్టెడగానైనా బ్రతకాలి లేక సుత్తిలా జీవించాలి. -లాంగ్ ఫెలో

మానవులు కలహించుకోవడానికి పోటీ, న్యూనతా భావం, ప్రతిష్ట అనేవి హేతువులు. - థామస్ హోబ్స్

మానవాళి అంటే నాకు ఇష్టం. కాని మానవులు అంటేనే భరించలేను. -ఛార్లెస్ షల్జ్

మనుషులు వారి వారి అభిప్రాయాలంత మంచివారూ కారు, చెడ్డవారూ కారు. -మెంకింటోష్

భూదేవి ప్రసాదించిన ఫలాలను తినడానికి మించి మనం దేనికీ పనికిరాని నిష్ప్రయోజకులం. -హొరేస్

మానవుడు ఆహారంతోనే జీవించలేడు. ఆయనకు భక్తి, పొగడ్త, సానుభూతి కూడా అవసరం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ఏ మనిషి కూడా పూర్తిగా ఒక దీవి వంటివాడు కాదు. - జాన్ డోనే

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు. -నెపోలియన్

మనిషిని సృష్టించడంలో దేవుడు తన శక్తి సామర్థ్యాలను ఎక్కువగా అంచనా . వేసుకున్నాడనిపిస్తుంది. -ఆస్కార్ వైల్డ్

మిగిలిన ప్రపంచానికన్నా తాను ఎంతో కొంత గొప్పవాడిననే నమ్మకం లేనివారిని చూసి మనం జాలిపడాలి. - శామ్యూల్ బట్లర్

మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమిమీద బ్రతకడం నేర్చుకోలేదు. -బెట్రాండ్ రస్సెల్

మనుషుల్ని యధాతథంగా అంగీకరించాలి. ఫలానా రకంగా ఉంటేనే అంగీకరిద్దాం అనికాదు. -ఫ్రాంజ్ స్కూబర్ట్

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది. - షేక్స్పియర్

కేవలం రుచి జీవి పశువు, అభిరుచి జీవి మానవుడు.- యస్వీ జోగారావు

మానవులకు ఉన్నదే పుష్టి, పశువులకు తిన్నదే పుష్టి -మహాభారతం

మనిషే బంగారం అనుకోవాలి తప్ప, బంగారాన్నే మనిషిగా భావించకూడదు. -ఎ.బి.కె.ప్రసాద్

ఎవరైనా ఎప్పుడూ హీరోలా ఉండలేరు. అయితే మనిషిగా మాత్రం ఉండవచ్చు. – గోధె

ప్రతి మనిషీ కావలసినవాడే. కాకపోతే ఏ మనిషీ ఎక్కువగా కావలసినవాడు కాదు. -ఎమర్సన్

ఇనుము ఇనుమునే పదును పెడుతుంది. మనిషి తన స్నేహితుని ముఖాన్ని వికసింపచేయగలడు. -బైబిల్

మనుషులు ఎప్పుడూ చెడ్డ పనులే చేస్తుంటారు. అందుకే వారు కాంతి కన్నా చీకటినే ప్రేమిస్తారు. -బైబిల్

మానవుడు మర్మగర్భితమైన వైరుధ్యం గలవాడు, పరస్పర ఖండనల నిలయం.-ఛార్లెస్ కాలెబ్

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు. -రవీంద్రనాద్ టాగూర్

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికీ ఓ అర్ధం, పరమార్ధం విధిగా ఉంటాయి. -నథానియల్ హాథోర్న్

మనిషిలో వుండే కోతి అన్నా, పులి అన్నా భయం లేదు కాని, అతనిలోని గాడిదంటేనే భయపడాలి. -విలియం టెంపుల్

వ్యక్తిని వ్యక్తిగా, స్త్రీ పురుష వివక్ష లేని స్థాయిలో వ్యక్తిత్వమే కొలబద్దగా, మనల్ని మనం కొత్తగా నిర్వహించుకుందాం. ఆ మార్గంలో దివిటీ పట్టిన వాడినే మనిషిగా లెక్కేద్దాం -రూబీ జెస్సియా

ప్రతి మనిషిలోనూ ఒక క్రూరమృగం వుంటుంది.- ఫ్రెడ్రిక్ ది గ్రెట్

సర్వశక్తి నీలో నిగూఢమై ఉంది. నీవు ఏదైనా చేయగలవు. అన్నీ చేయగలవు. -స్వామి వివేకానంద

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.-ఆడమ్స్ బెక్

చుట్టూ చేరే మనుషుల్నిబట్టి అతడెలాంటివాడో తెలుస్తుంది. - ఆంగ్ల సామెత

మానవుడు తాను ఆర్జించుకున్న సంపద, విజ్ఞానం, సదుపాయాలకన్నా ఎక్కువ విలువైనవాడు. ఈ అంశాన్ని విస్మరించినపుడు చెడ్డరోజులు వస్తాయి.-ఎక్కిరాల కృష్ణమాచార్య

తమ గుర్రాల, కుక్కల సంతతిని గురించి అతి జాగ్రత్త వహించే మానవులు తమ సంతతిపై అంతగా శ్రద్ధ వహించరు.-విలియం పెన్

మనిషి రొట్టెతోనే కాదుగాని, దేవుని నోటి నుండి వచ్చే ప్రతి మాటతోను జీవిస్తాడు. -బైబిల్

మనుషులకు ప్రాణహక్కు, ఆస్థి హక్కు, స్వేచ్ఛహక్కు ప్రకృతిసిద్ధంగా లభించాయి.-జాన్ లాక్

మనుషులు పొందగోరే విలువలు-ఆదాయం, భద్రత, గౌరవం. - హెరాల్డ్ లాన్వెల్

ఎంతమంది మనుషులో, అన్ని అభిప్రాయాలు. -టెరెన్స్

గాజుమణియంచు సన్మణి గాజటంచు దలచువారి మానవులుగా దలపరాదు గాజు గాజుగ మణి మణిగ గ్రహించు బుద్ధిమంతులే జగతిలో బొగడుగాంత్రు. -చిలకమర్తి లక్ష్మీనరసింహం

మానవుడు తోటి మానవునిపై చూపే క్రూరత్వం అసంఖ్యాకులను దుఃఖసాగరంలో ముంచుతుంది. -బర్న్స్

మానవుడు తోటి మానవునికి చేసిన దానిని గురించి ఆలోచిస్తే నా హృదయం వ్యథతో కృంగిపోతుంది. –వర్డ్స్‌వర్త్

మానవుని కొరకు అన్వేషిస్తున్నాను. -డయోజెనిస్

స్వర్గ నరకాల విచిత్ర సమ్మేళనమే మానవుడు. అద్భుత తేజస్సు అగాధంలో కృంగి పోతుంది. సుగంధ పరిమళాలు విషబీజాలుగా మారతాయి. -జాన్ హెన్రీ న్యూమాన్

మృగాన్ని, మానవాధిక్యుణ్ణి కలిపే తాడు వంటివాడు మానవుడు. మానవుని గొప్పతనం ఏమంటే అతను వంతెన వంటివాడే కాని, లక్ష్యం మాత్రం కాదు.-నైట్కీ

సంవత్సరాలు ఏర్పడడానికి చాలా ముందు- మానవుణ్ణి తయారు చేయడానికి కాలం కన్నీరును బహుమతిగా తెస్తే, దు:ఖం పరుగెత్తుతూ అద్దంతో వచ్చింది. -స్విన్బర్న్

సిగ్గుపడే జంతువు, సిగ్గుపడాల్సిన జంతువు- మానవుడొక్కడే. -మార్క్ ట్వైన్

స్త్రీ పురుషుల ఐక్యత ద్వారానే పరిపూర్ణ మానవుడు వస్తాడు. వ్యక్తిగతంగా ఆమెకు అతని శారీరక శక్తి, తార్కిక బలం అవసరంకాగా, అతనికి ఆమెలోని మృదుత్వం, ఇంద్రియ జ్ఞానం, వాడియైన వివేచనాశక్తి అవసరం. -ఫ్రాన్సిస్

మనిషంటేనే మనస్సు. మనిషంటేనే మహస్సు. -రమణారెడ్డి

మనుషులమైనందున మనం మంచో, చెడో ఏదో ఒకటి చెయ్యాలి. ముక్తి పొందడంలోనే మానవుని ఘనత ఉంది. అలానే వినాశనం చెందడంలోనూ అంతటి ఘనత ఉందేమో! - టి.ఎస్.యిలియట్

జరిగిన సంఘటనలనుబట్టిగాక, ఆ సంఘటనల గురించి వారి అభిప్రాయాల మూలంగా మనుషులు వ్యాకులత చెందుతారు. -ఎపిక్టేటస్

గ్రంథాలను పఠించటం కంటే మనుషులను చదవడం ఎంతో ఆవశ్యకం. - రోష్ ఫోకాల్డ్

మానవులను గురించి ఎక్కువగా తెలిసేకొద్దీ, వారి వద్ద నుంచి నేను ఆశించేది తగ్గించుకున్నాను. దానితో ఇంతకు పూర్వం కంటే ఇప్పుడు సులభంగా మనుషులను మంచివాళ్ళు అనగల్గుతున్నాను. -శామ్యూల్ జాన్సన్

మరణం

మనిషి తన అంత్యక్రియలతో అంతమయ్యే భవిష్యత్ లోని కొన్ని భాగాలనైనా ముందుగా చూడగలడు. -లార్డ్ బైరన్

మరణానికి సిద్ధమైన వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తాడు. -గాంధీజీ

మానవ వివేకం ఎంత అనిశ్చితమైనదంటే అతను మరణాన్ని గురించి కూడా నిర్ధారించలేడు. -ప్లిని ఎల్డర్

ఓ దేవా! ఈ ప్రపంచ నాటకరంగం నుండి నిష్క్రమించే ముందు ఎన్ని పర్యాయాలు మరణించాలి? ప్రతి మిత్రునితో మనలోని ఒక భాగాన్ని అతి ముఖ్య భాగాన్ని కోల్పోతున్నాము. -అలెగ్జాండర్ పోప్

మనం జీవించడం మానేసిన ఆఖరు క్షణమే మరణం రాదు. నిజానికి అది మరణ ప్రక్రియను పూర్తిచేస్తుంది. ఆ క్షణంలో మనం మరణించినప్పటికీ, ఆ దారిలో ఎప్పటినుండో వున్నాము. -సెనెకా

సముద్రం తన తీరాన్ని దాటి ఎరగదు, మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు. -గుంటూరు శేషేంద్రశర్మ

మరణం అంటే సూర్యోదయం అయింది గనుక దీపాన్ని ఆర్పివేయడమే గాని, జ్యోతిని నిర్మూలించడం కాదు. -రవీంద్రనాద్ టాగూర్

నిరు పేద మరణిస్తే దహనానికి చాలినన్ని కట్టెలు కూడా దొరకక పోవటంతో అతని ఉదరంలోని మంట ద్వారానే అతని ఖననం జరపవలసి వస్తుంది. దైవమా! పేదవానికి మరణం లేకుండా చెయ్యి. -ప్రాచీన కన్నడ జానపద గేయం

ఈ ప్రపంచం నుండి నీవు నిష్క్రమించేటప్పుడు ప్రజలు నీ ఎడల చూపే అభిమానాన్ని చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. -మైకేల్ ఆర్లెన్

అన్నింటిలాగే మరణించడం కూడా ఒక కళ. -సిల్వియా పాత్

దేవుని ప్రేమకు పాత్రులైనవారు యువకులుగానే మరణిస్తారు. -మినాండర్

ఒక గొప్ప అనుభూతిని పొందటానికి వెళుతున్నాను. ఇంక తెరదించండి. తమాషా ముగిసింది. -బెలాయిస్

జీవితంలో మరణం ముఖ్యమైన సంఘటన కాదు. -లుడ్విక్ విట్జెన్ స్టెన్

'జాతస్యహి ధ్రువో మృత్యుః' - పుట్టిన దానికి చావు తప్పదు. -భగవద్గీత

మరణం చివరి నిద్రా? కాదు, అది అంతిమ మెలకువ. -వాల్టర్ స్కాట్

జీవించటం అంటే మరణించటం, మరణించటం అంటే జీవించటమే. సమాధికి ఈవైపు మనం బహిష్కృతులం అయితే, ఆవైపు పౌరులం. ఈ వైపు అనాధలం, బందీలం అయితే ఆ వైపు పిల్లలం, స్వేచ్ఛా జీవులం. -హెచ్.డబ్ల్యు.బీచర్

మృత్యువు చీకటి సాయం సంధ్య లాంటిది. అప్పుడు అన్ని వస్తువులు అందంగా వుంటాయి. -రిచర్

మరణమే మేలు దారిద్ర్య భరముకంటె -శూద్రకుడు

మరణం అనేది లేదు. ప్రపంచాలు మారతాయి. అంతే. - పీటర్

నేను చనిపోయానన్న వార్త చదువుకుని జనం "వీడింకా బ్రతికే వున్నాడా!" అనుకుంటారు. -సోమర్ సెట్ మామ్

మరణం మేధావిని ఆశ్చర్యపరచలేదు. అతను దానికి సర్వసన్నద్ధంగా ఉంటాడు. -జీన్ డాలా ఫాంటేన్

ఈ లోకమే శాశ్వతం. పరలోకం లేనే లేదనే వారు మాటిమాటికి మృత్యువు బారి పడకతప్పదు. -కఠోపనిషత్తు

ఎంతో ఉత్సాహపడి కష్టింతుమౌరా! మృతియే లేకున్న రుచియేది బ్రతుకులోన. -గాలిబ్

చావు బ్రతుకులు ఎక్కడో లేవు. బలంలోనే బ్రతుకు వుంది. బలహీనతలోనే చావు ఉంది. -స్వామి వివేకానంద

జీవంతో ఉన్నవన్నీ మరణించవలసిందే. మరణం అనేది ప్రకృతి ద్వారా శాశ్వతత్వంలోకి చేసే ప్రయాణం. - షేక్ స్పియర్

స్వశక్తిని మరచిపోవడమే మరణం. ఆత్మ జ్ఞప్తియందుండుటయే జీవనం. -సత్యసాయి బాబా

మృత్యువుకు భయపడటం అంటే జీవితం విలువ అర్థం కాకపోవడమే. -బార్బడోస్ అడ్వకేట్

మరణం అన్నది అందమైన ముసుగు. జీవించివున్న వారు దానిని జీవితం అని పిలుస్తారు, వారు నిద్రపోతున్నప్పుడు ఆ ముసుగు తొలగిపోతుంది. -పి.బి. షెల్లీ

మనం ప్రేమించిన వ్యక్తిమీద మరొకరు చేయి వేసినప్పుడు మరణం అంటే ఏమిటో మొదటిసారి మనకు అర్థమవుతుంది. -మేడమ్ డిస్టేల్

ఈ ప్రశాంతమైన రాత్రి తర్వాత అంతం లేని పగలు ఉంటుందా? మరణం వెలుగుకు దారితీసే ద్వారమా? -ఇంగర్ సాల్

మానవ డిఎన్ఎ సంకేతాన్ని అర్థం చేసుకోవడంతో మరణాన్ని కూడా మోసగించవచ్చు.-జాన్ హారిస్

రోజు రోజుకూ నాకు మృత్యువంటే జాలి. గెలుపుకోసం ఎన్ని వేషాలు వేసిందో, ఎప్పుడూ ఓటమే. -సి.నారాయణ రెడ్డి

బాధలన్నింటికీ పరిష్కారం మరణం ఒక్కటే. -ఎడ్మండ్ స్పెన్సర్

జీవించటానికి ఎవరు ప్రారంభిస్తారో, మరణించడానికి కూడా వారే ప్రారంభిస్తారు. -ఫ్రాన్సిస్ క్వార్లెస్

నా మరణానంతరం ఏ పాటలూ పాడవద్దు, ఏ పూలూ పెట్టవద్దు, ఏ చెట్లతో అలంకరించవద్దు. యిష్టమైతే నన్ను గుర్తుంచుకో; లేకుంటే మరచిపో. - రోసెట్టి

మరణం అనేది లేదు. అదొక మార్పు మాత్రమే. -లాంగ్ ఫెలో

మరణం, దాని సోదరుడు నిద్ర అత్యంత అద్భుతమైనవి. -పి.బి. షెల్లీ

అంత అందమైన ప్రదేశంలో పూడ్చి పెడతారని తెలిసిన తర్వాత, మనం మరణాన్ని ప్రేమించడం సహజం. - పి.బి. షెల్లీ

పేదవాని గుడిసెల్లోకి కాని, మహరాజుల హార్మ్యా ల్లోకి కాని, వివర్ణమైన మరణం నిష్పాక్షికంగా జొరబడి తలుపులు తడుతుంది. -హొరేస్

మానవ శరీరాలు ఎంత దుర్బలమైనవో, ఎంత నిస్సహాయమైనవో తెలియజెప్పగల శక్తి మరణానికి మాత్రమే ఉన్నది. -జువెనల్

మరణం కీర్తి ద్వారాలను తెరచి, అసూయను అంతమొందిస్తుంది. -ఫ్రాన్సిస్ బేకన్

ఓ మరణమా! నీ కొండి ఎక్కడ? ఓ సమాధీ! నీ విజయం ఎక్కడ? -బైబిల్

మనం జయించవలసిన ఆఖరి శత్రువు మరణం. -బైబిల్

మరణాన్ని చూచి నవ్వగలిగేవారు మరణించిన వారికన్నా ఉన్నతులుగా భావించుకుంటారు. -ఫ్రెడ్ ఎలెన్

మరణం అంటే భయం తప్ప మరేమీ లేదు. అది ఎలా వస్తుందో, ఎక్కడికి పోతుందో ఎవ్వరికీ తెలియదు. -జాన్ డ్రైడెన్

మరణం నిరు పేదల ఉత్తమ మిత్రుడు; ప్రియాతి ప్రియమైన దయగల మిత్రుడు. -బర్న్స్

ప్రతి ఎడబాటులో మరణముద్ర ఉంటుంది. -జార్జ్ ఇలియట్

నా మరణానికి ముందు నా అంత్యక్రియలు చూడాలన్న గొప్ప తపన నాలో ఉంది. -మేరియా ఎడ్గ్‌వర్త్

మరణాన్ని చూచి భయపడనేలా? జీవితంలో అత్యంత ఆనందదాయకమైన , సాహసకృత్యం అది. -ఛార్లెస్ ఫ్రొమెన్

మరణం ఒక గొప్ప సాహసకృత్యం. -సర్ జేమ్స్ మాథ్యూబేరీ

మరణించే ముందు నిన్ను శిక్షించిన చేతిని క్షమించు. -జాన్ డ్రైడెన్

ఈ ప్రపంచంలో ఏదీ కూడా నిశ్చయం కాదు మరణం, పన్నులు తప్ప. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

ప్రకృతికి చెల్లించవలసిన మూల్యాన్ని చిట్టచివరకు ఆయన చెల్లించాడు. -రాబర్ట్ ఫేబియన్

నా మరణరూపాన్ని ముద్దాడాలని నాకెంతో తపనగా ఉంది. -విలియం డ్రమాండ్

మరణమంటే మరపుతో కూడిన ప్రశాంతమైన నిద్ర. -షేక్ స్పియర్

మరణించిందాకా ఏ వ్యక్తి ఆనందానికి నోచుకోడని గుర్తుంచుకో. -యురిపిడస్

వృద్ధులు మరణం వద్దకు పోతే, మరణం యువకుల వద్దకు వస్తుంది. -ఆంగ్ల సామెత

చచ్చిన వారి కేడ్చెదరు చావనివారల భంగి. -భాగవతం

తన చావు జగత్ ప్రళయం. -సుమతీ శతకం

రోజంతా కష్టించి పనిచేస్తే రాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా, జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది. -లియొనార్డో డావిన్సీ

మరణం ఇక్కడ ఉంది - అక్కడ ఉంది, అన్నిచోట్లా పని వత్తిడిలో ఉంది. మన చుట్టూ, లోపల, వెలుపల, పైనా మరణమే. మనమే మరణం.-షెల్లీ

తెలియని ఆ దేశపు సరిహద్దులనుండి ఏ బాటసారీ తిరిగి రాలేడు. - షేక్ స్పియర్

వాగ్దాటి గల, న్యాయబద్ధమైన, శక్తివంతమైన ఓ మరణమా! ఎవ్వరూ సాహసించలేని కార్యం సాధించావు. మానవుడేదో సాధించాడన్న గొప్పతనాన్ని, అతిశయాన్ని, క్రూరత్వాన్ని, అత్యాశను ఒకచోట చేర్చి నీతో ముసుగు వేశావు. -సర్ వాల్టర్ రాలీ

యింక మనం వేరుపడాలి! నా శరీరం, నువ్వు నేనూ! ఎన్నో సంవత్సరాలు, ఎంతో సన్నిహితంగా ఉన్నా, నాతో హత్తుకుపోయి జీవించినా నీనుండి వీడ్కోలు తీసుకోవడం బాధగా ఉంది. -కాస్మో మన్ కౌస్

మన ఆశలు భయాలను, భయాలు ఆశలను అపహాస్యం చేశాయి. ఆమె నిద్రిస్తున్నప్పుడు మరణించిందని, మరణించినప్పుడు నిద్రిస్తుందని భ్రమించాము. -థామస్ హుడ్

మరణమంటే నాకు భయమా? ఇంతకూ అతనంటే భయమెందుకు? మా తండ్రి ఇంటికి కాపలాదారుడైన అతను నన్ను తబ్బిబ్బు చేస్తాడు. - ఎమిలి డికెన్స్

ఆది మానవుడు ఆదాముకు మనందరం ఎంతో ఋణపడి ఉన్నాము. ఈ భూమి పైకి అతను మరణాన్ని తీసుకువచ్చి, మానవజాతికి ఎంతో మేలు చేశాడు. -మార్క్ ట్వైన్

సుఖంగా మరణించాలంటే చాలా ఖర్చవుతుంది. -శామ్యూల్ బట్లర్

ఒకరోజు ముందో వెనకో, సముద్రంలోనో, నేలమీదనో మనం మరణిస్తాము. యింక ఎప్పుడైతేనేమి? -ఆల్ ఫ్రెడ్ టెనిసన్
స్వర్గస్తులైన వారిని ప్రేమించే వారిని చూస్తుంటే విచిత్రంగా ఉంటుంది. నీవు మరణించిన తరువాతనే నీ గొప్పతనం తెలుస్తుందనిపిస్తుంది. -జిమి హెన్రిక్స్
ఇతరులకు నీ వాదనలలో, నీ నిజాయితీ, నీ చేతలలో, నీ చిత్తశుద్ది పై విశ్వాసం కలిగేది నీ మరణంతోనే. -ఆల్బర్ట్ కామూ
మరణించిన వారిలో పోటీ ఉండదు. అక్కడ మార్పు కూడా ఉండదు. -మెకాలే
మరణాన్ని నేను చూడలేకపోయాను. మనుషులందరూ కలసి నా కళ్ళకు గంతలు కట్టి, ఒంటరిగా దాని వద్దకు తీసుకుపోయారు. -రుడియార్డ్ కిప్లింగ్
ఎవ్వరికీ తెలియని వ్యక్తిని, తనకు కూడా తెలియకుండా మరణించిన వ్యక్తిని మరణం గాఢంగా హత్తుకుంటుంది. -సెనెకా
మరణం అంటే విడిపోవడం. ఆత్మకు, శరీరానికి మధ్య చివరి వీడ్కోలు అది. -నికోలస్ రోవే
మనిషికి మరణం ఓ గొప్ప వరం. అది లేని జీవితం నిరుపయోగం. -నికోలస్ రోవే
మృత్యువు ఆసన్నమైనప్పుడు వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించలేవు. -శంకరాచార్యులు
అతను మరణం కోరలలోకి, నరకం నోట్లోకి వెళ్ళిపోయాడు.- టెనిసన్
అహంభావియైన ఓ మరణమా! శాశ్వతమైన నీ గదిలో ఏ విందు ఉన్నది? - షేక్ స్పియర్
రోదించే భార్య, బిడ్డల మధ్య గృహస్థు తన ఇంటిలో మరణించగా, ఆజన్మ బ్రహ్మచారి అసలు మరణించడు -కుక్క తోకవలే ఎండిపోతాడు. -ఆర్టెమస్ వార్డ్
మన మరణం తర్వాత మనకు లభించే పేరు ప్రఖ్యాతుల కోసం మనం తాపత్రయపడనక్కరలేదు. -మార్షల్
స్వాభిమానం గలవారికి అపకీర్తి మృత్యువుకన్నా దుర్భరం. -భగవద్గీత
మనకు నచ్చిన రీతిలో మనం జీవించవచ్చు. కానీ విధిగా మరణించవలసిందే. -షేక్ స్పియర్
నీవు మరణించినప్పుడు మరణం వస్తుంది. పరుగెత్తినప్పుడు నిద్ర వస్తుంది. ఈ రెండింటినీ కాదని రాత్రిని రమ్మని ప్రార్థిస్తున్నాను. - పి.బి. షెల్లీ
జన్మకు అంతం మృత్యువు. మృత్యువుకు అంతం జన్మ. -బార్బడోస్ అడ్వకేట్
ఎవరికీ తెలియకుండా, కనపడకుండా నన్ను జీవించనిమ్ము, ఎవ్వరూ విలపించకుండా నన్ను మరణించనిమ్ము.-పోప్
గౌరవంతో వాటిని పొందాను. గౌరవంగా వాటితో మరణిస్తాను. - హోరాషియో
దీర్ఘ అస్వస్తత తర్వాత వచ్చే మరణం చనిపోయినవారికి, మిగిలి ఉన్న వారికి కూడా ఉపశమనం కలిగిస్తుంది. -జె.డి.బ్రూయెరీ

నేను చెట్టులా ఉండటానికి ఇష్టపడతాను. ఉన్నత స్థానం నుండి మరణించడానికి సంతోషిస్తాను. -జొనథాన్ స్విఫ్ట్

పావురం కోసం డేగ పొంచివున్నట్లు, మృత్యువు మన కోసం పొంచి ఉంది. కనుక ఇప్పుడు, ఈ క్షణంలో చేయవలసిన మంచిపని చెయ్యి, వాయిదా వేయకు. -కబీర్

మరణించిందాకా ఎవ్వరూ హాయిగా జీవించలేరు. మహా అయితే అతను అదృష్టవంతుడని చెప్పవచ్చు. -సోలాన్

మరణం, జీవితం అన్నవి ఈ ప్రపంచపు ఒడ్డు పైన అవిశ్రాంతంగా పోరాడుతుంటాయి. –నార్టన్

మనమంతా ఒంటరిగా మరణించవలసిందే. -బ్లెయిస్ పాస్కల్

దరిద్రం అనే సముద్రంలో వేదనల తెరచాపలెత్తి ప్రయాణించే జీవన నౌకలకు మృత్యువే లైట్ హౌస్. -తిలక్

నా మరణవార్త అతిశయోక్తి మాత్రమే. -మార్క్ ట్వైన్

ఒక వివాదాస్పదమైన సరిహద్దు వద్ద మరణంతో భేటీ వేశాను. -అలాన్ సీగర్

ఈరోజు హాయిగా తింటూ, త్రాగుతూ జీవించు. రేపు నీవు మరణించవచ్చు. -డాంటే గాబ్రియల్ రోసెట్టి

రోగుల విషయంలో అతను కాలాన్ని ఏమాత్రం వృధా చేయడు. నీవు మరణించవలసి వుంటే ఇతరులెవ్వరూ చేయలేనంత త్వరగా ఆ పనిని ముగిస్తాడు. -మోలియర్

భయకంపితుడనై మరణించడంకన్నా, హత్య చేయబడటమే నాకు యిష్టం. -ఆర్.ఎస్.సూర్తీస్

ఆయన జీవిస్తున్నాడు, మేల్కొన్నాడు. మరణం మరణించిందే కాని, అతను కాదు. -పి.బి.షెల్లీ

మరణం తప్పదు. చక్కని సత్రంలో హాయిగా త్రాగుతూ మరణించనివ్వండి. -వాల్టర్ మేప్

విశ్రాంతి అయిన అస్థి కలశంలో ప్రతి పేరు ఒకేలా కదులుతుంది. -హొరేస్

మరణంతో ఎవరు పరుగుపందెం వేయగలరు? -శామ్యూల్ జాన్సన్

మరణంకన్నా, మరణించబోతున్నామన్న భావన భయంకరమైంది. - హెన్రీ ఫీల్డింగ్

మానవాళి మొత్తంతో సంబంధంగల నాకు, ఏ ఒక్క మనిషి మరణమైనా కుంగదీస్తుంది. మరణమృదంగం ఎవరికొరకు మ్రోగుతుందో ఆలోచించకండి. అది నీ కొరకే మ్రోగవచ్చు. -జాన్ డోనే

ఒక మహదాశయం కొరకు మరణించిన వారికి ఓటమి లేదు. -బైరన్

ప్రజలకు మృత్యువు గురించి బోధనలు చేసేవారు, జీవితం గురించి కూడా ఆ బోధనలు చేయాలి. -మాంటేగ్

ప్రాణాలు తీయడానికి మృత్యువుకు అనేక దారులున్నాయి. -జాన్ ఫ్లెచర్

మనందరం వెళ్లవలసిన మార్గం అదే. నిట్టూర్పుల వంతెన మీదుగా అనంతంలోకి. -సోరెన్ కియెర్కెగార్డ్

గర్వపడబోకు. మృత్యువు నిన్ను ఎప్పుడూ వెన్నంటే వుంటుంది. అది ఇంట్లోనో, బయటనో ఎప్పుడు కాటేస్తుందో ఎవరికీ తెలియదు.-కబీర్

ఓ శవపేటికా! నీవు వణుకుచున్నావా? నిన్ను ఎక్కడికి తీసుకెళుతున్నామో తెలిస్తే, నువ్వు మరింతగా వణికిపోతావు. -వికాంటే టరన్నే

జన్మించడం నేరం కాదు. మరి దానికి మరణం ఎందుకు ఉండాలి? - రాబర్ట్ ఎటిన్జర్

బాల్యం వదలి కౌమారం, కౌమారం వదిలి యౌవనం, యౌవనం వదిలి వార్ధక్యం వచ్చినట్లే, మరణం కూడాను, పాత బట్టలు వదిలి క్రొత్త బట్టలు పరిగ్రహించటం కంటే ప్రాణహాని ఎక్కువ కాదు. - పానుగంటి లక్ష్మీనరసింహారావు

పిచ్చి తీగలు పెరిగినట్లుగానే పెద్ద వ్యవస్థలు పెరుగుతాయి. మరణ మృదంగపు లయ అదే. -థియోడర్ డబ్ల్యూ .అడార్నో

మరణం అనే ప్రతిభ అన్నింటిని దాచి పెడుతుంది. - మిల్టన్

మహాత్ములు

లోకవ్యవహారాలను పరమార్థ సాధనంగా మలచుకోగలిగినవాడు మహాత్ముడు. శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు. -కన్ఫ్యూషియస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి. -లాంగ్ ఫెలో

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు. -స్వామి వివేకానంద

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుక పై వారి పాదముద్రలను విడిచి పెడతారు.-లాంగ్ ఫెలో

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామరపువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండశిలవలె ధైర్యం చెడక వుంటారు. -భర్తృహరి

మహాత్ముల జీవితాలు గుమ్మడి పాదుల వంటివి. అవి పుట్టినస్థలం నుండి చాలా దూరం ప్రాకి అచ్చట కాయలనిస్తాయి. - శ్రీ మళయాళ స్వామి

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపుచెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.-తులసీదాస్

మహాత్ములు నిండుకుండవలె తొణకరు, బెణకరు. -సెనెకా
ధర్మాత్ముడు మానవుని హృదయ బంధువు, కరుణాత్ముడు. ఈశ్వరుని ఆత్మ బంధువు. -ఖలీల్ జిబ్రాన్
సూర్యుడు ఉదయాస్తమయ సమయాలలో ఏ విధంగా ఒకే వర్ణంలో ఉంటాడో, అదే విధంగా మహాత్ములు సౌఖ్యంలోను, విపత్తులోను ఒకే విధంగా ఉంటారు. -హితోపదేశము

మాటలు

సరైన సమయంలో, సరైన క్షణంలో పలికిన పలుకు తరతరాలు నిలుస్తుంది. - థామస్ కార్లైల్
మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం. —బాల్జాక్
కీర్తి, గౌరవం పొందాలంటే తక్కువగా, చక్కగా మాట్లాడు.-ట్రెంచ్
భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు. -బ్రూస్ బర్టన్
మాటలు తగ్గేకొద్దీ ఫలితం పెరుగుతుంది. - ఫెనిలాన్
బాణంతో దెబ్బతిన్న వృక్షం చిగురించవచ్చు. గొడ్డలితో నరికిన అరణ్యం మరలా పెరగవచ్చు కానీ వాగ్బాణాలతో గాయపడిన హృదయానికి సరైన ఔషధం ఈ లోకంలో లేదు.- శ్రీ భూమానంద సందేశం
వెయ్యిమాటలు కూడా చూపలేనంతటి బలమైన ప్రభావాన్ని ఒక పని చెయ్యగలదు. -ఇబ్సెన్
మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం వుంటుంది. -జార్జి హెర్బర్ట్
ఆలీబాబాకు నిధులవంటి వాటిని, మాట అను తాళపుచెవితో అవలీలగా తెరువవచ్చు.- హెన్రీ వాన్ డైక్
మన భావాలను దాచడమే మాటల యొక్క గొప్ప ప్రయోజనం. -వాల్తేర్
నీ వద్ద వుంచుకున్న వస్తువులను మార్చవచ్చు, సరిదిద్దవచ్చు కాని, ఒక్క పర్యాయం పలికిన మాటను మాత్రం తిరిగి రాబట్టుకోలేము. -రాస్ కామన్
ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటలు మూలంగానే జనిస్తాయి. -బర్క్
కత్తిపోటుకన్నా మాటపోటు బలంగా గుచ్చుకుంటుంది. -రాబర్ట్ బర్టన్
మంచి మాట సులువైన కర్తవ్యం వంటిది. చెడు పలుకకుండా వుండడానికి మూల్యం లేని మౌనం చాలు. -టిలొట్సన్

మనిషిలా మాట్లాడే గాడిదను చూడలేదు గాని, గాడిదల్లా మాట్లాడే చాలామంది మనుషుల్ని చూచాను. —హైన్‌రిక్ హైనె

అతిగా మాట్లాడే వాళ్ళు చిల్లిపాత్రల వంటివారు. అక్కడ అంతా బయటకే పోతుంది. -సి.సిమన్స్

నాలుకను పరీక్షించి వైద్యులు శరీర రుగ్మతలను నిర్ధారిస్తే, తాత్వికులు మానసిక, హృదయ సంబంధ వ్యాధులను తెలుసుకుంటారు. -జస్టిన్

నాలుకకు అతిగా స్వాతంత్ర్యం ఇస్తే అది నిన్నే ఖైదీగా చేయవచ్చు. మాట్లాడని మాట ఒరలోని కత్తివంటిది. బయటకు తీస్తే ఆ కత్తి ఇతరుల చేతికి చిక్కుతుంది. వివేకిగా వుండదలిస్తే నీ నాలుకను అదుపులో వుంచగల విజ్ఞతను పెంచుకో. -ఫ్రాన్సిస్ క్వా ర్లెస్

చక్కగాను, తక్కువగాను మాట్లాడాలన్న జ్ఞానం లేకపోవడం గొప్ప దురదృష్టం. -జిమ్మర్మన్

తమ నాలుకలను అదుపులో పెట్టుకోగలిగితే, చాలామంది ప్రజలు జనాన్ని పాలించగలరు. -జార్జి డి.ప్రెంటిస్

నాలుక పొడవు మూడు అంగుళాలే అయినా, ఆరడుగుల ఎత్తు మనిషిని అవలీలగా చంపగలదు. -జపాన్ సూక్తి

ప్రేమించబడాలనుకున్న వాగుడుగాయలు నిజంగా ద్వేషింపబడతారు; తృప్తి పరచాలన్న ప్రయత్నంలో నస పెడతారు. అభిసంశను అభినందన అనుకుంటారు. మిత్రులను గాయపరుస్తూ, శత్రువులకు లాభం చేకూరుస్తూ ఆత్మ వినాశనం చేసుకుంటారు. -ఫ్లూటార్క్

హృదయం కరిగి, మనసు మరిగినప్పుడు ఉదయించే ప్రతిమాట మంత్రమౌతుంది. మధురమైన కవిత్వంగా అవతరిస్తుంది. -కొల్లిపర పాండురంగారావు

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ కనుక, వాటిని దారుణంగా వృధా చెయ్యకు. -షేక్ స్పియర్

హిత మిత ప్రియ భాషణం మనిషికి అరుదైన భూషణం. -కొల్లిపర పాండురంగారావు

కాగితంమీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేము. -హోర్స్

గొప్ప విషాదం మాటలకు అందదు.- జాన్ డొన్నె

మాట తూలితే అదృష్టం వెక్కిరించడం ఖాయం.-షేక్ స్పియర్

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచు కుంటారు. -విల్సన్ మైజ్నర్

నీవు చెప్పడానికి ఏమీ లేనప్పుడు మాట్లాడకు. - ఛార్లెస్ కాలెబ్

మాటలతో ప్రజలను పాలిస్తాం. -డిజ్రాయలీ

మనుషులచేత వాడబడుతున్న అతిశక్తివంతమైన మందులు -మాటలు. -రుడియార్డ్ కిప్లింగ్

భావందాల్చే వేషమే మాటలు.-కార్లైల్
మృదువాక్కులను విడనాడి, పరుషవాక్కులను వాడే వాళ్ళు, తియ్యటి పండ్లను విడనాడి, పచ్చికాయలను కోసుకునే వాళ్ళు. -కురళ్
మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్ళు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు. - సోక్రటీస్
మాట్లాడటం విజ్ఞాన సామ్రాజ్యం కాగా, వినడం మేధస్సు యొక్క ప్రత్యేక అవకాశం. - ఆలివర్ వెండెల్ హోమ్స్
మాటలు-తెలివైనవారికి పాచికలవంటివి, పిచ్చివారికి డబ్బుల వంటివి. –థామస్ హోబ్స్
ప్రకృతివలె మాటలు కూడా మనలోని అంతరాత్మను సగం బహిర్గతపరచి, సగం దాచి పెడతాయి. -టెనిసన్
మాట్లాడిన మాటలను వెనుకకు పిలవడం అసాధ్యం. –వెంట్ వర్త్ డిలాన్
నాలుకను అదుపులో వుంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది. -సత్యసాయి బాబా
కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి చేసుకున్న ఖర్మమేమి? మధురభాష వల్లనే మర్యాద వస్తుంది.-కరుణశ్రీ
వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు. -గౌతమ బుద్ధుడు
మాటలకంటే హృదయం, ఆచరణ గొప్పవి. వాటి ద్వారా మనం ఇతరులతో ప్రసంగించాలి. -అనుభవానంద స్వామి
నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేము.-గోల్డ్ స్మిత్
మాటల్ని తూటాలుగా చేసుకొని సాగించేదే పోరాటం. - రెమాండ్ మోలే
మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం- ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే. -లూయిస్ నైజర్
మాటలతో నీ శక్తిని వ్యర్థం చెయ్యక, కార్యరూపంలో సాధించి చూపెట్టు. -స్వామి వివేకానంద
దైవశక్తికి అనాసక్త పద్ధతులు మాటలు, చేతలు. మాటలు క్రియలుకాగా, చేతలు మాటల రూపాలౌతాయి. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నోటిలోనుండి జారిన మాట ఎన్ని ఈలలు వేసినా తిరిగిరాదు. -హోరేస్
మాటలలో మోసం, చతురత కన్పించవచ్చు, నిట్టూర్పులు హృదయం యొక్క ప్రకృతిసిద్ధమైన భాష. - థామస్ షడ్వెల్

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్య జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం. -స్వామి వివేకానంద

మాట మూటతెచ్చు, మేటి మిత్రులగూర్చు వేయి మాటలేల? చేటు మాట యొకటి కాటికిజేర్చురా. -బండ్లమూడి సత్యనారాయణ

నాలుక వలన సంపదలు కలుగుతాయి, చుట్టాలు, స్నేహితులు వస్తారు, సంకెళ్ళు ప్రాప్తిస్తాయి, చావుకూడా ప్రాప్తం కావచ్చు. -ముకుందమాల

మనమెటువంటి వాళ్ళమన్నది మన మాటల్లోనే తెలుస్తుంది. -డేవిడ్

ఏ ఆలోచనా తట్టని సమయంలో ఒక చల్లని మాట పరిస్థితిని చక్కబరుస్తుంది.-గోథె

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం. -సెనెకా

మాటలే ఆయుధాలు. వాటిని శత్రువు యొక్క ఆయుధాగారం నుంచి అప్పు తెచ్చుకోవడం ప్రమాదకరం. -జార్జి శాంతాయన

గొడ్డలిచే నరికిన చెట్టు చిగురిస్తుంది. అయితే మాటలచేత చెడిన పని మాత్రం చక్కబడదు. -విదురనీతి

మాటలద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు కాని, మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు. - బెంజమిన్ ఫ్రాంక్లిన్

చక్కగా మాట్లాడదలుచుకున్నవారు ముందు చక్కగా వినడం నేర్చుకోవాలి. -ఆర్.ఫోకాల్డ్

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కాని, వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు. -భర్తృహరి

పనికిమాలిన మాటలు రక్షణ కోరవు. బుద్ధిమంతుడే గౌరవాన్ని కోరుకుంటాడు.-వెంటవర్త్ డిలాన్

యజమానికి, నాయకుడికి మాటల్లో తేడా ఉంటుంది. యజమాని - “ఇక మీరు వెళ్ళవచ్చు" అని అంటాడు. నాయకుడైతే - “ఇక మనం వెళదాం” అంటాడు. ....-జార్జ్ షిన్

వందమంది సుతులకన్న ఒక్క సత్య వాక్యం మిన్న. -మహాభారతం

ఇద్దరు వ్యక్తుల మధ్య నిశ్శబ్దాన్ని చీలుస్తుంది మాట. ఆనందం ఆపుకోలేనపుడు కళ్ళే మాట్లాడతాయి. మాట మాత్రమే మనిషిని మనిషి చేస్తుంది. ఒక చల్లని మాట నిజమైన మనశ్శాంతినిస్తుంది. -సుమన శ్రీ

మాటలవలన స్నేహం, విరోధం, తెలివి, మనస్తాపం, ధర్మం, పాపం, సుఖవృద్ధి, దుష్టత్వం కలుగుతాయి. కనుక నేర్పుగా మాట్లాడాలి. -విదురనీతి

కట్టలేని నోరు కట్ట తెగిన యేరు. - పెద్దబాల శిక్ష

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను,

సజ్జనుండు పల్కు చల్లగాను,
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా? -వేమన

మాటలు పురుషుల కుమార్తెలు కాగా, కార్యాలు దేవుని కుమారులు అవుతాయి. -శామ్యుల్ మేడెన్

పొడి మాటలకు అలవాటు పడిన నాలుకకు రుచులు తెలియవు.- శాస్త్ర సూక్తి

పరిమళం లేని పువ్వు అందంగా ఉన్నా వ్యర్థం. అలాగే క్రియాశూన్యం అయిన మాటలు వినడానికి ఎంత బాగున్నా నిష్ప్రయోజనం. -సుభాషిత రత్నావళి

ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికా మాటలాడి యన్యుల మనముల్ నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ. -సుమతీశతకం

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగనిచోట, తగనిమాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం. - రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ప్రమాణాలు అంటే మాటలే. మాటలంటే గాలి. -శామ్యూల్ బట్లర్

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు. -సర్.డబ్ల్యు.ర్యాలీ

ఒట్టివాని మాట గట్టి నీళ్ళ మూట. - పెద్ద బాలశిక్ష

మాటకు ప్రాణం సత్యం.-సుమతీ శతకం

మేఘాలను, నక్షత్రాలను, పక్షులను దైవం మనోహరంగా తీర్చిదిద్దాడు. అయితే, మాటలంత అందంగా ఆయన దేనినీ సృష్టించలేదు. -అన్నా బ్రాంక్

మన భావాలయొక్క సంకేతాలే పదాలు. కాని అవి వస్తువులు కాదని గుర్తుంచుకున్నప్పుడు, వాటి రూపాన్ని సరిగా అర్థం చేసుకున్నప్పుడు ఈ ప్రపంచంలో వివాదాల సంఖ్య తగ్గిపోతుంది. -లాక్ ఫాషన్ల

ప్రపంచంలో వలే, పద ప్రయోగంలో కూడా ఒకే సూత్రం వర్తిస్తుంది. మరీ పాతవి లేక అతి కొత్తవి అద్భుతంగా కన్పిస్తాయి.—పోప్

నాలుకకు ఎముకలేదు. అయినా అది ఎముకలను విరగగొట్టగలదు. -బైబిల్

పదాలు ఆకులు వంటివి. అవి అధికంగా ఉన్నచోట అర్థం అనే ఫలం అరుదుగా కన్పిస్తుంది. -పోప్

మాట మానవత్వానికి ప్రతీక, నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం. -థామస్ కార్లైల్

ఎక్కువ మాట్లాడే వారు ఎప్పుడూ ఎక్కువగా ఆలోచించలేరు. -ప్రియర్

మానవత్వం

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం. -బాబాసా హెబ్

మనందరం తెలివైన వాళ్ళమే. అయితే తెలివిగా వుండటానికి ప్రయత్నించినంత మాత్రాన ప్రయోజనం లేదు. కొద్దిగానైనా దయాదాక్షిణ్యాలు చూపడానికి ప్రయత్నించండి. - డాక్టర్ ఎస్.జె.ఫోక్స్ జాక్సన్

ఉన్నత మానవత్వం తెలివితేటలలో కాక చిత్తవృత్తిలో నివసిస్తుంది. -హెచ్.డబ్ల్యు .బీచర్

మానవ ప్రవృత్తిలోని గొప్పతనాన్ని ఎన్నడూ మరువవద్దు. -స్వామి వివేకానంద

స్వదేశీ అనేది ఒక రకమైన భావ వికాస ప్రక్రియ. స్వదేశీని నడిపించే సిద్ధాంతం మానవత్వం. -దీనదయాళ్ జీ

మానవత్వంలో పవిత్రమైన చట్టం -సమానత్వం. -ఫ్రెడరిక్ షిల్లర్

మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం. -బాబా ఆమ్టే

మానవత్వమే దైవత్వానికి దారి. -మహాభారతం

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు. - టి.ఎస్.ఇలియట్

మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం. - వివేకానంద

మానవత్వాన్ని మించిన దైవత్వం భూమి మీదనే లేదు. -లాండర్

శరీరం, మనస్సు, ఆత్మల కూడికయే మానవత్వం. -సత్యసాయి బాబా

తోటి మానవులను అసహ్యించుకోవడంకన్నా, వారి యెడల నిరాదరణ చూపడమే ఘోర పాపం. అమానుషత్వానికి అర్థం అదే. -జార్జి బెర్నార్డ్ షా

క్షమత, సమత, మమతలతో కూడిన మానవతావాదమే నేటి యుగ ధర్మం. - వాజపేయి

నేను మనిషిని. మానవ సంబంధమైనది ఏదైనా నాకు ప్రీతిపాత్రమే. -టెరెన్సి

తరచూ నిశ్శబ్దమైన మానవతా సంగీతాన్ని వింటున్నాను. – వర్డ్స్‌వర్త్

మానవత్వం ఒక సముద్రంలాంటిది. సముద్రంలోని కొన్ని నీటి బిందువులు మురికిగా వున్నంత మాత్రాన సముద్రమంతా మురికిగా వుందనుకోవడం పొరపాటు. అందుకే మానవత్వం పై నమ్మకం వదులుకోవద్దు. -మావో

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు. -అంబేద్కర్

పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం. -సత్యసాయి బాబా

మానవుడిగా ఎదగటం కన్నా, మానవత్వమున్న మనిషిగా బ్రతకటం కష్టం. -తుమ్మల సీతారామమూర్తి

మార్గదర్శి

గాఢాంధకారం అలుముకున్న ఇక్కడి నుండి నాకు వెలుగు చూపి ముందుకు నడిపించు. -జాన్ హెన్రీ

చనిపోయినవారు జీవించి వున్నవారికి మార్గదర్శకులు. నీకు నీవే దీపమయితే, ఎలాంటి సమస్య లేకుండా పోతుంది. – అనామిక

మార్పు

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక, సంపద వచ్చినప్పుడు పొంగిపోవటం, బాధలలో క్రుంగిపోవడం తగదు. -సోక్రటీస్

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి. -సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది. -ఆర్నాల్డ్ హెచ్.గ్లాసో

మార్పు అంటే ఒక స్థితి గతించి మరోస్థితి జనించడమే. -తపోవన్ మహరాజ్

మార్పు శాస్త్రీయమైనదీ, సంశయ రహితమైనదీ; ప్రగతి నైతికమైనదీ, వివాదాస్పదమైనది. -బెట్రాండ్ రస్సెల్

ఈనాడు వనరులు నిర్ణయాలను పరిమితం చేయడం లేదు. నిర్ణయాలే వనరులను తయారుచేస్తున్నాయి. ఇదే మౌళికమైన, విప్లవాత్మకమైన మార్పు. -ఊథాంట్

మార్పు చేయవలసిన అవసరం లేనప్పుడు మారకుండటం అవసరం. -లూసియస్ హారీ

మార్పు అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్పు స్థిరాంశం. -బెంజమిన్ డిజ్రాయలి

మార్పులో కొంత ఉపశమనం కన్పిస్తుంది - చెడు నుండి మరీ చెడుకు సోగినప్పుదు కూడా. -ఇర్వింగ్

వస్తువులు ఎంత ఎక్కువగా మారితే, అవి అదే ఆకృతిలో మరింత ఎక్కువగా కన్పిస్తాయి.-కార్

మార్పు జీవితానికి గొప్ప ఉత్సాహాన్నిస్తుంది. -దాసరి ఝాన్సీరాణి

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కల్గుతుంది. -శామ్యూల్ బట్లర్

మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలనుబట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది. -అరవింద ఘోష్

మార్పులేకపోతే ఏ సంతోషమూ ఎక్కువ కాలం నిలబడదు. - సైరస్

మనకున్న దురభిప్రాయాన్ని పట్టుకొని వ్రేళ్ళాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది. - సోక్రటీస్

మార్పు లేకుండా ఉండడం ప్రకృతికి, జీవితానికి విరుద్ధం. -ఆల్డస్ హక్స్ లీ

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కల్గించకుండా మార్పు సాధ్యం కాదు.-రిచర్డ్ హూకర్

మార్పు చెందడానికి మార్గాలులేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.-ఎడ్మండ్ బర్క్

మార్పు అనేది మనుషులకు సహజగుణం. కొన్నిసార్లు అది ముఖ్యం కూడా. - షేక్ స్పియర్

మార్పు అనివార్యం. అయితే, దాని రాశి, మార్గం మన స్వాధీనంలో ఉంటాయి. - ఇందిరాగాంధీ

ఏదీ స్థిరం కాదు. ధ్రువందాటి ఒక్క అడుగు వెళ్ళు. ఉత్తరపుగాలి దక్షిణపుగాలి అవుతుంది. - రాబర్ట్ ఎడ్విన్ పీరీ

మార్పులెన్ని వచ్చినా, అసలు రంగు అలానే ఉంటుంది. -అల్ఫా న్యేకోర్

కొత్త విధానానికి చోటిస్తూ, పాత పద్ధతి మారుతూ ఉంటుంది. దేవుడు అనేక విధాలుగా తన పనులు తాను నెరవేరుస్తాడు. -టెనిసన్

ముందుకు వెళ్ళలేని ప్రతి మనిషి వెనక్కు వెళ్ళవలసిందే. -ఎడ్వర్డ్ గిబ్బన్

మితభాషణ

విసుగుపుట్టించే కన్నా క్లుప్తంగా వుండడమే మిన్న. - షేక్ స్పియర్

అతి తక్కువ మాటలే అతి మేలైనవి. –రే

మాటలు మృదువుగా, మధురంగా వుండేటట్లు చూసుకో. వాటిని తరచుగా నీవు ఆరగించవలసి ఉంటుందని గుర్తుంచుకో. -ఇ.డబ్ల్యు.హోవ్

అతి తక్కువగా మాట్లాడేవాడే అతిగొప్పవాడు. - షేక్స్పి యర్

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక అతనే అధికంగా నేర్చుకుంటాడు. -లాబ్ సాంగ్ రపా

మంచి అంశాలు సంక్షిప్తంగా వుంటే, వాటి ప్రయోజనం రెట్టింపు అవుతుంది. -గ్రేషియన్

చేతిలో పెద్దకర్ర ఉంచుకో కాని, మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైన వెళ్ళగలవు. -ఆఫ్రికన్ సామెత

చెప్పదలచుకున్నదంతా వీలయినన్ని తక్కువ మాటల్లో చెప్పు. లేకపోతే పాఠకుడు కొన్నిటిని వదిలేస్తాడు. అర్థమయ్యే విధంగా సాధారణమైన పదాలతో చెప్పు. లేకపోతే అపార్థం చేసుకుంటారు. - జాన్ రస్కిన్

మితంగా మాట్లాడాలి, మంచిగా మాట్లాడాలి- మనిషికి గౌరవం తెచ్చేవి యివే. -గాంధీజీ

తక్కువగా మాట్లాడటమే, ఎక్కువగా తెలిసిందనటానికి ఆధారం. -సత్యసాయి బాబా

అతి భాష మతిహాని, మితభాష అతి హాయి. -సత్యసాయి బాబా

మిత్రులు / స్నేహితులు

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపుకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.- హెన్రీ ఫోర్డ్

స్నేహితులు పుచ్చకాయల వంటివారు. ఎందుకంటే వందకాయలు చూస్తే గాని, మంచిదొక్కటి దొరకదు. -క్లాడ్ మెర్మెట్

నాలోని లోపాలన్నింటిని చెప్పే మిత్రుణ్ణి ఇమ్మదేవా! - ఫుల్లర్

నీ స్నేహితుని స్నేహితుణ్ణి చూసి అసూయ చెందకు. అతనికి ఎక్కువమంది స్నేహితులు వుండడానికి కారణం అతను మంచి మిత్రుడై ఉండటమే. -క్రిస్టఫర్ బావిస్టర్

ముగ్గురితో స్నేహం చేసి, వదలివేసిన వానితో నాల్గవ మిత్రునిగా ఉండకు. -లవటర్

ఒక్క మిత్రుడు గాని, శత్రువు గాని లేనివాడు శక్తి సామర్థ్యాలు లేనివాడు, అల్పుడు. -లవటర్

శత్రువు యొక్క కృత్రిమ ముద్దుల కన్నా స్నేహితుడిచ్చే గుద్దులే మిన్న. -థామస్ ఎ బెకెట్

సుఖాలలో ఉన్న స్నేహితుని వద్ద కంటే, కష్టాలలో ఉన్న మిత్రుని వద్దకు తక్షణం వెళ్ళు.-చిలో

నీ స్నేహితుల్ని నువ్వు చులకన చెయ్యకు. అలానే, నీవు కూడా వారికి చులకన అవ్వకు. -ఫుల్లర్

ప్రతి ఒక్కడూ మిత్రుడననే చెప్పుకుంటాడు కాని, అవివేకి మాత్రమే దానిని విశ్వసిస్తాడు. పేరు సర్వసామాన్యమే అయినప్పటికీ వస్తువు మాత్రం అరుదైనది. -లా ఫౌంటేన్

స్నేహితులతో మోసగింపబడడం కన్నా, వారిని విశ్వసించకపోవడం మరింత సిగ్గుచేటు. -రోష్ ఫోకాల్డ్

పరిచయస్తులు ఎంతమంది ఉన్నప్పటికీ, కొద్దిమంది మిత్రుల్ని మాత్రమే కలిగి ఉండు. -జేమ్స్ హోవెల్

నిన్ను గురించి నీవు చెడుగా చెప్పుకోకు. ఆ విషయం గురించి నీ మిత్రులందరూ ఎన్నో చెబుతారు. -టాలిరండ్

ప్రతి ఒక్కరూ తన మిత్రుల లోపాల్ని భద్రపరచడానికి ఒక పెద్ద సమాధి కట్టించడం మంచిది. -హెన్రీ బీచర్

నా స్నేహితుని దగ్గర నేను నిజాయితీగా వుంటాను, గొప్పగా యోచిస్తాను. -ఎమర్సన్

స్నేహితుల కోసం తమ జీవితాన్నే త్యాగం చేసే వారికన్నా, గొప్ప ప్రేమికులెవ్వరూ వుండరు. –బైబిల్

ఈ ప్రపంచంలో మనిషికి అందరినీ మించిన మిత్రులు అతని పది వేళ్ళు. - రాబర్ట్ కొలియర్

మంచి మిత్రుణ్ణి పొందాలనుకుంటే మంచి మిత్రునిగా ఉండాలి. - ఎమర్సన్

స్నేహితుడంటే మనకి మనం సమర్పించుకునే అద్భుతమైన, అరుదైన కానుక. -ఆర్.ఎల్.స్టీవెన్సన్

మన ఉత్తమ స్నేహితుల బాధలలో మనకు రమ్యం కానిది ఏదో చూస్తాం. -రోషే ఫోకాల్డ్

స్నేహితుడనగా మరియొక 'నేను'. -జీనో

బంధువులచేత ఒక మంచి మాట అనిపించుకోవడం కంటే, స్నేహితులచేత అనిపించుకోవడం తేలిక. - కొడవటిగంటి కుటుంబరావు

స్నేహితుడే అయితే సూది బెజ్జమంత దారి చాలును. బాధ్యతలేని వారికి ఈ ప్రపంచమంత వెడల్పు ద్వారం వున్నా చాలదు. -పర్షియన్ సామెత

నూతన స్నేహితుణ్ణి సంపాదించుకోలేని రోజును వృధా చేయబడిన రోజుగా నేను భావిస్తాను. - శామ్యూల్ జాన్సన్

స్నేహితున్ని సంపాదించుకోడానికి ఏకైక మార్గం స్నేహంగా ఉండడమే. -ఎమర్సన్

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే, అందులోనుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.- స్వామి వివేకానంద

ఒక శత్రువును గమనిస్తున్నట్లుగానే మిత్రుణ్ణి కూడా గమనిస్తుండాలి. -లియోన్ ట్రాట్స్కీ

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు. -నేతాజి

బెర్నార్డ్ షాకు ఈ ప్రపంచంలో ఒక్క శత్రువు కూడా లేడు. అతని మిత్రులలో ఏ ఒక్కరూ అతనంటే ఇష్టపడరు. -ఆస్కార్ వైల్డ్

మబ్బు వాన కురిసినట్లు, సూర్యుడు చీకటిని చీల్చినట్లు, చంద్రుడు వెన్నెల విరజిమ్మినట్లు, మంచి మిత్రుడు తనంతట తాను సహాయం చేస్తాడు. -రామాయణం

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు. -చాణక్యుడు

నిజమైన సహాయకుడు సుఖ దుఃఖాలలో సమానంగా ఆదుకుంటాడు.- చాణక్యుడు

ఎదుట ప్రేమగా మాట్లాడి, చాటున హాని చేసే పయోముఖ విషకుంభం వంటి మిత్రున్ని తక్షణం వదిలి పెట్టాలి. -చాణక్యుడు

స్నేహితుడు లేని జీవితం సాక్ష్యం లేని కేసులాంటిది. -జార్జి బెర్నార్డ్ షా

వివేకశూన్యుడైన మిత్రుడు, వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదకరం. - షేక్ స్పియర్

నీవు నా మార్గదర్శివి, తాత్వికుడివి, స్నేహితుడివి. –పోప్

అక్రమంగా చీమను చంపేవాడిని సైతం నా మిత్రుల జాబితాలో చేర్చను. -కౌపర్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు. -జాన్ రస్కిన్

భగవంతుడు బంధువులను ఇస్తాడు కాని, మిత్రులను ఎన్నుకునే అవకాశం మనకే ఇచ్చాడు. దానిని సద్వినియోగం చేసుకున్నవాడే సుఖంగా జీవిస్తాడు. -నేతాజి

పాత స్నేహితులు ఉత్తములు. వారు కాళ్ళకు చక్కగా అమరే పాత చెప్పుల వంటివారు. -జాన్ సెల్డన్

నీకు పూర్తిగా అన్యాయం చేయడానికి నీ శత్రువులు, మిత్రులు కలసి పనిచేస్తారు. ఒకరు నిన్ను తిడుతుంటే, మరొకరు ఆ కబుర్లు నీకు మోసుకువస్తుంటారు. -మార్క్ ట్వైన్

ఒక్క శత్రువుకూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.-ఆల్ ఫ్రెడ్ టెనిసన్

నిజాయితీగల మిత్రమా, నీకు పాతదనం లేదు. - షేక్ స్పియర్

స్నేహితుణ్ణి విమర్శించవలసి వస్తే రహస్యంగా తిట్టు, బహిరంగంగా పొగుడు. -లియొనార్డో డావిన్సీ

ఉల్లాసవంతుడైన మిత్రుడు ఎల్లెడలా ప్రకాశాన్ని వెదజల్లే సూర్యుని వంటివాడు. -సర్ జాన్ లుబ్బక్

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే కాని, డబ్బు లేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం. -క్రిస్టఫర్ బావిస్టర్

నా సంపదలు అంచనా వేయడంలో పొరపడతావు. నాకున్న మిత్రులే నా అమూల్య సంపద. - షేక్ స్పియర్

జీవితంలో ఒక మిత్రుడు దొరికితే ఎక్కువ. ఇద్దరు చాలా అధికం. ముగ్గురు దొరకడం అసాధ్యం. -థామస్ ఫుల్లర్

ఇష్టాగోష్టికి, భోజనానికి స్నేహితులు సులభంగా దొరుకుతారు కాని, ఆపద సమయంలో మాత్రం అరుదుగా దొరుకుతారు. -లావోస్ సామెత

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.-చార్లెస్ కాలెబ్ కాల్టన్
నీ లోపాలను, నీ తప్పులను నీతో చెప్పేవాడే నిజమైన మిత్రుడు. -స్మిత్
స్నేహితుల్ని నిలుపుకోవాలంటే ఎప్పుడూ వాళ్లకు అప్పు ఇవ్వకు. వాళ్లవద్ద అప్పు తీసుకోకు. -పాల్ డికాక్
స్నేహితుల్ని ఎన్నుకునేముందు వెనుకా ముందూ ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేట్టు చూడు. - సోక్రటీస్
మిత్రున్ని ఎంచుకోవటంలో నిదానించు, మార్చవలసి వస్తే ఇంకా నిదానించు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
దేశాన్ని గాని, మిత్రున్ని గాని, ఎవరో ఒకరిని వదులుకోవాల్సివస్తే, దేశాన్నే వదులు కునే ధైర్యం కావాలి. -ఇ.యమ్.ఫాస్టర్
విశ్వాసం గల మిత్రుడు జీవితానికి ఔషధం వంటివాడు. -బైబిల్
మెచ్చే నేస్తమే లేకుంటే, కోటీశ్వరుడైనా కటిక దరిద్రుడే.-ఫోర్స్
స్నేహితుల్ని కాపాడుకోవాలంటే వారు కోరని సలహాలను ఇవ్వడం మానండి. -ఆంథోని ఈడెన్
తమ తమ నెలవులు తప్పితే తమ మిత్రులే శత్రువులు కావటం తథ్యం. -సుమతీ శతకం
మంచి మిత్రుల ప్రతిఘటనలో మనకు అప్రియమైంది ఏదీ అగుపడదు. -రోష్ ఫోకాల్డ్
ప్రేమ వట్టి పిచ్చి అరుపులే, మిత్రులే సర్వసాధన సంపత్తి. -గెలెట్ బర్గెస్
ప్రియమిత్రుడా! నీవు నా సహోదరుని కన్నా ఉన్నతుడవు. మా తండ్రి గృహంలో నీవెందుకు జన్మించలేదు. -ఛార్లెస్ లాంబ్
శత్రువులనుండి నన్ను నేను రక్షించుకోగలను కాని, తప్పుచేసే మిత్రుని నుండి దైవమే నన్ను రక్షించాలి. -డార్కి థామ్సన్
శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే కాని, స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం. -చైనా సామెత
కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం. –జాన్ గే
జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుణ్ణి పొందినపుడు కలుగుతుంది. -ఎస్.రాధాకృష్ణన్
నూతన మిత్రుణ్ణి, పాత శత్రువును నమ్మవద్దు.
అర్ధరాత్రిలో ఉదయపు మొగ్గ తొడుగుతుంది. -జాన్ కీట్స్

బంగారు భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి. - జాన్ ఎఫ్.కెనడీ

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివితక్కువ అవుతుంది. -సిసెసిల్

జరిగిన దానికై వెనక్కి చూడక, జరుగబోయే దానికై ముందుకు నడువు.-మాస్కినా

చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది. -బెంజమిన్ డిజ్రాయలి

దూరదృష్టి ఉన్నవాడే తన దారిని సరిగా గుర్తుపడతాడు. -హోమర్ జోల్ట్

భవిష్యత్తును చూడగలగడమంటే పరిపాలించగలగడమే. -పాస్కల్

నేను మెల్లగా నడచినా వెనుకడుగు వేయను. -అబ్రహం లింకన్

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే, దానిని సగం అధిగమించినట్లే.. -థామస్ ఫుల్లర్

అతను తన ముక్కును దాటి చూడలేనీ ముందుచూపు గలవాడు. -లా ఫౌంటేన్

నా తరువాత జల ప్రళయం వస్తుంది. -మేడమ్ డి పాంపిడార్

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు. -వాల్

సంస్కర్తలందరూ బ్రహ్మచారులే. - జార్జ్ మూర్

ముందుచూపు లేని మనిషి చేరువలోనే బాధలుంటాయి. -కన్ఫూషియస్

చెడును గురించి భయపడటం వలన కొన్ని సమయాలలో చెడు కూడా బాగుపడవచ్చు. - షేక్ స్పియర్

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం. -సెసిల్

వివేకి ఒక వృక్షాన్ని చూస్తే, మూర్ఖుడు మరో చెట్టును చూస్తాడు. -విలియం బ్లేక్

దూరదృష్టి లోపించిన చోట ప్రజలు నాశనమౌతారు. -బైబిల్

వృద్ధులు స్వప్నిస్తే, యువకులు దూరదృష్టి కలిగివుంటారు. -బైబిల్

పరిష్కార మార్గాన్ని గురించి వాళ్ళు యోచించడం లేదన్నది కాదు ప్రశ్న. వాళ్ళు అసలు సమస్యను గురించే ఆలోచించటం లేదు. –చెస్టర్‌టన్

ముఖం

మనస్సు నిర్మాణం గురించి ముఖం ద్వారా తెలుసుకునే విద్య లేదు. - షేక్ స్పియర్

ముఖం చూసి మంచి, చెడు ముద్రలు వేయవద్దు. నవ్వు లేని ముఖం నిరుపయోగమైన ముఖం.- మార్షల్

మనిషి తన మాటల్ని దాచగలడే కాని, ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు. కనుక, అతని మనోభావాలు పూర్తిగా తెలుసుకోడానికి అతని ముఖంలోకి సూటిగా చూస్తూ మాట్లాడు. -చెస్టర్‌ఫీల్డ్

ముఖం యొక్క భాష విశ్వవ్యాప్తమైనది, సమగ్రమైనది. అది మనస్సు యొక్క సంక్షిప్త లేఖనం(షార్ట్ హాండ్). కనుక చిన్ని ప్రదేశంలో ఎన్నో విషయాలను పేరుస్తుంది. మనిషి ఒక మాట మాట్లాడినప్పటికీ ఒక వాక్యం చెప్పినంతగా కన్పించవచ్చు. -కాలిమర్

ముఖాలు పుస్తకాలంత స్పష్టంగా ఉంటాయి. కనుక వాటిని కొద్ది సమయంలో సులువుగా అధ్యయనం చేయడానికే గాక, అపార్థం చేసుకోవడానికి కూడా అవకాశాలు తక్కువగా ఉంటాయి. -ఎఫ్.సుందర్స్

అందమైన మానవ ముఖాన్ని అతను అమితంగా ప్రేమిస్తాడు. - జేమ్స్ హెన్రీ

ముద్దు

పురుషుడు మొదటి ముద్దును తస్కరిస్తాడు, రెండవదాని కొరకు ప్రార్థిస్తాడు, మూడవదానిని డిమాండు చేస్తాడు, నాల్గవది తీసుకుంటాడు, ఐదవది ఆమోదిస్తాడు, మిగిలిన వాటినన్నింటిని భరిస్తాడు. - హెలెన్ హౌలాండ్

దొంగిలించబడిన ముద్దులెప్పుడూ మధురంగా ఉంటాయి. -లీహంట్

ఏ పిచ్చివాడు మొదట ముద్దును సృష్టించాడో కాని అతను నిజంగా గొప్పవాడు. -జొనథాన్ స్విఫ్ట్

మూఢాచారాలు

సమాజాన్ని గందరగోళపరచే మూఢనమ్మకాలను మనం బలంగా ఎదుర్కోలేము; అలానే దానిని సమర్థించే శుద్ధమైన మతాన్ని గొప్పదానిగా సమర్థించలేము. -రూసో

బలహీన మనస్కుల మతం మూఢనమ్మకాలు. -ఎడ్మండ్ బర్క్

మూఢనమ్మకాలు మనిషిని అవివేకిని చేస్తే, సంశయాత్మ అతణ్ణి పిచ్చివాణ్ణి చేస్తుంది. - హెన్రీ ఫీల్డింగ్

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటి పెట్టుకోక, నవ్య సత్యాలకోసం సంసిద్ధుడవై వుండు. -స్వామి వివేకానంద

మూఢవిశ్వాసం మానసిక విషం. -జోసఫ్ లూయిస్

మూఢత్వం తప్ప వేరే పాపం లేదు. -ఆస్కార్ వైల్డ్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలంలేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం- ఇవి సామాజిక దురాచారాలు.-గాంధీజీ

మూఢనమ్మకం జీవిత గేయం వంటిది. -గోథే
మానవాళికి అద్భుతాల పైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు. -డేవిడ్ హ్యూమ్
మూఢవిశ్వాసం పై హాస్యం సాధించిన విజయమే పురోగతి. -బెంజమిన్ డి కసెరస్
మూఢనమ్మకాలను వదిలి వేయడంలో మూఢనమ్మకం ఉన్నది. -ఫ్రాన్సిస్ బేకన్
మానవ ప్రగతికి అడ్డుగోడలు తరతరాల మూఢాచారాలే. -మిల్

మూర్ఖుడు

చేతిలో వెన్నను ఢీకొట్టి మోచేయి నాకటం మూర్ఖం. -కొసరాజు
మొరటుతనం మూలంగా అతి స్వల్పంగా ఫలితాలు లభిస్తే, సగం మొరటుతనం మూలంగ ఏ ఫలితాలూ లభించవు. -నార్మన్ డౌగ్లాస్
సర్వంబు శూన్యమర్ధరహితులకు. - శూద్రకుడు
మనం విఫలమైన రంగాలలో మూర్ఖులు విజయాలు సాధించటం కన్నా బాధాకరమైన విషయం మరొకటి లేదు. -ప్లాబర్ట్
మూర్ఖుడు తన మనస్సుని తానే నమ్మడు.-బైబిల్
మూర్ఖత్వానికి వ్యతిరేకంగా దేవుళ్ళు చేసిన పోరాటం కూడా విఫలమయింది. -స్కిల్లర్
సిగ్గు నెగ్గు లేని చెనటివాడవ్వాని
దలచి దేశమాత తల్లడిల్లు -పల్నాటి సోదరకవులు
తెలివితక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు. -ఏంగెల్స్
తమకన్నా మూర్ఖులు తమను మెచ్చుకుంటారన్న ఆశతో పరమమూర్ఖులు ఎదురు చూస్తుంటారు. -బాయేలి
నోటి దురుసుగల వంశనాశకుడొకడి వల్ల ఆ వంశమంతా నిందల పాలవుతుంది. -మహాభారతం
తనకేమీ తెలియదని కూడా గ్రహింపలేనివాడు మూర్ఖశిరోమణి. -గాంధీజీ
మొండివాళ్ళు తమ అభిప్రాయాలను కట్టుదిట్టం చేసుకోలేరు కనుక, ఆ అభిప్రాయాలే ఎల్లప్పుడూ వారిని తమ కట్టడిలో ఉంచుకుంటాయి. -గ్రీకు సామెత
మూర్ఖత్వాన్ని మించిన పాపం లేదు. -ఆస్కార్ వైల్డ్
తెలిసీ తెలియనివాడికి బ్రహ్మదేవుడు కూడా చెప్పలేడు. -భర్తృహరి
ఒక మూర్ఖుడు తాను సిగ్గుపడే పని చేసేటప్పుడు అది తన బాధ్యత అని చెప్తాడు. -జార్జి బెర్నార్డ్ షా

నిశ్శబ్దత మందభాగ్యుల సుగుణం. -ఫ్రాన్సిస్ బేకన్
ఈ శతాబ్దాన్ని తప్ప మిగతా అన్నింటినీ, ఈ దేశాన్ని తప్ప మిగిలిన అన్ని దేశాలను ఉత్సాహంగా కీర్తించేవాడు మూర్ఖుడు. -సర్ విలియం గిల్బర్ట్
మేల్కొన్న వానికి రాత్రి చాలా దీర్ఘమైనది. అలసిన వానికి మైలు నడవటమే భారమైనది. కర్తవ్యం తెలియని మూర్ఖుడికి జీవితం సుదీర్ఘమైనది. - ధమ్మపద
తన స్వభావానికి విరుద్ధంగా పని చేసేవాడు పనికిమాలిన వాడిగా మారతాడు. –బెర్ట్రాండ్ రస్సెల్
మూర్ఖుల హృదయం దేవుడు లేడని చెబుతుంది. –బైబిల్
మూర్ఖులపట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప, వాళ్ళతో పోటీ పడకూడదు. -మార్క్ ట్వైన్
మూర్ఖుడి మనసు కనుపాప వంటిది. దాని పైన ఎంత ఎక్కువ వెలుతురు పడితే అది అంత చిన్నదిగా ముడుచుకు పోతుంటుంది. -ఓ.డబ్ల్యు.హోమ్స్
మంచి మాటలచేత మూర్ఖుణ్ణి బాగు చేయాలనుకోవడం తెలివితక్కువ పని. -భర్తృహరి
మొసలి నోటి నుంచి మాణిక్యాన్ని బయటకు తీయవచ్చు. మహా సముద్రాన్ని దాటవచ్చు. పామును పూలమాలగా సిగలో ధరించవచ్చు కాని, మూర్ఖుని మనసును మాత్రం సంతోష పెట్టలేము. -భర్తృహరి
మూర్ఖులకు వివేకం బోధించడం వృధా శ్రమ. బొగ్గును ఎంత కడిగినా తెల్లబడదు. -కబీరు
మూర్ఖులు స్వీయానుభవం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
మానవులకు, మృగాలకు తేడా స్వల్పమే. కొందరు మానవులు ఆ స్వల్ప భేదాన్ని కూడా తొలగిస్తారు. –కన్ ఫూషియస్
వాదనకంటే మొరటుతనం మేలు. అది మేధస్సును పూర్తిగా కప్పివేస్తుంది. –ఆర్థర్ స్కో పెన్ హోవర్
తన అభిప్రాయాలను ఏ పరిస్థితుల్లోనూ ససేమిరా మార్చుకోని వ్యక్తి మనసు నిలువ వున్న నీరు లాంటిది. అందులో జలగలు, పాములు, నానా చెత్తాచెదారం పుట్టుకొస్తాయి. –బ్లేక్

మెజారిటీ

అందరి కన్నా అధికంగా తెలిసినవారు ఒకరున్నారు-అదే మెజారిటీ. -టాలిరండ్
చతుర వచనాల కన్నా మెజారిటీయే ఎల్లప్పుడూ మంచిది. – డిజ్రాయలి

మేఘాలు

మేఘము వర్షము లేకుండా ఇంద్రధనుస్సు వుండదు. -జె. హెచ్.విన్సెంట్
చింతించే హృదయమా! బాధను మాని ప్రశాంతంగా ఉండు. మేఘాల వెనుక సూర్యుడు ఇంకా ప్రకాశిస్తూనే ఉన్నాడు. -లాంగ్ ఫెలో
ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు, దేశ దేశాలన్నీ తిరిగి చూసేవు, అందాల ఓ మేఘమాల. -కృష్ణశాస్త్రి
దప్పికగొన్న పూలకు సముద్రాలనుండి, సెలయేరుల నుండి జల్లులు తెస్తాను.-షెల్లి
మేఘంలా ఎత్తైన కొండల పైన; లోయల పైన ఒంటరిగా సంచరించాను. –వర్డ్సవర్త్

మేధావి

అనంతం మీద దృష్టి సారిస్తే, మనిషి మేధ పెరుగుతుంది. -ఎమర్సన్
తెలివితేటలు, ప్రతిభ, మేధలు హత్యవలె బట్టబయలవుతాయి. -సి.సిమ్మన్స్
గొప్ప మేధ నలుగురూ నడచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది. -లింకన్
మానవ మేధ స్వేచ్ఛగా వున్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది. -లాస్కీ
మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కారించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు. -జిడ్డు కృష్ణమూర్తి
మేము మేధావులకు ఉద్యోగాలిచ్చి, వారు తప్పులు చేస్తూ ఎదగడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తాము. –స్టీఫెన్ జాబ్స్
మేధావులందరూ తొలుత అపార్థం చేసుకోబడినవారే. - -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
నిజమైన మేధావిని గుర్తించడానికి ఒకే ఒక సూత్రం ఉంది. ప్రపంచంలోని పనికి మాలిన వాళ్ళంతా సంఘటితంగా ఎవరినైతే వ్యతిరేకిస్తారో అతనే నిజమైన మేధావి. -జొనథన్ స్విఫ్ట్
సగటు భావాలు గల గొప్పవాళ్ళ వల్ల దేశం శక్తివంతం కాదు. గొప్ప భావాలు గల కొద్దిమంది వల్లనే దేశం వర్ధిల్లుతుంది.-స్వామి రామతీర్థ
బెర్గ్ సన్ ఉన్నత శిఖరాల నధిరోహించడానికి కారణం ఏమంటే, ఇతరులు పూర్తిగా గౌరవభావంతో విశ్వసించిన దానిని ఆయన అనుమానించాడు. -విల్ డ్యూరాంట్
మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కాని అరాచక రూపంలో వున్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది. -చాణక్యుడు

సామాన్యులకు కష్టమైన దానిని సులువుగా చేయడం సామర్థ్యం, సమర్థులకు అసాధ్యమైన దానిని చేయడం మేధ. -అమిఎల్

దేనిని చేయాలో మేధావి దానిని చేస్తే, దేనిని చేయగలడో దానిని సమర్థుడు చేస్తాడు. -ఓవెన్ మెరిడిత్

పాశ్చాత్య మేధావులు అన్నీ కాగలిగారు. మానవులు మాత్రం కాలేకపోయారు. -దాశరధి రంగాచార్య

మేధ అంటే మీ భావాలను మీరు విశ్వసించడం. మీ అంతరాలలో నిజమని విశ్వసించే దానిని ప్రపంచం మొత్తంచేత యదార్థమని విశ్వసింపజేయటం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

సగటు మనిషికి తనకు మించిన ఉన్నతిని గురించి తెలియదు. ప్రతిభ గలవాడు మేధావిని క్షణాలలో గుర్తిస్తాడు. -సర్ ఆర్థర్ కొనాన్ డోలీ

నేను సర్వోన్నతుడిని కనుకనే సర్వజ్ఞుడినయ్యాను. అంతేకాని నేను సర్వజ్ఞుణ్ణి కాబట్టి సర్వోన్నతుడిని కాలేదు.- అమెరికా ప్రధాన న్యాయమూర్తి మార్షల్

మేధావులు తమ మేధను చదువుకోవటానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్ హౌస్‌లా ఉపయోగించాలి. - హెచ్.డబ్ల్యు .బీచర్

ప్రతి వ్యక్తీ మేధతోనే పుడతాడు. అయితే దాన్ని కొందరు కొన్ని నిమిషాలు మాత్రమే ఉంచుకుంటారు. -ఎడ్గార్ నరీస్

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాల పై ఎక్కువ మక్కువ చూపుతాడు. -హెర్మన్ మెల్ విల్

ఇసుక రేణువులలో ప్రపంచాన్ని, అడవి పువ్వులో స్వర్గాన్ని, అరచేతిలో అనంత దూరాన్ని, ఒక ఘడియలో అనంతకాలాన్ని చూడగలవారు ధన్యులు.-విలియం బ్లేక్

ప్రతి విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి. -జాన్సన్

ఏ సమస్యనైనా ఎదుర్కోగలవాడు మేధావి. -కార్లైల్

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది. -హాలిఫాక్స్

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు. ఆశ్చర్యపరిచేవాడు. - డేవిడ్ మెకాల్నే

కొద్దీ గొప్పో ఉన్మాదంలేని మహా మేధావి లేడు. -సెనెకా

మానవత్వం లేని మేధకంటే మేధలేని మానవత్వం ఎంతో మంచిది. -సంజీవదేవ్

అన్నిసార్లూ తెలివైనవాళ్ళు ఎవరూ లేరు. -ఎల్డర్ ప్లినీ

తాను చేస్తున్న పనుల్ని గమనించే మెదడుగల వ్యక్తియే మేధావి. -థామస్ క్యాంపియన్

ఉన్నత లక్ష్యాలు గలవారు ఉన్నతులుగా మారతారు, గొప్ప ఉద్దేశ్యాలు గలవారు మేధావులవుతారు. -ట్రయాన్ ఎడ్వర్డ్స్
బాధితులతో తాదాత్మ్యం చెందేవాడే మహర్షి. -సంత్ తుకారాం
విలువలకన్నా భావాలు ముఖ్యమైనవని నమ్మేవారు మేధావులు. అంటే వారి అభిప్రాయాలు ప్రజానీకం విలువలు అని అర్థం. -బ్రెనాన్ గెరాల్డ్
నా మేధస్సు తప్ప నేను ప్రకటించవలసిన గుప్త నిధులేవీ నా వద్దలేవు. -ఆస్కార్ వైల్డ్
సులభంగా వున్న విషయాలను క్లిష్టంగా మార్చగలిగినవాడే విద్యావేత్త. -ఆర్.డబ్ల్యు.ఎమర్సన్
చేతనైతే ఇతరుల కంటే ఎక్కువ మేధావిగా వుండు. కాని ఆ సంగతి ఎవ్వరికీ చెప్పకు. -చెస్టర్ ఫీల్డ్
మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే. -రాబర్ట్ బ్రౌనింగ్
మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు. -బ్లైస్ పాస్కల్
ప్రపంచంలో గొప్ప వ్యక్తులు సాధారణంగా పండితులు కారు. అలాగే పండితులందరూ గొప్ప వ్యక్తులు కారు. -ఓ.డబ్ల్యు.హోమ్స్
పర్వత శిఖరాలలాగా మహామేధావులు సూర్యోదయాన్ని ముందుగా గ్రహించి, ప్రతిబింబిస్తారు. -టి.బి.బ్యారన్ మెకాలే
ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి. -అరిస్టాటిల్
మేధావుల వాక్కులే మనకు మార్గదర్శకాలు కావాలి. –బైబిల్
మేధావి తాను పొందిన వాటికన్నా ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు. -ఫ్రాన్సిస్ బేకన్
నిక్కచ్చిగా ఉండక పోవడం గొప్పవారి లక్షణం. -ఎడ్మండ్ బర్క్
విజ్ఞులకు స్పష్టంగానే ఉంటుంది. జన సామాన్యానికి మాత్రం వ్యాఖ్యాతలు కావాలి. -పిండర్
మనం జీవిస్తాము, నేర్చుకుంటామే కాని విజ్ఞులుగా ఎదగలేము. -జాన్ పాంఫ్రెట్

మోక్షం

కామక్రోధ భయాదులు లేనివాడు ఎల్లపుడూ ముక్తుడే అవుతాడు. -భగవద్గీత
ఈ శరీరం యొక్క వియోగానికి పూర్వమే కామ, క్రోధాది దుర్గుణాల వేగాన్ని ఎవడు అరికట్టగల్గుతాడో అతడే సుఖవంతుడు, ముక్తుడు. శత్రువు ప్రక్కన ఉంటే ఎంత హాని కలుగుతుందో కామం వలన, కూడా అంతే హాని కలుగుతుంది. -భగవద్గీత
మనం బయటకు వచ్చితీరాలి. ముక్తి మనం చేరవలసిన ఒక గమ్యం. -స్వామి వివేకానంద

నీవు ఇదివరకే ముక్తుడవుగా వుండనిచో నీకు ముక్తిని ఇవ్వగలది ఏదీ లేదు. -స్వామి వివేకానంద

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి. -థామస్ ఆక్వినాస్

ఈ లోకంలో మాత్రమే మానవుడు ముక్తిని పొందగలడు. -స్వామి వివేకానంద

'నేను' అన్నది అంతరించినప్పుడు మోక్షం లభిస్తుంది. -రామకృష్ణ పరమహంస

సాధారణంగా ప్రతివారు 'నాకు' ముక్తి కావాలనుకుంటారు. ఇది సరికాదు. 'నాకు' అనే పదం నుండి ముక్తి కావాలి. -రమణ మహర్షి

మోక్షం అంటే చచ్చిపోవడం అని భయపడకు. మోక్షం దుఃఖానికి చావు, ఆనందానికి పుట్టుక. ఆ దుఃఖం మరి పుట్టదు, ఆ ఆనందానికి క్షయముండదు. -సత్యసాయి బాబా

మోక్షం అంటే నిష్క్రియలో స్వేచ్ఛ కాదు. క్రియాశీలతలో స్వేచ్ఛ కలిగి ఉండడమే మోక్షం. -స్వామి చిన్మయానంద

వలెనంటే బంధము, వలదంటే మోక్షము. - అన్నమాచార్య

మోక్షానికి ఎనిమిది అంశాల మార్గం : మంచి విశ్వాసం, సంకల్పం, వాక్కు, కర్మ, జీవనం, కృషి, ఆలోచన, ఏకాగ్రత. -బౌద్ధమతం

మౌనం

కొన్ని సందర్భాలలో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది. -చార్లెస్ బక్‌స్టన్

మౌనం అతని మాతృభాష - గోల్డ్ స్మిత్

సంభాషణలో ఒక గొప్పకళ మౌనం. -హాజ్లిట్

మౌనం మాత్రమే గొప్పది. మిగతాదంతా బలహీనతే. -ఆల్ ఫ్రెడ్ డి విగ్నీ

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం. -రమణమహర్షి

భాష ఎలక్ట్రిక్ బల్బ్ లోని ఫిలమెంట్ లాగా ప్రజ్వలిస్తుంది. కాని మౌనం తీగలో ప్రవహించే విద్యుత్ ప్రవాహం వంటిది. -రమణమహర్షి

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా వున్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది. -ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

నేను ఒక గొప్ప చిన్న మనిషిని కలిశాను. అతను అనేక భాషలలో మౌనంగా వుండగలడు. -హార్బర్డ్ జేమ్స్

ఏమీ తెలియనప్పుడు మౌనంగా ఉండాలి. అన్నీ తెలిసినప్పుడు కూడా. -ఆల్డస్ హక్స్ లీ

మాటకేగాని మౌనానికి సాక్షులుండరు. -ఆల్డస్ హక్సలీ
ఆయన నిశ్శబ్దం వినటానికి ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. -థామస్ హార్డీ
మౌనం నిద్ర వంటిది. ఎందుకంటే అది బుద్ధిని వాడిపోనివ్వదు. - బేకన్
మౌనంగా భరించడం కంటే, పోరాడి ఓడటం మేలు. -ఆర్థర్ హ్రోక్లో
మాట్లాడవలసిన చోట మౌనంగా ఉండటం, మౌనంగా ఉండవలసిన చోట మాట్లాడటం- ఈ రెండూ బలహీనతలే. -పర్షియన్ సూక్తి
ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే, ఈ సూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.-సాధి
మౌనం మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తుంది. విశ్రాంతిని మించిన ఔషధం లేదు. -బార్బడోస్ అడ్వకేట్
నోరు తెరచి శుంఠగా నిర్ధారింపబడే కన్నా, నోరు మూసుకొని ఇతను శుంఠనేమో - అన్న భావన ఇతరులకు కలిగించడం కొన్ని సమయాలలో మిన్న. -జేమ్స్ సిన్‌క్లేర్
సంభాషణ రజతం అయితే, మౌనం స్వర్ణమవుతుంది. -ఆంగ్ల సూక్తి

యదార్థం

వినడం నేర్చుకుంటే అవివేకుల మాటలలో కూడా అనేక యదార్థాలు లభిస్తాయి. -కొల్లిపర పాండురంగారావు
మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా వుంటాయి. - రోష్ ఫోకాల్డ్
ప్రకృతి అంతా నీకు తెలియని ఒక కళ. అదంతా నీవు చూడలేని ఒక యాదృచ్ఛికం; ఒక మార్గదర్శకత్వం. ఉన్నదంతా నిజమే అన్నదే నిజమైన యదార్థం -పోప్
ఇతరులను గురించి యదార్థం చెప్పడానికి ఆత్మకథ అసమాన సాధనం. - ఫిలిప్ గుడల్ల
నిర్మొహమాటంగా ఎదుర్కోని యదార్థాలకు వెన్నుపోటు పొడిచే తత్వం వుంది. -సర్ హెరాల్డ్ బౌడెన్
గొప్ప సత్యాలన్ని సామాన్యమైనవే. అలానే గొప్ప వ్యక్తులు కూడా. -ఆగస్టస్ హేర్
అత్యాశతో నీడను వెంటాడుతూ యదార్థాన్ని మరచిపోకు. -ఏసప్
ఒక దేశాన్ని నాశనం చేయగల వాస్తవాలు ఎన్నో వున్నాయి. -జీన్ జిరోడాక్స్
మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం. -డెనిస్ డై డెరాట్

మొదట వాస్తవాలనన్నింటిని సేకరించు. ఆ తర్వాత వాటిని నీకు నచ్చిన రీతిలో వక్రీకరించు. -మార్క్ ట్వైన్

యదార్థాన్ని బట్టి గాక, రూపాన్ని బట్టి సాధారణంగా మనుషులు న్యాయనిర్ణయాలు చేస్తారు. అందరికి కళ్ళున్నప్పటికీ బహు కొద్దిమంది మాత్రమే నిశితంగా పరిశీలిస్తారు. -మాకియవెల్లి

యదార్థాలను తెలుసుకోవడమే విజ్ఞానం.వాటిని ఉపయోగించడం వివేకం అయితే, వాటిని ఎంపిక చేసుకోవడం విద్య అవుతుంది. విజ్ఞానం శక్తి కాదు, అదొక సంపద మాత్రమే. -అనామిక

ప్రతి ఒక్కరికీ తనను గురించి ఇతరులు ఏమి చెబుతున్నారో తెలిస్తే, ప్రపంచంలో మనకు నలుగురు మిత్రులు కూడా మిగలరు. -బ్లెయిసే పాస్కల్

హేతుబద్ధమైన తప్పిదాలకన్నా, మూర్ఖంగా విశ్వసించే వాస్తవాలు ప్రమాదకరమైనవి. -థామస్ హెన్రీ హక్స్ లీ

ఇద్దరితో గాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు. -లో వెల్

మనల్ని గురించి మనము మననం చేసుకునేటప్పుడు అంతగా యదార్థాల జోలికిపోము. -మార్క్ ట్వైన్

మనం అణుగర్భంలోని అద్భుతాలను గ్రహించగల్గాము కాని, కొండమీద వ్రాసివున్న సూక్తులను తిరస్కరించాము. -ఉమర్ బ్రాడ్లీ

మానవులు వాస్తవాన్ని జీర్ణించుకోలేరు. -టి.ఎస్.ఇలియట్

నీ ముక్కు ముందు వున్నదానిని చూడటానికి నిరంతర పోరాటాలు అవసరం. -ఆర్వెల్

అస్థిత్వంలేని అవాస్తవం-అదే అంధకారం, మరణం. -బృహదారణ్యకోపనిషత్

వెనక్కు చూస్తే కబళిస్తుంది మరణం, ముందుకు చూస్తే కబళిస్తుంది జననం, లోనికి చూస్తే కబళించదు ఏదీ. -లామా గోవింద

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము. విన్న దానిని దేనినీ నమ్మవద్దు. -దీనా ములాక్ క్రాక్

సాధారణంగా మనం విశ్వసించే దానికి పూర్తిగా వ్యతిరేకమైనదే యదార్థం. -లా బ్రూయెరీ

విధిని, వాస్తవాన్ని మరచి దారి తప్పితే అధోగతి తప్పదు. -ట్రయాన్ ఎడ్వర్డ్

ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు. -థామస్ ఫుల్లర్

బలవంతుల్ని బలహీనం చేసినా, బలహీనులు బలవంతులు లేరు. -అబ్రహం లింకన్

ధనికులను నాశనం చేసి, పేదలను బాగుచేయలేము. -అబ్రహం లింకన్

తనకు లేనిదానిని ఏ వ్యక్తి పోగొట్టుకోలేడు. - వాల్టన్

యదార్థాలకన్న దృక్పథాలు ముఖ్యమైనవి. -కారల్ మెనింగర్స్

ఒక వర్గాన్ని అసహ్యించుకుంటూ, సోదరత్వాన్ని సాగించలేము. -అబ్రహం లింకన్
నయంచేయలేని దాన్ని భరించి తీరవలసిందే. -ఆంగ్ల సూక్తి

యాచకుడు

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించటానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది. -రామకృష్ణ పరమహంస
తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా , యాచకుడు తేలిక. - చాణక్యుడు
పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే. - గాంధీజీ
యాచకుని సంచికి అడుగుండదు. -ఆంగ్ల సామెత
బిచ్చగాడు ఎన్నటికీ దివాలా తీయడు -ఆంగ్ల సామెత
యాత్రలు తాను వెళ్ళదలచుకున్న దేశం యొక్క భాష తెలియకుండా ప్రయాణం చేస్తే, ఆ దేశంలో మునిగా, అమాయక బాలునిగా, నిస్సహాయునిగా, అర్థరహితంగా మిగులుతాడు. -ఎమర్సన్
యాత్రలు చేసేవారికి ఎన్నో విషయాలు తెలుస్తాయి. -థామస్ ఫుల్లర్
ఒంటరిగా బయలుదేరిన వ్యక్తి వేగంగా వెళతాడు. -రుడియార్డ్ కిప్లింగ్
యాత్రలు సంతోషాన్ని నాశనం చేస్తాయి. -పానిబర్ని
ఈ స్వల్పకాల యాత్ర అర్థమేమిటో? ఏ పనిమీద ప్రయాణం చేస్తున్నామో అంతుపట్టని విధివ్రాత ఇది. -చార్లెస్ లాంబ్
సముద్రతీరాన్ని దాటి పోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు. -హోరేస్
సోమరిగా కాలాన్ని, యౌవనాన్ని వృధా చేసుకుంటూ, మందకొడిగా ఇంటివద్ద జీవితం గడిపేకన్నా హాయిగా విదేశాలలో విహరిస్తూ, ప్రపంచ వింతలను చూడు. - షేక్ స్పియర్
సముద్రంలో చొచ్చుకొనివున్న ఎత్తైన భూమిని చూడు; కొండ, నది అన్నింటి సోయగాలను చూడు. - సోక్రటీస్
జ్ఞానిగా తిరిగి వస్తాడని మూర్ఖుణ్ణి దూరప్రాంతానికి పంపితే, ఆయన పరమ మూర్ఖునిగా తయారై శుంఠాగ్రేసరునిగా తిరిగివచ్చాడు. -సి.విట్ని
మంచి ఆలోచనలే ఆయన మిత్రులు, చక్కగా గడిపిన జీవితమే ఆయన సంపద, ఈ భూమి అతని ఆశ్రమం. అదే అతని ప్రశాంత తీర్థయాత్ర.-థామస్ కాంపియన్
యాత్రలు చేయడమంటే మిగతా శతాబ్దాల మనుషులతో మాట్లాడటమే. - డెస్కార్టెస్

యుద్ధాలు

పోరాడుతూ పారిపోయినవాడు మరొకరోజు పోరాడడానికి జీవించి వుంటాడు. పోరాడుతూ మరణించినవాడు మరొకమారు పోరాడడానికి లేవలేడు. -జె.రే

సమానుడితో పోరాడడం సందేహాస్పదమైనది, ఉన్నతునితో పోరాడడం పిచ్చితనం లాంటిది అయితే, అధమునితో పోరాడడం నీచమైనది. -సెనెకా

యుద్ధం అంటే హింస. అక్కడ వెనుకంజ వేయటం బుద్ధిహీనత అవుతుంది. -లార్డ్ ఫిషర్

పాండవ కౌరవ యుద్ధం వాస్తవంగా ప్రతి జీవి యొక్క హృదయాంతరాళం ప్రతిదినం సంభవించే ధర్మాధర్మ యుద్ధం యొక్క సాక్షాత్ ప్రతిబింబం. -విద్యాప్రకాశానందగిరి స్వామి

పోరాటం ద్వారా లక్ష్య సిద్ధి జరిగితే, పోరాటం మంచిదే. -చాణక్యుడు

చక్కని దుస్తులు వేసుకుని, ఈకలతో అలంకరించుకొని, బంగారు పూతలు పూసుకొని, జయజయ ధ్వానాలతో, అతిశయోక్తులతో ఎన్ని పాటలు పాడినప్పటికీ యుద్ధం అంటే నూటికి తొంభై వంతులు యూనిఫామ్ లో జరిపే ఖూనీలే కదా? -డౌగ్లాస్ జెరాల్డ్

మానసిక అజ్ఞానం, శారీరక వాంఛలు, భౌతిక రుగ్మతలు, పట్టణంలోని అల్లర్లు, కుటుంబ కలహాలు అను ఐదు విషయాలతో మనం యుద్ధం చెయ్యాలి. - పైథాగరస్

పరాజయం పొందిన సైన్యానికుండే బాధల్లో సగం బాధలు విజేతలకు కూడా ఉంటాయి. -అనామిక

ప్రజలారా! మనల్ని సముద్ర తీరాల్లో చంపుతున్నారు. రండి, యుద్ధభూమిలోకెళ్ళి మరణిద్దాం. - జనరల్ నార్మన్ కోట్

దేశాలు యుద్ధంలో జన్మిస్తే, సామ్రాజ్యాలు శాంతితో ఆవిర్భవించాయి. -యేట్స్ స్టెల్ బంగ్

శక్తి, మోసం అన్నవి యుద్ధంలో ఉండాల్సిన రెండు సుగుణాలు. -థామస్ హాబ్స్

న్యాయాన్ని, సుఖ సంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.-ఛార్లెస్ సమ్ సం

యుద్ధాల ద్వారా యుద్ధాలను ఆపలేము. - హెన్రీ ఫోర్డ్

యుద్ధం అనాగరికుల వ్యాపారం. -నెపోలియన్

అనివార్య యుద్ధం అంటూ ఉండదు. యుద్ధం వచ్చింది అంటే మానవ మేధస్సు విఫలమైందన్న మాట. -బోనార్ లా

యుద్ధం రాజకీయాల కొనసాగింపు, రాజకీయాలు యుద్ధానికి కొనసాగింపు. -మావో

ఒకరిని చంపితే చట్ట ప్రకారం అది హత్య అవుతుంది. వందలాది మందిని హతమారిస్తే అతనికి అజరామరమైన కీర్తి వస్తుంది. దానిని యుద్ధ క్రీడ అని ముద్దుగ పిలుస్తారు. - ఎడ్వర్డ్ యంగ్

యుద్ధం సైనికులకు మాత్రమే వదిలి పెట్టవలసినంత చిన్న విషయం కాదు. -టాలిరండ్

యుద్ధం దుర్మార్గమైనది అని చెప్పినంత కాలం అదొక ఆసక్తికరంగా కన్పిస్తుంది. అది నీచమైనది, అశ్లీలమైనది అని తెలిసినప్పుడు ప్రజాదరణ కోల్పోతుంది. -ఆస్కార్ వైల్డ్

యుద్ధాలు మానవుల మెదళ్ళలో ప్రారంభమౌతాయి కనుక శాంతి ప్రయత్నాలు కూడా అక్కడినుంచే ఆరంభం అవాలి. -యునెస్కో

మనిషి ఎదగడానికి ఇరవై ఏళ్ళుగాని, ఇంకా ఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెకండ్ల యుద్ధం చాలు. -కింగ్ బడోయిన్

మానవాళిని నాశనం చేసే మహా ప్రళయం యుద్ధం. అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే! -మార్టిన్ లూధర్

యుద్ధంలో విజేతలు ఉండరు. అందరూ పరాజితులే. -నెవిల్లీ చాంబర్లిన్

యుద్ధ క్రీడలో నైతిక ఆలోచనలు మూడు వంతులు ఆక్రమించగా, మిగిలిన ఒక్క వంతు మానవశక్తి భావన ఆక్రమిస్తుంది. -నెపోలియన్

చక్రవర్తుల వ్యాపారం యుద్ధం. -జాన్ డ్రైడెన్

చరిత్రలో ఎక్కడా మంచి యుద్ధం కాని, చెడ్డ శాంతి కాని లేదు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

న్యాయబద్ధమైన యుద్ధం అన్నది ఉన్నది. యుద్ధానికి ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అన్న నియమాలు, పద్ధతులు ఉన్నాయి. -జాన్ హెన్రీ

మనం యుద్ధ ఫలితాన్ని అడుగుతామే కాని, యుద్ధ కారణాన్ని అడగం. -సెనెకా

మానవునిలోని మహోన్నత శక్తులను యుద్ధభూమి అతినీచంగా వాడుకుంటుంది. -ఫ్రాన్సిస్

యుద్ధ సారాంశం హింస. అక్కడ నిగ్రహం దుర్బలత అవుతుంది. -మెకాలే

యుద్ధం తర్వాత నిద్ర ఉత్తమం. రణగొణ ధ్వనుల తర్వాత ప్రశాంతత అభిలషణీయం. -రాడెన్ బర్కిలీ

యుద్ధం వేలాదిమందిని వధిస్తే, శాంతి అంతకు ఇబ్బడి ముబ్బడిగా వధిస్తుంది. -హోర్టెస్

నేను వచ్చాను, నేను చూచాను, నేను జయించాను. - షేక్ స్పియర్

యుద్ధం దొంగలను సృష్టిస్తుంది. శాంతి వాళ్ళను ఉరి తీస్తుంది. -ఆంగ్ల సామెత

యుద్ధం అంటే ఖూనీయే. -జేమ్స్ రస్సెల్ లోవెల్

యుద్ధంలో అన్ని జాప్యాలూ ప్రమాదకరమైనవే. -జాన్ డ్రైడెన్

యుద్ధంలో ఆయుధాలు ముఖ్యమే అయినా తుది ఫలితాన్ని నిర్ణయించేవి అవి కావు. -మావో సే టుంగ్

శాంతి కాలంలో కుమారులు తండ్రులకు అంత్యక్రియలు చేస్తే, యుద్ధకాలంలో తండ్రులు కుమారులకు అంత్యక్రియలు చేస్తారు. -కేనస్

స్త్రీలకు మాతృత్వం ఎలాంటిదో, పురుషులకు యుద్ధం అలాంటిది. -బెనిటో ముస్సోలిని

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం-అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి. -బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

మొదటి దాడిలోనే సగం యుద్ధం ఉంటుంది. -ఆలివర్ గోల్డ్ స్మిత్

పోరాడి సాధించిన విజయాలే అత్యంత ప్రీతిపాత్రమైనవి. - హెచ్.డబ్ల్యు .బీచర్

యుద్ధం సాహసచర్య కాదు, అదొక జబ్బు. -ఆంటొయినీ సెయింట్

యుద్ధరంగంలో నిలుచున్నవాడు విషాదం గురించి ఆలోచించడు. -సార్క్

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే. -హెర్బర్ట్ హూవర్

యుద్ధం అంటే క్రూరత్వం. నీవు దానిని శుద్ధి చేయలేవు. -విలియం టి. షెర్మన్

ఒక మనిషిని నాశనం చేయగలమేమోగాని, ఓడించలేము. - హెమింగ్

ఒకే శత్రువుతో అనేకసార్లు యుద్ధం చేయవద్దు. అలా చేస్తే నీ యుద్ధకళలన్నీ అతనికి నేర్పుతావు. -నెపోలియన్ బోనపార్టీ

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది. -జాన్ కెనడీ

ఉపయోగపడని శాంతికంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు. - గోర్కీ

యుద్ధాలు ఆపడం కోసమే మహాత్ములు యుద్ధాలు చేస్తారు. -లియో టాల్ స్టాయ్

యుద్ధ కాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి. పాలకుల కీర్తి కన్నా సామాన్యుల సంతోషం మిన్న. -విలియం హెన్రీ బ్యారన్

అణ్వస్త్రాలు కాదు, అన్న వస్త్రాలు ముఖ్యం. – శ్రీ శ్రీ

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది. -ఎమర్సన్

చాలామంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు కాని, నిజానికి అదొక నరకం. -జనరల్ విలియం షెర్మన్

యుద్ధ వినాశన కాలంలో, ఆ మారణహోమం సమయంలో ఏ అమెరికా పౌరుడు భోగ భాగ్యాలను సంపాదిస్తూ మత్తెక్కి వుండకూడదని విశ్వసిస్తాడు. -రూజ్వెల్ట్

రాకుమారులు యుద్ధం గురించి మాత్రమే అధ్యయనం చేయాలి. వారికి శాంతి ఓ ఆటవిడుపు మరో యుద్ధానికి సిద్ధం అవడానికి అవకాశం కల్పించే సాధనం వంటిది. -మాకియవెల్లి

దైవం ఎప్పుడూ గొప్ప సైన్యం పక్షపాతి. - శ్రీమతి సెవెనె

పూర్వకాలంలో దేశం కొరకు మరణించడం మధురంగా, ఉత్తమమైందిగా భావించేవారు. అలాంటి భావనకు చోటేలేని ఈ ఆధునిక కాలంలో యుద్ధంలో కుక్కలా మరణించవలసిందే. -ఎర్నెస్ట్ హెమింగ్ వే

యువత

భవితవ్యపు హవనానికి హోతలు;
నవభారత యువకులార!
నూతన భూతల నిర్మాతలు మీరే, మీరే. - దాశరధి

నా యౌవనాన్ని నాకు తిరిగి యివ్వండి. యౌవనం సశేష విషం, మానసిక జ్వరం. -రోష్ ఫోకాల్డ్

యౌవనంలో ఏదో కొత్తదనం వుందన్న విషయాన్ని ఇరవై ఏళ్ళ క్రితం ఎవ్వరూ చెప్పలేదు. -కోకో ఛానల్

ఎప్పుడూ ఏడ్వని యువకుడు ఆటవికుడయితే, ఎప్పుడూ నవ్వని వృద్ధుడు మూర్ఖుడవుతాడు. -జార్జి శాంతాయన

ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి వుంటాయి. -హవెస్

20, 50 సం।।ల క్రితం యువకులు ఏవిధంగా ఆవేశంతో, వేడి రక్తంతో విప్లవోన్ముఖులై ఉన్నారో, అదేవిధమైన ఉద్రేక ఉత్సాహాలతో నేటి యువకులూ ఉన్నారు. అవిద్య, అజ్ఞానం విజృంభించి వెర్రితలలు వేస్తున్నాయేగాని, పెరగవలసిన విద్య, విజ్ఞానాలు పెరగడం లేదు.-శ్రీశ్రీ

యౌవనదశ శోభాయమానమైన దశ. -బైరన్

యౌవనం క్రూరమైనది, దానికి పశ్చాత్తాపం లేదు. తాను తిలకించలేని పరిస్థితులను అది చిరునవ్వులు చిందిస్తుంది. -టి.యస్.ఇలియట్

యౌవనం అంటే పాటలు, ఆనందం అని తేలికగా తీసుకోకు. దాని మీద దయతలచి, నీ గులాబీలు ఎంత త్వరగా వాడిపోతాయో గుర్తుచేసుకో. -ఏ.డబ్ల్యు.పీచ్

జ్వలించే యువత జ్వలించే ప్రశ్నలా తయారైంది. వారిలో చాలామంది మనస్సు నొప్పించే సమాజాన్ని గురించి ఏమి చేయదలచారని మనల్ని ప్రశ్నిస్తున్నారు. -ఎఫ్.డి.రూజ్వెల్ట్.

ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది. - కార్లైల్
గొప్ప విజయాలన్నింటినీ దాదాపు యువకులే సాధించారు. - బెంజమిన్ డిజ్రాయలీ
యువత అనుభూతిలో గాఢంగా, తీర్పు చెప్పడంలో బలహీనంగా ఉంటుంది. -హోమర్
యౌవనం సంతోషంగా ఉంటుందనుకోవటం ఒక భ్రమ. అది యౌవనాన్ని కోల్పోయినవారి భ్రమ. -సోమర్ సెట్ మామ్
యువతను మోసగించటం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు. -అరిస్టాటిల్
నియంత్రణ లేని హింస యువతరపు లోపం. -సెనెకా
యువకులు అంచనా వేయడానికి కాదు, అన్వేషణకు; నిర్ణయించడానికి కాదు, అమలు చేయడానికి; స్థిరమైన పనులకు కాదు, క్రొత్త క్రొత్త పనులకు. -బేకన్
యౌవనం రెక్కలు కట్టుకొని ఎగిరిపోతుంది. -హొరేస్
దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి. -స్వామి వివేకానంద
నేను ముసలివాడిగా పుట్టాను. రోజురోజుకూ యువకుణ్ణి అవుతున్నాను. నేను ఇప్పుడు అరవైఏళ్ళ యువకుణ్ణి. -సర్ హెర్బర్ట్ బిట్రీ
తాను మరణిస్తానని ఏ యువకుడూ అనుకోడు.- హాజిట్
కొంతమంది కుర్రవాళ్లు పుట్టుకతో వృద్ధులు. యువకులతో హుందాగా వ్యవహరించండి. - జువెనల్

యోగము

యోగాకు జన్మస్థానమైన భారతీయుల ఆరోగ్య పరిస్థితులను చూస్తుంటే, కోట్లు విలువైన ఆస్తులు వున్నప్పటికి దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించే వారిలా కన్పిస్తుంది. - డా॥బి.రామమూర్తి
అన్ని బాధలను అంతం చేసేది యోగ. నియమబద్ధమైన ఆహారం, అలవాట్లు గలవారే యోగ విద్యను ఆర్జించగలరు. -భగవాన్ శ్రీ కృష్ణ
సమబుద్ధి కలిగియుండుటయే యోగం. -భగవద్గీత
మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం. -పతంజలి
మనిషి చేసే పనిలో ఉండే కార్య కౌశలాన్ని యోగం అంటారు. - శ్రీ కృష్ణ భగవానుడు

యోగి

తాబేలు తన అవయవాలను లోనికి ముడుచుకున్నట్లు, యోగి తన ఇంద్రియాలను విషయాలనుండి యెపుడు మరలించుకొంటాడో అపుడాతని జ్ఞానం స్థిరమౌతుంది. -భగవద్గీత

నీ సుకృత, దుష్కృతాలను ఉమ్మివలె త్యజించు. వాటిని గురించి మరెన్నడూ తలచకు. -స్వామి వివేకానంద

సిద్ధ పురుషుని శరీరం స్వాభావికంగా మంచినే చేస్తుంది. -స్వామి వివేకానంద

సుఖ దుఃఖాలను సమంగా చూచేవారే విశ్వరహస్యాన్ని తెలుసుకోగలరు. -గురునానక్

క్షీర నీరాలను వేరుపరచగలిగినవి హంసలు, దేహాత్మలను వేరుపరచగలిగేవారు పరమహంసలు. -కొల్లిపర పాండురంగారావు

భోగి ఎప్పుడూ యోగి కాలేడు. -రాజ్పాల్

తపస్వులు, పండితులు, కర్మిష్టుల కంటే యోగి అధికుడు. -భగవద్గీత

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి. -అమ్మ

దేహంతో బ్రతికుండగానే కామక్రోధ తీవ్రతను అణచుకొన్నవాడే యోగి. -భగవద్గీత

ఇంద్రియ నిగ్రహం కల్గి సమస్త జీవకోటిని సుఖ పెట్టగల శక్తి కలవారే ఋషులు. –భగవద్గీత

పూర్తిగా పతనమైన వాటికి రక్షణ కొరకు తపించకూడదు అన్న ఒకే ఒక రక్షణ ఉన్నది. -వర్జిల్

రక్షణ అనేది సూత్రం కాదు, అదొక అవసరం. -బెంజమిన్ డిజ్రాయిలి

రక్షణ అనేది మన సంకేత శబ్దం కావాలి. -విలియం పిట్

రక్షణ కొరకు నా కీర్తి మొత్తాన్ని ఇచ్చి వేస్తాను. –షేక్స్పియర్

రక్షణ ప్రమాదానికి అమ్మ, వినాశనానికి అమ్మమ్మ వంటిది. -థామస్ ఫుల్లర్

వివేకంతో కూడిన అపనమ్మకం, నిరంతర అప్రమత్తతలు రక్షణకు తల్లిదండ్రుల వంటివి.

రచయిత / కవి

కత్తికన్నా కలం శక్తిమంతమైనది. -బుల్వర్

కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి, కొరడాలు, కడ్డీలకంటె లోతుగా గాయపరుస్తాయి. -జాన్ టేలర్

అక్షరాల్ని నిత్యం శంకించి ఉపయోగించే వాడే నిజమైన కవి. -నగ్నముని

కవులు పుడతారు. వక్తలు తయారు చేయబడతారు. చెప్పలేనిదానినే, నిశ్శబ్దంగా ఉంచటం సాధ్యంకాని దానినే సంగీతం వ్యక్తీకరిస్తుంది. విషయపరిజ్ఞానం గల రచయితలు పరిమితం కాబట్టి ప్రపంచంలో ఉత్తమ రచనలు తక్కువగా ఉన్నాయి. -వాల్టర్ బేజహాట్

తమ ఆత్మల యొక్క అంతర్గత లోకాలను ఆవిష్కరించగల రచయితలే సమాజానికి అవసరం. -టాల్ స్టాయ్

ఉత్తమ రచయితల భాషలో తమ మలినభావాలను వ్యక్తం చేయడానికి ప్రయత్నించే వారు అధమ రచయితలు. -జి.సి.లైటెన్ బర్గ్

గొప్ప రచయితగా ఉండటం, గొప్పగా వ్రాయటం అన్నది ఒక్కటి కాదు. -జాన్ అప్ డైక్

తన హృదయంలోకి వీక్షించి అక్కడ కన్పించిన దాన్ని యథాతథంగా వ్రాసే రచయితకు ఎక్కువమంది పాఠకులుంటారు. - హెన్రిక్ ఇబ్సన్

ప్రముఖ రచయిత స్వదేశంలో పరాయి దేశం పాత్ర వహిస్తాడు. అందుకే గొప్ప రచయితలను ఏ దేశమూ ప్రేమించదు. -సోల్జినిత్సిన్

కష్టజీవికి ఆ చివర, ఈ చివర కాపు కాసేవాడే కవి. – శ్రీ శ్రీ

కీర్తి కోసం ఎవరూ రచనలు చేయలేరు. పెద్ద రచయితలుగా పేరు పొందినంత మాత్రాన పెద్ద రచనలు చేయలేరు. రచయిత ఎప్పుడూ తనకోసం తాను వ్రాసుకోవాలి.-ఛెస్టీ

సృజనాత్మకత గల ప్రతి గొప్ప రచయిత తన గొప్పతనానికి, సృజనాత్మకతకు దీటైన రీతిలో తన రచనలను ఆస్వాదించడానికి అనువైన రీతిలో సృష్టించాలి. -విలియం వర్డ్స్ వర్త్

కవి పాడే పాటలోని సత్యం ఇదే. బాధాకరమైన కిరీటం ఆనందమయమైన విషయాలను జ్ఞప్తికి తెచ్చుకుంటుంది. –టెనిసన్

పాఠకునిలో విసుగు పుట్టించడానికి రచయితకు మార్గం ఒక్కటే తాను చెప్పదలచినవన్నీ చెప్పడమే. -వాల్తేర్

దీర్ఘకాలంగా నయం కాని దురదలా రచనలు గావించాలన్న జాడ్యం చాలామంది రచయితలను ఆవహించి పెరుగసాగింది.-జూవెనల్

గాంధీ కవిని నేను. బడలి బడలి తల్లి బాసకూడెము సేయు కవిని నేను. దేశి కవిని నేను. -తుమ్మల సీతారామమూర్తి

కలం బాకాలా మారుతుంది. -లాంగ్ ఫెలో

కవులూ రచయితలూ బ్రతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బ్రతకడం ప్రారంభిస్తారు. -ముని మాణిక్యం

కోటలు కట్టిరి రాజులు, మూటలు కట్టిరి ధనికులు, ముదమున కవులున్ మాటలు కట్టిరి. -రాధశ్రీ

ఏ బుద్ధిహీనులో తప్ప అందరూ డబ్బు కొరకే రచనలు చేశారు. -శామ్యూల్ జాన్సన్

అతను వ్రాయడం మాని ఆలోచించడం నేర్చుకోవాలి. కనుక అతనిని కాగితానికి, కలానికి, సిరాకు దూరంగా ఉంచండి. -ప్రియర్

ఉత్తమ తాత్వికుడు కాని ఏవ్యక్తి గొప్ప కవి కాలేడు. - శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్

ఇతరులను అనుకరించనివాడు రచయిత కాడు, ఎవ్వరూ అనుకరించలేని స్థాయికి ఎదిగినవాడే గొప్ప రచయిత. -ఫ్రాంకోయిస్ రీనే

మట్టి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్నివ్వగలవాడు మహాకవి. -బైరన్

స్నేహితుణ్ణి ఎంపిక చేసుకున్నట్లే, మంచి రచయితను కూడా ఎంపిక చేసుకో. –వెంటవర్త్ డిలాన్

రచయిత మేధావిలా ఆలోచించాలి కాని, సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా వ్రాయాలి.-అరిస్టాటిల్

మేధావిలా ఆలోచిస్తూ, మాట్లాడినంత సహజంగా వ్రాయగలిగినవాడే మంచి రచయిత. -సోమర్ సెట్ మామ్

చిత్రకారులవలె, కవులు కూడా ప్రకృతి యొక్క అందాన్ని, దాని సహజసిద్ధమైన సౌందర్యాన్ని బహిర్గతం చేయగల నేర్పు లేక కళను అలంకారాల వెనుక దాస్తున్నారు. -అలెగ్జాండర్ పోప్

ప్రకృతిని కాపీ కొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు. -రేనాల్డ్స్

కవులు ప్రపంచం గుర్తించని శాసనకర్తలు. -పి.బి.షెల్లి

తమ మంచి కొరకైనా సరే, ప్రజలు నన్ను తమఅభిమాన రచయితగా ఎంచుకునేలా బలప్రయోగం చేయకూడదు. -జార్జి బెర్నార్డ్ షా

ఎప్పుడూ తన రచనలను గురించి మాత్రమే మాట్లాడే రచయిత ఎల్లప్పుడూ తన సంతతిని గూర్చి మాట్లాడే తల్లి అంత చెడ్డవాడు. -బెంజమిన్ డిజ్రాయలి

ఒక రచయిత అజ్ఞానం నీకు అర్థమైనదాకా ఆయన విజ్ఞత కూడా నీకు అర్థం కానట్లుగా భావించాలి. - శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్

నినాదాలకు బెదిరేవాడు చస్తే కవి కాదు. కవి నినాదం ఒక్కటే అదే -అంతరాత్మ నినాదం. -గుంటూరు శేషేంద్రశర్మ

ఒక వట్టికఱ్ఱ ఫిడేలు కావాలంటే, ముందు కత్తి చేతిలో అది ఎన్నో బాధలు పడాలి. కవికి జీవితమే కత్తి. - గుంటూరు శేషేంద్రశర్మ

రాజు చేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్ని పాలిస్తాడు, ఇతడు ఇహపరాలను ఏలుతాడు. -గుఱ్ఱం జాషువా

కవి చూసేది లోతే కాదు, వైశాల్యం కూడా. -రాబర్ట్ బర్టన్
ఋషి, కవి యిద్దరూ ఒక రీతివాళ్ళు. ఇద్దరూ నిర్వికారులై కూడ, రాగ ద్వేషాలతో కుమ్ములాడే లోకానికి ద్రష్టలై బోద్ధలై, లగ్గు కూర్చుతారు. -తుమ్మల సీతారామమూర్తి
కవుల జీవితం కాంతారమైతే, అందులో సుకవి తేనెటీగ, తేనె కవిత. ఆ తేనెను గ్రోలిపోయే తెరువరి ధన్యుడు. -బండ్లమూడి సత్యనారాయణ
రచయితతో అరగంట సేపు మాట్లాడే అవకాశం గనుక దొరికితే ఆయన వ్రాసిన గ్రంథాన్ని చదవను. -ఉడ్రోవిల్సన్
కనిపించేవాటిని అద్దంవలె ప్రతిబింబింప చేయడం మాత్రమే కాక, కనుపించని వాటిని దీపంలాగా కనుపింప చేయడం రచయిత బాధ్యత. -సంజీవదేవ్
నదులు, కవులు భూగోళపు రక్తనాళాలు. నదులు కంటున్న కలలు పొలాల్లో ఫలిస్తాయి, కవులు కంటున్న కలలు మనుష్యుల్లో ఫలిస్తాయి. -శేషేంద్ర
భగవాన్! నా నుదురు మీద ఏ వ్రాతైనా వ్రాయి. కాని రసికత తెలియని వానికి నా కవిత్వం వినిపించవలసిన దౌర్భాగ్యం మాత్రము వ్రాయకు, వ్రాయకు, వ్రాయకు. -కాళిదాసు
శ్రమ జీవులందరిలో తక్కువ జాతికి చెందినవారు రచయితలు. -విలియం హాజ్లిట్
మృత్యువులో జీవితం, జీవితంలో మృత్యువు చూడగలిగినవాడే నిజమైన కవి లేక పాఠకుడు కాకుండా రచయిత కాలేడు. – హేరీ గోల్డెన్
అందమైన అబద్ధం చెప్పేవాడే కవి.- ప్లేటో
కవులకసలు బుద్ధి లేదన్న వాళ్లు మహా సుబుద్ధులు, వ్యవహార జ్ఞాన శూన్యులు, అలౌకిక శిఖామణులు, ఆకాశ హార్మ్య నిర్మాతలు, గగన కుసుమ అమ్రతలు. -కాళోజి నారాయణరావు
కొద్దీ గొప్పో మానసిక అస్థిమితం లేనివాడు కవి కాలేడు, కవిత్వాన్ని ఆనందించ లేడు. -టి.బి.మెకాలే
రచయితల సంఖ్య పెరిగే కొద్దీ, పాఠకులు సోమరులుగా మారడం సహజం. -గోల్డ్ స్మిత్
కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు. -విలియం కూపర్
మనుషులు కాని, దేవుళ్ళు కాని, పుస్తక విక్రయదారులు కాని అవకాశం కల్పించినప్పటికీ రెండవ శ్రేణిలో ఉండటమే కవులు ఒక అవకాశంగా భావిస్తారు. -హొరేస్
అమెరికన్ రచయితలు మంచివారుగా ఉండటం కంటే, గొప్పవారుగా ఉండాలని కోరుకుంటారు. కాని వారు అదీ కాలేరు, ఇదీ కాలేరు. -విడాల్ గోరె
కవి, కలలు కనేవారు ఒకటి కాదు. వారు పరస్పరవిరుద్ధమైన ధృవాలవంటివారు ప్రపంచం పై ఒకరు సుగంధతైలం పులిమితే, మరొకరు ప్రపంచానికి క్షోభను కల్గిస్తారు. - జాన్ కీట్స్

దాదాపు మన ప్రముఖ రచయితలందరూ అదృష్టవంతులే. వాళ్ళు మామూలు చదువులు చదవకుండా తప్పించుకోగలిగారు. -మేక్ డయర్మిడ్

రచయితకు కన్నీళ్ళు లేకపోతే, పాఠకుడికి కన్నీళ్ళు రావు. -రాబర్ట్ లీ ఫ్రాస్ట్

తాను విన్నది, కన్నది వ్రాయగలిగిన ఏ వెధవ అయినా విలువైన పుస్తకాన్ని రచించగలడు. -థామస్ గ్రే

ఒక దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు ప్రధానంగా ఆ దేశ రచయితల పై ఆధారపడి ఉంటాయి. -శామ్యూల్ జాన్సన్

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు. -శామ్యూల్ జాన్సన్

లార్డ్ మెకాలే ఒక వాక్యం వ్రాయడానికి ఇరవై పుస్తకాలు చదివేవాడు, ఒక వర్ణన చేయడానికి వంద మైళ్ళు ప్రయాణించేవాడు. -థాకరే

సామర్థ్యం ఒక్కటే రచయితను తయారు చేయలేదు. ప్రతి పుస్తకం వెనుక ఒక వ్యక్తి ఉండాలి. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

పుస్తక విక్రయదారులు రచయితలను అసహ్యించుకుంటారు. -చార్లెస్ లాంబ్

ప్రచురించు, నిందలకు గురి అవ్వు. -ఆర్థర్ వెల్లస్లీ

కవి జన్మిస్తాడు, తయారు చేయబడడు. -లాటిన్ సూక్తి

కవి తన వ్యక్తిత్వానికి భిన్నంగా సృష్టించేదే శుద్ధమైన కవిత్వానికి నిర్వచనం. -జార్జి మూర్

చీకట్లో కూర్చుని తన ఏకాంతాన్ని మనోహర శబ్దాలతో ఉల్లాస పరచడానికి పాడుకునే కోయిల వంటివాడు కవి. -షెల్లీ

విదూషకుడు క్రియాశీల కవి వంటివాడు. - హెన్రీ మిల్లర్

కవి స్వర్గస్తుడైనప్పుడు మూగ ప్రకృతి రోదిస్తూ, తన ఆరాధకునికి సంతాపం వెలిబుచ్చుతూ ఉత్తర క్రియలు నిర్వహిస్తుంది. -స్కాట్

కవి నైటింగేలు పక్షి వంటివాడు. ప్రేమతో పరవశం చెందేవారంతా కవులే అవుతారు. - ప్లేటో

రహస్యం

ఋషుల ప్రకారం తొమ్మిది విషయాలు-వయస్సు, గృహసంబంధమైన, సుఖ దు: ఖాలు, రోగాలు, అవమానాలు, దానాలు, పేదరికం, సలహాలు, ప్రాయశ్చిత్తాలు – గురించి బహిరంగం చేయరాదు. నష్టాల గురించి చెప్పే కన్నా గౌరవంగా మరణించడం మంచిది. మంట ఆరిపోవడానికి ఇష్టపడుతుందే కాని, తగ్గిఉండడాని కి అంగీకరించదు. -నారాయణ

దూషించే వారి మాటలలో మంచి ఏమీ ఉండదు కనుక, వారి కట్టు కథలను, వాటిని మోసుకుపోయే వారి మాటలను వినకు. వారు ఇతరుల రహస్యాలను తెలుసుకున్నట్లే నీ రహస్యాలను కూడా కనుక్కోవచ్చు. -సోక్రటీస్

నీ శత్రువు నుండి దాచి పెట్టవలసిన రహస్యం నీవద్ద ఉంటే దానిని నీ స్నేహితునికి కూడా చెప్పకు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

నీ రహస్యాన్ని భద్రపరచదలిస్తే దానిని నిష్కపటంతో కప్పిఉంచు. -అలెగ్జాండర్ స్మిత్

నమ్మకంతో సేవకునికి రహస్యాలు చెప్పడమంటే క్రమంగా అతనిని యజమానిగా మార్చుకోవడమే అవుతుంది. – డ్రైడెన్

రహస్యాన్ని దాచి పెట్టడమే గాక, దానిని దాచి పెడుతున్నానన్న విషయాన్ని కూడా దాచి పెట్టాలి. -థామస్ కార్లైల్

నీ గదిలో ఏకాంతంగా ఉన్న వ్యక్తి ఏవైనా పత్రాలను వెతుకుతుంటే అతనిని , విశ్వసించకు.-లవటర్

అసలైన వివేకి రహస్యాలను తనలోనే దాచుకుంటాడే కాని, ఇతరులెవ్వరికి వాటిని అప్పగించడు.-గిజాట్

గొప్ప వ్యూహాలన్నింటికీ ఆత్మ వంటిది రహస్యం. మన శత్రువుల వ్యూహాలను పసికట్టటంలో కన్నా, మన ఆలోచనలను గోప్యంగా ఉంచడం ద్వారానే మరిన్ని విజయాలు సాధించవచ్చు. అయితే వివేకులు ఆ రెండింటిలోనూ విజయాన్ని సాధిస్తారు. -కాల్టన్

ఇతరులు నీ రహస్యాన్ని దాచి పెట్టాలని భావించినప్పుడు దానిని నీలోనే భద్రపరచుకో. – సెనెకా

మద్యం సేవించడం, ప్రేమలో పడటం అన్న రెండు విషయాలు తప్ప, మనిషి అన్ని విషయాలను దాచగలడు. -యాంటీఫెన్స్

ఒక రహస్యాన్ని మనమే దాచి పెట్టలేనప్పుడు, ఇతరులు దాచి పెట్టగలరని ఎలా ఊహించగలం? - రోష్ ఫోకాల్డ్

తన అభిప్రాయాలను రహస్యంగా దాచి పెట్టుకోవడమే మనిషికి అన్నింటికన్నా కష్టమైన పని. –మార్సెల్ ఫేగ్ నాల్

మన నివాసాలను దాచి పెట్టడానికే చిరునామాలను ఇస్తుంటాం. - హెచ్.మన్రో

రౌతుకు, గుఱ్ఱానికి మధ్య ఉన్నంత రహస్యం మరెవ్వరి మధ్య ఉండదు. -ఆర్.ఎస్.సూర్తీస్

నీ రహస్యాన్ని గాలికి చెప్పావనుకో, అది చెట్లకు చెప్పవచ్చు. - ఖలీల్ జిబ్రాన్

కొన్ని విషయాలను వెళ్ళగక్కేముందు ప్రవర్తన, ప్రదేశం, సమయం అనే మూడు అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలి.- సాది

రహస్యాలను కాగితం పై పెట్టకూడదు. పైకి విసిరిన రాయివలె అవి ఎప్పుడు మీద పడతాయో తెలియదు. -కాల్డెరాన్

ఒక రహస్యాన్ని ముగ్గురైనా దాచగలరు- అందులో ఇద్దరు చనిపోయిన తర్వాత. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఎవరితో చెప్పవద్దని అందరికీ చెప్పేదే రహస్యం. రహస్యాన్ని దాస్తే అది నీ బానిస, పైకి చెబితే అది నీ యజమాని. -అనామిక

రాజకీయవేత్త

నిజాయితీగల రాజకీయవేత్త అమ్ముడుపోయినప్పటికీ, అమ్ముడుపోనట్లుగానే కన్పిస్తాడు. -సైమన్ హేమరన్

రాజకీయవేత్త చదివి, ఆలోచించడానికి ముందు మాట్లాడి, పని చేయాలి. -థామస్ బీబింగ్టన్ మెకాలే

రాజనీతిజ్ఞుడు అవకాశాన్ని సృష్టిస్తే, అవకాశం రాజకీయ నాయకులను తయారు చేస్తుంది. -జి.ఎస్.హిల్లర్డ్

కనికట్టు విద్యలను కాక, వాటిని అతిగా ఉపయోగించడాన్నే మనం అసహ్యించుకోవాలి. నిజానికి అవి లేకుండా ప్రపంచాన్ని పాలించడం కష్టం. -జాన్ సెల్డన్

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు. -థియోడర్ రూజ్వెల్ట్

రాజకీయవేత్త పాదరసం వంటివాడు. అతని పైన వేలు పెట్టడానికి ప్రయత్నిస్తే దాని క్రింద ఏమీ కన్పించదు. -ఆస్టిన్ వోమాలే

రాజకీయవేత్త రాబోయే ఎన్నికలను గురించి ఆలోచిస్తే, రాజనీతిజ్ఞుడు రాబోవు తరాన్ని గురించి యోచిస్తాడు. రాజకీయవేత్త తన పార్టీ విజయం కొరకు కృషిచేస్తే, రాజనీతిజ్ఞుడు దేశ ప్రయోజనానికి ప్రాముఖ్యతనిస్తాడు. -జేమ్స్ ఫ్రీమాన్ క్లార్క్

కెమిస్ట్‌గా ఉండాలంటే రసాయనశాస్త్రం, న్యాయవాదిగా ఉండాలంటే న్యాయశాస్త్రం, వైద్యునిగా ఉండాలంటే వైద్యశాస్త్రం చదవాలి. కాని, నీ అవసరాలను గురించి అధ్యయనం చేస్తే నీవు రాజకీయ వాదివి అవుతావు. -మాక్స్ ఓరెల్

రాజకీయ నాయకులు దేనినీ ప్రేమించరు, దేనినీ ద్వేషించరు. -డ్రైడెన్

రాజకీయవేత్త అంటే ఉపన్యాసాలు పెరవారికి, ఉపకారాలు తనవారికి చేసేవాడు. -యస్వీజోగారావు

రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేనిచోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు. -నికిటా కృశ్చేవ్

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు కాబట్టి, ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు. - చార్లెస్ డిగాల్

ఒపీనియన్ అప్పుడప్పుడు ఛేంజ్ చేస్తుంటేగాని పొలిటీషియన్ కానేరడు. కన్యాశుల్కంలో గిరీశం శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త. -ఉమాపతి పద్మనాభశర్మ

పక్కమీద పరున్న రోగి ఎంత తరచుగా అటూ యిటూ ఒత్తిగిలుతాడో, అంతకంటే తరచుగా పార్టీలు మార్చేవాడు రాజకీయవేత్త.-చార్లెస్ లాంబ్

'కాదు' అన్నమాటను కూడా 'ఔను' అన్నట్లుగా అనేవాడే దౌత్యవేత్త. -లెస్టర్ పియర్సన్

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు. - క్రిస్టబెల్ సాంక్రుస్ట్

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు. రాజకీయనాయకుడు. -డీగాల్

నిజాయితీగల దోపిడీ దొంగను, మంచి రాజకీయవేత్తను ఊహించలేము. -హెచ్.యల్.మెన్ కెన్

రాజకీయాలు చాలా లోతైన అంశం. అందుకే వాటిని కేవలం రాజకీయ నాయకులకే వదిలివేయకూడదు. -డీగాల్

సినీ నటులు ముఖానికి రంగు పూసుకుని అవసరమున్నప్పుడు మాత్రమే నటిస్తారు. కాని, రాజకీయ నాయకులు ఎల్లవేళలా నటిస్తారు. -కోన ప్రభాకరరావు

రాజకీయవేత్త ఒక పని చేస్తానని అంటే, ఆయన ఆ పనిని, చేయవచ్చు, చేయక పోనూవచ్చు. ఒక పనిని తాను చేయలేనని రాజకీయవేత్త అంటే ఆయన రాజకీయ వేత్తయే కాడు. -ఒక పాశ్చాత్య భావుకుడు

నేను రాజకీయవేత్తను కాను. నా యితర అలవాట్లన్నీ మంచివే. -ఆర్టిమస్ వార్డ్

రాజకీయవేత్త నాలుక తప్ప భారతదేశంలో ఏదీ కదలదు. -ఒక విదేశ విమర్శకుడు

రాజకీయాలు

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకుగాక, భావాలకు విలువనిస్తాయి. - డి.టోక్వివిల్లి

రాజకీయాలను మించిన జూదం లేదు. -డిజ్రాయలి

మెజారిటీని సంపాదించిన మైనారిటీ, అధికారాన్ని చేపట్టడంతోనే మైనారిటీని ద్వేషించడం రాజకీయాలలో పరిపాటి. -ఎల్.హెచ్.రాబిన్స్

రాజకీయాలు క్రమబద్ధంగా సంస్థాగతం చేసిన విద్వేషాలు. - హెన్రీ బ్రూక్ ఆడమ్స్
రాజకీయాలు రక్తక్రీడలు. -అన్యురిన్ బిషన్
ప్రపంచాన్ని సజీవంగా నిలుపుతున్నది రాజకీయాలే. -అనామిక
రాజకీయాలతో ప్రజలను సంతోషపెట్టాలనుకోవడం దురాశ. -థామస్ కార్లైల్
రాజకీయ కార్యకలాపాలే పౌరుల అత్యున్నత బాధ్యతలు. -జాన్.ఎఫ్.కెనడీ
నాకు అస్తవ్యస్తం అంటే పరమ అసహ్యం. లక్షలాది ప్రజల జీవితాలను దుర్భర దారిద్ర్యానికి గురిచేసి, నాశనం చేసే అస్తవ్యస్త రాజకీయాలు మరింత ప్రమాదకరం. - గోథే
రాజకీయాలు పందెపు గుర్రాల వంటివి. స్వల్పగాయాలతో ఎలా పడిపోవాలో తెలిసిన గుర్రమే గొప్ప పందెపు గుర్రం. - ఇ. హేరియట్
కారాగారంలోని స్వేచ్ఛను మించిన స్వేచ్ఛ రాజకీయాలలో లేదు. -విల్ రోగర్స్
రాజకీయాలు సాధువుల కోసం, సన్యాసుల కోసం కాదు. -లోకమాన్య బాలగంగాధర్ తిలక్
రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని, ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం. -ఆస్కార్ అమెరింగల్
అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం. -జార్జి ఆర్వెల్
ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే. -రాబర్ట్ లూయిస్ స్టీవెన్సన్
ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం. -శామ్యూల్ జాన్సన్
అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్ళు రాజకీయంగా రాణిస్తారు. -జార్జి బెర్నార్డ్ షా
రాజకీయాలలో మూర్ఖత్వం లోపభూయిష్టం కాదు. -నెపోలియన్
రాజకీయాలు వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి.- బిస్మార్క్
ఇతరులను బ్రతిమిలాడుతూ మనకు మనమే నచ్చచెప్పుకోవడం రాజకీయాల లోను, మతంలోను పట్టుదలతో చేసే పవిత్రమైన తప్పు. -జూనియస్
లోకం కోసం ఏడిస్తే అది కవిత్వం. తనకోసం ఏడిస్తే అది స్వార్థం. తనకోసం, లోకం కోసం ఏడిస్తే అది ధర్మం. రెండింటికోసం ఏడ్చినట్లు నటిస్తే అది రాజకీయం. -జి.వి.కృష్ణారావు
కల్లబొల్లి మాటలు, కాకా బాకాలు రాజకీయాలకు పూల సామాగ్రి -మల్లెమాల సుందరరామిరెడ్డి
రాజకీయ పరిభాషలో 'ముగింపు' అనేది ఉండదు. -బెంజమిన్ డిజ్రాయలి

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు. -జలగం వెంగళరావు
మోటారుకారు గల ఏ ఆంగ్లేయుడూ రాజకీయాల పై మోజు చూపడు. -జార్జి బెర్నార్డ్ షా
నేను యింకా నిన్ను ప్రేమిస్తూనే ఉన్నాను. కాని రాజకీయాలలో ఉండేది హృదయం కాదు, తల మాత్రమే. -నెపోలియన్
పాలిటిక్స్ ను 'పాలిట్రిక్స్' అనడం నయం. -మన్నవ గిరిధరరావు
క్రమశిక్షణ, సౌశీల్యం, అంతర్ దృష్టి, మానవీయత, కరుణ మొదలైన గుణాలు లోపించిన నాయకుల చేతుల్లో రాజకీయాలు ఉండటం కంటే, అసలు రాజకీయాలే లేకపోవడం ఎంతో మేలు. -రామ్ మనోహర్ లోహియా
రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే. -శామ్యూల్ జాన్సన్
రాజకీయ జీవితంలో ఓ హెచ్చరిక - పత్రికల వాళ్ళమీద, ప్రజలమీద నోరు పారేసుకోకు. -డేమ్ క్రిష్టా బెల్
కోట్లాది ప్రజల జీవితమే రాజకీయం. -గాంధీజీ
రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు. -రూసో
రాజకీయాలలోకి దిగి నిజాయితీగా ఉండాలంటే కుదరదు. -లూయిస్ మెక్ హెన్రీ హోల్
రాజకీయాలను మరొకరూపంలో కొనసాగించటమే యుద్ధం. -కార్ల్ వాన్ క్లాస్ లిట్జ్
నా జీవితంలో రెండు సమస్యలు ఎదుర్కొన్నాను: (1)రాజకీయపరమైనవి - పరిష్కరించలేను. (2) ఆర్థికపరమైనవి - అవి అంతుచిక్కవు. -సర్ డగ్లస్ హోమ్
రాజకీయాలు రక్తపాతరహిత యుద్ధం, యుద్ధమేమో రక్తపుటేరులు చిమ్మే రాజకీయం. -మావో సేటుంగ్
రాజకీయాలలో చెప్పే విషయాన్ని గురించి తెలుసుకోవాలంటే మగాడిని అడుగు. ఏదైనా చేయాలనుకుంటే, అది ఎలా చేసిందో తెలుసుకోవాలంటే ఆడదాన్ని అడుగు. -మార్గరేట్ థాచర్
నిశ్చయత్వం రాజకీయాల భాష కాదు. -బెంజమిన్ డిజ్రాయలి
రాజకీయాలను ఒకే ఒక్క పదంలో నిర్వచించవచ్చు -భావగోపనం. - బెంజమిన్ డిజ్రాయలి
రాజకీయాలలో రాణించాలంటే రహస్యం ఒక్కటే - నీవు చెవిటిగా, గుడ్డిగా ఉండు, ఇతరులను మాత్రం విననివ్వు, చూడనివ్వు.-బర్న్
రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.-గోథే
మానవుడు రాజకీయ జీవి. -అరిస్టాటిల్

సామాన్య ప్రజానీకం సానుభూతిని పొందాలంటే పచ్చి అబద్ధాలు చెప్పాలి, మొరటుగా మాట్లాడాలి. -హిట్లర్

తమకు సంబంధించిన విషయాలనుంచి ప్రజలను ప్రక్కదారి పట్టించే కళే రాజకీయాలు. -సాల్ వాలేరి

రాజనీతి

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు. ఒక జాతిని అది వున్న స్థితినుంచి, అది వుండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడే వారే నిజమైన రాజనీతిజ్ఞులు. -డబ్ల్యు .ఆర్.అల్జర్

ఏ విషయాన్నయినా అంకెలతో సమర్ధించవచ్చు అంటాడు చతురతగల రాజనీతిజ్ఞుడు. -థామస్ కార్లైల్

ఆవశ్యకతల శాస్త్రమే రాజనీతి శాస్త్రం. -థియోడర్ పార్కర్

అసహ్యకర విషయాలను అద్భుత రీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం. -ఐజక్ గోల్డ్ బర్గ్

రాజనీతిజ్ఞులను మోసగించే కళ నేను నేర్చుకున్నాను. దాంతో నిజం చెప్పినప్పుడు కూడా వాళ్లు నన్ను నమ్మడం మానివేశారు. -కవోర్

రాజనీతిజ్ఞుడు గొర్రె బొచ్చు కత్తిరిస్తే, రాజకీయవేత్త దాని చర్మం వలుస్తాడు. -ఆస్టిన్ వోమాలే

విజయసాధనతో మృతి చెందిన రాజకీయ నాయకుడే రాజనీతిజ్ఞుడు. -థామస్ బి.రీడ్

రాజనీతిజ్ఞత మూలంగా సాంప్రదాయాలన్నీ చక్కగా గౌరవించబడతాయి కనుక ఇంక నైతిక విలువలను గురించి మరచిపో. - మార్క్ ట్వైన్

అతి నీచమైన దానిని అతి గొప్పగా చిత్రించి ఆమోదింపచేయడమే రాజనీతి.-ఐజాక్ గోల్డ్ బర్గ్

రాజీ పడటం అంటే హింసను రాజీ.- వాల్తేర్

ఉన్నత కీర్తి శిఖరాలను అందుకోవడం వల్ల, చౌరవవల్ల, మానవుడికి గొప్పతనం రాదు, సర్దుబాటు చేసుకోగల్గడంలో, తనను తాను అదుపు చేసుకోగల్గడంలోనే గొప్పతనం ఉంటుంది. -మాంటేగ్

ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం. –ఫుల్లర్

ప్రపంచంలో సర్దుకుపోవాలంటే నీ పొరుగు వారికంటే తెలివిగా ఉండకూడదు, తెలివితక్కువగా ఉండకూడదు. వాళ్ళకంటే బాగుండకూడదు, తక్కువగా ఉండ కూడదు. -విలియం హాజ్లిట్

కార్యార్ధి సంధి చేసుకొంటాడు. కృతార్థుడికి సంధితో పనిలేదు. -చాణక్యుడు

రాజు

రాజులకు సాధారణంగా మంచి సలహాదారులు ఉంటారు. మంచి సలహా దారులను పొందడానికి అతను విజ్ఞుడై ఉండాలి. - డయోజనిస్

రాజుల్ మత్తులు వారి సేవ నరకప్రాయంబు. -పోతన

రాజుకు విజయమూలం రాజిత మంత్రం. -మహాభారతం

రాజు ప్రజలకు సార్వభౌముడైనా చట్టం ముందు బానిసే. -రామాయణం

రాజు అనే కార్యాలయం అక్కడ నిలబడి ఉంది. గౌరవం, ఔన్నత్యం, విశిష్టత, కీర్తి -ఈ బరువునంతా ఆయన ప్రజల కొరకు భరిస్తున్నాడు. -మిల్టన్

రాజ్యరక్షణ అనే భారాన్ని మోసే దురదృష్టవంతుడు రాజు. -మాథ్యూ ప్రియర్

రాజు పేరులోనే శక్తివంతమైన శిఖరం దాగి వుంటుంది. - షేక్ స్పియర్

పూలదండలను అమ్ముకొని బ్రతికేవాడు తోటలోని పువ్వులను మాత్రమే కోసుకొని తోటను ఎలా కాపాడుతున్నాడో, అలాగే రాజు ప్రజల నుంచి కొద్దిగా తీసుకోవాలే కాని, బొగ్గులమ్ముకొనే వాడిలా మొదలు నరికి తగులబెట్టకూడదు. -పరాశర స్మృతి

కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి నోచుకోదు. - షేక్ స్పియర్

రాజును గురించి చెడుగా చెప్పిన ప్రతి ఒక్కరినీ శత్రువుగానే భావించాలి. -హొరాషియో

పెద్ద సామ్రాజ్యాలు, చిన్న మనస్సులు సుఖంగా కలసిపోలేవు. -ఎడ్మండ్ బర్క్

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు, పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు. -చాణక్యుడు

చేత గొడుగు ఉంటే వాన చినుకులు ఏమీ చేయలేవు. అలాగే దేశ ప్రజల అనురాగాన్ని చూరగొన్న పాలకుణ్ణి ఎంతమంది శత్రువులు దండెత్తి వచ్చినా ఏమీ చేయలేరు. -భోజచరిత్ర

రాజు ప్రజలచే ప్రేమించబడటం కంటే, అతణ్ణి చూచి వారు భయపడటమే అవసరం. అయితే రాజు వారిచే ద్వేషించబడకూడదు. -మాకియవెల్లి

తెలివిగల రాజు వాగ్దానాలు చెయ్యటానికి దారితీసిన కారణాలు అంతరించినపుడు ఆ వాగ్దానాలను నిలబెట్టుకోడు. -మాకియవెల్లి

రాజు ముఖ్యంగా సింహాన్ని, నక్కను అనుకరించాలి. వలల నుండి తప్పించుకోవడంలో నక్కలాగా, తోడేళ్ళను హతమార్చడంలో సింహంలాగా మెలగాలి. -మాకియవెల్లి

వ్యాకరణం రాజులనైనా నిర్దేశిస్తుంది. -మోలియర్

శత్రువుల బారినుండి రక్షించవలసిన రాజే దయమాని సజ్జనుల ధనాన్ని స్వాహా చేస్తుంటే ఇంక వాళ్ళేం చేస్తారు. -మహాభారతం

రాజు ఎవ్వరినీ పూర్తిగా నమ్మకుండా తనను తాను రక్షించుకోవడంలో నిమగ్నుడై ఉండాలి. -మహాభారతం

బ్రిటన్ చక్రవర్తి సువిశాల సామ్రాజ్యంలో రవి అస్తమించదు. - జాన్ విల్సన్

ఇక్కడ ప్రముఖమైన మహా చక్రవర్తి నిద్రిస్తాడు. ఆయన ప్రతిజ్ఞలపై ఎవరూ ఆధారపడరు. చెడ్డ విషయం ఆయన ఎప్పుడూ చెప్పడు. తెలివైన పని అంతకన్నా చేయడు. -జాన్ విల్మాట్

నిగ్రహానుగ్రహం గల రాజు శాసనాన్ని ప్రజలెప్పుడూ హద్దు మీరరు. -మహాభారతం

రాజు ఏ తప్పు చేయలేడు అన్నది బ్రిటీష్ రాజ్యాంగపు మౌలికసూత్రం. - బ్లాక్ స్టోన్

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారతారు. -ఎడ్మండ్ బర్క్

ఈ కల్లోల సాగరంలోని నీరంతటిలో అభ్యంగనం చేయించినా రాజును శుభ్రం చేయలేవు. -షేక్ స్పియర్

ఒక గొంగళిలో పదిమంది ఇమడగలరు కాని, ఒక రాజ్యంలో యిద్దరు రాజులు ఉండలేరు. -పర్షియన్ సామెత

ఆకాశం ఎత్తు, భూమి లోతు, రాజుల అభిప్రాయాలు అగోచరాలు. -బైబిల్

రాజులు చారచక్షువులు.-లోకోక్తి

మహారాజుకు మరణించబోయే సైనికులందరూ వందనం చేయనున్నారు స్వీకరించండి. -స్యూటోనస్

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కని పెట్టి ఉండే ఎలుగు బంటిలా రాజు శత్రువులపట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. -శ్రీ కృష్ణదేవరాయలు

రోగం / జబ్బు

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు. సత్యసాయి బాబా మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు. హిప్పోక్రేట్స్

మనం ఏమిటో అనారోగ్యకాలంలో నిజంగా తెలుస్తుంది. - ఇటాలియన్ సామెత

దేవుడు జబ్బుతో బాటు మందును కూడా పంపుతాడు. -విల్ డ్యూరాంట్

మన జబ్బే మనకున్న ఆరోగ్యం. బాగవ్వాలంటే వ్యాధి ముదరాలి. -టి.ఎస్.ఇలియట్

ప్రారంభదశలోనే జబ్బును ఎదుర్కో. - పెర్సియస్

శారీరక అనారోగ్యం ఔషధం వలన ఉపశమిస్తే, మానసిక అనారోగ్యం పెద్దలను సేవించడం వలన ఉపశమిస్తుంది. -ఎక్కిరాల కృష్ణమాచార్య

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది. -సామ్ లెవన్సన్

మామూలు జ్వరమూ, జలుబూ, కురుపులూ వంటివి శరీరం తనకు తానే చేసుకునే వైద్యమే. - కొడవటిగంటి కుటుంబరావు

జబ్బును మనం పొరపాటు క్రింద వర్గీకరిస్తాం. నిజానికి సత్యం లేక మనస్సులో మాత్రమే దానికి చికిత్స చేయగలదు. -మేరి

లేఖలు

మిత్రుని లేఖ అందిన మరుక్షణమే ఆ లేఖకు సమాధానం వ్రాయటానికి అనువైన సమయం, లేఖ ద్వారా పొందిన జ్ఞానాన్ని స్నేహ మాధుర్యంతో సమన్వయం చేయటానికి అదే సరైన సమయం. –షెన్ సోన్

నా జీవితం మొత్తంలో తపాలా ఖర్చుకు సరిపోయిన విలువగల జాబులను రెండో మూడో పొంది ఉంటాను. - హెన్రీ డేవిడ్ థోరో

ఉత్తరాల ద్వారానే దూరంగా ఉండే స్నేహితులు దగ్గరవుతారు. -సెనెకా

ఏమి వ్రాయబోతున్నావో తెలియకుండా ప్రారంభించి, ఏమి వ్రాశావో తెలియకుండా ముగించినప్పుడే మంచి ప్రేమలేఖ వ్రాయడం సాధ్యమవుతుంది. -రూసో

వ్రాసిన వ్యక్తి, అందుకున్న వ్యక్తుల స్వభావాలకు ఉత్తరాలు అద్దం పడతాయి. -ఛెస్టర్ ఫీల్డ్

ఉత్తరాలు సూటిగా, సహజంగా, స్వచ్ఛంగా వుండాలి. అవతలి వ్యక్తిని మనం కలిసినప్పుడు ఏమిచెబుతామో, ఎలా చెబుతామో అలాగే ఉత్తరం కూడా వ్రాయాలి. -ఛెస్టర్ ఫీల్డ్

కాలాన్ని అందంగా వృధా చేసే పద్ధతినే లేఖలు వ్రాయడం అంటారు. -జాన్ యార్లే

జాబును సంక్షిప్త పరిచే టైం లేకపోవడంతో మామూలు దానికన్నా ఈ జాబు పెద్దదయింది. - బ్లేసే పాస్కల్

స్నేహానికి జీవం ప్రేమ, ప్రేమకు జీవం లేఖలు. -ఆంగ్ల సామెత

లేఖ చంపింది కాని, దాని ఆత్మ జీవాన్ని ఇచ్చింది. -బైబిల్

లోకంతీరు

గోడకు నాలుకలు, కంచెకు చెవులు ఉంటాయి. -జొనథాన్ స్విఫ్ట్

కొందరు వ్యక్తులు ఇంటి కప్పుమీది గడియారం వంటివారు. వాళ్ళు ఎదురింటి వాళ్ళకు, పక్కింటివాళ్ళకు ఉపయోగపడతారే తప్ప, ఇంట్లో వాళ్ళకి పనికిరారు. -ఆస్టిన్ వోమాలె

ప్రతి వస్తువుకూ రెండు హాండిల్స్ ఉంటాయి- ఒకటి పట్టుకోవడానికి, మరొకటి పట్టుకోకుండా ఉండడానికి. -రాబర్ట్ బర్టన్

సర్వత్రా అస్థిరతే ఉంది, ఎక్కడా స్థిరత్వం లేదు. -హెరాక్లిటస్

సాధువుగా ఉంటే నిన్ను పిండివేస్తారు, కఠినంగా ఉంటే విరిచి వేస్తారు. -అరబిక్ సూక్తి

ఈ లోకానికి కొత్తవాళ్లంగా వస్తాం, అతిధుల్లా ఉంటాం, స్నేహితుల్లా వెళ్ళిపోతాం. -రవీంద్రనాద్ టాగూర్

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్ధులు లేదా వ్యతిరేకులు మాత్రమే, తటస్తులు కాదు.-సిసిరో

గడియారంలో ముళ్ళు పోట్లాడుకున్నాయి. “నేను పెద్దదాన్ని, వేగంగా పరుగిడతా ను”. “నేను చిన్నదాన్ని, నేను లేకుండా సమయమే లెక్క పెట్టలేరు” అని. మరుసటి రోజు "కీ" యివ్వకపోతే రెండూ ఆగిపోయాయి. -లియోక్రిష్టి

చేతినిండా పని లేనప్పుడు పనితో సతమతమౌతున్నవారి పై దాడి చేయడం సాధారణం. -ఆట్కిన్సన్

పైకి లేచివచ్చినవాడి పల్లకీ మోస్తారు, కాలు జారి పడ్డవాణ్ణి లేవదీయడెవ్వడూ. - కొసరాజు

మైనారిటీలు చెప్పింది దాదాపు ఎప్పుడూ నిజమే.-సిడ్నీస్మిత్

ప్రపంచంలోని ప్రజలలో సగం మందికి ఏదో చెప్పాలన్న తపన ఉన్నప్పటికీ చెప్పరు. మిగిలిన వారు చెప్పగలిగింది ఏమీ లేనప్పటికీ ఏదో ఒకటి చెబుతూనే ఉంటారు. -రాబర్ట్ ఫ్రాస్ట్

లోకజ్ఞానం

లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం. -మాథ్యూ గ్రీన్

విషయాలను యధాతథంగా చూడగల నేర్పరితనంతో బాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం. -సి.ఇ. స్టోవే

ఎక్కడ ఆగిపోవాలో తెలిసిన వ్యక్తి ఎప్పటికీ ప్రమాదాల్లో చిక్కుకోడు. -లావోట్సె

అందానికి అరుదైన బహుమతి లోకజ్ఞానం. -జార్జి మెరిడిత్

వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. విశ్రాంతిగా దానికి మెరుగులు దిద్దుకోవచ్చు.-జాన్ డ్రెడెన్

లోకజ్ఞానం, సాదా సీదాగా వ్యవహరించడం మనుషులను ఆశ్చర్యచకితులను గావిస్తాయి. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

తట్టెడు విద్యను ఉపయోగించడానికి బుట్టెడు లోకజ్ఞానం కావాలి. -పర్షియన్ సామెత

శాస్త్ర పండితుడైనప్పటికి, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే. -చాణక్యుడు

సింహద్వారం కన్నా పెరటి దోవన ప్రవేశించటం చాలాసార్లు సులభమౌతుంది. -నెపోలియన్

దేనినీ మంచిది కాదు అనవద్దు. నాకు నచ్చదు అనిచెప్పు. అప్పుడు నీకే ప్రమాదమూ రాదు. -విజ్లర్

సరసం విరసంకోసమే, పరిపూర్ణ సుఖం అధిక బాధల కోసమే, పెరుగుట విరుగుట కొరకే, ధర తగ్గుట హెచ్చుటకొరకే. -సుమతీ శతకం

చదువులన్నిటికి కిరీటం లోకజ్ఞానం. సరైన పనిచేయడమే కాదు, సరైన సమయంలో, సరైన చోట చేయాలి. నైపుణ్యం వల్ల ఏం చేయాలో తెలుస్తుంది. లౌక్యంవల్ల ఎప్పుడు, ఎలా చెయ్యాలో తెలుస్తుంది. -విలియం మాథ్యూస్

మూన్నాళ్ళ ప్రపంచ ముచ్చటను చూచి మురిసిపోకు. శాశ్వతమైన దైవ సంబంధాన్ని మరచిపోకు. అద్దె కొంపను సింగారించటంలోనే మునిగిపోయి స్వంత కొంపను కూలిపోనీయకు. - కొల్లిపర పాండురంగారావు

లోపాలు

లోపాలను బట్టి మానవుణ్ణి నిర్ణయించవద్దు. -స్వామి వివేకానంద

గొప్పవారిలోని లోపాలు మూర్ఖులకు ఓదార్పు. -ఐజాక్ డిజ్రాయలి

అతి చిన్న కంత అతి పెద్ద పడవను ముంచుతుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

దేనిని గురించి పట్టించుకోకపోవడమే పెద్ద లోపం.- కార్లైల్

తప్పు నక్షత్రాలలో లేదు; మనలోనే ఉంది. మనం క్షుద్రులం. - షేక్ స్పియర్

పీపా పెద్దదయినా చిన్న రంధ్రం ఉంటే అంతా వృధాయే. -బేకర్ ఎడ్డి

అన్నిటికంటె ప్రకాశవంతమైన సూర్యుడిలో మచ్చలున్నాయి. -ఆంగ్లసామెత

పాల కేంద్రానికి ప్రభువు పరమాత్మ. లోపాల కేంద్రానికి ప్రభువు అజ్ఞాని. -సత్యసాయి బాబా

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు. - కార్లైల్

అవినీతి అనేది ఊబి వంటిది, అంటుకుంటే వదలదు.- ఛార్లెస్ కాలెజ్ కాటన్

కాగితం నాణ్యమైనది అయ్యే కొద్దీ, మరక మరింత స్పష్టంగా కన్పిస్తుంది. –ఎస్.మంజుల

వయస్సు

ఎవరైతే తన 20వ సంవత్సరంలో అందంగా, 30లో బలంగా, 40లో సంపన్నునిగా, 50లో వివేకిగా వుండడో అతనెప్పటికీ సుందరరూపి, బలవంతుడు, భాగ్యవంతుడు, వివేకి కాలేడు. -హెర్బర్ట్

మూడు వయస్సులలో యౌవనం, వృద్ధాప్యం, మధ్యవయసులలో మానవుడు చెడు నడత కలిగి ఉంటాడని గణాంకాలు చెబుతున్నాయి. -జె.హెచ్.బెట్కర్

మధ్యవయసు అంతానికి ప్రారంభం కాదు, ప్రారంభానికి అంతం మాత్రమే.-ఎరిక్ బటర్ వర్త్

జీవితం అనే పుస్తకం మొదటి 40సం||లు మనకు పాఠ్యాంశాన్ని ఇస్తే, మిగిలిన 30సం||లు దాని మీద వ్యాఖ్యానం మాత్రమే అందిస్తుంది. -స్కో పెన హోర్

నడివయసులో ప్రతి మనిషీ ఒకటి, రెండు వారాల్లో తన పూర్వపు ఉత్సాహాన్ని పుంజుకుంటానని కలలుకంటూ ఉంటాడు. -డాన్ మార్విన్

నడివయసులో ఉన్న వారెవరైనా తాము యౌవనంలో కన్న కలలను నిజం చేసుకోవడానికి ప్రయత్నిస్తే, తప్పక ఆత్మవంచన చేసుకుంటారు. -గోథే

నేను సరాసరి వెళ్ళే రోడ్డెక్కాను. సగం జీవితం గడిచాక కళ్ళు తెరిస్తే, చీకటి అరణ్యంలో కూరుకుపోయి ఉన్నాను. -డాంటే

నలభై నుంచి యాభైయేళ్ళ వయస్సులో ప్రతి మనిషి పాచిపట్టిన మడుగులా వుంటాడు. -సిసిరో

నా వయస్సు పెరిగే కొద్దీ వయస్సు వివేకాన్ని తెస్తుందన్న సూత్రం పై అపనమ్మకం ఏర్పడింది. - హెచ్.ఎల్.మెన్ కెన్

వయస్సు పెరిగి వృద్ధాప్యం మీద పడే కొద్దీ వివేకంతో బాటు మూర్ఖత్వం కూడా పెరగవచ్చు. అందుకే పెద్దలకు బుద్ధి పెడతల పట్టుతుందంటారు. – కొల్లిపర పాండురంగారావు

ముసలితనం ఆలోచిస్తుంటుంది. యౌవనం సాహసం చేయగలుగుతుంది.-స్వామి వివేకానంద

సంఘటనల వల్ల, వాటి పైన మన భావావేశపు ప్రతిస్పందనల వల్ల, మనం ఎదుగుతామే కాని, వయస్సు పెరగడం వల్ల కాదు. -ఆర్నోల్డ్ హాట్ ష్నేకర్

40 సం||లు దాటాక దొంగ కాకపోతే ప్రతిభాశాలైనా అయి వుంటాడు. -లిన్ యుటాంగ్

40 సం||ల వయస్సు దాటాక కూడా ప్రతిదాన్నీ అంగీకరించి, ఊకొట్టి భళాభళీ అనేవాడు దుర్మార్గుడు. -జార్జి బెర్నార్డ్ షా

తన వయసును గురించి చెప్పిన వనితను విశ్వసించకూడదు. ఎందుకంటే వయసును గురించి చెప్పిన ఆమె, దేనిని గురించి అయినా చెబుతుంది. -ఆస్కార్ వైల్డ్

మనిషికి తన 30వ ఏట తానొక వెధవనన్న అనుమానం కలుగుతుంది. 40లో అది నిజమని నిర్ధారించి నూతన పథకం వేస్తాడు. 50లో తన నూతన ఆలోచనలను అమలుపరచ లేకపోయినందుకు ఆత్మదూషణ గావించుకుంటాడు. అలా మరలా మరలా తీర్మానాలు చేస్తూ చివరకు మరణిస్తాడు. -ఎడ్వర్డ్ యంగ్

ఎంతకాలం జీవించగలవో అంతకాలం జీవించు కానీ, నీ మొదటి 20సం||లు జీవిత సగభాగంలో సుదీర్ఘమైనవి. -రాబర్ట్ సౌతీ

యౌవనం ఒక పొరపాటు, మధ్య వయస్సు పోరాటం, వృద్ధాప్యం పశ్చాత్తాపం. -బెంజమిన్ డిజ్రాయలి

నలభై సం||ల వృద్ధుని కంటే, డెబ్బై సం||ల యువకుడిగా ఉండడం కొన్ని సమయాల్లో చాలా ఆనందంగా ఉంటుంది. -నెహ్రూ

ముడతలు పడిన వయసు, ఉత్సాహాన్ని కోరే యౌవనము కలసి జీవించలేవు. ఈ యౌవనం ఆనందాన్ని కోరితే, వృద్ధాప్యం రక్షణ కోరుతుంది. - షేక్ స్పియర్

వయసును ద్వేషిస్తాం. యౌవనాన్ని ఆరాధిస్తాం. -షేక్ స్పియర్

రేపటికోసం పరితపిస్తూ పరిశ్రమించే మనిషికి ఏనాటికీ వయస్సు పెరగదు.-ఆర్నోల్డ్ హెచ్ గ్లాసో

పురుషుని స్పందనను బట్టి, స్త్రీ అందాన్ని బట్టి వయస్సు నిర్ణయించబడుతుంది. -మార్టియర్ కోలిన్స్

20సం||ల వయసులో ఆవేశం, 30లో హాస్యం , 40లో ఆలోచనలు పాలిస్తాయి. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

వయస్సుకు కాలం కొలబద్ద కాదు. ఏళ్ళు గడిచినంత మాత్రాన వయస్సు పైబడినట్టు కాదు. వయస్సు మనస్సుకు, ఆరోగ్యానికి సంబంధించింది. కొందరు పుట్టుకతో వృద్ధులు, ఇంకొందరికి ఎంతకీ వృద్ధాప్యం రాదు. -ట్రయాన్ ఎడ్వర్డ్

50సం||ల వయస్సులో ప్రేమ కుంటి దౌతుంది. -థామస్ హార్డీ

వయసు పెరిగే కొద్దీ సభ్యత తగ్గుతుంది. -వర్జీనియా ఉల్ఫ్

ధనవంతుడు కావటానికీ, బీదవాడు కావటానికి రెండింటికీ యౌవనమే సరైన సమయం. -అనామిక

త్వరగా పెరుగు, లాభం ఉంది. నువ్వు నిజంగా జీవించేది 30 నుండి 60 సం||ల లోపే –హార్వే ఎలెన్

చిన్న వయస్సే ఉత్తమ వయస్సు.- హెరిక్

తానేమి కోల్పోయాడో ప్రతి వ్యక్తి తన యాభయ్యవ పడిలో తెలుసుకుంటాడు. -జార్జ్ ఆర్వెల్

పవిత్రమైన ప్రదేశంలోని తెల్లని కొవ్వొత్తిలాగా వృద్ధుని ముఖం మనోహరంగా ఉంటుంది. -జోసఫ్ కాంప్ బెల్

జీవితంలో చివరిభాగమే మధురమైంది. మొదటి భాగం చివరి దానికొరకే తయారైంది. –బ్రౌనింగ్

వృద్ధులు కలలు కంటుంటే, యువకులు కల్పనలు చూస్తుంటారు. -బైబిల్

లెక్కించదగింది ఏదీ లేనప్పుడు తప్ప, మనం ఒక మనిషి వయస్సును లెక్కించం. -ఎమర్సన్

వయసు మళ్ళినవారివి వెనకటి కాలపు గాథలు, వయసులో ఉన్నవారివి భవిష్యత్ స్వప్నాలు. -స్మిత్

వర్తమానం

ఈ రోజులలో ఒకటి అంటే ఏ ఒక్కటీ కానిది అని అర్థం. - హెచ్.సి.బాన్

ఈ రోజు ఈ రోజే. ఎప్పుడూ ఈ రోజే. -ఆక్టే లియొపాజ్

నీకు చేతనైనంతవరకు రేపటిని తక్కువగా విశ్వసిస్తూ, వర్తమానాన్ని గట్టిగా పట్టుకో. -హొరేస్

గతించిన గతం తన శిధిలాలను పూడ్చి పెట్టుకోనిమ్ము. ప్రియాతి ప్రియమైన దైనప్పటికీ భవిష్యత్తును విశ్వసించకు. సజీవమైన వర్తమానంలో హృదయాన్ని లోపల, దైవాన్ని పైన ఉంచి కార్యోన్ముఖుడివి కమ్ము. -లాంగ్ ఫెలో

నిన్నటి పొరపాట్ల వల్ల గాని, రేపటి ఆందోళనలతో భయాల వల్ల గాని వర్తమానాన్ని చెడనీయకు. -కాల్టన్ ఎవరెట్ నాక్స్

ప్రతి రోజును ఒక భాగంగా కాక, జీవిత సర్వస్వంగా చూడు. ఆశతో, ఆదుర్దాతో మరుసటి రోజు కొరకు తపన పడక, ఈ దినాన్ని ఆనందించు. వర్తమానాన్ని అభివృద్ధిపరచుకో.-జీన్ పాల్ రిక్టర్

భవిష్యత్తు ఒక్కటే కాని వర్తమానం ఎప్పుడూ మన లక్ష్యం కాదు. గతాన్ని, వర్తమానాన్ని మనం ఎప్పుడూ మార్గాలుగానే చూస్తాము. ఎల్లప్పుడూ మనం జీవించాలని ఆశపడతామే కాని, ఎప్పుడూ జీవించము. -బ్లైసే పాస్కల్

గతం జరిగిపోయింది. భవిష్యత్తు అనిశ్చయమైంది. కనుక ప్రతివ్యక్తి జీవనం వర్తమానంలోనే ఉంది. -మార్కస్ ఆంటోనిస్

ఈ రోజు బాధ్యతలను ఈరోజే నిర్వహిస్తూ, ఎప్పటి దురాకర్షణలను అప్పుడే ఎదుర్కో. నీవు చూడలేని, చూచినా అర్థం కాని విషయాల పై దృష్టి మళ్లిస్తూ అనవసరంగా కలవరపడకు. -ఛార్లెస్ కింగ్స్ లే

వర్షం

చిత్త స్వాతులు కురవకపోతే చిగురుటాకులు మాడిపోతాయి. చిత్త చిత్తగించి, స్వాతి చల్లబడి, విశాఖ విసరకుంటే వీసానికి పుట్టెడు పండుతుంది. అనూరాధ కురిస్తే మనోరోగాలు పోతాయి. -ఆరుద్ర

కురిస్తే దారిద్ర్యం ఉండదు.

తొలకరి వాన మొలకల తల్లి. అశ్వని కురిస్తే అంతా అరిష్టమే. -వాఙ్మయం

వాఙ్మయానికి, పత్రికారచనకు మధ్యగల వ్యత్యాసమేమంటే పత్రికారచన చదవడానికి కష్టమైంది అయితే, వాఙ్మయాన్ని అసలు చదవము. -ఆస్కార్ వైల్డ్

శాస్త్రంలో క్రొత్త పదాలను, వాఙ్మయంలో పాతవాటిని చదువు, నేర్చుకో. సంప్రదాయ వాఙ్మయమంతా అధునాతనమైనది. -బుల్వర్

అతి సాధారణ పదాలకు స్వరాలను కూరుస్తుంది వాఙ్మయం. -థారంటన్ వైల్టర్

గొప్ప వాఙ్మయం అంటే ప్రధానంగా వీలైనంత వరకు భావంతో నింపిన భాష -ఎజ్రాపౌండ్

వాఙ్మయం ఎప్పుడూ జీవితాన్ని ముందుగా గ్రహిస్తుంది. అది జీవితాన్ని తన లక్ష్యానికనుగుణంగా మలుస్తుందే కాని, దానిని అనుసరించదు. -ఆస్కార్ వైల్డ్

విజ్ఞాన వాఙ్మయం, అధికార వాఙ్మయం అని రెండు రకాలున్నాయి. మొదటిదాని పని బోధన అయితే, రెండవది స్పందన కలిగిస్తుంది. -థామస్ డిక్విన్సి

వాఙ్మయాన్ని గురించి ఆయనకు అంతా తెలుసు కాని, దానిని ఎలా ఆనందించాలో తెలియదు. -హెల్లర్ జోసఫ్

వాఙ్మయాన్ని సగం వ్యాపారంగా, సగం కలగా మార్చినప్పుడు అది అద్భుతంగా విరాజిల్లుతుంది. -విలియం రాల్ఫ్ ఇంగో

వాగ్దానం

తీర్చలేని వాగ్దానాలు చేసి తాత్కాలికంగా పనిగడుపుకునే వారు నిరాశకు, నిస్పృహకు లోనవుతారు. - శామ్యూల్ జాన్సన్

అంతరిక్షం నిజానికి మారుమూల ప్రదేశం కాదు. నీ కారులో నిట్టనిలువుగా పైకి పయనిస్తే ఓ గంటలో అక్కడికి చేరుకుంటావు. -ఫ్రెడ్ హోయిల్

చేయలేని పనిని చేపట్టకు. చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకో. -బూకర్ టి.వాషింగ్టన్

నిర్వహిస్తూ వాగ్దానం చేయకపోవడం కన్నా, వాగ్దానం చేసి నిర్వహించకపోవడం మంచిది కాదు. -వార్విక్

నిర్వహించడం అనే ఒక ఎకరం ప్రదేశం ఈ విశాల ప్రపంచమంత వాగ్దానంతో సమానం. -జేమ్స్ హోవెల్

అతి నెమ్మదిగా వాగ్దానం చేసేవాడు, అత్యంత విధేయతతో దానిని అమలుపరుస్తాడు. -రూసో

స్వచ్ఛమైన మనసు శరీరాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఈ నాటి అభిప్రాయాలను తీసుకో, నిన్నటి వాటినన్నింటినీ బైటకు నెట్టివేయి. రేపు ఈ రోజు అయిన తర్వాత దానిని గురించి ఆలోచించడానికి కావలసిన కాలం ఉంటుంది కదా! -బుల్వర్

వాగ్దానం చేసినంత మాత్రాన మనిషిని నమ్మలేము. మనిషిని బట్టి వాగ్దానానికి విలువనిస్తాము. -ఎచిలస్

నెరవేర్చని వాగ్దానం అకారణ వైరంతో సమానం. -అనామిక

వాదన

మొండి పట్టుదల, వాడి, వేడి చర్చ అజ్ఞానానికి తార్కాణం. గాడిద అంత మొండిది, భయంకరమైనది, పట్టుదల గలది, అసహ్యకరమైనది మరేదైనా ఉందా? -మాంటేగ్

సాధారణ చర్చ ప్రాధాన్యతను అద్భుత రీతిలో పెంచడంలో 'నాకు తెలియదు' అన్న రెండు పదాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. -ఆంద్రూ మారోస్

గత్యంతరం లేని దానిని గురించి వాదించటం నిష్ప్రయోజనం. గాలి మరీ ఎక్కువగా వీస్తున్నప్పుడు కోటు ధరించడమే మంచి వాదన అవుతుంది. -జేమ్స్ రస్సెల్ లోవెల్

వక్రోక్తి కాని, వ్యంగ్యం కాని వాదన అనిపించుకోదు. -రూఫస్ చోయత్

ఇతరులతో ఏకీభవించలేనప్పుడు వాదించటం మానుకో. నీది యదార్థం అని తెలిసినప్పుడు కోపగించుకోవలసిన అవసరం లేదు. – డార్జ్

గొప్పవారు ఆశయాలను గురించి, సగటు మనుషులు సంఘటనలను గురించి, అధములు వ్యక్తులను గురించి చర్చిస్తారు. -ఆంద్రూ మారోయిస్

చర్చ ప్రపంచంలో ప్రముఖమైనది. అది లేని మేధ ఏకాంతంలో చేసిన కుస్తీ వంటిదే. –రాన్ డాల్ఫ్ యస్.బోర్నీ

వాదన అంటే నాకు ఇష్టం. చర్చను ప్రేమిస్తాను. ఎవరూ నేను చెప్పిన దానిని విని తల ఊపాలని ఆశించను. -మార్గరెట్ థాచర్

మంచికి,చెడుకు మధ్య తేడాలేదని వాదించే వ్యక్తి వెళ్ళిపోయిన తర్వాత నీ ఇంటిలోని చెంచాలను లెక్క పెట్టవలసిందే. - శామ్యూల్ జాన్సన్

వాదాలు బుద్ధి యొక్క తర్కాలు. -తపోవన్ మహరాజ్

వాదించనివాడు మూర్ఖుడు; వాదించ లేనివాడు చవట; వాదించడానికి భయపడే వాడు బానిస. -విలియం డ్రుమాండ్

ఒక మనిషి చెప్పింది నీవు కాదనేవరకు అతనే విషయమూ చెప్పడు. -జార్జిబెర్నార్డ్ షా

వాదనలో గెలవాలంటే ఒక్కటే మార్గం - అసలు వాదనలోకి దిగకుండా ఉండటమే.-డేల్ కార్నిగే

వాదన దుస్తుల వంటిది కాదు. అది ధరించడానికి పనికిరాదు. -రాబర్ట్ డెవరక్స్

వాదించేటప్పుడు ప్రశాంతంగా ఉండు. ఆవేశం మూలంగా పొరపాటు ఘోర తప్పిదంగా, సత్యం అవమానకరంగా కన్పించవచ్చు. జార్జి హెర్బర్ట్

బలవంతుడి తర్కమే ఉన్నతమైంది. -జీన్ డాలా ఫౌంటేన్

పూర్తిగా వినకుండా ఖండించడం చెడ్డపని. ఆ మాత్రం సహనం కూడా లేని వ్యక్తితో చర్చించడం సరైంది కాదు. -నెహ్రూ

చర్చ అంతా దానికి వ్యతిరేకంగా ఉన్నది. విశ్వాసం అంతా దానికి అనుకూలంగా ఉన్నది. -శామ్యూల్ జాన్సన్

ఒక విషయం గురించి ఎక్కువగా వాదించే కొద్దీ అతి తక్కువగా దానితో ఏకీభవిస్తాం. -విలియం కార్లెటన్

పెద్దగా అరచి తన వాదన నమ్మించాలని చూసేవారి వాదం ఎప్పుడూ బలహీనమే.-హన్ టైన్

కుక్క మనిషిని కరిస్తే అది వార్తకాదు. మనిషి కుక్కను కరిస్తే అది వార్త అవుతుంది. -చార్లెస్ యాండర్సన్

సాధారణ ప్రజానీకానికి వార్తా పత్రికలే ఉపాధ్యాయులు. - హెన్రీ బీచర్

మంచి దినపత్రిక అంటే ఒక దేశం తనతో తాను మాట్లాడుకున్నట్లు ఉండాలి. -ఆర్థర్ మిల్లర్

నేను అమెరికా అధ్యక్ష పదివినైనా వదులుకుంటాను గాని, ఒక పత్రికకు ఎడిటర్ పదవి వస్తే మాత్రం వదులుకోను. -థామస్ జఫర్సన్

పత్రికలు అనధికార ప్రజాప్రతినిధుల వంటివి. -జీన్ పాల్ సార్త్రె

పాత్రికేయుడు ప్రపంచ పౌరుడై ఉండటం అవశ్యం. -కె.ఈశ్వరదత్

పత్రికా విలేఖరులు ఆసీనులయ్యే ప్రదేశం ఈ రాజ్యానికి నాల్గవ ఎస్టేట్ అవుతుంది. -మెకాలే

వార్త పవిత్రం, వ్యాఖ్య నీ ఇష్టం. -పత్రికల ధర్మ సూత్రం

పక్షికి ఎగిరిందే బలం, విలేఖరికి తిరిగిందే విద్య.-జి.కృష్ణ

వార్తల సేకరణ కలుషితంగా ఉండరాదు. అది అందజేసే వార్తల విషయంలో కాని, ప్రచురించకుండా ఆపే వార్తలలో కాని, వార్తలను అందించే పద్ధతులలో కాని న్యాయం జయించాలి. విమర్శ ముఖ్యమేకాని వాస్తవాలు పవిత్రమైనవి.-సి.పి.స్కాట్

వార్తా పత్రికలు ప్రమాదకరమైనవి. అవి విచ్చలవిడిగా, హేయంగా, నరక సంబంధంగా ఉంటాయి. వాటిని నేను చదవకపోవడమే కాదు, కనీసం చూడను కూడా చూడను. -ఆర్చీ షెరిడాన్

దుర్వార్తలను మోసుకువచ్చేవారంటే ఎవరూ ఇష్టపడరు. -సోఫోక్లిస్

నా పేరు సరిగా వ్రాసినంతకాలం పేపర్లు నన్ను గురించి ఏం వ్రాసినా నేను పట్టించుకోను. -సుల్లివాన్

పత్రికలకు ఆశక్తి ప్రజలు ఇచ్చిందే కాని, నియంతలు, నిరంకుశ అధికారులు ప్రసాదించింది కాదు. -డి. పెరేలి

శత్రుత్వం వహించిన నాలుగు వార్తా పత్రికలు వెయ్యి తుపాకీ గుండ్లకంటే భయంకరమైనవి. -నెపోలియన్ బొనాపార్టీ

దుష్ట వార్తలు స్వారీ చేస్తూ పరుగిడుతుంటే, మంచి వార్తలు లాలూచీ కొరకు నడుస్తుంటాయి. - జాన్ మిల్టన్

గింజల నుంచి పొట్టును వేరుచేసి, ఆ పొట్టును ప్రచురించేవారు సంపాదకులు. -ఏ.ఇ.స్టీవెన్సన్

పత్రికొక్కటున్న పదివేల సైన్యము, ప్రజకు రక్షలేదు పత్రికలేకున్న పత్రికొక్కటున్న మిత్రకోటి. -నార్ల వెంకటేశ్వరరావు

మనకు వార్తా పత్రికలు లేని ప్రభుత్వం కావాలో లేక ప్రభుత్వం లేని వార్తా పత్రికలు కావాలో నిర్ణయించమని నన్ను కోరితే, క్షణం కూడా సందేహించకుండా రెండో దాన్ని కోరుకుంటాను. -జఫర్సన్

సుగుణానికి ప్రతీకయైన రాయబారి తనదేశం కొరకు అబద్ధాలు చెప్పడానికి ఇతర దేశాలకు పంపబడతాడు. వివేకంలేని పత్రికారచయిత తన కొరకు తన దేశంలో అబద్ధాలాడతాడు. -హెన్రీ వాటన్

వాస్తుశాస్త్రం

శిల్పకళను తనలో లీనం చేసుకున్నదే నిజమైన వాస్తుశాస్త్రం. -బ్రాన్ సుసి

మనం నివసించడానికి ఉపయోగించే యంత్రాన్నే ఇల్లు అంటాం. -లీ కార్బుసీర్

వాస్తుశాస్త్రం ఘనీభవించిన సంగీతం.-గోథే

వాస్తుశాస్త్రం రీతిలో నిక్షిప్తం చేసిన చరిత్ర. -ఎ.ఎల్.రౌస్

మనం నిర్మాణం చేయదలచినప్పుడు అవి కలకాలం ఉండేట్టు నిర్మిద్దాం. - జాన్ రస్కిన్

అందం కోసం కాదు, నివాసం కోసం ఇళ్ళను నిర్మించుకుంటున్నాం. -బేకన్

ఓహో! నిర్మాణం, నిర్మాణం! అన్ని కళలలోకి ఉదాత్తమైనది అదే. -లాంగ్ ఫెలో

వాస్తు శాస్త్రం అన్ని కాలాలకు ముద్రణాలయం వంటిది. అది ఆయా కాలాల కట్టడాల చరిత్రను వ్యక్తీకరిస్తుంది. -లేడి మోర్గాన్

వింత

వింతలు గతకాలానికి చెందినవని చెబుతారు. - షేక్ స్పియర్

తాను చూడనప్పటికీ ఇతరులకు వివరించేది వింత. -ఎల్బర్ట్ హబ్బర్ట్

విచక్షణ

నీకు నచ్చిన విధంగా ఆలోచించు కాని, ఏమి చెప్పాలో అదే చెప్పు. -ఫ్రెంచి సూక్తి

విచక్షణను మించిన విలువైన లక్షణం లేదు. -ఎడిసన్

కారణం యొక్క అత్యున్నత రూపం విచక్షణ. -బ్రూయెల్

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు. -ఎడిసన్

విచక్షణ కన్నా భావన అతిశీఘ్రంగా నిన్ను ఉన్నతికి గొనిపోతుంది. -స్వామి వివేకానంద

విచక్షణ కంటే భావావేశం ఎంతో గొప్పది. అయితే, భావావేశం విచక్షణకు విరుద్ధంగా ఉండకూడదు. -స్వామి వివేకానంద

నీ విచక్షణే నీకు ఉపాధ్యాయుడుగా ఉండాలి. మాటకీ చేతకీ, చేతకీ మాటకీ పొంతన ఉండేట్టు చూసుకో. విచక్షణలేని వీరత్వం వన్నెకెక్కదు. - షేక్ స్పియర్

విచక్షణ జీవితానికి ఉప్పు, కారంలాంటిది. అది మన దగ్గర ఉంటే రుచికరమైన స్నేహాన్ని ఇవ్వగలుగుతాము.- బోవీ

ఆ విచక్షణలేని మహా సామర్థ్యం విషాదాంతం కాకతప్పదు. -గాంబెట్టా

ధైర్యం యొక్క ఉత్తమ భాగం విచక్షణ. - షేక్ స్పియర్

ఏనుగు వెనుకకాలు నీకు దొరికినప్పుడు అది పరుగెత్తడానికి ప్రయత్నిస్తే, దానిని వదిలి పెట్టడమే ఉత్తమం. -అబ్రహం లింకన్

విచక్షణలోనే శక్తి యొక్క వివేకం ఉన్నది. - షేక్ స్పియర్

విజయం

అద్భుత విజయాలు సాధించామని మనుషులు విర్రవీగినప్పటికీ, వాటిలో చాలా భాగం యాదృచ్ఛికంగా జరిగినవే కాని, వారి శక్తి సామార్థ్యాల మూలంగా జరిగినవి కావు. -రోష్ ఫోకాల్

నీ భారాన్ని పెంచే విజ్ఞానం కన్నా, పదిమందీ హర్షించే విజయం నీకు ఎక్కువ ఖ్యాతిని తెస్తుంది.-చెష్టల్ ఫీల్డ్స్

లక్ష్యసాధన దిశగా, పట్టుదలే ధ్యేయంగా, ఆశయమే గమ్యంగా అనుక్షణం తలచుకుంటూ నడచిన నాడు విజయాలు వాటంతటవే వస్తాయి. -లాస్కీ
విజయ పతాకాన్ని నిశ్చయంగా ఎగురవేయదలచిన వ్యక్తి, తన ఆవేశాన్ని ప్రశాంతంగా, ఆశలను పరిమితంగా ఉంచుకోవాలి. -జరిమి కొలియర్
విజయలక్ష్మిని చేపట్టదలచిన వ్యక్తి ముఖ్యంగా మూడు అత్యవసర ఆయుధాలను చేపట్టాలి. అవిశ్రాంత కృషి, లక్ష్యసాధన పై అవధులులేని ఆశ, అమితోత్సాహంతో బాటు విజయాన్ని చేపట్టగలనన్న దృఢ సంకల్పం. -హోవర్డ్ పైల్
ఈ ప్రపంచంలో విజయ సాధనకు అవివేకిగా కన్పిస్తూనే, వివేకిగా ఉండాలని తెలుసుకున్నాను. -మాంటెస్క్యూ
నా దృష్టిలో సంపద, విజయ బావుటా, ప్రచారం, ఆడంబరాలు అత్యంత హేయమైనవి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక సంతోషానికి నిగర్వం, సాదాసీదా జీవన విధానం ఉత్తమమైనవి. -ఐన్ స్టీన్
విజయ సాధనకు ఎంతకాలం పడుతుందని తెలుసుకోవడంలోనే విజయం ఆధారపడి ఉంటుంది. -మాంటెస్క్యూ
విజయం నిచ్చెన వంటిదే గాని, జారుడు మెట్లు కాదు. -టాలిరండ్
విజయంలాగా మరేదీ విజయం పొందదు. -టాలిరండ్
విజయవంతమైన మనస్సులు బరమాలాగా ఏక లక్ష్యంతో పనిచేస్తాయి. -బొవీ
విజయానికి, పరాజయానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఒక్కటే - ఒక పనిని దాదాపు నిక్కచ్చిగా చేయడం, ఖండితంగా నిక్కచ్చిగా చేయడం. -సి.సిమ్మన్స్
విజయం సాపేక్షమైనది. ఘన విజయం అంటే అధిక సంఖ్యలో బంధువులు వస్తారు.-బోవీ
జీవితంలో అత్యున్నత విజయాలను అతి సామాన్య పద్ధతులలో, అతి సామాన్య, లక్షణాలైన లోకజ్ఞానం, నిరంతర శ్రమతో సాధించవచ్చు. - ఫెల్తాన్
స్వయంకృషితో గాని, ఇతరుల అవివేకంతో లబ్ది పొందడం ద్వారా గాని ఈ ప్రపంచంలో ఎదగవచ్చు. -లా బ్రుయరే
ఒకమనిషిని గురించి తెలుసుకోవడానికి అతను ఎలా పరాజయం పొందుతున్నాడని పరిశీలించడం ద్వారా గాక, ఎలా విజయం సాధిస్తున్నాడని చూచి నేర్చుకోవాలి. ఎందుకంటే మనం పరాజితులమైనప్పుడు మనకు అహం ఊతమిస్తుంది గాని, విజయం సాధించినప్పుడు అది మనల్ని మోసగిస్తుంది. -కాల్టన్
ఒక్క దానికే ఎక్కువకాలం అంటి పెట్టుకొని ఉంటే, మనం అనుకున్నది ఏదైనా సాధించగలం. - హెలెన్ కెల్లర్

జీవితంలో విజయ సాధనకు నిరంతరశ్రమను నీ ఆప్తమిత్రునిగా, అనుభవాన్ని విజ్ఞుడైన సలహాదారునిగా, జాగ్రత్తను నీ అగ్రజునిగా, ఆశను మేధాసంపన్నుడైన సంరక్షకునిగా మార్చుకో. -ది వాండర్ బిల్ట్స్

తన పని పైననే దృష్టిని ఉంచడం, తాను చేయదలచింది చేసిందాకా ఇతరులెవ్వరికి చెప్పకపోవడంలోనే విజయ రహస్యం దాగి ఉంది. -ది వాండర్ బిల్ట్స్

నీకు సాయం చెయ్యడం నిజంగా తమకే లాభదాయకమని ప్రజల్ని నమ్మించగలగడమే ఈ ప్రపంచంలో ముందుకు సాగడానికి ఉత్తమ మార్గం. -లా బ్రుయెరే

విజేత ఫిరంగి గుండు వంటివాడు. అతను ముందుకు సాగిపోవాలే తప్ప, వెనక్కు మళ్లితే మొదటికే మోసం వస్తుంది. -డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్

ఈ ప్రపంచంలో విజయసాధనకు తెలివైన వాడెవరో తెలుసుకోవడంలో కన్నా, శోధించి శుంఠ ఎవరో తెలుసుకునే విజ్ఞత అవసరం. -టాలిరండ్

ఆత్మ విజయమే అత్యున్నత విజయం. - ప్లేటో

జీవితంలో విజయాలు పొందడానికి ప్రతిభ, అవకాశాల కన్నా, గురి తప్పని ఏకాగ్రత, లయ తప్పని దీక్ష అత్యంత అవసరం. -సి.డబ్ల్యు. వెండెట్టి

విజయం అంటే పొరపాట్లు చేయకుండటం కాదు. చేసిన పొరపాటును మరలా చేయకుండటమే నిజమైన విజయం.-హెచ్ డబ్ల్యు షా

విజయానికి వేలమంది తండ్రులుంటారు. ఓటమి మాత్రం అనాథ.- జాన్.ఎఫ్.కెనడీ

ఎప్పుడూ విశ్రాంతి తీసుకోని నరము, ఎన్నడూ జంకని కన్ను, చెదరని ఆలోచనలే విజయ నిర్ణేతలు. -ఎడ్మండ్ బర్క్

ఏ వృత్తిలో అయినా విజయాన్ని సాధించడం శక్తి సామర్థ్యాలపై, తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది. అవసరమైన స్థాయికి మించిన సంతోషం, కష్టాలు మాత్రమే విజయానికి ప్రాతిపదికగా ఉంటాయి. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

విజయ సారథుల ఎడల అయిష్టత ప్రకటించడం మొదలు పెట్టిందాకా ఏ వ్యక్తి కూడా పూర్తిగా పరాజయం పొందినట్లు కాదు. -లా ఎన్ క్లాస్

విజయంలో వీరుడు కీర్తిని చూస్తాడు గాని, మరణిస్తున్న వ్యక్తిని చూడడు. -సర్ పి.సిడ్నీ

నీ గెలుపు ఓటములతో అతనికి సంబంధం లేదు. నీవు ఎలా ఆడావో అతడు రాస్తాడు. -గ్రాంటీ లాండ్ రైస్

గెలుపు వివరాలు ఒకసారి వింటే, దానికీ ఓటరుకీ మధ్య తేడా చూపడం కష్టం. -జీన్ పాల్ సార్త్రే

అన్ని విజయాలు అసూయను రేకెత్తిస్తాయి. - బాల్టసర్ గ్రేషియన్

విజయం అప్పుడప్పుడూ తన స్థానాన్ని మారుస్తూ ఉంటుంది. -హోమర్

మనసును నిగ్రహించుకో. పట్టుదలను వదలకు. లక్ష్యసాధనకు కృషి చేస్తే విజయం నిన్ను వరిస్తుంది. —జాన్ లాక్

అన్ని ఘనకార్యాలకు ప్రారంభాలు చిన్నవిగానే ఉంటాయి. -స్వామి శివానంద

ఈ భూలోకంలో మంచి చెడును గురించిన ఏకైక న్యాయనిర్ణేత విజయం. -హిట్లర్

సిగ్గుపడే విజయం కంటే, నేను ఓటమినే కోరుకుంటాను. -క్వింటస్ కషియస్

లక్ష్యంపట్ల స్థిరత్వం కలిగి ఉండడమే విజయరహస్యం. -డిజ్రాయలి

గాడాంధకారమలముకొన్న భీతి చెందకు నిరాశలోన జీవితాన్ని క్రుంగదీయకు పరాభవమ్ము కల్గు నంచు పారిపోకుమోయ్ జయమ్ము నిన్వరించుదాకా పోరి గెల్వ వోయ్. - కొసరాజు

దేనినీ ప్రతిబంధకంగా భావించకు. ప్రతిదీ విజయానికి ఒక మెట్టుగా స్వీకరించు. -బార్బడోస్ అడ్వకేట్

ఇతరుల పై విజయాన్ని సాధించినవాడు బలిష్టుడు. తన పైన తానే విజయాన్ని సాధించినవాడు సర్వశక్తిమంతుడు. -లావోట్సే

ఇంకొకరితో పోరాడి జయించిన విజయం కంటే, ఆత్మవిజయం పొందడమే అత్యుత్తమం. -బుద్ధుడు

''ఈరోజే నా ఆఖరిరోజు" అని భావిస్తూ, ప్రతిరోజూ నా బాధ్యతలన్నింటిని పూర్తి చేసుకుంటాను. అదే నా విజయ రహస్యం. - రమేష్ పాయ్

బలహీనులైనవారు బలవంతుల్ని గెలవటానికి ఎన్నెన్నో మాయలు చేస్తుంటారు. ఇది సర్వత్రా ఉన్నదే. ఈ ప్రపంచంలో విజయసాధనే కదా కర్తవ్యం. -మహాభారతం

తనమీద తాను విజయం సాధించడమే ఘనవిజయం. అది సాధించిన వారికి ఓటమి లేదు. -ఎ.జే.క్రానిన్

విజయం అన్నది ఎంతో ఖ్యాతి గడించిన విషయం. పరాజయం తర్వాత పెద్ద దురదృష్టం అదే. -ఆర్థర్ వెల్లస్లీ

పిరికివాడిని క్షణకాలం 'విజయం' వరిస్తుంది కాని, ధైర్యశాలికి 'శాశ్వత విజయం' చేకూరుతుంది. -సోక్రటీస్

విజయం తథ్యమని ఎవరు విశ్వసిస్తారో వారే జయిస్తారు. -ఎమర్సన్

అలసటను అధిగమిస్తే అద్భుత విజయాలు సాధిస్తారు. -విలియం జేమ్స్

ప్రతిక్షణం మంచి ప్రయోజనాన్ని రాబట్టుకోవడంలోనే విజయ రహస్యం ఉంది. -సిసిరో

వివిధ విషయాలను నీ దృక్కోణం నుండి మాత్రమే గాక, ఎదుటివారి దృష్టికోణం నుండిగూడ పరిశీలించే సామర్థ్యాన్ని కలిగి ఉండడమే విజయరహస్యం. - హెన్రీ ఫోర్డ్

సంవత్సరాల అపజయాన్ని ఒక్క క్షణంలో సాధించిన విజయంతో సరిదిద్దవచ్చు.-రాబర్ట్ బ్రౌనింగ్

ఇతరుల బాధలయెడల దయ, నీ సమస్యల యెడల ధైర్యంగా ఉండటమే విజయం. - గార్డన్

పందెంలో పరుగు తీయడంలోనే విజయం ఉంది కాని, పతకం గెల్చుకోవడంలో కాదు. - స్వామి చిన్మయానంద

నెమ్మదితనమూ, నిశ్చలత్వమూ విజయలక్ష్మి వద్దకు చేరుస్తాయి. -రాబర్ట్ లాయిడ్

పోరాటం కాదు, అంతిమ విజయమే మనకు కీర్తి కిరీటాన్ని తెచ్చి పెడుతుంది. -జార్జ్ హెర్బర్ట్

నీవు విజయ శిఖరాలను అధిరోహించడానికై ఇతరులను ఇబ్బందులు పెట్టనవసరం లేదు. -నెపోలియన్ హిల్

విజేతలు అందుకున్న శిఖరాలు హఠాత్తుగా ఎగిరి ఎక్కినవికావు. తోటివాళ్ళు నిద్రిస్తుంటే వాళ్ళు రాత్రంతా కష్టించి ఒక్కొక్క మెట్టు నడచి పైకి ఎక్కుతూ వెళ్ళినవే. -లాంగ్ ఫెలో

ఇతరులు తనపై విసిరిన ఇటుకముక్కలతో గట్టి పునాదిని నిర్మించగల్గినవాడే విజేత. -స్వామి చిన్మయానంద

అతను స్వయంనిర్మిత వ్యక్తి. తాను విజయం పొందలేకపోయినందుకు అతను ఎవరినీ బాధ్యులను చేయడు. -జోసఫ్ హెలర్

విజయానికి ఆవశ్యక సాధనాలు క్రమశిక్షణ, చురుకుదనం, అంకితభావం. -పి.ఓ. రోసెస్

విజయం ఎప్పుడూ నీ చుట్టూ పరిభ్రమిస్తుంది. కావాలనుకుంటే అది నీ సొత్తు. వద్దనుకుంటే పరుల సొత్తు. –ఫెర్న్

గొప్ప వ్యక్తిగా ఎదగాలంటే అప్పుడప్పుడైనా కొన్ని విజయాలు సాధిస్తుండాలి. -బెట్రాండ్ రస్సెల్

విజయం తథ్యం అన్న ఆత్మవిశ్వాసం ఉన్నవారిని విధిగా విజయం వరిస్తుంది. –వర్జిల్

కృతనిశ్చయానికి మరో పేరు విజయం. - నెపోలియన్

కొందరు విషయ పరిజ్ఞానం వలన, మరికొందరు కార్యనిర్వహణ వలన విజయం సాధిస్తారు. కాని చాలా కొద్దిమంది మాత్రం అది ఏమిటో తెలుసుకోవడంలో విజేతలవుతారు. -ఎల్బర్ట్ హబ్బర్డ్

ప్రతి ప్రతిబంధకంలోను ఒక అవకాశాన్ని చూడగల్గితే విజయం నీదే. -స్వామి చిన్మయానంద

విజయమనేది ఒక మజిలీ కాదు. అదొక నిరంతర యాత్ర. -బెన్ స్వీట్లండ్

వైఫల్యమనే అగాధాన్ని శోధిస్తే, విజయానికి దారి కనిపిస్తుంది. -థామస్ హార్డీ

సమయపాలన, స్పష్టత అనే అతి సగటు తల్లిదండ్రుల సంతానమే విజయం. - ఓ.యస్.మార్డెన్

చక్కని వ్యూహం, గొప్ప ఆలోచన లేనిదే విజయం అసాధ్యమని యుద్ధకళ మనకు నేర్పుతుంది. -నెపోలియన్

నేను సాధించిన విజయాల వెనుక రహస్యమొక్కటే-కష్టించి పనిచెయ్యటం.-టర్నర్

నీకు విజయమో, పరాజయమో కలిగించేది నీ చేతలే కాని, అదృష్టం కాదు, అవకాశం కాదు, గ్రహబలం కాదు. -శామ్యూల్ వి.కోల్

విజయానికి కారకులు కోకొల్లలుగా ఉంటారు కాని, అపజయం మాత్రం అనాధగా నిలిచిపోతుంది. -స్వామి వివేకానంద

వసంతంలాగే విజయం కూడా అందంగా ఉంటుంది. -జాన్

మెట్ల వరుసలు చూస్తూ కూర్చుంటే విజయం సాధించలేవు. అందుకే ధైర్యంతో ఎక్కడం ప్రారంభించు. -గాంధీజీ

నిన్నటి గురించి మథనపడకుండా, రేపటి గురించి భయపడకుండా ఆలోచించిన మనిషికి విజయం తథ్యం. -హోవర్డ్ పైల్

విజయం మనల్ని ఒకచోట నుంచి మరొకచోటికి తీసుకెళ్ళే ఎస్కలేటర్ కాదు. అది మనకై మనం మెట్లెక్కి వెళ్ళవలసిన నిచ్చెన వంటిది. -ఎడ్వర్డ్ పెయిలరన్

సులువుగా లభించే విజయం సంతృప్తికరంగా ఉండదు. కఠోర పరిశ్రమ ద్వారా వరించే విజయం మధురంగా ఉంటుంది. - హెచ్.డబ్ల్యు .బీచర్

విజయం అన్నది సామర్థ్యం కంటే ఉత్సాహం కారణంగానే లభిస్తుంది. మనసా, వాచా, కర్మణా పనిలో నిమగ్నుడైనవాడే విజయుడు అవుతాడు. -ఛార్లెస్ బక్స్టన్

పరుగెత్తేవాడు వెనక్కు చూడకుండా ఎలా పరుగిడతాడో, విజయంవైపు పయనించేవాడు కూడా వెనక్కు తిరిగి చూడకూడదు. -మేస్కియా

విజేత ఎన్నడూ విడిచి పెట్టడు, విడిచి పెట్టేవాడు ఎన్నడూ విజేత కాలేడు. -లాంగ్ ఫెలో

చేయవలసిన కార్యం విశదమైతే విజయం దాని వెన్నంటే వస్తుంది. -నెపోలియన్

ఒక ఆలోచన తీసుకోండి. దానినే మీ జీవితంగా భావించి, దానిని గురించి ఆలోచిస్తూ, కలలుకంటూ జీవించండి. అదే విజయానికి మార్గం. - మాక్స్వెల్ మాట్జ్

ఒక లక్ష్యంతో కృషిచేసే వ్యక్తి నేడు కాకపోతే రేపైనా విజయం పొందే అవకాశం వచ్చి తీరుతుంది. -బెంజమిన్ డిజ్రాయలి

లక్ష్యాన్ని మరువకపోవడమే విజయానికి కీలకం. -బెంజమిన్ డిజ్రాయలి

సాధనలేకుండా విజయాన్ని ఆశించడం, ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ప్రణాళికాబద్ధంగా వ్యవహరించే మనిషి ఒక గంటో, ఒక రోజో కాదు, జీవితాంతం విజయాలతో ఆనందంగా ఉంటాడు. -ఐజాక్ టైలర్
పంచేంద్రియాలపై విజయమే పూర్తి విజయం. -భగవద్గీత
జయించి పాలించాలి లేదా ఓడి సేవించాలి.-గోథే
సంప్రదాయ వ్యతిరేకంగా విజయం సాధించేకంటే, సంప్రదాయబద్ధంగా పరాజయం పొందటంవల్ల కీర్తి వస్తుంది.-జాన్ మేనార్డ్ కీన్స్
విజయాన్ని ఎలా సాధించాలో ఓటమి నేర్పుతుంది. -బి.ఆర్.అంబేద్కర్
పోరాడక పోవడంకన్నా, పోరాడి ఓడిపోవడమే మిన్న. -ఆర్డర్ హేగ్
విజయం బహిరంగ ఉత్సవం. పరాజయం ఏకాంత శవయాత్ర. -బెట్రాండ్ రస్సెల్
నీవుగనుక ఎక్కువకాలం జీవిస్తే ఓ సత్యాన్ని గ్రహించగల్గుతావు-ప్రతి విజయమూ పరాజయంగా మారుతుంది. - సైమన్ డి బొవైర్
విజయాల కంటే విజయవంతమైన ఓటములున్నాయి. - మాంటేగ్

విద్యార్థులు

ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులు, గురువు రెండు కళ్ళవంటివారు. ఆ ఇద్దరిలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేసినా విద్యార్థి జీవితం అంధకారమవుతుంది. -స్వామి వివేకానంద
మనిషికి స్వేచ్ఛ, దేశానికి స్వాతంత్ర్యం, పదానికి అర్థం ఎంత అవసరమో విద్యార్థికి నిఘంటువు అంత అవసరం. -ఎస్.రాధాకృష్ణన్
గురువును గౌరవించిన ప్రతి విద్యార్థి జీవితాన్ని జయించగలిగే సమర్థుడు. -టాగూర్
విద్యార్థుల ఆలోచనలు, ఆచరణలు క్రమశిక్షణా సహితంగా లేకపోతే వారి చదువంతా వృధా. -గాంధీజీ
ఈనాటి విద్యార్థులు 'విషయార్థు'లౌతున్నారు. -సత్యసాయి బాబా
పుస్తకాల పైనే ఆధారపడే వాళ్లు అత్యుత్తమ విద్యార్థులు కాబోరు. మహా అయితే, వారు వాటి నుండి విషయాన్ని సంపాదిస్తారు. మనిషి తన ఇంటిని తానే నిర్మించుకోవాలి. -జి.మాక్డొనాల్డ్
విద్యార్థి కామాన్ని జయించాలి. నాలుక తీపి మరచిపోవాలి. తనకొక అక్షరాన్ని ఉపదేశించినవారిని గురువుగా, దేవతా సమానునిగా పూజించాలి. -చాణక్యుడు

విధేయత

బలహీనుడు విధేయుడుగా ఉండలేడు. - రోష్ ఫోకాల్డ్

ఇతరులతో నిక్కచ్చిగా ఉండటానికి పాటుపడటం కన్నా, మనకుగా మనం విధేయులుగా ఉండటం మంచిదే గాక, కష్టమైనది కూడా. -ఆగ్నస్ రెప్లియర్

మంచి సేవకుడు అన్ని ఆజ్ఞలను పాటించడు. - షేక్ స్పియర్

పరిమితమైన విధేయత ప్రమాదకరమైంది, పూర్తి విధేయత మరింత భయంకరమైంది. - ఆస్కార్ వైల్డ్

విధేయత సకల సద్గుణాలకు తల్లి వంటిది. -సెయింట్ ఆగస్టీన్

శాసించే ముందు విధేయతగా ఉండటం నేర్చుకో. -సోలోన్

విధేయత విజయానికి అమ్మ, భద్రతకు భార్య. -ఎఛిలస్

విధేయత ద్వారానే అధికారాన్ని చలాయించే హక్కు లభిస్తుంది. - ఎమర్సన్

నిప్పు, నీరు మంచి సేవకులే కాని, చెడ్డ యజమానులు. -సర్ రోగర్

పటిష్ఠమైన ఆటవిక శాసనాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. అయితే, నిజమైన చట్టం ఒక్కటే విధేయతతో ఉంటుంది. - కిప్లింగ్

నియంతల పై తిరుగుబాటు చేయడమంటే, దేవునికి విధేయత ప్రకటించడమే.-జాన్ బ్రాడ్ షా

నేను ఎవరి రొట్టె తింటానో వాళ్ళ పాటనే పాడతాను. -జర్మన్ సామెత

అఖండమైన ఉత్సాహం, అపరిమితమైన ధైర్యం, అన్నింటికంటే పరిపూర్ణమైన విధేయత ఒక దేశాన్ని గాని, మనిషిని గాని పునరుజ్జీవింప చేస్తాయి. -స్వామి వివేకానంద

వినయం

వినయం స్వేచ్ఛను, సత్యాన్ని, మేధను హరిస్తుంది.-షెల్లీ

ప్రేమ, వినయాలు అన్నవి అసలైన మత సారాంశం. -లవటర్

వినయమే ఉత్తమ భూషణం, విజ్ఞతకు ప్రతీక. -భర్తృహరి

మతం యొక్క ప్రధమ, ద్వితీయ, తృతీయ -లక్షణం నిజానికి అన్ని లక్షణాలు ఏమంటే - నమ్రతయే. -ఆగస్టీన్

గొప్ప వ్యక్తి యొక్క ప్రధాన లక్షణం అతని నమ్రతయే. -రస్కిన్

నమ్రత అనేది పునాది, మాతృక, మూలం, వేరు, సుగుణాన్ని బంధించేది. -త్రిసోస్టమ్

అనాసక్తత అను కళను సంపాదించుకో. క్రమ పద్ధతిని పాటించే సుగుణాన్ని పూర్తిగా, క్షుణ్ణంగా చేసే లక్షణాన్ని, వీటన్నింటికీ మించి నమ్రతను నేర్చుకో. -సర్ విలియం ఓస్లర్

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మంచిది కాదు. కాని అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా ఉండడం చాలా గొప్ప విషయం. -సెయింట్ బెర్నార్డ్
వినయం ప్రతిభకు ప్రాణవాయువు. -పియరి వెరన్
వినయం కష్టసాధ్యం -ఎయరి కార్నీల్
ఐశ్వర్యవంతులు వినయంగా వుండటం చాలా కష్టం. -జేన్ ఆస్టిన్
వినయం ఒక బలహీనత, పిరికితనం కాదు. -ఇ. హెచ్.ఛాపిన్
విజ్ఞత, వివేకమూ తోడ్పడినప్పుడే బలానికి సార్థకత చేకూరుతుంది. -మిల్టన్
కాయలుకాచిన చెట్టుకొమ్మలు వంగి వేలాడుతుంటాయి. గొప్పవాడివి కావాలనుకుంటే వినయంగా, నిరాడంబరంగా ఉండాలి. -రామకృష్ణ పరమహంస
అనువుగాని చోట అధికుల మనరాదు, కొంచెంగా వుండటం తప్పుకాదు, కొండ అద్దంలో కొంచెంగా కన్పిస్తుంది గదా! -వేమన
ఈ విశ్వం నాకు అర్థమైందని గొప్పలు చెప్పను. అది నా శక్తికి మించిన విషయం. ప్రజలు వినయంగా ఉండాలి.-కార్లైల్
వింత స్వభావులుగా ఉండటానికి చాలామంది సిద్ధంగా ఉన్నారు కాని వినయంగా, నమ్రతగా ఉండటానికి ఎవరూ ఇష్టపడటం లేదు. -లా రోష్ ఫోకాల్డ్
ఎప్పుడూ వినయం అనే వస్త్రాలు ధరించి ఉంటే అందరి ప్రేమను, సహకారాన్ని పొందుతావు. -బార్బడోస్ అడ్వకేట్
వినయం లేనిచోట మనుషులు తమ విద్యను సదుపయోగం చేసుకోలేరు.- గాంధీజీ
వినయం ముందుకు పోవటానికి తోడ్పడుతుంది. అహంకారం వెనక్కు తోస్తుంది. -మావో
అహంభావాన్ని ఆసాంతం అంతమొందించటమే వినయం అవుతుంది. - గాంధీజీ

విప్లవాలు

విప్లవం ప్రజల వృత్తి. -మావో
సరస్సులో అగ్ని గుండం. ఇదే విప్లవ ప్రతీక. -ఐ.చింగ్
విప్లవం తన పిల్లలకు తానే జన్మనివ్వాలని అనుకుంటాను. -అడొనిస్
వర్గపోరాటం ద్వారానే విప్లవం వస్తుంది. - కారల్ మార్క్స
ప్రజలు చేసే పొరపాట్ల వల్ల కాక, ప్రభుత్వం చేసే పొరపాట్ల వల్లనే విప్లవం వస్తుంది. -గోథే
ఆధునిక విప్లవాలన్నీ అధికారాన్ని హస్తగతం చేసుకోవటంతో ముగిశాయి. -ఆల్బర్ట్ కామూ
అంటువ్యాధి వంటిది, మతమౌఢ్యానికి వ్యతిరేకంగా ఎలాంటి మూలాధారాలు చూపలేకపోవడంతో, జ్ఞానానికి అన్నింటికన్నా అదంటే మహాభయం. -ఎడ్మండ్ బర్క్

నిజాయితీ పరుడైన ఒక్క మూర్ఖుని మతమౌఢ్యం ఇరవైమంది దుర్మార్గుల సమిష్టి కృషి కన్నా ఎక్కువ హాని కలిగిస్తుంది.-ఫ్రిమ్

సముద్రమే పొంగినప్పుడు సమాజం పొంగకేం చేస్తుంది? జలమే ఉప్పొంగినప్పుడు జనం ఉప్పొంగకేం చేస్తారు? -సి.నారాయణ రెడ్డి

మూయించిన ఒక వీరుని కంఠం, వేయి గొంతుకల విప్లవ శంఖం. -శ్రీశ్రీ

ప్రతి విప్లవం మొదట ఒక వ్యక్తి మనస్సులో జన్మించిన ఆలోచనే. -ఎమర్సన్

అప్పుడప్పుడూ చిన్న చిన్న తిరుగుబాట్లు మంచివే. -థామస్ జఫర్సన్

విప్లవాలు ఎప్పుడూ వెనుకకు నడవవు. -సెవార్డ్

నేను ఒక ఉద్యమం నడపాలనుకుంటున్నాను కాని నా వైపు నిలబడే వాళ్ళు ఒక్కరూ లేరు. -ఆడ్రియన్ మిచెల్

విప్లవకారులంతా సంస్కర్తలౌతారు. సంస్కర్తలంతా విప్లవకారులౌతారు. - గాంధీజీ

మాకు గోడలు లేవు, గోడలు పగులగొట్టడమే మా పని, అలజడి మా జీవితం, ఆందోళన మా ఊపిరి, తిరుగుబాటు మా వేదాంతం. -శ్రీశ్రీ

విప్లవాలను టలాయించకూడదన్నది నా స్థిర అభిప్రాయము. - బెంజమిన్ డిజ్రాయలి

దురాచారాలను సరిచేయడమే సంస్కరణ. అధికార మార్పిడియే విప్లవం. -ఎడ్వర్డ్ బుల్వర్ లీ

విప్లవాల్లో స్వార్థ ప్రయోజనం తప్ప అన్నీ మరచిపోతాం. -నెపోలియన్

ఆర్థిక అసమానతలే విప్లవాలన్నింటికీ మూలకారణం. -అరిస్టాటిల్

విప్లవాన్ని ఒక అంగీకారానికి తండ్రిగా చెయ్యాలే కాని, రాబోయే విప్లవాలకు శిక్షణగా చూడకూడదు. -ఎడ్మండ్ బర్క్

విజయవంతమైన ప్రతి తిరుగుబాటు 'విప్లవం'గా పేర్కొనబడుతుంది. పరాజయం పాలైన ప్రతి తిరుగుబాటు విద్రోహంగా చిత్రించబడుతుంది. - డాక్టర్ ప్రిస్టి

లిఖితపూర్వకంగా రాజ్యాంగం ప్రసాదించిన హక్కును సంఖ్యా బలంతో మైనారిటీల హక్కులను కాలరాచినప్పుడు నైతికంగా అక్కడ విప్లవాన్ని సమర్థించాలి. –లింకన్

దిగువ స్థాయిలోనివారు సమానులు కావాలనీ, సమానులు ఉన్నత స్థాయికి ఎదగాలనీ తిరుగుబాటు చేస్తారు. అవే విప్లవాలకు కారణాలు. -అరిస్టాటిల్

మనం తిరుగుబాటు చేసే తరంలో కాక, వెనుకడుగు వేసే తరంలో ఉన్నాము. -డా||రాధాకృష్ణన్

ఉద్యమశీలురకు విసుగు, విరామం ఉండవు. -మేక్సిమ్ గోర్కీ

విప్లవాల యుగం మనది. విప్లవిస్తే జయం మనది. శ్రీశ్రీ

తీవ్రవాది అంటే తన రెండు పాదాలను గట్టిగా గాలిలో ఆనించినవాడు. -రూజ్వెల్ట్

విమర్శ

తమకు అన్యాయం చేసే పొగడ్తలకు ప్రాధాన్యమిస్తారే కాని, తమకు సహాయపడే విమర్శకు ఏ కొద్దిమంది విజ్ఞులో తప్ప అత్యధికులు ప్రాధాన్యమివ్వరు. - రోష్ ఫోకాల్డ్

ఎక్కువ ఫిర్యాదులు చేసే వారే అత్యధిక ఫిర్యాదులకు అర్హులు. -మాథ్యు హెన్రీ

నిన్ను గురించి ప్రజలు నీ వెనుక ఏమి చెబుతారో సమాజంలో నిజంగా నీ స్థానం అదే. - వి.డబ్ల్యు.హోవే

తమ శక్తికి మించిన విషయాలనన్నింటిని సగటు మనుషులు సాధారణంగా ఖండిస్తారు. - రోష్ ఫోకాల్డ్

ఉత్తమ కృతులతో తన ఆత్మ యొక్క సాహసకృత్యాలను వివరించేవాడే ఉత్తమ విమర్శకుడు. -అనటోల్ ఫ్రాన్స్

అవకాశం ఉన్నట్లయితే సమీక్షకులు కవులో,చరిత్ర కారులో, జీవిత చరిత్రలు రచయితలో అయిఉండేవారు. అయితే వాళ్లు ఒకటి రెండు చోట్ల తమ ప్రావీణ్యాన్ని పరీక్షించుకొని, చివరకు విమర్శకులుగా మిగిలారు. -కోలరిడ్జ్

ప్రపంచానికి తెలిసిన అత్యుత్తమమైన దానిని తెలుసుకొని ప్రచారం చేయడానికి , జరిగే నిరాసక్త కృషియే విమర్శ. -మాథ్యూ ఆర్నోల్డ్

విమర్శతో కూడినదే జీవితం. విమర్శే జీవం. -ప్లేటో

విమర్శలను ఎదుర్కొనేవారి బలహీనతే విమర్శలకు బలం ఇస్తుంది. -లాంగ్ ఫెలో

పురుగులు కుట్టేది వాటి మనుగడ కోసం కాని దురుద్దేశంతో కాదు. అలానే విమర్శకులు ఆశించేది మన రక్తాన్నే కాని నొప్పిని కాదు. -ఫ్రెడరిక్ విల్ హెల్మ్

నీరు, సబ్బు లేకుండానే మనల్ని విమర్శలతో శుభ్రపరచే విమర్శకుడిని మన ఇంటిలో కుటీరం వేయించి ఉంచుకోవాలి. -కబీర్

పరుగెత్తడం గురించి బోధించే కాళ్ళులేని వ్యక్తి విమర్శకుడు. - ఛానింగ్ పోలక్

అందరి హృదయాల దూరువాడు కవియైయుండ, కవి హృదయమున దూరువాడు విమర్శకుడు. -పానుగంటి లక్ష్మీ నరసింహారావు

విమర్శ నీకొక త్రాసు వంటిది. కత్తిరించడం వలన పూలమొక్కలు మరింత శోభాయమానం అయినట్లు, విమర్శ వలన మనం ప్రకాశిస్తాం. -స్వామి రామతీర్థ

విమర్శకుడు చేట వంటివాడు. తాలు గింజలనుండి శుభ్రమైన ధాన్యాన్ని విడదీస్తాడు. - మన్నవ గిరిధరరావు

కొందరు వ్యక్తులు రాత్రి విమర్శించిన విషయాన్ని ఉదయాన్నే పొగుడుతారు. తమ చివరి అభిప్రాయమే వాస్తవమని విశ్వసిస్తారు.-పోప్

ఖచ్చితంగా ఉండటం కన్నా విమర్శనాత్మకంగా ఉండటం సులభం. - బెంజమిన్ డిజ్రాయలి

నాటకం వ్రాయటం నీకు తెలియకపోయినా దానిని విమర్శించవచ్చు. బల్లలు చేయడం నీ వృత్తి కాకపోయినా బల్లను సరిగా చేయని వడ్రంగిని గద్దించవచ్చు. -శామ్యూల్ జాన్సన్

ఒక్కడే ఉన్నప్పుడు నీ మిత్రుడిని విమర్శించు. కాని నలుగురి మధ్య ఉన్నప్పుడు అతనిని మెచ్చుకో.-సైరన్

విమర్శ మనిషి మేధ పదునుకు పనికిరావాలి కాని, దూషణకు కాదు.-జాకీర్ హుస్సేన్

బురద చల్లకండి. మీరు ఉద్దేశించిన వారిపై అది పడకపోవచ్చు. కానీ మీ చేతులు మాత్రం బురద అవుతాయి. -పార్కర్

విమర్శ అంతులేని సముద్రం వంటిది. ఒకసారి అందులో దిగావా! బయటకు ఇంక రాలేవు. -స్వామి చిన్మయానంద

తనను తాను విమర్శించుకోవడం వివేకం. ఇతరులను విమర్శించడం అవివేకం. -అమ్మ

గోప్యంగా అభిమానించడం కన్నా బహిరంగంగా విమర్శించడం మంచిది. -బైబిల్

ప్రజానీకంలో అయిదోవంతు మంది ప్రతిదాన్నీ, ప్రతిసారీ వ్యతిరేకిస్తూనే ఉంటారు.-రాబర్ట్ కెనడి

నా జీవితమంతటా నేను లాభం పొందింది నన్ను విమర్శించే వాళ్ళనుంచే కాని, నన్ను అభిమానించే వాళ్ళనుంచి కాదు. మరీ ముఖ్యంగా, మృదువుగా, సాత్వికమైన భాషలో ఉన్న విమర్శల ద్వారా లాభించాను.-గాంధీజీ

విమర్శకుల గురించి మీ అభిప్రాయం ఏమిటని రచయితను అడగటం, కుక్కల గురించి స్తంభాన్ని అభిప్రాయం అడిగినట్లే ఉంటుంది. -క్రిస్టఫర్ హాంప్టన్

పోవలసిన దారి తెలిసినా, వాహనం నడపడం చేతకానివాడు విమర్శకుడు. - కెన్నెత్ టైసన్

పని చేసినా, చేయకపోయినా విమర్శించే వారు విమర్శకులు. -లోరెంజోడో

ఏ మలుపునూ రాయివేయకుండా వదలనివాడే నాటక విమర్శకుడు. - జి.బి.షా

ఒక చిన్న ఈగ పెద్ద గుర్రాన్ని కుట్టి, దానికి చికాకు కల్గిస్తుంది. అయినా పురుగు పురుగే, గుఱ్ఱము గుఱ్ఱమే. - శామ్యూల్ జాన్సన్

రచయితలో కన్నా, విమర్శకునిలో అల్పజ్ఞానం ఉండటం ప్రమాదకరం. -యుగేనే అయనిస్కో

మనం విమర్శల ద్వారా అభివృద్ధి చెందవచ్చు, కాని ప్రశంసల వలన నాశనం అవుతాము. -నార్మన్ విన్సెంట్ పీల్

ఐర్లాండ్ వాసులు చాలా మంచివారు. తోటివారిని గురించి ఎప్పుడూ నాలుగు మంచిమాటలు చెప్పరు. -శామ్యూల్ జాన్సన్

నిన్ను గురించి ఎవరైనా చెడ్డగా చెప్పడం వింటే నిన్ను నీవు సమర్థించుకోవద్దు. "అతనికి నా గురించి బాగా తెలియదులే. అతను చెప్పవలసిన చెడు ఇంకా చాలాఉంది నాలో" అనాలి. -ఎపిక్టేటస్

నాకెలాంటి దురభిమానాలు, అభిమానాలు లేవు. ప్రతి వాడినీ నేను సమానంగా అసహ్యించుకుంటాను. -డబ్ల్యు .సి.ఫీల్డ్స్

ఎవరైనా వెంటబడినపుడే నీలో చురుకుదనం అధికమౌతుంది. -ఖలీల్ జిబ్రాన్

ప్రతిమాటను, ప్రతి చర్యను పొగిడే వారిని గురించి పట్టించుకోకు. నీ పొరపాట్లను హెచ్చరించేవారి గురించి ఆలోచించు. -సోక్రటీస్

విమర్శకులు సంపన్నుల దుస్తులను తుడిచే బ్రష్‌ల వంటివారు. -ఫ్రాన్సిస్ బేకన్

విమర్శకులెవరో మీకు తెలుసా? సాహిత్యంలో, కళలలో పరాజయం పొందిన వారంతా విమర్శకులే. -బెంజమిన్ డిజ్రాయలి

ఎప్పుడూ ఫిర్యాదు చేయకు, ఎప్పుడూ వివరించకు. -బెంజమిన్ డిజ్రాయలి

ఎంతో తెలివైన విమర్శకుని కన్నా ప్రజలు తెలివైనవారు. -బాన్ క్రాఫ్ట్

పై అధికారుల్లో తప్పులు వెదకని ఉద్యోగిని ఎప్పుడూ నమ్మకూడదు. ఛర్టన్ కోలిన్స్

విమర్శనుంచి తప్పించుకోవాలంటే ఏ పనీ చేయవద్దు, ఏమీ మాట్లాడవద్దు,ఒక వ్యక్తిగానే ఉండవద్దు. -ఎల్బర్ట్ హబ్బర్డ్

విమర్శలకు భయపడకు. ఎదురుగాలిలోనే గాలిపటం పైకిలేస్తుంది. - ఫ్లెమింగ్

విముక్తి

'విముక్తి' అనే భావన ఎల్లప్పుడు ఎవరి ముందు జాగృతమై ఉన్నదో, అతడే ముక్తిని పొందుతాడు. -స్వామి వివేకానంద

విముక్తి ప్రభుత్వాలకు కాదు, ప్రజలకు రావాలి. -గాంధీజీ

విరోధి

నీకు శత్రువులు కావాలంటే ఇతరుల్ని అధిగమించు; మిత్రులు కావాలను కుంటే ఇతరుల్ని అధిగమించనివ్వు. -కాల్టన్

శత్రువుల్ని ప్రేమించాలని మన పురాణాలు ఘోషిస్తున్నాయి. అయితే, శత్రువు నిశ్చయంగా నీకు హాని చేయబూనినప్పుడు పోరాటానికి నీవు సిద్ధంగా ఉండు. -కురల్

నీ శత్రువుల్ని పరిశీలించు. వారే నీ తప్పుల్ని వెదుకుతుంటారు. -యాంటి స్టెథన్స్

నా ఆగర్భ శత్రువుకు స్నేహితులెవ్వరూ ఉండకూడదని, ఖాళీ పర్సు మించి మరేది ఉండరాదని మాత్రమే కోరుకుంటా. -నికొలస్ బైటాన్
శత్రువు మీద గెలుపు సాధించడం కన్నా శత్రుత్వాన్ని నిర్మూలించడం మిన్న. -గాంధీజీ
నా శత్రువులే నాకు చాలా ఉపకారులు. నా బలహీనతలను బహిరంగపరచి, నన్ను విమర్శిస్తూ, వారు నాకు మేలు చేస్తున్నారు. -వినోబాభావే
పగవాడే మంచి పాఠాలు చెబుతాడు. -మావో సే టుంగ్
బలవంతుడైన శత్రువును చూచి భీతి చెందవద్దు, బలహీనుడైన శత్రువును నిర్లక్ష్యం చేయవద్దు. -ఆంగ్ల సామెత
అతి ప్రమాదకరమైన శత్రువు మనమధ్యలోనే ఉన్నా ఎప్పుడూ పోల్చుకోలేము. - రోజాస్
విరోధం పాములాగా నేలమీద పాకే వ్యసనం. వ్యసనాలన్నింటిలో అది హీనమైనది. -హోవిడ్
నీ ఆలోచనలకన్నా, హీనమైనవాటిని నీ శత్రువుకైనా అంటగట్టవద్దు. -సర్ జేమ్స్ మాథ్యూబేరీ
విద్య, హాస్యం అనే రెండు విషయాలు విరోధభావాన్ని తగ్గిస్తాయి. - లారెన్స్.జె.పీటర్
నీ శత్రువును నిజంగా సతాయించాలంటే అతన్ని ఒంటరిగా, ప్రశాంతంగా వదిలివేయాలి. -అరబ్ సామెత
వేయిమంది స్నేహితులలో ఒక్కరిని కూడా వదలి పెట్టలేము. ఒక్క శత్రువు ఉన్నప్పటికీ అన్నిచోట్లా అతనే ప్రత్యక్షమవుతుంటాడు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్
ఇంటిలోని ఒక శత్రువుకంటే బయట శత్రువులు వందమంది మేలు. -అరబ్ సామెత
శత్రువు బలహీనుడైనప్పటికీ ఉపేక్షించకూడదు. అగ్ని కొంచెమైనప్పటికీ పెరిగి వనాన్నంతటిని దహిస్తుంది. -చాణక్యుడు
మన శత్రువులపట్ల మనకున్న అసహ్యం వల్ల వాళ్ళకంటే మనకే ఎక్కువ నష్టం జరుగుతుంది. -జె. పెట్టి సెన్
నీ శత్రువు కొరకు చితిని పెద్దగా చేయకు. అందులో పడి నీవే భస్మమయ్యే ప్రమాదం ఉంది. - షేక్ స్పియర్
శత్రువుచే బోధించబడటం మంచిది. -హోవిడ్
అణకువలేని భార్య, చదువురాని కొడుకు శత్రువులు. -సంస్కృత సూక్తి
చిన్న ముల్లైనా సరే కాల్లో ఉంటే సహించగలమా? -మహాభారతం
ఉపేక్షిస్తే చిన్న వ్యాధి కూడా చివరకు మరణానికి దారి తీస్తుంది. శత్రువును ఉపేక్షించినా అంతే. -మహాభారతం
స్నేహితులు యాభై మందైనా కూడా సరిపోరు. శత్రువు ఒక్కడైనా ఎక్కువే.-ఇటాలియన్ సామెత

నా శత్రువుల్ని కలశాను. వారంతా మనవారే. -ఆలివర్ హెజార్డ్ పెర్రి
ప్రవర్తనను బట్టి, అతని చూపుల్ని బట్టి మిత్రుల్ని ఎంపిక చేసుకుంటాము. అయితే శత్రువుల్ని ఎంపిక చేసుకోవడంలో అంత జాగ్రత్తగా వ్యవహరించలేము. -ఆస్కార్ వైల్డ్
తెలివిగల శత్రువు కంటే మూర్ఖుడైన అనుచరుడు ప్రమాదకారి. -పంచతంత్రం
పగతో బ్రతకడం, పాము న్న ఇంట్లో బ్రతకటం ఒక్కటే. -మహాభారతం

విలువ

నూతిలో నీళ్లు ఎండిపోయినప్పుడే వాటి విలువ తెలుస్తుంది. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
విలువైన వస్తువు విలువైనవారి దగ్గరుంటే దానికి మరింత విలువ పెరుగుతుంది.-స్వామి వివేకానంద
మనిషి విలువ తాను సృష్టించిన వస్తువులలో ఉంటుంది కాని పోగుచేసుకున్న సంపదలలో కాదు. -ఖలీల్ జిబ్రాన్
తన విలువను తెలుసుకోలేని వారు ఇతరుల విలువను తెలుసుకోలేరు. -శంకరాచార్య
ప్రతి వస్తువు యొక్క ధర మాత్రమే తెలిసి, ఏ మాత్రం దాని విలువ తెలియని వ్యక్తిని విరసుడు అంటారు. -ఆస్కార్ వైల్డ్
ఏదైనా యాంత్రికం కావచ్చు. కాని విలువలు మాత్రం కావు. -బెట్రాండ్ రస్సెల్
విలువ లేని జీవితం జంతు జీవితంతో సమానం. -నీతిశాస్త్రము

వివరణ

తగాదా ఒక విచిత్రమైంది. దానిని వివరించడం ద్వారా మనము దానిని నాశనం చేస్తాం. -ఆర్బీ షెరిడాన్
విజ్ఞానం బ్రహ్మ వలె అనంతమైనది. -సంస్కృత సూక్తి
నేను మనుషులను కాదు, వారి పద్ధతులను, ఒక వ్యక్తిని కాదు, ఒక సమూహాన్ని వర్ణిస్తాను. -హెన్రీ ఫీల్డింగ్
ఆయన వివరణను వివరిస్తాడని నేను ఆశించాను. -లార్డ్ బైరన్
సవరణ అవసరం లేనిది వివరణ. వివాహం దైనాన్ని నమ్మేవాడు మనుషుల్ని నమ్మి తీరాలి. -షేక్ స్పియర్
తన పెళ్ళి అయిన మరుసటి రోజున తన వయసు హఠాత్తుగా ఏడేళ్ళు పెరిగినట్లు పురుషుడు భావిస్తాడు. -బేకన్
ఆత్మ శాశ్వతం అని నమ్మినట్లుగానే, వివాహంలో కూడా నమ్మకం వుండాలి. –బాల్జాక్

వివాహం జూదం లాంటిది. అందులో పురుషులు తమ స్వేచ్ఛను, స్త్రీలు తమ సంతోషాన్ని కోల్పోతారు. - డి.రియర్స్

చిన్న చిన్న త్యాగాలను సంతోషంగా, ఇష్ట పూర్వకంగా చేస్తే వైవాహిక జీవితం సుఖప్రదంగా సాగుతుంది. -సెల్డన్

వివాదాలనే అడ్డంకులతో సాగే సుదీర్ఘ సంభాషణయే వివాహం.-ఆర్.ఎల్.స్టీవెన్సన్

పురుషులందరూ ఒప్పుకొనని, స్త్రీలందరూ ఒప్పుకునే ఏకైక అంశం పెళ్ళి. -ఆస్కార్ వైల్డ్

నిన్ను నువ్వు నాశనం చేసుకోదలచుకుంటే ధనవంతురాలైన అమ్మాయిని పెళ్ళి చేసుకో. - మిచెలేట్

జీవితంలో ఒక పర్యాయం ప్రతి పురుషుడు అవివేకి అవుతాడు. అయితే వివాహమైన తర్వాత తన జీవితాంతం అలానే మిగిలిపోతాడు. -విలియం కాంగ్రేవ్

పెళ్ళి పుస్తకంలో మొదటి అధ్యాయం పద్యంలోను, మిగిలిన అధ్యాయాలన్నీ గద్యంలోను ఉంటాయి. -బెవర్లీ నికోల్స్

పురుషులు ప్రేమించేటప్పుడు ఏప్రియల్ మాసంలా, పరిణయమాడేటప్పుడు డిసెంబరు మాసంలా ఉంటారు. మే మాసంలా ఉండే వధువులు భార్యలు కావడంతో ఇంక ఆకాశమే మారిపోతుంది. - షేక్ స్పియర్

నీ పూర్వీకులను, గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటే పొరపాటున కూడా ఇంక వివాహమాడవు. - ఇ.డబ్ల్యు.మంఫోర్డ్

వివాహమనేది సమాజంలో ఒక ప్రత్యేక స్థితి. దానిలో ఒక యజమాని, ఒక యజమానురాలు, ఇద్దరు బానిసలు- మొత్తం ఇద్దరు ఉంటారు. -ఆంబ్రూస్ బియర్స్

నూతన వధూవరులలో కన్పించే సంతృప్తి, వారి ముఖాల నుండి వెలువడే ప్రశాంతత నాకు చాలా అసహ్యకరంగా కన్పిస్తాయి. -చార్లెస్ లాంబ్

వివాహానికి పూర్వం స్త్రీ ఏడిస్తే, ఆ తర్వాత జీవితకాలం పురుషుడు ఏడుస్తాడు.-పోలెండ్ సామెత

వివాహానికి నిశ్చయ తాంబూలం పుచ్చుకోవడం నీరసమైన నాటికకు సరసమైన, ప్రవేశిక వంటిది. -విలియం కాంగ్రేవ్

ప్రేమ లేనందువల్ల గాక, స్నేహం లేనందువల్లనే వివాహాలు అసంతృప్తితో మగ్గి పోతున్నాయి. -నైట్కీ

వివాహం ఒక పదం కాదు, అదొక వాక్యం. - హెచ్.ఎల్.మెన్కెన్

వివాహమనే మహాసముద్రానికి ఇంతవరకు ఏ దిక్సూచి కనుగొనబడలేదు. -హెన్రిక్ హెయినీ

అసంబద్ధ పదార్థాలతోనే ఉత్తమ వివాహాలు తయారవుతున్నాయి. - థియోడర్ పార్కర్

ఒకే వ్యక్తితో ప్రతి రోజూ సరసాలాడుతూ ఉండాలంటే మనిషి నరాలు తెగిపోతాయి. -బెంజమిన్ డిజ్రాయలి

వివాహమాడటానికి స్త్రీని ఎంపిక చేసుకునేటప్పుడు ఒక మిత్రుణ్ణి ఎంపిక చేసుకున్నట్లుగా వ్యవహరించు. -జోసఫ్ జోబెరి

ఆత్మాహుతి చేసుకునే బదులు వివాహమాడడం ఉత్తమం. -బైబిల్

వివాహమాడడం, ఉరితీయబడడం విధి నిర్దేశితం. – షేక్స్పియర్

వివాహ సామ్రాజ్యం అంతా ఆనందమయంగా సాగుతుందని అతిగా ఊహిస్తూ, ఆత్మద్రోహం చేసుకోకు. వసంతంలో కూసే కోయిల గుడ్లు పొదిగేటప్పుడు మౌనముద్ర వహిస్తుందని గుర్తుంచుకో. -థామస్ ఫుల్లర్

పురుషునికి వివాహంతో బాధలు ప్రారంభం అవుతాయి. -నర్సరీ రైం

ప్రేమ లేకుండా పెండ్లి జరిగిన చోట, పెండ్లి లేకుండా ప్రేమ కూడా ఉంటుంది. -ఫ్రాంక్లిన్

వివాహ జీవితం సఫలం కావాలంటే ఇద్దరి సహకారం కావాలి. విఫలం కావడానికి ఒక్కరు చాలు. - హెర్బర్ట్ శామ్యూల్

ప్రేమలేని వివాహం వ్యక్తిని బాధిస్తే, వివాహంలేని ప్రేమ సంఘాన్ని బాధిస్తుంది. -బుచ్చిబాబు

పెళ్ళి ఒక అరిష్టమే. కాని, అదొక అవసరమైన అరిష్టం. -మేనాండెర్

పెళ్ళి చేసుకోవడం అంటే హక్కులను సగానికి సగం తగ్గించుకొని, బాధ్యతలను రెండింతలుగా పెంచుకోవడం. -ఆర్థర్ స్కో పెన్ హోవర్

సమాజంలో మొదటి బంధం వివాహం. వివాహంలో వేరే నీతి ఏమీలేదు. అది నిన్ను అవినీతి నుండి రక్షిస్తుంది. -బాబూరావ్ పటేల్

కొందరు వివాహమాడారు. అది చెడ్డది. మరికొందరు అంతకన్నా చెడ్డవైన ఇతర పనులు చేస్తారు. -రుడియార్డ్ కిప్లింగ్

పురుషులు, స్త్రీలను వివాహమాడటం- అలా ఎందుకు వివాహమాడుతున్నారో ఈ ప్రపంచానికి ఎప్పుడూ ఆశ్చర్యంగాను, అద్భుతంగాను ఉంటుంది. -లాంగ్ ఫెలో

ప్రేమించినచోట పెండ్లాడను, పెండ్లాడినచోట ప్రేమించలేను. -థామస్ మూర్

హృదయాలు కలసినప్పుడు చేతులు కలిపితే ఆ వివాహం కమనీయ అనుబంధం అవుతుంది.-జార్జి గ్రాండ్ విల్

వివాహంలో సంకట సమయం ఉపాహారం తీసుకునే సమయమే. -అలన్ పేట్రిక్ హెర్బర్ట్

వివాహం, ఉరి దైవనిర్ణయాలు. -జార్జి ఫర్కుహార్

వివాహంద్వారా ఆమె సంపదనంతటినీ కొల్లగొట్టాలన్న ఆయన ఆలోచన గౌరవనీయమైనది. - హెన్రీ ఫీల్డింగ్

వివాహ జీవితం గులాబీల పాన్పు కాదు, అదొక యుద్ధరంగం. -రాబర్ట్ స్టీవెన్సన్
లోకకళ్యాణానికి అధికంగా అవివాహితులు, సంతానహీనులే పాటుబడ్డారు. -బేకన్
ఒకడు వివాహం చేసుకోక నరకంలో ఉండిపోతే, మరొకడు వివాహమాడి మహమ్మారి వ్యాధులకు గురయ్యాడు. -రాబర్ట్ బర్టన్
స్త్రీలు దేవతలయినప్పటికీ, పెండ్లి మాత్రం దయ్యం లాంటిది. -లార్డ్ బైరన్
అత్త, ఆడబిడ్డ లేనిచోట మనువాడిన మగువదే మంచి పెళ్ళి. -స్పెయిన్ సామెత
మేము ఇరువురమూ కలసి ఉంటాం కాని, ఒకరు మరొకరిని నమ్మం. -బ్రాడ్బరీ మాల్కలమ్
ప్రేమ, పెళ్లికి సూర్యోదయం అయితే పెళ్లి, ప్రేమకు సూర్యాస్తమయం లాంటిది. - డిఫినోద్
తనకన్నా ఉన్నత స్థాయి వ్యక్తిని పెళ్లి చేసుకోవడం అంటే తన స్వేచ్ఛను అమ్ముకోవడమే. -మాసింజర్
వివాహానికి ముందు ఆమె మౌనముద్రలో ఉండేది. వివాహానంతరం ఆమె నాలుక బాగా పదునెక్కింది. -బెన్ జాన్సన్
వివాహంతో విసుగు చెందిన ఉన్నత వ్యక్తి తన భార్య మరణానంతరం మరొక స్త్రీని వివాహమాడడు. అనుభవం మీద ఆశ సాధించిన విజయం అది. -శామ్యూల్ జాన్సన్
విషాదాలన్నీ మరణంతో, ఆనందాలన్నీ వివాహంతో అంతమౌతాయి. -బైరన్
మగవాడు అలసట చెంది కుదుటబడ్డం కోసం పెళ్ళి చేసుకుంటే, ఆడది కుతూహలం కొద్దీ పెళ్ళి చేసుకుంటుంది. చివరికి ఇద్దరూ నిరాశ చెందుతారు. -ఆస్కార్ వైల్డ్
వీలైనంత త్వరగా వివాహం చేసుకోవడం స్త్రీకి, వీలైనంత ఆలస్యంగా వివాహం చేసుకోవడం పురుషునికి మేలు. -జార్జి బెర్నార్డ్ షా
వివాహం అనే సంబంధంలో స్త్రీ పురుషుల మధ్య స్వేచ్ఛ సమానంగాను, ఆధారపడడం పరస్పర సంబంధమైనదిగాను, విధేయత ఇచ్చి పుచ్చుకునేదిగాను ఉంటుంది.-లూయీ అన్నుచేర్
వివాహంలో విజయసాధనకు సరైన వ్యక్తిని కనుగొనడం కన్నా సరైన వ్యక్తిగా వుండడం ముఖ్యమైనది. -లలాండ్ ఫాస్టర్ ఉడ్
స్త్రీ పురుషుల మధ్య గల సంబంధాన్ని, కోరికలను చట్టబద్ధం చేయడానికిగాక, జాతిని పటిష్టపరచడానికి, దాని సంరక్షణకు, తల్లిదండ్రులు పిల్లల మధ్య అభివృద్ధి చేయబడిన సంబంధమే వివాహం. –విల్ డ్యూరాంట్
వివాహానికి మూలం కుటుంబమేకాని, కుటుంబానికి మూలం వివాహం కాదు.-వెస్టర్ మార్క్
తెలియనప్పుడు మెడలో వేయించుకొని, తెలిసిన తరువాత బాధపడడానికి గుర్తు మంగళసూత్రం. -రావూరు సత్యనారాయణరావు

వివాహం అనేది బుగ్గన పెట్టుకొనే చూయింగ్ గమ్ లాంటిది. అది మొదట్లో మధురంగా ఉండి, తుదకు రుచీపచీ లేని అంటుడు దినుసుగా మిగులుతుంది. - డా॥ డి.భాస్కరరెడ్డి

పెళ్ళి స్త్రీకి సాంఘిక భద్రతనిస్తుంది. పూలసంకెళ్ళలా కనిపించినా, పెళ్ళి పురుషుడి స్వాతంత్ర్యానికి యించుమించు ఇనుప సంకెళ్ళు తగిలిస్తుంది. - ఎ. తేజోవతి

వివాహంకాని పురుషుడు అరసున్నాతో సమానం. -జమ్ములమడక మాధవరామశర్మ

వివాహం ఒక విచిత్ర వ్యవస్థ. దానిలోపల ఉన్నవారు బయటకు వెళ్ళాలని ఆరాట పడుతుంటే, బైట ఉన్నవారు లోనికి వెళ్ళాలని ఉవ్విళ్ళూరుతుంటారు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

వివాహం ద్వారా మనిషి స్వార్థపరుడు, మందమతి అవుతాడు, తన నైతికతను క్రమంగా కోల్పోతాడు. -రాబర్ట్ లూయిస్ స్టీవెన్సన్

అత్యధిక దురాకర్షణను అత్యధిక అవకాశంతో కలుపుతుంది కనుకనే వివాహవ్యవస్థ ప్రజాదరణ పొందింది. -జార్జి బెర్నార్డ్ షా

వివాహం తొలుత కొద్దిగా అసహ్యంతో ప్రారంభించడం మంచిది. -ఆర్బీ షెరిడాన్

అన్ని వివాహాలకు పెద్ద విధాత. హృదయాలను కలిపే సంధాత. - షేక్ స్పియర్

వివాహంలో బాధలెన్నో ఉన్నాయి కాని, బ్రహ్మచర్యంలో ఆనందాలు లేవు.-శామ్యూల్ జాన్సన్

వివాహం తరచుగా తుఫానులో చిక్కుకున్న సరస్సులా ఉండవచ్చు కాని, బ్రహ్మచర్యం దాదాపుగా ఎప్పుడూ గుర్రాలు దొర్లే మురికి గుంట. -థామస్ పీకాక్

వివాహం ఒక సివిల్ ఒప్పందం లాంటిది. -జాన్ సెల్డన్

స్వర్గంలో వారు ఏమి చేస్తారో తెలియదు గాని, ఏమి చెయ్యరో మాత్రం చక్కగా వివరించారు. వారు వివాహమాడరని, అక్కడ వివాహవ్యవస్థ లేదని చెప్పారు. -జొనథాన్ స్విఫ్ట్

వివాహం చేసుకున్న యువకుని జీవితం వ్యర్థ జీవితం. - షేక్ స్పియర్

వివాహమాడదలచిన వారందరికీ నా సలహా ఒక్కటే -పెండ్లి చేసుకోవద్దు. -పంచ్

వివాహానంతరం మంచిగా ఉండటం మినహా మరేమీ ఉండదు- ఆత్మహత్యకు కూడా చోటుండదు. - రాబర్ట్ లూయిస్ స్టీవెన్సన్

వివాహమైన మిత్రుడు మిత్రుడు కాకుండా పోతాడు. -ఆంగ్లసామెత

తలలు బోడులైన తలపులు బోడులా? - వేమన

గాలి చిన్నమంటను ఆర్పివేస్తుంది, పెద్దమంటను ఎక్కువ చేస్తుంది. వివాహం కూడా అంతే. కొద్దిగా ఉన్న ప్రేమను అంతం చేస్తుంది, గాఢమైన ప్రేమను గాఢతరం చేస్తుంది.-రాబుటిన్ బస్సీ

మంచి స్త్రీతో వివాహం జీవితపు తుఫానులో హార్బరువంటిది. చెడ్డ స్త్రీతో వివాహం నౌకాశ్రయంలో తుఫాను వంటిది. -జె.పి.సెన్

వివేకం

చెప్పవలసింది ఉన్నది కనుక వివేకి మాట్లాడితే, ఏదో ఒకటి చెప్పాలని అవివేకి మాట్లాడతాడు. - ప్లేటో

మన ఆస్తిలాగానే మన వివేకం కూడా అదృష్టం యొక్క దయాభిక్ష మాత్రమే. -రోష్ ఫోకాల్డ్

శరీరానికి ఆరోగ్యం ఎలాంటిదో, ఆత్మకు వివేకం అలాంటిది. - రోష్ ఫోకాల్డ్

వివేకి ఎప్పుడూ అసాధ్యాల కొరకు ప్రయత్నించడు. -మాసింజర్

విజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించడమే వివేకం. విషయాన్ని తెలుసుకున్నంత మాత్రాన వివేకం అనిపించుకోదు. చాలా మందికి చాలా విషయాలు తెలిసినప్పటికీ, వారు పెద్ద అవివేకులుగానే రాణిస్తారు. తెలివిగల అవివేకిని మించిన పెద్ద అవివేకి మరొకడు ఉండడు. -స్పర్జియన్

తెలుసుకోవలసింది తెలుసుకోవడంలోను, చేయవలసింది చేయడంలోను నిజమైన వివేకం ఉంది. -హంఫ్రీ

వివేకం, నేర్చుకోవడం పర్యాయపదాలు కావు; అవి పరస్పర సహాయకారులే కాని, ఒక్కటే కావు. -జవహర్ లాల్ నెహ్రూ

వస్తువుల యొక్క సాపేక్ష విలువ తెలిసిన వాడే వివేకి. -విలియం రాల్ఫ్ ఇంగే

అందరికన్నా వివేకి ఒకడున్నాడు. అతనే ప్రతి ఒక్కడూ! -టాలిరండ్

మరణించేటప్పుడు చెయ్యాలని కోరుకునే కార్యక్రమాలను జీవించినప్పుడే నిర్వహించడానికి గాను వివేకానికి పుటం వెయ్యాలి. -జరిమి టేలర్

కొందరు వివేకులు కాగా, మరికొందరు వేరే విధమైన వారు. -స్మాలెట్

భవిష్యత్తులో జరుగబోయే అనిశ్చిత సంఘటనలను గురించి భయపడనివాడు, ఆశపడనివాడే వివేకి. -అనటోల్ ఫ్రాన్స్

వివేకంలేని ధైర్యం పిచ్చి వంటిది. –గుడ్‌రిక్

అత్యధికమైన వివేకాన్ని కలిగి ఉండటమే అవివేకం. – కాల్టన్

చేతనైతే ఇతరులకన్నా వివేకిగా ఉండు. అయితే, ఆ విషయం మాత్రం వారితో చెప్పకు. -లార్డ్ ఛెస్టర్ ఫీల్డ్

ఉత్తమ లక్ష్యాలను ఉన్నత మార్గాలద్వారా సంపాదించడమే వివేక లక్షణం. -ఫ్రాన్సిస్ హచ్చేసన్

అన్నిమెట్లూ ఒకేసారి ఎక్కాలనుకునే దానికన్నా, ఒక్కో మెట్టు ఎక్కాలనుకోవడమే ఉత్తమం.-కృష్ణీ

తనకు దొరికిన అవకాశాలకన్నా, ఎక్కువ అవకాశాలను ఏర్పరచుకొనేవాడే వివేకి. -జార్జి హెర్బర్ట్
భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే వివేకం. -స్వామి వివేకానంద
తెలివైన వ్యక్తి ఇతరుల తప్పిదాల నుండి తనను తాను సరిదిద్దుకుంటాడు. -పబ్లియస్ సైరస్
వివేకులు శత్రువుల నుంచి కూడా నేర్చుకుంటారు. -అరిస్టాఫనేట్
ఒకే సరస్సులో ఆహారం తీసుకున్నా హంస ముత్యాల కోసం, కొంగ చేపల కోసం వెదుకుతాయి. -కబీర్
అజ్ఞాని తన ఇంటిలోనే గౌరవింపబడతాడు, సంపన్నుడు తన గ్రామంలో కీర్తింపబడతాడు, సామ్రాట్టు తన సామ్రాజ్యంలో కొలవబడతాడు, వివేకవంతుడు ఎల్లవేళలా, ఎల్ల ప్రదేశాలలో పూజింపబడతాడు, గౌరవింపబడతాడు. -ప్రాచీన సూక్తి
శత్రుబలం అధికంగా ఉన్నప్పుడు మూర్ఖంగా తలపడి అపజయం పొందటంకంటే, యుక్తితో సంధి చేసుకోవటం మంచిది. -కొసరాజు
నేను మార్చలేని పరిస్థితులను స్వీకరించే నిర్మలత్వాన్ని, మార్చగలిగిన పరిస్థితులను మార్చగలిగే ధైర్యాన్ని, ఈ రెండింటి మధ్యగల భేదాన్ని తెలుసుకోగల వివేకాన్ని నాకు ప్రసాదించు ప్రభూ. -డా॥ రైన్ హూల్డ్ నైబుహోర్
వివేకవంతుడికి ప్రతిరోజూ ఒక కొత్త జీవితమే. -ఎమర్సన్
ఇంత నేర్చుకున్నానన్న గర్వం విద్యకుంటుంది, ఇంతకు మించి నేర్చుకోలేదన్న వినయం వివేకానికుంటుంది. -విలియం కౌపర్
ఒకసారి వివేకం కోల్పోయినవారి పతనం రకరకాలుగా సాగుతుంది. -భర్తృహరి
వివేకాన్ని వెతుకుతున్నంతవరకు మనిషి తెలివిగానే వుంటాడు. అది దొరికిందని అనుకోగానే మూర్ఖుడవుతాడు. –టాల్మడ్
వివేకపు సూత్రాలను తెలుసుకొని, జీవితంలో ఆచరణలో పెట్టనివ్యక్తి పొలం దున్ని, విత్తనాలను నాటని రైతులాంటివాడు. -సాధి
వివేకం ఉంటే మరే రక్షణ అక్కరలేదు. -జువెనల్
వివేకి తన అజ్ఞానాన్ని అంగీకరిస్తాడు. అవివేకి అన్నీ తెలుసునంటాడు. -సిమ్మన్స్
వివేకి కష్టమైన విషయాలను సులభం చేస్తే, అవివేకి సులువైన విషయాన్ని క్లిష్టంగా మారుస్తాడు. –రోస్పాల్
ఒక రూపాయి జ్ఞానాన్ని ఉపయోగించడానికి పది రూపాయల వివేకం అవసరమౌతుంది. -పర్షియన్ సామెత
విజ్ఞత, వివేకం తోడ్పడినప్పుడే బలానికి సార్థకత.-మిల్టన్

ఒక ఉన్మాది కర్ర తీసుకొని గదిలోకి వస్తే, అతనిని చూసి జాలిపడాలన్నది నిజమే కాని, ముందుగా మన గురించి జాగ్రత్తపడాలిగదా! కనుక అతన్ని కొట్టిపడేసి, తర్వాత జాలిపడాలి. -శామ్యూల్ జాన్సన్

కర్మలో అకర్మను, అకర్మలో కర్మను గాంచగలవాడు వివేకి. -భగవద్గీత

చెక్కతో చేసిన చెంచా ఆహారపదార్థంలోని మాధుర్యాన్ని గ్రహించలేనట్లే, వివేకం లేకపోతే విద్యావంతుడైనా జీవిత ప్రయోజనాన్ని అర్థం చేసుకోలేడు. -సంస్కృత సూక్తి

హద్దులు దాటిన వివేకం పాపంతో మాసిక వేయబడగా, సరిదిద్దబడిన పాపం వివేకంతో మాసిక వేయబడుతుంది. - షేక్ స్పియర్

వివేకంతో మంచి చెడ్డలు తెలుసుకోవచ్చు. ఎవరంతట వారు మంచిని అనుసరించలేరు. -హెలెన్ కెల్లర్

వివేకహీనులకు ఎక్కడైనా సంపద స్థిరంగా వుంటుందా? -మహాభారతం

దూరదృష్టి, నిగ్రహం, ధైర్యం, సదాచారం అన్నవి వివేకవంతుని సుగుణాలు. -కింగ్ ఆల్ ఫ్రెడ్

ఏది ధర్మమో అది మాత్రమే చెబుతాడు వివేకవంతుడు. ఏది అధర్మమో అదే చెబుతాడు అల్పుడు.-కన్ఫ్యూషియస్

మధ్యగుండా మహా భద్రంగా పోవచ్చు. -వోవిడ్

వివేకం పాలించే చోట, శాంతి పుష్కలంగా లభిస్తుంది. - గాంధీజీ

విశ్రాంతి

పని ఎక్కువ వున్నవానికి విశ్రాంతి ఎక్కువ. -19వ శతాబ్దపు సామెత

నీ అభిమతం ప్రకారం మలచబడేది విశ్రాంతి. అది నీకు గొప్ప వరం కావచ్చు లేదా భయంకరమైన శాపం కావచ్చు. దాని లక్షణాన్ని నువ్వు నిర్దేశిస్తే, ఆ లక్షణం నిన్ను నిర్దేశిస్తుంది. –వాల్టర్ బి పిట్కిన్

రాజ్యాలు జయించిన వానికన్నా విశ్రాంతి తీసుకునేవాడే మిన్న. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

దేనికీ అతుక్కుపోకుండా విశ్రాంతి తీసుకోవడమన్నది ఆనందానికి మూల హేతువు. తొట్రుపాటు లేకుండా ఉండటమే జీవిత వికాసానికి ముఖ్యం. -బొవీ

తొట్రుపాటుతనం, వివేకం కలసి ఏ వ్యక్తిలోను కన్పించవు. జ్ఞానం మనసుకు విశ్రాంతి ఇచ్చే ఔషధం. -లవటర్

మనం ఎంత ఎక్కువగా చేస్తే, అంతకన్నా మరింత ఎక్కువగా చేయగలం. మనం ఎంత పని ఒత్తిడితో ఉంటే అంతకన్నా ఎక్కువ విశ్రాంతిని పొందగలుగుతాం. -హాజ్లిట్

కళ్ళకు రెప్పలున్నట్లే, పనికి విశ్రాంతి ఉండాలి. -రవీంద్రనాద్ టాగూర్

విశ్రాంతి తీసుకో, తుప్పు పట్టిపో. -స్వామి చిన్మయానంద
పూర్తి విశ్రాంతిగల వ్యక్తిని పూర్తిగా విశ్వసించలేము. -హన్నమోర్
విశ్రాంతి సమయాన్ని తెలివిగా సద్వినియోగపరచడమన్నదే నాగరికత మనకు ప్రసాదించిన ఆఖరి వస్తువు. -ఆర్నల్డ్ టూయిన్‌బి
అభిరుచులు విశ్రాంతిని అందించగలుగుతాయి. -మర్జోరీ బెల్టన్
విశ్రాంతి దినాలన్నీ అంతులేని అనుకరణలతోనే ముగుస్తాయి. -విలియం వర్డ్స్ వర్త్
పసిపాప నిద్రపోయినంత సేపు ఎక్కువ విశ్రాంతి తీసుకునేది ఆపాప తల్లియే. -పి.హెర్నాండేజ్
విశ్రాంతి చినిగిన గుడ్డకు తగిన సమయంలో మాసిక వేసినట్లుంటుంది. - గాంధీజీ
ఔషధాలన్నింటిలో ఉత్తమమైనవి విశ్రాంతి, ఉపవాసం. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
యుద్ధం తర్వాత శాంతిలాగ, తీరిక లేకుండా పని చేయడం తర్వాత తీరికగా ఉండటం నిజమైన విశ్రాంతి. -శామ్యూల్ జాన్సన్
అత్యధిక విశ్రాంతి మెదడును తుప్పు పట్టిస్తుంది. -సర్ వాల్టర్ స్కాట్

విశ్వాసం

మనుషుల్లో వుండనిది, జంతువుల్లో ఉండేది విశ్వాసగుణం. -రుక్మిణిదేవి అరండేల్
వాణిజ్యంలో విజయానికి విశ్వాసం ప్రముఖపాత్ర వహిస్తుంది. -పార్టన్
తోడేలు మచ్చిక, గుఱ్ఱం ఆరోగ్యం , పురుషుని ప్రేమ, వెలయాలి ప్రతినను విశ్వసించే వారు పిచ్చివారే. - షేక్ స్పియర్
మనుషులనెప్పుడూ విశ్వసించని వారికన్నా, విశ్వసించే వారే తక్కువ తప్పులు చేస్తారు.-కవోర్
శ్రద్ధ నమ్మకం కాదు. అది పరవస్తువును గూర్చిన విషయగ్రహణ ప్రకాశం.-స్వామి వివేకానంద
దేనినైతే తీవ్రంగా అభిలషిస్తామో, దానినే అతి త్వరలో విశ్వసిస్తాము. -ఎడ్వర్డ్ యంగ్
ఒక వ్యక్తిని నీవైపు తిప్పుకోవాలనుకుంటే, నువ్వు అతని మిత్రుడవని ముందుగా అతనిని నమ్మించాలి. -అబ్రహం లింకన్
మానవజాతి పట్ల విశ్వాసం పోగొట్టుకోరాదు. మానవజాతి ఒక సముద్రం వంటిది. అందులో కొన్ని మలిన బిందువులున్నంత మాత్రాన మొత్తం సముద్రం మలినం కాదు. -డేనియన్ స్కోర్
మనకు తెలియని వారెప్పుడూ మనల్ని మోసం చేయలేరు గనుక వారిని మనం తప్పకుండా నమ్ముతాము. -శామ్యూల్ జాన్సన్

అర్థం చేసుకోవడం కోసం నేను నమ్ముతాను. -నిరాద్ సి.చౌదరి

నీ నమ్మకాల ద్వారా నిన్ను అర్థం చేసుకోవచ్చని గుర్తు పెట్టుకో, ఈ నమ్మకంలోనే శక్తి రహస్యం ఉంటుంది. –బుల్వర్

అన్నింటినీ నమ్మే వ్యక్తులంటే నాకు భయం.-షిప్లే

మనకు ఇష్టమైనదాన్ని మనం వెంటనే నమ్ముతాం కాబట్టి మనల్ని మనం మోసం చేసుకోవటం సులభం. –డెమొస్తెన్స్

ప్రపంచంలో మనం పూర్తిగా ఖండించలేని, పూర్తిగా నమ్మలేని గొప్ప సత్యాలు అనేకం వున్నాయి. -జె.డబ్ల్యు. అలెగ్జాండర్

ఉదాత్తమైనది అని నువ్వు అనుకున్న దానిని వెంటనే విశ్వసిస్తావు. -టెరెన్స్

మనిషి మీద నమ్మకం పోగొడుతూ, దేవుడి మీద ప్రమాణం చేయమంటారెందుకు? -చెరబండరాజు

విశ్వాసం యొక్క శక్తి అనంతం. అది మహాగిరులను కదుపగలదు, మహోదధులను కుదుపగలదు, దావాగ్నులను ఆర్పగలదు. -కొల్లిపర పాండురంగారావు

తన పై విశ్వాసం లేని వారిని నమ్మకూడదు, విశ్వాసం ఉన్న వారిని కూడా అతిగా నమ్మకూడదు. -చాణక్యుడు

పక్షులు ఎగరడానికి, మనం ఎగరలేకపోవడానికి కారణం వాటికి రెక్కలున్నాయి. విశ్వాసం ఉండడం అంటే రెక్కలు ఉండడమే. -జే.యం. బారీ

పనులు చేయని విశ్వాసం మరణించిన దానితో సమానం. -బైబిల్

జీర్ణించుకోలేనన్ని నమ్మకాలను ఎవ్వరూ మింగకూడదు. - హేవలాక్ ఎల్లిస్

చూడకపోయినప్పటికీ నమ్మగలిగేవారు ధన్యజీవులు.-బైబిల్

నిరూపించలేని దానిని విశ్వసించాలి. -టెనిసన్

ప్రతి పండుకు ఒక పువ్వు కారణమైనట్లే, ప్రతి మంచి పనికి ఒక విశ్వాసం కారణమౌతుంది.-వేట్లీ

నమ్మకం ఉన్నవాడెప్పుడూ బలవంతుడే. నమ్మకం లేనివాడు దుర్బలుడు. గట్టి నమ్మకాల వల్లనే పనులు జరుగుతున్నాయి. సంకల్పబలంగల వ్యక్తిని సందేహాలు బాధించవు. -జేమ్స్ క్లార్క్

విశ్వాసం లేనివారికి శాంతి, శాంతిలేనివారికి సుఖం లభించదు. -బార్బడోస్ అడ్వకేట్

విశ్వాసం నెమ్మదిగా పెరిగే మొక్క వంటిది అయితే యౌవనం భోళాతనానికి ఋతువు వంటిది. -విలియం పిట్

అనుమానాన్ని సృష్టించలేని విశ్వాసం మరణించిన విశ్వాసం వంటిది. -యునాముసో

ఒక విశ్వాసం కొరకు మరణించడంకన్నా దాని పరిరక్షణకై జీవించడం కష్టం.-డబ్ల్యు .ఎం.థాకరే

అవసరంలో ఆదుకునేది సంకల్పం ఒక్కటే. - షేక్ స్పియర్

నాకు కొంచెం నమ్మకమిస్తే ఏదైనా చేస్తాను. నమ్మకం లేని బొందె ఖాళీ సిగరెట్ - టిన్.

నమ్మకం లేని హృదయం పుల్లలు లేని అగ్గి పెట్టె. నమ్మకం లేని బ్రతుకు కాలిన సిగరెట్ బూడిద.-బైరాగి

ఆరోగ్యం, ఆనందం, సక్రమమైన ఆలోచనలు నమ్మకం పైనే ఆధారపడి ఉంటాయి. -గోల్డెన్ పోవెల్

విశ్వాసం అనేది తెల్లవారుఝామున కిలకిలారావం చేసే పక్షి వంటిది. -టాగూర్

పరస్పర విశ్వాసం ద్వారానే గొప్పపనులు, గొప్ప పరిశోధనలు జరుగుతాయి. -హోవర్

మనపట్ల మనకు ప్రగాఢమైన నమ్మకం ఉంటే, ప్రపంచంలో ఎవరు ఏమనుకుంటున్నా మనకు ఇబ్బంది ఉండదు. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

విశ్వసించు - కొన్ని సంవత్సరాల తర్వాత..- హొరేస్

నీవు చూడని దానిని విశ్వసించటమే విశ్వాసం. నీవు విశ్వసించని దానిని చూడ గలగటమే దాని బహుమానం. -స్వామి చిన్మయానంద.

విశ్వాసం కలవారి వీనులకు విందైన శబ్దం ఏసుక్రీస్తు. -జాన్ న్యూటన్

అతిగా నమ్మడంవల్ల మోసపోవచ్చు కాని, నమ్మకమే లేకుండా బతకటం దుర్భరం. -క్రేన్

మనిషికి నమ్మకమే ఆత్మ. అది ఒకసారి మరలిపోతే, తిరిగిరాదు. -పబ్లియస్ సైరస్

విశ్వాసం కాని, భక్తిగాని లేకుండా పనిచేయటం సువాసనలు వెదజల్లలేని కృత్రిమ పుష్పం వంటిది. -స్వామి చిన్మయానంద

మంచి పనులన్నింటికి నమ్మకమే పునాది. -డేనియల్ విల్సన్

విశ్వాసం అదృష్టంకంటే గొప్పది. పట్టుదలగల మనిషి అదృష్టం కోసం ఎదురు చూడడు. -జవహర్‌లాల్ నెహ్రూ

ప్రతి ఒక్కరినీ నమ్మడం ఎంత పొరపాటో, ఏ ఒక్కరినీ నమ్మకపోవటమూ అంతే. -బట్లర్

మనస్ఫూర్తిగా, దీక్షతో ఏది విశ్వసిస్తే అదే జరుగుతుంది అన్నది నగ్నసత్యం. నీ విజయం నీ అకుంఠిత విశ్వాసంమీద ఆధారపడి ఉంటుంది. -సుభాష్ చంద్రబోస్

కేవలం ఆసక్తికల 99 మంది వ్యక్తులలో విశ్వాసం గల ఒక్క వ్యక్తి సమానం. -జె.యస్.మిల్

నమ్మకంతో బయలుదేరిన వ్యక్తి అనుమానంతో ముగిస్తాడు. అనుమానంతో బయలుదేరడానికి అంగీకరిస్తే నమ్మకంతో ముగిస్తాడు. -ఫ్రాన్సిస్ బేకన్

ఎదురుచూచే వస్తువుల సారాంశం, చూడని వస్తువులకు సాక్ష్యం, విశ్వాసం. -బైబిల్

ప్రేమించబడడంకన్నా విశ్వసించబడడం శ్రేష్టమైన ప్రశంస. -జార్జి మాక్డొనాల్డ్
నమ్మకం లేని జీవితం సరిగా రాని లెక్క, జవాబు లేని పొడుపుకథ, నక్షత్రం లేని రాత్రి, అర్థం లేని కథ, గమ్యం లేని ప్రయాణం వంటిది. -ఆల్బర్ట్ ఆర్స్ బర్న్

వీడ్కోలు

నీ పరోక్షంలో నిన్ను గురించి తలచడానికి ప్రేమపూర్వక మాటలు చెప్పిన తర్వాతనే వీడ్కోలు తీసుకోవాలి. జీవితంలో బహుశా అతనిని మరెప్పుడూ కలవకపోవచ్చునేమో అని అనుకోవాలి. –జీన్ పాల్ రిక్టర్
కలుసుకోవడం, తెలుసుకోవడం, ప్రేమించడం, వీడ్కోలు పలకడం - పెక్కు మానవ హృదయాల జాలి కథ ఇదే. – కోలరిడ్జ్
శుభరాత్రి అని వీడ్కోలు పలకడం మధురమైన బాధలాంటిది. కనుక తెల్లవారిందాకా శుభరాత్రి అని చెబుతూనే ఉంటాను. - షేక్ స్పియర్

వీరత్వం

ప్రతీకారాన్ని తీర్చుకోవడం కాదు, దాన్ని భరించడమే వీరత్వం. - షేక్ స్పియర్
విచక్షణ లేని వీరత్వం రాణించదు. - షేక్ స్పియర్
మీ దేశానికి వీరుల అవసరం వుంది. అందుకే వీరులుకండి. -స్వామి వివేకానంద
వీరులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడితే, పిరికిపందలు ప్రాణాలకోసం పోరాటాన్ని పణంగా పెడతారు. -సుభాష్ చంద్రబోస్
శత్రువుని స్నేహితునిగా చేసుకోగలిగిన మానవుడే వీరుడు. -ఇందిరాగాంధీ
చావటానికి ధైర్యం కలిగివుండటం అన్నిటికంటే గొప్ప వీరత్వం. - గాంధీజీ
వృద్ధాప్యం పెద్దల బుద్దులు పెడ తలపడతాయి. -చార్లెస్ డికెన్స్
వృద్ధుల బుద్ధులు సంచలించవే! -మహాభారతం
వృద్ధులు ఎలా అవుతాము అన్నది తెలుసుకోవడం విజ్ఞత యొక్క అద్భుత క్రియ. జీవనకళలోని అతి కష్టమైన అధ్యాయాలలో అది ఒకటి. -అమియల్
మరొకదారిలో పయనించి మనం వృద్ధులం కాలేము. -మార్క్ ట్వైన్
వృద్ధులు కావడం ఎలా అన్నది కొందరికే తెలుస్తుంది. –లా రోష్ ఫోకాల్డ్
వృద్ధాప్యం నాకన్నా ఎప్పుడూ పది హేనేళ్ళు పెద్దది. -బెర్నార్డ్ బరూక్
నీవు వృద్ధుడిగా ఎదగవు. ఎదగటం మానివేసినప్పుడు వృద్ధుడవు అవుతావు.-జూల్స్ రోస్టాండ్

వయసుతోపాటు మానసిక పరిణతి సాధించని వ్యక్తులకు వృద్ధాప్యం శాపం వంటిది. - ఠోలక్

వ్యాయామం సక్రమంగా చేసే వారి పై వృద్ధాప్యం ఉన్నట్లుండి దండయాత్ర జరపలేదు. – చరకమహర్షి

వృద్ధులు కలలు కంటూ ఉంటే, యువకులు దూరదృష్టితో వ్యవహరిస్తారు.- పాత నిబంధన

మనిషి ఊహించడానికి కూడా ఇష్టపడని అనేక సంఘటనల్లో వృద్ధాప్యం ఒకటి. -లేవ్ ట్రాటీ

కొందరు పుట్టుకతోనే వృద్ధులు, మరికొందరు వృద్ధాప్యం వచ్చినా యువకులే. సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నంతకాలం మనం యువకులమే. -ట్రయాన్ ఎడ్వర్డ్స

అనేక విషయాలు తెలుసుకోవటం ద్వారా క్రమంగా నేను వృద్ధుడనయ్యాను. -సోలాన్

ముసలివారిని, తోకచుక్కలను గౌరవించటానికి నాకు ఒకే కారణం కన్పిస్తుంది- వారి పొడుగాటి గడ్డాలు భవిష్యత్తును గూర్చి చెబుతాయన్న టక్కరితనం. -జొనథాన్ స్విఫ్ట్

గతస్మృతులు మనిషిని వృద్ధునిగా, బాధితునిగా మారుస్తాయి. -జార్జి బెర్నార్డ్ షా

తెల్లజుట్టుతో బాటు ఆడంబరం పెరిగినప్పటికీ సామర్థ్యం మాత్రమే కలకాలం జీవిస్తుంది. - షేక్ స్పియర్

విసుగు పుట్టించే అతను వృద్ధుడు, అతన్ని చూస్తే స్మశానం కూడా ఆవలిస్తుంది. -సర్ హెర్బర్ట్ బిట్రీ

పక్షవాతం, ఉబ్బసంతో పాటు మందు లేని మరో జబ్బుంది- అదే వార్ధక్యం. -జాన్సన్

యౌవనంలో మనమే కష్టాల్లోకి దూకుతాం. వృద్ధాప్యంలో కష్టాలే మనలోకి దూసుకువస్తాయి. -జోష్ బిల్లింగ్స్

గత కాలమే బాగున్నదనిపించడం వృద్ధాప్యపు చిహ్నం. -జి.కృష్ణ

యువకులు వృద్ధులకు షాక్స్ ఇచ్చి కాలంతో పాటు నడపాలి. -జార్జి బెర్నార్డ్ షా

తమకు ఏంకావాలో వృద్ధులకు తెలుసు. యువకులు బాధతో, అగమ్యగోచరంగా ఉంటారు. -ఎల్.పి.స్మిత్

వృద్ధాప్యంలో విజ్ఞులుగా ఎదిగిన మానవులు, దయ్యాలు మిగిల్చిన వాటిని దైవానికి త్యాగం చేస్తారు. -పోప్

ఎవరైనా గతస్మృతులు చెప్పడం ప్రారంభిస్తే అతడు వృద్ధుడైనట్లు లెక్క. -బెంజమిన్ డిజ్రాయలి

చిరకాలం జీవించాలని అందరూ కోరుకుంటారు. కాని, ముసలివాళ్ళం అవ్వాలని మాత్రం ఎవరూ కోరుకోరు. -జొనథాన్ స్విఫ్ట్

వృద్ధాప్యంలో కూడా సుఖాలున్నాయి. అవి మామూలు సుఖాలకు భిన్నమైనవి కావచ్చు కాని, యౌవన సుఖాలకు ఏమాత్రం తీసిపోనివి. -సోమర్ సెట్ మామ్

వృద్ధాప్యం అంటే చేయని నేరానికి శిక్ష అనుభవించడం. -ఆంథోనీ సావెల్

అందరికీ చివరి అంకం, అద్భుతమైన చరిత్రకు చరమాంకం. మరోసారి వచ్చే బాల్యం , పళ్ళు, కళ్ళు, రుచి వంటివేమీ తెలియని స్థితి వృద్ధాప్యం. - షేక్ స్పియర్

వయసు పైబడితే వృద్ధులు అవుతారు కాని, ఋషులు కాలేరు. -ఆర్షధర్మం

వృద్ధునిగా ఎదగకుండా నీవు సాయం చేయలేవు. వృద్ధ మనస్సును పెంచుకోడానికి నీవు సాయం చేయవచ్చు. -జార్జ్ బరన్స్

వృద్ధుడనైన నేను స్త్రీల ప్రేమకు పనికిరాను. అయినా, నాలో అందంపై వ్యామోహం మాత్రం చావలేదు. - జాన్ డ్రైడెన్

సుఖ ప్రదమైన వృద్ధాప్యం ఉజ్వలంగా గడిపిన యౌవనం ఇచ్చే బహుమానం. - పామర్

వేట

ఇతరులను బాధిస్తూ ఆనందం పొందే అసహ్యమైన ఆట వేట. -కూపర్

వన్యమృగాలు ఆటకొరకు దేనినీ వధించవు. తోటివాళ్లను వేధించి, వధించడంలో వినోదం పొందే ఏకైక ప్రాణి మానవుడే. -జె.ఎ.ఫ్రౌడ్

మనిషి సింహాన్ని చంపదలిస్తే అది వేట. సింహమే మనిషిని చంపితే అది క్రూరత్వం. - జార్జి బెర్నార్డ్ షా

వేదాంతం

గ్రంథ పఠనం వలన వేదాంతం లభ్యం కాదు. -స్వామి వివేకానంద

పరతత్వాన్ని గూర్చి చెప్పే తత్వ శాస్త్రమే మహోన్నత వేదాంతం. -స్వామి వివేకానంద

దురదృష్టం వెంటాడితే వేదాంతం పుట్టుకొస్తుంది. -సామెత

మానవజాతి యొక్క గతకాలపు జీవితాన్ని మాత్రమే కాక, ఆ జాతి యొక్క భవిష్యత్ జీవితాన్నంతా మనం జీవించాలని వేదాంతం చెబుతుంది. మొదటి దాన్ని అనుభవించిన వాడు విద్యావంతుడు, రెండవ దాన్ని అనుభవించిన వాడు జీవన్ముక్తుడు.-స్వామి వివేకానంద

జీవితమనే గంభీర సాగరంలో ప్రవేశించి, స్వప్రకాశమైన ఆత్మరత్నాన్ని వెలికి తెచ్చేవాడే వేదాంతి. - కొల్లిపర పాండురంగారావు

పిడివాదాన్ని పిప్పిచేయడానికి ఒక్క చురక చాలు. -ఫిలిప్ గాడల్ల

చెప్పేవానికి అర్థంకాని విషయాన్ని వివరించడానికి చేసే ప్రయత్నమే వేదాంతం. వివరించేవాని ఉద్దేశ్యం సత్యాన్ని చెప్పడం కన్నా ప్రశ్నార్థిని తృప్తి పరచడమే. -ఎల్బర్ట్ హబ్బర్ట్

క్లుప్తంగా నా వేదాంతం ఇదే- ఈ విశ్వం ఆజ్ఞాపించబడిందే కాని సూచించబడలేదు. - క్రిస్టఫర్ మార్లె

వేదాంత సంబంధమైన వాగ్యుద్ధాలలో ప్రత్యర్థి వాదం బోధపడక యిరువర్గాలు అజ్ఞానంలోనే మునిగిపోతాయి. తాము చూడని ఏనుగును గురించి ఇరుపక్షాలు పేట్రేగుతుంటాయి. - జె.జి.సాక్సె

వేదాంతం అత్యద్భుత సంగీతం వంటిది. - ప్లేటో

స్వర్గంలో, భూలోకంలో వేదాంతానికి తెలియని ఎన్నో విషయాలున్నాయి. - షేక్ స్పియర్

వేదాంతంలో చాలా భాగం యదార్థం అవడం దాని సుగుణం. - శాంతాయన

భ్రాంతిజనితంగా ఆలోచించడానికి అసాధారణ తెలివితేటలతో చేసే ప్రయత్నమే వేదాంతం. - బె ట్రాండ్ రస్సెల్

వైద్యులు, వైద్యం

ఆనందం, నిగ్రహం, ప్రశాంతత ఉన్నప్పుడు వైద్యునితో పనిలేదు.-లాంగ్ ఫెలో

మందులతో బ్రతకటం ఘోరం. -లిన్నేస్

వైద్యులు రెండు రకాలు-తెలివితేటలతో వైద్యం చేసేవారు, మాటలతో వైద్యం చేసేవారు.-సర్ విలియం ఆస్లర్

ప్రకృతి, కాలం, ఓర్పు అనేవి మూడూ ముగ్గురు వైద్యులు. -ఆంగ్ల సామెత

చాలా ఔషధాల నిరుపయోగాన్ని తెలిసినవాడే గొప్ప వైద్యుడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

వ్యాధిని నయంచేసేది భగవంతుడు, ఫీజు వసూలుచేసేది వైద్యుడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

వైద్యుడయితే నోరెత్తి మాట్లాడనవసరం లేకుండానే మానవాళికెంతో సేవచేయగల అవకాశం లభిస్తుంది. -ఆల్బర్ట్ ష్వైజర్

ప్రతి వైద్యుడికి ఇష్టమైన జబ్బు ఒకటి ఉంటుంది. - హెన్రీ ఫీల్డింగ్

మనుషులను గురించి ఏమీ తెలియకపోయినా, వాళ్లకు సరిగా తెలియని జబ్బులకు తెలియని మందులను వ్రాసి ఇచ్చేవాళ్ళే వైద్యులు. –వాల్తేర్

సౌందర్య దేవతతో రెండు నిమిషాలు, రసౌషధాలతో రెండు సంవత్సరాలు.-జే.ఇ.మూర్

కొన్ని ఔషధాలు వ్యాధుల కంటే భయంకరమైనవి. -సైరస్

నిన్న జబ్బు నుండి విముక్తి పొందాను. వైద్యుడి పుణ్యమా అని రాత్రి మరణించాను.-మాథ్యూ ప్రియర్

ఈ ప్రపంచంలో ముగ్గురు ఉత్తమమైన డాక్టర్లు ఉన్నారు- డాక్టర్ ఆహారం, డాక్టర్ ప్రశాంతం, డాక్టర్ ఆనందం. - జొనథాన్ స్విఫ్ట్

వైరాగ్యం

వైరాగ్యమంటే కోరికలు తేనె పూసిన కత్తుల వంటివని తెలుసుకోవడమే.-స్వామి వివేకానంద

వైరాగ్య భావనలు లేకుండా ఏ మనిషీ తన మనసును పరోపకారానికి సంపూర్ణంగా ఉపయోగపడేలా చేయలేడు. -స్వామి వివేకానంద

వివేక వైరాగ్యాలున్నచోట, భగవద్భక్తిగల సంసారులు సన్యాసులు కానక్కరలేదు. ప్రపంచంలో ప్రసూతి వైరాగ్యం, పురాణ వైరాగ్యం, స్మశాన వైరాగ్యం, అభావ వైరాగ్యం అనే నాలుగు వైరాగ్యాలు ఉన్నాయి. -వ్యక్తిత్వం

గ్రహాలు ఆత్మలను పాలించలేవు, మానవ జీవితాలను నిర్దేశించలేవు. అతి స్వల్ప విషయాలు, అతి సాధారణ విషయాలే వ్యక్తిత్వ రూపకల్పనలో మీటలుగా పనిచేస్తాయి -టప్పర్

నీవు ఊహించిన రీతిలో నిన్ను నీవు మలచుకోలేనప్పుడు, ఇతరులు నీవు ఆశించిన విధంగానే ఉండాలని ఎలా భావిస్తావు? -థామస్ ఎ కెంపిస్

నీవు ఖచ్చితంగా అభివృద్ధి పరచగలిగిన చిన్న పాత్ర ఈ విశ్వంలో ఒక్కటే వుంది- అదే నీ వ్యక్తిత్వం. -ఆల్డస్ హక్స్ లీ

మేధను వ్యక్తిత్వంతో రాణింప చేయలేనివాడు విఫలమౌతాడు. - ఛామ్ ఫోర్డ్

నిరాడంబరత, ఉదాత్త ఆలోచనల సహజ ఫలితం వ్యక్తిత్వం. –హాజ్లిట్

వ్యక్తిత్వం అంటే అభిప్రాయాల క్రమం.-లెకి

వ్యక్తికి తాను నిలబడిన ప్రదేశం వల్లగాక, తన వ్యక్తిత్వం వల్లే గౌరవం లభిస్తుంది.-సిసిరో

నీవేమీ చెప్పనవసరం లేదు. నీవేమిటో నాకు ఉరిమినంత ప్రస్ఫుటంగా వినిపిస్తుంది. దానికి భిన్నంగా నీవేమి చెప్పినా నాకు విన్పించదు. -ఎమర్సన్

జాతి అశ్వం కొరడా దెబ్బను, సింహం మేఘ గర్జనను, అభిమానధనుడు ఇతరుల ఆజ్ఞలను సహించరు. -చాణక్యుడు

జ్ఞానానికి చరమ లక్ష్యం ఉత్తమ శీల నిర్మాణం. - గాంధీజీ

ఒక వ్యక్తిని గురించి చెప్పాలంటే అతని శత్రువులను, మిత్రులను గురించి కూడా తెలుసుకోవాలి. -కాన్రాడ్ జోసఫ్

పుష్పానికి పరిమళం ఎలాంటిదో, మనిషికి వ్యక్తిత్వం అలాంటిది. -ఛార్లెస్ స్వార్

మోకరిల్లి బ్రతకటం కంటే, కాళ్ళమీద నిలబడి మరణించడమే మేలు. -నార్మన్ బెతూన్

సంపూర్ణ మానవ విజ్ఞానానికి మద్దతునిచ్చే వ్యక్తి తన దేశానికే గాక సమస్త ప్రపంచానికి లాభాన్ని ఆర్జించి పెడతాడు. -పాల్ పి.హారిస్

ఇద్దరు వ్యక్తులు కలిసినప్పుడు నిజానికి అక్కడ ఆరుగురు ఉంటారు. తనకు తానుగా చూసుకునే వాడొకడు, మరొక వ్యక్తికి కనిపించే వాడొకడు, తనలో నిజంగా ఉన్న వ్యక్తి మరొకడు. - విలియం జేమ్స్

ఏ విషయాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణయాత్మకంగా వ్యవహరించు. అలాగే హుందాగా సమర్థించు లేదా దృఢంగా వ్యతిరేకించు. –కాల్టన్

చదివిన చదువు కాదు, సంపాదించుకున్న వ్యక్తిత్వమే మనిషికి పెట్టని కోట. -స్పెన్సర్

మీరు గొర్రెలు కాదు, సింహాలు. మీ భ్రమను వదలి సింహాలై కదలండి. -స్వామి వివేకానంద

మనిషి ఎన్ని విజయాలు సాధించినప్పటికీ వ్యక్తిత్వ అమరత్వాన్ని, దేవుణ్ణి నమ్మటానికి వీలైన ఒక్క వాస్తవ కారణాన్ని కూడా చూపించలేదు. -క్లారెన్స్ డారో

వ్యర్థం

ఖర్జూర చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ ఉపయోగం ఏముంది? పక్షులకు నీడను ఇవ్వలేదు, కాయలు కాసినా అవి మనకు అందవు. - కబీర్

ఆత్మశుద్ధి లేని యాచారమది యేల
భాండశుద్ధి లేని పాకమేల
చిత్తశుద్ధి లేని శివపూజలేలరా.-వేమన

సముద్రంలో కురిసిన వర్షం, ఆకలి తీరినవారికి భోజనం, ధనికునకిచ్చే దానం, దరిద్రుడికి యౌవనశోభ వృధా.-హితోపదేశం

స్వారీ చేయని గుఱ్ఱంబు, చదువనట్టి పుస్తకంబును, సేవింపబోని మందు, ఆరగింపని వంటకమనుభవింప నట్టి ధనమును వ్యర్థంబనంగ వినం. -కాళ్ళకూరి నారాయణరావు

ప్రేమలేని కామం, కవిత్వంలేని పదాలు, శిక్షణాధామంలేని గ్రామం, విధానసభలు కనరాని రాజ్యాలు, తామసియైన గురుడును, మతాల కులాల చరించుజాతి, చింతామయమై నశించును. - దాశరధి

వాసనలేని పువ్వు, బుధవర్గములేని పురంబు, భక్తి వి
శ్వాసములేని భార్య, గుణవంతుడుగాని కుమారుడున్, సద
భ్యాసములేని విద్య, పరిహాసములేని ప్రసంగ వాక్యమున్,
గ్రాసములేని కొల్వు కొఱగానివి పెమ్మయ సింగధీమణి. -పూర్వకవి

భక్తిలేని పూజ, దైవంలేని గుడి, వినయ విధేయతల్లేని శిష్యుడు, వాత్సల్యంలేని గురువు నిరర్థకములు. -సత్యసాయి బాబా

సోమరితనం చేత విద్య, సరైన విత్తనంలేని పొలం, నాయకుడు లేని సైన్యము నిష్ప్రయోజనం. -చాణక్యుడు

వ్యర్థప్రసంగాలు

సంకుచిత మనస్కులు, అజ్ఞానులు వస్తువులను గురించి గాక, వ్యక్తులను గురించి మాట్లాడతారు. అందుకే ఈనాడు అత్యధిక సంఖ్యాకులకు ముచ్చట్లు విషంగా, అవమానకరంగా మారిపోయాయి. -జార్జి ఇలియట్

ఖాళీ మెదడు, పేలే నాలుక చక్కని జోడీ అవుతాయి. అత్యంత అల్పమైన, కొంటె వార్తలను, నిందలను మొదటిది మోసుకురాగా, రెండవది వాటిని చిల్లర అమ్మకంగా మారుస్తుంది.- ఉడా

వినడం చేతనైతే ఎంతో నిస్సారమైన ప్రసంగాల వలన కూడా ప్రయోజనం ఉంటుంది. – ప్లూటోస్

వ్యాపారం లాభంలేని వ్యాపారం వ్యాపారమే కాదు. -చార్లెస్ ఎఫ్.ఎబాట్

వాణిజ్యం కారణంగా ఏ దేశమూ నాశనం కాలేదు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

కఠోర పరిశ్రమే వ్యాపార విజయ రహస్యం. -ఎల్బర్ట్ హబ్బర్ట్

విశాలమైన అర్థంలో కవి, చిత్రకారుడు, సంగీతజ్ఞులు కూడా వ్యాపారస్థులే. అయితే, వారు మానవ హృదయ వ్యాపారులు. - డబ్ల్యు.ఎస్.మాపరిక్

కొనడం, అమ్మడం ప్రాథమికంగా సమాజ వ్యతిరేకమైనదవి. -ఎడ్వర్డ్ బెల్గామి

వాణిజ్యం ఓ సామాజిక చర్య. - జాన్ స్టూవర్ట్ మిల్

పెట్టుబడిని వదులుకోవడం కన్నా అవకాశాన్ని వదులుకోవడం ఉత్తమం. -సుసన్ ఎం.బైర్న్

అన్ని వ్యాపారాలు నమ్మకాల మీద లేక ఊహాగానాల మీద నడుస్తాయే కాని, నిర్దిష్ట వాస్తవాల కనుగుణంగా నడవవు. -చార్లెస్ డబ్ల్యూ.ఇలియట్

సేవలకు ప్రతిఫలాలు వస్తువుల ద్వారానే చెల్లించాలన్నది పర్వతాలలాగా అతి ప్రాచీనమైన ఆర్థికసూత్రం. -ఆల్బర్ట్ జె

వ్యాపారంలో ధైర్యమే తొలి అవసరం, మలి అవసరం, మూడో అవసరం. -థామస్ ఫుల్లర్

తక్కువకు కొనడం, ఎక్కువకు అమ్మడం, తొందరగా డబ్బును దాచెయ్యడం, ఆలస్యంగా అప్పులు తీర్చడం వ్యాపారానికి నాలుగు స్థంభాల వంటివి.-డిక్ లెన్సి

హాస్యం, బుద్ధి, వివేకం, మానవ విజ్ఞానం అన్నీ కలసి నిద్రాణమైన ఈ ప్రపంచాన్ని ఆహ్లాదకరమైన వ్యాపారంగా మారుస్తున్నాయి. - పి.బి.షెల్లి

ఏమీ చేయలేని కొందరు వ్యక్తులు మాత్రమే వ్యాపారం బాగా చేయగలరు. -చెస్టర్ ఫీల్డ్

అందరి వ్యాపారం ఏ ఒక్కరి వ్యాపారం కాదు. -ఐజాక్ వాల్టన్
వ్యాపారం పోటీ వస్తువులలో మంచిని, మనుషులలో చెడును బయటకు తెస్తుంది.-డేవిడ్ సర్నా
వ్యాపారాలన్నింటిలో పెద్దది పాటలు వ్రాయడం, చిన్నది పాటలు పాడటం. -కిలార్ బేలాక్
ఆయనకు వ్యాపారమంటే అసహ్యం. ఆనందమే ఆయన వ్యాపారం. - మేరియా ఎడ్గ్ వర్త్
ఇతరులకు తెలియని విషయాలు మనం తెలుసుకోగలగడమే వ్యాపార రాణింపుకు అసలు రహస్యం.-అరిస్టాటిల్ ఎస్.ఒనాసిన్
వాణిజ్య ప్రముఖుడు రాజుల ముందు నిలబడగలడే గాని, నీచుల ముందు నిలబడలేడు. -బైబిల్
ముందు వ్యాపారం, ఆ తర్వాతనే ఆనందం. -డబ్ల్యు .ఎం.థాకరే
యుద్ధమనే వ్యాపారం కాని, జీవితమనే వ్యాపారం కాని, నీవు చేసే పని ఆధారంగా, నీకు తెలియని విషయాన్ని కనుగొనే కృషిలోనే ఉన్నది. అంటే కొండకు ఆవల ఏమున్నదో తెలుసుకోవడం అన్నమాట. -ఆర్థర్ వెల్లస్లీ

శక్తి

శారీరక బలం వ్యక్తిత్యబలం ముందు నిలబడలేదు. -రూజ్వెల్ట్
బలవంతులు చిరకాలం బలవంతులుగా ఉండలేరు. బలాన్ని మంచితనంగా, ఆధిపత్యాన్ని వినయంగా మార్చుకుని కార్యసాధకులు అయినప్పుడే వారు బలవంతులుగా నిలబడతారు. -రూసో
శక్తివంతమైన దేశంగా ఉండాలంటే క్రూరంగా ఉండాల్సిన అవసరం లేదు. -రూజ్వెల్ట్
ఇతరుల బాధలన్నింటిని భరించడానికి అవసరమైనంత శక్తి మనందరకు ఉంది.-రోష్ ఫోకాల్డ్
మానవునికి స్వశక్తిని మరవడమే మరణం. ఆత్మశక్తిని గ్రహించటమే జీవనం. -కొల్లిపర పాండురంగారావు
బలహీనులకు ఆటంకమయ్యే బండరాయి బలవంతులకు సోపానమవుతుంది. -కొల్లిపర పాండురంగారావు
అజేయశక్తి భౌతిక సామర్థ్యం నుంచి గాక, దృఢ దీక్ష నుంచి జనిస్తుంది. -గాంధీజీ
బలం ద్వారా లొంగదీసుకుంటే సగం శత్రువునే లొంగదీసుకున్నట్లు. - జాన్ మిల్టన్
పవిత్రత, నిశ్శబ్దత ద్వారానే వాక్కుకు శక్తి వస్తుంది. స్వామి చిన్మయానంద
మనిషి జీవితంలో శక్తినీ, నిరంతర పరిశ్రమనీ మించిన ప్రతిభా విశేషాలు లేవు. -మిచెల్

శునకం ఆకారానికన్నా, దానిలోని పౌరుష పోరాటాల స్థాయి ముఖ్యం.-డ్వయిట్ డి.ఐసెన్ హోవర్

తనను తన అదుపులో ఉంచుకోగలిగినవాడు అత్యధిక శక్తిమంతుడు. - సెనెకా

నా బలహీనతలను పూర్తిగా ఎరిగి ఉండటమే నా బలం. - గాంధీజీ

ఎలుకకు పిల్లి సింహం లాంటిది. -అల్బేనియన్ సామెత

రాక్షసుడికున్నంత శక్తి ఉంటే మంచిదే కాని, దాన్ని రాక్షసుడిలా విచక్షణారహితంగా ఉపయోగించకుండా ఉంటే మంచిది. -షేక్ స్పియర్

తమ బలహీనతలు తెలుసుకోలేక పోతున్నారని మనుషులు నిందారోపణలకు గురవుతున్నా, బహు కొద్దిమంది మాత్రమే వారి బలాన్ని తెలుసుకోగలుగుతున్నారు. -జొనథాన్ స్విఫ్ట్

శక్తిమంతుల్ని చూసి భయపడాల్సిన పనిలేదు. వాళ్లను అధిగమించే మార్గం గురించే ఆలోచించాలి. ప్రతి శక్తిమంతుడికీ ఒక బలహీనత ఉంటుంది. -ఎన్.తు షెంకో

సంతోషం ద్వారా శక్తి జనిస్తుంది. -రాబర్ట్ లే

బలం లేనివేళ పంతం చెల్లదు. -వేమన

బలమే జీవం, బలహీనమే మరణం. -స్వామి వివేకానంద

దుర్బలుడికి ప్రభువు బలం, బాలుడికి ఏడ్పు బలం, మూర్ఖుడికి మౌనం బలం, చోరుడికి అన్నంత బలం. -సంస్కృత సూక్తి

ఐశ్వర్యంలో పెరిగి సుఖాలు పొందేవానికంటే, దారిద్ర్యంతో పోరాడి కష్టాలు పడినవాడే బలవంతుడు. -థామస్ కార్లైల్

శరీరం

శరీర భ్రాంతి వదిలి పెట్టు; సాధ్యమైనంతవరకు దాని ఉనికినే మరచిపో. -స్వామి వివేకానంద

శరీరం ఆత్మ నివసించే స్థానం కనుక, అది పుణ్యక్షేత్రంలా పవిత్రమైనదే. -గాంధీజీ

బ్రహ్మ నా తండ్రి, మాయ నా తల్లి. వారి ఐక్యం వల్ల నాకీ దేహం ప్రాప్తించింది. -షిర్డీ సాయిబాబా

శరీరం క్షణభంగురం. గుణాలు కల్పాంత స్థాయిలు. ఇట్టి శరీరాన్ని ఆపేక్షించి కీర్తిని పోగొట్టుకోవచ్చునా? -నీతి చంద్రిక

శరీర నిర్మాణరీత్యా మానవుడు ఆధ్యాత్మిక జీవి. -ఎడ్మండ్ బర్క్

ఈ సృష్టిలో పవిత్రమైనది ఏదైనా ఉంటే అది మానవ శరీరమే. -వాల్ట్ విట్మన్

బాధల పుట్ట అయిన శరీరం విశ్రాంతికై ఆరాటపడుతుంది. నిద్ర లేచినప్పుడు రోదిస్తుంది. -ఇ ఎస్వీ మిల్లే

మానవ శరీరం సుందర సృష్టి- కథ పనిషత్తు శాంతి మనలో ఐదుగురు శత్రువులు నివసిస్తున్నారు - లోభం, అత్యాశ, అసూయ, కోపం, గర్వం. వాటిని పారద్రోలినప్పుడు మనం హాయిగా, శాశ్వత శాంతిని పొందుతాము. -పెట్రార్క్

ఇతరుల మాటలతో, చేతలతో పని కల్పించుకొని పని వత్తిడిలో పడినంతకాలం, మనం హాయిగా, ప్రశాంతంగా జీవిస్తాం. -థామస్ టెంపిస్

పోరాటం మధ్య ఉన్న మోసపూరితమైన కాలాన్ని, అంతర్జాతీయ సంబంధాలలో శాంతి అని పిలుస్తారు. -యాంబ్రూస్ బియర్స్

సప్త ద్వీపాలలోనైనా, నవ ఖండాలలోనైనా, ముల్లోకాలలోనైనా శాంతితో సరితూగగలిగే సుఖం లేనేలేదు. -తులసీదాసు

మనిషికి తన లోపలనే శాంతి లభించగలిగితే, ఇక సమస్త ప్రపంచమూ శాంతి మయంగా కనిపిస్తుంది. -యోగ వాశిష్టం

శాంతంగా, ప్రసన్నంగా ఉండటం గొప్ప లక్షణం. -జార్జి ఎమర్సన్

నీకు శాంతి ఇవ్వగలిగింది నీవు ఒక్కడివే. -ఆర్.డబ్ల్యు.ఎమర్సన్

ఈ భూమి అంతటా శాంతి వర్ధిల్లాలి. అది నాతోనే ప్రారంభం కానిద్దాం. -నిక్సన్

శాంతిని బలవంతంగా నెలకొల్పలేము. అవగాహన ద్వారానే అది సాధ్యం. – ఐన్‌స్టీన్

మనసులో మనం శాంతిని పొందలేకపోయినప్పుడు, దానికోసం ఇతరచోట్ల వెదకటం నిష్ప్రయోజనం. -రోష్ ఫోకాల్డ్

శాంతి ఆకాశం నుంచి ఊడిపడదు. కష్టాలకుగల మూల కారణాలను తొలగిస్తే అది వస్తుంది. -నెహ్రూ

యుద్ధంకన్నా ఏమాత్రం తక్కువగాని అద్భుత విజయాలను శాంతి కూడా సాధించింది. -జాన్ మిల్టన్

శాంతి, సహజీవనం, సామరస్యం ఉన్న ఏ దేశమూ నాశనం కాదు. -జె.బి.హాలెండ్

అంధ విశ్వాసం, పేరాశ, భయంలేని జీవితమే వ్యక్తి నిరంతర ఆనందానికి మూలం, పునాది. అదే విశ్వశాంతి సౌఖ్యాలకు ఆధారం. -జిడ్డు కృష్ణమూర్తి

న్యాయవర్తనుడే మానసిక శాంతిని కలిగి ఉంటాడు. -ఎపిక్యురస్

అతనికి ఆత్మశాంతి లేదు. అయినా అటువంటి వారెందరో ప్రపంచ శాంతికి ప్రాకులాడుతున్నారు. -స్వామి శివానంద

శాంతము లేక సౌఖ్యమూ లేదు. -త్యాగరాజు

చెడు చింతనతో కూడిన మాటలను త్రవ్వి తీసేవాడు మానసిక శాంతిని కోల్పోతాడు. -సెనెకా
అత్యంత న్యాయమైన యుద్ధంకన్నా, అత్యంత అన్యాయమైన శాంతి మిన్న. -సిసిరో
ఎంత మూల్యం చెల్లించి అయినా సరే శాంతిని నెలకొల్పాలి. -లామర్ టిన్
శాంతి దూతలు ధన్యులు.-బైబిల్
ప్రపంచదేశాల సమాఖ్యలో, మానవ పార్లమెంటులో యుద్ధభేరీలు మ్రోగని, యుద్ధజెండాలు ఎగురని సమాజం నెలకొనాలి. -టెనిసన్
విజయం లేని శాంతి కావాలి. – ఉడ్రోవిల్సన్
శాంతి అంటే నిశ్శబ్దం కాదు, మనసుకు విశ్రాంతి. -బార్బడోస్ అడ్వకేట్
శాంతి అనగా సోమరితనం కాదు, ఏకాగ్రత. -రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
శాంతి కాముకులు యుద్ధం కొరకు సన్నద్ధులు అవ్వాలి. -వెగెటియస్
ఆత్మ శాంతిని కోల్పోయిన మానవుడు ఉరికంబం ఎక్కక మునుపే ఎన్నోసార్లు మరణిస్తాడు. - బార్బడోస్ అడ్వకేట్
శాంతికి, ప్రశాంతికి పూలు సంకేతాలు. -బార్బడోస్ అడ్వకేట్
ఎక్కడైనా ఒకచోట శాంతికి భంగం కలిగినప్పుడు, ప్రపంచంలోని అన్ని దేశాలలో, అన్నిచోట్లా శాంతికి భంగం కలుగుతుంది. -ఎఫ్.డి.రూజ్ వెల్ట్
శాంతికి దండెత్తడం లాంటి స్వభావం ఉన్నది. దాని మూలంగా ఇరుపక్షాలు, అణకువగా ఉండి, ఏ ఒక్కటీ నష్టపోకుండా ఉంటాయి. - షేక్ స్పియర్
గౌరవంగా శాంతిని నిలుపుకోలేనప్పుడు అది శాంతి కానే కాదు. -జాన్ రస్సెల్
శాంతి చేసే గాయం హామీ వంటిది. - షేక్ స్పియర్

శాస్త్రం

సిద్ధాంతీకరించడం అంటే సందేహించడమే. -మాంటేగ్
తర్కం సత్యాన్ని కాపాడే కళ. -లా బ్రూయెరే
వాస్తవాన్ని గురించి అనుభవ పూర్వకంగా ఆలోచించేదే శాస్త్రం. -రజనీ
శాస్త్రం, కళలు మొత్తం ప్రపంచానికి చెందుతాయి. వాటిముందు జాతుల పరిధులు చెరిగిపోతాయి. - గోథే
భౌతిక విషయాలకు కారణాలు తెలుసుకోవడమే అన్నింటికన్నా సంతోషకరమైన విషయం.-వర్జిన్

ఇది వినటానికి విరుద్ధంగా ఉన్నప్పటికీ పరిపూర్ణ శాస్త్రాలన్నీ 'రమారమి' అన్న భావన పైనే నిర్మించబడ్డాయి. ఒక అంశాన్ని గురించి నిక్కచ్చిగా, పరిపూర్ణంగా తెలుసునని ఎవరైనా చెబితే, అతను నిక్కచ్చి మనిషి కాదని అనుమానం లేకుండా చెప్పవచ్చు. -బెట్రాండ్ రస్సెల్

మృత భావాల కట్టడమే శాస్త్రం. -మిగ్వెల్ డియునాముని

ప్రాథమిక వివరాలు లేకుండా సిద్ధాంతీకరించటం మహా నేరం. -ఆర్థర్ కొనాన్ డోలీ

అణువులు, శూన్యము తప్ప ఏదీ అస్తిత్వంలో లేదు. మిగిలినవన్నీ అభిప్రాయాలే. -డెమొక్రటీస్

తాత్విక విషయాల గురించి వేసిన ప్రశ్నలూ, చేసిన ప్రతిపాదనలన్నీ తప్పులు కావు, అవి అర్థరహితం. -ఎడ్విగ్ విట్జెన్ స్టెయిన్

ఇప్పటి వరకు తత్వవేత్తలు చేసింది ప్రపంచాన్ని వివరించటం. అయితే, ఇప్పుడు చేయవలసింది ప్రపంచాన్ని మార్చటం. - కారల్ మార్క్స

వ్యాపార శాస్త్రం అడవులను నరికింది. మానవ జీవితాన్ని నరక ప్రాయం చేసింది. చేతులు కాలాయి. ఆకులు పట్టింది, మళ్ళీ అడవుల నుంచి వ్యాపారం చేస్తున్నది. - దాశరధి రంగాచార్య

బుద్ధి జ్ఞానం లేని మనిషికి ఎంత గొప్ప శాస్త్రమైనా ఎలాంటి వికాసాన్ని ఇవ్వలేదు. - హితోపదేశం

విజయవంతమైన చిట్కాల సమాహారమే శాస్త్రం.- వాలరి

సుశిక్షితమైన, వ్యవస్థీకృతమైన లోకజ్ఞానమే శాస్త్రం. -థామస్ హెన్రీ హక్స్ లీ

అంతరాత్మ లేని శాస్త్రం మరణించిన ఆత్మతో సమానం. -మాంటేగ్

వ్యవస్థీకృతమైన విజ్ఞానమే శాస్త్రం. - హెర్బర్ట్ స్పెన్సర్

శాస్త్రాలలో లిఖింపబడినవన్నీ నీతి వాక్యాలుగా మన్నన పొందవు. సదాచారానికి విరుద్ధమై, అమానుషంగా లిఖింపబడినవి ఎక్కడవున్నా మన్నించకూడదు.- గాంధీజీ

శాస్త్రం ఎప్పుడూ తప్పు చేస్తుంది. ఒక సమస్యను పరిష్కరించడానికి పది క్రొత్త సమస్యలను సృష్టిస్తుంది.-జార్జ్ బెర్నార్డ్ షా

అందమైన ఉపకల్పనను వికృతమైన యదార్థంతో వధించడం శాస్త్రం యొక్క గొప్ప దురదృష్టకర విషాదం. -థామస్ హెన్రీ హక్స్ లీ

శాస్త్రానికి, విశ్వాసానికి మధ్య ఉన్న ఘర్షణను తొలగించడానికి సమన్వయం ఒక్కటే మార్గం. ఒక దానిని తొలగించడం కాని, ద్వంద్వాన్ని స్వీకరించడం కాని పరిష్కారం కాదు.-టైల్ హార్ట్ కార్డెన్

విజ్ఞాన శాస్త్రం ప్రపంచాన్ని అంతర్జాతీయం చేసి, పరస్పరాధారంతో మనవలసిన అవసరాన్ని కలిగించింది. -నెహ్రూ

శాస్త్రజ్ఞానాన్ని ఉపయోగించాల్సింది మానవ కళ్యాణానికే గాని, మారణ హోమానికి కాదు. - సి.వి. రామన్

శాస్త్ర విజ్ఞానం మనకు సుఖాన్ని, మానసిక శాంతిని ఎన్నడూ వాగ్దానం చేయలేదు. అది సత్యాన్ని మాత్రమే వాగ్దానం చేసింది. -గుస్టవ్ లిబన్

శాస్త్రం ప్రతి అంశాన్ని గురించి మొదటి పదాన్ని చెబుతుంది. ఏ అంశాన్ని గురించీ అది చివరమాట చెప్పదు. -విక్టర్ హ్యూగో

మానవుడు ఎప్పుడూ ఆశ్చర్యచకితుడు కావడానికి ఇష్టపడతాడు శాస్త్రానికి అదే ఆరంభం. - ఎమర్సన్

మతాలు విభేదిస్తాయి, రాజ్యాలు విచ్ఛిన్నమవుతాయి. శాస్త్ర విషయాలు మాత్రం కాలాతీతంగా నిలుస్తాయి. -ఉలుగ్ బేగ్

ఇటుకలతో ఇల్లు నిర్మించినట్లే, వాస్తవాల ఆధారంగా శాస్త్రం రూపొందుతుంది. - ఇటుకలను చేర్చినంత మాత్రాన ఇల్లు కానట్లే, కేవలం వాస్తవాలతో శాస్త్రం కాదు. -హెన్రీ పాయిన్ కేర్

ఈనాడు నిరూపించబడింది ఒకనాటి ఊహ మాత్రమే. -విలియం బ్లేక్

శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన అనేక మౌళిక సిద్ధాంతాలు అతి సులభమైనవి, అవి అందరకు అర్థమయ్యేవిధంగా వివరించడానికి వీలయినవి. -ఐన్ స్టీన్

శూన్యంలో నుంచి దేనినీ సృష్టించలేము. -లుక్రిటియస్

పుస్తకాలు శాస్త్రాలను అనుసరించాలే కాని, శాస్త్రాలు పుస్తకాలను అనుసరించకూడదు. - ఫ్రాన్సిస్ బేకన్

విశ్వ శక్తులను పూర్తిగా అర్థం చేసుకోక ముందే మానవుడు వాటిని స్వాధీన పరచుకున్నాడు. —బెర్గ్‌సన్

మానవుడు తన మనుగడకై సాగించిన కృషినుండి చైతన్యాన్ని పొందడం ద్వారా శాస్త్రజ్ఞానం అభివృద్ధి పొందింది. -ఏంగెల్స్

శాస్త్రం అంటే ఒక దాని మీద మరొకటి ఆధారపడిన వాస్తవాల కలయిక, పరిణామాల విజ్ఞానం.- థామస్ హాబ్స్

రోజువారీ ఆలోచనల మేలిమి రూపమే శాస్త్రం. -ఐన్ స్టీన్

అత్యుత్సాహం, మూఢ నమ్మకాలు అనే విషాలకు విరుగుడు శాస్త్రం. -ఆడమ్ స్మిత్

శుద్ధ తర్కం ఉత్సాహాన్ని చెడగొడుతుంది. -ఆంటోయిన్ డిసెయింట్

మనిషి నక్షత్రంకంటే అణువుకే కాస్త దగ్గరగా ఉన్నాడు. అతని కేంద్ర స్థానం నుంచే ప్రకృతిలోని అద్భుతాలను ఖగోళ శాస్త్రజ్ఞానితో కలసి శోధిస్తాడు.

భౌతిక శాస్త్రవేత్తతో కలసి అతి సూక్ష్మ రహస్యాలను అన్వేషిస్తాడు. -సర్ ఆర్థర్ ఎడింగ్టన్

మంచిగా ఉండటం మంచిదా, బలంగా ఉండటం మంచిదా? నీతి శాస్త్రం ప్రధాన సమస్య ఇది. -విల్ డ్యూరాంట్

శిక్ష

విచక్షణా జ్ఞానాన్ని అందజేస్తుంది. అది క్రూరత్వాన్ని మాయం చేసే కళ. - ప్లేటో

పెక్కు పర్యాయాలు శిక్షించటం బలహీనతకు గుర్తు లేదా ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణ. - రూసో

శిక్షించాలనే కోరిక బలంగా వున్న వారందరినీ అనుమానించు.-నీషే

శిక్ష ద్వారా వ్యక్తిని సంస్కరించవచ్చుననే భావన వేధింపు మనస్తత్వం నుండి ఉద్భవించింది. - బెట్రాండ్ రస్సెల్

శిక్ష అంటే మనిషిని సంహరించటం కాదు, అతని దుర్గుణాన్ని సంహరించడం. - అమ్మ

శిక్షించడం అనేది తప్పు. శిక్ష నిజానికి పాపం వంటిది. - జెర్మీ బెంథామ్

ఒక అమాయకుడు శిక్షింపబడేకంటే పదిమంది నేరస్థులు శిక్షనుంచి తప్పించుకోవడం మేలు. -సర్ విలియం బ్లాక్ స్టోన్

ప్రతి శిక్షా ఒక అనర్థం లాంటిదే. ప్రతి శిక్షా హానికరమైనదే. -జెర్మీ బెంథామ్

నేరానికి సరిపడినంతగా శిక్ష ఉండాలి.-గిల్బర్ట్

గుట్టాలను దొంగిలించినందుకు గాక, వాటిని దొంగిలించకుండా చూడడానికే మనుషులను ఉరితీస్తాను. -లార్డ్ హాలిఫాక్స్

మా తండ్రి నిన్ను కొరడా దెబ్బలతో శిక్షిస్తే, నేను మాత్రం వృశ్చికాలతో శిక్షిస్తాను. -బైబిల్

శీలం

వెయ్యిసార్లు పడిపోయినా సరే, శీల నిర్మాణం గావించుకోవాలి. -స్వామి వివేకానంద

మనిషి శీల సంపదను అద్దంలో చూడలేరు. - బార్బడోస్ అడ్వకేట్

సత్శీలం లేకపోతే ఎలాంటి గౌరవ మర్యాదలు ఉండవు. - బార్బడోస్ అడ్వకేట్

శీలం లేని మనిషి చిల్లికుండ వంటివాడు. - సత్యసాయి బాబా

చీకట్లో నీ ప్రవర్తనే నీ శీలం. -డి.మూడీ

శీలం, శౌర్య గుణాలు కలిగిన మహాత్ముల శక్తి సామర్థ్యాలు ఊహకందవు. -భర్తృహరి

శీలం చెట్టు అయితే, కీర్తి దాని నీడ వంటిది. చెట్టు వాస్తవం, నీడ ఊహాజనితం. -అబ్రహం లింకన్

అందం తొందరగా పాతబడి పోతుంది. సౌశీల్యానికి మాత్రమే ఎప్పుడూ నశించని ఆకర్షణ ఉంటుంది. -గురజాడ అప్పారావు

శీలానికి అగ్ని పరీక్ష పెట్టేవి - అందం, ధనం.- ఉమాపతి పద్మనాభశర్మ
మనం పట్టించుకోవలసింది మెదళ్ళను కాదు, వాటికి దారి చూపే శీలం, హృదయం, ఉదార గుణాలు, అభివృద్ధికరమైన భావాలను. - దొస్తోయవ్ స్కీ

శృంగారం

శృంగారం పేదవాడి సంగీతశాల -ఇటాలియన్ సామెత
శృంగారం ప్రజల లలితగీతం. -చార్లెస్ బోదిలేర్
తన పేరు చెప్పటానికి సాహసించని ప్రేమను నేను. -లార్డ్ ఆల్ ఫ్రెడ్ డగ్లస్
శృంగారం జీవితం పునాదిలోనే ఉంది. శృంగారాన్ని అర్థం చేసుకోనంతకాలం జీవితం సంపూర్ణంగా అర్థం కాదు. - హేవలాక్ ఎల్లిస్
రాత్రిపూట నీ జీవితం సరిగ్గా ఉంటే, నీకు అన్నీ ఉన్నట్లేనని భావించు. -యురిపిడస్
మనిషి శృంగారాన్ని వదిలెయ్యనంతవరకు, శృంగారం మనిషిని వదిలెయ్యదు. –గేబ్రియల్ గార్షియా మార్క్యెజ్
మనిషి వలపు శిఖరాలను అధిరోహిస్తున్నంతకాలం వాటిని అధిగమించలేడు. -కార్ల్ జంగ్
శృంగారం గురించి పిల్లలముందు మాట్లాడకపోతే వారిని శృంగారానికి దూరంగా ఉంచవచ్చని చాలామంది తల్లులు భావిస్తారు. - మేరీ మాడిలెయిన్ డిలా ఫెయిట్
శృంగారపు ఒత్తిడిని నిరోధించటం బలం కాదు; అదొక బలహీనత.-లారోష్ ఫోకాల్డ్
జీవిత చైతన్యాల వలె శృంగార సౌందర్యాలు అవిభాజ్యం. -డి. హెచ్.లారెన్స్
శృంగారం ఎప్పుడూ అత్యవసర పరిస్థితి కాదు. -డాక్టర్ ఇలైన్ పియర్సన్
నాగరిక మానవులు ప్రేమ లేకుండా శృంగార కాంక్షను సంతృప్తి పరచలేరు. -బెట్రాండ్ రస్సెల్

సంకుచితత్వం

సంకుచిత మనస్సు, దుర్బుద్ధి సహజీవనం గడుపుతాయి. - ఫుటే
నిరంతరం ఒకే అంశంపై తమ దృష్టిని కేంద్రీకరించేవారు సంకుచిత తత్వం నుండి తప్పుకోలేరు.

సంగీతం

నా ఆత్మ పల్లవించే పడవలా, వెచ్చని పాటలతో వెండి అలలపై నిద్రిస్తున్న రాజహంసలా అలనల్లన తేలుతుంది. -పి.బి. షెల్లి
సంగీతం పలకలేని ప్రేమ భావన ఏమున్నది? -జాన్ డ్రైడెన్

సంగీతం ఏదో వ్యక్తం చేస్తున్నట్టు అనిపిస్తుంది కాని, అది వాస్తవం కాదు, అదొక భ్రమ. -స్టాలిన్‌స్కీ

మనం పాడకపోతే హృదయం బీటలు వారుతుంది. -రవీంద్రనాద్ టాగూర్

సంగీతాన్ని, సాహిత్యాన్ని ఆస్వాదించలేనివాడు నిస్సందేహంగా కొమ్ములు, తోక లేని జంతువే. -భర్తృహరి

రాజు కూడా సంగీతాన్ని ఇష్టపడితే, ఆ దేశంలో ఏదో లోపం వున్నట్టే. -మెన్సియస్

హృదయ సంగీతాన్ని ఎన్నడూ కాగితం మీద పెట్టలేము. -పాబ్లో కాసల్స్

సంగీతం ఉన్నచోట పాపం ఉండదు. - సర్వాంటెస్

భయము, బాధ అనే తీవ్ర భావాలకు తప్ప, అన్ని భావాలకు ఉపశమనం కలిగించే గొప్ప కళ సంగీతం. -జార్జి ఇలియట్

సంగీతం దైనందిన జీవితం పైన పడే మలినాలను తొలగించి, ఆత్మ ప్రక్షాళన గావిస్తుంది.-ఆర్బక్

సంగీతం పద్యాన్ని పోలి ఉంటుంది. దానిలోని రాగాల మాధుర్యాన్ని నిష్ణాతుడైన ఉపాధ్యాయుడు తప్ప మరెవ్వరూ ఆనందించలేరు.-పోప్

సంగీతం మానవుణ్ణి అత్యధికంగా స్పందింప జేస్తుంది. కనుక శాసన నిర్మాత సంగీత కళకు అధిక ప్రాధాన్యమివ్వాలి. -నెపోలియన్

కూడు, గుడ్డ, నీడ (ఇల్లు) తరువాత సంగీతం మానవునికి నాలుగవ నిత్యావసరం. -బొవీ

నా మరణ సమయంలో చక్కని సంగీతం వినిపించండి. దానికి మించిన మరే ఆనందాన్ని నేను కోరుకోను.-జాన్ కీట్స్

విశ్వజనీనంగా మాట్లాడేశక్తి ఒక్క సంగీతానికే ఉంది. - శామ్యూల్ రోగర్స్

తాత్విక యోచనకు మించిన ఉన్నత సంగీతం మరొకటి లేదు. - ప్లేటో

గోళాల ప్రతిధ్వనియే భూమి. మనుషులకు చెవులుంటే ప్రతిదానిలోనూ సంగీత మాధుర్యాన్ని చవిచూడవచ్చు. -బైరన్

సంగీతం ఆనందం యొక్క మిత్రుడు; విజ్ఞతకు సహాయకారి. -విలియం కోలిన్స్

వినిపించే గానం మధురంగా ఉంటే, వినిపించనిది మధురాతి మధురంగా ఉంటుంది. -కీట్స్

ఆటవిక హృదయాన్ని ఊరడించగల, శిలలను ద్రవింప చేయగల, మెలితిరిగిన సింధూర వృక్షాన్ని వంచగల మనోహరత్వం సంగీతానికి ఉంది. -కాంగ్రేవ్

సంగీత హృదయం లేనివాడు, మధుర శబ్దాలతో మైమరచిపోలేనివాడు దేశద్రోహానికి, కుటిల నీతికి, వినాశనానికి తగినవాడు. అతనిని ఎవ్వరూ విశ్వసించకూడదు. - షేక్ స్పియర్

సుకుమార శబ్దాలు నిశ్శబ్దాలుగా మారిన తర్వాత మనస్సులో అవి కంపిస్తూ ఉంటాయి.-షెల్లీ

పాట పుట్టుకను ప్రసవంతో పోలిస్తే, కొన్ని ప్రసవాలు సుఖ ప్రసవాలు కాగా, మరికొన్ని ప్రసవ వేదనలే. -కొసరాజు

సంగీతం మానవుల సర్వసామాన్య భాష. - జాన్ విల్సన్

సంగీత మాధుర్యానికి పాలుత్రాగే బిడ్డ, ప్రపంచజ్ఞానం లేని జంతువు, విషసర్పాలు సైతం మైమరచిపోతాయి. -సంస్కృత సూక్తి

పక్షి పాటద్వారా దాని గూడు ఎక్కడ ఉన్నదో తెలుసుకోవచ్చు. -టెనిసన్

పాట ఒక ప్రవాహం. పాట ఒక మహత్తర తరంగం. ప్రతి హృదయాన్ని కదిలించే మనోహర తరంగం. -సురేఖామూర్తి

పాట పాడేటప్పుడు నాకెంతో బాధగా ఉంటుంది. ఆ పాటను వినేవారు కూడా నాకన్నా ఎక్కువ బాధపడతారు. -ఆర్టేమస్ వార్డ్

సంగీతం మనిషికి, దైవానికీ మధ్య వారధి వంటిది. -నీలంరాజు లక్ష్మీ ప్రసాద్

ఒక దేశం యొక్క హృదయాన్ని బలిష్టం చేయగల గీతమే దస్తావేజు అవుతుంది. -టెనిసన్

చెడును మంచిగా, ఉత్తమునికి హాని కల్గించడానికి ప్రోత్సాహించే అద్భుత ఆకర్షణ శక్తి సంగీతానికి ఉన్నది. -షేక్ స్పియర్

నరకం నిండా సంగీత ఔత్సాహికులు ఉంటారు. పనికిమాలిన వారికి బ్రాందీ వంటిది సంగీతం. -జార్జి బెర్నార్డ్ షా

సంగీతం స్థితిని చేరడమే కళలన్నింటి యొక్క నిరంతర ఆకాంక్ష. -వాల్టర్ పాటర్

సంగీతం ఒక విశ్వభాష. -హెచ్.డబ్ల్యు .లాంగ్ ఫెలో

అందంలో సంగీతం ఉన్నది. సామరస్యం, సౌష్టవం, యుక్తభావం ఎక్కడ ఉన్నాయో, అక్కడే సంగీతం ఉంటుంది. -సర్ థామస్ బ్రౌనే

వ్యసనంలా కాకుండా, ఇంద్రియ సుఖం కల్పించే ఏకైక సాధనం సంగీతం.-శామ్యూల్ జాన్సన్

కేవలం కంప్యూటర్లే సంగీతం కూర్చగలిగితే, ఆ సంగీతం నిజంగా కంప్యూటర్లే వినడానికి పనికివస్తుంది. స్వరజాతిలో షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, దైవతము, నిషాదము అనే ఏడు స్వరాలు స-రి-గ-మ-ప-ద-ని అనే సంకేతాక్షరాలతో వ్యవహరింపబడుతున్నాయి. -గుమ్మలూరి సత్యనారాయణ

సందిగ్గత

సందిగ్ధత తప్ప మరేదీ సహజంగా లేనివాని జీవితం దుఃఖపూరితం అవుతుంది. -విలియం జేమ్స్

ఊగిసలాడే మనసు నిరుపయోగమైన సంపద లాంటిది. -యురిపిడస్

లేదు అని స్పష్టంగా, తక్షణమే చెప్పలేకపోవటం గొప్ప దురదృష్టం. పెద్ద అశుభం. -సి.సిమ్మన్స్

సంపాదన

అధిక సంపాదనే అత్యధిక సంతోషాన్నిస్తుంది. -జేమ్స్ ఆస్టిన్

సంపద లేకుండా సంతృప్తి చెందడం కష్టం. -హొరేస్

చేతనైతే మంచి మార్గాలలో డబ్బు సంపాదించు; వీలు కాకుంటే ఏ మార్గంలోనైనా సరే సంపాదించడం నేర్చుకో. -హొరేస్

సంపద, కీర్తి సముద్రపు నీరు వంటివి. వాటిని త్రాగే కొలది దప్పిక ఎక్కువ అవుతుంది. -ఆర్థర్ స్కోపెన్ హోవర్

సంపదకు బాధ్యతలతో బాటు హక్కులు కూడా ఉంటాయి. -థామస్ డ్రుమాండ్

శత్రువు యొక్క సిరి సంపదలన్నీ విజేతకే చెందుతాయి. -మార్క్స్

నా సంపదనంతా వదిలి పెట్టి నన్ను చంపెయ్యి. -జార్జి ఫర్కుహార్

నీకు ఇష్టమైన దానిని సంపాదించడానికి జాగ్రత్తపడు, లేకపోతే సంపాదించిన దానిని ఇష్టపడవలసి వస్తుంది. -జార్జి బెర్నార్డ్ షా

కఠోర శ్రమ ద్వారా ధనవంతుడిని అయ్యాను అని ఎవరైనా అంటే, ఎవరి శ్రమ ద్వారా అని అడగండి. -డాన్ మార్క్విస్

ఆస్థి వ్యవస్థీకృత దోపిడి. -జార్జి బెర్నార్డ్ షా

సంపదలు వస్తే కొబ్బరికాయలో నీళ్లలాగా పుట్టుకు వస్తాయి. పోతే ఏనుగు మింగిన వెలగపండులాగా హరించుకు పోతాయి. -సుమతీ శతకం

నిధి కన్నా రాముని సన్నిధి చాలా సుఖము. -త్యాగరాజు

మానవుడు తన సంపదలు చూసుకొని సంతృప్తి చెందాలి. విజ్ఞానం చూసుకొని అసంతృప్తి చెందాలి. -మెంకింటోష్

నేలబారు సుఖాల కోసం అర్రులు చాచేవారు ధనవంతులు అవుతారు. - థోరో

సంపద సమృద్ధిగా ఉన్నప్పుడు ఎవ్వరినీ నమ్మకుండా వుండటం మేలు. -అగతా క్రిష్టి

తృప్తి సహజసిద్ధమైన సంపద, భోగం కృత్రిమమైన పేదరికం. - సోక్రటీస్

ధనం ఆరో ఇంద్రియం వంటిది. అది లేకుండా మిగతా ఐదింటినీ పూర్తిగా ఉపయోగించుకోలేము. - సోమర్ సెట్ మామ్

క్రొత్త సంపద వచ్చిచేరే కొద్దీ అలసట, భారం పెరుగుతుంది. -జాన్ రస్కిన్

నీవు ఒక దానిని సంపాదించుకున్నావంటే, మరేదో ఒకదాన్ని పోగొట్టుకొని ఉంటావు. ఒకదాన్ని పోగొట్టుకుంటే, మరోదాన్ని ఆర్జించి వుంటావు. -ఎమర్సన్

మనం మరీ భౌతికవాదులం అయ్యాము. సంపాదించడం, ఖర్చు చేయడమే మనకు సర్వస్వం అవడంతో మన శక్తులన్నీ నిరుపయోగం అవుతున్నాయి. –వర్డ్సువర్త్

సంపాదించడంలో కన్నా దానిని నిలబెట్టుకోడానికే ఎక్కువ ప్రావీణ్యం అవసరం. . మొదటిది అదృష్టంతో కూడిఉంటే, రెండవది నేర్పరితనం యొక్క ఫలితం. -వోవిడ్

సంభాషణ

ఎప్పుడూ మనం అనుగ్రహించలేక పోయినప్పటికీ, ఎల్లప్పుడూ కృతజ్ఞతాబద్ధుని చేసే రీతిలో మనం సంభాషించవచ్చు.- వాల్తేర్

ఆయన చెప్పే విషయాన్ని అసహ్యించుకోకపోయినా, చెప్పే పద్ధతి నాకు రోతపుట్టించింది. -షేక్ స్పియర్

సరైన ప్రదేశంలో సరైన మాటను చెప్పడంలోనే గాక, దుర్బిద్ధి పుట్టించే క్షణంలో కూడా చెడు చెప్పకుండా దాటవేయడంలోనే సంభాషణాచాతుర్యం ఇమిడి ఉంది. - డొరోధి నెవిల్

ప్రతి ఒక్కరూ తాను చెప్పదలచిన దాన్ని గురించి శ్రద్ధ వహిస్తూ, ఇతరులు చెప్పేది వినిపించుకోక పోవడం వల్లనే సంభాషణలో అత్యధికులు రాణించ లేకపోతున్నారు.-రోష్ ఫోకాల్డ్

హిత మిత ప్రియభాషణ చతురులైన వారి జీవితాలు సుఖపూరితాలవుతాయి. -కొల్లిపర పాండురంగారావు

పొగడ్తలు, ఖండనలు ఉత్తమ సంభాషణకు ప్రతిబంధకాలు. సంభాషణలో చతురోక్తుల కన్నా హాస్యం, విజ్ఞానం కన్నా సరదా ముఖ్యం. -సర్ డబ్ల్యు .టెంపుల్

సంభాషణలో మొదటి మసాలా సత్యం; ఆ తరువాత సదాశయం; మూడవది హాస్యం; నాల్గవది చతురోక్తి. -సర్ డబ్ల్యు .టెంపుల్

ప్రతి ఒక్కరూ ముక్కు సూటిగా మాట్లాడే వారయితే ఇంక సంభాషణే జరగదు. -డిజ్రాయలి

గౌరవంగా వినడం, ఆమోదయోగ్యంగా మాట్లాడడంలోనే సంభాషణ కళ ఇమిడి ఉంది. -అట్వెల్

సంభాషణలో హాస్యంకన్నా విశ్వాసానికి అధిక ప్రాధాన్యం ఉంది. -రోష్ ఫోకాల్డ్

నిశ్శబ్దం, పొదుపుగా మాట్లాడటం ఉత్తమ సంభాషణకు మంచి లక్షణాలు.-మైఖేల్ డి మాంటైనీ

జీవితంలో మధురాతి మధురమైన విషయాలలో సంభాషించడం ఒకటి.-సిడ్నీస్మిత్

బాతాఖానీ బాబులు, కాలక్షేపరాయుళ్ళూ కలిస్తే ఇద్దరికీ పండుగే. -బెన్ జాన్సన్

చక్కని సంభాషణ గావించడానికి వేలాది అంశాలు ఉన్నప్పటికీ, అవిటివానితో అతని కాళ్లను గురించి మాట్లాడే ప్రబుద్ధులు అనేకమంది కన్పిస్తారు. -బ్రమా ఎర్నెస్ట్

సంభాషణ ఒక కళ మిగిలిన అన్ని కళలలాగానే అది అనుభవంతోనూ, అభ్యాసంతోనూ రాణింపు పొందుతుంది. - శాలీచ్యూ

ఆనందమయమైన సంభాషణ జరగడానికి మార్గం ఒక్కటే. పోటీ గాని, అతిశయం గాని లేని ప్రదేశంలో, ప్రశాంతంగా కూర్చొని భావాలను వ్యక్తపరచగలగటం. - శామ్యూల్ జాన్సన్

క్షుద్ర శ్లేషలతో మాట్లాడేవారు జేబులు కొట్టడానికైనా వెనుకాడరు. -జాన్ డెనిస్

సంయమనం

దప్పిక, మత్తు లేకుండా విందు నుండి ఎలా లేస్తామో, అలానే జీవితం నుండి కూడా లేవాలి.-అరిస్టాటిల్

"అన్నీ సులువుగా తీసుకో", "ఎక్కువ కాలం జీవించు" అన్న సామెతలు సహోదరుల వంటివి.-బోలీ

ఆనందాన్ని పొందడానికి బాధ్యతాయుతమైన మనిషి చేయవలసిన ఒకే ఒక్క పని సంయమనమును పాటించడమే.- గోథే

మనుషులు తమను గురించి తాము అతిగా ఆలోచించకూడదు. అలానే ఏ మనిషీ తనను గురించి పూర్తిగా మరచిపోకుండా జాగ్రత్తపడాలి. - జార్జి డిప్రెంటిస్

కష్ట కాలంలో సంపన్నునిలా భావించు. సంపన్నుడవైనప్పుడు నీ స్వభావాన్ని, **నీ** కోరికలను నిగ్రహించుకో.-లివి

అన్ని విషయాలలోను మధ్యేమార్గం ఉత్తమం. అతిగా ఉన్నవన్నీ సమస్యలను సృష్టిస్తాయి. -లాటస్ వాసి

ఎక్కువకాలం జీవించాలంటే నెమ్మదిగా జీవించడం నేర్చుకోవాలి. -సిసిరో

ప్రతిదీ కొద్దిగా, ఏదీ పూర్తిగా కాకుండా.... అన్నది ఫ్రెంచి పద్ధతి. -మాంటేగ్

సంసారం

తామరాకులా సంసారంలో ఉండు కాని, సంసారివి కావద్దు. -స్వామి వివేకానంద

సుఖమయ సంసార జీవనం గడపాలంటే రెండు విషయాలు గుర్తుంచుకో విధానాల విషయంలో గట్టిగా నిలబడు; ఆహార విషయాలలో నలుగురితో కలసిపో. -ఫ్రెయ స్టార్క్

సంసారమనేది వ్యక్తి సమిష్టిని ఆలింగనం చేసుకొనేందుకు ఉపకరించే ఒక ప్రక్రియ మాత్రమే. -స్వామి సుందరచైతన్యానంద

మంచిగాని, చెడుగాని ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా భార్యాబిడ్డలు ప్రతిబంధికాలు అవుతారు. కనుక ఆలుబిడ్డలు గలవారు అదృష్టానికి బందీలు అవ్వాల్సిందే. -ఫ్రాన్సిస్ బేకన్

కొయ్యను సహితం తొలిచే బంభరము సాయం సమయంలో పద్మకోశంలో చిక్కుకొన్నట్లు మానవుడు సంసార చక్రంలో బందీ అవుతున్నాడు. - చాణక్యుడు

ఆనందంగా ఉండటానికి అవకాశాల పైన, పరిస్థితుల పైన ఆధారపడేవాడే సంసారి. -స్వామి చిన్మయానంద

కాళ్ళు తడవకుండా సముద్రాన్ని దాటవచ్చు కాని, కళ్ళు తడవకుండా సంసారాన్ని దాటలేము.

సంస్కరణ

సంస్కరణల వ్యతిరేకులు కూపస్థ మండూకాలు. -ఉల్వెన్సన్

సంస్కరణ ఆంతరంగికంగా రావాలే కాని, బహిర్గతంగా కాదు. సుగుణం కొరకు చట్టాలు చేయలేము. -కార్డినల్ గిబ్బన్స్

ప్రతి సంస్కరణ ఉద్యమంలోనూ చపలచిత్తపు జాలరు ఉంటుంది. -రూజ్ వెల్ట్

ప్రతి ఒక్కరూ సమాజాన్ని సంస్కరించాలని ఆరాటపడతారే గాని, ఏ ఒక్కరూ తమ అభ్యున్నతిని గురించి ఆలోచించరు. -ఎమర్సన్

ప్రతివారూ ప్రపంచాన్ని సంస్కరిద్దామనుకుంటారే తప్ప, తమని తాము సంస్కరించుకోరు. -టాల్ స్టాయ్

సంస్కారం

సంస్కారం అన్నది అంతరంగం నుండి రావాలే కానీ బయటనుండి కాదు. విధేయతను, సుగుణాలను చట్టం ద్వారా సాధించలేము. -జేమ్స్ గిబ్బన్

చిన్న త్యాగాల కలయికయే సంస్కారం. -ఎమర్సన్

ఏమి జరిగినప్పటికీ ఏమీ జరగలేదనే భావించాలి. -ఆర్నోల్డ్ బెనెట్

మన వెంట వచ్చేది సంసారం కాదు, సంస్కారం. -కొల్లిపర పాండురంగారావు

సభ్యత, సంస్కారాలకు ఖరీదు లేనప్పటికీ, అవి అన్నింటినీ కొనగలవు. -మాంటేగ్
సంస్కారాన్ని నీతోనే ఆరంభించు. -కందుకూరి వీరేశలింగం
రెండు అణాలు విలువ చేసే ఇనుము సంస్కారంవల్ల మూడు వందల విలువ గల గడియారంగా మారుతుంది. కనుక సంస్కారానికే విలువగాని, పదార్థానికి కాదు. -సత్యసాయి బాబా
సంస్కారంగల వాళ్ళు ఎక్కడికి వెళ్ళినా ఆనందాన్ని పంచుతారు. అది లేనివాళ్ళు ఎక్కడినుంచి వెళ్ళిపోతే అక్కడ ఆనందాన్నిస్తారు. -స్వామి చిన్మయానంద

సంస్కృతి

సంస్కృతి జీవితానికి ప్రత్యామ్నాయం కాదు, అది దానికి కీలకం వంటిది. -డబ్ల్యు.హెచ్.మలక్
వేదాంతం, రాజకీయం, మతాల సమ్మేళనమే సంస్కృతి. -రామానందభారతి స్వామి
సంస్కృతి ఒక ఆభరణం కాదు. అది దేశ స్వభావాన్ని వ్యక్తీకరించే సాధనంగానే గాక, దాని స్వభావాన్ని తీర్చిదిద్దే సాధనంగా కూడా పనిచేస్తుంది. ఉత్తమ జీవనమే దాని లక్ష్యం. -సోమర్ సెట్ మామ్
హిందూ సంస్కృతికి మూలం సమాజం. ఐరోపా సంస్కృతికి మూలం రాజకీయం. -రవీంద్రనాథ్ టాగూర్
ఆకలవుతున్నప్పుడు అన్నం తినడం ప్రకృతి. ఆకలవుతున్నప్పుడు మరొకరిని చావగొట్టి వాడి అన్నం తినడం వికృతి. నీ అన్నంలో కొంత మరొకడికి పెడుతూ, తినడం సంస్కృతి. -వినోబాభావే
గతమనెడి తల్లి, వర్తమానం అనే శిశువునకిచ్చే స్తన్యమే సంస్కృతి. - సి.నారాయణరెడ్డి
మనల్ని అత్యున్నత దశకు తీసుకుపోవటమే సంస్కృతి లక్ష్యం. సంస్కృతి పుత్రులు సమానత్వ శోధకులు. -మాథ్యూ ఆర్నాల్డ్
విదేశీ సంస్కృతిని వదిలి, దేశ సంస్కృతిని అలవరుచుకో. -గాంధీజీ
మనం ఉపయోగించే వస్తువులలో మన నాగరికత కన్పిస్తే, మన ప్రవర్తనలో సంస్కృతిలో కన్పిస్తుంది. -డామ్లే

సత్యం

సత్యాన్ని ధైర్యంగా చెప్పలేకపోవడం, స్పష్టంగా ప్రేమ భావంతో వినలేకపోవడమే - ప్రపంచంలో సగం అనర్థాలకు కారణం. -హరియట్ బీచర్ స్టోవే

కొత్త నిజాలు అభిప్రాయాలుగా ప్రారంభమై, మూఢనమ్మకాలుగా అంతంకావటం ఒక సాంప్రదాయక విధి. -టి. హెచ్.హక్ లీ

నిజం నిక్కచ్చిగా చెప్పు. అయితే తక్షణం అక్కడినుండి వెళ్ళిపో. –చకస్లోవేకియా సామెత

నిరంతర శ్రమయే సత్యానికి మూలాధారం. అయితే, మన అందరి కర్తవ్యాలు, అమూల్యమైనవి. ప్రయత్నిస్తే హక్కులు ఎంతో దూరంలో లేవు. -గాంధీజీ

నరకం ద్వారానైనా సత్యాన్ని చేర సాహసించు. -స్వామి వివేకానంద

మంచి అనేది సత్యానికి సమీపంలో ఉంటుంది కాని, అది ఇంకా సత్యం కాలేదు. -స్వామి వివేకానంద

అసత్యమైన ప్రతిదాన్ని చూచి జాగ్రత్తపడు, సత్యాన్నే అంటి పెట్టుకొని ఉండు. ఆలస్యమైనా విజయం తథ్యం. -**వి**వేకానంద

సత్యానికి రాజీపడటం లేదు. - స్వామి వివేకానంద

సత్యం ఆహారం కాదు, అది ఆకలిని వృద్ధి చేసే పదార్థం మాత్రమే. -క్రిస్టఫర్ మార్లె

అతి సర్వత్రా దోషభూయిష్టమే. తప్పుకు వ్యతిరేకం సత్యం కాబోదు, అది కూడా తప్పే. రెండు అంచుల మధ్య సత్యం ఉంటుంది. - సెసిల్

అకాలంలో చెప్పిన సత్యం అసత్యం అంత చెడ్డది. - జర్మని సూక్తి

సత్యాన్ని మననుండి మనమే మరుగు చేస్తాము గనుక, ఇతరులెవరైనా దానిని మన వద్ద దాచడాన్ని నేరంగా భావించకూడదు. - రోష్ ఫోకాల్డ్

కళ సత్యం; సత్యమే మతం. - థాకరే

సత్యం ఏ సంఘానికీ తలఒగ్గదు. సంఘమే సత్యానికి తలఒగ్గాలి లేదా నశించాలి. -స్వామి వివేకానంద

సత్యం కఠినమైనది. -ఆలివర్ వెండెల్ హోమ్స్

సత్యం మహోన్నత మానవుని లక్ష్యం. -కన్ఫూషియస్

సత్యం ఎప్పుడూ అధునాతనమైనదే, తన గొంతు విప్పే సమయం దానికి ఎప్పుడూ రాదు. –క్లారెన్స్ డారో

ప్రకృతి సత్యాన్ని సముద్రం క్రింద సమాధి చేసింది. -డెమొక్రిటిస్

నేను భయపడే సత్యం ఒక్కటి కూడా లేదు. - థామస్ జఫర్సన్

సాధారణ అభిప్రాయాలకు ఖచ్చితంగా విరుద్ధమైన అభిప్రాయమే సత్యం. -లా బ్రూయెరే

సత్యం కోసం ఎదురుచూస్తాను గాని, దాన్ని కనుక్కోవటానికి మాత్రం కాదు. -డిడే రాట్

సత్యం అదృష్టానికి రహదారి కాదు. -రూసో

సత్యం ఊరేగింపుగా వెళుతుంది. దాన్నెవరూ ఆపలేరు. -ఎమిలీజోల
సత్యం ఆధ్యాత్మికత యొక్క అతి ముఖ్య లక్షణం. - డి.ఆర్.కార్తికేయన్
సూర్యకిరణాలవలె సత్యం ఎలాంటి బాహ్య స్పర్శలతోను మలినం కాదు. -జాన్ మిల్టన్
నిజం చెప్పడానికి ఎంతో ధైర్యం ఉండాలి. అలాగే, నిజాన్ని ఒప్పుకోడానికి కూడా అంతకు మించిన ధైర్యం ఉండాలి. - ఆర్.కె.నారాయణ్
సత్యాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో కక్ష సాధించుకుంటాయి. -సర్దార్ వల్లభభాయ్ పటేల్
పరిశీలన, ఆలస్యంవల్ల నిజం గట్టిపడితే, తొందరపాటు, అస్థిరతవల్ల అసత్యం పటిష్టమౌతుంది. -టాసిటస్
ధర్మాత్ములైన వారిని సత్యం అనే నావ ఎటువంటి విపత్తుల నుంచి అయినా దరి చేర్చగలుగుతుంది. -ఋగ్వేదం
సత్యాన్ని తెలుసుకోవడం, మంచిని జీవితంలోకి అనువర్తింపచేసుకోవడం-మహా వేదాంతులు నేర్పిన విషయాలు ఈ రెండే. -వాల్తేర్
సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా గ్రహించు. -బుద్ధుడు
సత్యం ఎప్పుడూ స్వచ్ఛమైంది కాదు, సామాన్యంగా సరళమైందీ కాదు. -ఆస్కార్ వైల్డ్
సత్య ప్రవచనానికి ఇద్దరు ఉండాలి. ఒకరు చెప్పడానికి, మరొకరు వినడానికి. -థోరో
సత్యంలో నమ్మకం ఉంటే సరి. దేవునిలో నమ్మకం లేని వ్యక్తి కూడా హిందువుగా ఉండవచ్చు. - గాంధీజీ
సత్యం యొక్క పరమోన్నత స్థానమే బ్రహ్మ. -మండూకోపనిషత్తు
సత్యం కోసం సకలమూ త్యాగం చేయవచ్చు కాని, సత్యాన్ని దేని కోసమూ త్యాగం చేయకూడదు. -స్వామి వివేకానంద
సత్యం యొక్క అందాన్ని ఆస్వాదించిన తర్వాతనే, దాని ప్రత్యేకతను నేను ఆమోదిస్తాను. -జాన్ కీట్స్
ఊహ ఏ సౌందర్యాన్నయితే ఆకళింపు చేసుకుంటుందో, అదే సత్యం. -జాన్ కీట్స్
గౌరవం వలె సత్యం పురుషత్వానికి చెందింది. -ఆగస్టస్ విలియం హేగ్
సత్యం కరదీపిక లాంటిది. దానిని కదిపేకొద్దీ ప్రకాశవంతమవుతుంది. -విలియం హేమిల్టన్
భూమికి బంగారు వడ్డాణం వంటిది సత్యం. -విలియం కౌపర్
సత్యాన్వేషి అయిన మానవుని మనస్సు భూమి పైన స్వర్గం వంటిది. -ఫ్రాన్సిస్ బేకన్
అసాధ్యం అనే దానిని తొలగించినప్పుడు మిగిలేది అసంగతమైనదైనప్పటికీ అదే సత్యం. -సర్ ఆర్థర్ కొనాన్ డోలీ

సత్యం, అసత్యం రెండూ ఎప్పుడూ ఒకదానితో ఒకటి పోటీ పడుతుంటాయని విజ్ఞులకు బాగా తెలుసు. -ఋగ్వేదం

దురుద్దేశంతో చెప్పబడే సత్యం, నువ్వు సృష్టించగల అన్ని అబద్ధాలను అధిగమిస్తుంది.-బ్లేక్స్

అది వింతగా ఉన్నా అది నిజమే. సత్యం ఎప్పుడూ వింతగానే ఉంటుంది, కట్టుకథ కన్నా విచిత్రంగా ఉంటుంది. -బైరన్

సత్యాన్ని నువ్వు తెలుసుకుంటే, సత్యం నీకు స్వేచ్ఛనిస్తుంది. -బైబిల్

అసంబద్ధమైన నిజాలు ఎక్కువ హాని చేస్తాయి. ఈ సత్యానికి అసత్యానికి, మంచికీ చెడుకు మధ్య జరిగే జగడంలో నిర్ణయం తీసుకోవాల్సిన క్షణం ప్రతి మనిషికి, దేశానికి ఎప్పుడో ఒకప్పుడు వస్తుంది.-జేమ్స్ రస్సెల్ లోవెల్

సత్యం ఎంతో విలువైన సంపద. దానిని పొదుపు చేద్దాం. -మార్క్ ట్వెన్

నేను ఎంత చెప్పగలనో అంతా కాదుగాని, ఎంతవరకు ధైర్యం చేయగలనో అంత వరకు నిజం చెబుతాను. అయితే, వయస్సు పెరిగే కొద్దీ ధైర్యం కూడా పెరుగుతూ ఉంటుంది. -మాంటేగ్

హాస్యంలో నా పద్ధతి ఏమంటే నిజం చెప్పడమే! అది ప్రపంచంలోనే వింతైన జోక్.-జార్జి బెర్నార్డ్ షా

ముందు నీ ఆత్మకు నీవు సత్యవంతునిగా ఉండు. రాత్రి వెంట క్రమంగా పగలు వచ్చిన రీతిలో నీవు ఎవ్వరితోను అబద్ధాలాడవు. - షేక్ స్పియర్

సత్యం, విశ్రాంతి మధ్య ఎంపిక చేసుకోవడానికి దైవం ప్రతి ఒక్కనికి అవకాశం ఇస్తాడు. నీకు నచ్చింది నువ్వు స్వీకరించు. అయితే, ఆ రెండూ కలసి నీకెప్పుడూ దక్కవు. -ఎమర్సన్

అర్థమయ్యే రీతిలో, విశ్వసించే పద్ధతిలో సత్యాన్ని గురించి చెప్పడం కష్టం. -విలియం బ్లేక్

గొప్ప సత్యానికి విరుద్ధమైనది కూడా సత్యమే అవుతుంది. -థామస్ మాన్

అబద్ధాన్ని గురించి కూడా నేను తప్పక నిజమే పలుకుతాను. -రవీంద్రనాథ్ టాగూర్

ఆనందాన్ని తెచ్చే సత్యం అన్నింటికన్నా హాస్యమైనది. -ఆగస్టస్ విలియం హేగ్

సత్యం ఒక మహావృక్షం. దానిని మనం ఎంతగా పోషిస్తే అంతగా ఫలాలను ఇస్తుంది. -గాంధీజీ

అన్ని గొప్ప సత్యాలు దూషణలుగానే ప్రారంభమయ్యాయి. -జార్జి బెర్నార్డ్ షా

నాస్తిక భావాలుగా ప్రారంభమై, మూఢ విశ్వాసాలుగా అంతమవడం నూతన సత్యాల జాతకంలా కన్పిస్తుంది. -థామస్ హెన్రీ హక్స్‌లీ

సత్యం తరచూ గందరగోళం నుండి గాక, పొరబాట్ల నుండి వెలువడుతుంది. -ఫ్రాన్సిస్ బేకన్

సత్యం గోప్యాన్ని అసహ్యించుకొంటుంది. -గాంధీజీ

సత్యాన్ని అనుసరించడానికి కావలసింది సాహసం ఒక్కటే. - గాంధీజీ

సత్యం, అహింస ఒకదానితో ఒకటి ముడివేయబడి ఉన్నాయి. గనుక వాటిని విడదీయటం సాధ్యం కాదు. అవి ఒకే నాణేనికి బొమ్మ, బొరుసు వంటివి. - గాంధీజీ

సత్యంతో ఏ వస్తువును పోల్చి చూచినా సత్యమే సదా బరువుగా ఉంటుంది. - గాంధీజీ

సంపూర్ణ సత్యమయుడైన వ్యక్తికి నిరాశ ఉండదు. - గాంధీజీ

మాతృదేశ స్వరాజ్య సాధనకు సత్యాన్ని విడనాడమని ఎవరైనా చెబితే, దానికి బదులు మాతృదేశాన్ని విడనాడతానంటాను. -గాంధీజీ

ఒక సత్యాన్ని తెలుసుకోవడానికి ఆర్కిమెడిస్ తన జీవితాన్ని వెచ్చించాడు. అయితే, ఈనాడు ఆ విషయం బడి పిల్లవాడికి కూడా తెలుసు. - ఎర్నెస్ట్ రీనన్

ఏది సత్యమో, ఏది కాదో తేల్చడం మాటల ద్వారా కష్టం. - గోపీచంద్

సత్యానికి అప్పుడప్పుడూ గ్రహణం పడుతుంది కాని, అది పూర్తిగా అదృశ్యం కాదు. -లివి

సత్యాన్ని ప్రేమించు, పొరపాటును క్షమించు. -నెహ్రూ

మనిషి చేసే పనులు సాధారణంగా నిజాలే అయి ఉంటాయి. అతను చెప్పే కారణాలు మాత్రం అరుదుగా నిజాలు అవుతాయి. -ఎల్బర్ట్ హబ్బర్డ్

సత్యం పరిమితమైన స్వల్ప పరిధిలో విహరించగా, పొరపాట్లు ప్రపంచవ్యాప్తంగా , తిరుగుతుంటాయి. - హెన్రీ సెయింట్ జాన్

చెప్పేవానిని సత్యం ఎప్పుడూ బాధించదు. -రాబర్ట్ బ్రౌనింగ్

ప్రేమ, ధనం, కీర్తి కంటే నేను కోరుకునేది సత్యాన్నే. – థోరో

సత్యం ఎటువంటిదైనా సరే దానిని ప్రేమించగలిగినవాడే నిజమైన మేధావి. -గోథే

తమను స్వతంత్రులుగా చేయగల సత్యాన్ని వినడానికి మానవులు ఇష్టపడరు. - హెచ్.యస్.అగర్

ఏది శాశ్వతమో అదే సత్యం. అసలెప్పుడూ జీవించనిదే మిధ్య. - వేగుంట మోహన్ ప్రసాద్

ప్లేటో నాకు ప్రియమైనవాడు. అంతకంటే ప్రియమైనది సత్యం. -అరిస్టాటిల్

సంతోషానికి సద్గుణాలే ఆధారం కావాలి. సత్యం దానికి విధిగా పునాది అవ్వాలి. - కోలరిడ్జ్

సత్యం ఉరికంబం పైన ఉక్కిరి బిక్కిరి అవుతుంటే, అసత్యం సింహాసనం పైన కులుకుతుంటుంది. - లోనెల్

పుకార్లు వేగంగా పయనిస్తాయి కాని, సత్యం వలె శాశ్వతంగా ఉండవు. -విల్ రోగర్స్

స్వేచ్ఛగా చర్చ కొనసాగిస్తే, సత్యానికి ఎవరు దగ్గరో స్పష్టంగా తెలుస్తుంది. -జి.కాంప్ బెల్

సత్యం నిత్యశంకితులకు పాలు ఇవ్వని ఆవు వంటిది. అందుకని వారు పాలు పిండుకోటానికి ఎద్దు వద్దకు చేరుతారు. - శామ్యూల్ జాన్సన్

నిజం చేదుగా ఉంటే, అబద్ధం అతి మధురంగా ఉంటుంది. -రవీంద్రనాద్ టాగూర్

సత్యాన్ని పలకడం వలన ఏమి ఫలితం వస్తుందో ఇంతవరకు నేను చూడలేదు. -జాన్ డ్రైడెన్

అంకెలతో దేన్నయినా నిరూపించవచ్చు ఒక్క నిజాన్ని తప్ప. - జార్జి కాసింగ్

నిన్ను గురించి నిజం చెప్పకపోతే, ఇతరులను గురించి కూడా నిజం చెప్పలేవు. -ఆస్కార్ వైల్డ్

అతను అబద్ధాలకోరు అనుకోడు. రెండు యదార్థాలు చెబుతున్నానని అనుకుంటాడు. -హెర్బర్ట్ మన్‌స్టర్

పసిపాపలు, తెలివితక్కువవాళ్ళు మాత్రమే నిజం మాట్లాడతారు. -జాన్ లిల్లీ

సత్యాన్ని కన్నులతోనే కాదు, హృదయంతో కూడా చూడవచ్చు. -పాస్కల్

సత్యం తెలియనివాడు అజ్ఞాని కావచ్చు. కాని సత్యం తెలిసికూడా నిరాకరించేవాడు నేరస్థుడు.-బ్రెక్ట్

యుద్ధంలో మొట్టమొదటిగా నాశనమయ్యేది సత్యం. - వారన్ జాన్సన్

విశ్వాసం గ్రుడ్డిది. అనుభవమే సత్యం. -స్వామి వివేకానంద

జీవితం చిన్నది. ఎన్నాళ్ళయినా వన్నె తగ్గని సత్యం చిరంజీవి. ఎప్పుడూ సత్యాన్నే పలుకుదాం. -ఆర్థర్ స్కోపెన్ హోవర్

అతను తప్పు అని చెప్పటం ఒకటి; అతనిలో సత్యం దాగి ఉందని చెప్పటం మరొకటి. -జాన్ లాక్

సృష్టి అనాది నుండి సత్యం ప్రీతిపాత్రమైంది. అది నియంతలకు శత్రువు, మానవునికి మిత్రుడు. -థామస్ కాంప్ బెల్

మనం నిర్లక్ష్యం చేసినంత మాత్రాన నిజాలు నిజాలు కాకపోవు. -ఆల్డస్ హక్స్‌లీ

సత్యాన్ని కప్పి ఉంచిన ముసుగు మేలిమి బంగారం. ఆ ముసుగు తన ఆకర్షణను, మెరుపులను చూపుతూ మనసును లోనికి వెళ్ళనివ్వదు. – ఈశావనోపనిషత్

అందరూ సత్యాన్ని గురించి మాట్లాడతారు. కొందరే దానిని పాటిస్తారు. -జార్జ్ బర్కిలీ

సత్యాన్ని పలుకు. ప్రియంగా పలుకు. అప్రియంగా సత్యాన్ని పలుకవద్దు, అసత్యమైన ప్రియాన్ని పలుకవద్దు. -ఉపనిషత్ సూక్తి

సత్యాన్ని, ధర్మాన్ని కోల్పోని మనిషి నాస్తికుడైనా ఫర్వాలేదు. -గాంధీజీ

సత్యం కోసం జరిపే పోరాటమే సర్వోత్తమ బహుమానం. సత్యం యొక్క రుచి అన్ని రుచులను మించింది. సత్యం యొక్క ఆనందం అన్ని ఆనందాలకంటే మిన్న. - ధర్మపథం

సత్యం తెలుసుకునే శక్తిని, శివం యిచ్చా శక్తిని, సుందరం అనుభూతి శక్తిని చూపుతాయి. -సంజీవదేవ్

సత్యమే ఎల్లప్పుడూ సత్యం. -బార్బడోస్ అడ్వకేట్

సత్యమే సర్వరక్ష. దానిని మించిన లక్ష్యం వేరొకటి లేదు. -స్వామి వివేకానంద

సత్యాగ్రహం

సత్యాగ్రహి అసత్యాన్ని సత్యమని భావించి, మొండితనం చేస్తే దురాగ్రహి అవుతాడు. -గాంధీజీ

సత్యాగ్రహం అధికారాన్ని పొందటానికి కాదు, అధికారాన్ని శుద్ధి చేయటానికి, . సద్వినియోగం చేయించటానికి మాత్రమే. -గాంధీజీ

సన్యాసి

సంస్కరింపబడిన, సంకలనం చేయబడిన భయంకర పాపి సన్యాసి. -ఆంబ్రూస్ బియర్స్

పాపులు పాడే పాటలన్నింటికన్నా సన్యాసి కన్నీళ్ళు తియ్యగా ఉంటాయి. -హెరిక్

పొగరుబోతునుగాక, తుంటరిని సన్యాసినిగా చేయడం సులభం. -జార్జి శాంతాయన

సన్యాసికి, పాపికి మధ్యగల తేడా ఒక్కటే- సన్యాసికి గతం ఉండగా, పాపికి భవిష్యత్తు ఉంటుంది. -ఆస్కార్ వైల్డ్

సన్నిహితత్వం

సన్నిహితులు అవడం ఆరంభం. సన్నిహితులుగా ఉండటం అభివృద్ధి. కలసి పనిచేయటం విజయం. - హెన్రీఫోర్డ్

మానవుడు సంఘజీవి. -అరిస్టాటిల్

ఒకరితో మరొకరు కాదు, అందరమూ కలసి చెడుతో పోరాడాలి. -కార్లైల్

సహోదరులుగా సహజీవనం చేయడం మనం నేర్చుకోవాలి లేదా అజ్ఞానులుగా కలసి మరణించడానికి సంసిద్ధులం అవ్వాలి. -మార్టిన్ లూథర్ కింగ్

మానవుడు తాను జీవిస్తూ ఇతరులను కూడా జీవించనివ్వడం నేర్చుకోవాలి.

సమస్య

ఒక సమస్యను ఇరుప్రక్కలా చూసే వ్యక్తి నిజానికి ఏమీ చూడడు. -ఆస్కార్ వైల్డ్

జీవితంలోని సగం సమస్యలకు కారణం తక్షణమే “అవును” అని, నింపాదిగా “కాదు” అని చెప్పడమే. -జాన్ బిల్లింగ్

అతి విచిత్రమైన సంఘటనలను నువ్వు అర్థం చేసుకోనిదే ఈ ప్రపంచంలోని గంభీర సమస్యలకు పరిష్కారం కనుగొనలేవు. -చర్చిల్

నీకు నీవే ఒక సమస్యగా తయారయ్యే దానికంటే ఇతరుల సమస్యలను తీర్చే సాధనంగా ఎందుకు మారకూడదు? - బార్బడోస్ అడ్వకేట్

సమస్య ఎక్కడ ఉందో పరిష్కారం అక్కడే ఉంటుంది. -స్వామి సుందరచైతన్యానంద

సమస్య కష్టమైనదని చెప్పవద్దు. అది కష్టమైనది కాకపోతే సమస్యనే కాబోదు. -మార్షల్ పోప్

మన దగ్గర సుత్తి అనే సాధనం ఒక్కటే ఉంటే, మనకి ప్రపంచంలోని ప్రతి సమస్యా ఒక మేకులాగానే కనిపిస్తుంది. -అబ్రహం మాస్లో

సమస్యలను వాయిదా వేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. -ఎమర్సన్

సమస్యలు ఉత్పన్నమయ్యేది ముందుజాగ్రత్త తీసుకోకపోవడం వల్లే. -మార్క్

సమస్యలకు కొత్త పరిష్కారాలను కని పెట్టలేనివాడు, కొత్త కొత్త కష్టాలను తలకు చుట్టుకుంటాడు. -బేకన్

మనమొక సమస్యను పరిష్కరించగానే, ఆ పరిష్కారంలోనే మరొక సమస్యకు బీజం ఉన్నదని చాలామంది గుర్తించరు. -రాజాజీ

సమస్యను సరిగా అర్థం చేసుకుంటే, పరిష్కార మార్గం దానిలోనుంచే లభిస్తుంది, నిజానికి సమస్య, జవాబు వేరు కావు. - జిడ్డు కృష్ణమూర్తి

ఒక సమస్యలో ఇమిడి ఉన్న రహస్యాన్ని కనుగొనడమే ఆ సమస్యా పరిష్కారానికి ఉత్తమ మార్గం. -ఫ్రాంక్ క్లార్క్

ఎదుర్కొనటానికి అనేక వాస్తవ సమస్యలు ఉండగా, ఊహాజనితమైన సమస్యలతో సతమతమవడం దండగ. - గోల్డ్ స్మిత్

ఒక సమస్యను అలక్ష్యం చేస్తే మరెన్నో సమస్యలు పుట్టుకువస్తాయి. -జె.కార్టిన్

సమాజం

ఏకాంతం నిజంగా ఆరోగ్యకరమైనదే. అలానే మృష్టాన్న భోజనం తర్వాత ఉపవాసం కూడా. మనిషి నిజమైన జీవితం సమాజంలోనే ఉంది. - సిమ్స్

ప్రజల అభిప్రాయాల పరిశీలనకు ప్రాముఖ్యం ఇవ్వడం అంటే వారికి చేరువ అవడంలో సగభాగం విజయం సాధించినట్లే. విజయసాధనలో మిగిలిన సగభాగం సహనభావాన్ని పెంచుకోవడంలో ఇమిడి ఉంది.. -డేనియల్ ఫ్రోమన్

ఒకరికి మరొకరు మారుమనుషులు (డూప్‌లు) కాకుంటే సమాజంలో ఇంక మనుషులు జీవించలేరు. -రోష్ ఫోకాల్డ్

సమాజంలో రెండు వర్గాలు ఉంటాయి-విందులు ఎక్కువ ఆకలి తక్కువ గల వర్గం ఒకటయితే, ఆకలెక్కువ భోజనం తక్కువ గలది రెండవ వర్గం. -ఛాంఫర్డ్

సమాజంలో నివసించే ప్రేమికులు, ఆశాపరులు, పరిశీలకులు, అవివేకులు అను నాలుగు వర్గాలలో అవివేకులు అత్యంత సంతోషంగా జీవిస్తారు. -టైనె

మెరుగు పెట్టబడిన అల్లరి మూకవంటి నేటి సమాజం బోరు కొట్టేవారు, కొట్టించుకునేవారు అనే రెండు బలమైన జాతులతో నిండి ఉంది. -బైరన్
సమాజమే సమస్త శక్తికి మూలసదస్సు. -శ్రీ గురూజీ
మానవ సమాజం కొరకు మరణించాలని ఆరాటపడడానికి ముందు భారతదేశంలో జీవించడం నేర్చుకోవాలి. - గాంధీజీ
సమాజాన్ని కించపరుస్తూ ఎప్పుడూ మాట్లాడవద్దు. దానిలో ఇమడలేని వాళ్ళే అలా మాట్లాడతారు. -ఆస్కార్ వైల్డ్
సమాజంలో జీవించడం విసుగ్గా ఉంటుంది. అయితే దాని నుండి బైటకు రావడం విషాదం అవుతుంది. -ఆస్కార్ వైల్డ్
సమాజంలో జీవించలేనివాడు, దాని అవసరం లేకుండా మనుగడ సాగించ గలిగేవాడు పశువైనా అయివుండాలి లేదా దేవుడైనా అయి వుండాలి. -అరిస్టాటిల్
సమాజంలో ఇమడలేని వాడికి సమాజం ద్వారా సుఖం లభించదు. - షేక్ స్పియర్
ప్రతి సమాజంలోనూ కొందరు పాలించడానికి, కొందరు సలహాలు ఇవ్వడానికి పుడతారు. -ఎమర్సన్
సమాజాన్ని పునర్నిర్మించదలచినప్పుడు పాత పథకం ప్రకారం పునర్నిర్మాణాన్ని చేపట్టబూనడం అర్థరహితం. -జె.ఎస్.మిల్
ఈ సమాజం దౌర్భాగ్యం ఏమంటే ప్రతి ఒక్కరూ మరొకరిని భయంకరంగా ద్వేషిస్తారు. -విలియం లాంబ్
సమాజం కొరకు మానవుడు రూపొందించబడ్డాడు. -విలియం బ్లాక్ స్టోన్
నూతన సమాజమనే మందిరాన్ని నిర్మించడానికి కొత్త మానవుడనే కొత్త యిటుక కావాలి. -టాల్ స్టాయ్
మానవజాతి జీవరాశుల సముదాయం వంటిది. దాని పరిమితులను తెలుసుకోవడం ద్వారానే దానిని నిర్వచించగలం. -ఇటలో కాల్వినో
చీమలు మంచి పౌరులు. అవి సమాజ శ్రేయస్సుకే ప్రాధాన్యమిస్తాయి. -థోరో
హిందూ సంస్కృతికి మూలం సమాజం. రాజకీయాలు కాదు. -రవీంద్రనాద్ టాగూర్

సమాధి

కీర్తి మార్గాలన్నీ సమాధికే దారి తీస్తాయి. - థామస్ గ్రే
సమాధి అందమైన, ప్రైవేటు ప్రదేశం. అయితే అక్కడ ఎవ్వరూ కౌగిలించుకోరు. -ఆండ్రూ మార్వెల్

సమాధిలో క్రూరులు బాధించడం మానేస్తారు; అలసట చెందినవారు విశ్రాంతి తీసుకుంటారు. -బైబిల్

జీవితం దుర్భరమైనప్పుడు, ఆశ అడుగంటినప్పుడు ప్రపంచం 'పో' అంటే, సమాధి 'రా' అంటుంది. -ఆర్థర్ గిటర్మన్

సమాధిలో పశ్చాత్తాపానికి చోటు లేదు. -ఐజాక్ వాట్స్

చుంచెలుకలా మరణం ప్రతిక్షణం, నిరంతరం నా సమాధిని త్రవ్వుతూనే ఉంటుంది. -జార్జి హెర్బర్ట్

ఎప్పుడూ సంతృప్తి చెందనివి నాలుగు ఉన్నాయి - సమాధి, గొడ్రాలి గర్భాశయం, నీరులేని భూమి, నిప్పు.-బైబిల్

సమానత్వం

ప్రకృతిరీత్యా మానవులు అసమానులుగా సృష్టించబడ్డారు. వారందరూ సమానులే నన్న భావనలో అర్థం లేదు. –జేమ్స్ ఆంథోని ఫౌడే

ఆహార వ్యాయామాల మధ్య సమన్వయం పాటిస్తే సొగసు వస్తుంది, శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం కలుగుతుంది. -డా||ఎన్.ఎస్. దాస్

రానున్నది ఏది నిజం? అది ఒక్కటే సోషలిజం. కలపండి భుజం భుజం. కదలండి గజం గజం.-దాశరథి

సమాన పరిస్థితులలో, సమానులను సమానంగా చూడడమే సమానత్వం. -ప్రధాన న్యాయమూర్తి రే

ఒకరి ఆజ్ఞలు మరొకరు అనుసరించవలసి వస్తే ఇక సమానత్వం అనే ప్రశ్న ఏమున్నది? -డబ్ల్యు .ఎస్.గిల్బర్ట్

కుడి ఎడమలు కట్టుబాటు కోసం పెట్టారు కాని, ఒకళ్లు ఎక్కువని, యింకొకళ్లు తక్కువని కాదు. -అమ్మ

సింహం, ఆవుదూడ కలసి పడుకోవచ్చు కాని, ఆవుదూడకు నిద్రపట్టడం కష్టం. -ఆలెన్ వుడీ

ఈలోకంలో నాకు చెందిన ప్రతిదీ, ప్రతి అణువు నీకూ చెందుతుంది. -వాల్ట్ విట్మన్

మానవులంతా ఒకేలా సృష్టించబడ్డారని, దైవం అందరికీ అనన్యాక్రాంతమైన హక్కులను - జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు, ఆనందమయ జీవిత హక్కు - ప్రసాదించాడన్నది స్వతస్సిద్ధమైన సత్యాలుగా భావిస్తాం. -థామస్ జఫర్సన్

అందరకూ సమాన అవకాశాలు కల్పించడం, ఏ ఒక్కరికీ ప్రత్యేక హక్కులు లేకపోవడమే సమానత్వం. - హెరాల్డ్ లాస్కీ

ఆర్థిక సమానత్వం లేని రాజకీయ స్వేచ్ఛ ఇసుక పైన నిర్మించిన భవంతి వంటిది.-హెరాల్డ్ లాస్కీ

వర్గ సమ్మేళనముల వంచనముల కులమతావేశముల స్వార్ధ కుటిల గతుల నంట నీయక లోక మందలరు చుండువిశ్వమానవ సోదర ప్రేమనెంతు రాతి గనులయందు రత్నాలు పుట్టవా -పల్నాటి సోదరకవులు

సముద్రం

నావికుని జీవితం అనారోగ్యకరమైనది. -ఫ్రాన్సిస్ గొల్టన్

ఓడ అంటే జైలుకాక మరేమిటి? -రాబర్ట్ బర్టన్

ప్రార్థన చేయడం నేర్చుకోవాలనుకునే వ్యక్తిని సముద్రం వద్దకు పంపండి. - హెర్బర్ట్

సముద్రం అంటే భయం లేనివాడు ఎప్పుడో ఒకసారి మునిగిపోతాడు. -సింజ్

సముద్రాన్ని పొగుడు కాని, భూమి మీదే జీవించు. -హెర్బర్ట్

సముద్రం అంతా నీళ్ళున్నాయి కానీ, త్రాగడానికి గుక్కెడు నీరు దొరకదు. -కోలరిడ్జ్

సర్వసన్నద్ధత

దైవం పై నమ్మకం ఉంచు, ఎప్పుడూ సర్వసన్నద్ధంగా ఉండు. -క్రాంవెల్

నీవు శాంతిని కాంక్షించేటప్పుడు, పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లుగా తెలియజెయ్యాలి. -లోవెల్

యుద్ధానికి సన్నద్ధంగా లేని లేదా సన్నద్ధం కాలేని దేశాలు శత్రుసేనల వశమౌతాయన్న పాఠాన్ని పదేపదే నేర్చుకున్నాం. –రూజ్ వెల్ట్

శాంతి స్థాపనకు పటిష్టమైన మార్గాలలో ఒకటి యుద్ధానికి సన్నద్ధం అవడమే. -వాషింగ్టన్

సలహా

ఎవరినైనా వదిలించుకోదలిస్తే వారికి ఉపయోగపడే నాలుగు మంచి మాటలు చెప్పు. –ఫాంక్ మెకినే హబ్బర్డ్

వినడానికి త్వరపడాలి. మాట్లాడడానికి, ఆగ్రహానికి వెనుక ఉండాలి. -మొదటి జేమ్సు

బుద్ధి గలవాడెవ్వడూ తన సలహాదారునిగా మంగలిని, నాట్యకత్తెను, సన్యాసిని, పిసినారిని స్వీకరించడు. - పంచతంత్రము

సమానులతో సంప్రదించి సలహాలు తీసుకో, ఉన్నతుల వద్ద సహాయాన్ని పొందు. -డెన్మార్క్ సూక్తి

స్త్రీని సలహా అడుగు. అయితే ఆమె చెప్పిన దానికి పూర్తిగా భిన్నంగా చేసినప్పుడే నీవు విజ్ఞుడవు అవుతావు. -థామస్ మూర్

నేను సులువుగా ఇరవైమందికి సలహాలివ్వగలను కాని, వాటిని పాటించవలసిన వారిలో ఒకణ్ణి కావడమే కష్టం. - షేక్ స్పియర్

సలహాను త్వరగా స్వీకరించాలి. అది ఎవరికి అత్యంత అవసరమో వారు దానికి అత్యంత దూరంగా ఉంటారు. - ఫిలిప్ డార్మెర్

పనికిమాలినవాడు తరచు సలహాలు ఇస్తుంటాడు. -పి.బి. షెల్లి

విద్యార్థి, సేవకుడు, బాటసారి, ఆకలిగొన్నవాడు, భయగ్రస్తుడు, కోశాధికారి, ద్వారపాలకుడు - నిద్రిస్తున్నా వారిని లేపవలసిందే.-చాణక్యుడు

మహానదిని దాటే ప్రయత్నం, మహాపురుషులతో పోరాటం, ప్రజా బాహుళ్యంతో విరోధం దూరం నుండే విడిచి పెట్టాలి. -చాణక్యుడు

సలహాతో ప్రేమను నియంత్రించలేము. -జాన్ గే

సలహాలు, హితబోధలు అనేవి బజారులో ఎక్కడబడితే అక్కడ దొరికే సరుకుల్లాంటివి. ఇవి ఎప్పుడూ అవసరాన్ని మించి లభ్యమౌతాయి. -జాన్ బిల్లింగ్స్

వివాహ దుస్తులు కొనటానికి ముందు సామాన్యంగా ఏ స్త్రీ కూడా సలహాలు అడగదు. -జోసఫ్ ఎడిసన్

నీ పలకను శుభ్రంగా ఉంచుకో, నేను మీకు ఇవ్వగలిగిన సలహా ఇదొక్కటే. –ప్రిమ్ రోస్

నవ్వుతూ అనుభవించేవాడి దగ్గరకు ఏడుస్తూ అనుభవించేవాడు సలహాకు వస్తాడు. -మాతృశ్రీ అనసూయాదేవి

సలహా మంచు గడ్డవంటిది. అది ఎంత మెల్లగా చేరితే అంత ఎక్కువసేపు నిలచి ఉంటుంది, మనసులోకి అంతగా చొచ్చుకు పోతుంది. -కోలరిడ్జ్

పడవ మునిగిపోయిన తర్వాత ప్రతివాళ్ళూ మునగకుండా ఉండే మార్గాలు చెపుతారు. -ఇటాలియన్ సామెత

తుపాకీ మొన బలంతో, మహా మేధావుల సలహాతో దేనినైనా సాధించవచ్చు. -నెపోలియన్

ప్రపంచంలో అతి సులభమైనది సలహా ఇవ్వడం. అతి కష్టమైనది దానిని పాటించడం -మహాభారతం

మానవులు ప్రహ్లాదునిలా మారకపోయినా ఫర్వాలేదు. కాని దుర్యోధనునిలా మాత్రం మారవద్దు. - శ్రీ సత్యసాయి బాబా

మరణించిన సింహంకన్నా జీవించి ఉన్న కుక్క మేలు. -బైబిల్

తడిసిన అగ్గిపుల్ల దగ్గరుంచుకోవడం పొగ త్రాగడం మానడానికి అత్యుత్తమ పద్ధతి.-పీటర్ బ్రిగ్స్

చాలామంది సలహాలు వింటారు. కొద్దిమంది మాత్రమే వాటిని సద్వినియోగం చేసుకొంటారు. -సైరస్

విషం కలిసిన భోజనాన్ని, కదిలిపోయే దంతాలను, చెడు సలహాలనిచ్చే వారినీ పూర్తిగా వదిలివేయడమే శ్రేయస్కరం. -హితోపదేశం

అగ్నిశేషం కాల్చుతుంది. ఋణశేషం పీల్చుతుంది. రోగశేషం వ్రేల్చుతుంది. శత్రుశేషం కూల్చుతుంది. -కొల్లిపర పాండురంగారావు

ప్రతి ఒక్కడూ మరొకనికి ఉచితంగా ఇచ్చే సలహాలే ధారాళంగా ఇవ్వగల మహాదానాలు. -కొల్లిపర పాండురంగారావు

చెడును గురించి కాకిగోల చేయకు, మంచిని గురించి కోకిల గానంచెయ్యి. -పాండురంగారావు

సహజ లక్షణం

వ్యక్తిగత లక్షణాలు తప్ప మరేవీ నిలువజాలవు. -వాల్ట్ విట్మన్

ఈ ప్రపంచంలో జీవించే వ్యక్తి భావ గోప్యత, అస్పష్టత, కపటం అనే మూడు లక్షణాలు కలిగి ఉండాలి. -ఆఫ్రాబెన్

గొప్ప లక్షణాలు కలిగి ఉండటమే చాలదు. వాటి నిర్వహణా శక్తి కూడా కలిగి ఉండాలి. -రోష్ ఫోకాల్డ్

సహజంగా ఉండాలన్న తపన మనల్ని సహజంగా కన్పించకుండా నిరోధిస్తుంది.-రోష్ ఫోకాల్డ్

అజ్ఞానం, అహంకారం, టక్కరితనం అనే మూడు లక్షణాల కలగలుపుయే తిరస్కారం. -లవటర్

బంగారపు సింహాసనం మీద కూర్చో పెట్టి, కుక్కకు పట్టం కడితే మాత్రం దాని అది వెనుకటి గుణం మానుకుంటుందా! -సుమతీ శతకం

ద్రవ్యాలను మోసినంత మాత్రాన గాడిద ఏనుగు అవుతుందా? -వేమన

నీరు పల్లమెరుగు. -వేమన

తేలుకు కొండిలో, పాముకు నోటిలో, మనిషికి శరీరం అంతా విషమే ఉంటుంది. -సుమతీ శతకం

చెప్పు తినే కుక్కకు చెఱకు తీపి తెలుస్తుందా! -వేమన

సహాయం /సేవ

ఎంత చిన్న సాయమైనా, దయాగుణంతో, అవసరమైన సమయాల్లో చేస్తే అది అన్నిటికన్నా చాలా విలువైన సాయం అవుతుంది. -తిరుక్కురళ్

మృతి నెరుంగని దేవతల కన్నా నలుగురికి మేలు చేసే నరుడు మేలు. -గాలిబ్

సమాజసేవ చేసేవారికి తమ పూర్వీకుల గొప్పతనం చెప్పుకోవాల్సిన అవసరం ఉండదు. -వాల్తేర్

స్నేహితుని నుండి వచ్చే సహాయం కన్నా, అలాంటి సహాయం అందుతుందన్న విశ్వాసమే మనిషికి సహాయకారిగా ఉంటుంది. –ఎపిక్యురస్

సహాయం కోసం విలపించు. అది నీకు లభిస్తుంది. చివరకు సహాయం కావాలి అని అలమటించిన వాడూ, సహాయం చేసినవాడూ ఇద్దరు అదృశ్యులై, ఆట అంతరించి, 'ఆత్మ' మాత్రమే నిలిచి ఉంటుంది. -స్వామి వివేకానంద

ఇతరుల కోసం చేసిన ఏ స్వల్ప కార్యమైనా, అంతర్గతమైన శక్తిని మేల్కొల్పి, క్రమంగా హృదయాన్ని సింహ బలంతో నింపివేస్తుంది. -స్వామి వివేకానంద

జీవన అన్వేషణలో మనుషులకు సాయం చేయాలన్న ఒకే ఒక్క ఆలోచన యోగ్య మైనది. -జి. బాలె

మంచి చేయాలన్నదే మానవజీవితంలో నిశ్చితంగా ఆనందమయమైన కార్యం. -సర్ పి.సిడ్నీ

కలలు కంటూ కాదు. ఉత్తమ కార్యాలు చేస్తూ జీవితాన్నే గాక, మరణాన్ని కూడా ఓ గొప్ప మధురగీతంగా మార్చుకో. - ఛార్లెస్ కింగ్స్ లీ

నిరు పేదలు, నిరక్ష్యరాస్యులు, అజ్ఞానులు, బాధితులు....వీరే దైవాలు. వీరికి సేవ చేయడమే అత్యున్నత మతం. -స్వామి వివేకానంద

తోటివారి సంక్షేమం కోసం మనిషి ఎంతగా పాటుపడతాడో సరిగ్గా ఆ మేరకే అతడు గొప్పవాడు అవుతాడు. -గాంధీజీ

ఎవరితోనూ పోటీపడుతున్నట్లుగా గాక, అందరితో సహకరిస్తున్నట్లుగా భావించు. -బార్బడోస్ అడ్వకేట్

వాస్తవంగ అందించిన చిన్న సాయం అసాధ్యమైన అద్భుత ప్రతిజ్ఞల కన్నా ఎంతో గొప్పది. -మెకాలే

మనిషికి హృదయ నైర్మల్యం కావాలంటే సేవా భావం ఉండాలి. -స్వామి శివానంద

అనాధ బాలునికి చదవడం నేర్పు లేదా అనాధ బాలికకు కుట్టుపని నేర్పు. అదే గొప్ప సేవ. -టెనిసన్

తీసుకోవడం కాదు, ఇవ్వడం నేర్చుకో. పెత్తనం కాదు, సేవ అలవరుచుకో. -రామకృష్ణ పరమహంస

పరోపకారం చేసి చేసి, మనిషి ధనం తరిగే కొద్దీ, అతని హృదయం సంతోష ధనంతో నిండిపోతుంటుంది. -విక్టర్ హ్యూగో

ఆదుకునే హృదయం ఉన్న వారికి మాత్రమే విమర్శించే హక్కు వుంది. -లింకన్

నిస్వార్థ సేవయే మతానికి గీటురాయి. దేశంలోని ఉత్తములు, ధైర్యవంతులు తమ సర్వస్వాన్ని అత్యధికుల ఆనందం కొరకు, సమాజ హితవు కొరకు త్యాగం చేయాలి. -స్వామి వివేకానంద

నీవు గొప్పవాడివని అనిపించుకోవటానికి మంచి కార్యాలు చేయకు. ఇతరుల మేలు ఆశించి మంచి కార్యాలు చేయి. అప్పుడే నీవు చేసిన కార్యానికి సార్థకత లభిస్తుంది. -స్వామి వివేకానంద

సేవ అనే వత్తి లేకుంటే, ఉత్సాహం అనే జ్యోతి త్వరలో ఆరిపోతుంది. -పాల్ హారిస్

ప్రేమను మించిన ఆధ్యాత్మిక సాధన లేదు. ప్రేమ యొక్క పరాకాష్ట సేవ. సేవ యొక్క స్పటిక రూపం త్యాగం. -సత్యసాయి బాబా

సేవ జీవితానికి ఆనందాన్ని, రుచిని కలిగించే లవణం వంటిది. సేవలోనే ఉన్నది పవిత్రత. సేవద్వారా ప్రేమ అనుభూతిలోకి వస్తుంది. -సత్యసాయి బాబా

సాటి మానవునికి సేవ రూపంలో చేయూత నివ్వలేని ఏ మతం అయినా, ఏ తత్వ శాస్త్రం అయినా మృతప్రాయమే. -పాల్ హారిస్

ఇతరులకు సాయపడటం, ప్రపంచానికి మంచి చేయటమే మన కర్తవ్యాలు.-స్వామి వివేకానంద

నీవు నీకోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో మిగిలిపోతావు. -అంబేద్కర్

గంధపు చెక్కలా సమాజ సేవలో అరిగిపో కాని, ఇనుపముక్కలా తుప్పుపట్టకు. -మోక్షగుండం విశ్వేశ్వరయ్య

స్వార్థంకన్న సేవ మిన్న. -పాల్ హారిస్

మానవ జీవిత పరమార్థం సేవ చేయడం, ప్రేమ చూపడం, ఇతరులకు సాయపడాలనే సంకల్పం కల్గి ఉండడం.-ఆల్బర్ట్ స్వైజర్

సమాజ సేవకు అంకితమైన వ్యక్తి జీవితమే యజ్ఞం. -భగవద్గీత

మానవ సేవలో దైవాన్ని దర్శించాలన్నది నా లక్ష్యం. భగవంతుడు స్వర్గంలో గాని, పాతాళంలో గాని లేదు. ఆయన మనందరిలో ఉన్నాడు. -గాంధీజీ

నిష్కామ సేవే జీవిత రహస్యం. - గాంధీజీ

ఉత్తమ సేవలందించిన వ్యక్తికి చక్కని ఫలితం దక్కుతుంది. -ఎ.ఎఫ్. షెల్డన్

తోటివారి పట్ల మీకు గల ప్రేమను చూపడానికి ఏకైక మార్గం వారికి సేవలందించడమే. - పాల్ హారిస్

తమ పనులు మానుకొని ఇతరులకు సహాయం చేసేవారు ఉత్తములు. తమ పనులు చేసుకుంటూనే ఇతరులకు సాయపడేవారు మధ్యములు. తమ పనులకోసం ఇతరుల పనుల్ని చెడగొట్టేవారు అధములు. తమకు లాభం లేకున్నా ఇతరుల పనులు చెడగొట్టే వారు నరరూప రాక్షసులు.-భర్తృహరి

నువ్వేదైనా పొందాలనుకున్నపుడు ఇవ్వడం కూడా నేర్చుకో. -స్వామి వివేకానంద బండెడు పాండిత్యం కంటె, గుప్పెడు ధార్మిక జీవితం గొప్పది. - జార్జి హెర్బర్ట్

బలహీనులకు తాత్కాలికంగా సాయపడటమే కాకుండా, వారి కాళ్లమీద వారు నిలబడగలిగేలా చూడాలి. - షేక్ స్పియర్

జనాభాను గురించి మాట్లాడే బ్రహ్మచారి కన్నా వివాహితుడుగా, కుటుంబ సభ్యుడిగా జీవించే వ్యక్తి సమాజానికి నిజమైన సేవ అందిస్తాడు. - గోల్డ్ స్మిత్

సంచిలో ఉన్నది కాదు, రెండు చేతులా ఇచ్చేదే మనల్ని సంతోష పెడుతుంది. -విలియం పెన్

మానవులకు సహాయం చేయండి కాని, వారి స్వీయశక్తిని నశింప చేయకండి.-అరవింద ఘోష్

ఎవ్వరు లోకోపకారకంగా దేశాభివృద్ధికి తగిన పనినొక్క దాన్నైనా చేస్తారో, వారిది మాత్రమే సార్థక జన్మం. స్వప్రయోజనపరులై స్వంత పొట్ట నింపుకొనటం కోసం నిరర్థక జీవుల జన్మ ఒక జన్మ కాదు. -కందుకూరి వీరేశలింగం

గడ్డి ఎంతకాలం పచ్చగా ఉంటుందో, నీరు ఎంతకాలం పల్లానికి ప్రవహిస్తూ ఉంటుందో, అంతకాలం రోటరీ అంతర్జాతీయ సంస్థ సేవలందిస్తూనే ఉంటుంది. -పాల్ హారిస్

రహస్యంగా చేసిన సత్కార్యాలు అత్యంత గౌరవప్రదమైనవి. -పాస్కల్

తక్కువ సేవలు అందుకుంటూ, ఎక్కువ సేవలు చేయడమే అసలైన సాయం. -టాల్ స్టాయ్

నీకు చేతనైనంత ఎక్కువ కాలం, నీకు చేతనైనంత ఎక్కువ మందికి, నీకు చేతనైనన్ని విధాలుగా, నీకు చేతనైనన్ని ప్రదేశాల్లో, నీకు చేతనైనన్ని సమయాల్లో, నీకు చేతనైనన్ని సేవలు చేయాలి. -జాన్ వెస్లీ

చిరుదివ్వెలాగానే సత్కార్యం కూడా వెలుగును ప్రసరింప జేస్తుంది. - షేక్ స్పియర్

నీవు బలంగా ఉంటే బలహీనులకు సహాయపడు, నీవు చిన్నవాడివైతే వృద్ధులకు సహాయపడు. -ఆంగ్ల సామెత

వ్యక్తి పూజ ప్రజాతంత్ర పతనానికి, నియంతృత్వ ప్రవేశానికి రాచబాట. స్వయం సేవకు మించిన సేవ మరొకటి లేదు. -అంబేడ్కర్

మనిషి కన్నీరు తుడవడం నీ వంతు, శరీరం పోయినా నిలిచేది నీ గొంతు. -శేషేంద్ర

అవసరానికి అందవలసిన సాయం ఆలస్యమైతే, దాని పరిణామాలు వేరుగా ఉంటాయి. -లూకాస్

నెపమెన్నకుండా అపకారికి ఉపకారం చేసేవాడే నేర్పరి. -సుమతీ శతకం

మేమెంతో మంచి చేస్తున్నామని గొంతెత్తి అరిచే ప్రజలంత ప్రమాదకారులు మరొకరు ఉండరు. -బిషప్ మాండెల్

ఇతరుల సేవలో గడిపిన జీవితమే సఫల జీవితం.- అరిస్టాటిల్

సకాలంలో ఆదరణ చూపడం కరువులో ఉన్నవానికి రొట్టెముక్క ఇవ్వడం వంటిది. -టాల్మడ్

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న. -మదర్ థెరిస్సా

మనకి మనం సాయం చేసుకోగలిగినప్పుడే ఆ భగవంతుడైనా మనకి సాయం చేస్తాడు. -హెర్బర్ట్ స్పెన్సర్

కొవ్వొత్తిలా వెలుగుతూ, మానవ సేవ అనే కాంతిని విరజిమ్మగలిగితే నన్ను నేను ధన్యుడిగా భావిస్తాను. -సేన్ గురూజీ

జీవులను సేవించడమే శివుని సేవించడం. -రామకృష్ణ పరమహంస

మనిషి మనసులో మెదిలే సహజమైన ప్రవృత్తి సేవ. -ప్రేమ్ చంద్

చెడు చేయడానికి ఒక్క క్షణం చాలు. మంచి చేయడానికి జీవిత కాలం చాలదు. దీన్ని గమనించి జీవిత సమరంలో ఆచితూచి అడుగు వేసినవారే గుణవంతులు. -గాంధీజీ

దైవం దృష్టిలో సేవలన్నీ ఒక్కటే. మనమంతా బొమ్మలం. ఇక్కడ మొదట, చివర అనే తేడా లేదు. -బ్రౌనింగ్

సాంకేతిక ప్రగతి

యంత్రం ప్రపంచాన్ని దగ్గరకు తెచ్చింది కాని, దేశాలను దూరం చేసింది. -గాంధీజీ

అపూర్వ విజ్ఞానం, శక్తి, మధ్య మన యోచనలు, విలువలు, లక్ష్యాలు అనిశ్చితం అయ్యాయి. -విల్ డ్యూరాంట్

ఇది యంత్రయుగం. యంత్రం అనే పదం యొక్క బహిర్గత, అంతర్గత అర్థాల్లో కూడా ఇది నిజం. -థామస్ కార్లైల్

సాంకేతిక ప్రగతి మానవుల్ని హృదయంలేని యంత్రాలుగా మారుస్తుంది. మానవ జీవితం నుండి ధర్మాన్ని తొలగించి, దానిని వికృతం చేస్తుంది. - డాన్ మోరిస్

మన సాంకేతిక పరిజ్ఞానం దానిని మనం నియంత్రించగల పరిధులను దాటిపోయింది. - ఓమార్ బ్రాడ్లే

ఏ భాషలో మాట్లాడవలసిందీ, ఆలోచించవలసిందీ, సాంకేతిక పరిజ్ఞానం మనల్ని నియంత్రణ చేస్తుంది. అది చెప్పినట్లుగా మనం వినాలి లేదా మౌనంగా నిలవాలి. -జె.జి.బలార్డ్

మన తాతల కంటే మనం ఎక్కువ కాలం జీవిస్తున్నాం కాని, వేలాది కృత్రిమ ఆందోళనలతో బాధపడుతున్నాం. వాళ్ళు తమ కండరాలతో శ్రమించారు. మనం నరాలకు అలసట కల్పిస్తున్నాం. -ఇ.జి.బి.లిట్టన్

సాంకేతిక ప్రగతి మూలంగా అధిక జనాభా జీవించ గలుగుతుంది. అధిక జనాభా సాంకేతిక పరిజ్ఞానాన్ని అనివార్యం చేస్తుంది. -జోసఫ్ ఊడ్ క్రచ్

భవిష్యత్తులో కంప్యూటర్లు మహాఅయితే 1.5 టన్నుల బరువు మించి ఉండవు. -పాపులర్ మెకానిక్స్ పత్రిక 1949

మనకు అందుబాటులో ఉన్న మంచి వస్తువులన్నీ నవీనత ఫలాలే. -జె.ఎస్.మిల్

తిరోగమనంలో పయనించటానికి సాంకేతిక ప్రగతి మనకు చక్కని మార్గాన్ని చూపింది. - ఆల్డస్ హక్స్ లీ

ఆధునిక సమాజానికి ప్రాణవాయువు వంటిది సమాచారం. -రోనాల్డ్ రీగన్

మనం ఎదుర్కొంటున్న అన్ని కొత్త సమస్యలు సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించబడిన రోజు సమాజంలో మిగిలేవి సందిగ్ధం, శూన్యం, అవినీతి మాత్రమే. -డె||ష్క్యూమెచూర్

సాధారణీకరణ

అన్ని సాధారణీకరణలు ప్రమాదకరమైనవే దీనితో సహా. -అలెగ్జాండర్ డ్యూమస్

సాధారణీకరించడం అంటే వెధవ అవ్వడమే. -విలియం బ్లేక్

సామర్థ్యం

మనిషి తేనీరులా ఉండాలి. వేన్నీళ్ళలోకి వెళ్ళినప్పుడే ఆతని శక్తి బహిర్గతం అవ్వాలి. -ది ఐరిష్ డైజెస్టు నుండి

ఇతరుల గొప్పతనాన్ని గుర్తించటమే సామర్థ్యానికి మించిన అరుదైన గొప్పతనం. -ఎల్బర్ట్ హబ్బర్డ్

వయస్సు పెరిగే కొద్దీ మన శక్తి సామర్థ్యాల పరిమితి అర్థం అవుతుంది. -ప్రౌడే

నీకు సామర్ధ్యం ఉంటే పరిశ్రమ దాన్ని మెరుగుపరుస్తుంది. అది పరిమితంగా ఉంటే పరిశ్రమ వల్ల లోపాలు సరిదిద్దబడతాయి. -శామ్యూల్ స్మైల్స్

నీ శక్తి సామర్థ్యాలు పెంచుకోడానికి ఎక్కువ కాలాన్ని హెచ్చించు.అప్పుడు ఇతరుల్ని విమర్శింతడానికి సమయమే నీకు వుండదు. -బ్రహ్మ కుమారీస్

సామ్యవాదం

ప్రజా సంక్షేమం ముందు వ్యక్తిగత ఆధిక్యత తలవంచాలి. -జాన్ మిల్టన్

బందిపోటు దొంగల కంటే భయంకరమైనది భ్రష్ట సాహిత్యం -ఇటలీ సూక్తి

సాహిత్య మందిరంలో ఐశ్వర్యాన్ని ప్రేమించే వారికి స్థానం లేదు. సేవా జీవితాన్నే ప్రధానంగా భావించే భక్తులు హృదయ బాధననుభవించే వాళ్ళు, ప్రేమను ప్రసాదించే శక్తి గలవాళ్ళే అక్కడ అవసరం. -ప్రేమ్ చంద్

సాహిత్యం నా ఊహా ప్రపంచం. -హెలెన్ కెల్లర్

సాహిత్యం ఒక దేశం యొక్క సజీవ స్మృతి. - సోల్జి నిత్సిన్

ఒక కాలానికి చెందిన సాహిత్యం ఆ కాలంలో వాడుకలో ఉండే పద్ధతులకు దర్పణం.-నేషన్

పరిణామక్రమంలో అవరోధాలుగా పరిణమించిన భాషకు వ్యాకరణం, కవిత్వానికి ఛందస్సు, కావ్యానికి లక్షణాలు వంటి వాటిని ప్రగతిగామి అయిన సాహిత్య స్రవంతి బద్దలుకొట్టి, స్వేచ్ఛా పథంలో ముందుకు సాగిపోయింది. -ముంగర శంకరరాజు

మనిషికి సాహిత్య పిపాస మొదలైతే, కలం గీకుడుతో కానీ అది నయం కాదు. -శామ్యూల్ లవర్

సాహిత్యాన్ని ఆలోచించాలి. ఆలోచించిన కొద్దీ అమృతం అందుతుంటుంది. ఆలోచనలో నుంచి వచ్చిన అమృతం ఆనందం అవుతుంది. -దాశరథి రంగాచార్య

ఒక భాషలోని సాహిత్యాన్ని పునరుజ్జీవనం చేయడం ఒక వ్యక్తికి సాధ్యమైన పని కాదు. -సి.పి.బ్రౌన్

సంఘం తన కురులు దిద్దుకునే దర్పణమే సాహిత్యం. -మాలతీ చందూర్

సాహిత్యం ఒక పరమార్ధ సాధనకు సాధన మాత్రమే గాని, అదే పరమార్ధం కాదు. -గుంటూరు శేషేంద్రశర్మ

సాహిత్యం అంటే హితంతో కూడుకున్నది. -ఎస్.సంజీవదేవ్

రీ రీడింగ్ కు నిల్వని పుస్తకం సాహిత్యం కాదు. -పుచ్చా పూర్ణానందం

సాహిత్యం గురించి అతనికి ప్రతి అంశమూ తెలుసు కాని, దాని ద్వారా ఆనందం పొందడమే తెలియదు. -జోసఫ్ హెలెర్

సినిమా

జీవితాన్ని దర్శించడానికి, విశ్లేషించడానికి సినిమా నాకొక విధానం. అదొక సాహిత్య ప్రవాహం, అభివృద్ధి వాహకం. -మయకోవస్కీ

సినిమా ఎంత సమయం ఉండాలనేది మనుషుల మూత్రకోశాల పరిమితి పై ఆధారపడి వుంటుంది. -ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్

ఒక సినిమాను నిర్మించడమంటే, ఓ ప్రపంచాన్ని సృష్టించడమే.-లింద్రియాండర్సన్

సుఖం

మనవల్ల ఒకరు సుఖపడుతున్నారనే తృప్తిలోనే ఉంది సుఖం. -చక్రవర్తి రంగస్వామి

మనం పూర్తిగా సుఖపడలేక పోవటానికి కారణం ఒక్కటే. ఉన్నదానిని నిర్లక్ష్యం చేసి, లేనిదానికై ఆరాటపడటం. -రియో

సుఖం అంటే ఎక్కువ కష్టంలో నుంచి తక్కువ కష్టంలోకి రావటమే. -మన్నవ గిరిధరరావు

కొన్నింటిని మరచిపోతూ, మరికొన్నింటిని చిరునవ్వుతో స్వీకరించటంలోనే సుఖ శాంతులున్నాయి. -ఫ్రాన్సిస్

అంతా నా మేలుకే అనే భావనే సుఖానికి సోపానం. -వేద వ్యాసుడు

సౌఖ్యాలు పెరిగే కొద్దీ ఆనందం తరిగిపోవడమే మానవ చరిత్రలో విషాదం. -స్వామి చిన్మయానంద

సుఖం అనుభవించే స్త్రీ కాని, పురుషుడు కాని ప్రకాశవంతమైన కేంద్రాలు. వారి ప్రవేశం వలన మరొక కొవ్వొత్తి వెలిగినట్లు అవుతుంది. -ఆర్.యల్.స్టీవెన్సన్

పరిపూర్ణమైన, నిర్మలమైన దుఃఖం; పరిపూర్ణ, నిర్మల సుఖం - రెండూ అసంభవాలే. -టాల్‌స్టాయ్

మంచి పనులు చేస్తూ తీరుబాటు లేకుండా ఉండే వ్యక్తికి సుఖంగా జీవించటానికి కాలం దొరకదు. -రవీంద్రనాద్ టాగూర్

అణువంత సౌఖ్యం కోరుకొని, కొండంత పాపం చేయకు. -రఘునాధ బాబా

శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే, అగాధమౌ జలనిధిలో ఆణిముత్య మున్నట్లే.-శ్రీశ్రీ

సౌఖ్యం ముందు అతిధిలాగా వస్తుంది. తరువాత తానే ఆతిధ్యం యిచ్చే స్థాయికి పెరుగుతుంది. చివరికి మననే బానిసలుగా చేస్తుంది. -స్వామి చిన్మయానంద

సుఖంలో ఉద్రేకం ఉంది. అది పరాపేక్షతో ఉండేది. సంతోషంలో మార్దవం ఉంది. అది స్వాపేక్షికం. -అనుభవానంద స్వాములు

ఎచ్చట సుఖం ఉంటుందో అదే నివాసయోగ్యమైన స్థానం. -చాణక్యుడు

ప్రాపంచిక సుఖాలలో మునిగి తేలుతూ ఉండే సామ్రాట్ కంటే, ఆ సుఖాలే అవసరంలేని సన్యాసి అధికుడు. -అనుభవానంద స్వామి
మానవులనుభవించే ప్రాపంచిక సుఖాలు తాము ఎదుర్కొనే బాధలమీద ప్రతిక్రియలు మాత్రమే. -సత్యసాయి బాబా
సక్రమ సుఖానికి వెల ముందుగా చెల్లిస్తావు, అక్రమమైన దానికి తరువాత చెల్లిస్తావు. -జాన్ ఫాస్టర్
వారికి ఆడంబరం తెలుసు, అడుక్కోవడం తెలుసు కాని, సుఖం మాత్రం తెలియదు. -మెకాలే
లేనిదాని కొరకు ఆశించేది దు:ఖం, ఉన్నది చాలనుకునేది సుఖం. –మాతృశ్రీ అనసూయాదేవి
పరిపూర్ణ సుఖములధిక బాధల కొరకే. -సుమతీ శతకం
సుఖం అనే గుడి లోపల మేలి ముసుగు ధరించిన విషాదం తాలూకు సమాధి ఉంటుంది. -జాన్ కీట్స్

సుగుణాలు

ఆకర్షణశక్తి, విధేయత, చిత్తశుద్ధి, దయ, ఉదారబుద్ధి అనే అయిదు అంశాల సమ్మేళనమే ఉత్తమ సుగుణం. -కన్ఫూషియస్
నీవు సుగుణ సంపన్నుడవేనా? అయితే దాని సొగసులను, అందాలను కూడా సంపాదించు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
సుగుణం ముందు అందరూ శిరస్సు వంచుతారు. -డి ఫినోద్
ప్రతి ఒక్కరూ తన స్నేహితునిలో వుండవలసిన ఉత్తమ లక్షణాల జాబితాను ఇవ్వడానికి సన్నద్ధులవుతారు కాని, ఆ లక్షణాలను అలవరచుకోడానికి అతి తక్కువమంది మాత్రమే శ్రద్ధ తీసుకుంటారు. -అడిసన్
మంచి మిత్రులు, మంచి సంభాషణ అనేవి సుగుణానికి సంకేతాలు. -వాల్టన్
సుగుణమే నిజమైన ఔన్నత్యం. -విలియం గిఫర్డ్
నీరసించిపోతున్న సుగుణాన్ని చూసినప్పుడు అది మనకు శాశ్వతంగా దక్కదేమో అనిపిస్తుంది. - పెర్సియస్
సుగుణం ఒక్కటే ఆనందం క్రింద ఉంటుంది. -పోప్
సిపాయి సుగుణం అత్యాశ. - షేక్ స్పియర్
అధికుల పట్ల వినయం, శూరుల పట్ల భేదం, అల్పుల పట్ల దానం, సమ ఉజ్జీల పట్ల పరాక్రమం చూపాలి. -చాణక్యుడు

ఆయన సుగుణాల గురించి గొప్పగా ఆలోచించండి; అతని బలహీనతల గురించి పట్టించుకోకండి. -ప్రియర్

కొందరు పాపంతో పెరిగితే, మరికొందరు సుగుణం మూలంగా పతనమౌతారు.-షేక్ స్పియర్

ఆత్మగౌరవం, పట్టుదల, ధర్మానుష్ఠానం అనే మూడు గుణాలు ముఖ్యమైనవి. -భర్తృహరి

సుగుణం ధైర్యశాలి. మంచితనం ఎప్పుడూ భయపడదు. - షేక్ స్పియర్

దుర్మార్గాన్ని పారద్రోలడమే సుగుణానికి మూలం. మూర్ఖత్వాన్ని విడనాడటమే జ్ఞానానికి ప్రారంభం. సుగుణం గురించి చెడుగా చెప్పటమే దాని యెడల మనం చేసే ఘోర తప్పిదం. - విలియం హాజ్లిట్

నిరంతర రక్షణ అవసరమైన సుగుణం సుగుణం కాబోదు. - గోల్డ్ స్మిత్

సజ్జనుల మంచి గుణాలను గుర్తించడం మూర్ఖులకు సాధ్యం కాదు. - భర్తృహరి

'రాక్షసుడు', 'మానవుడు' అనే భేదాలకు గుణాలే కారణం. రాక్షసులు వేరే ఆకారాల్లో దిగిరారు. -సత్యసాయి బాబా

సుగుణానికి రహదారి కాని, సులభమార్గం కాని లేదు. -సర్ థామస్ బ్రౌన్

సుగుణమే జ్ఞానం. -సోక్రటీస్

అభ్యాసంవల్ల విద్య, గుణంవల్ల మానవుడు, దానంవల్ల ధనం, సాధుస్వభావంవల్ల అధికారం రాణిస్తాయి. -చాణక్యుడు

సాధారణంగా మన సుగుణాలన్నీ ముసుగులో ఉన్న దుర్గుణాలే. -లా రోష్ ఫోకాల్డ్

అన్ని సుగుణాలను ఒకే వ్యక్తిలో చూడటానికి ప్రయత్నించకు. - కన్ఫూషియస్

చెడుపనుల నుంచి తప్పించడం, మంచి పనులు చేయడానికి ప్రోత్సాహించడం, రహస్యాలను దాచడం, మంచి గుణాలనే తెలియచెప్పడం, ఆపదలు వచ్చినా పారిపోకుండడం, సమయానుకూలంగా సహాయం చేయడం నిజమైన సుగుణాలు. -భర్తృహరి

సూక్తి

అనుభవానికి పుట్టిన శిశువు సూక్తి. -ఆంగ్ల సూక్తి

సూక్తులు లేని పుస్తకం పుస్తకమే కాదు, అదో ఆటబొమ్మ. - పీకాక్

చదువు రానివాళ్ళు సూక్తుల పుస్తకాన్ని చదివి వినిపించుకున్నా చాలు. -జాన్ రస్సెల్

మానవ మేధ రూపొందించే ఆయుధాలకు ఉండే శక్తి సూక్తులకు ఉంటుంది.-జాన్ జె.చాప్మన్

ప్రతి సూక్తి కొంత భాషాభివృద్ధికి లేదా స్థిరత్వానికి తోడ్పడుతుంది. -శామ్యూల్ జాన్సన్

నాకు సూక్తులంటే పరమ అసహ్యం. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

అవసరం కొరకు గాని, ప్రవృత్తిగా, సరదాగాగాని సూక్తులను ఉదహరిస్తుంటాము. -రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

ప్రపంచ వ్యాప్తంగా రచయితలకు తాత్కాలిక విమోచనంగా ఉపయోగపడేది సూక్తి. -శామ్యూల్ జాన్సన్

సైన్యం

నెపోలియన్ సైన్యాలు వాటి కడుపుల మీదనే నడుస్తాయి. -ఆర్.జె. ఈట్ మాన్

సిపాయి ఆలోచించాలని నేనెప్పుడూ కోరుకోను. -జార్జి బెర్నార్డ్ షా

దేశం నడిబొడ్డున నివసించే ధనవంతుడికంటే, సరిహద్దులో ఉండే సైనికుడే నిజమైన ధనవంతుడు. - నేతాజీ సుభాష్ చంద్రబోస్

సైనికులు వచ్చినప్పుడు జనం చెంచాలను మూటగట్టి, స్త్రీలను భద్రంగా దాచి పెడతారు. -జార్జి బెర్నార్డ్ షా

సోమరితనం

తాము కాళ్ళు ముడుచుకొని కూర్చుంటే తమ అభివృద్ధికి ఇతరులు కృషి చేస్తారనుకోవటం బానిస భావాలకు పునాది. -అంబేద్కర్

సోమరి యొక్క ఏ మంచి కోరికా ఫలప్రదం కాదు. -సర్వాంటెస్

మంచి కార్యాలన్నింటికీ శత్రువు సోమరితనం. -ఆంథోని మండే

బద్ధకాన్ని తరచూ సహనం అని పొరబడతాం. -ఫ్రెంచి సామెత

ఏదో ఒకటి చేయాలని బద్ధకస్తులు ఎప్పుడూ అనుకుంటూనే ఉంటారు.-వావెనార్ గూస్

గలెన్ ప్రకారం ప్రకృతి సిద్ధమైన వైద్యుని వంటి ఉద్యోగం మానవ ఆనందానికి అత్యవసరం.

సోమరితనం కేశాలన్నింటికీ మూలం. – బిర్టన్

సోమరితనం, జడత్వం సోదరుల వంటివి. – కామ్టే

సోమరితనం దురాకర్షణకు పుట్టినిల్లు; జబ్బులకు ఊయల; ఆనందాన్ని హరించే కీటకం; కాలాన్ని కాలరాసే క్రిమి. –బాక్స్టర్

ఏమీ చేయకుండా ఉండటమంటే ఏమీ కాకుండా ఉండటమే. - డి.డి.ఎన్. హోవే

మనిషికి నిశ్చింతగా ఎల్లప్పుడూ పనితో అవసరం లేదు. చేదైన సోమరితనం అనేది ఒకటున్నప్పటికీ దానిని ఎందుకనో భయంతో అశ్రద్ధ చేస్తున్నాము. - జి.మేక్డొనాల్డ్

బలహీన మనస్కుల ఆశ్రయం సోమరితనం. -చెస్టర్‌ఫీల్డ్

జీవితాంతం మధ్యాహ్నం వరకూ నిద్రపోయిన నేను, యువకులందరికీ నిజాయితీగా ఒక మాట చెబుతున్నాను. పొద్దున్నే లేవనివారు మంచి పనులేవి చెయ్యలేరు. - శామ్యూల్ జాన్సన్

బద్దకం మూర్తుల శలవుదినం. -చెస్టర్ ఫీల్డ్

బద్దకం సజీవుని సమాధి. -జరిమి టేలర్

నిష్ప్రయోజనమైన సోమరిగాకన్న శౌర్యంగల జీవితాన్ని గడపాలన్నది నా సిద్ధాంతం. - థియోడర్ రూజ్వెల్ట్

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్దకం మెదడుశక్తిని హరించివేస్తుంది. -లియోనార్డో డావిన్సి

అతను చిత్రకారుడు చిత్రించిన సముద్రంలోని పడవ అంత సోమరి. - -కోలరిడ్జ్

శ్రమించే సముద్రాలను దైవం ఎంతగా ప్రేమిస్తాడో, సోమరియైన ఇంద్రధనుస్సును కూడా అంతగానే ప్రేమిస్తాడు. -రాల్ఫ్ హడ్గ్స

సోమరిగా బానిస బ్రతుకు బ్రతకడం కన్నా, కష్టపడి స్వతంత్ర్యంగా జీవించడం మిన్న. - శ్రీ గురూజీ

బద్దకం అతి నిదానంగా పయనిస్తుంది. కొద్ది రోజుల్లోనే పేదరికం దాన్ని అధిగమిస్తుంది. - బెంజమిన్ ఫ్రాంక్లిన్

నా జీవితమంతా ఏపనీ చేయకుండానే ఎంతో కష్టపడ్డాను. - శామ్యూల్ జాన్సన్

సోమరిపోతులు దొంగలతో సమానం. -గాంధీజీ

సోమరితనం, బానిసత్యం దేశానికి మిక్కిలి హానికరమైనవి. -గాంధీజీ

సోమరితనం అసంతృప్తికి, అసంతృప్తి అసమర్థతకు దారితీస్తుంది. –విన్‌స్టన్ చర్చిల్

బలహీన మనసుల విశ్రాంతి గది సోమరితనం. - ఫిలిప్ డార్మెర్

అతను మందకొడిగా ఉండడమే కాదు, ఇతరులు మందకొడిగా ఉండటానికి కూడా అతనే కారకుడు. - శామ్యూల్ జాన్సన్

ఓ సోమరీ! చీమను చూచి అయినా తెలివి తెచ్చుకో. దానికి ఎవరి పాలనాలేదు, మార్గదర్శకత్వం లేదు, పర్యవేక్షణా లేదు. అయినా వర్షాకాలపు అవసరాలకు ముందుగానే పంటనుంచి ప్రోగు చేసుకుంటుంది. –బైబిల్

మన లోపాలన్నింటిలో సులభంగా సమర్థించుకునేది బద్దకాన్నే. - షేక్ స్పియర్

విశ్రాంతి మంచిదే కాని, సోమరితనం దాని తోబుట్టువు. -నెహ్రూ

బద్దకం శారీరక మూర్ఖత్వం, మూర్ఖత్వం మానసిక బద్దకం. -హ్యూమ్

సోమరితనం అన్నది మనిషికి మహాశత్రువు. ప్రయత్నంతో సమానమైన బంధువు మనిషికి మరొకటి లేదు. -స్వామి వివేకానంద

నీవు సరైన మార్గంలో ఉంటేనే సరిపోదు. నీవు అక్కడ కూర్చుండిపోతే మిగతా వాళ్ళు నిన్ను దాటిపోతారు. -విల్ రోగర్స్

పెద్ద పనులు చేయలేం, చిన్న పనులు చేద్దాంలెమ్మని ఉపేక్షిస్తాం. ఫలితంగా ఏ పనీ చేయలేని బద్ధకస్తులుగా మిగిలిపోతాం.-జీన్

సోమరిపోతులు జీవిత కాలమంతా మరణించినట్లే. -థామస్ ఫుల్లర్

సోమరివాని మనసు భూతాల కర్మాగారం. -స్వామి రాజేశ్వరానంద

బద్ధకమే మనిషికి నిజమైన శత్రువు. -బెనిడిక్ట్

సోమరికి సోమరితనంతోనే సరిపోతుంది. -బార్బడోస్ అడ్వకేట్

సోమరికి పూచిక పుల్లను కదిలించటం కూడా కష్టమే. -బార్బడోస్ అడ్వకేట్

రేపు అనేది సోమరులు పనిచేసే రోజు. -ఆంగ్ల సామెత

సోమరిగా ఉండటంలోనే నాకు ఆనందం ఎక్కువ. నెలల తరబడి అలా జీవించిన తర్వాత నేనెంతో ఉత్సాహంగా, పసందుగా ఉండటమేకాక, మరికొన్ని మాసాలు అలానే ఉండాలనిపిస్తుంది. -ఆర్టేమస్ వార్డ్

నీవు సోమరివి అయితే ఏకాంతంగా ఉండకు; ఏకాంతంగా ఉంటే సోమరిగా ఉండకు. -శామ్యూల్ జాన్సన్

అన్ని అరిష్టాలకు మూలం సోమరితనం.-స్పర్జియన్

స్వభావం మానవాళిని నాశనం చేసే అంశాలన్నింటిలో వ్యక్తి యొక్క చెడు స్వభావమే హీనమైనది. -కంబర్ లాండ్

వ్యక్తుల యొక్క ఆనందం, వారి దారిద్ర్యం, అదృష్టాల పైన ఎంతగా ఆధారపడతాయో, వారి స్వభావం పైన కూడా అంతగానే ఆధారపడతాయి. -రోష్ ఫోకాల్డ్

ప్రకృతి దృశ్యం అందంగా ఉంటుంది కాని, మానవ స్వభావం మధురంగా ఉంటుంది. -జాన్ కీట్స్

స్వభావం మంచుగడ్డ వంటిది. విచక్షణ నీరు, ఉత్తేజం ఆవిరి యొక్క సూక్ష్మ రూపం. -వివేకానంద

మనిషి పరిపూర్ణత ఆస్తులలో కాదు, స్వభావంలో ఉంటుంది. -స్వామి వివేకానంద

ఉదాహరణల నుంచి కాదు, పొరపాట్ల నుంచి నేర్చుకోవడం నిజమైన మానవ స్వభావం. -హోయిల్

తక్కువగా మాట్లాడటం గొప్పవారి స్వభావం. -మాఘుడు

ఉత్తమమైన స్వభావం అన్నింటినీ మించిన ఆభరణం. -శంకరాచార్యులు

ఒక మనిషి స్వభావం, అతని మానసిక దృక్పధాన్ని, అతను సమయాన్ని గడిపే తీరుని కలిపి కలబోస్తే తయారౌతుంది. -ఎల్బర్ట్ హబ్బర్ట్
మంచి స్వభావం అందంలోని లోపాల్ని పూరిస్తుంది కాని, అందం స్వభావం యొక్క లోపాన్ని పూరించ లేదు. -ఎడిసన్
తన స్వభావాన్ని అధిగమించి ఏ వ్యక్తి కూడా ఎగ్రబ్రాకలేదు. -జాన్

స్వర్గనరకాలు

అన్ని ప్రదేశాలు స్వర్గానికి ఒకే దూరంలో ఉన్నవి. -రిచర్డ్ బట్టన్
స్వర్గం దేవుని కీర్తిని స్తుతిస్తుంటే, ఆకాశం ఆయన కళాత్మక దృష్టిని చాటుతుంది. –బైబిల్
స్వర్గసుఖాల నెన్నడూ కోరవద్దు. అది నికృష్టమైన భ్రాంతి. -స్వామి వివేకానంద
మనం కోల్పోయినవే నిజమైన స్వర్గాలు. -మార్సెల్ ప్రాస్ట్
నరకానికి నిర్వచనమే శలవు దినం. -జార్జి బెర్నార్డ్ షా
స్వర్గం లేదు, నరకం లేదు. అవి నిర్బల మనస్సుల స్వప్నాలు మాత్రమే. -సర్ రిచర్డ్ బర్టన్
స్వర్గాన్ని చేరడానికి సముద్రమార్గం ద్వారా ఎంత దగ్గర్లో ఉన్నామో, భూమార్గం ద్వారా కూడా అంతే దగ్గర్లో ఉన్నాం. -జె.సి.హాలండ్
స్వర్గమనే కల్పన మనస్సును సమాధాన పెట్టుకోడానికి బాగానే ఉంటుంది. - గాలిబ్
భూమి పైన నరకం ఉంటే, అది బాధాతప్త హృదయంలోనే ఉంటుంది. -బర్టన్
నరకంలోకి దిగడం సులభం. -వర్జిల్
నరకంలో నివాసం ఉండవలసిందే కాని, మరణించడానికి వీలులేకపోవడంతో అక్కడ ఆత్మలు భయంకరంగా వేధింపబడినట్లు బాధపడతాయి. -జాన్ వెబ్‌స్టర్
కర్మ పుస్తకాన్ని అన్ని జీవరాసులకు అందకుండా దాచి పెడుతుంది స్వర్గం. -పోప్
అసూయ చెందిన సైతాను నిట్టూరుస్తూ అంది ‘‘నరకం గురించి నాకన్నా క్రైస్తవులకు బాగా తెలుసు’’. -ఆల్ ఫ్రెడ్ క్రేంబర్గ్
నా బాల్యంలోకన్నా ఈనాడు స్వర్గానికి దూరంగా ఉన్నానని తెలుసుకోవడానికి కొంచెం ఆనందంగానే ఉంది. -థామస్ హుడ్
స్వర్గనరకాలు ఎక్కడో లేవు. అవి మన మనసులోనే ఉన్నాయి. -జాన్ మిల్టన్

స్వార్థం

శాశ్వత స్వార్థ పరిత్యాగమే అత్యుత్తమ సుగుణం. -జార్జి శాండ్
స్వార్థ చింతన లేనప్పుడే మనం ఘనకార్యాలు సాధిస్తాం. మన ప్రభావం ఇతరుల పై పడుతుంది. -స్వామి వివేకానంద

దేశభక్తి కలిగి ఉండాలంటే నీ దేశాన్ని తప్ప మిగిలిన వాటినన్నింటిని, మతాభిమానివిగా ఉండాలంటే నీ మతాన్ని తప్ప మిగిలిన వాటిని, నైతికతగా ఉండాలంటే నీ స్వీయ నటనను తప్ప అన్ని నటనలను ద్వేషించు. -లియోనెల్ స్ట్రాచే

ప్రతివ్యక్తి మనల్ని గురించి ఆలోచిస్తున్నాడని భ్రమిస్తాము కాని, నిజానికి ఏ ఒక్కరూ అలా ఆలోచించరు. అతను మనలాంటి వాడే కనుక ఆయన తనను గురించే ఆలోచిస్తూ ఉంటాడు. -ఛార్లెస్ రీడ్

ప్రకృతి ప్రసాదించిన బహుమానం స్వార్థం. నిస్వార్థత అన్నది ఒక విజయం, గొప్ప ప్రావీణ్యం. -జోసఫ్ మేయర్

మనిషి తనలో తనను కప్పివేసుకుంటే ఆయనొక అందమైన చిన్న మూటలా తయారవుతాడు. -జాన్ రస్కిన్

నదులన్నీ సముద్రాలలో కలసిపోయినట్లే, స్వార్థంతో కలసిన సుగుణాలన్నీ మాయమౌతాయి. -రోష్ ఫోకాల్డ్

స్వార్థం అత్యంత హేయమైన దుర్గుణం. ప్రతి ఒక్కరిలో అది ఉన్నప్పటికీ, ఇతరులలో దానిని చూచి ద్వేషిస్తారు. - హెచ్.డబ్ల్యు .బీచర్

స్వార్థానికి చోటు ఇవ్వనంతకాలం మనస్సుకు ముసలితనం రాదు. -జిడ్డు కృష్ణమూర్తి

మానవుడు జన్మించింది జీవించడానికే కాని, జీవించడానికి సన్నాహాలు చేసుకోవడానికి కాదు. -బోరిస్ పాస్టర్నిక్

స్వార్థాలన్నింటినీ మనిషి పూర్తిగా భగవంతుడికి సమర్పించాలి. ఈ స్వార్థాలే అతనిని ప్రపంచంతో బంధిస్తున్నాయి. -రమణ మహర్షి

స్వార్థపరుడి శక్తి సామర్థ్యాలు పరిమితంగా ఉంటాయి. - ఏక్ నాథ్ రానడే

భగవంతునికి చేరువ కావాలంటే “నేను”, “నా యొక్క”, “నన్ను”, “నాది” అనే వాటికి దూరంగా ఉండాలి. -మెహర్ బాబా

స్వార్థంతో పొందే ప్రయోజనాల ఆయుష్షు అతి స్వల్పమే. - సిసిరో

మనదాకా రానంత వరకు అన్నీ సరదాగానే ఉంటాయి. -విల్ రోగర్స్

నాది అనేది అసహ్యమైనది. -బ్లైస్ పాస్కల్

స్వార్థానికి స్వస్తి పలికితే సిద్ధాంతానికి, ఆచరణకు మధ్య సమన్వయాన్ని సాధించుకోవచ్చు.-డాక్టర్ జీ

అస్తమిస్తున్న సూర్యుని చూచి మనుషులు తలుపులు మూస్తారు. - షేక్ స్పియర్

నా ప్రక్కనే నేను నడుస్తాను, నా కొరకే మాట్లాడతాను. -చార్లెస్ లాంబ్

దాతృత్వాన్ని మించిన సమస్య స్వార్థరాహిత్యమే. -సర్.జోసయా స్టాంప్

మనల్ని వేధించే స్వార్థపూరితమైన కోరికలు, చెడు భావాలే క్రూరమృగాలు. - ఏకనాథ్ ఈశ్వరన్

నా జీవిత కాలమంతా సూత్రరీత్యా కాకున్నా ఆచరణలో స్వార్థంతోనే గడిపాను. -జేన్ ఆస్టిన్

స్వార్థంతో చేసే స్నేహాలు చివరి వరకు కొనసాగవు. -క్వార్లెస్

స్వార్థం ప్రవేశించినప్పుడు మతి గతి తప్పుతుంది. - షేక్స్పియర్

స్వార్థమైన కోరికలతో చేసిన ప్రతి పని అజ్ఞానం అనే ముసుగును దళసరి చేస్తుంది. మన జీవితాన్ని వెలుగుతో నింపడానికై ఒక్క పరమాత్మ కిరణాన్ని కూడా లోనికి చొరబడనీయదు. -స్వామి చిన్మయానంద

ప్రేమంటే ఇవ్వడం, క్షమించడం. స్వార్థం అంటే తీసుకోవడం, మరచిపోవడం. - షింటో

మతము

'నాది' అనేది త్యజించటం వలన చిత్తశుద్ధి కలుగుతుంది. -రమణ మహర్షి

స్థిరత్వము

అర్థరహితమైన స్థిరత్వము అల్పమనస్సులకు దయ్యం వంటిది. అది అల్ప నాయకులచే, తాత్వికులచే పూజింపబడుతుంది. -ఎమర్సన్

స్నేహం

రెండు శరీరాలకు వుండే ఏకాత్మే స్నేహం. -అరిస్టాటిల్

స్నేహమనే పవిత్ర మోహం అరువు అడగనంత కాలం మధురంగా, నిబ్బరంగా, విధేయతతో, గొప్ప ఓర్పుతో కొనసాగుతుంది. -మార్క్ ట్వైన్

స్నేహానికి మాటలు అక్కరలేదు. అది ఒంటరితనం నుండి వెలువడే ఏకాంతం. -హేయర్స్ జోల్ట్

ఈ లోకంలో సత్సాంగత్యం కంటే పవిత్రమైనది వేరొకటి లేదు. -స్వామి వివేకానంద

సుగుణం, స్నేహాలను మించిన అర్హతలు లేవు. నిజానికి స్నేహం సుగుణంలో ఒక భాగమే. - పోప్

స్నేహాన్ని నియంత్రించే సూత్రం ఇది : అపనమ్మకం ముఖద్వారం గుండా ప్రవేశిస్తే, ప్రేమ దొడ్డిదారి నుండి నిష్క్రమిస్తుంది. -జేమ్స్ హోవెల్

స్నేహం ప్రపంచాన్ని ఉత్తేజపరుస్తుంది. -నవోమి జాకోబ్

స్నేహం చాలా సందర్భాలలో ప్రేమగా ఎదుగుతుంది కాని, ప్రేమ ఎప్పుడూ స్నేహంగా కృశించదు. -బైరన్

స్నేహం సాయంకాలపు నీడ వంటిది. జీవితమనే అస్తమించే సూర్యునితో అది బలపడుతుంది. -లా ఫౌంటేన్

స్నేహాన్ని నెమ్మదిగా పైకి ఎగబ్రాకనివ్వండి. దానిని అక్కడదాకా తోసుకుంటూపోతే దానికి ఊపిరాడక పోవచ్చు. -ఫుల్లర్

నీకు సమానులు కాని వారితో స్నేహం చెయ్యకు. -కన్ఫూషియస్

ఒకేరకం అభిప్రాయాన్ని, ప్రవర్తనను బలాత్కారంగా కోరే స్నేహం అంత ఉపయోగకరమైనది కాదు. - గాంధీజీ

ఒక లక్ష్యంతో చేసేటప్పుడు స్నేహం చివరి దాకా కొనసాగదు. -జోసఫ్ పులిట్జర్

సత్సాంగత్యం నెమ్మదిగా పెరిగే మొక్కలాంటిది. -జార్జ్ వాషింగ్టన్

స్నేహం ఆనందాన్ని గుణకారాలతో రెట్టింపు చేస్తుంది, ఆవేదనలను భాగహారాలతో క్షీణింపచేస్తుంది. --సిసిరో

ఇతరులకు ఇచ్చిన దానిని మరచి, ఇతరుల నుండి స్వీకరించిన దానిని గుర్తు పెట్టుకోవడమే స్నేహం. -డ్యూమస్

స్నేహం అంటే ఒకేరకమైన వస్తువులను కోరడం లేదా ఒకేరకమైన వస్తువుల పై అయిష్టతను చూపడం. -సాలస్ట్

దైవత్వం గల స్నేహంలో ఆనందం ఉంది. - జాన్ కీట్స్

లోకంలో గంధం చల్లదనాన్ని ఇస్తుంది. వెన్నెల గంధం కంటే చల్లనిది. సజ్జన సాంగత్యం వెన్నెల కంటే, గంధం కంటే చల్లనైనది. -చాణక్యుడు

ఐశ్వర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పుడూ స్నేహం చేయవద్దు.- చాణక్యుడు

ఆనందాన్ని, హాస్యాన్ని పంచుకోగలిగిందే నిజమైన స్నేహం. -కోహిలీ గిబ్రాన్

నిజమైన స్నేహం నిల్వవున్న సొమ్ము వంటిది. జీవితంలో ఒక మధురస్మృతి స్నేహం. -అన్సారీ

మంచి స్నేహం పండువెన్నెలలా సంతోషాన్ని ఇస్తుంది. ఏ విషయమైనా క్రొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది కాని, స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది. -చింగ్ చౌ

నిర్మలమైన ప్రేమ అరుదు - నిర్మల స్నేహం మరింత అరుదు. -లా రోష్ ఫోకాల్డ్

స్నేహానికి కాలం గుర్తు. అతి త్వరగా ఏర్పడే స్నేహాలు అంతే వేగంతో సమసిపోతుంటాయి. –కాల్టన్

ప్రేమ వ్యవహారాలలోను, ఉద్యోగ విషయాలలోను తప్ప మిగిలిన అన్ని విషయాలలోనూ స్నేహం నిలకడగా ఉంటుంది. - షేక్ స్పియర్

అడవిగాల్చు వేళ నగ్నికి సాయమైనట్టి గాలి దీపమార్పివేయు, బీదపడిన వేళలేదురా స్నేహంబు. -కరుణశ్రీ

సొగసు లేని మనిషే ఉండడు. స్నేహం, ప్రేమ అనేది అనాదివి అయినప్పటికీ సరికొత్తగా ఉండే రెండు వెలుగులు. వీటిని నరుని మీద తిప్పిచూస్తే వింత వింత సొగసులు బయలుదేరుతవి. -గురజాడ అప్పారావు

స్వార్థాన్ని మరచిపోవడం స్నేహానుభూతిలోనే సాధ్యం. -ఫర్నాజ్

స్నేహమనేది భగవంతుడిచ్చిన వరాలలో ఒకటి కనుక, ఆప్తమిత్రులను కాపాడుకోగల వ్యక్తి అదృష్టవంతుడు. -థామస్ హూగ్స్

స్నేహం కలవడానికి చాలా మంచి పనులు జరగాలి. పోగొట్టుకోవడానికి తెలివి తక్కువ పని ఒక్కటి చాలు. -స్వామి చిన్మయానంద

మనలో ఉన్నటువంటి లోపాలు గలవారితోనే నిజంగా మనం స్నేహంగా ఉంటాము. -జార్జి జీ నాథన్

సజ్జనులతో సహవాసం చెయ్యి. దుర్జనులతో సహవాసం కంటే ఒంటరితనమే మేలు. -జార్జి వాషింగ్టన్

జీవన క్రమంలో కొత్త స్నేహాలు చేయని మనిషి కొంతకాలానికి ఒంటరి వాడైపోతాడు. -శామ్యూల్ జాన్సన్

అభినందనలతో ప్రారంభమైన ప్రతి పరిచయం నిజమైన స్నేహంగా మారుతుంది. -ఆస్కార్ వైల్డ్

సూర్యకాంతి మీద పడుతున్నంత సేపు మురికి గుంట కూడా మెరుస్తుంది. -గోథే

జీవితానికి ఒక స్నేహితుడు చాలు. ఇద్దరు ఎక్కువ, ముగ్గురు కష్టసాధ్యం. - హెన్రీ బ్రూక్స్ ఆడమ్స్

స్నేహం ప్రేమ వలె ఒక పేరు మాత్రమే. -జాన్ గే

స్నేహాలు మనంతట మనం చేసుకునేవి కావు, ఈ జీవిత ప్రయాణంలో సేదతీర్చే చెట్ల నీడలు అవి. -ముర్రే

స్నేహం ఎప్పుడూ మనకు ఉపయోగపడుతుంది. ప్రేమ మాత్రం అప్పుడప్పుడూ గాయపరుస్తుంది. -సెనెకా

మధురమైన స్నేహం ఆడుకునే సన్నివేశం ఓ కమనీయ దృశ్యం. పరస్పర అభినందనలకు అది కేంద్రం వంటిది. -ఆలివర్ వెండెల్ హోమ్స్

ప్రతి ఒక్కరూ తమ స్నేహాన్ని నిరంతరం చక్కదిద్దుకుంటూ ఉండాలి. -శామ్యూల్ జాన్సన్

దుర్జనుల స్నేహం ఉదయం పూట నీడలా మొదట పొడవుగా ఉండి, క్రమంగా కురచబడిపోతే, సజ్జనుల స్నేహం మొదట కొంచెంగా ఉండి, సాయంత్రపు నీడలా క్రమంగా పెరుగుతూంది. -భర్తృహరి

స్నేహం అనే పటిష్టమైన పునాదులపై రోటరీ సేవాసంస్థ నిర్మింపబడింది. సహనం అనే భావన దాని సభ్యులందరిని కలిపి ఉంచుతుంది. -పాల్ హారిస్

స్నేహం నిద్రపోతున్నప్పుడు ద్వేషం మేల్కొంటుంది. -ఫ్రెంచి సామెత

మూర్ఖునితో స్నేహం కంటే ఒంటరితనం, కుదరని రోగం కన్నా మరణం, యోగ్యతలేని పొగడ్త కన్నా నింద ఉత్తమమైనవి. -సలాడియార్

ద్వేషం వల్ల అందరూ దూరమైతే, స్నేహం వల్ల అందరూ దగ్గరవుతారు. -మార్కి

వివేకవంతులతో సహచర్యం నిన్ను కూడా వివేకవంతుణ్ణి చేస్తుంది. -మినాండర్

ప్రపంచంలో స్నేహం తక్కువగా ఉంటుంది- ముఖ్యంగా సమానుల మధ్య. -ఫ్రాన్సిస్ బేకన్

మతంలో వలె స్నేహంలో కూడా ఎక్కువగా బోధించేవాళ్ళు, తక్కువగా నిజాయితీపరులు వుంటారు. -షెరిడాన్

కోపంతో కూడిన స్నేహం కొన్ని సందర్భాలలో మోసంతో కూడిన శత్రుత్వం అంత చెడ్డది. -ఎడ్మండ్ బర్క్

అందరితో గౌరవంగా ఉండు. అనేకమందితో కలుపుగోలుగా ఉండు. కొద్దిమందితో పరిచయంగా ఉండు. ఒకే ఒకరితో స్నేహంగా ఉండు. ఎవరితోనూ విరోధంతో ఉండకు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

నాకు పురాతన వస్తువులంటే పరమమోజు. పాత స్నేహితులు, పాత కాలం, పాత పద్ధతులు, పాత పుస్తకాలు, పాత సారాయి అన్నీ నాకు ప్రియమైనవే. - గోల్డ్ స్మిత్

గుప్పిలి బిగించుకుని కూర్చున్నవారితో కరచాలనం చేయలేము. -ఇందిరాగాంధి

సజ్జనుల సహవాసంతో జనులు సద్ధర్మ మతులు కావటం సత్యం. -మహాభారతం

అతి స్నేహం ఔచిత్యాన్ని పాటింపనీయదు. -సంస్కృత సూక్తి

ఫలితమిడలేని మైత్రి నిష్ఫలముగాదె. -పల్నాటి సోదరకవులు

స్వేచ్ఛ

ఒక దేశం నిజంగా స్వతంత్రంగా వుందో లేదో తెలుసుకోవాలంటే ఆ దేశంలో మైనారిటీలు ఎంత భద్రతతో ఉన్నారో తెలుసుకోవాలి. -లార్డ్ ఆక్టన్

స్వాతంత్ర్యం అనేది కేవలం పాశ్చాత్యులు గౌరవించే విలువ మాత్రమే కాదని, ప్రపంచంలో అందరూ మనసారా కోరుకునే విలువ అని భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిరూపించింది. -బిల్ క్లింటన్

స్వేచ్ఛగా సంచరిస్తూ ఎవరి ఆధిక్యతను ఆమోదించనప్పుడే ఆత్మ సంతృప్తి చెందుతుంది. -వాల్ట్ విట్మన్

ఆలోచనా స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకున్న ప్రజానీకం దానికి బదులుగా వాక్ స్వాతంత్ర్యాన్ని కోరుతుంది. -సోరెన్ కియర్కె గార్డ్

మానవత్వపు విలువలు, నైతిక ప్రమాణాలు, ఆధ్యాత్మిక విలువలు ప్రతిష్ఠింపబడనిదే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు కాదు. -బార్బడోస్ అడ్వకేట్

మనిషిలో ఉన్న చొరవను, స్వేచ్ఛను హరించి, వారిలో శీలాన్ని, ధైర్యాన్ని పెంపొందించలేము. -అబ్రహం లింకన్

స్వాతంత్ర్యం లేని జీవితం నిర్జీవం. -అనుభవానంద స్వాములు

ఇతరులు నీకు ఏమి చేయాలని కోరుకుంటావో, ఇతరులకు నీవు అదే చేయవద్దు. ఎందుకంటే వారి అభిరుచులు నీకు భిన్నమైనవి కావచ్చు. - జార్జి బెర్నార్డ్ షా

నిరంతర అప్రమత్తతయే స్వేచ్ఛకు మనం చెల్లించాల్సిన మూల్యం. - వెండెల్ ఫిలిప్స్

కంటికి వెలుగు, ఊపిరితిత్తులకు గాలి, హృదయానికి ప్రేమ ఎలాంటివో, మానవుని ఆత్మకు స్వేచ్ఛ అలాంటిది. -ఆర్.జి.ఇంగర్ సాల్

స్వేచ్ఛ అనే మొక్కకు వేళ్లు రావడంతోనే అది త్వరగా ఎదగడం ఆరంభిస్తుంది. -జార్జి వాషింగ్టన్

స్వేచ్ఛకు నోచుకోని చోట వీరపూజ బలంగా ఉంటుంది. - హెర్బర్ట్ స్పెన్సర్

తాను వాంఛించిన విధంగా పనిచేయడమే స్వేచ్ఛ. –జె.యస్.మిల్

స్వేచ్ఛగా జన్మించిన మానవుడు సర్వత్రా సంకెళ్లలో ఉన్నాడు. -రూసో

తెలుసుకోవడానికి, మాట్లాడటానికి, స్వతంత్రంగా అంతరాత్మ సాక్షిగా వాదించటానికి స్వాతంత్ర్యం కలిగి ఉండటం అన్నిటికన్నా గొప్ప స్వేచ్ఛ. -జాన్ మిల్టన్

క్రమంతో కూడిందే స్వేచ్ఛ. విజ్ఞత, క్రమం లేనిచోట స్వేచ్ఛ ఉండదు. -ఎడ్మండ్ బర్క్

బాధ్యత లేనిదే హక్కులుండవు. చట్టానికి లోబడనిదే స్వేచ్ఛ ఉండదు. -బైబిల్

స్వేచ్ఛకు ముద్దుబిడ్డ ప్రేమ. -ఫ్రెంచి పాట

మనకు ప్రాణం పోసిన భగవంతుడు దానితో బాటు స్వేచ్ఛను కూడా ఇచ్చాడు. - థామస్ జఫర్సన్

స్వేచ్ఛ మనిషికి మొదటి శ్వాస, అది నీ రక్తపు సజీవ భాష, భూమి నుండి నీవు నీ అడుగు తీసేవరకూ నిలుపుకోవలసిన ఒకే ధ్యాస. -గుంటూరు శేషేంద్రశర్మ

స్వేచ్ఛ న్యాయం ముక్కును కోస్తుంది. - షేక్ స్పియర్

వాక్ స్వాతంత్ర్యం అంటే మన వాక్కు పాలకులను నొప్పించినప్పటికీ, అది ప్రభుత్వ దాడికి గురి కాకూడదు. -గాంధీజీ

పత్రికా స్వాతంత్ర్యాన్ని నిజంగా గౌరవించడమంటే పత్రికలు కఠిన భాషలో వ్యాఖ్యానించినప్పటికీ, ఎప్పుడైనా విషయాన్ని తప్పుగా పేర్కొన్నప్పటికీ, సహించడమే.-గాంధీజీ

ఒక పరిమితి మేర వ్యక్తి స్వేచ్ఛపై ఆంక్షలు విధించాలి. -జె.ఎస్.మిల్

ఒకని చర్యలు సమాజానికి పీడగా మారినప్పుడు అతని స్వేచ్ఛపై ఆంక్ష విధించడం సబబే. -జె.ఎస్.మిల్

స్వేచ్ఛ అనే వృక్షాన్ని అప్పుడప్పుడు దేశభక్తులు, నియంతల రక్తంతో తడపాలి. ఆ వృక్షానికి అదే సహజ సిద్ధమైన ఎరువు. -థామస్ జఫర్సన్

గాలివలె ఇష్టం వచ్చినవారిని ఊది పారేసే స్వేచ్ఛ ఉండాలి. - షేక్ స్పియర్

ప్రపంచం నాలుగు స్వేచ్ఛల పై జీవించాలి- వాక్ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం, ఆకలి బాధ, భయంలేని ప్రపంచం. -ఎఫ్.డి.రూజ్వెల్ట్

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎక్కడ జీవిస్తాయో అదే నా దేశం. -మిల్టన్

మానవ స్వేచ్ఛను హరించడానికి ముందు ప్రతిపర్యాయం అవసరం అనే వాదనచేయడం నియంతల వాదన, బానిసల మతం. -విలియం పిట్

స్వేచ్ఛ పేరుతో ఎన్ని ఘోరాలు జరిగాయో చెప్పలేం. -రోలాండ్

మానవుడు ఎంత గొప్పవాడైనప్పటికీ, ఎంత శక్తిమంతుడైనప్పటికీ చేపకు ఉన్నంత స్వేచ్ఛ అతనికి ఉండదు. -జాన్ రస్కిన్

నన్ను సమగ్ర సత్యంగా భావించి, నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే వారిని నేను కోరేది ఒక్కటే మీరు స్వతంత్రులుగా ఉండండి. నన్ను అనుసరించకండి. -జిడ్డు కృష్ణమూర్తి

స్వేచ్ఛను వదులుకొని అధికారాన్ని కోరుకోవటం వింత కోరిక. -ఫ్రాన్సిస్ బేకన్

ధైర్యం లేనివాడు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోలేడు. ఒకవేళ అది లభించినా దాన్ని నిలుపుకోలేడు. - గాంధీజీ

ప్రతి వానిని తన ఆట తనను ఆడుకోనివ్వు. నీ ఆట నువ్వు ఆడుకో. -కుసుమ హరనాథ్

వ్యక్తి స్వాతంత్ర్యం లేని సంఘం నియంతృత్వం, నియమబద్ధం కాని వ్యక్తి స్వాతంత్ర్యం అరాచకం. - హెచ్.జి.వెల్స్

ఈ దేశానికి అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చింది -ఇంకా తెల్లవారలేదు. -తమిళ కవి
ఇతరులకు స్వేచ్ఛను నిరాకరించే వ్యక్తులు స్వేచ్ఛకు అనర్హులు. -అబ్రహం లింకన్
అవినీతి అధికంగా ఉన్నచోట స్వేచ్ఛ ఎక్కువకాలం మనజాలదు. -ఎడ్మండ్ బర్క్
మానవుడికి అత్యవసరం స్వేచ్ఛా జీవితం. స్వేచ్ఛ లేకుంటే బాధ్యత ఉండదు, బాధ్యత లేకుంటే నీతి ఉండదు. అంటే స్వేచ్ఛకు, నీతికి సంబంధం ఉందన్నమాట. -థామస్ డేవిడ్సన్
స్వేచ్ఛను ప్రేమిస్తున్నావంటే సమాజాన్ని ప్రేమిస్తున్నావని అర్థం. అధికారాన్ని ప్రేమిస్తున్నావంటే నిన్ను మాత్రమే నీవు ప్రేమిస్తున్నావని అర్థం. -విలియం హాజ్లిట్
స్వేచ్ఛ అంటే బాధ్యత. అందుకే చాలామందికి అదంటే భయం. -జార్జి బెర్నార్డ్ షా
స్వేచ్ఛకు శత్రువులు రెండు-ఒకటి అజ్ఞానం, మరొకటి అంధవిశ్వాసం. -లార్డ్ ఆక్టన్
స్వేచ్ఛను కోరుకునేవారికి, దాన్ని నిలబెట్టుకునే వారికి మాత్రమే భగవంతుడు దాన్ని ప్రసాదిస్తాడు. -డేనియల్ వెబ్స్టర్
పోరాటంలోకి నన్ను దింపినవారు నా జీవితాన్ని స్వేచ్ఛ కొరకు త్యాగం చేశానని ఉద్బోధించారు. -విలియం నార్మన్ ఎవర్
ఇతరులు ఏ మార్గం అనుసరిస్తారో నాకు తెలియదు. నాకు మాత్రం స్వేచ్ఛనైనా ఇవ్వండి లేదా వధించండి.- పేట్రిక్ హెన్రీ
బానిసలకు స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా స్వేచ్ఛా జీవులకు స్వాతంత్ర్యం ఇచ్చినట్లు అవుతుంది. ఆ విధంగా మనం ఇచ్చిన దానిలోనూ, కాపాడే దానిలోనూ గౌరవం ఉంటుంది. -అబ్రహం లింకన్
నా ప్రజలూ, నేను ఒక అంగీకారానికి వచ్చాము. వారికి నచ్చింది వారు చెబుతారు, నేను మెచ్చింది నేను చేస్తాను. -ఫ్రెడరిక్ ది గ్రేట్
ఆత్మరక్షణ అన్న ఏకైక లక్ష్యసాధన కొరకే వ్యక్తి స్వేచ్ఛ విషయంలో సామూహికంగా గాని, ఒంటరిగా గాని జోక్యం కల్పించుకోవచ్చు. -జె.ఎస్.మిల్
ఉత్తములు తప్ప ఎవ్వరూ స్వేచ్ఛను మనస్ఫూర్తిగా ప్రేమించలేరు. సామాన్యులు స్వేచ్ఛకన్నా లైసెన్సుకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. -జాన్ మిల్టన్
స్వేచ్ఛ మనసులో ఆవిర్భవిస్తుందే కాని, సంకెళ్ళు తెంచడం ద్వారా రాదు. -బ్రహ్మ కుమారీస్
స్వేచ్ఛను అనుభవించడానికి విధిగా పరిమితులు ఉండాలి. -ఎడ్మండ్ బర్క్
ఏదో ఒక భ్రమతో తప్ప ప్రజలు తమ స్వేచ్ఛను కోల్పోవడానికి అంగీకరించరు. -ఎడ్మండ్ బర్క్
ఏమి చేయదలచావో దానిని చేయగలగడమే స్వేచ్ఛ. - స్వామి చిన్మయానంద

సముద్రాన్ని ఆజ్ఞాపించగల వానికి గొప్ప స్వేచ్ఛ ఉంది. తనకు నచ్చినంత పెద్ద స్థాయిలో గాని, పరిమిత స్థాయిలో గాని యుద్ధం చేయవచ్చు. -ఫ్రాన్సిస్ బేకన్

దేశానికి స్వాతంత్ర్యం వస్తే వ్యక్తులందరికి స్వాతంత్ర్యం వచ్చినట్లే. -గాంధీజీ

సత్యానికి నిజమైన స్వేచ్ఛనిస్తే, ఆ సత్యం నీకు స్వేచ్ఛను కల్గిస్తుంది. - గాంధీజీ

శ్రమించు, అన్వేషించు, గ్రహించు కాని, లోబడకు. -టెనిసన్

పత్రికా స్వాతంత్ర్యం మంచైనా చేస్తుంది, చెడైనా చేస్తుంది. స్వాతంత్ర్యం లేకపోతే మాత్రం ఖచ్చితంగా చెడే చేస్తుంది. -ఆల్బర్ట్ కామూ

సుఖాన్ని వ్యయం చేసి కీర్తి పొందవచ్చు, ఆరోగ్యాన్ని ఖర్చు పెట్టి ఆనందం కొనవచ్చు కాని, స్వేచ్ఛను వదులుకొని ఏ ప్రయోజనం పొందలేం. - పియరీ గాస్టన్

అరాచకానికి మందు బానిసత్వం కాదు, స్వేచ్ఛ. అంధ విశ్వాసానికి మందు మతం మాత్రమే కాని, నిరీశ్వరవాదం కాదు. -ఎడ్మండ్ బర్క్

కృతజ్ఞత చూపడానికి ఏ దేశమూ స్వేచ్ఛను పణంగా పెట్టదు. -అంబేడ్కర్

పులిని, మేకను ఒకే చోట ఉంచి ఆ రెండింటికీ సమానంగా స్వతంత్రం అనుభవించే హక్కు ఉందంటే, మేకకున్న స్వాతంత్ర్యం మనం అర్థం చేసుకోలేనిది కాదు. -లింకన్

నిటారుగా నిలబడి జీవించడమే స్వాతంత్ర్యం. -గాంధీజీ

అణచివేతను ఎదిరించే ప్రవృత్తి మనిషిలో స్వభావ సిద్ధంగా ఉంటుంది. -టాసిటస్

కడుపు కాలేవానికి వ్యక్తి స్వాతంత్ర్యం గురించి చెప్పడం కష్టం. - హెరాల్డ్ లాస్కీ

భారతీయులు తమలో తాము పోట్లాడుకోవడం మానుకున్నప్పుడే మనకు అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లు, మనకు నిజంగా స్వేచ్ఛకు అర్హత ఉన్నట్లు. - గాంధీజీ

స్వేచ్ఛను పోగొట్టుకున్నవాడు సర్వాన్ని కోల్పోతాడు. అతని జీవితం నిర్వీర్య మౌతుంది. - అడిసన్

స్త్రీ

ముందు స్త్రీ జనోద్ధరణ, సామాన్య ప్రజల జాగృతి జరిగిన తర్వాతనే మన దేశానికి నిజమైన మంచి జరుగుతుంది. -స్వామి వివేకానంద

నాకు తెలిసిన ప్రతి స్త్రీ ఒక చిక్కు ప్రశ్నలాగానే కన్పించింది. ఆమెకు ఆమెయే ఓ చిక్కు ప్రశ్న అనడంలో నాకు అనుమానం లేదు. -డబ్ల్యు.ఎం.థాకరే

స్త్రీని, సమాధిమీది రాతను కాక, ఏ అబద్ధాన్ని అయినా సరే నమ్మండి! -బైరన్

స్త్రీ చెప్పే “అవును” “కాదు”ల మధ్య దూరడానికి సూదిమొనకు కూడా చోటుండదు.- సెర్వాంటెస్ట్

స్త్రీని, కుక్కను, అక్రోటు చెట్టుని ఎంతగా కొడితే అవి అంత బాగా ఉంటాయి. -థామస్ పుల్లర్
దైవం స్త్రీని సృష్టించిన క్షణం నుండి నస,ఇంక మరెన్నో విషయాలు అంతరించాయి. దైవం చేసిన రెండవ తప్పిదం స్త్రీ. -నైట్కీ
గాలిలోని ఈక అంత బూటకం స్త్రీ. -ఎఫ్.ఎం. పియవె
కొవ్వొత్తులు ఆరిపోయినప్పుడు అతివలందరూ అందగాళ్లే. -ప్లూటార్కు
పగిలిన హృదయాన్ని దైవానికిస్తే, ఆయన దానిని సరిచేస్తాడు. ప్రియ హృదయాన్ని మహిళకు ఇస్తే, ఆమె దానిని ముక్కలు చేస్తుంది. – ప్రెస్టె విక్
మనిషికి చక్కటి ప్రవర్తన నేర్పేది స్త్రీజన సాంగత్యమే.- గోథె
స్త్రీలు చేసిన అన్యాయం అంతటిని ఒక మూటగా చేస్తే, భూమి దానిని పట్టలేదు, ఆకాశం మడవలేదు, సూర్యుడు దానిని వేడి చేయలేడు. -జె.కె.స్టీఫెన్
ఈ దేశం గర్వించదగ్గ గొప్ప సంస్థలలో స్త్రీ ఒకటి. -ఆర్దేమస్ వార్డ్
క్షణక్షణం మారే చపలచిత్తం కలది స్త్రీ.-వర్జిల్
స్త్రీలందరూ జగన్మాత అంశాలే. అందువల్ల వారిని అందరూ తల్లుల్లా భావించాలి. స్త్రీ యోగ్యురాలు కావచ్చు, కాకపోవచ్చు, పతివ్రత కానీయండి, కాకపోనీయండి. ఆమెను ఆనందమయి అయిన జగజ్జనని రూపంగా చూడాలి. -రామకృష్ణ పరమహంస
స్త్రీ హృదయం నవనీతం... గట్టిపడిందా దానిముందు వజ్రం ఎందుకూ పనికిరాదు. -చలం
నగలొల్లని నారిగలదే పరికింపంగన్. -పూర్వకవి
వెన్నెల, పువ్వులు, సువాసన,లేడిచూపులు, సెలయేటి పరుగులు, వీణా స్వరం-ఇవన్నీ కలిస్తే స్త్రీ అవుతుంది. స్త్రీలో ఇవన్నీ ఉండాలి నిజానికి. -రావూరు సత్యనారాయణ
ఆకర్షించగలగడం స్త్రీకి ఒక వరం. ఆ వరాన్ని బహు తెలివిగా వాడుకోగలగాలి. అలాకాక తనే నిగ్రహం కోల్పోయి ఏ బలహీన క్షణాన్నో పొరపాటు జరిగితే, స్త్రీకున్న అపురూపమైన వరం భస్మాసుర హస్తమై కాల్చేస్తుంది. -అధరాపురపు తేజోవతి
కలకంఠి కంట కన్నీరొలికిన సిరి యింటనుండ నొల్లదు. -సుమతీ శతకం
ప్రపంచంలో అత్యధికంగా దోపిడీకి గురిచేయబడేది స్త్రీ, ఆ తరువాత కార్మికుడు. -లెనిన్
కామిని సౌందర్యముచేత దర్పవతి అవుతుంది. పవిత్ర గుణములచే ప్రశంసింపబడుతుంది. లజ్జా శీలముచేత దేవత అవుతుంది. - షేక్ స్పియర్
స్త్రీలు ఎంతగా అభివృద్ధి చెందితే, ఆ దేశం అంతగా అభివృద్ధి చెందినట్లుగా భావించాలి. -గాంధీజీ
ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో ఆ దేశం సుభిక్షంగా ఉంటుంది. -మనువు

స్త్రీ జాతిని రెండు వర్గాలుగా విభజింపవచ్చు- మాతృమూర్తులు, ప్రేమమూర్తులు. ప్రకృతి పరంగా చెప్పాలంటే, తల్లి వర్షఋతువు, ప్రేయసి వసంత ఋతువు లాంటివారు. - రవీంద్రనాద్ టాగూర్

దేవుని చేతిలోనున్న సృష్టి తంత్ర మంతా స్త్రీ గర్భగోళంలోనే ఉంచడంచేత స్త్రీలే భూలోక దేవతలు. -పానుగంటి లక్ష్మీ నరసింహారావు

అనాలోచన అరవై పాళ్ళు, అసూయ నలభై పాళ్ళు వెరసి ఆడదయింది. -బి.ఎస్.రాజు

చాంచల్యమా! నీ పేరే స్త్రీ. - షేక్ స్పియర్

పూబోడుల పుస్తకం ప్రపంచం. వారు ప్రపంచం ద్వారా తెలుసుకున్నంతగా పుస్తకాల ద్వారా తెలుసుకోరు. -రూసో

నేను స్త్రీని అన్న సంగతి నీకు తెలియదా? నాకు ఆలోచన వస్తే వెంటనే బయటకు చెప్పవలసిందే. -షేక్ స్పియర్

స్త్రీ అంటే ఎవరు? ప్రకృతి చేసిన ఆమోదయోగ్యమైన తప్పులలో ఒకటి. -హన్నా కౌలే

ఎంత గొప్పగా చూచినప్పటికీ పరస్పర విరుద్దాల కలయికయే స్త్రీ. -పోప్

హేతువు కాదు, చపల చిత్తమే స్త్రీకి మార్గదర్శి. - జార్జ్ గ్రాండ్ విల్

నాకు స్త్రీలు అవసరం. వారిలాగా మనసును వంచగల శక్తి ఎవరికీ లేదు. -జాన్ గే

ప్రపంచం ఎదుర్కొంటున్న అంటు వ్యాధులన్నింటిలో స్త్రీ అధమమైనది. -జార్జ్ గ్రాండ్ విల్

స్త్రీలంతా వక్ర బుద్ధి గలవారే, వారి ప్రేమంతా తమదేనని విశ్వసించే పురుషులు పిచ్చివారే. - రాబర్ట్ బ్రిడ్జెస్

స్త్రీల వ్యవహారాలలో అలలు ఉంటాయి. అవి వరదగా మారితే ఎక్కడ అంతమవుతాయో తెలియదు. -లార్డ్ బైరన్

అనుమానాల, సంకోచాల పుట్ట స్త్రీ. -జీన్ రేసిన్

ఆమె అందంగా ఉన్నది కాబట్టి ప్రేమించాలి. ఆమె స్త్రీ కనుక జయించాలి. -షేక్ స్పియర్

స్త్రీలు, ఏనుగులు గాయాలను ఎప్పుడూ మరచిపోలేరు. -హెచ్.హెచ్.మన్రో

స్త్రీలు ఎక్కువ సమయాన్ని గూళ్ళు తయారుచేయటానికి గాక, వలలు తయారు చేయటానికే కేటాయిస్తున్నందు వల్లనే అతి తక్కువమంది వివాహితులు ఆనందంగా జీవిస్తున్నారు. - జొనథాన్ స్విఫ్ట్

స్త్రీ విశ్వాసం, స్త్రీ నమ్మకం నీటిమీద వ్రాతల వంటివే. -సర్ వాల్టర్ స్కాట్

శక్తివంతమైన స్త్రీని సృష్టించడం సృష్టియొక్క గుడ్డి ఆగ్రహం. -జార్జి బెర్నార్డ్ షా

ఆచరణలో విధేయత, వివాదాలలో నిశ్శబ్దత ఆమె మతం. వివాదాల కన్నా జీవించడమే ఆమెకు ఇష్టం. -మాథ్యూ ప్రియర్

నేను ప్రేమించిన స్త్రీ యొక్క చాపల్యం, నన్ను ప్రేమించిన స్త్రీ యొక్క నరక సంబంధమైన స్థిరత్వంతో సరితూగుతుంది. -జార్జి బెర్నార్డ్ షా
శాంతికి ప్రణామం చేయవలసినచోట యుద్ధాన్ని ప్రకటించడం అంత నిరాడంబరంగా స్త్రీలు ఉండటం నాకు సిగ్గు చేటనిపిస్తుంది. - షేక్ స్పియర్
పందుల గుడిసెలో బంగారం ఎలాంటిదో, విచక్షణ లేని అందమైన స్త్రీ అలాంటిది. –బైబిల్
సుగుణరాశి అయిన స్త్రీ తన భర్తకు కిరీటం వంటిది.-బైబిల్
ఎంతగా విధేయులై ఉంటే అంతగా శాసించగలమని ఆడవారికి బాగా తెలుసు. -మిచ్ లైట్
మహిళల పరిస్థితి మెరుగుపరచడం దేశాభివృద్ధికి తుది పరీక్ష. -కె.ఆర్.నారాయణన్
గృహకృత్యాలలో స్త్రీకి పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వాలి. సమాజంలో ఆరోగ్యకరమైన మార్పులు రావాలంటే స్త్రీలను విద్యావంతులను చేయడం అవసరం. - కె.ఆర్.నారాయణన్
మన జాతికి పట్టిన ప్రతి రుగ్మతలోను ఒక స్త్రీ కన్పిస్తుంది. -సర్ విలియం ఎస్. గిల్బర్ట్
ఎవరినీ ప్రేమించని స్త్రీ ఎన్నడూ జీవించని స్త్రీ వంటిది. -జాన్ గే
స్త్రీ స్నేహం ప్రేమతోనే అంతమవుతుంది. -జాన్ గే
సంపద లేని ఏ స్త్రీ కూడా అందగత్తె కాదు. -జార్జి ఫర్కుహార్
కొంచెం ప్రేమ, మంచి సహచరులు స్త్రీ అభివృద్ధికి తోడ్పడతారు. -జార్జి ఫర్కుహార్
స్త్రీలతో, సంగీతంతో ఎప్పుడూ ఒప్పందాలు చేయకూడదు. - గోల్డ్ స్మిత్
ఆనందమైన దేశాలకు వలె, ఆనందమైన స్త్రీలకు చరిత్ర ఉండదు. - జార్జి యిలియట్
స్త్రీయే చుట్టపొగ అవుతుంది. -రుడియార్డ్ కిప్లింగ్
అనురాగాల చరిత్రయే అతివ జీవిత సర్వస్వం. -ఇర్వింగ్
మగువల చూపులే నా నిజమైన పుస్తకాలు. - థామస్ మూర్
ఒక స్త్రీ వెంట్రుక వంద జతల ఎద్దులను లాగగలదు. -జేమ్స్ హోవెల్
ఆడదాన్ని చూచినా, అర్థాన్ని చూచినా, బ్రహ్మకైనా రిమ్మ తెగులు పుడుతుంది. -అనామిక

స్త్రీ పురుషులు

పురుషుల నుండి స్త్రీ తన సచ్ఛీలతను సులువుగా రక్షించుకోగలదు గాని, తోటి స్త్రీల నుండి మాత్రం ఆమె తన పరువును కాపాడుకోలేదు. -రోషె బ్రూన్
పురుషుని కన్నా స్త్రీకి సహజ జ్ఞానం అధికం. ఆమె సర్వసన్నద్ధంగా వుంటుంది. ఆమె తీసుకునే సత్వర నిర్ణయాలు హేతుబద్ధంగా లేనప్పటికీ, పురుషుడు జాగ్రత్తగా యోచించి నిర్ణయించే వాటికన్నా సాధారణంగా గొప్పగా ఉంటాయి. -డబ్ల్యు.ఐక్ మన్

స్త్రీ విరాగి, కపటి; పురుషుడు విషయలోలుడు, నిష్కపటి. వేలాది అపార్థాలకు ఇదే మూలం. అందుకే మంచి స్త్రీలు పురుషుల్ని అపార్థం చేసుకోవడంలో ఎంత మంద బుద్ధులో, మంచి పురుషులు స్త్రీలను అపార్థంచేసుకోవడంలో కూడా అంతే. -ఛార్లెస్ రీడ్

స్త్రీలు ఒక లింగభేదంగా (సెక్స్) వ్యర్థం అన్నది గంభీరమైన సత్యం. అలానే పురుషులు కూడా గంభీర వ్యర్థం అన్నది అంతే గంభీరమైన సత్యం.-ఆర్నోల్డ్ బెనెట్

స్త్రీలు ఎప్పుడూ అతిగానే ఉంటారు. వారు పురుషుల కన్నా గొప్పగా లేదా చెడ్డగా ఉంటారు. -లా బ్రూయెరే

పురుషుడులేని స్త్రీ కంచెలేని తోట వంటిది. -జర్మని సూక్తి

పురుషుల కన్నా స్త్రీలందరు ఒకేలా కన్పిస్తారు. దర్పము, ప్రేమ అనే రెండు మోహాలు వారి అంతర్జాతీయ లక్షణాలు. -చెస్టర్ ఫీల్డ్

మానసికంగా తనకన్నా చిన్నవాడైన పురుషుని స్త్రీ ప్రేమించదు.-మేడమ్ డ్యూపంత్

స్త్రీలు తమ వయసును గురించి అబద్ధాలు చెబితే, పురుషులు వారి ఆదాయం విషయంలో అదే పనిచేస్తారు. -విలియం ఫెదర్

స్త్రీలు పురుషుల్ని వశం చేసుకోవడానికి ఈ ప్రపంచమంతా వలలు, ఉచ్చులు, కుతంత్రాలు, గోతులతో నిండి ఉన్నది. -జార్జి బెర్నార్డ్ షా

పురుషుని నోరు అతని ఆత్మకు ముఖద్వారం అయితే, స్త్రీకి మాత్రం అది హృదయానికి దారి అవుతుంది. -ఆంబ్రూస్ బియర్స్

దేవుడు పురుషుల కొరకు, మతం స్త్రీల కొరకు. -జోసఫ్ కన్రాడ్

స్త్రీలకు చక్కని దుస్తులు, మంచి ఆహారం, విలువైన ఆభరణాలు ఇవ్వండి కాని, రహస్యాలను మాత్రం చెప్పకండి. -హితోపదేశం

వెన్నను దొంగిలించబోయే పిల్లి గొంతు మార్చి అరచినట్లుగా, అవసరమైనప్పుడు స్త్రీ తన గొంతును మారుస్తుంది. -మృచ్ఛకటిక

ప్రకృతి సిద్ధంగా స్త్రీలంతా అత్యాశాపరులే. -మార్లో

స్త్రీల మధ్య స్నేహం అంటే తగాదాలను తాత్కాలికంగా నిలుపుచేయడమే. -కామ్టెడి రివరోల్

స్త్రీ అందంగా ఉంటే అదే చాలు. ఆమె అలా ఉంటే, ఆమె నుండి ఎవరైనా మరేమి కోరగడలరు? -థాకరే

పందులను, స్త్రీలను, తేనెటీగలను మళ్లించలేము.- రే

రాకుమారులకు వలెనే స్త్రీలకు కూడా అతి తక్కువమంది ఆప్తమిత్రులుంటారు. తమ అవసరాల కొరకే వారి వద్దకు వెళ్తారు. -పంచం లిటర్టన్

పురుషునికి ప్రమాదం ఆటలు అంటే ఇష్టం ఎక్కువ. ఆటవస్తువులన్నింటిలోకి స్త్రీ ప్రమాదకరమైంది గనుక అతనికి స్త్రీ అంటే మహా ఇష్టం.- నైట్కీ

స్త్రీ పాత్ర లేకుండా వివాదమే కన్పించదు. -జువెనల్

స్త్రీకి ఎంత ఆరాటమో నీకు తెలుసు. అది దాదాపు పురుషుని ఆరాటం అంత ఎక్కువ. -ఆస్కార్ వైల్డ్

స్త్రీకి ఒక్క భాష (నాలుక) చాలు. -మిల్టన్

ఆమె కన్నీళ్ళు, ఆమె బాసలు అంతా మోసమే. స్త్రీ తనను మాత్రమే ప్రేమిస్తుంది. -సోమర్ విల్లె

స్త్రీ చేతుల్లో పడకుండా ఆమె కౌగిళ్లలో పడలేము. -ఆంబ్రూస్ బియర్స్

స్త్రీలకు మానసిక సంబంధమైన అవగాహన గాక, దానికి మించిన హృదయ సంబంధమైన అవగాహన ఉంటుంది. - హెచ్.రోగర్స్

తరచుగా మారడం స్త్రీకి ప్రీతి పాత్రం. -సర్ టి. హ్యూట్

స్త్రీలు గాయాల్ని క్షమించగలరు గాని, అలక్ష్యాన్ని మాత్రం మరువలేరు. -హోలి బర్టన్

స్త్రీలు నీతో సమంగా ఎదగడానికి ఒక్కమారు సమ్మతిస్తే, ఆ క్షణం నుండి వారు నీకు ఉన్నతులు అవుతారు. -కాటో ది సెన్సార్

చెడ్డ స్త్రీకి మించిన కీడు మరొకటి లేదు. -యురిపిడస్

స్త్రీలకు ఎప్పుడూ కొంత మానసిక గోప్యత ఉంటుంది. -డెస్టాచెస్

స్త్రీలను నాలుగు వర్గాలు - మానసిక, స్వాభావిక, ప్రమాదకర, ప్రయోగాత్మక మైన వారిగా విభజిస్తారు. -అనామిక

జనసందోహం, వేదాంతాన్ని ఆచరణలోకి తీసుకురావటాన్ని ఈ ఆధునిక యుగం చూచి తీరాలి. ఈ మార్పు స్త్రీల ద్వారానే రావలసి ఉంది. -స్వామి వివేకానంద

కుటుంబ వికాసానికి, పతనానికి స్త్రీయే కారణం. దాని ప్రారబ్ధాన్ని ఆమె తన చీర కొంగుల్లో ముడిచి ఉంచుతుంది. -అమియల్

అందమైన అతివ ఓ ఆభరణం. మంచి మగువ ఒక నిధి.-సద్ది

అతివ అతి తక్కువగా హృదయంతో వాదిస్తుంది. ఆమె చేసే తప్పులకు, ఆమె బాధలకు మూడింట రెండొంతులు అదే కారణం. -బుల్వర్

దారి దొంగలు డబ్బు లేదా ప్రాణాన్ని ఇమ్మని దబాయిస్తారు. స్త్రీలకు ఆ రెండూ కావాలి. -శామ్యూల్ బట్లర్

న్యాయ భావన లోపించడమే స్త్రీ పాత్ర యొక్క ప్రధానలోపం. –లూయీా ష్నైడర్

పురుషుల శాసనపరమైన ప్రత్యేక హక్కులు మహిళలను దిగలాగుతున్నంత కాలం సమానత్వం అనేది ఉండదు. -లెనిన్

దైనందిన జీవితంలో స్త్రీకి సముచిత స్థానం ఇవ్వకపోవడాన్ని కప్పిపుచ్చుకోవడానికే దేవతలను ఉన్నత స్థానంలో ఉంచి పూజిస్తారు. స్త్రీ శక్తికి భయపడి, ఎప్పటికైనా పురుషాధిక్యతను దెబ్బతీసే ఆ శక్తిని నాశనం చేయాలనే దురుద్దేశంతో ఆడపిల్లలను పుట్టనివ్వకుండా చేస్తున్నారు. -డా||గా బ్రియల్ డైట్రిచ్

స్త్రీలకు కావలసింది పురుషుల పై ఆధిపత్యం కాదు, వారి మీద వారికే ఆధిపత్యం. -మేరీ ఓల్ స్టోన్ క్రాఫ్ట్

మాట పురుషునిదైనప్పటికీ, మార్గం స్త్రీదే. -ఆలివర్ వెండెల్ హోమ్స్

లోకం పురుషుడికి చెందుతుంది కాని, పురుషుడు స్త్రీకి చెందుతాడు. -బొకాషియో

పురుషుడు క్షేత్రం కొరకు, అధికారం కొరకు జీవించగా, స్త్రీ పొయ్యి కొరకు, సూది కొరకు జీవిస్తుంది. పురుషుడు మనస్సుతోను, స్త్రీ హృదయంతోను జీవించగా, పురుషుడు ఆజ్ఞలతో, స్త్రీ విధేయతతో ఈ సృష్టి నడుస్తుంది. మిగిలిందంతా అగమ్యగోచరమే. -టెనిసన్

ఏకాంతంలో స్త్రీలు కాలాన్ని ఎలా గడుపుతారో తెలుసుకున్న పురుషుడు ఇంక జీవితంలో వివాహం చేసుకోడు. - ఓ హెన్రీ

స్త్రీ అంత ధైర్యంగా బొంకగలిగే శక్తి అనిత్యుడైన పురుషునికి లేదు. -పోప్

పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ తెలివైనవారు. ఎందుకంటే, వారికి తెలిసింది తక్కువ అయినా, అర్థం చేసుకునే శక్తి అధికం. -జేమ్స్ స్టీఫెన్సు

పది ప్రమాణాల మూటలు భూమి మీద దిగితే, స్త్రీలు తొమ్మిదింటిని, పురుషులు ఒక్కదానిని తీసుకున్నారు. -బాబిలోనియన్ టాల్ మడ్

స్త్రీలు వెఱ్ఱివారు కాదని నేను చెప్పను. భగవానుడు పురుషులతోబాటు వారిని కూడా సమానులుగా సృష్టించాడనే నేను చెబుతాను. -జార్జి ఇలియట్

దేవుడు స్త్రీని పురుషుని కొరకు, ప్రపంచం మంచికి, అభివృద్ధికి సృష్టించాడు. -టెనిసన్

స్త్రీ పురుషులు కలిసి వృద్ధి చెందుతారు, కలిసి పతనమవుతారు. కనుక ఇద్దరి సమస్య ఒక్కటే. -టెనిసన్

పురుషుడు వేటగాడైతే, స్త్రీ ఆట వంటిది. -టెనిసన్

క్రిందపడ్డ మాంసాన్ని పక్షులు ఆశిస్తాయి. అలాగే, మగతోడు లేని స్త్రీని చులకనగా చూస్తూ అందరూ అపేక్షిస్తారు, హీనమతులు దీన్ని పాపమని గూడ భావించరు. -మహాభారతం

మగవాడు తన విజయాన్ని, స్త్రీ తన అపజయాన్ని మరచిపోరు. ఈ పరస్పర విరుద్ధ స్వభావాలే స్త్రీ పురుషుల మధ్య అంతు దొరకని అగాధాలుగా మారుతున్నాయి. -లత

బంగారానికి పరీక్ష అగ్ని, స్త్రీకి పరీక్ష బంగారం! పురుషునికి పరీక్ష స్త్రీ. -బెంజమిన్ ఫ్రాంక్లిన్

పురుషుల సహచర్యం లేని స్త్రీలు వాడిపోతారు. స్త్రీ సహచర్యం లేని పురుషులు మూర్ఖులవుతారు.-చెకోవ్

తనకు మగవాడు రక్షణ ఇస్తున్నాడనే భావంతో ఆడది ఎన్ని అఘాయిత్యాలనైనా భరిస్తుంది. -లత

పురుషుడు నాగరికం చేయవలసిన ఆఖరి వస్తువు స్త్రీ -జార్జి మెరిడిత్

పొలతుల మూలంగా పురుషుల్లో భేదం పుడుతుంది. -మహాభారతం

ఉన్నత స్థితికి చేరిన వ్యక్తి అన్నీ తానే సాధించానని గొప్పలు చెప్పుకుంటుంటే, అతని భార్య నవ్వుతూ తల ఊపుతుంది. వాస్తవమేమిటో ఆమెకు మాత్రమే తెలుసు.-సర్ జేమ్స్ మాథ్యూ బేరీ

మగవాడితో సమానమైన మగువ అచిరకాలంలోనే అతనికి అందనంతగా ఎదిగిపోతుంది. -సోక్రటీస్

స్త్రీలు తప్పు చేసినప్పుడు పురుషులు వారి వెనుకనే పోతుంటారు. -మే వెస్ట్

ఒక పురుషుడికి విద్య నేర్పితే, ఒక వ్యక్తిని విద్యావంతుడిగా చేసినట్లు. ఒక స్త్రీని విద్యావతిని చేస్తే, ఒక కుటుంబానికి విద్య నేర్పినట్లు. -రూబీ మాణికన్

రోడ్డు మీద ప్రమాదానికి గురైన పురుషుడు పర్సు చూసుకుంటే, స్త్రీ అద్దం చూసుకుంటుంది. -మార్గరెట్ టర్నబుల్

పురుషులు విచిత్ర ప్రాణులు. యౌవనంలో మగువల వెంట, మధ్య వయస్సులో ధనం వెంట, వృద్ధాప్యంలో ఆరోగ్యం వెంటపడతారు. -ఒక మేధావి

మాట్లాడటాన్ని ఒక లలితకళగా మలచి అందించే ఓర్పు, నేర్పు స్త్రీలలో ఉన్నట్లు పురుషులలో కన్పించదు. -పోలాప్రగడ రాజ్యలక్ష్మి

హక్కు

బాధ్యతలేని హక్కులుండవు. చట్టానికి లోబడనిదే స్వేచ్ఛ ఉండదు. -బైబిల్

సరైన పని చేయాలనుకుంటే తప్ప తన ఇష్టమైనదాన్ని చేసే హక్కు ఎవ్వరికీ లేదు. -సి.సిమ్మన్స్

హక్కుల నిజమైన మూలాధారం బాధ్యతలోనే ఉంది. - గాంధీజీ

తెలండడం శ్రమ, బాధ్యతల ఫలం హక్కు. - గాంధీజీ

పీడిత ప్రజలు తమ హక్కులను స్వయంకృషి ద్వారా మాత్రమే సాధించుకోగలరు. -అంబేద్కర్

నీవు చెప్పేదానితో నేను ఏకీభవించను కానీ, అలా చెప్పడానికి నీకు గల హక్కును కాపాడటానికి నా ప్రాణాన్నైనా ఇస్తాను. -వాల్తేర్

కోల్పోయిన హక్కుల్ని భిక్షమెత్తిగాని, బేరమాడిగాని సాధించలేం. నిరంతర పోరాటం వల్ల మాత్రమే అది సాధ్యమౌతుంది. -అంబేద్కర్

బలహీనులు భూమిని పొందవచ్చు కానీ, దానిమీద హక్కును పొందలేరు. -పాల్ జెట్టీ

హక్కుల కోసం తీవ్రంగా పోరాడే వారు కర్తవ్య నిర్వహణలో దారుణంగా విఫలమౌతారు. -లాండర్

హక్కులపట్ల అంతరాంతరాలలో నమ్మకం లేనివాడే వాటి గురించి ఆవేశంగా మాట్లాడతాడు.-నీషె

మనిషికున్న హక్కులలో తనను తాను విభేదించుకునే హక్కును మరచిపోవడం విచారకరం. -బోదిలేర్

ప్రతి హక్కు వెనుక ఒక బాధ్యత, ప్రతి అవకాశం చాటున ఒక అవశ్యం, ప్రతి సంపదతో ఒక కర్తవ్యం ఉంటాయి. -జాన్ డి. రాక్ ఫెల్లర్

పౌరహక్కులు గనుక అణచివేయబడినట్లైతే, జాతి తన జీవశక్తినంతటిని కోల్పోయి బలహీనంగా, శౌర్యహీనంగా తయారవుతుంది. -గాంధీజీ

పని, గౌరవం, ప్రేమ,నమ్మకం పొందే హక్కు ప్రతి మనిషికి ఉంది. -ఎమర్సన్

కర్తవ్యం లేనివారికి హక్కులు ఉండవు. హక్కులన్నీ కర్తవ్య నిర్వహణ నుండే ఆవిర్భవిస్తాయి. -గాంధీజీ

హక్కులు అప్పుడప్పుడూ నిద్రపోతాయి గాని, ఎప్పటికీ మరణించవు. -అనామిక

హాస్యం

సహజసిద్ధంగా ఉండటం, నీలా నువ్వు ఉండటం హాస్యానికి హృదయం వంటిది. –విల్‌మర్డ్ స్కార్ట్

స్వర్గంలో హాస్యం ఉండదు. సంతోషం కాదు, విచారమే హాస్యానికి మూలాధారం.-మార్క్ ట్వైన్

బుద్ధిమీద చమత్కారాన్ని ఉంచడం అంటే అవసరం పైన అనవసరాన్ని ఉంచడమే అవుతుంది. -డిమైంటెనాన్

న్యాయనిర్ణేతకు చమత్కారం ఉంటే అక్కడ గొప్ప వక్త కన్పిస్తాడు. - పెన్

చమత్కారం చిన్న పొదవంటిది అయితే, న్యాయనిర్ణయం కలప వంటిది. ఒకటి పెద్ద మంటను ఇస్తే, రెండవది నిలకడగల వేడిని ఇస్తుంది. ఆ రెండు కలిస్తే మంచి మంటను చేస్తాయి. -మార్క్ ట్వైన్

చమత్కారం ఒక మనిషి: నిరాడంబరత ఒక శిశువు. -పోప్

హాస్యమాడటం మంచిదే కాని, దానిని ఒక వ్యాపారంగా మార్చకూడదు. - ఫుల్లర్

నా ఫోటో నాకు చాలా అన్యాయం చేసింది. అది అచ్చు నాలాగే కన్పిస్తుంది. - ఫిలిస్ డిల్లర్

దైవం మానవాళికి అందించిన వరం హాస్యం. ప్రతి ఒక్కరూ దానిని మరొకరితో పంచుకోవాలి. -జోన్ బొరిసెంకో

యదార్థం అనే శరీరం పైన హాస్యం అనే ముఖాన్ని ఉంచడాన్ని వ్యంగ్య చిత్రం అంటారు. -జోసఫ్ కన్రాడ్

మనస్సు యొక్క ఉన్నతమైన బలహీనత హాస్యం. -థామస్ షడ్వెల్

విజయం సాధించేవారు హాస్యచతురులై ఉంటారు. - షేక్ స్పియర్

సంక్షిప్తతయే హాస్యానికి ఆత్మవంటిది. - షేక్స్పి యర్

హాస్యం వికటంగా, విడ్డూరంగా, ఎడారిలా ఉంటుంది. కృతకంగా కన్పించడానికి ప్రయత్నించడంతో అది వికటిస్తుంది. సృష్టించడానికి వీలుకానిది అది. మనకు తెలియకుండానే అది సహజంగా వస్తుంది. -జోనథాన్ స్విఫ్ట్

సరసోక్తి సంభాషణకు ఉప్పువంటిదే కాని, ఆహారం కాదు. -విలియం హాజ్లిట్

హాస్యాన్ని సృష్టించగల వెఱ్ఱి వానిలా ఉండు కాని, వెఱ్ఱి హాస్యాన్ని మాత్రం సృష్టించకు. -షేక్ స్పియర్

అతని అందమైన హాస్యం గొప్ప గాయాన్ని చేయడమే కాక, కత్తి కూడా అక్కడ కనపడకుండా చేసింది.-పి.బి.షెల్లి

హాస్యం చాలా గంభీరమైంది. - విన్స్టన్ చర్చిల్

ప్రజలకు హాస్యం అర్థం కావాలంటే శస్త్ర చికిత్స చేసి లోపల పెట్టాల్సిందే. వారి దృష్టిలో హాస్యం అంటే అప్పుడప్పుడూ వెగటుగా నవ్వడమే! -సిడ్నీస్మిత్

దాని రహస్యమంతా ఇదే. దానిని చూచి నువ్వు. నవ్వలేనప్పుడు దాని చుట్టూ పరిభ్రమించడంలో అర్థం లేదు. -జోమోంటానా

భగవంతుడు ప్రపంచాన్ని సృష్టించిన తర్వాత స్త్రీ, పురుషులను సృష్టించాడు. ఆ తర్వాత వ్యవస్థ మొత్తం పతనం కాకుండా చూడటానికి హాస్యాన్ని సృష్టించాడు. - హెన్రీ హెర్బర్ట్

హాస్య ధోరణి లేని మనస్సు, చక్కగా వ్యవస్థీకృతం కాని వ్యవస్థ వంటిదే. -శామ్యూల్ కోలరిడ్జ్

స్నేహానికి హాస్యం చెడ్డ ప్రారంభం మాత్రమే కాదు, అది ఉత్తమ ముగింపు కూడా అవుతుంది. -ఆస్కార్ వైల్డ్

నీవు పొందవలసింది పొందలేనప్పుడు వచ్చే నవ్వే హాస్యం. -లాంగ్ స్టమ్ హ్యూగ్స్

యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనలకు మించిన హాస్యం ఉండబోదు. -స్టీవే ఎలెన్

అభిప్రాయాలు కరుడుకట్టకుండా ఉంచే అద్భుత ప్రక్రియ హాస్యం. -జోయల్ గుడ్ మన్

హాస్యానికి చక్కని ఆలోచన, పటిష్టమైన ప్రేమ అవసరం. -జెర్రీ అండ్ హెలెన్విస్

హాస్య చతురతలేని వ్యక్తికి ఎక్కడా స్థానం ఉండదు. -హ్యారీ రూమన్

బాల్యం యొక్క సహజసిద్ధమైన శబ్దమే హాస్యం. -ఆల్విన్ ష్వాడ్జ్

చక్కగా చెప్పిన ఏ విషయమైనా అన్ని భాషలలోను హాస్యాన్ని తొణికిస్తుంది. - జాన్ డ్రైడెన్

గొప్ప హోదాకు తృణీకార రూపం ఇవ్వడమే హాస్యం. -చార్లీ చాప్లిన్

హాస్యానికి ప్రమాణాలు లేవు. ఏది మంచో, ఏది చెడో ఎవరూ చెప్పలేనప్పటికీ, ప్రతి ఒక్కరూ అది తెలిసినట్లుగా భావిస్తారు. - జాన్ కెనెత్ గాల్ బ్రెత్

నీ మనసు అనే రైలు దెబ్బతినడమే నిజమైన హాస్యం. ఒక పద్ధతిలో నడిచే నీ మనసుకు హఠాత్తుగా ఆలోచనలు ఆగిపోతే బండి పట్టాలు తప్పిన తర్వాత, వాటినన్నింటినీ క్రమంగా జతచేయడమే హాస్యం. -నార్మన్ కజిన్స్

మన ఆలోచనా స్వభావాన్ని మార్చగల రసాయనం హాస్యం. -లిన్ యుటాంగ్

హాస్యాన్ని నిర్వచించటానికి ప్రయత్నించడం హాస్య నిర్వచనాలలో ఒకటి. -సాల్ స్టెయిన్ బర్గ్

హాస్యం ఆత్మకు సంగీతం లాంటిది. నీవు స్వరకల్పన చేయనవసరం లేదు, పాట పాడితే చాలు. -జాన్ రిచర్డ్సన్

హాస్యం అంతరిస్తే నాగరికత అంతర్ధానమౌతుంది. -ఎర్మా బాంబే

ప్రశాంతంగా జ్ఞప్తికి తెచ్చుకున్న ఉద్రేకపూరిత గందరగోళమే హాస్యం.-జేమ్స్ తర్బర్

జీవితాన్ని పునఃధృవీకరించడమే హాస్యం.-లిబెర్రి

సహృదయుడు, విజ్ఞుడు, నాగరికుడు అయినవాడు నవ్వించేది ఉత్తమ హాస్యం. -మునిమాణిక్యం

హాస్య రచయితకు వక్ర దృష్టి, వికృతి దర్శనం ఉండాలి. అలానే వ్యుత్పత్తి కూడా అవసరం. -మునిమాణిక్యం

ఒక విరుపు, ఒక మెలికె, ఒక వక్రోక్తి, ఒక హాస్యపు పలుకు సహృదయుని హృదయాన్ని చలింపజేస్తుంది. -మునిమాణిక్యం

ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు హాస్యాన్ని ఒక తాత్విక విధానంగా మార్చబూనడం బాధాకరమైన విషయం. -మిల్లిగం

మనకు తెలిసిన హాస్యం క్రమంగా మరణిస్తుంది. -ఎఫ్రం కిషన్
ఈనాడు హాస్య సంక్షోభం ఏర్పడింది. ప్రతిదీ యాంత్రికంగా, క్రూరంగా మారుతుంది. – విలియం డేవిస్, విలియం షాన్
మనలోని గొప్పతనాన్ని లేదా ఇతరులలోని బలహీనతను అకస్మాత్తుగా తెలుసు కోవడంతో పొందిన గౌరవం యొక్క ప్రతిబింబమే హాస్యం. -హాబ్స్
కవితా ప్రతిభను అత్యున్నత పరిపూర్ణ రూపంలో అందజేసేది హాస్యం. -కార్లైల్
మన ఆలోచనల స్వభావాన్ని మార్చడమే హాస్యానికి ఉండే రసాయనిక ప్రయోజనం -లిన్ యుటాంగ్
చెప్పిన జోక్ లో కాస్తంత యదార్థం ఉన్నా ప్రజలు నిరసన తెలుపుతారు. -టాగూర్
వక్రోక్తులు ఎప్పుడూ అచేతన స్థితిలోనే ఉంటాయి. -శామ్యూల్ బట్లర్
హాస్యం అందరినీ ఆహ్వానిస్తుంది, అన్ని అంతరాలను రూపుమాపుతుంది. -ఎమర్సన్
బహిరంగంగా నీవు తల గోక్కొనకూడదని సమాజం ఆదేశించినప్పుడు, అది నీకు బహిరంగంగా బాధను కల్గిస్తే హాస్యం జనిస్తుంది. -ఫాదర్ టాం వాల్ష్
హాస్యం కొరకు ప్రజలు ఏ పనీ చేయకూడదు. మనమిక్కడ ఆనందం కొరకు లేము. పార్లమెంటు నిర్మించిన చట్టాలలో ఎక్కడా హాస్యానికి చోటులేదు. -అలన్ పేట్రిక్ హెర్బర్ట్
ఒక నాణానికి మూడు ప్రక్కలా చూడగలగడమే హాస్యం. –నెడ్ రోమ్
ప్రజలు నవ్వటానికి నేను సహాయపడతాను. తమ సంస్థలను నిక్షిప్తమైన, హాస్యభావంతో చూసేవారే నిజమైన విప్లవకారులు. -ఇవాన్ ఇల్లిక్
నేను హాస్యాన్ని సృష్టించను. ప్రభుత్వ పనితీరును గమనిస్తూ, వాస్తవాలను నివేదిస్తాను. అంతే! -విల్ రోగర్స్
హాస్యము కళ్ళెంలేని గుఱ్ఱంలాంటిది. కొన్ని సమయాలలో స్నేహితుణ్ణి, మరికొన్ని సమయాలలో దాని యజమానిని తన్నగల ప్రమాదకారి అది. - జార్జ్ హెర్బర్ట్
విషయాలు హాస్యంగా ఉన్నాయని అంగీకరిస్తూ, మరొకనితో కలసి నవ్వగలగడమే అత్యున్నతమైనది. -గ్లోరియా వాండర్ బిల్ట్
హాస్యం వావివరసలను కూడ గమనించదేమో! -రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
హాస్యకర్తలు గంభీరులు. అలా ఉండగలిగేది వారొక్కరే. -మార్క్ వాండొరెన్
విశ్వాసానికి ప్రారంభం హాస్యం. ప్రార్థనకు ప్రారంభం నవ్వు. -రీన్ హోల్డ్ నెబర్
హాస్యమూ, సృజనాత్మకతా సన్నిహిత సంబంధం కలిగి ఉన్నాయి. హా!హా! ఆహాల మధ్య సంబంధం ఉంది. -జోయల్ గుడ్ మన్
హాస్యం అనేది అనూహ్యమైన, అంతుబట్టని కళ. -రాబర్ట్ క్లీన్

ఉత్తమ హాస్యానికి మూడు సూత్రాలున్నాయి. దురదృష్టమేమంటే అవేమిటో ఎవరికీ తెలియదు. -లారెన్స్ జే పీటకర్
తెలియని ఆ మెట్లు ఎక్కే పద్ధతి కనుగొనాలి. ఆ మెట్లే హాస్యం. - జూల్స్ ఫైఫర్
నిన్ను విజయపథంలోకి తీసుకుపోయే ఏకైక సూత్రం హాస్యం. -జానిఫర్ జేమ్స్
హాస్యం ఎలా ఉండాలో ప్రజలకు నువ్వు నేర్పాల్సిన పనిలేదు. వారికి అనుమతిస్తే చాలు. -హెన్రీ మైండెస్
మానవజాతి సారాంశమే హాస్యం. -స్టీవే ఎలెన్
తప్పుచేయడం మానవ సహజం. తడబాటు పడటం సామాన్యం. నిన్ను చూచి నువ్వు నవ్వగలగడం పరిపక్వతకు చిహ్నం. -విలియం ఆర్థర్ వార్డ్
ప్రేమ ప్రపంచాన్ని గిరగిరా తిప్పవచ్చు. కళ్ళు తిరగకుండా చేసేది మాత్రం హాస్యం. –విలియం ఆర్థర్ వార్ట్
నిజమైన హాస్యం కలం నుండి గాక, హృదయం నుండి బహిర్గతమవుతుంది. అది ప్రేమకు నిలయమే కాని, ద్వేషానికి కాదు. -థామస్ కార్లైల్
వికృత అర్థాల ద్వారా సత్యాన్ని చూడటమే హాస్యం. -మాక్స్ షుల్మన్
మనము ఉన్న ప్రదేశానికి, జరుగబోయే క్రూర విషయాలకు మధ్య సరిహద్దును ఏర్పరచేది హాస్యం . -జోసఫ్ స్టెయినర్
బహిర్గత సంక్షోభం నుండి తప్పించుకోడానికి అవసరమైన అంతర్గత శాంతిని కలిగించగల ఉత్తమ సాధనం హాస్యం. -బ్రియాన్ డీరి
చెడ్డగా ఉన్న దానిని గూర్చి మంచిగా భావించేవాడే హాస్యచతురుడు.-డాన్ హెరాల్డ్
దేవుడు హాస్యప్రియుడా? మనల్ని సృష్టించాడు కనుక తప్పనిసరిగా ఆయన హాస్యచతురుడై ఉండాలి. -జాకీ గ్లీసన్
చతురోక్తులు పాకుకుంటూ పోతే, అహం మట్టి కలుస్తుంది. -పోప్
హాస్యాస్పద విషయాలలో గంభీరంగా ఉండేవారు, గంభీర విషయాలలో హాస్యాస్పదంగా ఉంటారు. --కాటో ది ఎల్డర్
మంచితనం, విజ్ఞానాల సమ్మేళనమే మంచి హాస్యం. -ఓవెన్ మెరిడిత్
నాలో హాస్యచతురతే లేకుంటే నేనెప్పుడో ఆత్మహత్య చేసుకుని ఉండేవాడిని. -గాంధీజీ
చెడ్డ కాలానికి, హాస్యం అభివృద్ధికి మధ్య సంబంధం ఉంది. ప్రజలు తప్పుకునే మార్గం కొరకు వెదకటం సహజం. -డేవిడ్ బ్రిన్నర్
హాస్యం దైవ సంకల్పం. దేవుడు హాస్య ప్రియుడు కాకుంటే ఇంతమంది రాజకీయ నాయకులను సృష్టించేవాడు కాదు. -మార్టిన్ లూథర్ కింగ్

శ్లేష అనేది హాస్యంలో అధమ రూపం అని చెప్పినవారికి పద్యం అంటే పాట అని గుర్తు చేయండి. -బాబ్ డేవిస్

హాస్యం ధర్మంతో స్నేహం చేస్తుంది. -అరిస్టో ఫోన్స్

ఎవరు ఇహలోక వినోదాన్ని కోరుకుంటారో, వారు పరలోక భాగ్యాలకు అనర్హులు. -సూరబినీ ఇస్రాయిల్

వాక్యం

మనుషులు చేసే పనులను క్రమబద్ధంగా, అర్థవంతంగా ఉండేట్లు చేసేది, చూసేది హాస్యం. -జోసఫ్ బాస్కిన్

ఒక విషయాన్ని సాధారణ పద్ధతి ద్వారా గాక తన గ్రహణశక్తిచే, వినూత్న కోణం నుండి పరికించటానికి అవకాశం కల్పించే ప్రక్రియే హాస్యం. -ఎడ్వర్డ్ డి.మోనో

చాలా సమయం నాకు హాస్యానికి అవకాశం ఉండదు. మిగిలిన సమయంలో అసలు హాస్యమే ఉండదు. -ఊడీ ఎలెన్

మంచి హాస్యం తాత్విక చింతన స్థితి వంటిది. ప్రకృతి మనల్ని గురించి పట్టించుకో నట్లే, మనం కూడా దాన్ని గురించి అంతగా పట్టించుకోమని దానికి చెబుతుంది.-యం.డేల్ బౌగ్ మాన్

హాస్య సంఘటన ఎదురైనప్పుడు, దాని అంతర్గతంగా ఉన్న సత్యాన్వేషణ గావించు. -జార్జి బెర్నార్డ్ షా

ఎలాంటి సంబంధం లేని కొన్ని భావాల మధ్య హఠాత్తుగా జరిగే పరిణయమే హాస్యం. -మార్క్ ట్వైన్

మానవత్వాన్ని ధృవీకరించేది హాస్యం. -మిల్టన్ ఫ్రీడ్ మాన్

సృజనాత్మకత ప్రతిరూపమే హాస్యం. -బాబ్ శాంపిల్స్

నిషేధించిన వాటిని మచ్చిక చేయగలిగే క్రీడ హాస్యం. -డేనియల్ జంగ్ట్స్

మీ బలహీనతల ద్వారా లాభం పొందగలిగే వృత్తి హాస్య వృత్తి. - ఫ్రెడ్ విలియర్డ్

నిర్దిష్ట దృక్కోణంతో అనిర్దిష్ట విషయాన్ని గురించి ఆలోచించేదే హాస్యం. -క్రిస్టియన్ మొర్గాంట్రన్

ఆవేశపరునిలో హాస్యం ఉండకపోవచ్చు కాని, హాస్య చక్రవర్తిలో నిబిడీకృతమైన ఆవేశం ఉంటుంది. - కాన్ స్టాన్స్ రోకే

హాస్యం ఒక జీవన విధానం, ప్రవర్తనా సరళి. విరగకుండా వంగే శక్తి దానికి ఉన్నది. -ఎమ్.డేల్.బౌమాన్

మన దృక్కోణాలను వివరించేది హేతువు అయితే, వాటిని మార్చటానికి ఉపయోగించే ప్రక్రియ హాస్యం. -ఎడ్వర్డ్ డి బోనో
హాస్యాన్ని ఆస్వాదించడంలో పెద్ద వ్యత్యాసాలున్నప్పుడు స్నేహం పై దాని ప్రభావం బలంగా ఉంటుంది. -జార్జి ఇలియట్
ప్రపంచంలో మూడు యదార్థాలున్నాయి- దైవం, మానవ మూర్ఖత్వం, హాస్యం. మొదటి రెండు మానవగ్రహణ శక్తికి అందనివి కనుక, మనం చేయగలిగింది మూడవదానితో చేయాలి. -జాన్.ఎఫ్.కెనడీ
ఒక వ్యవస్థ పనితీరులో హాస్యం, నవ్వు అద్భుత ఫలితాలను తెస్తాయి. నవ్వు మూలంగా ఉద్యోగులు ఏమనుకుంటున్నారో యజమానులకు సులభం తెలుస్తుంది. -కెన్ బ్లాంచెండ్
మీ అద్దంలో మిమ్మల్నే ఆశ్చర్యపరిచే మీ చిరునవ్వే హాస్యం. -లాంగ్ స్టన్ హ్యూగ్స్
హాస్యాన్ని ఒక దివ్యౌషధంగా భావించే ప్రజలు దానికై ఆరాటపడతారు. -పాచ్ ఆడమ్స్
మానవుల్ని అన్యమనస్కులుగా ఉండకుండా చూడగలిగేది హాస్యం. -జోయల్ గుడ్ మన్
స్వగతానికి, సమస్యకు మధ్యగల దూరాన్ని గురించి ఆరోగ్యకరంగా ఆలోచింప జేసేది హాస్యం. అది సమస్యకు సుదూరంగా నిలబడి నూతన దృక్కోణంతో తిలకించటానికి అవకాశం కల్పిస్తుంది. - రోలోమే
నీలో హాస్యభావం లేకుంటే, ఇంక ఏ భావమూ లేనట్లే. -మేరీ మేక్ డొనాల్డ్
హాస్యగాళ్ళు తరచూ ప్రవక్తలుగా మారవచ్చు. - షేక్స్పియర్
ఈ భూలోకంలో ఉల్లాసానికి, హాస్యానికి కరువు ఏర్పడింది. -బిల్ నెల్సన్
స్వీయ సంరక్షణార్థం ఆత్మ సృష్టించిన ఆయుధాలలో హాస్యం ఒకటి. అది ఏకాంతాన్ని ఇస్తుంది. ఏ పరిస్థితినైనా, కనీసం కొన్ని క్షణాలు అధిగమించగల శక్తినిస్తుంది. -విక్టర్ ఫ్రాంకిల్
హాస్యం జీవితానికి నూతన పరిణామాన్ని, శోభను తెస్తుంది. అది మన దృక్కోణాన్ని మారుస్తుంది, ఆలోచనా పరిధిని పెంచుతుంది. -మరియన్ లెంజన్
మందులో హాస్యం లేదు కాని హాస్యంలో ఎంతో మందు ఉంది. -జోష్ బిల్లింగ్స్
నిజమైన హాస్యపు జల్లులు పిల్లలనుండి పుట్టుకువస్తాయి. -హాల్ రోష్
భగవాన్! మీ మీద నేను వేసే చిన్న జోక్‌ను క్షమించు. మీరు నామీద వేసిన పెద్ద జోక్‌ను నేను క్షమిస్తాను. -రాబర్ట్ ఫ్రాస్ట్
ఇతరులందరిలోకన్నా ప్రజలలో హాస్యం ఎక్కువగా కన్పిస్తుంది. - డొరోతి పార్కర్

హాస్యభావన సనాతనత్వాన్ని అర్థం చేసుకోవటంలోను, వికారాన్ని సహించటంలోను, ఆశ్చర్యాన్ని అధిగమించటంలోను, భరించలేని దాన్ని భరించగలగటంలోను మనకు తోడ్పడుతుంది. -జీనే బ్రౌన్

అనుభవాన్ని పంచుకోవడాన్ని నూతన దృక్కోణంతో చూడగలగడమే ఒక వస్తువులో హాస్యాన్ని సృష్టిస్తుంది. -జేమ్స్ మాకెనెల్

అతనికి అవసరంలేని వస్తువులను తయారు చేయటంలో మోజు ఎక్కువ. అది అవసరంలేని వారికి వాటిని ఇవ్వడంలో ఆయనకు ఆనందం మరింత ఎక్కువ. -ఆంథోని హోప్

కొన్ని సందర్భాలలో హాస్యం రహస్య కన్నీరు ద్వారా జనిస్తుంది. -జోన్ లివర్స్

హాస్యం వ్యాప్తి చెందుతుంది. హాస్యపూరితమైన పరిసరాలు హాస్యాన్ని అధికం చేయడంలో దోహదం చేస్తాయి. -రోగర్ వాన్ వోక్

జీవన వైరుధ్యాలను గురించి ప్రశాంతంగా ఆలోచించి, కళాత్మకంగా వ్యక్తపరిచేదే హాస్యం. -స్టీఫెన్ లీకాక్

సందర్భశుద్ధిగల చమత్కారం మందులేని మహా వైద్యం వంటిది. – బిర్టస్

బాధ నుండి నవ్వు జనింపచే సేది హాస్యం. నవ్వు ద్వారా బాధను తెచ్చేది అపహాస్యం. -జోయల్ గుడ్ మన్

హాస్యానికి అందాన్నిచ్చేది సంక్షిప్తత. - షేక్ స్పియర్

హింస

హింసామార్గం ఆటవిక మార్గం. అహింసా పథమే అత్యున్నత మార్గం. - గాంధీజీ

జీవశాస్త్ర ప్రకారం వేటాడే జంతువులన్నింటిలో మహాప్రమాదకారి మానవుడే. అతడు ఒక పథకం ప్రకారం తన జాతి వాళ్ళనే వధిస్తాడు. -విలియం జేమ్స్

పట్టు వస్త్రానికి హింస పునాది. దానిని చూస్తేనే ప్రతి దారంలో నుండి పట్టు పురుగుల మరణవేదనా నినాదాలు వినిపిస్తాయి. -అనుభవానంద స్వాములు

విజయానికి ప్రథమ, ప్రముఖ సూత్రం ఏమంటే, ఎల్లప్పుడూ నియమబద్ధంగా హింసను ప్రయోగించడమే. -అడాల్ఫ్ హిట్లర్

దోష నిర్ణయంలో వికృత రూపం హత్య. -జార్జి బెర్నార్డ్ షా

ఒక నిర్భాగ్య పదాన్ని పదివేల పద్ధతులలో హింసించడం న్యాయమనిపించుకోదు. -జాన్ డ్రైడెన్

అసమానత నుంచి హింస, మానవత నుంచి అహింస పుడతాయి. - గాంధీజీ

పిరికితనం, హింస వీటిలో ఒకదానిని ఎన్నుకొనవలసి వస్తే హింస వైపు మొగ్గటమే మంచిది. - గాంధీజీ
కంటికి కన్ను అని హింసకు ప్రతిహింస చేసుకుంటూ పోతే యావత్ ప్రపంచంలో అంధకారంలో మునిగిపోతుంది. - గాంధీజీ
నిర్మించటానికి శక్యం కాని జీవితాన్ని నిర్మూలించటానికి మనకు అధికారం లేదు. -గాంధీజీ
మీ అసమర్థతను కాపాడుకోవటానికి అహింస అనే ముసుగు వేసుకోవడం కన్నా, హృదయంలో హింసా భావం ఉంటే దౌర్జన్యపూరితంగా ఉండటమే మంచిది. -గాంధీజీ
అహింస సమర్థత వంటిది, హింస అసమర్థత వంటిది. -గాంధీజీ
హింస మనిషికి ఎంత బాధాకరమో, జంతువులకు కూడా అంతే బాధాకరం. - నెపోలియన్
హింసకు తండ్రి భయం -జేమ్స్ ఆంథోని ఫ్రౌడే
వాన చినుకులు రాతిలో రంధ్రాన్ని ఏర్పరచగలవు. హింస ద్వారా కాక, నిరంతర యత్నం వలన అది జరుగుతుంది.-ఓవిడ్
తోటి మానవునిపట్ల మానవుడు చూపే అమానుషత్వం కోట్లాది ప్రజానీకాన్ని విలపింపజేస్తుంది. -రాబర్ట్ బరన్స్
హింసతో సాధించే ఆనందం హింసతోనే అంతమౌతుంది. - షేక్స్పియర్
హింసకు వ్యతిరేకంగా అనివార్య పరిస్థితుల్లో జరిపిన హింస అహింసే అవుతుంది. -గాంధీజీ
హింస ముందు మనం ఎవరో మరచిపోతాం. -మేరీ మాకర్తి
క్రౌర్యాన్ని పెంచేది పిరికితనమే. హింస పిరికితనం కంటే నీచమైనది. - గాంధీజీ

హేతువు

అతీత శక్తుల సహాయం లేనివాడే హేతువాది. - ఫుల్టన్ జె.షీన్
సంకల్పానికి హేతువు మార్గదర్శకత్వం వహించినప్పుడు గొప్ప కార్యాలు నిర్వహించబడతాయి.-ఫ్లెట్జర్
మానవుడు వస్తుతః హేతువాది. ప్రతి ఒక్కరి ప్రవర్తన చివరికి హేతుబద్ధమే అవుతుంది. - యం.యన్.రాయ్
హేతువును వినే మనిషి సర్వస్వాన్ని కోల్పోతాడు. హేతువు మానవ మనస్సులను బానిసలుగా మార్చుతుంది. -జార్జి బెర్నార్డ్ షా
హేతుబద్దమైన మానవుడు ప్రపంచానికనుగుణంగా మారతాడు. ఆలోచన లేని వ్యక్తులు ప్రపంచాన్ని తమ కనుగుణంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తారు. కనుక పురోగతి అంతా అజ్ఞానుల పైనే ఆధారపడి ఉంటుంది. -జార్జి బెర్నార్డ్ షా

హేతుబద్ధమైన పరిణామాలు అజ్ఞానులకు దిష్టి బొమ్మలయితే, మేధావులకు మార్గదర్శకాలవుతాయి. -థామస్ హెన్రీ హక్స్‌లీ
పరిపాలించడానికి హేతువు, క్షమించడానికి దయ అవసరం. మొదటిది శాసనం, రెండవది విశేషాధికారం - జాన్ డ్రెడెన్

హోటల్

చిన్న హోటళ్ళలో మనం తింటాం. పెద్ద హోటళ్ళు మనల్ని తింటాయి. -వావిలాల గోపాలకృష్ణయ్య
గృహ జీవనం నుండి ఆశ్రయం కల్పించడమే హోటల్ వలన కలిగే గొప్ప ప్రయోజనం. -జార్జి బెర్నార్డ్ షా

క్షమాపణ

భయంతో ప్రాధేయపడేవాడిని, అతిథిని, అభ్యాగతిని, శరణు వేడినవాడిని, చంపతల పెట్టిన దుర్మార్గుడికి ఇహపరాలుండవు. -మహాభారతం
విజ్ఞులు ఎప్పుడూ క్షమాపణలు చెప్పరు. -ఎమర్సన్
ఆత్మసమర్ధనకు ముందుగానే సిద్ధపడకు. ఆరోపణకు గురికాక ముందే క్షమాపణలు చెప్పకు. -కింగ్ చార్లెస్
తప్పులను క్షమించడం ఒక్కొక్క పర్యాయం ఘోరమైన తప్పు అవుతుంది. - షేక్ స్పియర్
రెండు తప్పులు ఒక ఒప్పు కావు. ఐతే క్షమించడానికి అదొక మంచి మార్గం. -థామస్ జాస్ట్
సులువుగా క్షమించే వాడు ఎక్కువగా దెబ్బలు తింటాడు. -కార్లైల్
స్నేహితుణ్ణి క్షమించడం కన్నా శత్రువుని క్షమించడం సులభం. -డెరోతి డెలూజి
తన శత్రువుని ఏనాడూ క్షమించలేని వ్యక్తి, జీవితంలోని అత్యంత ఉత్కృష్టమైన ఆనందాన్ని అనుభవించలేడు. -లవటర్
తరచు ఇతరులను క్షమించు, నిన్ను మాత్రఎప్పుడూ క్షమించుకోకు. -పబ్లియస్ సైరస్
తరచు క్షమాపణలు చెప్పడానికి అలవాటు పడినవాడు మరి దేనికీ పనికిరాడు. -బెంజమిన్ ఫ్రాంక్లిన్
తప్పిదం కన్నా క్షమాపణ భయంకరమైనది, చెడ్డది. క్షమాపణ అంటే తప్పును సంరక్షించుకోవడమే.-పోప్
పొరపాటు చేయడం మానవ స్వభావం, క్షమించడం దైవలక్షణం.-పోప్
క్షమించడం మంచిది, మరచిపోవడం ఉత్తమం. బాధతో జీవిస్తాం, మరణించి బ్రతుకుతాం. -రాబర్ట్ బ్రౌనింగ్

క్షమాగుణం గలవాడికి నిత్యం విజయం సిద్ధిస్తుంది. -మహాభారతం

మంచి గంధం మొక్క తనను నరికిన గొడ్డలికి కూడా సుగంధాన్ని ఇస్తుంది. రాతి మీద రుద్దే కొలదీ అది ఎక్కువ సువాసన ఇస్తుంది. కాల్చినా సరే పరిసరాలన్నింటినీ పరిమళ భరితం చేస్తుంది. జీవితంలో క్షమించే గుణం యొక్క సౌందర్యం కూడా అలాంటిదే. -స్వామి చిన్మయానంద

తన తప్పులను, అసంపూర్ణత్వాన్ని క్షమించలేని వ్యక్తి సృజనాత్మకంగా జీవించలేడు. -మాల్ట్జ్

అన్ని క్షమాపణలూ అనుమానాస్పదంగానే ఉంటాయి. -ఆల్డస్ హక్స్ లీ

దుష్టుణ్ణి మనం క్షమించవచ్చు. కాని దుష్ట గుణాన్ని ధిక్కరించటంలో ఏమాత్రం మినహాయింపు పనికిరాదు. -గాంధీజీ

నిందించటానికి నిదానించు, మన్నించటానికి వేగిరపడు.

క్షమాగుణం బలహీనులకు బలం, బలవంతులకు ఆభరణం.

ప్రశస్తమైన బహుమానం క్షమ.

తనను తాను క్షమించుకునే వ్యక్తి ఇతరుల పై ఆరోపణలు చేస్తాడు.

* * *